# యోహాను వ్రాసిన సువార్త

# మరియు యోహాను వ్రాసిన మొదటి పత్రిక

# యోహాను వ్రాసిన రెండవ పత్రిక

# యోహాను వ్రాసిన మూడవ పత్రిక

## యోహాను రచనలలోని ప్రత్యేక అంశముల పట్టిక

ఆర్క్. యోహాను 1:1
యేసును గూర్చిన సాక్ష్యము. యోహాను 1:8
పరిసయ్యులు. యోహాను 1:24
ఆమెన్ యోహాను 1:51
ద్రాక్షారసము మరియు మత్తు పానీయము. యోహాను 2:3
యోహాను విశ్వాసము అను పదమును ఉపయోగించిన విధానము. యోహాను 2:23; 8:24; 11:25
ముద్ర. యోహాను 3:33
జాతి. యోహాను 4:4
దేవుని చిత్తము. యోహాను 4:34
పంపుట. (అపోస్తలో). యోహాను 5:24
దేవుని పేర్లు. యోహాను 6:20
క్రైస్తవ నిశ్చయత. యోహాను 6:37
దేవుడు పిలిచెను. యోహాను 6:44
సత్యము. యోహాను 6:55
నిత్య నిత్యము. యోహాను 6:58
ఆరోహణము. యోహాను 6:63
ధైర్యము (పరోసియ). యోహాను 7:4
సహనము యొక్క ఆవశ్యకత. యోహాను 8:31
రక్షణ అను మాటకు గ్రీకు క్రియా కాలములు. యోహాను 9:7
పాపపు ఒప్పుకోలు. యోహాను 9:22 , 23
నాశనము (అపోల్లుమి). యోహాను 10:10
బైబిలులో అభిషేకము. యోహాను 11:2
భూస్థాపితము చేయు పద్దతులు. యోహాను 11:44
వ్యక్తిగత దుష్టత్వము. యోహాను 12:31
పరలోకములో యుద్ధము. యోహాను 12:31
హృదయము. యోహాను 12:40
మొదటి శాతాబ్దపు యూదా మత యొక్క పస్కా ఆరాధన క్రమము యోహాను 13:2
యూదా ఇస్కరియోతు. యోహాను 13:29
పట్టుదలతో కూడిన ప్రార్థన. యోహాను 14: 13,14
యేసు మరియు ఆత్మ. యోహాను 14:16
త్రిత్వము. యోహాను 14:26
పరిశుద్ధాత్మ వ్యక్తిత్వము. యోహాను 14:26
సమాధానము. యోహాను 14:27
అగ్ని. యోహాను 15:6
ప్రభువు నామము. యోహాను 15:16
యోహాను రచనలలో నిజము అను పదము. యోహాను 17:3
నిషేధించబడుట. యోహాను 17:12.

ప్రేతోరియమ్. యోహాను 18:28 ..........
పొంతు పిలాతు. యోహాను 18:29 ..........
యేసును వెంబడించిన స్త్రీలు. యోహాను 19:25 ..........
భూస్థాపితము నిమిత్తము ఉపయోగించు సుగంధద్రవ్యములు. యోహాను 19:39..........
యేసు పునరుత్థానపు తదుపరి ప్రత్యక్షతలు. యోహాను 20:16 ..........
రూపము (టూపోస్). యోహాను 20:25 ..........
యోహాను 1కి మొదటి యోహాను 1కి, మొదటి యోహాను 1:1కి పోలికలు..........
కొయ్‌నోనియా. 1యోహాను 1:3..........
క్రైస్తవ్యము సార్వత్రికమైనది 1యోహాను 1:3..........
యోహాను రచనలలో నిలిచియుండుట. 1యోహాను 2:10..........
మానవ ప్రభుత్వము. 1యోహాను 2:15..........
ఈ యుగము రాబోవు యుగము. 1యోహాను 2:17..........
పరిశుద్ధుడు. 1యోహాను 2:20. ..........
యేసు యొక్క రెండవ రాకడకు ఉపయోగించిన పదములు. 1యోహాను 2:28..........
నీతి. 1యోహాను 2:29 ..........
ఒకని రక్షణకు క్రొత్తనిబంధన ఆధారములు. 1యోహాను 3:1..........
పవిత్రీకరణము. 1యోహాను 3:6..........
దేవుని కుమారుడు. 1యోహాను 3:8 ..........
ప్రార్థన మితము లేనిది అయినప్పటికిని మితము కలది. 1యోహాను 3:22..........
క్రైస్తవులు ఒకనికొకడు తీర్పుచేయవచ్చును. 1యోహాను 4:1..........
పరీక్ష మరియు దాని పర్యాయపదములకు గ్రీకు పదములు. 1యోహాను 4:1..........
నిశ్చయత. 1యోహాను 5:13..........
విజ్ఞాపన ప్రార్థన. 1యోహాను 5:14..........
మరణకరమైన పాపము అనగా నేమి? 1యోహాను 5:16..........
సంఘము (ఎక్లీసియా). 3యోహాను వ 6

**పట్టిక**

**రచయిత కలం నుండి ఒక మాట** : ఈ వ్యాఖ్యానము మీకు ఏవిధంగా ఉపయోగపడుతుంది?........................
**మంచి బైబిలు పఠనము కొరకు ఒక మార్గదర్శిని** : పరిశీలించదగిన సత్యమును గూర్చిన వ్యక్తిగత ప్రయత్నము.....
**వ్యాఖ్యానము,**
యోహాను సువార్త పరిచయం ........................................
యోహాను 1 ........................................
యోహాను 2 ........................................
యోహాను 3 ........................................
యోహాను 4 ........................................
యోహాను 5 ........................................
యోహాను 6 ........................................
యోహాను 7 ........................................
యోహాను 8 ........................................
యోహాను 9 ........................................
యోహాను 10 ........................................
యోహాను 11 ........................................
యోహాను 12 ........................................
యోహాను 13 ........................................
యోహాను 14 ........................................
యోహాను 15 ........................................
యోహాను 16 ........................................
యోహాను 17 ........................................
యోహాను 18 ........................................
యోహాను 19 ........................................
యోహాను 20 ........................................
యోహాను 21 ........................................
I యోహాను పరిచయం........................................
I యోహాను 1 ........................................
I యోహాను 2 ........................................
I యోహాను 3 ........................................
I యోహాను 4 ........................................
I యోహాను 5 ........................................
II యోహాను ........................................
III యోహాను ........................................
అనుబంధము 1 : గ్రీకు వ్యాకరణ నిర్మాణమునకు క్లుప్త వివరణము ........................................
అనుబంధము 2 : పాఠ్యభాగము విమర్శ ........................................
అనుబంధము 3 : అపూర్వపదముల నిఘంటువు ........................................
అనుబంధము 4 : సిద్ధాంతపరమైన సారాంశము ........................................

## యోహాను సువార్త పరిచయం

ఎ. "మత్తయి", "లూకా"లు యేసు పుట్టుకతో ఆరంభించారు, మార్కు యేసు బాప్తిస్మముతో ఆరంభించాడు, కానీ యోహాను సృష్టికి పూర్వపు సంఘతులను ప్రస్తావించుటతో ఆరంభించాడు.

బి. యోహాను నజరేయుడైన యేసు దైవత్వమును గురించి మొదటి అధ్యాయం మొదటి వచనంలోనే చెప్పుట ఆరంభించి, మరలా మరలా అదే విషయాన్ని సువార్తయంతటిలో ప్రస్తావించాడు. సమదృక్పథ సువార్తలలో ఈ విషయాన్ని (మెస్సయ్యను గురించిన మర్మాన్ని) చివరి వరకు మరుగుపర్చారు.

సి. సమదృక్పథ సువార్తికులు ప్రాథమికంగా చెప్పిన విషయాలు వెలుగులో యోహాను తన సువార్త వృద్ధి చేసినట్లున్నది. ఆది సంఘము యొక్క అవసరతలను దృష్టిలో ఉంచుకొని మీరు చెప్పిన విషయాలకు వివరణ ఇచ్చుటకును, యేసు జీవితమును, ఆయన పరిచర్యను వ్యాఖ్యానించుటకు ప్రయత్నించాడు.

డి. యోహాను ఈ క్రింది వాటి చుట్టూ మెస్సయ్యమైన యేసు జీవితాన్ని, పరిచర్యను నిర్మించాలని చూస్తున్నట్లు తెలియుచున్నది.

1. ఏడు అద్భుతాలు / సూచక క్రియలు, వాటి వివరణ.
2. యేసు 27 మందిని దర్శించుట మరియు లేక 27 మంది వ్యక్తులతో సంభాషించుట.
3. కొన్ని ప్రత్యేక ఆరాధనలు మరియు పండుగ దినములు
   - (1) సబ్బాతు
   - (2) పస్కా పండుగ (అధ్యాయాలు 5-6)
   - (3) గుడారాల పండుగ (అధ్యాయాలు 7-10)
   - (4) ప్రతిష్ఠిత పండుగ (10:22-39)
4. "నేను","నేనే" అని చెప్పిన మాటలు.
   - (ఎ). యెహోవా అను పేరుకు సంభందించి చెప్పినవి.
     - (1) నేనే ఆయనను (4:26; 8:24,28; 13:19; 18:5-6)
     - (2) అబ్రహము పుట్టకమునుపే నేను ఉన్నాను (8:54-59)
   - (బి). స్థిరమైన ప్రథమా విభక్తితో (with predicate nominative)
     - (1) జీవాహరమును నేనే (6:35,41,48,51)
     - (2) నేను లోకమునకు వెలుగును (8:12)
     - (3) గొఱ్ఱెలు పోవు ద్వారమును నేనే (10:7,9)
     - (4) నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని (10:11,14)
     - (5) నేను పునరుత్థానమును, జీవమునైయున్నాను (11:25)
     - (6) నేను మార్గమును, సత్యమును, జీవమును (14:6)
     - (7) నేను నిజమైన ద్రాక్షావల్లిని (15:1,5)

ఇ. యోహానుకు ఇతర సువార్తలకు మధ్య భేదములు.

(1). యోహాను యొక్క ముఖ్య ఉద్దేశ్యము వేదాంతమైనప్పటికిని అతడు ప్రస్తావించిన భూగోళిక పరిస్థితులు నిజంగా స్పష్టమైన, వివరణాత్మకమైన రీతిలో ఉన్నది. యోహానుకు ఇతర సువార్తికులకు మధ్య ఉన్నా వ్యత్యాసము అస్పష్టము.

- (ఎ). యూదయ పరిచర్య (దేవాలయ పవిత్రీకరణము)
- (బి). యేసుక్రీస్తు జీవితంలోని చివరి వారపు కాలవృత్తాంతము.

(2). యోహానుకు ఇతర సువార్తికులకు మధ్య ఉన్న స్పష్టమైన భేదాన్ని తెలుసుకొనుటకు కొంత సమయాన్ని వ్యయపర్చుట చాలా అవసరం. ఈ భేదములను గురించి జార్జి ఎల్లన్ లేడ్ రచించిన ఎ తియాలజి ఆఫ్ ద న్యూ టెస్టమెంట్‌లో ప్రస్తావించిన ఉదాహరణ.

(ఎ). యోహాను సువార్త యేసు భోదనలను గురించి ఖండితముగా చెప్పుచున్నాదా? లేక వేదాంతపరమైన వ్యాఖ్యానము ద్వారా మింగి వేయబడిన చరిత్ర, సాంప్రదాయము మార్చి వ్రాయబడిందా అని ప్రశ్నించేంత వ్యత్యాసము

యోహాను సువార్తకు, ఇతర సమదృక్పధ సువార్తలకు మధ్య ఉన్నది.

(బి). దీనికి అతి సమీపముగా ఉండిన పరిష్కారమేదనగా యోహాను యేసు భోదనలు వ్యక్తపర్చుటకు తనకే సొంతమైన భాషను వాడియున్నాడు. ఒకవేళ ఇది సరియైన పరిష్యారమైన యెడల, నాల్గవ సువార్త (యోహాను సువార్త) యోహాను ఉపయోగించిన భాషలో దాగుకొనియుండినట్లేతే మరియొక్క ముఖ్యమైన ప్రశ్న ఉత్పన్నమౌతుంది. ఎంత వరకు నాల్గవ సువార్త యొక్క వేదాంతము యేసుక్రీస్తు వేదాంతమైయుండక, యోహాను వేదాంతమైయున్నది? మనము కలిగియున్న యోహాను సువార్త యేసు చేసిన అసలైన భోదనలు కాక యోహాను వాఖ్యానము అనబడుచున్న దానిలో ఎంతమేరకు యేసు భోదనలు యోహాను మనసులో మిలితమైపోయి యుండెను? (పే.215).

(సి) L add కూడా W.D.Davies మరియు D.Derbe వుచురించిన the background of the new testment and Escholology

లో W.F. ఆల్‌బ్రైట్‌ను పాలస్త్రీనాలో ఈ మధ్యనే చేయబడిన పరిశోధనల నుండియు, యోహాను సువార్త నుండియు దాహరించుచున్నాడు. యోహాను సువార్తకు, ఇతర సువార్తికులకు మధ్యలో ప్రాథమిక భేదములు లేవు. భేదములు యేసుక్రీస్తు యొక్క వివిధ్ధేశ్యములతో కూడా వారు సాంప్రదాయాల పై వారు దృష్టి ఉంచిన విధానం పైన ఉన్నది. మరి ముఖ్యము ఎస్సేయులు భోదలకు సమానముగా ఉన్న భోదన విషయంలోని వారి ఉద్దేశ్యాలలో ఉన్నది.

యేసు భోదనలు వికారముగా మార్చబడినవి, లేక అబద్ధము చేయబడినవి అని చూపుటకు లేక ప్రాణాదారమైన మూలమేదో కలుపబడింది అని చూపుటకు నిజానికి ఏవిధమైన అవకాశము లేదు. మనము చూడగానే అంగీకరించునట్లు ఆది సంఘానికి అవసరమైన, వారిని ప్రేరేపించు కొన్ని విషయాలు సువార్తలో కలుపుటకు ప్రత్యేకించిరి, కానీ వేదాంతపరమైన ప్రాముఖ్యతకు క్రొత్తగా కల్పించు లేక కనుగోను విషయాలు ఆనాటి సంఘ అవసరతలు కారణమని చెప్పుటకు ఏవిధమైన ఆధారము లేదు.

కొత్తనిబంధన క్రిటికల్ స్కాలర్స్ మరియు వేదాంతపండితులు అసాదారణమైన ఉద్దేశ్యములలో ఒకటి ఏదనగా సువార్తలో యేసు మనస్సు చాలా స్వల్పముగా కనబడును. అయితే యోహాను సువార్తకు, సమదృక్పధ సువార్తికులకును మధ్య కనబడు కొద్దిపాటి వ్యత్యాసము కేవలము పూర్వకాలపు వేదాంతపండితుల వలన సంభవించినదై యున్నది.వివేచన గల ప్రతి ఒక్కరు, ప్రతి వ్యక్తి ఇతరుల నుండి, స్నేహితుల నుండి వాటిలో మరియు చూచిన ఏది అన్యోన్యమైనదో, ఏది అనుకూలమైనదో పరిశీలించి వాటిని మాత్రమే రచనాల ద్వారా భద్రపర్చుదురు.

(డి). జార్జి ఇ. లేడ్ యొక్క మరియొక ఆలోచన వీరి మధ్యలో వ్యత్యానికి కారణం యోహాను వేదాంతపరమైన సువార్తయైయున్నది, ఇతర సువార్తలు వేదాంతపరమైనది కాదు అనునది దీని భావము కాదు గానీ, సువార్తలన్నియు వేదాంతపరమైన కానీ వాటి మార్గములు వేరు. అనునది దీని భావము వ్రాయబడిన చరిత్ర కేవలము ఆ విషయాలు సంభవించిన కాలాలను గురించి మాత్రమే కాదు గానీ జరిగిన పరిస్థితులను గురించిన సత్యాన్ని తెలియజేయుచున్నవి.

ఒకవేళ యోహాను సువార్త వేదాంతపరమైన వ్యాఖ్యానమైయుండిన యెడల అవి చరిత్రలో సంభవించిన యోహానుకు ఇష్టమైన సంఘటనలు. ఖచ్చితముగా ఇది సమదృక్పద సువార్తికులు జరిగిన సంఘటనలు మాటకు మాట క్రోడీకరించుట గానీ, యేసు జీవితములోని సంఘటనలను క్రోడికరించుట గానీ కాదు. అవి యేసుని చూపించు సంఘటనలు లేక యేసు భోదల సారాంశము. మత్తయి మరియు లూకా సువార్తికులు మార్కు సువార్తలోని అంశములను తన కిష్టమైన రీతిలో పొందుపరచుటకు మరియు యేసు భోదలు బహు స్వేఛ్ఛతో వ్రాయుటకు పూనుకొనిరి. ఒకవేళ యోహాను సువార్తికుడు మత్తయి మరియు లూకా కంటే ఎక్కువ స్వాతంత్రమును తీసుకొనిన యెడల అది కేవలము తుదకు యేసుని, ఆయన భోదనలను వర్ణించుటకే.

**రచయిత:**

ఎ. సువార్తలో రచయిత పేరు ప్రస్తావించబడలేదు గానీ యోహానుచే వ్రాయబడింది అని చెప్పుటకు కొన్ని ఆధారములు మాత్రము కలవు.

1. రచయితను గురించిన ప్రత్యక్ష సాక్ష్యము (19:35)
2. ప్రియమైన శిష్యుడు అని సంభోదింపబడుట (పోలిక్రేట్స్ మరియు ఇరేనిమస్‌లు యోహానును యేసు ప్రియమైన శిష్యుడని గుర్తించిరి.

3. జెబెదయ కుమారుడైన యోహాను తన పేరుతో ఎన్నడును పిలువబడలేదు.

బి. చారిత్రక అమరిక యోహాను సువార్తలోనే స్పష్టముగా ఉన్నది. గనుక వ్యాఖ్యానములో రచయితను గురించి విషయము ప్రాముఖ్యమైనది కాదు. ప్రేరేపింపబడి వ్రాసిన రచయిత యొక్క అంగీకారమే ప్రాముఖ్యము.

గ్రంథ రచనా కాలము మరియు రచయిత ఎవరు అనునది గ్రంథ ప్రేరేపణ మీద ఏవిధమైన ప్రభావమును చూపించదు గానీ గ్రంథ వ్యాఖ్యానము మీద ప్రభావము కలిగి ఉంటుంది. వ్యాఖ్యానకర్తలు గ్రంథము వ్రాయుబడుటకు కారణమైన చారిత్రాత్మక పరిస్థితులను ఆశిస్తారు. యోహాను యొక్క దైవత్వ సిద్ధాంతాన్ని ఎవరైనను (1) యూదుల రెండు యుగములతో గానీ, (2) నీతిమంతుడైన కుమ్రాన్ ఉపాధ్యాయుని గానీ (3) జోరాష్ట్రియన్ మతాన్ని గానీ (4) నాస్టిక్ సిద్ధాంతాన్ని గానీ లేక (5) యేసు యొక్క ప్రత్యేకమైన ఆలోచనతో గానీ సరిపోల్చవచ్చునా?

సి. ఆది సంఘము యొక్క ఆలోచన యేదనగా జెబెదయ కుమారుడును, అపోస్తలుడైన యోహాను మానవ సాక్ష్యాదారము. ఇదిపరిశీలించబడాలి.

ఎందుకనగా రెండవ శతాబ్ధ కాలము నాటి ఆధారములు ఈ గ్రంథము రచన విషయంలో ఇతరుల ప్రమేయాన్ని ఆపాదిచుచున్నారు.

1. వృద్ధాప్యంలో ఉన్న అపోస్తలుని విశ్వాసులు మరియు ఎఫేసి సంఘములోని పెద్దలు గ్రంథము వ్రాయమని ప్రోత్సహించారు (ఎసూబియస్ అలెగ్జాండ్రియావాడైన క్లెమెంటును చూపుచున్నాడు)

2. తన తోటి అపోస్తలుడైన అంద్రేయ (రోములో ఉన్న, క్రీ.శ.180-200 మధ్యలో వ్రాయబడిన మురటోరియన్ ప్రతి).

డి. రచనా విధానము మరియు సువార్త యందలి విషయాలను దృష్టిలో ఉంచుకొని కొంతమంది ఆధునిక రచయితలు మరియొక రచయితకు దీనిని ఆపాదించుచున్నారు. అనేక మంది దీనికి రచయిత మరియొక రచయితకు దీనిని ఆపాదించుచున్నారు. అనేక మంది దీనికి 2వ శతాబ్దపు తేదీని ఇచ్చుచున్నారు. (క్రీ.శ. 115కు పూర్వము).

1. యోహాను భోదనలు జ్ఞాపకముంచు కొనిన అతని శిష్యులు వ్రాసియుందురు (యోహానును బాగుగా ఎరిగిన వారు) (జె.వీస్, బి.లైట్ పూట్, సి.హెచ్.డాడ్, ఓ.కల్‌మాల్, ఆర్.ఎ.కల్‌పెప్పర్, సి.కె. బారెట్).

2. సంఘ పెద్దయైన యోహాను ద్వారా వ్రాయబడింది (అపోస్తలుడైన యోహాను యొక్క వేదాంతము మరియు అతని పరిభాష బాగుగా ఎరిగిన ఆసియాలోని ఆదిమ సంఘములోని నాయకులలో ఒకరి ద్వారా వ్రాయబడింది). ఈ అలోచన పప్టీయలో కనుగోనబడిన యెసూబియస్ చే చెప్పబడిన (280-339).ఒక వాక్యభాగములో నుండి పుట్టింది. (క్రీ.శ. 70-146)

ఇ. సువార్తలో ఉండిన విషయాలకు ప్రాముఖ్యమైన మూలము యోహాను అనుటకు ఆధారము.

1. అంతర్గత ఆధారములు.

ఎ. రచయిత యూదా మత భోదనలు, ఆచారములు మరియు ప్రపంచమును గురించిన వారి ఆలోచనను ఎరిగియున్నాడు (రాత్రివేళ జరుగు న్యాయతీర్పులు).

బి. పాలస్తీనా మరియు యెరూషలేము యొక్క క్రీ.శ. 70వ సంవత్సరానికి పూర్వపు పరిస్థితిని రచయిత ఎరిగియున్నాడు.

సి. రచయిత వ్రాయబడిన విషయాలకు తానే ప్రత్యేక్ష సాక్షినని సాక్షమిచ్చుచున్నాడు.

(1) 1:14

(2) 19:35

(3) 21:24

డి. రచయిత అపోస్తలుల గుంపులోని సభ్యుడైయున్నాడు. ఇతడు ఈ క్రింది విషయాలను బాగుగాఎరిగియున్నాడు.

(1). కాలము మరియు స్థలములు వివరముగా ఎరిగియున్నాడు (రాత్రివేళలందు న్యాయ సభ ముందు హజరగుట).

(2). సంఖ్యల వివరము ఎరిగియున్నాడు (2:6లోని రాతి బానలు, 21:11లోని చేపలు)

(3). వ్యక్తుల సంఖ్య

(4). రచయిత సంఘటనలను మరియు వాటికి ప్రజలు స్పందించిన విధానము ఎరిగియున్నాడు.

(5). రచయిత ప్రియమైన శిష్యుడుగా గుర్తించబడియుండును.

ఎ. 13:23,25

బి. 19:26-27; 34-35

సి. 20:2-5,8

డి. 21:7,20-24

(6). రచయిత పేతురు వలె అంతరంగ వలయములోని (ముఖ్యమైన శిష్యులలోని) సభ్యుడైయుండవచ్చును.

ఎ. 13:24

బి. 20:2

సి. 21:7

(7). జెబెదయ కుమారుడైన యోహాను పేరు ఈ సువార్తలో అసలు కన్పించదు, ముఖ్యముగా అతడు అంతరంగవలయములోని శిష్యుడైనందున జరిగియుండవచ్చును.

**బాహ్య ఆధారములు** :

1. సువార్త ఈ క్రింద వేర్కోనబడిన వారి వలన తెలియును.

ఎ. పోలీకార్ప్ సహచరుడైన (120-122) ఐరేనియస్‌కు యోహాను గురించి తెలియును (యొసూబియస్=హిస్టారికల్ ఎక్లీషియాస్టికస్ 5:20,6-7). యేసుక్రీస్తు రొమ్ము మీద అనుకొని శిష్యుడైన యోహాను తానే ఎఫేసి పట్టణంలో ఈ సువార్తను అందించాడు (హమేర్ 3:1:1 యొసూచియస్‌లో హస్తరికల్ ఎక్లీయాస్టికస్ 5:8,4).

బి. ఏపియాస్ క్రీ.శ. 70-146, రోము నుండి, యొసూబియస్ నుండి యాంటి-మార్కోనైట్ పూర్వరంగములో వ్రాయుబడింది.ఇతడు ప్రగయలోని హీరపోలి యొక్క బిషప్ మరియు అపోస్తలుడైన యోహాను శిష్యుడుగా చెప్పబడెను.

ఎఫ్. గ్రంథకర్తృత్వమును గూర్చిన సాంప్రదాయమును అనుమానించుటకు గల కారణములు

1. గ్నాస్టిక్ అంశములతో సువార్తకు ఉన్న సంభందము

2. అధ్యాయము 21 యొక్క స్పష్టమైన అనుభందము (ఉపభాగము)

3. సమదృక్పద సువార్తలతో కాల వృత్తాంతముల విషయంలో భేదము, వ్యతిరేఖత

4. యోహాను తాను యేసు యొక్క ప్రియమైన శిష్యుడనని చెప్పకపోవుట.

5. యేసు ఉపయోగించిన భాష విషయంలో యోహానుకు సమదృక్పద సువార్తికులకు వ్యత్యాసముండుట.

జి. ఒకవేళ ఇది యోహాను వ్రాసెనని చెప్పిన యెడల అతని గురించి మనమేమి ఆలోచించగలము.

1. అతడు ఎఫేసి పట్టణము నుండి వ్రాసియున్నాడు (ఎఫేసి పట్టణం నుండి ఇవ్వబడినదని యొసూబియస్ చెప్పెను)

2. అతడు వృద్ధుడైయుండిన కాలములో వ్రాసియున్నాడు. అతడు ట్రాజన్ పరిపాలనా కాలము (క్రీ.శ 98-117) వరకు జీవించాడని ఐరేసియస్ చెప్పాడు.

**కాలము**

యోహాను చేత ఈ గ్రంథము వ్రాయబడెనని మనము తలంచిన యెడల

1. క్రీ.శ 70కి పూర్వము, రోమన్ జనరల్ ద్వారా యెరూషలేము నాశనము చేయబడినప్పుడు టైటస్.

ఎ. యోహాను 5.2లో ఇప్పుడు యెరూషలేములో గొఱ్ఱెల ద్వారము దగ్గర బెతెస్థ అనబడిన కోనేరు కలదు, దానికి ఐదు మంటపములు కలవు.

బి. ఇంతకు మునుపు వాడబడిన "శిష్యులు" అను బిరుదు శిష్యుల గుంపుకు చెందిన వాడని సూచించుటకు ఉపయోగించుట.

సి. తరువాత కాలములో సంభవించునని ఎదురు చూచిన గ్నాస్టిక్ మూలములో మృత సముద్రపు చుట్టలలో

ఇప్పుడే కనుగోనబడినవి. ఇవి మొదట శతాబ్దకాలము నాటి పిచ్చి వేదాంతము చెప్పిన గుంపునకు సంభవించినవారని తెలియజేయుచున్నది.

డి. క్రీ.శ. 70వ సం॥లో సంభవించిన దేవాలయము నాశనాన్ని గురించి ప్రస్తావించలేదు.

ఇ. ప్రఖ్యతిగాంచిన అమెరికా భౌగోళిక శాస్త్రజ్ఞుడైన డబ్ల్యు, ఎఫ్ ఆల్‌బ్రైట్ ఈ సువార్త 7వ దశాబ్దము చివరి కాలములో గానీ, 8వ దశాబ్దము ఆరంభములో గానీ వ్రాయబడియుండునని చెప్పుచున్నాడు.

2. మొదటి శతాబ్దపు చివరి కాలములో

ఎ. వృద్ధి చెందిన యోహాను వేదాంతము

బి. యోరుషలేము పతనము ప్రస్తావించబడలేదు, ఎందుకనగా అది 20సంవత్సరములకు పిదప సంభవించినది.

సి. యోహాను గ్నాస్టిక్ వంటి వాక్యభాగములు మరియు దాని ఒక్కానింపు ఉపయోగించుట.

డి. సంఘము యొక్క ఆరంభ ఆచారములు.

1. ఐరేనియస్

2. యెసూబియస్

బి. ఒకవేళ సంఘ పెద్దయైన యోహాను వ్రాసియుండెనని మనము తలంచిన యెడల రచనా కాలము రెండవ శతాబ్దము మధ్యకాలమైయుండును. ఈ ఆలోచన డయోనిసియస్ అపోస్తలుడైన యోహాను యొక్క గ్రంథకర్తృత్వము (సాహిత్య కారణాలను బట్టి)ను తిరస్కరించుట వలన ఆరంభమైనది. వేదాంతపరమైన కారణాల వలన యోహాను యొక్క గ్రంథకర్తృత్వము (ప్రకటన విషయంలో)ను త్రోసి పుచ్చిన యెసూబియస్ అదే కాలములో అదే ప్రాంతములో నివసించిన ఇద్దరు యోహానులను గూర్చి పపియస్ (హిస్టారికల్ ఎక్లీజ యాస్టికమ్ 3:39; 5,6) ప్రస్తావించబడుట కనుగోన్నాడు.

1. అపోస్తలుడైన యోహాను

2. సంఘపెద్ద

**ఎవరికి వ్రాయబడింది**

ఎ. ముఖ్యంగా ఇది చిన్న ఆసియా ప్రాంతములో రోమా సామాఖ్యము ఆ దీనములోని పట్టణాలలోని సంఘములకు మరిముఖ్యముగా ఎఫేసి ప్రాంతములోని సంఘములకు వ్రాయబడింది.

బి. నజరేయుడైన యేసు యొక్క అతి సాధారణమైన లోతైన జీవితము మరియు వ్యక్తిత్వమును గూర్చి వివరములు హెల్లేనీయులైన అన్యవిశ్వాసులకును, గ్నాస్టిక్ గుంపులకు ప్రియమైన విషయమైనది.

**గ్రంథము యొక్క ఉద్దేశ్యము**

ఎ. సువార్తీకరణ దాని ఉద్దేశ్యము అని 20:30-31లో వివరిస్తుంది.

1. యూదా చదువరులకు

2. అన్య చదువరులకు

3. ఆరంభ న్నాస్టిక్ చదువరులు

బి. ఇది తర్కవాద సంభందమైన దాహము కలిగి ఉన్నది.

1. బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క అనుచరులు

2. ఆరంభకాలము నాటి గ్నాస్టిక్ అబద్ధ భోదకులకు వ్యతిరేఖముగా (ముఖ్యముగా ముందు మాట) ఈ గ్నాస్టిక్ అబద్ధ భోదనలు

**క్రొత్తనిబంధన పుస్తకములకు పూర్వ చరిత్రను సమకూర్చింది.**

ఎ. ఎఫేసియులకు వ్రాసిన పత్రిక

బి. కొలోసేయులకు వ్రాసిన పత్రిక

సి. కాపరిపత్రికలకు (I తిమోతి, II తిమోతి, తీతు)

డి. I యోహాను (I యోహాను, యోహాను సువార్తకు అనుబంధముగా పని చేసింది).

సి. 20:31 రక్షణను గూర్చి వివరించుటకు వర్తమాన కాలములోని క్రియాపదములు ఉపయోగించుటను బట్టి ఈ భాగము యొక్క ద్దేశ్యము సువార్తీకరణను గూర్చి నొక్కి చెప్పుటతో పాటు స్థిరమైన స్థితిని గూర్చిన సిద్ధాంతమును గూర్చి చెప్పుటకైనదిగా అర్ధము చేసుకొనవచ్చును. దీనిని బట్టి యాకోబు వలె యోహాను సువార్త కూడ చిన్న ఆసియా ప్రాంతములోని కొన్ని గుంపులు పౌలు వేదాంతమును అధికముగా నొక్కి చెప్పుటకు బదులుగా.(IIపే.3:15-16).ఆదిమ సంఘ సాంప్రదాయము యోహానును పౌలుతో కాక ఎఫేసి పట్టణముతో పోల్చుట ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది (ఎఫ్.ఎఫ్.బ్రూస్ యొక్క పేతురు, సైఫను, యాకోబు మరియు యోహానులలోని స్టడీస్.ఇన్.నాన్ పౌలీస్.పే. 120-121 చూడుము).

డి. ఉత్తర రంగము (అధ్యాయము 21) ఆరంభ సంఘము యొక్క కొన్ని ప్రత్యేక ప్రశ్నలకు జవాబు వలె ఉన్నది.

1. యోహాను సమదృక్పద సువార్తలలోని విషయాలను తిరిగి ప్రస్తావిస్తున్నాడు. ఏది ఏమైన్నప్పటికినీ యోహాను యూదా ప్రాంతంలో యేసు చేసిన పరిచర్యను దుషించుచున్నాడు, ముఖ్యములో యెరూషలేములో చేసిన పరిచర్య.

2. అనుభందములో (అధ్యాయము 21) రెండు ప్రశ్నలు తిరిగి ప్రస్తావించబడినవి.

ఎ. పేతురు తిరిగి మారుమనస్సు పొందుట

బి. యోహాను దీర్ఘాయువు పొందుట

సి. యేసు రెండవ రాకడ ఆలస్యమగుట

ఇ. మూడవ అధ్యాయములోను (బాప్తిస్మము) మరియు 6వ అధ్యాయము (ప్రభు రాత్రి భోజనము) అవసరమున్నప్పటికినీ నొక్కి వక్కానించకపోవుట ద్వారా వాటిని మరిచిపోవుట గానీ, వ్రాసియుండక పోవుట గానీ యోహాను చేయలేదు.

**విషయసూచిక ఈ క్రింది వాటిపై ఆధారపడి ఉన్నది.**

ఎ. తత్వజ్ఞాన సంభందమైన / వేదాంతపరమైన ఆరంభ మాటలు (1:1-18) మరియు అభ్యాస పూర్వకమైన చివరి మాటలు (అధ్యాయము 21)

బి. యేసు బహిరంగ పరిచర్యలో చేసిన ఏడు అద్భుతకార్యములు (అధ్యాయములు 2-12) మరియు వాటి వివరణ.

1. కానాలోని వివాహములో నీళ్ళను ద్రాక్షారసముగా మార్చుట (2:1-11)
2. కపెర్నహోములో ప్రధాని కుమారుని స్వస్థపర్చుట (4:46-54)
3. యెరూషలేములోని బెత్సయిదా కోనేటి వద్ద కుంటి వానిని స్వస్థపర్చుట (5:1-18)
4. గలిలయలో 5,000 మందికి ఆహారమిచ్చుట (6:1-15)
5. గలిలయలో నీటి మీద నడుచుట (6:16-21)
6. యెరూషలేములో గ్రుడ్డివానిగా పుట్టిన వానిని స్వస్థపర్చుట (9:1-41)
7. బేతనియ గ్రామములో చనిపోయిన లాజరును లేపుట (11:1-57)

సి. కొంతమంది వ్యక్తులతో ప్రత్యేకముగా సంభాషించుట, పరిచయము చేసుకొనుట

1. బాప్తిస్మమిచ్చు యోహాను (1:19-34; 3:22-26)

2. శిష్యులు

ఎ. ఆంద్రేయ, పేతురు (1:35-42)

బి. ఫిలిప్, నతానియేలు (1:43-51)

3. నికోదేము (3:1-21)

4. సమరయ స్త్రీ (4:1-45)

5. యెరూషలేములోని యూదులు (5:10-47)
6. గలలియలోని జనుల సమూహము (6:22-66)
7. పేతురు, శిష్యులు (6:67-71)
8. యేసు = సహోదరులు (7:1-13)
9. యెరూషలేములోని యూదులు (7:14-8,59; 10:1-42)
10. మేడగదిలో శిష్యులు (13:1-17,26)
11. యూదులు బందించు ప్రశ్నించుట (18:1-27)
12. రోమియులు ప్రశ్నంచుట (18:28; 19:16)
13. పునరుత్థానమునకు తదుపరి సంభాషణలు (20:11-29)
    ఎ. మరియ
    బి. పదిమంది అపోస్తలులు
    సి. తోమా
14. ముగింపులో పేతురుతో సంభాషణ
15. (7:53; 8:11 లోని వ్యభిచార స్త్రీని గూర్చిన సంభాషణ ఒరిజినల్‌గా యోహాను సువార్తలోనిది కాదు)

## యోహాను - 1

ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగములు.

| యు.బి.ఎస్. | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి. |
|---|---|---|---|---|
| వాక్యము శరీరమును ధరించుట | నిత్య వాక్యము | ముందుమాట | జీవపు వాక్యము | ముందుమాట |
| 1:1-5 | 1:1-5 | 1:1-5 | 1:1-5 | 1:1-18 |
| | యోహాను సాక్ష్యము : నిజమైన వెలుగు | | | |
| 1:6-13 | 1:6-13 | 1:6-9 | 1:6-9 | 1:6-9 |
| | వాక్యము శరీరమును ధరించుట | 1:10-13 | 1:10-13 | |
| 1:14-18 | 1:14-18 | 1:14-18 | 1:14 | |
| | | | 1:15 | |
| | | | 1:16-18 | |
| బాప్తిస్మమిచ్చు యోహాను సాక్ష్యము | అరణ్యములో ఒక కేక | యోహాను సాక్ష్యము | బాప్తిస్మమిచ్చుయోహాను | యోహాను యొక్క సాక్ష్యము |
| 1:19-28 | 1:19-28 | 1:19-23 | 1:19 | 1:19-28 |
| | | | 1:20 | |
| | | | 1:21ఎ | |
| | | | 1:21బి | |
| | | | 1:21సి | |
| | | | 1:21డి | |
| | | | 1:22 | |
| | | | 1:23 | |
| | | 1:24-28 | 1:24-25 | |
| | | | 1:26-27 | |
| | | | 1:28 | |
| దేవుని గొర్రె పిల్ల | దేవుని గొర్రె పిల్ల | | దేవుని గొర్రె పిల్ల | |
| 1:29-34 | 1:29-34 | 1:29-34 | 1:29-31 | 1:29-34 |
| | | | 1:32-34 | |
| మొదటి శిష్యులు | మొదటి శిష్యులు | మొదటి శిష్యులు యేసు సాక్ష్యము | యేసు, మొదటి శిష్యులు | మొదటి శిష్యులు |
| 1:35-42 | 1:35-42 | 1:35-42 | 1:35-36 | 1:35-39 |
| | | | 1:37-38ఎ | |
| | | | 1:38బి | |
| | | | 1:39 | |
| | | | 1:40-42ఎ | 1:40-42 |
| | | | 1:42బి | |

| | | | | |
|---|---|---|---|---|
| యేసు ఫిలిప్పును, నతాయేలును పిలుచుట | ఫిలిప్పు, ఫిలిప్పు, మరియు నతానియేలు | | యేసు ఫిలిప్పును నతానియేలును పిలుచుట | |
| 1:43-51 | 1:43-51 | 1:43-51 | 1:43-45<br>1:46ఎ<br>1:46బి<br>1:47<br>1:48ఎ<br>1:48బి<br>1:47<br>1:50-51 | 1:43-51 |

**పఠించు మూడవ చక్రము (పేజి చూడుము)**

అసలు రచయిత యొక్క ఉద్దేశ్యము పారాగ్రాఫ్ స్థాయిలో అనుసరించుట.

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

**1-18 వచనము వేదాంత మరియు చారిత్రాత్మక తలంపులు**

ఎ. కావ్యము/కీర్తన/మతశాసనము యొక్క వేదాంత విభజన
   1. నిత్యమైన, దైవికమైన, సృష్టికర్త, విమోచకుడైన క్రీస్తు, 1-5.వ. (యేసు వాక్యముగా)
   2. క్రీస్తును గూర్చి ప్రవచనాత్మకపు సాక్ష్యము 6-9, 15 (యేసు వెలుగుగా)
   3. మానవావతారమెత్తి దేవుని ప్రత్యక్షపర్చుట. 10-18వ.లు (యేసు కుమారునిగా)

బి. 1-18 వచనముల వేదాంత అమరిక మరియు పునరావృతమైన అంశములు
   1. పూర్వము నుండి యేసు తండ్రి అయిన దేవునితో ఉన్నవాడు (1ఎ)
   2. యేసు తండ్రి అయిన దేవునితో సన్నిహిత సంబంధమును కల్గియున్నాడు (1బి, 2, 18సి)
   3. యేసు తండ్రికి కలిగిన సమస్తమును కల్గియున్నాడు (1సి,18బి)
   4. క్రీస్తు తండ్రి అయిన దేవుని యొక్క విమోచన మరియు దత్తతకు మార్గము (12-13)
   5. అవతారము దైవత్వము మానవునిగా మారటము (9, 14)
   6. ప్రత్యక్షత, దైవత్వము సంపూర్తిగా ప్రత్యక్షపర్చబడి అర్థము చేసుకొనబడింది (18డి)

సి. లోగోస్ యొక్క హెబ్రీ మరియు గ్రీకు భాషల పూర్వాంగము
   1. హెబ్రీ పూర్వాంగము.
      ఎ. సృష్టిలో కార్యములో వలెను (ఆది 1:3, 6, 9, 11,14, 20, 24, 26, 29) (యెషయా 55:11;

కీర్తన 33:6; 107:20; 145:15) మరియు పితరుల ఆశీర్వాదముల విషయములో వలె (ఆది 27:1; 49:1) మాట్లాడబడిన వాక్యము యొక్క శక్తి.

బి. సామెతలు 8:12-23 "జ్ఞానము"ను దేవుని యొక్క ప్రథమ సృష్టిగా లయాకారముగా మనుష్యుని గుణారూపకం చేయబడింది. (కీర్తన 33:6 మరియు నాన్ - కానానికల్ విస్‌డమ్ ఆఫ్ సొలొమోన్, 9:9)

సి. టార్గమ్‌లు (అరమియ అనువాదములు మరియు వ్యాఖ్యానములు) మనుష్య గుణ ఆరోపిత పదములతోని వారి అసౌకర్యము వలన "దేవుని వాక్యము" అన్న మాటకు బదులుగా లోగోస్ వాడినారు.

2. గ్రీకు పూర్వాంగము.

ఎ. హెరాక్లైటస్ - లోకము నిలుకడలేనిదిగా ఉండి; అకర్మకమైన, దైవిక మరియు మార్పులేని లోగోస్ దానిని కలిపి ఉంచి మార్పు విధానమును నడిపించినది.

బి. ప్లేటో - అకర్మకమైన మరియు మార్పులేని లోగోస్ గ్రహములను వాటి క్రమంలో ఉంచి కాలమును నిర్దేసిస్తుంది.

సి. స్టోయిక్స్ - లోగోస్ "లోక కారణము" లేక నిర్వపకాడు కాని అర్ధమూర్తిమత్వము.

డి. ఫైలో - ఈయన లోగోస్ యొక్క దృక్పదమును "దేవుని యెదుట మానవుల ఆత్మలను ఉంచే ప్రధాన యాజకుడు"గా లేక "దేవునికి మానవునికి మధ్య వారధిగా లేక "విశ్వము యొక్క పైలట్ అన్ని దృశ్యములను తిలకింపేజేసే సేద్యకుడిగా" వ్యక్తికరించినాడు. (కాస్మోక్రాటర్)

డి. క్రీ.శ. రెండవ శతాబ్దం యొక్క అభివృద్ధి చెందిన నాస్టిక్ వేదాంత/సిద్దాంత వ్యవస్థల మూలకములు.

1. ఆత్మకు మరియు పదార్ధమునకు మధ్య ఉన్న నిత్య మరియు విరుద్ధ ద్వేతము.
2. భౌతికమైనది దుష్టమైనది మరియు మూర్ఖమైనది, ఆత్మ మంచిది.
3. నాస్టిక్ వ్యవస్థ, ఉన్నత మరియు మంచి దేవుడు మరియు భౌతికంగా రూపొందగలిగే తక్కువ దేవుడుల మధ్య దూత సంబంధ అంతస్థులు (అయోన్స్) క్రమమును చూపిస్తుంది. ఈ తక్కువ దేవుడు పాత నిబంధన యొక్క యెహోవాగా కొంత మంది దృఢపర్చినారు. (మార్సియోన్ వంటివాడు).
4. రక్షణ ఈ విధంగా వచ్చినది.

ఎ. రహస్య జ్ఞానము లేక పాస్‌వర్డ్స్ ఈ దూతల అంతస్థుల గుండా వెళ్ళి దేవునితో ఐక్యపర్చుటకు వ్యక్తులను అనుమతించెదరు.

బి. మానవులందరిలో ఒకదైవిక కణము ఉండినప్పటికిని, రహస్య జ్ఞానము పొందుకొన్నంత వరకు వారు దాని తెలుసుకొనలేరు.

సి. ప్రత్యక్షత యొక్క వ్యక్తిగత కారకము మానవులకు రహస్య జ్ఞానమునిచ్చును. (క్రీస్తు ఆత్మ)

5. ఈ వ్యవస్థ యొక్క ఆలోచన యేసు యొక్క దైవత్వమును బలపరుస్తున్నప్పటికి, ఆయన యొక్క వాస్తవ మరియు శాశ్వత అవతారమును మరియు కేంద్రిక విమోచనాత్మక స్థలమును తృణీకరిస్తుంది.

ఇ. చారిత్రాత్మక అమరిక

1. 1-18 వచనములలో లోగోస్ అన్న పదము ద్వారా గ్రీకులకు అదే విధంగా హెబ్రీ వారికి సంబంధించుటకు ఒక ప్రయత్నం.
2. ఉన్నతమైన అమరికగల యోహాను సువార్త ఉపోద్ఘాతమునకు నాస్టిసిజమ్ యొక్క తప్పుడు సిద్ధాంతము వేదాంత పూర్వరంగము. 1యోహాను సువార్తకు పై ఉత్తరము కావచ్చును. వేదాంతీయ ఆలోచన వ్యవస్థ అయిన నాస్టిసిజమ్ రెండవ శతాబ్దము వరకు రచనలో తెలియబడలేదు, కాని ప్రారంభ నాస్టిక్ అంశములు ఎర్రసముద్రపు ప్రతులలోను, పై రచనలలోను కనిపించుచున్నవి.
3. సమదృక్పద సువార్తలు (ప్రత్యేకంగా మార్కు) కలువరి సిలువ వరకు యేసు యొక్క దైవత్వమును తెరవెనుక ఉంచినది, కాని యోహాను రచనలు చాలా తదుపరివి. 1వ అధ్యాయంలోనే సంపూర్ణ దేవుడుగా మరియు సంపూర్ణ మానవుడిగా అన్న అంశములను వృద్ధి చేసినవి. (మనుష్య కుమారుడు, యెహె. 2:1 మరియు

దాని 7:13).

ఎఫ్. ప్రత్యేకాంశము చూడుము : యోహాను సువార్త 1వ అధ్యాయము I యోహాను 1 అధ్యాయంలో 1 యోహాను 1వ అధ్యాయానికి పోల్చి చూపబడింది.

**పదము మరియు వాక్యధ్యానము**

**ఎన్.ఎ.ఎస్.బి.( ప్రస్తుత తర్జుమా): 1:1-5.**

> **1. ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. 2. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలంగా కలిగెను. 3. కలిగియున్న దేదియు ఆయన లేకుండ కలుగలేదు. 4. ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను. 5. ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దాని గ్రహింపకుండెను.**

**1:1 "ఆదియందు"** ఇది ఆది 1:1 మరియు 1యోహాను 1:1 ని ప్రతిబింబిస్తుంది. 1యోహాను, ఈ సువార్తకు పై ఉత్తరముగా నమ్మబడుతుంది. 1-5 వచనములు క్రీస్తు యొక్క సృష్టిపూర్వపు దైవిక పూర్వపు ఉనికిని దృఢపరుస్తుంది. (1:15, 8:56-59; 16-28; 17-5; 2కొరి 8:9; ఫిలి. 2:6-7; కొలస్సి 1:17; హెబ్రీ 1:3; 10:5-8)

- **"ఉండెను"** (మూడు పర్యాయములు) ఇది వర్తమానకాలమై గతంలో ప్రారంభమైనది. ఇప్పటికి కొనసాగటము సూచిస్తుంది. ఈ కాలము లోగోస్ యొక్క పూర్వ ఉనికిని చూపించుట గురించి వాడబడింది. ఇది 3, 6 మరియు 14వ.ల ఆరిస్ట్ కాలములతో విభేదించును.

- **"వాక్యము"** గ్రీకు పదమైన లోగోస్ ఒక వర్తమానమును సూచించును, కాని ఏదో ఒక మాటను కాదు. ఈ సందర్భములో లోక సంబంధమైన తర్కములను వివరించుట కొరకు గ్రీకులు ఉపయోగించు బిరుదు. అదే విధంగా "జ్ఞానము"తో హెబ్రీయులు పోల్చినారు. దేవుని వాక్యము, ఒక వ్యక్తిగాను మరియు ఒక వర్తమానముగాను దృఢపరుచుటకు యోహాను ఈ పదమును ఎంచుకొనెను.

- **"దేవుని యొద్ద"** అది "ముఖాముఖి" గా అని సూచించవచ్చు. ఇది సన్నిహిత సహవాసమును సూచిస్తుంది. అదే విధంగా ఇది ఒక దైవిక మూలము, మూడు వ్యక్తిగత ప్రత్యక్షతల అభిప్రాయమును సూచిస్తుంది. యేసు తండ్రి నుండి వేరు, అదే విధంగా తండ్రితో ఆయన ఒక్కడు అని క్రొత్త నిబంధన ఈ విరుద్ధ భావనను దృఢపరుస్తుంది.

- **"వాక్యమే దేవుడై యుండెను"** ఈ క్రియ 1.ఎ వచనంలో వలె వర్తమానకాలము. దేవుడు (థియోస్)తో ఆర్టికల్ లేదు. కాని గ్రీకు లో అభివర్ణించుట కొరకు దేవుడు (థియోస్) ను మొదట ఉంచినారు. ఇది మరియు 18.వ ను పూర్వ ఉనికి గల లోగోస్ యొక్క సంపూర్ణ దైవత్వమునకు సంబంధించిన బలమైన వాక్యములు (5:18; 8:58; 10:30; 14:9; 20:28; రోమా 9:5; హెబ్రీ. 1:8; 2పేతురు. 1:1). యేసు సంపూర్ణంగా దేవుడు మరియు మానవుడు. ఆయన తండ్రి వంటివాడు కాని, గాని తండ్రి వంటి మూర్తి భవత్వమును కల్గినవాడు. క్రొత్త నిబంధన నజరేయుడైన యేసు యొక్క సంపూర్ణ దైవత్వమును దృఢపరుస్తుంది. మరియు 20:28; వాటి ప్రత్యేకతలు యోహాను 1:2, 14, 18; 5:19-23; 8:28; 10:25, 29; 14:11, 12, 13, 16 లో వర్ణించబడినవి.

**1:2** ఇది 1వ వచనమునకు సాదృశ్యమై ఏక దేవతారాధన వెలుగులో సుమారు క్రీ.పూ. 6-5 జన్మించిన యేసు నిరంతరము తండ్రితో ఉండెను. కాబట్టి దేవుడు 2 అని చెప్పే విభ్రాంతి గొలిపే సత్యము.

**1:3 "ఆయన ద్వారా సమస్తమును కలిగెను"** దృశ్యమైన మరియు అదృశ్యమైన వాటి సృష్టికి లోగోస్ తండ్రి యొక్క ప్రతినిధి (10.వ; 1.కొరి. 8:6; కొలస్సి. 1::16; హెబ్రీ. 1:2) కీర్తన. 33:6 మరియు 8:12-23లోని జ్ఞానము యొక్క పాత్రకు సమరూపంగా ఉంది. (ఇది స్త్రీ లింగము, ఎందుచేతనంటే జ్ఞానము స్త్రీలింగ నమవాచకము.)

- **"ఆయన లేకుండా ఏమియును కలుగలేదు"** ఇది నాస్టిసిజమ్ సిద్ధాంతికుల తప్పుడు భోద అయిన ఉన్నత దేవుడు మరియు అధమదేవుడు, మంచి దేవుడు మరియు తక్కువ ఆత్మీయతతో రూపొందిన మూర్తీభవిత్వమునకు విరోధమైనది.

**1:4 "ఆయన యందు జీవము ఉండెను"** ఈ వాక్యము కుమారుడు, వాక్యము నుండి వచ్చిన "జీవము"ను

అభివర్ణిస్తుంది. యోహాను జో, అను పదమును పునరుత్థాన జీవితమును, నిత్యజీవితాన్ని, మరియు దేవుని జీవమును సూచించుటకు వాడెను. (1:4; 3:15, 36, 4:14, 36; 5:24, 26, 29, 39, 40, 47, 48, 51, 53, 54, 63, 65).

- **"ఆ జీవము మనుష్యునికి వెలుగైయుండెను"** దేవుని జ్ఞానము కొరకు మరియు సత్యము కొరకు యోహాను ఉపయోగించే ఉపమానము. వెలుగు (యోహాను 3:19; 8:12; 9:5; 12:46) జీవము అందరికి అని గమనించాలి. మృత సముద్రపు ప్రతులలో కూడా వెలుగు మరియు అంధకారము అనేవి సాధారణ అంశములు. యోహాను తరచుగా ద్వైత (విభేదపు) పదములను మరియు వర్గములను వ్యక్తీకరించినాడు".

**1:5 "వెలుగు ప్రకాశించెను"** ఇది కొనసాగుతున్న భూతకాలము, యేసు ఎల్లప్పుడు ఉన్నవాడు కాని ఇప్పుడే లోకములో ప్రత్యక్షమైనాడు. పాత నిబంధనలో దేవుని ప్రత్యక్షత మానవునిగా దేవుని దూతతో సరిపోల్చబడేది (ఆది. 16:7–13; 22:11–15; 31:11, 13; 48:15–16; నిర్గమ 3:2, 4; 13:21; 14:19; న్యాయా 2:1; 6:22–23; 13:3–22; జకర్యా 3:1–2) ఇది అవతారమునకు పూర్వపు లోగస్ అని ధృడపర్చినారు.

**ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి. "అంధకారము దానిని గ్రహింపకుండెను"**

**ఎన్.ఆర్.ఎస్.వి. "అంధకారము దానిని జయింపకుండెను"**

**టి.ఇ.ఎన్. "అంధకారము ఎన్నడూ దానిని ఆపకుండెను"**

**ఎన్.జె.బి. "అంధకారము దానిని మించలేకపోయెను"**

ఈ పదము యొక్క మూల అర్ధము **"గ్రహించటము"** కాబట్టి ఇది (1) అధిక శక్తి పొందుట కొరకు గ్రహించటము (మత్తయి 16:18) లేక (2) గ్రహించుట లేక అర్ధము చేసుకొనుట ఈ రెండింటిని సూచించుటకు ఈ సందిగ్ధమును యోహాను ఉపయోగించినాడు. యోహాను యొక్క సువార్త ద్వంద్వ రీతిని ప్రత్యేకత కల్గియుంది (ఉదా:– "తిరిగి జన్మించుట లేక పైనుండి," 3:3 మరియు "గాలి – ఆత్మ." 3:8)

**ఎన్.ఎ.ఎస్.బి.(ప్రస్తు తర్జుమా):1:6–10**

**6. దేవునియొద్దనుండి పంపబడిన యొక మనుష్యుడు ఉండెను; అతని పేరు యోహాను. 7. అతని మూలంగా అందరు విశ్వసించునట్లు అతడు ఆ వెలుగును గూర్చి సాక్ష్యమిచ్చుటకు సాక్షిగా వచ్చెను. 8. అతడు ఆ వెలుగైయుండలేదు గాని ఆ వెలుగును గూర్చి సాక్ష్యమిచ్చుటకు అతడు వచ్చెను.**

**1:6–7 "దేవుని యొద్దనుండి పంపబడిన యొక మనుష్యుడు ఉండెను... అతని మూలముగా అందరూ విశ్వసించునట్లు అతడు ఆ వెలుగును గూర్చి సాక్ష్యమిచ్చుటకు సాక్షిగా వచ్చెను.."** బాప్తిస్మమిచ్చు యోహాను పాతనిబంధన యొక్క చివరి ప్రవక్త (ఆయన యొక్క వర్తమానము మరియు దృక్పదము విషయంలో) మలాకీ 3:1 మరియు 4:5 (యోహాను 1:20–25)లో ముందు దూతగా ముందే చెప్పబడినాడు.

బాప్తిస్మమిచ్చు యోహాను గురించిన తొలి అపార్ధములు వృద్ధి చెందిన కారణమున అపొ. యోహాను 6–8 వచనములను కూర్చియుండవచ్చును (లూకా. 3:15; అపొ. 18:25; 19:3). యోహాను, ఇతర సువార్త గ్రంధకర్తల తరువాత వ్రాసెను. కాబట్టి ఈ సమస్య యొక్క వృద్ధిని చూసెను.

**క్రీస్తును గూర్చిన భూతకాలము (ఇంపెర్పెక్ట్ టెన్స్)**

(పూర్వము నుండి ఉండిన) క్రియలలో చెప్పబడి, యోహాను ఆరిస్ట్ కాలము (ఒక కాలమునందు ప్రత్యక్ష పర్చబడిన) మరియు వర్తమాన కాలము (ఫలితార్ధము మిగిల్చిన ఒక చారిత్రాత్మక సంఘటన) (6వ)లో వివరించెను. యేసు ఎల్లప్పుడూ ఉండేవాడు.

**1:6–8** ఈ వచనములు మరియు 15వ (కుండలీకరణము చేయబడిన గత చరిత్ర)లు యేసుకు బాప్తిస్మమిచ్చు యోహాను సాక్ష్యము. ఈయన పాత నిబంధన యొక్క చివరి ప్రవక్త. ఈ వచనములను కావ్యరూపంలో పెట్టడము కష్టతరము. ఈ తొలిపలుకులు కావ్యమా లేక గద్యమా అను భేదము వేదాంత పండితుల మధ్య కలదు.

**1:7 "అతని మూలముగా అందరూ విశ్వసించునట్లు",** ఇది ఒక ఉద్దేశ్యపూర్వకమైన వాక్యము. యోహాను సువార్త ఇతర సువార్తల వలె (సాటిలేని క్రైస్తవ సాహిత్యం) సువార్తిక పత్రిక. లోకమునకు వెలుగైన క్రీస్తునందు విశ్వాసముంచు వారికందరికి అద్భుతమైన రక్షణ బహుమానము. (12.వ; యోహాను 20:31; 1.తిమో. 2:4; 2పేతు. 3:9)

**1:7, 12 "విశ్వసించు వారికి"** యోహాను సువార్తలో ఈ క్రియ 78సార్లు, యోహాను పత్రికలలో 24సార్లు వాడబడినది.

యోహాను సువార్త ఎన్నడూ నామ వాచక రూపమును వాడక, ఎప్పుడూ క్రియారూపమును ఉపయోగించటము శ్రద్ధ గొలిపే విషయము. విశ్వసించటము అనేది ప్రాధమికంగా ఒక జ్ఞాన యుక్తమైన మరియు మానసిక స్పందన కాదు కాని చిత్తాను సారమైన ఒక స్పందన. దీని గ్రీకు పదము మూడు ఇంగ్లీష్ పదముల వలన అనువదించబడింది. నమ్మకము, నమ్మిక, మరియు విశ్వాసము. ఇది "ఆయనను స్వాగతించటం" నకు సాదృశ్యము. (11వ), మరియు "ఆయన అంగీకరించటము" (12వ). రక్షణ దేవుని కృపలోనూ మరియు క్రీస్తు సంపూర్తికార్యము వలనను ఉచితము, కాని అది స్వీకరించబడాలి. రక్షణ ధన్యతలు మరియు బాధ్యతలతో కూడిన నిబంధన సంబంధము.

**1:8** ఇతర సువార్తికుల కంటే వెనుక యోహాను సువార్తికుడు వ్రాసినందున బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యులు యేసును గూర్చి వినకపోవుట ఆయనను అంగీకరించకపోవుటయను సమస్యను గుర్తించి యుండవచ్చు.

**ప్రత్యేక అంశం : యేసును గూర్చి సాక్ష్యము.**

(మార్టురియా) అన్న నామ వాచకము మరియు దాని క్రియ అయిన (మార్టుర్) "సాక్షయయము" యోహాను సువార్తలో మూలపదము. యేసునకు అనేక సాక్ష్యులు కలరు.

1. బాప్తిస్మమిచ్చు యోహాను (యోహాను 1:7,8,15; 3:26,28; 5:33)
2. యేసు స్వయంగా (యోహాను 3:11; 5:31; 8:13-14)
3. సమరియు స్త్రీ (యోహాను 4:39)
4. తండ్రియైన దేవుడు (యోహాను 5:32, 34, 37; 8:18; 1 యోహాను 5:9)
5. లేఖనము (యోహాను 5:39)
6. లాజరు లేపబడినప్పుడు జన సమూహము (యోహాను 12:17)
7. ఆత్మ (యోహాను 15:26-27; 1 యోహాను 5:10, 11)
8. శిష్యులు (యోహాను 15:27; 19:35; 1యోహా. 1:2? 4:14)
9. గ్రంధకర్త (యోహను 21:24)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 1:9-13.**

**9. నిజమైన వెలుగు ఉండెను; అది లోకములోనికి వచ్చుచు ప్రతి మనుష్యుని వెలిగించుచున్నది. 10. ఆయన లోకములో ఉండెను. లోకమాయన మూలముగా కలిగెను గాని లోకమాయనను తెలిసికొనలేదు. 11. ఆయన తన స్వకీయులయొద్దకు వచ్చెను. ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు. 12. తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. 13. వారు దేవుని వలన పుట్టినవారే గాని, రక్తమువలననైనను శరీరేచ్ఛవలననైనను మనుషేచ్ఛవలననైనను పుట్టినవారు కారు.**

**1:9 "నిజమైన వెలుగు"** ఇది "నిజము" అసలైన మరియు ఖచ్చితమైనది, కేవలము అబద్ధమునకు విరోధమైనది. ఇది మొదటి శతాబ్దములో వేదాంతీయమైన భిన్న పద్ధతులకు సంబంధించినది. ఇది యోహాను రచనలలోని సాధారణ విశేషణము (3:35; 4:23, 37; 6:32; 7:28; 15:1; 17:3; 19:35 మరియు 1యోహాను 2:8; 5:20 మరియు ప్రకటన గ్రంథంలో పదిసార్లు) 6:55 వద్ద ప్రత్యేక అంశము చూడుము.

▣ **"అది లోకములోనికి వచ్చును"** యేసు పరలోకమును విడిచిపెట్టి ఆత్మీయ వాతావరణమును విడిచిపెట్టి భౌతిక కాలములోనికి, స్థలములోనికి ప్రవేశించటం కొరకు యోహాను తరచుగా ఈ వాక్యమును ఉపయోగించినాడు. (6:14; 9:39; 11:17; 12:46; 16:28) ఈ వచనములో ఇది యేసుని అవతారము కొరకు సూచించబడింది.

▣ **ఎన్.ఎ.ఎస్.బి. "ప్రత మనుష్యుని వెలిగించుచు"**
**ఎన్.కె.జె.వి. "ప్రతి మనుష్యునికి వెలుగునిచ్చుచూ"**
**ఎన్.ఆర్.ఎస్.వి. "ప్రతి వారిని వెలిగించుచూ"**
**టి.ఇ.వి. "ప్రజలందరి పైనా ప్రకాశించుచూ"**

**ఎన్.జె.బి. "అది అందరికి వెలుగునిచ్చును"**

ఈ వాక్యము రెండు రీతులుగా అర్థము చేసుకొనవచ్చును. మొదటగా, గ్రీకు సాంస్కృతిక అమరికను బట్టి, ఇది ప్రతి మనుష్యునిలో ఉన్న ప్రత్యక్షత యొక్క అంతరగిక వెలుగు అనే దైవిక కోణము. ఈ విధంగా క్వాకర్స్ ఈ వచనమును వ్యాఖ్యానించుదురు అయినప్పటికి అటువంటి అభిప్రాయము యోహానులో ఎన్నడూ కనిపించలేదు. యోహానుకు "వెలుగు" అనేది మానవుని యొక్క దుష్టత్వమును బయలు పరిచేది. (3:19-21).

రెండవదిగా, ఇది సహజ ప్రత్యక్షతను సూచించవచ్చు. ప్రకృతి ద్వారా దేవుడు తెలియబడటం (కీర్తన 19:1-5; రోమా 1:19-20) లేక ఒక అంతరంగిక నైతిక భావన (రోమా 2:14-15) కాని దేవుని పరమైన ప్రకాశము మరియు యేసుక్రీస్తు ద్వారా రక్షణ అనేది మాత్రమే నిజమైన వెలుగు.

**1:10 "లోకము"** కాస్మోస్ అన్న పదము యోహాను మూడు రీతులుగా ఉపయోగించినాడు:- (1) భౌతిక విశ్వము (1:10,11; 11:9; 16:21; 17:5, 24; 21:25); (2) మానవులందరూ (1:10,29; 3:16, 17; 4:42; 6:33; 12:19, 42; 18:29); మరియు (3) వేరుగా నుండి నిర్వహించబడుతున్న పతనమైన మనావ సమాజము. (7:7; 15:18-19; 1. యోహాను 2:15; 3:1, 13). ఈ సందర్భంలో 2. అన్వయమైనది.

- **"లోక మాయనను తెలుసుకొనలేదు"** పతనమైన అన్య జనాంగము గాని లేక ఎన్నిక చేయబడిన ఇశ్రాయేలు జనాంగము కాని యేసుని వాగ్ధానము చేయబడిన మెస్సియగా గుర్తించలేదు. "ఎరుగుట" అను పదము హీబ్రూ భావనలో కొన్ని సత్యములను జ్ఞాన యుక్తముగా తెలుసుకోవటమే కాదు కాని సన్నిహిత సంబంధమును సూచిస్తుంది. (ఆది 4:1; యిర్మియా 1:5)

**1:11 "ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెనుగాని, ఆయన స్వకీయులు ఆయనకు అంగీకరింపలేదు"** "స్వకీయులు" అన్నమాట 11వ.లో రెండుసార్లు వాడబడినది. మొదటి వ్యాకరణ రూపము తటస్థ బహువచనము ఇది (1) సృష్టి అంతటికినీ లేక (2) భౌగోళికంగా యూదయ లేక యెరూషలేము సూచిస్తుంది.

**1:12 "అయితే ఆయనను ఎందరు అంగీకరించిరో"** ఇది రక్షణలో మానవుల భాగమును చూపెడుతుంది (16.వ) క్రీస్తులో దేవుని కృపావరమునకు మానవులు స్పందించాలి. (3:16; రోమా 10:9-13; ఎఫెసి 2:8-9) నిశ్చయంగా దేవుడు సార్వభౌముడు, అయినప్పటికి ఆయన సార్వభౌమత్వంతో షరతులతో కూడిన నిబంధన సంబంధమును పతనమైన మానవులతో ఆరంభించినాడు, పతనమైన మానవులు పశ్చాత్తాప పడాలి. విశ్వసించాలి. విధేయత చూపించాలి మరియు విశ్వాసమునందు కొనసాగాలి.

- **"ఆయన అధికారమునిచ్చెను"** ఈ గ్రీకు పదము 1. న్యాయపరమైన అధికారము లేక (2) హక్కులే ధన్యత (5:27; 17:2; 19:10, 11) అను అర్థమిచ్చును. యేసుక్రీస్తు ద్వారా పతన మానవులు ఇప్పుడే దేవుని తెలుసుకోగలరు మరియు ఆయనను దేవునిగా, తండ్రిగా అంగీకరించగలరు.

- **"దేవుని పిల్లలగుటకు"** క్రొత్త నిబంధన గ్రంథకర్తలు క్రైస్తవ్యమును వివరించుటకు విరివిగా కుటుంబ సంబంధ ఉపమానములను ఉపయోగించెడివారు: (1) తండ్రి; (2) కుమారుడు (3) పిల్లలు; (4) తిరిగి జన్మించటము; మరియు (5) దత్తత. క్రైస్తవ్యము ఒక కుటుంబపు రూపము గాని ఉత్పత్తి కాదు (పరలోకమునకు టికెట్టో, లేక అగ్ని భీమా పాలసీ కాదు).

పిల్లల కొరకు ఉపయోగించెడి రెండు గ్రీకు పదములు, ఒకటి ఎప్పుడూ యేసుకొరకు (హుయస్), మరి యొకటి (టెక్నోన్, టెక్నా) అనేది విశ్వాసులు కొరకు వాడటం అనేది ఆశ్చర్యం గొలిపే విషయము. క్రైస్తవులు దేవుని పిల్లలు, కాని యేసు వంటి పిల్లలు కారు. ఆయన సంబంధము సాటిలేనిది కాని సాదృశ్యమైనది.

- **"విశ్వాసముంచిన వారికి"** ఇది భూతకాలపు సమాపక క్రియ అనగా "విశ్వాసంలో కొనసాగువారు" "విశ్వాసము" అన్న పదము యొక్క ఉత్పత్తి ఉనికి ప్రస్తుతపు అర్థమును స్థాపించుటలో సహాయపడుతుంది. హీబ్రూ భావనలో ఇది స్థిరంగా నిల్చున్న వ్యక్తిని కృతజ్ఞతగల, నమ్మదగిన వ్యక్తిని సూచించుటకు ఉపమానరీతిగా చెప్పబడింది. గ్రీకు సమరూపంగా ఇంగ్లీష్‌లో "విశ్వాసము" మరియు "నమ్మకం" మరియు "ధృడనిశ్చయం"గా అనువదించబడింది. బైబిల్ విశ్వాసము అనేది ప్రాధమికంగా మనం చేసే ఒక విషయం కాదు గాని ఒకని యందు మనం ఉంచే ఒక నమ్మకం, ఇది దేవుని యొక్క నమ్మదగిన తనం కాని మనది కాదు. పతనమైన మానవుడు దేవుని యొక్క నమ్మదగిన తనమును నమ్మటము, ఆయన విశ్వాసతను విశ్వసించుటకు, ఆయన ప్రియుని యందు నమ్మకం ఉంచటము కానీ, మానవ విశ్వాసము కేంద్రం, ప్రత్యేక అంశం : 2:23 చూడుము.

- **"ఆయన నామము నందు"** పాత నిబంధనలో ఒక వ్యక్తి యొక్క పేరు చాలా ప్రాముఖ్యమైనది. ఇది వారి గుణము గురించిన శక్తివంతమైన ప్రవచనము / నిరీక్షణ లేక వారి గుణము యొక్క వివరణ నామమందు విశ్వాసముంచుట

అనగా ఒక వ్యక్తిని నమ్మటం మరియు ఒక వ్యక్తిని స్వీకరించడం.

**1:13 ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి. "రక్తము వలననైనను శరీరేచ్ఛవలనైనను మానుషేచ్ఛవలనైనను పుట్టినవారు కారు"**

**టి.ఇ.వి. "సహజ వనరులను బట్టి వారు దేవుని పిల్లలు కాలేదు. అనగా ఒక మానవ తండ్రికి పుట్టిన పిల్లలు కారు"**

**ఎన్.జె.బి. "మానవ ప్రయత్నంలో పుట్టినవారు లేక శారీరక వాంఛ లేక మానవ చిత్తము వలన కాదు"**

**"రక్తము"** అన్నపదము బహువచనం ఇది జాతి ధన్యత కాదు లేక మానవ లైంగిక సంతతికాదు గాని ఆయన కుమారుని యందు విశ్వాసము ఉంచిన దేవుడు ఎన్నుకొనిన. జనాంగమును ఆకర్షించుటను సూచిస్తుంది. (6:44, 65) 12 మరియు 13 వచనాలు దేవుని సార్వభౌమత్వమునకు మరియు మానవ స్పందన అవసరతకు మధ్య గల నిబంధన సంబంధమైన సమతుల్యతను ప్రదర్శిస్తున్నది.

**ఎన్.ఎ.ఎస్.బి (ఆధునిక తర్జుమా) 1:14-18.**

**14. ఆ వాక్యము శరిర ధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను; తండ్రి వలన కలిగిన అద్వితీయకుమారుని[1] మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి. 15. యోహాను ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచు – నా వెనుక వచ్చువాడు నాకంటె ప్రముఖుడు గనుక ఆయన నాకంటె ముందటివాడాయెననియు, నేను చెప్పినవాడు ఈయనే అనియు ఎలుగెత్తి చెప్పెను. 16. ఆయన పరిపూర్ణతలోనుండి మనమందరము కృప వెంబడి కృపను పొందితిమి. 17. ధర్మశాస్త్రము మోషె ద్వారా అనుగ్రహింపబడెను; కృపయు సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెను. 18. ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు; తండ్రి రొమ్ముననున్న అద్వితీయ కుమారుడే[1] ఆయనను బయలుపరచెను.**

**1:14 "ఆ వాక్యము శరీరధారియై"** యోహాను క్రైస్తవ్యమును గ్రీకు అన్వయ అభిప్రాయముతో కలుపుతున్న నాస్టిటసిజమ్ యొక్క తప్పుడు సిద్ధాంతములను దాడి చేస్తున్నాడు. ఇమ్మానుయేలు యొక్క వాగ్దానము యొక్క నెరవేర్పుకు (యెషయా 4:1-3). పతనమైన మానవుల మధ్యకు దేవుడు నివాసమును ఎంచుకొనినాడు (అక్షరార్ధముగా తన గుడారము వేసెను) "శరీరము" అన్న పదము పౌలు రచనలోని పాప స్వభావమునకు సంబంధించినది కాదు.

**"మన మధ్య నివసించెను"** అక్షరార్ధముగా "నివాసము ఏర్పరచుకొనెను" అని అర్ధము. ఇది అరణ్యపు సంచారము మరియు ప్రత్యక్ష గుడారము యొక్క యూదుల పూర్వచరిత్రను సూచిస్తుంది. (ప్రక 7:15; 21:3) ఈ అరణ్యసంచారములను యూదులు "హనీమూన్ కాలం" గా తరువాత పిలిచినారు. ఈ కాలములో తప్పించి ఇశ్రాయేలీయులతో దేవుడు ఎప్పుడు అంత సన్నిహితంగా లేడు. ఈ ప్రత్యేకమైన దైవిక మేఘముకు "షకీనా"గా పిలిచినారు. ఈ హెబ్రీ పదపు అర్ధము "కలిసి నివసించటము".

**"మనము ఆయన మహిమను కనుగొంటిమి"** ఇది(1) యేసుని జీవితంలోని రూపాంతరము లేక ఆరోపణము కావచ్చును లేక(2) అదృశ్యుడైన యెహోవా ఇప్పుడు సంపూర్తిగా తెలియబడెను. అన్నది కావచ్చు. 1. యోహాను 1:1-4లో కూడా ఇదే అభివర్ణన తప్పుడు నాస్టిక్ సిద్ధాంతములకు విరోధంగా ఆత్మకును, భౌతికంనకు గల నిత్యసంబంధమును వర్ణిస్తుంది. పాత నిబంధనలో "మహిమ" అన్న పదము వాణిజ్యపరమైన పదము "బరువుగా ఉండటటము" బరువుగా వున్నది విలువైనదిగా యోగ్యత కల్గినదిగా కనిపిస్తుంది. ప్రకాశం అన్న అంశం దేవుని ప్రభావం కొరకు వ్యక్తం చేయుటకు చేర్చబడింది. (నిర్గమ. 15:16; 24:17; యెషయా 60:1-2). ఆయన మాత్రమే అర్హుడు మరియు యోగ్యుడు. పతనమైన మానవులను పైకెత్తుటలో ఆయన జ్ఞానవంతుడు (నిర్గమ. 33:17-23; యెషయా 6:5) దేవుడు నిజంగా క్రీస్తు ద్వారా మాత్రమే తెలియబడును. (యిర్మియా 1:14; మత్తయి 17:2, హెబ్రీ 1:3; యాకోబు 2:1)

**"మహిమ"** అన్న పదము కొద్దిగా సందిగ్ధము: (1) ఇది "దేవుని నీతి"కి సాదృశ్యంగా ఉంది; (2) ఇది దేవుని "పరిశుద్ధత" లేక "పరిపూర్ణత"; (3) మానవుడు సృష్టింపబడిన దేవుని స్వరూపము (ఆది 1:26-27; 5:2; 9:6), కానీ అది పతనంతో చెల్లాచెదిరినది కావచ్చును (ఆది 3:1-22) ఇది మొదట తన ప్రజలతో దేవుని సన్నిధి కొరకు వాడబడినది. (నిర్గమ 16:7, 10; లేవి, 9:23; సంఖ్యా 14:10)

**ఎన్.ఎ.ఎస్.బి. ఎన్.కె.జె.వి. 'తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమ వలె"**

**ఎన్.ఆర్.ఎస్.వి. "తండ్రి ఏకైక కుమారుని మహిమ వలె"**

**టి.ఇ.వి. "తండ్రి ఏకైక కుమారునిగా పొందవలసిన మహిమగా"**

**ఎన్.జె.బి. "తండ్రి ఏకైక కుమారునిగా ఆయన మహిమ"**

ఈ పదము **"ఏకైక"** (మోనొగినెస్) అనగా "సాటిలేని, ఒక రకమైన" (3:16) లాటిన్ బైబిల్ దీనిని "అద్వితీయ"గా అనువదించినది. దురదృష్టవశాత్తు పాత ఇంగ్లీషు అనువాదము దీనిని అనుసరించినది (లూకా 7:12; 8:42; 9:38; హెబ్రీ 11:17) ఏకత్వమే మరియు సాటిలేని తనము ప్రాముఖ్యము గాని లైంగిక భేదము కాదు.

- **"తండ్రి"** పాత నిబంధన తండ్రిగా దేవునికి ఉపమానరీతిలో వివరిస్తుంది 1. ఇశ్రాయేలు జనాంగము యెహూవా "కుమారుని"గా చెప్పబడినారు. (హోషయా 11:1; మలాకీ 3:17); 2. ద్వితీయోపదేశకాండములో కూడా దేవుడు తండ్రికి పోలికగా వాడబడినది. (1:31); 3. ద్వితి 32లో ఇశ్రాయేలు "ఆయన పిల్లలు"గా మరియు దేవుడు "వారి తండ్రి"గా పిలువబడినాడు; 4. ఈ పోలిక కీర్తన 103:13లో చెప్పబడినది మరియు కీర్తన 68:5 (తండ్రి లేని వారికి తండ్రి) అని వృద్ధి చెందబడినది; 5. ఇది ప్రవక్తల గ్రంథములో సర్వసాధారణం (యెషయా 1:2; 63:8; ఇశ్రాయేలు కుమారునిగా, దేవుడు తండ్రిగా 63:16; 64:8; యిర్మియా 3:4; 19; 31:9).

యేసు ఈ పోలికను తీసుకొని కుటుంబ సహవాసములోనికి లోతుగా వివరించినాడు, ప్రత్యేకంగా యోహాను 1:14, 18; 2:16; 3:35; 4:21, 23; 5:17, 18, 19, 20, 21, 22, 23, 26, 36, 37, 43, 45; 6:27, 32, 37, 44, 46, 57; 8:16, 19, 27, 28, 38, 42, 49, 54; 10:15, 17, 18, 25, 29, 30, 32, 36, 37, 38, 11:41, 12:26, 27, 28, 49, 50; 13:1; 14:2, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 16, 20, 21, 23, 24, 26, 28, 31; 15:1, 8, 9, 10, 15, 16, 23, 24, 26; 16:3, 10, 15, 17, 23, 25, 26, 27, 28, 32; 17:1, 5, 11, 21, 24, 25; 18:11; 20:17, 211.

- **"కృపా సత్యసంపూర్ణుడిగా"** ఈ జత పదములు పాత నిబంధన హెసెడ్‌ను అనుసరిస్తుంది. (నిబంధన ప్రేమ మరియు విధేయత) మరియు ఎమెత్ (నమ్మదగిన తనము). ఇవి సామె. 16:6లో కలిసి వాడబడినవి. ఇది యేసుని గుణమును వివరిస్తుంది. (17వ) ప్రత్యేక అంశం సత్యం 6:55; 17:3లో చూడండి.

**1:15 "ఆయన నా కంటె ముందటివాడు"** ఇది యేసు యొక్క పూర్వ ఉనికిని గూర్చిన బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క దృఢమైన దృవీకరణ (1:1; 8:56-59; 16:28; 17:5; 2 కొరి 8:9; ఫిలి 2:6-7; కొలస్సి 1:17; హెబ్రీ 1:3-10; 5-8) పూర్వ ఉనికి మరియు ముందుగా చెప్పబడిన ప్రవచనము అన్నిటిని మించిన దేవుడు మరియు చరిత్రకు ఆవల నుండే దేవుడు మరియు ఆయన చరిత్రలో పనిచేయును అని దృఢ పరుస్తున్నవి. ఇది బైబిల్ దృక్పధమునకు అంతర్గత భాగము.

**1:16-18** యోహాను సువార్త యొక్క ఒక విశేష గుణము ఏమిటంటే, గ్రంథకర్త ఒక చారిత్రాత్మ సంఘటన, చర్చ లేక బోధన భాగములోని తన స్వంత వ్యాఖ్యానంతో వెళ్ళటం తరచుగా యేసు ఇతర వ్యక్తులు, యోహాను మాటలు మధ్య వ్యత్యాసమును చూపించటము కష్టతరము. 16-19వ.ల వ్యాఖ్యానము యోహాను యొక్క స్వంత వ్యాఖ్యానము లని వేదాంత కర్తలు దృవీకరించుచున్నారు.

**1:16 "పరిపూర్ణత"** ఇది గ్రీకు పదము ప్లెరొమా. నాస్టిక్ తప్పుడు బోధకులు ఉన్నత దేవునికి మరియు తక్కువ ఆత్మీయ జీవులకు మధ్య ఉన్న దేవ దూతలను వివరించుట కొరకు వాడబడినది. (కొలస్సి 1:19; 2:9; ఎఫసి.4:13) ఈ వచనం ద్వారా యోహాను ఆది నాస్టిక్ సిద్ధాంతమును ఎదిరిస్తున్నాడు.

- **ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.ఆర్.ఎస్.వి. "కృప వెంబడి కృప"**

**ఎన్.కె.జె.వి. "కృప కొరకు కృప"**

**టి.ఇ.వి. "ఒక ఆశీర్వాదము వెంబడి వేరొక ఆశీర్వాదము"**

**ఎన్.జె.బి. "ఒక వరము వెంబడి ఒక వరము"**

కృపను ఎలా అర్ధము చేసుకొనగలము (1) రక్షణ కొరకైన క్రీస్తు నందు దేవుని ప్రేమ; (2) క్రైస్తవ జీవితము కొరకైన దేవుని కరుణ; లేక (3) క్రీస్తునందైన నూతన నిబంధన ద్వారా దేవుని కరుణ కీలకాంశము కృప. యేసు అవతారము ద్వారా దేవుని కృప అద్భుతముగా ఇవ్వబడింది. పతనమైన మానవుల కొరకైన దేవుని "అవును", యేసు (II కొరి 1:20)

**1:17 "ధర్మ శాస్త్రము"** మోషే ధర్మశాస్త్రము చెడ్డది కాదు, అది సిద్ధపరిచేది మరియు రక్షణ కొరకు సంపూర్ణ ప్రణాళిక. (గలతీ 3:23–29; రోమా. 4)

- **"కృప"** ఇది పతనమైన మానవుల కొరకైన దేవుని అపారమైన ప్రేమ (ఎఫెసి. 2:8). కృప (ఖారిస్), ఈ పదము పౌలు రచనలలో చాలా ప్రాముఖ్యమైనది. ఈ వాక్య భాగములో మాత్రమే యోహానులో వాడబడింది. (1:14, 16, 17). క్రొత్త నిబంధన గ్రంధకర్తలు, ప్రేరణ క్రింద వారి స్వంత పదజాలమును, ఉపమానములను ఉపయోగించుటకు అవకాశము ఇవ్వబడినారు.
- **"సత్యము"** ఇది (1) విశ్వాస్యత లేక (2) అసత్యమునకు విరోధమైనది (1:14; 8:32; 14:6) గా చెప్పబడింది. కృప మరియు సత్యములు యేసు ద్వారా వచ్చెనని గమనించండి.
- **"యేసు"** "మొదటి మాట"లో మరియు కుమారుడైన యేసు యొక్క మానవ పేరు మొట్టమొదటగా వాడబడుట.

**1-18 "ఎవడు ఎప్పుడైనను దేవుని చూడలేదు"** ఇది నిర్గమ. 33:20–23ను విభేదిస్తున్నట్టుగా కొంతమంది చెప్పుదురు. హీబ్రూ పదము వెళ్ళిపోయిన తరువాత మిగిలిన ప్రకాశమానమే గాని అది భౌతికంగా దేవుని దృశ్యము కాదని తెలియజేస్తుంది. ఈ వాక్యము యొక్క ముఖ్య అంశము ఏమిటంటే, క్రీస్తు మాత్రమే దేవుని ప్రత్యక్షపరిచెను. (14:8)

- **ఎన్.ఎ.ఎస్.బి. "అద్వితీయ కుమారుడు"**

  **ఎన్.కె.జె.వి. "ఏకైక కుమారుడు"**

  **ఎన్.ఆర్.ఎస్.వి. "ఒకే ఒక్క దేవుని కుమారుడు"**

  **టి.ఇ.వి. "ఏకైక కుమారుడు"**

  **ఎన్.జె.బి. "ఒకే ఒక్క కుమారుడు"**

  ఇక్కడ గ్రీకు ప్రతుల వ్యత్యాసము కలదు. దియోస్ / దేవుడు అని $P^{66}$, $P^{75}$ మరియు, C, "కుమారుడు" అన్న పదము దేవునికి ప్రతిగా MSS A మరియు $C^3$ లో ఉన్నది. "కుమారుడు" అన్న పదము "అద్వితీయ కుమారుడు" అనేవి యోహాను 3:16, 18 మరియు 1. యోహాను 4:9లో శాస్త్రుల జ్ఞాపకము నుండి వచ్చినది. (బ్రూస్, ఎమ్. మెట్జర్ యొక్క ఎ టెక్స్‌వల్ కామెంటరీ ఆన్ దాగ్రీకు న్యూటెస్టమెంట్, 198 పేజి). ఇది యేసుని యొక్క సంపూర్ణత కొరకైన బలమైన దృవీకరణ. ఈ వచనము యేసునకు మూడు బిరుదులను ఇచ్చుచున్నవి. (1) అద్వితీయుడు, (2) దేవుడు, మరియు (3) తండ్రి రొమ్మున ఉన్నవాడు.

  బార్ట్ డి. ఎర్మాన్స్, దా ఆర్తోడాక్స్ కరప్షన్ ఆఫ్ స్క్రిప్టర్, పే. 78–82లో మంచి చర్చ కలదు.
- **"తండ్రి రొమ్మున ఉన్నవాడు"** దేవునితో అన్న మాటకు ఇది సమముగా ఉంది. 1 & 2వ సన్నిహిత సంబంధమును సూచిస్తుంది.
- **ఎన్.ఎ.ఎస్.బి. "ఆయనను వివరించెను"**

  **ఎన్.కె.జె.వి. "ఆయనను ప్రకటించెను"**

  **ఎన్.ఆర్.ఎస్.వి, ఎన్.జె.బి. "ఆయనను తెలియపరచెను"**

  **టి.ఇ.వి. "ఆయనను తెలియపరచెను"**

  1:18లోని గ్రీకు పదము నుండి ఇంగ్లీషు పదమైన "ఎక్సిజీసిస్" "వివరించెను" మనము పొందుకొన్నాము. ఇది దేవుని పరిపూర్ణ ప్రత్యక్షతను వివరిస్తుంది. దేవుని ప్రత్యక్ష పర్చటము యేసు విధులలో ఒకటి. (యోహాను 14:7–10; హెబ్రీ. 1:2–31)

  యేసుని చూడటము యేసుని తెలుసుకోవటము దేవుని చూడటము మరియు దేవుని తెలుసుకోవటమే.

**చర్చించుట కొరకు ప్రశ్నలు**

1. లోగోస్‌ను నిర్వచించి పురాతన మత సామాజిక మరియు బైబిల్ వాదకాలను వివరించండి?
2. యేసు పూర్వ ఉనికి సిద్ధాంతము ఎందుకు ప్రాముఖ్యమైనది?
3. రక్షణలో మానవుని భాగము ఏమిటి? యేసుని ఒకడు ఎలా స్వీకరించగలడు?
4. వాక్యము, శరీరమును ధరించవలసిన అవసరము ఏమి?
5. వాక్య భాగము క్రమబద్ధీకరణ చేయవలసిన అవసరం ఏమిటి?
6. యేసుని వివరించడానికి వేర్వేరు వేదాంత సత్యములను తెలియజేయండి? (కనీసం 8)
7. 18వ వచనం ఎందుకు ప్రాముఖ్యమైనది?

**19–51 వచనములకు సందర్భోచిత తలంపులు:**

ఎ. బాప్తిస్మమిచ్చు యోహానుకు సంబంధించిన ఈ వాక్య భాగము ఆది సంఘము యొక్క రెండు తప్పుడు అర్థములతో వ్యవహరిస్తుంది.

1. అది బాప్తిస్మమిచ్చు యోహాను వ్యక్తిత్వమునకు సంబంధించినది. 6–9, 20, 21, 25; మరియు 3:22–36;
2. అది క్రీస్తు యొక్క వ్యక్తిత్వమునకు సంబంధించినది. 32–34వ 1. యోహాను 1లో కూడా ఈ నాస్టిక్ సిద్ధాంతమునకు విరోధంగా చెప్పబడింది. 1. యోహాను పత్రిక, యోహాను సువార్తకు పై ఉత్తరముగా చెప్పవచ్చు.

బి. యోహాను సువార్త. యేసుక్రీస్తు యోహానుచే బాప్తిస్మము తీసుకొను విషయంలో మౌనంగా ఉంది. సంఘ సంస్కరణలు, బాప్తిస్మము మరియు ప్రభు రాత్రి సంస్కారము వంటి యోహాను సువార్త నుండి గైర్హాజరవటం గమనించదగినవి.

**ఈ తొలగింపునకు రెండు కారణములు కలవు.**

1. ఆది సంఘములోని సంస్కరణల తత్వము యోహాను వీటిని అభివర్ణించకపోవుటకు కారణమైనది. యోహాను సువార్త సంబంధములపైన గాని సంస్కరణలపై గాని శ్రద్ధ చూపటము లేదు. బాప్తిస్మము మరియు ప్రభురాత్రి భోజనముల నిమిత్తము యోహాను ప్రస్తావించలేదు.
2. యోహాను, మిగిలిన సువార్తల తరువాత వ్రాసి, వాటికి అనుబంధముగా చేర్చబడినది. మిగిలిన సువార్తలు సంస్కరణలను ప్రస్తావించుచుండగా వాటి చుట్టూ ఉన్న సంఘటనలను యోహాను వివరించెను. (13–17 అధ్యాయముల)లోని సంభాషణలు దీనికి ఉదాహరణ.

సి. యేసుక్రీస్తు కొరకై యోహాను ఇచ్చే సాక్ష్యమును ఇది అభివర్ణిస్తుంది. యోహాను ఈ క్రింది క్రీస్తు సంబంధ పదములు ఉపయోగించెను.

1. యేసు దేవుని గొఱ్ఱెపిల్ల, (29వ) యేసు కొరకైన బిరుదులలో ఇక్కడ మరియు ప్రకటన గ్రంధములలో ప్రస్తావించబడింది.
2. యేసు ముందు నుండి ఉన్నవాడు (30.వ)
3. యేసు దేవుని కుమారుడు (34.వ)
4. యేసు పరిశుద్ధాత్మను స్వీకరించువాడు మరియు ఇచ్చువాడు.

డి. యేసు యొక్క వ్యక్తిత్వము మరియు కార్యము వ్యక్తిగత సాక్ష్యములతో వృద్ధి అయినది.

1. బాప్తిస్మమిచ్చు యోహాను
2. అంద్రెయ మరియు సీమోను
3. ఫిలిప్పు మరియు నతానియేలు

ఈ సువార్త ఇంత సహజ సాంకేతిక సాహిత్యముగా ఉన్నది. ఈ సువార్త 27 సంభాషణలు లేక యేసుని

గూర్చిన సాక్ష్యములను కలిగి యున్నది.

**పదము మరియు వాక్య ధ్యానము**

**ఎన్.ఎ.ఎస్.బి. (ఆధునిక తర్జుమా): 1:19-23**

**19. నీవెవడవని అడుగుటకు యూదులు యోరూషలేము నుండి యాజకులను లేవియులను యోహానునొద్దకు పంపినప్పుడు అతడిచ్చిన సాక్ష్యమిదే. । 20. అతడు ఎరుగననక ఒప్పుకొనెను; - క్రీస్తును[2] కానని ఒప్పుకొనెను. । 21. కాగా వారు - మరి నీవెవరవు నీవు ఏలీయావా అని అడుగగా అతడు - కాననెను. । 22. నీవు ప్రవక్తవా అని అడుగగా -కానని ఉత్తరమిచ్చెను. కాబట్టి వారు - నీవెవరవు? మమ్ము పంపించినవారికి మేము ఉత్తరమియ్యవలెను గనుక నిన్ను గూర్చి నీవేమి చెప్పుచున్నావని అతని నడిగిరి. । 23. అందుకతడు - ప్రవక్తయైన యెషయా చెప్పినట్టు నేను ప్రభువు త్రోవ సరాళముచేయుడి అని అరణ్యములో ఎలుగెత్తి చెప్పు ఒకని శబ్దము అని చెప్పెను.।**

**1:19 'యూదులు"** యోహానులో (1) యేసునకు విరోదంగా ఉన్న యూదయ ప్రజలు లేక (2) మత నాయకులు మాత్రమే. క్రీ.శ. 90లో జామ్నియా కౌన్సిల్ క్రైస్తవులకు విరోధంగా యూదుల వైఖరి బయలుపడింది.

- **"యాజకులు మరియు లేవియులు"** బాప్తిస్మమిచ్చు యోహాను కూడా యాజకుల వంశము (లూకా. 1:5). యోహాను సువార్తలో "లేవీయులు" అన్న పదము ఒకేసారి ప్రస్తావించబడింది. వీరు దేవాలయపు బంట్రోతులు కావచ్చు. వీరు యెరూషలేము నుండి సత్యములను కనుగొనుటకు పంపబడిన అధికరక వర్గము వారు (24.వ) యాజకులు మరియు లేవియులు సాధారణముగా సద్దూకయ్యులు, శాస్త్రులు పరిసయ్యులుగా ఉండేవారు. (24.వ). బాప్తిస్మమిచ్చు యోహానును ప్రశ్నించే రెండు వర్గముల వారు వీరే. రాజకీయ మరియు మత ప్రతివాదులు యేసుని వ్యతిరేకించేవారు.
- **"నీవెవడవు"** వ.25లో యేసుని కూడా ఇదే ప్రశ్నించారు. బాప్తిస్మమిచ్చు యోహాను మరియు యేసుక్రీస్తు వారి క్రియలు మరియు వర్తమానములు యూదుల అధికారులను అసౌకర్యమునకు గురి చేసినవి.

**1:20 "అతడు ఎరుగననక ఒప్పుకొనెను"** ఈ వాక్యము బలమైనది. వాగ్ధానము చేయబడిన మెస్సియా (క్రీస్తు) ను మూడు సార్లు తృణీకరింపబడుటయును ఊహించెను.

- **"క్రీస్తు"** క్రీస్తు అన్న గ్రీకు పదము, హీబ్రూ పదమైన "మెస్సియా" నుండి వచ్చినది. దీనికి "అభిషిక్తుడు" అని అర్థము. పాతనిబంధనలో అభిషేకము అన్న అంశము ఒక ప్రత్యేకమైన కార్యము కోసము నియమించబడుటను సూచిస్తుంది. రాజులు, యాజకులు, మరియు ప్రవక్తలు అభిషేకింపబడినవారు. నూతన యుగమును ప్రారంభించు ఒక వ్యక్తిని గుర్తించుట కొరకు ఈ పదము వాడబడినది. బాప్తిస్మమిచ్చు యోహానే 400 సంవత్సరములకు ముందు ఉన్న ప్రవక్తల తరువాత మొట్టమొదటిసారిగా యోహావా కొరకు మాట్లాడినవాడు గనుక చాలామంది ఆయనే యేసు అని తలంచారు.
- **1:21 "మరి నీవెవడవు, నీవు ఏలియావా?"** ఏలియా మరణించకుండా సుడిగాలి చేత ఎత్తబడినాడు (II రాజులు 2:1) కాబట్టి మెస్సయా రాకమునుపు ఆయన వచ్చునని ప్రజలు ఆశించెడివారు. (మలాకీ 3:1; 4:5) బాప్తిస్మమిచ్చు యోహాను ఏలియా వలె చేసేవాడు మరియు కనిపించేవాడు (జకర్యా. 13:4).
- **"నేను కానని ఉత్తరమిచ్చెను"** బాప్తిస్మమిచ్చు యోహాను అతనిని ఏలియా వంటి అంత్యదినముల పాత్రగా చూడలేదు, కాని మలాకీ ద్వారా ప్రవచింపబడిన దాని నెరవేర్పుగా యేసు చూసెను. (మత్తయి. 11:14; 17:12).
- **"నీవు ప్రవక్తవా"** మోషే తరువాత, ఆయన వంటి వాడొకడు వచ్చునని మోషే ప్రవచించెను (ద్వితి 18:15, 18; అపొ. 3:22). క్రొత్త నిబంధనలో ఈ పదము రెండు రీతులుగా వివరించబడింది. (1) మెస్సియా నుండి ప్రత్యేకింపబడినది (7:40-41) లేక (2) మెస్సియాతో సరిపోల్చబడినది. (అపొ. 3:22).

**1:23 "అరణ్యములో ఎలుగెత్తి చెప్పు ఒకని శబ్దము"** ఇది యెషయా 40:3 నుండి చెప్పబడినదై మలాకీ 3:1తో సరిపోల్చబడినది.

- **"ప్రభువు త్రోవ సరాళము చేయుడి"** ఈ ఉదాహరణ (40:3) శ్రమా సేవకుని గీతము కన్పించు (42:1-9; 49:1-7; 50:4-11; 52:13-53; 12) సాహిత్య భాగము (40-54)లోనిది. అవి ప్రారంభములో, ఇశ్రాయేలీయులకు సంబంధివచినవి, కానీ 52:13-53:12, ఓ వ్యక్తిగతమైనవిగా కనిపించును. త్రోవను సరాళము

చేయుట అన్న అంశము రాజ సందర్శన కొరకైన సిద్ధపాటు కొరకు వాడిన పదము.

ఈ వాక్య భాగమంతయు మొదటి శతాబ్దములో బాప్తిస్మమిచ్చు యోహానును వారి ఆత్మీయ నాయకునిగా చూస్తున్న వారికి గుణపాఠము చెప్పుట కొరకై యోహాను, బాప్తిస్మమిచ్చు యోహానును తగ్గించుట కొరకు వాడబడింది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ఆధునిక తర్జుమా).24-28**

**24. పంపబడినవారు । పరిసయ్యులకు చెందినవారు. 25. వారు–నీవు క్రీస్తువైనను ఏలీయానైనను ఆ ప్రవక్తవైనను కాని యెడల ఎందుకు బాప్తిస్మమిచ్చుచున్నావని అతనిని అడుగగా 26. యోహాను – నేను నీళ్ళలో[3] బాప్తిస్మమిచ్చుచున్నాను గాని నా వెనుక వచ్చుచున్న వాడు మీ మధ్య ఉన్నాడు; 27. మీరాయననెరుగరు, ఆయన చెప్పుల వారును విప్పుటకైనను నేను యోగ్యుడును కానని వారితో చెప్పెను. 28. యోహాను బాప్తిస్మమిచ్చుచున్న యొర్దాను నదికి ఆవలనున్న బేతనియలో ఈ సంగతులు జరిగెను.**

### 1:24 "పంపబడినవారు పరిసయ్యుల వారు"

ఈ వాక్యము సందిగ్ధమైనది. ఇది (1) యోహానును ప్రశ్నించుటకు పంపబడినవారు (19.వ); లేక (2) ప్రశ్నించిన వారు పరిసయ్యులు (9.వ).

### ప్రత్యేక అంశము : పరిసయ్యులు

1. ఈ పదము క్రింద ఉత్పత్తులను కల్గియుండవచ్చు.

ఎ. "ప్రత్యేకింపబడుట" ఈ వర్గము మక్కాబీయుల కాలమునందు వృద్ధి అయినది. (ఇది అధికంగా అంగీకరించబడిన అభిప్రాయము)

బి. "విభజింపబడుట కొరకు" హీబ్రూ మూలమును కలిగిన వేరొక అర్థము. పరిసయ్యుల కొన్ని సిద్ధాంతముల పర్షియా దేశపు జొరాస్ట్రియన్‌ల ద్వైత్వమునకు సమతూకంగా ఉన్నవి.

II. వీరు మక్కాదీయుల కాలమునందు "హసిదీమ్" (పవిత్రుడు) నుండి వృద్ధి చెందినవారు. అంతియోకస్ IV ఎపిఫనెస్ యొక్క గ్రీకు సంస్కృతికి విరోధంగా ఎస్సెనుల వంటి అనేక వర్గములు వచ్చినవి. ఈ పరిసయ్యులు, జోసెఫస్ యొక్క అంటిక్విటిస్ ఆఫ్ దా జూస్ 5.5 1–3లో మొట్టమొదటిసారిగా ప్రస్తావించబడినారు.

III. వారి ముఖ్య సిద్దాంతములు.

ఎ. రానున్న మెస్సియానందు విశ్వాసము. ఇది పాత, క్రొత్త నిబంధనల మధ్య కాలంలో వ్రాయబడిన యూదుల భవిష్యత్తు కార్యాలను గూర్చి చెప్పు గ్రంథమైన హనోకు గ్రంథముల వలన కలిగిన ఆలోచన.

బి. అనుదిన జీవితంలో దేవుడు ప్రమేయాన్ని కలిగి ఉండుట. ఇది ప్రత్యక్షంగా సద్దూకయ్యులకు విరోధమైనది. పరిసయ్యుల అనేక సిద్దాంతములు సద్దూకయ్యుల సిద్దాంతములకు వేదాంత వ్యతిరేకములు.

సి. భూమి మీద జీవించిన రీతిని బట్టి మరణము తరువాత ఉండే భౌతిక జీవితము, ఇది బహుమానములను మరియు శిక్షను కలిగి యుండేది.

డి. పాత నిబంధన యొక్క అధికారము మరియు మౌఖిక సాంప్రదాయములు (తాల్మూద్) యొక్క అధికారము, పరసయ్యులు పాత నిబంధనలోని దేవుని ఆజ్ఞలకు విధేయత చూపించవలెననీ జ్ఞానము కలవారదీ, ఇది రబ్బీ పండితులు పాఠశాలలో అన్వయించబడేవి.

మరియు అనువదించబడేవి. (సమ్మై, కన్సర్వేటివ్స్ మరియు హిల్లెల్, లిబరల్స్) రెండు వేర్వేరు సిద్ధాంతముల మధ్య జరిగే వాదన ప్రతివాదనలు పైన రబ్బీల అనువాదం ఆధారపడేది. ఒకరు సాంప్రదాయకపు పద్ధతుల వారు మరియొకరు స్వేచ్ఛావాదులు. లేఖనముల అర్థముపై వచ్చిన ఈ మౌఖిక చర్చలు రెండు

విధాలుగా వ్రాయబడినవి : బాబులోను తొల్మూద్ మరియు అసంపూర్ణ పాలస్తీనా తాల్మూద్ మోషే ఈ మౌఖిక అనువాదములను సీనాయి పర్వతము వద్ద పొందుకొనినట్టుగా వీరు నమ్మువారు. ఈ చర్చల చారిత్రాత్మక ఆరంభము ఎజ్రాతో ప్రారంభమైనవి మరియు "గొప్ప మహాసమాజ మందిరము" లేక "మహాసభ"తో ప్రారంభమైనవి.

ఇ. ఉన్నతంగా వృద్ధి చెందిన దేవదూతల శాస్త్రము. ఇది మంచి మరియు చెడ్డ దూతలను నిమగ్నం చేసేది. ఇది పర్షియుల ద్విత్వము మరియు బైబిల్ మధ్యస్థ సాహిత్యము నుండి వృద్ధి చెందినది.

**1:25 "ఎందుకు బాప్తిస్మమిచ్చుచున్నాము?"** పురాతన యూదా మతంలో అన్యులు యూదా మతములోనికి మార్చబడుటకు ఇష్టపడినట్లైతే వారికి బాప్తిస్మమిచ్చుట సాధారణము గాని యూదులు బాప్తిస్మం తీసుకొనుట అసాధారణము. (కుమ్రాన్‌లోని సెక్టెరియన్ యూదులు వారికి వారే బాప్తిస్మం తీసుకొనుట వాడుక చేసేవారు). ఈ వాక్య భాగము యెషయా 52:15; యెహె. 36:25; జెకర్యా 13:1 లో ఇది మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము. దీని భావము రచయిత దృష్టికి ఇది విజయమై యుండవచ్చును లేక ఇది రచనా ప్రయోజనము నిమిత్తము వాడబడి యుండవచ్చును.

**"నీవు క్రీస్తువైననూ, ఏలీయావైనను ఆ ప్రవక్తవైననూ కాని యెడల"** మృత సముద్రపు ప్రతులలో ఈ మూడు వ్యక్తిత్వములు మూడు వేర్వేరు మెస్సియా సంబంధ చిత్రములకు చెందినట్టుగా చూపటము ఆశ్చర్యమును కల్గిస్తుంది. ఏలీయా రెండవ రాకడ ముందు వచ్చును అని ఆది సంఘ నాయకులు నమ్మటం కూడా శ్రద్ధ గొలిపే విషయం (క్రిసొస్టమ్, జెరొమ్, గ్రెగరీ, మరియు అగస్టీన్).

**1:26 "నేను నీళ్ళలో బాప్తిస్మమిచ్చుచున్నాను".**

**"లో"** అనే విభక్తి **"తో"** అనే విభక్తితో సమానము. 33వతో సమతూకమైన దానిని వాడవలెను.

**1:27 "ఆయన చెప్పుల వారును విప్పుటకైనను నేను యోగ్యుడను కాను"**

యజమానుడు ఇంటిలోనికి వచ్చునప్పుడు, ఆయన చెప్పులను తీయుట దాసుని కర్తవ్యం సూచిస్తుంది. రబ్బీల శిష్యుల, దాసుల ఏ విధంగా అన్ని చేయుటకు సిద్ధపడిరో, అలాగుననే సిద్ధంగా ఉండాలి కాని రబ్బీల చెప్పుల విప్పుట తప్పు అని రబ్బీల యూదా మతం దృవీకరిస్తుంది. ఇది తగ్గింపునకు సూచనగా ఉంది.

**1:28 "బేతని"** కింగ్‌జేమ్స్ వెర్షన్ "బెతబారా" అనే పేరును కల్గియుంది. ఇది కెజెవి అనువాదకులు ఆరిజన్‌పై ఆధారపడుట వలన జరిగిన తప్పిదము. సరి అయిన స్థలము బేతని (బాడ్మన్ పాపిరస్) – యెరూషలేమునకు దక్షిణమున ఉన్నది కాదు గాని, యొర్దాను నదికి తూర్పున ఉన్న యెరికోను దాటి వచ్చినది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ఆధునిక తర్జుమా) 1:29-34.**

**29. మరునాడు యోహాను యేసు తనయొద్దకు రాగా చూచి –ఇదిగో లోక పాపమును మోసికొనుపోవు దేవుని గొఱ్ఱెపిల్ల. । 30. నా వెనుక ఒక మనుష్యుడు వచ్చుచున్నాడు; ఆయన నాకంటే ప్రముఖుడు గనుక నాకంటే ముందటి వాడాయెనని నేనెవని గూర్చి చెప్పితినో ఆయనే యీయన. । 31. నేను ఆయనను ఎరుగనైతిని గాని ఆయన ఇశ్రాయేలుకు ప్రత్యక్షమగుటకు నేను నీళ్ళలో[3] బాప్తిస్మమిచ్చుచు వచ్చితినని చెప్పెను.। 32. మరియు యోహాను సాక్ష్యమిచ్చుచూ ఆత్మ పావురము వలె ఆకాశము నుండి దిగివచ్చుట చూచితిని; ఆ ఆత్మ ఆయన మీద నిలిచెను.। 33. నేను ఆయనను ఎరుగనైతిని గాని నీళ్ళలో[3] బాప్తిస్మమిచ్చుటకు నన్ను పంపినాడు – నీవెవని మీద ఆత్మ దిగివచ్చి నిలుచుట చూతువో ఆయనే పరిశుద్ధాత్మలో[1] బాప్తిస్మమిచ్చువాడని నాతో చెప్పెను. । 34. ఈయనే దేవుని కుమారుడని నేను తెలుసికొని సాక్ష్యమిచ్చితిననెను.**

**1:29 "ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల"** పస్కా పండుగ సమీపించుచున్నది. (2:13) కాబట్టి ఐగుప్తునుండి విడుదలకు గుర్తుగా ఉన్న పస్కా బలి పశువును ఇది సూచించవచ్చు. (నిర్గమ.12) వేరే వివరణములు కూడా ఉన్నవి: (1) 53:7 యొక్క శ్రమనొందు సేవకుని జ్ఞాపకము చేయును 22:8లో పొదలలో చిక్కుబడిన గొఱ్ఱెపిల్ల; (3) "నిరంతరము" కొనసాగు దిన దిన అర్పణము కావచ్చు (నిర్గమ. 29:38-46) ఇది బలి కొరకు పంపబడిన గొఱ్ఱెపిల్ల.

ఈ శక్తివంతమైన ఉపమానము పౌలుచే ఎన్నడూ వాడబడలేదు కేవలము యోహాను మాత్రమే. (1:29.36)

గ్రీకు పదము "చిన్న గొఱ్ఱెపిల్ల" యోహాను 21:15 మరియు ప్రకటన గ్రంథముతో 28 సార్లు వాడబడినది.

బాప్తిస్మమిచ్చు యోహాను ఈ ఉపమానమును ఉపయోగించుటకు వేరొక కారణము కలదు : అప్రమాణిక సాహిత్యములో

"గొఱ్ఱెపిల్ల" అనేది విజయవంతమైన యుద్ధ వీరుడు"గా పిలువబడుతుంది. బలి సంబంధ దృశ్యం ఉండినప్పటికి, గొఱ్ఱెపిల్ల న్యాయాధిపతిగా ముందునుండే ఉండటం ప్రత్యేకం (ప్రకటన 5:5–6, 12–13).

- **"లోక పాపమును మోసుకొనుపోవు తీసుకొనుపోవు"** అన్న పదము "పైకి ఎత్తి మరియు దానిని మోయుట" అని అర్థమునిచ్చును. ఇది లేవి 16.లోని "ప్రాయశ్చిత్తపు మేక" అంశమునకు సాదృశ్యంగా ఉంది. పాపము అన్న ఏకవచనము గాని బహువచనం గాదు గమనించండి. యేసు లోకము యొక్క "పాపపు" సమస్యతో వ్యవహరిస్తున్నాడు.

**1:30 "నాకంటే ముందున్న వాడు"** ఇది 15వ కొరకైన అభివర్ణన, ఇది మెస్సియా యొక్క పూర్వ ఉనికని మరియు దైవత్వమును సూచించేది. (యోహాను 1:1, 15; 8:58; 20; 17:5, 24; II కొరి 8:9; ఫిలి 2:6–7 కొలస్సి. 1:17; హెబ్రీ 1:3)

**1:31 "ఆయన ఇశ్రాయేలుకు ప్రత్యక్షమగుటకు నేను వచ్చితిని"**

ఇది యోహాను సాధారణంగా వాడు పదము (2:11; 3:21; 7:4; 9:3; 17:6; 21:14) ఇది సమదృక్పద సువార్తలలో అరుదుగా కనిపించేది. మార్కు 4:22లలో మాత్రమే కనిపిస్తుంది. ఇది ఒక వ్యక్తిని గురించి కొంత సమాచారము తెలియజేయు పదము గాక ఒక వ్యక్తితో మరియొక వ్యక్తితో గల సంబంధమును తెలియజేయు హీబ్రూ పదము యొక్క చమత్కారము ఇది. యోహాను బాప్తిస్మము యొక్క ఉద్దేశ్యము రెండు విధములు. (1) ప్రజలను సిద్ధపర్చుట; మరియు (2) మెస్సియ్యాను ప్రత్యక్షపర్చుట.

**1:32–33** ఆత్మ యేసు మీదకి వచ్చి నిలిచి యుండుటను అభివర్ణించుటకు యోహాను వాడుచున్నాడు.

**1:32 "ఆత్మ పావురము వలె ఆకాశము నుండి దిగివచ్చుట"** ఇది యెషయా మెస్సియాను గుర్తించే రీతి. (40–66 అధ్యాయాలు). (యెషయా 42:1; 59:21; 61:1) యేసు ఈ సమయం వరకు ఆత్మను కలిగి యుండలేదని ఇది సూచించుట లేదు. ఇది దేవుని యొక్క ప్రత్యేకమైన ఎంపిక మరియు సిద్ధపాటు. ఇది యేసునకు ప్రాథమికమైనది కాదు గాని బాప్తిస్మమిచ్చు యోహానుకు యూదులు రెండు యుగముల అభిప్రాయములు తో ఉన్నారు. ప్రస్తుతపు దుష్ట యుగము మరియు రానున్న నీతియుగము. క్రొత్త ఆత్మ సంబంధమైన యుగంగా పిలువుదురు. ఈ దర్శనము బాప్తిస్మమిచ్చు యోహానుకు చెప్పబడి ఉంటుంది. (1) ఇది మెస్సియా మరియు (2) క్రొత్త యుగము ఉదయించెను.

- **"పావురము"** ఇది (1) ఇశ్రాయేలు వారికొరకైన రబ్బీల గుర్తు: (2) అది 1:2; లో ఆడపక్షివలె ఆత్మయుండుట; లేక (3) ఆత్మ దిగివచ్చుట కొరకై చెప్పబడిన ఉపమానము (ఆత్మ కాని పక్షికాదు).

- **"నిలిచి"** ప్రత్యేక అంశము 1. యోహాను. 2:10.

**2:33 "నేను ఆయనను ఎరుగనైతిని"** బాప్తిస్మమిచ్చు యెహాను యేసుని మెస్సియ్యగా గుర్తించలేదు, అంటే పూర్తిగా ఆయన ఎవరో తెలియదని కాదు గాని, బంధువులుగా కుటుంబాలతో కలుసుకొనే యుండవచ్చు.

- **"నీళ్ళలో బాప్తిస్మమిచ్చుటకు నన్ను పంపినవాడు"** దేవుడు ఇతర ప్రవక్తలతో మాట్లాడినట్లే యోహానుతో మాట్లాడినాడు, అతని బాప్తిస్మము దగ్గర జరిగిన ప్రత్యేకమైన కార్యముల వలన యోహాను మెస్సియాను గుర్తించాలి.

యోహాను బాప్తిస్మము మతపరమైన అధికారమును సూచిస్తుంది. యెరుషలేం నుండి అధికారులు అతని అధికారము ఎక్కడి నుండి వచ్చెనో అని తెలుసుకొనగోరుచున్నారు. (19–28) బాప్తిస్మమిచ్చు యోహాను ఆ అధికారము యేసు నుండి వచ్చినట్లుగా చెప్పుచున్నాడు. యేసు యొక్క ఆత్మ బాప్తిస్మమునకు గురుతు.

- **"ఆయన పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చువాడు"** 1. కొరి 12:13 నుండి ఇది దేవుని కుటుంబంలోనికి ఒక వ్యక్తి చేర్చబడుటకు ఒక ప్రారంభ సూచనగా మారింది. ఆత్మ పాపమునకు ఒప్పుదల కల్గిస్తుంది, క్రీస్తునకు అంటిపెడుతుంది, క్రీస్తునందు బాప్తిస్మమునిచ్చి నూతన విశ్వాసిలో క్రీస్తును రూపొందిస్తుంది. (యోహాను 16:8–13).

**1:34 "నేను తెలిసికొని సాక్ష్యమిచ్చితిని"** ఇది వర్తమానకాలపు కర్మార్థకము. గతంలో ప్రారంభమైన ఒక కార్యము ముగించబడి కొనసాగటము. ఇది 1. యోహాను 1:1–4నకు చాలా సాదృశ్యంగా ఉన్నది.

▣ **"ఈయనే దేవుని కుమారుడు"** ఇదే పేరు యోహాను 1:49లో నతానియేలు వాడినాడు. మత్తయి 4:3లో సాతానుచే వాడబడినది. గ్రీకు ప్రతులలో ఎమ్.ఎస్.ఎస్. పి[5] మరియు ఎక్స్ "దేవుని కుమారుడు" అన్న పదానికి బదులుగా "దేవుని చేత ఎన్నిక చేయబడినవాడు" అన్న దానికి బదులుగా "దేవుని చేత ఎన్నిక చేయబడినవాడు" అని ఉంది. "దేవుని కుమారుడు" అన్న పదము యోహానుల సర్వసాధారణమైన మాటే.

**ఎన్.ఎ.ఎస్.బి. (ఆధునిక తర్జుమా) : 1:35-42**

**35. మరునాడు మరల యోహానును అతని శిష్యులలో ఇద్దరును నిలుచుండగా 36. అతడు నడుచుచున్న యేసువైపు చూచి – ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల అని చెప్పెను. 37. అతడు చెప్పినమాట ఆ యిద్దరు శిష్యులు విని యేసును వెంబడించిరి. 38. యేసు వెనుకకు తిరిగి, వారు తన్ను వెంబడించుట చూచి – మీరేమి వెదుకుచున్నారని వారినడుగగా వారు – రబ్బీ, నీవు ఎక్కడ కాపురమున్నావని ఆయనను అడిగిరి. రబ్బీయను మాటకు బోధకుడు అని అర్థము. 39. వచ్చి చూడుడని ఆయన వారితో చెప్పగా వారు వెళ్ళి, ఆయన కాపురమున్న స్థలము చూచి, ఆ దినము ఆయనయొద్ద బసచేసిరి. అప్పుడు పగలు రమారమి నాలుగు గంటలు వేళ అయ్యెను. 40. యోహాను మాటవిని ఆయనను వెంబడించిన యిద్దరిలో ఒకడు సీమోను పేతురుయొక్క సహోదరుడైన అంద్రెయ. 41. ఇతడు మొదట తన సహోదరుడైన సీమోనును చూచి – మేము మెస్సయ్యను కనుగొంటిమని అతనితో చెప్పి యేసునొద్దకు అతని తోడుకొని వచ్చెను. 42. మెస్సయ్య అను మాటకు అభిషిక్తుడని[2] అర్థము. యేసు అతనివైపు చూచి – నీవు యోహాను కుమారుడవైన సీమోనువు; నీవు కేఫా అనబడుదువని చెప్పెను. కేఫా అను మాటకు రాయి అని అర్థము.**

**1:35 "అతని శిష్యులలో ఇద్దరును"** మార్కు 1:16-20లో ఈ ఇద్దరి శిష్యుల పిలుపు వేరే రీతిగా ఉంది. యేసునకు మరియు ఆయన గలిలయ శిష్యుల మధ్య ముందు సంబంధం ఎప్పుడు జరిగిందో అనిశ్చయం. యేసుని కాలములో రబ్బీలకు శిష్యులకు వేర్వేరు క్రమశిక్షణ పద్ధతులు కలవు. రబ్బీల కాలములలో ఇవి ఉండినప్పటికి సువార్తలలో లెక్కింపబడలేదు. ప్రస్తావించబడిన ఇద్దరు, అంద్రెయ (40.వ) మరియు యోహాను (40.వ) మరియు యోహాను (ఈ సువార్తలో ఎప్పుడూ ఈ పేరుతో ప్రస్తావించబడలేదు.

శిష్యుడు అన్న పదము (1) నేర్చుకొనేవాడు లేక (2) అనుచరుడు. ఇది యేసే మెస్సయ్య అని విశ్వసించిన వారికి ఆ దినములలో ఇవ్వబడిన పేరు క్రొత్త నిబంధన శిష్యులను పిలుస్తుంది, కాని వారి నిర్ణయములను కోర లేదు కాదు (మత్తయి. 13). క్రైస్తవ్యము విధేయతలోనూ మరియు ఓర్పుతోను కొనసాగు తొలి నిర్ణయము. క్రైస్తవ్యము అగ్ని భీమా పాలసీకాదు, పరలోకమునకు టికెట్ కాదు, కాని ప్రతి దినము యేసుతో గల సేవక/స్నేహితుని సంబంధము.

**1:37 "ఇద్దరు శిష్యులు ఆయన మాటలు విని"** బాప్తిస్మమిచ్చు యోహాను యేసు తనకంటే గొప్పవాడి రూఢిపరుస్తున్నాడు.

**1:38 "రబ్బీ (ఇది బోధకుడని అనువధించబడినది)"** మోషే ధర్మశాస్త్రము, మౌఖిక సాంప్రదాయం (తాల్మూడ్)లను వివరించగలిగే వారికి రబ్బీలను పిలుచుట పరిపాటి. ఇది అక్షరార్థముగా "నా యజమానుడు" అని అర్థము. ఇది బోధకునికి బదులుగా అపొ. యోహాను ఉపయోగించుచున్నాడు. (11:8, 28; 13:14; 20:10) యోహాను ఈ పదములను (38, 41, 42)వివరించుట చూడగా, ఇది అన్యులకు వ్రాస్తున్నట్టుగా కనిపించుచున్నది.

▣ **"నీవు ఎక్కడ కాపురమున్నావు?"** బోధకునికి మరియు విద్యార్థులకి మధ్య ఉన్న సంబంధమును రూఢిపర్చే విధానము కనిపిస్తుంది. ఈ ఇద్దరు శిష్యులు కొద్దిపాటి ప్రశ్నలతో ముగించక యేసుతో అధిక సమయమును గడపాలని కనిపించుచున్నది.

**1:39 "అప్పుడు పగలు రమారమి నాలుగు గంటల వేళ"** యోహాను రోమా కాలమును ఉపయోగిస్తున్నాడో తెలియదు, 12:00 లేక (2) పగటి విరామం, లేక సా. 6:00నకు ప్రారంభము (సంధ్యాకాలము) , యూదుల కాలము. **19:14** ను మార్కు 15:25తో సరిపోల్చితే ఇది రోమా సమయమును సూచిస్తుంది. బహుశా యోహాను ఈ రెండునూ ఉపయోగించి యుండవచ్చును. ఇక్కడ ఇది రోమా కాలమును 2ను సూచించుచున్నది. లేక. సా.4.00. యోహాను 11:9నకు చూపినప్పుడు ఇది యూదుల కాలమును సూచిస్తుంది.

**1:41** ఎన్.ఎ.ఎస్.బి. **"ఇతడు మొదట తన సహోదరుడుని కనుగొని"**

ఎన్.కె.జె.వి., ఎన్.ఆర్.ఎస్.వి. **"ఇతడు తన స్వంత సహోదరుడుని కనుగొని"**

టి.ఇ.వి. వెంటనే కనుగొని

ఎన్.కె.బి. **"అంద్రెయ చేసిన మొదటి పని"**

అనువాదములన్నిటినీ తికమక పెట్టే ఒక వ్యత్యాసమైన వ్రాతప్రతి ఒకటి ఉన్నది. కొన్ని అవకాశములు. 1) అంద్రెయ చేసిన మొదటి పని : (2) అతడు కనుగొనిన మొదటి వ్యక్తి : లేక (3) వెళ్ళి చెప్పిన వారిలో మొదటివాడు, అంద్రెయ.

**"మెస్సియా (క్రీస్తు అని అనువాదం చేయబడింది)" 1:20లో నోట్ చూడండి.**

**1:42 "యేసు అతని వైపు చూచి"** ఇది ఉద్దేశ్యపూర్వకమైన ఒక చూపును సూచిస్తుంది.

- **"యోహాను కుమారుడులైన సీమోను"** పేతురు తండ్రి పేరును గూర్చి క్రొత్త నిబంధనలో కొంత అయోమయం కలదు. మత్తయి 16:17లో "యోనా కుమారుడు" అని ఉంది కాని ఇక్కడ "యోహాను కుమారుడు" అని ఉంది. M.S.S. $P^{16}$, $P^{75}$ మరియు L లలో యోహాను (John) అని వ్రాయబడిఉన్నది. కానీ B వ్రాతిప్రతి అదే విధంగా ఉన్నది కానీ ఒక n అక్షరముగా అధికముగా ఉన్నది. యోనా (John) అను పేరు A,B,K మరియు తరువాతి కాలము నాటి అనేక ఇతర వ్రాతప్రతులలో కూడ ఉన్నది. దీనికి సరియైన జవాబు ఉండినట్టు లేదు. అరామిక భాష నుండి భాషాంతరము చేయబడినపుడు వ్యత్యాసము కలిగిన అనేక పేర్లు అఓరములు వ్యత్యాసముగా ఉన్నది.

- **"నీవు కేఫా అనబడుదువు"** పేతురు అని తర్జుమా చేయబడును. కేఫా అను మాటకు అరమిక భాషలో రాయి/బండ అని అర్థము. ఈ పేరు స్థిరత్వము, దృఢత్వము మరియు మన్నిక అని అర్థమునిస్తుంది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ఆధునిక తర్జుమా): 1:43-51**

**43. మరునాడు ఆయన గలిలయకు వెళ్ళగోరి ఫిలిప్పును కనుగొని – నన్ను వెంబడించమని అతనితో చెప్పెను. 44. ఫిలిప్పు. అంద్రెయ పేతురు అనువారి పట్టణమైన బేత్సయిదా కాపురస్థుడు. 45. ఫిలిప్పు నతానియేలును కనుగొని – ధర్మశాస్త్రములో మోషేయు ప్రవక్తలును ఎవరిని గూర్చి వ్రాసిరో ఆయనను కనుగొంటిమి; ఆయన యోసేపు కుమారుడైన నజరేయుడగు యేసు[3] అని అతనితో చెప్పెను. 46. అందుకు నతానియేలు–నజరేతులో నుండి మంచిదేదైన రాగలదా అని అతని నడుగగా – వచ్చి చూడుమని ఫిలిప్పు అతనితో అనెను. 47. యేసు నతానియేలు తన యొద్దకు వచ్చుట చూచి – ఇదిగో యితడు నిజముగా ఇశ్రాయేలీయుడు, ఇతని యందు ఏ కపటమును లేదని అతని గూర్చి చెప్పెను. 48. నన్ను నీవు ఏలాగు ఎరుగుదువని నతానియేలు ఆయనను అడుగగా యేసు – ఫిలిప్పు నిన్ను పిలువకమునుపే, నీవు ఆ అంజూరపు చెట్టు క్రింద ఉన్నప్పుడే నిన్ను చూచితినని అతనితో చెప్పెను. 49. నతానియేలు –బోధకుడా, నీవు దేవుని కుమారుడవు, ఇశ్రాయేలు రాజువు అని ఆయనకు ఉత్తరమిచ్చెను. 50. అందుకు యేసు – ఆ అంజూరపు చెట్టుక్రింద నిన్ను చూచితినని నేను చెప్పినందువలన నీవు నమ్ముచున్నావా? వీటికంటె గొప్ప కార్యములు చూతువని అతనితో చెప్పెను. 51. మరియు ఆయన – మీరు ఆకాశము తెరవబడుటయు,దేవుని దూతలు మనుష్యకుమారునిపైగా ఎక్కుటయు దిగుటయు చూతురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.**

**1:43 "మరునాడు"** యోహాను సువార్త అంతటిలో ఈ వృత్తాంతముల వరుస పొందుపర్చాడు. (1:29, 35, 43; 2:1; మొదలగునవి).

- **"ఆయన వెళ్ళగోరి"** యెహాను యేసుక్రీస్తు యూదయలో చేసిన పరిచర్యను నమోదు చేసినాడు కాని సమదృక్పథ సువార్తలో నమోదు కాలేదు. యోహాను సువార్త యేసు ప్రభువు యూదయలో, ప్రత్యేకంగా యెరూషలేంలో చేసిన పరిచర్యపై ప్రత్యేక దృష్టిని నిలిపినాడు.

- **"నన్ను వెండించుము"** ఇది శాశ్వతంగా శిష్యులుగా, బోధకులుగా ఉండుటకు పిలుపు. యూదులు తయారు చేసుకొనిన కొన్ని నియమములు దీనిని వివరిస్తాయి.

**1:44 "ఫిలిప్పు బేత్సయిదావాడు"** ఈ పట్టణము పేరు "చేపల గృహము" అని అర్థము. ఇది అంద్రెయ మరియు పేతురుల పట్టణము కూడా.

**1:45 "నతానియేలు"** ఈ పేరునకు హెబ్రీ భాషలో "దేవుడు ఇచ్చెను" అని అర్థము. సమదృక్పథ సువార్తలలో ఈ పేరుతో పరిచయం చేయబడలేదు. అధునాతన పండితులు ఈయననే "బర్తొలొమయ" అని పిలుస్తున్నారు. కాని ఇది ఊహ మాత్రమే.

- **"ధర్మశాస్త్రము మరియు ప్రవక్తలను కూడా"** ఇది హెబ్రీ కానాన్‌లోని మూడు భాగములతో రెండు భాగములు : ధర్మశాస్త్రము, ప్రవక్తలు మరియు చరిత్ర గ్రంధాలు (ఇది క్రీ.శ. 90లో జామ్నియాలో స్థిరపర్చబడింది.) పాతనిబంధన

అంతటిని సూచించుటకు వాడు పద్ధతి ఇది.

□ **"యోసేపు కుమారుడైన, నజరేయుడగు యేసు"** ఇది యూదుల వాడుకలో అర్థము చేసుకొనబడాలి. అప్పటికి యేసు నజరేతులో జీవించేవాడు, కుటుంబ తండ్రికి యోసేపు అని పేరు. ఇది యేసు బెత్లెహేములో జన్మించుటను (మీకా 5:2) గాని ఆయన కన్యకకు జన్మించటాన్ని కాని తృణీకరించటం కాదు (యెషయా 7:14).

**1:46 "అందుకు నతానియేలు – నజరేతులో నుండి మంచిదేదైనా రాగలదా"** నతానియేలు మరియు ఫిలిప్పు పాత నిబంధన బాగా తెలియును. అన్యులకు చెందిన నజరేతులోని గలిలయ నుండి కాక వారు బెత్లేహేము నుండి మెస్సియా వచ్చునని వారికి తెలుసు (మీకా. 5:2), యెషయా 9:1–7 గమనించలేదేమో).

□ **1:47 ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.కె.జె.వి.**

**ఎన్.ఆర్.ఎస్.వి. "ఇతని యందు ఏకపటము లేదు"**

**టి.ఇ.వి. "ఇతనియందు ఏ తప్పిదము లేదు"**

**ఎన్.జె.బి. "ఇతని యందు ఏ మోసము లేదు"**

రహస్య తలంపులు లేని సూటియైన పనివాడు (కీర్తన 32:2), ఇశ్రాయేలు కొరకైన నిజమైన ప్రతినిధి.

**1:48 "యేసు – ఫిలిప్పు నిన్ను పిలువకమునుపే, నీవు అంజూరపు చెట్టు క్రింద ఉన్నప్పుడు నిన్ను చూచితిని"** యేసును నతానియేలు మెస్సియాగా గుర్తించుట కొరకు ఆయన సర్వ జ్ఞానమును ఉపయోగించినాడు. యేసుని మానవ స్వభావము మరియు దైవిక స్వభావము ఎలా పని చేస్తుందో అర్థము చేసుకొనుట సాధ్యముకాదు. యేసు అసాధారణమైన శక్తిని చూపించాడా లేక మానవ సామర్థ్యాన్ని ఉపయోగించాడా అను విషయాన్ని అర్థము చేసుకొనుట కొన్ని పాఠ్యభాగాల విషయం కొద్దిగా సమస్యాత్మకమే. ఇక్కడ అసాధారణ శక్తి అనునది అనుమానమే.

**1:49 "నతానియేలు – బోధన కూడా, నీవు దేవుని కుమారుడవు, ఇశ్రాయేలు రాజువు"** ఇక్కడి రెండు బిరుదులను గమనించండి. రెండునూ జాతీయ మెస్సియా సూచనలు ఈ ఆది శిష్యులు యూదా పరిస్థితులలో యేసును అర్థము చేసుకొనేవారు. యేసు వ్యక్తిత్వాన్ని పరిచర్యను బట్టి ఆయన శ్రమాసేవకుడను విషయాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకొనలేదు.

□ **1:51 ఎన్.ఎ.ఎస్.బి. "మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను"**

**ఎన్.కె.జె.వి. "మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను."**

**ఎన్.ఆర్.ఎస్.వి. "నిజముగా మీతో చెప్పుచున్నాను."**

**టి.ఇ.వి. "నిజముగా మీతో చెప్పుచున్నాను"**

**ఎన్.జె.బి. "సత్యము అంతటితో"**

అక్షరార్థముగా దీనికి "ఆమేన్ 1 ఆమేన్" అని అర్థము. ఇది యోహాను సువార్తలో 25 సార్లు ఆమేన్ ఆమేన్ అని యేసు ద్వారా వాడబడినట్లు వ్రాయబడింది. ఆమేన్ అన్న పదము విశ్వాసమునకు హెబ్రీ పదము అనగా "స్థిరముగా ఉండుట" అని అర్థము. పాత నిబంధనలో స్థిరత్వము కొరకు నమ్మకత్వము కొరకు వాడబడింది. (1:51; 2:3,5,11; 5:19, 24, 25; 6:26, 32, 47,53; 8:34, 51, 58; 10:1, 7; 12:24; 13:16, 20, 20, 21, 38; 14:12; 16:20, 23; 21:18). బహువచనమునకు మార్చబడింది గమనించండి. అక్కడ నిల్చున్న వారికందరికి చెప్పబడింది.

**ప్రత్యేక అంశం : ఆమేన్.**

**1. పాత నిబంధన**

ఎ. ఆమేన్ అను పదము హెబ్రీ భాషలో సత్యము (ఎమెత్) లేక సత్యవర్తనము (ఎముమ్, ఎమునాహ్ మరియు విశ్వాసము లేక నమ్మకత్వము అను పదములకు వాడబడిన హెబ్రీ పదము వాడబడినది.

బి. దీని శబ్ద లక్షణములు వ్యక్తి యొక్క శరీర సంబంధమైన స్థిరమైన శక్తి నుండి వచ్చినది. దీనికి వ్యతిరేఖము అస్థిరమైన. జారిపోయే ద్వితి. 28:64–67; 38–16; కీర్త. 40:2; 73:18; యిర్మి 23–12) లేక సంకటపడు (కీర్త

73:2). దీని నుండి ఉదాహరణముగా వాడబడిన నమ్మకము, విశ్వాసము ఆధారపడునది మొదలగు మాటలు వృద్ధి చెందినవి. (ఆది 15:16; హెబ్రీ 2:4).

సి. ప్రత్యేక ఉపయోగములు:

1. స్తంభము, 2రా॥ 18:16 (1తిమో 3:15)

2. నిశ్చయత, నిర్గ 17:12

3. సిద్ధపాటు నిర్గ. 17:12

4. నిలకడైన యెష 33:6; 34:5-7

5. సత్యమైన 1రాజు 10:6; 17:24; 22:16; సామె. 12:22

6. దృఢమైన 11కొరి. 20:22, యెష. 7:19

7. నమ్మదగిన (తోర). కీర్త. 119:43; 142; 151, 168

డి. క్రియారూపక విశ్వాసమునకు రెండు ఇతర పదములు కూడా హెబ్రీ భాషలో వాడబడినవి.

1. బాతక్, నమ్మకము

2. మారా, భయము, మర్యాద , ఆరాధన (ఆ. 22:12)

ఇ. నమ్మకత్వము, విశ్వాసము ఒక వ్యక్తి యొక్క సాక్ష్యము అంగీకరించు విషయము మీద ఆధారపడి రచనా పరంగా అభివృద్ధి.

ఈ. ఈ పదానికి వేదాంతపరమైన ఆధారము మానవుల విశ్వాసము కాదు గాని యెహోవా నమ్మకత్వము (నిర్గ. 34:6 ద్వితి. 32:4; కీర్త. 108:4; 115:1;117:2; 138:2) పతనమైన మానవాళి యొక్క నిరీక్షణ ఏదనగా దేవుని నిబంధన మరియు వాగ్దానముల యందలి నమ్మకత్వమే.

యెహోవాను ఎరిగిన వారందరునూ ఆయన వంటి వారుగా ఉండాలి. (హెబ్రీ. 2:4). బైబిలు అంతము దేవుని స్వభావమును తిరిగి మానవులలో పునః స్థాపించుటను గురించిన చరిత్ర మరియు విషయాల పట్టిక (ఆది. 1:26, 27) రక్షణ దేవునితో మానవుడు అన్యోన్య సహవాసమును పునస్థాపించు మానవుని సామర్థ్యమే.

**2. క్రొత్త నిబంధన :**

ఎ. క్రొత్త నిబంధన గ్రంథములో ఆమేన్ అనుమాట ఆరాధన సంబంధమైన నమ్మకత్వము యొక్క ఒప్పుకోలుగా ఉపయోగింపబడుట. (1కొరి. 14:16; 2 కొరి. 1:20; ప్రక. 1:7; 5:14; 7:12).

బి. క్రొత్త నిబంధన గ్రంథములో ఆమేన్ అనుమాట ఆరాధన ముగింపుకు సూచనగా ఉపయోగించబడింది. (రోమా 1:25; 9:5; 11:36; 16:27; గల. 1:5; 6:18; ఎఫే. 3:21; ఫిలి. 4:20; 2. థెస్స. 3:18; 1 తిమో. 1:17; 6:16; 2. తిమో. 4:18).

సి. యేసు మాత్రమే ప్రాముఖ్యమైన విషయాలను పరిచయం చేయుటకు ఈ పదము వాడెను. (తరచుగా ప్రతి పర్యాయము రెండు మారులు వాడెను) లూకా. 4:24 12:37; 18:17-29; 32; 23:43)

డి. ప్రకటన 3:14లో ఇది యేసుకు పేరుగా వాడబడింది. (బహుశా ఇది యెహోవాకు బిరుదుగా వాడబడియుండవచ్చును. యెష. 65:16)

ఇ. నమ్మకత్వము. విశ్వాసమునకు గ్రీకులో పిస్తోస్ లేక పిస్తిస్ అను మాటలు వాడబడినవి.

- **"ఆకాశము తెరువబడుటయు"** "ఆకాశములు" అన్న పదము బహువచనము, ఎందుకంటే హెబ్రీ భాషలో ఇది బహువచనం. ఇది (1) భూమికి పైన ఉన్న వాతావరణము అది 1. లేక (2) దేవుని సన్నిధి.

- **"దేవుని దూతలు మనుష్య కుమారునిపైగా ఎక్కుటయును దిగుటయును"** ఇది బేతేలు వద్ద యాకోబు అనుభవమునకు

మాదిరిగా చెప్పబడింది. (ఆది. 28:10) యాకోబు అవసరతలన్నిటిని దేవుడు తీర్చును అని వాగ్దానము చేసెనని చెప్పి, ఆ దేవుడే అతని అవసరతలను తీర్చును అని దృఢపర్చుచున్నాడు.

- **"మనుష్యకుమారుని"** ఇది యేసు స్వయంగా ఆయన కోసంగా ఎంచుకున్న పేరు. ఒక మనుష్యుని కొరకు హెబ్రీ భాషలో వాడబడిన పదము. (క్రీస్తు 8:4; యెహె 2:1). దాని 7:13లోని వాడుక వలన ఇది దైవిక లక్షణములను సంతరించుకొన్నది. ఇది యేసు యొక్క రెండు స్వభావములను చూపుతుందని ఎంచుకొనెను (1. యోహాను 4:1-6).

**చర్చాప్రశ్నలు:**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్ములను విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఈ చర్చించుకొను ప్రశ్నలు పుస్తకంలోని ఈ భాగములోని ముఖ్య విషయాలను గూర్చి ఆలోచించుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచనలు ఇచ్చుటకే గాని ఇవే ఆలోచనలు కావు.

1. యెరూషలేం నుండి వచ్చిన కమిటీ బాప్తిస్మమిచ్చు యోహానును ఎందుకు ప్రశ్నించారు.
2. 19 - 30.వ.లో బాప్తిస్మమిచ్చు యోహాను యేసునకు ఇచ్చిన క్రీస్తు గుణములకు సంబంధించిన వాక్యములను గుర్తించండి?
3. శిష్యుల పిలుపు విషయంలో యోహాను మరియు సమదృక్పథ సువార్తలు ఎందుకు వేరుగా చెప్పబడింది?
4. ఈ శిష్యులు యేసుని ఎలా అర్థము చేసుకొన్నారు (39.వ)?
5. యేసు ఆయనను ఏ విధంగా పిలుచుకొన్నాడు? ఎందుకు?

యోహాను – 2

ఆధునిక అనువాదంలో వాక్యభాగ విభజన

| యు.బి.ఎస్. | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి. |
|---|---|---|---|---|
| కానాలో వివాహము 2:1 – 11 | నీటిని ద్రాక్ష రసంగా మార్చుట 2:1 – 12 | కానాలో వివాహము 2:1 – 11 | కానా యొద్ద వివాహము 2:1 – 3 | కానాలో వివాహము 2:1 – 10 |
| | | | 2 : 4 | |
| | | | 2 : 5 | |
| | | | 2: 6 – 10 | |
| | | | 2 : 11 | 2 : 11 – 12 |
| 2 : 12 | | 2 : 12 | 2 : 12 | |
| దేవాలయమును పరిశుద్ధపర్చుట 2 : 13 – 22 | యేసు దేవాలయమును పరిశుద్ధపర్చుట 2 : 13 – 22 | దేవాలయమును పరిశుద్ధపర్చుట 2 : 13 – 22 | 2 : 13 – 17 | దేవాలయమును పరిశుద్ధపర్చుట 2 : 13 – 22 |
| | | | 2 : 18 | |
| | | | 2 : 19 | |
| | | | 2 : 20 | |
| | | | 2 : 21 – 22 | |
| మనుష్యులందరిని యేసు ఎరుగుట 2 : 23 – 25 | హృదయములన్నిటిని ఎరుగుట 2 : 23 – 25 | మానవ స్వభావమును గూర్చిన యేసుని జ్ఞానము 2 : 23 – 25 | 2 : 23 – 25 | యెరూషలేములో యేసు 2 : 23 – 25 |

**మూడవ పఠన చక్రము (VII పేజి చూడుము)**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

**2:1-11 నకు సందర్భోచిత ఆలోచనలు**

ఎ. యేసు ఆయనకాలపు నాయకుల నుండి ఎంతో వ్యత్యాసంగా ఉండేవాడు. యేసు సాధారణ ప్రజలతో భోజనము మరియు పానము చేసినాడు. యోహాను అరణ్యంలో ఇతరులతో సంబంధములేని ఒక ప్రత్యేక వ్యక్తిగా ఉండెను. యేసు సాధారణ ప్రజలతో ఉన్న సాధారణ వ్యక్తి.

బి. యేసు యొక్క మొదటి సూచన కుటుంబ పరమయినది. యేసుతో సాధారణ ప్రజల యెడల శ్రద్ధ మరియు ఆశక్తి అదే విధంగా స్వనీతిపై ఆధారపడే మతవాదుల యెడల ఆయన కోపమును చూడవచ్చు. యేసు ప్రజలకు విలువనిచ్చేను గాని ఆచార సాంప్రదాయాలకు కాదు. అదే విధంగా సాంస్కృతిక ఆశయాలకు విలువను ఇచ్చేడివాడు.

సి. యేసు యొక్క గుణములను మరియు శక్తిని చూపించే ఏడు సూచనలలో ఇది మొదటిది (2-11 అధ్యాయము)

1. నీటిని ద్రాక్షరసముగా మార్చుట (2:1-11)
2. ఒక బాలుని స్వస్థపరుచుట (4:46-54)
3. ఒక అవిటివానిని స్వస్థపరుచుట (5:1-18)
4. జనసమూహమునకు ఆహారమిచ్చుట (6:1-15)
5. నీటి మీద నడుచుట (6: 16-21)
6. ఒక గ్రుడ్డి వానిని స్వస్థపరుచుట (9:1-41)
7. లాజరును లేపుట (11:1-57)

**పదము మరియు వాక్యము ధ్యానము**

**ఎన్.ఎ.ఎస్.బి. ( ప్రస్తుత తర్జుమా): 2: 1-11**

**1. మూడవ దినమున గలిలయలోని కానా అను ఊరిలో ఒక వివాహము జరిగెను. ।. యేసు తల్లి అక్కడ ఉండెను; యేసును ఆయన శిష్యులను ఆ వివాహమునకు పిలువబడిరి. ।3. ద్రాక్షారసమైపోయినప్పుడు యేసు తల్లి – వారికి ద్రాక్షారసము లేదని ఆయనతో చెప్పగా । 4. యేసు ఆమెతో – అమ్మా, నాతో నీకేమి (పని)? నా సమయమింకను రాలేదనెను. । 5. ఆయన తల్లి పరిచారలకును చూచి – ఆయన మీతో చెప్పునది చేయుడనెను. । 6. యూదుల శుద్ధీకరణాచార ప్రకారము రెండేసి మూడేసి తూములు పట్టు ఆరు రాతి బానలు అక్కడ ఉంచబడియుండెను. । 7. యేసు ఆ బానలు నీళ్ళతో నింపుడని వారితో చెప్పగా, వారు వాటిని అంచులమట్టుకు నింపిరి. । 8. అప్పుడాయన వారితో – మీరిప్పుడు ముంచి, విందు ప్రధానియొద్దకు తీసుకొనిపొండని చెప్పగా, వారు తీసుకొని పోయిరి, । 9. ఆ ద్రాక్షరసము ఎక్కడ నుండి వచ్చెనో ఆ నీళ్ళ ముంచి తీసుకొని పోయిన పరిచారకులకే తెలిసినదిగాని విందు ప్రధానికి తెలియకపోయెను గనుక ద్రాక్షరసమైన ఆ నీళ్ళు రుచిచూచినప్పుడు ఆ విందు ప్రధాని పెండ్లికుమారుని పిలిచి । 10. ప్రతివాడును మొదట మంచి ద్రాక్షరసమును పోసి, జనులు మత్తుగా ఉన్నప్పుడు జబ్బురసము పోయును; నీవైతే ఇదివరకు మంచి ద్రాక్షరసము ఉంచుకొని యున్నావని అతనితో చెప్పెను. । 11. గలిలియలోని కానాలో, యేసు ఈ మొదటి సూచక క్రియను చేసి తన మహిమను బయలుపరిచెను; అందువలన ఆయన శిష్యులు ఆయన యందు విశ్వాసముంచిరి.**

**2:1 "ఒక వివాహము జరిగెను"** గ్రామాలలో వివాహములు ఒక గొప్ప సామాజిక సంఘటనలు. దానిలో ఆ సమాజము అంతా నిమగ్నమై అనేక దినములు జరిగెడిది.

**"యేసు తల్లి అక్కడ ఉండెను"** మరియ వివాహపు ఏర్పాట్లలో బహుశా సహాయపడి యుండవచ్చును. దీనిని (5వ.లో) (1) సేవకులను ఆజ్ఞాపించుటలో మరియు (3వ.లో) (2) ఏర్పాట్లును బట్టి ఆమె చింతలోను గమనించవచ్చు. (3) ఈ కుటుంబము మరియకు బంధువులు లేక కుటుంబ స్నేహితులై యుండవచ్చు.

**2:3 "వారికి ద్రాక్షరసము లేదు"** అతిదులకు ద్రాక్షరసమును ఇవ్వటము యూదులు ఆచారము. ఈ ద్రాక్షరసము పులియబడుతుంది. దీనిని 9 -10వ.లోని విందు ప్రధాని యొక్క మాటలలో (2) యేసుకాలపు యూదుల ఆచారములలో మరియు (3) శుభ్రత విధానముల కొరత వలన ఈ ద్రాక్షారసము పులియబెట్టబడుతుందని తెలియుచున్నది.

**ప్రత్యేక అంశం : ద్రాక్ష రసము మరియు మత్తుపానీయములు**

**1. బైబిల్‌లో పదములు**

**ఎ. పాత నిబంధన :**

1. యాయిన్ – ఇది ద్రాక్షారసమునకు సాధారణ పదము మరియు 141 సార్లు వాడబడినది. (BDB లో 406 పర్యాయములు వాడబడింది) పద ఉత్పత్తి అనిశ్చితం. ఎందుచేతనంటే ఇది హీబ్రూ మూలపదము కాదు. ఇది సాధారణ పులియబడిన పండ్లరసము, సహజముగా ద్రాక్షారసము. దీనిని పోలిన కొన్ని వాక్యభాగములు ఆది. 9:21; నిర్గమ 29:40; సంఖ్యా 15:5, 10.
2. తిరోష్ – ఇది "క్రొత్త ద్రాక్షరసము" చిన్న ఆసియాలోని వాతావరణ పరిస్థితుల కారణము వలన రసము తీసిన 6 గంటల తరువాత పులియ పెట్టెడివారు. ఈ పదము పెలియబెట్టు విదానము గురించి వాడబడెడిది. దీనికి సంబంధించిన వాక్యభాగములను ద్వితి 12:17:18:4; యెషయా 62:8–9; హోషేయా. 4:11.
3. ఆసిస్ – ఇది మద్యమునకు సూచించవచ్చు. (తీపి ద్రాక్షరసము BDB.779 యేవేలు 1:5, యెషయా 49:26)
4. సెకర్ – ఇది "బలమైన మత్తు పానీయము" ను సూచిస్తుంది. (BDB 1016) ఈ పదముతో "త్రాగుడు" లేక "త్రాగుబోతు" అనే హెబ్రీ మూలము వాడబడినది. దీనికి ఇంకా అధిక మత్తును కలిగించుట కొరకు కొంత చేర్చబడేదిగా కనిపిస్తుంది. ఇది యాయిన్‌కి సమరూపపదము (సామె. 20:1; 31:6; యెషయా. 28:7)

**బి. క్రొత్త నిబంధన :**

1. వైనోస్ – యాయిన్‌కు గ్రీకు సమపదము
2. నియోస్ వైనోస్ (క్రొత్త ద్రాక్షరసము) – తిరోష్‌నకు గ్రీకు సమపదము. (మార్కు. 2:22)
3. గ్లియకోస్ వైనోస్ (తీపి ద్రాక్షరసము) – పులియపెట్టబడుతున్న మొదటి ద్రాక్షరసము. (అపో. 2:13)

**2. బైబిల్ ఉపయోగము**

**ఎ. పాత నిబంధన :**

1. ద్రాక్షరసము దేవుని బహుమానము (ఆది. 27:28; కీర్తన. 104:14–15; ప్రసంగి. 9:7; హోషేయా 2:8–9; యోవేలు 2:19, 24; ఆమోసు. 9:13; జెకర్యా. 10;7)
2. ద్రాక్షరసము బలి అర్పణములోని భాగము (నిర్గము 29:40; లేవి 23:13; సంఖ్యా 15:7, 10, 28:14; ద్వితి 14:26; న్యాయ 9:13)
3. ద్రాక్షరసము ఔషదముగా వాడబడినది (2సమూ 16:2; సామె 31:6–7)
4. ద్రాక్షరసము నిజమైన సమస్యగా ఉన్నది. (నోవాహు – ఆది 9:21; లోతు – ఆది 19;33, 35; సమ్సోను – న్యాయ 16:19; నాబాలు 1. సమూ 25:36; యూరియా – 2సమూ 11:13; అమ్నోను–2 సమూ 13:28; ఏలా – 1. రాజు 16:19; బెన్హాదాదు –1. రాజు 20–12; ఆదిపతులు – ఆమోసు 6:6; మరియు స్త్రీలు – ఆమోసు4)
5. ద్రాక్షరసము దుర్వినియోగం చేయబడగలదు. (సామె 20:7; 23:29–35; 31:4–5; యెషయా 5:11, 22; 19:14; 28:7–8; హోషేయా 4:11)

6. కొన్ని వర్గముల వారికి ద్రాక్షరసము నిషేదించబడినది. (విధిలోనున్న యాజకులకు, లేవి 10:19; యెహె 44:21; నాజీరు చేయబడినవారు సంఖ్యా 6; మరియు అధికారులు, సామె 31:4-5; యెషయా 56:11-12; హోషెయా 7:5)
7. ద్రాక్షరసము అంత్యకాలపు కార్యాలలో వాడబడినది. (ఆమోసు 9:13; యోవేలు 3:18; జెకర్యా 9:17)

**బి. నిబంధనల మధ్యస్థము :**

1. మితమయిన ద్రాక్షరసము చాలా సహాయకరము (ప్రసంగి. 31:27-30)
2. "అన్ని ఔషదముల కంటే ద్రాక్షరసము గొప్పది. ద్రాక్షరసము ఎక్కడ కొరత ఉంటుందో అక్కడ మందులు అవసరం ఉంటుంది" అని రబ్బీలు చెప్పెడివారు. (బి బి586)

**సి. క్రొత్త నిబంధన**

1. యేసు అధిక మొత్తములో నీటిని ద్రాక్షరసముగా మార్చెను. (యోహాను. 2:1-11)
2. యేసు ద్రాక్షరసము త్రాగెను. (మత్తయి. 11:18-19; లూకా 7:33-34; 22:17)
3. పేతురు పెంతుకోస్తు దినమందు "క్రొత్త ద్రాక్షరసము"తో మత్తుడై యున్నాడని నిందించబడినాడు. (అపొ. 2:13)
4. ద్రాక్షరసము మందుగా వాడవచ్చును. (మార్కు 15:23; లూకా. 10:34; 1. తిమో. 5:23)
5. నాయకులు దుర్వినియోగం చేయువారుగా ఉండకూడదు. ఇది వారు పూర్తిగా విడిచిపెట్టవలెనని చెప్పటములేదు (1.తిమో. 3:3, 8; తీతుకు 1:7; 2:3; 1.పేతురు. 4:3)
6. ద్రాక్షరసము అంత్యకాలమునకు సంబంధించిన విషయాలలో చెప్పబడింది. (మత్తయి, 22:1; ప్రకటన. 19:9)
7. త్రాగుబోతుతనము దుఃఖము తెచ్చిపెట్టింది. (మత్తయి 24:29; లూకా. 11:45; 21:34; 1కొరి. 5:11-13; 6:10; గలతీ. 5:21; 1.పేతు. 4:3రోమా. 13:13-14)

**3. వేదాంత తలంపులు**

**ఎ. భాష పరమయిన తన్యత.**

1. ద్రాక్షరసము దేవుని బహుమానము
2. త్రాగుడు తనము గొప్ప సమస్య
3. సువార్త నిమిత్తము కొన్ని సంస్కృతులలోని విశ్వాసులు దీని నిమిత్తమై వారి స్వేచ్ఛను పరిమితం చేసుకోవాలి (మత్తయి 15:1-20; మార్కు 7:1-23; 1కొరి. 8-10; రోమా. 14:1-15:13)

**బి. ఇవ్వబడిన హద్దులను మించి వెళ్ళటము.**

1. దేవుడు మంచి విషయములకు మూలకారణము ("సృష్టి చాలా మంచిది") ఆది 1:31)
2. పతనమైన మానవుడు దేవుడు నియమించిన హద్దులను మీరి వాటిని దుర్వినియోగం చేసినాడు.

**సి. దుర్వినియోగం మనలో ఉందికానీ వస్తువులలో కాదు. భౌతిక సృష్టిలో ఏదియు దుష్టమైనది కాదు (మార్కు 7:18-23; రోమా. 14:14,20; 1. తిమో. 4:4; తీతు 1:15)**

**4. మొదటి శతాబ్దపు యూదుల సంస్కృతి మరియు పులియబెట్టుట:**

ఎ. ప్రత్యేకంగా వేడి వాతావరణములో మరియు అపరిశుభ్ర పరిస్థితులలో, ద్రాక్షలు పిండబడగానే, సుమారు 6 గంటలు తరువాత పులవటం ప్రారంభమవుతుంది.

బి. ఉపరితలముపై కొద్దిగా నురుగ వచ్చినట్లయితే అది పులియ బడునట్టుగా యూదుల ఆచారము చెప్తుంది. ద్రాక్ష రసము నుండి దశమభాగము ఇవ్వవలసిందిగా చెప్పబడుతుంది. (మా అసెరత్ 1:7) దీనిని "క్రొత్త ద్రాక్షరసము"

లేక "మధుర ద్రాక్షరసముగా" పిలవబడుతుంది.

సి. ఒక వారము తరువాత సంపూర్ణంగా పులియబడిన ద్రాక్షరసంగా మార్చబడుతుంది.

డి. రెండవ మారు పులియబెట్టుటకు సుమారు 40 దినములు పట్టును. ఈ దశయందు దీనిని నిల్వ ఉంచిన ద్రాక్షరసమని పిలుస్తారు. ఇది బలిపీఠము మీద ప్రోక్షించవచ్చును. (ఎథు యోత్ 6:1)

ఇ. మడ్డి మీద ఉండు ద్రాక్షరసమును మంచిదిగా పరిగణించుదురు కానీ ఉపయోగించేముందు బాగుగా కలుపవలెను.

ఎఫ్. ఒక సంవతస్సరం పులిసిన తరువాత ద్రాక్షరసం సరిగా పులియబెట్టినదిగా పరిగణించెదరు. మూడు సంవత్సరముల వరకు ద్రాక్షరసమును భద్రపరచవచ్చును. దీనిని "పాత ద్రాక్షరసము" అని పిలిచెదరు. ఇది నీటితో పలచన చేసెదరు.

జి. గత 100 సంవత్సరములలోనే సూక్ష్మక్రిమినాశక వాతావరణంలోను మరియు రసాయనికసంకలనముల వలన పులియకుండా వాయిదా వేయగలుగుతున్నారు. పురాతన ప్రపంచము పులిసే సహజస్థితిని నిరోధించలేకపోయేది.

**5. ముగింపుమాటలు**

ఎ. నీ అనుభవము, వేదాంతము, మరియు బైబిల్ వ్యాఖ్యానము యేసుని మరియు మొదటి శతాబ్దపు యూదా/క్రైస్తవ సంస్కృతిని చులకన చేయకూడదు. వారు సంపూర్తిగా దానినుండి తొలగిపోలేదు.

బి. సాంఘీక వాడుకయైన మద్యమును త్రాగుటకు ప్రోత్సహించుటలేదు. చాలామంది ఈ అంశముపైన ఉన్న బైబిల్ స్థానమున దాటి సంస్కృతిక / వర్గ పక్షపాతముతో ఉన్నతమయిన నీతిమంతులుగా పరిగణించుకొనుచున్నారు.

సి. నాకైతే, రోమా 14:1-15; 13 మరియు 1 కొరి 8-10 వ్యక్తిగత స్వేచ్ఛ లేక తీర్పు విమర్శన కాకుండా ప్రతి సంసంస్కృతిలోను సువార్త వ్యాప్తి చేయుట మరియు ప్రతి విశ్వాసిని ప్రేమించవలెనని, గౌరవించవలెనను తలంపును ఇచ్చినవి, మన విశ్వాసమునకు నడవడికి బైబిల్ మూలమైతే, ఈ విషయము నిమిత్తమై మరలా మనం ఆలోచించవలసిన అవసరం ఉంది.

డి. ద్రాక్షారసం త్రాగకపోవుట దేవుని చిత్తంగా దృవీకరించినట్లయితే, యేసును గురించి అదే విధంగా తరచుగా ద్రాక్షరసమును ఉపయోగించుచున్న నవీన సంస్కృతులు (ఉదా: ఐరోపా, ఇశ్రాయేలు, అర్జెంటైనా) గురించి మనం సూచిస్తున్నదేమిటి?

**2:4 "అమ్మా"** ఇంగ్లీషులో ఈ శతాబ్దము కఠనముగా వినిపించినా, ఇది ఒక హెబ్రీ జాతీయము. ఇది మర్యాదతో కూడిన బిరుదు. (4:21; 8:10; 19:26; 20:15)

**ఎన్.ఎ.ఎస్.బి. "మనకు దానితో సంబంధమేమిటి"**

**ఎన్.కె.జె.వి. "నాతో నీకు ఉన్న సంబంధం ఏమిటి"**

**టి.ఆర్.ఎస్.వి. "నీకు నాకు దీని గూర్చి ఎందుకు"**

**టి.ఇ.వి. "నేను ఏమి, చేయవలెనో నీవు చెప్పకూడదు"**

**ఎన్.జె.బి. "నా నుండి నీకు ఏమి కావాలి?"**

ఇది హెబ్రీ జాతీయము, అక్షరార్థముగా నాకు ఏమి చెప్పుచున్నది, నీకు ఏమి చెప్పుచున్నది (న్యాయా 11:12; 2. సమూ 16:10; 19:22, 1. రాజు 17:18; 2. రాజు 3:13; 2. దిన 35:21; మత్తయి 8:29; మార్కు 1ః24; 5:7; లూకా 4:34; 8:28; యోహాను 2:4) ఇది యేసు యొక్క కుటుంబముతో నూతన సంబంధపు ప్రారంభము (మత్తయి 12:46; లూకా 11:27-28)

**"నా సమయమింకనూ రాలేదు"** ఇది యేసు యొక్క అభిషేకమును సూచిస్తుంది (మార్కు 10:45) యోహాను "గడియ" అన్న పదమును చాలా రీతులుగా వాడుచున్నారు.

1. సమయము కొరకు: (1:39; 4:6, 52, 53; 11:9; 16:21; 19:14; 19:27)
2. కడవరి కాలము కొరకు : (4:21, 23; 5:25, 28;)
3. యేసుని చివరి దినముల నిమిత్తము (బందింపబడుట, శ్రమలు, మరణము, 2:4; 7:30; 8:20; 12:23;

27; 13:1; 16:32; 17:1)

**2:5 "ఆయన మీతో చెప్పునది చేయుడి"** మరియు తరవున యేసు చేసిన కార్యమును ఈ పరిస్థితిలో ఆమె సంపూర్తిగా అర్థము చేసుకోలేదు.

**2.6 ఎన్.ఎ.ఎస్.బి. "యూదుల శుద్ధీకరణాచారము ప్రకారము"**

**ఎన్.కె.జె.వి. "శుద్ధీకరణాచారము ప్రకారముగా"**

**ఎన్.ఆర్.ఎస్.వి. "యూదుల శుద్ధీకరణాచారము ప్రకారముగా"**

**టి.ఇ.వి. "శుద్ధీకరణము కొరకు యూదులకు కొన్ని నియమములు కలవు"**

**ఎన్.జె.బి. "యూదులలో ఉన్న ఆచారముగా ప్రక్షాళణము కొరకు.**

ఈ పాత్రలలోని నీరు, పాదములు, చేతులు, మరియు పనిముట్లను మతపరంగా కడుగుటకు వాడుదురు. అన్యులు దీనిని అర్థము చేసుకొనుట కొరకు యోహాను ఈ పద్దతిని ఉంచినాడు.

**2:6-7 "ఆరు రాతి బానలు"** తరచుగా యోహానుతో ద్వంద్వ ఉద్దేశ్యముతోనే సూచనగా ఇది కనిపిస్తుంది. (1) వధూవరులకు సహాయపడుట కొరకు (2) యేసుని యూదు మతపు నెవేర్పుగా సూచించుట కొరకు ఈ సూచన పూర్తిగా కనిపిస్తుంది. ఈ చివరి మాట వెనుక ఉన్న కారణములు ఇవి కావచ్చు. (ఎ) 6 అన్న సంఖ్య మానవ ప్రయత్నంనకు గుర్తు (బి) అంచుల మట్టుకు నింపమని యేసు చెప్పటంతో వేరొక అర్థం ఉందికానీ కేవలం అధికంగా ద్రాక్షరసమును ఇచ్చుట కొరకు కాదు. (సి) స్థానిక వివాహమునకు అధిక మొత్తంలో ద్రాక్షరసము, (డి) ద్రాక్షారసము నూతన యుగములోని సమృద్ధికి గుర్తు (యిర్మియా 31:12; హోషేయా 2:22; 14:7; యోవేలు 3:18; ఆమోసు 9:12-14)

▣ **"రెండేసి మూడేసి తూములు పట్టు"** కొలత కొరకు హీబ్రూ పదము బాత్ వాడబడినది. యేసు కాలములో మూడు వేర్వేరు పరిమాణముగల బాత్‌లను వాడేవారు, కనుక మొత్తము అనేది అనిశ్చయము. కాని అద్భుతంలో అధికమొత్తపు ద్రాక్షరసము కన్పించుచున్నది.

▣ **2:8 ఎన్.ఎ.ఎస్.బి. "విందు యజమాని"**

**ఎన్.కె.జె.వి. "విందు యజమాని"**

**ఎన్.ఆర్.ఎస్.వి. "ముఖ్య సేవకుడు"**

**టి.ఇ.వి. "విందు యొక్క అధికారి"**

**ఎన్.జె.బి. "విందు అధ్యక్షుడు"**

ఈ వ్యక్తి (1) పండుగ యొక్క అధికారి అయిన ముఖ్య అతిధి లేక (2) అతిధులకు సేవ చేస్తున్న సేవకుడే కావచ్చు.

**2:10** శ్రేష్ఠమైన ద్రాక్షరసము ముందు పోయబడటము ఇక్కడి విషయము. అతిధులందరూ మత్తు అయిన తరువాత, తక్కువ శ్రేష్ఠతగల ద్రాక్షరసం పోయటము జరుగుతుంది. కాని ఇక్కడి శ్రేష్ఠమయినది చివరిలో పోయబడింది. ఇది యూదామతంలోని పాతనిబంధనకు మరియు యేసులోని క్రొత్త నిబంధనకు మధ్యగల వ్యత్యాసమును సూచిస్తుంది. (హెబ్రియులకు వ్రాసిన పత్రిక( యేసు దేవాలయమును శుద్ధి చేయడంలో ఈ సత్యము చూడవచ్చు. (2:13-25).

**2:11 "ఈ మొదటి సూచక క్రియను చేసి"** యోహాను సువార్త ఏడు సూచక క్రియలు మరియు వాటి వ్యాఖ్యానము పైన కట్టబడింది. ఇది వాటిలో మొదటిది.

"తన మహిమను బయలుపరిచెను; అందువలన ఆయన శిష్యులు ఆయన యందు విశ్వాసముంచిరి" యేసు యొక్క మహిమను బయలుపరచటమే అద్భుతాల యొక్క ఉద్దేశ్యము. ఈ అద్భుతం, ఇతర అద్భుతం వలే శిష్యులకు ప్రాధమికంగా అందించబడుతుంది. ఇది వారి ఆరంభ విశ్వాసమును సూచించుట లేదుగాని, యేసు యొక్క వ్యక్తిత్వము మరియు పనిగూర్చి అర్థం చేసుకునే విషయం గురించి చెప్పబడింది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ఆధునిక తర్జుమా) వాఖ్యము : 2:12**

**12. అటు తరువాత ఆయనయు, తల్లియు, ఆయన సహూదరులను, ఆయన శిష్యులను కపెర్నహూమునకు వెళ్ళి అక్కడ కొన్ని దినములుండిరి.**

**2:12 "కపెర్నహోము"** నజరేతు వారి అవిశ్వాసము (లూకా 4:16–30) తరువాత ఇది గలిలయలోని యేసుని ముఖ్య కేంద్రంగా మారినది. (మత్తయి 4:13; మార్కు 1:21; 2:1; లూకా 4:23, 31; యోహాను 2:12; 4:46–47) నాలోని అద్భుతము వెలుగులో, యేసు పరిచర్యలో ఆయన కుటుంబము యెడల చూపుతున్న ఒక ప్రత్యేకమైన సంఘటన అని అర్థము అవుతుంది.

**2:13–25నకు సందర్భోచిత తలంపులు**

ఎ. యేసు ఎన్నిసార్లు దేవాలయమును శుద్ధిచేసినను దాని మీద క్రొత్త నిబంధన పండితులు అనేక అభిప్రాయములు కల్గియున్నారు. యోహాను అయితే యేసు పరిచర్య ఆరంభంలోనే చేసినట్టు చూపిస్తుండగా, సమదృక్పద సువార్తలు (మత్తయి 21:12; మార్కు 11:15 మరియు లూకా 19:45) యేసుని జీవితంలో చివరి వారంలో చేసినట్టు చూపించినవి. ఈ వ్యత్యాసంను బట్టి ఒక్కసారి దేవాలయంను శుద్ధిచేయటం కాదుగాని రెండుసార్లు చెప్పబడుతుంది. ఎలాగైననూ, యోహాను యేసు యొక్క కార్యములను వేదాంత ఉద్దేశ్యముల నిమిత్తం అమర్చినాడు. ప్రతి సువార్త గ్రంధకర్తలు యేసుని కార్యములను ఎంపిక కొరకు, దత్తత చేసుకొనుట కొరకు, అమర్చుకొనుట కొరకు, సంగ్రహపర్చుకొనుటకొరకు పరిశుద్ధాత్మ ప్రేరణ క్రింద స్వేచ్ఛను కల్గియున్నారు. యేసుని నోటమాటలను ఉంచి సంఘలనలు చేయించుటకు వారికి స్వేచ్ఛలేదు. సువార్తలు ఆధునిక కాలపు జీవిత చరిత్రలు కావుగాని నియమిత చదువరులను గురిపెట్టుకొని వ్రాయబడిన సువార్త పత్రికలు. సువార్తలు వరుస క్రమంలో ఉంచబడినవికావు. అదేవిధంగా అవి యేసుని ప్రతీ మాటను నమోదు చేయలేదు. ఇది అవి సరిఅయినవి కాదు అని చెప్పడం లేదు. తూర్పు సాహిత్యము వేర్వేరు సంస్కృతుల విలువైన ఆధారపడినవి కాని పాశ్చాత్య సాహిత్యంపైన కాదు.

బి. యేసు దేవాలయమును శుద్ధిచేయటము, అనేది ఆయన మొదట యూదులదేశంలో వ్యవహరిస్తున్నాడు అన్న వేదాంత ఉద్దేశ్యమునకు సరితూగుతుంది. ఇది 3వ అధ్యాయంలో యేసునికోదేముతో సంభాషణలో కనిపిస్తుంది. (సాంప్రదాయ యూదా మతం) 4వ అధ్యాయములో యేసు విస్తారమైన వర్గములతో వ్యవహరించటము కనిపిస్తుంది. (ఇది సమరయ స్త్రీ మరియు యూదా వర్గములతో కనిపిస్తుంది.)

**పదము మరియు వాక్యము ధ్యానము**

**ఎన్.ఎ.ఎస్.బి. (ఆధునిక తర్జుమా) 2:13–22.**

**13. యూదుల పస్కాపండుగ సమీపింపగా యేసు యెరూషలేమునకు వెళ్ళి 14. దేవాలయములో ఎడ్లను గొఱ్ఱెలను పావురములను అమ్మువారును రూకలు మార్చువారును కూర్చుండుట చూచి 15. త్రాళ్ళతో కొరడాలు చేసి, గొఱ్ఱెలను ఎడ్లనన్నిటిని దేవాలయములో తోలివేసి, రూకలు మార్చువారి రూకలు చల్లివేసి,వారి బల్లలు పడద్రోసి 16. పావురములు అమ్మువారితో – వీటిని ఇక్కడ నుండి తీసికొని పొండి; నా తండ్రి యిల్లు వ్యాపారపు ఇల్లుగా చేయకూడని చెప్పెను. 17. ఆయన శిష్యులు – నీ ఇంటిని గూర్చిన ఆసక్తి నన్ను భక్షించునని వ్రాయబడియున్నట్టు జ్ఞాపకము చేసుకొనిరి. 18. కాబట్టి యూదులు – నీవు ఈ కార్యములు చేయుచున్నావే; యే సూచక క్రియను మాకు చూపెదవని ఆయనను అడుగగా 19. యేసు – ఈ దేవాలయమును పడగొట్టుడి, మూడు దినములలో దాని లేపుదునని వారితో చెప్పెను. 20. యూదులు – ఈ దేవాలయము నలువదియారు సంవత్సరములు కట్టిరే, నీవు మూడు దినములలో దానిని లేపుదువా అనిరి. 21. అయితే ఆయన తన శరీరమును దేవాలయమును గూర్చి యీ మాట చెప్పెను. 22. ఆయన మృతులలో నుండి లేచిన తరువాత ఆయన ఈ మాట చెప్పెనని ఆయన శిష్యులు జ్ఞాపకము చేసుకొని, లేఖనమును, యేసు చెప్పిన మాటను నమ్మిరి.**

**2:13 "పస్కా పండగ"** ఈ పస్కా పండగ నిర్గమ. 12లోను మరియు ద్వితీ 16:1–6లో వివరించబడింది. యేసుని పరిచర్య తారీకునకు ఈ ఒక్క పండుగ మాత్రమే ఆధారంగా ఉంది. మిగతా సువార్తలు యేసు కేవలం ఒక్క

సంవత్సరం మాత్రమే పరిచర్య చేసినట్టుగా సూచిస్తున్నవి. కానీ యోహాను పస్కపండగలను ప్రస్తావించినాడు: (1) 2:13, 23; (2) 6:4 మరియు (3) 11:55; 12:1; 13:1; 18:28, 39, 19:14. 5:1లో 4వదిగా కూడా భావించే అవకాశం ఉంది. యేసుని బహిరంగా పరిచర్య ఎంతకాలం సాగిందో మనకు తెలియదుగాని, యోహాను సువార్త కనీసము మూడు సంవత్సరములు 4 లేదా 5 కూడా అయి ఉండవచ్చునని సూచిస్తుంది. యోహాను తన సువార్తను యూదుల పండగల చుట్టూ అమర్చినాడు. (పస్కా పర్ణశాలల, మరియు హనుక్క పండగలు)

▣ **"యేసు యెరూషలేముకు వెళ్ళి"** యూదులు యెరూషలేము గురించి భౌగోళిక లేక స్థలసంబంధముగా కాకుండా ఈ వేదాంత భావనతోనే మాట్లాడేవారు.

**2:14 "దేవాలయంలో"** హేరోదు ది గ్రేట్ (37-4.బి.సి.లో పాలస్తీనాను పాలించిన ఇదూమియుడు) ఆలయం ఏడు వేర్వేరు ఆవరణములుగా విభజించబడినది. వెలుపలి ఆవరణము ఆ జనులకు సంబంధించినదై అక్కడ వ్యాపారస్తులు ఆలయమునకు వచ్చి బలులను అర్పించువారికి అవసరమగు వాటిని అమ్మేడివారు.

▣ **"రూకలు మార్చువారు"** ఈ వ్యక్తులు అవసరమునకు రెండు వివరణలు కలవు : (1) ఆలయములో షెకెలును మాత్రమే అంగీకరించెదరు. యూదులు షెకెలు చాలా కాలం క్రితమే రద్దు చేయబడినది, కాబట్టి యేసు కాలంలో తూర్పు నుండి వచ్చు షెకెలును ఆలయంలో అంగీకరించెడివారు. లేక (2) రోమా చక్రవర్తి ప్రతిమ కల్గిన నాణెములు అంగీకరించబడవు. ఈ నాణెములు మార్చుటకొరకు రుసుము కూడా చెల్లించవలసి ఉండును.

▣ **"ఎడ్లను గొర్రెలను పావురములను"** దూరము నుండి వచ్చు ప్రయాణికులు బలులను అర్పించుట కొరకు జంతువులను కొనవలసియుండును. ప్రధాన యాజకులు కుటుంభస్తులు ఆధీనములో ఈ దుకాణములు ఉండి జంతువులను అధిక వెలకు అమ్ముచుండెడివారు. ప్రజలు వారి స్వంత జంతువులను తెచ్చినట్లయితే వాటిలోని ఏదో ఒక అంగవైకల్యమును చూపించి బలికి పనికిరానిదిగా యాజకులు చెప్పెడివారు. కాబట్టి ప్రజలు బలుల నిమిత్తము ఈ వర్తకుల నుండే జంతువులను కొనవలసి ఉండేది.

**2:15 "త్రాళ్ళతో కొరడాలు చేసి గొర్రెలను ఎడ్లనన్నిటిని దేవాలయములో నుండి తోలివేసి"** యేసుని కోపము స్పష్టముగా ఇక్కడ కనిపిస్తుంది. కోపము పాపము కాదు దీనికి సంబంధించి ఎఫెసి 4:26 లో పౌలు చెప్పుచున్నాడు. కొన్ని విషయములలో మనకు కోపమును కల్గించాలి.

**2:16 "వీటిని ఇక్కడి నుండి తీసుకొని పోవుడి"** ఇది ఆరిస్ట్ ఏక్టివ్ ఇంపెరిటివ్. ఇక్కడి నుండి బయటకు తీసుకొని వెళ్ళండి అని అర్థం.

▣ **"నా తండ్రి యిల్లు వ్యాపారపు పుట్టిల్లుగా చేయకుడి"** ఇది భూతకాలపు అజ్ఞార్థకపు వాక్యము వ్యతిరేఖ అసమాపక క్రియ మిగతా సువార్తలు ఈ సందర్భములో యెషయా 56:7 మరియు యిర్మియా 7:11ను చూపించినవి. కాని యోహాను సువార్తలో పాత నిబంధన ప్రవచన ప్రస్తానములు లేవు. ఇది జెకర్యా 14:21లో మెస్సియా వాగ్ధానమునకు ఉదాహరణముగా సూచించబడినది.

**2:17 "ఆయన శిష్యులు జ్ఞాపకం చేసుకునిరి"** యేసు పరిచర్య వెలుగులోను మరియు ఆత్మ సహాయముతోను మాత్రమే యేసుని యొక్క కార్యముల ఆత్మీయసత్యములను తరువాతనే చూసినారు. (వ. 22; 12:16; 14:26)

▣ **"వ్రాయబడియున్నట్టు"** ఇది వర్తమానకాలపు పాసివ్ ఫెరిఫ్రాస్టిక్. వ్రాయబడి ఉన్నది అని అర్థము. పాత నిబంధన యొక్క దైవ ప్రేరణను దృఢపరుచుట కొరకు చూపించే శైలి, ఇది కీర్తన 66:9 నుండి చెప్పబడింది. ఈ కీర్తన మరియు కీర్తన. 22. యేసు యొక్క సిలువ మరణమునకు సరిపోతుంది. దేవుని యెడల, ఆయన నిజ ఆరాధన యెడల ఉన్న ఆసక్తి యేసుని మరణమునకు దారి తీసింది. అది దేవుని చిత్తం. (యెషయా. 53:4, 10; లూకా. 22:22; అపో. 2:23; 3:18; 4:28)

**2:18 ఎన్.ఎ.ఎస్.బి. "నీవీ కార్యమును చేయుచున్నవే; యేసూచక క్రియను మాకు చూపెదవు"**

**ఎన్.కె.జె.వి "నీవిది చేయుచున్నావు; ఏ సూచక క్రియను మాకు చూపెదవు"**

**ఎన్.ఆర్.ఎస్.వి. "దీనిని చేయుట ద్వారా నీవు ఏ కార్యమును చూపెదవు"**

**టి.ఇ.వి. "నీ విధి చేయుటకు అధికారము కలదని మాకెట్టి సూచక క్రియను చూపెదవు"**

**ఎన్.జె.బి. "నీవు ఈ విధంగాచ ఏయుటకు ఏ సూచక క్రియను చూపెదవు"**

యేసుని గురించి యూదులకున్న ముఖ్య ప్రశ్న ఇదే. పరిసయ్యులు యేసుని శక్తి అపవాదినుండి వచ్చినది అని చెప్పినారు. (8:48-49, 52; 10:20) మెస్సియా కొన్ని కార్యములు కొన్ని విధములుగా చేయునని ఊహించుచుండెడివారు. ఈ ప్రత్యే కార్యములను యేసు చేయునప్పుడు యేసు గురించి ఆశ్చర్యపడేవారు. (మార్కు 11:28; లూకా 20:22)

**2:19 "ఈ దేవాలయమును పడగొట్టుడి, మూడు దినములలో దాని లేపుదును"** 14, 15 వచనములో ఆలయము కొరకైన గ్రీకు పదము (హైరాన్) అనేది ఆలయ స్థలమునకు సంబంధించినది. 19:20 మరియు 21వలోని (నావోన్) అన్న పదము అని పరిశుద్ధ స్థలమునకు సంబంధించినది. ఈ మాటను గూర్చి అధికమన చర్య కలదు. మత్తయి. 26:60; మార్కు 14:57-59; అపో. 6:14 లలో ఇది యేసిని సిలువ మరణము మరియు పునరుత్థానమును సూచించినది. కాని ఈ సందర్భములో క్రీ.శ. 70లో టైటస్ చే నాశనం చేయబడిన దేవాలయమునకు కూడా సంబంధించినది. (మత్తయి. 24:1-2) ఈ రెండు మాటలు పురాతన యూదా ఆరాధన మీద కాకుండా యేసు పైన ఉంచవలసిన నూతన ఆత్మీయ ఆరాధన కొరకైన సత్యమునకు సంబంధించినవి. (4:21-24).

**2:20 "ఈ దేవాలయము నలువది యారు సంవత్సరములు కట్టిరి"**

హేరోదు, యూదులను సమాధాన పరుచుటకొరకు రెండవ ఆలయమును తిరిగి ఆధునీకరించి వ్యాప్తి చేసినాడు. జెరుబ్బాబెలు కాలం నుండి; హగ్గయి) ఇది క్రీ.పూ. 19 లేక 20లో ప్రారంభమయినట్టిదిగా యెసూబియస్ చెప్పినాడు. ఇది నిజమైతే, ఈ ప్రత్యేక సంఘటన క్రీ.శ. 27-28లో జరిగినదిగా తెలియజేయబడుతున్నది. ఈపని క్రీ.శ. 64 వరకు కొనసాగినట్టుగా మనకు తెలుసు. ఈ దేవాలయం యూదులకు గొప్ప నిరక్షణగా మారినది. (యిర్మీయా. 7)

**2:21 "అయితే ఆయన తన శరీరమును దేవాలయమునకు గూర్చి ఈ మాట చెప్పెను"** యేసు ఈ మాట చెప్పిన సమయమున ఆయన శిష్యులు దీనిని అర్థం చేసుకోలేదు. (17వ) యేసు ఎందుకు వచ్చెనో యేసునకు తెలుసు. సుమారు మూడు ఉద్దేశ్యములు కలవు. (1) దేవుని ప్రత్యక్ష్యపరచుటకొరకు; (2) మానవత్వమునకు మాదిరి చూపుటకు (3) మరియు అనేకులకు ప్రతిగా ప్రాణక్రయధనము చెల్లించుటకు వచ్చును. ఈ వచనము చివరి ఉద్దేశ్యమును వ్యక్తపరుస్తుంది. (మార్కు 10:45; యోహాను, 12:23, 27; 13:1-3; 17:1).

**2:22 "ఆయన ఈ మాట చెప్పెనని ఆయన శిష్యులు జ్ఞాపకం చేసుకొనిరి"** యేసుని మాటలు మరియు కార్యములు జనసమూహములు కంటే అధికంగా యేసుని శిష్యుల కొరకే. ఆ సమయమున వారు వాటిని అర్థం చేసుకోలేక పోయిరి.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 2:23-25**

**23. ఆయన పస్కా (పండుగ) సమయమున యెరూషలేములో ఉండగా, ఆ పండుగలో అనేకులు ఆయన చేసిన సూచక క్రియలను చూచి ఆయన నామమందు విశ్వాసముంచిరి. । 24. అయితే యేసు అందరిని ఎరిగినవాడు గనుక ఆయన తన్ను వారి వశము చేసికొనలేదు. ఆయన మనుష్యుని ఆంతర్యమును ఎరిగిన వాడు ।25. గనుక ఎవడును మనుష్యుని గూర్చి ఆయనకు సాక్ష్యమియ్యనక్కరలేదు.**

**2:23 "అనేకులు ఆయన నామమందు విశ్వసించిరి"** విశ్వసించిరి" అన్న పదము పిస్తోస్ అన్న గ్రీకు పదము నుండి వచ్చినదై "నమ్మకం", "విశ్వాసము" లేక అనువదించబడవచ్చు. యోహాను సువార్తలో నామవాచకం వాడబడలేదు గాని తరచుగా క్రియగా వాడబడినది. ఈ సందర్భములో యేసుని మెస్సియాగా జనులు అంగీకరించటం అనిశ్చయతగా ఉంది. యోహాను 8:31-59 మరియు అపొ. 8:13, 18-24లో కూడా ఇటువంటి వాడుక కనిపిస్తుంది. నిజమైన బైబిల్‌లో విశ్వాసము ప్రారంభపు స్పందనను దాటి యుంటుంది. ఇది నిజమైన శిష్యరికపు విధానమును అనుసరిస్తుంది. (మత్తయి 13:20-22, 31-32).

ఈ నామకార్థపు విశ్వాసులు యేసుని అద్భుతములను బట్టి వచ్చినవారు. (2:11; 7:31) యేసుని వ్యక్తిత్వమును మరియు కార్యమును దృవీకరించటము వాటి ఉద్దేశ్యము యేసుని అద్భుత కార్యముల మీద నమ్మకము చాలదు. కాని స్థిరమైన విశ్వాసము అవసరము (4:38; 20:29). విశ్వాసపు కేంద్రము యేసుయై యుండాలి. (20:30-31)

అద్భుతాలు అవంతట అవే దేవుని సూచక క్రియలు కావు. (మత్తయి 24:24; ప్రక 13:13; 16:14; 19:20) యేసుని కార్యములు ప్రజలు తరచు సూచక క్రియలను సూచక క్రియలను చూసి విశ్వసించుటకు తృణీకరించిరి. (6:27; 11:47; 12:37)

**ప్రత్యేక అంశం : "విశ్వసించుట"** అనే క్రియను యోహాను వాడుట (నామవాచకం అరుదుగా) యోహాను "విశ్వసించుటను" విభక్తి ప్రత్యర్థముతో కలిపినాడు.

1. ఎయిస్ అనగా "లోనికి" ఈ ప్రత్యేక అమరిక విశ్వాసులు యేసు యందు ఉంచవలసిన నమ్మకం / విశ్వాసమును వర్తిస్తుంది.

ఎ. ఆయన నామ (యెహోను 1:12; 2:23; 3:18; 1 యోహా 5:13)

బి. ఆయన (యోహాను 2:11; 3:15, 18; 4:39; 6:40; 7:5, 31, 39, 48; 8:30; 9:36; 10:42; 11:45, 48; 12:37, 42)

సి. నాయందు (యోహాను, 6:35; 7:38; 11:25, 26; 12:44, 46; 14:1, 12; 16:9; 17:20)

డి. ఆయన పంపిన వాని యందు (యోహాను. 6:28–29)

ఎఫ్. యేసునందు (యోహాను. 12:11)

జి. వెలుగునందు (యోహాను 12:36)

హెచ్. దేవుని యందు (యోహాను 12:44, 14:1)

2. ఎన్ అనగా "లోనికి" యోహాను 3:15 (మార్కు 1:15)
3. విభక్తి లేకుండా చతుర్థీ విభక్తి (1. యోహా 3:23; 4:50; 5:10)
4. హోటి, అనగా "దానిని నమ్మిరి" – దేనినైతే నమ్మవలెనో దాని గురించి కొన్ని ఉదాహరణలు:

ఎ. యేసు పరిశుద్ధ దేవుడు (6:69)

బి. యేసు నేనే (8:24)

సి. యేసు తండ్రి యందు, తండ్రి యేసు నందు (10:38)

డి. యేసుక్రీస్తు అని (11:27; 28:31)

ఇ. యేసు దేవుని కుమారుడు (11:27; 20:31)

ఎఫ్. యేసు తండ్రిచే పంపబడినవాడు (11:42; 17:8, 21)

జి. యేసు తండ్రితో ఒకడు (14:10–11)

హెచ్. యేసు తండ్రి నుండి వచ్చినవాడు (16:27, 30)

ఐ. నిబంధన పేరు అయిన 'నేనే' తో యేసు పోల్చుకోనెను. (8:24; 13:19) బైబిల్ విశ్వాసము ఒక వ్యక్తిలోనూ మరియు వర్తమానంలోనూ, ఇది విధేయత, ప్రేమ మరియు సహనములచే ఋజువు చేయబడుతుంది.

**2:24–25** ఇది గ్రీకులో ఒక ఒక్క వాక్యము. ఇది యేసుని స్వభావము మరియు కార్యములను వివరించేది. ఇది ప్రారంభపు భావన మాత్రమే కాదుగాని. మానసిక స్పందన. ఈ వచనము మానవ హృదయము దుష్టత్వమును అస్థిత్వమును అస్థిత్వమును యేసు ఎరుగును అని తెలియజేస్తుంది. ఈ వాక్యభాగము 3వ అధ్యయంలో నీకొదేమునకు ఉదాహరించబడినది. మతవాదులు కూడా వారిస్వంతనీతి, స్వప్రయత్నంలచే దేవుని అంగీకారమును పొందలేదు. విశ్వాసము వలన నీతి వచ్చును. (రోమా 1:16–17;4).

**చర్చ కొరకు ప్రశ్నలు :**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఈ చర్చించుకొను ప్రశ్నలు పుస్తకంలోని ఈ భాగములోని ముఖ్య విషయాలను గూర్చి ఆలోచించుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచనలు ఇచ్చుటకే గాని ఇవే ఆలోచనలు కావు.

1. నీటిని ద్రాక్షరసముగా యేసు ఎందుకు మార్చెను? ఇది దేనిని సూచిస్తుంది?
2. యేసు కాలపు వివాహపు ఆచారములను వివరించండి?
3. హేరోదు దేవాలయపు ప్రణాళికను గీయగలరా? అమ్మువారు, కొనువారు ఉండు ప్రాంతములను గుర్తించగలరా?
4. సమ దృక్పదపు సువార్తలు యేసు దేవాలయమును శుద్ధి చేయుటను గూర్చి ఎందుకు ప్రస్తావించలేదు?
5. యేసు హేరోదు దేవాలయపు నాశనమును గూర్చి ప్రవచించెనా?
6. “నమ్మకం” “విశ్వాసం” మరియు “దృఢనమ్మకము”ను నిర్వచించగలరా?

యోహాను – 3

ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు

| యు.బి.ఎస్. | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి. |
|---|---|---|---|---|
| యేసు మరియు నీకోదేము | నూతనజన్మ | యేసు మరియు యూదు అధికారం | యేసు మరియు నీకోదేము | నీకోదేముతో సంభాషణ |
| 3:1-15 | 3:1-21 | 3:1-10 | 3:1-2 | 3:1-8 |
| | | | 3:3 | |
| | | | 3:4 | |
| | | | 3:5-8 | |
| | | | 3:9 | 3:9-21 |
| | | 3:10-13 | | |
| 3:3=16-21 | | 3:16 | | |
| | | 3:17-21 | 3:18-21 | |
| యేసు మరియు బాప్తిస్మమిచ్చు యోహాను | బాప్తిస్మమిచ్చు యోహాను క్రీస్తుని ఘనపరచుట | యోహాను యొక్క తదుపరి సాక్ష్యం | యేసు మరియు యోహాను | యోహాను ప్రప్రధమంగా సాక్ష్యమిచ్చుట |
| 3:22-30 | 3:22-36 | 3:22-24 | 3:22-24 | 3:22-24 |
| | | 3:25-30 | 3:25-26 | 3:25-36 |
| | | | 3:25-30 | |
| పరలోకం నుండి వచ్చువాడు | | | పరలోకం నుండి వచ్చువాడు | |
| 3:31-36 | | 3:31-36 | 3:31-36 | |

**మూడవ పఠన చక్రము (VII పేజి చూడుము)**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

**పదము మరియు వాక్యము అధ్యయనము**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 3:1–3.**

**1. యూదుల అధికారియైన నీకొదెమను పరిసయ్యు డొకడుండెను.।2. అతడు రాత్రి యందు ఆయనయొద్దకు వచ్చి – భోదకుడా, నీవు దేవుని యొద్ద నుండివచ్చిన భోదకుడవని మేమెరుగుదుము; దేవుడతనికి తోడైయుంటేనే గాని నీవు చేయుచున్న సూచక క్రియలను ఎవడును చేయలేడని ఆయనతో చెప్పె. । 3. అందుకు యేసు అతనితో – ఒకడు క్రొత్తగా[1] జన్మిచితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.।**

**3:1 "పరిసయ్యులు"** ఈ రాజకీయ, మతపరమైన వర్గం యొక్క మూలము, మక్కాబీయుల కాలమునకు సంబంధించినది. పరిసయ్యులు అను మాటకు "ప్రత్యేకింపబడినవారు" అని అర్ధము. మౌఖిక ఆచారంలో వివరించబడిన విధంగా దేవుని ఆజ్ఞలను పాటించుటలో వీరు నిజాయితీని, సమర్పణను కల్గినవారు. 1:24 వద్ద వున్న వివరణను చూడుము.

- **"నీకొదేము"** ఒకయూదుడు పాలస్తీనాలో ఒక గ్రీకు పేరును కల్గియుండడం ఆశ్చర్యకరమైన సంగతి (ఫిలిప్పు, అంద్రెయ వలె 1:40, 43). పేరుకు "ప్రజలను జయించువాడు" అని అర్ధము (7:50; 19:39).

- **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి. "యూదుల అధికారి"**

  **ఎన్.ఆర్.ఎస్.వి., ఎన్.జె.బి., "యూదుల నాయకుడు"**

  **టి.ఇ.వి. "యూదుల నాయకుడు"**

  ఇది సన్‌హెద్రిను యొక్క సభ్యులకు వాడబడిన సాంకేతిక పదము, సన్‌హెద్రిను అనగా డెబ్బది మంది యూదులు సభ్యులుగా గల న్యాయస్థానం, దీని యొక్క అధికారం రోమీయుల పరిమితి వుండినప్పటికీ ఇది యూదులకు సంబంధించి గొప్ప సాంకేతికమైన గుర్తింపును కల్గివున్నది.

  మొదటి శతాబ్దమునకు చెందిన శాస్త్రబద్ధమైన యూదామతానికి ప్రతినిధిగా నీకొదేమును, యోహాను చూసినట్లునిపిస్తున్నది. ఆత్మీయంగా ఉన్న స్థితికి చేరామని తలంచినవారు మరలా తిరిగి ప్రారంభించవలసి వుంది. నిబంధనలకు (దైవసంబంధ నియమములైనా సరే) కట్టుబడి వుండుట, జాతి సంబంధమైన స్థితిగతి కాదు గాని యేసునందు విశ్వాసమే దేవుని రాజ్యమందు ఒకని పౌరస్థితిని నిర్ణయిస్తుంది. నిజాయితీ, కలహముతో కూడిన మానవ మతము కాదు గానీ క్రీస్తునందు దేవుని వరము అనునది దేవుడు మనలను అంగీకరించుటకు మార్గమైయున్నది. యేసును దేవుని యొద్ద నుండి వచ్చిన బోధకునిగా నీకొదేము గుర్తించడం సత్యమైన్పటికీ అది యుక్తమైనది కాదు. మెస్సయ్యగా యేసునందు వ్యక్తిగత నమ్మకము, ప్రత్యేకమైన నమ్మకము, కడపటి నమ్మకము వుంచుట అనునది పతనమైపోయిన మానవుని ఏకైక నిరీక్షణయై యున్నది.

**3:2 "రాత్రియందు"** ఎటువంటి ఆటంకములు రాత్రియందు వుండవు గనుక ధర్మశాస్త్రమును చదువుటకు ఆ సమయం మంచిదని శాస్త్రులు చెప్పుదురు. బహుశా నీకొదేము యేసుతో వుండుటను ప్రజలు చూడడం (ఇతరులు కూడా అతనితో వుండుట) తనకు ఇష్ట లేదు గనుకనే రాత్రియందు యేసునొద్దకు వచ్చియుండవచ్చును. ఇది నీకొదేము ఆత్మ యొక్క చీకటి రాత్రిని సూచించునట్లు తలంచవచ్చును.

- **"రబ్బీ"** యోహాను సువార్తలో "బోధకుడు" అని దీని అర్ధము. యూదా అధికారులను ఆశ్చర్యపరచిన సంగతి ఏంటంటే యేసు ఒక రబ్బీ వేదాంత కళాశాలలో కూడా చదవలేదు.

- **"నీవు దేవుని యొద్ద నుండి వచ్చినవాడవు"** ఈ సంబోధన వాక్యములోని మొట్టమొదటి భాగంలో వుంది. గనుక ఇది ఎంతో ప్రాముఖ్యమైనది. ఇది ద్వితీ 18:15, 18లో వున్న ప్రవచనమును సూచించునట్లున్నది. నీకొదేము, యేసు యొక్క క్రియల, మాటల యొక్క శక్తిత గుర్తించాడు. అంతమాత్రము చేత అతడు ఆత్మీయంగా దేవునితో సరిగా వున్నాడని అర్థం కాదు.

- **"దేవుడతనికి తోడై యుంటేనే గాని"** ఇది మూడవ తరగతికి చెందిన షరతులతో కూడిన వాక్యము. నమ్మదగినది మరియు సత్యమైనది అని దీని అర్ధము.

**3:3,5,11 "నిశ్చయముగా",** దీని యొక్క అక్షరార్థం "ఆమెన్, ఆమెన్", ఇది "విశ్వాసము"నకు వాడే పాతనిబంధన పదము. 'దృఢమైన లేదా ఖచ్చితమైన అను మూలపదము నుండి ఈ పదము వచ్చినది. యేసు మాట్లాడిన ముఖ్యమైన వాక్యములకు ఉపోద్ఘాతముగా ఈ పదమును ఉపయోగించెను. తర్వాత సత్యమైన వాక్యములను స్థిరపరచుటకు ఒక మార్గముగా ఈ పదము ఉపయోగించబడినది.

ఆమెన్ అనునది యోహాను సువార్తలో ప్రత్యేకమైనది. "ఆమెన్ అను పునరావృతము కావడం అనునది యేసు మరియు నీకొదేముల మధ్య జరిగిన సంభాషణ యొక్క దశను బయలుపరుస్తున్నది.

**3:3** 3:2లో నీకొదేము పలికిన వాక్యం వలెనే మూడవ తరగతికి చెందిన షరతులతో కూడిన వాక్యము.

▣ **ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.కె.జె.వి., టి.ఇ.వి.** "తిరిగి జన్మించుట"

**ఎన్.ఆర్.ఎస్.వి., ఎన్.జె.బి. "పై నుండి జన్మించుట"**

**ఎన్.ఆర్.ఎస్.వి, ఎన్.జె.బి "పై నుండి జన్మించుట"**

ఇది ఈ పదము యొక్క అర్థము (1) "రెండవసారి భౌతికంగా జన్మించుట"; (2) మొదటి పుట్టుక (అపొ 26:5); లేదా (3) "పై నుండి జన్మించుట" ఇది ఈ పరిస్థితికి తగినది. (3:7, 31; 19:11) ఇది యోహాను ఉపయోగించిన ద్వంద్వార్థములు గల పదములకు మరియొక ఉదాహరణగా తలంచవచ్చును. రెండు అర్థములు కూడా సత్యమైనవి ఇది 4వ వచనం కంటే స్పష్టముగా వున్నది. నీకొదేము దీనిని ఒక అవకాశముగా తలంచెను. యోహాను మరియు పేతురు (1 పేతురు 1:2) తెలిసిన ఈ రూపకాలంకారమును "రక్షణ"కు ఉపయోగించారు. దీనినే పౌలు 'దత్తత'కు ఉపయోగించెను. జన్మింపజేయుటలో తండ్రి యొక్క కార్యముల మీద దృష్టి కేంద్రీకృతమైనది. రక్షణ అనునది దేవుని వరము మరియు దేవుని క్రియ (1:12-13)యై యున్నది.

▣ **"అతడు చూడలేదు"** ఈ జాతీయమైన వాక్యభాగము 5వ వచనంలో వాడబడిన "ప్రవేశింపలేదు" అను పదమునకు సమాంతరంగా ఉంది.

▣ **"దేవుని రాజ్యము"** ఈ పదము యోహాను సువార్తలో కేవలం రెండుసార్లు మాత్రమే ఉపయోగించబడినది. మత్తయి, మార్కు, లూకా సువార్తల్లో ఇది చాలా ప్రాముఖ్యమైన పదము. యేసు యొక్క మొదటి మరియు ఆఖరి ప్రసంగములు, ఆయన ఉపమానములో ఎక్కువ ఉపమానములలో ఈ అంశమే వివరించబడినది. ఇది ఇప్పుడు మానవ హృదయాల్లో గల దేవుని పరిపాలనను సూచిస్తున్నది. యోహాను ఈ పదమును కేవలం రెండు సార్లు మాత్రమే ఉపయోగించడం ఆశ్చర్యం (యేసు ఉపమానములలో ఎక్కడా ఈ పదము ఉపయోగించబడలేదు). యోహానుకు "నిత్యజీవం" అనునది ప్రాముఖ్యమైన పదము మరియు అది ఒక రూపకాలంకారము.

యేసుని బోధలో ఉన్న అంత్యకాలమునకు సంబంధించినదిగా ఈ పదం ఉన్నది. 'ఇప్పుడే వచ్చియున్నది, ఇంకనూ రాలేదు' అను ఈ వేదాంతపరమైన విరుద్ధ భావన రెండు యుగాలు అను యూద మత సిద్ధాంతమునకు సంబంధించినది. అవి ఏవనగా ప్రస్తుత దుష్టయుగం మరియు మెస్సయ్య చేత ప్రారంభించబడు, రాబోవు నీతియుగం. యూదులు కేవలం ఆత్మశక్తి కల్గిన ఒక నాయకుని రాకకోసం నిరీక్షించారు. (పాత నిబంధనలో న్యాయాధిపతుల వలె) యేసు యొక్క రెండు రాకడలు, రెండు యుగములు ఒక దానిమీద ఒకటి వుండుటకు కారణమైనవి. బేత్లెహేములో యేసు శరీరధారిగా రావడంతో దేవుని రాజ్యము, మానవ చరిత్రలోనికి రావడం జరిగినది. ఏది ఏమైనప్పటికి యేసు ప్రకటన 19లో వున్నట్లు ఒక సైన్యాధిపతిగా రాలేదు గాని శ్రమనొందు సేవకునిగా (యెష.53) మరియు వినయమైన నాయకునిగా (జెకర్యా 9:9) వచ్చెను. దేవుని రాజ్యం స్థాపించబడినది (మత్త. 3:2; 4:17, 10:7; 11:12; 12:28 మార్కు 1:15; లూకా 9:9-11; 11:20; 21:31-32 కాని అది సంపూర్తిగా చేయబడలేదు (మత్త 6:10; 16:28; 26:64).

విశ్వాసులు ఈ రెండు యుగముల మధ్య లో జీవిస్తారు. వారు పునరుత్థాన జీవం కల్గి వున్నప్పటికినీ భౌతికంగా మరణిస్తున్నారు. వారు పాపపు శక్తి నుండి విమోచింపబడినప్పటికీ ఇంకా వారు పాపం చేస్తారు. వారు "ఇదివరకే, ఇంకా లేదు" అను అంత్యకాలములో జీవిస్తారు.

యోహాను సువార్తలో "ఇదివరకే, ఇంకాలేదు" అను మాటకు సంబంధించిన ఒక సహాయకరమైన భావనలో

లభ్యమగుచున్నది : "యోహాను సువార్త భవిష్యత్ రాకడ గూర్చి బలంగా బోధిస్తున్నది (14:3, 18, 28:16:22) : మరియు అది "అంత్య దినము"న జరుగు పునరుత్థానము మరియు అంత్య తీర్పును గూర్చి స్పష్టముగా చెప్పుచున్నది. (5:28; 6:39; 44,54; 11:24; 12:48) : ఇంకా ఈ నాల్గవ సువార్తంతటి యందు నిత్యజీవము, తీర్పు మరియు పునరుత్థానము అనునవి ప్రస్తుత వాస్తవాలు (3:8; 4:23; 5:25, 6:54; 11:23; 12:28; 31; 13:31; 14:17; 17:26)"

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 3: 4-8.**

**4. అందుకు నీకొదేము - ముసలివాడైన మనుష్యుడేలాగు జన్మింపగలడు? రెండవమారు తల్లి గర్భమందు ప్రవేశించి జన్మింపగలడా అని ఆయనను అడుగగా 5. యేసు ఇట్లనెను - ఒకడు నీటిమూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. 6. శరీరమూలముగా జన్మించినది శరీరమును ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునైయున్నది. 7. మీరు క్రొత్తగా జన్మింపవలెనని నేను నీతో చెప్పినందుకు ఆశ్చర్యపడవద్దు. 8. గాలి తన కిష్టమైన చోటను విసురును; నీవు దాని శబ్దము విందువేగాని అది ఎక్కడ నుండి వచ్చునో ఎక్కడికి పోవునో నీకు తెలియదు. ఆత్మ మూలముగా జన్మించిన ప్రతివాడు అలాగే యున్నాడనెను.**

**3.5 "ఒకడు నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించితేనే గాని"** ఇది మరియొక మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. ఈ క్రింది వాటి మధ్య స్పష్టమైన బేధం వున్నది. (1) శరీరమునకు విరుద్ధముగా ఆత్మీయత (2) భూసంబంధమైన వాటికి విరుద్ధముగా పరలోక సంబంధమైనవి. ఈ బేధం 6వ వచనంలో స్పష్టంగా ఉంది. "నీరు" అను పదమునకు అర్థం చెప్పు సిద్ధాంతాలు ఏవనగా (1) రబ్బీలు ఈ పదమును పురుష వీర్యమునకు వాడుదురు (2) బిడ్డ పుట్టినప్పుడు గల నీరు (3) యోహాను బాప్తిస్మము పశ్చాత్తాపమును సూచిస్తున్నది. (1:26; 3:23); (4) పాత నిబంధన ప్రకారము ఆత్మ చేత ఆచార సంబంధమైన చిలకరింపు (యెహె. 36:25-27); లేదా (5) క్రైస్తవ బాప్తిస్మము (నీకొదేము ఈ విధంగా అర్థం చేసుకొన్నప్పటికీ) సందర్భ సిద్ధాంతములో - యోహాను నీటి బాప్తిస్మము మరియు యేసు పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చుటను గూర్చి యోహాను పలికిన మాట స్పష్టమైన భావాలను కల్గివున్నది. జన్మ, ఈ సందర్భంలో రూపకాలంకారముగా వాడబడినది. నిజమైన అర్థమునకు అవకాశము ఇవ్వకూడదు. గనుక సిద్ధాంతము 1 ప్రత్యేకమైనది కాదు. యేసుక్రీస్తు మాటలు తదుపరి క్రైస్తవ బాప్తిస్మమును సూచిస్తున్నట్లు నీకొదేమునకు అర్థం కాకపోయినప్పటికీ, అపొస్తలుడైన యోహాను తరచుగా తన వేదాంతమును యేసు యొక్క చారిత్రాత్మక మాటల్లోకి నడిపించడం జరిగినది. (14-21 వచనములు) సిద్ధాంతము 2. యోహాను యొక్క అనగా పైన మరియు క్రింద ; దేవుని రాజ్యము మరియు భూ సంబంధ రాజ్యమునకు సరిపోయినది. ఈ పదములను వివరించుటలో ఒక దానికొకటి విరుద్ధముగా (1 లేదా2) లేదా పూర్తి చేయు విధంగా వున్నవో లేదో గుర్తించవలసిన వారైయున్నారు.

**3:6 ఇది కూడా ("పైన" "క్రింద").** ఇది యోహాను సువార్తలో తరచుగా వుంది. (11వ వచనం).

**3:7** ఈ రెండింటిలో మొదటిది ఏక వచనం. ఇది నీకొదేమును సూచిస్తున్నది. కాని రెండవది బహువచనం, ఇది సమస్త మానవాళికి వర్తించు సామాన్య సూత్రమును సూచిస్తున్నది. 11వ వచనంలో కూడా ఏక మరియు బహువచనాలను మనం గుర్తించవచ్చును.)

ఒకడు దీనినియూదుల ఆలోచనల వెలుగులో వారి జాతిపరమైన పితరులయందు నమ్మకముంచుటకు తర్జుమా చేయుటకు శోధింపబడెను. (4:12 8:53). యోహాను, మొదటి శతాబ్దం చివర్లో, బహుశా యూదా జాతి అహంకారమును కూడా స్పష్టముగా ఖండించెను. 3:8 "గాలి" మరియు "ఆత్మ" అను రెండు అర్థములు వచ్చు హెబ్రీ (మరియు అరమిక్) పదము మరియు గ్రీకు పదముల మీద వున్నది. ఇక్కడ అంశము ఏంటంటే ఆత్మకు వలెనే గాలికి కూడా స్వేచ్ఛ వున్నది. ఒకడు గాలిని చూడలేడు గానీ దాని ప్రభావాన్ని చూడగలడు, గనుక, అదే రీతిగా ఆత్మ కూడా మానవుని రక్షణ అతని ఆధీనంలో లేదు గానీ ఆత్మ యొక్క అధీనంలో గలదు (యెహె. 37). 5 నుంచి 7వచనములు కూడా ఇదే సత్యాన్ని తెలియచేయు అవకాశం వున్నది. రక్షణ అనునది ఆత్మ చేయు మొదటి

కార్యము (6:44, 65) మరియు మానవుని విశ్వాసము పశ్చాత్తాపముతో కూడిన స్పందనల సముదాయమై యున్నది. (1:12:3:16, 18).

యోహాను సువార్త ప్రత్యేకంగా పరిశుద్ధాత్ముని మీదను చేయు పరిశుద్ధాత్మ కార్యం మీద కేంద్రీకృతం చేస్తున్నది. (14:17, 25-26; 16:7-15). 16:7-15) యోహాను నీతి యొక్క క్రొత్త యుగాన్ని దేవుని ఆత్మయుగంగా చూస్తున్నాడు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 3:9-15.**

**9. అందుకు నీకొదేము – ఈ సంగతులేలాగు సాధ్యములని ఆయనను అడుగగా 10. యేసు ఇట్లనెను – నీవు ఇశ్రాయేలుకు భోదకుడవై యుండి వీటిని ఎరుగవా? 11. మేము ఎరిగిన సంగతియే చెప్పుచున్నాము, చూచినదానికే సాక్ష్యమిచ్చుచున్నాము. మా సాక్ష్యము మీరంగీకరింపరని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. 12. భూసంబంధమైన సంగతులు నేను మీతో చెప్పితే మీరు నమ్ముకున్నప్పుడు, పరలోక సంబంధమైనవి మీతో చెప్పిన యెడల ఏలాగు నమ్ముదురు? 13. మరియు పరలోకము నుండి దిగివచ్చినవాడే, అనగా పరలోకములో ఉండు మనుష్య కుమారుడే తప్ప పరలోకమునకు ఎక్కిపోయిన వాడెవడును లేదు. 14. అరణ్యములో మోషే సర్పమును ఏలాగు ఎత్తెనో, 15. అలాగే విశ్వసించు ప్రతివాడును నశింపక ఆయన ద్వారా నిత్యజీవము పొందునట్లు మనుష్య కుమారుడు ఎత్తబడవలెను.**

**3:9-10 నీకొదేము యేసు యొక్క** పదజాలమును (1) యూదామత బాప్తిస్మము మరియు(2) బాప్తస్మమిచ్చు యోహాను వెలుగులో అర్థం చేసుకొనవలసి ఉంది.

మానవ జ్ఞానం మితమైనదిగా చేయ ఉద్దేశ్యమై యుండవచ్చును. యూదుల అధికారయైన నీకొదేము చూడకుండా ఈ ఆత్మయే సంగతులను అర్థం చేసికొనలేదు. యోహాను సువార్త ఆరంభ కాలపు నాస్థిజాన్ని వివరించుటకు వ్రాయబడింది. ఒక తప్పు సిద్ధాంతము మానవుని జ్ఞానము రక్షణకు మార్గముగా అభివర్ణించినది.

**3:11 "మేము ఎరిగిన సంగతియే చెప్పుచున్నము"** ఈ బహువచన సర్వనామములు సందర్భమునకు సరిపడువిధంగా యేసును మరియు అపొస్తులుడైన యోహాను (11వ వచనం). లేక యేసు మరియు తండ్రియైన దేవునిని సూచిస్తున్నాయి (12వ వచనం).

**"మా సాక్ష్యమును మీరంగీకరింపరు"** యోహాను తరచుగా అంగీకరించుట / స్వీకరించుట అను పదములను మరియు వేదాంతపరమైన ఉద్దేశ్యంతో ఉపయోగించెను.

1. యేసును స్వీకరించుట

(ఎ) ప్రతికూలంగా (1:11; 3:32; 5:47)

(బి) అనుగుణంగా (1:12; 3:11, 33; 5:43; 13:20).

2. ఆత్మను స్వీకరించుట

ఎ) ప్రతికూలంగా (14:17)

బి) అనుకూలంగా (7:39)

3. యేసుని మాటలను స్వీకరించుట

ఎ) ప్రతికూలంగా (12:48)

బి) అనుకూలంగా (17:8)

**ప్రత్యేక అంశమును చూడుము : యేసుకు సాక్షులు 1:8**

**3:12 "అయితే.... యెడల'** వీటి మొదటిది మొదటి తరగతి షరతుతో కూడిన వాక్యం. ఇది రచయిత దృక్పధంలో

లేదా తన అక్షరార్ధమైన ఉద్దేశ్యములు సత్యమని తెలియజేయును రెండవది మూడవ తరగతి షరతు కూడిన వాక్యం. ఇది శక్తివంతమైనది అని అర్థమిచ్చును.

- **"మీరు"** సర్వనామము మరియు క్రియాపదములు బహువచనములు నీకొదేము, యేసు వద్దకు వచ్చినప్పుడు అతనిలో విద్యార్థులు లేదా ఇతర పరిసయ్యులు కూడా వుండియుండవచ్చును లేదా అందరు అవిశ్వాసులైన యూదులకు సంబంధించిన సామాన్యమైన వాక్యము అయివుండవచ్చును 7 మరియు 11 వచనము.

**3:13** ఈ వచనము తండ్రియైన దేవుని సత్యముగా, సంపూర్ణముగా, మొదటిదిగా మరియు ప్రత్యేకమైనదిగా యేసు ప్రత్యక్షతను రూఢిపరచుటకు ఉద్దేశించబడినది (1:1-14) ఇది యెహాను యొక్క మరియొక ఉదాహరణ : పరలోకము భూమి, శరీరము భౌతికం, నీకొదేము మరియు యేసు (1:51; 6:33, 38, 41, 50, 51, 58, 62).

- **"మనుష్యకుమారుడు"** ఇది యేసు యొక్క పదవి లేక స్థానము. ఇది మొదటి శతాబ్దమునకు చెందిన యూదామతంలో జాతిపరమైన, సైన్యపరమైన, మెస్సయ్య పరమైన ఉద్దేశ్యములు లేవు. ఈ పదము యెహెజ్కేలు 2:1 మరియు కీర్తనలు 8:4లో గల నరపుత్రుడు అను అర్థము నుండి వచ్చినది మరియు దాని 7:13లో గల మనుష్యకుమారుని పోలికను సూచించుచున్నది. ఈ పదము యేసు వ్యక్తిత్వము, సంపూర్ణ దేవుడు మరియు సంపూర్ణ మానవుని ఒక్కటి చేస్తుంది. (cf ijn. 4:1-13)

**3:14-21** ఎక్కడ యేసు, నీకొదేముల సంభాషణ ముగిసినదో మరియు అపొస్తలుడైన యెహాను యొక్క వ్యాఖ్య ప్రారంభించబడినదో ఖచ్చితంగా తెలుసుకొనుట కష్టము. 14-21 వచనములను ఈ విధంగా విభాగించవచ్చును : (1) 14-15 వచనాలు యేసుకు సంబంధించినవి. (2) 16-17 వచనాలు తండ్రికి సంబంధించినవి మరియు (3) 18-21 వచనాలు మనుష్యులకు సంబంధించినవి.

**3:14 "మోషే సర్పమును ఏలాగు ఎత్తెనో"** ఇది సంఖ్యా 21:4-9లో వివరించబడిన అరణ్య ప్రయాణ సమయంలో తీర్పు యొక్క అనుభవమును తెలియజేస్తున్నది. ముఖ్యమైన సత్యము ఏమిటనగా మానవులు దేవుని మాటను పూర్తిగా అర్థం చేసుకొన్నప్పటికి దానిని తప్పనిసరిగా నమ్మాలి. ఇశ్రాయేలు ప్రజలు నమ్మినట్లయితే పాముకాటుల నుండి తప్పింపబడుటకు దేవుడు వారికి ఒక మార్గమును అనుగ్రహించాడు. ఈ నమ్మకము వారు దేవుని మాట / వాగ్ధానం యెడల చూపిన విధేయత ద్వారా నిరూపించబడినది.

**"ఎత్తెనో"** ఇది "అధికముగా హెచ్చింపబడుట" (అపొ. 2:33, 5:31; ఫిలి 2:9) అని తరచుగా తర్జుమా చేయబడినది మరియు ఇది యోహాను రెండు విధములుగా ఉపయోగించిన పదము (1:5; 3:3,9) దేవుని మాటను నమ్మినవారికి మరియు ఇతడి సర్పమును చూచినవారికి పాముకాటు నుండి కలుగు మరణము నుంచి విడిపించుటకు దేవుడు వాగ్ధానము చేసినట్లుగానే, దేవుని మాట (క్రొ.ని. గూర్చిన సువార్త) ను నమ్మినవారు మరియు యేసు నందు నమ్మిక యుంచువారు కూడా దురాత్మ సంబంధమైన పాము (అపవాది, పాపము) కాటు నుండి విడుదల పొందెదము (రక్షింపబడుదురు).

**3:15-18 "ప్రతివాడును"** (15వ వచనం) "ప్రతివారును" (16వ వచనం) "వానికి" (18వ వచనం). దేవుని ప్రేమ అనునది సమస్త మానవజాతికి ఒక ఆహ్వానము (cf యెష 55:1-3; 18:23, 32; 1తిమోతి 2:4; 2 పేతురు 3:9)

**3:15 "విశ్వసించు"** ఇది వర్తమాన కాలంలో జరుగుతున్న కార్యాన్ని సూచిస్తుంది. ఇది విశ్వాసము అనునది నిరంతరము కొనసాగే నమ్మకము. 1:7 మరియు 1:12 గల వ్యాఖ్యానమును మరియు 2:33 వద్ద గల ప్రత్యేక అంశమును చూడుము.

- **"ఆయన"** (ఆయన) ఇది యేసును గూర్చిన సత్యములో వేదాంతపరమైన సత్యములును మాత్రమే కాక యేసుతో వ్యక్తిగత సంబంధమును తెలియజేస్తున్నది. రక్షణ అనునది నమ్ముటకు ఒక సందేశము మరియు స్వీకరించుటకు విధేయత చూపుటకు ఒక వ్యక్తియై యున్నది.

ఇక్కడ వాడబడిన వ్యాకరణ రూపము అసాధారణమైనది. ఇది యోహాను సువార్తలో మాత్రమే కనుగొనబడిన ఎన్ తో కూడిన సర్వనామము; సాధారణముగా ఇది eis అను సర్వనామము. "నిత్యజీవము పొందవచ్చును" అను

పదమునకు సంబంధించినది అని అనుటకు అవకాశం వున్నది.

**3:15, 16 "నిత్య జీవము"** ఈ గ్రీకు పదము శ్రేష్ఠతను తెలియజేస్తుంది గాని పరిమాణమును కాదు. మత్తయి 25:46లో ఇదే పదము నిత్య ఎడబాటుకు ఉపయోగించబడినది. యోహానులో ZOఅను పదము పునరుత్థానము, అంత్య కాల సంబంధ జీవము, లేదా నూతన యుగమునకు చెందిన జీవం, దేవుని యొక్క జీవము సూచించుచున్నది. "నిత్యజీవమును" వివరించుటలో అన్ని సువార్తల కన్నా యోహాను సువార్త ప్రత్యేకమైనది. ఇది తన సువార్త యందుగల గొప్ప అంశము మరియు గురియైయున్నది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 3:16-21.**

**16. దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతీవాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. 17. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు. 18. ఆయన యందు విశ్వాసముంచునాటికి తీర్పు తీర్చబడదు; విశ్వసింపనివాడు దేవుని అద్వితీయకుమారుని నామమందు విశ్వాస ముంచలేదు గనుక వానికి ఇంతకు మునుపే తీర్పు తీర్చబడెను. 19. ఆ తీర్పు ఇదే; వెలుగు లోకములోనికి వచ్చెనుగాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి. 20. దుష్కార్యము చేయు ప్రతివాడు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్ క్రియలుగా కనబడుకుండునట్లు[1] వెలుగునొద్దకు రాడు. 21. సత్యవర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడియున్నవని ప్రత్యక్షపరచబడునట్లు వెలుగనొద్దకు వచ్చును.**

**3:16 "దేవుడు ఎంతో ప్రేమించెను"** ఇది ఒక (ఇచ్చెను అను క్రియలో వున్నట్లుగా), ఇది భూతకాలంలో సంపూర్ణంగా జరిగిన కార్యము (దేవుడు యేసును పంపెను). 16-17 వచనములు ప్రాథమికముగా తండ్రి యొక్క ప్రేమ గూర్చి తెలియజేస్తున్నవి. "ప్రేమించెను" అనునది agapao అను పదము. క్లాసికల్ గ్రీకులో ఇది ఎక్కువగా ఉపయోగింపబడలేదు. అది సంఘము దీనిని తీసికొని దానికి ఒక ప్రత్యేకమైన అర్థంతో నింపింది. కొన్ని నిర్దిష్టమైన సందర్భాలలో ఇది తండ్రి యొక్క లేదా కుమారుని యొక్క ప్రేమకు సంబంధించనదై యున్నది. ఎలాగైనా మానవ ప్రేమకు వ్యతిరేకముగా వాడబడినది (3:13; 12:43; 1 జెఎన్. 2:15). ఇది పాత నిబంధనలో హెసెద్ అను పదమునకు వేదాంతపరంగా ప్రతివాదము. అనగా దేవుని నిబంధనగా మరియు దేవుని పేరు యోహాను దినములలో గ్రీకులో అగాపే మరియు పీలే అను పదములు సామాన్యముగా ప్రతిపదములు (3.35ను 5:20తో పోల్చుము.)

దేవునిని వర్ణించుతూ ఉపయోగించబడిన మాటల్ని మానవుని (మనుష్య రూపము)ను మారుస్తున్నాయని మనుష్య అనువాదములు తమ మనస్సులో వుంచుకొనవలెను. నిత్యత్వం, పరిశుద్ధత, ప్రత్యేకత, ఆత్మ సంబంధమైన వ్యక్తి (దేవుడు) అను వాటిని వర్ణించుటలో మనం తప్పనిసరిగా మన ప్రపంచం, మన భావాలు, మన చారిత్రక దృక్పథం అను వాటిని వర్ణించు పదములను వాడవలసి వుంది. మానవుడు ఉపయోగించు అన్ని పదములు కొంతవరయు ఒక దానితో ఒకటి పోలియున్నవి మరియు ఉపమానరీతిగా చెప్పబడినవే బయలుపరచబడినది. ఖచ్చితంగా సత్యమైనది కాదు. కడపటిది కాదు. పతనమైన, పరిమితమైన మానవజాతి కడపటి వాస్తవమును గ్రహించలేదు. ప్రత్యేక అంశము చూడు 2:23. యోహాను ఉపయోగించిన "విశ్వసించు" అను పదము (విశ్వసించు)

**"ఎంతో"** ఇది అక్షరార్థమేగా "ఆ రీతిలో" ఇది పద్ధతిని తెలియజేయగా భావంను కాదు! (ఈ రెండునూ) దేవుడు తన ప్రేమను కనుపరచెను (రోమా 5:8)

**"లోకము"** యోహాను ఈ గ్రీకు పదమును కాస్మోస్‌ను వివిధ రీతులుగా ఉపయోగించెను.

ఈ వచనం ఆత్మ దేవుడు మరియు పదార్థము మధ్యగల దేత్వమును ఖండించింది కూడా. గ్రీకులు చెడు తనముగల పదార్థమునకు ఆరోపించు ఉద్దేశ్యమును కల్గినారు. వారికి, పదార్థము అనునది సమస్త మానవులలో వున్న దైవ వెలుగు యొక్క చెఱసాల యై యున్నది. యోహాను పదార్థము యొక్క లేదా శరీరము యొక్క చెడును గూర్చి తలంచలేదు. దేవుడు లోకము (అనుగ్రహము రోమా 8:23) ను ప్రేమించును. ఇది యోహానులో తరచుగా వుండు (1:5; 3:3, 8) మరి యొక అంతర్జాతీయ సందేహార్థము.

- **"అద్వితీయ కుమారుని"** గా "ఏకైక, ఒక రకము" అని దీని అర్ధము. "అద్వితీయ" అను పదమును (1) లైంగిక పరంగా లేదా (2) ఇతర పిల్లలు లేనట్లుగా అర్థం చేసికొనగూడదు. యేసు వలె ఇతర పిల్లలు లేరు. పూర్తి వివరణకు 1:14 వద్ద చూపుము.

- **"ఆయన యందు విశ్వాసముంచు ప్రతివాడును",** ఇది ఒక ప్రథమమైన, మరియు కొనసాగే విశ్వాసమును గట్టిగా తెలియజేయుచున్నది. ఈ స్థిరముగా చెప్పబడిన ఈ సంగతి 15వ వచనం నుంచి వివరణ కొరకు పునరావృతమైనది. "ప్రతివాడును !" అను మాటకు దేవునికి స్తోత్రము. ప్రత్యేక గుంపు (జాతి, పరోక్ష జ్ఞానపరమైన లేదా వేదాంతపరమైన) పై వున్న ఆ ఆధిక్యతను తప్పక సమతుల్యం చేయాలి. "దేవుని అధికారము" మరియు "మానవుని స్వేచ్ఛాచిత్తము"లు పరస్పరము ప్రత్యేకమైనవి అని కాదు. రెండునూ సత్యమైనవే ! దేవుడు ఎల్లప్పుడు తన విధిని మొట్టమొదటిగా నిర్ణయించును మరియు ప్రణాళికను తెలియచేయును (6:44, 65) కానీ దేవుడు నిబంధన ద్వారా మానవులతో తన సంబంధమును నిర్మించెను. దేవుని యొక్క కానుకకు మరియు షరతులకు మానవులు స్పందించాలి. మరియు స్పందిస్తూ వుండాలి 2:33 ప్రత్యేక అంశమును చూడుము.

**3:19-21 "మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి"** సువార్తను వినిన ప్రజలు వారికున్న జ్ఞానపరమైన లేదా సంస్కృత పరమైన కారణాలను బట్టి గాని ప్రాథమికంగా నీతి సంబంధమైన కారకాలను బట్టే దానిని తృణీకరించుదురు (cf.job 24:13) వెలుగు క్రీస్తును మరియు దేవుని ప్రేమను గూర్చి ఆయన సందేశం, మానవజాతి యొక్క అవసరత క్రీస్తు సిద్ధపరచిన ఏర్పాటు (prosison) మరియు అవసరమైన స్పందనలను సూచిస్తున్నది. ఇది 1:1-18లో పునరావృతమును ఉద్దేశ్యము.

**3:19 "ఆ తీర్పు ఇదే"** తీర్పు అనునది రక్షణ వలె ఒక ప్రస్తుత వాస్తవము (3:19; 9:39) మరియు ఒక భవిష్యత్ లోకం ముగింపు (cf. 5,27-29; 12:31, 48) విశ్వాసులు ఇదివరకు (వాస్తవ మరియు ఇది లేదు) లో జీవిస్తున్నారు. క్రైస్తవ జీవితము ఆనందమయమును భయంకరమైన శ్రమలతో కూడి ఉంటుంది. ఇది అనేక ఓటముల తరువాత కలుగు జయము. అనేక హెచ్చరికల తరువాత నిశ్చయతను గురించిన వాగ్దానము.

**3:21 "సత్యమును పలుకును వెలుగు"** (రెండుసార్లు 21 మరియు) అనునది యేసును గూర్చి స్పష్టముగా తెలియజేస్తుంది. గనుక "సత్యము' అనునది కూడా ముఖ్యమైనదిగా గుర్తించవలెను.

**చర్చించుట కొరకు ప్రశ్నలు:**

ఇది ఒక అభ్యాసనా సూచిక వ్యాఖ్యానము, అనగా బైబిలు యొక్క స్వంత అనువాదమునకు నీవే బాధ్యుడవు. మనలో ప్రతివారు మనకు కల్గిన వెలుగు మనం నడవవలెను. నీవు, బైబిలు గ్రంధాలు మరియు పరిశుద్ధాత్మ అనువాదంలో ప్రాముఖ్యమైనవారు దీనిని వ్యాఖ్యాతను వదలివేయకూడదు.

ఈ చర్చ కొనపైన ప్రశ్నలు ఈ పుస్తకభాగంలో గల ప్రధానమైన అంశముల గుండా ఆలోచించుము. ఇవ్వబడినవి. ఇవి ఆలోచనను రేకెత్తించునవి గాని నిర్ధిష్టమైనవి కావు.

1. "తిరిగి జన్మించుట" అను వాక్యభాగం యొక్క అర్ధమేమి?
2. 5వ వచనంలో గల "నీరు" దేనిని సూచిస్తుంది? మరియు ఎందుకు అని నీవు భావిస్తున్నావు?
3. "విశ్వసించు" రక్షించగల విశ్వాసము) అనునది దేవుని చేర్చుట?
4. యోహాను 3:16 అను వాక్యభాగము మానవుని పట్ల యేసుప్రేమను గూర్చినదా? లేదో తండ్రి ప్రేమను గురించినదా?
5. "యోహాను" 5:16కు కేల్విజంకు ఏ విధమైన సంబంధం వుంది?
6. "నశించుట" అనగా నిర్మూలించుట అను భావమా?
7. "వెలుగు" ను నిర్వచింపుము.

**22-36 వచనములలో గల సందర్భానుసారమైన ఆలోచనలు**

ఎ. సువార్త ప్రారంభము నుండి యేసుక్రీస్తు యొక్క దైవత్వము గూర్చి యోహాను యొక్క వివరం, సంభాషణ మరియు వ్యక్తిగత సంభాషణ ద్వారా తెలియజేయబడినది. ఈ అధ్యాయము ఆ పద్ధతిని కొనసాగిస్తున్నది.

బి. యోహాను మొదటి శతాబ్దపు చివరిభాగంలో మత్తయి, మార్కు, లూకా సువార్తలు వ్రాయబడిన నాటినుండి వృద్ధి చెందిన కొన్ని ప్రశ్నలు తన సువార్తలో వ్రాస్తూ గూర్చి వివరిస్తున్నాడు. వాటిలో బాప్తిస్మమిచ్చు యోహానుతో సంబంధము అధికంగా వెంబడించుననియు స్పష్టమైన ప్రారంభ భిన్న సిద్ధాంతాలు ఒకటి. 1:6-8, 19-36 మరియు 3:22-36లో బాప్తిస్మమిచ్చు యోహాను నజరేయుడైన యేసుతో తనకున్న సంబంధమును రూఢి పరచెను మరియు యేసు క్రీస్తు (అభిషిక్తుని) పాత్ర (6:7 అపో. 18:29-19:7)ను స్థిరపరచుట అనునవి ప్రాముఖ్యమైనవి.

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) 3:22-24.**

**22. అటు తరువాత యేసు తన శిష్యులతో కూడా యూదయ దేశమునకు వచ్చి అక్కడి వారితో కాలము గడుపుచు బాప్తిస్మమిచ్చుచు ఉండెను 23. సలీము దగ్గరనున్న ఐనోనను స్థలమున నీళ్ళు విస్తారముగా ఉండెను గనుక యోహాను కూడా అక్కడ బాప్తిస్మమిచ్చుచూ ఉండెను; జనులు వచ్చి బాప్తిస్మము పొందిరి. 24. యోహాను ఇంకను చెరసాలలో వేయబడియుండలేదు.**

**3:22 "యూదయ దేశమునకు వచ్చి"** యూదయ మరియు గలిలయలో చేయబడిన ప్రారంభపు పరిచర్యను గూర్చి మత్తయి, మార్కు, లూకా సువార్తల్లో క్రీస్తు యొక్క కాలక్రమానుసారమైన జీవిత చరిత్రలు కావు. "ఆయన తనవారితో కాలము గడుపుతూ వుండెను" యేసు ప్రజలకు సందేశమిచ్చెను. గానీ తన శిష్యులతో విపులంగా సంభాషించెను. తనను తాను వారిలోకి కుమ్మరించుకొనెను. రాబర్ట్ ఇ. కోల్‌మాన్ చిన్న గుంపుతో యేసు యొక్క వ్యక్తిగత సంభాషణ వివరించుచున్నాడు.

⊡ **"మరియు బాప్తిస్మమిచ్చు"** యేసు స్వయంగా బాప్తిస్మమివ్వ లేదు గాని తన శిష్యులు ఇచ్చెను అని 4:2 నుండి మనం నేర్చుకొనవచ్చును. యేసు యొక్క సందేశము మొట్టమొదటిగా బాప్తిస్మమిచ్చు యోహాను సందేశముతో సరిపోలి (సమానముగా) ఉన్నది. అది పశ్చాత్తాపము మరియు సిద్ధపాటు అను పాత నిబంధన సందేశమై యున్నది. ఇక్కడ చెప్పబడిన బాప్తిస్మము క్రైస్తవ బాప్తిస్మము కాదు గాని పశ్చాత్తాపము మరియు ఆత్మీయ స్వీకారమును సూచించు బాప్తిస్మమైయున్నది.

**"3:23 యోహాను కూడా ఏలీము దగ్గరనున్న ఐనోలో బాప్తిస్మమిచ్చుచు ఉండెను".** ఈ స్థలము యొక్క ప్రదేశము అస్పష్టమైనది(సందిగ్ధమైనది).

1. కొంతమంది ఇది యోర్దాను అవతలి ప్రదేశంలో గలదని నమ్ముదురు;

2. కొంతమంది ఇది సమరయకు ఈశాన్య ప్రాంతమని నమ్ముదురు. మరియు

3. "కొంతమంది ఇది షెకెము పట్టణమునకు మూడు దూరంలో ఉన్న తూర్పు ప్రాంతము" అని భావింపవచ్చును.

సరియైనదిగా కనబడుచున్నది (సరిపడును). ఖచ్చితమైన ప్రదేశము ఏదైనప్పటికీ, యేసు యూదయలో పరిచర్య చేస్తున్నాడు మరియు యోహాను ఆయనకు ఉత్తరంగా ఒక చోట పరిచర్య చేస్తున్నాడు.

**3:24 "యోహాను చెరసాలలో వేయబడియుండలేదు".** ఈ అంశము వద్ద ఎందుకు ఈ కాలక్రమం చేర్చబడినదో అస్పష్టము. కొంతమంది ఇది యోహాను యొక్క కాలక్రమంలో మిగతా మూడు సువార్తల కాలక్రమముతో కలుపుటకు చేసిన ప్రయత్నంగా చెప్పుదురు. (మత్తయి 14:1-12; మార్కు 614-29) క్రీస్తు జీవితంలో ఈ సంఘటన యొక్క తేదీని నిర్ణయించడంలో ఇది మాధ్యమంగా పని చేస్తున్నది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 3:25-30**

| |
|---|
| **25. శుద్ధీకరణాచారమును గూర్చి యోహాను శిష్యులకు ఒక యూదునితో వివాదము పుట్టెను. 26. గనుక వారు యోహానునొద్దకు వచ్చి బోధకుడా, యెవడు యొర్దానుకు అవతల నీతో కూడా ఉండెనో, నీవెవని గూర్చి సాక్ష్యమిచ్చితివో, యిదిగో ఆయన బాప్తిస్మమిచ్చుచున్నాడు; అందరు ఆయనయొద్దకు వచ్చుచున్నారని అతనితో చెప్పిరి. 27. అందుకు యోహాను ఇట్లనెను – తనకు పరలోకమునుండి అనుగ్రహింపబడితేనే గాని యెవడును ఏమియూ పొందనేరడు. 28. నేను క్రీస్తును కాననియు, ఆయనకంటే ముందుగా పంపబడినవాడనే అనియు చెప్పినట్టు మీరే నాకు సాక్ష్యులు. 29. పెండ్లి కుమార్తె గలవాడు పెండ్లికుమారుడు; అయితే నిలువబడి పెండ్లికుమారుని స్వరము వినెడి స్నేహితుడు ఆ పెండ్లికుమారుని స్వరము విని మిక్కిలి సంతోషించును; ఈ నా సంతోషము పరిపూర్ణమైయున్నది. 30. ఆయన హెచ్చవలసి యున్నది. నేను తగ్గవలసి యున్నది.** |

**3:25 "యోహాను శిష్యులకు ఒక యూదునితో వివాదము పుట్టెను"** తర్కము లేదా ఎదిరించుటకు ఇది ఒక గొప్ప బలమైన పదము. కొన్ని గ్రీకు వ్రాత పుస్తకములో బహువచనల "యూదులు" అని వ్రాయబడియున్నది. ప్రాచీన గ్రీకు వ్రాత పుస్తకములు సమానముగా విభజింపబడినవి. ఎందుకనగా ఏకవచనం ఎక్కువగా అసాధారణమైనది. ఇది బహుశా మూలమైనది (ప్రప్రథమమైనది). వాక్యభాగమున క్రమపరచుట లేదా సరళపరచుట అనునది ప్రాచీన శాస్త్రాభిప్రాయమైయున్నది. ఆసక్తికరమైన విషయం కూడా ఏమిటంటే యోహాను శిష్యులు ఈ వాదనను ప్రేరేపించారు అను విషయం.

**ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.కె.జె.వి. "శుద్ధీకరణాచారము గూర్చి"**

**ఎన్.ఆర్.ఎస్.వి. ఎన్.జె.బి. "ఆచరణపూర్వక శుద్ధి గూర్చిన అంశము"**

ఈ సంభాషణపై దృష్టి పెట్టుటను గూర్చి అనేక సిద్ధాంతములు ఉండేవి. (1) యోహాను శిష్యులు, మరియు యోహాను మరియు యేసుల బాప్తిస్మముతో మధ్య గల సంబంధమును గూర్చి చర్చిస్తున్నారు. అవి శుద్ధీకరణాలు అను యూదా ఆచారమునకు చెందియున్నవి. అవకాశమున్నది. ఇదే పదము 2:6లో ఉపయోగించబడినది. (2) కొంతమంది ఇది యేసు యొక్క జీవితము మరియు పరిచర్య పూర్తిగా యూదా మత ఆచారము నెరవేర్చునది అని సందర్భమునకు సంబంధించినదని నమ్ముదురు.

**2:1-12** కానాలో జరిగిన వివాహ విందు; (బి) 2:13-22 దేవాలయ శుద్ధీకరణము (సి) 3:1-21, యూదుల అధికారియైన నికోదేముతో సంభాషణ, మరియు (డి) 3:22-36; యూదుల శుద్ధీకరణము మరియు యోహాను బాప్తిస్మము మరియు యేసు బాప్తిస్మము ఈ చర్చను ప్రతీక్షణం విస్తరించదు గాని నజరేయుడైన యేసు యొక్క ఆధిపత్యం గూర్చి సాక్ష్యమిచ్చుటకు బాప్తిస్మమిచ్చు యోహానుకు మరియొక అవకాశము ఇవ్వబడినది అను సత్యము వక్కాణించబడింది.

**3:26 "నీవెవరిని గూర్చి సాక్ష్యమిచ్చితివో, యిదిగో, ఆయన, బాప్తిస్మమిచ్చుచున్నాడు".** అందరూ ఆయన యొద్దకు వచ్చుచున్నారు. దేవుని గొఱ్ఱెపిల్ల గూర్చి యోహాను మొట్టమొదటి యిచ్చిన సాక్ష్యమును శిష్యులు జ్ఞాపకముంచుకున్నారు. (1:19-36) మరియు వారు యేసు యొక్క సఫలతలై కొంచెం అసూయ చెందినట్లుగా కనబడుచున్నది. యేసు ఏదైనా పోటీ ఆత్మను గుర్తించగల్గినాడు (4:1)

**3:27 "తనకు పరలోకము నుండి అనుగ్రహింపబడితేనే గాని ఎవరు ఏమియు పొందనేరడు"** ఇది ఆత్మ సంబంధమైన విషయాలలో ఎటువంటి పోటీ లేదని చెప్పబడిన ఒక గొప్ప సరళమైన రూఢియైన సంగతి. విశ్వాసులు కల్గియున్న ప్రతీది దేవుని కృప వలన అనుగ్రహింపబడినది. ఏమైనప్పటికీ "అది" మరియు "తనకు" ల అర్థము గూర్చి ఎక్కువ చర్చ జరిగినది. (1) కొంతమంది "తన" అనునవి విశ్వాసులకు సూచిస్తుంది. మరియు "అది" "ఏమి" అనునవి రక్షణ కొరకు క్రీస్తు వద్దకు వచ్చువానిని సూచిస్తున్నది అని చెప్పుదురు. (6:44, 65) (2) ఇతరులు "తనను" యేసును మరియు "అది" (ఏమియు) విశ్వాసులకు సూచించును అని నమ్ముదురు (6:39; 10:'9; 17; 2,9,11,24). ఈ రెండు తలంపుల మధ్య గల బేధమేమనగా "అనుగ్రహింపబడితేనే" అను పదము ఒక విశ్వాసి యందు రక్షణను గానీ లేదా విశ్వాసులందరూ తమకు తాముగా దేవుని మీదకి యేసుకివ్వబడిన వరంను గానీ సూచించును. (17:1)

**3:27 "నేను క్రీస్తు కాను"** 1:20లో చెప్పినట్లు బాప్తిస్మమిచ్చు యోహాను, తాను క్రీస్తు కాదని ముందుగా వచ్చి ఆయనను గూర్చి తెలియజేయువాడని ప్రత్యేకముగా రూఢి పరచెను. ఇది మలాకీ 3:1, 4:5-6 మరియు యెషయా 40 (యోహాను 1:23) ప్రవచనా పూర్వకమైన స్పష్టమైన ఉదాహరణమైయున్నది.

**3:29 "పెండ్లికుమార్తె గలవాడు పెండ్లికుమారుడు"** దేవుడు మరియు ఇశ్రాయేలు మధ్య గల సంబంధమును వివరించు వివాహ ఉపమానములకు చాలా పాత నిబంధనలు ఉన్నట్లు తెలుస్తున్నది. (యెష 54:5, 62:4,5 యిర్మీ 2:2; 3:20; యెహో 16:8; 23:4; యెషయ 2:21). దీనిని ఎఫె. 5:22 లో పౌలు ఉపయోగించెను. క్రైస్తవ వివాహము అనునది నిబంధనతో కూడిన సంబంధము గొప్ప ఆధునిక ఉదాహరణ కావచ్చు.

అయితే ఈ నా సంతోషము పరిపూర్ణమైయున్నది" పోటీతత్వమును కల్గియుండుటకు బదులు, బాప్తిస్మమిచ్చు యోహాను తన స్థానమును స్పష్టముగా గుర్తించెను మరియు యోసేపు ఆనందించెను.

**3:30 "ఆయన హెచ్చవలసియున్నది, నేను తగ్గవలసియున్నది"** ఇక్కడ తప్పనిసరిగా అను పదము గుర్తించదగినది. ఇది 3:14 మరియు 4:4లో ఉపయోగించబడినది. యేసు యొక్క గొప్పదైన మరియు ఎక్కువగా గుర్తించదగిన పరిచర్యకు ముందుగా వచ్చినవానిగా యోహాను తనను గూర్చి తాను అవగాహన కల్గి దానిని బలముగా రూఢిపరుచుకున్నాడు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 3:31-36.**

**31. పై నుండి వచ్చువాడు అందరి పైనున్నవాడు; భూమినుండి వచ్చువాడు భూసంబంధియై భూసంబంధమైన సంగతులను గూర్చి మాటలాడును; పరలోకమునుండి వచ్చినవాడు అందరికి పైగానుండి 32. తాను కన్నవాటి గూర్చియు విన్నవాటి గూర్చియు సాక్ష్యమిచ్చును; ఆయన సాక్ష్యము ఎవడును అంగీకరింపడు. 33. ఆయన సాక్ష్యము అంగీకరించినవాడు దేవుడు సత్యవంతుడను మాటకు ముద్రవేసి యున్నాడు. 34. ఏలయనగా దేవుడు తాను పంపిన వానికి కొలత లేకుండా ఆత్మననుగ్రహించును గనుక ఆయన దేవుని మాటలే పలుకును. 35. తండ్రి కుమారుని ప్రేమించుచున్నాడు. గనుక ఆయన చేతికి సమస్తమును అప్పగించి యున్నాడు. 36. కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవము కలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచి యుండును.**

**3:31-36**

1. బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క కొనసాగే స్థిరముగా చెప్పబడిన మాట లేదా
2. యేసు యొక్క మాటలు (3:11-12) లేదా
3. అపొస్తలుడైన యోహాను మాటలూ యుండునని వ్యాఖ్యాతల మధ్య గొప్ప చర్చ జరిగినది. ఈ వచనములు 16-21 వచనములలోని అంశమును తెలియజేస్తున్నది.

**3:31 "పై నుండి వచ్చువాడు"** క్రీస్తుకు ఉపయోగించబడిన రెండు పేర్లు ఆయన పూర్వపు ఉనికి మరియు సంపూర్ణ దైవత్వం గుర్తించదగిన విషయం ఆయన శరీర అవతారం మరియు దేవునిచే యీయబడిన పని (34 వచనం)ని వివరిస్తున్నది. "పైనుండి" అను పదము 3వ వచనము తిరిగి జన్మించుట "లేక" పై నుండి జన్మించుట అను వాక్యభాగంలో ఉపయోగించబడిన పదము వలెనే యున్నది.

పై నుండి మరియు క్రింద నుండి దేవుని ప్రదేశము మరియు మానవజాతి యొక్క భూప్రదేశము అను అనుదిన యోహానులోని లక్షణము. మృత సముద్ర గ్రంథంలోని అంత్య కాల దైవత్వము నుండి ఇది ప్రత్యేకమైనది. ఇది ఆత్మ మరియు పదార్థము అను దైవత్వమునకు కూడా ప్రత్యేకమైనది. యోహాను, సృష్టి మరియు మానవ శరీరము తమకు తాముగా చెడ్డవి లేదా పాపపూరితమైనవి కావు.

**"అందరికీ పైగా"** (రెండుసార్లు) ఈ వచనములోని మొదటి భాగము యేసు యొక్క దైవత్వము మరియు పూర్వపు ఉనికి, పరలోకము నుండి వచ్చుట (1:1-18; 3:11-12) ను సూచించుచున్నది. రెండవ భాగము ఆయన దేవుని సృష్టి పైనున్నవాడని రూఢిగా తెలియజేస్తున్నది. "అందరికీ" అనునది గ్రీకు భాషలో పురోగము స్త్రీలింగము అనునది సందేశం సమస్త మానవాళిని సూచిస్తుందా లేక వస్తువులన్నింటిని సూచిస్తుందా అనునది సందేహము.

**ఎన్.ఎ.ఎస్.బి. "భూమి నుండి వచ్చు వాడు భూ సంబంధియై భూ సంబంధమైన సంగతులను గూర్చి మాటలాడును"**
**ఎన్.కె.జె.వి. "భూమి నుండి వచ్చు వాడు భూ సంబంధియై భూ సంబంధమైన సంగతులను గూర్చి మాటలాడును"**
**ఎన్.ఆర్.ఎస్.వి. "భూమి నుండి వచ్చు వాడు భూ సంబంధియై భూ సంబంధమైన సంగతులను గూర్చి మాటలాడును"**
**టి.ఇ.వి. "భూమి నుండి వచ్చు వాడు భూ సంబంధియై భూ సంబంధమైన సంగతులను గూర్చి మాటలాడును"**
**ఎన్.జె.బి. "భూమి నుండి వచ్చు వాడు భూ సంబంధియై భూ సంబంధమైన సంగతులను గూర్చి మాటలాడును"**

ఇది యోహాను గూర్చి – వ్యతిరేకమైన వివరణ కాదు. ఇక్కడ నేల అను పదమునకు భావము (ఆది. 12:32; 17:4; 1 యోహా 5:8 ప్రకటనలో 76 సార్లు యోహాను చేత తరచుగా ప్రత్యేకంగా వాడబడిన "లోకము" (......) అను పదము వలె కాదు ఇది యేసు పరలోకము తనకు తెలిసిన పరలోకము గూర్చి మాట్లాడును. అదే విధంగా సమస్త మానవులు తమకు తెలిసిన భూమి గురించి మాట్లాడుదురు. అనునది రూఢియైన సంగతి. గనుక యేసు యొక్క సాక్ష్యము, భూ సంబంధమైన ఏ ప్రవక్త లేదా ప్రసంగి సాక్ష్యము కంటే చాలా గొప్పది.

**3:32 "తాను కన్నవాటిని గూర్చియు విన్నవాటిని గూర్చియు సాక్ష్యమిచ్చును"** ఈ వచనంలో క్రియాపదముల మీద ఒక వినోదమున్నది (1) "కన్నవాటిని" అనునది (2) "విన్నవాటిని" అనునది మరియు (3) "సాక్ష్యమిచ్చును" అనునది యేసు దేవుని యొక్క కడపటి ప్రత్యక్షత (8:6, (1:13–20; హెబ్రీ. 1:2–3. (1) తన తండ్రితో ఆయనకు గల వ్యక్తిగత అనుభవం మరియు (2) ఆయన స్వంత దైవత్వంలో నుండి ఆయన మాట్లాడును.

- **"ఆయన సాక్ష్యము ఎవడును అంగీకరింపడు"** ఇది హెచ్చుగా తెలియజేయబడిన వాక్యము. ఎందుకనగా 23–26 వచనములో అనేకమంది ఆయన యొద్దకు వచ్చుటను తెలియజేస్తున్నది. ఈ వాక్యభాగం కేవలము అప్పటి సందర్భాన్ని మాత్రమే సూచించుటలేదు కానీ అన్ని కాలాల్లో యూదామతమును సూచిస్తుంది.

  **3:3 "వాడు"** సమస్త మానవుల పట్ల గల దేవుని యొక్క సార్వత్రిక, అపరిమిత ప్రేమను తెలియజేస్తున్నది. దేవుని సువార్తకు సంబంధించి ఎటువంటి ఆటంకములు లేవు; ఒకడు పశ్చాత్తాపం చెందాలి మరియు నమ్మాలి. (1:5, 20:21), కాని ఈ అవాకాశం అందరికీ ఇవ్వబడియున్నది. (1:12, 3:16–18; Ezek –18:23, 32)

- **"ఆయన సాక్ష్యమును అంగీకరించిన"** 33వ వచనం, 36వ వచనం ఇది రక్షణ కొరకు దేవునియందు నమ్మిక యుంచుట అనునది కేవలము ఒకసారి జరుగుతున్నది మాత్రమే కాదు గాని కొనసాగు కార్యమని తెలియజేస్తున్నది. అంగీకారం కొరకై అవసరతను ఇదే రూఢియైనదిగా ముందుగా 1:12 మరియు 3:16–18 లో వ్రాయుచున్నది. సాక్ష్యమును అంగీకరించుట (3 వచనం) మరియు దానిలో కొనసాగుతూ నడుచుట (36వచనం) అనువాటి మధ్యగల సంబంధాన్ని గుర్తించును. "అంగీకరించుట" అను పదము, "విశ్వాసము" అను పదము వలె క్రొత్త నిబంధనలో రెండు అర్థముల నిచ్చును. (1) వ్యక్తిగతంగా క్రీస్తుని స్వీకరించుట మరియు ఆయనలో నడచుట మరియు (2) సువార్తలో ఇమిడియున్న సత్యములను మరియు సిద్ధాంతములను అంగీకరించుట (3:20)

  **ఎన్.ఎ.ఎస్.బి. "దేవుడు సత్యవంతుడను మాటకు ముద్రవేసియున్నాడు"**
  **ఎన్.కె.జె.వి. "దేవుడు సత్యవంతుడను మాటకు ముద్రవేసియున్నాడు"**
  **ఎన్.ఆర్.ఎస్.వి. "దేవుడు సత్యవంతుడను మాటకు ముద్రవేసియున్నాడు"**
  **టి.ఇ.వి. "దేవుడు సత్యవంతుడను మాటకు ముద్రవేసియున్నాడు"**
  **ఎన్.జె.బి. "దేవుడు సత్యవంతుడను మాటకు ముద్రవేసియున్నాడు"**

  ఎప్పుడైతే విశ్వాసులు క్రీస్తునందు తమ వ్యక్తిగత నమ్మకముంచుదురో, వారు ఆయనను గూర్చి, లోకం గూర్చి మానవజాతి మరియు ఆయన కుమారుని గూర్చి దేవుని సందేశము సత్యమైనదని నిశ్చయింతురు. (రోమా 3:4) ఇది యోహానులో గల పునరావృతమగు అంశము (3:33; 7:28; 8–6; 17:3) (5:20) యేసు సత్యవంతుడు ఎందుకనగా ఆయన చివరిగా ఏకైక సత్యదేవుని బయలుపరచెను (3:7, 14; 19:11)

**ప్రత్యేకాంశము : ముద్ర :** దేవుని ముద్ర గురించి ప్రక. 9:4; మరియు 14:1 మరియు 22:4లో కూడ ప్రస్తావించబడింది. సాతాను ముద్ర ప్రక. 13:16; 14:9; మరియు 20:4లో ప్రస్తావించబడింది. ముద్ర అనునది ప్రాచీన కాలంలో చూపించుటకు వాడబడింది.

(1) సత్యము (13:33) (2) ఆస్తి కర్త : (యోహాను 6:27 II తిమో 2:19: ప్రక. 7:2-3)

(3) కల్వరి, భద్రత (ఆది 4:15; మత్త 27:66 రోమా. 15:28, II కొరి. 1:22; ఎఫె.1:13; 4:30)

(4) దేవుని బహుమానము యొక్క వాస్తవికత (రోమా 4:11 I కొరి. 9:2). ఈ ముద్ర యొక్క ఉద్దేశ్యము ఉగ్రత నుండి తప్పింపబడుటకు దేవుని పిల్లలు గుర్తింపబడుటకు సాతాను ముద్ర దేవుని ఉగ్రత కొరకు ప్రజలను గుర్తించుట. ప్రకటనలో మహా శ్రమలు అనునది అవిశ్వాసులు విశ్వాసులను శ్రమపెట్టుట అయితే దేవుని న్యాయతీర్పు దేవుని పిల్లలు మారుమనస్సు పొందుటకైన దేవుని కోపము / ఉగ్రత.

**3:34 "దేవుడు పంపినవాడు దేవుని మాటలే పలుకును"** రెండు సమాంతరమైన వాక్యములు 34 వచనంలో గలవు. ఇది యేసు యొక్క అధికారము దేవుని నుండి వచ్చును అని తెలుపుచున్నది. (1) దేవుడు ఆయనను పంపెను; మరియు (2) ఆయన ఆత్మ యొక్క పరిపూర్ణతను కల్గియున్నాడు.

- **"దేవుడు కొలత లేకుండా ఆత్మ ననుగ్రహించును".** ఈ ఆత్మ పరిపూర్ణతను అర్థం చేసికొనుటకు రెండు .... మార్గములు కలవు. కొంతమంది (1) యేసు విశ్వాసులకు ఆత్మపూర్ణత అనుగ్రహించును (4:10-14; 7:37-39), లేక (2) ఈ ఆత్మ పూర్ణత అనునది మెస్సీయ అనబడు దేవుని వరంను సూచిస్తుంది (35) అని నమ్ముదురు. దేవుడు ప్రవక్తలను ప్రభావితం చేయుటను వివరించుటకు "కొలత" అను పదమును బోధకులు ప్రయోగించిరి. ఏ ప్రవక్త కూడా పూర్ణ కొలతలో ఆత్మను కల్గి లేదు. అని బోధకులు చెప్పిరి. గనుక, యేసు ప్రవక్తల కంటే గొప్పవాడు (1:1-2) మరియు, అందువలన యేసు దేవుని సంపూర్ణ ప్రత్యక్షతయై యున్నాడు.

**3:35 "తండ్రి కుమారుని ప్రేమించుచున్నాడు"** ఈ ఖచ్చితమైన వాక్యము 5:20 మరియు 17:23-26లో పునరావృతమైనది. దేవునితో విశ్వాసి యొక్క సంబంధము మెస్సయ్య యెడల ఆయనకున్న ప్రేమలో కనుగొనవచ్చును. ఎందుకు మానవులు యేసును క్రీస్తుగా నమ్మవలెనో ఈ సందర్భంలో అనేకమైన కారణములు ఇవ్వబడినది. వాటిని గమనించుము. (1) ఎందుకనగా ఆయన పై నుండి వచ్చినవాడు మరియు అందరికీ పైనున్నవాడు (31....); (2) ఉందుకనగా విమోచనా కార్యం కొరకు దేవుని నుండి ఆయన పంపబడెను(34వ); (3) ఎందుకనగా దేవుడు ఆయనకు ఆత్మపూర్ణతను ఇస్తూయున్నాడు(35వ) మరియు (4) దేవుడు ఆయనను ప్రేమించుచున్నాడు. (5) ఎందుకనగా దేవుడు సమస్తమును ఆయన చేతిలో వుంచెను (35).

- **"ఆయన చేతికి సమస్తము అప్పగించియున్నాడు".** ఇది ఒక సంపూర్తియైన కార్యమును సూచించుచున్నది. ఇది ఆశ్చర్యకరమైన వాక్యభాగము మరియు ఇది అనేకమైన వాటిని కల్గియున్నది. (3:3; 17:2; 11:27; 28:18; 1:20-22; 2:10; 2:22).

**3:36 ఎన్.ఎ.ఎస్.బి. "కుమారుని యందు విశ్వాసముంచువాడే నిత్యజీవము గలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు"**

**ఎన్.కె.జె.వి. "కుమారుని యందు విశ్వాసముంచువాడే నిత్యజీవము గలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు" ఎన్.ఆర్.ఎస్.వి. "కుమారుని యందు విశ్వాసముంచువాడే నిత్యజీవము గలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు"**

**టి.ఇ.వి. "కుమారుని యందు విశ్వాసముంచువాడే నిత్యజీవము గలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు"**

**ఎన్.జె.బి. "కుమారుని యందు విశ్వాసముంచువాడే నిత్యజీవము గలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు"**

ఈ ఉచ్ఛరణలన్నీ నిరంతరము జరుగు క్రియలను గూర్చి మాట్లాడును. విశ్వాసము, ఎంత ఖచ్చితమైన లేదా భావపూర్వకమైన నిర్గమమైన స్పటిక. అది ఒకసారి తీసుకున్న నిర్ణయం కంటే ఎక్కువ. (13:20) ఒకడు యేసును తెలుసుకోకుండా తండ్రిని తెలుసుకోలేదు అని ఖచ్చితంగా ఇది తెలియజేస్తున్నది 12:44-50 మరియు (5:10) రక్షణ అనునది కుమారుడైన యేసుతో కొనసాగే సంబంధము ద్వారా మాత్రమే వస్తుంది.

ఈ వచనంలో "విశ్వసించు" మరియు "విధేయత" అను వాటి మధ్య తేడాను గుర్తించుట ఆసక్తికరమైనది. సువార్త అనునది మనం స్వీకరించు ఒక వ్యక్తి మరియు మనం అంగీకరించు ఒక సత్యం మాత్రమే కాదు గానీ మనం జీవించు జీవితం కూడా(6:46; 2:8-10).

- **"గాని దేవుని ఉగ్రత వాని మీద నిలిచియుండును"** యోహాను రచనల్లో ఇక్కడ మాత్రమే (ప్రకటనలో 5 సార్లు తప్ప) "ఉగ్రత" అను పదము కనబడుతుంది. ఈ సంవత్సరము సామాన్యముగా, సహజముగా "తీర్పు" అను పదమునకు సంబంధించినది. ఇది ఒక "విశ్వాసము". "విధేయత" మరియు "ఉగ్రత" అనునవి కొనసాగే ప్రస్తుత వాస్తవాలు. ఇవి భవిష్యత్తులో సంపూర్తి చేయబడతాయి. ఇదే సహజంగా దేవుని వాక్యము గూర్చి "ఇదివరకే "ఇంకాలేదు" అనువాటి మధ్య వున్నది. <u>యేసు ఉగ్రత పూర్ణ బైబిలు చర్య కొను రోమా 1:18–3;20 చదువుము.</u>

**చర్చకు ప్రశ్నలు :**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఈ చర్చించుకొను ప్రశ్నలు పుస్తకంలోని ఈ భాగములోని ముఖ్య విషయాలను గూర్చి ఆలోచించుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచనలు ఇచ్చుటకే గాని ఇవే ఆలోచనలు కావు.

1. బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క సందేశము వలె యేసు ప్రారంభ సందేశం ఎలా వున్నది?
2. ఈ బాప్తిస్మము క్రైస్తవ బాప్తిస్మం వంటిదా?
3. యోహాను మొదటి అధ్యాయంలో బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క మాటలు ఎక్కువగా ఎందుకు వివరించబడినవి.
4. బాప్తిస్మమిచ్చు యోహాను మరియు యేసుల మధ్య సంబంధమును వివరించుటకు గ్రంధకర్త యోహాను ఉపయోగించిన బేధముల సంఖ్య మరియు రకములను విరించుము?
5. 33వ వచనంలో గల "అంగీకరించు" అను పదము 36వ వచనంలో గల "నమ్మిక" అను పదంతో ఏ విధమైన సంబంధం కల్గియున్నది? 36వ వచనంలో "అవిధేయత" అను పదము ఏ విధంగా ఈ చర్చలో సంబంధం కల్గియున్నది?
6. 36వ వచనంలో "ఉగ్రత" అను పదమునకు వర్తమాన కాలపు క్రియ ఎందుకు? వివరించుము.

యోహాను - 4

ఆధునిక అనువాదంలో వాక్యభాగ విభజన

| యు.బి.ఎస్. | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి. |
|---|---|---|---|---|
| యేసు మరియు సమరియ స్త్రీ | ఒక సమరియా స్త్రీ మెస్సీయను కలుసుకొనుట | యేసు మరియు సమరయులు | యేసు మరియు సమరయులు | సమరయుల మధ్య యేసు |
| 4:1-6 | 4:1-26 | 4:1-6 | 4:1-4 | 4:1-10 |
| | | | 4:5-8 | |
| 4:7-15 | | 4:7-15 | 4:7-8 | |
| | | | 4:9 | |
| | | | 4:10 | |
| | | | 4:11-12 | |
| | | | 4:13-14 | |
| | | | 4:15 | 4:15-24 |
| 4: 16-28 | | 4:16-26 | 4:16 | |
| | | | 4:17ఎ | |
| | | | 4:17బి-18 | |
| | | | 4:19-20 | |
| | | | 4:21-24 | |
| | | | 4:25 | 4:25-26 |
| | తెల్లబడిన కోత | | 4:26 | |
| 4:27-30 | 4:27-38 | 4:27-30 | 4:27 | 4:27-30 |
| | | | 4:28-30 | |
| 4:31-38 | | 4:31-38 | 4:31 | 4:31-38 |
| | | | 4:32 | |
| | | | 4:33 | |
| | లోక రక్షకుడు | | 4:34-38 | |
| 4:39-42 | 4:39-42 | 4:39-42 | 4:39-40 | 4:39-42 |
| | | | 4:41-42 | |
| అధికారుని కుమారుని స్వస్థపరచుట | గలిలయకు ఆహ్వానము | యేసు మరియు అన్యజనులు | యేసు అధికారుని కుమారుని స్వస్థపరచుట | గలిలయలో యేసు |
| 4:43-45 | 4:43-45 | 4:43-45 | 4:43-45 | 4:43-45 |
| | ఒక ఉన్నత అధికారుని కుమారుని స్వస్థపరచుట | | | ఒక ప్రధాని కుమారుని స్వస్థపరచుట |
| 4:46।45 | 4:46-54 | 4:46-54 | 4:46-48 | 4:46-53 |
| | | | 4:49 | |
| | | | 4:50-51 | |
| | | | 4:52-53 | |
| | | | 4:54 | 4:54 |

**మూడవ పఠన చక్రము (VII పేజి చూడుము)**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

**1-54వ వచనమునకు సందర్భోచిత తలంపులు:**

(ఎ) 3వ మరియు 4వ నకు ఉద్దేశ్యపూర్వక అమరిక కలదు.

1. మతాభిమాని (నీకొదేము) వెలివేయబడిన స్త్రీ (బావి యొద్ద స్త్రీ)

2. యెరూషలేము ఆధారిత యూదామతము (సాంప్రదాయ) సమరయ యూదా మతము (తప్పుడు బోధతో కూడిన)

(బి) యేసుక్రీస్తు యొక్క వ్యక్తిత్వము మరియు పరిచర్య సంబంధిత సత్యములు క్రింది విధంగా అర్థమవుతున్నవి.

1. బావి యొద్ద స్త్రీతో సంభాషణ (1-26వ)
2. ఆయన శిష్యులతో సంభాషణ (27-38వ)
3. గ్రామస్థుల సాక్ష్యము (43-45);
4. వ్యాధిని స్వస్థపర్చగలిగే శక్తి (46-54వ);

**పదము మరియు వాక్యము ధ్యానము.**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 4:1-6**

**1. యోహాను కంటే యేసు ఎక్కువ మందిని శిష్యులుగా చేసుకొని వారికి బాప్తిస్మమిచ్చుచున్న సంగతి పరిసయ్యులు వినిరని ప్రభువునకు తెలిసినపుడు 2. ఆయన యూదయ దేశము విడిచి గలిలియ దేశమునకు తిరిగి వెళ్ళెను. 3. అయినను యేసే బాప్తిస్మమియ్యలేదు గాని ఆయన శిష్యులిచ్చుచుండిరి. 4. ఆయన సమరయ మార్గమున వెళ్ళవలసి వచ్చెను గనుక 5. యాకోబు తన కుమారుడైన యోసేపుకిచ్చిన భూమి దగ్గరున్న సమరయలోని సుఖారను ఒక ఊరికి వచ్చెను. 6. అక్కడ యాకోబు బావి ఉండెను గనుక యేసు ప్రయాణము వలన అలసియున్న రీతినే ఆ బావియొద్ద కూర్చుండెను; అప్పటికి ఇంచుమించు పండ్రెండు గంటలాయెను.**

**4:1 "ప్రభువు"** యోహాను కొన్ని సంవత్సరముల తరువాత "ప్రభువు" మరియు "యేసు" ఒకే వ్యక్తికి చెందినట్టుగా చూస్తున్నాడు.

- **"పరిసయ్యులు"** 1:24లో నోట్ చూడండి.
- **"ఎక్కువమందిని శిష్యులనుగా చేసికొని వారికి బాప్తిస్మమిచ్చుచున్నాడని విని"** యోహాను శిష్యులకు మరియు

యేసు శిష్యులకు మధ్య వున్న వ్యత్యాసముల వలన యేసు ఈ స్థలమును విడిచిపెట్టెను. హేరోదు అంతిపయ, యోహానును బంధించెనని విని యేసు ఆ స్థలమును విడిచిపెట్టెనని సమదృక్పదం సువార్తలు తెలియజేస్తున్నవి.

**4:2 "యేసే బాప్తిస్మమియ్యలేదు"** బాప్తిస్మం అంటే యేసునకు విరోధ భావము లేదు గాని మానవ స్వభావం యొక్క ఈర్ష్య స్వభావమును తెలియజేస్తున్నాడు. (1కొరి. 1:17) యేసు ఆయన పరిచర్య ఆరంభంలో బాప్తిస్మమిచ్చెను (3:22) తరువాత ఆపివేసెను.

**4:3 "యూదయ దేశమును విడిచి గలిలయ దేశమునకు తిరిగి వెళ్ళెను"** ఇది యేసు యొక్క భౌగోళిక కదలికలను తెలియజేస్తుంది.

**4:4 "ఆయన సమరియ మార్గము గుండా వెళ్ళవలసి వచ్చెను"** "వలసి" అను గ్రీకు క్రియ ఈ సందర్భములో చాలాసార్లు వాడబడింది. (3:7; 14:30). ఇది "తప్పనిసరి"గా లేక "అవశ్యము"గా అని అనువదించబడింది. ఈ మార్గము గుండా యేసు వెళ్ళటానికి ఒక ఉద్దేవ్యము కలదు. గలిలయలోని యూదులు ఈ మార్గము గుండా వెళ్ళేవారు. యూదయలోని యూదులు సమరయులు మతతత్వ పంకరివారు అని ద్వేషించి ఆ మార్గము గుండా వెళ్ళేవారు కాదు.

### ప్రత్యేక అంశం : జాతితత్వం

**1. ఉపోద్ఘాతము :**

ఎ. ప్రతి సమాజంలోనూ పతనమైన మానవుల యొక్క సామాన్యమైన భావన ఇది. మానవుని యొక్క అహం అయి వుండి ఇతరుల వీపు మీద అనుకొనేది. ఈ జాతి తత్వము అనేది నవీన అభిప్రాయం. దేశీయవాదము అనేది పురాతనమైన భావన.

బి. దేశీయ వాదము బాబెలు వద్ద ప్రారంభమైనది(అది. 11). ఇది నోవహు యొక్క ముగ్గురు కుమారుల నుండి ఈ తెగలు అభివృద్ధి చెందినవి(ఆది.10). ఏదేమైనప్పటికి, మానవులు అందరికి ఒకే ఒక్క మూలం నుండి వచ్చారని లేఖనములు తెలియజేస్తున్నాయి. (ఆదాము, హవ్వల ప్రత్యేక సృష్టి ఆది 1-3; అపో. 17:24-26)

**సి. జాతితత్వము అనేది అనేక ప్రతికూలాభిప్రాయాలలో ఇది ఒకటి. మరికొన్ని ఇతర ప్రతికూల అభిప్రాయాలు:**

1. విద్యాపరమైన అహంకారం
2. సాంఘిక - ఆర్థిక అహంకారం
3. స్వనీతి సంబంధమైన మతన్యాయవాదం
4. అహేతుక రాజకీయచేర్పుదల

### 2. బైబిల్ అంశములు

ఎ. పాత నిబంధన

1. ఆది 1:27 - మానవుడు - పురుషుడు మరియు స్త్రీ దేవుని స్వరూపమందు దేవుని పోలికలో చేయబడటం వారికి సాటిలేని తనమును ఆపాదించింది ఇది వారికి వ్యక్తిగత ఘనత మరియు విలువను సమకూర్చింది. (యోహాను 3:16)
2. ఆది 1:11-25 - "వాటి వాటి జాతి ప్రకారము" అని పదిసార్లు నమోదైనది. ఇది జాతుల నేర్పాటుకు ఆధారముగా ఉండేది ఎలాగైననూ, ఈ సందర్భము జంతువులకు మరియు మొక్కలకు సంబంధించినది కాని మానవులకు కాదు అనునది స్పష్టము.
3. ఆది 9:18-27 - ఇది తెగల ఆధిపత్యమునకు ఆధారముగా ఉన్నది. దేవుడు కనానును శపించలేదని మనం జ్ఞాపకముంచుకోవాలి. నోవాహు మైకము నుండి మేల్కోన్న తరువాత కనానును శపించినాడు. ఈ శాపమును దేవుడు ఆమోదించినట్టుగా బైబిల్ చెప్పుట లేదు. దీనిని నోవాహు చేసిననూ అది నల్ల జాతిని ప్రభావితం చేయలేదు. పాలస్థీనా నివాసంగా చేసుకున్న వారి తండ్రియే కనాను మరియు ఐగుప్తీయుల గొడల మీద ఉండు చిత్ర పటాలు వారు నల్లవారు కాదని చూపిస్తుంది.

4. యెహోషువా 9:23 – ఒక తెగ వేరొక తెగకు సేవ చేయును, అన్న దానిని ఋజువు చేయటానికి వాడబడింది. ఏది ఏమైనను ఈ సందర్భంలో యూదుల వలె గిబియోనీయులు కూడా ఒకే తెగకు చెందినవారు.

5. ఎజ్రా 9–10 మరియు నెహెమ్యా 13 ఇవి కూడా తెగ సంబంధమైన భావనలో చెప్పబడ్డాయి. కాని సందర్భము చూపిస్తుంది. ఏమిటంటే ఆ వివాహాలు తెగను బట్టి నిషేదించబడలేదు కాని మతపరమైన కారణములను బట్టియే (నోవహు యొక్క అదే కుమారుని నుండి వచ్చినవారే అది. 10)

**ఎ. క్రొత్త నిబంధన :**

1. సువార్తలు

ఎ. యూదులకు మరియు సమరయులకు మధ్య ఉన్న వివాదము యేసు అనేక పర్యాయములు ఉపయోగించుట, అది సరియైనది కాదు అని చూపిస్తుంది.

1. మంచి సమరయుని ఉపమానం (లూకా 10:25–37)
2. బావి యొద్ద స్త్రీ (యోహాను 4:4)
3. కృతజ్ఞుడైన కుష్ఠురోగి (లూకా 17:7–19)

బి. సువార్త మానవులందరికి

1. యోహాను 3:16
2. లూకా 24:46–47
3. హెబ్రీ 2:9

సి. దేవుని రాజ్యము మానవాళి కంతటికిని

1. లూకా 13–29
2. ప్రకటన 5
3. అపొస్థలుల కార్యము
4. అపొ 10వ అధ్యాయము దేవుని సార్వత్రిక ప్రేమకు మరియు సువార్త యొక్క సార్వత్రికతకు ఖచ్చితమైన వాక్యభాగం.

బి. అపొ. 11వ అధ్యాయంలో పేతురు తన కార్యమును బట్టి ఎదుర్కొనబడ్డాడు. అది. 15వ అధ్యాయంలో యెరూషలేము మహాసభ వరకు పరిష్కరించబడలేదు. మొదటి శతాబ్దపు యూదులకు మరియు అన్యజనులకు ఈ సమస్య చాలా సున్నితమైనది.

**3. పౌలు**

ఎ. క్రీస్తులో ఏ బేధములు లేవు

1. గలతీ 3:26–28
2. ఎఫెసి 2:11–22
3. కొలస్సి 3:11

బి. దేవుడు పక్షపాతి కాదు. వ్యక్తిని బట్టి గౌరవించేవాడు కాదు.

1. రోమా 2:11
2. ఎఫెసి 6:9

**4. పేతురు మరియు యాకోబు**

ఎ. దేవుడు పక్షపాతి కాదు 1 పేతురు 1:17

బి. దేవుడు పక్షపాతం చూపించడు, కాబట్టి దేవుని ప్రజలు కూడా చూపించకూడదు. యాకోబు 2:1

**5. యోహాను**

ఎ. 1యోహాను 4:20లో విశ్వాసుల యొక్క బాధ్యతల గురించి బలమైన వాక్యభాగం దీనిలో కనబడుతుంది.

**3. ముగింపు:**

ఎ. జాతితత్వం, ఆ విషయానికి వస్తే వేరే ఇతర దురాభిప్రాయములు దేవుని పిల్లలకు సరి అయినవి కావు. 1964లో గ్లొరైటి ఫోరమ్ వద్ద క్రిష్టియన్ లైఫ్ కమీషన్, న్యూమెక్సికో కొరకు హెన్లీ బార్నెట్ మాటలు ఇవి. "జాతితత్వం అనేది తప్పుడు సిద్ధాంతం, ఎందుచేతనంటే ఇది బైబిల్, సంబంధం కానిది, మరియు క్రైస్తవ సంబంధం కానిది. ఇది తప్పిపోయిన వారు క్రీస్తునొద్దకు రాకుండా అడ్డగించినది.

బి. ఈ సమస్య నశించిన లోకమునకు క్రీస్తువంటి ప్రేమ, క్షమాపణ మరియు లోకాన్ని అర్థం చేసుకొనే అవకాశమును చూపిస్తుంది. ఈ విషయంలో క్రైస్తవుల తృణీకారము వారి అపరిపక్వతను మరియు విశ్వాసుల విశ్వాసమును, నమ్మికను ఎదుగుదలను, క్షీణింపచేయటానికి అపవాదికి అవకాశము ఇచ్చినట్లవుతుంది. అదే విధంగా ఇది నశించిన వారు క్రీస్తు యొద్ద రాకుండా ఆటంకపరుస్తుంది.

సి. నేనేమి చేయగలను? (ఈ భాగము ఎ క్రిష్టియన్ లైఫ్ కమిషన్ పత్రికలోని "జాతి సంబంధాలు" ల నుండి తీసుకొనబడింది.)

వ్యక్తిగత అంతస్తు మీద"

★ జాతితో సంబంధము కలిగిన సమస్యల పరిష్కారము కొరకు నీ స్వంత బాధ్యతను అంగీకరించు.

★ ప్రార్థన, బైబిల్ ధ్యానము ఇతర జాతులతో సహవాసము ద్వారా జాతి దురాభిప్రాయములను నీ జీవితము నుండి తొలగించుకో

మాట్లాడుట ద్వారా నీ క్రైస్తవ జీవితాన్ని అభివృద్ధి చేసుకొనుము.

★ ఇతర జాతుల యెడల సరైన స్వభావమును కలిగించుటలోనున్న ప్రాముఖ్యతను గుర్తించు.

★ ఇంటికి వెలుపల పిల్లలు మరియు తల్లిదండ్రులు జాతుల గురించి విన్న దానిని గురించి మాట్లాడుట ద్వారా క్రైస్తవ స్వభావమును అభివృద్ధి చేయుటను వెదుకు.

★ ఇతర జాతుల ప్రజలతో సంబంధం కలిగి యుండుటలో ఒక మాదిరిని చూపించుటకు తల్లిదండ్రులు జాగ్రత్త పడాలి.

★ జాతి హద్దులను దాటి కుటుంబ స్నేహాల కొరకు అవకాశములను వెదకాలి.

"నీ సంఘంలో"

★ జాతులకు సంబంధించి ప్రకటించుట ద్వారా, బోధించుట ద్వారా సమాజమంతటికొరకు ఒక మాదిరిని ఏర్పరుచుటకు సంఘమును ప్రేరేపించవచ్చు.

★ క్రొత్త నిబంధనలోని సంఘము ఏ విధమైన జాతి అవరోధములను పాటించలేదో, అదే విధంగా ఆరాధన, సహవాసము మరియు పరిచర్య ద్వారా సంఘము అందరి కొరకు తెరవబడాలి. (ఎఫెసి 2:11-22; గలతీ 3:26-29).

"దైనందిన జీవితంలో".

★ పని అనే లోకంలో అన్ని జాతి వ్యత్యాసాలను పారద్రోలటానికి సహాయం చేయాలి.

★ అన్ని రకాల సామాజిక సంస్థల ద్వారా పనిచేసి సమానహక్కులు మరియు అవకాశములు పొందుటకు ప్రయత్నించాలి. ఇది జాతిసమస్య సమస్యతో పోరాడాలి కాని ప్రజలతో కాదు. అవగాహన కల్పించాలే కాని ద్వేషాన్ని సృష్టించకూడదు.

★ తెలివిగా కనిపిస్తే, ఒక ప్రత్యేక కమిటీకి సంబంధించిన ప్రజలతో కమిటిని ఏర్పరచి సాధారణ మరియు సమాజ విద్యను, ప్రత్యేకంగా జాతి సంబంధములను అభివృద్ధి చేయుట కొరకు ప్రయత్నించు.

★ జాతిపరమైన న్యాయమును అభివృద్ధి పరుచుటకు చట్టములకు మరియు చట్టకర్తలకు సహకరించి చట్టములను అమలు చేయుట కొరకు సహాయ పడాలి, మరియు రాజకీయలబ్ధి కొరకు జాతి దురాభిప్రాయాలను కల్గించు వారిని వ్యతిరేకించాలి.

★ ఎటువంటి వ్యత్యాసములు లేకుండా చట్టములను అమలుపర్చు అధికారులను అభినందించు.

★ హింసను వదిలి, చట్టము కొరకు గౌరవమును పెంపొందించు, వ్యత్యాసములు కలిగించు వారి చేతులకు

న్యాయపు కట్టడలు చేరకుండా క్రైస్తవ పౌరులుగా చేయవలసినదంతా చేయాలి.

★ మానవ సంబంధము లన్నింటిలో క్రీస్తు మనస్సును, ఆత్మను మాదిరిగా తీసుకోవాలి.

◘ **"సమరయ గుండా"** క్రీ॥పూ॥ 8వ శతాబ్దమునకు వెళ్ళితే సమరయులకు మరియు యూదులకు మధ్య గొప్ప భేదములను చూడవచ్చు. క్రీ॥పూ॥ 7:22లో సమరయ, పది ముఖ్య పట్టణములతో ఉత్తరంలోని పది గోత్రములు అషూరు వారిచే బానిసలుగా తీసుకువెళ్ళబడినారు (2రాజులు 17:6). మిగిలిన ఇతర బంధీలు ఉత్తర రాజ్యములో ఉండిపోయినారు (2రాజులు 17:24). ఈ సమరయులు తరువాత కాలంలో మిగిలిపోయిన ఇశ్రాయేలు వారిని వివాహము చేసుకొనిరి. అప్పటినుండి యూదులు వారిని సంకర జాతీయులుగా పరిగణించేవారు(ఎజ్రా 4:1-4) .9వ వచనంనకు ఇది సందర్భముగా ఉంటుంది.

**4:5 "సుకారనబడిన సమరయ పట్టణము, ఇది యాకోబు తన కుమారుడైన యోసేపుకిచ్చిన స్థలము వద్ద వున్నది."** (ఆది 33:18,19; యెహె. 24:32). ఈ సుకారును షెకెముగా అనేక మంది పరిగణిస్తారు. ఇది క్రొత్త నిబంధనలో చెప్పబడలేదు.

**4:6 "అక్కడ యాకోబు బావి యుండెను"** ఇది 100 అడుగులు త్రవ్వబడిన నూయి. ఇది సెలయేరు (ఊట) కాదు గాని నిలువ చేయబడిన వర్షము నీరు. ఇది పాత నిబంధనలో ఎక్కడ చెప్పబడలేదు.

◘ **"యేసు ప్రయాణము వలన అలసియున్న రీతిని అక్కడ కూర్చుండెను"** యేసు యొక్క మానవ స్వభావమును ఇక్కడ చూడవచ్చు కాని ప్రజలను ప్రేమించుటలో ఎన్నడూ అలసిపోలేదు.

◘ **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి., జె.బి., "అది సుమారు ఆరవ గంట"**

**ఎన్.ఆర్.ఎస్.వి., టి.ఇ.వి. అది సుమారు మధ్యాహ్నము"**

యోహాను ఏ పద్ధతిలో కాలమానమును ఉపయోగించినాడో అను విషయంలో అధిక చర్చ కలదు. కొందరు యూదుల కాలమానము మరికొందరు రోమా కాలమానమనియు సూచించినారు. ఉదయం 6 గం॥లకు ప్రారంభమైనట్టుగా చూస్తున్నాడు కాబట్టి. ఇది మధ్యాహ్నం కావచ్చు.

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) 4:7-14.**

**7. సమరయ స్త్రీ ఒకతే నీళ్ళు చేదుకొనుటకు అక్కడికి రాగా యేసు - నాకు దాహమునకిమ్మని ఆమెను అడిగెను. 8. ఆయన శిష్యులు ఆహారము కొనుటకు ఊరిలోనికి వెళ్ళియుండిరి. 9. ఆ సమరయ స్త్రీ - యూదుడైన నీవు సమరయ స్త్రీనైన నన్ను దాహమునకిమ్మని యేలాగు అడుగుచున్నావని ఆయనతో చెప్పెను. ఏలయనగా యూదులు సమరయులతో సాంగత్యము చేయరు. 10. అందుకు యేసు - నీవు దేవుని వరమును - నాకు దాహమునకిమ్మని నిన్ను అడుగుచున్నవాడెవడో అదియు ఎరిగియుంటే నీవు ఆయనను అడుగుదువు, ఆయన నీకు జీవజలమిచ్చునని ఆమెతో చెప్పెను. 11. అప్పుడా స్త్రీ అయ్యా, యీ బావి లోతైనది, చేదుకొనుటకు నీకేమియు లేదే; ఆ జీవ జలము ఏలాగు నీకు దొరికును? 12. తానును తన కుమాళ్ళును, పశువులును, యీ బావినీళ్ళు త్రాగి మాకిచ్చిన మన తండ్రియైన యాకోబుకంటే నీవు గొప్పవాడవా? అని ఆయనను అడిగెను. 13. అందుకు యేసు - ఆ నీళ్ళు త్రాగు ప్రతివాడను మరల దప్పిగొనును; 14. నేనిచ్చు నీళ్ళు త్రాగు వాడెప్పుడును దప్పిగొనడు; యేసు వానికిచ్చు నీళ్ళు నిత్యజీవముకై వానిలో ఊరెడి నీటి బుగ్గ ఉండునని ఆమెతో చెప్పెను.।**

**4:7 "సమరయ స్త్రీ ఒకతె నీళ్ళు చేదుకొనుటకు అక్కడికి వచ్చెను."** ఈ స్త్రీ అసాధారణ సమయములో ఇంత దూరము రావటానికి ఆమె సమాజంలోని సాంఘిక స్థితి కావచ్చు.

◘ **"నాకు దాహమునకిమ్ము"** ఇది ఒక పనిని తక్షణమే చేయమని చెప్పేది.

**4:8 "యూదులలో వెలివేయబడిన సమరయ వర్గమునకు చెందిన స్త్రీతో యేసుని రహస్య సంభాషణను ఇది తెలియజేస్తుంది.'**

**4:9 "యూదుడవైన నీవు సమరయ స్త్రీనైన నన్ను దాహమునకిమ్మని యేలాగు అడుగుచున్నావు"** సమరయులు

ఉపయోగించిన బకెట్ నుండి నీరు తీసుకొనుటకు కూడా అనుమతించరు (లేవి. 15). యేసు రెండు సాంప్రదాయ అడ్డులను పట్టించుకొనుటలేదు: (1) సమరయ స్త్రీతో మాట్లాడట మరియు (2) బహిరంగముగా ఒక స్త్రీతో మాట్లాడటము.

**4:10 "ఎరిగియుంటే"** ఇది రెండవ తరగతి షరతులతో కూడిన వాక్యము. ఇది ఒక సత్య విరోధము అని తెలియజేస్తుంది. దీని భావము తప్పైన దానిని గురించి సాక్ష్యం చెప్పుట కూడా తప్పే.

⊡ **"జీవ జలము"** ఈ పదమునకు ఉదాహరణతో కూడిన పాత నిబంధన పూర్వ రంగము కలదు. (కీర్తన 36:9) యెషయా 12:3; 44:4; యిర్మియా 2:13; 17:13; జెకర్యా 14:8) "ఆత్మీయ జీవితము"నకు సమర్థముగా "జీవ జలము" అని యేసు తెలియజేస్తున్నాడు అయినను, ఈ నీటిని గూర్చి ఆ స్త్రీ అపార్థము చేసుకొని బావి నీటికి బదులుగా పారే సెలయేరు నీరుగా అనుకొన్నది.

**4:11 "అయ్యా"** ఇది గ్రీకు పదమైన కురియో నకు సమరూపంగా ఉంది. ఇది మార్యాద పూర్వకముగా వాడినది కావచ్చు. లేక యేసుని ప్రభువుగా తెలియజేసే వేదాంత పదమే కావచ్చు. (రోమా 10:13) ఇక్కడ ఇది మర్యాద పూర్వకముగా ఉపయోగించినది.

**4:12 "మన తండ్రియైన యాకోబు కంటే నీవు గొప్పవాడవా"** సమరయ స్త్రీ ఆమె యొక్క వంశీయుల గొప్పతనమును ఇక్కడ సూచిస్తుంది. యేసు కూడా అదే విషయమును చెప్పుచున్నాడు.

**4:13-14 "నేనిచ్చు నీళ్ళు త్రాగువాడెప్పుడును దప్పిగొనడు"** దీనిలో మెస్సియా సూచన కలదు (యెషయా 49:10). 13వ వచనంలో మరలా మరలా అని 14వ వచనంలో ఒకేసారి అని వివిధ రకముల క్రియా రూపముల వాడుక ద్వారా వ్యక్తపర్చబడింది.

**4:14 "నిత్య జీవము కలుగుటకై వానిలో ఊరెడి నీటిబుగ్గగా ఉండును"** ఇది నిరంతర ప్రవాహమును సూచిస్తున్న వచనము (యెషయా 58:11 మరియు యోహాను 7:38)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 4:15-26**

**15. ఆ స్త్రీ ఆయనను చూచి – అయ్యా, నేను దప్పిగొనకుండునట్లును, చేదుకొనుట కింతదూరము రాకుండునట్లును ఆ నీళ్ళు నాకు దయచేయుమని అడుగగా। 16. యేసు నీవు వెళ్ళి నీ పెనిమిటిని పిలుచుకొని యిక్కడికి రమ్మని ఆమెతో చెప్పెను. । 17. ఆ స్త్రీ – నాకు పెనిమిటి లేడనగా, యేసు ఆమెతో – నాకు పెనిమిటి లేడని నీవు చెప్పిన మాటసరియే;। 18. నీకు అయిదుగురు పెనిమిట్లుండిరి, ఇప్పుడు ఉన్నవాడు నీ పెనిమిటి కాడు; సత్యమే చెప్పితివనెను.। 19. అప్పుడా స్త్రీ – అయ్యా, నీవు ప్రవక్తవని గ్రహించుచున్నాను. । 20. మా పితరులు ఈ పర్వతమందు ఆరాధించిరి గాని ఆరాధింపవలసిన స్థలము యెరూషలేములో ఉన్నదని మీరు చెప్పుదురని ఆయనతో అనగా యేసు ఆమెతో ఇట్లనెను. । 21. అమ్మా, ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమందు ఈ పర్వతముమీద నైనను యెరూషలేములో నైనను మీరు తండ్రిని ఆరాధింపరు. నామాట నమ్ముము; 22. మీరు మీకు తెలియని దానిని ఆరాధించువారు, మేము మాకు తెలిసిన దానిని ఆరాధించువారము; రక్షణ యూదులలో నుండియే కలుగుచున్నది.। 23. అయితే యదార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రికోరుచున్నాడు; 24. దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెనననును.। 25. స్త్రీ ఆయనతో – క్రీస్తనబడిన మెస్సీయ వచ్చునని నేనెరుగుదును; ఆయన వచ్చునప్పుడు మాకు సమస్తమును తెలియజేయునని చెప్పగా। 26. యేసు – నీతో మాటలాడుచున్న నేనే ఆయనని ఆమెతో చెప్పెను.**

**4:15** నీకొదేము వలె ఈ స్త్రీ కూడా యేసుని చాలా భౌతికమైన రీతిలో అర్థము చేసుకొంటుంది. ఇది శిష్యులకు కూడా అసాధారణమైనది కాదు. యేసుని ఉపమానరీతి బోధల వలన వారు యేసును గూర్చి తప్పుగా వ్యాఖ్యానించారు. (యోహాను 4:31-33; 11:11-13)

**4:16 "వెళ్ళి .... పిలువు"** ఇది వెంటనే చేయవలసిన ఆజ్ఞ పూర్వక వాక్యము.

**4:17 "నాకు భర్త లేడు"** – పాపము ఎదుర్కొనబడాలి. యేసు దీనిని విడిచిపెట్టలేదు మరియు శిక్ష విధించలేదు.

**4:18 "నీకు ఐదుగురు భర్తలుండిరి"** ఆ స్త్రీ భౌతిక ఆలోచనలో నుండి ఆత్మీయ ఆలోచనలోనికి నడిపించుట కొరకు యేసు ఆయన మహత్తర జ్ఞానమును చూపించెను. (1:48).

**4:19 "నీవు ప్రవక్తవని గ్రహించుచున్నాను"** ఆ స్త్రీ ఇంకనూ యేసుని మెస్సీయగా అర్థము చేసుకొనుటలేదు. యేసుని కేవలము అభినందించి దేవునితో ఉన్న సంబంధ విషయమును సంభాషించాలని ప్రయత్నిస్తుంది. (నీకొదేము వలె) మరి కొంతమంది వ్యాఖ్యానకర్తలు దీనిని ద్వితి. 18:15–22 నుండి మెస్సీయను సూచించేదిగా చెప్పుచున్నారు.

**4:20 "మా పితరులు"** ఇది అబ్రహాము మరియు యాకోబులను సూచిస్తుంది (ఆది 12:7; 33:20).

**"ఈ పర్వతమందు ఆరాధించిరి"** యెహోవా ఎక్కడ ఆరాధించవలెనో అను విషయాన్ని గూర్చిన వేదాంత వాక్యము ఇది. యూదులైతే మోరియా పర్వతమని, సమరయులైతే గెరీజీము పర్వతమని చెప్పుదురు (3:19–21).

**4:21 "ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమందు ఈ పర్వతములోనైననూ, యెరూషలేములోనైననూ మీరు తండ్రిని ఆరాధింపరు".** ఈ మాట ఆమెకు మరియు శిష్యులకు విభ్రాంతి కలిగించే మాట. ఎక్కడ అనేది కాదు గాని ఎవరిని అనేది విషయము.

**4:22 "రక్షణ యూదులలో నుండియే కలుగుచున్నది"** ఇది మెస్సీయ పుట్టుక కొరకైన ధృవీకరణ (ఆది 12:2–3; రోమా 9:4–5)

**4:23 "కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడే వచ్చియున్నది"** ఇది సార్వత్రిక ఆరాధన కొరకైన సూచన (మలాకి 1:11) యేసు ఆయన జీవిత కాలమందు మరియు ఆయన మరణము తరువాత నిత్యజీవము తెచ్చెను. ఈ మాట యేసు రెండు రాకడలను గూర్చిన సమస్యల ప్రభావం చూపింది. యూదుల రెండు యుగములు ఇప్పుడు ఒకదాని మీద ఒకటి పడెను. పాపము మరియు దుష్టత్వము అనే చెడ్డయుగము ఉంటుండగానే ఆత్మ యొక్క నూతన యుగము వచ్చినది. అయినప్పటికినీ మనము పాతయుగములోనే జీవించుచుంటిమి.

**"ఆత్మతోను సత్యముతోను"** ఆత్మ అను పదము స్థానిక మరియు భౌతికమైనది కాని ఆరాధనను సూచిస్తుంది. "సత్యము" అను పదము గ్రీకులో మానసిక పరిస్థితిని, హీబ్రూలో నైతే విశ్వాస్యతను మరియు నమ్మకత్వమును సూచిస్తుంది (6:55 మరియు 17:3లోని ప్రత్యేక అంశమును చూడండి).

**"తండ్రి"** నూతన నిబంధనలో యేసుని కుమారునిగా పిలిచి దేవునిని తండ్రి అని పిలుచుట సర్వసాధారణము.

**"అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు"** పతనమైన మానవులు ఆయన వారు కావలెనని దేవుడు కోరుచున్నాడు. (యెషయా 55; యెహె. 18:23, 32)

**4:24 "దేవుడు ఆత్మయైయున్నాడు"** దేవుని గుణములను తెలియజేసే క్లుప్తపదములను ఎన్నింటినో యోహాను ఉపయోగించినాడు (1) దేవుడు ప్రేమయైయున్నాడు; (2) దేవుడు వెలుగైయున్నాడు; (3) దేవుడు ఆత్మయైయున్నాడు ఇది (1) భౌతికమైనది కాదు (2) ఒక ప్రాంతానికి పరిమితం కాదు; (3) ఒక ప్రత్యేక కాలమునకు చెందని లేక (4) పరలోక, భూలోక సంబంధమైనది

**4:25 "ఆయన వచ్చునప్పుడు... నేనే ఆయనను"** ఇది యెషయా 52:6నకు ఒక సాదృశ్యము. ఇది ఆయన దైవత్వమునకు సాధారణమైన బహిరంగమైన రూఢి. నేనే అను దేవుని నిబంధన నామము (నిర్గమ 3:12, 14) యేసులో స్పష్టంగా దృశ్యంగా కనిపించే యెహోవాను సూచిస్తుంది. (యోహాను 3:24; 28, 58; 13:19; 18:5తో యెషయా 41:4; 43:10, 46:4ను సరిపోల్చండి). ఈ "నేనే" అను మాట యోహాను 6:35, 51; 8:12; 10:8, 9, 14; 11:25; 14:6; 15:1, 5 లకు వేరు చేయబడింది.

ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 4:27–30

27. ఇంతలో ఆయన శిష్యులు వచ్చి ఆయన స్త్రీతో మాటలాడుట చూచి ఆశ్చర్యపడిరి గాని – నీకేమి కావలెనని యైనను, ఈమెతో ఎందుకు మాటలాడుచున్నావని యైనను ఎవడును అడగలేదు. 28. ఆ స్త్రీ తన కుండ విడిచిపెట్టి ఊరిలోనికి వెళ్ళి 29. మీరు వచ్చి, నేను చేసినవన్నియు నాతో చెప్పిన మనుష్యుని చూడుడి; ఈయన క్రీస్తు కాడా అని ఆ ఊరివారితో చెప్పగా 30. వారు ఊరిలోనుండి బయలుదేరి ఆయన యొద్దకు వచ్చుచుండిరి.

**4:27 "ఆయన స్త్రీతో మాటలాడుట చూచి ఆశ్చర్యపడిరి"** ఇది సాంప్రదాయకంగా యూదులు చేయరు కాబట్టి.

**4:28 "ఆ స్త్రీ తన కుండ విడిచిపెట్టి"** ఇది సుందరమైన సాక్ష్యము. ఆమె యొక్క వేగిరపాటు కలిగి సాక్ష్యము చెప్పుటకు ఊరిలోనికి వెళ్ళినట్లు చరిత్రలో కనిపిస్తుంది. (29–30వ)

ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 4:31–38

31. అంతలో శిష్యులు – బోధకుడా, భోజనము చేయుమని ఆయనను వేడుకొనిరి. 32. అందుకాయన – భుజించుటకు మీకు తెలియని ఆహారము నాకు ఉన్నదని వారితో చెప్పగా 33. శిష్యులు – ఆయన భుజించుటకు ఎవడైనను ఏమైనను తెచ్చేనేమో అని యొకనితో ఒకడు చెప్పుకొనిరి. 34. యేసు వారిని చూచి–నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటయు, ఆయన పని తుద ముట్టించుటయు నాకు ఆహారమైయున్నది. 35. ఇంకా నాలుగు నెలలైన తరువాత కోతకాలము వచ్చునని మీరు చెప్పుదురుగదా. ఇదిగో మీ కన్నులెత్తి పొలములను చూడుడి; అవి ఇప్పుడే తెల్లబారి కోతకు వచ్చియున్నవని మీతో చెప్పుచున్నాను. 36. విత్తువాడును కోయువాడును కూడా సంతోషించునట్లు, కోయువాడు జీతం పుచ్చుకొని నిత్యజీవార్థమైన ఫలము సమకూర్చుకొనుచున్నాడు. 37. విత్తువాడొకడు కోయువాడొకడను మాట యీ విషయములో సత్యమే. 38. మీరు దేనిని గూర్చి కష్టపడ లేదో దానిని కోయుటకు మిమ్మును పంపితిని; ఇతరులు కష్టపడిరిమీరు వారి కష్టఫలములో ప్రవేశించుచున్నారని చెప్పెను.

**4:34 "నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటయు, ఆయన పని తుదముట్టించుటయు నాకు ఆహారమైయున్నది"** దేవుడు యేసు నుండి ఏది ఆశించెనో, యోహాను 17లో స్పష్టంగా కనిపిస్తుంది (మార్కు 10:45; లూకా 19:10; యోహాను 6:29). ఇది స్పష్టంగా యేసు దేవుని నుండి ఆయనను ప్రత్యక్షపరుచుట కొరకు అని తెలియజేస్తుంది. యేసు పంపబడెను అను మాటకు వేర్వేరు పదములు వాడబడినవి. (1) పెంపో (4:34; 5:23; 23; 24, 30, 37; 9:4; 12:44, 45, 49; 14:24; 15:21; 16:5)

(2) అపొస్తలుల్లో (3:17, 24; 5:36, 38; 6:29, 57; 7:'9; 8: 42; 10:36; 11:42; 17:3, 18, 21, 23, 25; 20:21). ఇవి 20:21లో చూపబడినట్లు సమరూప పదములు. విశ్వాసులు కూడా విమోచన ఉద్దేశ్యముతో నాశన లోకమునకు పంపబడ్డారు (2కొరి. 5:13–21).

**ప్రత్యేక అంశము : దేవుని చిత్తము (తెలెమా)**

**యోహాను సువార్త**

- యేసు తండ్రి చిత్తమును చేయుటకు వచ్చెను. (4:34; 5:30; 6:38)
- అంత్య దినమున లేపుటయే నన్ను పంపినవాని చిత్తము (6:39)
- ప్రతిఒక్కరును యేసునందు విశ్వాసముంచుటయే దేవుని చిత్తము (6:29, 40)
- ఆయన చిత్తము జరిగించిన వారి ప్రార్థనకు జవాబిచ్చును (9:31 మరియు 1 యోహా 5:14)

**సమదృక్పథ సువార్తలు :**

- దేవుని చిత్తము చేయుట ప్రాముఖ్యము (మత్తయి 7:21)
- యేసు చిత్తము చేయువారు ఆయనకు సహోదరులు సహోదరీలగుదురు (మత్తయి 12:5; మార్కు 3:35)
- ఎవరూ నశించిపోకుండా ఉండటమే దేవుని చిత్తము (మత్తయి 18:14; 1 తిమో. 2:4; 2పేతురు 3:9)
- కలువరిలో యేసు మరణించుట దేవుని చిత్తము (మత్తయి 26:42; లూకా – 22:42)

**పౌలు పత్రికలు:**

- విశ్వాసుల పరిపూర్ణత మరియు పరిచర్య (రోమా 12:1–2)
- దుష్టయుగము నుండి విశ్వాసుల విడిపింపబడిరి (గలతీ 1:4)
- ఆయన విమోచనాత్మక ప్రణాళిక దేవుని చిత్తము (ఎఫెసి 1:5,6,9,11)
- విశ్వాసులు ఆత్మపూరిత జీవితమును జీవించుట మరియు అనుభవించట (ఎఫెసి 5:17)
- విశ్వాసులు దేవుని జ్ఞానమును కల్గియుండట (కొలస్సి 1:9)
- విశ్వాసులు సంపూర్ణులగుట (కొలస్సీ 4:12)
- విశ్వాసులు శుద్ధీకరించబడుట (1 థెస్స 4:3)
- అన్ని విషయములలో విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట (1 థెస్స 5:10)

**పేతురు పత్రికలు :**

- విశ్వాసులు మంచిని చేయుట (అనగా లోక సంబంధమైన అధికారులకు లోబడుట) బుద్ధిహీనులు నోళ్ళు మూయుట ( 1పేతురు 2:15)
- విశ్వాసులు శ్రమ పడుట (1 పేతురు 3:17; 4:19)
- విశ్వాసులు స్వార్థపూరిత జీవితమును జీవించకపోవటం (1పేతురు 4:2)

**యోహాను పత్రికలు :**

- విశ్వాసులు యేసులో నిలువటము (1 యోహా 2:17)
- జవాబు పొందగల ప్రార్థనలకు తాళము (1 యోహా 5:14)

**4:35 "ఇంక నాలుగు నెలలైన తరువాత కోతకాలము వచ్చును"** ఆత్మీయ స్పందన కొరకు ఇప్పుడే అవకాశమని చెప్పే ఉపమానమిది. యేసు భూమి మీద ఉండినపుడు కూడ విశ్వాసము వలన వారు రక్షింపబడిరి. కేవలము ఆయన పునరుత్థానము తరువాతనే కాదు.

**4:36 – 38 "విత్తువాడొకడు కోయువాడొకడు"** ఈ వచనము ప్రవక్తల పరిచర్యకు గల సంబంధమును చూపించుటకు వాడబడింది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 4:39–42).**

**39. నేను చేసినవన్నియు నాతో చెప్పెనని సాక్ష్యమిచ్చిన స్త్రీ యొక్క మాటను బట్టి ఆ ఊరిలోని సమరయులలో అనేకులు ఆయనయందు విశ్వాస ముంచిరి. 40. ఆ సమరయులు ఆయన యొద్దకు వచ్చి, తమ యొద్ద ఉండుమని ఆయనను వేడుకొనిరి గనుక ఆయన అక్కడ రెండు దినములుండెను. 41. ఆయన మాటలు వినినందున ఇంకను అనేకులు నమ్మి ఆ స్త్రీ చూచి – ఇకమీదట నీవు చెప్పిన మాటను బట్టి కాక 42. మా మట్టుకు మేము విని, యీయన నిజముగా లోకరక్షకుడని తెలిసికొని నమ్ముచున్నామనిరి.**

**4:39 "సమరయులలో అనేకులు ఆయనయందు విశ్వాసమంచిరి"** యోహాను "విశ్వాసము" అను పదము అనేక ఇతర పదములు కలయికతో ఉపయోగించినాడు. "ఆయన యందు విశ్వాసము" (ఎప్), "విశ్వాసముంచిన" (హోటి), మరియు యేసులోనికి విశ్వాసము (ఎయిస్) లేక నమ్మకముంచుట (2:11; 23; 3:16, 18, 36; 6:29, 35, 40;

7:5, 31, 38, 48,; 8:30; 9:35, 36; 10:42; 11:25, 26, 45, 48; 12:11, 37, 42, 44, 46; 14:1, 12; 16:9; 17:20). ఆ స్త్రీ యొక్క సాక్ష్యమును బట్టి అనేకమంది ఆయనయందు విశ్వాసముంచిరి. (39.వ) కాని యేసుని మాట వినిన తరువాత ఆయన సాక్ష్యమును వ్యక్తిగతంగా స్వీకరించారు. (41-42వ) యేసు తప్పిపోయిన ఇశ్రాయేలీయుల యొద్దకు వచ్చెను. గాని సువార్త మాత్రం అందరికొరకు: సమరయులు సురోఫెనికయులు మరియు రోమా సైనికులు (రోమా 10:12; 1 కొరి. 12:13; గలతీ 3:23-29; కొలస్సి 3:11) ప్రత్యేక అంశం 2:23 దగ్గర చూడండి.

**"సాక్ష్యమిచ్చిన స్త్రీ యొక్క మాటను బట్టి"** వెలివేయబడిన స్త్రీ యొక్క సాక్ష్యమును దేవుడు వాడుకొనెను. నీ మరియు నా సాక్ష్యమును కూడా దేవుడు వాడుకొనును. వ్యక్తిగత సాక్ష్యము యొక్క ప్రత్యేకతను ఈ వచనము చూపిస్తుంది. ప్రత్యేక అంశము : 1:8లో యేసునకు సాక్ష్యమును చూడండి.

**4:40 ఎన్.ఎ.ఎస్.బి. "వేడుకొనగా"**

**ఎన్.కె.జె.వి. "బ్రతిమాలగా"**

**టి.ఇ.వి., ఎన్.జె.బి. "అడుగుకొనగా"**

ఇది బలమైన గ్రీకుపదము. 'బ్రతిమాలుకొనటం, వేడుకొనటం" అని అర్థమిస్తుంది 47వ (లూకా 4:38) ఈ పదము యొక్క ఉద్దేశ్యము వ.47లో ఉపయోగమును బట్టి చూడగలము. లూకా.4:38.

**4:42 "లోక రక్షకుడు"** ఈ మాట 1యోహాను 4:14లో కూడా చెప్పబడింది. దేవుని ప్రేమ అందరికొరకు అని తెలియజేయుటకు వాడబడింది. (1తిమో. 2:6; హెబ్రీ. 2:9; 1 యోహాను 2:2) మొదటి శతాబ్దములో ఈ పదము కైసరు కొరకు వాడబడింది. క్రైస్తవులు క్రీస్తు కొరకు మాత్రమే ఈ పదమును ఉపయోగించిన కారణము వలన రోమీయుల నుండి క్రైస్తవులకు శ్రమ కలిగెను. తండ్రియైన దేవుడు కుమారునికి ఇచ్చిన పేరులను క్రొత్త నిబంధన గ్రంథకర్తలు ఉపయోగించినారు. తీతుకు 1:3 - తీతుకు 1:4; తీతుకు 2:13; తీతుకు 3:4 - తీతుకు 3:6.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా 4:46-45) 43. రెండు దినములైన తరువాత ఆయన అక్కడ నుండి బయలుదేరి గలిలయకు వెళ్ళెను. 44. ఎందుకనగా ప్రవక్త స్వదేశములో ఘనత పొందడని యేసు సాక్ష్యమిచ్చెను. 45. గలిలయులు కూడా ఆ పండగకు వెళ్ళువారు గనుక యోరూషలేములో పండగ సమయమున ఆయన చేసిన కార్యములన్నియు వారు చూచినందున ఆయన గలిలయుకు వచ్చినప్పుడు వారు ఆయనను చేర్చుకొనిరి.**

**4:43** యేసు యూదయ, గలిలయ పట్టణముల మధ్య స్వేచ్ఛగా తిరిగి యున్నాడు. సమదృక్పధ సువార్తలలో చెప్పబడినట్లు ఇక్కడ కూడా స్పష్టముగా చెప్పబడినది.

**4:44** ఈ వచనము తరువాత వచ్చి వచనములకు సరిపడదు. బహుశా ఇది ఆరంభింపకపోవు గలిలయ పరిచర్యను సూచించుచుండవచ్చును. (4:3). ఈ ఉపమానము మత్త 13:57; మార్కు 6:4: మరియు లూకా.4:24లో చూడగలము. సమదృక్పద సువార్తలలో గలిలయను సూచించుచున్నది. ఇక్కడ యూదయను సూచించుచున్నది.

**4:45 "గలిలయకు వచ్చినప్పుడు వారు ఆయనను చేర్చుకొనిరి"** యేసు పస్కా సమయమున యెరూషలేమునకు వచ్చినపుడు ఆయన బోధలను మరియు అద్భుతములను అనుభవించినారు. వారు యేసుని మెస్సియగా నమ్మిరి (1:12) కొంత మట్టుకు (48వ).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా 4:46-54)**

**46. తాను నీళ్ళు ద్రాక్షరసముగా చేసిన గలిలియలోని కానాకు ఆయన తిరిగి వచ్చెను. అప్పుడు కపెర్నహూములో ఒక ప్రధాని కుమారుడు రోగియై యుండెను. 47. యేసు యూదయనుండి గలిలయ వచ్చెనని అతడు విని ఆయన యొద్దకు వెళ్ళి, తన కుమారుడు చావ సిద్ధమైయుండెను గనుక ఆయన వచ్చి అతని స్వస్థపరచవలెనని వేడుకొనెను. 48. యేసు-సూచక క్రియలను మహత్కార్యములను చూడకుంటే మీరెంతమాత్రమూ నమ్మరని అతనితో చెప్పెను. 49. అందుకా ప్రధాని - ప్రభువా, నా కుమారుడు చావక మునుపే రమ్మని ఆయనను వేడుకొనెను. 50. యేసు - నీవు వెళ్ళుము, నీ కుమారుడు బ్రతికియున్నాడని అతనితో చెప్పగా ఆ మనుష్యుడు యేసు తనతో చెప్పిన మాట నమ్మి వెళ్ళిపోయెను. 51. అతడింక వెళ్ళుచుండగా అతని దాసులు అతనికి ఎదురుగావచ్చి, అతని కుమారుడు బ్రదికి యున్నాడని తెలియజెప్పిరి. 52. ఏ గంటకు వాడు బాగుపడసాగెనని వారిని అడిగినప్పుడు వారు - నిన్న ఒంటి గంటకు జ్వరము వానిని విడిచెనని అతనితో చెప్పిరి. 53. అతని కుమారుడు బ్రదికి యున్నాడని యేసు తనతో చెప్పిన గంట అదే అని తండ్రి తెలిసికొనెను. గనుక అతడును అతని యింటివారందరును నమ్మిరి. 54. ఇది యేసు యూదయనుండి గలిలయకు వచ్చి చేసిన రెండవ సూచక క్రియ.**

**4:46 ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.ఆర్.ఎస్.వి.**

**ఎన్.జె.బి. "ఒక ప్రధాని"**

**ఎన్.కె.జె.వి. "ఒక ఉన్నత వ్యక్తి"**

**టి.ఇ.వి. "ఒక ప్రభుత్వ అధికారి"**

**4:48 "సూచక క్రియలను మహత్కార్యములను చూడకుంటే మీరెంత మాత్రమును నమ్మరు. హేరోదు కుటుంబానికి సంబంధించిన ఒక ప్రభుత్వ అధికారి."** ఇది బలమైన వ్యతిరేఖ భావము కలిగిన మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము. యేసు బహువచనములో ఆ వ్యక్తిని సంభోదించెను. యూదులు సూచక క్రియలను వెదుకుచున్నారు. (2:18; 6:2; 30; మత్తయి 12:38; 16:1). అయితే ఈ హేరొదు సేవకుడు అద్భుతము చూడకుండనే యేసునందు విశ్వాసముంచెను.

**4:50 "ఈ వచనము యోహాను సువార్త సారాంశమును తెలియజేస్తుంది."** యేసునందు విశ్వాసముంచుట, యేసుని మాటలయందు విశ్వాసముంచుట, యేసుని కార్యముల యందు విశ్వాసముంచుట, యేసుని వ్యక్తిత్వమునందు విశ్వాసముంచుట. యేసుని వాగ్ధానము లేకుండానే ఈ వ్యక్తి విశ్వాసము రూఢి అయినది.

**4:53. "అతడును అతని యింటి వారందరును నమ్మిరి"** ఒక వ్యక్తి విశ్వాసము మిగిలిన కుటుంబమంతటినీ ప్రభావితం చేసిన సంఘటనలలో ఇది మొదటిది. కొర్నేలి (అపొ. 10:44-48); లూదియా (అపొ.16:15); ఫిలిప్పి చెరసాల అధిపతి (అపొ. 16:31-34); క్రిస్పు (అపొ.18:8); మరియు సైఫను (1 కొరి. 1:16) కుటుంబమంతయు మార్చబడటము గూర్చి అధిక చర్చ జరిగెను. గాని వారు అందరు వ్యక్తిగతముగా యేసునందు విశ్వాసముంచారు. ఇతరుల విశ్వాసము కూడా మన ఎంపికను ప్రేరేపిస్తుంది.

**చర్చించుకొనుట కొరకు ప్రశ్నలు:**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఈ చర్చించుకొను ప్రశ్నలు పుస్తకంలోని ఈ భాగములోని ముఖ్య విషయాలను గూర్చి ఆలోచించుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచనలు ఇచ్చుటకే గాని ఇవే ఆలోచనలు కావు.

1. యూదయను యేసు ఎందుకు విడిచివెళ్ళెను?
2. యోహాను యూదయ కాలమానమునా లేక రోమా కాలమానమునా ఉపయోగించింది?
3. యేసు సమరయ స్త్రీతో మాట్లాడుట ఎందుకు ప్రాముఖ్యము?
4. 20వ వచనము ఈ దినములలోని క్రైస్తవ వర్గములకు ఎలా సంబంధించగలదు?
5. 26వ లో యేసు చెప్పిన ప్రారంభ వచనమును వివరించుము?
6. గలిలయ వారు నిజమైన విశ్వాసమును ప్రదర్శించారా?

యోహాను – 5

ఆధునిక అనువాదముల వాక్య విభజన

| యు.బి.ఎస్. | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి. | జె.బి. |
|---|---|---|---|---|
| యేసు వద్ద స్వస్థత | బేతస్థ కోనేటి దగ్గర ఒక మనిషి స్వస్థత పొందుట | విశ్రాంతి దినాన కుంటివాడు స్వస్థత పొందుట | కోనేటి వద్ద స్వస్థత | బేతస్థ కోనేటి వద్ద వ్యాధిగల ఒకడు బాగుపడుట |
| 5:1-9ఎ | 5:1-15 | 5:1 | 5:1-6 | 5:1-9ఎ |
| | | | 5:7 | |
| | | | 5:8-9 | |
| 5:9బి-18 | | 5:9బి-18 | 5:9బి-10 | 5:9బి-18 |
| | | | 5:11 | |
| | | | 5:12 | |
| | | | 5:13 | |
| | | | 5:14 | |
| | | | 5:15-17 | |
| | తండ్రి కుమారుని సన్మానించుట | | 5:18 | |
| కుమారుని అధికారం | 5:16-23 | దేవునితో యేసుని సంబంధం | కుమారుని అధికారం | |
| 5:19-29 | | 5:19-24 | 5:19-23 | 5:19-47 |
| | కుమారుని ద్వారా నిత్యజీవం మరియు తీర్పు | | | |
| | 5:24-30 | | 5:24-29 | |
| | | 5:25-29 | | |
| | | యేసునకు దేవునితో గల సంబంధమునకు ఋజువు | | |
| 5:30 | | 5:30 | 5:30 | |
| యేసునకు సాక్షి | 4 రకముల సాక్ష్యము | | | |
| 5:31-40 | 5:31-47 | 5:31-38 | 5:31-40 | |
| | | యేసు ఆయన బహుమానమును తృణీకరించువారిని గద్దించుట | | |
| | | 5:39-47 | | |
| 5:41-47 | | | 5:41-47 | |

**మూడవ పఠన చక్రము (VII పేజి చూడుము)**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 5:1–9.**

**1. అటు తరువాత యూదుల పండగ యొకటి వచ్చెను గనుక యేసు యెరూషలేమునకు వెళ్ళెను. 2.**
**యెరూషలేములో గొఱ్ఱెల ద్వారము దగ్గర, హెబ్రీ భాషలో బేతస్థ అనబడిన యొక కోనేరు కలదు. దానికి అయిదు**
**మంటపములు కలవు. 3. ఆయా సమయాలకు దేవదూత కోనేటిలో దిగి నీళ్ళు కదలించుట కలదు. 4. నీరు**
**కదలింపబడిన పిమ్మట ఎవడు మొదట దిగునో వాడు స్వస్థపడును. గనుక ఆ మంటపములలో రోగులు,**
**గ్రుడ్డివారు, కుంటివారు, ఊచకాలుచేతులు గలవారు, గుంపులుగా పడియుండిరి. 5. అక్కడ ముప్పది ఎనిమిది**
**ఏండ్లనుండి వ్యాధిగల యొక మనుష్యుడుండెను. 6. యేసు, వాడు పడియుండుట చూచి, వాడప్పటికి**
**బహుకాలము నుండి ఆ స్థితిలో యున్నాడని యెరిగి – స్వస్థపడ గోరుచున్నావా అని వాని నడుగగా 7. ఆ రోగి –**
**అయ్యా, నీళ్ళు కదలింపబడినప్పుడు నన్ను కోనేటిలోనికి దించుటకు నాకు ఎవడునులేడు గనుక నేను వచ్చునంతలో**
**మరియొకడు నాకంటే ముందుగా దిగునని ఆయనకు ఉత్తరమిచ్చెను. 8. యేసు–నీవు లేచి నీ పరుపెత్తికొని**
**నడువుమని వానితో చెప్పగా 9. వెంటనే వాడు స్వస్థతనొంది తన పరుపెత్తుకొని నడిచెను.**

**5.1 "పర్ణశాలల పండగ"** అను ఈ పదంను కొన్ని పురాతన గ్రీకు వ్రాతప్రతులు ఒక ప్రత్యేక పండుగను ఈ పండగ గురించి నొక్కి చెబుతున్నాయి. అనేక వ్రాత ప్రతులలో చెప్పబడింది ఏమనగా పండుగ అని మాత్రమే. (పి66, పి 75, ఎ, బి, మరియు డి) ఏటేటా జరుగు ప్రాముఖ్యమైన పండగలు కలవు. అవి నిరంతరం కొనసాగును (తేది 23వ॥అ॥) అవి ఏమనగా 1.పస్కాపండుగ 2.పెంతుకోస్తు పండుగ 3.పర్ణశాలల పండగ మొ॥లగు.ఈ పస్కా యేసుని గురించి సూచించునట్లయితే, మూడింటికి బదులు నాలుగు సం॥ల బహిరంగ పరిచర్య చేసినట్లు ( 2:3.23; 6:4; 12:1) ఈ పస్కా పండగ సంప్రదాయ ప్రకారము యేసు యోహాను చేత బాప్తిస్మం తీసుకొనిన తరువాత తన మూడు సం॥ల బహిరంగ పరిచర్య తరువాత జరిగింది.యోహాను సువార్తలో తెలుపబడినట్లుగా పస్కాపండగలు సంఖ్యల ద్వారా నిశ్చయించబడ్డాయి.

**5:2 "గొఱ్ఱెల ద్వారం"** (ఈ గొఱ్ఱెల ద్వారం) ఇది యోర్దానుకు తూర్పుగాను గలిలయా సముద్రంనకు ఈశాన్యముగా నున్నది.ఈ విషయం మనము నెహెమ్యా గ్రంథంలో యెరూషలేము పట్టణ గోడలను మరల పునరావృతం చేయుట కనిపిస్తుంది.

▣ **ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.కె.జె.వి. "లో ఈ కోనేరు హెబ్రీ భాషలో బేతస్థ అని పిలవబడును."**

**ఎన్.ఆర్.ఎస్.వి. "హెబ్రీభాషలో "బెత్ + జెతా" అని పిలువబడింది.**

**టి.ఇ.వి. "హెబ్రీ భాషలో బేత్సయిదా అని పిలువబడింది.**

**ఎన్.జె.బి. "లో హిబ్రులో బెతస్థా" హెబ్రీ భాషలో బేత్సయిదా అని పిలువబడింది.**

ఈ కోనేరు అను పదంనకు అనేకమైన ఇతర భావర్థాలున్నాయి. "జోసెపస్" జెరూషలేమ్‌లోని ఈ భాగాన్ని బెత్సయిదా అని పిలిచాడు. గ్రీకు భాషలో కూడా ఇది బెత్రయిదా అని పిలువబడింది. మరియు మరోలా కూడా పిలవచ్చు "బెత్సయిదా" కుమరామ్ కాపల్ ప్రతులలో బెతస్థ అని పిలువబడింది. అనగా బెస్తల పల్లె అని అర్థం! కృపగల గృహం (కరుణ) లేదా రెండంతల ఐశ్వర్యపు ఇల్లు. నేటి దినంలలో దీనిని సెయింట్ అనే యొక్క కొలనుగా పిలుస్తారు.

**5:4 (3బి–4)** ఈ వచనం ప్రకారం చూస్తే బైబిల్ నిఘంటువు ఈ క్రొత్త అర్థంను యిస్తుంది. ఆ కోనేరు దగ్గర అన్ని రోగాలు కలవారు ఉన్నారు. 2. ఎందుకు ఈ మనిషి చాలా కాలంనుండి అక్కడ పడియున్నాడు. మరియు 3. ఎందుకు ఈ మనిషి మరొకరి సహాయం ద్వారా అయినా ఆ కోనేటిలో మునగాలి అనుకున్నాడు? నిజానికి ఇది ఒక యూదుల కల్పనా కథలాంటిది. ఇది యోహాను సువార్తలోని భాగం కాదు. ఈ బలమయిన ఆలోచనకు ఒక ఋజువు ఉంది. 1. ఇది ఈ విధంగా ప్రతులలో లేదు. పి66, పి75, బి.సి.డి.; 2. క్రొత్త గ్రీకు ప్రతులలో ఇది ఒక నక్షత్ర గుర్తుతో 20కి పైగా చూపిస్తూ ఇవి నిజమయిన భాగం కాదని సూచించబడ్డాయి. 3. ఈ చిన్న వచనంలో పలురకాలైన యోహాను మాటలు కాని విషయాలను వ్రాసారు. ఈ విషయాన్ని పురాతన గ్రీకు ప్రతులలో చేర్చబడ్డాయి. ఎ,సి,కె మరియు ఎల్. అంతమాత్రమే కాకుండా ఇది సుమారుగా క్రీ.శ.180 "డైయిట్రిసన్'ı' అనే గ్రంథంలో వ్రాయబడింది. మరియు క్రీ.శ. 200సం॥ల తరువాత "తెరూయన్" వ్రాతలలో కూడా చేర్చబడింది. ఆంబ్రోస్, క్రిసోస్థమ్ మరియు సిరిల్ అనువారు వీటిని చేర్చారు. ఇది దానియొక్క పురాతన ఆచార వ్యవహారాలను తెలియజేస్తుంది. కాని అసలైన ప్రేరణ సువార్తలో మాత్రమే కాదు కె.జె.వి., ఎన్.ఎ.ఎస్.బి. లలో (1995) ఇది చేర్చబడింది. మరియు ఎన్.కె.జె.వి, కాని ఎన్.ఆర్.ఎస్.వి. లో మరియు ఎన్.ఐ.వి.లో తీసివేయబడింది.

**5:5 ఎందుకు యేసు మనకి తెలియని వ్యక్తిని ఎన్నుకున్నాడు?** ఈ వ్యక్తి విషయంలో చిన్న విశ్వాసం కొరవడింది. యేసు ప్రత్యక్షంగా యూదుల అధికారులతో ముఖాముఖి కలయికను ప్రారంభించుటకు ప్రయత్నిస్తున్నాడు. ఇది ఆయన మెస్సీయ అని (రాబోవువాడని) ఆయన గూర్చి నొక్కి చెప్పుటకు ఇది ఓ అవకాశం కల్పించింది. మెస్సీయలో ఈ భాగము (35:6) మెస్సీయ సంబంధమైన స్వస్థతలకు సంబంధం కలిగిఉన్నది.

**5:8 "లేచి నీ పరువు ఎత్తుకొని నడువుము"** ఇది ఒక బలమైన ఆజ్ఞ 1. ప్రస్తుతము జరుగుచున్న ఒక త్రోసిపుచ్చజాలని ఒక పని. 2. ఏదో ఒక కాలములో త్రోసిపుచ్చజాలని; మరియు 3. మరియొక ప్రస్తుతము జరుగుచున్నది, త్రోసిపుచ్చజాలని పని ఇక్కడ జరుగుతుంది. ఈ వ్యక్తి పడుకొనుటకు ఉపయోగించే వస్తువు ఒక మెత్తని గుడ్డతో తయారుచేయబడిన ఒక తుంగ చాపలాంటిది. ఇక్కడున్న రోగులందరు కుంటివారు, మరియు పక్షవాతం కల్గినవారు. ఆ దినము జనము కిక్కిరిసినట్లుగా పడివుండెడివారు (మార్కు. 2:9, 9, 11, 12; అపో॥కా॥ 9:33).

**ఎన్.ఎ.ఎస్.బి. ప్రస్తుత తర్జుమా (5:9–18)10.**

> **ఆ దినము విశ్రాంతి దినము గనుక యూదులు – ఇది విశ్రాంతి దినము గదా; నీవు నీ పరుపెత్తుకొన తగదే అని స్వస్థత నొందువానితో చెప్పిరి. 11. అందుకు వాడు – నన్ను స్వస్థపరిచినవాడు – నీ పరుపెత్తుకొని నడువమని నాతో చెప్పెననెను. 12. వారు – నీ పరుపెత్తికొని నడువుమని నీతో చెప్పినవాడెవడని వానిని అడిగిరి. 13. ఆయన ఎవడో స్వస్థతనొందినవానికి తెలియలేదు; ఆ చోటను గుంపు కూడియుండెను గనుక యేసు తప్పించుకొనిపోయెను. 14. అటు తరువాత యేసు దేవాలయములో వానిని చూచి – ఇదిగో స్వస్థతనొందితివి; మరి ఎక్కువ కీడు నీకు కలుగకుండునట్లు ఇకను పాపము చేయకుమని చెప్పగా 15. వాడు వెళ్ళి, తన్ను స్వస్థపరచినవాడు యేసు అని యూదులకు తెలియజెప్పెను. 16. ఈ కార్యములను విశ్రాంతి దినమున చేసినందున యూదులు యేసుని హింసించిరి. 17. అయితే యేసు – నా తండ్రి యిదివరకు పనిచేసియున్నాడు, నేనును చేయుచున్నానని వారికి ఉత్తరమిచ్చెను. 18. ఆయన విశ్రాంతి దినాచారము మీరుట మాత్రమేగాక, దేవుడు తన సొంత తండ్రి అని చెప్పి, తన్ను దేవునితో సమానునిగా చేసికొనెను. గనుక ఇందు నిమిత్తమును యూదులు ఆయనను చంపవలెనని మరి ఎక్కువగా ప్రయత్నముచేసిరి.**

**5:9 "ఇది ఒక విశ్రాంతి దినము"** అక్కడ ఆ మనుష్యుడు స్వస్థత పొందినందుకు యూదా మతాధికారులు కనీసం

సంతోషించలేదు కాని యేసు విశ్రాంతి దినాన ఆ ఆచారమును ఉల్లంగించాడని వారు ఆయన వైపు చూస్తు విభ్రాంతి చెంది కలత పడ్డారు. వ.18 మత్తయి. 7:1–23 యేసు విశ్రాంతి దినాన స్వస్థపరచుటను రెండు విధాలుగా వర్ణించవచ్చు. 1. ఆయన ప్రతి దినం స్వస్థపరిచేవాడు, కాని విశ్రాంతిదినాన స్వస్థలను గూర్చి వివాదస్పదమయిన జగడములు వస్తుండేవి లేక 2. ఆయన మతాధికారులతో వేదాంతపరమైన సంభాషణ కోసం ఒక అవకాశముకై ఇటువంటి విషయములకు సమయాన్ని ఎన్నుకున్నారు.

యేసు తరచుగా విశ్రాంతి దినాన స్వస్థత పరిచేవాడు (మత్తయి 12:9–14; మార్కు. 1:29–31; 3:1–6; లూకా 6:6–11; 14:1–6 యెహా 5:9–18; 9:14) యేసు విశ్రాంతి దినాన దయ్యాలను వెళ్ళగొట్టాడు. (మార్కు 1:21–28); లూకా 13:17; విశ్రాంతి దినాన శిష్యులు భోజనం చేయుటను సమర్థించాడు. మత్తయి. 12:1–9; మార్కు 2:23–28; లూకా 6:6–15) యేసు విశ్రాంతి దినాన సమాజ మందిరంలో వివాదాస్పదమయిన విషయాలను తర్కిస్తుండేవాడు (లూకా 4:16–30; యోహా 7:14–24)

**5:13 "యేసు తప్పించుకొనిపోయెను"** అక్షరాల దీని అర్థం "తలను ఒక ప్రక్క వంచటం". ఆ దినములలో యేసు ఒక సాధారణమైన యూదుడు వలె ఉండువాడు. ఆయన జనసమూహములో ఒక వ్యక్తిగా కలిసిపోయేవాడు.

▣ **5:14 ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.ఆర్.ఎస్.వి.**

**ఎన్.జె.బి. "ఇక మీదట పాపం చేయకుము"**

**ఎన్.కె. జె.వి "పాపం చేయకుము"**

**టి.ఇ.వి. "గనుక పాపం చేయుట మానివేయుము"**

ఇది నెగెటివ్ పార్టికల్‌తో కూడిన ప్రజంట్ యాక్టివ్ ఇంపెరిటీవ్. తరచుగా దీని భావము ఇంతకు మునుపు ఆరంభమై జరుగుచుండిన పనిని ఆపేయమని దీని భావము. కానీ ఇక్కడ దీని భావము ఆ విధంగా లేదు. యూదా వేదాంత పండితుల ఉద్దేశ్యం ప్రకారము వ్యాధికి కారణం పాపము(యాకోబు 5:14). ఇక్కడ పుట్టుగుడ్డివాడితో యేసు సంభాషణలో అగుపడుతున్న విధంగా అన్ని వ్యాధులు పాపం వలన వచ్చినవి ఇది వివరించటం లేదు (యోహాను మరియు లూకా 13:14లో యేసు చెప్పిన మాటలలో చూడగలం.

యేసు ఇంకను ఈ మనిషి యొక్క ఆత్మీయ జీవితం గూర్చి చర్చిస్తున్నాడు. మన మనులు మన హృదయం పైన మరియు విశ్వాసం పైనా ప్రతిబింబింప చేస్తాయి. బైబిల్ పరమైన (వేదాంత పరమైన) విశ్వాసము రెండు విధములుగా పని చేస్తుంది. ఒకటి కర్త, రెండు కర్మిణి, మరియు విశ్వాసము, క్రియ, నేటి దినాలలో సంఘంలో శారీరక స్వస్థతలపై ఒక రకమైన ప్రాముఖ్యత ఏర్పడుతుంది. దేవుడు ఇంకను నిశ్చయంగా స్వస్థత పరుచును కాని దైవికమైన స్వస్థత మనిషి యొక్క ఆత్మీయ జీవిత విధానములోను మరియు ప్రాధాన్యతలలోను ఒక రకమైన మార్పును తీసుకొనుంటే ఇక్కడ ఒక మంచి ప్రశ్న తలెత్తుచున్నది. ఎందుకు నీవు స్వస్థత పొందగోరుచున్నావు?

**5:15 "ఆ మనుష్యుడు (వాడువెళ్ళి) పోయి, యూదులకు చెప్పెను"** వాడు పోయి యూదా అధికారులకు ఎందుకు ఆ విధంగా చెప్పాడు అన్న విషయాన్ని గూర్చి సరియైన కారణం తెలియరాలేదు. కాని ఇది మాత్రం ముందు ఆలోచన లేని విధంగాను కనిపిస్తుంది. ఈ కొద్దిపాటి పని ఎల్లప్పుడు విశ్వాసంలో ప్రారంభమయ్యేది కాదని అలాగే విశ్వాసంతో అంతమయ్యేది కాదని సూచిస్తుంది.

**5:17 "నా తండ్రి ఇది వరకు పనిచేయుచున్నాడు. నేనును పనిచేయుచున్నాను."** ఇది రెండునూ వర్తమాన కాలపు మధ్యస్థ సూచనలు. దేవుడు విశ్రాంతి తీసుకొనడు తీసుకొనలేదు. నిజముగా చెప్పవలెననిన ఇది దేవునితో తనకు కలిగిన సంబంధమునకు యేసు సాక్ష్యము (వ. 19–29).

యూదుల ఏక దేవతారాధనను గురించిన తలంపు ఈ లోకములో జరిగిన సంఘటనలకు కారణాల వివరణను అభ్యాస పూర్వకముగా వ్యక్తపర్చబడింది. (ద్వితి. 6:4) (న్యాయా. 9:23; యోబు 2:10; ప్రస. 7:14; యెష. 45:7; 59:16; విలా.

3:33-38; ఆమో. 3:6) ఈ కార్యములన్నియు నిశ్చయము ఒకే ఒక్కడైన. సత్యుడైన దేవుడు. యేసు దేవుని యొక్క రెండు విధములైన కార్యములను (కర్తృత్వములను) రూఢి పర్చునప్పుడు దైవ సంబంధమైన రెండు కర్తృత్వములను రెండు విధములైన పనులను ఆయనకు ఆపాదించాడు. ఇది త్రిత్వ సంబంధమైన సమస్య. ఒకే దేవుడు, కాని మూడు వ్యక్తిగత ప్రత్యక్షితలు (మత్త 3:16-17; 28:19; యోహాను 14:26; అ.కా. 2:33-34; రోమా. 8:9-10; 1కొరి. 12:4-6; 11కొరి. 1:21-22; 13:14; గల. 4:4; ఎఫె 1:3-14; 2:18; 4:4-6; తీతు. 3:4-6; 1పేతు. 1:2)

**5:18. "ఈ కార్యములను విశ్రాంతి దినమున యూదులు యేసును హింసించిరి."** రెండు కారణములను బట్టి యూదులు యేసును చావవలెననుకొనిరి. (1) ఆయన బహిరంగముగా సబ్బాతును గురించిన సాంప్రదాయాన్ని (తాల్మూద్) మరియు (21) ఈ మాటల ద్వారా యేసు తనను దేవునితో సమానుడుగా చేసుకొనెను. (8:58-59) 10:33; 19:7).

**5:19, 24, 25. "నిశ్చయముగా"** అక్షరార్ధముగా దీని భావము ఆమేన్, ఆమేన్, ఆమేన్ అనుమాట హెబ్రీ భాష నుండి తర్జుమా చేయబడినది. దీని అసలు భావము నమ్మకత్వము. సత్యమును రూఢిపర్చుటకు వాడుకలోనికి వచ్చింది. యేసు మాత్రమే తన మాటల ఆరంభంలో ఈ మాటను వాడుట సాధారణము. యేసు ప్రాముఖ్యమైన సంభాషణలకు ముందుమాటగా ఆమేన్ వాడియున్నాడు. యోహాను తన సువార్తలో ఈ మాటను వరుసగా రెండు పర్యాయాలు వాడినట్లు వ్రాసాడు. ప్రత్యేక అంశము : ఆమేన్ 1:51లో చూడుము.

**5:19 "కుమారుడు"** తరువాత వచ్చు కొన్ని వచనాలలో ఈ పదాన్ని వేదాంతపరమైన ప్రాముఖ్యతలో మరలా మరలా వాడియుండెను. ఈ చిన్న సందర్భములో ఈ పదము 8 పర్యాయములు వాడబడింది. ఈ విధంగా వాడుట దేవునితో తనకు గల ప్రత్యేకమైన సంబంధమును చూపిస్తూ తనకు గల దేవుని కుమారుడు మరియు మనుష్యకుమారుడు అను పేర్లను ప్రతిబింబించాయి.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 5:19-23.**

**19. కాబట్టి యేసు వారికి ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను – తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియూ చేయనేరడు; ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును అలాగే చేయును. 20. తండ్రికుమారుని ప్రేమించుచు, తాను చేయువాటి నెల్లను ఆయనకు అగపరచుచున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మరియు మీరు ఆశ్చర్య పడునట్లు వీటికంటే గొప్ప కార్యములను ఆయనకు అగపరచును. 21. తండ్రి మృతులను ఏలాగు లేపి బ్రతికించునో అలాగే కుమారుడును తనికిష్టము వచ్చిన వారిని బ్రతికించును. । 22. తండ్రి యెవనికి తీర్పు తీర్చుడు గాని 23. తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘనపరచవలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించియున్నాడు; కుమారుని ఘనపరచవలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించి యున్నాడు; కుమారుని ఘనపరచనివాడు ఆయనను పంపిన తండ్రిని ఘనపరచడు.**

**5:19"తనంతట తాను ఏదియు చేయనేరడు:** సాధారణంగా క్రొత్త నిబంధన గ్రంథము యేసుని విరుద్ధమైన రీతిలో వెలిబుచ్చుచున్నది. క్రింది వచనాలలో ఆయన తండ్రితో కూడ ఉన్నాడు. (1:1; 5:8; 10:30, 34-38; 14:9-10; 20:28) మిగిలిన వచనాలలో ఆయన తండ్రికి వేరుగా ఉన్నాడు. (1:2, 14, 18; 5:19-23; 8:28; 10:25, 29; 14:10, 11, 12, 13, 16; 17:1-2). కొన్ని సందర్భాలలో ఆయన దేవుని సేవకుడుగా ఉన్నాడు. 5:20, 30; 8:28; 12:49; 14:28; 15:10, 19-24; 17:18). బహుశా ఇది ఆయన సంపూర్ణ దైవత్వము కలవాడనియు అయినప్పటికినీ దేవునికి వేరుగాను, వ్యత్యాసముగాను దైవ ప్రత్యక్షతయని తెలియజేయుటకై యుండవచ్చును. జాన్ రేమండ్ ఇ. బ్రౌన్ ప్రచురించిన "ద జెరోమ్ బిబ్లికల్ కామెంటరీలో ఒక మంచి విషయాన్ని ప్రస్తావించబడింది.

యేసు తన మానవ స్వభావాన్ని గురించి ప్రస్తావించిన మాటలను ఆధారముగా చేసుకొనుట ద్వారా దేవునితో సమానుడు అను తలంపు తీసివేయబడకూడదు... ఆలాగు చేసి యెడల యోహాను యొక్క క్రీస్తును గూర్చిన తలంపు కూడా కానరాకుండా పోతుంది. దానికి బదులుగా యేసు, తాను, దేవునితో కలసి పని చేయుట విప్లవాత్మకంగా దేవుని లక్షణాలు కలవాడననియు, 16:12 మొదలు కొన్ని వచనాలు చూచిన యెడల పరిశుద్ధాత్మకు కుమారునితో సంబంధము కలదనియు చెప్పుచున్నాడు.

అయితే ఈ పుస్తకమంతటిలో ఏ ఒక్క చోట కూడా త్రిత్వమనునది వేరొక వేదాంత వాదముగా పరిగణింపబడలేదు: అది నిత్యము రక్షణకు ఆవశ్యకమైన మూల స్థంభముగా పరిగణింపబడింది.

**"తండ్రి ఏది చేయుట కుమారుడు చూచునో అదే తప్ప"** మానవ జాతి తండ్రిని ఎన్నడును చూడలేదు. (యోహాను వ.37 మరియు 1:18) కాని కుమారుడు సన్నిహిత స్నేహమును మరియు వ్యక్తిత్వమును మరియు అతని యొక్క ప్రస్తుత జ్ఞానమును. తనవని హక్కుతో చెప్పుచున్నాడు.

▣ **"తండ్రి వేటిని చేయునో, వాటినే కుమారుడును అలాగే చేయును"** మనుష్య స్వభావము గల యేసు యొక్క క్రియలలోనూ, భోదలలోనూ, స్పష్టంగా అదృశ్యమైన దేవుని స్వభావం కనిపిస్తుంది. (కొలస్సీ 1:12; హెబ్రీ 1:3)

**5:20 "తండ్రి కుమారుని ప్రేమించుచు, తాను చేయువాటినెల్లను ఆయనకు అగుపరుచుచున్నారు"** ఇది రెండు రకాల అర్థాన్ని ఇస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న పని గూర్చి మాట్లాడుచున్నది. ప్రేమ అనే పదము "ఫీలియో" అన్న గ్రీకు పదము నుండి వచ్చింది. దీనిని మరో విధంగా కూడా ఆలోచించవచ్చు. ఏమి అనగా యోహాను 3:35 ప్రకారము చూస్తే "అగాపే" అను పదంతో పోల్చవచ్చు. కోయినో గ్రీకులో ప్రేమ అనే పదానికి ఈ రెండు పదాలు పర్యాయపదాలు.

▣ **"గొప్ప కార్యము"** ఈ సందర్భము మరణము నుండి పైకి లేపుట. యోహాను 5:21, 25-26 మరియు తీర్పుచేయుట సూచిస్తుంది. (22, 27).

**5:21 "తండ్రి మృతులను ఏలాగు లేపి బ్రతికించునో అలాగే కుమారుడు : (ద్వితి 32:39)** పాత నిబంధన గ్రంథములో యెహోవా మాత్రమే జీవమును అనుగ్రహించగలడు. అయితే యెహోవా ఏ విధంగా జీవము అనుగ్రహించగలడో అదే విధంగా యేసు మృతుల నుండి లేపగలడు అనునది సత్యం, యోహాను 5:26 (కొరింథి 5:17. కొలస్సీ 1:13) యేసు నిత్య జీవనము అనుగ్రహించుట అను విషయం రాబోయే కాలంలో శారీరకమైన నిత్యజీవము అనుగ్రహించును అన్నదానికి సరిపోల్చబడింది. వ. 26 (1థెస్స. 4:13-18).

**5:22** బలమైన రెండు వ్యతిరేఖ మరియు ఖచ్చితమైన క్రియా రూపములు కుమారునికి తీర్పు అప్పగింపబడింది అను సత్యాన్ని నొక్కి చెప్పుచున్నవి (5:27; 9:39; అ.పొ. 10:42; 17:31, 2తిమో 4:1; 1. పేతు 4:5) ఇక్కడ ఈ వచనాలలో మధ్య కన్పించుచున్న వ్యతిరేఖత మరియు 13:17 ఈ కడవరి దినాలలో యేసు ఎవరికీ తీర్పు చేయడెనియు, మనుష్యులే ఒకరికొకడు తీర్పు చేసుకొందురనియు వివరించుచున్నవి. యేసు యొక్క పరలోకపు తీర్పు (అవిశ్వాసులు) పైన లేదా ఒక మనిషి జీవితం పైన యేసును అంగీకరించటాన్ని బట్టి గాని వ్యతిరేకించడం బట్టి ఆధారపడి వుంటుంది.

**5:23 "అందరును కుమారుని ఘనపరచ వలెనని"** "ఫిలిప్పి 2:9-11 అందరికిని" ఈ అందరికినీ అనే పదమును కలుపుకొని చూస్తే పరలోకపు తీర్పు అందరికినీ అని ప్రతిస్పందిస్తుంది.

కుమారుని ఘనపరచనివాడు, ఆయనను పంపిన తండ్రిని ఘనపరచడు" ఈ వాక్యము (1 యోహా 5:12)లో ఉన్న వాక్యంతో చాలా దగ్గర పోలికలను కలిగి ఉంది అని చెప్పుటకు ఎటువంటి సందేహం లేదు. అతని కుమారుని ఎరుగనివాడు. మరియు అదేవిధంగా కుమారుని ఘనపరచనివాడు లేక స్తుతించనివాడు, తండ్రిని కూడ ఘనపరచలేడు (లేక) స్తుతించలేడు.

**ఎన్.ఎ.ఎస్.బి. ప్రస్తుత (తర్జుమా) 5:24-29**

**24. నా మాట విని నన్ను పంపినవాని యందు విశ్వసముంచువాడు నిత్యజీవముగలవాడు; వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవములోనికి దాటియున్నాడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. 25. మృతులు దేవుని కుమారునిశబ్దము విను గడియ వచ్చుచున్నది. ఇప్పుడే వచ్చియున్నది; దానిని వినువాడు జీవింతురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. 26. తండ్రి యేలాగు తనంతటతానే జీవముగలవాడై యున్నాడో అలాగే కుమారుడును తనంతటతానే జీవము గలవాడై యుండుటకు కుమారునికి అధికారము అనుగ్రహించెను. 27. మరియు ఆయన మనుష్యకుమారుడు గనుక తీర్పు తీర్చుటకు (తండ్రీ) అధికారము అనుగ్రహించెను. 28. దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాదులలో నున్న వారందరూ ఆయన**

**శబ్దము విని 29. మేలు చేసినవారు జీవపునరుత్థానమునకును కీడుచేసినవారు పునరుత్థానమునకును బయటకు వచ్చెదరు.**

**5:24 "నిశ్చయముగా"** (యోహాను 5:25, వ. 25) దీని ప్రకారం యేసు యొక్క అపూర్వమైన రెండింతల రెట్టింపైన జీవిత విశేషపరిచయం ఈ బావగర్భితమైన వాక్యభాగంలో ఇమిడి వుండి. యోహా. 1:51) చదవండి.

▣ **"ఈ నామాటలు విని నన్ను పంపిన వానియందు విశ్వాసముంచువాడు"** ఇక్కడ మూడు రకములైన ప్రస్తుతపు పనితో కూడిన మాటలకు సంబంధించిన విషయాలు గలవు. కుమారుని యందు విశ్వాసముంచుట ద్వారా తండ్రియందు విశ్వాసముంచిన విషయం నొక్కి చెప్పబడింది. (యోహాను 5:9-12). సమదృక్పధ సువార్తలలో నిత్యజీవమనునది విశ్వాసము ద్వారా పొందదగిన భవిష్యత్ కార్యము కానీ యోహాను సువార్త దీనిని వర్తమానమందు జరుగు కార్యము. "వినుట" అను ఈ పదం హెబ్రీ పదమైన "షెమా" అను పదాన్ని ప్రతిబింబించుచున్నది. భావం విధేయత చూపుట (ద్వితి 6:4).

▣ **"నన్ను పంపినవాడు" "అపోస్తల్లో"** అనే (ఒరీస్ట్ యాక్టివ్ పార్టిస్‌పుల్) ఈ పదం "అపోస్టల్" అనే మూల పదం నుండి వచ్చింది (వ 36-37) ఇది రబ్బీల ఉపయోగించబడింది) అనగా దీని అర్థం "ఒక నియమింపబడిన పనికి అధికారపూర్వకమైన ప్రతినిదిగ పంపిబడిన వాడని" అర్థం. యోహాను సువార్తలో ఈపదం తరుచుగా ఉపయోగించబడింది. కాబట్టి తండ్రి తన కుమారుని అతనియొక్క ప్రతినిదిగా పంపిస్తున్నాడు (4:34).

**ప్రత్యేక అంశము : పంపుట (అపోస్తలో)**

ఇది సాధారణంగా పంపుట అను పదానికి వాడబడే గ్రీకు పదము అనగా (apostell) ఈ పదమునకు అనేక వేదాంతపరమైన ఉపయోగములున్నవి. డి. అధికారిక కార్యకలాపాల నిమిత్తము ఒక వ్యక్తి మరియొక వ్యక్తిని పంపుట. ఆంగ్ల భాషలోని అంబాసిడర్‌కు ఇది సమానము (11 కొరి. 5:20)

ఇ. యేసు తండ్రి వలన పంపబడినవాడు అని చెప్పుటకు సువార్తికులు పదాన్ని తరచుగా వాడిరి. యోహానులో మెస్సయ్యను చూపించుటకు ఈ పదము వాడబడింది. (మ. 10:40; 15:24; మార్కు 4:37; లూకా. 9:48; మరియు ప్రత్యేకంగా యోహాను. 4:34; 5:24, 30, 36, 37, 38; 6:29, 38, 39, 40, 57; 7:29; 8:42; 10:36; 14:42; 17:3, 8, 18, 21, 23, 20:21) యేసు శిష్యులను పంపిన విషయంలో ఈ పదము వాడబడింది. యోహాను 17:18; 20:21).

ఎఫ్. క్రొత్త నిబంధన గ్రంధములో ఇది శిష్యులకు వాడబడింది.

1. 12 మంది శిష్యుల సమూహము. (లూకా. 6:13; అ.కా. 1:21-22)
2. అపోస్తలుల తోటి పనివారు, సహాయ పనివారు.
    - ఎ. బర్నబాసు (అ.కా. 14:4, 14)
    - బి. ఆంద్రోనికస్ మరియు యూనియ (రో.16:7)
    - సి. అపోల్లో. (1 కొరి. 4:6-9)
    - డి. యేసు సహోదరుడనబడిన యాకోబు (గల. 1:19)
    - ఇ. సిల్వానస్ మరియు తిమోతి. (1 థెస్స. 2:6)
    - ఎఫ్. బహుశా తీతు (11కొరి. 6:23)
    - జి. బహుశ ఎఫఫ్రోదియ (ఫిలి. 2:25)
3. సంఘములో నిత్యము కొనసాగుచున్న తలాంతు (1కొరి. 12:28, 29; ఎఫె. 4:11)

జి. పౌలు తన పత్రికలలో యేసు రాయబారిగ తన అధికారమును చూపించుటకు వాడియున్నాడు. (రోమా. 1:1;

1కొరి. 1:1; గల. 1:1; ఎఫె. 1:1; 2కొరి. 1:1; 1తిమో. 1:1; 2తిమో 1:1; తీతు. 1:1) ముఖ్యంగా యోహాను గ్రంథములోను వివరించబడింది.

**5:29** పరిశుద్ధ గ్రంథము చెడ్డవారి మరియు నీతిమంతుల యొక్క పునరుద్ధానం గురించి మాట్లాడుతుంది. (దానియేలు 12:2), మత్తయి 25:46, అపో 24:15) బైబిల్ గ్రంథంలో చాలా వరకు నీతి మంతుల పునరుద్ధానం మాత్రమే నొక్కి చెబుతుంది. (యోబు 19:23-29; యెషయా 26:19; యోహా 6:39-40, 44, 54; 11:24-25; 1కొరి 15:50-58) ఈ పునరుత్థానం అనేది క్రియలను ఆధారం చేసుకుని ఉండదు, కాని విశ్వాసులు యొక్క జీవిత విధానాన్ని బట్టి లేక జీవనశైలిని బట్టి తీర్పు ఉంటుంది. (మత్తయి 25:31-46 గలతీ 5:16-21) దేవుని యొక్క మాటలో మరియు ప్రపంచంలో ఒక సాధారణ సూత్రం ఉంది. అది ఏమనగా మనుష్యులు ఏమి విత్తుతారో అదే కోస్తారు. (సామెత 11:24-25 గలతీ 6:6) లేక పాతనిబంధనలో ఉన్నది ఉన్నట్లుగా చెప్పబడిన విషయం ఏమనగా దేవుడు మనుష్యులను వారివారి క్రియల ప్రకారము బదులుచేయును లేక ప్రతిఫలము ఇచ్చును. (కీర్తన. 24:12, మత్త 24:12, మత్త 16:27 రోమా 1కొరింథి 3:8 ఎఫెసీ 6:8, 2.కొరింథి 5:10 మరియు కొలస్సీ 3:25)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 5:30**

**30. నాఅంతట నేనే ఏమియూ చేయలేను; నేను వినిన దానిని బట్టి తీర్పు తీర్చుచున్నాను. నా తీర్పు న్యాయమైనది. నన్ను పంపినవాని చిత్త ప్రకారమే చేయ గోరుదును గాని నా యిష్ట ప్రకారము చేయగోరను గనుక నా తీర్పు న్యాయమైనది.।**

**5:31** యేసు దేవుని యొక్క స్వరూపమై (ప్రతిబింబం) తండ్రికి లోబడి నమ్రత (అణకువ) గల వ్యక్తిగా ఉన్నాడు. 19వ వచనం ప్రకారం ఈ బలమైన (విధేయత) దేవునికి లోబడేతత్వాన్ని చూపిస్తుంది. కుమారుడు తనంతట తాను ఏదియూ చేయనేరడు. దీని అర్థము కుమారుడు తక్కువైన వాడని భావం చెప్పట్లేదు కాని త్రిత్వమును, తండ్రి కుమారుడు మరియు పరిశుద్ధాత్మలు ముగ్గురు మధ్య ఉన్న వ్యక్తిత్వాలకు సంబంధించిన విమోచనాత్మకమైన ఒక పనికోసము త్రిత్వములో ఒక ప్రతినిధిగా పంపబడినాడని అర్థము.

**ఎన్.ఎ.ఎస్.బి. ప్రస్తుత తర్జుమా (5:31-47)**

**31. నన్ను గూర్చి నేను సాక్ష్యము చెప్పుకొనిన యెడల నా సాక్ష్యము సత్యముకాదు. 32. నన్ను గూర్చి సాక్ష్యమిచ్చు వేరొకడు కలడు; ఆయన నన్ను గూర్చి యిచ్చుసాక్ష్యము సత్యమని యెరుగుదును. 33. మీరు యోహాను నొద్దకు (కొరకు) పంపితిరి; అతడు సత్యమునకు సాక్ష్యమిచ్చెను. 34. నేను మనుష్యులవలన సాక్ష్యమంగీకరింపను గాని మీరు రక్షింపబడవలెనని యీ మాటలు చెప్పుచున్నాను. 35. అతడు మండుచు ప్రకాశించుచున్న దీపమైయుండెను. మీరతని వెలుగులో ఉండి కొంతకాలము ఆనందించుటకు ఇష్టపడిరి. 36. అయితే యోహాను సాక్ష్యముకంటే నాకెక్కువైన సాక్ష్యము కలదు; అదేమనిన, నేను నెరవేర్చుటకై తండ్రి యే క్రియలను నీకిచ్చియున్నాడో, నేను చేయుచున్న ఆ క్రియలే తండ్రి నన్ను పంపియున్నాడని నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నది. 37. మరియు నన్ను పంపిన తండ్రియే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చు చున్నాడు. మీరు ఏకాలమందైనను ఆయన స్వరము వినలేదు; ఆయన స్వరూపము చూడలేదు. 38. ఆయన ఎవరిని పంపెనో ఆయనను మీరు నమ్మలేదు గనుక మీలో ఆయన వాక్యము నిలిచియుండలేదు. 39. లేఖనములయందు మీకు నిత్యజీవము కలదని తలంచచు వాటిని పరిశోధించుచున్నారు, అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి. 40. అయితే మీకు జీవము కలుగునట్లు మీరు నాయొద్దకు రానొల్లరు. 41. నేను మనుష్యులవలన మహిమ పొందువాడనుకాదు. 42. నేను మిమ్మును ఎరుగుదును; దేవుని ప్రేమ మీలో లేదు. 43. నేను నాతండ్రి నామమున వచ్చియున్నాను; మీరు నన్ను అంగీకరింపరు; మరియొకడు తన నామమును వచ్చినయెడల వానిని అంగీకరింతురు, 44. అద్వితీయ దేవునివలన వచ్చు మెప్పునుకోరిన యొకనివలన ఒకడు మెప్పుపొందుచున్న మీరు ఏలాగు నమ్మగలరు? నేను తండ్రి యొద్ద మీమీద నేరము మోపుదునని తలంచుకుడి; 45. మీ**

**రాశ్రయించుచున్న మోషే మీమీద నేరము మోపును. 46. అతడు నన్ను గూర్చి వ్రాసెను గనుక మీరు మోషేను నమ్మినట్లు అయినా నన్నును నమ్ముదురు. 47. మీరతని లేఖనముల నమ్మినయెడల నామాటలు ఏలాగు నమ్ముదురు.**

**5:31** పాత నిబంధన గ్రంథములో ఏదైనా ఒక విషయాన్ని నిర్ధారించుటకు రెండు సాక్ష్యాలు లేక ఇద్దరు సాక్ష్యులు అవసరమై ఉన్నారు (సంఖ్య 35:30 ద్వితీ 19:15). అదే విధంగా ఈ భాగములో యేసు తన గురించి 5 గురు సాక్ష్యులను తెలియజేస్తారు. 1. తండ్రియైన దేవుడు (వచ. 32:37) 2. బాప్తీస్మమిచ్చు యోహాను (వ. 33) (1:19-51) 3. యేసు యొక్క సొంత పనులు (వచ. 36) 4. లేఖనములు (వచ 39) 5. మోషే (వచ46) ఇవన్నియు ఆయన దేవుని కుమారుడుని సూచనలుగా వివరిస్తున్నవి (ద్వితీ 18:15-22).

▣ **"అయితే"** ఇది మూడవ రకమైనటువంటి షరతులతో కూడిన వాక్యము (పదము) అనగా ఒక నమ్మతగిన పనిని గురించి ఇది మాట్లాడుతుంది.

▣ **"నా సాక్ష్యం సత్యం కాదని"** ఈ మాట వ్యతిరేఖమైనట్లుగా కనిపిస్తుంది. ఈ విషయాలు పలు విధములైన అమరికలో (అమర్చుటలో) ఇమిడిఉన్నదని ఈ భాగము సూచిస్తుంది. యేసు అక్కడ ఎన్ని సాక్ష్యాలు ఉన్నాయో అవన్నియు ఇక్కడ చూపిస్తున్నాడు. వారు అది నమ్మకపోయినప్పటికి ఆయన యొక్క ఆవశ్యకతని మాత్రమే నొక్కి చెప్పుతున్నాడు.

**5:32** నన్ను గురించి సాక్ష్యమిచ్చు వేరొకడు కలడు. ఇది తండ్రియైన దేవుని గురించి వివరిస్తుంది. (1. యోహాను 5:9) ఎందుకనగా **"ఆలోస్"** అనే పదము ఉపయోగమును బట్టి ఇది తండ్రిని గురించి వివరిస్తుంది. అనగా దీని అర్థము. "అటువంటి వ్యక్తి మరొకడు "హెట్రోస్ అనే పదఉపయోగమును బట్టి చూస్తూ వ్యతిరేకతలో అర్థం చూసుకుంటే ఒక వేరైన రకము కలదని ఒకడు (మరొకడు) దీని కోసం ఒక ప్రత్యేకమైన భాగం యేసును గురించి సాక్ష్యం ఇస్తుంది. అది (యోహాను 1:8).

**5:33 "యోహాను"** ఈ వచనము బాప్తిస్మమిచ్చు యోహాను గురించి తెలియజేస్తుంది.

**5:34** మీరు రక్షింపబడవలెనని ఈ మాటల చెప్పుచున్నాను. ఇది దేవుని యొక్క లేక ఆత్మ యొక్క స్థితిని గురించి తెలియజేస్తుంది. (6:44-65) ఒక విషయం ఇక్కడ మనం గుర్తించాలి. ఈ నాలుగు సువార్తలు సువార్త పరమైన ప్రకటనలు మాత్రమే (చరిత్ర ఆధారమైనటువంటి జీవిత చరిత్రలు కావు) చరిత్ర పరమైన జీవిత కథలు కావు. 20:30-31 వచనాలు ప్రకారం చూస్తే లేదా ఈ నాలుగు సువార్తలలో గమనిస్తే సువార్త పరమైన ఉద్దేశ్యమును మాత్రమే (ప్రకటన) రాయబడి ఉంది.

**5:35 "ఆయన వెలుగైయున్నాడు"** (1:6-8) (దీపమైయుండెను)

క్రొత్త నిబంధనలో యేసుని గురించి నెరవేర్చబడ్డాయి. ఆయన కాలములో గ్రుడ్డివారిని స్వస్థపరుచుట, పేదలకు సహాయం చేయుట కుంటివారిని లేవనెత్తుట. ఈ అద్భుతాలలో కూడికున్న గుర్తులను బట్టి ఆనాడు యూదులు గుర్తించి ఉండాలి. (యెషయా 29:18, 32:3-4, 35:5-6, 42:7). యేసు యొక్క శక్తి ఆయన బోధనలు, ఆయన జీవిత నీతి యధార్థతలు, దయ మరియు శక్తివంతమైన అద్భుతాలు, ఆయన ఎటువంటివాడో ఆయన ఎక్కడ నుంచి వచ్చాడో ఆయనను ఎవరు పంపారో ఒక స్పష్టమైన సాక్ష్యాలను తెలియజేయుటకు ఈ సూచనలు కన్పిస్తున్నాయి (2:23, 10:25, 38; 14:11; 15:24;)

**5:37 "మీరు ఏకాలమందైనను ఆయన స్వరం వినలేదు ఆయన రూపం చూడలేదు."** ఇక్కడ యేసు యూదులను గురించి ఒక విషయాన్ని వెళ్ళబుచ్చుచున్నాడు. యూదులు లేఖనాల ద్వారా మరియు ఆరాధనలో వ్యక్తిగత అనుభవం వలననో దేవుని గురించి తెలుసుకొని యుండాలి. కాని వారు ఎల్లప్పుడూ ఆయన్ని నిజంగా చూసి ఉండలేదు. (యెషయా 6:9-10; యిర్మి 5:21) పాతనిబంధనలో దేవున్ని చూసినవాడు మరణిస్తాడని భోదింపబడింది. యెహోవాతో ముఖాముఖిగా మాట్లాడినవాడు మోషే మాత్రమే అయినప్పటికి మేఘము అనే ముసుగు గుండా వెలుతురును మాత్రమే చూడగలిగాడు.

చాలామంది నిర్గమ 33:23 ని యోహాను 1:18తో సరిపోల్చటానికి సిద్ధపడ్డారు. ఎలాగైనను ఈ హెబ్రీ పదానికి అర్థం మహిమ రూపం, భౌతిక స్వరూపం కాదు.

**5:38 "ఆయన వాక్యం మీలో నిలిచియుండలేదు"** ఇది యోహాను వ్రాతలో రెండు శక్తివంతమైన రూపకాలంకారాలు. దేవుని మాట (లాగోస్) స్వీకరించబడాలి, ఒకసారి పొందుకున్నది ఖచ్చితంగా మనలో నిలచియుండాలి. (యోహా 1:27 8:31, 15:4, 5, 6, 7, 10, 1యోహా 2:6, 10, 14, 17, 24, 27, 28; 3:6, 14, 15, 24) యేసు దేవుని యొక్క సంపూర్ణమైన, ప్రత్యేకతయై యున్నాడు. (యోహాను 1:1:18 పిలిప్పి 2:6, 11; కొలస్సి 1:15-17. హెబ్రీ 1:1-3) రక్షణ అనేది నిరంతర సంబంధాన్ని (బంధం) మరియు సువార్త సత్యము యొక్క నిర్ధారణ ద్వారా నిశ్చయపరచబడింది. నిలిచియుండుట అను పదము సిన్నిహిత సంబంధాన్ని, స్థిరమైన బంధాన్ని తెలియజేయుటకు వాడబడింది. నిలిచియుండుట నిజమైన రక్షణ షరతు (15వ అధ్యాయం.) యోహాను సువార్తలో పలురకాలైన అర్థంలో రాయబడింది.

1. తండ్రి యందు కుమారుడు (10:38, 14:10, 11, 20, 21, 17:21)
2. కుమారుని యందు తండ్రి (10:38, 14:10, 11, 21, 17:21, 23)
3. కుమారుని యందు విశ్వాసులు (10:42, 14:20, 21, 15:5, 17:21)
4. కుమారుని యందును తండ్రి యందును విశ్వాసులు (14:23)
5. వాక్యమందు విశ్వాసులు (5:41, 8:31, 15:7, 1.యోహా 2:41)

**ప్రత్యేకమైన అంశం చూడండి. 1.యోహాను 2:10**

**5:39 "మీరు లేఖనములు యందు వెదుకుచున్నారు"** ఇది ప్రస్తుతకాలపు పనిని సూచించుచున్నది. లేక ప్రస్తుతపు పని యొక్క అజ్ఞార్థకమైన పని కావచ్చును. ఇది యూదులు వ్యతిరేకించిన సాక్ష్యాలు పట్టిన కాబట్టి బహుశా ఇది ఒక సూచనయై యుండాలి. ఇక్కడ యూదుల అధికారులు యొక్క విషాదంలో నాటకం కన్పిస్తుంది. యూదులు లేకనములను కలిగియున్నారు. వాటిని చదివారు, నేర్చుకున్నారు. వాటి కంఠస్థచేసారు, అయినప్పటికిని అవి ఎవరిని గురించి ఏ వ్యక్తిని గురించి సూచిస్తున్నాయో గుర్తించలేనంత విధంగా మరచిపోయారు. ఆత్మసహాయం లేకుండా లేఖనాలు కూడ నిరుపయోగముగా కనిపిస్తాయి. (ఆత్మ లేనిదే లేఖనాలు అర్థం చేసుకోవటం కష్టం)

ఇది పాత నిబంధన గ్రంధములోని లేఖనాలను సూచించుచున్నవి. అపొ.కార్యములోని పేతురు ప్రసంగాలలోని అనేకము మరియు పౌలు ప్రసంగాలు యేసు యొక్క మెస్సీయ అవతారమును ఆధారము చేసుకొని నెరవేరిన ప్రవచనాలను ఉపయోగించినది. అపొ॥కా॥3:18; 10:43; 13:27; 17:2-3; 26:22-23, 27) ఒక్క వాక్యము మినహా క్రొత్త నిబంధనలో లేఖన అధికారమును సూచించుచున్నవి. రూఢిపర్చుచున్న వాక్యములన్ని పాతనిబంధనను సూచించుచున్నది. 1కొరి. 2:9-13; 1థెస్స. 2:13; 2తిమో.3:16 1పేతు. 1:23-25; 2పేతు.1:20-21. యేసు తనను తాను లేఖనాల నెరవేర్పుగాను, వాటి గురిగాను చూసియున్నాడు.

**5:41-44 "ఈ వచనాల ప్రకారం యూదా మతాధికారులు వారి ప్రభువుల నుండి లోకపరమైన పొగడ్తలకు ఎంతగా ఆనందించారో అన్న సత్యాన్ని ఈ వచనాలు చూపిస్తున్నాయి."** వారు గతంలోని బోధకుల మాటలు దృష్టాంతంగా చెప్పుకుంటూ ఎదుటవారి ప్రశంశలను పొందుకుంటూ ఉండేవారు, కాని ఆత్మీయ అంధత్వాన్ని బట్టి వారి మధ్యలో ఉన్నటువంటి గొప్ప ఉపదేశకుని తృణీకరించారు. (జారవిడుచుకున్నారు.) యేసు మొదట శతాబ్దకాలంలోని యూదా బోధకులను తిరస్కరించుటకు ముఖ్యకారణము.

**5-41 ఎన్.ఎ. ఎస్.బి., ఎన్.ఆర్.ఎస్.వి. "నేను మనుష్యుల నుండి మహిమను పొందుకోను. (గొప్పలు))"**

**ఎన్.కె.జె.వి. నేను మనుష్యుల మెప్పును ఆశించను"**

**టి.ఇ.వి. "నేను మనుష్యుల పొగడ్తల కొరకు చూడను"**

**ఎన్.జె.బి. "మానవ మహిమ నాకు లెక్కకు రాదు"**

(ఉపయోగం లేనిది) మహిమ అనే పదము డోక్షా అను గ్రీకు పదము నుండి వచ్చింది. ఈ పదమును తర్జుమా చేయటము కష్టముతో కూడుకున్న పని. మహిమ అనే పదము హెబ్రీ పదము కాబోద్ అను పదమును ఈ క్రింది వాటిని తెలియజేయుటకు వాడబడింది.

1. ఇది దేవుని ప్రకాశమైన మహిమను తెలియజేస్తుంది. కాంతితో నుండేది దైవ సన్నిధిని తెలియజేయుటకు ఉపయోగపడుతుంది. (నిర్గమ 16:10; 24:17, 40:34, అపో 7:2) మరియు ఈ పదము దేవుని స్తుతించుటకును ఘనపరచుటకును అదే విధంగా ఆయన యొక్క గుణశీలతను మరియు పనులును తెలియజేయుటకు ఈ మహిమ అను పదము ఉపయోగపడుతుంది. 2. పేతురు 1:17లో ఉన్న చక్కనైన ఈ వచనము ఈ యొక్క తాత్పర్యములకు సరిపోలికై యున్నది. ఈ కాంతివంతమైన దేవుని యొక్క సన్నిధి దేవుని యొక్క రూపము (1) దేవ దూతలకు సంబంధించి మరియు

2. యేసు యొక్క ప్రధానత్వంకు సంబంధించి యున్నది. యోహాను 1:14; 8:54, 12:28, 13:31, 17:1–5, 22, 24; 1కొరింథి 2:81 ఫిలిప్పి 3:17 మరియు

3. విశ్వాసులకు కూడ వర్తిస్తుంది. (రోమా 8:18, 21; 1కొరింథి 2:7; 15:43; 2 కొరింధి 4:17; కొలస్సి 3:4; 1థెస్స 2:12; 2థెస్స 2:10, హెబ్రీ 2:10, 1పేతురు 5:1,4)

ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషయాన్ని యోహాను యేసు యొక్క సిలువ మరణము తరువాత ఆయనకు కలుగబోవు మహిమను గురించి వివరిస్తుంది. (7:39; 16, 23; 13:31) అయినప్పటికిని ఈ మహిమ అనే పదము కీర్తిగాను మరియు కృతజ్ఞతగాను కూడా తర్జుమా చేయబడుతుంది. (లూకా 17:18, అపొ 12:23; రోమా 4:20; 1.కొరింథి 10:31; 2కొరిం 4:15, ఫిలిప్పీ 1:11; 2:11; ప్రక 11:13; 14:7; 16:9; 19:7)

**5:43** మీరు నన్ను అంగీకరింపరు. యోహాను సువార్త అంతటిలో యేసునందు విశ్వసించుట అనే విషయాన్ని వేదాంతపరమైనటువంటి సిద్ధాంతపరంగా ఇవి ఏర్పరచబడలేదు. కాని ఆయనతో వ్యక్తిగతమైన కలయినకు తెలియజేస్తుంది. విశ్వాసం అనేది అతను నమ్ముటకు తీసుకొనిన ఒక నిర్ణయంలో కూడుకున్నదై ఉన్నది. ఇది వ్యక్తిగతమైనటువంటి ఎదుగుదల శిష్యరిక సంబంధంను ప్రారంభిస్తుంది. అదే విధంగా సిద్ధాంతపరమైన ఏకత్వాన్ని మరియు క్రీస్తులాంటి జీవితము గూర్చి జీవితాత్మల విధానాన్ని తెలియజేస్తుంది.

**17:3లోని ప్రత్యేకాంశమును చూడుము.**

**5:45–47** మోషే యొక్క రచనలు ఆయనను బయలుపరిచాయని యేసు నొక్కి చెప్పుచున్నాడు. (దృఢంగా చెప్పుచున్నాడు) ఇది బహుశా ద్వితి 18:15–22 వచనం వరకు మరియు 45కు ఉదాహరణ ఉండవచ్చు. ఈ లేఖనము నేరము మోపినవాడిగా ఒక భిన్న ఉదాహరణ ఇవ్వబడింది. దీనికి మార్గదర్శకుడు అని అర్థము. (లూకా16:31) మార్గదర్శకుడు తృణీకరింపబడ్డాడు. మరియు ఒక విరోధి అయ్యాడు. (గల.3:8–14, 23–29)

**5:46–47:** ఈ 46వ. రెండవ తరగతి షరతులతో కూడినదైయుండి సత్యమునకు విరుద్ధముగా పిలువబడే యూదులు కనీసం మోషే ధర్మశాస్త్రమందు కూడా నమ్మికయుంచ లేదు. గనుక అంత్యకాలములో యేసు వారికి న్యాయాధిపతియై యుండునని తెలియజేయుచున్నది. 47వ వచనంలో ఉన్న "అయితే" అనుమాట మొదటి తరగతి షరతులను పరిచయం చేయుచున్నది. రచయిత ఉద్దేశ్యం ప్రకారము ఇది. సత్యము.

**చర్చించుకొను ప్రశ్నలు.**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువ వలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.ఈ చర్చించుకొను ప్రశ్నలు పుస్తకంలోని ఈ భాగములోని ముఖ్య విషయాలను గూర్చి ఆలోచించుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచనలు ఇచ్చుటకే గాని ఇవే ఆలోచనలు కావు.

1. ఎందుకు ఈ నాలుగవ వచనము మన ఆధునిక తర్జుమాలో నుండి తొలగించబడింది?
2. ఎందుకు యేసు ఈ ప్రత్యేకమైన మనిషిని స్వస్థపరిచాడు?
3. ఈ మనిషి యొక్క స్వస్థతతో విశ్వాసం యొక్క ప్రమేయం ఉన్నదా? శారీరక స్వస్థత, ఆత్మీయ స్వస్థతను సూచించుచున్నదా?
4. అతని జబ్బు అతని వ్యక్తిగత పాపం వలన వచ్చిందా లేక అన్ని రోగాలు వ్యక్తిగత పాపానికి సంబంధించినవా?
5. ఎందుకు యూదులు యేసును చంపాలనుకున్నారు?
6. నిత్యజీవం అనేది ప్రస్తుతానికి సంబంధించినదా లేక భవిష్యత్తులో ఆశించగలిగినదా?
7. కడవరి దినాలలో తీర్పు క్రియలను బట్టి లేక విశ్వాసమును బట్టి ఎందుకు?
8. యేసుకు ఆపాదించబడిన పాతనిబంధనలోని దేవుని కార్యాలను వ్రాయుము.

యోహాను - 6

ఆధునిక అనువాదముల వాక్య విభజన

| యు.బి.ఎస్. | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి. | జె.బి. |
|---|---|---|---|---|
| 5000 మందికి | 5000 మందికి | 5000 మందికి | యేసు 5000 మందికి | రొట్టెల అద్భుతం |
| ఆహారమునిచ్చుట | ఆహారమునిచ్చుట | ఆహారమునిచ్చుట | ఆహారమునిచ్చుట | |
| 6:1-15 | 6:1-14 | 6:1-15 | 6:1-6 | 6:1-14 |
| | | | | 6:5-15 |
| | | | 6:7 | |
| | | | 6:8-9 | |
| | | | 6:10-13 | |
| | | | 6:14-15 | |
| నీళ్ళమీద నడచుట | యేసు సముద్రము మీద | యేసు సముద్రము మీద | యేసు నీటిమీద | యేసు నీళ్ళ మీద నడచి |
| | నడచుట | నడచుట | నడచుట | శిష్యుల యొద్దకు వచ్చుట |
| 6:16-21 | 6:15-21 | 6:16-21 | 6:16-21 | 6:16-21 |
| యేసు జీవాహారము | పరలోకము నుండి | యేసు, జీవాహారము | ప్రజలు యేసుని | కపెర్నహోములోని |
| | వచ్చిన ఆహారము | | వెదకుట | సమాజ మందిరంలో |
| | | | | సంభాషణ |
| 6:22-23 | 6:22-40 | 6:22-24 | 6:22-24 | 6:22-27 |
| | | 6:25-40 | యేసు జీవాహారము | |
| | | | 6:25 | |
| | | | 6:26-27 | |
| | | | 6:28 | |
| | | | 6:29 | |
| | | | 6:30-31 | |
| | | | 6:32-33 | |
| 6:34-40 | | | 6:34 | |
| | ఆయన స్వకీయులచే | | 6:35-40 | |
| | తృణీకరించబడుట | | | |
| 6:41-51 | 6:41-59 | 6:41-51 | 6:41-42 | 6:41-51 |
| | | | 6:43-51 | |
| 6:52-59 | | 6:52-59 | 6:52 | 6:52-58 |
| | | | 6:59 | 6:59-63 |
| నిత్యజీవమును గూర్చిన | అనేకమంది శిష్యులు | | సత్యజీవమును గూర్చిన | |
| మాటలు | ఆయనను విడిచిపెట్టిరి | | మాటలు | |
| 6:60-65 | 6:60-71 | 6:60-65 | 6:60 | |
| | | | 6:62-65 | |
| | | | | 6:64-66 |
| | | | | పేతురు విశ్వాసపు |
| | | | | ఒప్పుకోలు |
| 6:66-71 | | 6:66-71 | 6:66-67 | |
| | | | | 6:67-71 |
| | | | 6:68-69 | |

**మూడవ పఠన చక్రము (VII పేజి చూడుము)**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

**6:1–71నకు కాలానుగుణ ఆలోచనలు.**

ఎ. 13–17వ అధ్యాయాలలో మేడగదిలోని సంభాషణను మరియు ప్రార్ధనను ప్రస్తావించాడు. కాని ప్రభు రాత్రి భోజనమును గ్రంథస్థము చేయలేదు. దానిని విడిచిపెట్టుట బహుశా ఉద్దేశ్యపూర్వకమైనదే కావచ్చును. 2వ శతాబ్దపు సంఘము శాసనములను పరిశుద్ధ సంస్కారములుగా పరిగణించేది. వారు వాటిని కృప పొందుటకు మార్గములుగా చూచెడివారు. యోహాను, యేసుయొక్క బాప్తిస్మమును మరియు ప్రభు రాత్రి భోజనసంస్కారమును గ్రంథస్థం చేయకుండుట ద్వారా సంస్కరణముల ఉద్దేశ్యమునకు వ్యతిరేఖముగా స్పందిస్తున్నాడు.

బి. యోహాను 6వ అధ్మాయములో ఐదువేల మందికి ఆహారమిచ్చిన సందర్భంనున్నది. అయినప్పటికి అనేకమంది దీనిని ప్రభు రాత్రిభోజన సంస్కారమును గూర్చి భోదించుట వాడుచున్నారు. ఇది సబ్‌స్టేన్షియేషన్ అను రోమన్ కేథోలిక్కుల సిద్ధాంతమునకు ఆధారమైయున్నది(53–56). 6వ అధ్యాయము ప్రభు రాత్రి భోజన సంస్కరణము కొరకు సంబంధించినదై సువార్తల యొక్క ద్వంద్వ స్వభావమును చూపిస్తుంది. సువార్తలు యేసు యొక్క మాటలకును మరియు జీవితమునకు సంబంధించినవి అయినప్పటికిని, అవి అనేక శతాబ్దముల తరువాత వేర్వేరు గ్రంధకర్తల ద్వారా, విశ్వాస సమాజము ద్వారా స్పష్టంగా వ్రాయబడినవి. కాబట్టి మూడు మెట్లు గ్రంధకర్తల ఉద్దేశ్యములు కలవు. 1. ఆత్మ, 2. యేసు మరియు అసలు శ్రోతలు; 3. సువార్త రచయితలు మరియు వారి చదువరులు. ఎలా ఒకడు వ్యాఖ్యానించవచ్చు? ఋజువు చేయబడగల, సందర్భోచిత, వ్యాఖ్యారణీయమైన, చరిత్ర అమరికచే తెలియచూపబడిన పద్ధతివలననే.

సి. ఇక్కడ ఉన్న శ్రోతలు యూదులు మరియు సంస్కృతి గత చరిత్ర మెస్సియా సూపర్ మోషేగా చెప్పే రబ్బీల ఆశ అని గుర్తించుకోవాలి (30–31) రబ్బీలు కీర్తనలు 72:16ను దీనిని వాక్యము ఆధారముగా చెప్పుదురు. యేసు యొక్క అసాధారణ వాక్యములు (60–62, 66) ప్రజల యొక్క తప్పుడు మెస్సియా అభిప్రాయమునకు ప్రతిస్పందనగా ఉన్నది. (14–15).

డి. ఆది సంఘపితరులు ఈ వాక్యభాగము ప్రభు రాత్రిభోజనమునకు సంబంధించినవిగా అంగీకరించలేదు. అలెగ్జాండ్రియా యొక్క క్లెమెంట్, ఓరిజన్ మరియు యూసుబయస్ ఈ వాక్య భాగముపైన చర్చలో దీనిని ప్రభు రాత్రిభోజనముగా ప్రస్తావించలేదు.

ఇ. ఈ వాక్యభాగములోని రూపక అలంకారములు యోహాను 4వ అధ్యాయములో "బావియొద్ద స్త్రీ" యొద్ద వాడబడిన వాటికి చాలా సాదృశ్యముగా ఉన్నవి. భౌతిక సంబంధమైన నీరు, రొట్టె నిత్యజీవపు రూపక అలంకారమునకు మరియు

ఆత్మీయ సత్యముల కొరకు వాడబడినవి.

ఎఫ్. రొట్టెలు ఎక్కువ చేయబడటము అన్ని సువార్తలలో గ్రంథస్థము చేయబడినది.

**పదము మరియు వాక్యధ్యానము:-**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా): 6:1-14**

> **1. అటుతరువాత యేసు తిబెరియ సముద్రము, అనగా గలిలయ సముద్రము దాటి ఆ దరికి వెళ్ళెను. 2. రోగుల యెడల ఆయన చేసిన సూచక క్రియలను చూచి బహుజనులు ఆయనను వెంబడించిరి. 3. యేసు కొండయెక్కి అక్కడ తన శిష్యులతో కూడా కూర్చుండెను. 4. అప్పుడు పస్కా అను యూదులపండగ సమీపించెను. 5. కాబట్టి యేసు కన్నులెత్తి బహుజనులు తనయొద్దకు వచ్చుట చూచి-వీరు భుజించుటకు ఎక్కడ నుండి రొట్టెలు కొనితెప్పింతుమని ఫిలిప్పు నడిగెను గాని 6. యేమి చేయనైయుండెనో తానే ఎరిగియుండి అతనిని పరిక్షించుటకు అలాగడిగెను. 7. అందుకు ఫిలిప్పు - వారిలో ప్రతీవారును కొంచెము కొంచెము పుచ్చుకొనుటకైనను రెండువందల దేనారములు[1] రొట్టెలు చాలవని ఆయనతో చెప్పెను. 8. ఆయన శిష్యులలో ఒకడు, అనగా సీమోను పేతురు సహూదరుడైన అంద్రెయ 9. ఇక్కడ ఉన్న యొక చిన్నవానియొద్ద ఐదు యవల రొట్టెలు రెండు చిన్నచేపలు ఉన్నవి గాని, ఇంతమందికి ఇవి ఏమాత్రమని ఆయనతో అనగా 10. యేసు జనులను కూర్చుండబెట్టుడని చెప్పెను. ఆ చోట చాలా పచ్చికయుండెను గనుక లెక్కకు ఇంచుమించు ఐదువేల మంది పురుషులు కూర్చిండిరి. 11. యేసు ఆ రొట్టెలు పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి కూర్చున్న వారికి వడ్డించెను; అలాగున చేపలు కూడా వారికిష్టమైనంత మట్టుకు వడ్డించెను. 12. వారు తృప్తిగా తినిన తరువాత ఏమియు నష్టపడకుండా మిగిలిన ముక్కలు పోగుచేయుడని తన శిష్యులతో చెప్పెను. 13. కాబట్టి వారు భుజించిన తరువాత వారియొద్ద మిగిలిన అయిదు యవల రొట్టెల ముక్కలు పోగుచేసి పంద్రెండు గంపలు నింపిరి. 14. ఆ మనుష్యులు యేసు చేసిన సూచక క్రియను చూచి - నిజముగా ఈ లోకమునకు రాబోవు ప్రవక్త ఈయనే అని చెప్పుకొనిరి.**

**6:1 "గలిలయ సముద్రము, (లేక తిబెరయ సముద్రము) "** అనే పేరులు వీటికి కలవు. పాత నిబంధనలో గెన్నెసరెతుగా పిలువబడుతుంది. (సంఖ్య 34:11) లూకా 5:1లో రోమాపేరుతో గెన్నెసరుతుగా పిలువబడుతుంది యోహాను 21:1 లో తిబెరయ సముద్రముగా పిలువబడుతుంది.

**6:2** జన సమూహము ఎందుకు యేసుని వెంబడిస్తున్నారో కారణమును గమనించండి.

**6:3** నీటి యొక్క ఉపరితలమును మరియు కొండను యేసు యొక్క స్వరమును అధికం చేసుకొనుట కొరకు సహజ వనరులును వాడుకొనుచున్నాడు. యేసు "కూర్చుండెను" అన్నమాటను బట్టి ఇది అధికార పూర్వకపు భోదనగా చూస్తున్నాము. ఈ కొండ ఒక అద్భుతానికి గుర్తు. అది మోషే యొక్క కొండగా చూడవచ్చు మత్తయి 5-7.

ఈ భోదనలో జనసమూహములోని అనేక వర్గములతో యేసు మాట్లాడుచున్నాడు. ఆయన పాదములచెంత ఉన్నవారు ఆయన యొక్క సన్నిహిత శిష్యులు కావచ్చు. వారి అవతల ఆశ గల్గిన ధనిక మరియు సామాన్య ప్రజలు కావచ్చు మరియు చిన్నచిన్న గుంపులుగా మత నాయకులు ఉండవచ్చు. (పరిసయ్యులు, శాస్త్రులు, సద్దూకయ్యులు, ఎసెనులు కూడా కావచ్చు)

**6:4 "యూదులు పండుగైన పస్కా"** యేసు యొక్క బహిరంగ పరిచర్య యొక్క కాలమును గుర్తించుట కొరకు యోహాను సువార్తలో ప్రస్తావించబడిన పస్కాలే మార్గము (మొదటిది 2:13; రెండవది 6:4; మరియు మూడవది 11:55 & 13:1) యోహాను 5:1లోనిది కూడా పస్కాకు సంబంధించినదైతే 3 1/2 లేక నాలుగు సంవత్సరముల బహిరంగ పరిచర్య యేసు చేసినట్టవుతుంది.

**6:6 "ఆయనను శోధించుటకు అలాగు అడిగెను"** శోధించుట" అను దానికి గ్రీకు పదానికి (పైరాజ్) ఒక దుష్ట తలంపుతో చేయు కార్యము. (1యోహాను 4:1, మత్తయి 4:1లోని ప్రత్యేక అంశము చూడండి). ఆధునిక వ్యాఖ్యాన కర్తలు క్రొత్త నిబంధన పదములకు ఒకే ఒక్క భావాన్ని ఇవ్వాలి అనుటకు మంచి ఉదాహరణ. కొయినే గ్రీకు క్లాసికల్ గ్రీకు యొక్క

వ్యాకరణ వాడుక గ్రీకు సాంప్రదాయపు గ్రీకు యొక్క వ్యాకరణీయ మరియు భాష సంబంధ ప్రత్యేకతలను పోగొట్టుకొంటుంది. (5:20) యేసు ఫిలిప్పును శోధిస్తున్నాడు ఎలా (1) యేసు పోషించగలడు అనే విశ్వాసముపైనా? (2) పాత నిబంధన యందలి అతని జ్ఞానముపైనా? (సంఖ్యా 11:3)? లేక (3) జనసమూహముపై ఆయనకు గల ప్రేమ మరియు శ్రద్ధలపైనా?

**◘ 6:7 ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి., జె.బి. "రెండు వందల దేనారముల విలువ కల"**

**ఎన్.ఆర్.ఎస్.వి. "ఆరు నెలల జీవితము"**

**టి.ఇ.వి. "రెండు వందల వెండి నాణెములు"**

ఒక దేనారము, ఒక కూలివానికి మరియు ఒక సైనికునికి ఒకరోజు జీవితము (మత్తయి 20:2). ఇది ఒక సంవత్సరములో మూడవ వంతుకావచ్చు.

**6:8-9 "అంద్రెయ, సీమోను పేతురు సహోదరుడు"** ఈ సందర్భము అంద్రెయ యొక్క సాధారణ విశ్వాసము మరియు యేసు యొక్క వ్యక్తిత్వము మరియు సామర్థ్యములపైన నమ్మకమును చూపించే సుందర చిత్రము.

**6:9 "యవల రొట్టెలు"** ఇది చవకైన రొట్టెలు ఇది పేదవారి ఆహారము. యేసు తన శక్తిని వెలగల ఆహారమును ఇచ్చుటకు వాడుకొనలేదు.

**6:10 "ప్రజలను కూర్చుండమని చెప్పి"** ఈ సంస్కృతి ప్రజలు నేలపై కూర్చొనిగాని లేక "యు" ఆకారముగల బల్ల చుట్టుఉండిగాని భుజిస్తారు.

**◘ "ఐదువేల మంది పురుషులు కూర్చుండిరి"** దీనిని 'ఐదు వేల మందికి ఆహారమిచ్చుట' అని పిలుచుట తప్పు ఎందుకంటె అక్కడ ఐదువేల మంది కంటే ఎక్కువ జనము కలరు. ఐదువేలు కేవలము పురుషుల సంఖ్య మాత్రమే కాని స్త్రీలను మరియు పిల్లలను చేర్చలేదు (మత్తయి 14:21) ఎంతమంది స్త్రీలు మరియు పిల్లలు అక్కడ ఉన్నారో అన్నది అనిశ్చయము. (మత్తయి 14:21)

**6:11 "కృతాజ్ఞతాస్తుతులు చెల్లించి కూర్చున్నవారికి వడ్డించెను"** రొట్టెల అద్భుతం యేసుని చేతిలో జరిగినది. యూదులు మెస్సియా కొరకైన నిరీక్షణ సందర్భములో ఈ సంఘటన మోషే అరణ్యంలోమన్నాను ఇచ్చిన విధంగా యేసు ప్రజలకు ఆహారమిచ్చుచున్నాడు.

**◘ "కృతాజ్ఞతాస్తుతులు"** చెల్లించుట కొరకైన గ్రీకు పదము (యూకారిస్టె) తరువాతి కాలంలో ప్రభు రాత్రిభోజన సంస్కారము కొరకు వాడబడినది. (2కొరి10:23-24) యోహాను దీనిని భవిష్యత్ సంబంధ పధంగా తన మనస్సులో ఊహించుకొని ఉపయోగించాడా? యూకరిస్ట్ కొరకైన ఊహలేని కారణము చేత దీనికి వేరేపదమును ఉపయోగించినారు. (యులొగి, మత్తయి 14:19; మార్కు 6:41) వారు కూడా యూకారిస్ట్ అన్నపదమును వాడినప్పటికి (మత్తయి 15:36; మార్కు 8:6; లూకా 17:16; 18:11) ప్రభు రాత్రి సంస్కార సందర్భములో వాడలేదు. వారు మేడగదిలో యేసు చేసిన కృతాజ్ఞతస్తుతి ప్రార్థనలో ఈ పదమునే వాడినారు (మత్తయి 26:27; మార్కు 14:23; మరియు లూకా 22:17-19) వాడుక ఏకరీతిలో లేదు కాబట్టి తదుపది చదువరులు దీనిని సరిగా అర్థం చేసుకొనుట కొరకు యూకారిస్ట్ సందర్భములో ఉపయోగించియున్నాడు.

**6:12 "నష్టపడకుండా"** ప్రత్యేక అంశం: అపోల్లూమి.

**6:13 "ముక్కలను పోగుచేసి పన్నెండు గంపలు నింపిరి"** ఈ గంపలు పెద్ద పెద్ద గంపలను సూచిస్తున్నవి. ఆహారమును పాడుచేయవద్దని చెప్పడం గమనించదగిన విషయము. అదేవిధంగా ఆహారం యొక్క సహజస్థితిని మార్చలేదు. "పన్నెండు" అనే దానికి ఏదైనా ప్రత్యేకత ఉన్నదా? ఆ నిశ్చయంగా చెప్పటము కష్టతరము. ఇది ఇశ్రాయేలు యొక్క పన్నెండు గోత్రములకు లేదా ప్రతిశిష్యునికి ఒక గంపగా ఇవ్వబడవచ్చు (యేసు ఆయన శిష్యులను పోషించెను, తృప్తిపరిచెను) ప్రత్యక్ష సాక్ష్యముగా ఉన్నది (19వ. వలె).

**6:14 "ప్రవక్త"** ఇది ద్వితి 18:16-22 యొక్క మెస్సియాను సూచించేదిగా ఉన్నది. జన సమూహము యేసు యొక్క శక్తిని గుర్తించినప్పటికి, ఆయన యొక్క పరిచర్య మరియు సూచనలు స్వభావమును అపార్థము చేసికొనినారు.

ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 6:15

**15. రాజుగా చేయుటకు వారు వచ్చి తన్ను బలవంతముగా పట్టుకొనబోవుచున్నారని యేసు ఎరిగి, మరల కొండకు ఒంటరిగా వెళ్ళెను.**

**6:15** ప్రజలు యేసు చేసిన అద్భుతమును మెస్సియా అద్భుతముగా గుర్తించినారు. ఇది మత్తయి 4:3 యొక్క అపవాది యొక్క శోధనకు సంబంధించినదిగా కనిపిస్తుంది.

ఎన్.ఎ.ఎస్.బి (పస్తుత తర్జుమా) 6:16-21

**16. సాయంకాలమైనప్పుడు ఆయన శిష్యులు సముద్రము నొద్దకు వెళ్ళి దోనెయెక్కి సముద్రపుటద్దరినున్న కపెర్నహూమునకు పోవుచుండిరి. 17. అంతలో చీకటాయెను గాని యేసు వారియొద్దకు ఇంకను రాలేదు. 18. అప్పుడు పెద్ద గాలి విసరగా సముద్రము పొంగుచుండెను. 19. వారు ఇంచుమించు రెండు కోసుల దూరము నడిపించిన తరువాత, యేసు సముద్రము మీద నడుచుచు తన దోనె దగ్గరకు వచ్చుట చూసి భయపడిరి. 20. అయితే ఆయన నేనే, భయపడకుడని వారితో చెప్పెను. 21. కనుక ఆయనను దోనెమీద ఎక్కించుకొనుట వారిష్టపడిరి. వెంటనే ఆదోనె వారు వెళ్ళుచున్న ప్రదేశమునకు చేరెను.**

**6:17 "కపెర్నహోము"** యేసు యొక్క స్వంతపట్టణము అయిన నజరేతువారి అవిశ్వాసమును బట్టి యేసు గలిలియలోని ఈ పట్టణమును ముఖ్యకేంద్రముగా చేసుకొనెను. (లూకా 4:28-29)

**6:19 "ఇంచుమించు రెండుకోసలు దూరము నడిపించిన తరువాత"** యేసు వారి యొద్దకు నీటి మీద నుండి వచ్చిన సమయమునకు సుమారుగా ఆ సరస్సు సగంనకు చేరినారు మత్తయి ఈ వృత్తాంతములో పేతురును కూడా చేర్చినాడు.

▣ **"వారు భయపడిరి"** ఈ శిష్యులు యేసుని ఇంకా ఇహలోక ప్రయాణములతోనే కొలుస్తున్నారు. యేసు చేసిన ఈ సూచక క్రియలు యేసు ఎవరో అంచనా వేయునట్లు చేసినవి.

**6:20 "నేనే"** ఇది అక్షరార్థముగా ఇగ్, ఎయ్‌మియ్) "నేనే" (4:26; 8:24; 28, 54-59; 13:19; 18:5-6) ఇది పాత నిబంధనలోని యెహోవా యొక్క నిబంధన పేరుగా కనిపిస్తుంది నిర్గమ 3:12-15 యేసు దృశ్యముగా ఉన్న సంపూర్ణ దేవుని యొక్క ప్రత్యక్షత. మానవావతారమెత్తిన దేవుని వాక్యము (లోగోస్) మరియు నిజమైన ఒకే ఒక్కడైయున్న దేవుని కుమారుడు.

**6:21 "వెంటనే ఆదోనె వారు వెళ్ళుచున్న దేశమునకు చేరెను"** ఇది స్పష్టముగా అద్భుతంగా కనిపిస్తుంది. ఎందుకంటే మార్కు సువార్త వారి అప్పటికి సగందూరం ప్రయాణము చేసినట్టుగా కనిపిస్తుంది.

ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 6:22-25)

**22. మరునాడు సముద్రపు అద్దరిని నిలిచియున్న జనసమూహము వచ్చి చూడగా, ఒక దోనె తప్ప అక్కడ మరియొకటి లేదనియు, యేసు తన శిష్యులతో కూడా దోనె ఎక్కలేదు గాని ఆయన శిష్యులు మాత్రమే వెళ్ళిరనియూ తెలుసుకొనిరి. 23. అయితే ప్రభువు కృతజ్ఞతాస్తుతులు చెల్లించినపుడు వారు రొట్టె భుజించిన చోటుకు దగ్గరనున్న తిబెరియనుండి వేరే చిన్న దోనెలు వచ్చెను. 24. కాబట్టి యేసును ఆయన శిష్యులను అక్కడ లేకపోవుట జనసమూహము చూచినప్పుడు వారా చిన్న దోనెయెక్కి యేసును వెదకుచు కపెర్నహూమునకు వచ్చిరి. 25. సముద్రపుటద్దరిని ఆయనను కనుగొని – బోధకుడా, నీవెప్పుడు ఇక్కడికి వచ్చితివని అడిగిరి.**

**6:23 "తిబెరియ"** ఈ పట్టణము క్రీ.శ. 22లో హేరోదు ఒతిపయచే కట్టబడి, ముఖ్యపట్టణముగా మారినది.

ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 6:26-34.

**26. యేసు –మీరు సూచనలను చూచుట వలన కాదు, గాని రొట్టెలు భుజించి తృప్తి పొందుటవలననే నన్ను వెదకుచున్నారని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. 27. క్షయమైన ఆహారము కొరకు కష్టపడకుడి; మనుష్యకుమారుడు దానిని మీకిచ్చును. ఇందుకై తండ్రియైన దేవుడు ఆయనకు ముద్రవేసియున్నాడని చెప్పెను. 28. వారు–మేము దేవుని క్రియలు జరిగించుటకు ఏమి చేయవలెనని ఆయనను అడుగగా 29. యేసు–ఆయన**

**పంపిన వానియందు మీరు విశ్వాసముంచుటయే దేవుని క్రియయని వారితో చెప్పెను.। 30. వారు – అట్లయితే వేము చూచి నిన్ను విశ్వసించుటకు నీవు ఏ సూచక క్రియ చేయుచున్నావు? ఏమి జరిగించుచున్నావు? 31. భుజించుటకు పరలోకమునుండి ఆయన ఆహారము వారికి అనుగ్రహించెను. అని వ్రాయబడినట్లు మన పితరులు అరణ్యములో మన్నాను భుజించిరని ఆయనతో చెప్పిరి. । 32. కాబట్టి యేసు – పరలోకము నుండి వచ్చు నిజమైన ఆహారము మోషే మీకియ్య లేదు, నా తండ్రియే పరలోకము నుండి వచ్చు నిజమైన ఆహారము మీకనుగ్రహించుచున్నాడు.। 33. పరలోకము నుండి దిగి వచ్చి, లోకమునకు జీవము నిచ్చునది దేవుడనుగ్రహించు ఆహారమై యున్నదని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో చెప్పెను.। 34. కావున వారు – ప్రభువా, యీ ఆహారము ఎల్లప్పుడును మాకు అనుగ్రహించుమనిరి.।**

**6:26, 32, 53 "నిశ్చయముగా, నిజముగా, నేను చెప్పుచున్నాను"** "ఆమేన్" ఇది మూడు వేర్వేరు ఉపయోగములు గల హెబ్రీ వాక్యభాగము. (1) పాత నిబంధనలో ఈ పదము "నమ్మకము" కొరకు వాడబడింది. దీని రూపక అలంకారముతో యెహోవాయందలి ఒకని విశ్వాసము స్థిరము అని చెప్పుట కొరకు వాడబడినది. (2) యేసు ఒక ప్రాముఖ్యమైన విషయమునకు ఉపోద్ఘాతముగా ఉపయోగించుటకు వాడెను. వేరొక పదము లేదు (3) పాత నిబంధనలో వలె, ఆది సంఘములో కూడా ఒక ధృడపరిచే దానికొరకు వాడిన పదముగా కనిపిస్తుంది.

▣ **"మీరు రొట్టెలను భుజించుట వలన మాత్రమే"** వారి తలంపులు భౌతికమైనవి మరియు క్షణికమైనది కాని నిజమైనవియు మరియు ఆత్మీయమైనవి కాదు.

▣ **"తృప్తిపొందుట"** ఈ పదము "కడుపునిండా తినుట" ను సూచిస్తుంది. ఇది తరుచుగా జంతువుల గురించి (ఆవులు వాడబడినది.) ఇది వర్తమాన మధ్యస్త అసమాపక క్రియ వ్యతిరేఖ ఉద్దేశ్యముతో వాడబడింది.

**6:27 "కష్టపడకుడి"** ఇది అప్పటికే జరుగుతున్న ఒక పనిని ఆపివేయమని చెప్పుటను సూచిస్తుంది. ఈ వాక్యభాగమునకు పాత నిబంధన గతచరిత్ర యెషయా 5లో కనిపిస్తుంది. ఈ సంభాషణను పోలిన అనేక సంభాషణలు ఉన్నవి. వాటిలో బావి దగ్గర మ్రోపాను.

**"క్షయమైన" ప్రత్యేక అంశం:** అపొస్తలలు 10:10లో చూడండి.

▣ **"తండ్రి అయిన దేవుడు ముద్రవేసియున్నాడు"** ఇది అక్షరార్ధముగా "ముద్రవేసియున్నాడు" అని సూచిస్తుంది. ఇది అధికారము యొక్క గురుతు, యాజమాన్యమునకు, అధికారమునకు మరియు భద్రతకు గుర్తు (మత్తయి 28:18; యోహాను 17:2) టి.ఇ.వి. మరియు ఎన్.ఇ.వి. ఇది తండ్రియైన దేవుడు యేసు యొక్క పరిచర్యకు ఆమోదముగా భాషాంతరము చేసినారు.

**6:28 "మేము దేవుని క్రియలు జరిగించుటకు ఏమి చేయవలెనని ఆయనను అడుగగా"** ఇది మొదటి శతాబ్దము యొక్క యూదామతపు ముఖ్యప్రశ్న (లూకా 18:18) మతపరమైన యూదులు (1) వారి వంశావళిపైన, (2) తాల్మూడుచే వ్యాఖ్యానించబడిన మోషే ధర్మశాస్త్రమును గైకొనుట ద్వారా దేవునితో సరిగా ఉండుటను నిర్ణయించుకొంటారు.

**6:29 "ఆయన పంపిన వానియందు మీరు విశ్వాసము ఉంచుటయే"**

▣ **"విశ్వాసము"** అన్న పదము క్రొత్త నిబంధనలో రక్షణ గురించిన బోధనలలో చాలా ప్రాముఖ్యమైనది. ప్రత్యేక అంశం : 2:23లో చూడండి. ఈ పదము యొక్క ప్రాధమిక సత్యం ఏమిటంటే, నిరర్ధకమైన నమ్మకము, గ్రీకు పదమైన పిస్టిస్ "నమ్మకం" "విశ్వాసం" "నమ్మిక" గా అనువదించవచ్చు. మానవుల విశ్వాసం యొక్క దృష్టి "ఆయనపై" యుండాలి. (1:12; 3:16) కాని మానవ యదార్ధతపైన కాదు. సమర్పణము లేక ఉత్సాహము పైన కాదు. యేసుతో వ్యక్తిగత సంబంధమే కాని ఆయన గూర్చిన వేదాంతము కాదు. ఇవి అన్నియు సహాయపడినప్పటికిని ప్రాధమికమైనవి కాదు క్రియలు అన్న బహువచనమును యేసు క్రియ అన్న ఏకవచనముగా మార్చినాడు. గమనించండి. ప్రత్యేకాంశము (అపోస్తలలులో) చూడుము. 5:24.

**6:30-33** ఈ గుంపు ఐదువేల మందికి ఆహారము పెట్టిన అద్భుత కార్యములో పాల్గొనిన వారని గుర్తించుకొనండి. అప్పటికే వారికి సూచక క్రియల ఇయ్యబడినవి. రబ్బీల యూదా మతం పాత నిబంధనలోని కొన్ని కార్యములు మెస్సయ్య చేయునని నిరీక్షిస్తున్నారు. (2. బారుఖ్ 29:8). రబ్బీలు ఈ "సూపర్-మోషే" లాంటి మెస్సియా కొరకు కీర్తనలు 72:16ను ఆధార ముఖ్యముగా వాడుకొనెడివారు (1 కొరి. 1:22)

▣ 29.వలోని **"ఆయన యందు విశ్వాసముంచుట"** కును మరియు 30వ. లోని "నీయందు విశ్వాసముంచుట"కు ప్రాముఖ్యమైన వ్యాకరణ లక్షణము గలదు. మొదటిని యోహాను యొక్క ఆలోచన అయిన ఆయనలో లేక ఆయనపై నమ్మకము ఉంచుటను సూచిస్తుంది. ఇది వ్యక్తిగత దృష్టి రెండవది, యేసు యొక్క మాటల పైన మరియు చెప్పిన వాక్యములపైన దృష్టి నిలుపటము సువార్త ఒక వ్యక్తి అని మరియు వర్తమానము అని గుర్తుంచుకొనండి.

**6:31 "అని వ్రాయబడినట్టు"** పాత నిబంధన వాక్యభాగమును తెలియజెప్పుటకు వాడే ఒక ప్రామాణిక పద్ధతి పాత నిబంధన యొక్క అధికరము మరియు ప్రేరణను తెలియజేసే జాతీయము. ఇది పాతనిబంధనలోని అనేక వాక్యభాగముల కలయికగా చెప్పవచ్చు కీర్తన 78:24, 105:40; నిర్గమ 16:14, 15, లేక నెహెమ్యా 9:15.

**6:32 "యేసు యూదుల యొక్క సాంప్రదాయక వేదాంతమును సవాలు చేస్తున్నాడు.** ద్వితి 18:15, 18 ప్రకారము మెస్సియా మోషే వలే అద్భుతములు, సూచక క్రియలు చేయవలెనని ఆశిస్తున్నారు. యేసు అనేక సందర్భములలో వారి యొక్క ఆలోచనలను సరిచేసినాడు. (1) దేవుడే కాని మోషే మన్నాను అనుగ్రహించలేదు; (2) మన్నా పరలోకపు ఉత్పత్తి కాదు, ప్రజలు ఆ విధంగా తలంచారు, కీర్తనలు 78:23-25); (3) పరలోకపు యొక్క నిజమైన ఆహారము యేసు, ఆయన గతంలో మాత్రమే ఉన్నవాడు కాదు గాని ప్రస్తుతపు నిజము.

**6:33 "పరలోకమునుండి దిగివచ్చి"** ఇది యోహాను సువార్తలో పునరావృతం అవుతున్న అంశం (3:13) ఇది ఆయన యొక్క సమబావ దౌత్యము. యేసు యొక్క అవరోహణము 7 సార్లు చెప్పబడింది. (6:33, 37, 41, 42, 50, 51, 58) ఇది యేసు యొక్క పూర్వ ఉనికిని, దైవిక ఉత్పత్తిని చూపిస్తుంది. (33, 38, 41, 42, 50, 51, 58 మరియు 62) మన్నా ఏ విధంగా పరలోకము నుండి వచ్చినదో అదే విధంగా జీవాహరమైన యేసుని సూచిస్తుంది. ఇది అక్షరార్ధము దేవుని నుండి వచ్చిన నిజమైన జీవాహారము. (1) "రొట్టె" లేక (2) మనిషి యేసు అనే ఒక మనుష్యుడు యోహాను సువార్తలో ఈ వైఖరి ఉద్దేశ్యపూర్వకమైనది.

▣ **"లోకమునకు జీవమునిచ్చునది"** ఈ ఉద్దేశ్యముతో యేసు లోకమునకు వచ్చెను. (3:16) గురి నిత్యజీవము, నూతన జీవము. నూతన యుగ జీవితము, దేవుని వంటి జీవితము ఇది నశించిపోయిన మానవులందరికి గాని ఒక ప్రత్యేక వర్గమునకు కాదు - అందరికి (యూదులకు యూదులు కాని వారికి ఎన్నుకొనబడిన వారికి - ఎన్నిక లేని వారికి, స్వేచ్ఛా వాదులకు - నిష్ఠ గలవారికిని).

**6:34 "యీ ఆహారము ఎల్లప్పుడు మాకనుగ్రహించు"** ఇది యోహాను 4:14లోని మాటకు సమరూపంగా ఉన్నది. యూదులు యేసు యొక్క ఆత్మీయ ఉపమానమును అర్థము చేసుకోలేకపోయినారు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 6:35-40**

**35. అందుకు యేసు వారితో ఇట్లనెను - జీవాహారము నేనే; నా యొద్దకు వచ్చువాడు ఏ మాత్రమును ఆకలిగొనడు, నాయందు విశ్వాసముంచువాడు ఎప్పుడును దప్పిగొనుడు.। 36. మీరు నన్ను చూచి యుండియు విశ్వసింపక యున్నారని మీతో చెప్పితిని. 37. తండ్రి నాకు అనుగ్రహించువారందరను నా యొద్దకు వత్తురు; నా యొద్దకు వచ్చువానిని నేనెంత మాత్రమును బయటకు త్రోసివేయను.। 38. నా యిష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగి వచ్చితిని.। 39. ఆయన నాకు అనుగ్రహించిన దాని యంతటిలో నేనేమియు పోగొట్టుకొనక, అంత్యదినమున దాని లేపుటయే నన్ను పంపినవాని చిత్తమైయున్నది.। 40. కుమారుని చూచి ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్యజీవము పొందుటయే నా తండ్రి చిత్తము; అంత్యదినమున నేను వానిని లేపుదును.**

**6:35 "జీవాహరమునేనే"** యోహాను సువార్తలో ప్రత్యేకత కల్గిన "నేనే వాక్యభాగములలో ఇది ఒకటి (6:35, 41, 48,

51; 8:21; 10:7, 9, 11, 14; 11:25; 14:6; 15:1,5) యోహాను సువార్త యేసు యొక్క వ్యక్తిత్వముపై దృష్టి నిలిపింది. "జీవాహారము" అన్నపదము, మోషే మన్నాతో ఏ విధంగా ప్రజలకు ఆహారమిచ్చెనో ఆ రీతిగా మెస్సియా పోషించును అనే దానిని సూచిస్తుంది. యేసుతోనే ఆహారముకాదు గాని నిత్యజీవమునకు మూలము యేసు నూతన మోషే ("ప్రవక్త" ద్వితి 18:15) నూతన నిర్గమమును తీసుకొని వచ్చువాడు. ఐగుప్తు నుండి కాదుగాని పాపము నుండి. ప్రత్యేకాంశము (8:12) చూడుము.

▣ **"నా యొద్దకు వచ్చువాడు ఏ మాత్రమును ఆకలిగినడు నాయందు విశ్వాసముంచువాడు ఎప్పుడును దప్పిగొనడు"** ఈ రెండును గ్రీకు భాషలో ఒకదాని వెంబడి ఒకటి వచ్చు విరుద్ధ భావాన్నిచ్చే పదాలు. "ఎన్నడు దప్పిగొనడు, ఆకలిగొనడు" (37.వ) "వచ్చుట" "విశ్వాసముంచుట" కొరకు సమరూప సంబంధము కలదు. (7:37-38) అవి రెండునూ వర్తమాన కాలపు సమాపక క్రియలు, విశ్వాసులు రావటము మరియు విశ్వసించటము ఏక కాలపు నిర్ణయములు కావు కాని అవి సహవాసపు జీవిత విధానము, స్నేహము మరియు వెంబడించుట.

▣ **"ఆకలి...దప్పిక"** ఆకలి, దప్పిక ఆత్మీయ సత్యములను తెలియజేయుట కొరకు వాడబడినది. (కీర్తన 42:1; యెషయ 55:1; ఆమోసు 8:11-12; మత్తయి 5:6)

**6:37 "తండ్రి నాకు అనుగ్రహించువారందరూ నా యొద్దకు వత్తురు"** ఈ వాక్యము యొక్క ప్రాథమిక ముఖ్యత్వం ఏమిటంటే దేవుని సార్వభౌమత్వము. ఈ వేదాంత సత్యమునకు రోమా 9 మరియు ఎఫెసి 1:3-14 ముఖ్య ఆధారములు ఈ రెండు సందర్భములలోను మానవుని ప్రతిస్పందన అవసరమున్నది. రోమా 10లో "ఎవరైతే" అని 4 సార్లు ఉన్నది ఎఫెసి 2లో కూడా దేవుని కృప 1-7వ లలోనూ 8, 9వ.లలో విశ్వసించుట కొరకైన పిలుపును చూడగలము. ముందుగా నిర్ణయింపబడుట విశ్వాసులకే సిద్ధాంతము గాని, రక్షింపబడని వారికి ఆటంకము కాకూడదు. సిద్ధాంతమును తెరుచుట తాళము దేవుని ప్రేమ మరియు కృప మాత్రమే గాని నిత్య శాసనము కాదు. దేవుడు యేసునకు అనుగ్రహించిన వారందరు ఆయనయొద్దకు "వత్తురు" ఎల్లప్పుడూ దేవుడే మొదటి అడుగువేయును (44, 65వ) అయితే మానవులు తప్పకస్పందించాలి (1:12; 3:16).

▣ **"నా యొద్దకు వచ్చువాని నేనెంత మాత్రమును బయటికి తోసివేయను"** ఇది మరియొక జంట వ్యతిరేకార్థములు. దేవుడు క్రీస్తు ద్వారా అందరిని ఆహ్వానించుచున్నాడు. (యెహె 18:21-23; 30-32; 1 తిమో2:4; 2పేతు 3:9) క్రీస్తు ద్వారా అందరునూ ఆయన యొద్దకు వచ్చునట్లు ఆహ్వానించుచున్నాడను సత్యమును నొక్కి చెప్పుచున్నది. (యెహె. 18:21-23, 30-32; 1తిమో. 2:4; II పే.3:9) దేవుడే మొదటి ప్రయత్నము చేయును. (వ. 44, 65) మానవులు తప్పక స్పందించాలి. (మార్కు 1:15, 1.IIకా. 20:21) భద్రతను గూర్చి ఎంత గొప్ప వచనము (రో. 8-31:39)

**ప్రత్యేక అంశము: క్రైస్తవ నిశ్చయత**

నిశ్చయత అనగా బైబిల్ సత్యము మరియు విశ్వాసుల విశ్వాసపు అనుభవము మరియు జీవిత విధానము.

ఎ. నిశ్చయత కొరకు బైబిల్ ఆధారము

1. తండ్రి అయిన దేవుని లక్షణము

ఎ. ఆది 3:15; 12:3

బి. కీర్తనలు 46:10

సి. యోహాను 3:16; 10:28-29

డి. రోమా 8:38-39

ఇ. ఎఫెసి 1:3-14; 2:5,8-9

ఎఫ్. ఫిలి 1:6

జి. II తిమో. 1:12

హెచ్. Iపేతురు 1:3-5

2. కుమారుడైన దేవుని కార్యము

ఎ. యేసు యొక్క యాజక ప్రార్థన, యోహాను 17:9-24; ప్రత్యేకంగా 12వ

బి. యేసు యొక్క ప్రాయశ్చిత్తార్థ బలి.

1. రోమా 8:31

2. II కొరి 5:21

3. I యోహాను 2:1

సి. యేసు యొక్క నిరంతర విజ్ఞాపన

1. రోమా 8:34

2. హెబ్రీ 8:34

3. I యోహాను 2:1

3. ఆత్మయైన దేవుడు బలపర్చుట

ఎ. ఆయన పిలుపు. యోహాను 6:44, 45

బి. ఆయన ముద్రవేయుట

1. II కొరి. 1:22; 5:5

2. ఎఫే. 1:13-14; 4:30

సి. ఆయన వ్యక్తిగత నమ్మిక

1. రోమా 8:16, 17

2. I యోహా 5:7-13.

బి. అవసరముగు విశ్వాసుల నిబంధన స్పందన

1. ప్రారంభమై మరియు కొనసాగే మారుమనస్సు మరియు విశ్వాసము.

ఎ. మార్కు 1:15

బి. యోహాను 1:12

సి. అపొ 3:16; 20:21

డి. రోమా 10:9-13

2. రక్షణ యొక్క గురి క్రీస్తును పోలిన జీవితము అని గుర్తుంచుకోవాలి.

ఎ. రోమా 18:28-29

బి. ఎఫెసి 1:4; 2:10

3. జీవిత విధానమును బట్టి నిశ్చయత దృఢపర్చబడునని గుర్తుంచుకోవాలి

ఎ. యాకోబు

బి. I యోహాను

4. కార్య సాధకమైన విశ్వాసము మరియు ఓర్పువలన నిశ్చయత దృఢపర్చుబడునని గుర్తుంచుకోవాలి.

ఎ. మార్కు 13:13

బి. I కొరి. 15:2

సి. హెబ్రీ 3:14

డి. పేతురు 1:10

ఇ. యూదా 20-21

**6:38 "నేను పరలోకము నుండి వచ్చితిని"** పర్‌ఫెక్ట్ టెన్స్‌లో ఉన్నది. ఇది యేసు యొక్క అవతారము గురించి చెప్పబడుతుంది. (యోహాను 1:1; ఎఫెసి 4:8-10) దీని ఫలితము నిల్చునది. ఇది యేసు యొక్క పరలోకపు ఉత్పత్తిని సూచిస్తుంది. (41, 62వ)

▣ **"నా యిష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు, నన్ను పంపిన వానిచిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగివచ్చితిని"** క్రొత్త నిబంధన త్రిత్వము యొక్క ఐక్యతను దృఢపర్చుతుంది. 14:8-9, మరియు ముగ్గురు వ్యక్తిత్వమును ఋజువు చేస్తుంది. (14:8-9) ఈ వచనము యేసు తండ్రికి లోబడుటను సూచించుటకు యోహాను ప్రయత్నములోని భాగము పూర్తి నోట్‌ను 5:19లో చూడండి. ప్రత్యేకాంశము అపోస్తలలులో చూడుము.

**6:39 "ఆయన నాకనుగ్రహించిన యావత్తులో నేనేమియు పోగొట్టుకొనక"**

37వ లోని తటస్థ ఏకవచనమునకు మరియు 39వ.లోని తటస్థ ఏకవచనమునకు "సమస్తము"నకు స్పష్టమైన సంబంధం కలదు. ఈ అసాధారణ రూపమును యోహాను అనేక పర్యాయములు ఉపయోగించినాడు (17:2, 24) ఇది సమస్తము లేక సంపూర్ణమును తెలియజేస్తుంది. (వ. 40, 45)

ఇది క్రైస్తవ నిశ్చయతకు మూలమును మరియు శక్తిని గూర్చిన దేవుని వాగ్దానము. (యోహాను 10:28-29; 17:2, 24) 37వ వచనంలో వర్తమాన కాలము వాడబడి, 39వ.లో పెర్‌ఫెక్ట్ వాడబడింది. దీని భావము. దీని బహుమానము నిరంతరము నిల్చును. మరియు 39వ. వచనంలోని రెండు "Affermative" (అవును అను మాటలు (అపోరిస్ట్) ఆరంభమై కొనసాగుచున్నదని తెలిపే కాలములో ఉన్నది. దేవుడు ఆయనకు అనుగ్రహించిన వారెవరిని యేసు పోగొట్టుకొనలేదు మరియు (37 లేక 39) యేసునకు అనుగ్రహించిన వారిని ఆయన అంత్యకాలమున లేపును (44.వ) ఇక్కడ దైవిక వాగ్దానములు (1) ఏర్పాటు మరియు (2) సహనము.

▣ **"వానిని అంత్యదినమున లేపుదును"** ఇది విశ్వాసుల యొక్క పునరుత్థాన దినము మరియు అవిశ్వాసులు యొక్క తీర్పు దినమును సూచించినది (40, 44, 54; 5:25, 28; 11:24 మరియు 1.కొరి15) ఫ్రాంక్ స్టాగ్ "ఎన్యూటెస్ట్‌మెంట్ థియాలజీ" లో ఉపయోగపడే కొన్ని మాటలను తెలియజేసినాడు.

"యోహాను సువార్త యేసుయొక్క భవిష్యత్ రాకడను వక్కాణిస్తున్నది. మరియు (14:3, 18, 28; 16:16,22) ఇది స్పష్టంగా పునరుత్థానమును గూర్చియు అంత్య తీర్పును గూర్చి మాట్లాడుచున్నది. (5:28, 6:39, 44, 53; 11:24; 12:48); అయినప్పటికినీ యోహాను సువార్త అంతట, నిత్యజీవము, తీర్పు, మరియు పునరుత్థానము అన్న అంశములు వాస్తవ కార్యాలు. (3:18; 4:23; 5:25; 6:54; 11:23; 12:28; 31; 13:31; 14:17; 17:26) (311పే.)

**6:40 "నిత్యజీవము పొందుటయే తండ్రి చిత్తము"** దేవుని క్రియచేయుటకొరకు మేమేమిచేయవలెననే ప్రశ్నకు ఇది యేసు యొక్క జవాబు. ప్రత్యేక అంశము దేవుని చిత్తము 4:34లో చూడండి.

▣ **"కుమారుని చూచి"** ఇక్కడ వాడబడిన అసమాపక క్రియలు చూచుట మరియు "విశ్వసించుట" (వచ్చుట మరియు విశ్వసించుట. 35వ)లో సమరూపము కలవి. ఇవి కొనసాగే కార్యములు కాని ఒకేసారి జరిగినవి కావు. "చూచి" అన్నపదము "తేరిచూచుట" తెలుసుకొనుట మరియు అర్థము చేసుకొనుటను సూచిస్తుంది.

▣ **"ఆయనయందు విశ్వసించువాడు"** రక్షణ అనేది వ్యక్తిగత సహవాసము ఒక శాసనము, సరియైన వేదాంతము లేక ఒకనైతిక జీవిత విధానము కాదు (3:16; 11:25-26) ఒక వ్యక్తి యొక్క విశ్వాసముపైన గాని తీవ్రతపైన కాదు. ప్రత్యేక

అంశము 2:23ను చూడండి 37, 39, 44, 65వ. దేవుని సార్వభౌమత్వము మరియు మానవుని యొక్క స్పందన సమతూకము చేయబడాలి 37బి,40 ఈ బైబిల్ తన్యత కొనసాగించబడాలి. బైబిల్ యొక్క నిబంధనలో దేవుని సార్వభౌమత్వము మరియు మానవుని యొక్క ప్రతిస్పందన రెండునూ నిమగ్నమైయుండాలి.

▣ **"నిత్యజీవము పొందుటయే"** స్పందన అడుగబడుతుంది. (1 యోహాను 5.11) 39లోని యావత్తు మరియు 40.వ లోనిది వ్యక్తిగతము ఇది రక్షణ యొక్క విపరీత అర్థము.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా): 6:41-51**

**41. కాబట్టి నేను పరలోకము నుండి దిగి వచ్చిన ఆహారమని ఆయన చెప్పినందున యూదులు ఆయనను గూర్చి సణుగుకొనుచు – ఈయన యోసేపు కుమారుడైన యేసుకాడా?। 42. ఈయన తల్లిదండ్రులను మన మెరుగుదుము గదా? – నేను పరలోకమునుండి దిగివచ్చియున్నాని ఈయన ఏలాగు చెప్పుచున్నాడనిరి.। 43. అందుకు యేసు – మీలో సణుగుకొనండి.। నన్ను పంపిన తండ్రి వానిని ఆకర్షించితేనే గాని యెవడును నా యొద్దకు రాలేడు; 44. అంత్యదినమున నేను వానిని లేపుదునే. । 45. వారందరును దేవునిచేత బోధింపబడుదురు అని ప్రవక్తల లేఖనములలో వ్రాయబడియున్నది గనుక తండ్రి వలన విని నేర్చుకోనని ప్రతివాడును నా యొద్దకు వచ్చును. । 46. దేవుని యొద్ద నుండి వచ్చినవాడు తప్ప మరి యెవడును తండ్రిని చూచియుండలేదు; ఈయనే తండ్రిని చూచియున్నవాడు. । 47. విశ్వసించువాడే నిత్యజీవము గలవాడు. । జీవాహారము నేనే. । 49. మీ పితరులు అరణ్యములో మన్నాను తినినను చనిపోయిరి. ।50. దీనిని తినువాడు చావకుండునట్లు పరలోకమునుండి దిగివచ్చిన ఆహారమిదే. । 51. పరలోకమునుండి దిగి వచ్చిన జీవించును; మరియు నేనిచ్చు ఆహారము లోకమునకు జీవముకొరకైన నా శరీరమే అని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.**

**6:41 "యూదులు ఆయన గూర్చి సణుగుకొనిరి"** ఇది అసంపూర్ణ క్రియా పదము వారు మాటిమాటికి సణుగుకొనిరి లేక మాటిమాటికి సణుగుకొనిరని అర్థము. ఇది అరణ్యములోని సంచారమునకు సాదృశ్యముగా ఉన్నది. (నిర్గమకాండము మరియు సంఖ్యా కాండము). ఆ దినమున ఆనాటి ఇశ్రాయేలు ప్రజలు దేవుని ప్రతినిధియైన, వారికి ఆహరము సమకూర్చిన మోషేను తృణీకరించారు.

**6:42** యూదులు యేసుని గూర్చిన మాటలను అర్థము చేసుకొనిరి. యేసు వారికి అర్థము అయిన రూపములలో ఆయన పూర్వ ఉనికిని, దైవిక ఉత్పత్తిని సూచించినాడు.

**6:43 "మీలో మీరు సణుగుకొనకుడి"** ఇది ప్రజంట్ ఇంపెరిటివ్ విత్ నెగిటెవ్ పార్టికల్. ఈ వాక్యము, కొనసాగుతున్న ఒక క్రియను ఆపమని చెప్పుచున్నది.

**6:44 "నన్ను పంపిన తండ్రి వానిని ఆకర్షించితేనే గాని యెవడును నాయొద్దకు రాలేడు"** ఎల్లప్పుడు దేవుడే మొదటి ప్రయత్నము చేయును. (65 మరియు 15:16వ) అన్ని ఆత్మీయ నిర్ణయము ఆత్మ యొక్క ప్రేరణతో జరిగేవి. కాని మానవుని మతవాదముకాదు (యెషయా 53:6). దేవుని సార్వభౌమత్వము మరియు మానవుని స్పందన దేవుని చిత్తము మరియు కనికరముచే నిర్ణయించబడినవి. ఇది పాత నిబంధనలోని నిబంధన అంశం. "దేవుని ఆకర్షణ"కు సమతుల్యత 12:32లో కనిపిస్తుంది. ఆకర్షించటము పాత నిబంధనలోని దేవుని విధానము దేవుని ప్రవచన వాక్యమునకు స్పందించకపోవటమునకు వేరుగాఉంది. (యెషయా 6:9-13; 29:13; మరియు యిర్మియా గ్రంథము) దేవుడు ఇప్పుడు ప్రవక్తల ద్వారా ఇశ్రాయేలు ప్రజలతో మాట్లాడటం కాదు గాని, మానవులందరితో తన కుమారుని ద్వారా మాట్లాడుచున్నాడు. (హెబ్రీ 1:1-13)

**ప్రత్యేక అంశము : పిలువబడుట**

విశ్వాసులను పిలుచుటలో, ఏర్పరచుకొనుటలో, వారిని ఆయన యొద్దకు ఆకర్షించుటలో ఎల్లప్పుడు దేవుడు మొదటి ప్రయత్నము చేయును. (12వ. యోహాను 6:44, 65; 15:16; ఎఫెసి 1:4-5, 11) "పిలువబడుట" అన్న పదము

వేదాంత భావనలో అనేక రీతులుగా వాడబడినది.

ఎ. క్రీస్తు సంపూర్తి చేసిన కార్యము వలన దేవుని కృప ద్వారా రక్షణ కొరకు పాపులు పిలువబడుట (క్లెటోస్, రోమా 1:6-7, ఇది వేదాంతపరముగా I కొరి 1:1-2 మరియు II తిమో 1:9; II పేతురు 1:10నకు సమానం)

బి. పాపులు రక్షింపబడుట కొరకు యేసు నామమును పిలుచుదురు (ఎపికాలెవో, అపో. 2:21; 22:16; రోమా 10:9-13) ఈ వాక్యము యూదులు ఆరాధనలో వాడు భాష.

సి. క్రీస్తు వంటి జీవితమును జీవించుట కొరకు విశ్వాసులు పిలువబడుచున్నారు. (క్లెసిస్, I.కొరి1:26; 7:20; ఎఫెసి 4:1; ఫిలి 3:14; II థెస్స 1:11; II తిమో 1:9)

డి. విశ్వాసులు పరిచర్య కార్యముల కొరకు పిలువబడినారు. (అపో 13:2; I కొరి. 12:4-7; ఎఫెసి. 4:1)

**6:45 "ప్రవక్తల లేఖనములలో వ్రాయబడియున్నది"** ఇది యెషయా 54:13 లేక యిర్మీయా 31:34 నుండి చెప్పబడినది.

▣ **"తండ్రివలన విని నేర్చుకొని ప్రతివాడును నా యొద్దకు వచ్చును"** - దేవుని తెలుసుకొనినాము అని చెప్పి యేసుని తృణీకరించటము అసాధ్యము (I యోహాను 5:1-12)

**6:46 "మరి ఎవడును తండ్రిని చూడలేదు"** యేసుని ద్వారా తప్ప మరి ఏ విధంగాను ఎవడును తండ్రిని తెలుసుకొనలేదని దృవీకరిస్తున్నాడు (యోహాను 1:18; 14:6,9) మోషే కూడా దైవత్వమును చూడలేదు. (5:32లోని నోట్సును చూడండి)

**6:47** ఈ వచనము యేసు యొక్క ఉచిత రక్షణ ఆహ్వానమును సారాంశము చేయబడినది ("విశ్వసించువాడు భూతకాలపు క్రియ "నిత్య జీవము" 51, 58; 3:15, 16, 36; 5:24; 11:26; 20:31) యేసు మాత్రమే ఏకైక దేవుని ప్రత్యక్షత, దేవుని యొద్దకు ఏకైక మార్గము ఇది ఆదాము యొక్క కుమారులకు, కుమార్తెలందరికి లభ్యము.

**6:50** ఈ వచనము, 31-35వలె రొట్టె యొక్క అర్థము, భౌతిక ఆహారము (మన్నా), పరలోక ఆహారము (యేసు)ను సూచిస్తుంది. ఒకటి భౌతిక జీవమును ఇచ్చును. ఇది ఎల్లప్పుడూ ఇవ్వబడాలి. అది మరణమును ఆపలేదు. వేరొకటి, నిత్యజీవమునిచ్చును, అది నిలుచును. అది అంగీకరించబడాలి, పోషించబడాలి, ఆత్మీయమరణమునకు అంతము చెప్పాలి. (దేవునితో సహాయమును కోల్పోయి, పాపముతో సన్నిహిత సంబంధం కలిగి ఉండుట.)

**6:51 "జీవాహారము నేనే"** యోహాను సువార్తలోని ప్రత్యేకమైన "నేనే" వాక్యములలో ఒక ప్రాముఖ్యమైనది (6:35, 48:51) యేసు యొక్క వ్యక్తిత్వముపై కేంద్రీకరించే సాంకేతిక పదము ఇది. రక్షణ అనేది చివరిగా ఒక వ్యక్తి మరియు ఒక స్నేహము.

▣ **"లోకమునకు జీవముకొరకైన నా శరీరము"** ఈ రూపక అలంకారము యేసేకాని మన ముఖ్య అవసరమైన ఆహారము కాదు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా): 6:52-59**

**52. యూదులు-ఈయన తన శరీరమును ఏలాగు తిననియ్యగలడని యొకనితో ఒకడు వాదించిరి. । 53. కావున యేసు ఇట్లనెను - మీరు మనుష్య కుమారుని శరీరము తిని త్రాగితేనే గాని మీలో మీరు జీవము గలవారు కారు. నా శరీరము నా రక్తము త్రాగువాడే నిత్యజీవము కలవాడు; 54. అంత్య దినమున నేను వానిని లేపుదును. । 55. నా శరీరము నిజమైన ఆహారమును నా రక్తము నిజమైన పానమునై యున్నది. । 56. నాశరీరము తిని నా రక్తము త్రాగువాడు నాయందును నేను వాని యందును నిలిచియుందుము. । 57. జీవముగల తండ్రి నన్ను పంపెను గనుక నేను తండ్రి మూలముగా జీవించుచున్నట్లే నన్ను తినువాడును నా మూలముగా జీవించును.। 58. ఇదే పరలోకము నుండి దిగివచ్చిన ఆహారము; పితరులు మన్నాను తినియు చనిపోయినట్లుకాదు; ఈ ఆహారము తినువాడు ఎల్లప్పుడు జీవించునని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాననెను। 59. ఆయన కపెర్నహూములో బోధించుచు సమాజమందిరములో ఈ మాటలు చెప్పెను.**

▣ **6:52 ఎన్.ఎ.ఎస్.బి. "వాదించిరి"**

**ఎన్.కె.జె.వి. "వివాదపడిరి"**

**ఎన్.ఆర్.ఎస్.వి "గొడవపడిరి"**

**టి.ఇ.వి. "కోపముతో వాదులాడిరి"**

**ఎన్.జె.బి. "వాదులాడిరి"**

ఇది ఇంపెర్ఫెక్ట్ క్రియా రూపములో ఉన్నది. ఇది పూర్వ కాలము ఆరంభమైన పనినిగానీ, ఆరంభమై ఆగిపోయిన పనిగా తెలియజేయును.

ఇది వివాదకొరకైన బలమైన గ్రీకు పదము (అ.పో. 7:26, I తిమో 2:23-24; తీతుకు 3:9) ఇది II కొరి 7:5 మరియు యాకోబు 4:1-2 రూపక అలంకార ప్రాయంగా వాడబడినది.

▣ **"ఈయన తన శరీరమును ఏలాగు తిననియ్యగలడు"** యేసు సాధారణంగా పొరపాటుగా అర్థం చేసుకొనే రూపకాలంకారము మాట్లాడెను. (1) నికోదేము, 3:4; (2) సమరయ స్త్రీ. 4:11; (3) యూదుల జనసమూహము, 6:52; మరియు (4) శిష్యులు, 11:11

**6:53-57** 53 మరియు 54వ లలోని క్రియలు శ్రద్ధ గొలిపేవి. 53వ లో "తినుట" మరియు త్రాగుట" అనేవి స్వచ్ఛందపుక్రియలు 54వ లోని క్రియలు కొనసాగే కార్యములు (56, 57, 58) ఒకడు యేసునకు స్పందిస్తూ, కొనసాగాలి అని ఇది తెలియజేస్తుంది. (44వ) దీనిని అక్షరార్థముగా తీసుకొనినట్లయితే రక్తమును త్రాగుట అనే భయంకర కార్యమును తెలియజేస్తుంది. (లేవి) (17:10-14) అరణ్యములో ఇవ్వబడిన మన్నా ఉపమానమును (58వ) ప్రభురాత్రి సంస్కరణముతో పోల్చి చెప్పటము చారిత్రక అమరికకు మరియు సాహిత్య అమరికను పాడుచేయటమే.

**6:54 "రక్తము, శరీరము"** ఇది సంపూర్ణ వ్యక్తిని సూచించే ఒక రూపక అలంకార రీతి.

**6:55 "నిజమైన ఆహారము ... నిజమైన పానము"** నిజము గురించి విశేషణ రీతిలో చెప్పే యోహాను ప్రత్యేకత ఇది. ఇతర క్రొత్త నిబంధన రచయితల తరువాత యోహాను వ్రాసినట్లు తెలుసుకోవాలి.

బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చి, ఆచారఖర్మ కాండలు గురించి, మానవ జ్ఞానము (వాస్టిజిజమ్) గురించి నొక్కి చెప్పబడింది.

**ప్రత్యేక అంశము : యోహానులోని "సత్యము" (17:3లోని ప్రత్యేక అంశమును కూడా చూడండి)**

లోగోస్ విషయంలో చూచినట్లు ఒక విధంగా చూసినట్లయితే యోహాను హీబ్రూ మరియు గ్రీకు పదముల కలయికను అలెతియాగా "సత్యము" విషయంలో చేసియున్నాడు. హీబ్రూలో ఎమెత్ సత్యంను నమ్మకత్వమును వివరించును. గ్రీకులో ఇది ప్లేటో యొక్క 'నిజము ప్రతిగా అసత్యము', పరలోకమునకు ప్రతిగా ఇహలోకము కలిసియుంది. దేవుడు తన కుమారునిలో సత్యమును ప్రత్యక్ష పర్చినాడు ఇది వేర్వేరు రీతులుగా చెప్పబడింది.

1. నామవాచకము, అలెతియా, సత్యము, నమ్మకత్వము
    - ఎ. యేసు సంపూర్ణ కృప మరియు సత్యము (1:14, 17 - పాత నిబంధన పదములు)
    - బి. యోహాను యొక్క సాక్ష్యమునకు యేసు వెలుగు (4:33; 18:37 - చివరి పాత నిబంధన ప్రవక్తలు)
    - సి. యేసు సత్యమును పలికెను (8:4,44,45,46- ప్రత్యక్షత వ్యక్తిగతమైనది మరియు విశేషణీయం)
    - డి. యేసు (లోగోస్, 1:1-3) సత్యము (17:17)
2. విశేషణము, అలెలేస్, నిజము, నమ్మదగినది
    - ఎ. యేసుని సాక్ష్యము (5:31-32; 7:18; 8:13-14)
    - బి. యేసుని తీర్పు (8:16)
3. క్రియా విశేషణము, అలెతినస్, నిజము

ఎ. యేసు నిజమైన వెలుగు (1:9)

బి. యేసు నిజమైన ఆహారము (6:32)

సి. యేసు నిజమైన ద్రాక్షవల్లి (15:1)

డి. యేసు నిజమైన సాక్షి (19:35)

4. క్రియా విశేషణము, అలెతోస్, నిజముగ

ఎ. యేసు లోక రక్షకుడని ఇచ్చిన సమరయ స్త్రీ సాక్ష్యము.

బి. యేసు మోషే దినాలలో వ్యతిరేకించిన మన్నావంటి నిజమైన ఆహారము మరియు పానము.

5. సత్యము అన్నపదము దాని నుండి ఇతర పర్యాయ పదాలు యేసుని గూర్చిన సాక్ష్యమును తెలియజేయుచున్నది.

ఎ. బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క సాక్ష్యము సత్యము (19:35) (10:41)

బి. శిలువయొద్ద నిల్చిన సైనికులలో ఒకని సాక్ష్యము సత్యము (21:24)

డి. యేసు సత్యప్రవక్తగాచ వాడబడినాడు (6:14; 7:40)

పాత నిబంధన మరియు క్రొత్త నిబందనలోని 'సత్యమును గూర్చిన చర్చకొరకు జార్జి ఇ.లాడ్ యొక్క తియాలజీ ఆఫ్ న్యూటెస్టమెంట్ పే.263-269.

**6:56 "వాడు నాయందును నేను వానియందును నిలిచియుందుము"** ఇదే సత్యము యోహాను 15:4-7 I యో.2:6, 27, 28; 3:6, 24 లో కూడా చెప్పబడింది. ఇది పరిశుద్ధుల యొక్క కొనసాగే సహనము (గలతీ 6:9; ప్రక 2:7, 11, 17, 26; 3:5, 12, 21). నిజమైన స్పందన కొనసాగేస్పందనచే వెలకట్టబడుతుంది. అమెరికాలో సువార్తలో కొనసాగే సహనము తప్పిపోతున్న మూలము. ఒకడు విశ్వాసముతో ప్రారంభించటము కాదు గాని విశ్వాసముతో ముగించటము అవసరము. "నిజమైన ఏర్పాటునకు ఋజువు అంతమువరకు పట్టుకొనడమే" అని జోనతాన్ ఎడ్వర్డ్ చెప్పెను మానవుని రక్షణ నిత్యత్వము నుండి నిత్యత్వము వరకు అనేది దేవుని యొక్క ఉద్దేశ్యము మరియు తలంపు అయినప్పటికినీ ఇది విశ్వాసము, జయించే విశ్వాసము, సహించే విశ్వాసముపై ఆధారపడి ఉంది" అని W.T కానర్ చెప్పెను.

**6:57 "జీవము గల తండ్రి"** ఈ వాక్యము సాటిలేనిది, కాని ఈ అంశము తరచుగా బైబిల్ లో వాడబడినది. దేవునికి ఈ పేరు వచ్చుటకు అనేక కారణములు కలవు.

1. నిబంధన దేవుని యొక్క ప్రాధమిక నామము (నిర్గమ 3:12, 14-16; 6:2-3)

2. దేవునిచే ప్రమాణములు "నేను జీవించులాగున" లేక "దేవుని నామములో" "యోహాను జీవముతోడు" (సంఖ్యా 14:21,28; యెషయా 49:18; యిర్మియా 4:2)

3. దేవునికి వివరణగా (కీర్తన 42:2; 84:2; యెహోషువా 3:10; యిర్మియా 10:10; దాని 6:20; హూషేయా 1:10; మత్తయి 16:16; 26:33; అపో 14:15; రోమా 9:26; 2.కొరి 3:3; 6:16; 1థెస్స 1:9; 1.తిమో 3:15; 4:19; హెబ్రీ3:12; 9:14; 10:21; 12:22; ప్రక 7:2)

4. యోహాను 5:26లోని మాటలో తండ్రిలో జీవమున్న లాగున, అది కుమారునికి అనుగ్రహించెను మరియు 5:21లో తండ్రి లేపులాగున కుమారుడు లేపును.

**6:58** ఇది పాత, క్రొత్త నిబంధనల పోలిక, యేసునకు మరియు మోషేనకు పోలిక (హెబ్రీ పత్రిక చూడండి)

**"పితరులు తినినను చనిపోయిరి"** ఇది వంశావళి ద్వారా రక్షణ వచ్చును అనే దానిని తృణీకరించటము (8:33-39) లేక మోషే ధర్మశాస్త్రము ద్వారా రక్షణవచ్చును అన్నదానిని తృణీకరించటము

**6:59** యేసు ఆయనకాలము నాటి యదామతమును ఆచరించెను. ఆయన సమాజ మందిరములో నేర్చుకొనెను, ఆయన సమాజమందిరములో ఆరాధన చేసెను, ఆయన సమాజ మందిరములో బోధించెను. ఆయన ధర్మశాస్త్రపు నియమములన్నింటిని నెరవేర్చెను. సమాజమందిరము బబులోను చెరలో ప్రారంభమైనది. (క్రీ.పూ.605-538)

యూదులు ఆరాధన స్థలమును ప్రత్యేకంగా ప్రారంభించిరి. ఎక్కడ 10 మంది యూదులు ఉంటే అక్కడ ఆరాధన ఆరంభమైనది. ఇది సంస్కృతిని మరియు కట్టడాలను కాపాడినవి. యూదులు యూదయకు తిరిగివచ్చినప్పుడు ఈ ఆరాధన కార్యక్రమములు ఈ స్థానిక కేంద్రములుగా మారినవి.

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా). 6:60-65**

**60 ఆయన శిష్యులలో అనేకులు ఈ మాట విని – యిది కఠినమైన మాట యిది ఎవడు వినగలడని చెప్పుకొనిరి। 61. యేసు తన శిష్యులు దీనిని గూర్చి సణుగుకొనుచున్నారని తనకుతానే యెరిగి వారితో ఇట్లనెను – దీని వలన మీరు అభ్యంతర పడుచున్నారా? 62. అలాగైతే మనుష్యకుమారుడు మునుపున్న చోటునకు ఎక్కుట మీరు చూచినయెడల ఏమందురు? 63. ఆత్మయే జీవింపచేయుచున్నది; శరీరము కేవలము నిష్ప్రయోజనము. నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మీయ జీవమునైయున్నవి గాని। 64. మీలో విశ్వసించనివారు కొందరున్నారని వారితో చెప్పెను. విశ్వసించినవారెవరో, తన్ను అప్పగింపబోవునాడెవడో, మొదటినుండి యేసునకు తెలియును.। 65. మరియు ఆయన తండ్రిచేత వానికి కృప అనుగ్రహింపబడకుంటే ఎవడును నాయొద్దకు రాలేడని యీ హేతువును బట్టి మీతో చెప్పితినననెను.**

**6:60 "ఆయన శిష్యులలో అనేకులు"** "శిష్యులార" అన్నపదము విస్తృతి అర్థము కలది.

యోహాను సువార్తలో ఈ పదము మరియు "విశ్వసించు" అన్నపదము (1) నిజమైన అనుచరులు (68వ) మరియయు (2) తాత్కాలిక అనుచరులు (64వ, 8:31-47)గా వాడబడినది.

**6:62** ఇది మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము. ఇది ముగింపులేని అసంపూర్ణ వాక్యము వారు చూసినప్పటికిని స్పందించుట ఆలస్యం అగును కాబట్టి వ్యర్థము (ఫిలిప్పు 2:10-11)

▣ **"మునుపున్న చోటికి ఎక్కుట"** యేసు దిగివచ్చెను అని చెప్పట యొక్క కొనసాగే రీతి. ఇది ఆయన యొక్క పూర్వ ఉనికిని మరియు పరలోకమందు తండ్రితోని సన్నిహిత సంబంధమును తెలియజేస్తుంది. (17:5, 24).

**ప్రత్యేకాంశము : ఆరోహణ**

తిరిగి పరలోకమునకు ఆరోహణమగుటను గురించి పెట్టుటకు ఉపయోగించిన గ్రీకు పదములు అనేకమున్నవి.

1. 1॥కా.1:2. 11. 22 : అనలాంజన్ పైకి తీసుకొనబడుట (1 తిమో. 3:16). ఏలియా ఎత్తబడిన విషయంలో సెప్టుజింటులో కూడ వాడబడింది. II రా॥ 2:9, 11 మరియు I మక్కాబీయులు 2:58.
2. అ॥కా 1:9, ఎపెయిర్, "పైకెత్తబడుట" "పైకి లేపబడుట",
3. లూకా. 9:51, అనకోప్పిస్.
4. డీస్టోమి – బయలు వెళ్ళుట.
5. యోహాను 6:62; అనబయిన్., ఆరోహణగుట.

ఈ సంభవము మత్తయిలోగానీ, మార్కులో గానీ వ్రాయబడలేదు. మార్కు సువార్త 16:8లో ముగిసింది. కానీ తరువాత ముగ్గురు శాస్త్రులుచే కలుపబడిన వాటిలో ఈ సంభవము వివరించబడింది. 16:19 (అనలాంబన్)

**6:23** ఈ వచనము, 6వ అధ్యాయము యొక్క విస్తృత సంధర్భమును బట్టి పాత నిబంధనకు ప్రతిగా క్రొత్తనిబంధనకు మోషేకు ప్రతిగా యేసు సంబంధించినది. '58వ. 2. కొరి 3:6, హెబ్రీ పత్రికలోని రెండు నిబంధనల సరిపోలిక)

▣ **"జీవమునిచ్చు ఆత్మ"** ఇది యేసు కొరకు అలాగుననే ఆత్మ కొరకు వాడబడిన వాక్యభాగము. (1) ఆత్మ జీవమునిచ్చు జలము (7:38-39); యేసు జీవజలము (4:10-14); (2) పరిశుద్ధాత్మ సత్యపు ఆత్మ (14:17; 15:26; 16:13); యేసు సత్యము (14:16); (3) ఆత్మ ఆదరణ కర్త (14:16, 26; 15:26; 16:7) యేసు కూడా ఆదరణ కర్త (1. యోహాను 2:1) ప్రత్యేక అంశం 16వ అధ్యాయం చివర చూడండి.

**6:64** ఈ గుంపు తప్పుడు అనుసరులు యూదా ఈ గుంపునకు చెందినవాడే (70-71; 13:11) విశ్వాసపు అంతస్తులో

మర్మము ఉన్నది.

**6:65** ఇది 44వ.లోని సత్యమునే వ్యక్తపరుస్తుంది. పతనమైన మానవులు, వారు స్వచ్ఛందంగా దేవుని వెదకలేరు (రోమా 3:9-18 పాత నిబంధన వాక్యములు) ప్రత్యేక అంశం 6:44లో చూడండి.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 6:66:77**

**66.అప్పటి నుండి ఆయన శిష్యులలో అనేకులు వెనుక తీసి, మరి ఎన్నడును ఆయనను వెంబడింపలేదు. 67. కాబట్టి యేసు – మీరు కూడా వెళ్ళిపోవలెనని యున్నారా? అని పండ్రెండుమందిని అడుగగా 68. సీమోను పేతురు – ప్రభువా, యెవనివద్దకు వెళ్ళుదుము? నీవే నిత్యజీవపుమాటలు గలవాడవు; 69. నీవే దేవుని పరిశుద్ధుడవని మేము విశ్వసించి యెరిగియున్నామని ఆయనతో చెప్పెను. 70. అందుకు యేసు–నేను మిమ్మును పండ్రెండుగురిని ఏర్పరచుకొనలేదా? మీలో ఒకడు సాతాను అని వారితో చెప్పెను. 71. సీమోను ఇస్కరియోతు కుమారుడైన యూదా పండ్రెండు మందిలో ఒకడై యుండి ఆయన నప్పగింపబోవుచుండెను గనుక వానిగూర్చియే ఆయన ఈ మాట చెప్పెను.**

**6:67 "పన్నెండుమంది"** అపోస్తలు కొరకు యోహాను వాడుచున్న పదము ఇది (6:70, 71; 20:24)

**6:68 "సీమోను పేతురు ఈలాగు జవాబునిచ్చెను"** పేతురు పన్నెండు మంది తరపున మాట్లాడువాడు (మత్తయి 16:16).

ఇది వారికి నాయకుడని చెప్పుటలేదు (మార్కు 9:34; లూకా 9:46; 22:24)

▣ **"నీవే నిత్యజీవపు మాటలు గలవాడవు"** క్రైస్తవ్యము (1) వర్తమానములోని సత్యములో "నిత్యజీవపు మాటలు" కలవు (2) సత్యము యేసునిలో వ్యక్తమయినది కాబట్టి సువార్త ఒక వర్తమానము మరియు ఒక వ్యక్తి. పిస్టిస్ అన్న పదము (1) వర్తమానము (యూదా3, 20), మరియు (2) ఒక వ్యక్తికి (యోహాను 1:12; 3:15-16) సంబందించినది.

**6:69 "మేము విశ్వసించి యెరిగియున్నాము"** ఇది రెండునూ సంపూర్ణ క్రియా సూచకములుగా ఉన్నది. 53వ. లోని రక్షణ గతంలో సంపూర్తి చేయబడిన కార్యముగా కనిపిస్తుంది. 40, 53, 54, 56 మరియు 57లోని రక్షణ భూతకాలంగా, కొనసాగేదిగా, గతంలో ప్రారంభమై ప్రస్తుతపు ముగియబడి స్థిరస్థాయిలో ఉండినట్టు కనిపిస్తుంది. నిజమైన రక్షణ ఈ గ్రీకు పదములలో చెప్పబడింది.

1. "రక్షింపబడిన" – ఆరోయిస్ట్ – రోమా 8:24
2. "రక్షింపబడుతున్న" – భూత – 1.కొరి. 1:18 మరియు
3. "రక్షింపబడియున్న" – వర్తమాన – ఎఫెసి 2:5-8
4. "రక్షింపబడుదురు" – భవిష్యత్ – రోమా 5:9, 10; 10:9.

▣ **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.ఆర్.ఎస్,వి, ఎన్.జె.బి. "నీవు దేవుని పరిశుద్ధుడవు"**

**ఎన్.కె.జె.వి. "నీవు క్రీస్తువు, జీవముగల దేవుని కుమారుడవు"**

**టి.ఇ.వి. "దేవుని నుండి వచ్చిన పరిశుద్ధుడవు"**

ఈ సందర్భములో ప్రతుల సమస్య ఉన్నది. పొట్టి వ్రాతలు (ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.ఆర్.ఎస్.వి, ఎన్.జె.బి.) పురాతన గ్రీకు ప్రతులచే బలపర్చబడుతున్నవి. పి$^{75}$ కు బి,సి,డి,ఎల్ మరియు తదుపరి శాస్త్రాలు మార్త యొక్క ఒప్పుదలపై ఆధారము చేసుకొని ఆనపు మాటలను చేర్చినారు. 11:27 లేక 16:16లోని పేతురు మాటలను బట్టి "పరిశుద్ధుడవైన దేవుని కుమారుడు।" అన్న బిరుదు పాత నిబంధనలో మెస్సియా కొరకైనది ఇది లూకా 1:35 మరియు అపో 3:14లో చెప్పబడినది ఈ పేరుతోనే మార్కు 1:24; లూకా 4:34లో దయ్యము యేసుని పిలిచినది.

**6:70 "నేను మిమ్మును ఏర్పరచుకొనలేదా?** ఇది శిష్యుల యొక్క దైవిక ఏర్పాటును తెలియజేస్తుంది. (44, 65వ) లోని యేసుని ప్రశ్నను గమనించండి. దైవిక నిర్ణయము మరియు మానవుని స్వచ్ఛంద స్పందన బైబిల్ తన్యతలో

నిల్చియుండాలి. అవి నిబంధన బంధంలోని రెండు కోణములు.

▣ **"మీలో ఒకడు అపవాది"** ఎంత వింతగొలిపే వాక్యము వెనుకకు వెళ్ళిపోయిన శిష్యులలో ఒకడు కాదుగాని (66వ), ఏర్పరచబడిన 12మంది అపోస్తలులో ఆయన యందు విశ్వాసముంచిన వారిలో ఒకడు. 13:2 లేక 27నకు చాలా మంది సంబంధము కలిపారు. ఈ వచనమునకు సంబంధించి అనేక భావనలు కలవు (1) యేసు ఎందుకు ఒక దుష్టుని ఏర్పరచుకోవాలి? మరియు (2) ఈ సందర్భంలో ఈ పదము యొక్క అర్థము ఏమిటి? మొదటిది, ముందు చెప్పబడిన ప్రవచనములతో సంబంధము కలది (17:12; కీర్త 41:9) యూదా క్షమింపరాని పాపమునకు చివరి మాదిరి వినిన తరువాత చూసిన తరువాత యేసుతో అనేక సంవత్సరములు, ఉన్నప్పటికి యేసుని తృణీకరించాడు.

రెండవ ప్రశ్న రెండు అర్థములు కల్గియున్నది. (1) కొంత మంది దీనిని అపవాదితో పోల్చుదురు. అ.పో. 13:10 మరియు ప్రక 20:2) అపవాది యూదాలో ప్రవేశించినట్టుగా (13:2, 27) లేక (2) కొంతమంది జాతీయతకు చెందినదిగా వాడుచున్నారు (1.తిమో 3:11; 2. తిమో 3:3; మరియు తీతుకు 2:3).

రెండవ ప్రశ్న రెండు అర్థములు కల్గియున్నది. (1) కొంతమంది దీనిని అపవాదితో పోల్చుదురు. అ.పో.13:10 మరియు ప్రక 20:2) అపవాది యూదాలో ప్రవేశించినట్టుగా (13:2, 27) లేక (2) కొంతమంది జాతీయతకు చెందినదిగా వాడుచున్నారు (1.తిమో 3:11; 2.తిమో 3:3; మరియు తీతు 2:3).

యూదా పాత నిబంధన భావనలో ఆ సాతానుతో పోల్చి నిందించేవాడు. గ్రీకు పదము దూషకుడుగా లేక కల్పన కథలు చెప్పే వాడిగా చెప్పుచున్నది. గ్రీకు పదము సమ్మిళిత పదమై "అడ్డుగా విసరుట" ను సూచిస్తుంది.

**6:71 "సీమోను కుమారుడైన ఇస్కరియోతు"** ఇస్కరియోతునకు సంబంధించి రెండు గత చరిత్రలు కలవు; (1) యూదాలోని పట్టణము నుండి వచ్చిన కెరియోత్ అను పేరుగల వ్యక్తి (యోహా, 15:25). ఇవి సత్యమైనట్లయితే యూదా మాత్రమే గలిలయేతర అపోస్తలుడు; లేక (2) గ్రీకు నుండి, యూదుల హతవాదులు, ఉపయోగించిన కత్తిపేరు, ఇది యూదా జెలోతీయుల, వర్గమైన యూదుల విప్లవాద వర్గమునకు చెందిన వాడని సూచిస్తుంది. 18:1లోని పూర్తి నోట్‌ను చూడండి.

▣ **"ఆయనను అప్పగించబోవుచున్నాడు"** ఈ గ్రీకు పదము విస్తారముగా అనువదించబడినది మరియు చాలా సందర్భములలో తటస్థము అయినప్పటికినీ యూదా యేసుని అప్పగించటము అనేది విస్తృతంగా ఒప్పుకొనబడినది.

**చర్చించుకొనుటకు ప్రశ్నలు :**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఈ చర్చించుకొను ప్రశ్నలు పుస్తకంలోని ఈ భాగములోని ముఖ్య విషయాలను గూర్చి ఆలోచించుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచనలు ఇచ్చుటకే గాని ఇవే ఆలోచనలు కావు.

1. యోహాను – 6 ప్రభు రాత్రి భోజనపు చర్చా? ఎందుకు? ఎందుకు కాదు?

2. "నేనే జీవాహారము" అని చెప్పుటలో యేసు ఉద్దేశ్యము ఏమిటి?

3. ఈ గుంపునకు యేసు ఎందుకు అటువంటి విపరీత వాక్యములను చెప్పుచున్నాడు?

యోహాను - 7

| | ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు. | | | |
|---|---|---|---|---|
| యు.బి.ఎస్. | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి. | జె.బి. |
| యేసు సహోదరుల అవిశ్వాసము | యేసు సహోదరుల అపనమ్మకము | యేసు జీవ జలం | యేసు మరియు ఆయన సహోదరులు | యేసు యెరుషలేము వెళ్ళి బోధించుట |
| 7:1-9 | 7:1-9 | 7:1-9 | 7:1-9 | 7:1 |
| పర్ణశాలల పండుగలో యేసు | పరలోక పండితుడు | | గుడారముల పండుగలో యేసు | 7:2-9 |
| 7:10-13 | 7:10-24 | 7:10-13 | 7:10-11 | 7:10-13 |
| | | | 7:12-13 | |
| 7:14-24 | | 7:14-18 | 7:14-15 | 7:14-24 |
| | 7:19-24 | | | |
| | | | 7:20 | |
| | | | 7:21-24 | |
| ఈయన క్రీస్తా? | ఈయన క్రీస్తై ఉన్నాడా? | | ఈయన మెస్సియా? | మెస్సియ్యను గూర్చి ప్రజలు మాట్లాడుట |
| 7:25-31 | 7:25-31 | 7:25-31 | 7:25-27 | 7:25-27 |
| | | | 7:28-29 | 7:28-29 |
| | | | 7:30-31 | 7:30 |
| యేసును బంధించుటకు నిర్గమమును అధికారులు పంపబడుట చెప్పుట | యేసు మరియు మత నాయకులు | | యేసును బంధించుటకు బంట్రోతులు పంపబడుట | యేసు తన గూర్చి ముందుగా |
| | | | | 7:31-34 |
| 7:32-36 | 7:32-36 | 7:32-36 | 7:32-34 | |
| | | | 7:35-36 | |
| జీవజల నదులు | పరిశుద్ధాత్మ వాగ్దానము | జీవజలనదుల ఊట | జీవజలముల నదులు | |
| 7:37-39 | 7:37-39 | 7:37-39 | 7:37-39 | 7:37-38 |
| | | | | 7:39 |
| ప్రజల మధ్య విభేదము | ఈయన ఎవరు | | ప్రజల మధ్య విభేదము | మెస్సియా ఉనికిపై తాజా అన్వేషణ |
| 7:40-44 | 7:40-44 | 7:40-44 | 7:40-44 | 7:40-44 |
| అధికారములో ఉన్న వారి అవిశ్వాసము | అధికారులచే తృణీకరించబడుట | | యూదుల, అధికారుల అవిశ్వాసము | |
| 7:45-52 | 7:45-52 | 7:45-52 | 7:45,7:46 | 7:45-52 |

7:47-49

7:50-51,7:52

**మూడవ పఠన చక్రము (VII పేజి చూడుము)**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువ వలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

**1-52 వచనములకు కాలానుగుణ ఆలోచనలు.**

**పూర్వ చరిత్ర**

ఎ. 5వ మరియు 6వ అధ్యాయములు అమరిక పస్కా పండుగగా కనిపిస్తుంది. 7:1 నుండి 10:21 వరకు పర్ణశాలలు పండగ అమరికగా కనిపిస్తుంది (7:2)

బి. పర్ణశాలల పండుగ ప్రత్యేకంగా కోత నిమిత్తమైన కృతజ్ఞతా పండగ (కూర్చుకొనే పండగ, నిర్గమ 23:16; 34:22) నిర్గమం యొక్క అనుభవమును గుర్తుకు తెచ్చుకొనే సమయం. (పాకల పండుగ అని కూడా పిలువబడుతుంది. లేవి 23:29-44 మరియు ద్వితీ 16:13-15) ఇది త్రిషి యొక్క 15వ దినము వస్తుంది, ఇది మన లెక్కలో సెప్టెంబరు ఆఖరునకు లేక అక్టోబరు ఆరంభానికి వస్తుంది.

**పద మరియు వాక్య ధ్యానము:**

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా): 7:1-9**

**1. అటు తరువాత యూదులు ఆయనను చంప వెదకినందున యేసు యూదయలో సంచరించనొల్లక గలిలయలో సంచరించుచుండెను. 2. యూదుల పర్ణశాలల పండగ సమీపించెను గనుక 3. ఆయన సహోదరులు ఆయనను చూచి – నీవు చేయుచున్న క్రియలు నీ శిష్యులును చూచునట్లు ఈ స్థలము విడిచి యూదయకు వెళ్లుము. 4. బహిరంగమున అంగీకరింపబడ గోరువాడెవడును తన పని రహస్యమును జరిగింపడు. నీవు ఈ కార్యములు చేయుచున్న యెడల నిన్ను నీవే లోకమును కనబరచుకొనుమని చెప్పిరి. 5. ఆయన సహోదరులైనను ఆయన యందు విశ్వాసముంచలేదు. 6. యేసు – నా సమయమింకను రాలేదు; మీ సమయమెల్లప్పుడును సిద్ధముగానే యున్నది. 7. లోకము మిమ్మును ద్వేషింపనేరదు గాని, దాని క్రియలు చెడ్డవని నేను దానిని గూర్చిసాక్ష్యమిచ్చుచున్నాను. గనుక అది నన్ను ద్వేషించుచున్నది. 8. మీరు పండగకు వెళ్ళుడి; నా సమయమింకను పరిపూర్ణము కాలేదు గనుక నేను ఈ పండగకు ఇంకను వెళ్ళనని వారితో చెప్పెను. 9. ఆయన వారితో ఈలాగున చెప్పి గలిలయలో నిలిచిపోయెను.**

**7:1 "యూదులు ఆయనను చంప యత్నించినందున"** యోహాను సువార్తలో "యూదులు" ఒక దుష్ట అర్థమును కల్గియున్నారు (1:19; 2:18, 20; 5:10, 15, 16; 6:41, 52; 7:1, 11, 13, 35; 8:22, 52, 57; 9:18, 22; 10:24, 31, 33; 11:8; 19:7, 12; 20:19) యూదుల యొక్క ద్వేషపూరిత మరియు హంతక తలంపు అనేకసార్లు నమోదు అయినది. (5:16-18; 7:19, 30, 44; 8:37, 40, 50; 10:31, 33, 39; 11:8, 53)

**7:2 "యూదుల పండుగైన పర్ణశాలల పండుగ"** ఇది గుడారముల పండగఅని కూడా పిలువబడుతుంది (లేవి 23:34-44; ద్వితీ 16:13-17) ఎందుచేతనంటే కోతకాలమున గ్రామములోని గ్రామస్థులు పొలములోని చిన్న చిన్న గుడారములలో ఉంటూ వారి నిర్గమము అనుభవమును గుర్తునకు తెచ్చుకొందురు. ఈ పండుగ యొక్క పూజా మరియు సాహిత్యము 7:1-10:21 యొక్క బోధనకు పూర్వరంగమును ఏర్పడినది.

**7:3 "ఆయన సహోదరులు"** 2:12 నుండి ఇది యేసు కుటుంబము యొక్క మొట్ట మొదటి ప్రస్తావన. వారు యేసు యొక్క తలంపు. పద్దతి లేక ఉద్దేశ్యమును అర్ధము చేసుకోలేకపోయిరి.

▣ **"ఈ స్థలము విడిచి యూదయకు వెళ్ళుము"** ఇది యాత్రికుల యొక్క వార్షిక యాత్రగా కనిపిస్తుంది (లూకా 2:41-44) యోహాను యెరూషలేములోని యేసుని పరిచర్యను గురిగా చూపిస్తున్నాడు.

**7:4 "బహిరంగమున" ప్రత్యేక అంశము వెంబడిస్తుంది"**

**ప్రత్యేక అంశము :** ధైర్యము (పర్రెసియా) ఇది గ్రీకు పదము "అంత" (పాన్) మరియు "మాట" (రెసిస్) ల సమ్మిళిత పదము. ఈ స్వేచ్ఛ లేక మాటలాడుట కొరకైన ధైర్యము వ్యతిరేకత లేక తృణీకారము పొందిన పరిస్థితులలో కనపర్చు ధైర్యంగా కనిపిస్తుంది. (యోహాను 7:13; 1థెస్స 2:9-13) యోహాను రచనలలో 13 సార్లు ఇది బహిరంగ ప్రకటనగా వాడబడినది (యోహాను 7:4; ఇంకా పౌలు రచనలలో కొలస్సి 2:15) కొన్ని సమయములలో ఇది సామాన్యంగా "స్పష్టంగా" అని అర్థమిస్తుంది. (యోహాను 10:24; 11:14; 16:25, 29) అపోస్తలుల కార్యములలో అపోస్తలులు యేసుని గురించి ఈ రీతిలోనే మాట్లాడియున్నారు. యేసు ఏ విధంగా తండ్రిని గూర్చి మరియు ఆయన ప్రణాళికలను గూర్చి మరియు వాగ్దానములను గూర్చి మాట్లాడెనో ఆ విధంగా మాట్లాడినారు. (అ.పో. 2:29; 4:13, 29, 31; 9:27-28; 13:46; 14:3; 18:26; 19:8; 26:26; 28:31) పౌలు కూడా ధైర్యంగా సువార్త ప్రకటించులాగున ప్రార్ధించుమని అడిగెను. (ఎఫె 6:19; 1.థెస్స 2:2) మరియు సువార్త జీవించులాగున ప్రార్ధించమని అడిగెను (ఫిలి 1:20) పౌలు యొక్క రాకడ కాలపు నిరీక్షణ క్రీస్తు నందు ఈ దుష్టయుగంలో ధైర్యంగా సువార్తను ప్రకటించుటకు నమ్మికను ఇచ్చెను. (2. కొరి 3:11-12) అదే విధంగా యేసుని అనుచరులు సరైన రీతిలో స్పందించుదురనే నమ్మిక పౌలు కల్గియున్నాడు. (2కొరి 7:4)

ఈ పదమునకు వేరొక దృక్పధము కలదు. హెబ్రీ పత్రిక దీనిని సాటిలేని రీతిగా వాడుచున్నవి. అదేమనగా, క్రీస్తు నందలి ధైర్యంతో దేవుని యొద్దకు చేరి ఆయనతో మాట్లాడవచ్చు. (హెబ్రీ 3:6; 4:16; 10:19, 35). విశ్వాసుల కుమారుని ద్వారా తండ్రితో సన్నిహిత సహవాసములోనికి అంగీకరించబడినారు మరియు ఆహ్వానించబడినారు.

నమ్మకము. ధైర్యము, నిశ్చయత అనునది ఈ క్రింది వాటికి సంబంధించినది.

ఎ. మనుష్యులు. (అపొ॥కా. 2:29; 4:13, 31, II కొరి.3:12; ఎఫె 6:19).

బి. దేవుడు (I యోహాను. 2:28; 3:21; 4:12; 5:14; హెబ్రీ. 3:6; 4:6; 10:19).

2. నిష్కపటముగా మాట్లాడుట, స్పష్టముగా మాట్లాడుట, అసంగ్దిద్దముగా మాట్లాడుట (మార్కు 8:22; యోహాను 7:13; 10:24; 11:14; 16:25; అ॥కా. 28:31)

3. సమస్యాత్మకమైన పరిస్థితులలో బహిరంగముగా ప్రసగించుటను గూర్చి వాడబడిన పర్యాయపదాలు (పరోసియాజోమి). (అపొ॥కా. 18:26; 19:8; ఎఫె. 6:20; I థెస్స. 1:22).

ఈ సందర్భములో ఇది భవిష్యత్తును గూర్చిన నమ్మకమును సూచించుచున్నది. విశ్వాసులు యేసు రెండవ రాకడను గురించి భయపడకూడదు. నమ్మకముతో కూడిన విశ్వాసముతో దానిని ఎదుర్కొనాలి. ఎందుకనగా వారు యేసులో ఉన్నారు. యేసును పోలిన జీవితం జీవిస్తారు.

▣ **"యెడల"** ఇది మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యమై యున్నది. రచయిత దృక్పధము నుండి సత్యంగా దృవీకరించబడినవి.

**7.5 "ఆయన సహోదరులైననూ ఆయన యందు విశ్వాసముంచలేదు"** నీవు అదే ఇంటిలో నివసిస్తుండినప్పుడు యేసుని మెస్సియ్యగా అంగీకరించటం చాలా కష్టతరము (మార్కు 3:20-21) యేసు ఆయన సహోదరీలను,

సహోదరులను పట్టించుకొనెను. ఆయన యొక్క పునరుత్థానము తదుపరి ప్రత్యక్షత వారి కొరకే వారు ఆయన యందు విశ్వాసముంచిరి యాకోబు యెరూషలేము సంఘమునకు నాయకుడాయెను. క్రొత్త నిబంధన కానన్‌లో యాకోబు మరియు యూదా వ్రాసిన పుస్తకములు చేర్చబడినవి.

**"నిన్ను నీవే లోకమునకు కనపరుచుకొనుము."** 4వ.లోని వారు ఉపయోగించిన "లోకము" అన్న పదమును తీసుకొని 7వ.లో దానికి వ్యాఖ్యానిస్తున్నాడు. లోకము ఆయనను అంగీకరించుటము లేదు, సానుభూతిని చూపుటలేదు కాని ద్వేషిస్తున్నది. (15:18-19; 17:14; 1. యోహా 3:13) యేసు లోకము యొక్క తీర్పును మరియు పాపమును ప్రత్యక్షపరిచెను. (3:19-20)

**7:6 "నా సమయమింకను రాలేదు"** యేసు, ఆయన పరిచర్యను ఎరిగి యుండెను (12:23; 13:1; 17:1-5) ఈ సువార్త సంఘటనలు తెరువబడుటకు దైవిక క్యాలెండర్ కలదు.

**7:8 ఎన్.ఎ.ఎస్.బి, "నేను ఈ పండుగకు ఇంకనూ వెళ్ళనూ, మీరే వెళ్ళుడి"**
**ఎన్.కె.జె.వి "ఈ పండుగకు నేనింకనూ వెళ్ళను, మీరే వెళ్ళుడి"**
**ఎన్.ఆర్.ఎస్.వి, ఎన్.జె.బి., "నేను ఈ పండుగకు వెళ్ళను, మీరే వెళ్ళుడి"**
**టి.ఇ.వి. "ఈ పండుగకు వెళ్ళను, మీరే వెళ్ళుడి"**

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) వాక్యము: 7:10-13**
**10. అయితే ఆయన సహోదరులు పండుగకు వెళ్ళిపోయిన తరువాత ఆయన కూడా బహిరంగముగా వెళ్ళక రహస్యముగా వెళ్ళెను. 11. పండుగలో యూదులు - ఆయన ఎక్కడని ఆయనను వెదకుచుండిరి. 12. మరియు జనసమూహము ఆయన గూర్చి గొప్ప సణుగు పుట్టెను; కొందరాయన మంచివాడనిరి; 13. అయితే యూదులకు భయపడి ఆయనను గూర్చి యెవడును బహిరంగముగా మాటలాడలేదు.**

చాలా పురాతన గ్రీకు ప్రతులు (మరియు డి) "ఇంకనూ" అన్న క్రియా విశేషణమును కల్గియుండలేదు. (ఎన్.ఎ.ఎస్.బి). ఇది 8 & 10 వచనాల మధ్య ఉన్న విభేదమును తొలగించుట కొరకైన ఆరంభకాలపు శాస్త్రుల ప్రయత్నం కావచ్చును. క్రియా విశేషణము ఎమ్.ఎస్.ఎస్.[66], పి[75], బి.ఎల్.టి. & డబ్ల్యు (ఎన్.కె.జె.వి 20 శతాబ్దపు క్రొత్త నిబంధన ఎన్.ఐ.వి.) లలో ఉన్నది.

**7:11** తెలుగు **"యూదులు"** ఈ అధాయములో యేసుని ఎదుర్కొనే నాలుగు వర్గములు కలవు. (1) ఆయన సహోదరులు: (2) "యూదులు" - మతనాయకులను సూచిస్తుంది; (3) "జన సమూహము" పర్ణశాలల పండుగకు వచ్చిన యాత్రికులు; (4) యెరూషలేము ప్రజలు మహాసభ మరియు యేసుని చంపాలనే వారి కుట్ర తెలిసిన వారు.

**7:12 "జన సమూహములో ఆయనను గూర్చి గొప్ప సణుగు పుట్టెను"** ప్రతి జనసమూహములో సువార్త ఏమి చేయునో దానికి మాదిరిగా ఉన్నది. మానవ జాతిలో వేర్వేరు అంతస్థులలో ఆత్మీయ జ్ఞానముండునని సూచిస్తుంది.

**7:13 "యూదులు"** ఈ సమూహమంతా యూదులే. యెరూషలేంలోని మతనాయకులందరిని సూచించుటకు వాడబడిన యోహాను యొక్క ప్రత్యేక పదము. ఇది 7:1లో నోట్ చూడండి.

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) వాక్యము : 7:14-18**
**14. సగము పండుగైనప్పుడు యేసు దేవాలయములోనికి వెళ్ళి బోధించుచుండెను.। 15. యూదులు అందుకు ఆశ్చర్యపడి - చదువుకొనని ఇతనికి ఈ పాండిత్యమెట్లు వచ్చెనని చెప్పుకొనిరి.। 16. అందుకు యేసు చేయు బోధ నాది కాదు; నన్ను పంపినవానిదే.। 17. ఎవడైనను ఆయన చిత్తముచొప్పున చేయ నిశ్చయించుకొనిన యెడల, ఆ బోధ దేవుని వలన కలిగినదో, లేక నా యంతట నేనే బోధించుచున్నానో, వాడు తెలుసుకొనెను. 18. తనంతట తానే బోధించువాడు స్వకీయ మహిమను వెదకును గానీ తన్ను పంపినవాని మహిమను వెదకువాడు సత్యవంతుడు ఆయన యందు ఏ దుర్నీతియు లేదు.।**

**7:14 "సగము పండుగైనప్పుడు"** ఈ సమయము వరకు యేసు వేచియుండుటకు గల కారణము అనిశ్చయమైనప్పటికి, ఈ కాలయాపన యాత్రికులు మరియు పట్టణ ప్రజలు యేసుని గూర్చి చర్చించుకొనుట కొరకు అవకాశమిచ్చెను.

అదే విధంగా ఈ ఆలస్యం యూదా మతనాయకులు యేసు యెడల వారికున్న ద్వేషమును బయలుపర్చుట కొరకు అవకాశమిచ్చెను.

**7:15 "చదువుకొనని ఇతనికి ఈ పాండిత్యమెట్లు వచ్చెనని"** ఇది సాధారణంగా, ఆయన అరబ్బీల పాఠశాలకు హాజరు కాలేదని, మరియు ఏ ప్రముఖ రబ్బీ యొక్క శిష్యుడు కాదని అర్థమిస్తుంది. "ఈ మనుష్యుడు" అను పదము అమర్యాద పూర్వకమును సూచిస్తుంది (18:17, 29).

యేసుని బోధ అతని శ్రోతలకు ఆశ్చర్యమును కల్గించింది (మార్కు 1:21-22, లూకా 4:22) ఎందుచేతనంటే (1) సారాంశము (2) రూపము ఇతర రబ్బీలు ఒకరిని గూర్చి ఒకరు చెప్పెడివారు. యేసు అయితే దేవుని గూర్చి చెప్పేవాడు.

**7:16** యేసు తండ్రికి లోబడటను గూర్చియే కాక, తండ్రిని గూర్చిన జ్ఞానమును వ్యక్తపర్చుటలో శ్రద్ధ కలిగియున్నవాడు. వారికి ఇహలోక ఉపాధ్యాయులు కలరు, యేసునకు పరలోక గురువు కలరు.

**7:17 "యెడల" ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము.** ఇది శక్తి సామర్థ్యవంతమైన కార్యాన్ని సూచిస్తుంది. ఇది సార్వత్రిక సువార్త ఆహ్వానము యొక్క సార్వభౌమత్వము (6:44, 65). ఆత్మ హృదయమును తెరువవలెను. (16:8-13)

**7:18** పతనమైన మానవులకు యేసు ఆయన యొక్క అద్వితీయతను పర్చుకున్నాడు; (1) యేసు, ఆయన స్వంత మహిమను వెదుకలేదు; (2) యేసు తండ్రి మహిమను వెదకుచున్నాడు; (3) ఆయన సత్యము; మరియు (4) ఆయన పాపరహితుడు.

**"పంపినవాని మహిమ"** ప్రత్యేక అంశము 1:14లో చూడండి.

**ఎన్.ఎ.ఎస్.బి.( ప్రస్తుత తర్జుమా) 7:19-24**

**19. మోషే మీకు ధర్మ శాస్త్రం ఇయ్యలేదా? అయినను మీలో ఎవడును ఆ ధర్మ శాస్త్రమును గైకొనడు; మీరెందుకు నన్ను చంపజూచుచన్నారని వారితో చెప్పెను.। 20. అందుకు జనసమూహము– నీవు దయ్యము పట్టినవాడవు ఎవడు నిన్ను చంపజూచుచున్నాడని అడుగగా। 21. యేసు వారిని చూచి – నేను ఒక కార్యము చేసితిని; అందుకు మీరందరూ ఆశ్చర్యపోవుచున్నారు. 22. మోషే మీకు సున్నతి సంస్కారమును నియమించెను, ఈ సంస్కారము మోషే వలన కలిగినది కాదు, పితరులవలన కలిగినది, అయినను విశ్రాంతి దినమున మీరు మనుష్యునికి సున్నతి చేయుచున్నారు.। 23. మోషే ధర్మ శాస్త్రము మీరకుండునట్లు ఒక మనుష్యుడు విశ్రాంతి దినమున సున్నతి పొందును గదా. ఇట్లుండగా నేను విశ్రాంతి దినమున ఒక మనుష్యుని పూర్ణస్వస్థత గల వానిగా చేసినందుకు మీరు నా మీద ఆగ్రహపడు చున్నారేమి? 24. వెలిచూపును బట్టి తీర్పు తీర్చక న్యాయమైన తీర్పు తీర్చుడనెను.**

**7:19 వ్యాకరణ అమరిక "అవును"** అన్న జవాబును ఆశిస్తుంది.

▣ **"మీలో ఎవడును అ ధర్మశాస్త్రము గైకొనడు"** యెరూషలేములో కోరబడిన పండుగకు హాజరైన యూదులకు విభ్రాంతి కలిగించే వాక్యము.

మోషే ధర్మశాస్త్రము హత్య కొరకు ముందుగా చేసుకొనిన ప్రణాళికను నిషేదిస్తుంది కాని యూదా మతనాయకులు దానినే ప్రణాళిక చేస్తున్నారు. స్థానిక ప్రజలకు దీని గూర్చి తెలిసిన వారి ఆలోచనలను ఆపుటకు వారు ఇష్టపడుటలేదు లేదా ప్రశ్నించుటను ఆపుటకు వారు ఇష్టపడలేదు.

▣ **"ఎందుకు నిన్ను చంపజూచుచున్నారు"** 20వ.లోని ప్రశ్న మతనాయకుల నుండి రాలేదు గాని, ఆయనను చంపాలనుకుంటున్నారనే కుట్ర తెలియని యాత్రికులు అడుగుచున్నారు. తరువాత 25వ.లో యెరూషలేములోని ప్రజలు తెలుసుకొనిరి.

యేసు యొక్క శక్తిని మరియు జ్ఞానమును ప్రక్క దోవ పట్టించుట కొరకు మతనాయకులు యేసు దెయ్యం పట్టిన వాడు అని నింద మోపిరి. (మత్తయి 9:34; 11:18; 12:24; మార్కు 3:22-30; యోహాను 8:48-52; 10:20-21

**7:20 "నీవు దయ్యం పట్టిన వాడవు"** యేసుని ఎదుర్కొన్న ప్రతి ఒక్కరు యేసులో శక్తిని గుర్తించారనునది స్పష్టం. ప్రశ్న ఏమిటంటే ఎక్కడి నుండి ఈ శక్తి వచ్చింది? యూదా మతనాయకులు యేసు యొక్క సూచక క్రియలను ఆశ్చర్యకార్యములను తృణీకరించలేరు. కాబట్టి యేసు యొక్క శక్తికి ఆధారము దయ్యములని ప్రకటించిరి.

ఈ సందర్భములోనే యాత్రికులు ఇదే మాటను వేరే భావనతో పలికినారు. యేసు నిష్కారణముగా మరియు పరధ్యానముగా ప్రవర్తిస్తున్నట్లు దృఢపర్చిరి.

▣ **7:22 ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.కె.జె.వి. "మోషే వలన కలిగినది కాదు, కాని పితరుల వలననే కలిగినది"**

**ఎన్.ఆర్.ఎస్.వి "మోషే వలన కాదు, గాని పితరుల వలన కలిగినది"**

**టి.ఇ.వి. "ఇది మోషే వలన కలిగినప్పటికిని మీ పితరులు దీనిని ప్రారంభించిరి"**

**ఎన్.జె.బి "ఆయనతో ఆరంభమైనది కాదు, ఇది పితరులకు చెందినది"**

సున్నతి సంస్కారము మోషే ధర్మశాస్త్రముతో ప్రారంభం కాలేదు. (నిర్గమ. 12:48; లేవి 12:3) కాని యోహూవాతో ప్రత్యేక నిబంధనకు గుర్తుగా అబ్రహామునకు ఇవ్వబడినది.

▣ **"విశ్రాంతి దినమున మీరు మనుష్యునికి సున్నతి చేయుచున్నారు"** ఒక శిశువునకు సున్నతి చేయబడుటకు విశ్రాంతి దినపు నియమములను ప్రక్కన బెడుతున్నారు గాని ఒక వ్యక్తి స్వస్థపర్చుటకు విశ్రాంతి దినపు నియమములను ప్రక్కన బెట్టుటలేదు. యేసు తర్కమును మరియు రబ్బీల ఆలోచనల రీతిని ఉపయోగించుట గమనించదగ్గ విషయము.

**7:23 "ఇట్లుండగా"** ఇది మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము. రచయిత దృష్టికి నిజము కావచ్చును. లేక రచనా సౌలభ్యము కొరకు కావచ్చును. పూర్ణ స్వస్థత గల వానిగా చేసినందుకు మీరు నా మీద ఆగ్రహపడుచున్నారేమి? ఇది 5:1-9లో నమోదు అయిన యేసు స్వస్థపర్చిన కార్యమైన కావచ్చు లేక పండుగ సమయమున జరిగిన స్వస్థత కార్యము కావచ్చును.

**7:24 "వెలి చూపును బట్టి తీర్పు తీర్చక న్యాయమైన తీర్పు తీర్చుడనెను"** ఇది కొనసాగుతున్న ఒక కార్యము ఆపు జేయమని తెలియజేసేది ఇది త్వరగా చేయమని అడిగేది.

**ఎన్.ఎ.ఎస్.బి.(ప్రస్తుత తర్జుమా) వాక్యము : 7:25-31.**

**25. యెరూషలేము వారిలో కొందరు - వారు చంప వెదవకువాడు ఈయనే కాడా? 26. ఇదిగో ఈయన బహిరంగముగా మాటలాడుచున్నను ఈయనను ఏమనరు; ఈయన క్రీస్తని అధికారులు నిజముగా తెలిసికొనియుందురా? 27. అయినను ఈయన ఎక్కడివాడో యెరుగుదుము; క్రీస్తు వచ్చునప్పుడు ఆయన యెక్కడివాడో యెవడును ఎరుగడని చెప్పుకొనిరి. 28. కాగా యేసు దేవాలయములో బోధించుచు - మీరు నన్నెరుగుదురు; నేనెక్కడివాడినో ఎరుగుదురు; నాయంతట నేను రాలేదు, నన్ను పంపినవాడు సత్యవంతుడు, ఆయనను మీరెరుగరు. 29. నేను ఆయన యొద్దనుండి వచ్చితిని; ఆయన నన్ను పంపెను గనుక నేను ఆయనను ఎరుగుదునని బిగ్గరగా చెప్పెను. 30. అందుకు వారాయనను పట్టుకొన యత్నముచేసిరి గాని ఆయన గడియ యింకను రాలేదు గనుక ఎవడును ఆయనను పట్టుకొనలేదు. 31. మరియు జనసమూహములో అనేకులు ఆయన యందు విశ్వాసముంచిరి - క్రీస్తు వచ్చునప్పుడు ఈయన చేసిన వాటి కంటే ఎక్కువైన సూచక క్రియలు చేయునా అని చెప్పుకొనిరి.**

**7:25 "వారు చంప యత్నించువాడు ఈయనే కాడా?"** వ్యాకరణ రీతిలో ఉన్న ఈ మాట "అవును" అన్న జవాబును ఆశిస్తుంది. (5:17; 7:19) 36వ. వరకు ఉన్న ప్రశ్నలలో ఇది మొదటిది.

**7:26 ఎన్.ఎ.ఎస్.బి. "ఈయన క్రీస్తని అధికారులు నిజముగా తెలుసుకొందురా?"**

**ఎన్.కె.జె.వి. "ఈయన నిజముగా క్రీస్తని అధికారులు తెలుసుకొందురా?"**

**ఎన్.ఆర్.ఎస్.వి. "ఈయనే మెస్సియా అని అధికారులు తెలుసుకోగలరా?"**

**టి.ఇ.వి. "ఈయన మెస్సియా అని అధికారులు తెలుసుకోగలరా?"**

ఎన్.జె.బి. **"ఈయన క్రీస్తని అధికారులు నిజముగా తెలుసుకొందురా?"**

**7:27 "ఈయన ఎక్కడవాడో యెరుగుదుము; క్రీస్తు వచ్చునప్పుడు ఆయన ఎక్కడవాడో యెవడును ఎరుగడు"** ఇది మలాకీ 3:1ని ఆధారం చేసుకొని రబ్బీల మెస్సియా సాంప్రదాయము. దీని ప్రకారము మెస్సియా దేవాలయములో అకస్మాత్తుగా కనిపించును. ఇది 1. హనోకు 48:6 మరియు II ఎజ్రాస్ 13:51-52లో కనిపిస్తుంది.

**7:28** ఈ వచనంలో యేసు రెండు మాటలను చెప్పుచున్నాడు (1) దేవుడు ఆయనను పంపెనని (3:17, 34; 5:36, 38; 6:29; 7:29; 8:42; 10:36; 11:42; 17:3, 18, 21, 23, 25; 20:21 మరియు (2) వారు దేవుని యెరుగరని (5:42; 8:19, 27, 54-55; 16:3)

▣ **"నన్ను పంపినవాడు సత్యవంతుడు"** తండ్రి సత్యవంతుడు (3:33; 8:26; 1. యోహా 5:20) అదే విధంగా కుమారుడు సత్యవంతుడు (7:18; 8:16) ప్రత్యేక అంశం 6:55లో చూడండి.

**7:29 "ఆయన నన్ను పంపెను గనుక నేను ఆయనను యెరుగుదును"** ఈ మాట యూదా నాయకులచే దైవ దూషణగా పరిగణించబడినది మరియు యేసుని చంపాలనే అవసరతను దృఢపర్చుకొన్నారు.

**7:30 "వారాయనను పట్టకొనయత్నం చేసిరి"** ఇది అసంపూర్ణ క్రియాపదము. (1) వారు ఆయనను పట్టుకొనుటకు ప్రయత్నం చేసిరి లేక (2) వారు మాటమాటకి ఆయనను బందించ తలచినప్పటికినీ, జన సమూహంలోని యాత్రికులలో కొందరు ఆయనను మెస్సియాగా నమ్ముచున్నారు కాబట్టి తిరుగుబాటుకు భయపడిరి.

▣ **"ఆయన గడియ ఇంకారాలేదు"** ఇది తరుచుగా వచ్చు ప్రవచనా భాష దేవుని సమయపాలనను సూచిస్తుంది (2:4; 7:6, 30; 8:20; 12:23, 27; 13:1; 17:1)

**7:31 "జన సమూహంలో అనేకులు ఆయన యందు విశ్వాసముంచిరి"** క్రీస్తు యొక్క మెస్సియా పరిచర్య కార్యమును సందేహించినప్పటికి ఇది యేసు నందలి నిజమైన విశ్వాసము. ఎవరును "పరిపూర్ణ విశ్వాసవమె"ను కలిగియుండలేదు (నోవహా, అబ్రహాము, మోషే, దావీదు, పన్నెండు మంది. ప్రత్యేక అంశం 2:23లో చూడండి.

▣ **"క్రీస్తు వచ్చినప్పుడు ఈయన చేసిన వాటికంటే ఎక్కువైన సూచక క్రియలు చేయునా?** గ్రీకు వ్యాకరణశైలి "కాదు" అన్న జవాబును ఆశిస్తుంది. ఎ థియాలజీ ఆఫ్ న్యూటెస్టమెంట్, జార్జి ఇ.లాడ్ "సూచనలు" యేసునందలి విశ్వాసమును బలపరుచుట కొరకు వాడబడినవి అని చెప్పెను.

విశ్వాసముతో సూచనల గల సంబంధమును గూర్చిన యొక ప్రశ్నకు జవాబు చెప్పుట సులభతరము కాదు. ఎందుచేతనంటే ఇవ్వబడిన విషయముల వివరణ రెండు విధములుగా కనిపిస్తుంది. కొన్నిసార్లు సూచకక్రియలు యేసు నందలి విశ్వాసమునకు నడిపిస్తున్నవి (2:23; 6:14; 7:32; 10:42) మరియొక విధంగా చూస్తే సూచనలను చూసి కూడా విశ్వసించలేదు (6:27; 11:47; 12:37). కొంచెం వివరణాత్మకంగా చూస్తే యూదులు సూచకక్రియలు చూస్తేనే తప్ప విశ్వసించని యేసు గద్దించెను (4:48; 6:30) జవాబు, సూచనలు మరియు విశ్వాసము మధ్య తన్యతగా ఉంది సూచనలను అర్థము చేసి, అవి ఏ విధంగా యేసునకు సాక్ష్యమిచ్చుచున్నవో తెలుసుకొనుటకు విశ్వాసము అవసరము. విశ్వాసము లేని వారికి సూచనలు కేవలము అస్వాభావికం లేక అద్భుతము స్పందించిన వారికి సూచనలు రూఢిపర్చుకొనుటకు మరియు విశ్వాసంలో లోతుకు వెళ్ళుటకు సహాయపడును. యేసు యొక్క సూచనలు విశ్వాసమును ప్రేరేపించుటకు కాదని స్పష్టమైనది. వేరొకరీతిలో, యేసుని కార్యములు, ఆయన పరిచర్యలో ఏమి జరుగుతుందో చూడుటకు సరిపడే సాక్ష్యము. యేసుని కార్యములు తీర్పు తీర్చుటకు మరియు పాపములో ఉన్న గ్రుడ్డివారికి వారి పాపమును రూఢిపరిచేవి. 274.పే.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా): 10:32-36**

**32. జనసమూహము ఆయన గూర్చి యిలాగు సణుగకొనుట పరిసయ్యులు వినినప్పుడు ప్రధాన యాజకులును పరిసయ్యులును ఆయనను పట్టుకొనుటకు బంట్రోతులను పంపిరి. 33. యేసు ఇంక కొంతకాలము నేను మీతో కూడా నుందును; తరువాత నన్ను పంపినవాని యొద్దకు వెళ్ళుదును; 34. మీరు నన్ను వెదకుదురు గాని నన్ను కనుగొనరు, నేనెక్కడ ఉందునో అక్కడికి మీరు రాలేరనెను. 35. అందుకు యూదులు – మనము**

**ఈయనను కనుగొనకుండునట్లు ఈయన ఎక్కడికి వెళ్ళబోవుచున్నాడు? గ్రీకు దేశస్థులలో చెదరిపోయిన వారియొద్దకు వెళ్ళి గ్రీసు దేశస్థులకు బోధించునా? 36. నన్ను వెదకుదురు గాని కనుగొనరు, నేనెక్కడ ఉందునో అక్కడికి మీరు రాలేరని ఆయన చెప్పిన ఈ మాట ఏమిటో అని తమలో తాము చెప్పుకొనుచుండిరి.**

**7:32 "ప్రధాన యాజకులును పరిశయ్యులును"** ఇది మహాసభ యొక్క సభ్యులను సూచిస్తుంది. ఒకే ఒక్క ప్రధాన యాజకుడు ఉండేవాడు కాని రోమా ఆక్రమణ తరువాత, ఈ కార్యాలయము చాలా మంది ధనిక, యూదుల కుటుంబముల నుండి వారి తరువాత తరములకే వెళ్ళాలనే బేరపు ఆటగా మారినది.

- **"ఆయనను పట్టుకొనుటకు బంట్రోతులను పంపిరి"** ఇది "దేవాలయపు బంట్రోతులు"ను సూచిస్తుంది. వీరు లేవియులు కావచ్చును. వీరికి దేవాలయము వెలుపలి పరిమిత అధికారము కలదు. (7:45, 46; 18:3, 12, 18,22)

**7:33 "ఇక కొంతకాలము నేను మీతో నుందును"** ఇది యోహానులో సాధారణవాక్యము (12:35; 13:33; 14:19; 16:16-19) యేసునకు ఆయన ఎవరో తెలుసు. ఎప్పుడు ఏమి ఆయనకు జరుగునో ఆయనకు తెలుసు (12:23; 13:1; 17:1-5)

- **"నన్ను పంపిన వానియొద్దకు వెళ్ళుదును"** ఇది యేసు యొక్క విమోచనాత్మక పరిచర్య ముగింపును సూచిస్తున్నవి; సిలువ మరణము, పునరుత్థానము, ఆరోహణము, పూర్వపు మహిమకు తిరిగిచేరుకోనుట(17:1-5).

**7:35-36 "హెల్లెనీయులకు బోధింప వెళ్ళుచున్నాడా?"** గ్రీకు వ్యాకరణ అమరిక "కాదు" అన్న జవాబును ఆశిస్తుంది. ఇది వేరొక రీతి సాహిత్యం ఇది ఎల్లప్పుడూ దేవుని చిత్తమైయుంది (ఆది 3:15) పర్ణశాలల పండుగసమయంలో లోక దేశముల కొరకు 70 ఎద్దులు బలిగా అర్పించబడేవి. యూదులు అన్యజనుల కొరకు ప్రార్థించబద్దులైయున్నారు. అన్యజనులుకు వెలుగు తీసుకురావలసిన వారైయున్నారు. ఇది సాంస్కృతిక అమరికను సూచిస్తుంది. "గ్రీకు" వారు అన్నపదము "అన్యుజనులు" అన్నభావనతో వాడబడినది. "దయాస్పెరా" అన్న పదము అన్యజనుల ప్రాంతములలో నివసిస్తున్న యూదులను సూచిస్తుంది. జనసమూహంలో ప్రజలు యేసు యొక్క ఉపమాన అలంకార భాషను అపార్థము చేసుకొనుటకు ఒక కారణము.

యేసు యొక్క ద్వంద్వ వైఖరికి వేరొక ఉదాహరణ ఆయన బోధించిన "పైనుండి" మరియు "క్రింద" అన్న పదములను అక్షరార్థముగా తీసుకొని జనసమూహములు అపార్థము చేసుకొన్నారు. యేసు తండ్రినుండి వచ్చేను మరల తండ్రి యొద్దకు వెళ్ళను.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా): 7:37-39**

**37 ఆ పండగలో మహాదినమైన అంత్య దినమున యేసు నిలిచి -ఎవడైనను దప్పిగొనిన యెడల నాయొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవెలెను. 38.నాయందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులోనుండి జీవజలనదులు పారునని బిగ్గరగా చెప్పెను. 39. తనయందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మను గూర్చి ఆయన ఈ మాట చెప్పెను. యేసు ఇంకనుమహిమవరచబడలేదు గనుక ఆత్మ ఇంకను అనుగ్రహింపబడి యుండ లేదు.**

**7:37 "ఆ పండుగలో మహాదినమైన అంత్యదినము"** ఇది ఏడు దినముల పండుగా 2 (ద్వితీ 16:13), లేక ఎనిమిది దినముల పండుగ (లేవి 23:36; నెహెమ్యా 8:17; 2. మక్కా 10:60, మరియు జోషపస్) అని ప్రశ్నలు ఉన్నవి.యేసు కాలమునకు ఇదిఎనిమిదిరోజులపండుగ మిగిలిన ఏడు దినములు వలె కాకుండా ఎనిమిదవ దినమందు సిలోయమ్ నీటిలో నుండి తీయకుండా బలిపీఠము పైన క్రుమ్మరించరు దీని పద్ధతులను టల్మూడ్ యొక్క ట్రాక్టేట్ సుక్కా నుండి తెలుసుకొన్నాము. యెషయా 12:3 ఇది వర్షము కొరకైన ప్రార్ధన

- **"యెడల"** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన ప్రశ్న. శక్తివంతమైన కార్యమును తెలియజేస్తుంది.
- **"ఎవడైనను దప్పిగొనిన యెడల"** యేసునందు విశ్వాసము ఉంచుటకొరకైన సార్వత్రిక ఆహ్వానము. 7:17లోని నోట్ చూడండి.

- **"నా యొద్దకు వచ్చి దప్పితీర్చుకొవలెను"** 4:13–15లో కూడా యేసు ఇదే రూపక అలంకారమును వాడెను. ఇది నీటిని ఇచ్చే మెస్సియాబండగా యేసుని సూచించవచ్చు. (1కొరి 10:4) ఇది యెషయా 55:1–3లోని పాత నిబంధన ఆహ్వానము కావచ్చు. మరియు పండుగ సమయము నందు నీటిని పోసే సంస్కృతిక కార్యము కావచ్చు.
- **"నా యొద్దకు"** అన్న దానిని కొన్ని పురాతన గ్రీకు ప్రతులు దానిని కల్గియుండలేదు (ఎమ్.ఎస్.ఎస్. పి[66], %, మరియు డి) ఇది పి[66c], %[c] సందర్భముచే సూచించబడినది. యోహాను సువార్తలో యేసునందు విశ్వాసముంచమని బ్రతిమాలబడుచున్నారు. సువార్త వ్యక్తిగత సామర్థ్యం కల్గియుంది.

**7:38 "నాయందు విశ్వాసముంచువాడు"** విశ్వసించుటలో కొనసాగవలెనని ఇది అభివర్ణిస్తుంది. ప్రత్యేక అంశం సహించవలసిన అవసరత 8:31లో చూడండి.

- **"లేఖనము చెప్పినట్లు"** ఈ మాట కొరకు పాత నిబంధనలో ఎక్కడ చెప్పబడిందో తెలియటం కష్టతరము. ఇది యెషయా 44:3; 58:11; యెహూ 47:1; జకర్యా 13:1; లేక 14:8.
- **"వాని కడుపులోనుండి జీవజల నదులు పారును"** చెప్పబడిన ఈ మాటకు వేర్వేరు సిద్ధాంతములు కలవు. (1) యేసే (ఆది సంఘ పితరులు, ఎన్.ఇ.బి); (2) క్రీస్తునందు విశ్వసించిన విశ్వాసులు (పి$_{66}$, ఒరిజన్); లేక (3) యెరూషలేము పట్టణము అరమిక్ భాషలో "వాని" "ఆయన" "ఆమెను", ఈ రెండును ఒక పట్టణమును సూచించవచ్చు. (యెష 47:1–12 మరియు 14:8).

యేసు జీవ జలపునదిగా పిలుచుకొన్నాడు. (4:10) ఈ సందర్భంలో ఇది పరిశుద్ధాత్మగా ఉంది. (39వ) ఈ ఆత్మ యేసుని అనుచరులలో జీవజలములను ఉత్పత్తిచేస్తుంది. (గార్డన్. డి. ఫీ, టూ వాట్ ఎండ్ ఎక్సిసిన్? 83:87) విశ్వాసిలో క్రీస్తును ఏర్పరిచే ఆత్మ యొక్క కార్యముగా కనిపిస్తుంది (రోమా 8:29; గలతీ 4:19, ఎఫెసి. 4:13)

**7:39 "యేసు ఇంక మహిమపర్చబడలేదు గనుక ఆత్మ ఇంకను అనుగ్రహింపబడియుండలేదు"** ఇది తదుపరి మాట యొక్క ప్రాముఖ్యతను గూర్చి చెప్పబడుతుంది (16:70), ఇది కల్వరి మరియు పెంతుకోస్తు ఈ రెండునూ "మహిమపర్చబడుటను" సూచిస్తుంది (యోహాను 3:14; 12:23; 17:1)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 7:40–44**

**40. జనసమూహములో కొందరు ఈ మాటలు విని – నిజముగా ఈయన ఆప్రవరక్తయే అనిరి; 41. మరికొందరు – ఈయన క్రీస్తే అనిరి; మరి కొందరు ఏమి? క్రీస్తు గలిలయా నుండి వచ్చునా? 42. క్రీస్తు దావీదు సంతానములో పుట్టి దావీదు ఉండిన బేత్లెహేమను గ్రామములో నుండి వచ్చునని లేఖనము చెప్పటలేదా అనిరి. 43. కాబట్టి ఆయన గూర్చి జనసమూహములో బేధము పుట్టెను. 44. వారిలో కొందరు ఆయనను పట్టుకొనదలచిరి గాని యెవడును ఆయనను పట్టుకొనలేదు.**

**7:40 "నిజముగా ఈయన ప్రవక్తయే"** ద్వితీ 18:15, 18లో చెప్పబడిన మోషే యొక్క మెసియ్య వాగ్దానమునకు ఉదాహరణ, అనేకమంది యేసుని ప్రవక్తగా గుర్తించిరి (4:19; 6:14; 9:17; మత్తయి 21:11) వారు యేసు యొక్క శక్తిని గుర్తించిరి కాని ఆయన యొక్క వ్యక్తిత్వమును మరియు కార్యమును అపార్థము చేసుకొన్నారు.

**7:41 "మరి కొందరు ఈయన క్రీస్తు అనిరి"** "క్రీస్తు" అన్న పదము హెబ్రీ పదమైన "మెస్సియా" కు సాదృశ్యంగా ఉంది. మెస్సియా అనగా "అభిలషిక్తుడని" అర్థము పాత నిబంధనలో రాజులు, ప్రవక్తలు, యాజకులు దేవుని పిలుపునకు మరియు సిద్ధపాటు కొరకు అభిషేకించబడేవారు.

- **"ఏమి? క్రీస్తు గలిలయ నుండి వచ్చునా?"** గ్రీకు వ్యాకరణ అమరిక "కాదు" అన్న జవాబును ఆశిస్తుంది కాని యెషయా 9:1 సంగతి ఏమిటి?

7:42 వ్యాకరణ అమరిక ఈ ప్రశ్నకు "అవును" అన్న జవాబును ఆశిస్తుంది.

- **"దావీదు సంతానము"** (2. సమూ7; మత్తయి 21:9; 22:42)
- **"దావీదు ఉండిన బెత్లెహేమను గ్రామములో నుండి"** ఇది సాహిత్యం యొక్క వేరే రీతి (మికా 5:2–3 మరియు మత్తయి 2:5–6)

7:43 యేసు మరియు ఆయన వర్తమానము ఏర్పాటు వాదాన్ని కల్గించింది. (7:48–52; 9:16; 10:19; మత్తయి 10:34–39; లూకా 12:51–53) నేలల ఉపమానము యొక్క మర్మము (మత్తయి 13) కొంతమందికి ఆత్మీయ చెవుల కలవు మరికొంత మందికి లేవు. (మత్తయి 10:27; 11:15; 13:9, 15 (రెండుసార్లు), 16, 43; మార్కు 4:9, 23; 7:16; 8:18; లూకా 8:8; 14:35)

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) 7:45–52**

**45. ఆ బంట్రౌతుకు ప్రధాన యాజకులయొద్దకును పరిసయ్యుల యొద్దకును వచ్చినప్పుడు వారు – ఎందుకు మీరాయనను తీసుకొని రాలేదని అడుగగా 46. ఆ బంట్రౌతులు – ఆ మనుష్యుడు మాటలాడినట్లు ఎవడును ఎన్నడును మాటలాడలేదనిరి. 47. అందుకు పరిసయ్యులు – మీరు కూడా మోసపోతిరా? 48. అధికారులలో గాని పరిసయ్యులలో గాని యెవడైనను ఆయన యందు విశ్వాసముంచెనా? 49. అయితే ధర్మశాస్త్రమెరుగని యీ జనసమూహమును శాపగ్రస్తమైనదని వారితో అనిరి. 50. అంతకు మునుపు ఆయన యొద్దకు వచ్చిన నీకోదేము వారిలో ఒకడు. 51. అతడు ఒక మనుష్యుని మాట వినకమునుపు, వాడు చేసినది తెలిసికొనక మునుపును, మన ధర్మశాస్త్రము అతనికీ తీర్పు తీర్చునా అని అడుగగా 52. వారు – నీవును గలిలయుడువా? విచారించి చూడుము, గలిలయలో ఏ ప్రవక్తయు పుట్టడనిరి. 53. అంతట ఎవరి యింటికి వారు వెళ్ళిరి.**

**7:46 "ఆ బంట్రౌతులు – ఆ మనుష్యుడు మాట వాడినట్లు ఎవడును ఎన్నడును మాటలాడలేదనిరి"** ఇది విపరీత సాక్ష్యము (1) జనసమూహమును బట్టి వారికి కలిగిన భయము వారికి మంచి సాకుగా ఉండేదేమో (2) ఈ బంట్రౌతులు యేసుని గూర్చిన విషయములో ఏకభావమును కల్గినవారు, జనసమూహమైతే అభిప్రాయభేదము కల్గియున్నారు. మరియు (3) ఈ మనుష్యులు ఆజ్ఞలను అనుసరించుటకు అలవాటుపడినారు, కాని వారి అభిప్రాయములకు కాదు.

**7:48 "అధికారులలో గాని పరిసయ్యులలో గాని యెవడైననూ ఆయన యందు విశ్వాసముంచెనా?"** 47 మరియు 48 వ.లోని గ్రీకు వ్యాకరణ అమరిక "లేదు" అన్న జవాబును ఆశిస్తుంది. "అధికారులు" అన్నపదము మహాసభను సూచిస్తుంది. సద్దూకయ్యుల, మరియు పరిసయ్యులు (మహాసభ అంతయు) ఒకరికి ఒకరు ద్వేషం కల్గియున్న వారైనప్పటికిని, యేసును వ్యతిరేకించుటలో కలిసిపోయినారు(11:47, 57; 18:3).

**7:49 "ధర్మ శాస్త్రమెరుగని యీ జన సమూహము శాపగ్రస్తమైనది"** ఇది ఆ దేశపు ప్రజలను సూచిస్తుంది. వీరు మౌఖిక ఆచారములను చేయనికారణముచే వారు శాపగ్రస్తులని పిలుస్తున్నారు (ద్వితీ 27:26) యోహాను యొక్క శైలి 50వ.లో నీకొదేము చెప్పిన మాట వరకు వెళ్ళుచున్నది. యేసునకు చూసిన తీరును బట్టి వారు ధర్మశాస్త్రమును మీరునట్లు నీకొదేము చెప్పుచున్నాడు.

**7:51 "ఒక మనుష్యుని మాట వినక మునుపును, వాడు చేసినది తెలిసికొనక మునుపును, మన ధర్మశాస్త్రము వానిని తీర్పుతీర్చునా?"** గ్రీకు వ్యాకరణ శైలి "కాదు" అన్న జవాబును ఆశిస్తుంది. (నిర్గమ 23:1; ద్వితీ 1:16)

**7:52 "నీవును గలిలయుడవా?"** యేసునకు వ్యతిరేకంగా మహాసభ యొక్క మానసిక వ్యతిరేఖతను ఇది చూపిస్తుంది.

▣ **"విచారించి చూడుము"** "విచారించి" అన్నపదము యూదా మతంలో లేఖనములు చదువుటను (5:39)ను సూచిస్తుంది. ఎలీయా సంగతి ఏమిటి? (1 రాజులు 17:1) మరియు యోనా (2రాజులు 14:25), హోషేయా, నహూము అను వారందరును ద్వితీ 18:15, 19; ఆది 49:10; 2.సమూ7 యొక్క ప్రవక్తగా చెప్పినారు.

**7:53–8:11–8వ అధ్యాయపు ఆరంభములో చూడుము**

**చర్చించుకొను ప్రశ్నలు:**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఈ చర్చించుకొను ప్రశ్నలు పుస్తకంలోని ఈ భాగములోని ముఖ్య విషయాలను గూర్చి ఆలోచించుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచనలు ఇచ్చుటకే గాని ఇవే ఆలోచనలు కావు.

# JOHN-7 | యోహాను-7

1. 7వ అధ్యాయములోని యేసు మాటల పూర్వరంగమునకు పండుగకు సంబంధము ఏమిటి?
2. పర్ణశాలల పండుగ యొక్క ఉద్దేశ్యము వివరించుము?
3. మత నాయకులు యేసును ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

4. ఈ అధ్యాయంలో యేసుని గూర్చి మాట్లాడిన వేర్వేరు వర్గపు వారిని తెలుపుము?

యోహాను – 8

| ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగములు | | | | |
|---|---|---|---|---|
| యు.బి.ఎస్. | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి. | జె.బి. |
| వ్యభిచారములో పట్టుబడిన స్త్రీ | ఒక వ్యభిచారి లోకమునకు వెలుగైన వానినే ఎదుర్కొనుట | వ్యభిచారములో పట్టుబడిన స్త్రీ | వ్యభిచారములో పట్టుబడిన స్త్రీ | వ్యభిచారపు స్త్రీ |
| 7:53-8:11 | 7:53-8:12 | 7:53-8:11 | 7:53-8:10 | 7:53-8:11 |
| యేసు లోకమునకు వెలుగు | యేసు తన వ్యక్తిగత సాక్ష్యము సమర్థించుకొనుట | యేసు లోకమునకు వెలుగు | యేసు లోకమునకు వెలుగు | యేసు లోకమునకు వెలుగు |
| 8:12-20 | 8:13-20 | 8:12-20 | 8:12 | 8:12 |
| | | | | తన కొఱకైన యేసు సాక్ష్యమును గూర్చిన చర్చ |
| | | | 8:13 | 8:13-18 |
| | | | 8:14-18 | |
| | | | 8:19ఎ | |
| | | | 8:19బి | |
| | | | 8:20 | |
| నేను వెళ్ళుచోటికి మీరు రాలేరు | యేసు తన నిర్గమమును ముందుగా చెప్పుట | | నేను వెళ్ళుచోటికి మీరు వెళ్ళలేరు | |
| 8:21-30 | 8:12-29 | 8:21-30 | 8:21 | 8:21 |
| | | | 8:22 | 8:22-24 |
| | | | 8:23-24 | |
| | | | 8:25ఎ | 8:25ఎ |
| | | | 8:25బి-26 | 8:25బి-26 |
| సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును | సత్యము మిమ్ములను స్వతంత్రులుగా చేయును | 8:31-33 | 8:27-29 | 8:27-29 |
| మీ తండ్రి అపవాది | 8:30-36 | 8:34-38 | 8:30 | 8:31-33 |
| | | | | 8:34-38 |
| | అబ్రహాము కుమారుడు, సాతాను | 8:39-47 | సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును. | |
| | | | 8:31-33 | |
| | | | 8:34-38 | |
| 8:39-47 | | 8:39-47 | 8:39ఎ | 8:39-41ఎ |
| | 8:37-47. | | 8:39బి-41ఎ | |
| | | | 8:41బి | 8:41బి-47 |
| | | | 8:41-47 | |
| అబ్రహామునకు ముందే నేనున్నాను | అబ్రహామునకు ముందే నేనున్నాను | | యేసు మరియు అబ్రహాము | |
| 8:48-59 | 8:48-59 | 8:48-59 | 8:48 | 8:48-51 |
| | | | 8:49-51 | |
| | | | 8:52-53 | 8:52-56 |
| | | | 8:54-56 | |
| | | | 8:57 | 8:52-58 |

8:58
8:59 8:59

**మూడవ పఠన చక్రము (VII పేజి చూడుము)**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) 8:1-11**

**1. యేసు ఒలీవల కొండకు వెళ్ళెను. 2. తెల్లవారగా యేసు తిరిగి దేవాలయములోనికి రాగా ప్రజలందరు ఆయన యొద్దకు వచ్చిరి గనుక ఆయన కూర్చుండి వారికి బోధించుచుండెను. 3. శాస్త్రులను పరిసయ్యులను, వ్యభిచారమందు పట్టుబడిన యొక స్త్రీ తోడుకుని వచ్చి ఆమెను మధ్య నిలువబెట్టి 5. బోధకుడా యీ స్త్రీ వ్యభిచారము చేయుచుండగా పట్టబడెను; అట్టివారిని రాళ్ళు రువ్వి చంప వలెనని, ధర్మశాస్త్రములో మోషే మనకాజ్ఞాపించెను గదా; అయినను నీవేమి చెప్పుచున్నావని ఆయన నడిగిరి. 6. ఆయనమీద నేరము మోపవలెనని ఆయనను శోధించుచు ఈలాగున అడిగిరి. 7. అయితే యేసు వంగి, నేలమీద వ్రేలితో ఏమో వ్రాయుచుండెను. వారాయనను పట్టువదలక అడుగుచుండడగా ఆయన తలయెత్తి చూచి – మీలో పాపము లేనివాడు మొట్టమొదట ఆమెమీద రాయి వేయవచ్చునని వారితో చెప్పి. 8. మరల వంగినేలమీద వ్రాయుచుండెను. 9. వారా మాట విని, పెద్దవారు మొదలుకుని చిన్నవారు వరకు ఒకని వెంట ఒకడు బయటకు వెళ్ళిరి; యేసు ఒక్కడే మిగిలెను; ఆ స్త్రీ మధ్యను నిలువబడియుండెను. 10. యేసు తలయెత్తి చూచి–అమ్మా, వారెక్కడ ఉన్నారు; ఎవరును నీకు శిక్ష విధింపలేదా? అని అడిగినప్పుడు ఆమె–లేదు ప్రభువా అనెను. 11. అందుకు యేసు–నేను నీకు శిక్ష విధింపను; నీవు వెళ్ళి ఇక పాపము చేయకుమని చెప్పెను.**

**7:53–8:11 యొక్క పూర్వ చరిత్ర**

ఎ. యోహాను 7:53-8:11 అసలు యోహాను సువార్తలో భాగము కాదు.

బి. ఈ సువార్తనుండి ఈ వాక్యభాగము తొలిగించటానికి ఋజువులు (గ్రీకులో ఒక వాక్యము)

1. బాహ్యఋజువులు

ఎ. పురాతన గ్రీకు ప్రతులలో లేకపోవుడము

1. పాపిరస్ – పి[65] (ఆరంభము 3వ శతాబ్దము), పి[75] (3వ శతాబ్దము)

2. అన్సియల్స్ – (4వ శతాబ్దము), బి (4వ శతాబ్దము), బహుశా "ఎ" మరియు "సి"లలో లేకుండా పోవచ్చు. యోహానులో ఇక్కడ అవి పాడైనవి. మిగిలిన ప్రతులు సంకలనము చేసినప్పుడు ఈ వాక్యభాగమునకు స్థలములేదు.

బి. తరువాత వచ్చిన అనేక ఇతర ప్రతులలో ఈ భాగమును చేర్చి, అది అసలు రచయిత వ్రాసిన భాగము కాదని తెలియునట్లు ఒక ప్రత్యేక గుర్తుతో దానిని గుర్తించారు.

సి. వేర్వేరు ప్రతులలో ఇవి వేర్వేరు స్థలాలలో ఉంచబడినవి.

1. యోహాను 7:36 తరువాత

2. యోహాను 7:44 తరువాత

3. యోహాను 7:25 తరువాత

4. లూకా 21:38 తరువాత

5. లూకా 24:53 తరువాత

డి. పురాతన అనువాదములలో లేకపోవడము

1. పాత లాటిన్

2. పాత సిరియ

3. పెషిట్టా యొక్క తదుపరి ప్రతులు (తదుపరి సిరియ ప్రతి)

ఇ. గ్రీకు పితరులు ఈ వాక్య భాగమును గూర్చి వ్యాఖ్యానించలేదు (20వ శతాబ్దము వరకు)

ఎఫ్. ఇది కోడెక్స్ డి (బెజా) 6వ శతాబ్దపు ప్రాశ్చాత్య ప్రతులలో, లాటిన్ వల్గేట్‌లోను, మరియు తదుపరి పెషిట్లా ప్రతులలోను ఉన్నది.

**2. అంతర్గత ఋజువులు**

ఎ. పదజాలము మరియు శైలి యోహాను మరియు లూకావలె కనిపిస్తుంది. కొన్ని గ్రీకు ప్రతులలో లూకా 21:38 తరువాత మరికొన్ని వాటిలో 24:53 తరువాత కనిపిస్తుంది.

బి. పర్ణశాలల పండుగ తరువాత యూదానాయకులతోని చర్చ సందర్భమును వేరుచేస్తుంది. 7:1-52; 8:12-59.

సి. సమదృక్పధ సువార్తలలో దీనికి సమానమైనది లేవు.

**3. పూర్తి సాంకేతిక చర్చకొరకు బ్రూస్ ఎమ్.మెట్జర్ ఎటెక్స్వల్ కామెంటరీ ఆన్ దా గ్రీక్ న్యూ టెస్టమెంట్, 219-221 ను చూడండి.**

నమోదుచేయలేదు. (యోహాను 20:30-31) సువార్త రచయితలు ప్రేరేపించబడినారు. తరువాత శాస్త్రులు ప్రేరేపించబడినను అసలు గ్రంధకర్తలు చేర్చని దానిని శాస్త్రులు చేర్చే అధికారములేదు. శాస్త్రులకు లేదు. ఎంచుకొనుటకు, ఏర్పరుచుకొనుట కొరకు, యేసు యొక్క కార్యములను మరియు మాటలను చేర్చుటకు అసలు గ్రంధకర్తలు మాత్రమే పరిశుద్ధాత్మచే ప్రేరేపించబడినారు. ఈ వాక్యభాగము అసలైనది కాదు గనుక ఇది ప్రేరేపించబడలేదు కాబట్టి మన బైబిల్‌లో కలుపబడకూడదు.

**డి. ఇది యోహాను కలమునుండి వ్రాయబడలేదు గనుక ఇది ప్రేరేపించబడలేదు. గనుక నేను దీనిపై వ్యాఖ్యానించలేదు. (అది చరిత్రాత్మకమైనదైనప్పటికి)**

**పదము మరియు వాక్యధ్యానము:**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 8:12-20.**

**12. మరల యేసు-నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు గలిగి యుండునని వారితో చెప్పెను. 13. కాబట్టి పరిసయ్యులు - నిన్ను గూర్చి నీవే సాక్ష్యము చెప్పుకొనుచున్నావు; నీ వాక్యము సత్యము కాదని ఆయనతో అనగా 14. యేసు-నేను ఎక్కడ నుండి వచ్చితినో యెక్కడికి వెళ్ళుదునో నేనెరుగుదును గనుక నన్ను గూర్చి సాక్ష్యము చెప్పుకొనినను నా సాక్ష్యము సత్యమే; నేను ఎక్కడ నుండి వచ్చుచున్నానో యెక్కడికి వెళ్ళుచున్నానో మీరు ఎరుగరు. 15. మీరు శరీరమును బట్టి తీర్పు తీర్చుచున్నారు; నేనెవరికిని తీర్పు తీర్చను. 16. నేను ఒక్కడనై యుండక, నేనును నన్ను పంపిన తండ్రియు కూడా నున్నాము గనుక నేను తీర్పు తీర్చినను నా తీర్పు సత్యమే. 17. మరియు ఇద్దరు మనుష్యుల సాక్ష్యము సత్యమని మీ ధర్మశాస్త్రములో వ్రాయబడియున్నది గదా. 18. నన్ను గూర్చి నేను సాక్ష్యము చెప్పుకొనువాడను; నన్ను పంపిన తండ్రియు నన్నుగూర్చి సాక్ష్యమిచ్చుచున్నాడని చెప్పెను. 19. వారు-నీ తండ్రి యెక్కడ ఉన్నాడని ఆయనను అడుగగా యేసు-మీరు నన్నైనను నా తండ్రినైనను ఎరుగరు; నన్ను ఎరిగి యుంటిరా నా తండ్రిని కూడా ఎరిగియుందురని వారితో చెప్పెను. 20.**

**ఆయన దేవాలయములో బోధించుచుండగా, కానుక పెట్టె యున్న చోట ఈ మాటలు చెప్పెను. ఆయన గడియ యింకను రాలేదు గనుక ఎవడును ఆయనను పట్టుకొనలేదు.**

**8:12 "మరల-యేసు వారితో ఈలాగు చెప్పెను"** జనసమూహము" ఇక్కడ ప్రస్తావించబడలేదు, పర్ణశాలల పండుగ ముగిసిపోయినది. యేసు దేవాలయంలో ఉండి మతనాయకులతో వాదిస్తున్నాడు, సాక్ష్యమిస్తున్నాడు. పండుగలో నీటిని ద్రాక్షారసముగా మార్చే కార్యమును చేసినాడు, ఇప్పుడు వెలుగుతో తన వర్తమానమును ప్రారంభిస్తున్నాడు.

▣ **"నేను లోకమునకు వెలుగునైయున్నాను"** 6,7 మరియు 8వ అధ్యాయములు ఇశ్రాయేలు చరిత్రలోని "అరణ్యపు సంచారముల"కు సంబంధించినవి. దీనికి ఆధారమైన ఉపమానములు యేసు ఉపయోగించాడు. (1)6వ అధ్యాయంలో "మన్నా" మరియు "జీవాహారము"; (2)7వ అధ్యాయంలో "నీరు" మరియు "జీవజలము" ; (3)8వ అధ్యాయంలోని "వెలుగు" మరియు (4) షెకినామహిమ" ఈ వెలుగు అను ఉపమాన అలంకారము యోహాను సువార్త అంతా పునరావృతం అవుతుంది. (1:4-5, 8-9; 3:19-21; 9:5; 12:46).

ఇది దేవనిని సూచిస్తుందో దాని నిమిత్తము గొప్పవాదము కలదు (1) చీకటి గురించిన పురాతన కాలపు భయం (2) పాతనిబంధనలో దేవునికొరకైన పేరు (కీర్తన 27:1; యెషయా 62:20; 1.యోహా 1:5); (3) పర్ణశాలల పండుగ పూర్వ చరిత్ర, స్త్రీ ఆవరణములో వెల్గించబడిన దీపస్థంభము; (4) మేఘస్థంభంగా ఉన్న షెకినామేఘం దేవుని సన్నిధికి సూచనగా ఉంది. లేక (5) పాతనిబంధనలో మెస్సియా బిరుదు (యెషయా 42:6, 49:6; లూకా 2:32).

రబ్బీలు వెలుగు అను పదమును యేసుకు బిరుదుగా వాడిరి. యేసు చెప్పిన మాటలకు పర్ణశాలల పండుగలో స్త్రీల ఆవరణములో పెద్ద దీపమును వెలిగించుట స్పష్టమైన ఏర్పాటు. వెలుగులో మెస్సయ్యను గురించిన సూచనలు. ప్రత్యేక వచనమైన 1:4,8 ఒక దానిలో ఒకటి ఇమిడి ఉండి దేవాలయ ఆచారములో యేసు తన నిజమైన ఆరంభమును ప్రత్యక్షపర్చుకొనుటకు కొనసాగుటకై యున్నది.

యోహాను సువర్తలో యేసు "నేనే" అని పలికిన మాటలలో ఇది ఒకటి.

1. నేనే జీవాహారము(6:35, 41, 46, 51)
2. నేనే లోకమునకు వెలుగు (8:12; 9:5; 1:4,9; 12:46)
3. గొఱ్ఱెలకు ద్వారము నేనే (10:7,9)
4. నేను గొఱ్ఱెలకు మంచికాపరి (10:11, 14)
5. నేనే పునరుత్థానమును, జీవమును (11:25)
6. నేనే మార్గము, సత్యము మరియు జీవము (14:6)
7. నేను నిజమైన ద్రాక్షవల్లిని (15:1,5)

ఈ సాటిలేని మాటలు యోహానులో మాత్రమే కనిపిస్తుంఆఇ. ఇవి యేసు యొక్క వ్యక్తిత్వమునకు సూచిస్తున్నవి. రక్షణ కొరకైన వ్యక్తిగత దృక్పధములపై యోహాను దృష్టి నిలుపుతున్నాడు మనము ఆయనయందు నమ్మకముంచాలి.

▣ **"లోకమునకు"** యేసుక్రీస్తు సువార్త యొక్క సార్వత్రిక దృక్పధమును ఇది సూచిస్తుంది (3:16)

**"నన్ను వెంబడించువాడు"** ఇది వర్తమాన కాలము జరుగు అసమాపక క్రియ క్రైస్తవ్యము ఒక సిద్ధాంతము లేక వేదాంతము కాదని తెలుసుకోవాలి. ఇది ఒక శిష్యరికపు జీవితవిధానము కల్గిన వ్యక్తిగత సంబంధము (1.యోహా 1:7).

▣ **"చీకటిలో నడువక"** సాతాను యొక్క వేదాంత అంశముపైన ఒక చక్కటి ఉదాహరణ సాతాను విమోచింపబడని వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేయును (2. కొరి 4:4) పాత నిబంధనలో మరియొక ఉదాహరణ "నీ వాక్యము నా పాదములకు దీపము" అని దేవుని మాట గురించి చెప్పబడింది (కీర్తన 119:105)

▣ **"జీవపువెలుగు"** యేసు దేవుని యొక్క జీవమును కల్గి అది ఆయన అనుసరులకు అనుగ్రహించుచున్నాడు (మత్తయి 5:14).

**8:13 "నీ సాక్ష్యము సత్యము కాదు"** యూదులు న్యాయపరమైన సాంకేతిక ఋజువులను అడుగుచున్నారు. (సంఖ్యా

35:30; ద్వితి 17:6; 19:15-21;) ఈ ఆపేక్షణను గూర్చి ముందుగానే (యోహాను 5:31) అనేక సాక్ష్యములను ఇచ్చెను. ఈ సందర్భంలో ఆయన సాక్ష్యము తండ్రి.

**8:14, 16 "యెడల....యెడల"** ఇవి రెండునూ మూడవ తరుగతి షరతులతో కూడిన వాక్యములు. ఇవి శక్తివంతమైన సామర్థ్యంతో కూడిన కార్యములు. 8వ అధ్యాయములో అనేక షరతులు దీనిని పోలినవే.

▣ **"నేను ఎక్కడి నుండి వచ్చితినో యెక్కడికి వెళ్ళుదునో నేనెరుగుదును"** యేసునకు ఆయన యొక్క పూర్వఉనికి ఆయన పరిచర్య మరియు ప్రవచనాత్మక క్యాలండర్ గూర్చిన జ్ఞానము ఆయనకు కలదు. (యోహాను. 1:1-4; 14-18; 7:28-29; 13:1; 17:5)

▣ **"నేను ఎక్కడ నుండి వచ్చుచున్నానో యెక్కడికి వెళ్ళుచున్నానో మీరు ఎరుగరు"** ఇది 7వ అధ్యాయంనకు చెందినది. యేసు యొక్క పుట్టుక ఎక్కడో తెలియదు. (41-42) ఆయన ఎక్కడికి వెళ్ళునో వారికి తెలియదు. (7:34-36; 8:21) ప్రత్యేక అంశం : యేసును గూర్చి సాక్ష్యం 1:8 వద్ద చూడండి.

**8:15 "మీరు శరీరమును బట్టి తీర్పు తీర్చుచున్నారు"** ఇది కూడా 7వ అధ్యాయమునకు ఉదాహరణ

▣ **"నేనెవనికి తీర్పు తీర్చును"** ఇక్కడ కొంతమంది యోహాను 3:17 మరియు 9:39ల మధ్య విభేదమును చూస్తున్నారు. యేసు తీర్పు తీర్చుటకు రాలేదుగాని జీవము నిచ్చుటకు వచ్చెను. ఆయన రాకడ సత్యమైనందు, ఎవరైతే ఆయనను తృణీకరించుదురో వారు తీర్పు పొందుదురు. (3:18-21)

**8:16-18,** కోర్టు వవాదంలో ఏ విధంగా ఇద్దరు సాక్ష్యులు అవసరమో ఇది చూపిస్తుంది (సంఖ్యా 35:30; ద్వితీ 17:6; 19:15). యేసు తన తండ్రితో ఏకత్వమును దృఢపరుస్తున్నాడు (7:29; 14:9) ప్రత్యేక అంశము : యేసును గూర్చి సాక్షి 1:8లో చూడండి.

**8:19 "నీ తండ్రి ఎక్కడ ఉన్నాడు"** వారు ఇంకనూ యేసుని భౌతిక రీతిలోనే అర్థము చేసుకొనుచున్నారు. వారి అహంకార మనస్సులు, సత్యమునకు మూయబడియున్నవి. (27)

▣ **"నన్ను ఎరిగి యుంటే నా తండ్రిని యెరిగియుందురు"** ఇది రెండవ తరగతికి చెందిన షరతులతో కూడిన వాక్యము కనిపిస్తుంది. 5:37లో పునరావృతమైన సత్యం ఇది. నన్ను తెలుసుకొంటే మీకు తెలియని తండ్రిని తెలుసుకొందురు. సత్యమును విభేదించినట్లు కనబడుచున్నది.

**8:20 "ఆయన దేవాలయంలో మాట్లాడుచుండగా"** ఖజానా వేరే స్థలంకాదు. స్త్రీల ఆవరణము 13 బురనాద ఆకారము గల వేర్వేరు ఉద్దేశ్యముల కొరకు ఉంచబడిన పాత్రలు ఉండును (మార్కు 12:41) అక్కడ పండగ సమయంలో పెద్ద దీపములు ఉంచబడును.

**"ఆయన గడియ ఇంకనూ రాలేదు"** 2:4లో నోట్ చూడండి.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 8:21:30.**

**21. మరియొకప్పుడు ఆయన - నేను వెళ్ళిపోవుచున్నాను; మీరు నన్ను వెదకుదురు గానీ మీ పాపములోనే యుండి చనిపోవుదురు; నేను వెళ్ళుచోటికి మీరు రాలేరని వారితో చెప్పెను. । 22. అందుకు యూదులు -నేను వెళ్ళుచోటకు మీరు రాలేరని యీయన చెప్పుచున్నాడే; తన్ను తాను చంపుకొనునా అని చెప్పుకొనుచుండిరి.। 23. అప్పుడాయన - మీరు క్రిందవారు, నేను పైనుండువాడను; మీరు ఈ లోకసంబంధులు, నేను ఈ లోక సంబంధిని కాను.। 24. కాగా మీ పాపములలో నేయుండి మీరు చనిపోదురని మీతో చెప్పితిని. నేను ఆయననని మీరు విశ్వసించనియెడల మీరు మీ పాపములలోనే యుండి చనిపోవుదురని వారితో చెప్పెను. । 25. కాబట్టి వారు - నీవెవరివని ఆయన నడుగగా యేసు-వారితో మొదటి నుండి నేను మీతో ఎవడనని చెప్పుచుంటినో వాడనే. । 26. మిమ్మును గూర్చి చెప్పుటకు తీర్పు తీర్చుటకును చాలా సంగతులు నాకు కలవు. గాని నన్ను పంపినవాడు సత్యవంతుడు నేను ఆయన యొద్ద వినిన సంగతులే లోకమునకు బోధించుచున్నాడని చెప్పెను.। 27. తండ్రిని గూర్చి తమతో ఆయన చెప్పెనని వారు గ్రహింపకపోయిరి.। 28. కావున యేసు-మీరు మనుష్యకుమారుని పైకెత్తినప్పుడు నేనే ఆయనననియు, నా అంతట నేనే యేమియు చేయక, తండ్రి నాకు నేర్పినట్లు ఈ సంగతులు**

**మాటలాడుచున్నాననియు మీరు గ్రహించెదరు.। 29. నన్ను పంపినవాడు నాకు తోడై యున్నాడు; ఆయన కిష్టమైన కార్యము నేనెల్లప్పుడును చేయుదును గనుక ఆయన నన్ను ఒంటరిగా విడిచిపెట్టలేదని చెప్పెను.। 30. ఆయన ఈ సంగతులు మాటలాడుచుండగా అనేకులాయనయందు విశ్వాసముంచిరి.**

**8:21-22 "నేను వెళ్ళుచోటుకు మీరు రాలేరు గాని... తన్ను తాను చంపుకొనునా?"** 22వ వచనంలోని ప్రశ్న "కాదు" అన్న జవాబును ఆశిస్తుంది. వారు యేసుని మాటను సరిగా అర్థము చేసుకోలేక పోయినను (7:34-36), అది ఆయన మరణమునకు సంబంధించినదని గుర్తించారు. జోపపస్ నుండి మనం తెలుసుకోగలము, ఆత్మహత్య నరకంలో అతి దిగువ స్థానమునకు చేర్చేదిగా శిక్షింపబడుతుంది. వారి ప్రశ్న యేసు ఈ విధంగా చేస్తాడేమో అని సూచిస్తుంది.

**8:21 "మీ పాపములోనే యుండి మీరు చనిపోవుదురు"** అక్షరార్థముగా "మీ యొక్క పాపములో, మీరు చనిపోవుదురు" "పాపము" అన్న పదము 21వ.లో ఏకవచనము. 24.వలో బహువచనము. ఇది ప్రాథమికంగా యేసుని క్రీస్తుగా తృణీకరించడం అని సూచిస్తుంది. (24వ) సమదృక్పథ సువార్తలలో, ఇది క్షమించరాని పాపముగా పరిగణించారు. ఆయన మాటలలోని, మరియు సూచనల వెలుగులో యూదా అధికారులు యేసుని తృణీకరించారు.

**8:23 "మీరు క్రిందవారు, నేను పైనుండువాడను"** యోహాను యొక్క ద్వైత్వ వైఖరికి వేరొక ఉదాహరణ (7:35-36; 18:36) యేసుపై వాడిగా, యూదులు క్రిందవారిగా వ్యత్యాసమును తెలుపుచున్నాడు సమదృక్పథ సువార్తలకు (మత్తయి, మార్కు, లూకా) ఇది ప్రత్యేక యుగములను విభేదించేవారు ప్రస్తుత దుష్ట యుగము మరియు భవిష్యత్ నీయతియుగము. వ్యత్యాసమను సమరూప ద్వైతముగా, మరియు ఊర్ధ్వద్వైతముగా చెప్పినారు. సమదృక్పథ సువార్తలు యేసు యొక్క బహిరంగ బోధను నమోదుచేసియుండగా యోహాను యేసు యొక్క రహస్య అంతరంగ బోధను నమోదు చేసినాడు.

- **"మీరు ఈ లోక సంబంధులు"** అపవాది శక్తి క్రింద ఈ లోకము ఉన్నది. (2. కొరి 4:4; ఎఫెసు 2:2; 1. యోహా. 5:19)

- **8:24 "కాగా"** మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. ఇది శక్తివంతమైన కార్యమును సూచిస్తుంది.

**ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.కె.జె.వి., "నేను ఆయనని మీరు విశ్వసించిన యెడల"**

**టి.ఇ.వి. "నేను నేనే అని విశ్వసించుడి"**

**ఎన్.జె.బి. "నేను ఆయనని విశ్వసించుడి"**

యేసు ఆయన దైవత్వమును గూర్చిన ఒక బలమైన వాక్యభాగము. ఆయన పాత నిబంధనలోని యెహోవా నామమును ఉపయోగించుచున్నాడు. ("నేనే" నిర్గమ 3:14) ఇది యోహాను సువార్తలో "నేనే" అన్న మాటలకు వేరుగా ఉన్నది. (4:26; 6:20; 8:24; 25, 58, 13:19; 18:5, 6, 8) ప్రత్యేక అంశం: "విశ్వసించు" అను యోహాను వాడుక 2:23, 9:25.

- **ఎన్.ఎ.ఎస్.బి. "మొదటి నుండి నేను మీతో ఎవడనని చెప్పుచుంటినో?"**

**ఎన్.కె.జె.వి. "మొదటి నుండి నేను మీతో ఏమి చెప్పుచుంటినో?"**

**ఎన్.ఆర్.ఎస్.వి "నేను ఎందుకు ఎంత మాత్రమును మాట్లాడాలి."**

**టి.ఇ.వి "నేను మొదటినుండి ఏమి చెప్పుచుంటినో"**

**ఎన్.జె.బి. "నేను మొదటి నుండి ఏమి చెప్పితినో"**

అసలు గ్రీకు ప్రతులలో పదముల మధ్య స్థలము లేదు. ఈ సందర్భమును బట్టి గ్రీకు అక్షరములను విభజించి అమర్చుకోవచ్చును. 1 హూ టి - నేను మీతో ఎందుకు మాట్లాడాలి (ఎన్.ఆర్.ఎస్.వి); (2) హూ టె - మొదటి నుండి ఏమి చెప్పితినో (ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి., టి.ఇ.వి, ఎన్జె.బి., ఎన్.జె.బి., ఎన్.ఐ.వి.);లేక (3) హూ టి - ఆశ్చర్యర్థకమును సూచిస్తుంది. - నేను మీతో మాట్లాడినది అంతా (ఎన్.ఆర్.ఎస్.వి)

బహుశా ఇది ఆది 1:1; మరియు యోహాను ఆరంభము యొక్క సెప్టుజింటు తర్జుమాలోని యోహాను మాటల అలంకారమై ఉంటుంది. యేసు ఆదియందు ఉన్నవాడని ఆయన తన జీవితకాలమంతటిలో తన మాటలలో చెప్పియుండవచ్చును.

**8:26-27** ప్రాముఖ్యతను తెలియజేయుటకు యోహాను సువార్తలో ఈ మాటలు పదే పదే చెప్పబడ్డాయి. (1) తండ్రి నన్ను పంపెను. (3:17, 34; 4:34; 5:36, 38; 6:29, 44, 47; 7:28-29; 8:16, 26, 42; 10:36; 11:42; 12:49; 14:24; 15:21; 17:3, 18, 21, 23, 25; 20:21; (2) తండ్రి సత్యవంతుడు (3:33; 7:28); మరియు (3) యేసు బోధలు తండ్రి నుండి వచ్చినవి. 3:11; 7:16-17; 89:26, 28, 40; 12:49; 14:24; 15:15).

**"లోకము 1:10లో చూడండి.**

**8:28 "మీరు మనుష్యకుమారుని పైకెత్తినప్పుడు"** ఇది సంఖ్యా 21:4-9నకు పాత నిబంధన ఉదాహరణ యోహాను 3:14లో చెప్పబడింది. ఈ పదము యోహానుని అనేక పదముల వలె ద్వంద్వ అర్థములతో చెప్పబడింది. ఇది "సిలువపైకి ఎత్తబడటము అని భావము అయితే ఇక్కడ ఆరోహరణము అర్ధమునిచ్చునట్లు ఉపయోగింపబడింది. అపో. 2:33; 5:31; ఫిలి. 2:9 యేసు చనిపోవడానికే వచ్చెయనని ఆయనకు తెలుసు (మార్కు 10:45)

▣ **"మనుష్య కుమారుడు"** ఈ పేరును యేసు తానే ఎంచుకొనెను. ఎందుకంటే ఈ పేరులో ఎటువంటి సైన్యపరమైన లేక దేశీయమైన సూచనలు యూదా రబ్బీల సాంప్రదాయంలో లేదు. మానవత్వము మరియు దైవత్వము కలిపి ఉంచుతుందని యేసు ఈ పేరును ఎంచుకొనెను (యోహా 2:1; కీర్తన 8:4) (దాని. 7:13).

**8:29 "నన్ను ఒంటరిగా విడిచిపెట్టలేదు"** తండ్రితో యేసుని సహవాసము ఆయనను బలపర్చింది. (8:16; 16:32) అందుకే సిలువ ఎంతో కష్టము అయ్యింది (మార్కు 15:34).

**8:30 "అనేకులు ఆయన యందు విశ్వాసముంచిరి"** ఈ వాక్య భాగములో "విశ్వాసమును అర్థము చేసుకొనుటకు స్వేచ్ఛ కలదు". కొంతమందిలోని లోతైన విశ్వాసమును సూచిస్తుంది. (మత్తయి 13; మార్కు 4 ఆయన మెస్సయ్యనని చెప్పనప్పుడు దాని భావము వారికి తెలుసు గనుక ఆయన మెస్సయ్య అని వారు ఒప్పుకొనిరి. 8:30-58 యొక్క సందర్భము వారు నిజమైన విశ్వాసులు కాదని చూపిస్తుంది. (2:23-25) యోహాను సువార్తలో అనేకనకు విశ్వాసము అంతస్థులు కలవు. అన్నియూ రక్షణలోనికి నడిపించవు. ప్రత్యేక అంశం 2:23 చూడండి.

**ఎన్.ఎ.ఎస్.బి. ప్రత్యేక తర్జుమా 8:31-33**
**31. కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో – మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు;। 32. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పగా;। 33. వారు. మేము అబ్రహాము సంతానము, మేము ఎన్నడును ఎవనికిని దాసులమై యుండలేదే; మీరు స్వతంత్రులుగాచేయబడుదురని చెప్పుచున్నావని ఆయనతో అనిరి.।**

**8:31 "మీరు నిలిచిన వారైతే"** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. దీని భావము ఇది శక్తివంతమైన కార్యము యోహాను 15 విశ్వాసములో కొనసాగవలసిన అవసరతను చూడగలము. ఇది సువార్త ప్రకటనలో తప్పిపోతున్న ముఖ్యవిషయం వాక్యము నమ్మబడాలి (5:24). దానిలో నలవాలి. ప్రత్యేక అంశము: 1.యోహా 2:10లో నిలుచుట చూడండి.

**ప్రత్యేక అంశము : సహించవలసిన అవసరత:**

క్రైస్తవ జీవతమునకు సంబంధించిన క్రైస్తవ సిద్ధాంతములను వివరించుట కష్టతరము ఎందుకనగా అవి విభేదంగా కనిపించు పాశ్చాత్య జంట భావములలో ప్రస్తావించబడినవి. ఇది ఒకదానికొకటి వ్యతిరేఖమై అయినను రెండునూ బైబిలు పరమైనది. పాశ్చాత్య క్రైస్తవులు ఇంకొక సత్యమును అనగా త్రొక్కుటకు కొరకై ఒక సత్యమునే ఎంచుకుంటారు.

**ఉదాహరణ:**

1. రక్షణ అనేది క్రీస్తును నమ్ముట కొరకైన ప్రారంభ నిర్ణయమేనా లేక జీవిత కాలపు శిష్యరికమునకు నిర్ణయమా?

2. రక్షణ అనేది సార్వభౌమాధికారి అయిన దేవుని కృప ద్వారా, ఏర్పాటా? లేక దైవిక ఆహ్వానమునకు మానవులు నమ్మి దానికి ప్రతిస్పందించటమేనఅలి?

3. రక్షణ, ఒక్కసారి స్వీకరించబడేదా, పోగొట్టుకొనలేమా లేక దాని నిమిత్తము జ్ఞానముతో నిరంతరము పనిచేయాలా?

సహనం/ఓర్పు యొక్క అంశము సంఘచరిత్ర అంతా ఒక విషయముగా నిలిచిపోయానది. సమస్య అనేది క్రొత్తనిబంధనలోని

వివాదాస్పద వాక్యములతో ప్రారంభమైనది.

1. నిశ్చయత కొరకైన వాక్యభాగములు

ఎ. యేసు యొక్క మాటలు (యోహాజిరి 6:37; 10:28-29)

బి. పౌలు యొక్క మాటలో (రోమా 8:35-39; ఎఫెసి 1:13; 2:5, 8-9; ఫిలి 1:6; 2:13; 2.థెస్స 3:3; 2. తిమో 1:12; 4:18)

సి. పేతరు యొక్క మాటలు (1.పేతురు1:4-5)

2. సహించవలసిన అవసరతను గూర్చిన వాక్యభాగములు

ఎ. యేసుని మాటలు (మత్తయి 10:22; 12:1-9, 24-30; 24-30; 24:13; మార్కు 13:13; యోహాను 8:31; 15:4-10; ప్రక 2:7, 17,20; 3:5, 12, 21)

బి. పౌలు యొక్క మాటలు (రోమా 11:22; 1. కొరి 15:2; 2.కొరి 13:5; గలతీ 1:6; 3:4; 5:4; 6:9; ఫిలి 2:12; 3:18-20; కొలస్సి 1:23).

సి. హెబ్రీ పత్రిక గ్రంధకర్త యొక్క మాటలు (2:1; 3:6, 14; 4:14; 6:11)

డి. యోహాను యొక్క మాటలు (1.యోహాను 2:6; 2.యోహా9)

ఇ. తండ్రి యొక్క మాటలు (ప్రకటన 21:7)

బైబిలు సంబంధమైన సార్వభౌముడైన దేవుని ప్రేమ, కనికరము, కృపనుండి వచ్చేది. పరిశుద్ధాత్మ ప్రమేయం లేకుండా ఏ మానవుడును రక్షింపబడలేదు (యోహాను 6:44, 55). దైవత్వము ముందువస్తుంది, అది కార్యక్రమమును ఏర్పరుస్తుంది. విశ్వాసము మరియు మారు మనస్సును మానవ స్పందనగా కోరి, వాటిలో కొనసాగమని అడుగుతుంది. దేవుడు మానవులతో నిబంధనపరమైన సంబంధంతో పనిచేస్తాడు. అక్కడ ధన్యతలు మరియు బాధ్యతలు ఉంటాయి. రక్షణ మానవులందరికి ఇవ్వబడుతుంది. పతనమైన మానవుల సమస్య అయిన పాపముతో యేసుని మరణము వ్యవహరిస్తుంది. దేవుడు మార్గమును ఏర్పాటు చేసినాడు. దానికి మానవుల నుండి ప్రతిస్పందనను కోరుచున్నాడు.

కాల్విన్ యేతర దృక్పధము నుండి ఇంకను చదవగోరినట్లయితే

1. డేల్ మూడి, దావర్డ్ ఆప్ ట్రూత్, ఈర్డ్‌మన్స్, 1981 (348-365)
2. హూవార్డ్ మార్షల్, కెప్ట్ బై దాఫవర్ ఆఫ్ గాడ్, బేతని ఫెలోషిప్, 1969
3. రాబర్ట్ షాంక్, లైఫ్ ఇన్ ద సన్, వెస్కాట్, 1961.

ఈ విషయంలో బైబిల్ రెండు వేర్వేరు సమస్యలకు జవాబునిస్తుంది. (1) నిశ్చయతను నిష్ఫలమైన, స్వార్ధజీవితమును జీవించుట ఉత్తరువుగా ఎంచుకొని, మరియు (2) పరిచర్యతోను మరియు వ్యక్తిగత పాపముతో శ్రమపడుతున్న వారిని ప్రోత్సాహపరుచుట తప్పుడు వర్గమువారు తప్పుడు వర్తమానమును తీసుకొని పరిమిత వాక్యభాగములతో వేదాంత వ్యవస్థను నిర్మించటం సమస్యాత్మకం, కొంతమందికి నిశ్చయత అవసరము మరికొందరికి హెచ్చరిక అవసరం. నీవు ఏ వర్గములోనున్నావు?

▣ **"నా వాక్యముందు నిలిచిన వారైతే నిజముగా నీకు శిష్యులగుదురు"** విధేయత గల జీవిత విధానమును యేసు అభివర్ణిస్తున్నాడు (లూకా 6:46; 2.యోహా. 9)

**8:32 "మీరు తెలుసుకొందురు"** ఇది పాతనిబంధన భావనలో "యెరుగుట" వాడబడినది. అనగా "వ్యక్తిగత సంబంధము" కలిగి ఉండుటయే గాని "జ్ఞానపరమైన సత్యం" అన్న భావనలో కాదు. (ఆది 4:1; యిర్మీయ 1:5)

**8:32, 40, 44, 46, "సత్యము"** ఈ సందర్భము యొక్క కీలక అంశము ఇది. ఈ పదమునకు రెండు వివరణలు కలవు (1) నమ్మకత్వము లేక (2) సత్యమునకు ప్రతిగా అసత్యము. ఈ రెండు యేసు పరిచర్య మరియు జీవితం విషయంలో సత్యమైనవి. సువార్త యొక్క అంశము మరియు గురి. ఆయనే, సత్యము ప్రాధమికంగా ఒక వ్యక్తి యేసు వ్యక్తగత తండ్రిని ప్రత్యక్షపర్చెను. ఈ వచనము సందర్భము నుండి తీసివేసి విద్యాపరమైన విషయంల కొరకు వాడబడింది

సత్యములు. నిజమైన సత్యములు, అనేక సత్యము ఒకనిని విడిపించలేవు (ప్రసంగి 1:18). ప్రత్యేక అంశము: సత్యం 6:55 & 17:3లో చూడండి.

**8:32 "స్వతంత్రుని చేయును"** విశ్వాసులు ధర్మశాస్త్రము నుండి, సంస్కారము నుండి, క్రియల సంబంధమైన రక్షణ నుండి మానవ మతాల నుండి విడిపింపబడిన వారు అయినప్పటికినీ సువార్త నిమిత్తము పట్టబడినవారు. (రోమా 14:1-15:6; 1.కొరి 8:10).

**8:33 "మేము అబ్రహాము సంతానము, మేము ఎన్నడునూ ఎవరికిని దాసులమై యుండలేదు"** జాత్యహంకారము ఎంత అందకార గర్వాందము, ఐగుప్తు అస్సిరియా, బబులోను, పర్షియా, గ్రీసు, సిరియా మరియు రోమా సంగతి ఏమిటి?

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 8:34-38.**

**34. అందుకు యేసు-పాపము చేయు ప్రతివాడును పాపమునకు దాసుడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. । 35. దాసుడెల్లప్పుడును ఇంటిలో నివాసము చేయడు; కుమారుడెల్లప్పుడును నివాసముచేయును. । 36. కుకురుడు మిమ్మును స్వతంత్రులనుగా చేసినయెడల మీరు నిజముగా స్వతంత్రులై యుందురు. । 37. మీరు అబ్రహాము సంతానమని నాకు తెలియును; అయినను మీలో నా వాక్యమునకు చోటులేదు గనుక నన్ను చంప వెదకుచున్నారు. । 38. నేను నా తండ్రి యొద్ద చూచిన సంగతులే బోధించుచున్నాను; ఆ ప్రకారమే మీరు మీ తండ్రియొద్ద వినిన వాటినే జరిగించుచున్నారని వారితో చెప్పెను.।**

**8:34 "పాపము చేయు ప్రతివాడును పాపమనకు దాసుడు"** యేసు 32.వలో చెప్పినమాట వెనక ఉన్న ఆత్మీయ సత్యములోనికి నడిపించుటకు ప్రయత్నం చేయుచున్నాడు. 33.వ వారు దానిని అపార్థము చేసుకొనినట్టు చూపిస్తుంది ఈ వాక్యము 21 మరియు 24వ.లో ఉన్న యేసు యొక్క ఆక్షేపణమునకు సంబంధించినది నామకార్థంగా ఆయనను వెంబడిస్తున్న వారికి ఆయన తీర్పు ఇది 44-7.

ఫ్రాంక్‌స్టాగ్ న్యూటెస్టమెంట్ ధియాలజీలో "మానవుని పతనము యొక్క పరిహాసము బానిసత్వము నుండి విడిపింపబడాలనే ప్రయత్నం యొక్క ఫలితం" అని చెప్పెను.

**8:35** ఈ వచనము 34వ.నకు సూటిగా సంబంధించనదికాదు గాని 36వ. నకు చెందినది. మోషే కాదు. యేసే దేవుని నిజమైన కుమారుడు, ఆయనయందు విశ్వాసము మాత్రమే గాని ముగింపు సంస్కారాలు, ఆచారాలు వలన ఒకడు విడిపించబడడు (32వ)

**8:36 "యెడల"** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. ఒక బలమైన కార్యమును సూచిస్తుంది.

**8:37 "మీలో నా వాక్యమునకు చోటులేదు గనుక"** ఈ మాట అనేక రీతులుగా అర్థము చేసుకొనకవచ్చును. బైబిల్ ఇన్ ట్వంటీసిక్స్ ట్రాన్స్‌లేషన్ సహాయకరమైనది.

1. నా వాక్యమునకు మీలో ఖాళీ లేనందున - అమెరికన్ స్టాండర్డ్ వెర్షన్
2. స్థలము సంపాదించలేదు గనుక - హెన్రీ ఆల్ఫర్డ్ క్రొత్తనిబంధన
3. మీ మధ్య ఏమి చేయలేదు గనుక - క్రొత్తనిబంధన - జేమ్స్‌మోపంట్
4. మీలో స్థలము కనుగొనలేదు - ఎంఫసైజ్‌డ్ న్యూటెస్టమెంట్
5. మీ హృదయములలో నా వాక్యమునకు స్థలము లేదు గనుక నాలు సువార్తలలో ఇవి. రియో

**8:38 "చూచిన సంగతులే"** ఇది కార్యము యొక్క ముగింపును, కొనసాగింపును సూచిస్తుంది. తండ్రితో పూర్వ ఉనికిని మరియు ప్రస్తుతము తండ్రితో ఉన్న సమవాసమును తెలియజేస్తుంది. (40, 42వ).

**ఎన్.ఎ.ఎస్.బి. (నవీన) వాక్యము: 8:39-47**

**39. అందుకు వారు ఆయనతో - మా తండ్రి అబ్రహామనిరి; యేసు-మీరు అబ్రహాము పిల్లలైతే అబ్రహాము చేసిన క్రియలు చేతురు.। 40. దేవునివలన వినిన సత్యము మీతో చెప్పినవాడనైన నన్ను మీరిప్పుడు చంపవెదకుచున్నారే;**

**అబ్రహాము అట్లు చేయలేదు. । 41. మీరు మీ తండ్రి క్రియలే చేయుచున్నారని వారితో చెప్పెను; అందుకు వారు – మేము వ్యభిచారము వలన పుట్టినవారము కాము, దేవునియొద్దనుండి బయలుదేరి వచ్చియున్నాను, నా అంతట నేనే వచ్చియుండలేదు, ఆయన నన్ను పంపెను.। 43. మీరేల నా మాటలు గ్రహింపకున్నారు? మీరు నా బోధ విననేరకుండుటవలననే గదా?। 44. మీరు మీ తండ్రియగు అపవాది[1] సంబంధాలు; మీ తండ్రి దురాశలు నెరవేర్చ గోరుచున్నారు. ఆది నుండి వాడు నరహంతకుడైయుండి సత్యమందు నిలిచిన వాడు కాడు; వాని యందు సత్యమేలేదు; వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము అనుసరించియే మాటలాడును; వాడు అబద్ధికుడును అబద్ధమునకు జనకుడునై[2] యున్నాడు. 45. నేను సత్యమునే చెప్పుచున్నాను గనుక మీరు నన్ను నమ్మరు. । 46. నాయందు పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును? నేను సత్యము చెప్పుచున్నయెడల మీరెందుకు నన్ను నమ్మరు?। 47. దేవుని సంబంధియైనవాడు దేవుడు మాటలు వినును. మీరు దేవుని సంబంధులు కారు గనుకనే మీరు వినరని చెప్పెను.।**

**8:39 "అబ్రహాము మా తండ్రి"** వారు అబ్రహాము సంతానము నుండి వచ్చినవాడు అని రూఢిచేసినప్పటికి వారిలో సాతాను కుటుంబ లక్షణములు ఉండినట్టుగా తెలియజేస్తున్నాడు (38, 44) వ్యక్తిగత విశ్వాస సంబంధమైన సహవాసము కాని జాతియొక్క గుర్తింపు యూదులను దేవుని వారుగా చేయలేవు. (ద్వితి 6:5, 13; రోమా 228–29; 9:6)

▣ **"యెడల"** ఇది ఆకారమునకు రెండవ తరగతి షరతులతో కూడిన వాక్యముగా కనిపిస్తుంది. వ్యాకరణం యాక్టివ్ ఇండికేటివ్ (విత్‌తో) విధి విషయంలో రెండవ తరగతి షరతులతో కూడిన వాక్యము (19 & 42) గ్రీకు ప్రతులలో వ్యత్యాసము ఈ మిశ్రమ షరతుల రూపాంతాన్ని మార్చుటకు క్రమరూపాన్ని అసమాపక క్రియగా మార్చినని, గనుక ఈ విధంగా చదువవచ్చును. మీరు అబ్రహాము కుమారులైన యెడల అబ్రహాము చేసిన కార్యములనే చేసియుందురు గానీ మీరు ఆలాగున చేయలేదు.

**8:40 "ఒక మనుష్యుడు"** యేసు కేవలము యెహోవా యొక్క ప్రతినిధిగా మాత్రమే గాకుండా, యెహోవాతో దైవత్వంలో సమానుడుగా మాత్రమే నిజమైన ఒక మానవునిగా పరిగణించుకున్నాడు. ఇది గ్నాస్టిక్ తప్పుడు బోధకుల దైవత్వమునకు విరోధము 1.యోహాను 1:1–4; 4:1–4) ఇది ఆత్మసంబంధమైన మరియు శరీర సంబంధమైన వాటి మధ్య ఉండే నిత్యద్వైత్వం.

▣ **8:41 "ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి." మేము వ్యభిచారము వలన పుట్టినవారముకాము"**

**ఎన్.ఆర్.ఎస్.వి. "మేము అక్రమ సంతానము కాము"**

**టి.ఇ.వి. "మేము నిజమైన సంతానము"**

**ఎన్.జె.బి. "మేము అక్రమముగా పుట్టినవారముకాము"**

48వ, లోని ఆక్షేపణమునకు సంబంధించినది కావచ్చు. (నీవు సమరయుడవు) యూదులు యేసుని అక్రమసంతానముగా ఎంచుచున్నారు. నిజమైన యూదుడుగా కాదు. తదుపరి రబ్బీల రచనలు యేసు ఒక రోమా సైనికుడు వలన పుట్టినట్టుగా చెప్పుచున్నావి.

▣ **"మేము దేవుని తండ్రిగా కల్గియున్నాము"** ఇది పాత నిబంధన యొక్క ఏకైక దేవుని కల్గిన మతాన్ని ప్రతిబింబిస్తుంది (ద్వితి 4:35, 39; 6:4–5) ఇది పితృపరమైన మాటలలో చెప్పబడినది (ద్వితి 32:6; యెషయా 1:2; 63:16; 64:8) ఇక్కడ సందిగ్ధము ఉన్నది; యూదా మతనాయకులు దేవుని యొక్క ఏకత్వమును రూఢిపరుస్తున్నారు. (ద్వితి 6:4–5) మోషే ధర్మశాస్త్రమునకు చూపించిన విధేయత దేవునితో సరి అయిన సంబంధము, కలిగిఉండుట ధర్మశాస్త్రమును బట్టికాదు గాని, ఆయన యందు విశ్వాసము ఉంచుట ద్వారానే అని యేసు చెప్పుచున్నాడు. వారి అయోమయం, అర్థము చేసుకొనదగినదే, కాని ఆత్మను గూర్చిన మరియు సరియైన ఆలోచన మరియు యేసు చేసిన అద్భుత కార్యములు విశ్వాసమును కలిగించును.

**8:42 "యెడల"** ఇది రెండవ తరగతి షరతులతో కూడిన వాక్యము. ఇది సత్యమునకు విరోధమైనది, దేవుడు మీకు తండ్రి అయిన యెడల మీరు నన్ను ప్రేమించుదురు కాని మీరు ఆలాగు చేయలేదు.

**8:43 "మీరు నా మాట గ్రైకొనలేరు గనుక"** ఇది ఆత్మీయ స్వీకరణ మరియు జ్ఞానమును సూచించుచున్నది. వారికి ఆత్మీయచెవులు లేవు (యెషయా 6:9-10; మత్తయి 11:15; 13:9, 15-16, 43; మార్కు 4:9, 23; 7:16; 8:18; లూకా 8:8; 14:35; అపో 7:51; 28:26-27).

**8:44 "మీ తండ్రి యగు అపవాది సంబంధులు"** యేసు కాలమునాటి మత నాయకులకు ఎంత వింతగొలిపే మాట (47వ) ఇది హెబ్రీ జాతియందలో చెప్పబడిన ఉమ్మడి కుటుంబ లక్షణాలు "కుమారులు" (మత్తయి 13:38; అపో 13:10; 1.యోహాను 3:8, 10)

▣ **"మొదటినుండి హత్యచేయువాడు"** ఇది దుష్టత్వము యొక్క నిత్యత్వము కాదు గాని, సర్పములో అబద్ధపు ఆత్మ కారకముతో ఆదాము అవ్వల యొక్క ఆత్మీయ మరణమును సూచిస్తుంది.

**8:46 "నా యందు పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును"** ఈ సందర్భంలో తప్పుడు సాక్ష్యమును సూచిస్తుంది. సాతాను అబ్బదమాడును కాని యేసు సత్యము చెప్పును. యేసు యొక్క బోధ లేక మాట తప్పుగా ఋజువుచేయమని మతనాయకులను అడుగుచున్నాడు. ఈ సందర్భము వేదాంత సిద్ధాంతం అయిన యేసు యొక్క పాపరాహిత్యమునకు సంబంధించినదికాదు.

యోహాను సువార్తలో "పాపము" అనేది ఒక ప్రత్యేకమైన పాపము కాదు గాని పతన లోకములో దేవునికి వ్యతిరేఖంగా తిరుగుబాటు చేసే ఒక నియమం. అంతా పాపమే కాని యేసు పాపముకాదు. అవిశ్వాసమే పాపము. (16:9)

**ఎన్.ఎ.ఎస్.బి. (నవీన) వాక్యము: 8:48-59**

**48. అందుకు యూదులు - నీవు సమరయుడవును దయ్యము పట్టినవాడవును అని మేము చెప్పు మాట సరియేగదా అని ఆయనతో చెప్పగా। 49. యేసు-నేను దయ్యము పట్టినవాడను కాను, నా తండ్రిని ఘనపరచువాడను; మీరు నన్ను అవమానమరచుచున్నారు. - 50. నేను నా మహిమను వెదుకుటలేదు; వుదుకుచు తీర్పు తీర్చుచు ఉండువాడొకడు కలడు.। 51. ఒకడు నా మాట గైకొనిన యెడల వాడెన్నడును మరణము పొందడని[3] మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని ఉత్తరమిచ్చెను.। 52. అందుకు యూదులు - నీవు దయ్యము పట్టినవాడవని యిప్పుడెరుగుదుము; అబ్రహామును ప్రవక్తలను చనిపోయిరి; అయినను - ఒకడు నామాట గైకొనిన యెడల వాడు ఎన్నడును మరణము రుచిచూడడని నీవు చెప్పుచున్నావు. మన తండ్రియైన అబ్రహాము చనిపోయెను గదా; 53. నీవతనికంటే గొప్పవాడవా? ప్రక్తలును చనిపోయిరి; నిన్ను నీ వెవడవని చెప్పుకొనుచున్నావని ఆయననడిగిరి.। 54. అందుకు యేసు-నన్ను నేనే మహిమ పరచుకొనిన యెడల నా మహిమ వట్టిది; - మాదేవుడని మీరెవరిని గూర్చి చెప్పుదురో ఆ నా తండ్రియే నన్ను మహిమపరచుచున్నాడు.। 55. మీరు ఆయనను ఎరుగరు, నేనాయనను ఎరుగుదును; ఆయనను ఎరుగనని నేను చెప్పినయెడల మీ వలె నేనును అబద్ధికుడనై యుందును గాని, నేనాయనను ఎరుగుదును, ఆయన మాటగైకొనుచున్నాను.। 56. మీ తండ్రియైన అబ్రహాము నాదినము చూచితినని మిగుల ఆనందించెను; అది చూచి సంతోషించెను అనెను. । 57. అందుకు యూదులు- నీకింకను ఏబది సంవత్సరములైనా లేవే, నీవు అబ్రహామును చూచితివా అని ఆయనతో చెప్పగా.। 58. యేసు-అబ్రహాము పుట్టకమునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.। 59. కాబట్టి వారు ఆయన మీద రువ్వుటకు రాళ్ళు ఎత్తిరి గాని యేసు దాగి దేవాలయములో నుండి బయటకు వెళ్ళిపోయెను.**

**8:48 "నీవు సమరయుడవును, దయ్యము పట్టిన వాడవైయున్నావు"** అరమిక్‌లో దీని నిజమైన అర్ధము "సమరయుడవు" అనగా "దయ్యమముల అధిపతి". యేసు అరమియ మాట్లాడేవాడు. ఇది నిజమైనట్లయితే మతనాయకులు, యేసు యొక్క శక్తి దురాత్మలశక్తి నుండి వచ్చినది అని చెప్పుట సరిపోతుంది. ఎవడైననూ అబద్ధము చెప్పనట్లయితే వాడు దయ్యము పట్టినవాడు అందురు (52.వ) "సమరియుడవు" అన్న పదము సిగ్గునకు లేక అవమానమునకు గుర్తు.

**"నా మహిమ" 1:14లో నోట్ చూడండి.**

**8:51, 52 "యెడల ..... యెడల"** ఇది మూడవ షరతులతో కూడిన వాక్యములు. దీని భావము ఇదిశక్తివంతమైన కార్యము (14:23; 15:20; 17:6)

▣ **"మరణము పొందడు"** బలమైన వ్యతిరేఖ పదము. ఇది ఆత్మీయ మరణమును సూచిస్తుంది. (21, 24) కాని భౌతిక మరణముకాదు (5:51; 6:40, 47; 11:25-26) ఇది మరణ భయమును సూచించవచ్చు (1.కొరి 15:54-57)

**8:52** వారు యేసుని మాటను అపార్ధము చేసుకొన్నారని సూచిస్తుంది (51.వ) వారు దీనిని అబ్రహామునకు, ప్రవక్తలకు ఆపాదించుచున్నారు.

**8:53** ఈ ప్రశ్న "కాదు" అను జవాబు నాశిస్తుంది.

▣ **"నిన్ను నీవెవడవని చెప్పుకొనుచున్నావు?"** ఇదే అసలు విషయము, 54 మరియు 58వ ముగింపును యేసు స్పష్టము చేసినాడు దీనిని వారు దేవదూషణ అని వారు నిందించి (59) రాళ్ళతో కొట్టవలెనని ప్రయత్నించిరి.

**8:54 "యెడల"** ఇది మరియొక మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. ఇది బలమైన కార్యమును సూచిస్తుంది.

▣ **"మహిమపరచు" ....ఎరుగుదును"** ఈ వచనములో ఒక ఇంగ్లీష్ పదము రెండు గ్రీకు పదములను అనువాదము చేసినది గినోస్కో మరియు ఒయిడా ఈ సందర్భములో రెండునూ సమరూపముగా ఉన్నవి. (7:28-29). యేసు తండ్రిని ఎరుగును మరియు ఆయనను తన శిష్యులకు ప్రత్యక్షపరుచును. లోకము (యూదులుకూడా) తెలుసుకోలేరు (1:10; 8:51; 10:3; 17:25).

**8:56 "తండ్రియైన అబ్రహాము"** ఇది ఆశ్చర్యగొలిపే మాట. "యూదులు" "ధర్మశాస్త్రము" (8:17), "దేవాలయము" అబ్రహాము నుండి వేరునేసుకొనుచున్నాడు. పాత నిబంధనలో స్పష్టమైన దూరము కనిపిస్తుంది.

▣ **"నా దినము చూతునని మిగులు ఆనందించెను"** ఇది ఓరిస్టమిడిల్ ఇండికేటివ్. అబ్రహాము మెస్సయ్య గూర్చి ఎంత వరకు తెలుసుకొనెను. దీనిని భవిష్యత్ కాలముగా అనువదించినారు. ఇది దా బైబిల్ఇన్ ట్వంటి-సిక్స్ ట్రాన్స్‌లేషన్స్ నుండి తీయబడినవి.

1. "ఆయనను చూడవలెనని మిగుల ఆశించెను", ఎంఫసైజ్డ్ న్యూటెస్టమెంట్ : ఎన్యూట్రాన్స్‌లేషన్ - జె.బి. రోథరోహమ్
2. "నా దినము చూడవలెననని ఆనందించెను - రివైజ్డ్ స్టాండర్ వెర్షన్
3. "నన్ను చూసెదనని ఎంతో ఆనందించెను గెట్రిట్ వెర్యూ వ్రాసిన బార్లే వెర్షన్ ఆఫ్ ద. ఎన్.టి..
4. "నారాకడను చూసి" - దాన్యూ టెస్టమెంట్ -అమెరికన్ ట్రాన్స్‌లేషన్ బై ఎడ్గార్ జె.గుడ్‌స్పీడ్.
5. "నా దినము తెలుసుకొనవలెనని ఆనందించెను" - ద్యాన్యుటెస్టమెంట్ ఇన్ ద లాంగ్వేజ్ ఆఫ్ - విలియమ్ ఎఫ్. బెక్.

**"ఆశక్తితో ఆశించెను"** అని దా అనాలిటికల్ గ్రీక్ లెక్సికన్ రివైస్‌డ్-హారోల్డ్ కె.మౌల్టన్ (2 పే) చెప్పెను.

▣ **"అది చూచి సంతోషించెను"** ఇది రెండింటిలో ఏదో ఒకటిని సూచించును: (1) అబ్రహాము, తన జీవితకాలములో మెస్సియా దర్శనమును కల్గియుండెను. (2. ఎసాదాస్ 3:14) లేక (2) అబ్రహాము సజీవంగా ఉండి (పరలోకము నందు) భూమి మీద మెస్సియా పరిచర్య గురించి తెలుసుకొనెను. (హెబ్రీ 11:13)

**8:58 "అబ్రహాము పుట్టకమునుపూ నేను ఉన్నాను"** ఇది యూదులకు దేవదూషణగా అనిపించినది గనుక వారు యేసును రాళ్ళతో కొట్టుటకు ప్రయత్నించిరి (నిర్గమ 3:12, 14) యేసు చెప్పినది వారు సంపూర్తిగా అర్ధము చేసుకొనినారు అనగా ఆయన పూర్వపు దైవత్వము (4:26; 6:20; 8:24; 28, 54-59; 13:19; 18:5, 6, 8)

**8:59 "వ్యాఖ్యానరకర్తలు"** ఊహించి చెప్పగల వచనంలో ఇది ఒకటి (1) ఇది ఒక అద్బుతము (లూకా 4:30) (2) యేసు గుంపులలో ఇతర యూదులలో కలిసిపోయెను దైవిక క్యాలండర్ కలదు. యేసు కనిపోవుటకే వచ్చెనని ఆయనకు తెలుసు, ఎలా, ఎక్కడ, ఎప్పుడు అని తెలుసు ఆయన గియ ఇంకనూ రాలేదు.

**చర్చి కొరకు ప్రశ్నలు:**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఈ చర్చించుకొను ప్రశ్నలు పుస్తకంలోని ఈ భాగములోని ముఖ్య విషయాలను గూర్చి ఆలోచించుటకు ఇవ్వబడినవి.

ఇవి ఆలోచనలు ఇచ్చుటకే గాని ఇవే ఆలోచనలు కావు.

1. యోహాను 7:53–8:11 బైబిల్‌లోని అసలు భాగమేనా? ఎందుకు? కాదు.
2. "నేను లోకమునకు వెలుగు "ఈ మాట పూర్వరంగం ఏమిటి?
3. పరిసయ్యులు యేసును ఎందుకు వ్యతిరేకం
4. "విశ్వసించు" 30వ వెలుగులో వివరించుము?

యోహాను - 9

ఆధునిక తర్జుమాల వాక్య విభజన

| యు.బి.ఎస్. | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి. | జె.బి. |
|---|---|---|---|---|
| పుట్టు గ్రుడ్డివాడు స్వస్థత పొందుట | పుట్టు గ్రుడ్డి వాడు చూపు పొందుకొనుట | యేసు వెలుగుగా తనను కనుపర్చుకొనుట | యేసు గ్రుడ్డివానిని బాగుచేయుట | పుట్టు గ్రుడ్డివాని స్వస్థత |
| 9:1-12 | 9:1-12 | 9:1-12 | 9:1-12 | 9:1-5 |
| | | 9:3-5 | | 9:6-7 |
| | | 9:6-7 | | 9:8-12 |
| | | 9:8 | | |
| | | 9:9ఎ | | |
| | | 9:9బి | | |
| | | 9:10 | | |
| | | 9:11 | | |
| | | 9:12ఎ | | |
| పరిసయ్యులు స్వస్థపడిన వానిని ప్రశ్నించుట | పరిసయ్యులు స్వస్థ పడిన వానిని వెలివేయటము | 9:12బి | | |
| | | పరిసయ్యులు స్వస్థపడిన వానిని ప్రశ్నించుట | | |
| 9:13-17 | 9:13-34 | 9:13-17 | 9:13-17 | 9:13-17 |
| | | 9:16ఎ | | |
| | | 9:16బి | | |
| | | 9:17ఎ | | |
| | | 9:17బి | | |
| | | 9:18-19 | 9:18-23 | 9:18-23 |
| | | 9:20-23 | | |
| | | 9:24 | 9:24-34 | 9:24-34 |
| | | 9:25 | | |
| | | 9:26 | | |
| | | 9:27 | | |
| | | 9:28-29 | | |
| | | 9:30-33 | | |
| | | 9:34 | | |
| ఆత్మీయ గ్రుడ్డితనం | నిజమైన దృష్టి మరియు నిజమైన గ్రుడ్డితనము | ఆత్మీయ గ్రుడ్డితనము | | |
| 9:35-39 | 9:35-41 | 9:35 | 9:5 | 9:35-39 |
| | | 9:36 | | |
| 9:37 | | | | |
| | | 9:38 | | |
| 9:40-41 | | 9:37 | 9:35:41 | |
| | | 9:39 | | |
| | | 9:40 | | |
| | | 9:41 | | |

**మూడవ పఠన చక్రము (VII పేజి చూడుము)**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

**1-41 నకు సందర్భోచిత ఆలోచనలు:**

ఎ. తరచుగా యేసు పరిచర్యలో జరిగే అద్భుతము, గ్రుడ్డివానిని స్వస్థ పర్చుట, వేర్వేరు పద్ధతులలో జరిగినది.

బి. గ్రుడ్డివానిని స్వస్థ పర్చుటము మెస్సీయకు గుర్తు (యెషయ 29:18:35:5:42:7: మత్తయి 11:5) యేసు లోకమునకు వెలుగు అని చెప్పిన మాటలో దీని ప్రాముఖ్యతను చూడగలము.

సి. ఈ అద్భుతము ఒక మనుష్యుని యొక్క భౌతిక గ్రుడ్డితనమును మరియు పరిసయ్యుల ఆత్మీయ గ్రుడ్డితనమును చూపిస్తుంది (39-41): మత్తయి 6:23).

**పదము మరియు వాక్యధ్యానం:**

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) 9:1-12**

**1. ఆయన మార్గమున పోవుచుండగా పుట్టు గ్రుడ్డియైన యొక మనుష్యుడు కనబడెను. 2. ఆయన శిష్యులు - బోధకుడా, వీడు గ్రుడ్డివాడై పుట్టుటకు ఎవడు పాపము చేసెను? వీడా, వీని కన్నవారా? అని ఆయనను అడుగగా 3. యేసు - వీడైనను వీని కన్నవారైనను పాపము చేయలేదు గాని, దేవుని క్రియలు వీని యందు ప్రత్యక్షపరచబడుటకే వీడు గ్రుడ్డివాడుగా పుట్టెను. 4. పగలున్నంత వరకు నన్ను పంపిన వాని క్రియలు మనము చేయుచుండవలెను; రాత్రి వచ్చుచున్నది, అప్పుడెవడును పనిచేయలేడు. 5. నేను ఈ లోకములో ఉన్నప్పుడు లోకమునకు వెలుగునని చెప్పెను. 6. ఆయన ఇట్లు చెప్పి నేలమీద ఉమ్మివేసి, ఉమ్మితో బురదచేసి, వాని కన్నుల మీద ఆ బురద పూసి 7. నీవు సిలోయము కోనేటికి వెళ్ళి అందులో కడుగుకొనుమని చెప్పెను. సిలోయమను మాటకు పంపబడిన వాడని అర్థము. వాడు వెళ్ళి కడుగుకొని చూపుగలవాడై వచ్చెను. 8. కాబట్టి పొరుగువారును, వాడు భిక్షకుడని అంతకుముందు చూచినవారును - వీడు కూర్చుండి భిక్షమెత్తుకొనువాడు కాడా అనిరి. 9. వీడే అని కొందరును, వీడుకాడు, వీని పోలియున్న యొకడని మరికొందరు అనిరి; వాడైతే - నేనే యనెను. 10. వారు-నీ కన్ను లేలాతెరవబడెనని వాని నడుగగా 11. వాడు-యేసు అను నొక మనుష్యుడు బురద చేసి నా కన్నుల మీద పూసి-నీవు సిలోయమునను కోనేటికి వెళ్ళి కడుగుకొనుమని నాతో చెప్పెను; నేను వెళ్ళి కడుగుకొని చూపు పొందితిననెను. 12. వారు, ఆయన ఎక్కడనని అడుగగా వాడు, నేనెరుగననెను.**

**9:1 "పుట్టుగుడ్డియైన ఒక మనుష్యుడు"** ఇటువంటి స్వస్థతకు ఇది ఒక ఉదాహరణ. దీనిలో మోసమునకు అవకాశము లేదు.

**9:2 "ఆయన శిష్యులు"** 6వ అధ్యాయం తరువాత శిష్యులు ప్రస్తావన మరల ఇక్కడ కనిపిస్తుంది. ఇది (1) 7:3లోని యూదయ శిష్యులు: (2) పన్నెండు మంది శిష్యులు కావచ్చు.

## "ఎవడు పావము చేసెను? వీడా? వీని కన్నవారా?"

ఈ ప్రశ్నకు అధికమైన వేదాంత చర్చను లేవదీసింది. మనము తూర్పు మతముల దృష్టితో కాకుండా పురాతన యూదా మతము వెలుగులో వ్యాఖ్యానించాలి. దీనికి చాలా అవకాశాలు ఉన్నాయి (1) తల్లి దండ్రులు చేసిన పాపమునకు సంబంధించి రబ్బీలు ఆది. 25:22 నుండి సిద్ధాంతమును చేసినారు.

ఇది తల్లి దండ్రుల పాపము లేక వారి సమీప పితరుల పాపము ఇంకా పుట్టని పిల్లలపై ప్రభావితం చేయడం (నిర్గమ 2:5 ద్వితి 5:9) లేక (3) పాపమునకు మరియు రోగమునకు గల సంబంధమును ఇది సూచించవచ్చు. ఇది రబ్బీల వేదాంతంలో చాలా సాధారణమైనది (యాకోబు 5:15-16: యోహాను 5:14)

ఇది తూర్పు మతముల అంశములైన పునర్జన్మ లేక కర్మ సిద్ధాంతములతో సంబంధము లేనిది. ఇది యూదుల విధానము దీని కొరకైన మంచి చర్చ జీమ్స్ డబ్ల్యు. సైర్ యొక్క స్క్రిప్చర్ ట్విస్టింగ్, 127-144లో ఉంది.

**9:3** ఇది 2.వ.లో శిష్యుల ప్రశ్నకు యేసుని జవాబును ఇస్తుంది. చాలా సత్యములు సూచించబడినవి: (1) పాపము మరియు రోగము అనుకోని రీతిలో ఏకమైనవి మరియు (2) సమస్యలు దేవుని ఆశీర్వాదములకు అవకాశమును కల్గిస్తాయి.

**9:4 "నన్ను..... మనము"** ఈ సర్వనామములు ఒకదానితో నొకటి ఏకీభవించుట లేదు. వ్యాకరణ అంగీకారమును తీసుకొను వచ్చుటకు చాలా గ్రీకు ప్రతులు ఒక దానిని మార్చినవి. అవి యేసు లోకమునకు వెలుగు అనే వేదాంత స్థానమును ప్రతిబింబిస్తున్నవి. ఆ వెలుగును మన దినములలో ప్రతిబింబించాలి (మత్తయి 5:14)

**"రాత్రి వచ్చుచున్నది"** 5.వ. తో పోలిక ఇది ఉపమాన రీతిని అని చూపిస్తుంది. రాత్రి అనేది (1) రానున్న తీర్పు, (2) అవకాశము ముగియబడే కాలము, లేక (3) యేసుని తృణీకారము మరియు సిలువ మరణము కావచ్చును.

**9:5 "లోకమునకు వెలుగైయున్నాను"** ఆత్మీయ సత్యముల కొరకు యోహాను తరుచుగా "వెలుగు" మరియు 'అంధకారము' అన్న పదములను వాడుచున్నాడు. "యేసు లోకమునకు వెలుగు" (1:4-8-9:3:17-21:8:12:9:5:12:46) ఇది పాత నిబంధన మెస్సీయ సూచనను చూపించవచ్చు. (యెషయా 42:6:49:6:51:4:60:1,3) 8:12లో నోట్ చూడుము.

**9:6 "ఉమ్మితో బురద చేసి"** ఈ బురద అనేది యూదుల ఔషదము. ఇది సబ్బాతు దినమున చేయుట నిషేధము (14.వ) యేసు మూడుసార్లు ఈ సాలివాను ఉపయోగించినట్లు సువార్తలు నమోదు చేసినవి (మార్కు 7:33 : 8:23: మరియు ఇక్కడ యేసు అందరి అంగీకరమైన, ఎదురుచూడబడిన విధానంలో బాగుచేయుట ద్వారా భౌతికంగా అతని విశ్వాసమును బలపర్చుచున్నాడు.

**9:7 "సిలోయము కోనేరు"** "సిలోయము" అనగా "పంపబడిన ఒకడు" అని అర్ధము. పర్ణశాల పండుగ కాలము నందు ఈ కోనేరు వాడబడేది. "పంపబడిన" అను పదము, యెరూషలేం గోడల అవతలనున్న గిహోను వాగుల నుండి గొట్టముల ద్వారా పంపబడినది అను సత్యమును తెలియజేస్తుంది. రబ్బీలు పంపబడుటయను పదమును మెస్సీయ సూచనలతో వ్యక్తపరిచారు.

**"కడుగుకొనుము"** ఇది విశ్వాసముతో చేయుపని. ఆయన యేసు మాటను బట్టి చేసెను. అయినప్పటికి ఇది "రక్షించే విశ్వాసము కాదు" (11, 17, 36, 38) విశ్వాసము ఒక విధానము. అన్ని సువార్తలకంటే, యోహాను విశ్వాసపు అంతస్తులను వివరిస్తున్నాడు. 8వ అధ్యాయం "నమ్మినవారి" వర్గమును చూపింది కాని వారు రక్షణ కొరకు కాదు (మత్తయి 4: మార్కు 13: నేలల ఉపమానము).

### ప్రత్యేక అంశం : రక్షణ కొరకు వాడబడిన గ్రీకు క్రియా కాలములు:

రక్షణ ఒక ఉత్పత్తి కాదు; కానీ ఇది ఒక సహవాసము. ఒక వ్యక్తి క్రీస్తుని విశ్వసించిన వెంటనే అది ముగిసిపోదు, అది కేవలము ఆరంభమే! ఇది ఒక అగ్ని భీమా పాలసీ గానీ, పరలోకం వెళ్ళుటకు చీటి (టికెట్) గానీ కాదు, కానీ క్రీస్తును పోలి జీవించుటలో వృద్ధి చెందుట.

చేసి ముగించిన కార్యముగా రక్షణ కార్యము (అవోరిస్ట్)

ఎ. అ॥కా. 15:11

బి. రోమా. 8:24

సి. II తిమో. 1:9

డి. తీతు. 3:5

ఎఫ్.రోమా 13:11 అవోరిస్ట్ భవిష్యత్తులో జరుగు దానితో జతచేయబడింది. రక్షణ నిరంతరము నిలుచియుండును. (సంపూర్తియైన Perfect) ఎఫె. 2:5, 8

రక్షణ కొనసాగుచూ ఉండు కార్యము (వర్తమానము)

ఎ. Iకొరి. 1:18, 15:2

బి. IIకొరి. 2:15

రక్షణ భవిష్యత్తు కాలములో సమాప్తియగునది (క్రియాకాలము భవిష్యత్తుకు సంబంధించినది లేక సందర్భము)

ఎ. రోమా 5:9, 10; 10:9, 13

బి. Iకొరి. 3:15; 5:5

సి. ఫిలి. 1:28 I థెస్స 5:8-9

డి. హెబ్రీ. 1:14; 9:28

ఇ. (మత్తయిలో దాగి ఉన్నది. 10:22, 24:13; మార్కు 13:13).

**9:8 "పొరుగువారు"** ఈ అద్భుతమునకు సాక్ష్యులుగా మూడు వర్గముల వారు ఉన్నారు. (1) పొరుగువారు (8.వ): (2) ఆ మనుష్యుడు (11.వ): మరియు (3) అతని తల్లిదండ్రులు (18.వ) పొరుగువారికి మరియు పరిసయ్యులకు ఈ అద్భుతము గురించి నిరంగీకారము కలదు.

▣ **"వీడు కూర్చుండి భిక్ష మెత్తుకొను వాడు కాడా?"** ఈ గ్రీకు ప్రశ్న "అవును" అను జవాబును ఆశిస్తుంది.

**9:9 "నేనే అనెను"** యేసు ఉపయోగించిన జాతీయము ఇది 4:26; 6:20: 8:24, 28, 58:13:19:18:18:5, 6, 8 లలో అనుకోని రీతిలో దైవిక సంబంధము కల్గియుండినట్టుగా చెప్పుట లేదు. అదేవిధంగా (36వ)లో ఉపయోగించిన కురియోస్ (సర్) మరియు (38వ) (ప్రభువు)నకు కూడా ఇదే సందిగ్ధము కలదు.

**9:11-12** ఈ వ్యక్తి స్వస్థత వెంటనే ఆత్మీయ రక్షణలో నిమగ్నమైనట్టుగా చూపించుట లేదు. ఈ వ్యక్తి విశ్వాసము యేసుని కలుసుకొనుట ద్వారా వృద్ధి చెందుతుంది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 9:13-17.**

**13. అంతకుముందు గ్రుడ్డియై యుండిన వారు పరిసయ్యుల యొద్ద తోసికొనిపోయిరి. 14. యేసు బురదచేసి వాని కన్నులు తెరిచిన దినము విశ్రాంతి దినము. 15. వాడేలాగు చూపు పొందెనో దానిని గూర్చి పరిసయ్యులు కూడ వానిని మరల అడుగగా వాడు-నా కన్నుల మీద ఆయన బురద ఉంచగా నేను కడుగుకొని చూపుపొందితినని వారితో చెప్పెను. 16. కాగా పరిసయ్యులలో కొందరు - ఈ మనుష్యుడు విశ్రాంతి దినము ఆచరించుట లేదు గనుక దేవుని యొద్ద నుండి వచ్చినవాడు కాడనిరి. మరికొందరు - పాపియైన మనుష్యుడు ఈలాటి సూచక క్రియ లేలాగు చేయగలడనిరి; ఇట్లు వారిలో భేదము పుట్టెను. 17. కాబట్టి వారు మరల ఆ గ్రుడ్డివానితో అతడు నీ కన్నులు తెరచినందుకు నీవతని గూర్చి యేమను కొనుచున్నావని యడుగగా వాడు - ఆయన ఒక ప్రవక్త అనెను.**

**9:13 "వారు"** ఇది పొరుగు వారిని సూచిస్తుంది.

**"పరిసయ్యులు"** యోహాను సువార్తలో యూదుల నాయకులు రెండు విధాలుగా చూడబడుతున్నారు. వారు సాధారణంగా "యూదులు" (18, 22వ) కాని ఈ అధ్యాయంలో పరిసయ్యులు అని పిలువబడుతున్నారు (13,15,16 మరియు 40).

▣ **9:14 "యేసు బురద చేసి వాని కన్నులు తెరచిన దినము విశ్రాంతి దినము"** ఈ యూదా నాయకుల సాంప్రదాయ నియమము (తల్ముడ్‌లోని మౌఖిక సాంప్రదాయములు) ఈ మనుష్యుని అవసరము కంటే అధిక ప్రాధాన్యతను పొందినది. (5-9: 9:16: మత్తయి 23:24) ఈ యూదా నాయకులతో వేదాంత వాదన లోనికి వెళ్ళాలనే ఉద్దేశ్యముతోనూ యేసు ఈ కార్యమును చేసినట్టుగా కనిపిస్తుంది.

**9:16** పరిసయ్యులు యేసుకు తీర్పు తీర్చుటకు ద్వితీ. 13:1-5ను ఆధారము చేసుకొనిరి.

▣ **"వారిలో భేదము పుట్టెను"** యేసు నిత్యము దీనిని ఆధారము చేసుకొనెడివాడు(6:52:7:43:10:19 మత్తయి 10:34-39).

**9:12 "ఆయన ఒక ప్రవక్త"**

ఈ అధ్యాయము ఆ మనుష్యుని విశ్వాసములో వృద్ధి చూపిస్తుంది. (36, 38వ)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 9:18-23)**

> **18. వాడు గ్రుడ్డివాడైయుండి చూపు పొందెనని యూదులు నమ్మక, చూపు పొందినవాని తల్లిదండ్రులను పిలిపించి।**
> **19. గ్రుడ్డివాడై పుట్టెనని మీరు చెప్పు మీ కుమారుడు వీడేనా? అలాగైతే ఇప్పుడు వీడేలాగు చూచుచున్నాడని వారిని అడిగిరి. 20. అందుకు వాని తల్లిదండ్రులు – వీడు మా కుమారుడనియు వీడు గ్రుడ్డివాడుగా పుట్టెననియు మేమెరుగుదుము. 21. ఇప్పుడు వీడేలాగు చూచుచున్నాడో యెరుగము; ఎవడు వీని కన్నులు తెరచెనో ఆదియు మే మెరుగము; వీడు వయస్సు వచ్చినవాడు, వీనినే అడుగుడి; తన సంగతి తానే చెప్పుకొనగలడని వారితో అనిరి.**
> **22. వాని తల్లిదండ్రులు యూదులకు భయపడి అలాగు చెప్పిరి; ఎందుకనిన ఆయన క్రీస్తు అని యెవడైనను ఒప్పుకొనిన యెడల వానిని సమాజమందిరములో నుండి వెలివేతుమని యూదులు అంతకుమునుపు నిర్ణయించుకొని యుండిరి. 23. కావున వాని తల్లిదండ్రులు – వాడు వయస్సు వచ్చినవాడు; వానిని అడుగుడనిరి.**

**9:22-23 "ఆయన క్రీస్తు అని యెవడైననూ ఒప్పుకొనిన యెడల"** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము దీని భావము ఇది బలమైన వాక్యము. ఆ వ్యక్తి తల్లి దండ్రులు యూదా నాయకులకు భయపడిరి. ఈ స్వస్తతను రుజువు చేయుటకు అనేక సాక్ష్యములు కలవు (1) పొరుగువారు (8-10వ) : (2) ఆ మనుష్యుడు (11-17, 24-33): మరియు (3) ఆయన తల్లిదండ్రులు (18-23)

**ప్రత్యేక అంశం : ఒప్పుకొనుట.**

ఎ. ఒప్పుకొనుట అను మాటకు రెండు రూపములు గల గ్రీకు మూలము (హోమోలేగే లేక ఎక్స్‌మో లోగె) కలదు. యాకోబు పత్రిక వాడబడిన గ్రీకు మిశ్రమ పదము హోమో (homo) అదే విషయం – లెగ్ (Leg) అదే విషయం – చెప్పుట, మరియు ఎక్స్ (ex) బయటకు దీని ప్రాధమిక అర్ధము జరిగిన విషయాన్ని ఒప్పుకొనుట, లేక జరిగినట్లు ఒప్పుకొనుట. ఎక్స్ (ex) ఇక్కడ బహిరంగముగా చెప్పుట (ఒప్పుకొనుట)ను సూచిస్తుంది.

బి. ఇంగ్లీషులో వాడబడిన (తర్జుమాకు ఉపయోగించబడిన) పదముల సమూహము.

1. స్తుతించుట
2. ఏకీభవించుట
3. ప్రకటించుట
4. బహింరంగముగా చెప్పుట
5. ఒప్పుకొనుట

సి. ఈ పదముల సమూహము చూపుకు వ్యతిరేఖముగా కన్పించు రీతిలో ఉపయోగింపబడింది.

1. స్తుతించుట (దేవుని)
2. పాపమును ఒప్పుకొనుట.

ఇది బహుశా దేవుని యొక్క పరిశుద్ధత, మానవుని యొక్క పాపమును గూర్చి మానవాళి యొక్క ఆలోచన నుండి అభివృద్ధియై ఉండవచ్చును. ఒక సత్యమును ఒప్పుకొనుట రెండవ సత్యమును ఒప్పుకొనుటయేయగును.

డి. క్రొత్త నిబంధన గ్రంధములో ఉపయోగించిన పదముల సమూహము.

1. వాగ్ధానము చేయుటకు (మత్త. 14:7; అ॥కా. 7:17)
2. ఒక విషయంలో ఏకీభవించుటకు దేనికైనను సమ్మతించుటకు (యోహాను 1:20; లూకా. 22:6; అ॥కా 24:14;

హెబ్రీ 11:13)

3. స్తుతించుటకు (మత్త 11:25; లూకా 10:21; రోమా. 14:11; 15:9)

4. అంగీకరించుటకు:

ఎ. ఒక వ్యక్తిని (మత్త 10:12; లూకా 12:8; యోహా 9:22; 12:42 రోమా 10:9; ఫిలి. 2:11; ; I యోహా. 2:25 ప్రక. 3:5)

బి. సత్యమును (1॥కా. 23.8; II కొరి. 11:13; I యోహాను 4:2)

5. బహిరంగముగా చెప్పుటకు (మతసంబంధమైన ఒప్పుకోలులో శాస్త్రీయ పరమైన ఆలోచన అభివృద్ధి జరిగింది. అ॥కా. 24:14; I తిమో 6:13).

ఎ. పాపమును ఒప్పుకొను (Iతిమో. 6:12; హెబ్రీ 10:23)

బి. పాపమును ఒప్పుకొనుట ద్వారా (మత్త 3:6; అ॥కా 19:18; హెబ్రీ 4:14; యాకోబు 5:16; I యోహాను 1:9).

**9:22 "సమాజమందిరములో నుండి వెలివేతురని"** ఈ వ్యక్తి తల్లిదండ్రులు వెలివేతకు భయపడినారు (7:47-49) ఈ విధానం ఎజ్రా 10:8 నకు వెళ్ళవచ్చు. రబ్బీల సాహిత్యము నుండి మూడు రకాల వెలివేతలు కలవు (1) ఒక వారమునకు: (2) ఒక మాసమునకు :(3) జీవిత కాలము.

▣ **"ఒప్పుకొనిన యెడల"** ఇది ("వలె" మరియు "మాట్లాడుట") అనే పదముల కలయిక. ఇది బహిరంగముగా ఒప్పుకొనుట లేక బహిరంగంగా ప్రకటించుట ఇక్కడ యేసు మెస్సీయగా ఒప్పుకొనుటను సూచిస్తుంది.

▣ **"వాడు సమాజమందిరము నుండి వెలివేతుమని" (12:42: 16:2)**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) : 9:24-34**

**24. కాబట్టి వారు గ్రుడ్డివాడై యుండిన మనుష్యుడు పాపి యని మేమెరుగుదుమని వానితో చెప్పగా. 25. వాడు-ఆయన పాపియో కాడో నేనెరుగను; ఒకటి మాత్రము నేనెరుగుదును; నేను గ్రుడ్డివాడనై యుండి ఇప్పుడు చూచుచున్నాననెను. 26. అందుకు వారు-ఆయన నీకేమి చేసెను; నీ కన్నులు ఏలాగు తెరచెనని మరల వానిని అడుగగా 27. వాడు-ఇందాక మీతో చెప్పితిని గాని మీరు వినకపోతిరి; మీరెందుకు మరల వినగోరుచున్నారు? మీరును ఆయన శిష్యులగుటకు కోరుచున్నారా యేమి అని వారితో అనెను. 28. అందుకు వారు - నీవే వాని శిష్యుడవు, మేము మోషే శిష్యులను 29. దేవుడు మోషేతో మాటలాడెనని యెరుగుదుము గాని వీడెక్కడ నుండి వచ్చెనో యెరుగమని చెప్పి వానిని దూషించిరి. 30. అందుకు ఆ మనుష్యుడు - ఆయన ఎక్కడ నుండివచ్చెనో మీరెరగకపోవుట ఆశ్చర్యమే; అయినను ఆయన కన్నులు తెరిచెను. 31. దేవుడు పాపుల మనవి ఆలకింపడని యెరుగుదుము; ఎవడైనను దేవభక్తుడై యుండి ఆయన చిత్తముచొప్పున జరిగించిన యెడల ఆయన వాని మనవి ఆలకించును. 32. పుట్టు గ్రుడ్డివాని కన్ను లెవరైనా తెరచినట్లు లోకము పుట్టినప్పటి నుండి వినబడలేదు. 33. ఈయన దేవుని యొద్ద నుండి వచ్చినవాడు కాని యెడల ఏమియూ చేయనేరడని వారితో చెప్పెను. 34. అందుకు వారు - నీవు కేవలము పాపివై పుట్టినవాడవు. నీవు మాకు బోధింపవచ్చితివా అని వానితో చెప్పి వాని వెలివేసిరి.**

**9:24 "దేవుని మహిమ పరుచుము"** ఇది సత్యమును రూఢి పర్చుకొనుటకు చేసే ప్రమాణము (యెహోషువా 7:19)

**9:25** జవాబు 16వ. నకు సూచించాలి. ఈ మనుష్యుడు వేదాంతమును వాదించుటకు కోరుకొనుట లేదు, కాని యేసుతో ఆయన కలయిక ఫలితమును చెప్పుచున్నాడు.

**9:27 "మీరును ఆయన శిష్యులగుటకు కోరుచున్నారా యేమి?"** గ్రీకు వ్యాకరణ రూపము "కాదు" అన్న జవాబును ఆశిస్తుంది, కానీ ప్రశ్న చాలా తీక్షణముగాను, పరిహాసముగాను అడగబడుట, మరియు గ్రుడ్డి వాని వివేకము చూపుతుంది.

**9:28 "నీవే ఆయన శిష్యుడవు"** ఈ అధ్యాయంలో ఈ వ్యక్తి ఏ విధంగా విశ్వాసిగా మారెనో అన్నది ప్రాముఖ్యం. యేసు ఈ వ్యక్తిని స్వస్థ పర్చు విషయమునకు యేసుని మెస్సియాగా విశ్వసించుట సంబంధము లేదు. తరువాతనే యేసు మెస్సియా మాటలను తెలియజేసినాడు (36-38వ) రక్షణ కొరకు భౌతిక స్వస్థత అవసరము లేదని ఈ భాగము

తెలియజేస్తుంది.

**9:28బి–29** మత నాయకులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇది చూపిస్తుంది. వారు తాల్మూద్ సాంప్రదాయాలను (టల్మూడ్)ను మోషేకు ప్రత్యక్ష పరచిన ప్రత్యక్షతతో పోల్చుటకు ప్రయత్నించిరి. వారి పూర్వాలోచనల వారి నేత్రములు మూయబడినవి. (మత్తయి 6:23) 9:30 "ఆయన ఎక్కడి నుండి వచ్చెనో మీరెరుగకపోవుట ఆశ్చర్యకరమే: అయిన ఆయన నా కన్నులు తెరచెను" ఇది పరిసయ్యులతో ఈ గుడ్డి బిక్షగాడు చేస్తున్న అవహేళన.

**9:31–33** విద్యా విహీనుడైన ఈ గ్రుడ్డివాడు యూదా మతనాయకుల కంటే ఎక్కువ వేదాంత జ్ఞానం కలదు

**9:33 "యెడల"** ఇది రెండవ తరగతి షరతులతో కూడిన ఇది సత్యమునకు వ్యతిరేకము. ఈయన దేవుని నుండి వచ్చిన వాడు కాకపోతే, ఇటువంటిది చేసి యుండేవాడు కాదు గాని ఆయన చేయును" అని అర్థము చేసుకొనబడాలి.

**9:34 "నీవు కేవలము పాపివై పుట్టినవాడవు"** రబ్బీల యూదామతం "జన్మ పాపము" అన్న అంశం లేకపోవటము ఆశ్చర్యం గొలిపే విషయము (యేసు 11,4 కీర్తనలు 51:5). రబ్బీల యూదా మతంలో ఆది 3. లోని పతనం ప్రస్తావించబడలేదు. ప్రతి మనుష్యునిలోనూ మంచి మరియు చెడుతలంపు (యట్జర్) ఉండునని తలుస్తారు. స్వస్థత పొందుకొన్న వ్యక్తి సాక్ష్యము నిజము కాదని పరిసయ్యులు కొట్టి వేస్తున్నారు. ఎందుకంటే ఆ వ్యక్తి పుట్టుకలో నుండి గ్రుడ్డి వానిగా ఉండెను.

▣ **"వాని వెలివేసిరి"** దీని భావము వారు ఆయనను బయటకు త్రోసి వేసిరి ఇది (1) సమాజమందిరము లోని సభ్యత్వము నుండి లేక (2) కూటము నుండి పంపివేయుట కావచ్చు. ఈ సందర్భములో # 2 సరియైనది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 9:35–41.**

**35. పరిసయ్యులు వానిని వెలివేసిరని యేసు విని వానిని కనుగొని – నీవు దేవుని కుమారుని యందు విశ్వాసముంచుచున్నావా అని అడిగెను. 36. అందుకు వాడు – ప్రభువా, నేను ఆయన యందు విశ్వాసముంచుటకు ఆయన ఎవడని అడగగా 37. యేసు – నీవాయనను చూచుచున్నావు; నీతో మాటలాడుచున్నవాడు ఆయనే అనెను. 38. అంతట వాడు –ప్రభువా, నేను విశ్వసించుచున్నానని చెప్పి ఆయనకు మ్రొక్కెను. 39. అప్పుడు యేసు – చూడనివారు చూడవలెను; చూచువారు గ్రుడ్డివారు కావలెను, అను తీర్పు నిమిత్తము నేనీలోకమునకు వచ్చితినని చెప్పెను. 40. ఆయన యొద్దనున్న పరిసయ్యులలో కొందరు ఈ మాట విని – మేమును గ్రుడ్డివారమా అని అడిగిరి. 41. అందుకు యేసు – మీరు గ్రుడ్డివారైతే మీకు పాపము లేక పోవును గాని – చూచుచున్నామని మీరిప్పుడు చెప్పుకొనుచున్నారు గనుక మీ పాపము నిలిచియున్నదని చెప్పెను.**

▣ **9:35 ఎన్.ఎ.ఎస్.బి. ఎన్.ఆర్.ఎస్.వి.**

**టి.ఇ.వి. ఎన్.జె.బి. "నీవు మనుష్య కుమారుని యందు విశ్వాసముంచు చున్నావా?"**

**ఎన్.కె.జె.వి. "నీవు దేవుని కుమారుని యందు విశ్వాసముంచుచున్నావా?"**

పురాతన గ్రీకు అన్సియల్ ప్రతులు "దేవుని కుమారుడు" ను కల్గియున్నది. కానీ పి[16], పి[75] & బి,డి, అనేవి "మనుష్య కుమారుడు" కల్గియున్నవి. యోహాను ఉపయోగము నుండి "మనుష్య కుమారుడు" అనేది అధికంగా ప్రోత్సాహించబడినది మరియు అసలైనదిగా ఉన్నది. వ్యాకరణ మూలంగా ఔను అను జవాబును ఎదురు చూస్తుంది.

**9:36 ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.కె.జె.వి. "ప్రభువు"**

**ఎన్.ఆర్.ఎస్.వి, టి.ఇ.వి.**

**ఎన్.జె.బి. "అయ్యా"**

ఈ అధ్యాయంలో ఈ వ్యక్తిలో విశ్వాసము యొక్క వేదాంత అభివృద్ధిని చూడవచ్చు. మొదట ఈ వ్యక్తి యేసుని ఈ విధంగా పిలుచున్నాడు.

గ్రుడ్డివాని స్వస్థత విషయంలో ఇది అంతిమ దశ. కొన్ని ప్రాచీన గ్రీకు ప్రతులలో ఈ వచనం కనిపించకపోవుట ఆశ్చర్యం' (పి[75], డబ్ల్యు) మరియు డయాటెస్రరాన్ (నాలుగు సువార్తలు ఆరంభ కాలము నాటి కలయిక). ఇది వాక్యము అరుదుగా కన్పించే రెండు పదములను కలిగియున్నది. (2) ఆయన చెప్పెను కేవలము ఇక్కడ మరియు 12:3

నందును మరియు (2) అతడు మ్రొక్కెను అనుమాట యోహానులో ఇక్కడ మాత్రమే ఉన్నది. ఇది అనేక తర్జుమాలో చేర్చబడింది.

**9:39 "తీర్పు తీర్చుటకై ఈ లోకమునకు వచ్చితిననెను"** ఇది 5:22, 27 లతో కలిసి వెళ్ళుచూ ఇది అంత్యకాలపు తీర్పును సూచిస్తుంది. ఇది 3:17-21 మరియు 12:47, 48,లను విబేధిస్తుంది. యేసు విమోచన ఉద్దేశ్యంతో వచ్చెను. ఆయన బహుమానమును తృణీకరించువారు వారికి వారే తీర్పు తీర్చుకొనిరి.

▣ **"చూడని వారు చూడవలెననియు, చూచువారు గ్రుడ్డివారు కావలెననియు"** ఇది యెషయా నుండి వచ్చిన వాగ్ధాన నెరవేర్పు.

(1)గర్భాంధులైన ఇశ్రాయేలువారు దేవుని వర్తమానమును అర్థము చేసుకోలేదు. (యెషయా 6:10:42: 18య-19:43:8: యిర్మియ 5:21: యెహె 12:2: నైతికంగా బాధించబడుచు మారుమనస్సు పొందిన బీదలు, వెలివేయబడిన వారు, అర్థము చేసుకొనెదరు (యెషయ, 29:18:32:3-4:35:5:42) యేసుని చూడగోరువారందరికి వెలుగైయున్నాడు. (1:4-5, 8-9)

**9:40 "మేమును గుడ్డివారమా?"** గ్రీకు సింటక్స్ దీనికి "కాదు" అన్న జవాబును ఆశిస్తుంది. (మత్తయి 15:14:23-24), స్వస్థత నొందని ఆత్మీయ గుడ్డితనమును ఈ అధ్యయనంలోని చివరి వచనాలు చూపిస్తున్నాయి.

**9:41** ఈ వచనము ఒక సాధారణ సత్యమును వ్యక్త పరుస్తుంది. (15:22, 24: రోమా 3:20: 4:15:5:13:7:7,9)

**చర్చించుకొను ప్రశ్నలు:**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఈ చర్చించుకొను ప్రశ్నలు పుస్తకంలోని ఈ భాగములోని ముఖ్య విషయాలను గూర్చి ఆలోచించుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచనలు ఇచ్చుటకే గాని ఇవే ఆలోచనలు కావు.

1. ఈ అధ్యాయం భౌతిక స్వస్థతతోనా, ఆత్మీయస్వస్థతతోనా వ్యవహరిస్తుంది, భౌతిక గ్రుడ్డితనమా? లేక ఆత్మీయ గ్రుడ్డితనమా?
2. పుట్టకముందే ఈ వ్యక్తి ఎలా పాపము చేయగలడు?
3. ఏ విషయంలో ఈ వ్యక్తి రక్షణ పొందెనని మనం చెప్పగలం?
4. లోకమును తీర్పు తీర్చుటకా లేక రక్షించుటకా యేసువచ్చెను?
5. "మనుష్యకుమారుడు" అన్న మాటకు పూర్వరంగమును వివరించండి.
6. యూదులనాయకులకు గుడ్డివాడు చేసిన అవహేళనను ఇవ్వండి?

యోహాను – 10

ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు

| యు.బి.ఎస్. | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి. | జె.బి. |
|---|---|---|---|---|
| గొర్రెల ద్వారము గూర్చిన ఉపమానము 10:1-6 | యేసు నిజమైన గొర్రెల కాపరి 10:1-6 | యేసు, తనప్రాణము పెట్టు గొఱ్ఱెల కాపరి 10:1-6 | గొర్రెల కాపరి ఉపమానం 10:1-5 | మంచి గొఱ్ఱెల కాపరి 10:1-5 |
| | | | 10:6 | 10:6 |
| యేసు మంచి కాపరి 10:7-18 | యేసు మంచి గొఱ్ఱెల కాపరి 10:7-21 | 10:7-10 | యేసు మంచి గొఱ్ఱెల కాపరి 10:7-10 | 10:7-8 |
| | | 10:11-18 | 10:11-16 | |
| | | | 10:17-18 | |
| 10:19-21 | | 10:19-21 | 10:19-20 | 10:19-21 |
| | | | 10:21 | |
| యేసు యూదులచే తృణీకరింపబడుట 10:22-30 | కాపరి తన గొర్రెలను ఎరుగును 10:22-30 | 10:22-30 | యేసు తృణీకరింపబడెను 10:22-24 | యేసు దేవుని కుమారుడనని చెప్పుట 10:22-30 |
| | యేసుని రాళ్ళతో కొట్టుటకు మరల ప్రయత్నం | | 10:25-30 | |
| 10:31-39 | 10:31-39 | 10:31-39 | 10:31-32 | 10:31-38 |
| | | | 10:33 | |
| | | | 10:34-38 | |
| | | | 10:35-39 | 10:35-39 |
| | యొర్దాను అవతలి శిష్యులు | | | యొర్దాను అవతలకి వెళ్ళుట |
| 10:40-42 | 10:40-42 | 10:40-42 | 10:40-42 | 10:40-42 |

**మూడవ పఠన చక్రము (VII పేజి చూడుము)**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువ వలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

**పదము మరియు వాక్యము:**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 10:1-6**

**1. గొఱ్ఱెల దొడ్డిలో ద్వారమును ప్రవేశింపక వేరొక మార్గమున ఎక్కువాడు దొంగయు దోచుకొనువాడునై యున్నాడు. 2. ద్వారమును ప్రవేశించువాడు గొఱ్ఱెల కాపరి. 3. అతనికి ద్వారపాలకుడు తలుపు తీయును. గొఱ్ఱెలు అతని స్వరము వినును. అతడు తన సొంత గొఱ్ఱెలను పేరు పెట్టి పిలిచి వాటిని వెలుపలికి నడిపించును. 4. మరియు అతడు తన సొంత గొఱ్ఱెలనన్నింటిని వెలుపలికి నడిపించునపుడెల్ల వాటికి ముందుగా గొఱ్ఱెలు అతని స్వరమెరుగును గనుక అవి అతనిని వెంబడించును. 5. అన్యుల స్వరము అవి యెరుగవు గనుక అన్యుని ఎంతమాత్రమును వెంబడింపక వారియొద్దనుండి పారిపోవునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో అనెను. 6. ఈ సాదృశ్యము యేసు వారితో చెప్పెను గాని ఆయన తమతో చెప్పిన సంగతులెట్టివో వారు గ్రహించుకొనలేదు.**

**10:1 "నిజముగా, నిజముగా"** 1:49నోట్ చూడండి.

▣ **"వేరొక మార్గమున ఎక్కువాడు దొంగయు దోచుకొనువాడునై యున్నాడు"** మంచి కాపరికి చెందని కొన్ని గొఱ్ఱెలు దొడ్డిలో కలవు గమనించండి. (7:21-23) మరియు "గోధుమలు మరియు గురుగుల ఉపమానము" ఉపమానము మత్తయి 12:24-30). క్రీస్తు ద్వారా ఉచితముగా వచ్చినదానిని ప్రయాసతో సంపాదించుటకు కొంత మంది ప్రయత్నిస్తున్నారు. (3:14-16).

**10:2 "ద్వారమున ప్రవేశించువాడు గొర్రెల కాపరి"** ఈ అధ్యాయములో వేరు వేరు మిశ్రమ ఉపమానములు కలవు. యేసు గొఱ్ఱెల ద్వారము (7వ) మరియు గొఱ్ఱెలకు కాపరిగా (11 మరియు 14) కనిపిస్తున్నాడు. ఈ విధమైన ఉపమానముల కలయిక యోహానుకు మరియు క్రొత్త నిబంధనకు అరుదు ఏమి కాదు

1. యేసు జీవాహారము మరియు జీవాహారమునిచ్చువాడు (6:35, 51); 2. యేసే సత్యము మరియు సత్యమును మాట్లాడువాడు (8:45-46 మరియు 14:6); 3. యేసే మార్గము మరియు మార్గము చూపువాడు (14:6); 4. యేసే బలి మరియు బలి అర్పించువాడు (హెబ్రీ పత్రిక)

▣ **"కాపరి"** అన్న బిరుదు పాత నిబంధనలో దేవునికి మరియు మెస్సియాకు సాధారణమైన పేరు (కీర్తన 23; 80:1; మెస్సీయ 40:10-11:1 పేతురు 5:1-4) యూదుల నాయకులు "అబద్దకాపరులుగా" (పిలువబడుచున్నారు). యిర్మియా 23; యెహె 34; మరియు యెష 56:9-12. "కాపరి" అను పదము "పాస్టర్" అను దానికి సంబంధం కలిగి ఉంది. (ఎఫెసి 4:11; తీతుకు 1:57)

**10:7 "గొర్రెలు ఆయన స్వరము వినును"**; గుర్తించడము మరియు విధేయత సంబంధముపై ఆధారపడి యున్నది.

▣ **"అతడు తన గొఱ్ఱెలను పేరు పెట్టి పిలిచి"** యేసు ఆయన స్వంత వారిని వ్యక్తిగతముగా వేర్వేరు గాను యెరుగును. కాపరులు వారి జంతువుల కొరకు ముద్దు పేర్లు కలిగియుందురు. మంద పెద్దదైనప్పటికి కూడ,

▣ **"వెలుపలికి నడిపించును"** ఇది కేవలము రక్షణ కొరకు మాత్రమే కాదు కాని దిన దినము నడిపింపు కొరకు (4, 9వ.లు)

**10:4** వేర్వేరు మందలను రాత్రిపూట ఒకే చోట ఉంచేపద్ధతిని ఇది సూచిస్తుంది. ఉదయమున వాటి కాపరులు పిలిచినప్పుడు అవి వారి యొద్దకు వచ్చును.

**10:5** సంఘము ఎప్పుడూ అబద్ధ కాపరులతో వ్యవహరించవలసి ఉంటుంది. (1తిమోతి 4:1-3; 2 తిమోతి 4:4;1 యోహాను 4:5-6)

**10:6 "యేసు ఈ సాదృశ్యము వారితో చెప్పెను"** ఇది సాధారణంగా ఉపమానముగా అనువదించబడే పదము కాదు కానీ అదే మూలము నుండి వచ్చినది. ఈ రూపము ఇక్కడ, 16:25, 29 మరియు 2 పేతురు 2:22లో కనిపిస్తుంది. ఇది ఉపమానమునకు వ్యత్యాసమైన పదమైనప్పటికినీ ఉపమానమునకు సాధారణంగా వాడబడే పదమునకు సమానమైనది. "ఉపమానము" అన్న పదము ఆత్మీయ సత్యములతో కూడిన ఒక సాధారణ సాంస్కృతిక సంఘటన. అదే విధంగా సత్యమును ఆత్మీయముగా గ్రుడ్డివారి నుండి దాచుటకు ఉపయోగపడేది(16:29; మార్కు 4:11-12).

▣ **"వారు గ్రహించలేదు"** 10వ అధ్యాయం 9వ అధ్యాయపు కాలమునకు సంబంధించినదైతే "వారు" అనునది పరిసయ్యులు కావచ్చు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 10:7-10.**

**7. కాబట్టి యేసు మరల వారితో ఇట్లనెను. 8. గొఱ్ఱెలు పోవు ద్వారమును నేనే నాకు ముందు వచ్చిన వారందరు దొంగలను దోచుకొనువారునై యున్నారు; గొఱ్ఱెలు వారి స్వరమును వినలేదు. 9. నేనే ద్వారమును; నా ద్వారా ఎవడైన లోపల ప్రవేశించిన యెడల వాడు రక్షింపబడినవాడై, లోపలికి పోవుచు బయటకి వచ్చుచూ మేత మేయుచుండును. 10. దొంగ దొంగతనమును హత్యను నాశనము చేయుటకు వచ్చును గాని మరి దేనికి రాడు: గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకు నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**

**10:7 "గొఱ్ఱెలు పోవు ద్వారము నేనే"** ఇది యోహాను యొక్క "7 నేనే" అను మాటల్లో ఇది ఒకటి. ఈ ఉపమానము యేసు ఒక్కడే ద్వారమని హెచ్చరిస్తుంది. (8, 10: 14:6). ఇది సువార్త యొక్క సాటిలేని తనము. బైబిల్ గ్రంథము దేవుని స్వయం ప్రత్యక్షత అయితే దేవునితో ఒకటి అగుటకు ఒక్క మార్గము – క్రీస్తునందు విశ్వాసము ద్వారా మాత్రమే 4:12; 1 తిమోతి 2:5) 8:12లోని నోట్ చూడుము.

9,10 అధ్యాయాలలోని సందర్భమును బట్టి (ప్రతిష్ట పండుగ హనుక్కు) బహుశా ఇది చీకటి కాలములోని మక్కాదీయుల మరియు వారి పితరులు, మెస్సియ్యను గురించిన తప్పుడు భోదనలు కావచ్చును. అయినప్పటికినీ దీనిని పాత నిబంధనలోని దొంగలైన గొఱ్ఱెల కాపరులకు ఆపాదించవచ్చును. ఉపమాన రీతిగాను, సందిగ్ధంగా నున్న విషయాలను వివరించుటకు చేసిన ప్రయత్నంలో శాస్త్రులు వాటిని సరిచేయుట, పొడిగించుట జరిగినది. ఒక వ్రాత ప్రతి (డి) అందరు అను మాటను, అనేక ప్రాచీన ప్రతులు (పి[45], పి[75]) లు నాకు ముందుగా అను మాటకు విడిచిపెట్టిరి.

**10:9 "నా ద్వారా ఎవడైనను ప్రవేశించిన యెడల వాడు రక్షింపబడును"** ఇది భవిష్యత్తుకు సంబంధించిన కర్మిణి క్రియతో కూడ మూడవ తరగతికి చెందిన షరతులతో కూడిన వాక్యము. యేసు మాత్రమే దేవుని యొద్దకు ఏకైక మార్గము (14:6) "రక్షింపబడుట" అన్న క్రియ ఈ సందర్భములో పాత నిబంధన సంబంధమైన భౌతిక విడుదలను చూపుతుంది. యోహాను సాధారణంగా ఒక దానిలో ఒకటి ఇమిడియున్న పదాలను తీసుకొంటాడు. ఆత్మీయ రక్షణ అంశము ఈ సందర్భము నుండి దూరంగా ఉంది. (42వ)

**10:10 "దొంగ"** అబద్దపరుల యొక్క అంతిమ ఉద్దేశ్యము ఇది చూపుతుంది. దుష్టుని యొక్క ఉద్దేశ్యమును ఇది సూచిస్తుంది. 12-13వ.లలో జీతగాడుగా ఉన్న కాపరుల నిర్లక్ష్యమును చూపిస్తుంది.

**"నాశనము"** ప్రత్యేక అంశంను చూడండి.

**ప్రత్యేక అంశము : నాశనము (అపొల్లువి)**

ఈ పదమునకు విసృత

1. నాశనము చేయు (మత్త 10:28; లూకా. 5:37; యోహాను 10:10; 17:12; అ॥కా.5:37; రోమా. 9:22; సంపుటి. 1. పే. 232)
2. పొందుకొనుటలో ఓటమి (మత్తయి 10:42; పుట1, 566 పేజి)
3. పోగొట్టుకొనుట (లూకా 15:8, పుట1, 566 పే)
4. చనిపోవుట (మత్తయి 10:39, పుట 266 పే)

గెర్హార్డ్ కిట్టెల్, థియోలాజికల్ డిక్షనరీ ఆఫ్ దా న్యూటెస్టమెంట్, పుట 1 394 పేజి 4 అర్ధములను ఇచ్చుట ద్వారా వివిధ రకాల ఉపయోగాలను చిత్రించారు.

1. నశింపచేయుట లేదా చంపుట (మత్తయి 2:13; 27:20; మార్కు 3:6; 9:22)
2. పోగొట్టుకొనుట లేక పోగొట్టుకొనిన దాని వలన కష్టపడుట
3. నాశనమగుట (మత్తయి 26:52; మార్కు 4:38; లూకా 11:51;13:3; 15:17; యోహాను 6:12, 27; 1కొరి

10:9-10)

4. పోగొట్టుకొనుటకు ఇష్టపడుట (మత్తయి 5:29-30, మార్కు 2:22; లూకా 15:4, 6, 24, 32, 21:8; అపో. 27:34)

ఈ వచనము నైతికంగా నశించిపోయి దేవుని నుండి నిత్యము వేరైపోయిన వారికి ప్రతిగా క్రీస్తుని తెలుసుకొని నిత్య జీవమును పొందుకొను మానవుల గురించి చెప్పుచున్నది. మొదటి వర్గము "నాశనవర్గము" తదుపరిది "రక్షింపబడిన ప్రజలు" నేను వ్యక్తిగతంగా ఈ పదము ఏర్పాటుకు సంబంధించినదిగా భావించుటలేదు. నిత్య అన్నమాట నిత్య జీవము కొరకు మరియు నిత్య శిక్షకొరకు వాడబడింది (మత్తయి 25:26)

**అప్పుడు కొట్టెల్ ఇలా అన్నాడు.**

సాధారణంగా # 2 మరియు # 4 సమదృక్పథ సువార్తలలో చెప్పబడినట్లు ఈ లోక సంబంధమైనవి, అయితే # 1 మరియు # 3 పౌలు మరియు యోహాను చెప్పిన విధంగా వేరొక ప్రపంచానికి సంబంధించినవిగా ఉన్నవి.

ఇక్కడ ఒక సందిగ్ధము ఉన్నది. ఈ పదము వివిధ క్రొత్త నిబంధన రచయితలు వివిధ రకములుగా ఉపయోగించినట్లు విశాల భావాలు ఉన్నవి. రాబర్ట్ బి. గర్డిల్ స్టోన్ రచించిన ఫినానిమ్స్ ఆఫ్ ద ఓల్డ్ టెస్టమ్, పే. 275-277. నేను చాలా ఇష్టపడతాను. ఆయన నైతికంగా నాశనమైన, దేవునికి దూరమైన వారిని క్రీస్తును ఎరిగి నిత్యజీవము పొందిన వారితో పోల్చియున్నాడు. ఈ రెండవ గుంపు రక్షింపబడిన గుంపుయై ఉండగా మొదటి గుంపు నాశనమైన గుంపుగా ఉన్నది. నేను వ్యక్తి గతంగా తలంచేదేమంటే ఈ పదము నాశనమును గురించి చెప్పుటలేదు. నిత్యత్వము అను పదము నిత్య జీవము మరియు నిత్య నాశనమును గూర్చి చెప్పుచున్నవి. (మత్త 25:46). ఒక దానిని చులకన చేయుట రెండింటినీ చులకన చేయుటయగును.

**"జీవము కలుగుటకును, అది సమృద్ధిగా కలుగుటకును వచ్చితిని"** ఇది భౌతిక ఆశీర్వాదముల కొరకు తరుచుగా చెప్పబడుచున్నది. కాని ఈ సందర్భములో ఇది యేసుని వ్యక్తిగతంగా తెలుసుకోవటము, వారి ఆత్మీయ ఆశీర్వాదముల కొరకు వాడబడింది గాని, సమృద్ధికాదు. ఈ జీవితంలో అధికంగా కల్గియుండటము కాదు గాని నిజమైన జీవమును తెలుసుకొని దానిని సంపాదించుకోవటం.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 10:11-18**

**11. నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని; మంచి కాపరి గొఱ్ఱెల కొరకు తన ప్రాణము పెట్టును. 12. జీతగాడు గొఱ్ఱెల కాపరికాడు గనుక గొఱ్ఱెలు తనవికానందున తోడేలు వచ్చుటచూచి విడిచిపెట్టి పారిపోవును; తోడేలు ఆ గొఱ్ఱెలను పట్టి చెదరగొట్టును. 13. జీతగాడు జీతగాడే గనుక గొఱ్ఱెలను గూర్చి లక్ష్యము చేయక పారిపోవును. 14. నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని. 15. తండ్రి నన్ను ఏలాగున ఎరుగునో నేను తండ్రిని ఏలాగు ఎరుగుదునో అలాగే నేను నా గొఱ్ఱెలను ఎరుగుదును, నా గొఱ్ఱెలు నన్ను ఎరుగును. మరియు గొఱ్ఱెల గురించి నా ప్రాణము పెట్టుచున్నాను.। 16. ఈ దొడ్డివి కాని వేరే గొఱ్ఱెలును నాకు కలవు. వాటిని కూడా నేను తోడుకుని రావలెను, అవి నా సర్వమును వినును, అప్పుడు మంద ఒక్కటియు గొఱ్ఱెల కాపరి ఒక్కడును అగును. 17. నేను దాని మరల తీసికొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను; ఇందువలననే నా తండ్రి నన్ను ప్రేమించుచున్నాడు. 18. ఎవడును నా ప్రాణము తీసుకొనడు; నా అంతట నేనే దాని పెట్టుచున్నాను; దాని పెట్టుటకు నాకు అధికారము కలదు. దాని తిరిగి తీసికొనుటకును నాకు అధికారము కలదు; నా తండ్రి వలన ఈ ఆజ్ఞ పొందితిననెను.**

**10:11, 14 "నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని"** ఇది మెస్సీయ కొరకును మరియు యోహాను కొరకు పాత నిబంధన పేరు (యోహా. 34.23; జెకర్యా 11:1 1పేతురు 5:4) (కీర్తన 23:1; 28:9; 77:20; 78:52; 80:1; 94:7; 100:3; యెషయా 40:11; యిర్మీయా 23:1; 31:10; యెహె 34:11-16).

▣ **"మంచి"** ని అనువదించుటకు రెండు గ్రీకు పదములు కలవు. (1) అగతోస్, యోహానులో వస్తువుల కొరకు వాడబడినది; మరియు (2) కాలోస్, సెప్టుజింటులో దుష్టత్వమునకు వేరుగా దీనిని వాడినారు. క్రొత్త నిబంధనలో ఇది "సుందరమైన", "ఉన్నతమైన", "నైతికమైన" మరియు "యోగ్యమైన" అనే అర్థములను కలిగియుంది. లూకా 8:15లో

ఈ రెండు పదములు కలిపి వాడబడినవి.

**10:11 "మంచి కాపరి గొఱ్ఱెల కొరకు తన ప్రాణమును పెట్టును"** ఇది క్రీస్తు యొక్క పాప పరిహారార్థ ప్రాయశ్చిత్త మరణమును సూచిస్తుంది. (11, 15, 17, 18) పాప భరిత మానవుల కొరకు తనంతటతానే తన ప్రాణమును పెట్టును. (యెషయా 52:13-53:12; మార్కు 10:45; 2కొరి.5:21) నిజమైన జీవము, సమృద్ధి జీవము ఆయన మరణము వలన మాత్రమే వచ్చును.

బ్రూస్ ఎం. మెట్జర్ టెక్స్చువల్ కామెంటరీ ఆన్ ద గ్రీక్ న్యూటెస్టమెంట్ శ్రద్ధ కలిగించే మాటలను కలిగియుంది. ప్రాణము పెట్టును అన్న దానికి బదులుగా, ఇది యోహాను గుణ లక్షణం (10:15, 17; 13, 37, 38; 15, 13; 1 యోహా. 3:16), అనేక సాక్ష్యములు (పి[45], డి). దీనిని "ప్రాణమును ఇచ్చుటకు" అన్నది సమదృక్పథ సువార్తలలో కనిపిస్తుంది. (మత్తయి 20,28; మార్కు 10:45) (230 పేజి) 10:14 (3-5వ)

**10:15 "తండ్రి ఎలాగు నన్ను ఎరుగునో నేను తండ్రిని ఏలాగు ఎరుగుదునో"** ఇది యోహానులో తరుచుగా పునరావృతమైన అంశము. యేసు తండ్రితో ఉన్న సన్నిహిత సంబంధము వలన పనిచేయును మరియు మాట్లాడును. 14-15లలోని తండ్రికి మరియు కుమారునికి మధ్యగల సన్నిహిత సంబంధము 14:23లోని కుమారునికి మరియు ఆయన శిష్యులకు గల సంబంధముతో సరిపోల్చబడుతుంది. యోహాను హెబ్రీ ప్రయోగము "ఎరుగుట" సన్నిహిత సహవాసముగా గాని ఒక తెలుసుకున్న సత్యంగా చూపడం లేదు. యేసు తండ్రిని యెరుగును, యేసుని యెరుగువారు తండ్రిని యెరుగుదురు.

**10:16 "ఈ దొడ్డిని కాని వేరే గొఱ్ఱెలును నాకు కలవు"** ఇది యెషయా 56:6-8 నకు ఉదాహరణ. ఈ సందర్భము (1) సమరయులను (4:1-42) లేక (2) అన్యజనుల సంఘము (4:43-54)ను సూచించవచ్చు. క్రీస్తునందు విశ్వాసముంచు వారందరి ఐక్యతను ఇది సూచిస్తుంది.

▣ **"మంద యొక్కటియు కాపరి యొక్కడును అగును"** ఇది ఎల్లప్పుడు దేవుని గురియైయున్నది (ఆది 3:15, 12:3; నిర్గమ 19:5-6) వేదాంతపరమైన ఐక్యత ఎఫెసి 2:11-3:12 మరియు 4:1-6లో చర్చించబడింది.

**10:17 "ఇందువలననే తండ్రి నన్ను ప్రేమించుచున్నాడు"** ఏ విధముగా కుమారుడు తన ప్రాణము పెట్టుటకు బలవంతము చేయబడలేదో ఆలాగుననే తండ్రి కూడా తన కుమారుని యిచ్చుటకు బలవంతం చేయబడలేదు.

▣ **"దాని తిరిగి తీసుకొనుటకు నాకు అధికారము కలదు"** ఇది పునరుత్థానమును సూచిస్తుంది. క్రొ॥ని॥లో తండ్రి కుమారుని లేపును (18బి). దీని ద్వారా దేవుని అంగీకారమును చూపును. కాని ఇక్కడ పునరుత్థానములో యేసుని శక్తి రూఢి పర్చబడింది. విమోచన త్రిత్వములోని ముగ్గురు వ్యక్తుల కార్యము అని చూపించే వాక్యము ఇది. (1) తండ్రి అయిన దేవుడు యేసుని లేపును (అపొ.2:24; 3:15; 4:10; 5:30; 10:40; 15:30; 34, 37; 17:31; రోమా 6:4,9; 10:9; 1కొరి. 6:14 2 కొరి 4:14; గలతీ 1:1; ఎఫెసి 1:20; కొలస్సి 2:12; 1 థెస్స 1:10; (2) కుమారుడైన దేవుడు తన్నుతాను లేపుకొనెను. (యోహాను 2:19-22, 10:17-18); (3) ఆత్మయైన దేవుడు యేసుని లేపెను (రోమా 8:11).

**10:18 "నాకు అధికారం కలదు"** ఇదే పదము 1:12లో వాడబడింది. ఇది "అధికారము" "న్యాయపరమైన హక్కు" లేక "శక్తి" గాను అనువదించవచ్చును. ఈ వచనము యేసుని అధికారమును, శక్తిని చూపిస్తుంది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 10:19-21.**

| |
|---|
| **19. ఈ మాటను బట్టి యూదులలో మరల భేదము పుట్టెను. 20. వారిలో అనేకులు - వాడు దయ్యము పట్టినవాడు, వెఱ్ఱివాడు; వాని మాట ఎందుకు వినుచున్నారనిరి. 21. మరికొందరు-ఇవి దయ్యము పట్టినవాని మాటలు కావు; దయ్యము గ్రుడ్డివారి కన్నులు తెరవగలదా అనిరి.** |

**10:19** యోహాను 6:52; 7:12, 25; 9:8-9, 16; 10:19-21; 11:36-37లలో వేర్వేరు అభిప్రాయములు ఉండినందున ఈ అంశము యోహాను సువార్తంతటియందు కొనసాగుతుంది. కొంతమంది స్వీకరించటము మరియు మరి కొంత మంది తృణీకరించటము అన్నది ముందుగా నిర్ణయింపబడుట మరియు స్వచిత్తముల మధ్యగల ఒత్తిడి.

**10:20 "వాడు దయ్యములు పట్టినవాడు"** మరియు వెఱ్ఱివాడు. యేసుకు విరోధంగా చెప్పబడిన ఈ మాటలో రెండు ఉద్దేశ్యములు ఉన్నవి. (1) 7:20లో యేసునకు మానసిక సమస్య ఉంది అని; (2) యేసు యొక్క శక్తికి మూలం ఇదేనని పరిసయ్యులు వివరించటము (8:48, 52; 10:21)

**10:21 "గుడ్డివాని స్వస్థత మెస్సియ సూచన"** (నిర్గమ 4:11; కీర్తన 146:18; యెషయా 29:18; 35:5; 42:7), ఇశ్రాయేలీయుల గ్రుడ్డితనమును 9వ అధ్యాములో గ్రుడ్డివానిని పోల్చిచెప్పుట.

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) 10:22-30.**

**22. ఆ సమయమున ఆలయ ప్రతిష్టత పండుగ యెరూషలేములో జరగుచుండెను. 23. అది శీతాకాలము. అప్పుడు యేసు దేవాలయములో సొలొమోను మంటపమున తిరుగుచుండగా 24. యూదులు ఆయనచుట్టు పోగై - ఎంతకాలము మమ్మును సందేహపెట్టుదువు? నీవు క్రీస్తువైతే మాతో స్పష్టముగా చెప్పుమనిరి. 25. అందుకు యేసు-మీతో చెప్పితిని గాని మీరు నమ్మరు; నేను నా తండ్రి నామమందు చేయుచున్న క్రియలు నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి. 26. అయితే మీరు నా గొఱ్ఱెలలో చేరినవారు కారు గనుక మీరు నమ్మరు. 27. నా గొఱ్ఱెలు నా స్వరము వినును, నేను వాటి నెరుగుదును, అని నన్ను వెంబడించును. 28. నేను వాటికి నిత్యజీవమునిచ్చుచున్నాను. గనుక అవి ఎన్నటికిని నశింపవు. ఎవడును వాటిని నా చేతిలోనుండి అపహరించవడు. 29. వాటిని నాకిచ్చిన నా తండ్రి అందరికంటే గొప్పవాడు కనుక నా తండ్రి చేతులోనుండి యెవడును వాటిని అపహరింపలేడు. 30. నేనును తండ్రియును ఏకమై యున్నామని వారితో చెప్పెను.**

**10:22 "ప్రతిష్టత పండుగ"** జోషఫ్ దీనిని "జ్యోతుల పండుగ" అని పిలిచెను. మన రోజులలో దీనిని హనుక్కా అని పిలువబడుతుంది. డిశంబర్ మధ్యలో వచ్చు దినముల పండుగ. క్రీ.పూ. 164లో యూదా మక్కాబీయుల విజయంతో యెరూషలేము దేవలయపు పునఃప్రతిష్టవేడుక జరిపించెను. క్రీ.పూ.168లో అంతియొకస్ 4 ఎపిఫనెస్, సెల్యూసిడ్ నాయకుడు యూదులను గ్రీకు అలవాట్లు అలవర్చుకోమని బలవంతం చేసినవాడు (దాని 8:9-14) ఈయన యెరూషలేం దేవాలయమును అన్యగోపురంగా మార్చి దానిలో పరిశుద్ధ స్థలంలో జూస్ బలిపీఠమును ఉంచెను. మెదిన్ యొక్క కుమారులలోని యూదాస్ మక్కాబీ ఈ సిరియన్ ప్రభువును ఓడించి దేవాలయమును శుద్ధిచేసి పునఃప్రతిష్ఠించెను.

- **"సొలోమోను మంటపము"** ఇది యేసు భోదించిన స్త్రీ ఆవరణము ప్రక్కగా ఉన్న కప్పబడిన ప్రాంతము. ఇది క్రీ.పూ. 586లోని బబులోను నాశన కాలములో కూడా ఉండెను.
- **"మాతో స్పష్టముగా చెప్పుమనిరి"** ఈ వచనంలో చర్చించుటకు అనేక విషయములు కలవు. మొదట, యేసు ఉపమానములను చెప్పెను, రూపక అలంకారములు, సందిగ్ధ దైవత్వ పదములను చెప్పెను. దేవాలయములలోని జనసమూహము ఆయనను స్పష్టముగా వివరించగోరిరి.

**ప్రత్యేక అంశము : 7:4లో చూడండి - ఏరోషియా.**

రెండవది, యేసు కాలము నాటి యూదులు, మెస్సీయను దేవునిగా ఎదురుచూడలేదు. యేసు అనేక సందర్భములలో దేవునితోని సమానత్వమును ప్రకటించెను (8:56-59) కానీ ఈ సందర్భములో వారు మెస్సియా గురించి స్పష్టముగా అడుగుచున్నారు. యూదులు, ఈ అభిషిక్తుడు మోషే వలె పనిచేయాలని ఆశిస్తున్నాడు. (ద్వితి 18:5, 19)

**10:24** అయితే, మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము. దీని భావము రచయిత ఉద్దేశ్యము ప్రకారము ఇది నిజము లేక రచనా సౌలభ్యము కొరకు ఉపయోగించి యుండవచ్చును. ఈ సందర్భములో అనేక మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యములు కలవు (వ. 24, 35, 37 మరియు 38). వ. 24 ఈ నిర్మాణము సాహిత్య భావముతో ఏల ఉపయోగించగలము. ఈ పరిసయ్యుల ఆయన మెస్సయ్య అని నమ్మలేదు.

యేసు 6వ అ.లో అలాగుననే చేసెను. యేసు కార్యములు పా॥ని॥లోని ప్రవచనములను నెరవేర్చెను. ప్రత్యేకంగా, గ్రుడ్డివాని స్వస్థతలో (9వ) వారికి అవసరమగు ఋజువులు అన్నియు కల్గియున్నారు. కాని యేసు వారి సైనిక సాంప్రదాయం, మెస్సియా యొక్క జాతీయత వాదముల సయస్యను కలిగి ఉండిరి.

**10:25 "నేను నా తండ్రి నామము నందు చేయుచున్న క్రియలు నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి"** యేసుని మాటలను యేసుని కార్యములు రూఢిచేస్తున్నాయని యేసు చెప్పుచున్నాడు (2:23; 5:36; 10:25,38; 14:11; 15:24)

**10:28 "నేను వాటికి నిత్యజీవము నిచ్చుచున్నాను"** నిత్యజీవము శ్రేష్ఠత మరియు పరిమాణమును కూడా నూతన యుగపు జీవితం అది క్రీస్తునందు విశ్వాసము ద్వారా ఇప్పుడు దొరుకును (3:36; 11:24-26)

**"అవి ఎన్నటికి నశించవు, ఎవడును వాటిని నా చేతిలో నుండి అపహరించడు"** ఇది అవొరిస్ట్ మిడిల్ సబ్జక్టీవ్‌తో కూడా డబుల్ నెగిటివ్. విశ్వాసి యొక్క భద్రతను గూర్చిన దృఢమైన వాక్యభాగము (6:39), దేవుని ప్రేమ నుండి మనలను వేరు చేసేది ఒక్కటే, అది మనమే (రోమా 8:38-39; గలతీ 5:2-4) సహనముతో నిశ్చయత సమతూకం చేయబడాలి. నిశ్చయత త్రియేకదేవుని గుణలక్షణము మరియు క్రియలపై ఆధారపడియుంది. క్రీస్తునందు విశ్వాసంతో కొనసాగువారి నిశ్చయతను యోహాను ధృడపరుస్తున్నాడు; అది మారు మనస్సు విశ్వాసముతో ప్రారంభమై విశ్వాస జీవిత విధానంతో ఫలితమిస్తుంది. కొనసాగే విశ్వాసము నిజమైన రక్షణకు ఋజువు. (హెబ్రీ, యాకోబు మరియు 1.యోహాను)

**10:29 ఎన్.ఎ.ఎస్.బి "వాటిని నాకిచ్చిన తండ్రి అందరి కంటె గొప్పవాడు"**
**ఎన్.కె.జె.వి "వాటిని నాకిచ్చిన తండ్రి అందరి కంటె గొప్పవాడు"**
**ఎన్.ఆర్.ఎస్.వి "వాటిని నాకిచ్చిన తండ్రి అందరి కంటె గొప్పవాడు"**
**టి.ఇ.వి "వాటిని నాకిచ్చిన తండ్రి అందరి కంటె గొప్పవాడు"**

**"గొప్పవాడు":** యేసునకు దేవుడిచ్చిన ప్రజలు లేక "దేవుడే". ఈ వచనములో రెండవ భాగము యేసుని శిష్యులను ఎవరో అపహరించబోతున్నట్టు కనిపిస్తుంది. **ప్రత్యేక అంశం :** 6:37 వద్ద నిశ్చయతను చూడండి. తండ్రి శక్తిని ఆధారము చేసికొనే ఈ నిశ్చయత చాలా అద్భుతమైనది. విశ్వాసిభద్రత, మిగిలిన బైబిల్ సత్యాల వలె న్యతతో కూడిన నిభందన రీతిగా చెప్పబడింది. విశ్వాసులు నిరీక్షణ, రక్షణ నిశ్చయత అనేది త్రియేకదేవుని లక్షణములైన, కనికర కృపలపైన ఆధారపడిఉంది. విశ్వాసి విశ్వాసంలో కొనసాగాలి. రక్షణ ఆత్మనడిపించు తీర్మానములతో మారు మనస్సు మరియు విశ్వాసమతో ప్రారంభమవుతుంది. ఇది కొనసాగే మారుమనస్సు. విశ్వాసము, విధేయత మరియు సహనమును ఇవ్వాలి. రక్షణ ఒక ఉత్పత్తి కాదు గాని, క్రీస్తుద్వారా దేవునిలో ఎదుగు ఒక వ్యక్తిగత సంబంధము. దేవునిత గల సంబంధమునకు ముగింపు ఋజువుగా మారిన, మారుతుఉన్న విశ్వాసము మరియు పరిచర్య (మత్తయి 7). శరీర సంభందమైన క్రైస్తవులకు కొద్దిపాటి ఋజువులు కలవు (1కొరి 2-3), రక్షణ కృపవలనే, విశ్వాసం ద్వారానే కాని నిజ రక్షణ "మంచి కార్యములను" ఇస్తుంది. (ఎఫె 2:10; యాకోబు 2:14-26)

**10:30-33 "నేనును నా తండ్రియును ఏకమైయున్నాము" యూదులు ఆయనను కొట్టవలెనని రాళ్ళు చేత పట్టుకొనగా"** యేసు యొక్క మెస్సియాతనమును మరియు దైవత్వమును చూపించే బలమైన వాక్యాములు (1:1-14; 8:58; 14:8-10), యూదులు ఆయన చెప్పినది సంపూర్తిగా అర్థము చేసికొని అది దేవ దూషణగా పరిగణించినారు. (33; 8:59)లేవి 24:16 ప్రకారము రాళ్ళతో కొట్టవలెనని తలంచినారు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 10:31-39.**

**31. యూదులు ఆయనను కొట్టవలెనని మరల రాళ్ళు చేతపట్టుకొనగా 32. యేసు-తండ్రి యొద్దనుండి**
**అనేకమైన మంచి క్రియలను మీకు చూపితిని; వాటిలో ఏక్రియ నిమిత్తము నన్ను రాళ్ళతో కొట్టుదురని వారి**
**నడిగెను.। 33. అందుకు యూదులు-నీవు మనుష్యుడవై యుండి దేవుడనని చెప్పుకొనుచున్నావు గనుక**
**దేవదూషణ చేసినందుకు నిన్ను రాళ్ళతో కొట్టుదుము గాని మంచి క్రియ చేర్చినందుకు కాదని ఆయనతో**
**చెప్పిరి.। 34. అందుకు యేసు-మీరు దైవములని, నేనంటినని మీ ధర్మశాస్త్రములో వ్రాయబడియుండ**
**లేదా?। 35. లేఖనము నిరర్ధకము కానేరదు గదా; దేవుని వాక్యమెవరికి వచ్చేనో వారే దైవములని**
**చెప్పినయెడల-నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు,। 36. తండ్రి ప్రతిష్ఠచేసి యీ లోకమునికి**
**పంపినవానితో-నీవు దేవదూషణ చేయచున్నావని చెప్పుదురా? । 37. నేను నా తండ్రి క్రియలు చేయనియెడల**
**నన్ను నమ్మకుడి,। 38. చేసిన యెడల నన్ను నమ్ముకున్నను, తండ్రి నాయందును నేను తండ్రి యందును**
**ఉన్నామని మీరు గ్రహించి తెలుసుకొనునట్లు ఆ క్రియలను నమ్ముడని వారితో చెప్పెను. । 39. వారు మరల**
**ఆయనను పట్టుకొన చూచిరి గాని ఆయన వారి చేతినుండి తప్పించుకొనిపోయెను.**

10:31 ఈ ప్రవచనము 30వలోని యేసుని మాటకు సంబంధించినది. యేసు వారి ప్రశ్నలను ఆసాధారణ రబ్బీల వాదనతో జవాబిస్తున్నాడు. ఇది ఎలోహిమ్ యొక్క మాట. పాతనిబంధనలో దేవుని కొరకైన మాట (ఆది.1). బహువచన రూపంలో ఉండినప్పటికి దేవదూతల కొరకు మరియు మానవ నాయకుల కొరకు (న్యాయాధిపతుల కొరకు) వాడబడింది.

10:32 మంచి (కాలోస్) కాపరి తండ్రి నుండి మంచి (కాలోస్) పనులను చేయును.

**10:33 "దేవదూషణ"** తండ్రితో ఏకమైయున్నామని చెప్పిన యేసుని మాటను వారు సరిగా అర్ధము చేసికొన్నారు అని యేసు గ్రహించెను.

**10:34 "మీ ధర్మశాస్త్రము నందు"** యేసు కీర్తనల గ్రంథము నుండి చెప్పుచూ దానిని "ధర్మశాస్త్రము" అని పిలుస్తున్నాడు (12:34;15:25; రోమా 3:9-19) ధర్మశాస్త్రము సాధారణముగా మోషే రచనలను చూపిస్తుంది (తోరా), ఆది-ద్వితీ. పాతనిబంధన అంతటిని కలిపి విస్తృత అర్ధమును సూచిస్తుంది.

**"మీరు దైవములు"** యేసు కీర్తనలు 82:6 నుండి ఉదహరించుచున్నాడు. మానవ న్యామాధిపతులను సూచించుటకు ఎలోహిమ్‌వాడబడింది. ఈ న్యాయాధిపతులు (దుష్టులైనప్పటికి) "మహోన్నతుని కుమారులు" అని పిలువబడినారు. ఈ యూదులు యేసు మనుష్యుడే గాని దేవుడని చెప్పుచున్నాడని యేసుపై దాడి చేస్తున్నారు. ఇతర మనుష్యులు (నిర్గమ 4:16 7:11 22:8,9 కీర్తన 82:6 138:1) కూడా దేవుళ్ళని పిలువబడినారు.

యేసు రబ్బీల వాదం ఈ క్రమంలో ఉంటుంది. లేఖనాలు సత్యమైనది. ప్రజలు ఎలోహిమ్ అని పిలిచినారు.నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు దేవుదేవదూషణ చేయుచున్నావని ఎందుకు చెప్పుచున్నారు. హెబ్రీ భాషలో ఎలోహిమ్ అనునది బహువచనం మరియు పాతనిబంధన దేవునిని గూర్చి చెప్పటకు ఏకవచనంలో వాడబడింది. దేవుని పేర్లు ప్రత్యేకాంశం 6:20 లో చూడుము. బహుశా ఇది యోహాను యొక్క క్లిష్టమైన మాటల ఆట (1) రెండు రకములుగా వాడబడుట (2) జౌను అను జవాబును ఎదురుచూచు గ్రీకు ప్రశ్న

**10:35 "లేఖనము నిరర్ధకము కానేరదు గదా"**యేసుని వాదనలను వ్యాఖ్యానిస్తున్నాడు. ఇది యేసుని మాటా లేకా యెహాను మాట అనేది అనిశ్చయము రెండునూ ప్రేరితమైనవే. ఇక్కడ లేఖనముల నమ్మదగిన తనమును సూచిస్తుంది. (మత్త 5:17-19 1కొరి 2:9-13 1థెస్స 2:13 2తిమో 3:16 ద్వితి 1:23-25 2పేతు 1:20-21 3:15-16)

10:36 ఈ వచనములో తండ్రిని యేసుని ఎంచుకొనినట్టు (లేక ప్రతిష్టించుకొన్నట్టిగా) (మెస్సియా)గా ఆయనకు పంపినట్టుగా చెప్పుచున్నాడు. కాబట్టి "దేవుని కుమారుడు" అని పిలువబడగలడు. ఇశ్రాయేలు న్యాయాధిపతులు దేవునికి ప్రాతినిధ్యం వహించినట్టు (కీర్తన 82:6), యేసు మాటలోనూ, క్రియలోనూ తండ్రికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

**10:37** ఇది 19-21లో చెప్పుచున్నమాట. యేసుని అద్భుతములు దేవుని కార్యమును చూపిస్తున్నవి.

**10:37,38 "యెడల.... యెడల"** ఇవి మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యములు. యేసు తండ్రి కార్యములను చేసెను. కావున యేసు మరియు తండ్రియు ఒకటేగా భావించాలి.(30,38) తండ్రిలోనిలిచియుండుట, ప్రత్యేకాంశము చూడుము. 1యోహా 2:10.

**10:39** యేసుని బాధించాలనే వారికి యేసు చెప్పుచున్న మాట (లూకా 4:29-30 యొహాను 8:59) ఈ తప్పించుకోవటాలు (1) అద్భుతములుగా (2) అందరివలె ఉండటము గుంపులో కలిసిపోవుటకు సహకరించటము.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 10:40-42.**

**40. యొర్దాను అద్దరిని యోహాను మొదట బాప్తిస్మమిచ్చుచుండిన స్థలమునకు ఆయనకు తిరిగి వెళ్ళి అక్కడనుండెను.। 41. అనేకులు ఆయనయొద్దకు వచ్చి-యోహాను ఏ సూచక క్రియను చేయలేదు గాని యీయనను గూర్చి యోహాను చెప్పిన సంగతులన్నియు సత్యమైన వనిరి.। 42. అక్కడ అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి.**

**10:40** బేతనియకు సమీపంగానున్న యెర్థాను అద్దరికి వెళ్ళెను.

**10:42** యూదుల నాయకులు యేసుని తృణీకరించినందున అనేకులు యేసు నందు విశ్వాసముంచిరి (2:23; 7-31; 8:30) ప్రత్యేక అంశం చూడండి. 2.23

**చర్చించుకొను ప్రశ్నలు**

1. యెహాను ఆయన ఉపమానములను ఎందుకు తరచుగా మిళితం చేసెను. (ఉదా: యేసు గొఱ్ఱెలదొడ్డికి ద్వారమును,మంచి గొఱ్ఱెల కాపరియుమైయున్నాడు)
2. యెహాను 10నకు పాతనిబంధన పూర్వరంగం ఏమిటి?
3. "యేసు తన ప్రాణమును పెట్టుట" యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
4. యేసు దయ్యములు పట్టినవాడు అని ఎందుకు నిందించిరి?
5. యేసు కార్యములు ప్రాముఖ్యమైనవి ఎందుకు?
6. "విశ్వాసుల భద్రత"ను"విశ్వాసుల సహనము"నకు సంబంధించినదిగా ఎలా చూపెదవు?

## యోహాను - 11

ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి |
|---|---|---|---|---|
| లాజరు<br>మరణము<br>11:1-6 | లాజరు<br>మరణము<br>11:1-6 | లాజరు సమాధి<br>నుండి లేచుట<br>11:1-6 | లాజరు<br>మరణము<br>11:1-3 | లాజరు<br>పునరుత్థానము<br>11:1-4 |
| | | | 11:4 | |
| | | 11:7-16 | 11:5-7 | 11:5-10 |
| | | | 11:8 | |
| | | | 11:9-11 | |
| | | | 11:11-16 | 11:11-16 |
| | | | 11:12 | |
| | | | 11:13-15 | |
| | | | 11:16 | |
| నేను<br>పునరుత్థానమును<br>జీవమును<br>11:17-27 | యేసు<br>పునరుత్థానమును<br>మరియు జీవము<br>11:17-27 | 11:17-27 | యేసు<br>పునరుత్థానమును<br>మరియు జీవము<br>11:17-19 | |
| | | | 11:20-22 | |
| | | | 11:23 | 11:17-27 |
| | | | 11:24 | |
| | | | 11:25-26 | |
| | | | 11:27 | |
| యేసు మరియు<br>మరణము చివరి<br>శత్రువు 11:28-37 | యేసు కన్నీరు<br>విడిచెను<br>11:28-37 | 11:28-37 | యేసు కన్నీరు<br>విడిచెను<br>11:28-31 | |
| | | | 11:32 | |
| | | | 11:32-34ఎ | |
| | | | 11:34బి | |
| | | | 11:35-36 | 11:28-31 |
| | | | 11:37 | 11:32-42 |
| లాజరు<br>మరణము నుండి<br>లేచెను.<br>11:38-44 | లాజరు సమాది<br>నుండి<br>లేపబడెను.<br>11:38-44 | 11:38-44 | లాజరు<br>లేపబడెను.<br>11:38-39ఎ | |
| | | | 11:39బి | |
| | | | 11:40-44 | 11:43-44 |

| యేసుని చంపుటకు కుట్ర | యేసుని చంపుటకు కుట్ర | 11:45-53 | యేసుకు వ్యతిరేకముగా కుట్ర | యూదు నాయకులు యేసుని చంపుటకు నిర్ణయం |
|---|---|---|---|---|
| 11:45-53 | 11:45-57 | 11:54 | 11:45-48 | 11:45-54 |
| | | 11:55-57 | 11:49-52 | |
| | | | 11:53-54 | |
| 11:54 | | | 11:55-57 | పస్కా సమీపించుట |
| 11:55-57 | | | | 11:55-57 |

**పఠనా చక్రము మూడు (పే.7 చూడుము)**

పేరాగ్రాఫ్ పరిదిలో అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుట.

ఇది అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైబిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు.

ఒకే పర్యాయములో అధ్యాయము మొత్తము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను ఐదు ఆధునిక తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగాలుగా విభజంచుట తెలుసుకొనుటకు ఆధారమైయున్నది. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నాది.

1. పేరాగ్రాఫ్ ఒకటి
2. పేరాగ్రాఫ్ రెండు
3. పేరాగ్రాఫ్ మూడు
4. మొదలగునవి

**పదము మరియు వాక్యద్యానము:**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 12:1-16.**

**1. మరియు, ఆమె సహోదరియైన మార్త, అనువారి గ్రామమైన బేతనియలో నున్న లాజరు అను ఒకడు
రోగియాయెను. 2. ఈ లాజరు ప్రభువునకు అత్తరు పూసి తలవెండ్రుకలతో ఆయన పాదములు తుడిచిన
మరియ సహోదరుడు.। 3., అతని అక్కచెల్లెండ్రు-ప్రభువా, యిదిగో నీవు ప్రేమించువాడు రోగియైయున్నాడని
ఆయనయొద్దకు వర్తమనము పంపిరి.। 4. యేసు అది విని-యీ వ్యాధి మరణముకొరకు వచ్చినదికాదు గాని
దేవుని కుమారుడు దాని వలన మహిమపరచబడునట్లు దేవుని మహిమకొరకు వచ్చెనదనెను.। 5.యేసు
మార్తను ఆమె సహోదరిని లాజరును ప్రేమించెను.। 6.అతడు రోగియై యున్నాడని యేసు వినినప్పుడు
తానున్న చోటనే యింకా రెండు దినములు నిలిచెను.। 7.అటుపిమ్మట ఆయన-మనము యూదయకు తిరిగి
వెళ్ళుదమని తన శిష్యులతో చెప్పగా। 8. ఆయన శిష్యులు-బోధకుడా, యిప్పుడే యూదులు నిన్ను రాళ్ళతో
కొట్టచూచుండిరే అక్కడికి తిరిగి వెళ్ళుదువా అని ఆయన నడిగిరి.। 9.అందుకు యేసు-పగలు పండ్రెండు
గంటలున్నవి గదా; ఒకడు పగటివేళ నడిచిన యెడల ఈ లోకపు వెలుగును చూచును గనుక తొట్రుపడడు.।
10. అయితే రాత్రివేళ ఒకడు నడిచినయెడల వానియందు వెలుగులేదు గనుక వాడుతొట్రు పడునని చెప్పెను.।
11 ఆయన యీ మాటలు చెప్పిన తరువాత-మన స్నేహితుడైన లాజరు నిద్రించుచున్నాడు; అతడు మేలుకొలప
వెళ్ళుచున్నానని వారితో చెప్పగా.। 12.అతడు నిద్రించియెడల బాడుపడుననిరి.। 13.యేసు అతని మరణము
గూర్చి ఆ మాట చెప్పెనుగాని వారు ఆయన నిద్ర విశ్రాంతిని గూర్చి చెప్పెననుకొనిరి.। 14. కావున యేసు-లాజరు
చనిపోయెను.। 15.మీరు నమ్మునట్లు నేనక్కడ ఉండలేదని మీ నిమిత్తము సంతోషించుచున్నాను.అయినను
అతని యొద్దకు మనము వెళ్ళుదుము రండని స్పష్టముగా వారితో చెప్పెను.। 16. అందుకు దిదుమ అనబడిన
తోమా-ఆయనతో కూడ చనిపోవుటకు మనమును వెళ్ళుదుమని తనతోడి శిష్యులతో చెప్పెను.**

**11:1 ఒక మనుష్యుడు రోగియై యుండెను. ఇది "అసంపూర్ణక్రియ"**
ఇది అతడు చాలాకాలమునుండి రోగిగా యుండెనని అర్థమునిచ్చుచున్నది. అయినప్పటికిని అసంపూర్ణక్రియ "రోగిగానుండ ప్రారంభమయ్యెను అని చెప్పవచ్చును.
"లాజరు" ఇది "ఎలియాజర"ను హెబ్రీ పేరు, దీని భావము దేవుడు సహయము చేయను లేక దేవుడ సహయకుడు యేసుకు మరియతో, మార్తతో మరియు లాజరుతో ఉన్న స్నేహము చదువరులకు తెలుసుననెడి నిశ్చయతను యోహాను కలిగియున్నాడు (లూకా 10:38-42) సమదృక్పద సువార్తలలో మాత్రమే ఇది విభజించబడియున్నది.
**106.ఎ "బేతనీ"** ఇది బేతనీకి దూరముగా ఉన్న ప్రాంతము. 1:28 మరియు 10:40లో చెప్పబడినది కాదు. యోర్దాను నదికి ప్రక్కగా యెరికోకు సమీపముగా వున్నది. ఒలీకలకొండ యొక్క అంచుననున్న యెరుషలేము యొక్క (తారుదషినము) ఆగ్నేయమున సుబారు రెండు మైళ్ల దూరముపన్నుది.
**"మరియు"** ఇది "మిర్యాము"నకు హెబ్రీ పేరు.
**"మార్త"** ఇది "వనిత" అనుటకు వాడే అరామిక పదము. ఇది పెద్దది అయినను ఆమె నేరు మొదట అనుకొకుండా చెప్పబడలేరు, ఇది లూకా 10:38-42కు సంబందించినదైయుండవచ్చును.
**11:2 "ఈమె నూనెతో తల అంటి, ఆయన పాదములను తన తలవెంట్రుకలతో తుడిచిన మరియు"** ఈ మరియ యొక్క భక్తి విధనము (12:2-8) మత్తయిలోను (26:6-13) మరియు మార్కులోను (14:3-9) ఒకే విధముగా కనుబడుచున్నది. అదే విధముగా అభిషేఖించినట్లు ఉన్న స్త్రీని గూర్చి లూకా 7:36లో మాత్రము ఈ విధముగా ఉన్నది.
ఈ వచనము ఇంతవరకు సువార్తలో వ్రాయబడని సంభవాన్ని వివరించుచున్నాది. ఇది 12వ అధ్యాయంలో వ్రాయబడింది. ఈ కుటుంబాన్ని గురించి ఇతరపు ఆధారాల ద్వారా తన చదువరులు తెలుసుకొనవలెనని యోహాను కోరుకొనెను.

**ప్రత్యేక అంశము : బైబిలులో అభిషేకము**

ఎ. సౌందార్యాలంకరణ కొరకు వాడబడింది (ద్వితీ 38:40; రూతు 3:3; 2సమూ 12:20; 14:2; 2దిన 28:1-5; దాని 10:3; ఆమో 6:6; మీకా 6:15)
బి. అతిథుల కొరకు వాడబడింది (కీర్త 23:5; లూకా 7:38,46; యోహా 11:2)
సి. స్వస్థత కొరకు వాడబడింది (యోహ 6:1; యిర్మి 51:8; మార్కు 6:13; లూకా 10:34; యోకో 5:4) (అరోగ్య విచరణలో వాడబడింది యెహేజ్కెలు 16:9)
డి. సమాధి చేయుట కొరకు సిద్ధపరచుటకు వాడిరి (ఆది 50:2; 2దిన 16:14; మార్కు 16:1; యోహా 12:3,7; 19:39-40)
ఇ. మతసంబంధ విచరణలో వాడిరి (పదార్థము ఆది 28:18,20; 31:13(స్థంభము) నిర్గ 29:36 (మందసం) నిర్గమ 30:36 40:9-16; లేవి 8:10-13; సంఖ్యా 7:1 (ప్రత్యక్షగుడారము)
ఎఫ్. నాయకులను నియమించుటకు వాడిరి:
1. యాజకులు : ఎ. అహరోను (నిర్గ 28:41; 29:7; 30:30)
బి. అహరోను కుమారులు (నిర్గ 40:15; లేవి 7:36)
సి. స్థిరమైన బిరుదు లేక మాట (సంఖ్యా 3:3; లేవి 16:32)
2. రాజులు : ఎ. దేవునివలన (1సమూ 2:10; 2సమూ 12:7; 2రాజు 9:3,6,12; కీర్త 45:7; 89:20)
బి. ప్రవక్తలవలన (1సమూ 9:16; 10:1; 15:1,17; 16:3,12-13; 1రాజు 1:45; 19:15-16)

సి. యాజకులవలన (1రాజు 1:34,39; 2రాజు 11:12)

డి. పెద్దల వలన (న్యాయా 9:8,15; 2సమూ 2:7; 5:3, 2రాజు 23:30)

ఇ. యేసు అనుచరులు (2కొరి 1:21; 1యోహా 2:20-27 క్రిష్మా)

హెచ్. యేసు (కీర్త 2:2; లూకా 4:18; (యోహా 61:1) అ.కా 4:27; 10:38; హెబ్రీ 1:9 కీర్త 45:1)

3. దేవుని విడుదలయొక్క నమ్మశక్యంకాని సాధానములు

ఎ. కోరేషు (యెష 45:1)

బి. తూరురాజు (యెహె 28:14)

4. ప్రవక్తలు (యెష 61:1)

జి. బిరుదుగా మెస్సయ్య వాడబడింది దీని భావము అభిషక్తుడు.(BDB 603)

**11:3 "సహోదరీలు ఆయనకు సమాచారము పంపిరి"** వారు యేసుకు కబురుపంపిరి. యెర్దాను అవతన తెరయలోనున్న యేసుకు కబురుపంపిరు.

**"నీవు ప్రేమించినవాడు రోగియైయున్నాడు"** ఇది ఈ కుటుంబముతోనున్న వ్యక్తిగత సంబంధము చూపిస్తుంది. ఇది గ్రీకు పదము ఫిలియో, అయినప్పటికి కోయన్ గ్రీకులో ఫిలియో అగాపే పర్యాయ పదాలుగా వాడబడినవి. (వ 5; 3:35; 5:20)

**11:4 "ఈ రోగము మరణము కొరకు కాదు, అయితే దేవుని మహిమ కొరకు వచ్చినది."** ఇది లాజరు రోగియైయున్నాడని యేసుకు ముందే తెలియునని తెలియజేస్తుంది. లాజరును సమాధినుండి లేపుటకు తన ద్వారా తండ్రి తన శక్తిని రుజువు చేయునట్లుగా ఆయన లాజరును మరణించుటకు అనుమతించి యుండును. రోగము, బాధలు కొన్నిసార్లు దేవుని చిత్తములోనున్నవి.(యోబుగ్రంధము; 2దిన 12:7-10)

**"దేవుని మహిమ"** 1:14 వివరణ చూడండి.

**"దీనివలన దేవుని కుమారుడు మహిమపరచబడవలెను"** ''దేవుని'' అనేమాట (షష్ఠీవిభక్తి) పూర్వపుకాలపు గ్రీకు చేతి ప్రతులలో లేదు (పి 45 లేక పి 46) రోగము అనేది తండ్రి మరియు కుమారుడుకి మహిమ తెచ్చేదిగా వుండును.''యేసు మహిమ'' ఈ కూర్పులో ఒకరు అనుకున్న దానికంటే ప్రత్యేకమైనది, సువార్త అంతటిలో యెహాను యేసు సిలువ మరణమును ఆయన మహిమపరచబడుటగా వివరించినాడు. లాజరు తిరిగి బ్రతుకుటనేది యూదు నాయకత్వము యేసుని మరణముకొరకు పిలుచుటకు అయివుండును.

**11:6 "ఆయన ఇంకను రెండురోజులు ఆలస్యము చేసెను."** యేసు లాజరు మరణించే వరకు ఆలస్యము చేసాడు.యేసు అభిమానం చూపుటలేదు. ఈ జబ్బులో దైవిక ఉద్దేశ్యముకలదు (15వ వచనము)

**11:7 "అటుపిమ్మట ఆయన మనము యూదయకు తిరిగి వెళ్ళదమని తన శిష్యులకు చెప్పెను."** తదుపరి వచ్చుచున్న సంభాషణ యూదులు యేసును రాళ్ళతో కొట్టుటకు కనిపెడుతున్నారని శిష్యులకు బాగుగా తెలుసునని సూచిస్తుంది.(8వ వచనము; 8:54; 10:39) శిష్యులు విశ్వాసము మరియు భయమును కలిసి కనబరుచుచున్నారు.(16వ వచనము) తోమా అనేక మార్లు అనుమానించే శిష్యుడుగా కనిపించాడు. గాని ఇక్కడ అతడు యేసుతో మరణించుటకు ఇష్టపడుతున్నాడు.

**11:9-10** ఈ అధ్యాయాన్ని వెనుక ఉన్న 8:12 మరియు 9:4-5 నకు కలుపుటకు మార్గమైయుండవచ్చును.

**"అయితే"** ఇది మూడవతరగతి షరతులతో వాక్యము దీని భావము బలమైన కార్యము.

**11:11 "మన స్నేహితుడు నిద్రించుచున్నాడు"** ఇది సంపూర్ణ అకర్మక క్రియా సూచకము. శిష్యులు తరుచుగా ఆయనను అపార్థము చేసుకొనేవారు కారణము ఏమంటే యేసును అక్షరార్థముగా తీసుకొనేవారు. (13వ వచనము) యేసు ఈ రూపకాలంకారము మరణము కొరకు వాడారు ఇది పాతనిబంధన వాడుక (ద్వితీ 31:16; 2సమూ 7:12;

1రాజు 1:21; 2:10; 11:21,43; 14:20 మొ॥) ఇంగ్లీషు పధము సిమెట్రీ అనేది అదే మూలము నుండి వచ్చిన గ్రీకు పదము "నిద్ర" వచ్చింది.

**11:12 "అయితే"** ఇది మొదటి తరగతి షరతులతో కూడిన పదము రచయిత దృక్పదములో నిజమైయుండును లేక రచనా సౌలభ్యం కొఱకు ఉపయోగించియుండవచ్చును.

**"అతడు బాగుపడును"** అక్షరార్ధముగా రక్షింపబడుటయను పదము పాతనిబంధన పదములో భౌతిక సంభందమైన విడుదల.(యాకోబు 5:15)

**11:14** యేసు వారితో వివరము చెప్పెను. (ప్రత్యేక అంశము ఏరోసియు చూడుము (7:4వ)

**11:15** మీరు నమ్మునట్లుగా నేను అక్కడ ఉండలేదని మీ నిమిత్తము సంతోషించుచున్నాను, లాజరుతో ఉన్న స్నేహముగాని, మార్త మరియల దు:ఖముగాని లాజరును మరణమునుండి లేపుటకు కారణము కాదని యేసు నిశ్చయపరచున్నారు. శిష్యులు విశ్వాసమును పెంచులకు (14వ వచనము) యూదుల సమూహము యొక్క

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 11:17-27.**

**17. యేసు వచ్చి అదివరకే అతడు నాలుగు దినములు సమాధిలో ఉండెనని తెలిసికొనెను.। 18. బేతనియ యెరూషలేమునకు సమీపమైయుండెను; దానికి ఇంచుమించు కోసెడు దూరము.। 19.గనుక యూదులలో అనేకులు వారి సహోదరుని గూర్చి మార్తను మరియను ఓదార్చుటకై వారియొద్దకు వచ్చి యుండిరి.। 20. మార్త యేసు వచ్చుచున్నాడని విని ఆయనను ఎదుర్కొన వెళ్ళను గాని మరియ యింటిలో కూర్చుండి యుండెను.। 21. మార్త యేసుతో-ప్రభువా, నీవిక్కడ యుండనయెడల నా సహోదరుడ చావకుండును.। 22. ఇప్పుడైనను నీవు దేవుని ఏమడిగినను దేవుడు నీకను గ్రహించునని యెరుగుదుననెను.। 23. యేసు-నీ సహోదరుడు మరల లేచునని ఆమెతో చెప్పగా.। 24.మార్త ఆయనతో-అంత్యదినమున పునరుత్థానమందు లేచునని యెరుగుదుననెను.। 25.అందుకు యేసు-పునరుత్థానమును జీవమును నేనే; నా యందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకుదును.। 26. బ్రతికి నా యందు విశ్వాసముంచు ప్రతి వాడును ఎన్నిటికి చనిపోడు. ఈ మాట చమ్ముచున్నావా? అని ఆమెనడిగెను.। 27.ఆమె-అవును ప్రభువా, నీవు లోకమునకు రావలసిన దేవుని కుమారుగవైన క్రీస్తువని నమ్ముచున్నానని ఆయనతో చెప్పెను.।11:17 "నాలుగురోజులుగా అతడు సమాధిలో అతడు ఉండియున్నాడు"**

మానవఆత్మ మూడు రోజులు వరకు భౌతిక శరీరమునకు సమీపగా ఉంటుందని రబ్బీలు అంటారు, యేసు రబ్బీయుల నీరిక్షణ అంతటిని మించి లాజరు నిజముగా చనిపోయిననాడని నిశ్చయము చేసుకొనుటకు నాలుగు రోజుల వరకు ఆలస్యము చేసియున్నాడు.

**11:18 " రెండు మైళ్ళు"** సుమారు అక్షరార్ధముగా ఇది పదిహేను పర్లాంగులు

**11:19 " యూదులో అనేకులు మరియ, మార్త వద్దకు వచ్చిరి"** యూదులు అనుపదము సాధారణముగా వాడబడిన విధముగా వాడబడలేదు. యోహాను సువార్తలో యేసుకు శత్రువులుగా వాడబడింది ఈ సందర్భములో ఈ కుటుంబమును ఎగిరిన వారైన యెరూషలేములో నివాసముంటున్నవారికి వాడబడింది.

**11:20 "మరియు ఇంటివద్దనున్నది"** యూదుల సాప్రదాయము ప్రకారము దు:ఖించుటకు సాధారణముగా నేలపై కూర్చుండెను.

**11:21,32 "మార్త.... నీవు ఇక్కడవున్నట్లయితే ,నా సహోదరుడు చనిపోకపోయుండును"** ఇది రెండవ తరగతి షరతులతో కూడిన వాక్యము అది వాస్తవమునకు వ్యతిరేకమైనది. నీవు మాతో ఉండినట్లయితే అనగా నీవు లేకపోవుట వలన నా సహోదరుడు చనిపోయుండెను. మార్త మరియల మాటలు ఈ విధంగా ఉన్నాయి.(వ32) వారు దు:ఖించుచున్న నాలుగు దినములలో తరచూ ఈ అంశము సంభాషించుచు ఉండియుందురు. ఈ ఇద్దరు

స్త్రీలు వారి యొక్క నిరాశను అనగా ఆయన త్వరగా రాకపోవడమును గూర్చి ఆయనతో (యేసుతో) వ్యక్తము చేయుటకు తగిన దైవమును కలిగియున్నారు.

**11:22 "ఇప్పుడైనను నేనెరుగుదును నీవు దేవుని ఏమి అడిగినను, దేవుడు నీకు ఇచ్చును"** మార్త యేమి చేయమని అడురుచున్నదో స్పష్టమైనది కాకంగావుంది.కారణమేమంటే 39వచనంలో లాజరు పునరుత్థానము విషయంలో ఆమె ఆశ్యర్యపోయింది.

**11:23-24 "నీ సహోదరుడు మరల లేచును"** మార్త పరిసయ్యులవలే అంత్య దినమందు శరీరసంభందమైన పునరుత్థానముందని నమ్మేటువంటి వేదాంతపరమైన వుద్దేశ్యము మార్త కలిగియున్నది. ఈ ఉద్యేశ్యమునకు కొన్ని పా.పి. లేఖానాదారములు అక్కడక్కడవున్నాయి.(దాని 12:2; యోబు 14:4 19:25-27) యేసు సిద్ధాంతపరమైన మాటలను తన వ్యక్తిగతమైన వాటిలోనికి త్రిప్పుచున్నాడు. (14:6)

**11:24 "అంత్యదినమున"** తక్షణమ్ కలుగు రక్షణను యోహాను నొక్క చెప్పుచుండినప్పటికినీ అంత్యదినాన అది సంపూర్తియగునని ఎదురుచూచుచున్నాడు. ఇది అనేక రకాలుగా వ్యక్తిపర్చాడు.

1. న్యాయ తీర్పు పునరుర్థాన దినము (5:28-29; 6:39-40-44,54; 11:2-11; 12:48)
2. గడియ (4:23; 5:25,28; 16:32)
3. క్రీస్తు రెండవ రాకడ (14:3; 14:18-19; 28 మరియు 16:16,22 ఈ వచనాలు రెండవ రాకడను గాక) యేసు **11:26 "బ్రతికి నాయందు విశ్వాసముంచువాడు ఎన్నటికి చనిపోడు"** కొన్ని గుర్తించగిన విషయములు ఇందు కలవు.

1. సార్వత్రిక సర్వనామము "అందరు"
2. వర్తామానకాలమును సూచించే అసమాపకక్రియలు సూచిస్తుందేమంటే నమ్ముతునే ఉండే అవశరత (25,26వచనములు) మరియు
3. రెండింతల వ్యతిరేఖమైన "ఎన్నటికిని" "చనిపోడు" ఇది ఆత్మీయ మరణమునకు స్పష్టపరచుచున్నది.

విశ్వాసులైన వారికి నిత్యజీవము ప్రస్తుత వాస్తువరూపము, ఏదో భవిష్యత్ సంఘటన కాదు.

**11:27** ఆమె-అవును ప్రభువా, నీవు లోకమునకు రావలసిన దేవుని కుమారుడవైన క్రీస్తువని నమ్ముచున్నాని ఆయనతో చెప్పెను. ఇది వర్తమానకాలములో చెప్పబడింది. యేసు వాగ్దానము చేయబడిన మెస్సయ్య అను తన దృడమైన ఒప్పుకోలును గూర్చిన తన విశ్వాసము. ఇది వేదాంతపరంగా కైసరులోని పేరు ఒప్పుకోలుకు సమానము.

1. "క్రీస్తువు" (ఇది గ్రీకు తర్జుమా మెస్సియా, అభిషక్తుడు అనే పదములకు)
2. దేవుని కుమారుడు (మెస్సియా యొక్క పా.ని.బిరుదు)
3. రాబోవు వాడవు (క్రొత్తనీతియుగము తీసుకనివచ్చే దేవుని వాగ్దానమైనవాడు అనే పా.ని బిరుదు)(6:14)

యోహాను సంభాషణను సత్యమును తెలియజేయుటకు సాంకేతిక పద్ధతిని వాడియున్నాడు. యోహాను సువార్తలో అనేకమైన విశ్వాసపు ఒప్పుకొలలు కన్పించుచున్నవి.(1:29; 34,41,49; 4:42; 6:44,49 9:35-38; 11:27) ప్రత్యేక అంశము చూడుము (విశ్వాసము గురించి యోహాను వాడిన పదములు 2:23)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 11:28-29.**

**28. ఆమె ఈ మాట చెప్పి వెళ్ళి-భోదకుడు వచ్చినిన్ను పిలుచుచున్నాడని తన సహోదరియైన మరియను రహస్యముగా పిలిచెను.29. ఆమె విని త్వరగా లేచి ఆయన యొద్దకు వచ్చెను.।**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 11:30-37.**

**30. యేసు ఇంకను ఆ గ్రామములోనికి రాక, మార్త ఆయనను కలిసికొనిన చోటనే ఉండెను। 31. గనుక యింటిలో మరియతో కూడా నుండి ఆమెను ఓదార్చుచుండిన యూదులు మరియు త్వరగా లేచి వెళ్ళుట చూచి,ఆమె సమాధి యొద్ద ఏడ్చుటకు అక్కడికి వెళ్ళుచున్నదనుకొని ఆమె వెంటవెళ్ళిరి.। 32. అంతట మరియ యేసు ఉన్న చోటకి వచ్చి, ఆయనను చూచి, ఆయన పాదముల మీదపడి-ప్రభువా, నీవిక్కడ ఉండినయెడల నా సహోదరుడు చావకుండుననెను.। 33. ఆమె ఏడ్చుటయు, ఆమెతో కూడ వచ్చిన యూదులు ఏడ్చుటయు యేసు చూచి కలవరపడి ఆత్మలో మూలుగుచు-అతని నెక్కడ నుంచితిరని అడుగగా.। 34. వారు-ప్రభువా, వచ్చి చూడుమని ఆయనతో చెప్పిరి.। 35. యేసు కన్నీళ్లు విడిచెను.। 36. కాబట్టి యూదులు-అతనిని ఏలాగు ప్రేమించెనో చూడుడని చెప్పుకొనిరి.। 37. వారిలో కొందరు-ఆ గ్రుడ్డివాని కన్నులు తెరచిన యీయన,యితనిని చావకుండ చేయలేడా అని చెప్పిరి.।**

**11:30** ఇది అపోస్తలుడైన రచయిత యొక్క మరియొక సాక్ష్యము.

**11:33 ఎస్.ఎ.ఎస్.బి "ఈ అతడు ఆత్మలోలోతుగా కదిలించబడివాడై వేదన పడెను".**

**ఎన్.కె.జె.వి "అతడు ఆత్మలో మూలుగినవాడై వేదననొందెను"**

**ఎన్.ఆర్.ఎస్.వి " అతడు ఆత్మలో గొప్ప కలత చెందినవాడై ఎంతగానో కదిలించబడెను**

**టి.ఇ.వి " అతని హృదయమునుందు తాకబడినవాడై అతడు లోతుగా కదిలించబడెను"**

**ఎన్.జె.బి "యేసు గొప్ప వేదన చెందినవాడై దు:ఖముతో నిట్టూర్పువిడిచెను.**

ఇది అక్షరార్ధముగా "ఆత్మలో నిట్టూర్పు (బుస) విడిచెను" ఈ భాషా సాంప్రదాయము కోపమునకు సాధారణముగా వాడబడును (of దాని 11:30(LXX) :మార్కు 1:43; 14:5) అయితే ఈ సందర్భములో లోతైన ఉద్రేకము ఇక్కడ సిద్ధపరచబడెను.(వి.38). కొంతమంది వాఖ్యానకర్తలు బలమైన ఈ ఉద్రేకమును సాధ్యమైన కోపమును మరణము వద్ద నడిపించబడుటకైనట్లు చూచినప్పటికినీ, యేసు నిజముగానే మానవులకుండిన ఉద్రేకములను కలిగియుండెను 33,35,36,38వచనములు)అవి ఇక్కడ ఆయన స్నేహితులుగా చూపబడుచున్నాయి.

**11:37** ఈ ప్రశ్న "అవును" అనే జవాబును ఎదురుచూస్తుంది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 11:38-44.**

**38. యేసు మరల తనలో మూలుగుచు సమాధి యొద్దకు వెచ్చెను. అది యొక్క గువా, మీద ఒక రాయి పెట్టియుండెను.। 39. యేసు-రాయి తీసివేయడని చెప్పగా చనిపోయిన వాని సహోదరియైన మార్త-ప్రభువా, అదడు చనిపోయి నాలుగు దినములైనది గనుక ఇప్పటికి వాసనకొట్టునని ఆయనతో చెప్పెను.। 40. అందుకు యేసు-నీవు నమ్మిన యెడల దేవుని మహిమ చూతువని నేను నీతో చెప్పలేదా అని ఆమెతో అనెను.। 41.అంతట వారి ఆ రాయి తీసివేసిరి. యేసు కన్నులు పైకెత్తి-తండ్రీ, నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.। 42. నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావని నేనెరుగుదును గాని నీవు నన్ను పంపితివని చుట్టు నిలిచియున్న యీ జనసమూహము నమ్మునట్లు వారి నిమ్మిత్తమై యీ మాట చెప్పితిననెను.। 43.ఆయన అలాగు చెప్పి-లాజరూ, బయటికి రమ్మని బిగ్గరగా చెప్పెగా.। 44.చనిపోయినాడు, కాళ్లు చేతులు ప్రేత వస్త్రములతో కట్టబడినవాడై వెలుపలికి వచ్చెను; అతని ముఖమునకు రుమాలు కట్టియుండెను. అంతట యేసు-మీరు అతని కట్లు విప్పిపోనియ్యుడని వారితో చెప్పెను.**

**11:38 "గుహ"** ఈ కాలములో పాలస్తీనా సమాధులు 1.నిటారుగా నున్న కొండలలో త్రవ్వి వెలుపల ద్వారముల వద్ద గుండ్రని రాయితో మూసివేయుదురు. 2.భూమి లోపల గ్రొయ్యి త్రవ్వి పెద్ద రాతిపలకలతో మూసివేయుదురు. యేరూషలేములో పురావస్తు త్రవ్వకాల శాస్త్రము నుండి సేకరించబడినది) మొదటిది సరియైనది.

**11:39 "రాతిని తొలగించుడి"** ఒక పెద్దరాయి సమాధిలోనికి అంచునకు దొర్లించియుంచుట, సమాధులను

మూసివేయుట అప్పటి పద్ధతి.

**"అతడు నాలుగు దినములు చనిపోయనవాడైయుండెను."** ఇది గ్రీకు భాషీయము దీని భావము "4 దినముల మనిషి"

**11:40 "అయితే"** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. దీని భాగము కార్యము చేయు సాధ్యమే లేక కనీసము సాధ్యమే. ఈ వచనము అవును అనే జవాబు ఎదురు చూచు ప్రశ్న.

**దేవుని మహిమ** యేసు కార్యములందు బయలు పరచబడింది. (4వ వచనము 1:14 వద్ద పూర్తి వివరణ చూడండి)

**11:41 "యేసు తన కన్నులను పైకెత్తి"** సాధారణముగా యూదుల ప్రార్థనా తీరు చేతులు కన్నులు పైకెత్తి పరలోకమువైపు చాపుట.

**11:42** ఇది యేసు యొక్క ప్రార్థనా మరియు ఆశ్చర్యకార్యములను తెలుపుచున్నది. యేసు తరచుగా శిష్యుల యొక్క విశ్వాసమును ప్రోత్సాహపరుచుటకు అద్భుతకార్యములు చేసినవాడు, మరియు ఇక్కడ యెరూషలేము నుండి వచ్చిన యూదులలో విశ్వాసము కలిగించుటకు చేసియున్నాడు.

వేదింత పరంగా యేసు మరల తన కార్యములలో తండ్రి యొక్క అధికారమును, ప్రాధాన్యతను మహిమ పరుచుచున్నాడు.(5:19,30; 8:28; 12:49; 14:10) ఈ అద్భుతము యేసుకు తండ్రితో నున్న చక్కని సంబంధ భాందవ్యమును బయలుపరుచుచున్నది.

**11:43 " లాజరూ బయటకు రమ్మని బిగ్గరగా కేకవేసెను"** యేసు లాజరు అను పేరు ప్రతేక్యముగా వాడియుండకపోతే, సమాదులలోనున్న వారందరూ బయటకు వచ్చియుండెడివారు.

**11:44** శరీరములు నీళ్లతో కడుగుట కొరకు సిద్ధపరచుదురు. అప్పుడు ప్రేత వస్త్రములతో చుట్టి సుగంధ ద్రవ్యములు పూసి యుందురు అవి పరిమళము కప్పుటకు సహాయపడును. శవము (పీనుగు) ఇరవై నాలుగు గంటలలోగా సమాధి చేయబడాలి కారణమేమంటే యూదులు తమ మృతులను పట్టనివ్వరు.

**ప్రతేక అంశము - సమాదులు చేయు అలవాట్లు**

**1. మెసపుతోమియా**

ఎ. సరియైన రీతిలో సమాధిచేయుబడుట భవిష్యత్తులో ఆనందమయమైన జీవితం జీవించుటకు చాలా అవసరము.

బి. మెసపుతోమియా శాపమునకు ఉదాహరణ "భూవి మీ శవమును అంగీకరించుకుండును".

**2. పాతనిబంధన**

ఎ. క్రమముగా సమాధిచేయుబడుట చాలా ప్రాముఖ్యము (ప్రసంగి 6:3).

బి. ఇది చాలా త్వరగా జరుగింది (శారా ఆది 23లో రాహేలు ఆది 35:19లో ద్వితీ 21:23 చూడుము)

సి. సరిగ్గా సమాధి చేయబడకపోవుట పాపమునకు మరియు తిరస్కారమునకు గురుతు

1. ద్వితీయో 28:26
2. యెష 14:2
3. యిర్మియా 8:2; 22:19

డి. సాధ్యమైతే సమాదులు కుటుంబ మరుగు స్థలములలో చేసేవారు. లేక గుహలు ఇంటి ప్రాంగణములో చేసేవారు.

ఇ. ఐగుప్తీయుల వలే అక్కడకు వెళ్ళిపోవుట వుండదు. మానవాళి మట్టి నుండి వచ్చింది తిరిగి మట్టికే వెళ్ళవలసింది.(ఆది 3:9;
కీర్త 103:14; 104:29)

ఎఫ్. రబ్బీయులు సంబంధమైన యూదా మతములో చనిపోయిన మృత శరీరములను గూర్చిన ఆచార వ్యవహారములకు సంబంధించిన, ఆ శరీరములకు తగిన గౌరవ మర్యాదలు, వాటిలో వ్యకహరించే విధములు సరిగ్గా వివరించడము చాలా కష్టము.

**3. క్రొత్తనిబంధన**

ఎ. సమాధి మరణించిన వెంటనే చేయాలి. సాధారణముగా 24 గంటటలోపు చేయాలి. యూదులు తరుచుగా మూడు దినముల వరకు సమాధిని గమనించుదురు. ఆ లోపుల ప్రాణము తిరిగి వచ్చునని నమ్ముచుందురు (యోహా 11:39)

బి. సమాధి చేయుట శరీరము కడిగి శుభ్రపరుచుట, మరియు సుగంధ ద్రవ్యములు పూయుటకు యుండును.(యోహా 11:44; 19:39-40)

సి. సమాధి చేముటకు ప్రత్యేకమైన క్రైస్తవ విధానములు గాని యూద సంభందిత ప్రత్యేకమైన విధానములు గాని ఏవిలేవు. సమాధులలో పెట్టువస్తువుల విషయంలో కూడా ప్రత్యేకమైన విధి విధానాలు లేవు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 11:45-46.**

**45.కాబట్టి మరియు యొద్దకు వచ్చిఆయన చేసిరి కార్యమును చూచిన యూదులలో అనేకులు ఆయన యందు విశ్వాసముంచిరి కాని.। 46.వారిలో కొందరు పరిసయ్యుల యొద్దకు వెళ్లి యేసు చేసిన కార్యములను గూర్చి వారితో చెప్పిరి.**

**11:45** కావున యూదులలో అనేకులు ఆయన యందు విశ్వాసముంచిరి. ఇది సువార్తలో చెప్పబడిన అంశమైయున్నది. (20:30-31) ఈ మాట ఒక నమూనా మాదిరి. (2:23; 7:31; 8:30; 10:42; 11:45; 12:11,42) అయినప్పటికి యోహాను సువార్తలో విశ్వాసము వివిధ స్థాయిలలో ఉన్నదని తిరిగి చెప్పబడవలెను మరియు రక్షణ కవసరమగు విశ్వాసము కాజాలదు (2:23-25; 8:30)(2:23 ప్రత్యేక అంశము చూడుము)

**11:46** వారిలో కొందరు పరిసయ్యుల వద్దకు వెళ్లిరి, మరియు యేసు చేసిన కార్యములు వారితో చెప్పిరి. ఆశ్చర్యకార్యముల మరియు బోధల మధ్యలో ఆత్మీయ అందత్వము ఆశ్చర్యముగా నున్నది. అయినప్పటికినీ యేసు ఆయన దగ్గరకు వచ్చిన వారందరిని ఆయన యందు ఆశ్రయించు వారినిగాను మరియు ఆయనను గూర్చిన సత్యమును తిరస్కారము చేయువారు విభజించెను.ఇలాంటి శక్తిగల ఆశ్చర్య సంఘటన కూడ అందరిని విశ్వాసములోనికి తేలేదు.(లూకా 16:30-31).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 11:47-53.**

**47.కాబట్టి ప్రధానయాజకులును పరిసయ్యులును మహాసభను సమకూర్చి-మన మేమి చుయుచున్నాము? ఈ మనుష్యుడు అనేకమైన సూచక క్రియలు చేయచున్నాడే.। 48.మన మాయనను ఈలాగు చూచుచు ఊరకుండిన యెడల అందరు ఆయన యందు విశ్వాస ముంచెదరు; అప్పుడు రోమీయులు వచ్చి మన స్థలమును మన జనమును ఆక్రమించుకొందురని చెప్పిరి.। 49. అయితే వారిలో కయప అను ఒకడు ఆ సంవత్సరము ప్రధాన యాజకుడైయుండి-మీకేమియు తెలియదు.। 50. మన జనమంతయు నశింపకుండునట్లు ఒక మనుష్యుడు ప్రజలకొరకు చనిపోవుట మీకు ఉపయుక్తమని మీరు ఆలోచ్చిఉకొనరు అని వారితో చెప్పెను.। 51.తనంతట తానే యీలాగు చెప్పలేదు గాని ఆ సంవత్సరము ప్రధానయాజకుడై యుండెను గనుక.। 52. యేసు ఆ జనముకొరకును, ఆ జనముకొరకు మాత్రమేగాక చెదరిపోయిన దేవుని పిల్లలను ఏకముగా సమకూర్చుటకును, చావనైయున్నాడని ప్రవచించెను.। 53.కాగా ఆ దినము నుండి వారు ఆయనను చంప నాలోచించుచుండిరి.**

**11:47 ప్రధాన యాజకులు పరిసయ్యులను మహాసభ వారిని సమకూర్చిరి.** ఇది యెరూషలేములో యూదుల యొక్క సుప్రీమ్ కోర్టు అయిన సన్ హెద్రీన్ సభను సూచిస్తుంది. 70 మంది స్థానిక సభ్యులు ఇందులో వుంటారు.

ప్రధాన యాజకులు రాజకీయ కార్యకలాపములు, సద్దూకయ్యులు మత సంభందమైన కార్యకాలముల పై అధికారము కలిగియుందురు. మరియు వీరు మోషే రచనలును మాత్రమే అంగీకరించి పునరుత్థానమును తృణీకరించుదురు. పరిసయ్యులు కూడా చాలా ప్రసిద్ధి కెక్కినవారు, చట్టబద్ధమైన నిశ్చయమైన మతసంబంధ గుంపు. 1. వీరు 2. దేవదూతల పరిచర్య 3.నిత్యజీవము (మరణము తరువాత జీవితము). ఈ రెండు విరోధమైన గుంపులవారు ఏ ఉద్దేశ్యములోనైనా కలువవలసియున్నది. అది ఆశ్చర్యముగానున్నది. 1:24లోని ప్రత్యేక అంశం చూడుము.

**"ఈ మనుష్యుడు అనేకమైన సూచన క్రియలు చేయుచున్నాడు."** ఈ "మనుష్యుడు" మర్యాదలేని విధముగా ఆయన పేరును వాడటలేరు. లాజరు సమాధి నుండి లేపుట వంటి గొప్ప ఆశ్చర్యకార్యములు జరుగున్నప్పుడు, ముందుగానే వారిలో నున్న వారి అభిప్రాయము వారి కన్నులకు సంపూర్ణముగా గుడ్డితనము కలుగజేసేను. (2కొరి 4:4).

**11:48** అయితే ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము దీని భావము. శక్తివంతమైన కార్యము.

**"మనుష్యులు అందరూ ఆయన యందు విశ్వాసముంచుదురు."** మత్సరము అలాగుననే వేదాంతమైన భేదము వారి యొక్క అపనమ్మికకు మరియు యేసుకు భయపడుటకు వనరు అయియున్నది."అందరూ" అనే పదము సమరయులు మరియు అన్యులకు సంబంధించి యుండవచ్చును. రాజకీయ పరిస్థితి కూడా వారి భయమునకు కారణముగానున్నది.

రోమీయులు వచ్చి మన జనమును మన దేశమును ఆక్రమించుకొందురని చెప్పిరి:- ఇది ఒక వారి యొక్క యోహాను సువార్త యొక్క హాస్యస్పదము (తరువాత చక్రవర్తి అయ్యాడు) ఆధ్వర్యములో నెరవేరియున్నది. రాజకీయంగా రోమీయుల అధికారము వాస్తవముండుట యూదుల అత్యకాల నిరీక్షణ పరిపూర్ణ భాగము. వారు నమ్ముచున్నదేమంటే రోమా ప్రభుత్వము నుండి భౌతికముగా విడుదలకు పా.ని యొక్క న్యాయాదుపతులవలే సైనికంగా మతపరంగా ఒక ప్రముఖమైన వ్యక్తిని దేవుడు పంపగలడు అని నమ్ముచున్నారు. అనేకులు మెస్సియావలె నటించేడివారు. ఈ అనుకుంటున్నది జరుగుటకు పాలస్తీనాలో తిరుగుబాటు మొదలుపెట్టారు.

యేసు ఆయన రాజ్యము తాత్కాలికమైన రాజకీయపాలన పరమైనది కాదని చెప్పినారు. అయితే భవిషత్తులో ప్రపంచమంతటా పరిపూర్ణమైనదిగా వుండేటటువంటి ఆత్మీయమైన పరిపాలనైయున్నది. ఆయన పా.పి ప్రవచనములు నెరెవేర్చబడాలని కోరుచున్నాడు. గాని అక్షరార్ధముగాను, యూదు, జాతీయపరముగా కాదు.ఇందుబట్టి అయన తన దినములలో అనేక యూదుల వలన తిరస్కరింపబడినారు.

**11:49** కయప ఆ సంవత్సరమందు ప్రధానయాజకుడైయున్నాడు. ప్రధాన యాజకత్వము జీవితాంతము వరకు చెందినది ఒకని తన పిల్లలకు వాసత్వము సంక్రమించే స్థాయి లేక హెూదా గాని రోమీయులు సామ్రాజ్యకులు అయిన తరువాత, ఇది అధికముగా వేలం పాడుకున్నవారిక అమ్మబడుతుంది. కారణమేమంటే దేవాలయ ప్రాంగాణములోను ఒలీవల కొండ మీద లాభదాయకమైన అధిక ఆధాయమైనదిగా యున్నది. కయప ఎ.డి 18-36 వరకు ప్రధానయాజకుడు.

**11:50-52 "ఒక మనుష్యుడు ప్రజలందరి కొరకు మరణించాలి"** ఇది ఒక యోహాను హాస్యాస్పద ఉదాహరణ కయప సువార్త భోదించచుండెను.

**11:52 "అతడు దేవుని పిల్లలను ఏకముగా సమకూర్చవాడై యుండవచ్చును"** ఇది 10:16 సరాసరిగా నుండిన యోహాను వలన చేయబడిన అదనపు వాఖ్యానము. ఇది అలాగు చెప్పియుండవచ్చును. 1 యూదులు పాలస్తీనా వెలుపల జీవించియుండ వచ్చును. 2. సగము మంది యూదులు సమరయులు వలేనున్నారు లేక 3. అన్యులు వలేనున్నారు.

**11:53 "కాగా ఆ దినము నుండి వారు ఆయనను చంపనాలోచించుచుండిరి"** ఇది యోహానులో మరల మరల వచ్చే అంశము (5:18; 7:19; 8:59; 10:39; 11:8)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 11:54.**

**54. కాబట్టి యేసు అప్పటినుండి యూదులలో బహిరంగముగా సంచరింపక, అక్కడ నుండి అరణ్యమునకు సమీప ప్రదేశములోనున్న ఎఫ్రాయిమును ఊరికి వెళ్లి, అక్కడ తన శిష్యులతో కూడ ఉండెను.।**

**11:54 "కావున యేసు యూదులలో బహిరంగముగా సంచరింపకయుండెను"** యోహాను 12 యేసు మత నాయకులతో వ్యవహరించుట చివరిసారిగా నున్నది. ప్రాయము అనుపట్టణము సమరియతో బేతేలుకు సమీపములో ఈ పట్టణము ఉండి యుండవచ్చును 2. దిన 13:19).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 11:55-57.**

**55.మరియు యూదుల పస్కా పండుగ సమీపమైయుండెను గనుక అనేకులు తమ్మునుతాము శుద్ధిచేసికొనుటకై పస్కారాకమునుపే పల్లెటూళ్లలో నుండి యెరూషలేమునకు వచ్చిరి.। 56. వారు యేసును వెదకుచు దేవాలయములో నిలువబడి-మీకేమి తోచుచున్నది.। 57.ప్రధానయాజకులును పరిసయ్యులును ఆయన ఎక్కడ ఉన్నది ఎవనికైనను తెలిసియున్న యెడల తాము ఆయనను పట్టుకొన గలుగుటకు తమకు తెలియజేయవలెనని ఆజ్ఞాపించి యుండిరి.**

**11:55-57** ఈ వచనము 11-12 అధ్యాయములకు కలిసి సంబంధము కలిగియున్నది.

**11:55 "తమ్మును తాము పవిత్ర పరుచుకొనిరి"** పస్కాపండుగకు సిద్ధపడుటలో శుద్ధిచేసుకొనే ఆచారవ్యవహారములకు సంబంధించియున్నది. అక్కడ ఇంకా యేసు ఎంత వరకు భోదిస్తాడు, ప్రసంగిస్తాడు, పరిచర్య పాలస్తీనాలో చేస్తాడనే దానిపై వాదము ఉన్నది. సైనాప్టిక్స్ ఆ విధానములో నిర్మించబడినాయి అది ఒకటి లేక రెండు సంవత్సరములు వరకు సాధ్యముగానని చెపుతాన్నాయి. ఎట్టయినను యోహాను కొన్ని పస్కా పండగలు (సంవత్సరమునకు ఒకసారి) ఖచ్చితముగా మూడు లిఖించియున్నాడు. 2:13; 6:4 మరియు 11:55) వీటితో 5:1 లో పండుగ నాలుగవది కనీసము చేర్చియున్నాడు.

**చర్చించుకోను ప్రశ్నలు:-**

ఇది ద్యానించుటకు నడిపే వ్యాఖ్యానము దానర్ధము బైబిలును మీ స్వంతం అర్ధముచేసు కోవడములో దానిని మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనము కలిగియున్న వెలుగులో నడవవలెను మీరు, బైబిలు, పరిశుద్ధాత్మడు అర్ధము చేసుకొవడములో ప్రాముఖ్యమైనవారు. మీరు దీనిని వాఖ్యానకర్తకు ముడి పెట్టకూడదు.

**ఈ సంభాషణ ప్రశ్నలు ఈ పుస్తకపు ఈ విభాగములో పెద్ద విషయముల ద్వారా అలోచించుటకు సహాయపడేందుకు సహకరించును.**

అవి అలోచనను పట్టించేవి ఖచితముగా కాదు.

1. ఎందుకు యేసు లాజరును చనిపోవుటకు అనుమతించెను?

2. అద్భుతము చేయుటకు ఎవరు నిర్దేశించినారు?

3.పునరుత్థానము మరియు తిరిగి లేచుటకు మధ్యలో భేదము ఏమిటి?

4. లాజరు తిరిగి లేచుట వలన యూదు నాయకులు ఎందుకు భయపడిరి?

# యోహాను - 12

ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి |
|---|---|---|---|---|
| బేతనియలో అభిషేకింపబడుట<br>12-1-8 | బేతనియలో అభిషేకింపబడుట<br>12-1-8 | బేతనియలో అభిషేకింపబడుట<br>12-1-8 | యేసు బేతనియలో అభిషేకింపబడుట<br>12-1-6; 12:7-8 | బేతనియలో అభిషేకింపబడుట<br>12-1-8 |
| లాజారుకు వ్యతిరేకముగా కుట్ర 12:9-11 | లాజారుకు వ్యతిరేకముగా కుట్ర 12:9-11 | 12:9-11 | లాజారుకు వ్యతిరేకముగా కుట్ర 12:9-11 | 12:9-11 |
| జయధ్వనులతో యెరూషలేము లోనికి ప్రవేశము<br>12:12-19 | జయధ్వనులతో ప్రవేశము<br>12:12-19 | మట్టల ఆదివారము<br>12:12-19 | జయధ్వనులతో యెరూషలేము లోనికి ప్రవేశము<br>12:12-13<br>12:14<br>12:15<br>12:16<br>12:17<br>12:18-19 | మెస్సయ్య యెరూషలేము లోనికి ప్రవేశము<br>12:12-19 |
| కొంతమంది గ్రీకులు యేసుని వెదకుట<br>12:20-26 | గోదుముల పంట కోతకాలము<br>12:20-26 | యేసు బహిరంగ పరిచర్య ముగింపు<br>12:20-26 | గ్రీకులు కొంతమంది యేసుని వెదకుట<br>12:20-21<br>12:22-26 | యేసు తన మరణమును, వెంటనే మహిమ పరచబడుటను ముందుగానే చెప్పుట<br>12:20-28<br>12:28బి<br>12:29-32<br>12:33-36ఎ |
| మనుష్యకుమారుడు పైకెత్తబడుట<br>12:27-36ఎ | సిలువ మీద తన మరణమును యేసు ముందుగానే చెప్పుట<br>12:27-36 | 12:27-36ఎ | యేసు తన మరణమును గూర్చి మాట్లాడుట<br>12:27-28ఎ<br>12:28బి<br>12:29<br>12:30-33<br>12:34<br>12:35-36ఎ | |
| యూదుల యొక్క అవిశ్వాసము<br>12:36బి-43 | మన సమాచారము ఎవరు నమ్మెను<br>12:37-41 | 12:36బి-43 | ప్రజల యొక్క అవిశ్వాసము<br>12:36బి-38 | 12:36బి ముగింపు, యూదుల యొక్క అవిశ్వాసము |
| | | 12:44-50 | | |

| | | | | |
|---|---|---|---|---|
| యేసు మాటలు వలన తీర్పు 12:44-50 | వెలుగులో నడుచుట 12:42-50 | 12:42-43<br>12:44-50 | 12:39-40<br>12:41<br>12:42-43<br>యేసు మాటలు వలన తీర్పు<br>12:44-50 | 12:37-38<br>12:39-40<br>12:41<br>12:42-50 |

**పఠనా చక్రము మూడు (పే.7 చూడుము)**

పేరాగ్రాఫ్ పరిదిలో అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుట

ఇది ఒక అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైబిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు.

ఒకే పర్యాయములో అధ్యాయము మొత్తము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను ఐదు ఆధునిక తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగాలుగా విభజంచుట అసలు రచయిత ఉద్దేశ్యమును తెలుసుకొనుటకు ఆధారమైయున్నది. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నాది.

1. పేరాగ్రాఫ్ ఒకటి
2. పేరాగ్రాఫ్ రెండు
3. పేరాగ్రాఫ్ మూడు
4. మొదలగునవి

**1-5 వచనములకు సందర్భోచితమైన వ్యాఖ్యానము**

ఎ. నాలుగు సువార్తలలోను స్త్రీ వలన యేసు ప్రభువు యొక్క అభిషేకము వ్రాయబడింది. ఏమైనప్పటికినీ 26:6-13 మార్కు 14:3-9;యోహాను 12:2-8 ఆమెను బేతనియ మరియగాను, లాజరు సహోదరిగాను లూకా 7:36-50 గలిలయాలోని పాపాత్మురాలైన స్త్రీగాను ఆమెను గుర్తించడమైనది.

బి. 12వ ఆధ్యాయము యేసు బహిరంగ పరిచర్యను ముగించుచున్నది.ఆయన యూదా నాయకులైన వారిని విశ్వాసములోనికి తెచ్చుటకుమరల మరల ప్రయత్నము చేసినాడు. 11వ అధ్యాయము యేరూషలేము పట్టణ ప్రజలను విశ్వాసములోనికి తెచ్చుటకైన ఆయనప్రయత్నము.

**పదము మరియు వాక్యద్యానము:**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 12:1-8.**

**1. కాబట్టి యేసు మృతులలో నుండి లేపిన లాజరు ఉన్న బేతనియకు పస్కాపండుగకు ఆరు దినములు ముందుగా వచ్చెను. అక్కడవారు ఆయనకు విందు చేసిరి.। 2. మార్తఉపచారము చేసెను; లాజరు ఆయనతో కూడా భోజనమునకు కూర్చున్న వారిలో ఒకడు.। 3. అప్పుడు మరియ మిక్కిలి విలువగల అచ్చ జటామాంసి అత్తరు ఒక సేరున్నర యెత్తు తీసికొని, యేసు పాదములకు పూసి తన తలవెండ్రుకలతో ఆయన పాదములు తుడిచెను; ఇల్లు ఆ అత్తరు వాసనతో నిండెను.। 4. ఆయన శిష్యులలో ఒకడు అనగా ఆయనను అప్పగింపనైయున్న ఇస్కరియోతు యూదా। 5. యీ అత్తరెందుకు మూడు వందల దేనారములకు 1అమ్మి బీదకులకు ఇయ్యలేదనెను.6వాడీలాగు చెప్పినది బీదల మీద శ్రద్ధ కలిగి కాదు గాని వాడు దొంగయై యుండి, తన దగ్గర డబ్బు సంచియుండినందున అందులో వేయబడినది దొంగిలించుచు వచ్చెను గనుక అలాగు చెప్పెను.। 7. కాబట్టి; యేసు-నన్ను పాతిపెట్టు దినమునకు ఆమెను దీని నుంచుకొననియ్యుడి;। 8. బీదలు ఎల్లప్పుడు మీతో కూడ ఉందురుగాని నేనెల్లప్పుడు మీతో ఉండనని చెప్పెను.**

**12:1 "పస్కాకు ఆరు రోజులు ముందుగా"** మత్తయి 26:2 నుండి ఇది ఒక భిన్నమైన కాలనిర్ణయము. సువార్తల ప్రాథమిక దృష్టిఅంతా వృత్తాంతము మీద కాదు అయితే అయన వ్యక్తిత్వం మరియు పనిని గూర్చిన సత్యమును ప్రకాశింపచేసే యేసు కార్యము అని గుర్తుంచుకొనవలెను.

**12.2 "వారు"** ఇది లాజరును తిరిగి లేపినందున గౌరవించుట కొఱకు యేసు ఆయన శిష్యుల కొరకు ప్రభు భోజనము ఏర్పాటు చేసిన పట్టణపు ప్రజలను ఉద్దేశించుచున్నది. ఏది ఏమైనప్పటికిని మత్త 26:6 ప్రకారము ఈ విందు కుష్టరోగియైన సీమోను ఇంటిలో ఏర్పాటు చేయబడినది.

**12:3 "సేరున్నర"** ఇది లాటిన్ పదము రోమాకు చెందిన పౌండ్‌ను సూచించుచున్నది. అది 12 అవున్సులుకు సమానము. ఈ విలువైన అత్తరు మరియ యొక్క పెళ్ళి కట్నం అయివుండవచ్చు. చాలా మంది అవివాహితులైన స్త్రీలు వారి మెడల చుట్టూ ఈలాంటి అత్తరు బుడ్డీలను కలిగి ఉంటారు.

**ఎన్.ఎ.ఎస్.బి " అచ్చ జటామాంసి పరిమళమైన సేరున్నర విలువగల అత్తరు".**

**ఎన్.కె.జె.వి "సేరున్నర అతి విలువైన పరిమళద్రవ్యము"**

**ఎన్.ఆర్.ఎన్.వి "అచ్చ జటామాంసితో తరచూ చేయబడిన సేరున్నర ఖరీదైన అత్తరు"**

**టి.ఇ.వి " అసలైన పరిమళ సుగంధములతో తయారు చేమబడిన ఖరీదైన అత్తరు"**

**ఎన్.జె.బి " సేరున్నర అతి విలువైన అచ్చ జటామాంసి అత్తరు"**

వాడబడిన విశేషణము యొక్క పై అర్థము చాలా భావాలు ఉన్నాలి.

1. స్వచ్ఛము
2. ద్రవ్యము
3. స్థలము పేరు.

పరిమళద్రవ్యమును హిమాలయంలో నుండి వచ్చిన వేర్లుకు సంబంధించిన ఇంపైన సువాసన గల చాలా ఖరీదైనది.

**"యేసు పాదములను అభిషేకించెను"** ఇతర సువార్తలు ఈ సంఘటనను ఆయన తలను అభిషేకించినట్లు తెలియజేయుచున్నవి మరియు స్పష్టముగా ఆయన శరీరమంతటిని అభిషేకించెను, తల దగ్గర్నుండి ప్రారంభించి ఆయన పాదములవరకు దిగి వెళ్లింది. కారణము ఏమనగా యేసు పాదములు బయట కనబడేటట్లుగా వుంచినాడు. ఆయన తన యెడమ మోచేతిని క్రింది బల్లపైని ఆన్చి యుంచినాడు.

ఇది యోహాను రెండింతల సమాచారము ఇచ్చుసందర్భములలో ఒకటి.ఈ పరిమళ ద్రవ్యము శవమును అత్యక్రియలు చేయుటకు ఉపయోగించుదురు 19:40) శిష్యులు గ్రహించిన దానికంటే ఆయనకు సంభవింపు బోవుచున్న మరణము గూర్చిన యేసు సందేశమును ఎక్కువగా అర్థము చేసు కొనియుండవచ్చును.(వ7)(ప్రత్యేక అంశము అభిషేకము మీద చూడుము 11:2)

**12:4 "యూదా ఇస్కరియోతు"** ఇస్కరియోతు అను పదముకు రెండు సాధ్యమైన మూలములు కలవు 1.యూదా పట్టణము (కిర్యోతు యెహెషువా 15:25) 2. రహస్యముగా చంపు కత్తి. యోహాను సువార్త రచయితలందరి కంటే యూదాను గూర్చి కఠినమైన మాటలు వాడియున్నాడు.(వ.6)పూర్తి నోట్సు చూడుము 18:1

**"అప్పగించు"** ఈ పదము ఈ విధమైన అర్థమును కలిగియుండలేదు. ఇది అక్షరార్థముగా "అప్పగించుట" లేక "విడిపించుట"న్యాయశాస్త్రపరమైన విధానములో మరియెకరికి అప్పగించుట

**12:5 "మూడు వందల దేనారములు"** ఒక దీనారము ఒక సైనికుడికి మరియు ఒక కూలివాడి ఒక దినపు బత్తెము. కావున ఇది ఇంచుమించు ఇక సంవత్సరపు వేతనము **ఎన్.ఎ.ఎస్.బి,**

**ఎన్.కె.జె.వి " డబ్బు పెట్టె"**

**ఎన్.ఆర్.ఎన్.వి "సాధారణమైన డబ్బుసంచి"**

**టి.ఇ.వి " డబ్బు సంచి"**

**ఎన్.జె.బి " సాధారణమైన నిధి"**

ఈ మాట అర్థము చిన్నపెట్టి అని. ఇది అసలు సంగీతకారులు వారి యొక్క పరికరములు మోసికొని పోవుటకు ఉపయోగించేది.

**అతడు తన దగ్గరనుండిన సంచి నుండి అందులో వేయబడినవి దొంగిలించుచూ వచ్చెను.** గ్రీకు పదమునకు భావము "మోయు" ఇది రెండువిధములుగా వాడబడెను. 1.అతడు పెట్టెను మోయచుండెను. 2. ఆ పెట్టెలోనున్న వాటిని కూడా మోయుచుండెను. ఈ మాటలో బీదల కొరకు యూదాకున్న పట్టింపు చూపుటకు కలుపుతుండవచ్చును. 5 వచనములో నిజముగా తనకొరకు తాను పెట్టుకొనియుండెను.

**12:7** ఇది ఒక క్రొత్త వచనము. ఇది ఒకరి అంత్యక్రియలు జరిపే సమయములో భక్తిపూర్వకముగా వాడుటకు స్వేచ్ఛా కార్యముతో కూడుకొనినట్లు స్పష్టముగా కనబడుచున్నది. (19:40) ఇది యోహాను యొక్క మరియెక ప్రవచన పూర్వక కార్యము.

**12:8 బీదలు మీతోనేఎల్లప్పుడు వుందురు** ఇది ద్వితీ 15:4,11కు సంభందించినదైయున్నది. ఇది బీదలను తృణీకరించుట కాదు గాని మెస్సియా సన్నిధి ఒత్తి చెప్పడముగానున్నది. పా.ని.పూర్వపు కాలపు రచనలలో చాలా ముఖ్యమైనది బీదలను గూర్చి పట్టించుకొనడంలో వారి భాద్యతపై అనేకమైన సూచనలు కలిగియుండి.

**ఎన్.ఎ.ఎస్.బి. ప్రస్తుత తర్జుమా.**

**9. కాబట్టి యూదులలో సామాన్యజనులు ఆయన అక్కడ ఉన్నాడని తెలిసికొని, యేసును చూచుటకు మాత్రమేగాక మృతులలో నుండి ఆయన లేపిన లాజరునుకూడా చూడవచ్చిరి.। 10. అతనిని బట్టి యూదులలో అనేకులు తమవారిని విడిచి యేసునందు విశ్వాసముంచిరి 11. గనుక ప్రధానయాజకులు లాజరునుకూడా చంప నాలోచించచేసిరి.**

**12:9 యూదా జనసమూహము ఆయన అక్కడ అక్కడ ఉన్నాడని తెలుసుకొనిరి.** యోహానులో "యూదులు" అను పదము

సాధారణంగా వాడబడని పదము. సాధారణముగా యేసుకు వ్యతిరేకముగా నున్న మతసంబధమైన నాయకులను సూచిస్తుంది. ఏమైనప్పటికినీ 11:19,45; 12:17లో అతని అంత్యక్రియలకు వచ్చిన యెరుషలేము పట్టణ ప్రజలైన లాజరు యొక్క స్నేహితులను సూచించుచున్నది.

**12:10** ప్రధాన యాజకులు లాజరును చంపుటకు కూడా ప్రయత్నించుచున్నారు. వారు రుజువులను తీసివేయాలను కుంటున్నారు. వారి ఉద్దేశ్యములు భయముతో, 18:48 అసూయతోను ఉన్నాయి (11:48; 12:11) వారు ఆలోచించేదేమంటి యేసు చేసిన ఆ కార్యములు అరుదైన సంఘటన. ఈ యూదుల యొక్క పక్షపాతము, అందత్వము, పతనమైన మానవుల చీకటిని ప్రతిబంబిస్తుంది.

**12:11** ఇది 11:45తో సంబంధము కలిగియుంది. (యోహా 2:23 విశ్వాసము అనుక్రియ ఉపయోగములు చూడండి.)

**ఎన్.ఎ.ఎస్.బి. ప్రస్తుత తర్జుమా 12:12-19.**

**12:12 "పెద్ద జన సమూహము పండుగకు వచ్చియున్నారు"** యూదుల పురుషులకు మూడుపండుగలు ఇక్కడ అవసరమైనయున్నవి.(నిర్గ 23:14-17; లేవి 23; ద్వి 16:16) పాలస్తీనా వెలుపల నివసించే యూదులు జీవితకాల కోరిక ఏమంటే జరుగు పండుగకు హాజరుకావలెను. ఈ పండుగ సమయంలో యెరుషలేము సాధారణ జనసంఖ్య కంటే యెరుషలేములో అయిదంతల జనసమూహముతో నిండిపోయింది. ఈ మాట ఆ శక్తితో వచ్చి, యేసు మాటలు విని ఆయనను చూడవలెనని కోరుకొనే యాత్రికులను సూచించుచున్నది.

**12:13 "ఈతచెట్లు వాటియొక్క కొమ్మలు"** ఇది అసాధారణంగా ఈతకొమ్మలుకు వాడబడని గ్రీకుపదము కొందరు విశ్వసించేదేమంటే

ఒలీవలకొండవాలు మీద ఒకసారి మాత్రమే ఈతచెట్లు ఎదుగుతాయి (జోసిఫస్), కొందరేమంటారంటే అవి ఎరికోనుండి దిగుమతి చేసుకోబడతాయని. వారు వాటిని విజయమునకు లేక జయధ్వనికి సూచనగా చూస్తారు.(ప్రకటన 7:9)వారు ప్రతిసంవత్సరము పర్ణశాలల పండుగలలోను మరియు పస్కాపండుగలో ఆచారముగా వాడుదురు.

**"కేకలువేయుట ప్రారంభించెను"** ఇది అసంపూర్ణక్రియ ఇది తెలిపేది ఏమంటే 1.గతకాలములో మరల మరల జరుగుక్రియ లేక 2.గతకాలంలో ప్రారంభించినక్రియ

**"హొసన్నా"** పదము అర్థము ఇక్కడ రక్షించు లేక దయచేసి రక్షించు (కీర్త 118:25-26),పస్కాపండుగ సమయములో హల్లేలూయ కీర్తనలు ఉచ్చరించుట ఆచారము (113-118 కీర్తనలు). దేవాలయమువైపు నడుచుకుంటూ వెళ్ళుచున్న యాత్రికులు జరిగించవలసింది వీటిలో అనేక కార్యములు చేయుట, ఆ మాటలు పదే పదే చెప్పుట పస్కాపండుగ కాలములో ప్రతి సంవత్సరము ఆనవాలు అయితే ఈ సంవత్సరము యేసులో ఖచ్చితమైన అర్థము వారు కనుగొనగలిగారు.ఇది సమూహము గ్రహించారు పరిసయ్యులు ఇది గుర్తించారు.

**"యెహోవా పేరట వచ్చువాడు"** ఇది సరిగ్గా యేసుకు చెందవలసియున్నది. అతడుపంపబడినవాడు.అతడు యెహోవా ప్రతినిది.

**ఎన్.ఎ.ఎస్.బి ఇశ్రాయేలీయుల రాజు**

**ఎన్.కె.జె.వి,**

**ఎన్.ఆర్.ఎన్.వి**

**టి.ఇ.వి,**

**ఎన్.జె.బి ఇశ్రాయేలీయుల రాజు**

ఈ మాట కీర్తనలో భాగములోనిది కాదు, గాని సమూహము వలన కలపబడింది. 2సమూయేలు 7లో యేసును రాజైన మెస్సియాగా చెప్పబడిన వచనము.

**12:14 "గాడిదపిల్ల"** గాడిదలు ఇశ్రాయేలీయులు రాజులయొక్క గౌరవార్థమైన పదాతివాహనము (1రాజులు 1:33,38,44)రాజు మాత్రమే గాడిద మీద సవారిచేయును, కావున, ఇది యేసు గాడిదమీద సవారిచేయుడము చాలా ప్రాముఖ్యమైనది దానిమీద ఇంతకుముందు ఎవ్వరూ ఎన్నడూ ప్రయాణించలేదు.(మార్కు 11:2)

**12:14-15 "వ్రాయబడిన ప్రకారము"** ఇది జెకరా 9:9 నుండి ఉదాహరింపబడినది. గాడిదపిల్ల మెస్సియా యొక్క రాజరికము, అలాగే వినమతను గూర్చి మాట్లాడుతుంది. యేసు యూదులు ఆశిస్తున్నట్లు ఒక జయించిన మిలటరీ అధినేతగా రాలేదు, కాని శ్రమపడుచున్న దాసుడుగా (యెష 5:3)గాడిదపిల్ల మీద వచ్చియున్నాడు.

**12:16 "ఈ సంగతులు ఆయన శిష్యులు మొదటి గ్రహించలేకపోయారు"** ఇది మరల మరలా వచ్చే అంశం (2:22; 10:6; 16:18; మార్కు9:32; లూకా2:50; 9:45; 18:34)

**"అయితే ఎప్పుడు యేసు మహిమపరచబడినాడో, అప్పుడు వారు జ్ఞాపకముతెచ్చుకున్నారు"** జ్ఞాపకమునకు తెచ్చు కార్యము పరిశుద్ధాత్మ పరిచర్యలలో ఒకటి (14:26, 2:22) ఈ వచనము కూడా సువార్త రచయితలు వారి సువార్తలను క్రీస్తు పునరుత్థానము గూర్చిన వ్యక్తిగత అనుభవము నుండి చూపించినారు. సమదృక్పద సువార్తలు యేసు యొక్క చారిత్రక అభివృద్ధిని ప్రదర్శించి, వారియొక్క ప్రకటనలు బహిరంగపరచబడే వరకు ఆయన మహిమను దాచియుంచారు, అయితే యోహాను మహిమ పరచబడిన మెస్సియా యొక్క వెలుగులో తన సువార్తను రాసినాడు. సువార్తలు చివరి జ్ఞాపకాలు ప్రతిబింబిస్తున్నాయి మరియు సమాజమునకు వారి ప్రజలనాయకులనుండి అవసరమైన విశ్వాసమును ప్రతిబంబింపచేశారు, కావున రెండు చారిత్రాత్మక అమరికలు ఉన్నాయి. (యేసు మరియు వారు) ఈ రెండును ప్రేరేపించిబడినవి మహిమపరచబడెను(1:14 పై నోట్సుచూడుము)

**12:17 1:8** పై యేసుకు సాక్ష్యము అనే ప్రత్యకఅంశంచూడుము

**12:19 "పరిసయ్యులు ఒకరికొకరు చెప్పుకుంటున్నారు"** ఇది మరియొక ప్రవచనాత్మకంగా జరుగబోవు విషయాలను తెలియచేయుట ఇది 1.యూదులు 11:48;12:11 మరియు 2. అన్యులు వ 22-23కు సంబందించివున్నది. ఇది రెండు చారిత్రాత్మక ఏర్పాట్లును ప్రతిబింబిస్తుంది. అవి "యేసు" జీవితము మరియు ఆదిసంఘము.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 12:20-26.**

**20. ఆ పండుగలో ఆరాధింపవచ్చినవారిలో కొందరు గ్రీకు దేశస్థులు ఉండిరి.। 21. వారు గలిలయాలోని బేత్సయిదావాడైన ఫిలిపునొద్దకు వచ్చి-అయ్యా, మేము యేసును చూడగోరుచున్నామని అతనితో చెప్పగా। 22. ఫిలిప్పు వచ్చి అంద్రెయతో చేప్పెను అంద్రెయయు ఫిలిప్పును వచ్చి యేసుతో చెప్పిరి,। 23. అందుకు యేసు వారితో ఇట్లనెను-మనుష్యకుమారుడు మహిమ పొందవలసిన గడియ వచ్చియున్నది.। 24. గోదుమగింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును; అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును.। 25. తన ప్రాణమును ప్రేమించువాడు దానిని పోగొట్టుకొనును; ఈ లోకములో తన ప్రాణమును ద్వేషించువాడు నిత్యజీవముకొరకు దానిని కాపాడుకొనునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.। 26. ఒకడు నన్ను సేవించినయెడల నాతండ్రి అతని ఘనపరుచును.।**

**12:20 "కొందరు గ్రీకులు"** ఇది అన్యులను ఉద్దేశించి వాడబడియున్నది. ప్రత్యేకించి గ్రీకులు సనాతన గ్రీకులను గూర్చికాదు

**"పండుగలో ఆరాధించుటకు వారిలో కొందరు అక్కడికి వెళ్ళియున్నారు"** ప్రస్తుత వర్తమానకాలము తెలియజేస్తుంది ఏమంటే వారు పండగకు వెళ్ళటట్లువంటి ఆచారములోనున్నారు. వారు ఒకవేళ (1) దేవునికి భయపడువారు లేక (2) యూదా విజమును అవలంభించిన వారైయుండియుండవచ్చు. మొదటి వారు సునగోగులో ఎప్పుడు ఆరాధించువారు కావచ్చు రెండవవారు అధికారముగా యూదా విశ్వాసములోనికి మారిన వారు కావాచ్చు.

**12:21 "ఆయనను అడుగుటకు మొదలు పెట్టిరి"** ఇది అసంపూర్ణ క్రియ దీని భావము (1) వారు మరల మరల అడుగుచున్నారు లేక (2) అడుగుటకు వారు ప్రారంభించియున్నారు. యేసుతో వ్యక్తిగతంగా వారు మాటలాడకోరుచున్నారు. స్పష్టముగా ఇది యేసు మరణమునకు ముందు ఉన్న చివర క్షణముగా వుంది.

**12:22 "ఫిలిప్పు మరియు అంద్రేయ"** రెండును గ్రీకు పేరులు, గనుక వారు ఆయన దగ్గరకు వెళ్ళవచ్చునని గ్రీకులు తలంచియుండవచ్చును.

**12:23 " ఆ గడియ వచ్చియున్నది"** ఇది వర్తమానకాలం. యేసు వారి పరిచర్యలో చివరి సంఘటనగా శ్రమపడుట మరియు మరణించుటను వివరిస్తుంది ఆగడియ అని యోహాను తరచూ ఉపయోగిస్తు వుంటాడు ( 12:27; 13:1,32; 17:1) "మనుష్యకుమారుడు" ఇది అరామిక పదము. దీని యొక్క భావము మానవ మాత్రుడు. 8:4 యోహా 2:1)

**"మహిమ పొందవలసిన వాడుగా ఉన్నాడు"** యేసు మరణము ఎల్లప్పుడు ఆయన మహిమ పరచబడుటగా వివరించబడినది. మహిమ అనే పదము ఈ సందర్భములో అనేక సార్లు వాడబడింది (సి.ఎఫ్(వ 28 రెండు సార్లు) 32,33) ఇది తరచూగా యేసు మరణము, మరియు పునరుత్థానమునకు సూచనకు వాడబడియున్నది(13:1,32;17:1,1:4)

**12:24 "గోదుమగింజ భూమిలో పడి చావకుండిన యెడల"** ఇది వివరణ సంభంధమైన భాష లేక వివరణల భాష. అయిదు రకములుగా ఈ విషయములు కనబడుచున్నవి. ఒక విత్తనము అనేక విత్తనములను ఉత్పత్తి చేయగలదు (1కొరి 15:36) ఆయన మరణము అనేకులకు నిజమైన జీవమునిచ్చును(సి.ఎఫ్ మార్కు 10:45)

**"అయితే"**ఇక్కడ అనేకమైన మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యములు వున్నావి. ఈ సంధ్బములో శక్తివంతమైన కార్యము లేక కొనసాగుచున్న కార్యముగా ఉన్నాది. (24,26,32,47 వచనములు)

**12:25 "తన ప్రాణమును ప్రేమించువాడు దానిని పోగొట్టుకొనును"** ఇది గ్రీకు పదము (psyche) సైక్ మీద ఒక ఆటయైయున్నది. ఇది మనిషి వ్యక్తిత్వము లేక జీవిత ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది ( మత్తయి 10:39; 16:25) ఒకసారి ఒకడు క్రీస్తును ఆశ్రయిస్తే, అతనికి నూతన జీవితము ఇవ్వబడుతుంది. ఈ నూతన జీవితము ఆయనను సేవించుటకు దేవుని నుండి ఇవ్వబడిన వరము, స్వంతంగా వాడుకొనుటకుకాదు. విశ్వాసులు ఈ నూతన జీవమునకు గృహనిర్వాహకులుగా నున్నారు. మనము పాపము దాస్యము నుండి విడుదలనొంది, దేవుని సేవకులుమైన్నాము.(రోమా 6:1-7:6)

**"పోగొట్టుకొనును"** ఇది వర్తమాన కాలమును సూచించుచున్నది. "నాశనమునకు" ఇది నిత్యజీవితమునకు వ్యతిరేక పదము ఒకడు క్రీస్తునందు విశ్వాసము కలిగియుండకపోతే, ప్రత్యామ్నయము ఇది మాత్రమే. ఈ నాశనము ఏదో భౌతికమైన సర్వనాశనము కాదు గాని దేవునితోనున్న వ్యక్తి గత సంబంధం కోల్పోవడమే.

**"ద్వేషించుట"**ఇది హెబ్రీ బాషీయములో పోల్చిచూపుట. దేవునికి ప్రాదాన్యతనిచ్చుట (యాకోబు భార్యలు ఆది 29:30,31 ద్వితి 21:15 ఏసావు మరియు యాకోబు మలాకి 1:2-3; రోమా 10-13 ఒకని కుటుంబము లూకా 14:26)

**"జీవము"**ఇది గ్రీకుపదము జో. ఇది యోహానులో 1.ఆత్మీయ జీవితమునకు 2. నిత్యజీవమునకు 3.నూతనయగజీవితమునకు మరియు 4.పునరుత్థాన జీవితమునకు వాడియున్నాడు.

**12:26 "అయితే ఇది మూడవతరగతి షరతులతో కూడిన వాక్యము".** ఇది శక్తివంతమైన కార్యము.

**"అతడు నన్ను వెంబడింప వలెను"** ఇది ప్రజంట్ యాక్టివ్ ఇండికేటివ్. ఇది కొనసాగుతున్న సంభందం గురించి చెప్తుంది(15 యోహాను), ఆ ఇది బైబిలు అలక్ష్యం, చేసిన నిలకడను గురించిన అంశం.ఈ అంశము తఱచుగా సర్వాదికారియైన దేవుడికి మానవ మనస్సుకు మధ్య ఉన్న వేదాంతపరమైన సమస్య. ఏదైతెనేమి, రక్షణను నిబంధను సంబంధమైన అనుభవముగాచుటకు ఇదిమంచిది. దేవుడు ఎల్లప్పుడు ఆరంభించువాడైయున్నాడు,(సి.ఎఫ్ 6:44,65) మరియు ఆయన కార్యక్రమమును ఏర్పరచువాడు అయితే మానవాళి విశ్వాసము, మారుమనస్సుతో ఆయన ఇచ్చిన అవకాశమునకు స్పందించంలెనని కూడా ఎదురుచుచున్నాడు(మార్కు 1:15; అకా20:21) మరియు ఇది ఆయనను ఎరిగియున్నామనేదానికి నిదర్శనము (మత్తయి 10:22; 13:20,21; గలతి6:9; 1యోహా2:19; ప్రక2:7,11,17,26; 3:5,12,21)

బైబిలు ఆదారితమైనవిగా ఉండి క్రైస్తవ సిద్ధాంతాలు తరచుగా సందిగ్ధముతో కూడుకొనినవియు, ఒత్తిడితో కూడుకొనినవియుయైయున్నవి. పాశ్చాత్య సాహిత్యము అలంకారముతో కూడినదియు, ప్రతికూలముగా ఉండే ఆలోచన పద్ధతి.తరచుగా ప్రాశ్చాత్త చదువరులు సందిగ్ధవాక్యాలు అవకాశములకును, సత్యములకును నెట్టివేస్తారు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 12:27-36.**

**27. ఇప్పుడు నాప్రాణము కలవరపడుచున్నది, నే నేమందును? తండ్రీ,యీ గడియ తటస్థింపకుండ నన్ను తప్పించుము; అయినను ఇందు కోసరమే నేను ఈ గడియకు వచ్చితిని;। 28. తండ్రీ, నీ నామము మహిమపరచుమని చెప్పెను. అంతట-నేను దానిని మహిమపరిచితిని,మరల మహిమ పరతును అనియెక శబ్దము ఆకాశమునుండి వచ్చెను.। 29. కాబట్టి అక్కడ నిలుచుండి వినిన జనసమూహము -ఉరిమెను అనిరి మరికొందరు-దేవదూత ఒకడు ఆయనతో మాటలాడెననిరి.। 30. అందుకు యేసు ఈ శబ్దము నాకొరకు రాలేదు, మీకొరకే వచ్చెను.। 31. ఇప్పుడు ఈ లోకమునకు తీర్పు జరుగుచున్నది; ఇప్పుడు ఈ లోకాధికారి బయటకు త్రోసివేయబడును; 32. నేను భూమి మీద నుండి పైకెత్తబడిన యెడల అందరిని నా యొద్దకు ఆకర్షించుకొందునని**

చెప్పెను.। 33. తాను ఏవిధముగా మరణిము పొందవలసి యుండెనో సూచించుచు ఆయన ఈ మాట చెప్పెను. 34.

జనసమూహము- క్రీస్తు ఎల్లప్పుడు ఉండునని ధర్మశాస్త్రము చెప్పుట వింటిమి.-మనుష్యకుమారుడు పైకెత్తబడవలెనని నీవు చెప్పుచున్న సంగతి ఏమిటి? మనుష్యకుమారుడగు ఈయన ఎవరని ఆయన అడిగిరి.। 35. అందుకు యేసు-ఇంక కొంతకాలము వెలుగు మీ మధ్య ఉండును; చీకటి మిమ్మును కమ్ముకొనకుండునట్లు మీకు వెలుగు ఉండగానే నడువుడి; చీకటిలో నడుచువాడు తను ఎక్కడికి పోవుచున్నాడో యెరుగడు.। 36.మీరు వెలుగు సంబంధులగునట్లు మీకు వెలుగుండగనే వెలుగునందు విశ్వాసముంచుడని వారితో చెప్పెను.

**12:27 "నా ప్రాణము కలవరపడుచున్నది"** ఇది సంపూర్ణ అకర్మకప్రయోగము. ఇది ప్రతినిదిని (తండ్రి, సాతాను, పరిస్థితులు మొదలగునవి) వ్యక్తిపరచడముకాదు. నూతన నిబంధనలో అనేక విధములలో బలముగావాడినపదము.

1. హేరోదు భయము (మత్త 2:3)
2. శిష్యుల భయము (మత్త 14:26)
3. స్థిరపడని యేసు ఆందోళన (యెహో 12:26; 13:21 యోహాను)
4. యెరుషలేములోని సంఘము (అ.కా 15:24)
5. అబద్ధబోధకులు గలతియసంఘములో విబేదములు పుట్టించినవారు (గలతి 1:7)

ఇది యేసు మనవ శ్రమలను,రాబోవు ఆయన శిలువనురణము కలిపి చెప్పు యోహాను విధానము (మార్కు 14:32 ఎఫ్ ఎఫ్) గెత్సెమనేలో యేసు వేదనను యోహాను ప్రొందుపరచలేదు.

**"యీగడియ తటస్థింపకుండ నన్ను తప్పించుము"?** ఈ మాట యొక్క అసలైన అర్ధము గురించి ఇక్కడ చాలా చర్చ జరిగింది. ఇది ప్రార్ధనా? ఇది ఏమిజరగకూడదో దానికి సంబందించిన హఠాత్తు ప్రతిస్పందనా?

**"ఇందునిమిత్తమై నేను ఈ గడియకు వచ్చితిని"** "యేసు" జీవితము దైవ సంకల్పము ప్రకారముగా బయలు పరచబడింది. లూకా 22:22 అపోకా 2:23; 3:18; 4:28 యేసు దానిని పూర్తిగా గ్రహించాడు. మత్త 20: 28 మార్కు 10:45

**12:28"నీ నీమము మహిమపరచుము"** తండ్రి ప్రతిస్పందించుట 28బిలో వుంది. మహిమపరచితిని ఈపదము చాలా దృఢీకరణము.

ఇది 1.ముందుగానే ఉన్న మహిమ (17:5) 2.యేసు తండ్రిని ప్రత్యక్ష పర్చుట (17:4) లేక 3.యేసు సిలువ మరణము మరియు పునరుత్థానము (17:1)నకు సంబందించియున్నది.1:14 నోట్సు చూడుము.

**"ఆకాశమునుండి స్వరము వినబడెను"** రబ్బీలు దీనిని బాత్-కోల్ అని పిలుతురు. మలాకి కాలము నుండి ఇశ్రాయేలులో ప్రవచనాత్మకమైన స్వరము లేదు దేవుని చిత్తము నిశ్చయమైనట్లయితే అది పరలోకము నుండి స్వరమువలననే జరుగుతూ వుండెను.

యేసు జీవిత కాలములో దేవుడు ముమ్మారు మాట్లాడినట్లుగా సువార్తలలో పొందు పరచడము జరిగినది. (1) యేసు బాప్తిస్మము వద్ద (మత్త 3:17); (2) రూపాంతరము వద్ద. మత్త 17:5 మరియు (3) ఇక్కడ ఈ వచనములో.

**12:29 "అక్కడ నిలుచుండిన జనసమూహము చెప్పచుండగా వినియున్నారు"** అక్కడ రెండు తర్జుమాలు ఏమి జరుగిందో చెప్పబడింది.(1) ఉరుము,పాత నిబంధనలో దేవుడు మాట్లాడే దానికి వాడియున్నారు(2.సమూ 22౦14; యోబు 37:4; కీర్త 29:3; 18:13; 104:7 లేక (2) దేవదూత మాట్లాడినాడు అనిరి. ఇది పౌలు అనుభవము అపో.కా 9:7; 22:9 వలె అయోమయముగానున్నది.

**12:30 "యేసు జవాబు ఇస్తున్నారు ఈ స్వరము నాకొరకు రాలేదు మీ కొరకే వచ్చెను"** ఈ మాట హెబ్రీయుల భాషను పోలినదిగా **ప్రత్యేకమైన అంశము: వ్యక్తిగత దుష్టత్వం.**

ఇది అనేక కారణములను బట్టి చాలా కష్టమైన అంశము.

1. పా.ని. మంచికి ప్రధాన శత్రువును బయలు పరచలేదు, కాని యెహోవా సేవకుడు మానవాళి యొక్క అవినీతిని

ఖండించుచూ మరియొక దానిని మానవులకు ఇచ్చియున్నాడు.
2. పర్షియన్ మతమైన (జోరాష్ట్రియానిజమ్) క్రింద ప్రభావము అపోక్రిఫల్ రచనలలో దేవుని యొక్క ప్రధాన వ్యక్తిగతశత్రువును సందర్భీకరించినాడు ఇది ఉండగా రబ్బీల యూదా మతము గొప్పగా ప్రభావము చూపినది.
3. క్రొత్తనిబంధనలో పాతనింబంధన అంశములు అతి ఆశ్చర్యకరముగా ఇవ్వబడినవి అయితే ఎంపిక చేయబడినవి ప్రత్యేకమైనవి.
బైబిలు వేదాంత శాస్త్రము యొక్క సూక్ష్మ దృష్టి ద్వారా క్షుణ్ణంగా చెడును గూర్చి పరిశీలించుటకు ఒకడు ప్రయత్నించినట్లయితే (ప్రతి పుస్తకము లేక గ్రంధకర్త ప్రతి విషయము ప్రత్యేకముగా ధ్యేనించుట అప్పుడు వివిధ రకములైన ఆలోచనలు చెడును గూర్చి బయట పడును.
అయితే ఏవిధము చేతనయినను బైబిలేతర సంబంధమైన లేక బైబిలుకు మించినదాని నుండి అనగా తూర్పు దేశపు మతముల నుండి లేక ప్రపంచ మతములునుండి చెడుగును గూర్చి అధ్యయనము చేయుటకు ఒకడు పూనుకున్నట్లయితే, క్రొత్త నిబంధనలోని చాయరూపములు పర్షియన్ ద్యూయలిజమ్ మరియు గ్రీకు, రోమన్, స్పిరుచువలిజమ్ అభివృద్ధి పరిచినట్లు చూడగలరు.ఒకడు ముందుగా ఊహించుకొని దైవలేఖనాల యొక్క అధికారమునకు సమర్పించుకున్నట్లయితే, అప్పుడు క్రొత్తనిబంధన ఉన్నతమైన, వృద్ధిచెందిన ప్రత్యక్షతగా కనబడును. క్రైస్తవులు యూదా ప్రజలు ఆచారము లేక ప్రాశ్చాత్య రచనలు అనుమతించకుండా ఆటంకపరచాలి (అంటే. మిల్టన్) ఎందుకంటే బైబిలు ఉదేశ్యములను వివరించునట్లు మిగిలిన వాటిని అనుమతించకూడదు. అక్కడ ఖచ్చితముగా మర్మము మరియు సందేహము ఈ ప్రత్యేక్షత యందు కలదు. దేవుడు ఈ చెడు యొక్క అన్ని సందర్భములను ప్రత్యక్షపరుచుటకు ఎన్నుకొనలేదు. దాని యొక్క పుట్టుక, దాని వుద్దేశ్యము గూర్చి చెప్పలేదు అయితే దాని యొక్క ఓటమిని గూర్చి బయలుపరిచెను.
పాతనిబంధనలో "సాతాను" లేక "అపవాది" మూడు ప్రత్యేక గుంపులకు సంబంధించినట్లు గోచరించుచున్నాడు:-
1. మానవ సంబంధమైన అపవాదకులు (1 సమూ 29:4; 2.సమూ 19:22; 1రాజు 11:14,23,25; కీర్త 109:6)
2. దేవదూత సంబంధమైన అపవాదకులు (సంఖ్యా 22:22-23; జెక 3:1)
3. దురాత్మ సంబంధమైన అపవాదకులు (1దినవృ 21:1; 1రాజులు 22:21; జెక 13:2)
పాత మరియు కొత్తనిబంధనల మధ్యకాలములోని చివరి దశలో మాత్రమే సర్పమును ఆదికాండం 3వ ఆధ్యాయములోని సైతానుగా గుర్తించడం జరిగింది.(జ్ఞానపుస్తకము 2:23-24; 2.హనోకు 31:3) అంతే కాకుండా రబ్బీయులు తరువాత మాత్రమే దీనిని అంగీకరించారు(sot 9b and sanb
వచనాలు 12-14లో గర్వము ద్వారా దేవదూతలు చేసిన తిరుగుబాటు వివరింపబడినట్లు చూచుచున్నాము. సాతాను యొక్క ప్రత్యేక స్వభావమును. పుట్టుకను మనకు దేవుడు బయలుపరచాలనుకుంటే, ఇది చాలా వంకరమార్గము మరియు సరైన సందర్భము ఇందు చూపించబడుతుంది. మనము ఈ క్రమబద్ధమైన వేదాంతమును గూర్చి కొంచెము మాట్లడు పద్దతిని మనము కాచుకొవాలి సిస్టమేటిక్ తియాలజి వివిధ గ్రంధముల నుండి,రచయితల నుండి, పుస్తకముల నుండి, చిన్న వాక్యభాగాలు, సంచిగ్ధమైన భాగాలు తీసుకొని ఒకదానితో ఒకటి కలిపించు దైవ సంబంధమైన భ్రమల విషయంలో జాగ్రత్త వహించాలి.
**రబ్బీల యూదామతము:-** పర్షియా దేశ దైవత్వము తోను, దురాత్మలకు సంభందించిన ఊహలతోను ప్రభావితం చేయబడిందని ఆల్ఫ్రెడ్ ఈడర్సన్ చెప్పాడు (ద లైఫ్ అండ్ టైమ్ ఆఫ్ జీసస్ ద మెస్సయ్య, సంపుటి 2, అనుబంధం 111 (పే.748-763) మరియు (పే.770-776). ఈ విషయంలో రబ్బీలు సత్యమునకు సరియైన సాక్ష్యము కాదు. యేసు సునగోగు భోదలనుండి విప్లవాత్మకంగా వేరే మార్గమునకు మళ్ళిపోయారు. బహుశా దేవదూతల మధ్యవర్తిత్వము మరియు సీనాయి పర్వతము మీద మోషేకు ధర్మశాస్త్రము ఇచ్చిన విషయాన్ని

వ్యతిరేఖించుట ప్రధాన దూత యెహావాకును, మానవాళికిని శత్రువు అను తలంపు వచ్చి ఉంటుదని నా ఆలోచన, ఇరానుదైత్వము యొక్క రెండు ఉన్నత దేదుళ్ళ (అక్కిమామ్ మరియు బర్మాజా) మంచి మరియు చెడు, మరియు ఈ దైత్వము మితమైన యూదా ద్వైతమైన యెహావా మరియు సాతానులోనికి వృద్ధిచెందింది. పాపము యొక్క వృద్ధి విషయంలో క్రొత్తనిబంధనలో నిజముగా కొనసాగుచున్న ప్రత్యక్షత ఉన్నది, అయితే ఇది రబ్బీల ప్రకటనయంత విశాలము కాదు.దీనికొక మంచి ఉదాహరణ పరలోకములో యుద్ధము. సాతాను పతనము తర్కసంభందగా ఆవశ్యకము కానీ సరియైన వివరణలు ఇవ్వబడలేదు. ఇవ్వబడిన వివరణలు కూడా అప్రమాణిక గ్రంధాలలో మరుగు చేయబడినది. ప్రక 12:4,7,12-13). సాతాను సేవకునిగా పని చేస్తున్నాడు. (మత్త 4:1; లూకా 22:31-32; (కొరి 5:5; 1తిమో 1:20). మన యొక్క ఆశకు ఒక కళ్ళెం వేయాలి. ఇక్కడ వ్యక్తిగత్త శోధనల ఒత్తిడి మరియు పాపము ఉన్నది, అయితే అప్పటికిన దేవుడు ఒకేఒక్కడున్నాడు మానవుడు తనకివ్వబడిన అవకాశములకు స్పండించాలి. రక్షణకు పూర్వము మరియొ తరువాత కూడ ఆత్మీయ యుద్ధమున్నది. విజయము త్రిమేక దేవుని వలన మాత్రమే కలుగుతుంది మరియు నిలిచియుంటుంది. పాపము ఓడించబడుతుంది, తీసివేయబడుతుంది. ఆల్ఫ్రెడ్ ఎడర్షీమ్ (మెస్సియ్యా యేసుయొక్క కాలములు మరియు జీవితము)వ.12, విషయసూచిక 13(పే748-763) మరియు 16(పే770-776) రబ్బీయులు యూదామతం పర్షియన్ డ్యూయలిజమ్ ఆత్మల పరిశీలన వలన తీవ్రప్రభావమునకు గరికాబడినది. ఈ సందర్బంలో రబ్బీలుఅనబడినవారు సత్యాన్వేషణలో మంచి ఒనరుకాదు. యేసు సునగోగు బోధలనుండి తీవ్రముగా వేరుదిశకు మళ్ళించినాడు. దేవదూతలను గూర్చిన రబ్బీయుల అధ్యయనము మరియు సీనాయి కొండపై మోషేకు ధర్మశాస్త్రముఇవ్వడం విషయములో వ్యతిరేకత, యెహొవాకును అతాగుననే మానవాళికిని శత్రువైన ప్రధాన దూత విషయమునకు తలుపు తెరిచినట్లుగా వుందని నేను తలంచుచున్నాను, ఇరానీయుల యొక్క రెండు పెద్ద దేవుళ్ళ(జోరాష్ట్రియన్) సిద్ధాంతమైన డ్యూయలిజమ్. అలిమాన్ మరియు ఓర్మాజ,మంచి చెడు అయిన ఈద్విసిద్ధాంతం యూదుల పరిమిత ద్విసిద్ధాంతమైన యెహొవా మరియు సాతానును గూర్చిన సిద్ధాంతమునకు అభివృద్ధిపరచబడింది.అక్కడ ఖచ్చితమైనటువంటి వృద్ధిచెందిన ప్రత్యక్షత క్రో.నిలో చెడుగా అభివృద్ధి చెందినట్లుగా ఇవ్వబడింది, అయితే రబ్బీలు ప్రకటించినట్లుగా పూర్తిగా వివరించలేదు. పరలోకములో యుద్ధము దీనికి భిన్నమైన మంచి ఉదాహరణ సాతానుయొక్క పతనము న్యాయంగా అవసరం, కాని ప్రత్యేకంగా దాని గురించి ఇవ్వలేదు. అయిననూ ఇవ్వబడినది ప్రపంచ ప్రళయం వంటి ఘోరవిత్తుకు సంబందించిన భాషలో మరుగులో వుంచబడింది.(సి.ఎఫ్ ప్రకటన 12:4,7,12-13) అయినప్పటికిని సాతాను ఓడించబడి, భూమిపైకి పరవాసిగా **"పడద్రోయబడియున్నాడు"** ఇది భవిష్యత్తులో జరుగబోయే సంఘటన, లేఖనము సాతాను పరలోకమునుండి పడద్రోయబడు సరియైన సమయమును నిర్దేశముగా ఇవ్వలేదు. యెషయా 14 మరియు యెహెజ్కేలు 28లో సాతానునుగూర్చి రెండవతరహాలో చర్చించడమైనది. ప్రవచనాత్మకమైన భాగము గర్విష్ఠిషులైన బబులోను మరియు తూరురాజులతో పొల్చబడింది. వారి యొక్క పిపపు అహంకారము సాతానువిగా ప్రభావించినది. (యెష 14:12,15 యెహెజ్కెలు 28:16) ఏమైనప్పటికినీ డెబైమంది పతనమవ్వడము ఆయన చూచియున్నాడు.(లూకా 10:18)పాతనిబంధన అంతటా సాతాను యొక్క అభివృద్ధికనబడుతుంది. నిజానికివాడు సేవకుడైనదూత, అయితే గర్వమును బట్టి దేవునియొక్క శత్రువైనాడు. సంక్లిష్టమైన ఈ మంచి చర్చనీయాంశము పాతనిబంధన వేదాంతశాస్త్రములో ఎ.బి విభజనలోవుంది పై300,306.

**ప్రత్యేక అంశం : పరలోకములో యుద్ధము.**

ఈ యుద్ధము యొక్క తేది నిర్ధారణ విషయంలో విస్తృత చర్చ జరిగింది. యేసు దీనిని లూకా 10:18 మరియు యోహాను 12:31 లో ప్రస్తావించాడు. కాలాన్ని నిర్ధారించడం మాత్రం అతి కష్టమైన విషయం

1. ఆదికాండము 1:1 కి పూర్వము (సృష్టికి పూర్వము)

2. ఆదికాండము 1:1 కి 1:2 కిని మధ్యకాలము (గేప్ సిద్ధాంతము)
3. పాతనిబంధనలో యోబు 1-2 తరువాత (పరలోకంలో సాతాను)
4. పాతనిబంధనలో 1రాజు 22:21 తరువాత (పరలోకంలో సాతాను సభలో సాతాను)
5. పాతనిబంధనలో యెషయా 14:12 లో వలె యెహె 28:15 మరియు 2 హనోకు 29:4 తూర్పుదేశపు రాజులు నిందింపబడిరి.
6. క్రొత్తనిబంధనలో యేసు శోదింపబడిన తరువాత (మత్తయి 4)
7. క్రొత్తనిబంధనలో 70 మంది పెద్దల పరిచర్య తరువాత (సాతాను పతన్నాను చూచెను లూకా 10:18)
8. క్రొత్తనిబంధనలో యేసు విజయోత్సాహముతో యెరుషలేము పట్టణ ప్రవేశం చేసిన తరువాత (యోహాను 12:31)
9. క్రొత్తనిబంధనలో యేసు పునరుత్తానము మరియు ఆరోహణము తరువాత (ఎఫె 4:8; కొలో 2:15).

ఈ యుద్ధాన్ని దేవునికిని మరియు సాతాను సమూహమునకు మధ్య జరుగు నిత్య పోరాటముగా చూడవలెను. ఈ పోరాటము ఖడ్గమృగము దాని సమూహము ఓడింపబడినపుడు అంతమౌతుంది 20వ అధ్యాయములో అది తీసివేయబడుట మరియు తొలగింపబడుట జరిగింది.

**12:32 "నేను పైకెత్తబడినట్లుయితే"** ఇది మూడవతరగతి షరతులతో కూడిన వాక్యము దీని భావము శక్తిగలిగినకార్యము. ఈ సందర్బము ఈ అర్ధమివ్వవచ్చును 1.పైకెత్తబడెను (3:14), 2.సిలువవేయబడుట (అ.కా 2:33; 5:31) లేక ఉన్నతముగా హెచ్చింపబడుట (ఫిలే 2:9) ఇది అనేకవిదాలైన వివరణాత్మకమైన సందర్బములులైన యోహాను సువార్త గుణశీల విశిష్టితలు కలిగియున్నది.

**"మనుష్యులనందరిని నా యొద్దకు ఆకర్షించుదును"** యిర్మియా 31:3లోని ఇశ్రాయేలియులకొరకు యెహోవా ప్రేమనిబంధనకు ఉదాహరణయై వుండవచ్చును ఇది క్రొత్తనిబంధనకు సంభందించిన వాక్య భాగము అయివుండును.(యిర్మి 31:31-34) దేవుడు ప్రజలను తన ప్రేమవలన ప్రేమకొరకై కార్యముల కొఱకై లాలించుచున్నాడు.ఇదే అలంకార సంబంధమైన ఈ పద్ధతిని యోహాను 6:44 లోను వాడియున్నాడు దానిని 6:45లోను వాడియున్నాడు దానిని 6:65లో వివరించియున్నాడు. ఇక్కడ "అందరూ" సార్వత్రికమైన ఆహ్వానము మరియు విమోచనవాగ్దానము.

ఈ వాక్యములో ప్రాముఖ్యమైన విభేదము ఉన్నాది. "అందరూ" అనేది పులింగమైయుండవచ్చు పురాతనగ్రీకు

**12:34 "జనసమూహము ఆయనతో అనిరి.... క్రీస్తుతో నిత్యముండుననిరి"** ఇది కీర్తన 89కి ఉదాహరణ కావచ్చు పాతనిబంధన మెస్సయ్య ఒక్క పర్యాయము వచ్చుననియు పాలస్తీనా సంభందమైన ప్రపంచ శాంతిని స్థాపించుననియు పాతనిబంధన చెప్పుచున్నది.

**12:35 "వెలుగుమీకు ఉండగనే నడువుడి"** ఇది అలంకారముగా వాడుటకు ఉపయోగించుకున్న పదము "నడువుడి" ఇది ప్రస్తుతకాలపు జరుగుటకై ఆదేశము అదేమనగా యేసునందు విశ్వాసముంచుచూ ఆయనతో సంబధము కొనసాగించుచూ యుండవలెనని సూచించుట ప్రాధమిక నిర్ణయము మాత్రమేకాదు (వచనం 44-46)

**12:36 "ఈ అంశము యేసు లోకము యొక్క వెలుగైయున్నట్లుగా యోహానులో మరల మరల నొక్కి చెప్పబడింది"** (1:4,5,7,8,9; 3:19,20,21; 8:12; 9:5; 11:9,10; 12:35,46) చీకటి మరియు వెలుగు కూడా విభేదాలతోనున్న ఆత్మీయ వాస్తవాలుగా మృతసముద్రపు వ్రాత ప్రతులలో ఉన్నది.

ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 12:36బి-43.

**37.యేసు ఈ మాటలు చెప్పి వెళ్ళి వారికికనబడకుండ దాగియుండెను, ఆయనవారి యెదుట యిన్ని సూచక క్రియలు చేసినను వారాయన యందు విశ్వాసముంచరైరి. 38. ప్రభువా, మా వర్తమానము నమ్మినవాడెవడు? ప్రభువు యొక్క బాహువు ఎవనికి బయలుపరుచబడెను? 39. అని ప్రవక్తయైన యేషయా చెప్పిన వాక్యము నెరవేరునట్లు ఇది జరిగెను.। 40. ఇందుచేత వారు నమ్మలేక పోయిరి, ఏలయనగా-వారు కన్నులతో చూచి హృదయముతో గ్రహించి మనస్సు మార్చుకొని నావలన స్వస్థపరచబడకుండునట్లు ఆయన వారి కన్నులకు అంధత్వము కలుగజేసి వారి హృదయము కఠినపరిచెను అని యోషయా మరియొక చోట చెప్పెను.। 41. యెషయా ఆయన మహిమను చూచినందున ఆయనను గూర్చి ఈ మాటలు చెప్పెను.। 42. అయినను అధికారులలో కూడా అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి గాని, సమాజములోనుండి వెలివేయబడుదు రేమోయని పరిసయ్యులకు భయపడి వారు ఒప్పుకొనలేదు.। 43. వారు దేవుని మెప్పుకంటే మనుష్యుల మెప్పును ఎక్కువగా అపేక్షించిరి.**

**12:38 "యెషయా ప్రవక్త యొక్క మాట"** యెషయా 53:1 లో ఉన్న శ్రమ సేవకుని భాగమునుండి ఇది ఉదహరించబడినది

**12:39 " ఈ కారణమును బట్టి వారు నమ్మలేదు"** ఇది అసంపూర్ణ మధ్యస్థ స్థాయిని సూచించినది మరియు ప్రస్తుత కాలపు ఆదేశము. వారు యేసుతో విశ్వాసమందు సంబంధము కలిగియుండి దాని కొనసాగించుటకు సాధ్యపరచుకోలేకపోయారు. ఆయన ఆశ్యర్యకార్యములు వారిని ఆకర్షించాయి. గాని రక్షణ కవసరమగు విశ్వాసమలోనికి నడిపించ లేకపోయినవి.

**"గనుక యెషయా మరలా చెప్పెను"** యెషయా 6:10; 43:8 యెషయా ద్వారా దేవుని సందేశము పట్ల యూదుల హృదయ కాఠిన్యమును వివరించియున్నది(యిర్మి 5:21; యెహె 12:2; ద్వి 29:2-4)

**12:40 "హృదయం" ప్రత్యేక అంశము చూడుము**

**హృదయం : ప్రత్యేక అంశము**

గ్రీకు వాడుక పదము కార్డియా (Cordio) సెప్టాజింటులోను కొ.ని వాడబడినది. ఇది హెబ్రీ పదము. lob ను ప్రతిబంబిస్తుంది. ఇది అనేక విధాలుగా వాడబడింది (Bauer, Arndf, Gingrich, and Danker, A greek`english Lexicon,pp 403-404)

1. భౌతికమైన జీవితమునకు కేంద్రము, వ్యక్తికి పాదృశ్యము. (అ.కా 14:17; 11కొరి 3:2-3 యాకో 5:5)

2. ఆత్మీయ, (నైతిక) జీవతమునకు కేంద్రము
   ఎ. దేవుడు హృదయమును ఎరిగియున్నాడు ( లూకా 16:15; రోమా 8:27; 1కొరి 14:25; 1థెస్స 2:4 ప్రక 2:23)
   బి. మానవాళి ఆత్మీయ జీవతమునకు వాడిబడియున్నది ( మత్త 15:18-19, 18:35; రోమా 6:17 1తిమో 1:5 2తిమో 2:22; 1పేతు 1:22)

3. ఆలోచనా జీవితము యొక్క కేంద్రము (మత్త 13:15; 24:48; అ.కా 7:23; 16:14; 28:27; రోమా 1:21; 10:6; 16:18; 2కొరి 4:6; ఎఫ్ 1:18; 4:18; యాకో 1:26; 2పేతు 1:19; ప్రక 28:7; హృదయము మనస్సుతో సరిసమానమైనది 2కొరి 3:14-15 మరియు ఫిలేమో 4:7లో 4. ఇచ్ఛయొక్క కేంద్రము (యిష్ఠము అ.కా 5:4; 11:23; 1కొరి 4:5; 7:37; 2కొరి 9:7)

5. ఉద్రేకములకు కేంద్రము (మత్త 5:28; అ.కా 2:26,37; 7:54; 21:13; రోమా 1:24; 2కొరి 2o4; 7:3; ఎఫెస్సీ 6:22; ఫిలే 1:7)

6. ఆత్మచర్యయొక్క ప్రాముఖ్యమైన స్థలము (రోమా 5:5; 2కొరి 1:22; గల 4:6; క్రీస్తు మన హృదయంలోనున్నాడు ఎఫె 3:17)

7. హృదయము వ్యక్తిని సంపూర్ణముగా చూచించుటకు సాదృశ్యముగా ఉన్నాది. (మత్త 22:37 ద్వితీ 6:5 చూపిస్తుంది) ఆలోచనలు, ఉద్దేశ్యములు, చర్యలు యొక్క వైఖరి హృదయము యొక్క పూర్తి స్వతంత్రత విధానమును బయలుపరచును పాతనిబంధన కొన్నిముఖ్యమైన సందర్భములను వాడియున్నది.

ఎ. ఆది 6:6; 8:21 "దేవుడు హృదయమందు సంతాపపడెను" (హోషేయా 11:8-9 కూడా ఇవ్వబడింది)

బి. ద్వితీ 4:29; 6:5 " మీ హృదయమంతటితో మీ మనస్సంతటితో"

సి. ద్వితీ 10:16 "సున్నతిచేయబడని హృదయము మరియు రోమా 2:29

డి. యెహెజ్కేలు 18:31-32 "నూతనహృదయము"

ఇ. యెహెజ్కేలు 36:26 "నూతనహృదయము రాతి హృదయము

**12:41 "యెషయా ఆయన మహిమను చూచినందున ఆయనను గూర్చి ఈ మాటలు చెప్పెను"** పాతనిబంధన ప్రవక్తలు మెస్సియాను గూర్చి చేసిన ఒక ప్రకటన. (లూకా 24:27; 1:14) లో మహిమను గూర్చిన వివరణ చూడండి)

**12:42 "అధికారులలో నుండి అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి"** యేసు సందేశము ఫలములుఫలించినది (వ.11; అ.కా 6:7; 2:23లో ప్రత్యేక అంశము చూడండి)

**"వారు ఆయనను ఒప్పుకొనలేదు"** 9:22లో ఒప్పుకోలు ప్రత్యేక నోట్సు చూడండి.

**"సమాజములో వెలివేయబడుదుమేమోయని వారు భయపడిరి"**

**12:43** నిజమైన విశ్వాసము బహీనము మరియు భయముతోనుండును యోహాను సువార్త నమ్మకమును అనేక భావములతో వాడియున్నది (ఫిస్టియో) ప్రాధమిక ఆకర్షణనుండి ఉద్రేక పూర్వకమైన రక్షణకవసరమగు నిజమైన రక్షణ.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 12:44-50.**

**44. అంతట యేసు బిగ్గరగా ఇట్లనెను-నా యందు విశ్వాసముంచువాడు నా యందు కాదు నన్ను పంపిన వాని యందే విశ్వాసముంచుచున్నాడు.। 45. నన్ను చూచువాడు నన్ను పంపినవానినే చూచుచున్నాడు.। 46. నా యందు విశ్వాసముంచు ప్రతివాడు చీకటిలో నిలిచియుండకుండనట్లు నేను ఈ లోకమునకు వెలుగుగా వచ్చియున్నాను.। 47. ఎవడైనను నా మాటలు వినియు వాటిని గైకొనకుండిన యెడల నేనతనికి తీర్పుతీర్చును; నేను లోకమునకు తీర్పు తీర్చుటకు రాలేదు గాని లోకమును రక్షించుటకే వచ్చితిని.। 48. నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును.। 49. ఏలయనగా నా అంతట నేనే మాటలాడలేదు; నేను ఏమనవలెనో యేమి మాటలాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన తండ్రియే నాకాజ్ఞ యిచ్చియున్నాడు.। 50. మరియు ఆయన ఆజ్ఞ నిత్యజీవమని నేనెరుగుదును గనుక నేను చెప్పు సంగతులను తండ్రి నాతో చెప్పిన ప్రకారము చెప్పుచున్నాననెను.**

**12:44 "నా యందు విశ్వాసముంచువాడు నా యందు కాక నన్ను పంపినన వాని యందు విశ్వాసముంచుచున్నాడు"** విశ్వాసము యొక్క గమ్యం చివరికి తండ్రియందుంచుటయే(1కొరి 15:25-27) ఇది మరలా మరలా అంశం ( మత్త 10:40; 5:24) కుమారుని ఎరిగియుండుట తండ్రిని ఎరిగియుండుటయే(1యోహా 5:10-12)

**12:47 "ఎవడైనను నా మాటలు వినియు వాటిని గైకొనకుండిన యెడల"** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. ఇది బలవత్తురమైన కార్యమును గూర్చి మాట్లాడుచున్నది. కొనసాగించుచునేయున్న విధేయత విశ్వాసమువలన కొనసాగించుచునేయున్న వ్యక్తిగత సంబంధము ఉన్నదనుటకు గుర్తు నిశ్చయత అనునది విధేయత, స్థిరత్వముతో కూడిన మారిన, మారుచున్నా జీవితంపై ఆధారపడియున్నాది.

**12:47-48 "నేను లోకమునకు తీర్పు తీర్చుటకు రాలేదుగాని లోకమును రక్షించుటకు వచ్చియున్నాను"** యేసు ప్రధానంగా లోకమును విమోచించుటకు వచ్చియున్నాడు, కాని ఆయన రాక యొక్క అసలు నిజము మానవాళిని నిర్ణయించుకొనుటకు బలవంతపరచుచున్నది. వారు ఆయనను తృణీకరించుట వలన, తమ్మును తాము తీర్పుకొనుచున్నారు.(యోహా 3:17-21)

**12:49-50** యేసు దేవుని అధికారముతో మాట్లాడుచున్నాడు గానీ, తన అధికారముతో కాదు.

**చర్చించుకోను ప్రశ్నలు :**

ఇది ఒక అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైవిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు.
ఈ చర్చించుకోను పుస్తకంలోను ఈ భాగములోని ముఖ్యవిషయాలను గురించి ఆలోచించుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచనలు ఇచ్చుటకై గాని ఇవే ఆలోచనలు కావు.

1. ఎందుకు మరియ "లాజరు సహెూదరి" యేసు పాదములను అభిషేకించెను?
2. ఎందుకు మత్తయి, మార్కు మరియు యోహాను ఈ సంఘటన వ్రాయడంలో వారు కొంచెం భిన్నంగా వున్నారు?
3. ఈత కొమ్మలతో జనసమూహాము యేసుని కలుసుకోవడంలో ఏమి గుర్తించగలము 118 కీర్తన నుండి దానిని ఉదాహరింపుము ?
4. యెందుకు యేసు ఆయనతో మాట్లడవలసినది వారి వలన కదిలించబడినాడు?
5. యెందుకు యేసు ప్రాణములో లోతుగా వేదన చెందినాడు (వి 27)?
6. యెందుకు యోహాను "విశ్వాసము"ను అనేక సందర్బాలలో వాడినాడు వివరింపుము?

## యోహాను - 13

ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి |
|---|---|---|---|---|
| శిష్యుల పాదములను కడుగుట | యజమానుడు సేవకుడుగా వచ్చుట | చివరి భోజనం | యేసు తన శిష్యుల పాదములను కడుగుట | పాదములను కడుగుట |
| 13:1-11 | 13:1-11 | 13:1-11 | 13:1<br>13:2-6 | 13:1<br>13:2-5<br>13:6-11 |
| | | | 13:7<br>13:8ఎ<br>13:8బి<br>13:9<br>13:10-11 | |
| | మనము కూడా సేవించాలి | | | |
| 13:12-20 | 13:12-20 | 13:12-20 | 13:12-17<br>13:18-20 | 13:12-16<br>13:17-20 |
| యేసు తాను అప్పగింపబడుటను ముందుగా చెప్పుట | | | యేసు తాను అప్పగింపబడుటను ముందుగా చెప్పుట | యూదా ద్రోహమును గూర్చి ముందుగా చెప్పుట |
| 13:12-30 | | 13:12-30 | 13:21<br>13:22-24<br>13:25<br>13:26-29<br>13:30 | 13:21-20 |
| క్రొత్త ఆజ్ఞ | క్రొత్త ఆజ్ఞ | | క్రొత్త ఆజ్ఞ | వీడ్కోలు మాటలు |
| 13:31-35 | 13:31-35 | 13:31-35 | 13:31-35 | 13:31-35 |
| పేతురు నేనెరుగనని అబద్ధమాడునని ముందుగానే చెప్పుట | యేసు పేతురు అబద్ధమాడునని ముందుగానే చెప్పుట | | యేసు పేతురు అబద్ధమాడునని ముందుగానే చెప్పుట | |
| 13:36-38 | 13:36-38 | 13:36-38 | 13:36ఎ<br>13:36బి<br>13:37<br>13:38 | 13:36-38 |

**పఠనా చక్రము మూడు (పే.7 చూడుము)**

పేరాగ్రాఫ్ పరిదిలో అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుట

ఇది ఒక అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైబిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు.

ఒకే పర్యాయములో అధ్యాయము మొత్తము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను ఐదు ఆధునిక తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగాలుగా విభజంచుట అసలు రచయిత ఉద్దేశ్యమును తెలుసుకొనుటకు ఆధారమైయున్నది. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నాది.

1. పేరాగ్రాఫ్ ఒకటి
2. పేరాగ్రాఫ్ రెండు
3. పేరాగ్రాఫ్ మూడు
4. మొదలగునవి

**13:1-18 వచనములకు కాలనుగుణ ఆలోచనలు**

ఎ. యోహాను ప్రభువు భోజనమును గూర్చి (సమదృక్పద) మిగిలిన మూడు సువార్తలలో వలె గ్రందస్థము చేయలేదు. ఆ రాత్రి మేడ గదిలో సంభాషణ మాత్రమే లిఖించినాడు (13-17 అధ్యాయములు) కొందరు విడిచిపెట్టిన అంశము ఆదిమ సంఘము సంస్కారకార్యములకు విషయములో ఎదుగుదలను తక్కువ చేయడం బహిరంగాముగా జరగడం గమనించారు. యెహాను ఎప్పుడును యేసు బాప్తిస్మము లేక ప్రభు భోజనమును గూర్చి నొక్కి చెప్పలేదు.

బి. యోహాను13 యొక్క చారిత్రకమైన అమరిక లూకా 22:24లో చూడగలము. శిష్యులు ఇంకనూ ఎవరు గొప్పవాడు అనే దాని మీద వాదించుకుంటున్నారు.

సి. 13-17 అధ్యాయములు యొక్క భౌతికమైన అమరిక యెరుషలేములోని మేడగది, యోహాను మార్కు ఇల్లు అయ్యింటుంది, ఆ రాత్రి యేసు యూదా చేత అప్పగింపబడినాడు.

డి. అక్కడ యేసు పాదాలు కడగడంలో రెండు ముఖ్య ఉద్దేశ్యములు ఉన్నవి.

1. 6-10 వచనములు సిలువ మీద మన పక్షముగా ఆయన చేయబోవు కార్యము యొక్క ఛాయ.
2. 12-20 వచనములు దీనత్వంనకు సంబందించిన పాఠము. (లూకా 22:24 వెలుగులో)

ఇ. యోహాను సువార్త 12వ అధ్యాయము యేసు సూచనక్రియలతో ముగుస్తుంది. 13వ అధ్యాయము చివరి శ్రమల వారముతో ప్రారంభమౌతుంది.

ఎఫ్. ప్రత్యేకముగా ఉండుటకు: మక్కా బీయుల కాలంలో తెగ వృద్ధిచెందింది. (అత్యదికముగా అంగీకారము పొందిన ఆలోచన)

జి. విభజించుటకు: ఇక్కడ వాడబడిన హెబ్రీ మూల పదానికి మరియొక్క భావము.

హెచ్.పర్షియాదేశస్తుడు. ఇక్కడ వాడిబడిన అరామిక మూల పదానికి మరియొక భావము, పరిసయ్యుల కొన్ని సిద్ధాంతాలు జొరాష్ట్రియనుల దైవత్వ సిద్ధాంతానికి సమమైనవిగా ఉన్నవి.

ఇవి మక్కాబీయుల కాలంలో హిసిదీము (విస్వాసము గలవారు) అను తెగనుండి వచ్చినవారు ఎస్సెనీయుల వంటి అనేక ఇతరతెగలు అంతిమాక్రియ వాడైన 4వ ఎఫిపనేసుకు వ్యతిరేఖంగా వారి ముఖ్యమైన సిద్ధాంతాలు.

ఎ. **రాబోవు మెస్సయ్య యందు విశ్వాసముంచుట,**ఇది కాలములో వ్రాయబడిన యూదుల అప్రమాణిక గ్రంథమైన హనోకు ద్వారా కలిగిన ఆలోచన.

బి. **దేవుడు ప్రతిదిన జీవితంలో ప్రమేయాన్ని కలిగియుండుట.** ఇది సద్దూకయ్యులు ప్రత్యక్షముగా వ్యతిరేఖంచినది. అనేక పరిసయ్యుల సిద్ధాంతాలు వేదాంత పరంగా సద్దూకయ్యుల సిద్ధాంతాలకు వ్యతిరేకము.

సి. మరణించిన పిదప నిత్యజీవము అనుభవించుట, నిందలపాలగుటయనునది **ఈ లోకములో జీవించిన జీవితం పై ఆధారపడియుంటుంది.** (దాని 12:2).

డి. **పాతనిబంధన గ్రంథము యొక్క మరియు (లూల్మూద్) యొక్క అధికారము.** వారి పాతనిబంధన గ్రంథమందలి ఆజ్ఞలు.

**వాక్యము మరియు వాక్యద్యానము:**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 13:1-11.**

**1. తాను ఈ లోకము నుండి తండ్రి యొద్దకు వెళ్ళవలసిన గడియ వచ్చెనని యేసు పస్కా పండుగకు ముందే యెరిగినవాడై, లోకములోనున్న తన వారిని ప్రేమించి, వారిని అంతము వరకు ప్రేమించెను.। 2.వారు భోజనము చేయుచుండగా ఆయనను అప్పగింపవలెనని సీయోను కుమారుడగు ఇస్కరియోతు యూదా హృదయములో అవవాది ఇంతకు ముందు అలోచన పుట్టించి యుండెను గనుక.। 3.తండ్రి తన చేతికి సమస్తము అప్పగించెననియు,తాను దేవుని యొద్ద నుండి బయలుదేరి వచ్చెననియు, దేవుని యొద్దకు వెళ్ళవలసి యున్నదనియు యేసు ఎరిగి.। 4.భోజన పంక్తిలో నుండి లేచి తన పై వస్త్రము అవతల పెట్టివేసి, యొక్క తువాలు తీసుకొని నడుమునకు కట్టుకొనెను.। 5.అంతట పళ్ళెములో నీళ్ళుపోసి శిష్యులపాదములు కడుగుటకును,తాను కట్టుకొనియున్న తువాలుతో తుడుచుటకును మొదలు పెట్టెను.। 6.ఇట్లు చేయుచూ ఆయన సీయోను పేతురునొద్దకు వచ్చినప్పుడు అతడు-ప్రభువా,నీవు నీ పాదములు కడుగుదువా? అని ఆయనతో అనెను.। 7. అందుకు యేసు-నేను చేయుచున్నది ఇప్పుడు నీకు తెలియదు గాని యిక మీదట తెలిసికొందువని అతనితో చెప్పగా.। 8.పేతురు-నీవెన్నడును నా పాదములు కడుగరాదని ఆయనతో అనెను. అందుకు యేసు-నేను నిన్ను కడుగని యెడల నాతో నీకు పాలు లేదనెను.। 9.సీమోను పేతురు-ప్రభువా, నా పాదములు మాత్రమే గాక నా చేతులు నా తల కూడ కడుగమని ఆయనతో చెప్పెను.। 10. యేసు అతని చూచి-సాన్నము చేసినవాడు పాదములు తప్ప మరేమియూ కడుగకొననక్కరలేదు, అతడు కేవలము పవిత్రుడయ్యెను. మీరును ప్రవితులు కాని మీలో అందరు పవిత్రులు కావలెను.। 11.తన్ను అప్పగించువానిని ఎరిగెను గనుక-మీలో అందరు పవిత్రులు కారని ఆయన చెప్పెను.**

**13:1 "పస్కాపండుగకు ముందు"** యోహాను మరియు మిగిలిన మూడు సువార్తలు ఇది పస్కాభోజనమునకు ముందురోజో లేక పస్కాభోజనంరోజో అనే దాని మీద ఏకీభవించుట లేదు. వారివురూ గురువారం భోజనం అని శుక్రవారం సిలువవేయబడుట అని లిఖించినారు.(19:31; మార్కు 15:43; లూకా 23:54) ఈ పస్కాభోజనము ఇశ్రాయేలీయుల ఐగుప్తు విడుదలకు జ్ఞాపకార్థముగానున్నది. (నిర్గ 12) యోహాను ఇది క్రమముగా ఎప్పుడూ తీసుకొనే పస్కాభోజనమునకు ముందురోజుని యోహాను ధృవపరచుచున్నాడు. (18:28; 19:14;31;42).

**"లోకములో ఉన్న తన వారిని ప్రేమించెను"**యోహాను లోకమును (kosmos) వివిధ రకములైన అర్థములలో ఉపయోగించుచున్నాడు 1.భూ గోళము (1:10; 11:19; 16:21; 17:5,11,24; 21:25); 2.మానవాళి (3:16; 7:4; 11:27; 12:19; 14:22; 18:20,37); మరియు 3.తిరుగుబాటు చేసిన మానవాళి ( 1:10,29; 3:16-21; 4:42; 6:33; 7:7; 9:39; 12:31; 15:18; 17:25)

**"తాను ఈ లోకమునుండి తండ్రి యొద్దకు వెళ్ళువలసిన ఘడియ వచ్చెనని యేసు యెరిగినవాడై."** ఇది పే.3వలె ఏరఫెక్ట్ యాక్టివ్ పారిఫిపుల్. యేసు దేవునితో తనకున్న ప్రత్యేకమైన సంభందాన్ని కనీసం తన 12వ ఏట నుండి ఎరిగియున్నాడు. (లూకా 2:41-51) 12:20 నుండి కనిపించే గ్రీకుల రాక యేసు యొక్క మరణం మరియు మహిమ ఏర్పబడు ఘడియ వచ్చియుండుటను చూపించుచున్నది. (2:4; 12:23,27; 17:1).

యోహాను సువార్త హెచ్చు,తగ్గులను చూపించు ద్వెత్వమును నొక్కి చెప్పుటను కొనసాగించుచున్నది, పైన క్రింద (వ.3). యేసు తండ్రి వలన పంపబడెను (8:42) మరియు ఆయన తన తండ్రి వద్దకు తిరిగి వెళ్ళును. సమర్పక్షద సువార్తలు సమాంతరంగా కన్పించు ద్వెత్వమును (దేవుని రాజ్యము వచ్చేయున్నది, రాబోవుచున్నది)ను ఉదహరించచున్నాను. ఆధునిక చదువరులు సువార్తల రచయితలను అడుగవలసిన అనేక ప్రశ్నాలు ఉన్నాయి. అయితే ఎప్పుడు ఇదంతయు చెప్పబడి, మరియు చేయబడి ఉండునో అప్పుడు ఈ రచన ప్రపంచము యొక్క అంగీకారమైన ఉద్దేశ్యము బహిర్గతము చేయబడుతుంది.

1. దేవుడు ఒక్కడే
2. దేవుని ప్రత్యేక సృష్టియైన మానవుడు పాపములోను, తిరుగుబాటులోను పడిపోయినాడు.
3. దేవుడు ఒక విమోచకుని పంపించియున్నాడు.
4. మానవాళి విశ్వాసము ద్వారాను, మారుమనస్సు పొందుట ద్వారాను, విధేయతచూపుట ద్వారాను, మరియు స్థిరముగా ఆయనలో

**13:2 "భోజనము చేయుచుండగా"** ఈ అంశము మీద వివిధ వ్రాతప్రతులు బేధము కలవు ఇది ఈ విధముగా అర్ధమిచ్చు వుండవచ్చు.

1. భోజనమైన పిమ్మట.
2. మొదటి గిన్నె యొక్క ఆశీర్వాదము తరువాత అప్పుడు చేతులు కడుగుకొనే చర్య అవసరమగునప్పుడు లేక
3. మూడవ గిన్నె యొక్క ఆశీర్వాదము తరువాత.

**ప్రత్యేక అంశము మొదటి శతాబ్ధములో పస్కా ఆరాధన క్రమము** (నిర్గ 12)

ఎ. ప్రార్ధన
బి. ద్రాక్షరసపు గిన్నె
సి. అతిద్యమిచ్చు వాని వలన చేతులు కడుగబడుటయు అందరికి ఆ గిన్నె కొనసాగించుట.
డి. చేదు చిరక (చేదు మొక్కలు ముంచబడిన జావ).
ఇ. గొర్రెపిల్ల మరియు ముఖ్యఆహారము.
ఎఫ్. ప్రార్ధన మరియు రెండవ సారి చేదు చిరక.
జి. కీర్తన 113-114 హల్లేలూయ యొక్క మొదటి భాగము యొక్క పాట మరియు ప్రార్ధన.
హెచ్. చేతులు కడుగు కొనిన తరువాత నాయకుడు ప్రతి వారికి ఆహరపు ముక్క ఇచ్చును.
ఐ. అందరూ నిండువరకు తిందురు; గొర్రెపిల్ల యొక్క ముక్కతో ముగింతురు.
జె. చేతులు కడుగు కొనిన తరువాత మూడవసారి ద్రాక్షరసపు గిన్ని తీసుకొందురు.
కె. కీర్తన 115-118 హల్లేలూయ యొక్క రెండవ భాగము పాడుచుందురు.
ఎల్. నాలుగవ ద్రాక్ష గిన్నె అందుకొందురు.

**" యూదా ఇస్కరియోతు హృదయములోనికి సాతాను ఇది వరకే ప్రవేశించియున్నాడు"** ఇది సంపూర్ణ కర్మిణి ప్రయోగము యేసుకు యూదా గురించి ముందు నుండి తెలుసు. (6:70) దుష్టుడు యూదాను చాలా కాలమునుండి శోధించుచున్నాడు (వ 72) ప్రత్యేక అంశముకై 12:10 హృదయం చూడిడి. యూదా గూర్చి పూర్తి సమాచారం 18:1 లో చూడండి.

**13:3 "తండ్రి తన చేతికి అన్ని విషయములు అప్పగించియున్నాడని యేసు యెరిగియుండెను"** ఇది పర్ఫక్ట్ యాక్టివ్ ఇండికేటివ్. క్రియ 1వ వచనములో వలె. జరుగుచున్న కార్యమును తెలియజేముచున్నా (3:35; 17:2; 28:18). తండ్రి "అన్ని విషయములు" యేసుకు సిలువ శ్రమకు ముందే ఇచ్చినాడు. అవి అన్నియు ఆయన విధేయతకు బహుమతిగా తన అధినమందుండునట్లుగా ఇవ్వలేదు, కానీ ఆయన ఎవరైయున్నాడో అందుకు

ఇవ్వబడింది. ఆయన ఎవరైయున్నాడో ఎరిగినవాడై, తమలో ఎవరు గొప్పవారు అనే దాని మీద వాదులాడుకున్న వారి పాదములు కడిగినాడు!

**13:4 "భోజన పంక్తిలో నుండి లేచి"** వారు తమ ఎడమ మోచేతి మీద అనుకొనిన వారై కాళ్ళను వారి వెనుక పెట్టికొందురు ఆసనములపై కూర్చొనకయుండిరి.

**"తన వస్త్రములను ప్రక్కన పెట్టి"** యేసు తన వస్త్రమును తీసియుంచుటకు బహువచనము వడబడింది.(19:23; అ.కా 8:16 10:11,15,17,18 ఆయన తన ప్రాణమును పెట్టియున్నాడు అనుటకు యేసు అదే క్రియను వాడుట గమనించవలసిన విషయము.37). ఇది దినత్వము అను అంశముపై పాఠము చెప్పుటకంటే పాదములు కడుగుట ముఖ్యము అని చూపుటకైయున్నది.(6-10)

**13:5 "శిష్యులు పాదములు కడిగియున్నాడు"** ఇది గ్రీకు పదము శరీరభాగములను కడుగుటకు మాత్రమే వాడబడియున్నది.10వ వచనంలో ఉన్నమాట మొత్తం స్నానం కొరకు వాడబడియున్నది. పాదములు కడుగుట బానిస యొక్క పని. కనీసం రబ్బీలు కూడా వారి శిష్యులు నుండి ఇది కోనరు. యేసు,తన యొక్క దైవత్వము తెలుసుకున్నవాడు అయిననూ మత్సరం, కోరికలు కలిగిన శిష్యులు అయిన వీరి పాదములు కడుగుటకు యిష్టపడ్డాడు.

**13:6** పేతురు ప్రశ్నతో యేసు వంగియుండులను సున్నితమైన మాటలతో తిరస్కరించుచున్నాడు. పేతురు తరచూ తలచేవాడు యేసు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో తనకు తెలుసు అనుకునేవాడు.(మత్త 16:22).

**13:7** అపోస్తలలు అయినవారు, యేసుతో నున్నవారే ఎప్పుడూ యేసు పనులను బోధలను అర్థంచేసుకోలేక

**13:8 "నా యొక్క పాదములు కడుగవద్దు"** ఇది బలమైన గట్టి వ్యతిరేకమైన పదము దీని భావము ఏమనగా ఎట్టి పరిస్థితులలోను నా పాదములు కడుగవద్దు.

**"నేను నిన్ను కడుగనియెడల, నాతో నీకు పాలులేదు"** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము ఈ వచనం ఆచారణాత్మక పాఠ్యాంశము కంటే ఇక్కడ విషేషమైన కార్యము జరుగుతుంది. వచనం 6-10 పాపమును క్షమించుటలో సిలువ మీది యేసు చేసిన కార్యమునకు సంబంధించి ఉన్నది.

ఈ వాక్యము పాతనిబంధన "స్వాస్థము" అను పదమునకు సంబంధించి ప్రతి ఫలించి యుంటుంది. ద్వితీ 12:12; 2సమూ 20:1; 1రాజు 12:12).

**13:9 గ్రీకు "వ్యతిరేక పదము"** "కాదు" అన్న పదము ఆజ్ఞను సూచించుచున్నది.

**13:10 "కడుగబడిన వాడు"** యేసు విమోచన యొక్క సాదృశ్యమును గూర్చి మాట్లాడుచున్నాడు. పేతురు కడుగబడియున్నాడు (15:3) కాని మారు మనస్సు పొందుచూ యుండుట అవసరము (యోహా 1:9) సహవాసం సన్నిహితముగా కలిగియుండుట అవసరము. మరియెక సందర్భానుసారమైన అవకాశము యేసు యూదా అప్పగించుటను గూర్చి మాట్లాడుట (11,18) కావున శరీరస్నానము సాదృశ్యంగా ఉన్నా 1.పేతురు శరీరము లేక 2.అపోస్తలలు గుంపును సూచిస్తుంది.

**13:11** ఈ వచనమును అర్థభాగం కలుగ కుండా వుంచి రచయిత యొక్క వ్యాఖ్యనముగా ప్రస్తావించుచున్నాడు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 13:12-20.**

**12. వారి పాదములు కడిగి తనపై వస్త్రము వేసికొనిన తరువాత, ఆయన మరల కూర్చుండి-నేను మీకు చేసిన పని మీకు తెలిసిందా? 13. భోదకుడనియు ప్రభువనియు మీరు నన్ను పిలుచుచున్నారు. నేను భోదకుడను ప్రభువును గనుక మీరిట్లు పిలుచుట న్యాయమే.। 14.కాబట్టి ప్రభువును భోదకుడైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములను ఒకరు కడుగ వలసినదే.। 15. నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని.। 16.దాసుడు మజమాని కంటే గొప్పవాడు కాడు, పంపబడినవాడు తన్ను పంపినవాని కంటే గొప్పవాడు కాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.।**

**17. ఈ సంగతులు మీరు ఎరుగుదురు గనుక వీటిని చేసినయెడల మీరు ధన్యులగుదురు.। 18. మిమ్ములు అందరిని గూర్చి నేను చెప్పలేదు; నేను ఏర్పరచుకొనిన వారిని ఎరుగుదును గాని నాతో కూడ భోజనము చేయువాడు నాకు విరోధముగా తన మడమయెత్తెను అను లేఖనము నెరవేరుటకై యీలాగు జరుగును.। 19. జరిగినప్పుడు నేనే ఆయననని మీరు నమ్మునట్లు అది జరుగక మునుపు మీతో చెప్పుచున్నాను.। 20. నేనెవని పంపుదునో వాని చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనువాడగును; నన్ను చేర్చుకొనువాడు నన్ను పంపినవానిని చేర్చుకొనువాడగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో అనెను.**

**13:12-20 6-10** వచనములకు వ్యతిరేఖముగా ఇక్కడ యేసు, ఇక్కడ యేసు వినయమునకు మాదిరిగా తన కార్యమును వివరించెను. ఎవరు గొప్పవారు అనే దాని మీద అపోస్తలులు వాదించుకొనుచున్నారు. (లూకా 22:24) ఈ సందర్భములో యేసు దాసుని యొక్క కార్యమును జరిగించెను.

**13:14 'అయితే"** ఇది ఒకటవ తరగతి షరతులతో కూడిన వాక్యము రచయిత యొక్క ఉద్దేశ్యములో సత్యము లేక రచనా సౌలభ్యము కొరకు.

**13:14-15 "మీరు కూడా ఒకరి పాదములొకరు కడుగ కొనవలెను"** ఈ ప్రకటన అర్ధము, ఈ నయపూర్వకమైన కార్యము అని అర్ధము మూడవ సంఘసనము గావున్నదా? చాలా క్రైస్తవ సంఘములు గుంపులు కాదు అని చెప్పుచున్నవి కారణమేమనగా 1.అపోస్తలకార్య గ్రంథములో ఏ సంఘము వలన ఇది ఆచరించునట్లుగా వ్రాయబడి యుండలేదు. 2.ఇది పత్రికలలో ఎప్పుడు కూడా చేయుటకు సూచించబడలేదు; మరియు 3.ఇది బాప్తిస్మము మొదలగు కార్యమువలే కొనసాగుచుండవలసిన శాసనముగా ఎన్నడూ చెప్పలేదు. (మత్త 28:19) ప్రభు సంస్కారము (1కొరింథి 11:17-34). ఇది ఒక ప్రాముఖ్యమైన ఆరాధన కార్యము కాకపోవచ్చు అని అనునది దీని భావము కాదు.

**13:16 "నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను"** ఇది అక్షరార్ధముగా ఆమెన్ ఆమెన్ (అవును,అవును) ఇది "విశ్వాసమునకు పాతనిబంధన వాడుక రూపము అయివున్నది.(హబక్కు 2:4) యేసు ఒక్కడు మాత్రమే (గ్రీకు సాహిత్యంలో) ఈ ప్రారంభ స్థితిలో వాడియున్నాడు. సర్వసాధారణముగా ఇది ఒక పని లేక ప్రకటన నిశ్చయత అంగీకారముతో చెప్పబడుతుంది. ఎప్పుడు మాట రెండవసారి చెప్పబడుతుందో అది మన యొక్క దృష్టిని ఆ మాట వైపు తిప్పుచున్నది అని గ్రహించవలెను.

**13:17 "ఈ సంగతులు మీరు యెరుగుదురు గనుక వీటిని చేసిన యెడల మీరు ధన్యులగుదురు"** మొదటిగా వచ్చిన "గనుక" ఒకటవ తరగతి షరతులతో కూడిన వాక్యము. దాని అర్ధము రచయిత ఆలోచనా సరళి నుండి అది సత్యము అని నిశ్చయ పరచబడుచున్నది. రెండవ "యెడల" అనేది ఈ వచనములో మూడవతరగతి షరతుల కూడిన వాక్యము అనగా చేయుక్రియ అని అర్ధము మనము ఎరిగినట్లయితే, తప్పక చేయాలి (మత్త 7:24-27; లూకా 6:46-49; రోమా 2:12; యూదా 1:22-25; 4:11)! జ్ఞానము కలిగియుండుటయే గమ్యం కాదు. కాని క్రీస్తువంటి జీవితము ముఖ్యము.

**13:18 "లేఖనములు సంపూర్తియగునట్లుగా"** ఇది యూదాను గూర్చి చెప్పుచున్నది (17:12; 19:24,36; 15:25; 18:32)

**"తన మడిమెను నా మీదికి యెత్తెను"** ఇది కీర్తన 41:9 నుండి ఉదాహరించబడినది. సహజముగా కలిసి భుజించుట అనేది సేహ్నము యొక్క గురుతుగా వుండే ఆచారము మరియు యూదాను, తన ప్రతిష్టను, నిబంధన హెచ్చించింది. చిన్న ఆసియా ప్రాంతంలో ఒకరి పాదము మరియొకరిపై ఎత్తుట, నీచమైన దానికి గుర్తుగా కనబడింది.

**13:18** ఈ వచనము యేసు వారి ఆశ్చర్యకార్యములు , ప్రవచనాల యొక్క ఉద్దేశ్యమును చూపిస్తుంది. యోహానులో నమ్మకము అనేది ఎదుగుచున్న , కొనసాగుచున్న అనుభవమైయున్నది, యేసు క్రమముగా అపోస్తలు యొక్క నమ్మకము పెంచుచూయున్నాడు.

**"నేను ఆయనను"** ఇది దేవుని పేరుకు సూచన "యెహోవా" అనగా హెబ్రీ క్రియపదము "ఉండు వాడను" (నేను ఉన్నవాడను నిర్గ 3:14) యేసు ఇక్కడ దైవికమైన మాటలతోను వాగ్దానము చేయబడిన మెస్సయ్యనని తన్నుతాను ప్రకటించుచున్నాడు (4:26; 6:20; 8:24,28,58; 13:19 మరియు 18:5,6,8)

**13:20 సాధారణముగా "నమ్ము"** (పిస్టియో) దినియందు "నమ్మకముంచు" (పిష్టియోయిస్) లేక "దాని నమ్ము" (పిష్టయో రోట్టి) అని యోహాను వాడుచున్న పదములు క్రైసవులుకు గుర్తు, కాని అతడు ఇతర పదముల కూడా "పొందుకో" లేక ఆహ్వానించు వంటివి కూడా వాడియున్నాడు (1:12; 5:43; 13:20) సువార్త అనేది వ్యక్తిని ఆహ్వానించుటయు బైబిలు సంబంధమైన సత్యము ప్రపంచ ఉద్దేశ్యమును అంగీకరించుటయు అయివున్నవి.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 13:21-30.**

**21. యేసు ఈ మాటలు పలికిన తరువాత ఆత్మలో కలవరపడి-మీలో ఒకడు నన్ను అప్పగించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని రూఢిగా చెప్పెను.। 22.ఆయన యెవరిని గూర్చి యీలాగు చెప్పెనో అని శిష్యులు సందేహపడుచు ఒకరి చూచుకొనుచుండగా.। 23.ఆయన శిష్యులలో యేసు ప్రేమించిన యొకడు యేసు రొమ్మున అనుకొనుచుండెను.। 24.గనుక ఎవరిని గూర్చి ఆయన చెప్పెనో అది తమకు చెప్పుమని సీమోను పేతురు అతనికి సైగ చేసెను.। 25.అతడు యేసు రొమ్మున ఆనుకొనుచు-ప్రభువా, వాడెవడని ఆయనను అడిగెను.। 26. అందుకు యేసు-నేనొక ముక్క ముంచి యెవని కిచ్చెదనో వాడే అని చెప్పి, ఒక ముక్క ముంచి సీమోను కుమారుడగు ఇస్కరియోతు యూదాకిచ్చెను.। 27.వాడు ఆ ముక్క పుచ్చుకొనగానే సాతాను వానిలో ప్రవేశించెను. యేసు నీవు చేయుచున్నది త్వరగా చేయుమని వానితో చెప్పగా.। 28.ఆయన ఏందు నిమిత్తము అతనితో ఆలాగు చెప్పెనో అది భోజనమునకు కూర్చుండిన వారిలో ఎవనికిని తెలియలేదు.। 29.డబ్బునంచి యూదా యొద్ద ఉండెను గనుక పండుగకు తమకు కావలసినవాటిని కొనుమనియైనను, బీదలకేమైన ఇమ్మనియైనను యేసు వానితో చెప్పినట్లు కొందరనుకొనిరి.। 30.వాడు ఆ ముక్క పుచ్చుకొని వెంటనే బయటికి వెళ్లెను; అప్పుడు రాత్రివేళ.**

**13:21 "అతడు ఆత్మలో కలవరపడి"** యూదా అప్పగింత నిజముగా యేసును ఇబ్బందిపరిచినది (12:27) యేసు యూదాను అతని యొక్క ఆత్మసంబంధమైన బలమును బట్టి ఎన్నుకున్నాడు.కాని అది ఎన్నడూ నెరవేర్పులోనికి రాలేదు. (18)

**13:23 "యేసు ప్రేమించిన యొక్కడు"** ఇది యోహాను తనకు తాను చెప్పుచున్నట్లు కనబడుచున్నది. ( 13:23,25; 19:26,27;34-35; 20:2-5, 8:21; 7:20-24) యోహాను యొక్క పేరు ఈ సువార్తలో ఎక్కడ కనపడుదు.

**13:25** ఈ సందర్భము పాలస్తీనాలోని మొదటి శతాబ్దము నాటి భోజనము తినే ఏర్పాటు వాధానమును సూచిస్తుంది. శిష్యులు దిగువవుండునట్లు, గుర్రపు డెక్క ఆకారము వంటి బల్లవుండి, ఎడమ మోచేతి మీద ఆనుకొని పాదములు వారి వెనుకకు వుండునట్లుగా వుంచి వారి కుడి చేతులతో తిందురు. యోహాను యేసు వారి కుడివైపున, యూదా అతని యెడమవైపున (గౌరవప్రథమైన స్థానము) యోహాను వెనుకకు ఆనుకొని యేసును ప్రశ్న అడుగుతున్నాడు.

**13:26 "నేనొక ముక్క ముంచి ఎవనికిచ్చెదనో వాడు"** ఇది గౌరవమునకు సూచన (రూతు 2:14) యూదా యేసు వారి యొక్క ఎడమవైపున వాల్చుకొని యున్నాడు. అది కూడా గౌరవప్రథమైన స్థలము  యేసు ఇంకనూ యూదాను గెలుచుటకు  ప్రయత్నించుచున్నాడు.

**13:27 "అప్పుడు సాతాను అతనిలోనికి ప్రవేశించెను"** ఇది ఒకసారి మాత్రమే యోహాను సువార్తలో "సాతాను" పదము ఇక్కడ మాత్రమే. వాడబడియున్నది. దీని భావము హెబ్రీ భాషలో "అపవాది" (లూకా 22:3; యోహా 13:2) సాతాను అతనిలోనికి ప్రవేశించినందుకు యూదా బాధ్యుడు కాడా బైబిలులో ఆత్మపరిధిలోని కార్యాలకు (దేవుడు ఫరో హృదయాన్ని కఠిన పర్చాడు) మరియు భౌతికమైన పరిదిలో మానవ స్పందనకు మధ్య ఒక సమస్య ఉన్నాది.

మానవులు ఖచ్చితంగా వారి ఆలోచనలో వారు ఉహించినంత స్వేచ్ఛలేదు. మనమందరము చారిత్మక సంబంధముగాను, అనుభవపూర్వకముగాను, వారసత్వముగాను షరతులలో ఉంటిమి. భౌతికసంబంధంగా నిశ్చయించబడిన వీరు ఆత్మసంబంధమైన ధృక్పధంలోనికి సంధించబడ్డారు. (దేవుడు, ఆత్మ దేవదూతలు, సాతాను మరియు దయ్యములు) ఇది ఒక మర్మము! ఏవైనప్పటికినీ మానవులు మరయంత్రములుకారు; మనము మన క్రియలకు ఎంపికలకు పర్యవసానములకు వారే బాధ్యులు. యూదా క్రియ జరిగించాడు! అతడు ఒక్కడే చర్యకు పాల్పడలేదు. అయితే అతడు నైతికంగా అతని కార్యాలకు అతడే బాధ్యుడు. యూదా అప్పగింత ముందుగా చెప్పబడినదే. సాతాను పురికొల్పేవాడు. ఇది దు:ఖ కరమైనది యూదా ఎన్నడూ సంపూర్ణంగా యేసును తెలుసుకోలేదు యేసును ఆశ్రయించలేదు.

**13:29 "డబ్బుసంచి యూదా యొద్దవుండెను"** యూదా ఆ గుంపునకు సంబంధించిన డబ్బుకు బాధ్యుడు.(12:6) పూర్తి సమాచారము 18:11 వద్ద చూడగలరు.

**ప్రత్యేక అంశము: యూదా ఇస్కరియోతు.**

యూదా యేసు మాటలు విన్నాడు, పరిశీలించాడు మరియు ప్రభువైన యేసుతో అనేక సంవత్సరములు సహవాసము చేసియున్నాడు కానీ యేసుతో విశ్వాసముతో కూడిన వ్యక్తిగత సంభందము ఆయనకు లేదు (మత్త 7:21-23). పేతురు కూడా యూదా ఇస్కరియోతు వలె శోధనకు లోనయ్యుడు కానీ ఫలితము వేరుగా ఉన్నాది యూదా నమ్మక ద్రోహమును గురించి విస్తారమైన సంభాషణ జరిగింది.

1. ఇది పూర్తిగా డబ్బు సంభందమైనది (యోహాను 12:6)
2. ఇది ముఖ్యముగా రాజకీయ సంభందమైనది (విలియమ్ క్లాసన్, జూడాస్ బెట్రేయర్ ఆఫ్ ఫ్రెండ్ ఆఫ్ జీసస్?)
3. ఇది ఆత్మ సంభందమైనది (యోహాను 13:27).

సాతాను యొక్క ప్రేరేపణ అంశము మీద లేక దయ్యము చేత పట్టబడుటయను అంశము మీద అనేక మంచి వనరులు కలవు (నేను నమ్మిన రీతిలో క్రమఏర్చబడినది)

1. మెర్రిల్ ఎఫ్. ఉంగర్, బిబ్లికల్ డిమనాలజీ, డీమన్స్ ఇన్ వరల్డ్ టుడే.
2. క్లింటన్.ఇ. ఆర్నాల్డ్, త్రి క్రూసియల్ క్వచ్చన్స్ అబౌట్ స్పిరుచువల్ వార్ఫేర్.
3. కుర్చ్‌కోక్, క్రిష్టియన్ కౌన్సిలింగ్ అండ్ అకల్టిజమ్, డిమనాలజీ పాస్ట్ అండ్ ప్రజంట్.
4. సి.ఫ్రడ్, డిక్కన్సన్, డిమన్ పొసెన్సన్ అండ్ క్రిష్టియన్.
5. జాన్ పి. న్యూపోర్ట్, డీమన్స్ డీమన్స్ డీమన్స్.
6. జాన్ వార్విక్ మాంట్గోమెర్రి, ప్రిన్సిపాలిటిన్ అండ్ పవర్స్.

సాంస్కృతిక కల్పనా కథల విషయంలోను, మూడనమ్మకాల విషయంలో జాగ్రత్త వహించండి. మత్త 16:23లో యేసు శోదించునట్లు అతని ప్రాయచ్చితార్ధబలిలో వలె సాతాను పేతురు ప్రేరేపించింది. సాతాను స్థిరమనస్సు కలిగి ఉన్నది. మనకు బదులుగా యేసు చేయు విమోచన కార్యాన్ని నిరోదించాలని వాడు అవకాశం కొరకు ప్రయత్నించుచున్నాడు.

1. యేసు శోదింపబడుట లూకా 4.
2. పేతురును ఉపయోగించుకొనుట
3. యూదాను సన్హెద్రీన్ సభను ఉపయోగించుకోనుట.

యోహాను 6:70లో యేసు, యూదాను సాతాను అభివర్ణించాడు. సాతానుతో పట్టబడుట, ప్రభావితం చేయబడుట అను అంశముల గురించి బైబిలు సంభాషించలేదు. అయితే విశ్వాసులు వ్యక్తిగత కోరికలు, వ్యక్తిగత పాపము వలన ప్రభావితులగా చున్నారనునది స్పష్టము.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 13:31-35.**

**31. వాడు వెళ్ళిన తరువాత యేసు ఇట్లనెను-ఇప్పుడు మనుష్యకుమారుడు మహిమపరచబడి యున్నాడు;**
**దేవుడును ఆయన యందు మహిమ పరచబడియున్నాడు.। 32.దేవుడు ఆయన యందు మహిమ పరచబడి**
**యెడల, దేవుడు తనయందు ఆయనను మహిమపరను; వెంటనే ఆయనను మమిమపరుచును.। 33.**
**పిల్లలారా, యింక కొంతకాలము మీతో కూడా ఉందును; మీరు నననఱ్ను వెదకుదురు, నేనెక్కడికి వెళు**
**ృదునో అక్కడికి మీరు రాలేరని నేను యూదులతో చెప్పిన ప్రకారము ఇప్పుడు మీతోను చెప్పుచున్నాను.।**
**34.మీరు ఒకరినొకరు ప్రేమించవలెనని మీకు క్రొత్త అజ్ఞయిచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే**
**మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను.। 35. మీరు ఒకనియెడల ఒకడు ప్రేమ గలవారైన యెడల దీని బట్టి**
**మీరు నా శిష్యులని అందరును తెలిసుకొందురునెను.**

**13:31-38** ఈ వచనములు శిష్యుల వలన ఉత్పన్నమైన చాలా విశాలమైన ప్రశ్నలు సముదాయము యొక్క పెద్ద సందర్భాలు రూపిస్తున్నాయి. (13:36; 14:5,8,22; 16:17)

**13:31 "మనుష్యకుమారుడు"** ఇది యేసు స్వతహాగా ఎంపిక చేసుకున్న హెదా. పూర్వపు ఆధారం యెహెజ్కేలు 2:1 మరియు దానితో 7:13 నుండి తీయబడింది, ఇది మానవ మరియు దైవిక గుణలక్షణములను వివరించుచున్నది. యేసు దీనిని వాడియున్నాడు కారణేమేమంటే ఈ పరము రబ్బీయుల యూదా మతంలో ఉపయోగింపబడలేదు; కావున ఇది జాతియకంగాని లేక సైనికంగా ఉపయోగించే ఉద్దేశ్యం లేదు మరియు అతని రెండు స్వభావాలు కలిపియున్నది. ఈ వచనంలో గ్రీకువ్రాత ప్రతి భిన్నతము కనబడింది. పొడుగాటి అంశము ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి టి.ఇ.వి మరియు ఎన్.జె.బి లో కనుగొనగలము. ఇది వ్రాత ప్రతుల వలన సహాకరించుబడుతుంది. ఎన్.ఎ.సి.కె మరియు టెక్సస్ రిసప్టస్ ఇది (దేవుడు ఆయన యందు మహిమపరచబడినట్లయితే) పి66 ఎన్.బి.సి.డి.ఎన్ మరియు ఎక్స్ లో విడిచిపెట్టబడియున్నది. ఇవి మంచి వ్రాతప్రతులుగా కనబడుచున్నవి. అయితే శాస్త్రులు సమాంతరమైన సిద్ధాంతమును బట్టి గందరగోళములో పడే సాధ్యత గలదు మరియు మొదట మాటలను విడిచిపెట్టియున్నారు.

**"మహిమ పరచబడెను"** 31,32 వచనములో 4 లేక 5 సార్లు ఈ పదము ఉపయోగించబడినది. రెండు లేక మూడు సార్లు ఆరోయిస్ట్కాలములోను, రెండుసార్లు భవిష్యత్తు కాలములోను ఈ పదములు ఉపయోగించబడినవి. ఇది యేసు పునరుత్థానము ద్వారా దేవుని విమోచన ప్రణాళికకు సూచించుచున్నది.(7:39; 12:16,23; 17:1-5) ఇక్కడ ఇది యేసు జీవితంలో రాబోతున్న సంఘటనలకు సంబంధంచియున్నది. అవి ఖచ్చితంగాను సంభవించేవి గాను, గత సంఘటనలుగా అవి వ్యక్త పరచబడినవి (1:14 వద్ద చూడండి)

**13:33 "చిన్న పిల్లలు"** యోహాను వృద్ధుడుగా ఎఫేసు ప్రాంతం లేక పట్టణం నుండి వ్రాయుచున్నాడు. అదే పదమును తన చదువరులకు లేక వినేవారికి 1యోహా 2:1,12,28; 3:7,18; 14:4; 5:21లో వాడియున్నాడు. యేసు తండ్రితో తనను గుర్తింపు చేసుకొనే మరియెర ఉదాహరణ అతడు తండ్రి, సహెూదరుడు, రక్షకుడు, స్నేహితుడు, మరియు ప్రభు ఆయన దైవిక సంభూతుడు మరియు అంతర్య సహవాసి.

**"నేను యూదులతో చెప్పిన ప్రకారము-ఇంకా కొంతకాలము మీతో కూడా వుందును"** యేసు ఇది నాయకులతో కొన్ని నెలలుకు ముందే చెప్పియున్నారు.(7:33) ఇప్పుడు ఆయన తన అపోస్తలులతో చెప్పుచున్నారు. (12:35; 14:9; 16:16-19) కావున, సమయమన్నది. ఎంతో కొంత సందిగ్ధోమైనదిగా కనబడుచున్నది.

**"నేను ఎక్కడికి వెళ్ళుచున్నానో మీరు అక్కడికి రాలేరు"** యూదు నాయకులు ఏ విధంగా రాలేరు. (7:34,36; 8:21) శిష్యులు వారి మరణము వరకు ఆయనతో ఉండలేరు, మరణము లేక పునరుత్థానము ఆయనతో ఆయనకు వెంబడించిన వారిని ఐక్యపరచును (2కొరి 5:8; 1థెస్స 4:13-18)

**13:34 ''మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త అజ్ఞఇచ్చుచున్నాను''** ఒకరినొకరు ''ప్రేమించవలెననుటకు'' క్రొత్త కాదు (లూకా 19:18) క్రొత్తది ఏమనగా విశ్వాసులయిన వారు యేసు వారిని

ప్రేమించినట్లుగా ఒకరినొకరు ప్రేమించుకొనవలెయును (15:12, 17:1 యోహా 2:7-8; 8:11,16,23; 4:7-8,10-12, 19-20; 2యోబు 5) సువార్త అనేది ఆహ్వానించుబడుటకు ఒక వ్యక్తి వంటిది, నమ్ముటకు సత్యము వంటిది జీవించుటకు జీవితం వంటిది (14:15,21,23; యోహా 5:3; 2యోహా 5:6; లూకా 6:46) సువార్త పొందుకోబడినది, నమ్మబడినది, మరియు జీవించబడినది. క్రొత్తనిబంధన యొక్క బైబిలు వేదాంతం అనే తన రచనలో బ్రూస్ కోక్లీ ఇచ్చిన మాటను నేను ఇష్టపడతాను ఇది "బైబిలు తర్జుమాకు పునాదులు" అనే పుస్తకములో చూడగలరు, క్రీస్తు ప్రజలు ప్రేమ యొక్క సిద్ధాంతంతో గుణలక్షణములు కలిగినవారై పరుశుద్ధాత్మ కార్యము ద్వారా కలిగియున్నటు వంటి కృపను, ప్రేమించాలి అనే విధి నిర్వాహణకు అనుసంధించాబడాలి (గల 5:6,25; 6:2; యాకో 3:17-18; యోహా 13:34-35; 1యోహా 4:7) పి 562

**13:35 "దీనివలన మనుష్యులందరును మీరు నా శిష్యులు అని తెలిసుకొందురు"** సాతాను మోసము చేయలేని గుణలక్షణము ప్రేమ, విశ్వాసులు ప్రేమ వలన గుర్తించబడాలి. (1యోహా 3:14,4:20)

**"యెడల"** అనేది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము అనగా శక్తి కలిగిన కార్యము. మనం ఇతర క్రైస్తవుల పట్ల చూపిస్తున్న కార్యములు యేసుతో మన సంబంధములను రుజువుపరుచుచున్నది. (1యోహా 2:9-11; 4:20-21)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 13:36-38.**

**36. సీమోను పేతురు-ప్రభువా, నీవెక్కడికి వెళ్ళుచున్నావని ఆయనను యేసు-నేను వెళ్ళుచున్న చోటికి నీవిప్పుడు నా వెంటరాలేవుగాని, తరువాత వచ్చెదవని అతనితో చెప్పెను.। 37. అందుకు పేతురు-ప్రభువా, నేనెందుకు ఇప్పుడు నీ వెంట రాలేను? నీ కొరకు నా ప్రాణమును పెట్టుదునని ఆయనతో చెప్పగా.। 38.యేసు-నా కొరకు నీ ప్రాణము పెట్టుదువా? ఆయనను ఎరుగనని నీవు ముమ్మారు చెప్పకముందు కోడికూయదని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.**

**13:36 "సీమోను పేతురు ఆయనతో అనెను"** ఇది 31-35 వచనములోని యేసు మాటలను గూర్చి శిష్యులు వలన వస్తున్న ప్రశ్నలు పరంపరలో మొదటిది (13:36; 14:5,8,22; 16:17)

**13:37 "నీ కొరకు నా ప్రాణము పెట్టుదును"** పేతురు అంటే ఇదే! పతనమైన మానవాళి ఎంత బలహీనులో మన ప్రభువు యెంత సమర్పణ కలిగినవాడో ఇది చూపిస్తుంది. మన ప్రభువు సరిగ్గా ఇదే చేసియున్నాడు.

**13:38 "నిశ్చయముగా"** 1:51లో నోట్సు చూడండి.

**"ముమ్మారు నీవు ఎరుగవని చెప్పనంతవరకు కోడి కూయదు"** ఇది రోమీయుల కోడియై యుండును. యూదులు జంతువులను పట్టణములోనికి అనుమతించరు ఎందుకంటే అది పరిశుద్ధమూనది. ఇందుచేత బహుసంపన్నులైనవారు తోటలు కలిగియుంటారు. ఒలీవల కొండమీద పట్టణమపు గోడ వెలుపల తోటలు కలిగియుంటారు. గెత్సెమనే తోట అలాంటిదే. యేసు తనయందు నమ్మకముంచునట్లు ప్రోత్సాహపరుచుచు ఒక మాటను వాడుచున్నాడు కొంత వ్యతిరేకతగానున్నప్పటికి ఆయన జ్ఞానమును, భవిష్యత్ సంఘటనలు ఆయన అధిపత్యము ఇది బయలు పరుచుచున్నది. (18:17-18,25-27; మత్త 26:31-35; మార్కు 14:27-31; లూకా 22:31-34)

**చర్చించుకోను ప్రశ్నలు :**

ఇది ఒక అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైవిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు.

ఈ చర్చించుకోను పుస్తకంలోను ఈ భాగములోని ముఖ్యవిషయాలను గురించి ఆలోచించుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచనలు ఇచ్చుటకై గాని ఇవే ఆలోచనలు కావు.

1. ప్రభువు భోజనమును గూర్చిన అసలు ఆచారమును యెందుకు పొందుపరచలేదు?
2. యెందుకు యేసు శిష్యులు పాదములను కడిగినాడు? మనమును ఒకరిపాదములు ఒకరు కడుగవలెనా?
3. యెందుకు యేసు యూదాను తన శిష్యుని యెన్నుకున్నాడు?

## యోహాను - 14

ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి |
|---|---|---|---|---|
| యేసు, తండ్రి యొద్దకు మార్గము | మార్గము, సత్యము జీవము | మహిమ పరచబడిన క్రీస్తుతో విశ్వాసుల సంబంధము | యేసు తండ్రి యొద్దకు మార్గము | వీడ్కోలు ఉపన్యాసం |
| | 14:1-6 | 14:1-7 | | |
| 14:1-14 | | | 14:1-4 | 14:1-4 |
| | | | 14:5 | 14:5-7 |
| | తండ్రి ప్రత్యక్షపరబడెను 14:7-11 | | | |
| | | 14:8-14 | 14:6-7 | |
| | | | 14:8 | |
| | | | 14:9-14 | 14:8-21 |
| | జవాబు ఇవ్వబడిన ప్రార్థన 14:12-14 | | | |
| ఆత్మయొక్క వాగ్దానము | యేసు మరియొక సహాయకుని పంపుదునని వాగ్దానము చేయుట | 14:15-17 | పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానము | |
| | | 14:18-24 | | |
| 14:15-24 | 14:15-18 | | | |
| | | | 14:15-17 | |
| | | | 14:18-20 | |
| | తండ్రి కుమారుడు అంతరంగంలో ఉండుటను గూర్చి 14:19-24 | | | 14:22-31 |
| | | | 14:21 | |
| | | | 14:22 | |
| | ఆయన సమాధానము బహుమతి | 14:25-31 | 14:23-24 | |
| 14:25-31 | 14:25-31 | | | |
| | | | 14:25-26 | |
| | | | 14:27-31ఎ | |
| | | | 14:31బి | |

**పఠనా చక్రము మూడు (పే.7 చూడుము)**

పేరాగ్రాఫ్ పరిదిలో అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుట.

ఇది అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైబిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు.

ఒకే పర్యాయములో అధ్యాయము మొత్తము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను ఐదు ఆధునిక తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగాలుగా విభజంచుట తెలుసుకొనుటకు ఆధారమైయున్నది. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నాది.

1. పేరాగ్రాఫ్ ఒకటి
2. పేరాగ్రాఫ్ రెండు
3. పేరాగ్రాఫ్ మూడు
4. మొదలగునవి

**యోహాను 14:1-31 కు పూర్వపు చరిత్ర.**

ఎ. యోహాను 13 నుండి 17వ అధ్యాయము వరకు అధ్యాయముల విభజన లేరు కారణమేమంటే ఇది అంతయూ ఒకే సాహిత్య విభాగము. నేను వెడలిపోవుచున్నాను అను యేసు ప్రకటన శిష్యులు అనేక ప్రశ్నలు వేసుకోనుటకు కారణమైనదనునది స్పష్టం. ఈ సందర్భము యేసు వారి మాటలను అపోస్తులలు అయినవారు అపార్ధము చేసికొనిన దాని మీద అనేకమైన ప్రశ్నల పరంపరపై నిర్మాణమైయున్నది.

1. పేతురు (13:26)
2. తోమా (14:5)
3. ఫిలి (14:8)
4. యూదా (ఇస్కరియోతు కాదు) (14:22)
5. ఆయన శిష్యులలో కొందరు (16:17)

బి. ఈ ప్రశ్నలు ఇంకను విశ్వాసులకు సహాయము చేయుచున్నవి.

1. అపోస్తులులు వారితో భౌతికముగా ఉన్నప్పటికి ఎప్పుడు ఆయనను అర్ధము చేసుకొనలేకపోయినట్లుగా కనబడుచున్నారు.
2. కొన్ని ప్రశస్తమైన, గుర్తుంచుకో దగిన యేసు మాటలు అపార్ధంచేసుకొని వేసిన కొన్ని ప్రశ్నలకు జవాబుగా చెప్పబడినవి.

సి. అధ్యాయములు 13-17 ఒకే సాహిత్య విభాగములోనివి. మేడగదిలో ప్రభురాత్రి భోజన సంస్కారమును గూర్చిన సంభాషణ.

డి. 14 అధ్యాయము రాబోతున్న "ఆదరణకర్త"ను గూర్చిన యేసు సంభాషణ ప్రారంభమౌతుంది.

1. మేడగదిలోని యేసు పరిశుద్ధాత్మను గురించి చెప్పిన మాటలు ఆయన వెడలి పోతున్నందున శిష్యులతో కలిగిన భయము మరియు ఆందోళనకు సంభందించినవి.
2. ఇది పరిశుద్ధాత్మ పరిచర్య యొక్క సంభాషణ కొంతవరకు పరిమితం. ఆయన పరిచర్య యొక్క అనేక ప్రాముఖ్యమైన విషయాలు ఈ సందర్భంలో చర్చించలేదు.
3. ఆత్మయొక్క పని 1. సత్యమును బయలుపరుచువాడు. 2. వ్యక్తిగత ఆదరణకర్త

ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 14:1-7.

1. మీ హృదయమును కలవరపడనియ్యకుడి; దేవుని యందు విశ్వాసముంచుచున్నారు నా యందును విశ్వాసముంచుడి.। 2. నా తండ్రి యింట అనేక నివాసములు కలవు,లేని యెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను.। 3.నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్దనుండటకు మిమ్మును తీసుకొని పోవుదును.। 4 నేను వెళ్ళుచున్న స్థలమునకు మార్గము మీకు తెలియునని చెప్పెను.। 5.అందుకుతో మా ప్రభు, యెక్కడికి వెళ్ళుచున్నావో మాకు తెలియదే; ఆ మార్గ మేలాగు తెలియునని ఆయన నడుగగా.। 6. యేసు-నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారా నేతప్ప యెవడను తండ్రి యొద్దకు రాడు.। 7. మీరు నన్ను ఎరిగియుంటే నా తండ్రిని ఎరిగియుందురు; ఇప్పటి నుండి మీరాయనను ఎరుగుదురు, ఆయనను చూచియున్నారని చెప్పెను.।

14:1 "పడనియ్యద్దు" ఇది నెగిటివ్ పార్టికల్‌లో కూడ ప్రజంటె యాక్టివ్ పార్టిసిపుల్. ఈ పాటికే జరుగుచున్న క్రియను ఆపండి అని అర్థము. మీ హృదయములు కలవరపడుటను ఆపండి యేసు తను వెడలుట గూర్చి అది ఆందోళనకు కారణమగుటను గూర్చి వ్యాఖ్యానించుచున్నాడు.

**"హృదయము"** బహువచనలో వాడబడుట గమనించండి. యేసు పదకొండు మంది శిష్యులతో మాటలాడుచున్నాడు. హెబ్రీ భాషలో వాడిన "హృదయము" సంపూర్ణ వ్యక్తి వర్ణించుచున్నది.మనస్సు, చిత్తము, మరియు ఉద్రేకములు (ద్వితీ 6:5; మత్త 22:37) (12:40 వద్ద ప్రత్యేకంగా చూడండి.

**"దేవునియందు నమ్మకముంచుచున్నారు నా యందును నమ్మకముంచుడి"** ఇవి రెండు ఆదేశములు (మార్కు 11:22) లేక ప్రస్తుతము రెండు సూచనలుగానున్నవి. నమ్మకమేనేది జరగుచూవుండవలసినది, అలవాటుగా చేయవలసినది సమాంతరముగా ఉన్న ఈ వ్యాకరము దేవునితో సమానత్వమును కోరుచున్నట్లుగా కనబడుచున్నది. వీరు యూదులు దేవుడు ఒక్కడే అను సిద్ధాంతమునకు కట్టుబడియున్నారు (ద్వితీ 6:4-6) అయినప్పటికి వారు యేసు యొక్క ప్రకటనల భాగములను వారు గుర్తించారు. దేవునియందు నమ్మకముంచుట ఒకటి,క్రైస్తవులుగా నుండట మరియొకటి. ఈ మీట సిద్ధాంతమపరమైన నమ్మకాల మీద దృష్టిపెట్టలేదు గాని యేసుక్రీస్తు అను వ్యక్తిత్వం మీద దృష్టిపెట్టెయున్నది.

**14:2 "నా తండ్రి యింటిలో"** పాతనిబంధనలో "ఇల్లు" అనుమాట పర్ణశాల లేక దేవాలయమునకు వాడబడింది.(14:23) అయినప్పటికినీ ఈ సందర్భములో పరలోకములో దేవుని కుటుంబము నివసించు గృహసముదాయము.

**నివాసస్థలములు:-** కెజెవి తుర్జుమా నివాసస్థలము (మేన్సన్) అనేది మోసపురితమైననది. గ్రీకుపదము యొక్క భావము ఏ విధమైన దుబారా వ్యయయు లేని, విలాసవంతము కాని నివాసగృహము. దీని ఉద్దేశ్యయేమనగా విశ్వాసులైన వారందరూ దేవుని గృహములో ప్రత్యేక గదులు కలిగి ఉండదు. మరియొక ఆ శక్తికరమైన విషయమేమనగా యోహాను సువార్తలో ముఖ్య తలంపుమైన నిలిచియుండుట అనునది ఇదే గ్రీకు పదాము నుండి వచ్చినది. దేవునితో మన నివాసము యేసునందు నిలిచియుండుటతో ఆరంభమౌతుంది.

**"యెడల"** ఇది కొంత వరకు రెండవ తరగతి షరతులతో కూడిన వాక్యము అనగా సద్యమును వ్యతిరేఖము అక్కడ అనేక గదులు ఉన్నవి. ఈ మాట తర్జుమా చేయుట కష్టము.

**ఎన్.ఎ.ఎస్.బి " అలాగు కాని యెడల నేను మీతో చెప్పియుందును"**
**ఎన్.కె.జె.వి " అలాగు కాని యెడల నేను మీతో చెప్పియుందును"**
**టి.ఇ.వి "ఇది ఇలాగుండని యెడల నేను మీతో చెప్పకుండాయుందును"**
**ఎన్.జె.బి "లేని యెడల నేను మీతో చెప్పుదును"**
ఎంగ్స్ లీటరల్ టారన్స్లేషన్ "లేని యెడల నేను మీతో చెప్పియుందును"
న్యూవ్ బెర్కిలీ వర్షన్ "ఇది ఈలాగు లేని యెడల నేను మీతో చెప్పియుందును"
విలియమ్స్ టారన్స్లేషన్ "ఇక్కడ లేని యెడల నేను మీతో చెప్పియుందును"

**14:3 "యెడల"** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము అనగా బలమైన, సాధ్యమైన కార్యము. నేను త్వరలో తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాడు మరియు మీ కొరకు స్థలము సిద్ధపరచుదునని చెప్పుచున్నాడు. యోహాను సువార్తపై యునైటెడ్ బైబిలు సొసైటిస్ నుండి హెల్ప్ ఫర్ ట్రాన్స్‌లేటర్స్ సీరిస్‌లో న్యూమాన్ మరియు వైడర్ చెప్పుచున్నది ఏమంటే ఈ ప్రకటన తాత్కాకమైన రీతిలో ఈ విధముగా అర్థము చేసుకొనవలెయును. నేను వెళ్ళిన తరువాత, నేను వెళ్ళునప్పుడు, నేను వెళ్ళుదును గనుక (పే.456).

**"నేను మీకు స్థలము సిద్ధపరచి వెళ్ళుచున్నాను"**ఇది పరలోకమును భౌతికమైన అర్థములో తీసుకొని దీనికి ముందు అది సిద్ధపరచలేదు అని చెప్పుట కాదు. కాని యేసు జీవితము, ఉపదేశములు, మరియు మరణము పాపపు మానవాళికి పరిశుద్ధ దేవునిని చేరుటకు అని భావము. యేసు విశ్వాసులకు ముందుగా వారి యొక్క మార్గదర్శిగాను, వారి యొక్క దారి చూపువాడు గాను వెళ్ళుచున్నాడు (హెబ్రీ 6:20).

**"నేను మరల వచ్చి నాతో మిమ్ములను తీసుకొనిపోవుదును"** ఇది రెండవరాకడ లేక మరణమును

**"నేనుండు స్థలములో మీరును ఉండులాగును"** పరలోకము యేసు ఉండిన స్థలమైయున్నది (17:24) పరలోకము నిజముగా త్రిత్వమైయున్న దేవునితో ముఖాముఖి సహవాసము!

**14:4 "ఆ మార్గము మీకు తెలియును"** యేసు ప్రకటన మార్గము విషయంలో తోమా తన యొక్క సందేహమును గూర్చి వ్యక్తపరచుచున్నాడు. యేసు పా.నిలో తరచూ వాడిన మూడు పద్ధతులులో యేసు జవాబు వ్యక్తపర్చబడింది.

**14:6 "నేనే మార్గమును"** పా.ని లో బైబిలు సంబంధమైన విశ్వాసము జీవితవిధానముగా చెప్పబడింది.(5:32-33; 31:29, కీర్త 27:11; యెష 35:8) ఆది సంఘము యొక్క పేరు "మార్గము" (అ.కా 9:2; 19:9,23; 24:14,22) నేను మాత్రమే దేవుని దగ్గరకు మార్గము అని. యేసు నొక్కి చెప్పుచున్నాడు.ఇది యోహాను సువార్త యొక్క వేదాంతపరమైన సారమైయున్నది. మంచి జీవిత విధానముతో కూడిన మంచి కార్యలు వ్యక్తిగతమైన విశ్వాసమునకు రుజువు (ఎఫె 2:8,9,10). నీతిమత్వమునకు మార్గముకాదు.

**"సత్యము"** అను పదము గ్రీకు తత్వశాస్త్రములో "సత్యము" "అబద్ధం" లేక "వాస్తవముకు" మామ అను వాడుక కలిగియున్నది. అయినప్పటికినీ అరామిక్ భాష మాట్లాడు ఈ శిష్యులు సత్యమును గూర్చి పాతనిబంధన అర్థమైన "నమ్మకత్వము" లేక " విశ్వసనీయత" పై యేసు మాట్లాడుచున్నాడని అర్థము చేసుకొనిరి (కీర్త 26౦3; 86:11; 119:30),"సత్యము" మరియు "జీవితము" రెండు గుణలక్షణములను తెలియజేయును యోహానులో తరచుగా దైవిక కార్యక్రమమును వివరించుటకు వాడబడినది (1:14; 4:23-24; 8:32; 14:17; 15:26; 16:13; 17:17,19) సత్యము ప్రత్యేక అంశము 6:55 మరియు 17:3 లో చూడుము.

పాతనిబంధనలో విశ్వాసుల జీవితవిధానమైన విశ్వాసము జీవమునకు మార్గముగా చెప్పబడింది. (కీర్త 16:11; సామె 6:23; 10:17). యేసు వ్యక్తిగత సంభందము విషయంలో వాడబడిన ఈ ముందు గ్రీకు పదములు జీవిత విధానమునకు సంభందించిన విశ్వాసమునకు సంభందించినవైయున్నవి.

**"నా ద్వారానే తప్ప తండ్రి యొద్దకు ఎవడును రాలేడు"** ఏమి ఆశ్చర్యకర ప్రకటన! ఇది చాలా పరిమితియైనది మరియు చాలా స్పష్టముగా యేసు తనతో వ్యక్తిగత సంబంధమున్న ద్వారానే ఒకడు దేవుని తెలుసుకొనగలడు అని యేసు నమ్ముచున్నాడు. ఇది తరచూ క్రైస్తవ్యము సిగ్గుపడవలసిన, పరిగణలోనికి తీసుకోకుండా వున్నదిగా పిలువబడుచున్నది. ఇక్కడ మధ్యస్థ పరిస్థితి ఏమిలేదు. ఈ ప్రకటన నిజము లేక క్రైస్తవ్యము అబద్ధము! అనేక రీతులుగా ఇది యోహాను 10నకు సమానమైనదిగావుంది.

**14:17 "యెడల"** షరతుల సంబంధమైన వాక్యమునకు వ్రాత ప్రతి తారతమ్యం వైవిద్యం కలుపుచున్నది. యునైటెడ్ బైబిలు సొసైటీస్ ప్రాచీన గ్రీకు ప్రతులు పి66, మరియు డి వలె మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యమును బలపరుచుచున్నది. మీరు నన్ను యెరిగియుండిన యెడల అప్పుడు మీరు నా తండ్రిని ఎరిగియుందురు

అని తర్జుమా చేయబడవచ్చును.

ఇది రెండవ తరగతి షరతులతో కూడిన వాక్యము తరచు సత్యమునకు వ్యతిరేఖము చెప్పబడినది.అప్పుడు. "మీరు చూడని నన్ను ఎరిగియుంటే మీరు చూడని నా తండ్రిని కూడ యెరిగియుండేవారు. ముందు మీరు ఎరిగినట్లు ఇది వ్రాతప్రతుల ఎ,బి,సి,డి,కె,ఎల్, మరియు ఎక్స్ వలన బలపరచుచున్నది. ఏ వలన బలపరచబడుచున్నది. ఇది చాలా కష్టమైన ప్రకటన. కారణమేమనగా యేసునందే రక్షణ అని, ఆయననే మెస్సియ్యగా అపొస్తలులు ఇది వరకే నమ్మియున్నారని మనము రూడిపర్చుకున్నాము. ఈ క్రొత్తది మరియు చివరకు మినహాయింపు కలిగిన సత్యము వారికి గ్రహించుటకు చాలా కష్టమైనదిగా ఉన్నాది. యోహాను సువార్త విశ్వాసపు పరిమాణములను గూర్చి మాట్లాడుచున్నట్లు కనబడుచున్నది. రెండవ తరగతి షరతు బలపరచుచున్నట్లుగా ఈ సందర్భము కనబడుచున్నడి. వచనం 28లో అదే సందర్భమును గమనించండి.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 14:8-14.**

**8.అప్పుడు ఫిలిప్పు-ప్రభువా, తండ్రిని మాకు కనబరుచుము, మా కంటే చాలునని ఆయనతో చెప్పగా.। 9.యేసు-ఫిలిప్పు, నేనింతకాలము మీ యొద్ద ఉండినను నీవు నన్ను చూచిన తండ్రిని చూచియున్నాడు గనుక తండ్రిని మాకు కనపరచుమని యేల చెప్పుచున్నావు.। 10.తండ్రి యందు నేనును నా యందు తండ్రియు ఉన్నామని నీవు నమ్ముటలేదా? నేను మీతో చెప్పుచున్న మాటలు నా యంతట నేనే చెప్పుటలేదు; తండ్రి నా యందు నివసించుచు తన క్రియలు చేయుచున్నాడు.। 11.తండ్రి యందు నేనును నా యందు తండ్రియు ఉన్నామని-నమ్ముడి; లేదా యీ క్రియల నిమిత్తమైనను నన్ను నమ్ముడి.। 12.నేను తండ్రి యొద్దకు వెళు చున్నాను గనుక నేను చేయు క్రియలు నా యందు విశ్వాసముంచువాడును చేయును, వాటికంటే మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.। 13. మీరు నా నామమున దేని నడుగదురో తండ్రి కుమారుని యందు మహిమపరచబడుటకై దానిని చేతును.। 14.నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును.**

14:8 "ఫిలిప్పు ఆయనతో అనెను" మోషే, యెషయా లేక యెహేజ్కేలు వలె ఫిలిప్పు దేవుని దర్శనమును కోరుచున్నట్లున్నది. అది ఫిలిప్పు ఎప్పుడు ఆయనను చూచి యెరిగి యున్నాడో, అప్పుడు దేవుని చూచి యెరిగి యున్నారని రూడిపరుస్తూ జవాబు చెప్పాడు.(కొలొ 1:15; హెబ్రీ 1:3)!

**ఎన్.ఎ.ఎస్.బి మనకు అదిచాలు.**

**ఎన్.కె.జె.వి మనకు సరిపోతుంది అది.**

**ఎన్.ఆర్.ఎస్.వి మనము తృప్తి పొందగలము.**

**టి.ఇ.వి మనకు అవసరమైనది అది మాత్రమే.**

**ఎన్.జె.బి అప్పుడు మనము సంతృప్తి చెందియుందుము.**

ఈ శిష్యులు పరిసయ్యులవలే కొంత నిశ్చయతను కోరుచున్నారు. ఎలాగైతేనేమి ఆత్మీయ విషయాలలో విశ్వాసుల విశ్వాసము వలన నడవవలెను గాని చూచి నమ్ముట మీద ఆధారపడకూడదు (కొరి 4:18; 5:7) నమ్మకమే విషయము!

**14:9 "నేనింతకాలము మీతో ఉండనను"** ఇది బహువచనము. వారందరూ ఆలోచించే ప్రశ్న ఫిలిప్పు అడుగుచున్నాడు.

**"నన్ను చూచినవాడు తండ్రిని చూచియున్నాడు"** ఇది సంపూర్ణ కర్తలర్ధక అసమాపక్రియ మరియు వర్తమాన కర్తలర్ధక క్రియ, దీని భావము చూచియున్నాడు మరియు చూచుచునేయున్నాడు యేసు దేవునిని సంపూర్ణముగా బయల్పర్చినాడు (కొలొ 1:15; హెబ్రీ 1:3)

**14:10 ఈ ప్రశ్న గ్రీకులలో "అవును" అనే జవాబును ఎదురుచూచున్నాడు.**
మీరు...మీరు మొదటి మీరు అన్నది ఏకవచనం ఫిలిప్పుకు చెందనది. రెండవమారు బహువచనం, అది అపోస్తులుల గుంపునకు చెందినది (వచనం 7,10) ప్రత్యేక అంశం నిలిచియుండుట 2:10 లో చూడుము.
**"నేను మీతో చూపుచున్న మాటలు నా యంతట నేనే చెప్పుట లేదు"** అన్ని విషయాలలో యేసు తండ్రి పక్షముగా చేయుచున్నాడు.(24;5:19,30; 7:16-18; 8:28; 10:38; 12:49) యేసు వారి బోధనలన్నియు తండ్రి యొక్క మాటలే (24).
**"తండ్రి నా యందు ఉన్నాడు"** నొక్కి చెప్పబడిన ఆది 17 అధ్యాయములో ప్రధాన యాజకుని ప్రార్థనలో తండ్రి మరియు కుమారుల సహవాసము 15వ అధ్యాయములో క్రీస్తునందు విశ్వాసులు నిలిచియుండుటకు ఆధారముగా ఉన్నది. యోహాను సువార్త రక్షణను 1.సిద్ధాంతము 2.సహవాసము 3.విధేయత 4.అంటుకట్టబడియుండటగా ప్రత్యేక్షపరచబడింది. నమ్మిదేమంటే మొదటిది అసలైనదని నమ్ముదురు.(బ్రూస్ ఎమ్ మెట్జర్ టెక్ష్చువల్ కామెంటరీ ఆన్ ద గ్రీక్ న్యూ టెస్ట్మెంట్ అవకాశము బి. ఇది ఇచ్చుచున్నది. పి.244) అనేక ఆధునిక తర్జుమాలు "నా యందు" ఉంచినవి కాని అది అని కలిపినది.(ఇది నమ్ముట యందు ముఖ్యమన్నట్లు చూపిస్తుంది.)
**"ఈ క్రియల నిమిత్తమైనను నన్ను నమ్ముడి"** యేసు వారిని తన క్రియన యందు నమ్మకముంచుడి అని చెప్పుచున్నాడు (యోహా 5:36; 10:25,38) ఆయన క్రియలు పా.నిబంధన ప్రవచనములను నెరవేర్చాయి. ఆయన కార్యాలు ఆయన ఎవరో బయలుపర్చాయి! అపోస్తులులు మనవలె విశ్వాసమునందు ఎదుగువలెను.
**14:2 "విశ్వాసముంచువాడు...చేయును"** విశ్వాసముంచుట మానసిక చర్య మాత్రమే కాదు అయితే క్రియలతో కూడిన మాట. "నా కంటే గొప్ప కార్యములు అతడు చేయును" అనునది భవిష్యత్తులో జరుగు కార్యమునకు సూచనగా "అతడు గొప్పకార్యములు చేయును" అని తర్జుమా చేయబడవలసి ఉన్నది. ఇది సాధారణముగా 1.భౌగోళికముగా 2.అన్యుల పరిచర్య 3.ప్రతి విశ్వాసితో ఆత్మీము ఉండుటను సూచించుచున్నది. (ప్రత్యేక అంశము : ప్రార్థన, అపరిమితమైనది అయినను పరిమితమే 1.యోహా 3:22 లో చూడుము.
**14:13-14 "నా నామమున మీరేమి నన్ను అడిగినను నేను చేతును"** మన ప్రార్థనలకు జవాబు ఇవ్వడము ఆయన గుణశీలము మీద ఆధారపడియున్నదని యేసు చెప్పుచున్నాడు. అని. అ.కా 7:39 లో సైఫను యేసుకు ప్రార్థించాడు. 2.కొరి 12:8 లో పౌలు యేసుకు ప్రార్థించాడు. యోహాను 15:6 లో మరియు 16:23 లో విశ్వాసులు తండ్రికి ప్రార్థించారు. యేసు నామములో ప్రార్థించుటకు మంత్రము అనేది ఏది లేదు. చివరిలో మన ప్రార్థనకు ఆయన పేరువాడాలి. అయితే యేసు యొక్క గుణశీలము మరియు ఆయన చిత్తములో ప్రార్థించాలి.
ఇతర అంశముల మీద క్రైస్తవ సిద్ధాంతమును గూర్చి చెప్పుటకు సమాంతర రచనల భాగాలను పరిశీలిచుటకు ఇది మంచి ఉదాహరణ. "మనము ఏమి అడిగినను" వీటితో బేరీజులేసుకోవాలి 1.నా నామమున (యోహె 14:13-14; 15:7,16; 16:23; 2.అడుగుచూనే వుండాలి (మత్త 7:7-8; లూకా 11:5-13; 18:1-8) 3.ఇద్దరు ఏకీభవించాలి.(మత్త 18:19) 4.నమ్మికయుంచుట (మత్త 21:22) 5.సందేహము లేకుండా (మార్కు 11:22-24; యాకో 1:6-7) 6.స్వార్ధపూరితంగా కాకుండా (యాకో 4:2-3) 7.ఆయన ఆజ్ఞలు పాటించాలి (1యోహా 3:22) మరియు 8.దేవుని చిత్త ప్రకారంగా (మత్త 6:10, 1యోహా 5:14-15). యేసు నామము ఆయన గుణలక్షణములను ప్రతిబింబిస్తుంది. ఇది యేసు యొక్క హృదయము యరియు మనస్సుకు సూచించుటకు మరియొక విధానము. ఈ మాట తరచుగా యోహానులో కనబడుతూ ఉంటుంది (14:13-14,26; 15:16; 16:3-26) ఎంతగా ఒకడు క్రీస్తువలె ఉంటే అంతగా అతని ప్రార్థనలకు అవును అనేటట్లు నిశ్చయపరిచే విధంగా జవాబు ఉంటుంది. దేవుడు అనేక మంది విశ్వాసులకు ఆత్మీయంగా చేయగలిగిన బాదాకరమైన కార్యమేదనగా లోకసంభందమైన, స్వార్ధపూరిత ప్రార్థనలకు జవాబుచ్చుట 1యోహాను 3:22 చూడుము.

**ప్రత్యేక అంశము :** సార్ధకమైన ప్రార్థన.

ఎ. త్రియేక దేవునితో ఒక వ్యక్తిగత సంబంధమునకు చెందినది.

1. తండ్రి చిత్తమునకు సంబంధించినది. (ఎ) మత్తయి 6:10 (బి) యోహాను 3:22 (సి) 1 యోహాను 5:14-15.
2. యేసునందు నిలిచియుండాలి యోహాను 15:7
3. యేసు నామములో ప్రార్ధించుట (ఎ) యోహాను 14:13,14 (బి) యోహాను 15:16 (సి) యోహాను 16:23-24.
4. ఆత్మీయందు ప్రార్ధించాలి. (ఎ) ఎఫె 6:18 (బి) యూదా 20.

బి. ఒకని వ్యక్తిగత ఉద్యేశ్యములకు చెందినది.

1. సంశయము లేకుండా (ఎ) మత్తయి 21:22 (బి) యాకో 1:6-7
2. దోషరహితముగా అడుగుట ------ యాకో 4:3.
3. స్వార్ధపూరితంగా అడుగుట ------- యాకో 4:2,3

సి. ఒకని వ్యక్తిగత అవకాశములకు చెందినవి.

1. పట్టుదల కలిగియుండుట. (ఎ). లూకా 18:1-8 (బి) కొలొ 4:2 (సి) యాకో 5:16
2. కుటుంబంలో విభేదాలు లేకుండా 1 పేతు 3:7
3. పాపము (ఎ) కీర్తన 66:18 (బి) యెష 59:1-2 (సి) యెష 64:7

ప్రార్థనలన్నింటికి జవాబు ఇవ్వబడుతుంది, కాని ప్రార్థనలన్నియు సార్ధకమైనవి కాదు. ప్రార్థన ఇరు ప్రక్కల ఉన్న వారి సంబంధము. విచారకరమైన విషయము ఏమంటే విస్పష్టముగాలేకున్ననూ అట్టి విశ్వాసము విన్నపములకు సమాధానము ఇచ్చుచున్నాడు. ప్రత్యేక అంశము. విజ్ఞాపన ప్రార్థన కొలొ 4:3 లో చూడుము.

**"యెడల"** అనునది మూడవతరగతి షరతులతో కూడిన వాక్యము దీని భావము బలమైనకార్యము.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 14:15-17.**

**15. మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు.। 16.నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణ కర్తను 1, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకను గ్రహించును.। 17.లోకము ఆయనను చూడదు, ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు; మీరు ఆయనను ఎరుగుదురు ఆయన మీతో కూడా నివసించును, మీలో ఉండును.।**

**14:5 "మీరు నన్ను ప్రేమించిన యెడల, నా ఆజ్ఞలను గైకొందురు"** ఇది మూడవ తరగతి షరతతో కూడిన వాక్యము అది బలమైన కార్యమును గూర్చి మాట్లాడుచున్నాది. విధేయత చాలా ప్రాముఖ్యము (8:51; 14:23-24; 15:10; 1 యోహాను 2:3-5; 3:22,24; 5:3; 2యోహా 6; లూకా 6:46) 21,23 మరియు 24 కూడా ఇదే సత్యమును నొక్కి చెప్పుచున్నవి. విధేయత నిజమైన మార్పుకు ఋజువు (యాకొబు మరియు 1 యోహాను).

**14:16 ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి, టి.ఇ.వి-"మరియొక సహాయకుడు"**

**ఎన్.ఆర్.ఎస్.వి-"మరియొక ఉత్తరవాది"**

**ఎన్.జె.బి-"మరియొక ఆదరణకర్త"**

"మరియొక" అను పదము గ్రీకు పదము (ఎల్లో) ను తర్జుమా చేయుచున్నది దీని భావము ఇటువంటి మరియెకలి". పరిశుదాత్మకు మరియొక యేసుగా పిలువబడింది.(జి.కాంప్‌బెల్‌మొర్గాన్).

రెండవ పదము గ్రీకు పదము పారాక్లీంటస్. ఇది 1యోహా 2:11 లో యేసుకు వాడిబడియున్నది. మరియు పరిశుద్ధాత్మకు యోహా 14:26 లో (ఆదరణకర్తగా) మరియు 16:7-14 వాడబడినది. దీని శబ్దలక్షణము ప్రకారము న్యాయశాస్త్ర సంభందముగా ఆయనతో ఉండి సహాయపడువాడు. కావున (అడ్వికేట్) న్యాయవాది పదము ఖచ్చితంగా ఈ మాటను తర్జుమా చేసి "ఆదరణ" (పారక్టీస్) 2 కొరి 1:3-11 లో తండ్రికి వాడబడింది.

**ప్రత్యేక అంశము: యేసు మరియు ఆత్మ**
ఆత్మ యొక్క కార్యమునకు కుమారునికిని మధ్య ద్రవ స్వభావం వున్నది. జి.క్యాంప్‌బెల్ మోర్గాన్ చెప్పినదేమంటే ఆత్మకు మరియొక మంచినామము "మరియొక యేసు" ఈ క్రింది నివ్వబడినవి పోలికలు కుమారుడు మరియు ఆత్మకు గల బిరుదులకు పనులను చూపించే సమాంతర పదము పట్టిక.

1. ఆత్మ యేసు ఆత్మ అని పిలువబడెను లేక అదే భావప్రకటనలు (రోమా 8:9; 2 కొరి 3:17; గలతి 4:69; పేతు 1:11)
2. ఇద్దరును అదే పదములతో పిలువబడిరి.
   ఎ. "సత్యము" 1. యేసు, యోహాను 14:6 (2). ఆత్మ, (యోహా 14:17; 16:13)
   బి. "నాయ్యవాది" (1) యేసు, యోహాను 2:1 (2) ఆత్మ, (యోహా 14:16,26; 15:26; 16:7)
   సి. "పరిశుద్ధుడు" (1) యేసు, లూకా 1:35; 14:26) (2) ఆత్మ, (లూకా 1:35)
3. ఇద్దరును విశ్వాసులలో నివశిస్తారు.
   ఎ. యేసు (మత్త 28:20; యోహా 14:20,23; 15:4-5; రోమా 8:10,11; కొరి 16:5; గల 2:20; ఎఫె 3:17; కొలొ 1:27)
   బి. ఆత్మ (యోహా 14:16-17; రోమా 8ం9,11; 1కొరి 3:16; 6:19; 2 తిమో 1:14)
   సి. తండ్రి కూడా (యోహా 14:23; 2 కొరి 6:16).

**"ఆయన మీతో ఎల్లప్పుడునుండును"** పరిశుద్ధాత్మను సూచించడంలో మూడు భిన్నమైన విభక్తులు వాడబడియున్నవి. 1.మోటా (వచనం 16) ఇది "తో" సమానం (2) "పారా" (వచనం 17) వలె 8 వంటిది (3) ఎన్ (వచనం 17) అది "లో"కి సమానం పరిశుద్ధాత్ముడు మన "తో"ను మన "వలె" మన "లోను" ఉంటాడు. విశ్వాసులలో యేసు జీవితం రుజువుచేయుట అతని యొక్క విధియుగాంత వరకు ఆయన మనతో ఉంటాడు. (వ 18 మత్త 28:20). ఆత్మ "అతడు" అని పిలువబడుటను గమనించుడి (14:16-17,26; 16:11). తరచూ కె.జె.వి లో ఆత్మ "ఆది" అని సంభోదించబడుచున్నాడు ఎందుకనగా గ్రీకులో ఆత్మ అను పదము "నపుంసకలింగము"గా (14:17,26; 15:26) అతడు త్రిత్మములో మూడవ వ్యక్తియైయున్నాడు. త్రిత్వము అను పదము బైబిలు సంబంధమైనది కాదు. కాని యేసు దైవత్వం అయితే, ఆత్మ వ్యక్తి అయితే, ఆత్మవ్యక్తి ఎప్పుడు ఒక విధంగా త్రిత్వము యొక్క ఐక్కత కనిపిస్తుంది. దేవుడు ఒక దైవము కాని మూడు స్థిరమైన, వ్యక్తిగతత్వము గలది ప్రత్యేక్షతలు.(మత్త 3:16-17; 29:19; అ.కా 2:33-34; రోమా 8:9-10; 12:4-6; 2కొరి 1:21; 13:14; ఎఫె 1:36,14; 2:18; 4:4-6; తీమో 3:4-6; 1పేతు 1:2)

**14:17 "సత్యస్వరూపియగు ఆత్మ"** "సత్యము" ఇక్కడ వచనం వంటి వర్ణన కలిగియుంది.(15:23; 16:13; 1 యోహా 4:6) ఈ మాట ఆత్మను (1) దైవత్వంగాను లేక (2) తండ్రి దైవత్వంను బయలుపరుచు వాడుగాను వర్ణించుచున్నది. ప్రత్యేక అంశము సత్యము 6:55 మరియు 17:3 లో చూడుము.

**"ఆయనను"** ఇది "ఆత్మ అను పదముతో సమాంతరమగు నపుంసకలింగము (న్యూమా) అయినప్పటికినీ మరియొక సందర్బంలో సర్వనామము వాడబడియున్నది.(26; 15:26; 16:7,8,13,14)పరిశుద్ధాత్ముడు పురుషుడు కారు స్త్రీ కాదు; అతడు ఆత్మ. అతడు కూడా ఖచ్చితమైన ప్రత్యేకమైన వ్యక్తిత్వమైయున్నాడు అని గుర్తుంచుకొనవలెను.(4:3; థెస్స 5:19). "లోకము ఆయనను పొందనేరదు" పరిశుద్ధాత్మ క్రీస్తు నందున్న విశ్వాసము వలన మాత్రమే స్వీకరిచగలము (1:10-12) విశ్వాసికవసరమైన ప్రతి దానిని అతడు అను గ్రహించును (రోమా 8:1-11) విశ్వాసము లేని లోకము ఆత్మీయ విషయాలను గ్రహించలేదు లేక అభినందించలేదు (1కొరి 2:14).

**ఎరుగదు...ఎరుగదు:** బహుశా ఇది యోహాను ఒక పదాన్ని రెండు పర్యావ విధాలుగా ఉపయోగించు మరియొక పద్ధతి కావచ్చును. హెబ్రీ భాషలో ఈ పద్ధతి వ్యక్తిగత, సంభంద భాంధ్యవ్యము కావచ్చును.(ఆది 4:1; యిర్మి 1:5) గ్రీకు వాడుక జ్ఞానమైయుండవచ్చును. సువార్త యనునది వ్యక్తిగతమైనది మరియు సంభందభాందవ్యమును గూర్చినది.

**"ఆయన మీతో నివసించును"** నివసించుట అనేది యో హాను రచనలలో ప్రాముఖ్యమైన విషయము. ప్రత్యేక అంశము 1యోహా 2:10 లో చూడుము. తండ్రి కుమారుని యందు నిలిచియుండును, ఆత్మ విశ్వాసుల యందు నిలిచియుండును, విశ్వాసులు కుమారుని యందు నిలిచియుండును. ఈ నిలిచియుండు, వేరొక నిర్ణయము లేక ఉద్రేక సంబంధమైన ప్రతిస్పందన కాదు.

**"మీలో నివసించుట"** మీ "మధ్య" లేక (బహువచనం ఎన్.ఆర్.ఎస్.వి క్రింది లైనులో) "మీలో" (బహువచనం) ఎన్.ఆర్.ఎస్.బి, ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి, టి.ఇ.వి, ఎన్.జె.బి) గా అర్థము చేసుకొనగలము. దేవుడు విశ్వాసిలో జీవించియుండట అద్భుతమైన వాగ్ధానము. ఈ ముగ్గురు వ్యక్తులు అనగా త్రిత్వము విశ్వాసులతో నివసించుదురు అని రూఢిపర్చుచున్నది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 14:15-17.**

**18.మిమ్మును అనాథలనుగా విడువను, మీ యొద్దకు వత్తును. కొంతకాలమైన తరువాత లోకము నన్ను మరి ఎన్నడును చూడదు; 19.అయితే మీరు నన్ను చూతురు. నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు.। 20.నేను నా తండ్రి యందును, మీరు ప్రేమించువాడు; నన్ను ప్రేమించువాడు ఉన్నామని ఆ దినమున మీరెరుగుదురు.। 21. నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు; నన్ను ప్రేమించువాడు నా తండ్రి వలన ప్రేమింపబడును; నేనును వానిని ప్రేమించి, వానికి నన్ను కనబరుచుకొందునని చెప్పెను.। 22.ఇస్కారియోతు కాని యూదా ప్రభువా, నీవు లోకమునకు కాక మాకు మాత్రమే నిన్ను నీవు కనబరుచుకొనుటకేమి సంబవించేనని అడుగగా.। 23.యేసు-ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, మేము వాని యొద్దకు వచ్చి వాని యొద్ద నివాసము చేతుము.। 24.నన్ను ప్రేమింపని వాడు నా మాటలు గైకొనడు; మీరు వినుచున్న మాట నా మాట కాదు, నన్ను పంపిన తండ్రిదే.**

**14:18 "నేను మిమ్ములను అనాథలనుగా విడువను, నేను మీ యొద్దకు వత్తును"** యేసు చేసిన ప్రతి వాగ్దానమును తన మొదటి పునరుత్థాన ప్రత్యేక్షతలో పస్కాభోజనము తరువాత ఆదివారము సాయంకాలము, మేడగదిలో నెరవేర్చియున్నాడు. కొంతమంది వాఖ్యాన కర్తలు, పెంతెకోస్తునాడు పరిశుద్ధాత్మ యొక్క రాకను గూర్చిన సందర్భమును సూచించుచున్నాను.

**14:19 "కొంతకాలము తరువాత లోకము నన్ను ఎన్నడు మరిచూడదు, కాని మీరు నన్ను చూతురు"** 20వ వచనం అడుగుటకు యేసు యొక్క పునరుత్థానము, తదుపరి జరిగిన ప్రత్యేక్షతను తెలియజేస్తుంది. ఇది యేసును మరియెక ప్రశ్న అడుగుటకు 22వ వచనంలో యూదా తీసుకొనియున్నాడు. శిష్యులు ఇంకనూ భూసంభందమైన మెస్సియా రాజ్యము నిర్మిస్తాడనియు మరియు వారు లోకమునకు చూడదు అని చెప్పనప్పుడు ఆందోళన చెందియున్నారు. యేసు 23,24 వచనంలో ప్రశ్నకు ఇస్తున్న జవాబు ఏమనగా ప్రతి క్రైస్తవ జీవితంలోను ఆయనను మహిమపరచు కొనటను బట్టి లోకము ఆయనను చూచునని జవాబిచ్చెను.

**"నేను జీవించియున్నాను గనుక మీరును జీవింతురు"** యేసు పునరుత్థానము దేవుడు తన శక్తిని బయలుపర్చుటకును మరియు జీవమునిచ్చుటకునైయున్నది. (రోమా 8:11-11; 1కొరి 15).

**14:20 "ఆ దినమున"** ఈ మాట సాధారణముగా రాకడ సంబంధమైన విధానములో వాడబడినది కాని ఇక్కడ పునరుత్థానమునకు తదుపరి జరుగు యేసు ప్రత్యేక్షతను ఉద్దేశించి చెప్పుచున్నాడు లేక పెంతికోస్తు దినమందు రాబోవుచున్న పరిశుద్ధాత్మ నింపుదలను గూర్చి చెప్పియుండవచ్చును.

**"మీరు ఎరిగియుందురు"** తరచు "ఎరిగియుండుట" హెబ్రీ బాషలో తరచుగా వ్యక్తిగత సహవాసమును సన్నిహిత సంభందము కొఱకు ఉపయోగించబడింది, కాని ఇక్కడ దాని వెంటనే ఆ దినము (హోటి) అను

పదము వాడబడుట విషయమును వివరించుచున్నది. ఈ మాట "నమ్ముట" వలేనే రెండు రకములు అర్థములు కలిగియున్నది. ఈ రకమైన మాటలు సువార్తను వ్యక్తపరుచుటకు యోహాను ఎన్నుకుంటున్నాడు. విశ్వసులు ఆయన ఎరిగియున్నారు. (విశ్వాసముంచారు) ఆయనను గూర్చిన సత్యములను కూడా ఎరిగియుండాలి (దానినినమ్మారి).

**"నేను నా తండ్రి యందు ఉన్నాను, మీరు నా యందున్నారు, నేను మీ యందున్నారు"**యోహాను తండ్రికి, యేసుకు మధ్య ఉన్న ఏకత్వాన్ని తరచూ నొక్కి వక్కానించుచున్నాడు.(10:38; 14:10-11; 17:21-23) తండ్రియు, యేసు కలిసి ఉన్నారు అను సత్యమును ఇక్కడ చేర్చుచున్నాడు. అలాగే యేసు తన్ను వెంబడించువారు కూడా అలాగే ఉన్నారను సత్యమును చెప్పుచున్నాడు.

**14:21 "నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడు"** ఇవి రెండు వర్తమాన కాలాన్ని సూచించే అసమాపక క్రియలు. విధేయత ప్రాముఖ్యమైనది.(15:10; లూకా 6:46; 1యోహా 5:3, 2యోహా 6 ) నిజమైన మారుమనస్సుకు ఇది రుజువు (23)అపోస్తలలు యూదులైయున్నారు. వారి యొక్క రచనలలో వేర్వేరు అర్థములనిచ్చే పదములను వాడియున్నారు. యూదుల ప్రార్థనలో ద్వితీ. 6:4-5 లోని భాగాన్ని ఆరాధనలో ప్రారంభములో ఉపయోగిస్తారు.దానిని "షేమ" అని అంటారు. దానర్థము చేయునట్లు వినుము! ఇది యోహాను వాఖ్యాన ఆయన ఉద్దేశ్యముల గూర్చిన ఒకే ఒక్క ఆధారము. యేసు మరియు లేఖనముల అధికారము సరియైనది విశ్వాసులు రూడిపర్చుచున్నారు. తర్కము, అనుభవము మరియు సంస్కృతి అనునవి సహాయము కొరకు ఉండినవే గాని నిశ్చయము కాదు. ఇక్కడ కుమారునికి, పరిశుద్ధాత్మకార్యమునకు మధ్య ప్రవహించే బంధం వుంది "జి.కాంప్‌బెల్‌మోర్గాన్" ఆత్మకున్న మంచిపేరు "మరియొక" యేసు అని చెప్పాడు ప్రత్యేక అంశం 14:16 లో చూడుము.

**14:22 19వ వచనము వద్ద నోటు చూడుము.**

**"యూదా"** (యూదా ఇస్కరియోతు కాదు) ఇది తద్దయికి మరియొక పేరు (మత్త 10:3; మార్కు 3:18)

**14:23 "అయితే"** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. శక్తివంతమై పనిని గూర్చి మాట్లాడునది. శిష్యులు యేసు కొరకు ప్రేమ కలిగియుండుట ఒకరికొకరు ప్రేమ కలిగియుండుటలో చూడగలరు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) 14:25-31.**

**25. నేను మీ యొద్ద ఉండగానే ఈ మాటలు మీతో చెప్పితిని.। 26.ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నింటిని మీకు జ్ఞాపకముచేయును.। 27.శాంతి మీకను గ్రహించివెలుచున్నాను; నా శాంతినే మీకను గ్రహించుచున్నాను; లోకమిచ్చినట్లుగా నేను మీకను గ్రహించుట లేదు; మీ హృదయమును కలవరపరనీయ్యకుడి, వెరనియ్యకుడి.। 28.నేను వెళ్ళి మీ యొద్దకు వచ్చెదనని మీతో చెప్పినమాట మీరు వింటిరి గదా. తండ్రి నా కంటే గొప్పవాడు గనుక మీరు నన్ను ప్రేమించిన యెడల నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నానని మీరు సంతోషింతురు.। 29. ఈ సంగతి సంభవించినప్పుడు, మీరు నమ్మవలెనని అది సంభవింపకముందే మీతో చెప్పుచున్నాను.। 30. ఇకను మీతో విస్తరించిమాటలాడను; ఈ లోకాధికారి వచ్చుచున్నాడు. నాతో వానికి సంబంధమేమియులేదు.। 31. అయినను నేను తండ్రిని ప్రేమించుచున్నానని లోకము తెలిసికొనునట్లు తండ్రినాకు ఆజ్ఞాపించినది నెరవేర్చుటకు నేనీలాగు చేయుచున్నాను. లెండి, యిక్కడ నుండి వెళ్ళుదము.**

**14:25** ఇది మేడగదిలో బోధలకు సంబంధించియున్నది. (15:11; 16:1,4,6,25,33)

**14:26 "పరిశుద్ధాత్మ"** త్రిత్వములోని మూడవ వ్యక్తికి ఈ బిరుదు 1:33 లోను మరియు యోహానులో ఇక్కడను వాడబడింది.

**ప్రత్యేక అంశం:** 1యోహాను 2:20లో పరిశుద్ధుడైన ఒక్కడు బిరుదు అయినప్పటికినీ అనేకమైన ఇతర పేరులతో కూడా యోహాను సువార్తలో పిలవబడుచున్నాడు. (ఆదరణకర్త, సత్యస్వరూపియగు ఆత్మ, ఆత్మ). కొ.నిలో అనేక భాగాలలో ఆత్మ వ్యక్తిగతమైనదని చూపు పదములు ఉపయోగించబడినది.(మత్త 3:29; లూకా 12:12; యోహా

14:26; 15:26; 16:7-15) అక్కడక్కడ నపుంసకలింగములో సర్వనామము వాడబడింది కారణమేమనగా ఆత్మకు గ్రీకులో "న్యూమా" నపుంసకలింగము వాడబడింది (14:17; రోమా 8:26).

**"త్రిత్వ సిద్ధాంతమును గూర్చి ఈ సందర్భములో ఒక మాట"** త్రిత్వము అనే పదము బైబిలు సంబంధమైన పదముకాదు, కాని అనేక భాగలలో ముగ్గురు వ్యక్తులుగా కలిసి ప్రత్యేక్షమగుట చూడగలము (మత్త 3:16-17; 28:19; యోహా 14:26; అ.కా 2:32-33,38,39; రోమా 1:1-4; 5:1,5; 8:1-4,8-10; 1కొరి 1:21-22; 13:14, గల 4:4-6; ఎఫె 1:3-14; 17:2,14; 4:4-6; 2థెస్స 2:13; తీతు 3:4-6; పేతు 1:2) యేసు దేవుడైయుండి ఆత్మ వ్యక్తియైయుండిన యెడల మరియు వేదాంతపరంగా ఏక దేవతా ఆరాదికులుగా వుంటారు (ద్వితీ 6:4-6) మనము ముగ్గురు ఏకమైన త్రిత్వములోనికు నడిపింపబడియున్నము, వృద్ధియగుచున్న ప్రత్యేక్షతలలోనికి కాదు గానీ నిత్యత్వముగల వ్యక్తిత్వములోనికి.

**త్రిత్వము:** త్రిత్వములోని ముగ్గురు యొక్క వ్యక్తుల కర్తవ్యమును గమనించండి. "త్రిత్వము" అనే పదము "టెరులియన్" వలన మొదట వాడబడినది. ఇది బైబిలు సంబంధమైన మాటకాదు గాని ఆ విషయము దానిలో కనిపించుచున్నది.

1. సువార్తలు
   (ఎ) మత్తయి 3:16-17; 28:19 (మరియు ఇతర సువార్తలు)
   (బి) యోహాను 14:26
2. అపోస్తలలు కార్యములు అ.కా 2:32-38,38-39
3. పౌలు
   ఎ. రోమా 1:4-5; 5:1,5; 8:1-4, 8-10
   బి. 1కొరి 2:8-10; 12:4-6
   సి. 2కొరి 1:21; 13:14
   డి. గల 4:4-6
   ఇ. ఎఫె 1:3-14,17; 2:18; 3:14-17; 4:4-6
   ఎఫ్. 1థెస్స 1:2-5
   జి. 2థెస్స 2:13
   హెచ్. తీమో 3:4-6
4. పేతురు ----- 1పేతురు 1:2
5. యూదా ----- 20-21 వచనములు

**ఇది పాతనిబంధనలో చెప్పబడింది.**

1. దేవునికి బహువచనము వాడబడుట.
   (ఎ) ఎలోహీమ్ అనేది బహువచనము, దేవునికి వాడినప్పుడు ఎప్పుడూ ఏకవచనము.
   (బి) "మనము" ఆదికాండంతో 1:26-27; 3:22; 11:7
   (సి) "ఒక్కడు" ద్వితీ 6:4 లో (షిమా) ఇది బహువచనం (ఆది 2:24; యెహెూ 37:17)
2. ప్రభువు దూత దైవత్వము యొక్క దృష్యమైన ప్రతినిధి
   (ఎ) ఆది 16:7-13; 22:11-15; 31:11,13; 48:15-16
   (బి) నిర్గమ 3:2,4; 13:21; 14:19;
   (సి) న్యాయాధి 2:11; 6:22-23; 13:3-22
   (డి) జెకర్యా 3:1-2

3. దేవుడు మరియు ఆత్మ వేరుగాఉన్నాడు. ఆది 1:1-2; కీర్త 104:30; యెష 63:9-11; యెహె 37:13-14
4. దేవుడు (యెహెూవా) మరియు మెస్సియా కీర్త 45:6-7; 110:1; జెక 2:8-11; 10:9-12.
5. మెస్సియ్యా మరియు ఆత్మవేరు, జెక 12:10
6. ముగ్గురుని గూర్చిన ప్రస్తావన యెషయా 48:16; 61:1 లో చెప్పబడింది.

యేసు యొక్క దైవత్వం మరియు ఆత్మవ్యక్తిత్మము భక్తి కలిగిన, ఏక దేవతా ఆరాధకులైన ఆదిమ క్రైస్తవుల సమస్యలకు కారణమైనవి

1. తెర్తుల్లియన్ - తండ్రి కంటే కుమారుడు తక్కువవాడుగా ఉన్నాడు.
2. ఆరిజన్ - దైవత్వము విషయములో కుమారుడు, ఆత్మ దేవుని కంటే తక్కువ వారుగా ఉన్నారు.
3. ఏరియస్ - కుమారుని, ఆత్మకు దైవత్వము లేదన్నాడు.
4. మోనార్కివిజమ్ - దేవుని యొక్క విజయవంతమైన మహిమపరచుటను నమ్మినాడు.

త్రిత్వము అనేది బైబిలు సమాచారము వలన చారిత్రకముగా అభివృద్ధి పరచబడిన సమాచారము.

5. యేసు యొక్క పరిపూర్ణ దైవత్వము, తండ్రికి సమానము అను విషయాని 325 ఎ.డి వైసీయా కౌన్సిల్‌లో **"తండ్రి వలన పంపబోవువాడు"** ఆదిమ సంఘములో (4వ శతబ్ధములో) ఆత్మ తండ్రి దగ్గర నుండి పంపబడినాడా (3:34; అ.కా 2:33) లేక కుమారుని వద్ద నుండి పంపబడినాడా అని తీవ్రమైన వాదులాట వుండేది.(యోహా 15:26; 16:7; లూకా 24:49) వేదాంతపరమైన ఈ సంగతి విషయమై "ఆరియస్ మరియు అతనేసియస్ వాదములో తండ్రియైన దేవుడు. కుమారుడైన దేవుని మధ్య నిత్యత్వము మరియు దైవత్వము సమానముగానే, సంపూర్ణముగానేఉన్నట్లు అంగీకరించారు.

**"మీకు అన్ని విషయములు బోధించును"** దీనిని విచారించి తీర్మానించాలి.జ్ఞాన విషయములన్నింటిలోను ఆత్మ విశ్వాసులకు బోధించుదు గానీ ఆత్మీయ సత్యము, ముఖ్యముగా యేసు యొక్క వ్యక్తిత్వమునకు మరియు పనికి కలిగిన సంభందము మరియు సువార్తకు గల సంభందము.

**నేను మీతో చెప్పినవన్నియు మీకు జ్ఞాపకము చేయును.** ఆత్మ యొక్క పనులు (1)పనులు ఒప్పింపజేయును (2) వారిని క్రీస్తు యొద్దకు నడిపించును. (3) వారికి క్రీస్తులో బాప్తిస్మమిచ్చును. (4)వారిలో కీస్తు స్వరూపమును రూపించును (16:7-15) మరియు ఆయన యేసు వారికి చెప్పినవన్ని జ్ఞాపకము చేసి, వాటిని వివరించును గనుక వారు లేఖనములలో వ్రాయుదురు. యేసు ఆయన పునరుత్థానము తరువాత వారికి భోదించును ప్రాముఖ్యముగా పాతనిబంధన గ్రంథమును ఆయననను గూర్చి ఏమిచెప్పుచున్నది, ఆయన ద్వారా ఏమి నెరవేరినవి అను విషయాలను భోదించాలి. (లూకా 24)

**శాంతి మీకను గ్రహించుచున్నాను, నా శాంతిని మీ కనుగ్రహించుచున్నాను** విశ్వాసుల శాంతి పరిస్థితులకు సంభందించినగా లేదు, ఆయన వాగ్ధానము మరియు ప్రసన్నత మీద ఆధారపడిన కెమ్మదియైయున్నది.

శాంతి అనుపదము కర్మర్ధక పదముగాను, దేవునితో సమాధానపడుట, కర్మర్ధక పరముగాను, సమస్యాత్మకమైన పరిస్థితులలో క్షేమము మరియు నెమ్మదికి సంబందించిన అనుభవముగా వాడబడినది. ఇది యూదులు శుభములు తెలియజేయు విధానము "షాలోమ్" ప్రతిబింబించుచున్నది. దీని భావము సమస్యలు లేక పోవుట మరియు సమృద్ధిని కలిగియుండుట.

**ప్రత్యేకాంశము : శాంతి**

గ్రీకు పదము యొక్క అసలు భావము తెగిపోయిన బంధాన్ని తిరిగి కలుపుట (యోహాను 14:27; 16:33; ఫిలీ 4:7) క్రొత్తనిబంధన గ్రంథము "శాంతి"ని మూడు విధములుగా వివరించుచున్నది.

1. కర్మర్ధక ఆలోచన క్రీస్తు ద్వారా దేవుని నుండి మనము పొందు శాంతి
2. కర్మర్ధక ఆలోచన మనము దేవునితో కలిగి ఉన్న సమాధానము (యోహాను 14:27; 16:33; ఫిలీ 4:7)
3. క్రీస్తు ద్వారా విశ్వసించిన యూదులను మరియు అన్యులను ఒక నూతన శరీరముగా దేవుడు ఐక్యపర్చాడు.

న్యూమేన్ అండ్ నిడ, ఎ ప్రాన్స్ లేటర్స్ హేండ్ బుక్ ఆ పాల్స్ లెటర్ టు ద రోమన్, పే.92లో శాంతిని గురించి మంచి వివరణ ఉన్నది. పాతనిబంధన గ్రంథము మరియు క్రొత్తనిబంధన గ్రంథములలో శాంతి అనే మాట వివిధ భావములను కలిగి ఉన్నది. ప్రాధమికంగా వ్యక్తి యొక్క జీవితంలో అన్ని విధములైన సుఖసంతోషాలు కలిగియుండుట; ఇది కనీసం యూదులలో కూడా ఆశ్వీచనానికి సంబందిచిన సూత్రముగా అలవర్చుకోనుట జరిగింది. ఈ పదము లోతైన భావమును కలిగి ఉన్నది. అది మెస్సయా ద్వారా కలుగు రక్షణ అనే భావమును కలిగియున్నట్లు యూదులు తలంచారు. ఈ సత్యమును బట్టి ఈ పదమును దేవుని సరియైన సహవాసము కలిగిన వారుగా చేయబడుదురు గాక అను భావము వచ్చునట్లు పర్యాయపదముగా కొన్ని సందర్భములలో ఉపయోగించియుండిరి. ఇక్కడ ఈ పదము దేవుడు మానవుని సరియైన సంబందమును కలుజేయుట వలన వారిద్దరి మధ్యలో సమ్మతి గల మనస్సు ఏర్పడింది. అను భావము వచ్చునట్లు వాడబడింది.

**మీ హృదయములను కలవరపడ నియ్యకుడి** ఇది నెగెటివ్ పార్టికల్‌తో కూడ ప్రెజెంట్ పాసివ్ ఇంపెరటివ్. దీని భావము కొనసాగుచూ కార్యమును ఆపివేయుట (14:1)

**మీరు నన్ను ప్రేమించిన యెడల** ఇది రెండవ తరగతి షరతులలో కూడిన వాక్యము. ఇది సత్యమునకు వ్యతిరేఖమైనదిగా పిలువబడుచున్నది. యేసు తండ్రి యొద్దకు వెళ్ళి ఆత్మను పంపించియున్నాడు అయితే వారు

**అది సంభవింపక ముందే మీతో చెప్పుచున్నాను** వారి విశ్వాసము బలపడు నిమిత్తము ఈలాగు చెప్పబడింది (13:19; 16:4).

**14:30 ఎన్.ఎ.ఎస్.బి "ఈ లోకాదికారి"**

**ఎన్.కె.జె.వి,ఎన్.ఆర్.ఎస్.వి**

**టి.ఇ.వి "ఈ లోకాదికారి"**

**ఎన్.జె.బి "ఈ లోకానికి రాజు"**

ఇది సాతానును సూచించుచున్నది, అతని అధికారము భూలోకములో ఇప్పుడు మాత్రమే. (12:31; ఎఫె 2:2; 2కొరి 4:4) యేసు బహుశా యూదా రాకను సాతాను రాకగా సూచిస్తున్నట్లుది.

**ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి "నాతో వానికి సంభందమేమియు లేదు".**

**ఎన్.ఆర్.ఎస్.వి, టి.ఇ.వి**

**ఎన్.జె.బి "నా మద వానికి ఏ అధికారమును లేదు".**

దీని భావము నా మీద నేరము మోపుటకు సాతాను ఏ విధమైన అవకాశము లేదు, ఏ అధికారమును లేదు, నాతో ఏ విషయంలోను సమానుడు కాడు. జేమ్స్ మఫట్ ఈ విధంగా తర్జుమా చేయుచున్నాడు "నా మీద ఏ మాత్రము పట్టు కలిగియుండలేదు" విలియమ్ ఎఫ్ బెక్ "వాదించుటకు ఏ అవకాశము లేదు" న్యూ ఇంగ్లీషు బైబిలు, నా మీద ఏ అదికారమును లేదు. 20వ శతాబ్ధము క్రొత్తనిబంధన "నాతో ఏ విషయంలోను సమానుడు కాడు".

**14:31 లోకము తెలుసుకొనునట్లు** సాతానుడు దేవుని యొక్క చిత్తములో ఉన్నాడు, మరియు మానవుని యొక్క విమోచన కార్యములో దేవుని యొక్క సంకల్పము నిమిత్తము పని చేయుచున్నాడు.

**వెండి, ఇక్కడ నుండి వెళ్ళుదము** ఇది ఒక ప్రెజెంట్ మిడిల్ ఇంపెరటివ్. ఇది ఒక సమస్యాత్మకమైన వాక్య భాగము ఎందుకనగా మత్త, మార్కు సువార్తలలో గెత్సెమని తోటలో యూదా మరియు సైనికులు యేసుని సమీపించునట్లు కనబడుచున్నది. మేడ గదిలోని అంశము ఈ సందర్భములో ఎందుకు వాడబడింది. అనునది అనిశ్చయము (అధ్యా 13-17). బహుశా యేసు మేడ గదిని వదిలి గెత్సెమనె వెళ్ళు మార్గములు ఇది భోదించుచూ యుండవచ్చును.

**చర్చించుకోను ప్రశ్నలు:-**

ఇది ద్యానించుటకు నడిపే వ్యాఖ్యానము దానర్థము బైబిలును మీ స్వంతం అర్థముచేసు కోవడములో దానిని మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనము కలిగియున్న వెలుగులో నడవవలెను మీరు, బైబిలు, పరిశుద్ధాత్మడు అర్థము చేసుకొవడములో ప్రాముఖ్యమైనవారు. మీరు దీనిని వాఖ్యానకర్తకు ముడి పెట్టకూడదు.

ఈ సంభాషణ ప్రశ్నలు ఈ పుస్తకపు ఈ విభాగములో పెద్ద విషయముల ద్వారా అలోచించుటకు సహాయపడేందుకు సహకరించును. అవి అలోచనను పట్టించేవి ఖచితముగా కాదు.

1. ప్రభువు భోజనమును గూర్చిన అసలు ఆచారమును యెందుకు పొందుపరచలేదు?
2. యెందుకు యేసు శిష్యులు పాదములను కడిగినాడు? మనమును ఒకరిపాదములు ఒకరు కడుగవలెనా?
3. యెందుకు యేసు యూదాను తన శిష్యుని యెన్నుకున్నాడు?
4. యేలాగు ఒకగు తాను నిజముగా క్రైస్తవుడునని తెలుసుకొనగలడు?

**యెహాను-15**

**అధునాతన అనువాదముల వాక్య విభజన**

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జెబి |
|---|---|---|---|---|
| యేసు నిజమైన ద్రాక్షవల్లి | నిజమైన ద్రాక్షవల్లి | క్రైస్తవ విశ్వాసి జీవితము యొక్క నమూనా | యేసు నిజమైన ద్రాక్షవల్లి | నిజమైన ద్రాక్షవల్లి |
| 15-1-10 | 15:1-18 | 15:1-11 | 15:1-4 | 15:1-17 |
| | ప్రేమ సంతోషం సంపూర్ణమాయెను | | 15:5-10 | |
| | 15:9-17 | | | |
| 15:11-17 | | | 15:11-17 | |
| | | 15:12-17 | | |
| ప్రపంచ ద్వేషం | ప్రపంచ ద్వేషం | | ప్రపంచ ద్వేషం | విశ్వాసులు మరియు లోకము |
| 15:18-16:4ఎ | | | | 15:18-16:4ఎ |
| 15:18-25 | 15:18-25 | 15:18-25 | 15:18-25 | |
| | | రాబోవు తిరస్కారము | | |
| 15:26-16:4ఎ | 15:26-16:4 | 15:26-27 | 15:26-16:4ఎ | |

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువ వలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది

**15:1-27కు కాలానుగుణ ఆలోచనలు :**

ఇది అద్భుతమైన ఇబ్బంది పెట్టె విభాగము ! ఇది విశ్వాసులకు దేవుని ప్రేమ యొక్క ప్రోత్సాహము మరియు వాగ్దానము యొక్క ప్రభావమును ఇస్తుంది. అయితే భయంకరమైన హెచ్చరికలు కూడా ఉన్నది. ఈ ప్రాంతములో వేదాంతపరమైన ఆచారములను చర్చించుట కష్టము. నా యొక్క ఇష్టమైన వ్యాఖ్యాన కర్తలలో ఒకని గుర్తు చేయనివ్వండి "ఎఫ్.ఎఫ్ బ్రూస్ అతని పుస్తకము "ప్రశ్నలు జవాబులు".

(ఎ) యోహాను 15:4-6 "యోహను 15:4,6లో" మనుష్యుడు నీయందుండని యెడల, "నీవు ఆయనందుండని యెడల" అని వ్యక్తపరచటంలో అర్థం ఏమిటి? ఆయన యందు ఉండక పోవుట సాధ్యమా? ఈ భాగములు వంటివి వాటంతట అవి

కష్టమైనవికావు. మనము వాటిని యితర లేఖనములతో మన యొక్క సిద్ధాంతముతో కొలిసినపుడు, మన సిద్ధాంతాల కొరకు ప్రాధమికంగా వాటిని వాడుటకు బదులుగా, ఇతర లేఖనాలతో కొలమానం చేసినప్పుడు కష్ట వస్తుంది. మన ప్రభువు మాట్లాడుచున్నప్పుడు సరిగ్గా అదే సమయంలో, ఆయన యందు ఉండుటలో ఓటమి చెందిన ఒకడు ఉదాహరణగా మనము చూస్తాము. యూదా ఇస్కరియోతు వారిని విడిచి అప్పుడే విడిచిపోయినాడు. యూదా తన పన్నెండుమంది తోటి వారి లాగే ఎన్నుకోబడినాడు. (లూకా 6:13; యోహా 6:70) వారి యొక్క సహవాసము ప్రభువుతో, ఆయనకు వారందరు సమానులుగానే ప్రత్యేకత యేమియూ లేకుండా సమానమయిన వారిగా చేసినది. లేఖనాల తేటదనాన్ని అనగా పరిశుద్ధుని యొక్క అంతిమ కాలము భోదించిన దానిని సమానమైన సామాన్యమైన విభాగాల స్వదర్మత్యాగమును గూర్చి మాట్లాడే సున్నితంగా నడిపించుటకు సరిపుచ్చుకొనే ప్రమాదమున వాటిని ఉపయోగించకూడదు. 71-72.

(బి) ఇది ఆశ్చర్యకరము ఎన్ని ఆరోయిస్ట్ (కాలములు) క్రియలు ఈ సందర్భములో వాడబడినాయి. అక్కడ వేదాంతపరంగా ఒక్క వర్తమానకాలక్రియ వాడవలెనని అనుకుంటాము. ఆరోయిస్ట్ ఒకని జీవితమునంతటిని కలగలిపి, దీనిని సమస్తముగా చూపించే విధముగా వాడబడియున్నది.

(సి) 15వ అధ్యాయము యొక్క విభాగము అస్థిరము యోహాను, 1యోహాను వలె వివిధ రకముల యొక్క వర్ణాలు, నమూనాలు మరల మరల కనబడతాయి.

(డి) "నిలిచియుండుట" (మెన్) అనే పదము క్రొత్తనిబంధనలో ఇంచుమించు 112 సార్లు వాడబడింది. వీటిని 40సార్లు యోహాను సువార్తలోను, 26సార్లు తన పత్రికలలోను కనబడతాయి. ఇది యోహానుకు పెద్ద వేదాంతపరమైన పదము అయినను 15వ అధ్యాయము యేసుక్రీస్తు వారి యొక్క చక్కటి ఆదేశము. ఆయన యందు మనముండాలి అనేది. ఈ పదము యెహాను యొక్క విశాల దృక్పదమును చూపించుచున్నది.

1. ధర్మశాస్త్రము నిత్యము నిలుచును. (మత్త 5:17-18) కావున క్రీస్తు కూడా (12:34)
2. హెబ్రీయులకు పుస్తకము క్రొత్త రకపు ప్రత్యక్షత పెద్దలు కేంద్రీకరించును. సేవకుని ద్వారా కాదు గాని దేవుని యందున్న కుమారుని ద్వారా (హెబ్రీ 1:1-3, గనుక యెహె 8:31 కూడా
3. నిలిచి యుండు ఫలములు ఉత్పత్తి చేయు ఫలములు (6:27) మరియు ఆహారమును ఇచ్చెదనని యేసు చెప్పెను. (15:16). ఈ రెండింటిలోను అదే సత్యము అలంకారముగా వ్యక్తం చేయబడింది. (1) ప్రాథమికంగాను (2) నిత్యముండునట్లును క్రీస్తుతో మన అవశరత ముడిపడియున్నది (6:53; 15:3)
4. బాప్తిస్మమిచ్చు యోహాను ఆత్మదిగివచ్చిన, తన మీద వ్రాలుట బాప్తిస్మప్పుడు చూచుచుండెను. (1:32)

ఇ. ప్రత్యేక అంశము చూడుము (1. యెహె 2:10 లో "ఆయనందుండుట")

ఎఫ్. 11-16 వచనములలో యేసు సంతోషమును 17-27 వచనములో యేసు శ్రమలు వాగ్దానము చేయుచుండెను. శ్రమ అను అంశము 16:40 ద్వారా కొనసాగుతూ ఉంది. ఏమైనప్పటికిని విశ్వాసులందరూ ఆయన ప్రేమించినట్లుగానే ఒకరినొకరు ప్రేమించుకొనవలెను.

**పదము మరియు వాక్యముల అధ్యయనము**

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) వాక్య భాగము 15:1-11**

| |
|---|
| **1. నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు.। 2. నాలో ఫలింపని ప్రతితీగెను ఆయన తీసి పారవేయును; ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసివేయును.। 3. నేను మీతో చెప్పిన మాటను** |

బట్టి మీరిప్పుడు పవిత్రులైయున్నారు.। 4. నాయందు నిలిచియుండిడి, మీ యందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచి యుంటేనేగాని తానంతటతానే యేలాగు ఫలింపదో, అలాగే నాయందు నిలిచియుంటేనేకాని మీరును ఫలింపరు. 5. ద్రాక్షావల్లిని నేను, తీగెను మీరు ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియూ చేయలేరు.। 6. ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల వాడు తీగెవలె బయట పారవేయబడి యెండిపోవును; మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు. అవి కాలిపోవును.। 7. నాయందు మీరును మీయందు నామాటలను నిలిచి యుండినయెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును.। 8. మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమపరచబడును; ఇందువలన మీరు నాశిష్యులగుదురు.। 9. తండ్రి నన్ను ఏలాగు ప్రేమిచెనో నేనును మిమ్మును అలాగు ప్రేమించితిని; నా ప్రేమ యందు నిలిచియుండుడి.। 10. నేను నాతండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నాఆజ్ఞలు గైకొనిన యెడల నా ప్రేమయందు నిలిచియుందురు.। 11. మీ యందు నా సంతోషము ఉండవలెననియూ, నీ సంతోషము పరిపర్ణము కావలెననియు, ఈ సంగతులు మీతో చెప్పుచున్నాను.

**15:1 "నేను నిజమైన ద్రాక్షవల్లిని "** యేసు యొక్క ప్రసిద్దికెక్కిన నేను అను అంశమును యెమానులోని ప్రకటనలు 4:26; 6:35; 8:12; 10:7,9,10,11,14; 11:25; 14:6). పాతనింబంధనలో ద్రాక్షతోట ఇస్రయేఇయాలకు గుర్తు (80:8–16; యెషయా 5:1–7; యిర్మి 2:21; యెహెజ్కె 15; 19:10; యెషెయా 10:1 క్రో.ని లో కూడా మత్త 21:33; మార్కు 12:1–12; రోమా 11:17) పాతనిబంధనలో ఈ ఉదాహరణలు ఎల్లప్పుడూ వ్యతిరేకార్థముగానే యున్నవి. యేసు ఆయనే ఇస్రాయేలుకు ఆదర్శమని నిశ్చయపరుచుచున్నాడు. (యెష 53). పౌలు సంఘమునకు అలంకారము రూపముగా క్రీస్తు శరీరమని, క్రీస్తుకు పెండ్లికుమార్తెఅని, దేవుని గృహమనియు వాడినట్లు, యేహాను ద్రాక్షవల్లి అని వాడుచున్నాడు. ఇది సంఘము నిజమైన ఇశ్రాయేలు కారణమేమంటే నిజమైన ద్రాక్షవల్లి యేసుతో కలిగియున్న బంధము (గల 6:16; 1 పేతురు 2:5,9; ప్రకటన 1:6) ప్రత్యేక అంశంచూదుము 6:55 మరియు 17:3 లో.

- **"నా తండ్రి వ్యవసాయకుడు"** మరల యేసు తండ్రితో ఆయనకున్న సన్నిహిత సంబంధమును మరియు అదే సమయములో తండ్రి చిత్తమునకు విధేయత చూపుట నిశ్చయపరచుచున్నాడు.

**15:2 "నాలో ఫలింపని ప్రతి తీగను... ఫలించునట్లు తీసిపారవేయుము"** వర్తమాన కర్మార్థక ప్రయోగము. ఈ వచనములో రెండు సార్లు చోటుచేసుకుంది. ఫలము ఫలించుట, మొలకెత్తుటకాదు. ఇది రక్షణ యొక్క రుజువు (మత్త 7:16,20; 13:18 ఎఫ్ ఎఫ్; 21:18–22; లూకా 6:43–45) ఈ సందర్భము యేసు వారు 1. యూదా అప్పగించుట (6; 13; 10; 17:12;) లేక 2. అబద్దపు శిష్యులు (2:23–25; 8:30–47; 1 యోహా 2:19) గూర్చి మాట్లాడుటను వివరించుచున్నది యోహానులో విశ్వాసపు స్థాయిలు కలవు.

- **"ఆయన దానిని పెరికివేయును"** ఇది అక్షర్థాముగా శుద్ధిచేసే ప్రక్రియ. ఇది వర్తమాన సంభావనా ఆదేశము శ్రమపడుట విశ్వాసులలో ఒక ఉద్దేశ్యము కలిగియున్నది (వివి 17–22) ఇది ఫలములకాయుటను పరిపూర్ణము చేయును, మోసమును బయటపెట్టును మరియు దేవుని మీద వారిని అనుకోనున్నట్లు చేయును (మత్త 13:20–23; రోమా 8:17; 1 పేతురు 4:12–16) ఒక మంచి ఆచారణాత్మకమైన పుస్తకము ఈకష్టమైన అంశము మీద కలదు. అది మెక్సస్టాండ్ ఫోర్డ్ రచించిన "ప్రిన్సిపుల్స్ ఆఫ్ స్పిరిట్యువల్ గ్రోత్"

దీనికి 13 అధ్యాయము యొక్క పాదములు కడుగుదానితో సంబంధముంది. కారణమేమంటే 13–17 అద్యాయముల సందర్భమును బట్టి ఇది సాధ్యమగును. వారు ఇదివరకే స్నానమాడియున్నారు (రక్షింపబడి) అయితే వారి పాదములు శూత్రము కడుగబడవలసి యున్నది (శుద్దీకరణ కొనసాగింపు) ఈ వర్తమాన కాలము శిష్యులకు 1 యోహా 1:9 ప్రకారం వారికి

నిశ్చయపరచబడినట్లు చెప్పుచున్నది. ఆయన యందు "నివసించుట" విధేయత మాత్రమే కలిగియుండుట కాక నిత్యము మీరు మనస్సు పొందుట కూడ అవసరమని తెలుపుచున్నది.

విశ్వాసి యొక్క జీవితములో శ్రమపడుటకు అనేక కారణములు ఉన్నవి. 1. క్రీస్తు యొక్క సారుప్యములోనికి ఎదుగుటకు (హెబ్రీ 5:8) 2. పాపమునకు తాత్కాలిక శిక్ష; మరియు 3. పతనమైన లోకములో సామాన్యమైన జీవితముగడుపుట. ఇది యెల్లప్పుడు దేవుని యొక్క ఉద్దేశ్యమును గుర్తించుటకు కష్ఠముగనుండును. గాని మొదటిది (1) యెల్లప్పుడు సాధ్యపడే ఫలితము.

**15:3 "మీరు ఇంతకు మునుపే శుద్ధిచేయబడినారు"** 2వ వచనములో పదము "కొమ్మలను పెరికివేయుట" .... అనేది శుద్దీకరించిబడుటకు వాడబడినది. ఈ సందర్భము అంతయు నిజమైన శిష్యుత్వమునకు రుజువు "ఇది వరకే" అనేపదము మిగిలిన పదకొండుమంది శిష్యులు క్రీస్తునందు వారి యొక్క భద్రతస్థితిపైన నమ్మకమును ఇచ్చుచున్నది. (13:10లో యూదా ఇస్కరియోతు యొక్క బద్రతకు అదేమూల పదము వాడబడింది.

. "నేను మీతో చెప్పినమాటనుబట్టి" (17:11; ఎఫిస్సి 5:26; 1 పేతురు 1:23)

**15:4 ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి. "నా యందు నిలిచియుండుడి, నేను మీయందును"**

**ఎన్.ఆర్.ఎస్.వి "నా యందు నిలిచియుండుడి, నేను మీ యందు నిలిచి యుండునట్లు"**

**టి.ఇ.వి. "నాకు అంటుకట్టి యుండుడి, నేను మీ యందు అంటుకట్టబడి యుండునట్లు"**

**ఎన్.జె.బి. "నా యందు నిలిచియుండుడి, నేను మీ యందు నిలిచయుండునట్లు"**

ఇది ఒక ఆరోయిస్ట్ యాక్టివ్ ఇంపెరిటివ్ ప్లూరల్ (యోహాను 6:56: 1 యోహా 2:6) వ్యాకరణ సంబంధమైన ప్రశ్న పరంగా రెండవ మాట ఒకపూర్ణమైన వివరణయా లేక పోలికయా ఈ పాఠ్యవిభాగములో అనేక పర్యాయముల వేదాంత సంబంధమైన సిద్ధాంతపరమైన వివరణ నిజమైన పరిశుద్ధని యొక్క భద్రతను నొక్కి చెప్పుచున్నవి. (4,5,6,7,9,10,14; మార్కు 13:13; 1 కోరింథి 15:2; గలత 6:9 ప్రకటన 2:7, 11, 17, 26; 3:5, 12, 21; 21:7) నిజమైన రక్షణ ఆరంభమై కొనసాగుచుండిన బాధ్యత. ఈ వేదాంతపరమైన సత్యము తరచ మన యొక్క వ్యక్తిగత రక్షణ నిశ్చయతకొరకైన ఆశక్తిని బట్టి నిర్లక్ష్యము చేయబడుతుంది. బైబిలు సంబంధమైన నిశ్చయత 1. విశ్వాసము నందలి పట్టుదల 2. మార్పు చెందిన జీవిత విదానమునకు, 3. కొనసాగుచున్న విధేయత (యాకోబు మరియు 1 యోహాను) మరియు 4. ఫలములు కలిగియుండుటతో సంబంధం కలిగియుంది. ప్రత్యేక అంశము 1 యోహా 2:10లో నిలిచియుండుట చూడుము.

. **"కొమ్మ ఫలము ఫలించదు"** ఇది దైనిక సరఫరా యొక్క ప్రాముఖ్యతను చూపిస్తుంది. 5వ వచనం "ఫలము" కొరకు చూడుము.

. **"ఇది నిలిచియుండుటేగాని ... మీరు నిలిచియుండుటనేగాని"** ఈ రెండు మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యములు అనగా బలమైన కార్యాలు ఇవి అర్థము. మన యొక్క ఆత్మీయ బలము యేసుతో మనకు కలిగియున్న నిరంతర సంబంధమునకు ముడిపెట్టబడియున్నది.

**15:5 "ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవని యందు నిలిచియుండునో వాడు బహుగా ఫలించును"** ఇది వర్తమాన సంభాషణా క్రియ వర్తమాన సంభావనా ఆదేశము వెంటవచ్చునది. నిత్య సహవాసము నిత్య ఫలమునకు మూలము. ఫలము విశ్వాసుల యొక్క వైఖరులను అలాగే క్రియలను సూచించును. (మత్త 7:15-23 గలతీ 5:22-23 తోను మరియు 1 కొరి 13) విశ్వాసులు వారు నిలిచియుంటే ఫలభరితమైన సేవ వాగ్దానము చేయబడింది (వచనం 16) (ప్రత్యేక అంశము 8:31 లో "పట్టుదల" చూడుము.

. **“నాకు వేరుగా వుండి మీరేమియు చేయలేరు”** ఇది బలమైన రెండింత వ్యతిరేకమైనది. ఇది 5వచనముమయి ఫిలి 4:13 లో ఉన్న సత్యమునకు వ్యవతిరేఖమైన ప్రకటన.

15:6 “నాయందుండనివాడు బయట త్రోసివేయబడును” (పారవేయబడును) ఇది మూడవ షరతులతో కూడిన వాక్యము ద్రాక్షకర్ర (పొయ్యికర్ర) గృహోపకరణములు చేయుటకు పనికిరాదు. కారణమేమనగా త్వరగా వేడెక్కి మరియు వేగంగా కాలిపోతుంది. (యెహె 15.) ఇది యూదాకు మరియు ఇంచుమించు ఇశ్రాయేలుకు సూచిస్తుంది. కాని యెడల అబద్ధపు విశ్వాసమును సూచించును. (మత్త 13:41-42.50; మరియు 1యో 2:19”

. “అగ్ని”

క్రింది ప్రత్యేక అంశములు చూడుము.

అగ్ని గూర్చి అనుకూల మరియు ప్రతికూల ఆలోచనలు లేఖనాలలో కలవు.

ఎ. అనుకూల ఉపయోగములు

1. వేడినిచ్చును (యేష 44:15; యోహాను 18:18)
2. వెలుగిచ్చును (యెష 50:11; మత్త 25:1-13)
3. వంట చేయును (నిర్గమ 12:8; యెష 44:15; యోహాను 21:90)
4. శుద్ధిచేఉను (సంఖ్యా 31:22-23; సామె 17:3; యెష 1:25; 6:6-8; యిర్మి 6:29 మలాకి 3:2-3)
5. పరిశుద్ధపర్చును (ఆది 15:17; నిర్గ 3:2; 19:18; యేహె 1:27; హెబ్రి 12:29)
6. దేవుని నాయకత్వము (నిర్గమ 12:21; సంఖ్యా 14:14; 1రాజుల 18:24)
7. దేవుని కుమ్మరింపు (అపొర.కా 2:3)
8. కాపుదల (జెక 2:5)

బి. ప్రతికూలమైన

1. కాల్చును (యెహె 6:24; 8:8; 11:11; మత్త 22:7)
2. నాశనం చేయును (ఆది 19:24; లేవి 10:1-2)
3. కోపము (సంఖ్యా 21:28; యెష 10:16; జెక 12:6)
4. శిక్ష (ఆది 38:24; లేవి 20:14; 21:9; యెహూ 7:15)
5. అబద్ధపు రాకడ గుర్తు (ప్రకటన 13:13)

సి. అగ్ని అలంకార రూపములో పాపమునకు వ్యతిరేకముగా దేవుని కోపము వచ్చునని వ్యక్తపర్చబడింది.

1. ఆయన కోపము మండించును. (హూష 8:5; జెఫ 3:8)
2. అతడు అగ్నివేయును (యెహే 1:6)
3. నిత్యఅగ్ని (యిర్మి 15:14;17:4)
4. రాకడ సంబంధమైన తీర్పు (మత్త 3:10; 13:40; యోహా 15:6; 2. థెస్స 1:7; 2. పేతు 3:7-10; ప్రక 8:7;

13:13; 16:8)

డి. బైబిలులో చాలా విధమైన రూపాలు కలవు పులిపిండి, సింహము) అగ్ని దీవెన కాగలదు లేక సంధర్భమును బట్టి శాపము కాగలదు.

**15:7 "మీరు నాయందున్న యెడల, నా యందు మాటలు నిలిచియున్న యెడల"** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము అనగా బలవంతమైన కార్యము అని అర్థము, ప్రార్థన అకస్మాత్తుగా జవాబు వచ్చేది కాదు. యేసు శిష్యులలో తాను నివశించియుండుటకు అంలకార రూపముగా ఆయన మాటలు నివశించుటను కలుపుచున్నడు. యేసు తండ్రిని బయలు పరిచాడు అలాగే ఆయన బోధలను కూడా బయలుపరిచాడు. అని పరస్పరము మార్చుకొను ప్రత్యేకతకు ఆధారములు సువార్త వ్యక్తి మరియు వర్తమానము.

. **మీకేది ఇష్టమో అడుగుడి, అది మీకనుగ్రహింపబడును"** ఇది ఆరోయిస్ట్ మిడిల్ ఇంపెరటివ్ (16వచనము) ఈ మాట చాలా ఋజువులు చూపవలసిన భాగము. లేఖనాలన్నిటిని వెదుకుటకు జాగ్రత్త కలిగి యుండాలి మరియు నిర్వీర్యమైన భాగాంశాలను నొక్కి వక్కాణించకూడదు. (14:13 మీద నోటు) ప్రత్యేక అంశము: ప్రార్థన, అమితమైనది అయినప్పటికినీ మితము కలది. I యోహాను. 3:22.

**15:9 "తండ్రి నన్ను ప్రేమించునట్లు, నేను మిమ్మును ప్రేమించుచున్నాను"** ఈ ప్రేమ కలిగిన సంబంధముల యొక్క గొలుసు దేవుని యొక్క కుటుంబమును వ్యక్తీకరించును. తండ్రి కుమారుని ప్రేమించెను. కుమారుడు తన్ను వెంబడించువారిని ప్రేమించును. అతని అనుచరులు ఒకరినొకరు ప్రేమించుకొనవలెను.

. **"నా ప్రేమ నిలిచియుండుట"** ఇది ఒక ఆరోయిస్ట్ యాక్టివ్ ఇంపెరటివ్. విశ్వాసులు 1. ప్రార్థన (7వచనము 14:14) 2. విధేయత ప్రవచనం 10:20; 14:15,21,23,24) 3. సంతోసం (వచనం 11) మరియు 4. ప్రేమ (వచనం 12; 14:21,22,24) యందు నిలిచియుండుటకు ఆజ్ఞాపించియున్నారు. ఇవి అన్నియు దేవునితో వ్యక్తిగత సంబంధమునకు ఋజువులు (యోహా 2:10 నిలిచియుండుట ప్రత్యేక అంశము చూడండి.)

**15:10 "మీరు నాఆజ్ఞలను గైకొనిన యెడల"** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము అనగా బలమైన కార్యము అని అర్థము. విధేయత నిజమైన శిష్యత్వమునకు రుజువు (8:31; 14:15-21; 23-24 లూకా 6:46) యేసు తండ్రికి తన విధేయతకు ఉదాహరణగా దీనిని వాడుచున్నాడు.

. **"ప్రేమ"** ప్రేమ కొరకు గ్రీకు (agapa) పదము అగాపే అధికారిక శక వాడుక గ్రీకు భాషలో అధికముగా వాడలేదు. దీనిని ప్రత్యేకమైన అర్థములో సంఘము వాడుట ప్రారంభించినంతవరకు వాడలేదు. ఇది నిశ్వార్థముగాను త్యాగపూరితముగాను వినమృతగాను ఆచరణగాను వాడుట ప్రారంభించబడెను. ప్రేమ కార్యము, ఉద్రేకము కాదు (3:16) కొ.ని. పదం "అగాపే" వేదాంతపరంగా కొ.ని. పదము "హెజెడ్‌కు (hesad) సరిపోల్చడమైనది. అనగా నిబంధన సంబంధమైన ప్రేమ మరియు నమ్మకము.

. **"నేను నా తండ్రి ఆజ్ఞలను గైకొనుచున్నాను"** ఇది పర్‌ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్. యేసు తండ్రికి సంబంధించియున్నట్లు, విశ్వాసులు ఆయనతో సంబంధము కలిగియుండవలెను. తండ్రి కుమారునికి మధ్య ఐక్యత యున్నది అనగా విశ్వాసులు మధ్య అది తిరిగి పునరుత్పత్తి కావలెను. (14:23)

**15:11 "మీ సంతోషము సంపూర్ణముగానట్లు"** విశ్వాసులు యేసు అనుభవించు సంతోషము అనుభవించవలెను. (17:13) సంతోషమనేది నిజమైన శిష్యతవతునకు మరియొక రుజువు (15:11) రెండుసార్లు (16:20,21,22,24: 17:13) ఈ లోకములో బాధలు, ఇబ్బందులు వున్నాయి. క్రీస్తులో సంతోషం ఉన్నది సంపూర్ణ సంతోషం ఉన్నది ఆయన సంతోషం ఉన్నది.

ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) 15:12-17

**12.** నేను మిమ్మును ప్రేమించిన ప్రకారము, మీరొకని నొకడు ప్రేమించవలెననుటయే నా ఆజ్ఞ. **13.** తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువాని కంటే ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు. **14.** నేను మీ కాజ్ఞాపించువాటిని చేసిన యెడల, మీరు నా స్నేహితులై యుందురు. **15.** దాసుడు తన యజమానుడు చేయు దానిని యెరుగడు గనుక ఇక మిమ్మును దాసులని పిలువక స్నేహితులని పిలుచుచున్నాను. ఎందుకనగా నేను నా తండ్రి వలన వినిన సంగతులన్నిటిని మీకు తెలియజేసితిని. **16.** మీరు నన్ను ఏర్పరుచుకొనలేదు; మీరు నన్ను ఏర్పరుచుకొనలేదు; మీరు నాపేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీకనుగ్రహించునట్లు మీరు వెళ్ళి ఫలించుటను మీ ఫలము నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరుచుకొని నియమించితిని. **17.** మీరు ఒకనినొకడు ప్రేమింపలెనని యీ సంగతులను మీకు ఆజ్ఞాపించుచున్నాను.

**15:12 "ఇది నా యొక్క ఆజ్ఞ"** యేసు ఈ అంశమును తరచూ తిరిగి చెప్పాడు (13:34; 15:17; 1 యెహో 3:11,23ఫ 4:7-8, 11-12, 19-21; 1. యోహా 2:5

- **"మీరు ఒకరినొకరు ప్రేమింపవలెననుది"** ఇది ప్రస్తుత కాలములో సంభవించు ఆవేశముతో కూడిన కార్యము కొనసాగించు చుండవలెనను ఆజ్ఞ. ప్రేమ ఆత్మ యొక్క ఫలము (5:22) ప్రేమ అనుభూతి కాదు గాని కార్యము. ఇది ఆచరణాత్మక సందర్భాలను వివరిస్తుంది. (5:22-23: 1 కొరింది 13)
- **"నేను మిమ్మును ప్రేమించినట్లు"** ఇది ఒక ఆరోయిస్ యాక్టివ్ ఇండికేటివ్. ఇది సిలువకు ఉదాహరణముగా ఉన్నటువంటి ఒక గుర్తు. 13) మరల, ఇది విశ్వాసులు ప్రదర్శించి చూపించవలసిన యేసుక్రీస్తు యొక్క స్వార్థరహిత, ప్రత్యేకమైన ప్రేమ (2 కొరింది 5:14-15; గల 2:20; 1 యోహా 3:16)

15:13 "తన స్నేహితుల కొరకు ప్రాణము పెట్టువాడు" ఇది యేసు ఇతరులకు బదులుగా తాను చేసిన పరిహారమును సూచించును. (10:11; రోమా 5:7-8) ఇది కార్యరూపములోనికి వచ్చిన ప్రేమ.

15:14 "మీరు నా స్నేహితులు" ఇది గ్రాకు నామవాచకము "ఫీలియో" ( ) తరచుగా ఇది స్నేహపూర్వకమైన ప్రేమతో కలసి యుంటుంది. (phileo) కొయినెగ్రాకెలో "అగపే" (agape) మరియు "ఫీలియో" (philio) దైనిక ప్రేమకు ప్రతి పదార్థము గల క్రియలు (11:13 తో పోల్చిచూడండి) మరియు "ఫీలియో" 5 అగాపే ; 5:20లో దేవుని ప్రేమకు కూడ ఫీలియో వాడబడింది.

- **"నేను మీకు ఆజ్ఞాపించిన వాటిని మీరు చేసిన యెడల"** ఇది మూడవ తరగతి షరతుతో కూడిన వాక్యము అంటే బలమైన కార్యము. స్నేహము కొరకు విధేయత అనబడే షరతులను ఇస్తుంది. (14:15; 23-24 15:10: లూకా 6:46) తండ్రి యందు యేసు వున్నట్లుగా, ఆయన ప్రేమ యందు నిలచియున్నట్లుగానే ఆయన శిష్యులు కూడా వుండవలెను.

15:15 "యేసు శిష్యులకు (1) దేవుని గూర్చి సత్యమును మరియు (2) భవిష్యత్ సంఘటనలు తెలియజేయుచున్నాడు. ఆయన తన శక్తిని రుజువు చేస్తున్నారు. దీని ద్వారా శిష్యులు విశ్వాసము నందు మరియు ఆయన యందు ఆధారపడుచున్నట్లుగా చేయుచున్నాడు. తండ్రి యొద్ద నుండి ఆయన ఏది విన్నారో దానిని తన శిష్యులతో యేసు పంచుకుంటున్నారు. వారు దీనిని ఇతరులకు అందించవలసియున్నది. (మత్త 28:20).

**15:16 "మీరు నన్ను యేర్పరచుకొనలేదు గాని నేను మిమ్ములను ఏర్పరచుకొని యున్నాను."** ఇక్కడ అనేక వ్యాకణాంశములు కలవు. (1) ఆరోయిస్టుల మధ్య ఆదేశము యేసు, తనంతట తానే వారిని ఎన్నుకొన్నాడు (2) బలమైనది కానీ వ్యతిరేఖ భావము కలది. మరియు (3) నొక్కిచెప్పదగిన "ego" నేనే అనే భావన "లేక" నేను అనే ప్రకటన! ఇక్కడ మానవ ప్రతిస్పందనకు మరియు ఎన్నికకు మధ్య సమతల్యత చూడగలము రెండునూ బైబిలు సంబంధమైన ఉపదేశములే దేవుడు ప్రారంభిస్తారు.

(6:44; 65; 15:16, 19) కాని మానవులు తప్పక స్పందించాలి (1:12;3:16;15:4,7,9) మానవాళితో దేవుని యొక్క వ్యవహారములన్ని యెల్లప్పుడు నిబంధన సంబంధమైనదిగా వుంటావు (అయితే .... అప్పుడు) ప్రత్యేక అంశము చూడుము (6:44 లో పిలవబడుట).

. **"మీరు వెళ్లి ఫలించునట్లుగా నేను నియమించియున్నాను"** (1) వెళ్ళు (2) ఫలించు (3) ఫలము నిలిచి యుండాలి (నివసించాలి అని చెప్పబడిన కొనసాగవలసిన షరతులున్నాయి. విశ్వాసులు పరిచర్య యందు వున్నారు. (మత్త 28:19-20) వేదాంతపరమైన "నియమించెను" అనే పదము అపో.కా 20:28; 1కొరింధి 12:28 తిమోథి 1:11లో చూడగలము ఇది విశ్వాసులకు బదులుగా క్రీస్తు మరణము విషయంలో కూడ వాడబడియున్నది. (10:11;15, 17-18; 15:13)

. **"నా నామములో"** విశ్వాసులు యేసు గుణగణములను తిరిగి ఉత్పత్తి చేయాలి ఈ మాట 1 యోహా 5:14లో దేవుని చిత్తమునకు సమానమై యున్నది. 14:13లో వలె ఇక ఇక్కడ ప్రేమ జవాబు పొందిన ప్రార్థనతో సంభందాన్ని కలిగి ఉన్నది.

**ప్రత్యేక అంశము : ప్రభువు యొక్క నామము.**

ఇది సంఘమలో నిత్యమైన దేవుని కార్య సాధకమైన శక్తి మరియు వ్యక్తిగతమైన దేవుని సన్నిదికి వాడబడిన సాధారణ కొత్త నిబంధన పదము. ఇది మంత్ర సూత్రము కాదు. కాని దేవుని లక్షణానికి మాదిరి.

తరచూ ఈమాట యేసును "ప్రభువు" గా చూపించుచున్నది. (ఫిలి. 2:11)

1. బాప్తిస్మము వద్ద యేసునందలి ఒకని విశ్వాసపు ఒప్పుకోలు (రోమా 10:9-13; అపో.కా 2:38; 8:12, 16; 10:48; 19:15; 22:16; 1 కొరి 1:13:15: యాకో 2:7)
2. దయ్యములను వెళ్ళగొట్టుటలో (మత్త 7:22, మార్కు 9:38; లూకా 9:48; 10:17; అపో 19:13)
3. స్వస్థత కార్యములో (అపో 3:16, 4:10; 9:34; యెహె 5:14)
4. పరిచర్య కార్యములో ( మత్త 10:42; 18:5; లూకా 9:48;)
5. సంఘ క్రమశిక్షణ లో (మత్త 18:15-20)
6. అన్యులకు బోధించు సమయంలో (లూకా 24:47; అపొ 9:15; 15:17; రోమా 1:5)
7. ప్రార్థనలో (యెహె 14:13-14; 15:2,16; 16:23; 1కొరి 1:2)
8. క్రైస్తవ్యమునకు మార్గమును సూచించుటలో (అపో 26:9; 1కొరింధి 1:10; 2తిమె 2:19 యూరోబు 2:7; 1పేతు 4:14) ప్రకటించువారు గాను పరిచారకులుగాను సహాయకులుగాను, స్వస్థపరచువారుగాను, నామమును దయ్యముములను, వెళ్ళగోట్టు వారుగాను మనమేది చేసినప్పటికినీ గుణలక్షణములో, ఆయన శక్తిలో, ఆయన సహాయముతో, ఆయన నామములో చేయాలి.

**15:17 " మీరొకరునొకరు ప్రేమించుకొనవలెను అను ఈ ఆజ్ఞను మీకిచ్చుచున్నాను".** 12వచనంపై నోటును చూడండి. జవాబు ఇవ్వబడిన ప్రార్థన ప్రేమ పరిచర్యకు ముడివేయబడింది.

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) 15:18-26**

**18. లోకము మిమ్మును ద్వేషించిన యెడల మీకంటే ముందుగా నన్ను ద్వేషించేనని మీరెరుగుదురు.! 19. మీరు లోకసంబందులైన యెడల లోకము తన వారిని స్నేహించును; అయితే మీరు లోకసంబందులు కారు; నేను మిమ్మును లోకములోనుండి ఏర్పరచుకుంటిని;**

అందుచేతనే లోకము మిమ్మును ద్వేషించుచున్నది. **20.** దాసుడు తన యజమానిని కంటే గొప్పవాడు కాడని నేను మీతో చెప్పిన మాట జ్ఞాపకము చేసుకొనుడి. లోకులు నన్ను హింసించిన యెడల మిమ్మును కూడా హింసింతురు; నా మాట గైకొనిన యెడల, మీ మాట కూడా గైకొందురు.! **21.** అయితే వారు నన్ను పంపిన వారిని యెరుగరు గనుక నా నామము నిమిత్తము వీటినన్నింటిని మీకు చేయుదురు.! **22.** నేను వచ్చి వారికి బోధింపకుండిన యెడల వారికి పాపము లేకపోవును.! ఇప్పుడైతే వారి పాపమునకు మిష లేదు.! **23.** నన్ను ద్వేషించువారు నా తండ్రిని కూడా ద్వేషించుచున్నాడు.! **24.** ఎవడును చేయని క్రియలు నేను వారి మధ్య చేయకుండిన యెడల వారికి పాపము లేకపోవును.! ఇప్పుడైతే వారునన్నునూ నా తండ్రినిని ద్వేషించియున్నారు.! **25.** అయితే నన్ను నిర్హేతుకముగా ద్వేషించిరి అని వారి ధర్మ శాస్త్రములో వారి వాక్యము నెరవేరినట్టు ఈలాగు జరిగెను.! **26.** తండ్రి యొద్ద నుండి మీ యొద్దకు నేను పంపబోవు ఆదరణకర్త, 1 అనగా తండ్రి యొద్ద నుండి బయలుదేరు సత్యస్వరూపి అయిన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును.।

**15:18 "యెడల"** ఇది మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము అనగా రచయిత యొక్క దృష్టికి నిజమని భావనలు లేక అక్షరార్థమైన ఉద్దేశ్యము కొరకు ఉపయోగించి ఉండవచ్చు. పతనమైన మానవాళి లోకము యేసును వెంబడించే వారిని అసహ్యించుకుంటుంది.

- **"లోకము"** యోహాను దీనిని వివిధ పద్ధతులతో వాడియున్నాడు 1.భూగోళము, అలంకార రూపముగా మానవాళి కొరకు (3:16) మరియు మానవ సమాజముగా దేవునికి వేరుగా ఉండినట్లు (10:8;1 యోహా 2:15-17)
- **"మిమ్మును అసహ్యించుకొనును"** ఇది వర్తమాన కాలంలో జరుగుచూ ఉండిన కార్యాన్ని సూచిస్తుంది. (వి.20)
- **"మీకు తెలియును"** ఇది ఒక వర్తమాన సంభావనా ఆదేశము. విశ్వాసులు నూతన నిబంధన సత్యాలు యొక్క జ్ఞానము పతనమైన లోకము కలుగుచేయు శ్రమను యెదుర్కొనుటకు సహాయము చేయును.
- **"మిమ్మును ద్వేషించుటకు మునుపే అది నన్ను ద్వేషించనది"** ఇది ఒక సంపూర్ణము చేయడిన కార్యాన్ని సూచించుచున్నది. అనే సర్వనామము గుర్తించదగినది (సి.ఎఫ్ 7:7) ఇది దేవునికి లోకము వ్యతిరేకమని బయలుపరచుచున్నది. ఆయన మెస్సయ్యాకు, తన ప్రజలకు కూడా విరోధముగానున్నది (17:14;1యో 3:13).

విశ్వాసులు క్రీస్తు ప్రేమ నందు మరియు క్రీస్తు శ్రమల యందును క్రీస్తుతో ఏకమైన వాడుగా ఉన్నారు. క్రీస్తుతో గుర్తించబడుట అనేది సమాధానము. సంతోషమును మరియు శ్రమను, మరణమును కూడా తెచ్చును.

**15:19 "యెడల"** ఇది ఒక రెండవ తరగతి షరతులతో కూడిన వాక్యము, సత్యమునకు భిన్నమైనది. ఇది ఈలాగు తర్జుమా చేయబడవలసింది. మీరు లోకమునకు చెందినవారైన యెడల లోకము మిమ్మును ప్రేమించును కాని అది ప్రేమించదు.

**15:20 "జ్ఞాపకముంచుకోనుడి"** ఇది ఒక వర్తమాన సంభావనా ఆదేశము. 18వ లేదా సూచకము.

- **"నన్ను హింసించిన యెడల ... నా మాట దాచుకొనిన యెడల"** ఇది రెండు మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యములు అనగా రచయిత ఉద్దేశ్యము నుండి రుజువు చేయబడినవి. "హింసించబడుట" అనే పదమునకు అర్థము అడవి జంతువును వెంటాడుట అనే అర్థము. హింసించబడుట అనేది పతనమగుచున్న లోకములో క్రీస్తును వెంబడించువారికి సాధారణమే (రోమా 8:17; 2 కోరింథి 1:5,7; ఫిలేమా 3:10; 2 తిమో 2:12; 1 పేతు 4:12-19)

**15:21 "నన్ను పంపిన వానిని వారు యెరుగకయుండిరి"** ఇది ఖచ్చితంగా తండ్రిని గూర్చి ఉద్దేశించినది. ఇది యూదులు అన్యుల వలెనే దేవుని యెరుగకయుండిరి అని వివరించుచున్నది. "తెలుసుకొనుట" పాతనిబంధనలో వ్యక్తిగత సంబంధమునకు సమముగా వాడబడింది (ఆది 4:1; యిర్మ 1:5) నశించుచున్న లోకము విశ్వాసులను హింసించింది ఎందుకనగా 1. వారుయేసునకు చెందినవారు ఆయనను కూడా వారు హింసించిరి 2. వారు దేవునిని యెరుగకుండిరి.

**15:22 "నేను రాకపోయిన యెడల"** ఇది మరియొక రెండవ తరగతి షరతులతో కూడిన వాక్యము అనగా సత్యమునకు భిన్నము అర్థము. ఇది ఇలాగ తర్జుమా చేసియుండవలసినది. నేను వెనుకకు తిరిగి వచ్చి వారికి బోధింపనియెడల వారికి పాపము లేకపోవును. బాధ్యత జ్ఞానమునకు సంబంధించినది. ఈ సందర్భములో ఫలము లేని కొమ్మలు జ్ఞానము పొందుటకు గొప్ప అవకాశము కలిగియున్నది. ప్రత్యేకత మాత్రమే కలిగియున్న వారి కంటే (19:1-6; రోమా 1:18-20 లేక 2:14-15)

**15:23** యేసుకు విరోదముగా కొనసాగడమనేది దేవునికి విరోధముగా కొనసాగడమే (వి 24 1 యోహా 5:1)

**15:24 "యెడల"** ఇది మరియొక రెండవ తరగతి షరతులతో కూడిన వాక్యము. అర్థమేమంటే వాస్తవమునకు వ్యతిరేకము. ఇలాగు తర్జమా చేయవలసింది. ఎవరునూ చేయని కార్యములు నేను వారి మధ్య చేయకుండిన యెడల వారికి పాపములేకపోవును వారు ఇప్పుడు కలిగియున్నారు. వెలుగు బాద్యతను తీసికొనివచ్చును. (1:5; 8:12; 12:25, 46:1 యోహాను 1:5; 2:8,9, 11; మత్త 6:23)

- **"వారు నన్నును నా తండ్రిని చూచి ద్వేషించియున్నారు"** ఇవి రెండును సమాపక సంపూర్ణ ఆదేశములు అనగా నిశ్చయమైన వైఖిరి సూచించుచున్నవి. యేసుని తిరస్కరించుట అనేది తండ్రిని తిరస్కరించుటయై యున్నది. (సి.ఎఫ్ 1యోహాను 5:9-13)

**15:25** ఇది ధర్మశాస్త్రము లేక "తోరా" కీర్తన 35:19; 69:4 నుండి ఉదహరించి వివరించుటకు వాడుట ఆశ్చర్యము కలిగించుచున్నది. సాధారణముగా అ పదము యోహే రచనల గూర్చి వాడబడియున్నది. (ఆది-ద్వితి)

యేసుని యూదులు తిరస్కరించుట అనే మర్మము అలాంటి స్పష్టమైన ప్రత్యక్షత వెలుగులో ఇష్టపూర్వకమైన అవిశ్వాసమునకు ఒక లక్షణంగా పరిగణించవచ్చు (యెష 6:9-13 యిర్మ 5:21; రోమా 3:9-18).

> ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) **15:26-27**
>
> **27. మీరు మొదటి నుండి నా యొద్ద ఉన్న వారు గనుక మీరును సాక్ష్యమిత్తురు.**

**15:26 "సహాయకుడు వచ్చినపుడు, నేను మీ యొద్దకు పంపినవాడు"** తండ్రి మరియు కుమారుడు ఇద్దరునూ ఆత్మను పంపియున్నారు (14:15:26; 15:26; 16:7) విమోచన కార్యములో త్రిత్వములోని ముగ్గురు వక్తులు భాగస్థులైయున్నారు.

- **"సత్యస్వరూపియైన ఆత్మ"** ఇది పరిశుద్ధాత్మ తండ్రిని బయలుపరచువాడని తెలియజేయు ఉద్దేశ్యముతో వాడబడియున్నది. (14:17,26; 15:26; 16:13) సత్యంపై ప్రత్యేక నోట్సు చూడండి (6:55 వద్ద మరియు 17:3)
- **"ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును"** ఆత్మ యొక్క గురి యేసును గూర్చి ఆయన బోధనల గూర్చి సాక్ష్యమిచ్చుటయై యున్నది. (14:26; 16:13-15; 1 యోహా 5:7)

**15:27 "మీరు కూడా సాక్ష్యమిత్తురు"** ఇది వర్తమాన సంభావనా ఆదేశం. ఇది నూతన నిబంధన రచయితల యొక్క ప్రేరేపణను సూచించుచున్నది. యేసు ఆయన భౌతిక శరీరముతో భూమి మీద జీవించిన సమయములో ఆయనతో ఉన్నవారి ప్రేరేపణను సూచించుచున్నది (లూకా 24:40) ప్రత్యేక అంశం చూడండి : (యేసును గూర్చి సాక్ష్యములు 1:8 లో)

**చర్చించుకొను ప్రశ్నలు :**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువ వలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న

అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. నిలిచియుండుటలో ఏమి ఇమిడియున్నది?

2. విశ్వాసి యేసు నందు నిలిచియుండని యెడల ఏమి జరుగును? ఫలింపక పోయిన యెడల ఏమి జరుగును?

3. నిజమైన శిష్యత్వానికి ఋజువులు వ్రాయుము?

4. క్రైస్తవునికి శ్రమలు తప్పని సరియైన యెడల, ఇప్పటి క్రైస్తవులకు అది ఏమని చెప్పుతుంది?

5. వ. 16ను నీ స్వంత మాటల్లో వ్రాయుము.

### యోహాను-16
### ఆధునిక అనువాదముల పేరాగ్రాఫ్ విభాగాలు

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జెబి |
|---|---|---|---|---|
| లోకము అసహ్యించుకొనుట<br>15:18-16:4ఎ | రాబోవు తృణీకారం<br>15:26-16:4 | క్రైస్తవునికి లోకముతో సంబంధము<br>16:1-4ఎ | (15:18-16:4ఎ) | శిష్యులు మరియు లోకము<br>(15:18-16:4ఎ) |
| ఆత్మకార్యము<br>16:4బి-11 | పరిశుద్ధాత్మ యొక్క కార్యము<br>16:5-15 | 16:4బి-11 | పరిశుద్ధాత్మ యొక్క కార్యము<br>16:4బి-11 | ఆదరణకర్తరాక<br>16:4బి-15 |
| 16:12-15 | | 16:12-15 | 16:12-15 | |
| దుఃఖము సంతోషమునకు మారిపోవును<br>16:16-24 | దుఃఖము సంతోషమునకు మారిపోవును<br>16:16-24 | 16:16-24 | దుఃఖము మరియు సంతోషము<br>16:16<br>16:17-18<br>16:19-22<br>16:23-24 | యేసు త్వరగా తిరిగివచ్చుట<br>16:16<br>16:17-28 |
| నేను జయించితిని<br>16:25-33 | క్రీస్తు యేసు లోకమును జయించియున్నాడు<br>16:25:33 | 16:25:28<br>16:29:33 | లోకము మీద విజయము<br>16:25:28<br>16:29:30<br>16:31-33 | 16:29:33 |

**పఠనా చక్రము చూడుము**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువ వలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

**యెహాను 16:1-33 కాలాను గుణ ఆలోచనలు :**

ఎ. ఈ సందర్భము 15:18-16:4ఎ నుండి కొనసాగుచున్నది. తదుపరి ప్రతులు చేర్చుట. ప్రాథమిక వ్రాయుట. పద నిర్దేశము గుర్తులు వేయుట వచన విభజన చేయుట, పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపణ కాదు.

బి. నశించిన దానిని గూర్చిన పరిశుద్ధాత్మ గురి ఆత్మీయముగా వివరించుట వచనం 8-11 లో కనబడుతుంది. ఇది 12-15 వచనములో రచింపబడిన వారికి గురిగా వుంది సామ్యుల్ జె.మీకాలోస్కి ఎన్.టి.లో తన రచనలయైన బైబిలు వ్యాఖ్యానయెల్స్ పొజిషనల్‌లో నూతన నిబంధన యొక్క వేదాంతము పరిశుద్ధాత్మ యొక్క కార్యక్రమము తేటగా ఉన్నది.

పవిత్రీకరణ యొక్క నూతన నిబంధన సిద్ధాంతము నీతిమంతమునకు సమానమైనదై యున్నప్పటికీ భిన్నమైనదికాదు. పా.ని.లో లాగు పవిత్రీకరణ మొదట ప్రత్యేకతను సూచిస్తుంది. దేవుని యొక్క పవిత్రత మరియు రెండవదిగా నైతిక విలువకు మరియు దేవుని వలె వుండే సంబంధము. పవిత్రీకరణ పవిత్రాత్మ యొక్క కార్యము. అది క్రీస్తుతో ఒక వ్యక్తిని ఐక్యపరచును మరియు అతని ఆత్మీయతను నూతనపరుచును. కొ.ని. భాష ఏమంటే ఆత్మలో బాప్తిస్మము పొందుట (కొరి 12:13); ఆత్మ యొక్క ముద్ర (ఎఫెసి 11:13, 14; 4:30) ఆత్మ లోపల నివశించుట (యోహా 14:26; 16:12-15) ఆత్మలోనింపబడుట (ఎఫెస్సి 5:18) మరియు ఆత్మ యొక్క ఫలము (గలతీ 5:22, 23) పవిత్రీకరణ న్యాయతీర్పునకు సంబంధించినది దేవుని ఎదుట నిలువబడుటయై యున్నది. (హెబ్రీ 10:10) క్రొత్త విధానములో అభివృద్ధి చెందేదిగా వుండే ఆలోచన వుండవచ్చు (పి.474)

సి. వచనం 17,13:36 వలె; 14:5,8 మరియు 22, అపొస్తలులు వలన మరియొక ప్రశ్నయై వున్నది.

డి. 14:31 మరియు 18:1 ప్రకారం అనేకులు నమ్మియున్నారు. యేసు 15-17 అధ్యాయములు గెత్సెమనే మార్గములో మాట్లాడినాడు. మేడగదిలో కాదు.

**వాక్యము మరియు పదముల ధ్యానము :**

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) 16:1-4**

**1. మీరు అభ్యంతరపడకుండవలెనని యీ మాటలు మీతో చెప్పుచున్నాను.। 2. వారు మిమ్మును సమాజమందిరములలో నుండి వెలివేయుదురు. మిమ్మును చంపు ప్రతివాడు తాను దేవునికి సేవలుచేయుచున్నాని అనుకొను కాలము వచ్చుచున్నది.। 3. వారు తండ్రిని నన్నును తెలిసికొనలేదు గనుక ఈలాగు చేయుదురు.। 4. అవి జరుగుకాలము వచ్చినప్పుడు నేను వాటిని గూర్చి మీతో చెప్పితిని మీరు జ్ఞాపకము చేసికొనులాగున యీ సంగతులు మీతో చెప్పుచున్నారు. నేను మీతో కూడా ఉంటిని గనుక మొదటినే వీటిని మీతో చెప్పలేదు.।**

. **16:1 ఎన్.ఎ.ఎస్.బి "మీరు అభ్యంతరపడువారి నుండి వేరుగా నుండవలెనని"**

**ఎన్.కె.జె.వి. "మీరు అభ్యంతరముగా నుండకుండునట్లు"**

**ఎన్.ఆర్.ఎస్.వి. "మిమ్ములను అభ్యంతరము నుండి దూరముగా నుండునట్లు"**

**టి.ఇ.వి. "మీ విశ్వాసమును మీరు విడిచి పెట్టకుండునట్లు"**

**ఎన్.జ.బి. "మీరు పడిపోకుండునట్లుగా"**

ఇది ఒక ఆరోయిస్ట పాసివె సబ్జ్‌క్లీమ్ ఈ గ్రీకు పదము జంతువులను గాలము వేసి పట్టుకొనుటకు గాను వాడుతారు. (6:61) ఇది ఇతర యూదుల వలన జరిగే అసత్య కార్యములు వలన విశ్వాసులు అజాగ్రత్తతో పట్టుబడుకుండునట్లు ఈ సందర్భములో [redacted]టుంది. యేసు దీనిని బాప్తిస్మమిచ్చు యోహా

**16:2 "వారు మిమ్ములను సమాజమందిరములో నుండి వెలివేయుదురు"** ఇది యూదాయిజము నుండి వెలివేయుటకు సూచిస్తుంది. (9:22; 3:4; 12:42) అక్కడ యూదులు నుండి వెలివేయబడే వివరములను గురించి తెలియనివి చాలా వున్నాయి. అక్కడ తాత్కాలికముగాను మరియు స్థిరముగాను కూడా సమాజమందిర సేవలనుండి తొలగించడము ఉంటుంది. మొదటి శతాబ్దపు పాలస్తీనాలో రబ్బీలు శాపప్రమాణములను వృద్ధి పరిచారు అవి క్రైస్తవ సమాజమందిర సేవల నుండి తొలగించుటకు వారు కోరినదిగాను క్రీస్తు సంబంధించినదిగా వుంది. ఇది చివరికి క్రీస్తును వెంబడించువారికి స్థానిక యూదు సమాజ మందిరములకు మద్య తగవు వచ్చుటకు భలవంతపరచబడింది.

**16:3 "వారు ఈలాగు చేయుదురు"** దేవుని ఎదుట యదార్ధతను, అంకితభావంతోను వుండుట మాత్రమే చాలదు. తప్పు ఏకచక్రాదిపత్యము తరచూ దేవుని పేరున జరుగుచున్నది.

. **"తండ్రిని ఏక నన్నుగాని వారు యెరుగకపోవుట వలన"** ఈ పదము "యెరుగుట" పాత నిబంధన యొక్క వ్యక్తిగత సంబంధమునకు సంబంధించినది (ఆది 4:1; యిర్మి 1:5) యేసును తిరస్కరించుట అనేది దేవుని తిరస్కరించుట అనే బలమైన నిశ్చయతమై యున్నది (8:19; 15:21; 1యోహా 5:9-12)

యోహాను తరచూ లోకము యొక్క అవివేకమును, ఆత్మీయ అంధత్వమును నిశ్చయపరుచునచున్నాడు. (1:10; 8:19,55; 15:21; 16:3; 17:25) ఏదేమైననూ కుమరుని రాక లోకమును రక్షించుటయై యున్నది. (3:16) మరియు లోకము యెరుగునట్లు క్రీస్తు ద్వారా (17:23) తండ్రిని బయలుపరచుటమై యున్నది.

**16:4** యేసు ముందుగా చెప్పే మాటలన్ని శ్రమలలోను తిరస్కారముల మ్యను శిష్యులను ప్రోత్సాహపరుచుటమై యున్నది. (13:19; 14:29).

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) 16:5-11**

**5. ఇప్పుడు నన్ను పంపిన వాని యొద్దకు వెళ్ళుచున్నాను. నీవు ఎక్కడికి వెళ్ళుచున్నావని మీలో ఎవడును నన్నడుగుటలేదు గాని। 6. నేను ఈ సంగతలు మీతో చెప్పినందున మీ హృదయము దుఃఖముతో నిండియున్నది.। 7. అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను. నేను వెళ్ళిపోవుట వలన మీకు ప్రయోజనకరము; నేను వెళ్ళని యెడల ఆదరణ కర్త 1 మీ యొద్దకు రాడు; నేను వెళ్లిన యెడల ఆయనను మీ యొద్దకు పంపుదును. 8. ఆయన వచ్చి పాపమును గూర్చియు, నీతిని గూర్చియు, తీర్పును గూర్చియు, లోకమును ఒప్పుకొనజేయును.। 9. లోకులు నాయందు విశ్వాసముంచలేదు గనుక పాపమును గూర్చియు, 11. నేను తండ్రియొద్దకు వెళుట్ల వలన మీరిక నన్ను చూడరు గనుక నీతిని గూర్చియు ఈలోకాధికారి తీర్పుపొంది యున్నాడు గనుక తీర్పును గూర్చియు ఒప్పుకొనజేయును.।**

**16:5 "ఎక్కడికి వెళ్ళుచున్నావని" ........** మీలో ఎవరును నన్ను అడుగలేదు 13:36 అధ్యాయములో ఇదే ప్రశ్న పేతురు అడిగినట్లుగా మనకు కనబడుతుంది. అయితే యేసు వారిని విడిచిపోవుచున్నాడా? వారికి ఏమి జరగబోవుచున్నదోననే ప్రశ్నవారిని వేదించుటవలన అతని మనస్సు వేరే దిశగా మళ్ళింది. యోహా 14:1-3 యేసు పరమునకు ఎత్తబడుట గూర్చి చెప్పుచున్నఇ. (అ.కా. 1:9-11)

సువార్తలు మాటలు కాదు అని, మాటకు మాట, యేసు సంభాషణల ప్రతులు కాదు అని మనము జ్ఞాపకము చేసుకొనుటకు ఇది మంచి సమయము. సంవత్సరాల తదుపరి వేదాంతపరమైన ఉద్దేశ్యముతో సంగ్రహములుగా చేయబడినవి. సువార్త రచయితలు ఆత్మ ప్రేరణ ద్వారా ఎంపిక చేసుకొనుట ఏర్పాటు చేయుట యేసు మాటలు మరొక చోటకు తీసుకొనుట చేసియున్నారు. యేసు నోటిలో మాటలు వుంచడానికి వారికి అధికారం వున్నట్లు నేను నమ్ముట లేదు. ఈ వేదాంతపరమైన యేసు మాటలు పొందిక, బోధలు, కార్యములు ప్రత్యేక శ్రోతలకు సువార్తీకరణ చేయుటకై కొరకు సువార్తలో లిఖించిన వాటిలో అనేకమైన తేడాలు వివరించి యుండవచ్చును.

**16:6 "మీ హృదయములు దుఃఖముతో నిండియున్నది."** ఇది సంపూర్ణ సంభాషణా ఆదేశము మేడ గది అనుభవము దుఃఖకరమౌన వాటిలో ఒకటి (14:1; 16:6,22) "హృదయము" అనే పదము హెబ్రీ అర్థములో మొత్తము వ్యక్తి, మనస్సు, భావాలు మరియు చిత్తమునకు వాడబడింది. ప్రత్యేక అంశము: హృదయము 12:40లో చూడండి.

**16:17 "నేను వెళ్ళిపోవుట వలన మీకు ప్రయోజనము."** యేసు భౌతిక శరీరము ఒకసారి ఒక స్థలములో మాత్రమే వుండగలదు. అంటే ఆయన సామర్థ్యము బోధించుటకు మరియు తన శిష్యులందరికి పరిచర్య చేయుటకు పరిమితి కలిగియున్నది. భూమి మీద గడిపే జీవితకాలంలో ప్రాథమికంగా ఇశ్రాయేలు మీద అతడు ప్రత్యేకించి దృష్టియుంచి యున్నాడు. పరిశుద్ధాత్మరాకతో పరిచర్య విశాలపరచబడే దిశలో ఒక క్రొత్త యుగం ప్రారంభించుటకు తెరవబడింది. (ఎఫి 2:11–3:13) "ఆదిక్యత" అనగా అవసరమైనంతమట్టుకు చేరుకున్న లక్ష్యము. 11:50లో కూడా మరియు 18:14లోను యేసు మరణముతో నున్న సంబంధములో వాడబడింది. "వెళ్ళిపోవుట" అనే పదము యేసు యొక్క చివరి వారపు కార్యము లన్నింటిలో వాడబడింది.

. **"నేను వెళ్ళకపోయిన యడల, సహాయకుడు మీ యొద్దకురాడు"** అక్కడ రెండు మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యములు బలమైన కార్యము వివరించినవివున్నాయి. యేసు ఆత్మ దిగి వచ్చుట కొరకు ఆయన వెళ్ళబోవుచున్నాడు "పారాక్లిటస్" "న్యాయవాది" గా "ఆదరణకర్తగా" తర్జుమా చేయవచ్చును. (14:16,26; 15:26) ఇది గ్రీకు సాహిత్యములో రక్షణాత్మక న్యాయవాది తోడుగా ఉండి సహాయపడుటకు కొరకు వాడబడింది. వచనం 8–11 ఆత్మ లోకమునకు విచారణ చేసే పరిశీలకుడుగా పనిచేసినాడు. ఏదిఏమైనప్పటికిని  12:15 వచనములో ఆత్మ యొక్క విశ్వాసుల పక్షముగా వాదించుట కనబడుతుంది.

1. యెహాను 2:1లో కుమారుడికి కూడా ఇదే "పెరా క్లీటస్" వాడబడింది. గ్రీకు మూలపదం "ఆదరణ కర్త" అని తర్జుమా చేయవచ్చు. 11 కొరింధి 1:3–11లో తండ్రి కూడా ఇదే అర్థములో ఇది వాడబడియున్నది.

. **"నేను అతనిని మీ యొద్దకు పంపెదను"** ఆత్మ తండ్రి మరియు కుమారుని యొద్ద నుండి వచ్చినది (14:26)

**16:8 "ఆయన వచ్చినప్పుడు, లోకమును ఒప్పించజేయును"** గమనించండి ఆత్మ యొక్క మూడు వ్యక్తిత్వములలోని సాక్ష్యము యేసుక్రీస్తు యొక్క విమోచన కార్యమ మరియు మానవాళి యొక్క అవసరతకు సంబంధించి యున్నది. "ఒప్పించుట" అనే పదము న్యాయపరమైన పదము వాదోపవాదుల కొరకు వాడబడింది. "లోకము" అనే పదము మానవాళి, పతనమైన సమాజము యొక్క కార్యములు దేవుని నుండి వేరైనవిగా సూచిస్తుంది. 15:18లో నోటు చూడండి.

**16:9 "పాపమును గూర్చియునూ" మీరు నన్ను నమ్మలుదు గనుక"** సువార్త మానవాళి యొక్క పాపము వ్యక్తిగతముగా గుర్తించుటతోను దేవుని నీతి యొక్క అవసరతను గుర్తించుటతో ప్రారంభమగును (రోమా 3:9–18.23) "పాపము" కల్వరి యొక్క ఈ వైపు జరిగే రక్షణ కర్యామునకు పెద్ద ఆటంకము కాదు కాని యేసుక్రీస్తు వ్యక్తిత్వము మరియు పరిచర్య యందు మానవాళి యొక్క అవిశ్వాసము (యెహాను 3:6–21). "విశ్వాసము" అనే పదము దేవుని యందు కలిగిన జ్ఞానము మరియు ఉద్రేక సంబంధమైన సాధనము, అయితే ప్రాథమికముగా ఇది ఇష్టపూర్వకమైనది. ఇది విశ్వాసుల యొక్క యోగ్యత లేక వారి సాధన మీద దృష్టి ఉంచదు, కాని దేవుడు క్రీస్తులో చేర్చిన వాగ్దానముల యందు విశ్వాసముతో వుండిన స్పందన యందు దృష్టి ఉంచుచున్నది. (రోమా 3:21–30)

**16:10 "నీతిని గూర్చియు"** ఇది (1) కల్వరి మీద క్రీస్తు చేయబోవుచున్న విమోచన కార్యము, పునరుర్ధానము, ఆరోహణములో ఒక భాగముగా కనబడుచున్నది (లేక) (వ.10) 2. క్రీస్తుకు వేరుగా దేవునితో మేము సరిగానే వున్నాము అని తలంచేవారు. నిజానికి అయితే క్రీస్తు నందున్న వారు మాత్రమే దేవునితో సరిగా నున్నవాడు.

**16:11 "తీర్పును గూర్చియు, ఎందుకనగా ఈ లోకాదికారి తీర్పు తీర్చబడియున్నాడు"** ఒక దినము రాబోతుంది. అప్పుడు పతనమైన దూతలు మరియు పాపపూరితమైన మనవాళి నీతిమంతుడైన దేవుని ముందర నిలువబడబోవుచున్నారు (2:6–11) సాతాను, ఈ లోకములో గొపప ఇంకనూ గొప్ప శక్తియైన్నప్పటికిని (12:31) 14:30; 2 కొరి 4:4; ఎఫె 2:2:1యె 5:19) ఇది వరకే ఓడిపోయిన వత్రువు (సంపూర్ణ అకర్మక ఆదేశము) అతని పిల్లలు (8:44; మత్త 13:38; 1 యోహా 3:8–10) దేవుని

ఉగ్రతను కోయుదురు.

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) వాక్య భాగము : 16:12-15**

> **నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేక సంగతులు కలవు గాని యిప్పుడు మీరు వాటిని సహింపలేరు! అయితే ఆయన, అనగా సత్య స్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును; ఆయన తనంతట తానే భోదింపక వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును.। ఆయన నా వాటిలోనివి తీసుకొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమపర్చును. తండ్రికి కలిగి యున్నవన్నియు నావి, అందుచేత ఆయన నా వాటిలోనివి తీసుకొని మీకు తెలియజేయునని నేను చెప్పితిని.**

**16:12 "ఇప్పుడు మీరు వాటిని భరించలేరు"** "భరించుట" పదము ఒక జంతువు మోయు భౌతికమైన బరువుకు వాడబడినది. వారికి అర్ధంకాని కొన్ని విషయములు ఉన్నవి. అవి (1) క్రీస్తు శ్రమలు (2) క్రీస్తు పునరుత్థానము మరియు (3) సంఘము యొక్క ప్రపంచ పరిచర్య.

కొత్త నిబంధన అనేక విధములుగా "మార్పు" కాలమునకు ప్రాతినిధ్యమని జ్ఞాపకముంచుకొనవలెను. అపోస్తలుకు అనేక విషయాలు పునరాత్థానము తరువాత క్రీస్తు ప్రత్యక్షమైనంత వరకు మరియు పెంతెకొస్తు దినమున ఆత్మనింపుదల వచ్చేయంత వరకు అర్థము కాలేదు.

ఏది ఏమైనప్పటికిని, కొంతమంది ప్రత్యక్షమైన శ్రోతలకు సువార్త అందించు ఉద్దేశ్యముతో సువారత్లఉ అనేక సంవత్సరముల తరువాత వ్రాయబడినవని మనము గుర్తుంచు కొనవలయును. కావున అవి అభివృద్ధి చెందిన పరిపక్వము చెందిన లేదా తరువాత తముగాను తలపించుచున్నది.

**16:13 సత్య స్వరూపియగు ఆత్మ"** సత్యము (అలెతియా) పా.ని.లో నమ్మకత్వమునకు వాడబడింది మరియు సత్యస్వరూపము అనే అర్థములో కొన్ని సందర్భములలో మాత్రమే వాడబడింది 14:6లో యేసు ఆయనే సత్యము అని చెప్పును. పరిశుద్ధాత్మ కొరకు ఈ బిరుదు యేసుని గూర్చి బయలు పరుచువాడుగా ఆయన పాత్రను వివరించుచున్నది. (14:17; 15:26; 16:13; 1యోహా 4:6; 5:7) (యోహాను 6:55లో నోటు చూడుము.

- "ఆయన తనంతట తానే యేమియు బోదింపక, వేటిని వినుతో, వాటిని బోధించి, సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును. "రాబోవు సంగతులు ప్రస్తుతము కలుగవోవు విమోచన సంఘటనలను సూచించుచున్నది. కల్వరి, పునరుత్థానము, ఆరోహణము మరియు పెంతెకోస్తు. ఇది భవిష్యత్తును గూర్చి ముందుగా చెప్పే పరిచర్యను సూచించినదికాదు.
- ఆత్మ యేసు వలె తండ్రి నుండి సత్యమును పొందుకొనును, యేసు అందించినట్లుగానే విశ్వాసులకు దానిని చేకవేయును. ఇది ఏదో ఆత్మ యొక్క సందేవము అది తండ్రి యొద్ద నుండి వచ్చిన విధము కూడా తండ్రి కార్యనిర్వాహణంలో అతీతమైనవాడు (1కొరి 15:27-28)

**16:14-15 ఆయన నన్ను మహిమపరుచును, వాటిలోనివి తీసికొని వాటిని మీకు బలపరుచును.** ఆత్మ యొక్క ప్రదమ కార్యము యేసు మెస్సియ్యాను గూర్చి వివరించుట మరియు హెచ్చించుటయునై యున్నది. (వ.15) ఆత్మ ఎప్పుడూ తన మీద వెలుగు ప్రకాశింపజేసుకో లేదు గాని యెల్లప్పుడు యేసు మీదే కేంద్రీకరించును. (14:26)

- "తండ్రికి కలిగినవన్నియు నావి" ఎంత ఆశ్చర్యకరమైన ప్రకటన (సి.ఎఫ్. 3:35; 5:20; 13:3; 12:10; మత్త 11:27) ఇది మత్త 28:18; ఎఫె 1:20-22; కొల 2:10; 1 పేతు 3:22) సరిపోల్చదగినది. అక్కడ కార్యక్రమ నిర్వాహణ క్రమము వుంది. త్రిత్వములో విభిన్నత కాదు. యేసు తండ్రిని ప్రతిబింబించినట్లుగా, ఆత్మ యేసుని ప్రతిబింబించి యున్నాడు.

ఎన్.ఎ.ఎస్.బి (నవీన) వాక్యము : 16:16-24

**12.** నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేక సంగతులు కలవుగాని యిప్పుడు మీరు వాటిని గ్రహింపలేరు.। **13.** అయితే ఆయన అనగా సత్యస్వరూపి అయిన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును; ఆయన తనంతటతానే యేమియు బోధింపక వేటిని వినునో వాటిని బోధించి సంబవింపబోవు సంగతులను మీకు తెలియజేయును.। **14.** ఆయన నావాటిలోనివి తీసుకొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమపరుచును.। **15.** తండ్రికి కలిగినవన్నియు నావి. అందుచేత ఆయన నావాటిలోనివి తీసుకొని మీకు తెలియజేయునని నేను చెప్పితిని.। **16.** కొంచెము కాలమైన తరువాత మీరిక నన్ను చూడరు. మరికొంచెము కాలమునకు నన్ను చూచెదరని చెప్పెను.। **17.** కాబట్టి ఆయన శిష్యులలో కొందరు-కొంచెము కాలమైన తరువాత నన్ను చూడరు. మరి కొంచెము కాలమునకు నన్ను చూచెదరు. నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాననియు, ఆయన మనతో చెప్పుచున్న మాట ఏమిటని యొకనితో ఒకరు చెప్పుకొనిరి.। **18.** కొంచెము కాలమని ఆయన చెప్పుచున్నదేమిటి ? ఆయన చెప్పుచున్న సంగతి మనకు తెలియదని చెప్పుకొని.। **19.** వారు తనను అడుగగోరుచుండిరని యేసు యెరిగి వారితో ఇట్లనెను - కొంచెము కాలము అయిన తరువాత మీరు నన్ను చూడరు. మరికొంచెము కాలమునకు నన్ను చూచెదదని నేను చెప్పిన మాటను గూర్చి మీరు ఒకనితో ఒకడు ఆలోచించుకొనుచున్నారా?। **20.** మీరు ఏడ్చి ప్రలాపింతురు గాని లోకము సంతోషించును; మీరు దుఃఖింతురు గాని మీ దుఃఖము సంతోషమగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.। **21.** స్త్రీ ప్రసవించునప్పుడు ఆమె గడియ వచ్చెను గనుక ఆమె వేదన పడును; అయితే శిశువు పుట్టగానే లోకమందు నరుడొకడు పుట్టెనను సంతోషంచేత ఆమె ఆవేదన మరిజ్ఞాపకము చేసుకొనదు. **22.** అటువలె మీరును ఇప్పుడు దుఃఖపడుచున్నారు. గాని మిమ్మును మరల చూచెదను, అప్పుడు మీ హృదయము సంతోషించును. మీ సంతోషమును ఎవడును మీ యొద్ద నుండి తీసివేయడు.। **23.** ఆ దినమున మీరు దేని గూర్చియు నన్ను అడుగరు; మీరు తండ్రిని నాపేరట యేమి అడిగినను ఆయన మీకు అనుగ్రహించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.। **24.** ఇది వరకు మీరేమియు నా పేరట అడుగలేదు; నీ సంతోషము పరిపూర్ణమగునట్లు అడుగుడి. మీకు దొరకును.

**16:16** కొంచెము కాలము ఈ పదము యోహానులో తరచూ కనపడును(7.33; 12:35; 13:33; 14:19) అక్కడ ఈ మాట అనేకరములైన వేదాంతపరమైన అర్థమునిస్తుందని చెప్పబడింది. (1) పునరుత్థానము తరువాత ప్రత్యక్షతలు (2) రెండవ రాకడ లేక (30 పరిశుద్ధాత్మ ద్వారా పరిశుద్ధాత్మలోను యేసు వచ్చుట. ఈ సందర్భములో ఒకటవది మాత్రమే సాధ్యము (వ.22) శిష్యులు ఈ ప్రకటన వలన అయోమయము చెందినారు. (వ 17-18)

16:17 కొందరు శిష్యులు ఒకరితోనొకరు చెప్పుకొనిరి. 13:36; 14:5,8,22 లాగునే ఇది మరియొక ప్రశ్న యేసు ఈ ప్రశ్నలు ఉపయోగించి మరొకసారి వారికి నిశ్చయపరచి తన్నుతాను బయలు పరుచుకొనుచున్నాడు. సత్యమును బయల్పరుచుటకు యోహాను వాడిన గుణలక్షణము ఇది యోహానులో యేసును గూర్చి లేక యేసుతో 27 సంభాషణలలో వాడబడినవి.

- **"నేను తండ్రి యొద్దకు వెళ్లిపోవుచుండినందున"** 16:10లో ఇంక కొంచెం కాలము "అనుమాటలో ఆయన చెప్పినట్లుగానే 16:5లో యేసు ఇది చెప్పుచున్నాడు. ఇది చాలా ప్రత్యేకమైన మెస్సయ్యాకు సూచించిన ఉదాహరణ (13:1,3; 16:28; 17:24)
- **"ఇక చూడరు ...... చూతురు".** వచన 16 మరియు 17లో చూచుట కొరకు మాటలు రెండు భిన్న రకముల మాటలు కలవు. అలాగైతే అక్కడ ఒకే ఒక్క కాలము సూచించుటకు ఉంది అది యేసు సిలువ మరణకాలము మరియు పునరుత్థాన ఉదయము అయివుండవచ్చును.

ఇతరులు రెండు క్రియలును మరియు మాటలును భౌతికమైన దృష్టి మరియు ఆత్మీయమైన దృష్టికి ఉదహరించారు. (1) కల్వరి మరియు ఆదివార ఉదయమునకు మధ్యకాలము లేక (2) ఆరోహణము మరియు రెండవ రాకడ కాలమును సూచించుచున్నది. మొదటి క్రియ (థియెరియో) అనునది 16,17లో వర్తమాన కాలము రెండవ వచనములోను రెండవది "ఘోరవ్" 16 మరియు 17. రెండు వచనములలోను భవిష్యత్ కాలములోను నుండుట సమానర్థముల సిద్ధాంతములో సహకరించు చుండినట్లు

చూడగలము.

**16:18 "గనుక వారు చెప్పుచున్నారు"** ఇది అసంపూర్ణ కాలము అనగా (1) వారు తిరిగి మరలా చెప్పుచున్నారు లేక (2) వారు చెప్పుటకు మొదలు పెట్టినారు.

. **"ఆయన మనకు చెప్పుచున్నదేమిటి ?"** ఆయనతో నున్న వారు, ఆయన ఆశ్చర్యకార్యములు చూచి ఆయన మాటలు నిత్యము వినుచుండినవారు అర్ధము చేసుకోలేక పోవుచున్నారు. (8:27, 43; 10:6; 12:16; 18:4) ఇదే ఆత్మ పరిచర్య తీవ్రతను తగ్గించేదిగా ఉన్నది.

**16:19 "వారు ఆయనను ప్రశ్నించబోవుచున్నారని యేసుకు తెలుసు"** యేసుకు తరచూ ప్రజల ఆలోచనలు తెలియును (2:25; 6:61,64; 13:11) ఇది ఆయన దైవక స్వభావము అయినట్లయితే ఖచ్చితముగా దానిని తెలుసుకొనుట కష్టము, ప్రజలు అంతర్యములోనికి, పరిస్థితులలోనికి మరియు రెండింటిలోనికిని ఆయన చూడగలుగును.

**16:20 "నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను"** ఇది అక్షరార్ధముగా ఆమెన్ ఆమెన్ (1:51) విశ్వాసమునకు పాతనిబంధన పదము ఆమెన్. (aman, emeth, emunah) (బ 2:4) ఇది ప్రాథమికంగా దాని పదాల వుత్పత్తిశాస్త్రము నుంచి "ఖచ్చితంగా నుండును గాక" "నిశ్చయమగుగాన", దేవుని యొక్క నమ్మకత్వమునకు నిరూపన కొరకై ఇది వాడుటకు వచ్చినది అనగా బైబిలు సందర్భపు విశ్వాసమునకు విశ్వాస్వతకు చెందినదై యున్నది. ఈ పదముతో వాక్యమును ఎప్పటికినీ ప్రారంభించినవాడు యేసు ఒక్కడు మాత్రమే. ఇది నమ్మదగిన మరియు ప్రాముఖ్యమైన ప్రకటన స్వరూపముగా నుండి విశేషమైన అర్థము కలిగియున్నది చూడండి.

. **"మీరు ఏడ్చిప్రలాపింతురు"** దీనర్ధము వెలుగెత్తి దుఃఖమును వ్యక్తపరుచుట అనగా వేదన బాదను ఆచరించుటకు యూదుల యొక్క లక్షణము అయియుంది. (11:31, 33; 20:11) యేసు ముమ్మారు "మీరు" అనుబహువచనము వాడినాడు. శిష్యుల యొక్క దుఃఖమును గూర్చి మాట్లాడినప్పుడు (వచనం 20) (రెండుసార్లు) మరియు (22వచనం) నాయకత్వంనకు అర్థము 1. సేవకత్వము 2. లోకము వలన తృరీకరింపబడుట 3. యజమానుని వలె హింసింపబడుట.

. **"మీరు దుఃఖింతురు గాని మీ దుఃఖము సంతోషముగా మారును"** వారి యొక్క అయోమయపు స్థితిలో, అర్ధం కాని పరిస్థితి మధ్యలో ఏమి గొప్ప వాగ్దానము, శిష్యులకు యేసు చేసిన ప్రతి వాగ్దానము యేసు పునరుత్థానము తరువాత మొదటి ఆదివారము రాత్రి మేడగది ప్రత్యక్షములో నెరవేరినది. 1. ఆయన వారిని విడువడు (16:19); 2. ఆయన వారి యొద్దకు వచ్చును (16:19) 3. ఆయన శాంతినిచ్చును. (16:19) 4. ఆయన వారికి ఆత్మనిచ్చును (16:22; 20:20)

16:21 "స్త్రీ ప్రసవ వేదన పడుచున్నప్పుడు" పాత క్రొత్త నిబంధనలో స్త్రీ వేదనతో ప్రసవించడం సాధారణమైన అలంకారరూపము. ఇది సాదారణముగా హఠాత్పరిణామమునకు, ఖచ్చితంగా సంబవించే బిడ్డపుట్టుకను, నొక్కిచెప్పుటకు వాడుతారు. కాని ఇక్కడ బిడ్డ పుట్టక ముందు, తరువాత ఆమె వైఖరి మీద దృష్టి పెట్టబడింది. ఈ అలంకార రూపము తరచుగా నూతనశకము యొక్క పురిటినొప్పులతో ముడిపెట్టబడింది. (యెష 26:17-18; 66:7 మార్కు 13:8) శిష్యులు ఎందుకు సిలువకు అవతల వైపున ఉన్నారో అనగా పునరుత్థాతనము, ఆరోహణము, యేసు వారి మాటలు అర్థము కాని స్థితిలో నుండిన శిష్యులను సూచిస్తూ యేసు చెప్పుచున్నారు.

16:23 "ఆదినమున" ఇది మరియొక భిన్న అర్ధమునిచ్చే హెబ్రి మాట ("ప్రసవించుట" వలెనే వి:21) ఇది వచ్చుచున్న నూతన శకంతో సాధారణంగా కలిసిపోతుంది. (14:20; 16:25,26)

. **"మీరు దేనిని గూర్చియు నన్ను ప్రశ్నించరు"** ఇక్కడ రెండు భిన్నమైన మాటలు "ప్రశ్నించుట లేక అడుగుట" గూర్చి ఈ వచనములో ఉన్నాయి. మొదటి విచరణ "ప్రశ్నించుట" (16:5, 19, 30) ఇది సరియోన తర్జుమా అయితే, యేసు వారి ప్రశ్నలన్నిటికి సూచిస్తూ అధ్యాయముల సందర్భాలలో వక్తపరుచుచున్నారు. 13-17 (13:36; 14:5,8,22; 16:17-18)

రెండవ పర్యాయము పరిశుద్ధాత్మరాకను గూర్చి సూచించెను (14:16–31; 15:26–27; 16:1–15) ఆయన (పరిశుద్ధాత్మ) వారి ప్రశ్నలన్నిటికిని సమాదానమిచ్చును.

. **ఎన్.ఏ.ఎస్.బి. "నా నామమున తండ్రిని మీరేమి అడిగినను"**

**ఎన్.కె.జె.వి. "నా నామమున తండ్రిని మీరేది అడిగినను"**

**ఎన్.ఆర్.ఎస్.వి "నా నామమున తండ్రిని మీరేది అడిగినయెడల"**

**టి.ఇ.వి "నా నామమునలాయనను మీరేది అడిగినను తండ్రి మీకిచ్చును"**

**ఎన్.జె.బి. "తండ్రి నుండి మీరేది అడిగిననూ నా నామములో ఆయన ఇచ్చును"**

ఇది అనిశ్చతమైన పదముల సముదాయము, షరతులతో నున్న వాక్యము కాదు. ఇది మనము ఖచ్చితంగా అర్ధం చేసుకొవలెను. యేసు నామములో అడుగుట మన ప్రార్ధనలు సాధారణంగా ముగించుటకాదు గాని, యేసుక్రీస్తు గుణలక్షణములలోను, మనస్సు, చిత్తము ప్రార్ధనలో వుంచవలెను. (1 యోహా 5:13) ప్రత్యేక నోట్సు 15:16 లో చూడండి. ప్రత్యేక అంశము: ప్రార్ధన 1 యోహా 3:22 లో "అపరిమితమైనది అయినను పరిమితము".

. **"నా నామములో"** అనే మాటకు సంబందించి ఒక విధమైన ప్రతి కలదు. ఇది "అడుగు" లేక "ఇచ్చు" లేక రెండునూ, సందర్భం ప్రార్ధన?; కావున, ఇది అడుగుటతో ఇంచుమించు వెళ్ళవలెను. అయినప్పటికి నిజానికి, యేసు ద్వారా తండ్రి నుండి ప్రతిదివచ్చును (నానామము 14:13,14; 16:15,24,26) ప్రత్యేక అంశము చూడండి. ప్రభువు నామము 15:16 లో చూడండి.

**16:24 "అడుగుడి మీకివ్వబడును"** "అడుగుడి" వర్తమాన సంభావనా ఆదేశం ఇది విశ్వాసులు ప్రార్ధన పట్టుదల మరియు కొనసాగింపు మీద దృష్టించుచున్నది. ఒక విధంగా విశ్వాసులు ఒక్కసారి మాత్రమే అడుగవలెను. విశ్వాసముంచవలెను. అయితే మరియెక విదముగా, ప్రార్ధన కొనసాగుచూ ఉండే సహవాసము దేవుని యందు నమ్మకముంచడము, అడుగుతూనే ఉండడము (మత్త 7:7–8; లూకా 11:5–13; 18:1–8)

. **"మీ సంతోషము పరిపూర్ణమగునట్లు"** ఇది (1 యోహా 1:4) ప్రార్ధనకు జవాబువచ్చుట మన సంతోషమునకు కారణం, సంతోషం యేసును వెంబడించు వారి యొక్క గుణలక్షణము (15:11; 16:20,21,24; 17:13)

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) వాక్య భాగము : 16:25–28**

**సంఘతులు గూఢార్ధముగా మీతో చెప్పితిని, అయితే నేనిక యెన్నడును గూఢార్ధముగా మీతో మాటలాడక తండ్రిని గూర్చి మీకు స్పష్టముగా తెలియజెప్పు ఘడియ వచ్చుచున్నది. 26. ఆ దినమందు మీరు నా పేరిట అడుగుదురు గాని మీ విషయమై తండ్రిని వేడుకొందునని మీతో చెప్పుట లేదు. 27. మీరు నన్ను ప్రేమించి, నేను దేవుని యొద్ద నుండి బయలుదేరి వచ్చితినని నమ్మితిరి గనుక తండ్రి తానే మమ్మును ప్రేమించుచున్నాడు. 28. నేను తండ్రి యొద్ద నుండి బయలుదేరి లోకమునకు వచ్చియున్నాను. మరియు లోకమును విడిచి తండ్రి యొద్దకు వెళ్ళుచున్నానని వారితో చెప్పెను.**

**16:25 "గూడార్ధపు భాష"** యేసు బాధలు రెండు విధములుగా ప్రభావించును. 1. వారు గ్రహించిరి మరియు 2. వారు గ్రహించలేదు. (మార్కు 4:10–11; యెష 6:9–10; యిర్మి 5:21) వినే వారి యొక్క హృదయము ఫలవంతమగు అర్ధము చేసికొనుట తాళపు చెవి వంటిది. ఏవిధము చేతనైననూ, కొన్ని సత్యాలు ఉన్నాయి. అవి రక్షింపబడినవారు సహితము శ్రమల కాలము గతించే వరకు గ్రహించలేరు. (సిలువ మరణము, పునరుత్థానము, పునరుత్థానము ప్రత్యేకతలు ఆరోహణము, మరియు పెంతెకోస్తు. పునరుత్థానము తరువాత ఎమ్మాయుకు పోవు మార్గమందు ఇద్దరకు ప్రత్యేకమగుట (లూకా 24:13–35) అపోస్తలులకు యేసు ఏలాగు బోధించాడో తెలుసుకొనుటకై ఆధారము ఇచ్చియుండవచ్చు. (వ 25–27,32) తనకు తాను తన పునరుత్థానము తరువాత ప్రత్యేకమవుటలో తన పరిచర్యకు ముందుచాయగా నున్న పాత నిబంధన ఎలా అన్వయించబడిందో

చూపించియున్నాడు. అపోస్తులలు కార్యములో పేతురు ప్రసంగము (kergyme) లో ఇది నమూనా చేయబడింది.

. **"స్పష్టముగా చెప్పుదును"** ప్రత్యేక అంశము చూడండి. పరోసియా 7:4

**16:26** ఆ దినమందు మీరు నా పేరట అడుగుదురు గాని మీ విషయమై నేను తండ్రిని వేడుకొందునని మీతో చెప్పుట లేదు. ఈ వచనము ప్రాముఖ్యమైన సత్యములను వ్యక్తపరుచుచున్నది. చాలా ఆధునిక క్రైస్తవులు దేవుని దగ్గరకు సరాసరిగా వెళ్ళలేమని వారు భావించుచున్నారు. ఏమైనప్పటికినీ బైబిలు బోధించుచున్నదేమంటే 1. ఆత్మ విశ్వాసుల కొరకు ప్రార్థించుచున్నాడు (రోమా 8:26-27) 2. కుమారుడు విశ్వాసుల కొరకు విజ్ఞాపన చేయుచున్నాడు. 1 యోహా 2:1లో మరియు 3. విశ్వాసులు క్రీస్తును బట్టి ప్రార్థన ద్వారా దేవుని సమీపించవచ్చును.

**16:27 "తండ్రి తానే మిమ్మును ప్రేమించుచున్నాడు"** ప్రేమ అనే పదము (ఫీలియో) phileo యేసు కొరకైన తండ్రి ప్రేమ 5:20లో కూడ ఇది వాడబడియున్నది. యోహాను 3:16 తిరిగి బలమైన పదము ఎంత ఆశ్చర్యకరముగా వాడియున్నది. (అగాపే) ఇది దేవునిని అయిష్టముగా నుంచుటకు కాదు యేసుని అవమానపరుచుటకుకాదు కాని ప్రేమగల తండ్రి యేసుతో కలిసి వారి విమోచన ఉద్దేశ్యములు సాధించుటకు పనిచేయును.

. **ఎన్.ఎస్.బి**

**ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి "తండ్రి నుండి"**

**టి.ఇ.వి, ఎన్.జె.బి. "దేవుని నుండి"**

అక్కడ రెండు వేర్వేరు గ్రీకు ప్రతులు 1. దేవుడు లేక తండ్రి, 2. మరియు అక్కడ ఆర్టికల్ ఉండడం లేక, లేకపోవడం "దేవుడు $p^5$, $n^2$, A మరియు N లో ప్రత్యక్షమవుతుంది. "ఆదేవుడు" అని $C^3$ మరియలులో కనబడుతుంది. ఇది బహు కష్టమైన అసాధారణమై మాటగను కనబడుతుంది. ఇది అతికష్టమైన గ్రంధ విమర్శ యొక్క కిరాయికి తెచ్చుకున్న వాటిలో ఒకటి లేక అసాధారణమైన గ్రంథము ఇంచుమించు శాట్లు వేదికగా చేసుకొనుట సరియైనది కావచ్చు యునైటెడ్ బైబిలు సొసైటిస్ గ్రీకు క్రొత్త నిబంధన దానిని సి పరిదిని ఇచ్చియున్నది. ఏ విధముచేతనైననూ "తండ్రి" ఎన్ లో కనబడును మరియు "ఆ తండ్రి" బి,సి,డి మరియు ఎల్‌లో కనబడుతుంది. ఇది సందర్భమునకు గొప్పగా సరిపడుతుంది.

. **"మీరు నన్ను ప్రేమించి, నేను దేవుని యొద్ద నుండి బయలుదేరి వచ్చితినని నమ్మితిరి గనుక"** ఇది రెండు సంపూర్ణ కర్మిణి ఆదేశములు, యేసు నందు ప్రేమ నమ్మకము ఉంచుట తండ్రితో సహవాసము చేయుటకు పునాది ఏర్పరచును. ఈ విషయము బార్‌క్లేమ్యామాన్ మరియు యూజిన్ నిడా వలన వ్రాయబడిన యోహాను సువార్తపై అనువాదం చేతి పుస్తకము చాలా ఆశక్తికరంగా వుండును.

ఈ ప్రకటను యోహానుకు ప్రేమ, విధేయత, విశ్వాసము విషయములో వున్న ఆలోచనలు సూచించుచున్నది. ఇది సాధారణముగా ఒకని యొక్క కుమారునితోను భిన్నమైన విధానములలో వ్యక్తపరచును (పే 5:8)

**ప్రత్యేక అంశము చూడండి. విశ్వాసము పై యోహాను వాడుక 2:23.**

**16:28 "నేను బయలుదేరి వచ్చితిని"** ఇది సంపూర్ణమైన పనిని తెలియజేయుచూ కొనసాగుచున్న కాలిన్ని సూచించు చున్నది. యేసు బెత్లేహేములో జన్మించెను (అవతారమెత్తెను) ఆయన రాకడ ఫలితము దానియందుదాగియున్నది (28:20)

. **"నేను లోకమును విడిచి తండ్రి యొద్దకు తిరిగి వెళ్ళబోవుచున్నాను"** ఇది రాబోవుచున్న ఆరోహణమును, "సహాయకుని" యొక్క పరిచర్య ప్రారంభమునకును, మరియు యేసు యొక్క విజ్ఞాపన, పరిచర్యను సూచించును. (1 యోహా 2:1) యోహా 1:1లో ముందుగా ఉద్ఘాటించబడింది, గనుక యేసు మహిమకు ప్రవేశించుచున్నాడు మరియు ఈ రచనములో శక్తి ఉద్ఘాటించబడి యున్నది. (17:5, 24)

ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) వాక్య భాగము : 16:29-33

**29. ఆయన శిష్యులు - ఇదిగో ఇప్పుడు నీవు గూఢార్థముగా ఏమియు చెప్పక స్పష్టముగా మాట్లాడుచున్నావు.। 30. సమస్తము ఎరిగినవాడవనియు, ఎవడును నీకు ప్రశ్నవేయనగత్యము లేదనియు, ఇప్పుడెరుగుదుము; దేవుని యొద్ద నుండి నీవు బయలుదేరి వచ్చితివని దీని వలన నమ్ముచున్నామని చెప్పగా। 31. యేసు వారిని చూచి - మీరిప్పుడు నమ్ముచున్నారా?। 32. యిదిగో మీలో ప్రతివాడను ఎవని యింటికి వాడు చెదరిపోయి నన్ను ఒంటరిగా విడిచిపెట్టు గడియ వచ్చుచున్నది. వచ్చే యున్నది; అయితే తండ్రి నాతో ఉన్నాడు. గనుక నేను ఒంటరిగా లేను.। 33. నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. ఓకములో మీకు శ్రమకలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి. నేను లోకమును జయించియున్నానని నేను.**

**16:29 "స్పష్టముగా మాట్లాడుచున్నాడు"** ప్రత్యేక అంశం చూడండి ఎరోషియా 7:4

**16:30** ఈ వాక్యము యేసు 19వ లోని శిష్యుల ప్రశ్న ఎరియుండెనను వెలుగులో గ్రహించవలయును. ఈ ప్రకటన వారి యొక్క అభివృద్ధిని, ప్రతిబింబించును. కాని ఇంకా విశ్వాసం అసంపూర్ణమే. వారు చాలా చూచి, వినను. అయితే (వ 19) వారి యొక్క గ్రహింపులో ఒక పెద్ద మలుపును తీసుకు రాగలుగుతుందా?

**16:31 "మీరుప్పుడు నమ్ముచున్నారా"** ఇది ప్రశ్న లేక ఒక ప్రకటన కావచ్చు. అనేక ఆధునిక ఇంగ్లీషు అనువాదము ప్రశ్నగానే గ్రహించుచున్నవి. ఇలాంటి ముఖ్యమైన సమయములో అపోస్తలులు విశ్వాసము సంపూర్ణము కాలేదు. ఆధునిక విశ్వాసులు ప్రారంభస్థాయిలో ఉన్నారు. కాని బలహీనమైన విశ్వాసములో కూడా, వారికి కలిగిన వెలుగు మీద యేసు పట్ల ప్రతిస్పందించినపుడు దేవుడు అంగీకరించును. శిష్యులు వారికి విశ్వాసము లేకపోవడమనే దానికి ఆయన శ్రమలలో సిలువవేయునపుడు యేసుని విడిచి పెట్టారనేది రుజవు.

**16:32 "మీలో ప్రతివాడు ఎవనియింటికి వాడు చెదరిపోయి, నన్ను ఒంటరిగా విడిచపెట్టుదురు"** ఖచ్చితంగా యోహాను మాత్రమే శ్రమలలో సిలువ మరణము వద్ద ఉన్నాడు. (మత్త 26-31, జెక 13:7 నుండి) యోహా 21:1-3లో అపోస్తులులలో కొందరు వృత్తిగా చేపుపట్టుకోవడానికి వెనక్కి వెళ్ళిపోయినట్లు సూచించాడు.

యేసు వానవ వాళి సహాయమును కోల్పోయినాడు (మత్త 26:38; 40-41, 43, 45) కాని దైవిక సహాయమును విడిచిపెట్టలేదు. (8:16,29) సిలువ మరణము పొందువరకు అతడు లోకమంతటి పాపమును బరించినపుడు సిలువ మరణము పొందేంతవరకు దేవుని సహవాసము విడిచిపెట్టలేదు (మత్త 27:45-46)

**16:33** "నాయందు మీకు సమాధినము కలుగును" ఇది వర్తమాన సంభావనా షరతులతో కూడిన స్థితి (14:27) రెండు రకముల సమాధానము (కర్మిణి, అకర్మిణి) క్రీస్తునందు కనుగొనగలము అనుభవించగలము.

- **"లోకము"** ఈ సందర్భులలో దేవుని వేరుగా పనిచేయుచున్న, స్థాపించబడిన మానవ సమాజమునకు లోకము అను పదము వాడుచున్నాడు.
- **"ధైర్యము తెచ్చుకోనుడి"** ఇది వర్తమాన సంభావనా అసమాపకక్రియ (మత్త 9:2,22; 14:27; మార్కు 6:50 10:49; అపోకా 23:11) యెహోషవకు దేవుని మాటల వలె వినబడింది. (యోహా 1:6,9,18; 10:25)
- **"నేను లోకమును జయించియున్నాను"** ఇది సంపూర్ణ సంభావనా ఆదేశము గెత్సెమనెకు కల్వరికి ముందు, ఖాళీ సమాధికి పూర్వమే విజయము నిశ్చయమైనది (1కోరి 15:57)। అక్కడ ద్వైత్వము లేదు. దేవుని ఆధీనులో సమస్తము ఉంచియున్నాడు.

యేసు తండ్రికి విధేయత, ప్రేమ చూపుటవలన లోకమును జయించినట్లుగానే, విశ్వాసులు ఆయన ద్వారా జయించువారుకాగలరు. (1యోహా 5:4-5)

**చర్చించుకొను ప్రశ్నలు :**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువ వలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. 15 మరియు 16 అధ్యాయముల మధ్య గల సంబంధమేమి?

2. వ. 5 వెలుగులో 13:36ను ఎలా అర్థం చేసుకోవాలి?

3. నశించి పోయిన లోకమునకు పరిశుద్ధాత్మ పరిచర్య యేమిటి?

4. విశ్వాసుల కొరకైన పరిశుద్ధాత్మ పరిచర్య యేమిటి?

5. ఆధునిక సేవా సంస్థల ఆలోచనల వెలుగులో వ. 26-27 ఎందుకు ఆ విధమైన సత్యము అవసరమైయుంది?

## యెహోను-17
## ఆధునిక అనువాదముల పేరాగ్రాఫ్ విభాగాలు

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి. |
|---|---|---|---|---|
| యేసు యొక్క ప్రార్థన | యేసు తన కొరకు తాను ప్రార్థించుట | యేసు ప్రధాన యాజకుడుగా ప్రార్థించుట | యేసు తన శిష్యుల కొరకు ప్రార్థన | యేసు యొక్క ప్రార్థన |
| 17:1-5 | 17:1-5 | 17:1-5 | 17:1-5 | 17:1-23 |
| | యేసు తన శిష్యుల కొరకు ప్రార్థించుట | | | |
| 17:6-19 | 17:6-19 | 17:6-19 | 17:6-8 | |
| | యేసు విశ్వాసుల కొరకు ప్రార్థించుట | | | |
| 17:20-26 | 17:20-26 | 17:20-24 | 17:20-23 | |
| | | | 17:24-26 | 17:24-26 |
| | | 17:25-26 | | |

**పఠనా చక్రము మూడు (పే. 8 చూడుము)**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువ వలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

**1-26 వచనములకు కాలానుగుణ ఆలోచనలు :**

**ఎ. చరిత్ర అమమరిక.**

1. ఈ అధ్యాయము యేసు ప్రధాన యాజకునిగా తన కొరకు తాను చేసే ప్రార్థన (వ. 1-5), తన శిష్యుల కొరకు (6-19) మరియు భవిష్యత్ శిష్యుల కొఅకు (వ 20-26) ఇది నమ్మకమైన వాతావరణములో ఇవ్వబడింది, గాని విడిచి పెట్టడం

కాదు(16:33)

2. ఇది యేసు చేసిన, వ్రాయబడిన ప్రార్థనలలో అతి పొడవైనది.

3. ఈ అధ్యాయము అంశములలోనికి విభజించుట కష్టము కారణమేమంటే చెప్పబడిన విషయములు మరల మరల చెప్పబడినవి. ఇది తిరిగి చెప్పబడిన అల్లిక నమూనా వలె ఉన్నది. “మహిమ”, “ఇచ్చుట”, “యెరుగుట”, “పంపుట”, “నామము”, “లోకము”, “ఒక్కటి” అనునది ముఖ్యమైన మూల పదములు.

4. ఈ అధ్యాయములో పరిశుద్ధాత్మ యొక్క ప్రస్తావన లేదు. 14–16 అధ్యాయములలో ఆయన ప్రాముఖ్యతను బట్టి ఇది అసాధారణము.

**బి. 6–19 వచనములలో ప్రస్తావించబడిన శిష్యుల గుణ లక్షణములు.**

1. వారు ఎన్నుకొనబడిరి
2. వారు విధేయులు
3. వారు దేవునిని, క్రీస్తుని ఎరిగినవారు
4. వారు సత్యమును అంగీకరించినారు
5. వారు యేసు వలన ప్రార్థింపబడిరి. (యేసు వారి కొఱకు ప్రార్థించెను)
6. వారు లోకములో ఉన్నారు.
7. వారు తన శక్తి వలన ఉంచబడిరి.
8. తండ్రి, యేసు ఏకమై యుండినట్లు వారు యేసుతో ఏకమైయున్నారు.
9. వారు ఆయన సంతోషము కలిగియున్నారు.
10. వారు ఈ లోకమునకు చెందినవారు కాదు.
11. వారు సత్యము వలన పవిత్రీకరించబడ్డారు.
12. వారు ఆయన పంపబడినట్లే పంపబడ్డారు.
13. తండ్రి యేసుని ప్రేమించినట్లే వారు ప్రేమించబడ్డారు.

**సి. యోహానులో “మహిమ” అనే పదము.**

1. (LXX) సెప్టుజింట్‌లో సుమారు 25 హెబ్రీ పదములు గ్రీకు పదము “డోక్సా”గా (dcxa) తర్జుమా చేయబడినవి. పా.ని యొక్క ముఖ్య పదము కెబోడ్, (kabod) దానర్థము “బేధము”, “బరువు”, “నిండియుండుట”, “యోగ్యత”, “పేరుమ్రోగుట”, “గౌరవము”, లేక ప్రకాశించుట, వికసించుట (brown, drivev and briggs p.458)

2. డాక్సా గ్రీకు పదము ఖ్యాతి గల అనే అర్థములో “ఆలోచించు” క్రియ నుండి వచ్చును.

3. చాల భిన్నమైన విశ్లేషణము ఈ మాటను గూర్చి యోహానులో కలవు.

   ఎ. దైవిక మహిమ (వ 5, 24; 1:14; 12:40; 12:16)

   బి. యేసు ద్వారాను సూచక క్రియల వలనను బోధలు మరియు శ్రమల వారపు కార్యములు వలన తండ్రి బయలుపడుట (వ 4,10,22; 1:14; 2:11; 7:18; 11:4,40)

సి. ప్రత్యేకించి సిలువ (వ. 1, 4; 7:39; 12:123; 13:31–32) అక్కడ వీటి యొక్క వాడకం మధ్య స్పష్టమైన మార్పులకు అనువైన స్థితి వుంది. యేసు నందు, ఆయన కార్యముల యందు అదృశ్యుడైన దేవుడు ప్రత్యక్షపర్చబడెను అనునది అసలైన సత్యము.

**పదము మరియు వాక్యము ధ్యానము**

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 17:1–5**

**1. యేసు ఈ మాటలు చెప్పి ఆకాశము వైపు కన్నులెత్తి యిట్లనెను–తండ్రి, నాగడియ వచ్చియున్నది.। 2. నీ కుమారుడు నిన్ను మహిమపరుచునట్లు నీ కుమారుని మహిమపరుచుము. నీవు నీ కుమారునికిచ్చిన వారికందరికిని ఆయన నిత్యజీవము అనుగ్రహించునట్లు సర్వశరారుల మీదను ఆయనకు అధికారమిచ్చితివి.। 3. అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగటయే నిత్యజీవము.। 4. చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి భూమి మీద నిన్ను మహిమ పరిచితిని। 5. తండ్రి, లోకము పుట్టుక మునుపు నీ యొద్ద నాకు ఏ మహిమ యుండునో ఆమహిమతో నన్ను ఇప్పుడు నీ యొద్ద మహిమ పరుచుము.।**

**17:1 "యేసు ఈ మాటలు చెప్పెను"** 13–16 అధ్యాయములలోని యేడగది సంగతులు బహిరంగపరుచుటను ఇది సూచించుచున్నది.

. **"పరలోకము వైపు ఆయన కన్నులెత్తి"** ఇది యూదులు ప్రార్థన చేసే సాధారణమైన చేతులు, తల, పరలోకము వైపు కన్నులెత్తుట మొదలగునవి. (11:41; మార్కు 7:34; కర్త 123:1) యేసు తరుచు ప్రార్థించేవాడు. ఇది స్పష్టంగా లూకా సువార్తలో మనము చూడగలము. (3:21; 5:16; 6:12; 9:18,28; 11:1; 22:41–45; 23;34).

. **"తండ్రి"** యేసు ఈ పదము ద్వారా దేవుని పిలుచుచున్నాడు. (11:41; 12:47,28; మత్త 1:25–27; లూకా 22:42; 23;34) యేసు అరామిక్ మాట్లాడినాడు. యేసు అరామిక్ పదము అబ్బా, అంటే ఇది బిడ్డ ఇంటిలో తన తండ్రిని పిలుచుట కొరకు వాడే 'డాడీ' అను పదము. (మార్కు 14:36)

. **"ఆ గడియ వచ్చేయున్నది"** ఇది ఆయన పరిచర్య యొక్క సమయము, ఉద్దేశ్యము యేసుకు తెలిసినట్లు చూపించుచున్నది. (2:4; 7:6; 8:20; 12:23; 13:1) అనుకొనని పరిస్థితుల వలన అతనిప్పుడు తెలుసుకొనలేదు.

. **"నీ కుమారుని మహిమపరచుము"** ఇది ఆరోయిస్ యాక్టివ్ ఇంపెరటీవ్ యేసు ఎల్లప్పుడు తన మరణమును తెలియచేయు పదములు యోహానులో వాడియున్నాడు (4; 7:39; 12:23;13:31–32) ఈ పదము కూడా యేసు పూర్వపు దైవత్వము యొక్క స్థితికి సంబంధించినది(1:14 మరియు వ 5,24) యేసు క్రియలు తండ్రిని మహిమపరచేవిగా వున్నాయి. అక్కడ పరస్పరము కలదు! నోట్ 1:14లో చూడండి.

**17:2 "సర్వ సరీరల మీద అధికారము"** ఇది ఒక సామాన్యమైన వడ్రంగి వాని వలన చేయబడిన అద్భుతమైన ప్రకటన (యోహా 5:27); మత్త 11:27; 28:18; లూకా 10:22) అధికారము అనే ఈ వచనములలో ఉపయోగింపబడింది 1:112; 5:27; 19:10,11 ఇది "న్యాయపరమైన హక్కు", "అధికారము" లేక "శక్తి" అని తర్జుమా చేయవచ్చును. సర్వశరీరులు అనే మాట ఏకవచనము (హెబ్రీ పదము మానవాళికి సూచిస్తూ యున్నది. ఆది 6:12; కీర్త 65:2; 145:21; యెష 40:5; 66:23 యోషేలు 2:28)

. **"నీవు ఆయనకిచ్చిన వారందరికిని"** "వారికి" అనే పదము నపుంస లింగము మరియు ఏకవచనము (7,24) ఇది శిష్యుల మీద క్రీస్తు శరీరము మీద దృష్టిపెట్టియున్నది. వ్యక్తులు కాదు! ఈ క్రియ సంపూర్ణ సంభావనా ఆదేశము ఇది శాశ్వత బహుమతిని గూర్చి మాట్లాడుచున్నది. ఇది ముందుగానే ఎరిగియుండుటను మరియు ఎన్నికను సూచించుచున్నది. (వ. 6,9,12; 6:37,39;

రొమా 8:29–30 ఎఫె 1:3–14) పా.నిలో ఎంపిక సేవ కొరకు, అయితే కొ.నిలో ఆత్మీయత, భద్రత, నిత్యరక్షణ విశ్వాసులు కూడా సేవకు పిలువబడినారు. ఎన్నిక దైవిక కార్యము మాత్రమే కాదు, కాని మానవాళి బాధ్యత. ఇది చావు మీద దృష్టించలేదు, గాని జీవము మీద దృష్టించింది! విశ్వాసులు పరిశుద్ధత కొరకు ఎంపికచేయబడినారు (ఎఫె 1:4; 2:10), ఆధిక్యత కొరకు కాదు. ఈ మాట తండ్రి యేసుకు కొంత మంది మానవాళిని ఇచ్చినట్లు, ఇతరులకు ఇవ్వబడినట్లు అర్ధము చేసికొనకూడదు.

. **"అతడు నిత్యజీవము ఇచ్చునట్లు"** నిత్యజీవము క్రీస్తు ద్వారా దేవుని నుండి బహుమానము (5:21,26; 6:40,47; 10:28; 1 యోహా 2:25; 5:11) దీని భావము "దేవుని జీవము", "నూతనముగా జీవితము", లేక "పునరుత్థానజీవం" ఇది ప్రాధమికంగా పరిమాణముకాదు గాని విలువైనది (10:10)

**17:3 "ఇది నిత్యజీవము"** ఇది నిత్య జీవమునకు యోహాను వలన ఇవ్వబడిన నిర్వచనము. ఈ వచనము రెండు ముఖ్య క్రైస్తవ సత్యములను చూపిస్తుంది. దేవుడు ఒక్కడే (6:4–6) మరియు 2. యేసు దైవికమైన దావీదు వంశము నుండి వచ్చిన మెస్సియ్యా (2 సమూ 7)

. **వారు నిన్ను యెరుగునట్లు"** ఇది వర్తమాన సంభావనా అంశము. దేవుని గూర్చిన సత్యము నిర్ధారణ కావలసియున్నప్పటికినీ చూచించుటలేదు. కాని వ్యక్తిగత సహవాస సంబంధమైన పాక్షికమైన అర్ధములో వాడబడింది. అయినప్పటికినీ ఆ సత్యము ఏదనగా యేసు మెస్సియా, దేవుని యొక్క సంపూర్ణ ప్రత్యక్షత (1:12,14; కోల 1:15; హెబ్రీ 1:3), మరియు ప్రతిఒక్కరు విశ్వసించి, అంగీకరించి, మార్పుపొంది, విధేయులై బద్రపరచబడవలెను.

. **"ఒక్కడై యున్న నిజమైన దేవుడు"** పాతనిబంధన దేవుడు ఒక్కడేనని ఋజువు పర్చుచున్నది. (నిర్గ 8:10; 9:14; ద్వితి 4:35, 39; 6:4; 33:26; 1సమూ 2:2; 2 సమూ 7:22; 1 రాజులు 8:23; యెష 37:20; 44:6,8; 45:6,8; 45:6–7, 14, 18, 21, 22; 46:9; యోహాను 5:44; 1కొరింధి 8:4, 6; 1 తిమో 1:17; యూదా 25) పాత నిబంధన చెప్పే దేవుడు ఒక్కడే అను ఆలోచనకు ప్రపంచమంతా అంగీకరించు చిన్న ఆసియా ప్రాంత విశ్వాసమైన అనేక ఆత్మల తలంపుకు వ్యతిరేఖమై యున్నది. దేవుడు ఒక్కడే అయితే ఇతర ఆత్మలు కూడా ఉన్నవి. (నిర్గ 15:11; ద్వితి 3:24; కీర్త 86:8; 89:6) కొన్ని పాత నిబంధన భాగములలో "చాలా మంది దేవుళ్ళు" ప్రస్తావించబడింది, (ఎలోహిమ్) కాని ఒకే ఒక్క దేవుడు నా కొరకు ఉన్నాడు) మోషే ఇతర ఆత్మల ఉనికిని గుర్తించినాడు. ఇది ఆయా దేశముల యొక్క విగ్రమములు నిజమైనవేనని నిశ్చయపరుచుట దీనర్ధము కాదు, గాని భౌతికమైన విగ్రహములు వెనుక దురాత్మల ఉనికిని రుజువుచేయుచున్నది. (1 కొరింధి 10:19–20)

ఇతర విశేషము నిజమైనదే (ఎలెధినోస్) ఈ పదము దీనిని సంబందమైన పదములు (అలెధిస్) తరచూ యోహాను రచనలలో వాడబడినవి. అయిననూ వాటి యొక్క అర్ధములు వెలికితీయుట కష్టముగనున్నది. అవి విశాలమైన విశేషమైన అర్ధము కలిగియున్నది. పాతనిబంధన రూపకాలంకార వెనుకటి చరిత్ర నమ్మదగినదియు, విశ్వాసనీయమైనదియు కట్టుబడియుండేది. గ్రీకు వెనుకటి చరిత్ర బహిరంగపరచబడి స్పష్టంగా రుజువు చేయబడినది. కొన్ని విధములుగా సత్యము, అబద్ధము (తీతు 1:2) చివర ఇనోస్ గ్రీకు పదము (అలితినోస్) శూన్యము నుండి ఏదో ఒకటి తయారుచేయబడినది. ఇక్కడ వాడిన పదములు సామాన్యమైన భావనములు ఇచ్చును.

**ప్రత్యేక అంశము: యోహాను రచనలలో "సత్యము" (6.55 లో ప్రత్యేక అంశము కూడా చూడండి)**

1. తండ్రియైన దేవుడు

(ఎ) దేవుడు నిజమైనవాడు! నమ్మదగినవాడు యోహా 3:33; 7:18,28; 8:26; 17:3 రోమా 3:4; 1 థెస్స 1,9:1 యోహా 5:20; ప్రక 6:10

(బి) దేవుని మార్గాలు నిజమైనవి (ప్రక 15:3)

(సి) దేవుని తీర్పులు నిజమైనవ. (ప్రక 16:7; 19:2)

(డి) దేవుని మాటలు నిజమైనవి. (ప్రక 19:11)

2. కుమారుడైన దేవుడు.

(ఎ) కుమారుడు నిజమైన సత్యము

1. నిజమైన వెలుగు (యోహా 11:9; 1యో 2:8)

2. నిజమైన ద్రాక్షవల్లి (యోహా 15:1)

3. కృప మరియు సంపూర్ణ సత్యము (యోహా 1:14,17)

4. ఆయన సత్యము (యోహా 14:6; 8:32)

5. ఆయన నిజము (ప్రక 3:7,14; 19:11)

(బి) కుమారుని సాక్ష్యము నిజమైనది (యోహా 18:37)

3. ఇది సరిపోల్చదగిన అర్థము కలిగియున్నది.

(ఎ) మోషే ధర్మశాస్త్రము యేసు కృపా మరియు సత్యము (యోహా 1:17)

(బి) అరణ్యములో ప్రత్యక్షము గుడారము పరలోకము ప్రత్యక్షగుడారము హెబ్రీ 8:2; 9:1)

4. యోహానులో తరచుగా ఈ మాట అనేకమైన విశేషమైన అర్థములు కలవు (హెబ్రీ మరియు గ్రీకు) యోహాను వాటినన్నిటిని తండ్రి కుమారుని, వ్యక్తిగాను, మాట్లాడేవాడుగను వాడినాడు. (యోహా 4:13; 19:35; హెబ్రీ 10:22 ప్రకటన 22:6)

5. యోహాను ఈ రెండు విశేషణములు తండ్రి ఒకే ఒక్క నమ్మదగిన దైవత్వమని వివరించుచున్నవి (5:44; 1 యోహా 5:20) మరియు యేసు తన నిజమైన సంపూర్ణ ప్రత్యక్షత, విమోచన కొరకు, నైతిక జ్ఞానము, లేక కొన్ని సత్యములు కొఱకు కాదు.

. **"నీవు పంపిన యేసు క్రీస్తు"** యేసు తండ్రి వలన పంపబడినాడు అను విషయము యోహాను సువారత్లఓ సమాంతర ద్వైత్యము. వున్నది. (3:17,34; 5:36, 38; 6:29,38,57; 7:29; 8:42; 10:36; 11:42; 17:3,8,18,21,23,25; 20:21) రబ్బీలు, "అపోస్తల్లో" అను పదము అధికారిక ప్రతినిధిగా ఒకడు పంపబడుటను సూచిస్తూ వాడియున్నారు.

**ప్రత్యేకాంశము : పంపబడుట (అపోస్తల్లో) 5:24 లో చూడుము.**

**17:4 "నేను నిన్ను భూమి మీద మహిమపర్చితిని"** (13:31–32 లో నోటు చూడుము) "మహిమ" అనే పదము (1) మహిమ పరుచుట (2) మహిమను బయలు పరుచుటకు అనే అర్థములలో వాడియున్నారు. 6వచనం 2వది సరియైనదని చెప్తోంది. యేసు యొక్క ముఖ్యమైన పనులలో ఒకటి తండ్రి బయలుపరిచుట (1:14,18)

. **"పనిని నెరవేర్చియున్నాను"** గ్రీకు మూలము టెలోస్ పూర్తి చేయుటను వివరిస్తుంది" (4:34; 5:36; 19:30) ఆ పని మూడు విధములు (1) తండ్రిని బయలు పరచుట (1:14, 18), (2) పతనమైన మానవాళిని వియోచించుట. (మార్కు 10:45; 2 కొరింథి 5:21) మరియు (3). నిజమైన మానవాళికి మాదిరిగా ఉండుట (13:31; 1 పేతు 2:21) యేసు విజ్ఞాపన కార్యము కొనసాగించుట కూడాను. (1.3 యోహా 2:1)

**17.5 "మహిమపరుచు... మహిమ"** ఈ వచనము క్రీస్తు యొక్క పూర్వపు ఉనికిని వివరించుచున్నది (1:1,15; 6:62; 8:58; 16:28; 17:11,13,24:2. కొరొంథి 8:9; ఫిలే 2:6–11; కొలస్సీ 1:17; హెబ్రీ 1:3; 10:5–8) యేసు తన సూచక క్రియయ ద్వారాను మరియు ఆశ్యర్య కార్యము ద్వారాను శిష్యులకు "మహిమ" బయలు పరిచినాడు (1:14; 2:11; 11:4; 40:12:28) ఇప్పుడు "మహిమ" ఆయన మరణము పునరుత్థానము మరియు ఆరోహణము కడవరి మహిమయో యున్నది. (వ 24, ఫిలే

2:5-6) “మహిమ” మీద పూర్తి నోటు 1:14లో చూడండి.

**ఎన్.ఎ.ఎస్.బి (నవీన) వాక్యము 17:6-19**

**6.** లోకము నుండి నీవు నాకు అనుగ్రహించన మనుష్యులకు నీ నామమును ప్రత్యక్షపరిచితిని. వారునీవారై యుండిరి. నీవు
వారిని నాకనుగ్రహించితివి. వారు నీవాఖ్యము గైకొని యున్నారు.। **7.** నీవునాకు అనుగ్రహించిన మాటలు నేను వారిచ్చియున్నాను.
వారా మాటలను అంగీకరించి, నేను నీయొద్ద నుండి బయలుదేరి వచ్చితినని నిజముగా ఎరిగి, నీవు నన్ను పంపితినని నమ్మిరి
గనుక.। **8.** నీవు నాకు అనుగ్రహించినవన్నియూ నీవలననే కలిగినవని వారిప్పుడు ఎరిగియున్నారు.। **9.** నేను వారి కొరకు
ప్రార్ధన చేయుచున్నాను; లోకము కొరకు ప్రార్ధన చేయుటలేదు, నీవు నాకు అనుగ్రహించి యున్నవారు నీవారైనందున వారి
కొరకే ప్రార్ధన చేయుచున్నాను. **10.** నావన్నియు నీవి, నీవియూ నావి; వారి యందు నేను మహిమపరచబడియున్నాను.। **11.**
నేనికను లోకములో ఉండను గాని వీరు లోకములో ఉన్నారు. నేను నీ యొద్దకు వచ్చుచున్నాను. పరిశుద్ధుడువైన తండ్రి,
మనము ఏకమైయున్నలాగున వారును ఏకమై యుండునట్లు నీవు నాకు అనుగ్రహించిన నీనామమందు వారిని కాపాడుము.।
**12.** నేను వారి యొద్ద యుండగా నీవు నాకు అనుగ్రహించిన వారిని నీ నామమందు కాపాడితిని; నేను వారిని బద్రపరిచితిని
గనుక లేఖనము నెరవేరినట్టు నాశన పుత్రుడు తప్ప వారిలో మరి ఎవడును నశింపలేదు.। **13.** ఇప్పుడు నేను నీ యొద్దకు
వచ్చుచున్నాను; నా సంతోషము వారి యందు పరిపూర్ణమగునట్లు లోకమందు ఈ మాటచెప్పుచున్నాను.। **14.** వారికి నీ
వాక్యమిచ్చి యున్నాను. నేను లోకసంబందిని కాబట్టు వారును లోకసంబందులు కారుగనుక లోకము వారిని ద్వేషించును.।
**15.** నీవు లోకములో నుండి వారిని తీసుకొనిపొమ్మని నేను ప్రార్థించుటలేదు గాని దుష్టుని నుండి 1 వారిని కాపాడుమని
ప్రార్థించు చున్నాను. **16.** నేను లోకసంబంధని కానట్టువారును లోకసంబందులు కారు.। **17.** సత్యమందు వారిని ప్రతిష్ఠ
చేయుము; నీ వాక్యమే సత్యము.। **18.** నీవు నన్ను లోకమునకు పంపిన ప్రకారము నేనును వారిని లోకమునకు పంపితిని.।
**19.** వారును సత్యముందు ప్రతిష్ఠ చేయబడునట్లు వారి కొరకై నన్ను ప్రతిష్ఠ చేసికొనుచున్నాను.

**17:6 “నీ నామమును ప్రత్యక్షపరిచితిని”** హెబ్రీ అర్ధములు గఉరిణమును ప్రతిబింబించును (11,12-26; కీర్త 9:10) ఈ మాట కూడా వేదాంతపరంగా యేసును చూచుట దేవునిని చూచుటగా నిశ్చయపరిచినది. (యోహా 1:18; 14:8-11; కొల 1:15; హెబ్రీ 1:3).

. **“నీవు నాకు ఇచ్చిన మనుష్యులు”** వేదాంతపరంగా ఇది ఎన్నికను గూర్చి మాటలాడుచున్నది. (2,9,24; 6:37,39)

. **“వారు నీ మాటను గైకొనిరి”** విధేయత ప్రాముఖ్యమైనది (8:51,55; 14:23; 15:10,20). ఇది పాత నిబంధనలో “ఆరోపణ లేకుండా” అనే సమాన అర్ధముకు వాడబడింది. (నోవాహు ఆది 6:9; అబ్రహాం, ఆది 17:1; ఇశ్రాయేలు ద్వితీ 18:13; యోబు, యోబు 1:1) ఇది సంపూర్ణ విధేయత ఏక పాపము లేకుండుటకు వాడబడియుండలేదు. కాని బయలు పడినవన్ని విని వాటిని చేయుటకు కోరిక కలిగియుండుట, ఇంత వరకు ఇది శిష్యులు యేసునందు ఉంచిన విశ్వాసము, యేసునందు నివశించుట మరియు యేసు వారిని ప్రేమించినట్లుగానే వారు ఒకరినొకరు ప్రేమించుటను ఇది సూచించును.

**17:7 “వారు గ్రహింపుకు వచ్చిరి”** ఇది సంపూర్ణ కర్మిణి ఆదేశము. “ఆది” అను మాటతో కూడ (హోతి) వచ్చుచున్నది. “ఆది” సందేశము యొక్క పరిమాణమును సూచించును. ప్రత్యేకాంశము 16:27 లో చూడుము.

. **“నీవు నాకనుగ్రహించిన వన్నియూ నీ నుండి వచ్చినవి”** యేసు తనకు బయలపడిన వన్నియు తండ్రి వలననే బయలుపడియున్నవని చెప్పుచున్నాడు. (8,7:18; 12:48-49)

**17:8 “వారు వాటిని పొందుకొని యున్నారు”** వారు దేవుని గూర్చిన యేసు సందేశమును పొందుకొనియున్నారు. దీనిని గూర్చి సరాసరి ఆదాయము లేదు. 1:12లో యేసును అంగీకరించే అంశము ప్రస్తావించబడింది. ఇది దేవుని గూర్చిన సందేశము. యేసు తెచ్చియున్నారు. (వి.4) ఈ సువార్త రెండు విషయాలు చెప్పుచున్నది. (1) వ్యక్తిగాను (2) వర్తమానముగాను.

[redacted]కేటివ్. సత్యములు యేసు దైవిక ప్రారంభ[redacted]

మరియు సందేశాన్ని సూచిస్తున్నవి. (5:19; 6:68-69; 12:48-49; 16;302; 17:18, 21, 23, 25)

**17:9 "నేను వారి పక్షమున అడుగుతున్నాను"** యేసు మన మధ్యవర్తి మరియు ఉత్తరవాది (1యోహా 2:1) తండ్రి కూడా ఆత్మరూపిగా ఈ ప్రమేయము కలిగిఉన్నాడు. (16:26-27) (రోమా 8:26-27) ముగ్గురు వ్యక్తులను విమోచన కార్యములలో ప్రమేయాన్ని కలిగియున్నారు.

. **"లోకము"** "కాస్మోస్" ఈ అధ్యాయములో 18సార్లు వాడబడింది. యేసు ఈ భూగోళమును గూర్చి జాగ్రత్త వహించుచున్నారు. మరియు (2) శిష్యులతో ఆయన సంభంధము సంపూర్ణము కావలెనని కోరుచున్నాడు. (1:10; 17:6; 9,11,13,14,15,16,17,18,21,23) యోహాను రచనలో ఈపదము మానవ సమాజము దేవునికి దూరముగా ఉండి పనిచేయుటకు నిర్వాహణ చేయుటకు వాడబడింది. కొన్నిసార్లు ఇది (1) భూగోళము, (2) గోళము పైనున్న సర్వజీవులు (3) దేవునికి వేరుగా నున్న జీవితము అని సూచించుచున్నది.

**17:10 "నావన్నియు నీవి, నీవియు నావి"** ఇది త్రిత్వములోని ఏకత్వమును బయలుపరుచుచున్నది. (11,21-23; 16:15). "వారి యందు నేను మహిమ పరచబడియున్నాను" ఇది సంపూర్ణ సంభావనా ఆదేశము తండ్రిని యేసు మనపరిచినట్లు, శిష్యుని జీవితము యేసుని ఘనపరచవలెను ఏలాగంటే ఏమి ఆశ్చర్యకరమైన బాధ్యత.

**17:11 "నేనికను లోకములో ఉండను"** ఇది వెంటనే జరుగు (ఆరోహనము) అనగా యేసు తండ్రియొద్దకు తిరిగి వెళ్ళుటను సూచిస్తుంది. (లూకా 1:9-10)

. **"పరిశుద్ధ తండ్రి"** పరిశుద్ధ అనే పదము కొత్త నిబంధనలో తండ్రికి తరచూ వాడబడ లేదు (పేతు 1:16; ప్రక 4:8) పా.ని.లో వలె ఈ విశేషణము "హగియోస్" ఆత్మకు తరుచుగా వాడబడింది. అదే గ్రీకు మూలము 17వచనములో శిష్యులకు (హగియోస్ మోస్) మరియు 19 వచనంలో యేసుకు (హగియజ్) వాడబడింది.

ప్రాథమిక మూలము యొక్క భావము "ప్రత్యేకింపబడుట" ఇది వ్యక్తులు, స్థలము, వస్తువులు దేవుని కొరకు ప్రత్యేకము చేయబడుటకు వాడబడింది. ఇది దేవుని రూపాంతర గుణలక్షణమునకును (ఇశ్రాయేలు పరిశుద్ధుని) మరియు భౌతికసంబంధమైన భూసంబంధమైన, పతనమైన విషయములకు భిన్నమైన పరిస్థితిని వివరిస్తున్నది. యేసు పరిశుద్ధుడు; ఆయనను వెంబడించువారు ఆయనవలె అధికముగా మారి వారు కూడా పరిశుద్ధతను ప్రతిబింబించాలి. పరిశుద్ధుడు అను మాటకు మూలపదము. పరిశ్థుత అను పదము నుండి వచ్చియున్నది. మారవలసియున్నారు.

. **"మనము ఏకమైయున్న లాగున వారును ఉండునట్లు"** ఇది ప్రస్తుత చేదరక ప్రయోగము. ఇది త్రియేకి దేవుని యొక్క ఐక్యతను సూచిస్తుంది. (21,22,23) ఇది క్రైస్తవుల బాధ్యత మరియు ఆశ్చర్యకరమైన మనవి. ఇది మన కాలములో లోపించింది (4:1-6) సమాంతరము కాదు ఐక్యత ఇక్కడ మూలము.

**17:12 "నేను కాపాడితిని ... నేను బద్రపరచితిని"** మొదటి క్రియ అసంపూర్ణ క్రియ మరియు రెండవది కొనసాగుచుండుటను తెలియజేయు క్రియ ఇది సమానార్ధములు ఈ భాగము యొక్క బలము యేసు యొక్క కొనసాగుచున్న బద్రత (1 పేతు 1:3-9)

ఎమ్.ఆర్.విన్సెంట్ తన వరద్ద స్టడీస్ దావ్‌ద న్యూటెష్‌టమెంట్‌లో ఈ రెండు పదములు మధ్య తారతమ్యమును వివరించాడు. మొదటిది "టెరయో" దానర్ధము బద్రపరచుట రెండవది (పలస్) కు అర్ధము కాపాడుట (పే. 496)

. **"ఒక్కరైనను నశింపనుండునట్లు"** ఇది యేసు యొక్క కాపాడే శక్తిని చూపిస్తుంది. (సి.ఎఫ్. 6:37:39; 10:28-29 (అపోల్లుమి) అను పదమును వివరించుట కష్టము. ఎందుకనగా ఇది రెండు వ్యతిరేక భావములతో ఇక్కడ వాడబడింది. ఈ పదమును గురించి గెర్‌హర్ కిట్టెర్ అనునతడు తన గ్రంథము లోమాలికల్ డిక్షనరీ ఆఫ్ ద న్యూటెంస్ట్‌మెంట్ వాల్యూమ్-1 లో ప్రస్తావించారు. "సాధారణము సమదృక్పద సువార్తలలో వలె బి మరియు డి. ఈ లోకమునకు సంబంధించిన ప్రకటనలు అయితే ఎ. మరియు సి. పౌలు మరియు యోహానులో వలె తదుపరి లోకమునకు (పే. 394) అతడు ఇచ్చిన నిర్వచనములు.

ఎ. నాశనము చేయుటకు లేక చంపుటకు

బి. పోగొట్టుకొనుట లేక దాని వలన బాదింపబడుట.

సి. నాశనమునకు

డి. పోగొట్టుకొనుటకు

ఈ పదము నాశనము చేయుట యొక్క సిద్ధాంతమును నిశ్చయపరచుటకు తరుచుగా వాడబడింది () అది తీర్పు తరువాత రక్షింపబడని ప్రజలు పట్టుబడుటకు వాడబడింది. ఇది దానియేలు 12:2ను ఆదరించినట్లు కనబడుచున్నది. ఇది సైనాప్టిక్ సువార్తలో ఉపయోగించిన విశేషమైన అర్ధము మరియు యోహాను మరియు పౌలు వలన ఉపయోగించిన విశేషమైన అర్ధములు మధ్య భేదాన్ని కోల్పోతుంది. వారు ఇది ఆత్మసంబంధమైన రూపకాలంకార సంబంధమైన కొరతకు వాడినాడు భౌతికమైన నాశనముకాదు, నాశనము ప్రత్యేక అంశము 10:10 లో

. **"నాశనపుత్రుడు తప్ప"** ఇది స్పష్టముగా యూదా ఇస్కరియోతుకు సూచిస్తుంది. ఇదే వాక్యము థెస్స 2:3లో పాపపు పుత్రునికి అంత్య క్రీస్తు) వాడబడినది. ఇది హెబ్రీయ పదము అర్ధము నాశనమునకు నిర్మింపబడుట (నాశనమగుచున్నాడు). ఇది "నాశనము" అనుపదము వచనములో పూర్వమే మాటల ఆటలో వాడబడింది. ఎవడును నాశనము కాదు నిర్ణయించబడినవారైతే తప్ప.

**ప్రత్యేక అంశము: (మత విశ్వాసము నందలి సిద్ధాంతమును, నమ్మకమును త్యజించుట)**

ఈ గ్రీకు పదములు విశాల అర్థములు గలవి. అయినప్పటికినీ ఇంగ్లీషు పదము స్వధర్మత్యాగము ఈ పదనుండి విడదీయబడింది. దీనికి సంధర్బము ముఖ్యము. ముందుగా ఏర్పరచిన నిర్వచనము కాదు.

ఇది మిశ్రమ పదము అపో ఈనే విభక్తి నుండి తీయబడినదని దీనర్ధము "నుండి" లేక "దూరము నుండి" మరియు "హిస్టెమీ" "కూర్చుందుటకు", "నిలువబడుటకు" లేక "నిర్ణయించుట" వచ్చుచున్న వాడుకలను గమనించండి (వేదాంతపరమైనవి కావు)

1. భౌతికంగా తొలగించుటకు

   ఎ. దేవాలయమునుండి లూకా 2:37

   బి. ఇంటి నుండి, మార్కు 13:34

   సి. వ్యక్తి నుండి, మార్కు 12:12; 14:50; అపో.కా 5:38

   డి. అన్నింటి నుండి మత్త 19:27, 29

2. రాజకీయంగా తొలగించుటకు అ.పో.కా 5:37

3. సహవాసము నుండి తొలగించుటకు. అ.పొ.కా. 5:38; 15:38; 19:9; 22:29

4. న్యాయపరంగా తొలగించుటకు (విడాకులు) ద్వితీ 24:1,3 (LXX) మరియు ఎన్.టి. మత్త 5:30; 19:7; మార్కు 10:4 1 కొరి 7:11

5. అప్పు నుండి తొలగించుటకు, మత్త 18:24

6. బాధ్యత లేకుండ విడిపించుట. మత్త 4:20, 22:27, యోహా 4:28; 16:32

7. విడిచి పెట్టకుండానే బాధ్యత చూపించుట, యోహాను 8:29; 14:18.

8. అనుమతించుటకు లేక అంగీకరించుటకు, మత్త 13:30; 19:14; మార్కు 14:6; లూ 13:8 వేదాంతపరంగా విస్తృతమైన వాడకం కలదు.

1. రద్దు చేయుటకు క్షమించుటకు, పాపపు నేరము కొట్టివేయుటకు నిర్గ 32:22 (lxx) సంఖ్యా 14:19; యోబు 42:10 మరియు క్రొ.ని. మత్త 6:12,14-15; మార్కు 11:25-26

2. పాపము నుండి వెనుకకు తగ్గుటకు 2 తిమోతి 2:19

3. తొలగిపోవుట వలన అలక్ష్యము చేయుటకు

ఎ. ధర్మశాస్త్రము, మత్త 23:23; అపొ.కా 21:21

బి. విశ్వాసము యోహా 20:8; లూకా 8:13, 2 థెస్స 2:3 తిమో 4:1; హెబ్రీ 2:13

ఆధునిక విశ్వాసులు కొత్త నిబంధ రచయితలు ఎన్నడూ ఊహించని అనేక వేదాంతపరమైన ప్రశ్నలు అడుగుతారు. వీటిలో ఒకటి ఆధునిక సాంప్రదాయమునకు సంబంధించినదైయుండి విశ్వాసమును విశ్వాస్యత నుండి వేరుచేయును. బైబిలులో కొంతమంది దేవుని ప్రజలలోనికి ప్రవేశించారు వారి జీవితం లో కొన్ని కార్యములు జరుగుట గమనించగలము.

1. పాతనిబంధన

ఎ. కోరహు, సంఖ్యా 16

బి. ఏలి కుమారులు, 1 సమూ 2,4

సి. సౌలు 1సమూ 11-31

డి. అబద్ధ ప్రవక్తలు (ఉదాహరణలు)

1. ద్వితి 13:1-5, 18:19-22

2. యిర్మీ 28

3. యెహె 13:1-7

ఇ. అబద్ధప్రవక్తలు

1. యెహెజ్కేలు 13:7

2. నెహెమ్యా 6:14

ఎఫ్. ఇశ్రాలేయుల చెడ్డనాయకులు (ఉదాహరణలు)

1. యిర్మీ 5:30-31; 8:1-2; 23:1-4

2. యెహెజ్కేలు 22:23-31

3. లూకా 3:5-12

**2. క్రొత్త నిబంధన**

ఎ. ఈ గ్రీకు పదము అక్షరార్థముగా (అపోస్పసైజ్), పాత, క్రొత్త నిబంధనలు రెండునూ రెండవ రాకడకు ముందు అబద్ధమైన చెడ్డ భోదలు యొక్క తీవ్రతను నిశ్చయపరుచుచున్నవి. మత్త 24:24; మార్కు 13:22; యాక్ట్స 20:29;30; 2 థెస్సి 2:9-12; తిమో 4:4) ఈ గ్రీకు పదము లూకా 8:13లోని నేలలు యొక్క ఉపమానములో యేసు యొక్క

మాటలలో కనుగొనవచ్చు. ఈ అబద్ధబోదకులు ఖచ్చితముగా క్రైస్తవులు కాదు. గాని లోపల నుండియే వస్తారు. (అపోకా 20:29-30;1 యోహా 2:19) అయినప్పటికినీ వారు సత్యము పట్టుకొనుటకు ఆతృతపడుదురు. వీరు పరిపక్వత లేని విశ్వాసులు (3:12).

వేదాంతపరమైన ప్రశ్న అబద్ధబోధకులు ఎప్పుడైన విశ్వాసులా? దీనికి జవాబిచ్చుటకు కష్టము కారణమేమంటే స్థానిక సంఘములలో అబద్ధబోధకులు కలరు. (1యెహోను 2:18-19) తరచుగా మన వేదాంతపరమైన శాఖాపరమైన ఆధారములు ఈ ప్రశ్నకు జవాబును ఖచ్చితమైన బైబిలు ఆధారములు లేకుండా ఇచ్చును.

బి. స్పష్టమైన విశ్వాసము

1. యూదా, యోహా 17:12

2. సిమోను, మగ్నాస్, 1పొ 8

3. మత్తయి సువార్తలో చెప్పబడినవి.

4. మత్త 13లో చెప్పబడినది.

5. అలెక్సాండరు మరియు హుమెనైయును. 1తిమో 1:19-20

6. హూమెనైయును మరియు ఫిలేతు 2 తిమో 2:16618

7. దేమా 2 తిమో 4:10

8. అబద్ద బోధకులు, 2 పేతురు 2:19:20, యు 12-19

9. అంత్యక్రీస్తులు 1 యెహా 2:18-19

సి. ఫలము లేని విశ్వాసము

1. మత్తయి 7

2. కొరింథి 3:10-15

3. 2 పేతురు 1:8-11

మనము ఈ వాక్య భాగాలను గురించి చాలా తక్కువగా ఆలోచిస్తాము సిస్టమేటిక్ తిమాలజి. (కాత్వినిజమ్, ఆర్మేనియనిజమ్ మొదలగునవి అధికారపూర్వమైన బాధ్యతను శాసిస్తుంది.) దయచేసి నన్ను విమర్శించకండి ఈ అంశమును గురించి నా ఆలోచనంత సాధారణమైన హెర్మిన్యూటికలో పద్ధతి గురించి బైబిలు మనతో మాట్లాడనివ్వాలి మనకు నచ్చిన వేదాంతములోనికి దీనిని పోత పోయుటకు ప్రయత్నించకూడదు. తరచుగా మనకు బాదాకరముగాను విస్మయమును కలిగిస్తుంది. కారనము ఏమంటే మన యొక్క వేదాంతము చాలా వరకు శాఖా పరమైనది. సాంస్కృతిపరమైన, లేక అనువైనది. (తల్లి, తండ్రులు, స్నేహితులు, కాపరి) బైబిలు సంబంధమైనది కాదు. దేవుని యొక్క ప్రజలలో నున్న కొంతమంది దేవుని ప్రజలుగా నుండకుండా మళ్లిపోవుచున్నారు. (రోమా 9:6)

. **"లేఖనము"** నెరవేరునట్లుగా ఇది జరిగెను. కీర్తన 41:9, యోహా 13:18; 6:70-71లో ప్రస్తావించబడింది.

**17:13 "నా సంతోషము వారి యందు పరిపూర్ణమగునట్లు"** ఇది వర్తమాన కాలములో జరుగు కార్యాన్ని ప్రస్తావించబడింది. మరియు సంపూర్ణము చేయబడిన అసమాపక క్రియ ఎంత అద్భుతమైన వాగ్ధానము (15:11; 16:24) యోహాను ఈ మాటను మరల 1 మోహా 1:4 మరియు 2 యోహా 12వచనములో వాడియున్నాడు.

**17:14 "నీ వాక్యము వారికి ఇచ్చియున్నాను"** "వాక్యము" అనే పదము ఇక్కడ "లోగోస్", గ్రీకు సమానార్థము "రేమా" 8వచనములో వాడబడియుంది. ఇది వ్యక్తిత్వము ద్వారా బోధలు మరియు ఉదాహరణల ద్వాఅ దేవుని ప్రత్యక్షత. యేసు వాక్యము ఇచ్చినాడు. వాక్యమైయున్నాడు. వాక్యము వ్యక్తిగాను మరియు తెలుసుకొనగలుగు భాగము, మనము సువార్త యొక్క వ్యక్తిని ఆహ్వానించుచున్నాము మరియు సువార్త సందేశమును నమ్ముచున్నాము.

- **"లోకము వారిని ద్వేషించుచున్నది"** లోకము వలన ద్వేషించబడడము క్రీస్తు వలన అంగీకరించబడడమునకు గుర్తు యోహా 15:18-20)
- **"వారు లోకమునకు చెందిన వారు కారు గనుక"** విశ్వాసులు లోకములోనే ఉన్నారు. గాని వారు లకమునకు చెందిన వారు కారు (6:1 యోహా 2:15-17)
- **"నేను లోకమునకు చెందినవాడను కానట్టే"** "లోకము" ఈ పతనమైన మానవాళి మరియు తిరుగుబాటు చేసిన దేవదూతను సూచిస్తుంది (8:23)

**17:15 "నేను వారిని లోకము నుండి బయటకు తీసుకురమ్మని అడుగలేదు"** క్రైస్తవులకు లోకములో ఒక భాద్యత కలదు. 18 మత్త 28:19-20; అపో. కా 1:8 ఇది యింటికి వెళ్లుటకు వారిని సమయంకాదు.

- **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి. "దుష్టుడు"**

**ఎన్.ఆర్.ఎస్.వి "దుష్టుడు"**

**టి.ఇ.వి, ఎన్.జె.బి "దుష్టుడు"**

ఈ పదము నపుంసక లేక పులింగము అయివుంటుంది. ఈ అక్షరార్థమైన భాగము వ్యక్తిగతమైన చెడును గూర్చి చెప్తుంది. 12:31; 13:27; 14:30;16:11) కావున, ఈవచనం, మత్త 5:5-37; 6:13; 13:19, 38 వలె దుష్టుడై (సి.ఎఫ్. 2 థెస్స 3:3; 1 యెహా 2:13-14) ఉండును.

**17:17 "పవిత్రీకరణ"** ఇది ఆరోయిస్ట్‌యాక్టివ్ ఇంపెరిటివ్ కొనసాగుతున్న కార్యమును తెలియజేస్తుంది. ఇది పరిశుద్ధత మూలదనము నుండి వచ్చినది విశ్వాసులు క్రీస్తు సారద్యములోనికి పిలువబడుచున్నారు. (19; రో 8:24 గలతీ 4:19; 1థెస్స 5:23) ఇది సత్యమును గూర్చిన జ్ఞానము ద్వారానే ఇది సంభవిస్తుంది. అది జీవవాక్యము (జీసస్ సి.ఎఫ్. 10:36) మరియు వ్రాయబడిన వాక్యము (15:3)

- **సత్యమందు"** నీ వాక్యము సత్యము సత్యము-దేవుని గూర్చిన యేసు సందేశమును సూచిస్తుంది. (8:31-32) యేసు సందేశముగాను, సత్యముగాను పిలవబడినాడు. (1:14) వ. 19 ఆత్మ తరచూ ఆత్మ యొక్క సత్యముగా సూచించబడింది. (సి.ఎఫ్. 14:17; 15:26; 16:23) విశ్వాసులు కూడా సత్యము వలన మరియు ఆత్మ వలన పవిత్రీకరించబడినవారే గమనించండి. 19) సంపూర్ణ (పేతురు 1:2) గ్రీకు మూలము సత్యము నిజము పూర్తి చర్చ కొరకు ప్రత్యేక అంశము సత్యము మీద 6.55 మరియు 17:3లో చూడుము.

**17:18 "నీవు నన్ను లోకములోనికి పంపినట్లుగానే"** యేసు జీవితము యొక్క విధేయత మరియు పరిచర్య మరణము వరకు వుండి (2 కొరింథి 5:4-15; గలతి 2:20:1 యోహా 3:16) తన్ను వెంబడించువారికి అది మాదిరిని వుంచినది (19) ఆయన వారిని నశించుచునన లోకములోనికి పరిచర్య మీద పంపియున్నాడు ఎలాగంటే 20:21 ఆయన పంపబడిబట్లుగానే పంపియున్నాడు. వారు లోకములో పని చేయాలి లోకమునకు వేరేయుండకూడదు.

17:19 "నన్ను ప్రతిష్ఠ చేసుకొనుచున్నాను" ఈ సందర్భములో సూచిస్తుంది.

**"సత్యమందు వారు ప్రతిష్ఠ చేయబడునట్లు"** ఇది పెరిప్రాస్టిక్ పెర్‌ఫెక్ట్‌పాసివ్ పార్టిసిపుల్ ఇది వరకే ఫలితం సంభవించి కొనసాగుచుండుటను వివరిస్తూ యున్నది. ఇది సంభావ్యత యొక్క మూలము. 1. క్రీస్తు సిలువ మీద చేయు కార్యము మీదను. పునరుత్థానము మరియు ఆరోహణము మీదను లేక (2) వారి యొక్క మారు మనస్సుతో నిండిన విశ్వాసముతో యేసు మరియు ఆయన బోధలుకు ప్రతిస్పందన మీద ఆధారపడియుంది. సత్యము 6:55; 17:3లో ప్రత్యేక అంశము చూడండి.

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 17:20-26**

**20. మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు, తండ్రీ, నా యందు నీవును నీయందు నేనును ఉన్నలాగున, 21. వారును మనయందు ఏకమై యుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు, వారి వాక్యము వలన నా యందు విశ్వాసముంచు వారందును ఏకమై యున్న లాగును వారును యేకమై యుండవలెనని వారికొరకును ప్రార్థించుచున్నాను? మనము ఏకమై యున్నలాగున, వారును ఏకమై యుండవలెనని నీవు నాకు అనుగ్రహించిన మహిమను నేను వారికి ఇచ్చితిని.। 23. వారి యందు నేనును నా యందు నీవును ఉండుట వలన వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా ఉన్నందున నీవు నన్ను పంపితివనియూ, నీవు నన్ను ప్రేమిచినట్టే వారిని కూడా ప్రేమించితివనియు. లోకము తెలిసికొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమ వారికి ఇచ్చితిని.। 24. తండ్రీ, నేనెక్కడ ఉందునో అక్కడ నీవు నాకు అనుగ్రహించిన నా వారును నాతో కూడా ఉండవలెననియు నీవు నాకు అనుగ్రహించిన నా మహిమను వారు చూడవలెననియు కోరుచున్నాను. జగత్తు పునాది వేయబడకమునుపే నీవు నన్ను ప్రేమించితివి. 25. నీతి స్వరూపుడగు తండ్రి ఇది 11వ వచనములోని పరిశుద్ధుడైన తండ్రికి సమానము. ఇది హెబ్రీపదము కొలమానము నుండి వచ్చినారు. దేవుడు అనేది న్యాయతీర్పునకు కొలమానము. 26. నీవు నాయందు ఉంచిన ప్రేమ వారి యందు ఉండునట్లు, నేను వారి యందు ఉండునట్లు, వారికి నీ నామమును తెలియజేసితిని. ఇంకను తెలియజేసెదనని చెప్పెను.**

**17:20 "నా యందు విశ్వాసముందు వారును"** ఇది భవిష్యత్ వలెనే పని చేయు వర్తమాన కాలము. ఇది తరవాత కూడా వచ్చే విశ్వాసులను సూచిస్తుంది. 10:16లో అలాగునే అన్యులకును. ప్రత్యేక అంశము చూడండ. 2:23.

. **"వారి లోకముద్వారా"** ఇది లోగోస్ అను పదము. 14వచనలో అది వాడబడింది. మరియు లేమా అనే సమానార్థము 8వచనంలో వాడబడింది. ఇది యేసు యొక్క సందేశము మీద ఆనుకొనిన విశ్వాసులను సూచిస్తుంది. (చెప్పబడిన, వ్రాయబడిన)

**17:21 "వారందరూ ఒక్కటైయున్నట్లు"** ఈ ఐక్యత తిత్వము యొక్క ఐక్యత, మరొకటి కాదు (11, 22,23; ఎఫిస్సి 4:1-6) ఇది యేసు బోధ యొక్క మరొక కోణము అది ఆయనను వెంబడించువారు. కలిగియుండలేదు.

. **"నీవు నన్ను పంపినట్లుగా లోకమునమ్మునట్లుగా"** ఇది వర్తమన కాలములో జరుగు కార్యమును వ్రాయించుచున్నది. ఐక్యత యొక్క ఉద్దేశ్యము సువార్తీకరణ, 23వచనము ఇంచుమించు అదే విధానములో నుండి వివరించుచున్నది! అక్కడ యేసు ప్రార్థనలో ఆందోళన వుంది ఆయన లోకము కొరకు ప్రార్థించుటలేదు. (వి.9) అయిననూ ఆయన సందేశముతో ఆయనను వెంబడించువారిని లోకములోనికి ఆయన పంపినారు. దేవుడు లోకమును ప్రేమించుచున్నాడు గనుక వారి హింసకు అది కారణమయింది. (వి.వి. 21,23;3:16) దేవుడు లోకము అంతము నమ్మవలెనని కోరుచున్నారు. (తిమో 2:4; పేతు 2:11; 2 పేతురు 3:9) దేవుడు తన స్వరూపములోను తన పోలికలోను చేసిన వారినందరిని ప్రేమించుచున్నాడు. యేసు లోకమంతటి పాపము కొరకు మరణించినాడు. ప్రత్యేకాంశము పంపబడుట (అపోస్తలో) 5:24 లో చూడుము.

**17:22 "నీవు నాకు అనుగ్రహించిన మహిమను నేను వారికిచ్చితిని"** ఇవి రెండునూ సంపూర్ణ సంభూవనా ఆదేశములు మహిమ ప్రత్యక్ష పరచబడే సందేశమునకు సూచిస్తుంది. ఎ.బి.రాబర్ట్‌సన్ వర్డ్ పిక్చర్స్ ఇన్ ద న్యూ టెస్ట్‌మెంటెడ్. "ఇది శరీరదారి

అవతారమెత్తిన వాక్యము యొక్క మహిమ అని (1:14 మరియు 2:11) 17:24లో చెప్పినట్లు నిత్య వాక్యమునకు చెందిన మహిమ కాదు" (పే. 280). 1:14 లో మహిమ మీద పూర్తి వివరణ చూడుము.

**17:23 "ఐక్యత యందు సంపూర్ణులగునట్లు"** 19వ చర్చింప శకం మాటల సముదాయము కాని 19వచనం వలె అక్కడ అప్పటి పరిస్థితిపై ఆధారం యొక్క మూలము (1) క్రీస్తు చేయబోవు కార్యము లేక (2) వారి యొక్క కొనసాగుచున్న విశ్వాసము మీద ఆధారపడి యున్నది. భావమేమనగా యేసు యొక్క శిష్యుల యేసు ద్వారా ఇదివరకే ఐక్యపరచబడి వున్నారు. మరియు కొనసాగుచున్నారు. ఐక్యత యొక్క ఉద్దేశ్యము సువార్తీకరణ.

. **"నీవు నన్ను ప్రేమించినట్లుగా, నేను వారిని ప్రేమించితిని"** ఇది ఒక వాగ్దానము (16:27 మరియు 14:21,2) కాని షరతు కలిగియున్నది. దేవుడు మానవులను ఒడంబడికల ద్వారా సందిస్తాడు (అయి... అప్పుడు)

**17:24 "నేనుండుచోటనే నాతోఉండులాగున"** యేసు తన్ను వెంబడించు వారి కొరకు స్థలము సిద్ధపరచునట్లు మహిమలోనికి తిరిగి వెళ్ళుచున్నాడు. (14:1–3) ఈ లోకము ఆయన నివాసము కానట్లు మన నివాసము కాదు ఇది ఆయన సృష్టి, ఇది తిరిగి ఆయనతో ఏకము కాబోవుచున్నది.

. **"నీవు నాకిచ్చిన మహిమ వారు చూచునట్లు"** స్పష్టంగా "మహిమ" అనే పదము ఈవచనములో 22వచనంలో ఇచ్చిన అర్ధము కానేరదు. ఇక్కడ యేసు  ఆకార్యము దైవత్వము కలిగియుండుటను సూచిస్తుంది.

. **"జగత్తు పునాది వేయబడమునపై"** సృష్టి ఏర్పడక మునుపే త్రిత్వమై యున్న దేవుడు విమోచన కార్యములో పనిచేయుచున్నాడు. ఈ వాక్యము క్రొ.ని.లో అనేక పర్యాయములు వాడబడింది. (మత్త 25:34; లూకా 11:50; ఎఫెస్సి 1:4; హెబ్రీ 4:3; 9:26; 1 పేతు 1:20; ప్రక 13:8; 17:8)

. **"లోకము నిన్ను యెరుగదు"** లోకము దేవునికి వేరుగా పనిచేయు నిర్మిచబడిన మానవ సమాజము దేవునిని యెరుగదు (17:25) ఆయన కుమారుని యెరుగదు (1:10) ఇది చెడుది మరియు దుర్మార్గమైనది (3: 19–20: 7:7)

. **"అయిననూ నేను నిన్ను యెరుగుదును"** యేసు దేవుని గూర్చిన ఉన్నతమైన, పవిత్రమైన సమాచారము యొక్క వనరు. (3:11).

**17:26 "వారికి నీనామమును తెలుపుచున్నాను"** ఇది తండ్రి యొక్క గునలక్షణములు యేసు నందు మరియు మానవాళి యొక్క విమోచనా కార్యము బయలు పరచుటకు ఇది సూచిస్తుంది. (6,11,22) "తెలియజేయుట" పదము 25–26 వచనములలో 5 సార్లు వాడబడింది.

. ఇంకనూ తెలియజేసెదను. ఇది (1) ఆయన బోదను వివరించు ఆత్మ యేసును ప్రత్యక్ష పర్చుటను లేక (2) జరుగబోవు (శ్రమలవారము) రక్షణ సంభవాలు ఈ సందర్భములో మొదటిది సరియైనది. రక్షణ వ్యక్తి మరియు వర్తమానము. తీర్మానము, జీవిత విధానము, విశ్వాస ఆరంభము మరయు కొనసాగింపు, ఇది గ్రీకు మరియు హెబ్రీలులో తెలుసుకొనుటతో కూడి వుంది.

**చర్చించుకొన ప్రశ్నలు :**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువ వలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు. అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1.వేదాంతపరంగా ఈ ప్రార్ధన ఎందుకు చాలా ప్రాముఖ్యమైంది?

2. కృప నుండి జారిపోయిన ఇస్కరియోతు యూదా విశ్వాసి యనబడునా?

3. మన ఐక్యతలో నున్న వుద్దేశ్యమేమిటి?

4. యేసు పూర్వపు ఉనికి ఎందుకు ప్రాముఖ్యమైంది?

5. ఈ సందర్భములో వాడబడిన ఈ క్రింది పదములను నిర్వచింపుముః

1. మహిమ పర్చబడుట 2. ఇచ్చుట 3. తెలుసుకొనుట

4. పంపుట 5. నామము

# యెహాను-18

## ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జెబి |
|---|---|---|---|---|
| యేసును అప్పగించుట, బందించుట | గెత్సెమనెలో అప్పగించుట, బందించుట | యేసును బంధించుట శోదించుట సిలువ వేయుట, పాతిపెట్టుట | యేసును బంధించుట | యేసును బంధించుట |
| 18-1-11 | 18:1-11 | 18:1-19-42 | 18:1-4 | 18:1-9 |
| | | 18:1-11 | 18:52 | |
| | | | 18:5బి | |
| | | | 18:5సి-7ఎ | |
| | | | 18:7బి | |
| | | | 18:8-9 | |
| | | | 18:10-11 | 18:10-11 |
| ప్రధాన యాజకుని ఎదుట యేసు | ప్రధాన యాజకుని ఎదుట | | అన్నఎదుట యేసు | అన్నకైవల ఎదుట పేతురు యేసును ఎరుగనపుడు |
| 18:12-14 | 18:12-14 | 18:12-14 | 18:12-14 | 18:12-14 |
| పేతురు యేసును ఎరుగనని చెప్పుట | పేతురు యేసును ఎరుగనని చెప్పుట | | పేతురు యేసును ఎరుగననుట | |
| 18:15-18 | 18:15-18 | 18:15-18 | 18:15-17ఎ | 18:15-18 |
| | | | 18:17బి | |
| | | | 18:23 | |
| ప్రధాన యాజకుడు యేసుని ప్రశ్నించుట | ప్రధాన యాజకుని యేసు ద్వారా ప్రశ్నించబడుట | | ప్రధాన యాజకుడు యేసును ప్రశ్నించుట | |
| 18:19-24 | 18:19-24 | 18:19-24 | 18:19-21 | 18:19-24 |
| | | | 18:22 | |
| | | | 18:23 | |
| | | | 18:24 | |
| పేతురు మరల యేసుని ఎరుగనని చెప్పుట | పేతురు ఇంకా రెండుపర్యాయములు ఎరుగనని చెప్పుట | | పేతురు మరల యేసుని ఎరుగననుట | |

| | | | | |
|---|---|---|---|---|
| 18:25–27 | 18:25–27 | 18:25–27 | 18:25ఎ | 18:25–27 |
| | | | 18:25బి | |
| | | | 18:26 | |
| | | | 18:27 | |
| పిలాతు ఎదుట | మీలాతు ఆవరణలో | | పిలాతు ఎదుట | పిలాతు ఎదుట |
| యేసు | | | యేసు | యేసు |
| 18:28–38ఎ | 18:28–38 | 18:28–32 | 18:28–29 | 18:28–32 |
| | | | 18:30 | |
| | | | 18:31ఎ | |
| | | | 18:31బి–32 | |
| | | 18:33–33ఎ | 18:33 | 18:33–19:3 |
| | | | 18:34 | |
| | | | 18:34 | |
| | | | 18:35 | |
| | | | 18:36 | |
| | | | 18:37ఎ | |
| | | | 18:37బి | |
| | | | 18:38ఎ | |
| యేసుకు మరణ శిక్ష | బరబ్బా స్థానం | | యేసుకు మరణశిక్ష | |
| విధించబడుట | తీసుకొనుట | | విధించబడెను. | |
| (18:38బి–19:16సి) | | 18:38బి–197 | (18:38బి–19:16ఎ) | |
| | | | 18:38బి–39 | |
| | 18:39–40 | | | |
| | | | 18:40–19:3 | |

**పఠనాచక్రము మూడు చూడుము :**

అసలు రచయిత యొక్క ఉద్దేశ్యము పారాగ్రాఫ్ స్థాయిలో అనుసరించుట.

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువ వలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్ధేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలగునవి

18:1-40 నకు కాలానుగుణ ఆలోచనలు

ఎ. యోహాను గెత్సమనెలో యేసు యొక్క వేదనకు విడిచిపెట్టాడు బహుశా ఇది అన్ని పరిస్థితులను ఆదీనములో ఉంచుకొనే యేసుయొక్క అద్భుత గుణలక్షణములను అతడు వివరించుచున్నట్లుగా స్పష్టమగుచున్నది. అతడు తనకు తానుగా తన ప్రాణమును పెట్టెను. (10:11,15,17,18)

బి. ఈ అద్యాయమందున్న సంఘటనల అమరిక సినాప్టిక్ సువార్తల నుండి కొద్దిగా భిన్నముగా వుంది. ఈ బేదము 1. కళ్ళారా చూచి వ్రాసిన వాటి యొక్క లక్షణములు లేక 2. రచయితల వేదాంతపరమైన ఉద్దేశ్యములకు ఆరోపించబుతుంది. ప్రేరేపింపబడి సువార్తల యొక్క రచనలు చేసన రచయితలకు ఎంచుకునే, మరియు సంఘటనలను అమర్చుటకు అధికారము కలిగియున్నారు.

సి. ఈ అద్యాయము మీద ఒక మంచి గ్రంథము ఎన్ ష్విన్-వైట్స్ రోమాన్‌సొసైటీ మరియు రోమన్ లా ఇన్ ద ఎన్.టి

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) వాక్య భాగము 18:1-11**

**1. యేసు ఈ మాటలు చెప్పి తన శిష్యులతో కూడా కెద్రోను వాగు దాటిపోయెను.। అక్కడ ఒక తోట యుండెను. దానిలోనికి ఆయన తన శిష్యులతో కూడా వెళ్ళెను.। 2. యేసు తన శిష్యులతో పలుమారు అక్కడికి వెళ్ళుచుండువారు గనుక. ఆయనకు అప్పగించు యూదాకును ఆ స్థలము తెలిసియుండెను.। 3. కావున యూదా వెంటబెట్టుకొని, దివిటీలతోను, దీపములతోను ఆయుధములతోను అక్కడికి వచ్చును.। 4. యేసు తనకు సంభవింపబోవునవన్నియూ ఎరిగినవాడై వారి యొద్దకు వెళ్లి-వీరెవరిని వెదకుచున్నారని వారిని అడిగెను.। 5. వారు నజరేయుడైన యేసునని ఆయనకు ఊతమియ్యగా యేసు-ఆయనను నేనే అని వారితో చెప్పెను; ఆయనను అప్పగించిన యూదాయు వారియొద్ద నిలుచుండెను.। 6. ఆయన-నేనే ఆయనని వారితో చెప్పగా వారు వెనకకు తగ్గి నేలమీద పడిరి? 7. మరల ఆయన-మీరు ఎవనిని వెదకుచున్నారని వారిని అడిగెను. అందుకు వారు నజరేయుడైన యేసుని అని చెప్పగా। 8. యేసు వారితో - నేనే ఆయనని మీతో చెప్పితిని గనుక మీరు నన్ను వెదకుచున్న యెడల వీరిని పోనియ్యడని చెప్పెను.। 9. నీవు నాకు అనుగ్రహించిన వారిలో ఒకనినైనను నేను పోగొట్టుకోలేదని ఆయన చెప్పిన మాట నెరవేరునట్లు ఈలాగు చెప్పెను.। 10. సీమోను పేతురునొద్ద కత్తియుండునందున అతడు దానిని దూసి, ప్రధాన యాజకుని దాసుని కొట్టి అతని కుడి చెవి తెగనరికెను. 11. ఆ దాసుని పేరు మల్కు, యేసు-కత్తి ఒరలో ఉంచుము. తండ్రి నాకు అనుగ్రహించిన గిన్నెలోనిది. నేను త్రాగకుందునా అని పేతురుతో అనెను.**

**18:1 "కిద్రోను వాగు"** "వాగు" పదమునకు అర్థము చలికాలపు నీటి బుగ్గ లేక బురదగుంట "కిద్రోను"కు అర్థము 1. కేవారు యొక్క లేక 2. నలుపు. ఇది నీటి బురదగుంట, వేసవిలో పూర్తిగా ఎండిపోతుంది కాని చలికాలమందు ప్రవహిస్తుంది. ఇది అర్పణల యొక్క రక్తము పారిన స్థలము. ఇది నలుపు అనే విరణకు మూలమైయుండవచ్చు. ఇది అర్పణల యొక్క రక్తము పారిన స్థలము. ఇది నలుపు అనే విరవణకు మూలమైయుండవచ్చు. ఇది మోరియో కొండకు లీవల కొండకు మధ్య వుంది. (2.సాముయేలు 15:23; 2 రాజులు 23:4,6,122; 2దిన వృ 15:16; 29:16; 30:14; యిర్మి 31:40) గ్రీకు వ్రాతప్రతులలో వివిధ రకములుగా ఉన్నవి.

1. కేదారుల యొక్క (కేదారోన్), బి.సి.ఎల్ మరియు అనేక అన్షియల్ ప్రతులు

2. కేదారు యొక్క (కే(ద్రో)డి మరియు డబ్ల్యూ

3. కి(ద్రోను యొక్క (కి(ద్రోను) ఎ మరియు ఎస్.

యునైటెడ్ బైబిలు సొసైటీ నాలుగవ ము(ద్రణ 3 ని ఉపయోగించింది.

. **"తోట"** ఈ అధ్యాయము గెత్సెమనెలో యేసు వారి వేదనను పూర్తిగా విడిచిపెట్టింది. కాని తోటలో బంధించిన సన్నివేశము చోటు చేసుకుంది. ఇది యేసుకు ఇష్టమైన విరామ స్థలము (వ.2; లూకా 22;39) యేసు ఖచ్చితముగా తన జీవితంలోని చివరి వారంలో ఇక్కడ ని(దించినట్లు గమనించగలము (లూకా 21:37)

తోటలు యెరూషలేములో అనుమతించరు కారణమేమంటే అవసరమైన (ఎరువు) సారవంతముగా వుండే భూమి పాడవుతుంది. అనేకమంది భాగ్యవంతులు (దాక్షతోటలు పళ్ళతోటలు మొదలగునవి ఒలీవల కొండమీద స్వంతంగా కలిగియుంటారు.

. **"యూదా"** యూదా గురించి అతని ఆలోచనలు గూర్చి అనేకమైన ఆలోచనలు కలవు. యోహాను సువార్తలో తరచుగా అతనిని గురించి నీతి బాహ్యమైన విషాయలు రావడం జరిగింది. (6:71; 12:14; 13:2; 26, 39;18:1,3,5) ఆధునికి కధనరంగంలో యేసు(క్రీస్తు "ధృవతార" అతనిని నమ్మకమైనవాడు అని తెలియచెప్పుచున్నాడు, కాని వంచించినాడు, యూదుల మెస్సియా పాత్ర నెరవేర్చుటకు యేసుని బలవంతము చేయుటకు ఆయనను వెంబడించువాడు. (ప్రయత్నించినాడు అదియు గాక రోమియులును బయటలకు (తోసివేసి దుర్మార్గులను శిక్షించి (ప్రపంచము యొక్క ముఖ్యపట్టణముగా యోరూషలేమును పైన వుండుటకు కోరిక కలిగినవాడు అయినప్పటికినీ యోహాను అతని ఉద్దేశ్యములన్నింటిని అసూయతోను, మత్సరముతోను ఉండినట్లుగా చి(త్రీకరించినాడు.

(ప్రాముఖ్యమైన సమస్య దేవుని యొక్క సార్వభౌమత్వము మరియు మానవుని స్వచిత్తమును గూర్చిన వేదాంతము దేవుడా లేక యేసు పురికొల్పాడా సాతాని యూదాను తన ఆధీనములో ఉంచుకుంటే లేక దేవుడు యేసుని అప్పగించుటకు కారణము అగునట్లు యూదాను పురికొల్పితే దానికి యూదా బాధ్యులా? బైబిలు ఈ (ప్రశ్నలకు సూటిగా సమాధానం ఇవ్వడంలేదు. చరి(త్రను దేవుడు తన స్వాధీనములో ఉంచుకొనినాడు; ఆయన భవిష్యత్ సంఘటనలను ఎరుగును. కాని మానవాళి వారి కార్యములకు అవకాశములను ఉపయోగించుకొనడములో బాధ్యత వహించాలి. దేవుడు కళంకము లేనివాడు, ఎవరిని మోసగించేవాడు కాదు. అక్కడ ఒక (క్రొత్త పుస్తకము యూదా వెనుకేసుకొచ్చుటకు (ప్రయత్నిస్తుంది. "Judas Betrayer or Friend of Jesus? విల్లియమ్ క్లాసన్, పోర్(ట్రెస్(ప్రస్ 1966. నేను ఈ పుస్తకముతో ఏకీభవించుటలేదు కారణమేమంటే యూదాను గూర్చిన యోహాను సాక్ష్యము విలువను తగ్గించివేస్తుంది. అయితే ఇది చాలా ఆశక్తిని మరియు ఆలోచనను రేకెత్తిస్తుంది.

. **18:3 ఎన్.ఎ.ఎస్.బి, "రోమా యోదులు"**

**ఎన్.కె.జె.వి., "బలగాలను తీసికొని"**

**ఎన్.ఆర్.ఎస్.వి. "సైనికులను వెంటబెట్టికొని"**

**టి.ఇ.వి. "రోమా సైనికుల గుంపు"**

**ఎన్.జె.బి "యోధులను"**

ఇది రోమా సైనికు విభాగమునకు సూచిస్తుంది. ఇది ఒక పటాలములో పదవ విభాగం అయివుండి 600 మంది వరకు ఇంచుమించు వుండి, దేవాలయము (ప్రక్కనున్న అంటానియె కోటలో ఉందురు (21:31,33 అపొకా) ఇంత పెద్ద గుంపును పిలవడం సాధ్యాసాధ్యమైయుండును. రోమియుల ఈ పండుగ కాలములో అల్లర్లు జరిగించుటకు సిద్దపడియుందురు. వారు అవసరమయిన ముందు జా(గత్త చర్యలుగా సము(ద్రపు ఒడ్డునున్న కెసరయ నుండి బలగాలను పంపుట ద్వారా వారు జా(గత్తలు

తీసికొనియుండి ఉంటారు. రోమియులు యేసుని హింసలలో పాలివారయ్యారు. కారణమేమంటే యూదులు యేసును సిలువ వేయ కోరుచున్నారు. ఇది చాలా సాధారణంగా దినములు పట్టును: వారు దీనిని రోమా ప్రభుత్వపు అనుమతి మరియు సహకారముతో మాత్రమే చేయగలరు.

. **"ప్రదాన యాజకుల యొద్ద నుండి అధికారులనుండి"** లేవీయులదేవాలయ సంబందమమైన రక్షకబటులు రోమా సైనికాదికారులతో కలగలసిపోయారు. వారు ఒకసారి యేసును నిర్భందించడములో ఓటమిచెందారు. (7:32,45)

**18:3 "ఆయుదములు"** రోమా సైనికులు కత్తులు మోస్తు వెళ్తున్నారు. (6:64; 13:1,11) మరియు దేవాలయపు రక్షకభటులు, సమూహములు తరలించారు. (మత్త 26:43; మార్కు 14:43; లూకా 22:52)

**18:4 "యేసు ఈ సంగతులన్నియు యెరిగినవాడె"** ఇది యేసు తాను బందింపబడు విషయము శ్రమలు, మరియు సిలువ మరణము గూర్చి ముందుగానే యెరిగియుండుట అనేది బలమైన విషయము (10:11, 15, 17, 18) యేసు సిలువ మరణము పొందుట అనునది హఠాత్తుగా జరిగినదికాదు (మార్కు 10:45)

. **18:5 ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.జె.బి. "నజరేయుడైన యేసు"**

**ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి**

**టి.ఇ.వి "నజరేతువాడైనయేసు"**

**"నజరేతు"** గూర్చి కొన్ని చర్చలు కలవు. ఇది ఈ అర్థమిచ్చియుండవచ్చు. 1. నజరేయుడు, 2. నజరేతువాడు (సంఖ్యా 6); 3. నజరేతు నుండి, కొ.ని. వాడుక (3 మత్త 2:23) కొన్ని హెబ్రీ హల్లులు (nzr) కు మెస్సియా బిరుదు. "కొమ్మ" కు సంబంధము కలిగియున్నవి. nezer (యోష 11:1; 14:19; 60:21)

. **"నేనే అతనిని"** ఇది అక్షరార్ధముగా "నేనే" హెబ్రీ క్రియు "టకు" వాస్తవరూపము ఇందులో కలదు. యూదులు దేవుని యొక్క నిబంధన పేరైన యెహోవాతో సంబంధము కలిపి ఉందురు. (నిర్గ 3:14; మరియు యెష 41:4 ఈ భయంకరమైన దైవత్వాన్ని తెలియజేయుటకు అదే విధమైన వ్యాకరణ విధానంలో ఈ సంధర్భములో మూడు పర్యాయాలు చెప్పుట జరిగింది. దీని ద్వారా దాని ప్రాముఖ్యతను నొక్కి చెప్పాడు.

**18:7 "కావున ఆయన వారిని మరల అడిగెను"** బహుశా తనను ఆలోచించుచూ శిష్యులకు దూరముగా ఉండుటయైయుండ వచ్చును. ఇది 8వ వచనము యొక్క సందర్భమునకు సరిపోతుంది.

**18:8 "యెడల"** ఇది మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము; వారు ఆయనను వెదకుచుండికి.

. **"వారిని పోనియ్యుడని చెప్పెను"** ఇది ఆరోయిస్ట్ యాక్టివ్ ఇంపెరటివ్ ఇది జెకర్యా 13:7 నుండి తీసుకొనిన ప్రవచనము (మత్త 26:31; యోహాను 16:32)

**18:9 "వాక్యము నెరవేరునట్లు ఆయన చెప్పెను"** ఇది 16:32కు చెందినదిగా ఉన్నది గాని 17:12 ప్రస్తావించబడింది.

**18:10 "సీమోను పేతురునొద్ద"** కత్తియుండినందున అతడు దానిని దూసి ప్రధాన యాజకుని దాసునికొట్టి అతని కుడిచెవి తెగనరికెను" పేతురు అతని చెవికి గురిపెట్టలేదు, గాని అతని తలకు పెట్టాడు! ఇది యేసు పక్షముగా చనిపోవుటకు పేతురు యొక్క ఇష్టమును సూచించుచున్నది. లూకా 22:36-38లో యేసు చెప్పిన మాటను అపార్థము చేసికొనుటను బట్టి పేతురు ఇలా చేసిఉంటాడు. లూకా 22:51 యేసు ఆ మనుష్యుని చెవిని ముట్టి స్వస్థత పరిచినట్లు తెలియుచున్నది.

. **“ఆ సేవకుని పేరు మల్కు”** ఇది ప్రత్యక్ష సాక్ష్యమును చూపిస్తుంది.

**18:11 “గిన్నె”** ఇది పాతనిబంధనలో వ్యక్తి యొక్క గమ్యమునకు గుర్తుగా రూపాకాలంకారములో, సాధారణము వ్యతిరేకార్థములో వాడబడింది. 11:6; 60:3; 75:8; యెష 51:17,22; యిరి 25:15, 16, 27-28) యేసు యొక్క ప్రశ్నల వ్యాకరణ రూపము. “ఔను” అను సమాధానమును ఎదురుచూస్తుంది. పేతురు ఏమి చేస్తే మంచిదో తెలిసి ఒకడు ఆలోచించినట్లుగా చేయుచున్నాడు. (మత్త 16:22; యెహా 13:8)

ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) వాక్య భాగము **18:12-14**

**12. అంతట సైనికులును సహస్రాధిపతియు, యూదుల బంట్రౌతులను యేసును పట్టుకొని ఆయనకు బంధించి, మొదట అన్న యొద్దకు ఆయనను తీసికొనిపోయిరి.। 13. అతడు ఆ సంవత్సరము ప్రధాన యాజకుడైన కయిపకు మామ.। 14. కయప-ఒక మనుష్యుడు ప్రజలకొరకు చనిపోవుట ప్రయోజనకరమని యూదులకు ఆలోచన చెప్పినవాడు.**

**18:12 “ఆయనను బందించిరి”** యేసుకు ప్రత్యేకముగా వారు భయపడినట్లుగా వివరించుట లేదు, కాని ఇది సాధారణమైన కార్యమును జరిగినట్లు కనబడుచున్నది. (వ 24)

**18:13 “ఆయనను అన్న యొద్ద మొదటినడిపించిరి”** అక్కడ అన్న కయప సమక్షంలో ఈశ్రమల యొక్క క్రమమును గూర్చి చాలా చర్చ జరిగింది. 24వచనములో యోహానులో foot note లో ఉన్నట్లు చూపిస్తుంది. కాని సైనాప్టిక్ రచనలలో అంతర్భాముగా ఇది వుంది. (మార్కు 14:53)

పా.ని లో ప్రదాన యాజకత్వము జీవము ప్రసాదించుట కొరకు మరియు అహరోన వంశావళిలో నిలిచియుంది. అయినప్పటికీ రోమియులు ఈ అధికారము రాజకీయ సంబందమైనదిగా త్రిప్పివేసియున్నారు. లేవీయుల కుటుంబముల వలన కొనబడుట ఆరంభమైనది. స్త్రీలన్యాయస్థానములో వాణిజ్యము నడుపు బూస్వాముల ఆదీనంతో ఉన్నారు. యేసు దేవాలయాన్ని శుద్ధిచేయుట వీరికి కోపం కలిగించింది. పెవియస్ యోసిఫస్ ప్రకారము “అన్న” ఎ.డి 6-14 ప్రదాన యాజకుడు, అతడు సిరియగవర్నర్ రేనియస్ వలన నియమింపబడి వారియస్ గ్రాటస్ వలన తీసివేయబడియున్నాడు. అతని బంధువులు (5గురు కుమారులు మరియు 1 మనవడు) అతని తరువాత ఆపదని చేపట్టిరి కయప (ఎడి 18-36) అతని అల్లుడు (యోహాను అతని తరువాత పదవినలంకరించినాడు. అన్న శక్తి సామర్థ్యములు కల పరిపాలకుడు. యేసును తీసికొనిపోయిన మొదటి వ్యక్తిగా అతనిని యోహాను వర్ధించుచున్నాడు (18:13, 19-22)

**18-14 “కయపా”** యేసు మరణము గూర్చి అతడు యెరుగకనే ప్రవచించియున్నాడని యోహాను చెప్పాడు. (11:50) అతడు అన్న యొక్క అల్లుడు మరియు ఎ.డి 18-36 వరకు ప్రధానయాజకుడు, 11:49లో నోటు చూడండి.

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) వాక్య భాగము 18:15-18**

**15. సీమోను పేతురును మరియొక శిష్యుడను యేసు వెంబడి పోవుచుండిరి. ఆ శిష్యుడు ప్రధాన యాజకుడికి నెళవైనవాడు. గనుక అతడు ప్రధాన యాజకుని యింటి ముంగిటిలోనికి కూడా వెళ్ళెను. 16. పేతురు ద్వారము నొద్ద బయట నిలుచుండెను గనుక ప్రధానయాజకని నెళవైన ఆ శిష్యుడు బయటకి వచ్చి ద్వారపాలకురాలితో మాటలాడి పేతురును లోపలికి తోడుకుపోయెను.। 17. ద్వారమునొద్ద కావలియున్న యొక చిన్నది పేతురుతో నీవును ఈ మనుష్యుని శిష్యులలో ఒకడివి కావా? అని చెప్పగా అతడు-కాననె.ఉ. 18. అప్పుడు చలివేయచున్నందున దాసులను బంట్రోతులను మంటవేసి చలి కాచుకొనచు నిలుచుండగా పేతురును వారితో నిలువబడి చలికాచుకొనుచుండెను.**

**18-15 "సీమోను పేతురు యేసును వెంబడించెను"** గనుక ఇతడొక శిష్యుడు.. ఈ మరియొకడైన శిష్యుని గూర్చి విస్తారమైన చర్చ జరిగింది. (1) సాంప్రదాయ సిద్ధాంతం ప్రకారం ఇతడు అపోస్తలుడైన యోహాను ఎందుకన్నా ఇదే విధమైన ప్రస్తావనలు ఇతని కొరకు 20:2,3,4 మరియు 8 లో వాడబడినవి. ఇంతేకాగ యోహాను 19:25 తో మరియొక సంబంధము కలదు. దీని భాగము యేసు తల్లి. ఆమె యేసు తల్లియైన మరియ సహోదరియై యుండవచ్చును. దీని భాగము అతడు లేవయుడై యుండవచ్చును" గనుక యాజకుడై యుండవచ్చును (పోవకార్ట్ సాక్ష్యము). (2) బహుశా శిష్యులని చెప్పబడిన నికోదేము లేక అరిమతలు అనబడిన యేసేపుయై యుండవచ్చును. ఎందుకనగా ప్రధాన యాజకునితోను, ఆయన కుటుంబముతోను వారికి ఉన్న సహవాసమును బట్టి (వ. 15-16)

. **"ఇప్పుడు ప్రదాన యాజకునికి ఆశిష్యుడు తెలియును"** ఇది చాలా బలమైన పరిచయస్తుడు లేక స్నేహితుడు అను అరమిచ్చు చున్నట్లు కనబడుతుంది. (లూకా 2:44 మరియు 23:49) ఇది యోహానులో అతని చేపల వ్యాపారమునకు సంబందించినట్టు, యెరుషలేముకు క్రమముగా తన కుటుంబము చేపలు తీసికొనివచ్చుటలో ప్రమేయము కలిగియున్నట్లుగా చెప్పవచ్చును.

18:17 "ద్వారము నొద్ద కావలియున్న యొక చిన్నది పేతురుతో నీవును ఈ మనుష్యుని శిష్యులలో ఒకడవు కాదా" వ.25 వంటి ఈ వ్యాకరణ సంబందమైన రూపము "కాదు" అను జవాబు కొరకు కనిపెడుతుంది. ఇది యేసు నామము వాడక పోవుట వలన వారి యొక్క హీనతను చూపిస్తుంది. ఆమె దీనిని బట్టి అడిగియుండవచ్చు 1. యోహానుతో పేతురుకున్న సంబందము లేక 2. పేతురు భాషలో గలిలయ ప్రాంత ఉండుటను బట్టి.

. **"నేను కాదు"** పేతురు యేసు కొరకు మరణించుటకైననూ సిద్ధపడివుండి యుండవచ్చును. గాని బానిస అమ్మాయిప్రశ్నకు నిజమైన సమాధానమిచ్చుటకు అతడు సిద్ధపడియుండలేదు! సైనాప్టిక్ సువార్తలలో ఈ మూడు సార్లు అబద్ధమాడుట ఒక చోట వ్రాయబడినవి గాని అన్నవలన యేసుని ప్రశ్నించుటతో ఉంచుట ద్వారా యోహాను వాటిని వేరుచేయుచున్నాడు. (వ 24)

18:18 ఈకద స్పష్టమైన వివరణలతో చెప్పబడింది. 18 మరియు 25వ వచనములు సూటిగా కాకుండా అస్పష్టముగా ఉన్నవి.

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) వాక్య భాగము 18:19-24**

**19. ప్రధానయాజకుడు ఆయన శిష్యులను గూర్చియు ఆయన బోధన గూర్చియు యేసును అడుగగా। 20. యేసు-నేను బాహాటముగా లోకము ఎదుట మాటలాడితిని; యూదుల యందురు కూడివచ్చు సమాజమందిరములోను దేవాలయములోను ఎల్లప్పుడు బోధించితిని; రహస్యముగా నేనేమి మాటలాడలేదు.। 21. నీవు నన్ను అడుగనేల? నేను వారికేమి బోధించినది విన్నవారిని అడుగుముఖ ఇదిగో నేను చెప్పనది వీరెరుగుదురని అతనితో అనెను.। 22. ఆయన ఈ మాటలు చెప్పినప్పుడు దగ్గర నిలిచియున్న బంట్రోతులలో ఒకడు-ప్రధాన యాజకుడికి ఈలాగు ఉత్తరమిచ్చుచున్నావా అని చెప్పి యేసును అరచేతిలో కొట్టెను.। 23. అందుకు యేసు-కొని మాట ఆడిన యెడల ఆ కాని మాట ఏదో చెప్పుము; మంచిమాట ఆడిన యెడల నన్నేల కొట్టుచున్నావనెను. 24. అంతట అన్న,యేసును బంధింపబడియున్నట్టుగానే ప్రధానయాజకుడైన కయపయొద్దకు పంపెను.**

**18:19 " అప్పుడు ప్రధానయాజకుడు ఆయన శిష్యులను గూర్చియు, ఆయన బోదను గూర్చి యేసుని ప్రశ్నించెను"** ఇది అన్నను (కయపనుకాదు) సూచించుచున్నది. అన్న సింహాసనము వెనుక శక్తి ఉన్నది. అతడు ఎ.డి 6 నుండి ఎ.డి 15 వరకు పరిపాలించాడు. అతని తరువాత అల్లుడు, తరువాత 5గురు కుమారులు మరియు మనమడు వెంట వెంటనే అధికారమునకు వచ్చారు. అన్న దేవాలయ ప్రాంతములో వ్యాపారపు హక్కులు మాత్రము తన స్వంతంగా వుంచుకున్నాడు, దానిని బట్టియే దేవాలయమును రెండుసార్లు శుద్ధిచేసినవాని ప్రశ్నించి నిలదీయుట ఆతృత కలిగియుండివుండవచ్చును. యేసుని గూర్చి (ఇష్టం) ఆయన శిష్యులను గూర్చి, ఆయన బోదలను గూర్చియు అన్న ఇష్టం కలిగియుండడము ఆశక్తి కలిగించుచున్నది.

**18:21 "మీరు నన్నెందుకు ప్రశ్నించుచున్నారు"** 20వ వచనములో యేసు తనయొక్క బహిరంగ బోధన పరిచర్యను నిశ్చయపరు చుచున్నారు. యూదులు ధర్మశాస్త్రము వెలుగులో అతని ప్రశ్నలు అన్యాయమైనవి యేసు అన్నకు చూపించుచున్నాడు.

**18:22 "దగ్గరనిలిచియున్న అధికారులలో ఒకడు యేసు మాటలను బట్టికొట్టెను"** ఈ పదము అసలైన అర్ధము "చెంపమీద కొట్టుట" లేక "కర్రతోబాదుట" దీని అర్ధము ఏమంటే చాచి వున్న చేతిలో చెంప మీద కొట్టుట. ఇది యెష 50:6కు ఉదాహరణ వుంది. ఏమైన పొరపాటు చేసిన యెడల, నన్ను నిందించుడి లేని యెడల, యెందుకు నన్ను కొట్టుచున్నారు. అని యేసు అడుగుచున్నాడు.

18:23 యెడల... యెడల.. ఈ రెండునూ మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యములు దీని భావము రచయుత దృష్టికి నిజము లేక రచనా సౌలభ్యము నిమిత్తము వ్రాయబడినవి. వాస్తవానికి అది నిజము కాదు. ఋజువు చూపించమని యేసు "అన్న"ను సవాలు చేయుచున్నాడు.

**18:24 ఈ ప్రశ్నల యొక్క క్రమమును సినాప్టిక్ సువార్తలో తలక్రిందులు చేసియున్నవి.**

ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) వాక్య భాగము 18:25-27

**25. సీమోను పేతురు నిలువబడి చలి కాచుకొనుచుండగా వారతని చూచి – నీవును ఆయన శిష్యులలో ఒకడవుకావా? అని చెప్పగా అతడు-నేను కాను. నేనెరుగననెను.। 26. పేతురు ఎవని చెవి తెగనరికెనో వాని బంధువును ప్రధానయాజకుని దాసులలో ఒకడును-నీవు తోటలో అతనితో కూడా ఉండగా నేను చూడలేదా? అని చెప్పినందుకు.। 27. పేతురు నేనెరుగను మరియొకసారి చెప్పెను. వెంటనే కోడి కూసెను.**

**18:26 "పేతురు ఎవన చెవి తెగనరికినో, వాని బంధువును ప్రధాన యాజకుని దాసులు ఒకడును ఉండగా చెప్పెను"** ఇక్కడ నాలుగవ సువార్తలో పేతరుని ప్రశ్నలు వైరుధ్యము కొంత అడగములో వున్నది. (1) మార్కులో, మొదటి ప్రశ్నలు అడిగినది వాని దాసి (మార్కు 14:69) (2), మత్తయిలో ఇది మరియెక దానియైన బాలిక (మత్తయి 26:71) మరియు (3) లూకాలో 22:58 అది ఒక పురుషుడు. ఈ సందర్భము చలి కాగుచుండగా ఒక వ్యక్తి అడిగినట్లు తరువాత మరియొక వ్యక్తి వారితోకలసినది స్పష్టము (వ.18).

18:26 "తోటలో ఆయనతో నేను నిన్ను చూడలేదా?" వచనం 17లో మరియు 25లోని రెండు ప్రశ్నలు వలె కాక దీని వ్యాకరణము "అవును" జవాబును కోరుతుంది.

**18:27** "పేతురు మరల అబద్ధమాడినాడు" మనము మార్కు 14:71 మరియు మత్త 26:74 నుండి పేతురు ఒట్టు పెట్టుకొనుట మరియు శపించుకొనుట ద్వారా అబద్దమాడెను అని అర్ధమగుచున్నది.

చర్చించుకొను ప్రశ్నలుః

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువ వలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. యూదా తనను అప్పగించునని తెల్సియుండియు యేసు ఎందుకు అక్కడకు వెళ్ళెను?
2. యోహాను ఎందుకు యేసు పడిన వేదనను గూర్చి ప్రస్తావించలేదు?
3. సన్హెడ్రిన్ ఎందుకు యేసును పిలాతు నొద్దకు తీసుకొని వెళ్ళెను?
4. యోహాను, సమదృక్పద సువార్తికుల రచనలలో సంఘటనల క్రమం ఎందుకు వ్యత్యాసముగా నున్నది?
5. పిలాతు యేసును విడుదల చేయ ప్రయత్నాని యోహాను ఎందుకు చూపించుచున్నాడు?

# యోహాను - 19

ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి |
|---|---|---|---|---|
| యేసు మరణమునకు నిర్ణయించబడెను. (18:38బి-19:16ఎ) 18:38బి-19:17 | సైనికులు యేసును అపహాస్యముచేయుట | (18:38బి-19:7) 18:38బి-19:7 | యేసు మరణమునకు నిర్ణయించబడెను. (18:38బి-19:16) 18:40-19:3 | పిలాతు ఎదుట యేసు 18:33-19:3 |
| | 19:1-4 పిలాతు నిర్ణయం 19:5-16 | | 19:4-5<br>19:6ఎ<br>19:6బి<br>19:7 | 19:4-7 |
| 19:8-12 | | 19:8-12 | 19:8-9ఎ<br>19:9బి-10<br>19:11<br>19:12 | 19:8-11 |
| 19:13-16ఎ | | 19:13-16ఎ | 19:13-14<br>19:15ఎ<br>19:15బి<br>19:15సి<br>19:15ఎ | యేసు మరణమునకు తీర్పు తీర్చబడెను 19:12-16ఎ |
| యేసు యొక్క సిలువ మరణము 19:16-22 | సిలువ మీద రాజు 19:17-24 | 19:16బి-25ఎ | యేసు సిలువ వేయబడెను 19:16బి-21<br>19:22 | సిలువ మరణము 19:16బి-22 |
| 19:23-27 | ఇదిగో నీ తల్లి 19:25-27 | 19:25బి-27 | 19:23-24<br>19:25-26<br>19:27 | యేసు వస్త్రము పంచుకొనిరి 19:23-24<br>యేసు మరియు ఆయన తల్లి 19:25-27 |
| యేసు మరణము 19:28-30 | సమప్తమైనది 19:28-30 | 19:28-30 | యేసు మరణము 19:28<br>19:29-30ఎ<br>19:30బి | యేసు మరణము 19:28<br>19:29-30 |

| | | | | |
|---|---|---|---|---|
| యేసు ప్రక్కలో భళ్ళెములో పొడుచుట 19:31-37 యేసు సమాధి చేయబడుట 19:38-42 | యేసు ప్రక్కలో భళ్ళెములో పొడుచుట 19:31-37 యేసు సమాధిలో యేసును పాతిపెట్టుట 19:38-42 | 19:31-37 19:38-42 | యేసు ప్రక్కలో భళ్ళెములో పొడుచుట 19:31-37 యేసు సమాధి చేయబడుట 19:38-42 | యేసు ప్రక్కలో భళ్ళెములో పొడుచుట 19:31-37 సమాధి చేయబడుట 19:38-42 |

**పఠనా చక్రము మూడు (పే.8 చూడుము)**

పేరాగ్రాఫ్ పరిధిలో అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుట.

ఇది అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైబిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు.

ఒకే పర్యాయములో అధ్యాయము మొత్తము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను ఐదు ఆధునిక తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగాలుగా విభజంచుట తెలుసుకొనుటకు ఆధారమైయున్నది. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నాది.

1. పేరాగ్రాఫ్ ఒకటి
2. పేరాగ్రాఫ్ రెండు
3. పేరాగ్రాఫ్ మూడు
4. మొదలగునవి

**వాక్యము మరియు పదముల ద్యానము.**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 19:1-7.**

**1.అప్పుడు పిలాతు యేసును పట్టుకొని ఆయనను కొరడాలతో కొట్టించెను.। 2.సైనికులు ముండ్లతో కిరీటమును అల్లి ఆయన తలమీద పెట్టి.। 3.ఊదారంగు వస్త్రము ఆయనకు తొడిగించి ఆయన యొద్దకు వచ్చి-యూదుల రాజా, శుభమని, చెప్పి ఆయనను అరచేతులతో కొట్టిరి.। 4.పిలాతు మరల వెలుపలికి వచ్చి-ఇదిగో ఈయనయందు ఏ దోషమును నాకు కనబడలేదని మీకు తెలియునట్లు ఈయనను మీ యొద్దకు వెలుపలికి తీసుకొని వచ్చుచున్నానని వారితో అనెను.। 5.ఆ ముండ్లకిరీటము, ఊదారంగు వస్త్రమును ధరించినవాడై, యేసు వెలుపలకి రాగా పిలాతు-ఇదిగో ఈ మనుష్యుడు అని వారితో చెప్పెను.। 6.ప్రధానయాజకులను బంట్రౌతులును ఆయనను చూచి-సిలువ వేయుము సిలువవేయుము అని కేకలువేయగా పిలాతు-ఆయనయందు ఏ దోషమును నాకు కనబడలేదు గనుక మీరే ఆయనను తీసికొనిపోయి సిలువవేయుడని వారితో చెప్పెను. 7.అందుకు యూదులు-మాకొక నియమము కలదు; తాను దేవుని కుమారుడని ఇతడు చెప్పుకొనెను గనుక ఆ నియముచొప్పున ఇతడు చావవలెనని అతనితో చెప్పిరి.**

**19:1 "పిలాతు యేసును పట్టుకొని ఆయనను కొరడాలతో కొట్టించెను"** కొరడాలతో కొట్టించే కారణము

అస్పష్టము సిలువవేయుట నిర్ణయింపబడిన వారందురు కోరడాలతో కొట్టబడుదురు. ఇది క్రూరమైన అనుభవము. దాని వలన అనేకమంది ఖైదీలు మరణించియున్నారు. అయినప్పటికినీ , ఈ సందర్భములో పిలాతు యేసును కొరడాలతో కొట్టించుట ద్వారా, అభిమానము సంపాదించి ఆయనను విడుదల చేయుటకు అవకాశమును సంపాదించుటకు చూచుచున్నాడు.(లూకా 23:16,22; యోహాను 19:12) ఇది యెష 53:5 యొక్క ప్రవచన నెరవేర్పుకావచ్చును.

రోమీయులు కొరడాలతో కొట్టించడం అనేది భయానక కార్యము రోమియులు కాని వారి కొరకు అలాంటి క్రూరమైన శిక్షను అమలు చేస్తారు. ఒక కోన ఎముకములు లేక లోహపు కడ్డితో కట్టుబడియుండి. (ఒక వ్యక్తి) ఒక కొయ్యకు మనిషిని చేతులు క్రిందికి వుంచునట్లుగా కట్టి కొట్టుటకు ఆ కొరడాను వాడుదురు. ఎన్ని దెబ్బలు కొట్టునది చెప్పబడలేదు. ఇది ప్రతిసారి సిలువవేయుటకు ముందు జరుగును (111:36)

**19:2 "సైనికులు ముండ్లతో కిరిటమును అల్లి ఆయన తలమీద పెట్టిరి"** ముండ్లు తలలో గ్రుచ్చుకొనునట్లు కిరీటమును పెట్టి ఈ విధంగా హింసిచుట ఆచారముగా భావించుదురు. సతతహరిత వృక్షము యొక్క ఆకులతో చేయబడిన కిరీటము ధరించేసి రాజులకు రాజు అని అపహాసము చేయుట మరియొక పద్ధతి (మత్త 27:27,31 మార్కు 15:15-20). కిరీటమునకు వాడబడిన గ్రీకు పదము (సైపనోస్).

**"ఊదారంగు వస్త్రము ఆయనకు తోడిగించి"** ఊదారంగు గొప్పతనమునకు సూచన, దానిమిదనున్న రంగుల పూత చాలా ఖరీదయినది, ఇది నత్తజాతికి చెందిన కణము నుండి తయారుచేయబడినది. నారింజరంగుతో కలిసిన ఎరుపు రంగు రోమా అధికారుల వస్త్రముల యొక్క రంగు. ఈ ఎరుపు రంగు పూత ఓక్‌చెట్టు మీద కనబడిన కీటకము యొక్క పొలుసు నుండి తయారు చేయబడింది. ఈ వస్త్రము గొప్ప గౌరమునకు సూచనకమైన ఊదారంగు రాజు వస్త్రమునకు ఉదాహరణ గాని నిజానికి ఇది ఇంచుమించు రోమా అధికారి యొక్క రంగు వస్త్రము వెలిసిపోయిన అయివుండవచ్చును. (మత్త 27:18)

**19:3 ఎన్.ఎ.ఎస్.బి " ఆయన యొద్దకు వచ్చి చెప్పనారంభించెను"**
**ఎన్.కె.జె.వి " అప్పుడు వారు చెప్పిరి"**
**ఎన్.ఆర్.ఎస్.వి "వారు ఆయనయొద్దకు వచ్చుచూ చెప్పుచూయుండిరి"**
**టి.ఇ.వి "ఆయన యొద్దకు వచ్చి చెప్పిరి"**
**ఎన్.జె.బి "వారు ఆయన యొద్దకు వచ్చుచూ, చెప్పుచూ ఉండిరి"**

ఇది అసంపూర్ణక్రియా కాలములు. ఖచ్చితంగా సైనికులు ఒకదాని తరువాత ఒకటి చేసియుండిరి. ఈ అపహస్యము అనేది యూదులకు చాలా సాధారణమైన వ్యంగ్యము, కాని యేసు విషయములో అది ప్రత్యేకం. పిలాతు యేసుకు ఈలాగుచేయుట అతని విషయంలో ప్రజల అభిమానం పొందవచ్చునని బహుశా అనుకొనియుండవచ్చు, గాని అది జరుగలేదు.

**"ముఖము మీద ఆయనను కొట్టిరి"** ఈ మాట అసలు భావము "కర్రతో కోట్టడము" కాని ఇది అరచేతులతో కోట్టుటకు సాధారణముగా వాడబడినది.ఇది అపహస్యము చేయుటకై చేతులతో వందనమును చేయుటకు అయివుండవచ్చును గాని అంతకంటే క్రూరంగా ముఖము మీద కొట్టడంగా కనబడుతుంది.

**19:4 ఎన్.ఎ.ఎస్.బి " నేను ఆయనయందు ఏ తప్పిదమును కనుగొనలేదు"**
**ఎన్.కె.జె.వి "నేను ఆయనయందు ఏ పొరపాటును కనుగొనలేదు"**
**ఎన్.ఆర్.ఎస్.వి "నేను ఆయనయందు ఏ నేరము కనుగొనలేదు"**
**టి.ఇ.వి "ఆయనను శిక్షించుటకు నేను ఏ కారణమును కనుగొనలేదు"**

**ఎన్.జె.బి "నేను ఆయనయందు ఏ నేరము కనుగొనలేదు"**
రోమా ప్రభుత్వమును గాని లేక అధికారులకు గాని క్రైస్తవ్యము వ్యతిరేకము కాదు అని చూపించుట ఒకటి యోహాను ఉద్దేశములలో పిలాతు యేసును విడుదలచేయుటకు అనేకసార్లు ప్రయత్నించినట్లు యోహాను వ్రాయుచున్నాడు.(18:38; 19:6,12)

**19:5** యేసు 1.అపహస్యము చేయబడిన రాజుగా వస్త్రములు ధరించియున్నాడు 2.చాలా తీవ్రముగా కొట్టుట పిలాతు చూపుటకును, యూదు నాయకుల తిరుగుబాటుకు చెందిన ఉపన్యాసము యొక్క స్వభావము యొక్క తీవ్రతను చూపుటకును పూసుకొనియున్నాడు. యోహానుకైతే జెకర్య 6:12ను చూపుటకైయుండవచ్చు.

**19:6 "వారు సిలువ వేయుము, సిలువ వేయుము అని కేకలు వేసిరి"** ద్వితీయో 21:23 యొక్క శాపము ఫలవంతముగా వచ్చునట్లు యూదు నాయకులు యేసును సిలువ వేయబడునట్లుగా కోరికొనిరి. దేవుని మెస్సియా అయిన నజరేయుడైన యేసుని గూర్చి గొప్ప పౌలు సందేహములు కలిగియుండుటకు ఇది ఒక కారణము కావచ్చును. గలతీ 3:13 నుండి యేసు మన యొక్క శాపమును సిలువ మీద భరించియున్నాడని మనము నేర్చుకుంటున్నాము. (కొల 2:14).

**"ఆయన యందు నేను ఏ తప్పిదములను కనుగొనలేదు"** పిలాతు దీనిని ముమ్మారు చెప్పుచున్నాడు (18:38; 19:4)

**19:7 "తాను దేవుని కుమారుడునని ఇతడు చెప్పెనుగనుక అతడు చావవలెను"** యేసు దేవునితో నుండిన వాడనని ఆయన కుమారునని ప్రకటించుకొనుడు. యేసు మాటలు విని, వాటి భావాన్ని గ్రహించి సందేహము లేదు, తాను దైవమని చెప్పుచున్నాడని గ్రహించిరి. యేసును వ్యతిరేఖముగా చేసిన తీర్పు దేవదూషణమ్. (మత్త 20:6,65).ఈ దేవదూషణకు రాళ్ళతో కొట్టబడవలెను (లేవి 24:16) .

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 19:8-12.**

**8.పిలాతు ఆ మాట విని మరి యెక్కువగా భయపడి, తిరిగి అధికారమందిరములో ప్రవేశించి.। 9.నీవెక్కడినుండి వచ్చితివని యేసును అడిగెను; అయితే యేసు అతనికి ఏ ఉత్తరము ఇయ్యలేదు.। 10.గనుక పిలాతు-నాతో మాటలాడవా ? నిన్ను విడుదల చేయుటకు నాకు అధికారము కలదనియు,నిన్ను సిలువవేయుటకు నాకు అధికారము కలదనియు నీ వెరుగవా? అని ఆయనతో అనెను.। 11.అందుకు యేసు-పై నుండి నీకు ఇయ్యబడి యుంటేనే తప్ప నా మీద నీకు ఏ అధికారమును ఉండదు; అందుచేత నన్ను నీకు అప్పగించినవారికి ఎక్కువ పాపముకలదనెను.। 12.ఈ మాటను బట్టి పిలాతు ఆయనను విడుదల చేయుటకు యత్నముచేసేను గాని యూదులు-నీవు ఇతని విడుదల చేసితివా కైసరునకు స్నేహితుడవు కావు; తాను రాజునని చెప్పుకొను ప్రతివాడును కైసరునకు విరోధముగా మాటలాడుచున్నవాడే అని కేకలు వేసిరి.**

**19:8 "పిలాతు ఆ మాట విని మరియెక్కువగా భయపడెను"** పిలాతు భార్య ఇది వరకే యేసుని గూర్చి ఆయనను హెచ్చరించెను (మత్త 27:19) ఇప్పుడు యూదులనాయకులు అతడు దేవుని కుమారుడని ఆయన చెప్పకొనుచున్నాడని రూఢిపర్చిరి. పిలాతు విపరీతమైన భక్తిపరుడు. గ్రీకు దేవుళ్ళు మరియు రోమా దేవుళ్ళు మానవరూపములో మానవాళిని దర్శించుటకు రావడము సర్వసాధారణము.

**19:9** యేసు జవాబును పిలాతు జ్ఞాపకముంచుకొనియుండెను (18:37) కొందరు దీనిని యెష 53:7 యొక్క నెరవేర్పుగా తలంచిరి.

**19:10 "నిన్ను సిలువ వేయుటకు నాకు అధికారము కలదనిచెప్పెను"** పిలాతుకు శిక్ష విదించుటకును, రద్దు చేయుటకును తనకు అధికారము అతనికి కలదని నిశ్చయపరచుచున్నాడు. అయిననూ జనులు కేకలు

వేయుటను బట్టి అతడు వారి యిష్టము చేయుటకు తీర్మానించుకొనెను.

**19:11 "పై నుండి నీకు అధికారము ఇయ్యబడితేనేగాని నా మీద నీకు అధికారములేదు"** ఇది రెండవ తరగతి షరతులతో కూడిన వాక్యము, వాస్తవమునకు భిన్నమైనది అని పిలువబడుతుంది. యేసు పిలాతు వలన భయభ్రాంతులకు గురికాలేదు. ఆయనకు తెలుసు ఆయనెవరో, ఎందుకు వచ్చియున్నాడో. మానవ అధికారమంతటి వెనుక దేవుడున్నాడని బైబిలు నిశ్చయపరచుచున్నది. (రోమా 13:1-7)

**"నన్ను నీకు అప్పగించిన వానికి గొప్ప పాపము కలదని చెప్పెను"** ఇది మొదటి చదువుచున్నప్పుడు యూదా ఇస్కరియోతును సూచించుచున్నట్లు కన్పించును. (6:64,71; 13:11) కాని అనేకమంది వాఖ్యనకర్తలు నమ్ముచున్నదేమంటే, యేసునురోమియులకు అధికారపూర్వకముగా అప్పగించిన కయపను గూర్చి అని నమ్ముచున్నారు. మొత్తానికి ఇది 1.యూదా నాయకులను లేక 2. యూదా ప్రజలను సూచించుచున్నట్లు గ్రహించవచ్చు.

**19:12 "పిలాతు ఆయనను విడుదల చేయుటకు ప్రయత్నము చేసెను"** ఇది అసంపూర్ణ క్రియాకాలము, అనగా గతకాలములో జరిగిన పని మరలా జరుగుచున్నది అని అర్ధము. అతడు పర్యాయములు ప్రయత్నించెను.

**"నీవు ఈ మనుష్యుని విడుదల చేసినయెడల, నీవు కైసరుకు స్నేహితుడవుకావు"** ఇది మూడవతరగతి షరతులతో కూడిన వాక్యము అనగా బలమైన కార్యము. అనగా అతని పైనున్న రోమా అధికారులకు, ఆయన యేసుకి వారికిష్టమైనట్టు మరణశిక్ష విధించకపోయినట్లయితే యూదుల నాయకులు పిలాతుకు విరోధముగా పిర్యాదు చేయుటకు సిద్ధముగానున్నారు. 'కైసరుకు స్నేహితుడు" అనే పదము రోమా చక్రవర్తికి చెందిన బిరుదు గౌరవసూచకమైనదై గూర్తించదగిన పదము.(ఔగుస్తు లేక వెస్పాసియన్ వారితో మొదలైంది).

కైసరు అనుపదము రోమాచక్రవర్తి బిరుదు. జూలియస్ సీజర్ నుండి వచ్చి అగస్టిన్ ద్వారా ఆచరించబడింది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 19:13-16.**

**13.పిలాతు ఈ మాటలు విని, యేసును బయటికి తీసుకొనివచ్చి, రాళ్ళు పరచిన స్థలమందు న్యాయపీఠముమీద కూర్చుండెను. హెబ్రీ భాషలో ఆ స్థలమునకు గబ్బతా అని పేరు.। 14.అ దినము పస్కాను సిద్ధపరచు దినము; అప్పుడు ఉదయము ఆరుఘంటలు కావచ్చెను. అతడు-ఇదిగో మీ రాజు అని యూదులతో చెప్పగా.। 15.అందుకు వారు-ఇతనిని సంహరించుము, సంహరించుము, అని కేకలు వేసిరి. పిలాతు-మీ రాజును సిలువవేయుదునా? అని వారిని అడుగగా ప్రధానయాజకులు-కైసరు తప్పమాకు వేరొక రాజు లేడనిరి.। 16.అప్పుడు సిలువవేయబడుటకై అతడాయనను వారికి అప్పగించెను.**

**19:13** పిలాతు ఈ మాటలు విని, యేసుని బయటకు తీసుకొని వచ్చి రాళ్ళు పరచిన స్థలమందు న్యాయపీఠము మీద కూర్చుండెను. తీర్పు తీర్చు ఆసనము మీద కూర్చున్న వాడు ఎవరు అను విషయము అనిశ్చయము విలియమ్స్ మరియు గుడ్స్పీడ్ తర్జుమాలు అని నిశ్చయపరుచున్నవి, తనకు తానుగా అసహ్యస్యముగా యూదులు రాజుగా కూర్చునియున్నాడు. ఏది ఏమైనప్పటికినీ యేసుకు న్యాయ తీర్పు చేయు పిలాతు ఆసనము మీద కూర్చుండెనని ఈ సందర్భము చెప్పుచున్నది.

**ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి**

**ఎన్.జె.బి "హెబ్రీలో ఆ స్థలమును "గబ్బతా" అని పిలుచుదురు"**

**ఎన్.ఆర్.ఎస్.వి "రాతితో పరచిన స్థలము, లేక హెబ్రీలో "గబ్బతా" అని పిలుతురు"**

**టి.ఇ.వి "రాతితో పరచిన స్థలము దాని హెబ్రీలో "గబ్బతా" అని అంటారు"**

**హెబ్రీ అరామిక్ పదములు మరియు, వాటి నిర్వచనములు యోహాను తన ప్రేక్షకులు అన్యులని**

**చూపించుచున్నాడు (17 వచనం) రాతి స్థలము రోమియుల యొక్క న్యాయస్థానము. అరామిక్ పదము "గబ్బతా" అనగా రాళ్ళతో ఎత్తుగా కట్టిన ప్లాట్‌పామ్ అని అర్థము.**

**19:14 "అది పస్కాను సిద్ధపరచుదినము"** అక్కడ సైనాప్టిక్ సువార్తలు ఇచ్చిన కాలమునకును యోహాను చెప్పిన సమయమునకు మధ్య స్పష్టమైన వైరుధ్యము కలదు. యేసు తను బందించబడుటకు ముందే పస్కా భోజనము ఆచరించెను అని సమదృక్పద సువార్తికుల ఉద్దేశ్యం (మార్కు 15:42) అయితే యోహానులో పండుగకు ముందు దినమున సిద్ధపరచుదినమందు భోజనము తీసుకొన్నట్లువ్రాయబడింది 18:28లో నోటు చూడుము.

**"అది ఇంచుమించు ఆరవగంట"** యేసు వృత్తాంతము శ్రమలు పిలాతు ముందు మరియు ఆయన సిలువ వేయబడుట.

| | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|
| పిలాతు తీర్పు | -- | -- | -- | 6వ గంట 19:14 |
| సిలువ వేయుట | -- | 3వ గంట 15:25 | -- | -- |
| ఆకాశము చీకటి కమ్ముట | 6వ,9వ గంట 27:45 | 6వ,9వ గంట 15:33 | 6వ గంట 23:44 | -- |
| యేసు కేక వేయుట | 9వ గంట 27:46 | 9వ గంట 15:34 | -- | -- |

కాలమానం నిర్ణయించుటకు సరిపోల్చునప్పుడు, రెండు వివరణలు వచ్చుటకు అవకాశము ఉన్నది 1.అవి అన్ని ఒకటే యోహాను రోమియులు కాలమానము వాడినాడు. 12.00ఎ.ఎమ్ నుండి లెక్కించినాడు, (జెలియసన్.అర్చవ్ ఎన్‌సైక్లోపిడియా ఆఫ్ బైబిలు డిఫికల్టీక్, 364) మరియు ఇతర సువార్తికులు యూదుల సమయమును వాడుచున్నారు, 6.00ఎ.ఎమ్ నుండి లెక్కించుచున్నారు. 2.యోహాను రెండవ దానిని యేసు సిలువవేయబడు నిశ్చయపరుచుచున్నాడు అది సైనాప్టిక్ సువార్తలకు యోహానుకు మధ్య భేదములకు మరియొక ఉదాహరణ. ఇది యోహాను 1:39 మరియు 4:6 నుండి చూస్తే అతడు రోమా కాలమానముకాదు యూదులకాలమానమునే వాడినట్లుగా కనబడుతుంది. (మిస్టర్.విన్సట్, వర్డ్ స్టూడియోస్ 403)

కాలమాన నిర్ధారణలు అన్ని సువార్తలలో ఒక చిహ్నముగా ఉండి ఇది అన్నియు 1.దేవాలయములో బల్యర్పణ యొక్క సమయం (9ఎ.ఎమ్ మరియు 3పి.ఎమ్, అ.పో 2:15; 3:1) మరియు 2.నిస్సాను 14దినమున మధ్యాహనము తరువాత పస్కా గొర్రెపిల్ల చంపుట ఆచారసంబంధమైన సమయము, బైబిలు పురాతనమైన తూర్పు ప్రాంతపు గ్రంథముగా నుండి, ప్రాశ్చాత్యం ఆధునిక రచనల వలె వృత్తాంతముల మీద దృష్టి పెట్టలేదు.

**"ఇదిగో మీరాజు"** 5వ వచనము వలె జెకర్యా 6:12కు, ఈ మాట జెకర్యా 9:9కు ఉదాహరణ కావచ్చును.

**19:15 "సంహరించుము ఇతనిని సంహరించుము సిలువవేయుము"** ఈ మాట మూడు భవిష్యత్ సంభావనా ఆదేశములు కలిగియున్నది. "సిలువవేయుము" అనుమాటకు "లేపుట" లేక "హెచ్చించుట" అని.భావము ఇది యోహాను యొక్క రెండు అర్థాములు నిచ్చేమాటలు (3:14; 8:28; 12:32).

**"ప్రధాన యాజకులు కైసరు తప్ప మాకు రాజులేడు అని చెప్పెను"** వ్యంగ్యము విభ్రాంతిగా మారిపోయింది. ఈ యూదు నాయకులు దేవదూషణ విషయంలో, యేసు మీదనేరారోపణ చేసే విషయముతోనే వారున్నారు. పా.నిలో దేవుడే తన ప్రజలకు రాజు (1 సమూ 8)

**"వారిని"** మత్త 27:26-27 మరియు మార్కు 15:15-16లోని సర్వనామము రోమా సైనికులకు సూచించుచున్నది. యోహానులో పిలాతు యేసును యూదా నాయకుల మరియు గుంపు యొక్క ఇష్ట ప్రకారముగా వారికి అప్పగించియున్నాడు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 19:17-22.**

**17.వారు యేసును తీసికొనిపోయిరి. ఆయన తన సిలువను మోసికొని కపాలస్థలమను చోటికి వెళ్లెను. హెబ్రీ భాషలో దానికి గొల్గొతా అని పేరు.। 18.అక్కడ ఈ వైపున ఒకనిని ఆ వైపున ఒకనిని మధ్యను యేసును ఉంచి ఆయనతో కూడా ఇద్దరిని సిలువవేసిరి.। 19.మరియు పిలాతు-యూదులరాజైన నజరేయుడగు యేసు అను పైవిలాసము వ్రాయించి సిలువమిద పెట్టించెను.। 20.యేసు సిలువ వేయబడిన స్థలము పట్టణమునకు సమీపమైయుండెను, అది హెబ్రీ గ్రీకు రోమా భాషలలో వ్రాయబడెను యూదులలో అనేకులు దానిని చదివిరి.। 21.నేను యూదుల రాజునని వాడు చెప్పినట్టు వ్రాయుము గాని-యూదులరాజు అని వ్రాయువద్దని యూదుల ప్రధాన యాజకులు పిలాతుతో చెప్పగా.। 22.పిలాతు-నేను వ్రాసినదేమో వ్రాసితినని.**

**19:17 "తన సిలువను యెత్తికొని"** పాలస్తినాలో మొదటి శతాబ్దములో సిలువ అకారము అనిశ్చయము. ఇది ఒకవేళ 1 లేక 2 లేక ఆ కారములో ఉండయుండవచ్చును కొన్నిసార్లు కొంతమంది ఖైదీలను ఉరికంబము పై సిలువ వేసేవారు. ఏ విధమైన ఆకారమైతేనేమి శిక్షకు గుర్రైనఖైది, దండించబడి, సిలువవేయు స్థలమునకు క్రలో కొంత భాగమును మోసికొని వెళ్ళవలయును (మత్త 27:22; మార్కు 15:21; లూకా 14:27; 23:26)

**"కపాలమనబడు స్థలము, హెబ్రీ భాషలో, గోల్గొత"** ఈ మాటకు సరియైన అర్ధము తెలియదు, హెబ్రీ అరామిక్ పదములు పూర్తిగా కపాలము వలె కనబడుకోండను సూచించలేదు, గాని యెరుషలేములోనికి ఒక పొడుగుగా వుండునట్లుగా బోడిగానుండేటటువంటి కొండను సూచించుచున్నది. రోమియులు తిరిగిబాటును భయంకరంగా ఆటంకపరచి సిలువ వేసియున్నారు. ఆధునిక భూగర్భశాస్త్రజ్ఞులు పురాతన పట్టణము యొక్క గోడల సరియైన ప్రదేశము తెలియడములేదు. యేసు పట్టణము యొక్క గోడల వెలుపల చంపబడినాడు.

**19:18 "అక్కడ వారు ఆయనను సిలువ వేసిరి"** సువార్తలలో ఏదియు రోమియులు యొక్క సిలువ శ్రమలు యొక్క భౌతిక వివరములు లోనికి వెళ్ళలేదు. రోమియులు కార్తేగ్నియన్స్ నుండి దీనిని తెలుసుకొనియున్నారు. వారు పర్షియన్లు నుండి తెలుసుకొనియున్నారు. సిలువ యొక్క ఆకారము ఇంకా తెలియదు, అది క్రూరమైన, కఠినమైన బలవంతపు మరణము (ఆక్సిజన్) ప్రాణవాయువు) రక్తంలో తగ్గిపోవుటవలన సాధారముగా సంబవించుచున్నది. దీని అర్ధమేమంటే రోమియులకు తిరుగుబాటు చేయువారికి బలవంతగా బంధించి మరణమునకు గురిచేయుటము.

**"ఇద్దరు ఇతర మనుష్యులు"** ఇది యెష 53:9 యొక్క ప్రవచనము నెరవేర్చు, మత్త 27:38; మార్కు 15:27; మరియు లూకా 23:33లో వ్రాయబడింది.

**19:19 "పిలాతు కూడా పై విలాసమువ్రాసెను"** పిలాతు ఈ బిరుదును చేతితో వ్రాసియుండవచ్చును. అది ఒకడు చెక్కమీద వ్రాసియుండవచ్చును మత్తయి దీని "నేరము మోపి" యుండుట అని చెప్పినాడు. (మత్త 27:37) మరియు మార్కు, లూకా దీనిని పై విలాసము అని చెప్పెను. (మార్కు 15:26; లూకా 23:38)

**19:20** ఇది హెబ్రీ, లాటిన్ మరియు గ్రీకులో వ్రాసియుంచెను. సువార్తలలో వివిధములైన రీతులలో "నేరము యొక్క వివరణ" అసలు మాటలు యేసు సిలువకు పై బాగాన వుంచిరి. ఇది ఆ శక్తి కరమైన విషయము.

1. మత్త 27:37-"ఇది యేసు, యూదుల రాజు"
2. మార్కు 15:26-"యూదుల యొక్క రాజు"
3. లూకా 23:38-"ఇది యూదుల రాజు"
4. యోహాను 19:19-"యేసు, నజరేయుడైన "యూదుల రాజు"

ప్రతి ఒక్కటి భిన్నమైనది, కాని ప్రాథమికంగా ఒకటే చరిత్ర వివిధ రకములైన రీతులలో ప్రస్తావించబడింది. ఇది సత్యమే. ప్రతి రచయిత తన జ్ఞాపకాలను కొంచెం భిన్నమైన రీతిలో గ్రంథస్తము చేసెను, గాని వారు ఒకే రకమైన ప్రత్యేక్ష సాక్ష్యమును వ్రాసియున్నారు.

పిలాతు యేసు సిలువ మీద ఆ బిరుదు పెట్టడము ద్వారా వారిని యూదా నాయకులకు కోపము కలిగించవలెనని అలాగు చేసియున్నాడు.

**19:22 "నేను వ్రాసినదేదో వ్రాసితిని"** ఇవి రెండుసంపూర్ణ కాలక్రియలు. అది ఏది వ్రాయబడిందో దాని యొక్క పరిపూర్ణతను, ముగింపును వివరించుచున్నది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 19:23-25.**

**23.సైనికులు యేసును సిలువవేసిన తరువాత ఆయన వస్త్రములు తీసికొని, యొక్కొక్క సైనికునికి ఒక్కొక్క భాగము వచ్చునట్లు వాటిని నాలుగు భాగములు చేసిరి. ఆయన అంగీనికూడ తీసికొని, ఆ అంగీ కుట్టులేక పైనుండి యావత్తు నేయబడినది గనుక.। 24.వారు-దానిని చింపక అది ఎవనికి వచ్చునో అని దానికోసరము చీట్లు వేయుదమని యొకరితో ఒకరు చెప్పుకొనిరి. వారు నా వస్త్రములను తమలో పంచుకొని నా అంగీకోసరము చీట్లు వేసిరి అను లేఖనము నెరవేరునట్లు ఇది జరిగెను; ఇందుకే సైనికులు ఈలాగు చేసిరి.। 25.ఆయన తల్లియు, ఆయన తల్లి సహోదరియు,క్లోపా భార్యయైన మరియయు, మగ్దలేనే మరియయు యేసు సిలువ యొద్ద నిలుచుండిరి.**

**19:23 "నాలుగు భాగములు చేసిరి సైనికునికి ఒక్కొక్క భాగము వచ్చునట్లు"** సైనికులు యేసు వస్త్రబులుకొరకు చీట్లువేసిరి. ఇది ఆయన బయటవేసుకునే వస్త్రములను మాత్రమే సూచించును. యేసు వస్త్రములు నాలుగు భాగములుగా ఏలాగు విడిదిసిరో ఖచ్చితముగా తెలియదు. ఇది ఆయన జోళ్ళు, ప్రార్థనాసమయములో వాడే పైవస్త్రము నడికట్టు మరియు విలుపలి వస్త్రములు. ఇది యేసువారి తలపాగా ధరించినారో లేదో తెలియదు. యూదులు యేసుని సంపూర్ణగా వస్త్రహీనునిగా చేయవలెనని తలంచిరి. ఇది 24 వచనంలోని ప్రస్తావించబడిన ప్రవచనం యొక్క మరియొక నెరవెర్చు (కీర్త 22:18)

**"అంగీ"** యేసు బయటవస్త్రము బహువచనము పదము ద్వారా (హిమాటియా)ను సూచించబడింది. ఆయన పొడుగాటి లోవస్త్రము. వంటిమీద ధరించేది అంగీ. వీటి మధ్యలో భేదమును మత్త 5:40లోను, లూకా 6:29లోనూ చూడగలము. దోర్కా ఈ రెండు విధములైన వస్త్రములను తయారుచేసేది. (అ.పో 9:39) మొదట శాతాబ్దపు యూదులు కొల్లాయిగుడ్డ నడికట్టు అనిపిలువమడే మరియొక్క లోపలి వస్త్రమును ఖచ్చితముగా ధరించేవారు. యేసు సంపూర్ణముగా వస్త్రములు తోలగింపబడినవాడు కాలేదు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 19:26-27.**

**26.యేసు తన తల్లియు తాను ప్రేమించిన శిష్యుడును దగ్గర నిలుచుండుట చూచి-అమ్మా, యిదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను.। 27.తరువాత శిష్యుని చూచి-యిదిగో నీ తల్లి అని చెప్పెను. ఆ గడియనుండి ఆ శిష్యుడు ఆమెను తన యింట చేర్చుకొనెను.**

**19:25 "ఆయన తల్లియు, ఆయన తల్లి సహోదరియు, క్లోపాభార్యయైన మరియయు, మగలేనే మరియయు యేసు సిలువ యొద్ద నిలుచుండిరి"** ఇక్కడ నాలుగు పేర్లు ఇవ్వబడినవా లేక మూడు పేర్లు

ఇవ్వబడినవా అని చర్చజరిగింది. ఇది ఇంచుమించు నలుగురు పేర్లు అయ్యుండవచ్చు. కారణమేమంటే ఇద్దరు సహోదరిల పేర్లు మరియు కాకపొయివుండవచ్చు. మరియ సహోదరి, సలోమి 15:40; మరియు మత్త 27:56లో ఉంది. ఇది ఒకవేళ నిజమయితే, అప్పుడు యాకోబు, యోహాను, మరియు యేసు (అన్నదమ్ములు) అక్కచెల్లిళ్ళు కుమారులు అయివుందురు. రెండవ శతాబ్దపు సాంప్రదాయము. క్లోపా యోసేపు సహోదరుడు. మగ్ధలేని మరియ యేసు 7 దయ్యములు వెళ్లిగొట్టిన వారిలో ఒకతె మరియు పునరుత్థానము తరువాత ప్రత్యేక్షమవుటకు ఆయన ఎన్నుకొనిన మొదటి స్త్రీ (20:1-2,11-18; మార్కు 16:1; లూకా 24:1-10).

**ప్రత్యేక అంశము: యేసు వెంబడించిన స్త్రీలు**

ఎ. యేసుకు, అపోస్తలులకు సహాయబడిన యేసు అనుచరులలోని స్త్రీలను గురించి మొట్టమొదటిగా లూకా 8:1-3 లో ప్రస్తావించబడింది.

1. మగ్ధలేనె అని పిలువబడిన మరియ (వ.2)
   - ఎ. మత్త 27:57,61; 28:1
   - బి. మార్కు 15:40,47; 16:1,9
   - సి. లూకా 8:2; 24:10
   - డి. యోహాను 19:25; 20:1,11,16,18
2. యోహాన్నా కూజా భార్య (హేరొదు సేవకుడు; వ3) లూకా 24:10లో నమోదు చేయబడింది.
3. సూసన్న (వ.3)
4. తమకు కలిగిన ఆస్తితో వారికి ఉపచారము చేయుచువచ్చిన అనేక ఇతర స్త్రీలు.

బి. సిలువ వేయబడిన స్థలము వద్ద కొంత మంది స్త్రీల గుంపు ఉన్నట్లు తెలియబడింది.

1. మత్తయి వ్రాసిన పేర్లు
   - ఎ. మగ్దలేనే మరియ (27:56)
   - బి. యాకోబు మరియ యేసేపు తల్లియైన మరియ (27:56)
   - సి. జెబెదయ కుమారుల తల్లియైన మరియ (27:56)
2. మార్కు వ్రాసిన పేర్లు
   - ఎ. మగ్దలేనె మరియ (15:40)
   - బి. చిన్న యాకోబు మరి యోసేపు తల్లియైన మరియ (15:40)
   - సి. సలోమి (15:40)
3. గలిలమ నుండి కొందరు స్త్రీలు ఆయనతో కూడానుండిరి. (23:49) అని లూకా చెప్పుచున్నాడు.
4. యోహాను వ్రాసిన పేర్లు
   - ఎ. యేసు తల్లియైన మరియ (19:25)
   - బి. ఆయన తల్లియైన మరియ సహోదరి (19:25)
   - సి. క్లోపా భార్యయైన మరియ (కజె క్లియోఫాస్, ఇది క్లోపాభార్య లేక క్లోపా కుమార్తె కావచ్చును).(19:25)
   - డి. మగ్ధలేనే మరియ (19:25)

సి. యేసు సమాది స్థలమును పరిశీలించినట్లు వ్రాయబడిన స్త్రీలు.

1. మత్తయి లోనివి
   - ఎ. మగ్దలేనే మరియ (27:61)
   - బి. మరియొక మరియ (27:61)

2. మార్కు లోనివి
   ఎ. మగ్దలేనే మరియ (15:47)
   బి. యేసే తల్లియై మరియ (15:47)
3. లూకా మాత్రం, "గలిలయ నుండి ఆయనతో పాటు వచ్చిన కొందరు స్త్రీలు" (23:55)
4. యోహాను సమాధిని చూచిన స్త్రీల వివరణ ఇయ్యలేదు.

డి. ఆదివారం ఉదయం కాలమున కొంతమంది స్త్రీలు సమాధి యొద్దకు వచ్చిరి.
1. మత్తయి వివరములు
   ఎ. మగ్దలేనే మరియ (28:1)
   బి. మరియొక మరియ (28:1)
2. మార్కు వివరములు
   ఎ. మగ్దలేనే మరియ (16:1)
   బి. యాకోబు తల్లియైన మరియ (16:1)
   సి. సలోమి (16:1)
3. లూకా వివరములు
   ఎ. వారు సమాధి యొద్దకు వచ్చిరి (24:1-5,24)
      1. మగ్దలేనే మరియ (24:10)
      2. యోహాను (24:10)
      3. యాకోబు తల్లియైన మరియ (24:10)
      4. యోహాను మగ్దలేనే మరియను మాత్రమే నమోదు చేసియున్నాడు.

ఇ. మేడగదిలో స్త్రీలు హాజరైనటు నమోదు చేయబడ్డారు. (అ॥కా 1:14)
1. స్త్రీలు 1:14
2. యేసు తల్లియైన మరియ (1:14)

ఎఫ్. వివిధ స్త్రీలు మధ్యవున్న వాస్తవమైన సంభాందాల బంధుత్వము వివిధ పుస్తకాలలో అస్పష్ఠంగా వున్నది. మగ్దలేనే మరియ పాత్ర ఎక్కువగా ఉన్నాదనునది స్పష్ఠం "యేసుక్రీస్తు జీవితంలో మరియు పరిచర్యలో స్త్రీలు" అనే మంచి రచన "యేసు మరియ సువార్తలు యొక్క నిఘంటువు" 1 విపి వలన ముద్రించబడిన దానిలో కనుగొనగలరు 880-886.

**19:26 యేసు ప్రేమించిన శిష్యులు** యోహాను తన సువార్తలో పేరును ప్రస్తావించలేదు. తనను గురించి తెలియజేయుటలో ఇది తన విధానమని అనేకులు తలంచారు. (13:23; 19:26; 21:7,20). వీటిలో ప్రతిదానిలో అగాపే అనుపదాన్ని ఉపయోగించియున్నాడు.కాని 20:2లో అదే వాక్యమును ఉపయోగించియున్నాడు గానీ ఫీలే అను మాటను వాడియున్నాడు యోహానులో ఇది పర్యాయపదములుగా వాడబడినవి. ఇవి రెండునూ కుమారుని యెడల దేవుని ప్రేమను సూచించుచున్నవి. 3:35 అగాపే. 5:20 ఫీలే సరిపోల్చుము.

**19:27 "ఆగడియ నుండి శిష్యుడు ఆమెను తన యింటచేర్చుకొనెను"** ఇది యోహాను వెంటనే మరియను తన యింటికి తీసుకొని వెళ్ళాడు అని దీనర్థాము కాదు. అయిననూ మత్త 27:56లో మరియు మార్కు 15:40లో ఇతర స్త్రీలతో ఆమెను నమోదు చేయలేదు అనిను వాస్తవమును ఇది వివరిస్తు ఉన్నది. ఆచారము

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 19:28-30.**

**28.అటు తరువాత సమస్తమును అప్పటికి సమాప్తమైనదని యేసు ఎరిగి, లేఖనము నెరవేరునట్లు-నేను దప్పిగొనుచున్నానెను. । 29.చిరకతో నిండియున్న యొక పాత్ర అక్కడ పెట్టియుండెను గనుక వారు ఒక స్పంజీ చిరకతో నింపి, హిస్సోపు పుడకకు తగిలించి ఆయన నోటికి అందిచ్చిరి.। 30.యేసు ఆ చిరక పుచ్చుకొని-సమాప్తమైనదని చెప్పి తల వంచి ఆత్మను అప్పగించెను.**

యోహాను చెప్పుచున్నదేమంటే మరియ యొక్క మరణపర్యంతము ఆమెను గూర్చి జాగ్రత్త వహించినట్లు, అప్పుడు ఆయన ఆసియా మైనరు ప్రాంతమునకు (ప్రత్యేకంగా ఎఫెస్సుకు) కదలి వెళ్ళినట్లు, అక్కడ ఆయన విజయవంతమైన పరిచర్య చాలా కాలము జరిగించియున్నట్లు చెప్పుచున్నది. ఇది ఎఫెస్సి పెద్దలు ఆయనను అడుగగా యోహాను వృద్ధుడుగా, యేసు యొక్క జీవితమునకు సంబంధించి తన జ్ఞాపకాలను వ్రాసియున్నాడు.

**19:28** అప్పటికి సమాప్తమైనదని యేసు ఎరిగి, లేఖనము నెరవేరునట్లు "నేను దప్పిగొనుచున్నాను" అనెను. లేఖనములలో ఈ విధంగా వ్రాయబడుట యేసు నిజంగా దప్పిగొనియూడెనా? లేక తాను చేయవలసిన పని ముగిసెను గనుక దాహమడిగెనా అను సందిగ్ధమున్నది. ఒక వేళ సాంప్రదాయ ఆలోచన తీసుకొనిన యెడల ఇది కీర్త 69:21 ని జ్ఞాపకం చేయుచుండవచ్చును.

**19:29 "చిరకతో నిండియున్న యొక పాత్ర అక్కడ పెట్టియుండెను"** ఇది చవుకబారు ద్రాక్షచిరక. ఇది సిలువ వేయబడిన వారి కొరకునూ, సైనికుల కొరకునూ అయివుండును. వారు సిలువలో ఎక్కువసేపు ఉండగలిగేటటు కొద్ది ద్రవపదార్థమును యిచ్చియుండవచ్చును.

**"చేదు చిరక"** అక్షరార్థముగా ఇది "ద్రాక్ష చిరక" ఇది పేద వారికిచ్చు పానియము యేసు మత్తు పానీయమైన ద్రాక్షరసమును యేరూషలేము స్త్రీలు ఆయనకిచ్చినప్పుడు ఆయన త్రాగలేదు గమనించుడి (మార్కు 15:23; మత్త 27:34) ఆయన ఈ పానీయమును అంగీకరించుట బహుశా కీర్త 22:15 నెరవేరుటకే. ఆయన మాట్లాడలేనంతగా తడి ఆరిపోయినాడు మరియు ఆయనకు చెప్పుటకు మరియొక విషయము మిగిలి ఉన్నది.

**"హిస్సోపుకొన"** కొందరు దీనిని పస్కాలో ఆచారముగా వాబడు ప్రత్యేకమైన మొక్కగా చూచున్నారు. (నిర్గ 12:22) ఇతరులు నమ్మేదేమంటే  పురాతన కాలపుశాస్త్రులకు సంబంధించిన పదముల యొక్క కలిపిచెరుపుటటకు అక్కడవుంది అని నమ్ముచున్నారు అయితే అసలైన అర్థము "ఈటె", జావెలిన్ లేక పొడుగాటి కర్ర (ఎన్.ఇ.బి, కాని అర్.ఇ.బి హిస్సోపు) మత్త 27:48 మరియు మార్కు 15:36 పొడగాటి "రెల్లు" అనివుంది

ఇక్కడ చాలామంది శాస్త్రుల యొక్క పదముల మార్పు అనుటకు కారణమేమనగా, హిస్సోపు మొక్కకు పొడుగాటి కాడవుండదు (2 నుండి 4 అడుగులు పొడుగు మాత్రమే), కాని మనం గుర్తుంచుకొవాల్సిన విషయం సిలువలు భూమికి ఎంతో ఎత్తుగా వుండవు. మన ఆచారపరమైన సిలువ (పొడవు) గూర్చిన బొమ్మలు 3:14ను అపార్థము చేసుకొనుట వలననైయుండవచ్చును. యేసు వారి పాదములు భూమి నుండి అడుగు లేక రెండు అడుగులు ఎత్తులో వుండియుండివచ్చు.

**19:30 "సమాప్తమాయెను"** ఇది పరఫెక్ట్ పాసివ్ ఇండికేటివ్ అతడు ఈలాగున బిగ్గరగా కేక వేసెను అని సమదృక్పద సువార్తల ద్వారా మనము తెలుసుకొనుచున్నాము (మార్కు 15:37; లూకా 23:46; మత్త 27:50) ఇది విమోచన కార్యము ముగియుటను సూచించుచున్నది. ఈ పదము యొక్క రూపము (టెలోస్) ఐగుప్త పప్పరిలో వాణిజ్యపరమైన "పూర్తిగా చెల్లించబడినది" అని చెప్పుటకు వాడే పదము.

**"అతడు తలవంచి తన  ఆత్మను అప్పగించుకొనెను"** "తలను వంచి" అనే మాట నిద్రకుప క్రమించెను అనే మాటకు చెందిన బాషీయము మరణము ఆయనకు నిశబ్దసమయము, మరణములోని అంతార్థము ఒక వ్యక్తి యొక్క ఆత్మ భౌతిక శరీరము నుండి వేరుపడుటయైయున్నది. ఇది చూస్తుంటే విశ్వాసులకు మరణము మరియు

ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 19:31-37.

**31.ఆ దినము సిద్ధపరచు దినము; మరునటి విశ్రాంతి దినము మహాదినము గనుక ఆ దేహములు విశ్రాంతి దినమున సిలువ మీద ఉండకుండునట్లు, వారి కాళ్లు విరుగగొట్టించి వారిని తీసివేయుంచుమని యూదులు పిలాతును అడిగిరి.। 32.కాబట్టి సైనికులు వచ్చి ఆయనతో కూడా సిలువవేయబడిన మొదటివాని కాళ్లను రెండవవాని కాళ్ల విరుగగొట్టిరి.। 33.వారు యేసునొద్దకు వచ్చి, అంతకు ముందే ఆయన మృతిపొంది యుండుట చూచి ఆయన కాళ్లు విరుగగొట్టలేదు గాని.। 34.సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను, వెంటనే రక్తమును నీళ్లును కారెను.। 35.ఇది చూచినవాడు సాక్ష్యమిచ్చుచున్నాడు; అతని సాక్ష్యము సత్యమే. మీరు నమ్మునట్లు అతడు సత్యము చెప్పుచున్నాడని ఆయనెరుగును.। 36. అతని యెముకలలో ఒక టైనను విరువబడదు అను లేఖనము నెరవేరునట్లు ఇవి జరిగెను.। 37.మరియు తాము-పొడిచినవానితట్టు చూతురు అని మరియొక లేఖనము చెప్పుచున్నది.**

పునారుత్థాన దినమునకు మధ్య శరీరము నుండి ప్రాణం వేరై యుండే స్థితిగా ఉన్నది (2కొరి 5:1; 1థెస్స 4:13-18) మార్కు 15:37 మరియు లూకా 23:46లో "అతడు తన చివరి శ్వాసను విడిచెను" అని ఉన్నవి. "ఆత్మకు" "ప్రాణమునకు" అదే మాట హెబ్రీ భాషలో ఒకే మాట వాడబడినది. అతని చివరి శ్వాస, అతని శరీరము నుండి ఆత్మ విడిచినట్లు ఉద్దేశించబడినది. (ఆది 2:7)

**19:31 "సబ్బాతు దినము వరకు శరీరములు సిలువ మీద వుంచలేదు"** యూదులు మృత శరీరమును గూర్చిన ప్రత్యేక ఆలోచన కలిగియుందురు అది భూమిని కలుషితము చేయునని తలంపు కలిగియుంటారు. (ద్వితీ 21:23) ప్రత్యేకంగా పస్కా పండుగ యొక్క పవిత్ర సబాతు దినమందు.

**"విశ్రాంతి దినము మహాదినము"** ఇది రెండు విధానములగా వివరింపబడింది. (1) పస్కా భోజనము మరియు సబ్బాతు ఈ ప్రత్యేక సంవత్సరమున కలిసియున్నది (యూదులు లూనార్ కేలెండర్ వాడతారు) లేక (2) పులియని రొట్టెల పండుగ ఈ సంవత్సరములో సబ్బాతుతో కలిసినది. పస్కా పండుగ మరియు పులియని రొట్టెల పండుగ (నిర్గ 12) 8 దినముల పండుగగా మారింది.

**"వారి కాళ్ళు విరగగొట్టింది వారిని తీసివేయుంచుమని"** ఈ స్థితి ఇంతకు ముందు ఖచ్చితంగా సంభవించియుంటుంది. సిలువవేయబడిన వ్యక్తుల కాళ్ళను విరగగొట్టుటకు కారణమేమంటే సిలువవేయబడిన వ్యక్తి ఊపిరిని పీల్చుకొనుటకు సహాయముగా తన కాళ్ళను పైకి లాగుకొనుటకు వీలు లేకుండునట్లు వెంటనే విరగగొట్టుదురు.

**19:33 "వారు ఆయన ఈ పాటికే మరణించెనని తెలుసుకొని, ఆయన కాళ్ళను విరగగొట్టలేదు"** ఇది కూడా నిర్గ 12:46; సంఖ్యా 9:12 మరియు కీర్త 34:20 ప్రవచనము నెరవేర్చుటకు జరిగియుండవచ్చును. సిలువ వేయబడిన ఖైదీల కాళ్ళు విరుగగొట్టుటకు కొయ్య సుత్తి, లేక గూటము వాడుదురు.

**19:34 "సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కన పొడిచెను వెంటనే రక్తమును, నీళ్ళను కారెను"** ఇది జరుగుచుండగా చూచిన వ్యక్తి సాక్ష్యము, ఆయన నిజంగా చనిపోయాడని చూపుటకు వైద్యపరమైన వివరములు మరియు అందునుబట్టి మెస్సియ్యాయైన యేసు యొక్క నిజమైన మానవత్వము నిశ్చయము చేయబడింది. యోహాను సువార్త మరియు అలాగే 1 యోహాను. క్రీస్తులోని మానవత్వాన్ని త్రోసిపుచ్చు నాస్టిసిజమ్ సిద్ధాంతము అభివృద్ధియగుచున్న దినములలో వ్రాయబడినది.

ఇతరుల దీనిని భోజనము మరియు బాప్తిస్మములకు ఉదాహరణముగా తర్జుమా చేయుటకు ప్రయత్నించినారు. కాని ఇది సాధారణమైన ఉదాహరణ.

**19:35** ఈ వచనము యోహానుచే చేయబడిన వాఖ్యానము, అతడు మాత్రమే అన్ని సంఘటనలకు (1) రాత్రి

హింసలకు (2) రోమియులు హింసకు (3) సిలువ మరణమునకు ప్రత్యేక్ష సాక్షి. యేసు మరణమునకు ఈ వ్యాఖ్యానము 20:31-31కి సమాంతరమైనది. ప్రత్యేక్ష అంశము యేసుకు సాక్ష్యములు 1:8లో చూడండి.
చివరి వాక్యభాగములో క్రియలో గ్రీకువ్రాతిప్రతిలో మార్పు కలదు. కొన్ని ప్రతులు వర్తమాన కాలము, కొన్ని ఆరోయిస్ట్ కాలమును కలిగియున్నవి. ఇది నిజముగా ఆరోయిస్ట అయిన యెడల 20:30-31లో వలె, ఇది అవిశ్వాసుల పైన దృష్టి కేంద్రీకరిస్తుంది, ఏది ఏమైనప్పటికినీ, ఇది వర్తమాన కాలమునకు చెందినదైన యెడల ఇది విశ్వాసపు అభివృద్ధికిని, కొనసాగుతు ఉండుట పైన దృష్టి పెడుతుంది. యోహాను సువార్త రెండు ఈ గుంపులను నిర్దేశించుటను చూపుచున్నది.

**19:36** ఇది నిర్గమ 12:46 సంఖ్యా 9:12 లేక కీర్తన 34:20లోని పస్కా గొర్రెపిల్లను సూచించుచుండవచ్చు. ఇది ఏ వాక్యభాగము మీద ఆధారపడుతుందో సూచించుటకు (1) చించివేయుబడెను లేక (2) విరగగొట్టబడెను. ఆయన పునదుత్థానుడై భూమి మీద ఉన్న 40 దినములు ఈ లేఖనములు తానే చూపెను.(24:27; అపోకా 1:2,3) ఆది సంఘము యొక్క బోధలు (అపో.కార్యములో) యేసు చూపించన పా.ని.ప్రవచనములు యొక్క నెరవేర్చును. ప్రతిబింబించుచున్నవి.

**19:37** ఇవి జకర్యా 12:10 నుండి ఉదహరించబడిన గొప్ప వాగ్దానములలో ఒకటైయున్నది. (1) మెస్సియ్యాయైన యేసు విశ్వాసమునకు ఒక దినమున తిరుగుదురు.(ప్రకటన 1:7) లేక (2) అనేక యూదులు ఇది వరకే విశ్వసించినవారు. అక్కడ యేసు మరణమును బట్టి వేదన చెందుతూయున్నారు.
ఇది స్పష్టముగా హెబ్రీ గ్రంథము మాసొంటిక్ వేదాభాగము నుండి ఉదహరించబడినది. ఉటంకము సువార్త రచయితల వలన సాధారణముగా ఉదాహరించబడిన సెప్పువజింట్ నుండి కాదు. సెప్టువజింట్‌లో హేళన చేయబడింది. కాని మాసొరెటిక్ చింపబడిది అనివుంది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 19:38-42.**

**38.అటుతరువాత, యూదుల భయమువలన రహస్యముగా యేసు శిష్యుడైన అరిమతయియ యోసేపు, తాను యేసు దేహమును తీసికొనిపోవుటకు పిలాతునొద్ద సెలవడిగెను. పిలాతు సెలవిచ్చెను. గనుక అతడు వచ్చి యేసు దేహమును తీసికొనిపోయెను.। 39.మొదట రాత్రివేళ ఆయన యొద్దకు వచ్చిన నీకొదేము కూడ బోళముతో కలిపిన అగరు రమారమి నూట ఏబది సేర్ల యెత్తు తెచ్చెను.। 40.అంతట వారు యేసు దేహమును ఎత్తికొనివచ్చి, యూదులు పాతిపెట్టు మర్యాదుచొప్పున ఆ సుగంధ ద్రవ్యములు దానికి పూసి నారబట్టలు చుట్టిరి.। 41.ఆయనను సిలువవేసిన స్థలములో ఒక తోట యుండెను; ఆ తోటలో ఎవడును ఎప్పుడును ఉంచబడని క్రొత్త సమాధి యొకటి యుండెను.। 42.ఆ సమాధి సమిపములో ఉండెను గనుక ఆ దినము యూదులు సిద్ధపరచు దినమైనందున వారు అందులో యేసును పెట్టిరి.**

**19:38-39 యోసేపు-నికోదేము** ఈ ఇద్దరు భాగ్యవంతులు, సన్‌హెంద్రీన్ సభలో పేరు ప్రతిష్ఠలు కలిగి యేసు యొక్క రహస్య శిష్యులుగా వుండి క్లిష్టమైన ప్రమాదకరమైన సమయములో బహిరంగమెరి.

**19:39 " బోళముతో కలిపిన అగరు రమారమి నూగ ఏబది సేర్లు యేత్తు"** ఇది మొదటి శతాబ్దపు యూదు ప్రజలు సమాధి కొరకైన వాడిన ఆచారసంబంధమైన సుగంధ ద్రవ్యములు, దాని యొక్క విలువ చాలా ఎక్కువ దీనిని అనేకులు యేసు ఒక రాజువలె సమాధి చేయబడినట్లుగా తలంచిరి (2 దినవృ 16:14) ప్రత్యేక చర్చనీయాంశము 11:2లో అభిషేకము మీద చూడండి.

**ప్రత్యేక అంశము సమాధి సుగంధ ద్రవ్యములు కార్యాలకు ఉపయోగించు**

ఎ. సాంబ్రాని, సుగంధ సువాస ఇచ్చు జిగురు వంటి పదార్థము. ఇది అరేబియన్ చెట్టునుండి లభించును.

1. ఈ సుగంధ ద్రవ్యము పా.నిలో 12 సార్లు ప్రస్తావించబడింది. చాలాసార్లు సువాసన నిచ్చే అత్తరు అని జ్ఞాన సాహిత్యము తెల్పుచున్నది.
2. ఇది శిశువైన యేసుకు మాగి వలన కానుకగా తేబడిన వాటిలో ఒకటే (మత్త 2:11)
3. ప్రత్యేక సందర్భాలలో వాడుబడుటను గుర్తు చేస్తుంది
   ఎ. పరిశుద్ధ అభిషేక తైలములో వాడుదురు (నిర్గ 30:23-25)
   బి. రాజు కొరకు కానుకగా వాడుదురు (మత్త 2:11)
   సి. యేసు శరీరమును అభిషేకించుటకు ఆయన సమాధి యొద్ద వాడిరి (యోహా 19:39) మరియు ఆ గురుతుగా యోహా 11:2లో వాడిరి) ఇది తల్ముదులో వివరించబడిన యూదులు ఆచారము ప్రకారము (బెరకోత 53ఎ)

బి. కలబంద, సువాసన నిచ్చేటి వంటి కర్ర
1. సువాసన నిచ్చే అత్తరుకు సంభందించినది (సంఖ్యా 24:6; కీర్త 45:8; సామె 7:17; పరమ 4:14)
2. లేపనము తయారుచేయుటలో భాగముగా ఐగుప్తియులు భోళముతో కలిపి ఉపయోగించేవారు.
3. నికోదము యేసు దానితో ఆయనకు అభిషేకము చేయుటకు పెద్ద మొత్తములో సమాధి యొద్దకు తెచ్చియున్నాడు యోహా 19:39) ఇది "తల్మదు"లో యూదుల ఆచార ప్రకారముగా వివరించబడింది (1.బెత్స 6ఎ)

**19:40 "అంతట వారు యేసు దేహమును ఎత్తికొని వచ్చి. సుగంధ ద్రవ్యములు దానికి పూసినారబట్టలుచుట్టిరి"** సుగంధ ద్రవ్యములు రెండు ఉపయోగముల కొరకు (1) దుర్వాసనను చంపివేయుటకు (2) నారబట్టలు సమాధి స్థలములో పట్టియుండునట్లు

**19:41 "ఇప్పుడు ఆయన సిలువ వేయబడిన స్థలములో ఇప్పుడు తోట వున్నది"** యేసేపు నీ కోదేముతో కలిసి త్వరగా పనిచేయుట అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం, యేసు మధ్యాహ్నం 3.00 గంll మరణించెను సాయంత్రం 6.00 గంllలకు సమాధిలో ఉండవలె ఇది యూదుల పస్కా పండగకు ఇది ప్రారంభము.
ఎవరు ఎప్పుడు సమాధి చేయబడిన క్రొత్త సమాధి" ఇది అస్పష్టమైన సంపూర్ణ సంభాషణ భవిషత్ కాలము. మత్తయి సువార్త 27:6 వచనము ద్వారా ఇది యేసేపు యొక్క సొంత సమాధి అని నేర్చుకున్నాము. ఇది మత్తయి 27:57లో ప్రస్తావించబడిన యెష 53:9లోని, నెరవేరిన ప్రవచనము.

**చర్చించుకోను ప్రశ్నలు:-**

ఇది ద్యానించుటకు నడిపే వ్యాఖ్యానము దానర్థము బైబిలును మీ స్వంతం అర్థముచేసు కోవడములో దానిని మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనము కలిగియున్న వెలుగులో నడవవలెను మీరు, బైబిలు, పరిశుద్ధాత్మడు అర్థము చేసుకొవడములో ప్రాముఖ్యమైనవారు. మీరు దీనిని వాఖ్యానకర్తకు ముడి పెట్టకూడదు.

**ఈ సంభాషణ ప్రశ్నలు ఈ పుస్తకపు ఈ విభాగములో పెద్ద విషయముల ద్వారా అలోచించుటకు సహాయపడేందుకు సహకరించును.**

అవి అలోచనను పట్టించేవి ఖచితముగా కాదు.
1. యేసుని సైనికులు ఎందుకు కొట్టి అపహాస్యం చేసిరి?
2. యేసుని విడించుటకు చేసిన ప్రయత్నములో పిలాతు ఎదుర్కొనిన విషయాలు ఏమిటో గుర్తించుము?
3. 15వ వచనంలో యూదుల యాజకుని యొక్క ప్రకటన ఎందుకు ఆశ్చర్యం కల్గించినది?
4. సువార్త నుండి సువార్తకు సిలువ మరణమును గూర్చిన వివరములో వ్యత్యాసము ఎందుకు ఉన్నాది.
5. ద్వితీయోపదేశ కాండము 21,23 యేసు సిలువ వేయబడుటకు ఏలాగు సంబందించియున్నవి.

# యోహాను - 20

ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి |
|---|---|---|---|---|
| యేసు పునరుత్థానము<br>20:1-10 | ఖాళీ సమాధి<br>20:1-10 | పునరుత్థానము<br>20:1-10 | ఖాళీ సమాధి<br>20:1-10 | ఖాళీ సమాధి<br>20:1-10 |
| మగ్దలేని మరియకు యేసు ప్రత్యక్షమగుట<br>20:11-18 | తిరిగిలేచిన యేసును మగ్దలేని మరియ చూచుట<br>20:11-18 | 20:11-18 | మగ్దలేని మరియకు యేసు ప్రత్యక్షమగుట<br>20:11-13ఎ<br>20:13బి<br>20:14-15ఎ<br>20:15ఎ<br>20:16ఎ<br>20:16బి<br>20:17<br>20:18 | మగ్దలేని మరియకు యేసు ప్రత్యక్షమగుట<br>20:11-18 |
| శిష్యులకు యేసు ప్రత్యక్షమగుట<br>20:19-29 | అపోస్థలులు అజ్ఞాపించబడిరి<br>20:19-29 | 20:19-23 | శిష్యులకు యేసు ప్రత్యక్షమగుట<br>20:19-23 | శిష్యులకు యేసు ప్రత్యక్షమగుట<br>20:19-23 |
| యేసు మరియు తోమా<br>20:24-29 | చూచుట మరియు నమ్ముట<br>20:24-29 | 20:24-29 | యేసు మరియు తోమా<br>20:24-25ఎ<br>20:25బి<br>20:26-27<br>20:28<br>20:29 | 20:24-29 |
| పుస్తక ఉద్దేశ్యము<br>20:30-31 | మీరు విశ్వసించునట్లు<br>20:30-31 | 20:30-31 | పుస్తక ఉద్దేశ్యము<br>20:30-31 | |

**పఠనా చక్రము మూడు (పే.8 చూడుము)**

పేరాగ్రాఫ్ పరిదిలో అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుట.

ఇది అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైవిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు.

ఒకే పర్యాయములో అధ్యాయము మొత్తము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను ఐదు ఆధునిక తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగాలుగా విభజంచుట తెలుసుకొనుటకు ఆధారమైయున్నది. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నాది.

1. పేరాగ్రాఫ్ ఒకటి
2. పేరాగ్రాఫ్ రెండు
3. పేరాగ్రాఫ్ మూడు
4. మొదలగునవి

**1-29 వచనములకు కాలనుగుణ ఆలోచనలు**

ఎ. యేసు అపోస్తులకు 14-17 అధ్యాయములో చేసిన ప్రతి వాగ్ధానము మొదటి పునరుత్థానపు ఆదివారం సాయంకాలమందు

నెరవేర్చబడినవి. 16:20లో నోటు చూడుము.

బి. పునరుత్థానము సువార్తల విషయంలో నమోదు చేయబడిన వివరములు భిన్నముగానున్నవి, కారణం (1) అవి కళ్ళారా చూచిన ప్రత్యేక్ష వివరములు (2) సంఘటనల వివరాలు నమోదు చేయుటకు సంవత్సరములు గతించిపోయినవి, మరియు (3) ప్రతి రచయిత ఎంపిక చేయబడిన గుంపునుద్దేశించి విభిన్నమైన విషయాలు నొక్కి చెప్పాడు (మత్త 28; మార్కు 16; లూకా 24)

**వాక్కము మరియు వదముల ద్యానము.**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 20:1-10.**

**1. ఆదివామున ఇంకను చీకటిగా ఉన్నప్పుడు మగ్దలేనే మరియు పెందలకడ సమాధి యొద్దకు వచ్చి, సమాధి మీద ఉండిన రాయి తీయబడియుండుచూచెను.। 2.గనుక ఆమె పరుగెత్తికొని సీమోను పేతురు నోద్దకును యేసు ప్రేమించిన ఆ మరియొక శిష్యుని యొద్దకును వచ్చి-ప్రభువును సమాధిలో నుండి యెత్తికొనిపోయిరి, ఆయనను ఎక్కడ ఉంచిరో యెరుగమని చెప్పెను.। 3.కాబట్టి పేతురును ఆ శిష్యుడును బయలుదేరి సమాధి యొద్దకు వచ్చిరి.। 4. వారిద్దరును కూడి పరుగెత్తుచుండగా, ఆ శిష్యుడు పేతురుకంటె త్వరగా పరుగైతి ముందుగా సమాధి యొద్దకు వచ్చి.। 5.వంగి నారబట్టలు పడియుండిట చూచెను గాని అతడు సమాధిలో ప్రవేశింపలేదు.। 6.అంతట సీయోను పేతురు అతని వెంబడి వచ్చి,సమాధిలో ప్రవేశించి,। 7.నారబట్టలు పడియుండుటయు, ఆయన తల రుమాలు నారబట్టల యొద్ద ఉండక వేరుగా ఒకచోట చుట్టి పెట్టి యుండుటయు చూచెను.। 8.అప్పుడు మొదట సమాధి యొద్దకు వచ్చిన ఆ శిష్యుడు లోపలకి పోయి చూచి నమ్మెను.। 9.ఆయన మృతులలో నుండి లేచుట ఆగత్యమను లేఖనము వారింకను గ్రహింపరైరి.। 10.అంతట ఆ శిష్యులు తిరిగి తమ వారి యొద్దకు వెళ్లిపోయిరి.**

**20:1 "వారము యొక్క మొదటి దినమున"** ఇది అదివారము పస్కావారములో సబ్బాతు దినము తరువాత మొదట వచ్చు పని దినము, మొదటి ఫలములు దేవాలయములో అర్పించు దినము.యేసు మృతులలో ప్రధమ ఫలము అయియున్నాడు (1కొరి 15:23) యేసు పునరుత్థానము తరువాత వచ్చు మూడు వరంని ఆదివారపు

రాత్రులు ప్రత్యేక్షమైనందున విశ్వాసులు ఆదివారము ఆరాధించుటకు కారణమైనది చేసినాడు (వ 19,26 లూకా 24:36 ఎఫ్.ఎఫ్. అపో.కా 20:7; 1కొరి 16:2)

**"మగ్దలేని మరియ"** ఈమె యేసుని అపోస్తులులను వెంబడించిన అనేక స్త్రీలలో ఈమె ఒకతె గలిలయాలో యేసు ఆమెను అనేక దయ్యముల నుండి విడిపించెను (మార్కు 16:9 మరియు లూకా 8:2) మరియు దర్శించుటకు కారణము తన సువార్తలో యోహాను ప్రస్తావించకపోయినప్పటికినీ మార్కు 16:1; మరియు లూకా 23:56 అనేక మంది స్త్రీ (వ.2) యేసు శరీరమును సుగంధ ద్రవ్యములతో అభిషేకించుటకు వేకువనే వచ్చుట నమోదు చేసిరి. స్పష్టముగా యోసేపు మరియు నికోదేము అభిషేక చేసిరో లేదో తెలియదు లేక ఇది ప్రత్యేకముగా అవసరముంది అనే ఆలోచనలేనట్లు తెలియుచున్నది.

**"ఇంకనూ చీకటి ఉండగానే"** మగ్దలేనే మరియ, ఇతరులు చీకటి యుండగానే ఇల్లు విడిచి బయలుదేరిరి కాని వారు చేరుకునే సరికి వెలుగువచ్చినట్లు (మత్త 28:1; మార్కు 16:2)

**"సమాధి మీద నుండి దొర్లింపబడియుండెను"** అక్షరార్ధముగనే అది సమాధి మీద నుండి "తీసివేయబడింది" (మత్త 28:2) ప్రత్యేక్ష సాక్ష్యము నిమిత్తము రాయి తీసివేయబడెను. యేసు బయటకు వచ్చుటకు కాదు అను విషయాన్ని గమనించండి ఆయన నూతనమైన పునరుత్థాన శరీరమునకు భూసంబంధమైన శరీరము వలె భౌతికమైన హద్దులులేనట్లు కనబడుచున్నది.

**20:2 "గనుక ఆమె పరిగెత్తి"** ఆమె ఖాళీ సమాధిని విడిచిపెట్టి, యేసు శరీరముతో అక్కడ లేడు అని యేసుని గూర్చి శిష్యులకు చెప్పుటకు త్వరగా వెళ్ళినట్లు కనబడుచున్నది (మత్త 28:5)

**"యేసు ప్రేమించిన మరియొ శిష్యుడు"** ప్రేమకు గ్రీకు పదము దీని భావము "సహోదర ప్రేమ" గ్రీకులో (300 బి.సి - ఎ.డి 300) "అగాపే"తో సమానముగా వాడబడి (4-8 మరియు 13:23) ఇక్కడ ఈ శిష్యులు పేతురుతో ఐక్యము చేయబడిన్నాడు.

**"వారు ప్రభువును ఎత్తికొని పోయిరి"** ఇది ఆరోయిస్ట యాక్టివ్ ఇండికేటివ్. సంపూర్తి చేయబడిన కార్యము. యేసు వెళ్ళిపోయానాడు. మరియ మనస్సుతో "వారు" అనగా యూదు నాయకులు, అపోస్తలుల మరియు

**20:4 "మరియొక శిష్యుడు పేతురు కంటే త్వరగా పరుగైతి ముందుగా సమాధి యొద్దకు వచ్చెను"** యోహాను ఇంచుమించు అపోస్తలులు అందరికంటే చిన్నవాడు.

**20:5 "వంగి"** ఈ కాలములోని సమాధుల ప్రవేశ ద్వారము 3 లేక 4 అడుగుల ఎత్తు మాత్రమే ఉండేది గృహలోకి వెళ్ళుటకు ఎవరైననూ వంగి వెళ్ళవలెను (వ.11)

**"లోనికి చూచి"** అక్షరార్ధముగా పరిశీలనగా చూడవలసియుంటుంది. ఇది ఉదయపుకాలపు ప్రకాశమానమైన వెలుగు మరియు చీకటితో నిండి ఉన్న సమాధి అయినందున ఆలాగు చూడవలెను.

**"నార బట్టలు అక్కడ పడియున్నవి"** ఎక్కడ మరియు ఏలాగు కట్లు పడియున్నవో గ్రీకు ప్రతులలో వ్రాయబడలేదు.దేహము దొంగిలించబడిన యెడల, కట్లు కూడా తీసికొని పోవలసి యుండును ఎందుకనగా సుగంధ ద్రవ్యములు జిగురు పదార్ధము వలె పనిచేయును.

**20:6 "సీయోను పేతురు"** సీయోను (కేఫా) హెబ్రీ (అరమీక్) పేరు, పేతురు (పెట్రాస్) యేసు వలన ఇవ్వబడిన గ్రీకు పేరు గ్రీకులలో భావము "రాయి ముక్క" లేక "నున్నగా చేయబడిన రాయి" (మత్త 16:18) ఆరామిక్ పెట్రాన్ మరియు పెట్రా మధ్యలో భేదము లేదు.

**20:7 "రూమాలు"** ముఖము వేరే గుడ్డతో చుట్టబడియుండెను (11:44) బహుశా ఈ చేతి రుమాలు (1) ముఖము మీద వేయుటకు (2) ముఖము కట్టుటకు (ఎన్.జె.బి) లేక (3) దవడన వదులుగా కట్టుటకు (టి.ఇ.వి)

**"ఒక చోట వేరుగా చుట్టి పెట్టబడెను"** ఇది మరియొక పర్ఫెక్ట్ పాసివ్ పార్టిసిపుల్. దీని భావము వాటిని చుట్టి

పెట్టుటకు ఎవరో ప్రత్యేక శ్రద్ధ తీసుకొనిరి ఇది యోహాను ఈ విషయంలో యోహాను శ్రద్ధ వహించుటకు కారణం తెలియజేయుచున్నది మరియు అతని విశ్వాసమును బయటకు లాగుతుంది.

**20:8 "అతడు చూచి నమ్మెను"** యోహాను రుజువును చూచి పునరుత్థానము నమ్మాడు (11 మరియు 19 వ)

**20:9 "వారు లేఖనములను ఎరుగక యున్నారు"** ఇది పేతురు అ.పో కార్యములలో పెంతెకోస్తు దినమందు ఉదహరించిన కీర్త 16:10ని సూచించవచ్చు. ఏలాగూననూ ఇది యెష 53:10-12కు లేక యెషయా 6:2ను సూచించగలదు. సన్ హెద్రీన్ సభ ఆయన పునరుత్థానము గూర్చి యేసు ముందుగా చెప్పిన మాట గ్రహించింది (మత్త 27:62-66) కానీ శిష్యులు గ్రహించలేదు. ఎంత విచారము.

ఈ వచనము శిష్యుల మీదికి ఆత్మ సంపూర్ణముగా రాలేదను సత్యాన్ని వేదాంతపరంగా నొక్కి చెప్పుటకు పని చేసింది. ఆత్మ ఒకసారి ఇవ్వబడిన యెడల అది యేసు మాటలు మరియు కార్యముల గ్రహించుటకు విశ్వాసులకు ఉపయోగపడును (2:22; 14:26)

**20:10 "దీని భావము"** (1) వారు తిరిగి గలిలయకు వెళ్లిరి (మత్త 20:37; 28:7,10,16; యోహా 21 గలిలయ సముద్రంలో చేపలుపట్టుట చూపుతుంది లేక (2) యోరుషలేములోని వారి ఇళ్ళకు వెళ్ళిరి. పునరుత్థానము అనుభవాలు వారు మేడ గదిలో పొందియుండిరి గనుక 2వది ఇంచుమించుగా సరియైనదైయుండవచ్చును.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 20:11-18.**

**11.అయితే మరియు సమాధి బయట నిలిచి యేడ్చు చుండెను. ఆమె ఏడ్చుచు సమాధిలో వంగి చూడగా.। 12.తెల్లని వస్త్రములు ధరించిన యిద్దరు దేవదూతలు యేసు దేహము ఉంచబడిన స్థలములో తలవైపున ఒకడును కాళ్లవైపున ఒకడును కూర్చుండుట కనబడెను.। 13.వారు-అమ్మా, యెందుకు ఏడ్చుచున్నావని ఆమెను**

అలెగ్జాండ్రినస్ (ఎ) వాటికనస్ (బి) లేక సినాటికస్ (ఎన్) లేక బైజాంటైన్ ప్రతులలో కూడా. ఇది తరుపరి మినిస్క్యుల్ ప్రతులలో కనిపిస్తుంది.(1)ms 61,16వ శతాబ్దములోని కాలమునకు చెందినది (2)ms 88,12వ శతాబ్దము కాలమునకు చెందినది, ఇది ఫుట్‌నోట్ వేరోకరి ద్వారా వ్రాయబడిది. (3)ms 629,14లేక15 శతాబ్దపు కాలమునాటిది (4)ms 635, ఇది 11వ శతాబ్దము నాటిది.వేరోకరి ద్వారా ఇది ఫుట్‌నోట్‌లో వ్రాయబడింది.త్రిత్వముని గూర్చినచర్చలలో ఈ వచనము సంఘ పితురుల వలన వ్రాయబడలేదు.లాటిన్ ప్రతుల కుటుంబము (సిక్స్టోక్లెమింటిన్)లో తప్ప మరి ఏ ప్రాచీన ప్రతిలోను ఇది వ్రాయబడలేదు. ప్రాచీన లాటీన్‌లో గానీ జెరోమ్ వలేట్‌లోగాని వ్రాయబడలేదు.క్రీ.శే. 385లో మరణించిన లాటీన్ హెరిటిక్ ప్రెస్సిలియన్ యొక్క ఒప్పందన మొదటిగా వ్రాయబడింది.

బైబిల్‌గ్రంథము "త్రిత్వము" అన్న పదమును ఉపయోగించినప్పటికి బైబిల్ గ్రంథము దైవత్వము యొక్క ముగ్గురు వ్యక్తులగురించి అనేక వాక్యభాగములు మాట్లాడుచున్నవి.

1. యేసు బాప్తిస్మములో (మత్తయి 3:16-17)
2. గొప్ప ఆజ్ఞ (మత్తయి 28:19)
3. ఆత్మను పంపుట (యోహాను 14:26)
4. పేతురు యొక్క పెంతుకొస్తు వర్తమానము (అపో.2:33-34)
5. శరీరము మరియు ఆత్మ గూర్చిన పౌలు భోద (రోమా 8:7-10)
6. ఆత్మీయ వరములను గూర్చిన పౌలు భోద (1కొరి 12:4-6)
7. పౌలు యొక్క ప్రయాణపు ప్రణాళికలు (2కొరి 1:21-22)
8. పౌలు ఆశీర్వాదము (2కొరి 13:14)

9. కాలము సంపూర్ణమైనప్పుడు అన్నదాని పైన చర్చ (గల 4:4-6)
10. పౌలు తండ్రికి చేసే ప్రార్ధన స్తుతులు (ఎఫె 1:3-14)
11. అన్యజనులు మొదట దేవునికి దూరంగా ఉండుట పై పౌలు సంభాషణ (ఎఫె 2:18)
12. దేవుని ఏకత్వమును గూర్చి పౌలు భోద (ఎఫె 4:4-6)
13. దేవుని కనికరమును గూర్చి పౌలు భోద (తీతుకు 3:4-6)
14. పేతురు యొక్క పరిచయము (1పేతు 1:2)

బైబిలు సిద్ధాంతమైన ఒక దేవుడు (ఏకదేవుడు) ముగ్గురు వ్యక్తులు అను ఆలోచన ఈ వచనం తీసివేయుటను బట్టివచ్చినది కాదు. త్రిత్వమనునది నిజమైనప్పటికిని ఆ మాట బైబిలులో వాడబడలేదు. అనేక బైబిలు వాఖ్యాలు త్రిత్వములోని ముగ్గురు వ్యక్తులు ఒకటిగా కర్తవ్య నిర్వహణ చేయుచున్నారని చెప్పుచున్నవి.క్రీ.శే 5వ శతాబ్దములో ఉత్తర ఆఫ్రికాలోని సంఘపితురులచే ఇది ప్రస్తావించబడింది.ఈ వచనము 1యోహానులోని ప్రేరేపింపబడిన వచనములలోని భాగము కాదు.

**యోహాను 14:26లో త్రిత్వము పైన ప్రత్యేక అంశమును చూడండి.**

**5:8 "ఆత్మయు నీళ్ళను రక్తమును, ఈ ముగ్గురును ఏకీభవించియున్నారు"** పాతనిబంధనలో ఏదైనా ఒక విషయమును రూడి పర్చుటకు ఇద్దరు లేక ముగ్గురు సాక్షలు అవసరము. ఇక్కడ, యేసుని చారిత్రత్మక సంఘటన కొరకు, ఆయన సంపూర్ణ మానవత్వమునకు,దైవత్వమునకును సాక్ష్యము ఇవ్వబడింది. ఈ వచనంలో "నీరు" మరియు "రక్తము"తోబాటు "ఆత్మ" కూడా ప్రస్తావించబడింది."నీరు"మరియు"రక్తము"అన్నపదములు 6వలో ప్రస్తావించబడినవి "ఆత్మ" యేసు బాప్తిస్మమును సూచించుచున్నది ఎందుకనగా పావురము దిగివచ్చింది.ఈ మూడిటిలో ఒక్కొక్కదాని యొక్క చారిత్రాత్మక ఉదాహరణలో విభేదమున్నది యేసు యొక్క మానవ లక్షణాలన్న గురించి తప్పుడు భోదకుల తిరస్కారమునకు సంభందించినవైయుండవచ్చును.

**5:9** అయితే ఇది మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము. దీని భావము రచయిత దృష్టికి సత్యము కావచ్చును,లేక రచనా సౌలభ్యము కొరకు ఉపయోగించియుండవచ్చును. యోహాను ఏ సంఘములకు వ్రాయుచున్నాడో ఆ సంఘములు సందిగ్దములో పడియుండవచ్చును. ఎందుకనగా వారు గ్నాస్టిక్

**5:10 "తనలో యీ సాక్ష్యమును కల్గియున్నాడు"** ఈ వాక్యమును రెండు విధములుగా వ్యాఖానించవచ్చు.

1. విశ్వాసులలో అంతరంగములో యుండే కార్యసాదక ఆత్మ (రోమా 8:16) లేక
2. సువార్తసత్యము (ప్రకటన 6:10; 12:17; 19:10)

**ప్రత్యేక అంశం:** యోహాను 1:8లో యేసునకు సాక్ష్యము చూడుము.

**"అబద్ధకునిగా చేసినవాడే"** ఇది పర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్. యేసుని తృణీకరించువాడు దేవుని తృణీకరించుచున్నాడు

ఎందుకనగా (12.వ) వారు దేవుని అబద్ధకునిగా చేసినవారు.

**"సాక్ష్యమును నమ్మలేదు గనుక"** ఇది మరియొక పర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్ మారు మనస్సు పొందని వారి స్థిరమైన స్థితిని ఇది

చూపిస్తుంది.

**5:11-12 "దేవుడు మనకు నిత్యజీవమును దయ చూసియున్నాడు"** ఇది సంపూర్ణ ముందుగానే చేయబడిన కార్యము

(యోహాను 3:16) నిత్యజీవము 17ం3లో నిర్వచింపబడింది. కొన్ని సందర్భములలో ఇది యేసుని సూచిస్తుంది (1:2; 5:20)

మరికొన్నింటిలో దేవుని నుండి బహుమానము (2:25; 5:11; యోహాను 10:28) ఇది యేసునందలి విశ్వాసము ద్వారా

కలుగుతుంది (5:3; యోహాను 3:16) కుమారుని యందు వ్యక్తిగత విశ్వాసము లేకుండా ఒకడు తండ్రితో సహంసమును

కల్గియుండలేదు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 5:13-15.**

**13.దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను.। 14.ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయనను ఆయన మన మనవి ఆలకించుననునదియే.। 15.మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మన యెరిగినయెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినంని యెరుగుదుము.।**

**5:13 "మీరు తెలుసుకొనినట్లు"** ఇది ఒక పర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్. (క్రియాకాలము సంపూర్ణము కానీ వర్తమానకాలంగా తర్జుమా చేయబడింది. ఒకని రక్షణ నిశ్చయత అన్న అంశం 1యోహాను ఉద్దేశ్యమును తెలియజేస్తుంది "తెలుసుకొను" అని అనువడించబడినది. నిశ్చయత అనేది విశ్వాసుల స్వాస్థ్యము అప్పటి స్థానిక పరిస్థితులు మరియు సాంస్కృతిక సందర్భమును బట్టి అక్కడి నిజ విశ్వాసులు నిశ్చయతరు కలిగియుండలేదు. ఇది యోహాను సువార్త ముగింపువలెయుంది (20౦31) 1యోహాను (5:13-20) ముగింపు సందర్భము విశ్వాసులు తెలుసుకొవలసిన 7విషయములను కల్గియుంది.

1. విశ్వాసులకు నిత్యజీవముకలదు (13.వ, ఒయిడా, పెర్ఫెక్ట్ యాక్టివ్ సబ్జంక్టివ్)
2. దేవుడు విశ్వాసుల ప్రార్ధన అలకించును (15.వ, ఒయిడా, పర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్)
3. దేవుడు విశ్వాసుల ప్రార్ధన జవాబునిచ్చును (15.వ, ఒయిడా, పర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్)
4. విశ్వాసులు దేవుని నుండి పుట్టినవారు (18.వ, ఒయిడా)
5. విశ్వాసులు దేవునికి చిందినవారు (19.వ, ఒయిడా)
6. మెస్సియా వచ్చెనని విశ్వాసులకు తెలుసు వారికి జ్ఞానము అనుగ్రహించెను. (20వ, ఒయిడా)
7. విశ్వాసులు యేసుని లేక దేవునికి ఎరుగుదురు (20.వ గినొస్కొ ప్రజంట్ యాక్టివ్ ఇండికేటివ్)

**ప్రత్యేక అంశము : నిశ్చయత**

ఎ. క్రైస్తవులు రక్షింపబడిన వారిని తెలుసుకొగలరా (5:13)? 1యోహాను మూడు పరీక్షలను లేక ఋజువులను కల్గియుంది.

1. సిద్ధాంతపరమైనది (నమ్మకం) (1,5,10; 2:18-25; 4:1-6,14-16; 5:11-12)
2. జీవిత విధానం (విధేయత) (2-3వ; 2:3-6; 3:1-10; 5-18)
3. సాంఘికసంభందమైనది (ప్రేమ) (2-3వ; 2:7-11; 3:11-18; 4:7-12,16-21)

బి. నిశ్చయత అనేది వర్గపరమైన విషయంగా మారినది.

1. జాన్ కాల్విన్ నిశ్చయతకు దేవుని ఎన్నికను ఆధారం చేసుకొన్నాడు ఈ లోకమునందు ఈ జీవితానికి మనకు నిశ్చయతలేదు.
2. జాన్ వెస్లీ నిశ్చయతకు మత అనుభవమును ఆధారం చేసుకొనెను.పాపమునకు అతీతంగా మనము జీవించగలము.
3. రోమాన్ కథోలిక్కులు మరియు క్రీస్తు సంఘపు వారు సంఘము యొక్క అధికారమును ఆధారంగా

చేసుకొనిరి. ఏ వర్గమునకు

చెందినవారు అనేది ముఖ్య విషయము.

సి. నా ఉద్దేశ్యము ప్రకారము పతనమైన మానవుల యొక్క నిశ్చయత త్రియేక దేవుని యొక్క లక్షణముపై ఆధారపడియుంది.

1. తండ్రియైన దేవుని ప్రేమ
   - ఎ. యోహాను 3:16; 10:28-29
   - బి. రోమా 8:31-39
   - సి. ఎఫె 2:5,8-9
   - డి. ఫిలి 1:6
   - ఇ. 1పేతు 1:3-5
   - ఎఫ్. 1యోహాను 4:7-21
2. కుమారుడైన దేవుని కార్యములు
   - ఎ. మన పక్షముగా ఆయన మరణము
     1. అపో 2:23
     2. రోమా 5:6-11
     3. 2కొరి 5:21
     4. 1యోహాను 2:2; 4:9-10
   - బి. ప్రధాన యాజకునిగా ప్రార్థన (యోహాను 17:12)
   - సి. నిరంతర విజ్ఞాపన ప్రార్థన
     1. రోమా 8:34
     2. హెబ్రీ 7:25
     3. 1యోహాను 2:1
3. ఆత్మయైన దేవుని పరిచర్య
   - ఎ. పిలుపు (యోహాను 6:44,65)
   - బి. ముద్ర
     - (1) 2కొరి 1:22; 5:5
     - (2) ఎఫెసి 1:13-14; 4:3
   - సి. నిశ్చయత
     - (1) రోమా 8:16-17
     - (2) 1యోహాను 5:7-13
   - డి. మానవులు దేవుని నిబంధన బహుమానమునకు స్పందించాలి (స్పందించాలి మరియు కొనసాగించాలి)
     1. విశ్వాసులు పాపమునుండి తిరిగి (మారు మనస్సు) యేసు ద్వారా దేవుని వైపునకు తిరగాలి (విశ్వాసము)
        - ఎ. మార్కు 1:15
        - బి. అపో 3:16,19; 20:21
     2. విశ్వాసులు క్రీస్తునందు దేవుని బహుమానమును స్వీకరించాలి
        - ఎ. యోహాను 1:12; 3:16

బి. రోమా 5:1 (10:9-13లోని పోలిక)
సి. ఎఫె 2:5,8-9
3. విశ్వాసులు విశ్వాసంలో నిరంతరము కొనసాగాలి
ఎ. మార్కు 13:3
4. విశ్వాసులు మూడు పరీక్షలను ఎదుర్కోంటారు
ఎ. సిద్ధాంతంపరమైనది (1,5,10; 2:18-25; 4:1-6, 14-16)
బి. జీవిత విధానమునకు సంభందించినది (2-3; 2:3-6; 3:1-10)
సి. సాంఘికమైనది (2-3; 2:7-11; 3:11-18; 4:7-12,16-21)
డి. నిశ్చయత అనేది కష్టతరము, ఎందుచేతనంటే
1. తరచు విశ్వాసులు బైబిలులో వాగ్ధానము చేయని కొన్ని అనుభవాలను కోరుకొంటారు.
2. తరచు విశ్వాసులు సువార్తను సరిగా అర్ధము చేసుకొనరు.
3. తరచు విశ్వాసులు స్వచిత్తంగానే పాపములో కొనసాగుదురు (1కొరి 3ం10-15; 9:27; 1తిమో 1:9-20;
2తిమో 4:10; 2పేతు 1:8-11)
4. కొన్ని వ్యక్తిత్వపు మాదిరిలు దేవుని యొక్క షరతులు లేని ప్రేమను స్వీకరించలేరు
5. బైబిల్ గ్రంథములో తప్పుడు ఒప్పుకోలుకు ఉదాహరణలు గలవు. (మత్తయి 13:3-23; 7:21-23;
మార్కు4:14-20; 2పేతురు 2:19-20; 1యోహాను 2:18-19)

**"దేవుని కుమారుని నామమునందు విశ్వాసముంచువాడు"** ఇది ఒక ప్రజంట్ యాక్టివ్ ఇండికేటివ్ ఇది కొనసాగే విశ్వాసమును తెలియజేస్తుంది ప్రత్యేక అంశం యోహాను 2:23లో చూడండి.

**5:14 "ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యము"** ఇది తరచు పునరావృతమైన అంశం (2:28; 3:21; 4:17) దేవుని చేరుకొనుటకు గల ధైర్యము మరియు స్వేచ్ఛను ఇది తెలియజేస్తుంది (హెబ్రీ 4:16)

**అయితే :** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. దీని భావము ఇది శక్తివంతమైనకార్యము.

**"ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను"** దేవుని బ్రతిమాలకొనుటలో విశ్వాసి యొక్క అపరిమిత సామర్ధ్యమును యోహాను వివరిస్తున్నిడు. ఎలా మరియు ఏ విధంగా ప్రార్ధన, చేస్తాడు అనునది మరయొక ఆధారము తరువాత పరిక్ష ఏదనగా మన చిత్తము కొరకు అడుగటముకాదు గానీ, మన జీవితాలలో దేవుని చిత్తమును అడుగటము (3:22; మత్తయి 6:10; మార్కు 14:36) 3:22లో పూర్తినోట్ చూడండి. 2:17లో దేవుని చిత్తము కొరకు పూర్తి నోట్ చూడండి. దేవుని చిత్తము కొరకైన ప్రత్యేకాంశము కొఱకు 2:17 చూడుము. 3:22లోని ప్రత్యేక అంశం: ప్రార్ధన అపరిమితమైనది అయినా పరిమితం.

**ప్రత్యేక అంశము:** విజ్ఞాపన ప్రార్ధన

**ఉపోద్ఘాతము**

ఎ. యేసుని మాదిరిఉంచుట వలన ప్రార్ధన ప్రాముఖ్యమైనది.
1. వ్యక్తిగత ప్రార్ధన, మార్కు 1:35; లూకా 3:21; 6:21; 9:29; 22:29-46.
2. దేవాలయమునకు శుద్ధిచేయుట, మత్తయి 21:13; మార్కు 11:17; లూకా 19:46
3. మాదిరిప్రార్ధన, మత్తయి 6:5-13; లూకా 11:2-4

బి. ప్రార్ధన మన క్లిష్టపరిస్థితిని వ్యక్తిగతంగా మనపట్ల శ్రద్ధ చూపించే, నిత్యము ఉండే, మన పక్షమున పనిచేసే

దేవుని చేతిలో
మనలనుపెట్టుట.

సి. చాలా విషయములలో దేవుడు తన పిల్లల ప్రార్థన విషయంలో పనిచేయుటకు పరిమితి కలిగి ఉంటాడు (యాకోబు 4:2)

డి. ప్రార్థన యొక్క ముఖ్యఉద్దేశ్యము దేవునితో సహవాసము మరియు త్రియేక దేవునితో సమయము గడపటము.

ఇ. ప్రార్థన యొక్క పరిది విశ్వాసులను గూర్చిన శ్రద్ధ కలిగిన ఎవరైనాకావచ్చు. మనము ఒక్కసారి ప్రార్థంచవచ్చు, ఆ ఆలోచన
వచ్చినప్పుడు మాటి మాటికి ప్రార్థంచవచ్చు.

ఎఫ్. ప్రార్థనలో చాలా విషయములు నిమగ్నమైయున్నవి.

1. త్రియేక దేవుని స్తుతించుట మరియు ఆరాధించుట
2. దేవుని సన్నిదిని బట్టి సహవాసమును బట్టి ఆయన పోషణను బట్టి కృతజ్ఞతలు చిల్లించటము.
3. గతములోని మరియు ప్రస్తుత పాపములను ఒప్పుకొనుట

జి. విజ్ఞాపణ ప్రార్థన ఒక మర్మము, ఎవరి కోసమైతే మనము ప్రార్థనమో వారిని దేవుడు మనకంటే అధికంగా ప్రేమిస్తాడు, కాని మన ప్రార్థనలు సాధారణ మార్పును లేక అవసరతను, కేవలం మనలోనే కాదుగాని వారిలో కూడా కల్గిస్తుంది.

**2. బైబిల్ పరమైనది.**

**ఎ. పాతనిబంధన**

1. విజ్ఞాపన ప్రార్థన కొరకైన కొన్ని ఉదాహరణలు
   ఎ. అబ్రహాము సొదోమ కొరకు విజ్ఞాపన చేయటం ఆది 18:22
   బి. ఇశ్రాయేలు వారి కొరకైన మోషే ప్రార్థన
      1. నిర్గమ 5:22-23
      2. నిర్గమ 32:31
      3. ద్వితీ 5:5
      4. ద్వితీ 9:18,25
   సి. సమూయేలు ఇశ్రాయేలు వారి కొరకు ప్రార్థన
      1. 1 సమూ 7:5-6,8-9
      2. 1 సమూ 12:16-23
      3. 1 సమూ 15:11
   డి. దావీదు తన బిడ్డకొరకు ప్రార్థంచెను, 2 సమూ 12:16-18
   ఇ. చెరలో ఉన్న ఇశ్రాయేలీయుల కొరకు దానియేలు చేసిన ప్రార్థన దాని 9:4-19
   ఎఫ్. చెఱతరువాత కాలములో ఇశ్రాయేలీయుల కొఱకై ఎజ్రా ప్రార్థన ఎజ్రా 9:5-15
2. దేవుడు విజ్ఞాపన చేయు వారికొరకు చూస్తున్నాడు, యెషయా 59:16
3. తెలియబడిన, ఒప్పుకొనిన పాపము లేక పశ్చాత్తాపపడని ప్రవర్తన మన ప్రార్థనల మీద ప్రభావం చూపిస్తారు.
   ఎ. కీర్తనలు 66:1
   బి. సామెతలు 28:9

సి. యెషయా 59:1-2; 64:7

**బి. క్రొత్తనిబంధన**

1. కుమారుని మరియు ఆత్మ యొక్క విజ్ఞాపన పరిచర్య
   ఎ. యేసు ప్రార్థన
      1. రోమా 8:34
      2. హెబ్రీ 7:25
      3. 1యోహాను 2:1
   బి. పరిశుద్ధాత్మ రోమా 8:26-27
2. పౌలు విజ్ఞాపన పరిచర్య
   ఎ. యూదులకొరకు ప్రార్థన
      1. రోమా 9:1
      2. రోమా 10:1
   బి. సంఘములకొరకు ప్రార్థన
      1. రోమా 1:9
      2. ఎఫె 1:16
      3. ఫిలీ 1:3,4-7
   సి. పౌలు అతని కొరకు ప్రార్థంచమని సంఘములను అడిగెను.
      1. రోమా 15:30
      2. 2కొరి 1:11
      3. ఎఫె 6:19
      4. కొల 4:3
      5. 1థెస్స 5:25
      6. 2థెస్స 3:1
3. సంఘము యొక్క విజ్ఞాపన పరిచర్య
   ఎ. ఒకరికొకరు ప్రార్థించటము
      1. ఎఫె 6:18
      2. 1తిమో 2:1
      3. యాకొబు 5:16
   బి. ప్రత్యేక గుంపుల కొరకై ప్రార్థించమని కోరుట
      1. మన శత్రువులు, మత్తయి 5:44
      2. క్రైస్తవ పనివారులు, హెబ్రీ 13:18
      3. అదిపతులు 1తిమో 2:2
      4. రోగులు, యాకోబు 5:13116
      5. వెనుకకు మరలిపోయినవారు, 1యోహాను 5:16
4. ప్రార్థన జవాబునకు ఆటంకము
   ఎ. క్రీస్తుతోను మరియు ఆత్మతోను మన సంబంధము

1. ఆయనలో నిలిచియుండుట, యోహాను 15:7
2. ఆయన నామమునందు, నిలిచియుండుట, యోహాను 14:13,14; 15:16; 16:23-24
3. ఆత్మయందు నిలిచియుండుట, ఎఫె 6:18, యూదా 20
4. దేవుని చిత్త ప్రకారం, మత్తయి 6:10; 1యోహాను 3:22; 5:14-15

బి. తలంపులు
1. అనుమానంలో గాకుండా, మత్తయి 21:22; యాకోబు 1:6-7
2. సాత్వికం మరియు మారుమనస్సు కలిగి, లూకా 18:9-14
3. అడుగకపోవుటవల, యాకోబు 4:3
4. స్వార్థము, యాకోబు 4:2-3

సి. ఇతర దృక్పదములు
1. సహనం
ఎ. లూకా 18:1-8
బి. కొలస్సి 4:2
సి. యాకోబు 5:16
2. అడుగుటలో కొనసాగటం
ఎ. మత్తయి 7:7-8
బి. లూకా 11:5-13
సి. యాకోబు 1:5
3. కుటుంబంలో అనైక్యత, 1 పేతురు 3:7
4. తెలియబడిన పాపమునుండి విడుదల పొందకపోవుట
5. వేదాంతపరమైన ముగింపు
ఎ. ఎంత ధన్యత ! ఎంత అవకాశం ! ఏమి విధి
బి. యేసు మన మాదిరి ఆత్మ మన మార్గదర్శి తండ్రి ఆశతో కనిపెడుతున్నాడు

**5:15 "యెడల" ఇది మొదటి షరతులతో కూడిన వాక్యము** (కాని ఎయిన్ మరియు ఇండికేటివ్‌తో కలసి) దీని భావము రచయిత దృష్టికి ఇది సత్యము లేక రచనా సౌలభ్యము కొరకు వాడబడింది. ఇది సాధారణంగా కనిపించని వాక్యము.
1. ఎయికి బదులు ఎయిన్ అని ఉంది.
2. సబ్జెంకీటివ్‌తో కలసి ఎయిన్ అనగా "అడుగుము" అని ఉన్నది. మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యమునకు సాధారణ
వ్యాకరణ నిర్మాణము.
3. 14 మరియు 16వ. లలో మూడు మూడవ తరగతి షరతులు కలవు
4. క్రైస్తవ ప్రార్థన యొక్క వేదాంతము దేవుని చిత్తముతో (14) మరియు ఆయన నామముతోను (13) ముడిపడియుంది.

**"యెరుగుదము"** ఇది మరియొక పర్‌ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్, వర్తమానకాలంగా తర్జుమా చేయబడి ఉన్నది.

14వ. తో సాదృశ్యంగా
ఉంది తండ్రి పిల్లల మనవి ఆలకించుననే నిశ్చయతను చూపిస్తుంది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 5:16-17.**

**16.తన సహోదరుడు మరణకరము కాని పాపము చేయగా ఎవడైనను చూచినయెడల అతడు వేడుకొనును; అతనిబట్టి దేవుడు మరణకరముకాని పాపము చేసినవారికి జీవము దయచేయును. మరణకరమైన పాపము కలదు. అట్టిదాని గూర్చి వేడుకొనవలెనని నేను చెప్పుటలేదు.। 17.సకల దుర్నీతియు పాపము; అయితే మరణకరము కాని పాపము కలదు.**

**5:16 "చూసిన యెడల"** ఇది ఒక మూడవ తరగతి షరతలతో కూడిన వాక్యము దీని భావము శక్తివంతమైన కార్యము 16వ. మన తోటి క్రైస్తవుల కొరకు ప్రార్థించవలెనని చెప్పుచున్నది. (గల 6:1; యాకోబు 5:13-18) కొన్ని సందర్భములలో మాత్రము చేయాలి (మరణకరమైన పాపము విషయంలో కాదు) ఇది తప్పుడు భోదకులను గూర్చి మాత్రమే (2పే.2)

తన సహోదరుడు మరణకరమైన పాపము చేయగా. యోహాను ఇక్కడ అనేక రకములైన పాపములను ప్రస్తావించుచున్నాడు.(1)కొన్ని యేసు దైవత్వమునకు సంభందించినవి. (2) కొన్ని ఇతర విశ్వాసులతోని సహవాసమును గూర్చినవి (3) కొన్ని లోకస్తులతో సంభందమును గూర్చినవి. పాపము యొక్క అంతమేమనగా యేసును విశ్వాసించుట యేసు నందు నమ్మకముంచుటను తిరస్కరించుట. ఇది తుదకు మరణమునకు నడిపించు పాపము. డబ్ల్యూటి కానర్స్ తన క్రిష్టియన్ డాక్ట్రిన్ ఇలా చెప్పాడు.

దీని భావము సిద్ధాంతాలను, కర్మకాండలను త్రోసిపుచ్చు ఆలోచన కలిగియుండు త్రోసిపుచ్చుట కాదు. నీతిసంభందమైన, ఆత్మసంభందమైన వెలుగును తిరస్కరించుట ముఖ్యముగా యేసుక్రీస్తులో నుండి ప్రకాశించిన వెలుగు. యేసుక్రీస్తులో ప్రత్యేకమైన దేవుని అంతిమ ప్రత్యేక్షత. ఎప్పుడు ఈ తిరస్కారము నిశ్చయము, మన: పూర్వకమౌతుందో అది మరణకరమైన పాపమౌతుంది (1 యోహాను 5:13-17). అప్పుడది నీతి సంభందమైన ఆత్మహత్యయగును. ఇది ఒక వ్యక్తి తనకు తానుగా తన ఆత్మీయ దృష్టిని పోగొట్టుకొనుట. ఇది ఒకని జ్ఞానము అభివృద్ధి యగుట లేక మనసు వికసించుట వలననే జరుగుతుంది. క్రీస్తు దేవుని ప్రత్యేక్షతయని ఎరిగియుండియు, ఉద్దేశ్యపూర్వకముగా, ఇష్టపూర్వకముగా, ద్వేష భావముతో క్రీస్తు దేవుని ప్రత్యేక్షతమను విషయాన్ని తిరస్కరించుట. తెలుపును నలుపు అని ఆలోచన పూర్వకముగా పిలుచుటయైయున్నది.

**ప్రత్యేక అంశం :** మరణకరమైన పాపము అనగా ఏమిటి?

ఎ. వ్యాఖ్యాన సంభంద ఆలోచనలు

1. 1 యోహాను యొక్క చరిత్రాత్మక అమరికకు సరియైన గుర్తింపును జోడించాలి.
   ఎ. సంఘములలో నాస్టిస్‌జమ్ అబద్ద భోదకులు (2:19,26; 3:7; 1యోహా 7)
      1. "కెరింతియన్" నాస్టిసిజమ్ సిద్ధాంతికులు యేసు అనే మనుష్యుడు, బాప్తిస్మములో క్రీస్తు ఆత్మను పొంది, సిలువ మీద ఆయన మరణముతో విడిచి పెట్టెనని శోధించిరి (5:6-8)
      2. డొసిటిక్ గ్నాస్టిక్‌లు యేసు దైవిక ఆత్మయేగాని నిజమైన మానవుడు కాదు అని బోదించిరి.
      3. రెండవ నాస్టిసిజమ్ శతాబ్దపు రచనలలో మానవ శరీరమును గూర్చిన రెండు వేర్వేరు అభి ప్రాయములను ప్రస్తావించింది.
4. రక్షణ సత్యము మనసునకు తెలియజేయబడుతుంది, గనుక మానవ శరీరము ఆత్మీయ విషయంలతో సంబంధం లేనిది. కాబట్టి, అది ఏది ఆశిస్తే అదిపొందవచ్చును. ఇవి యాంటి నోమియన్ లేక లిబర్టైన్ గ్నాస్టి సిసమ్ అని పిలుస్తారు.

బి. శరీరము పాపభరితమైనది (గ్రీకు తలంపు) గనుక శరీర కోరికలు అణచబడాలి. వీరిని ఎసిటిక్ నాస్టికులు అంటారు.

సి. అబద్ధ బోధకులు సంఘమును విడిచిపెట్టారు (2:19) కాని వారి ప్రభావము విడిచిపెట్టలేదు.

2. పత్రిక యొక్క సాహిత్య సందర్భము సరిగా గుర్తించబడాలి.

ఎ. 1యోహాను అబద్ధ బోధకులులను ఖండించి నిజ విశ్వాసులను దృఢపరుచుటకు వ్రాయబడింది.

బి. ఈ రెండు ఉద్దేశ్యములు నిజ విశ్వాసుల పరీక్షలలో చూడవచ్చు.

1. సిద్ధాంతపరమైనవి.

ఎ. యేసు నిజముగా మనుష్యుడు (1:1-3; 4:14)

బి. యేసు నిజముగా దేవుడు (1:2; 5:20)

సి. మానవులు పాపులు మరియు పరిశుద్ధ దేవునికి లెక్క అప్పగించి వలసిన భాధ్యతగలవారు. (1:6,10)

డి. మానవులు క్షమించబడి దేవునితో ఈ క్రింది వాటివలన సరిచేయబడినారు.

1. యేసుని మరణము (1:7; 2:1-2; 3:16; 4:9-10,14; 5:6-8)

2. యేసు నందు విశ్వాసము (1:9; 3:24; 4:15; 5:1-4,510-12,13

2. అభ్యాస సంబంధమైనవి (అనుకూలం)

ఎ. విధేయతలో కూడిన జీవన విధానం (2:3-5; 3:22,24; 5:2-3)

బి. ప్రేమతో కూడిన జీవిన విధాన (2:10; 3:10,14,18,23; 4:7,11-12,16-18,21)

సి. క్రీస్తువంటి జీవిత విధానం పాపముకానిది, (1:7; 2:6,29 3:6-9; 5:18)

డి. దుష్టత్వముపైన జయం కల జీలితం (2:13,14;4:4; 5:4)

ఇ. ఆయన మాటలు వారి యందు నివసించుట (1:10; 2:14)

ఎఫ్. వారు ఆత్మను కల్గియున్నారు (3:24; 4:4-6,13)

జి. జవాబు పొందిన ప్రార్థన (5:14-15)

3. అభ్యాస సంబంధమైనవి (ప్రతికూల)

ఎ. పాపపు జీవిత విధానం (3:8-10)

బి. ద్వేషపు జీలిత విధానం (2:9,11; 3:15; 4:20)

సి. అవిధేయత జీవిత విధానం (2:4; 3:4)

డి. లోకమును ప్రేమించుట (2:15-16)

ఇ. క్రీస్తును తృణీకరించుట (2:22-23; 4:2-3; 5:10-12)

3. సంబంధిత వాక్యముతో ప్రత్యేక విషయముల సంబంధమును గుర్తించాలి.

ఎ. 16.వ లో "సహెూదరుడు" అన్నపదము మరణకరము కాని పాపము చేయు వానిని మరియు మరణకరమైన పాపము చేయు వానికి సంబంధించినదా?

బి. నిందితులు ఒకసారి సంఘమునకు చెందిన వారైయున్నవారా? (2:19)

సి. వాక్యపరమైన ప్రత్యేకత ఏమిటి.

1. "పాపము"ను గూర్చిమరియొక సంగతి లేకపోవుట.

1. యోహాను సందర్భము, యేసుకాలమునాటి పరిసయ్యుల యొక్క క్షమింపబడని పాపమునకు సాదృశ్యంగా లేదు

(మత్తయి) 12:22-37; మార్కు 3:2-29) అదే విధంగా హెబ్రీ 6 మరియు 10లోని విశ్వసించాని యూదులకు కూడా సంబంధం లేనిది. ఈ మూడు వర్గములు పరిసయ్యులు, విశ్వసించని యూదులు, మరియు గ్నాస్టిక్ అబద్ధ బోధకులు సువార్తను స్పష్టముగా వినియున్నారు, కాని యేసును విశ్వసించుటను తృణీకరించినారు.

2. ఆధునాతన వర్గసంబంధ ప్రశ్నలు వేదాంతపరమైన ఈ వాక్య భాగమును దృష్టించుటకు సమస్యగా ఉంటాయా?ఇవాంజిలికలిజమ్ క్రైస్తవ అనుభవము ఆదంభాన్ని ప్రశ్నలు మొతటి శతాబ్దపు క్రైస్తవులకు విభ్రాంతి కల్గించవచ్చు మత్తయి 7 మార్కు 7 లోని యేసుని మాటలు ఆది సంఘమునకు సరిపోయినవి. యేసు శిష్యుల కొరకు చూసెను కాని నిర్ణయముల కొరకు కాదు, విశ్వాసపు జీవిత విదానం కాని భావోద్రేకలతో కూడిన అనతికాల విశ్వాసం కొరకు కాదు (మత్తయి 13:10-23; యోహాను 8:31-29). మనము బైబిలు ఆధారములను కోరుదుము మరియు తర్కసంభందమైన మన సొంత అనుమతులు మరియు వర్ణసంబంధమైన పక్షపాత సిద్ధాంతములు మనకు కావాలి.మన వేదాంతపరమైన ప్రశ్నలు, సమస్యలు, మరియు భేదములు మన అవిశ్వాసాన్ని ప్రభావితం చేస్తాయి. బైబిలుయిచ్చు సమాచారము కంటే, వివరణకంటే మరి ఎక్కువ మనం కోరుకొంటాయి. గనుక క్రమముగా తయారుచేయబడిన మన వేదాంతము లేఖనాలలోని చిన్న మరియు తర్క సంభందమైన ప్రాశ్చాత్య వివరణాత్మకమైన పెద్దపెద్ద అల్లికలను తయారు చేసుకొనుచున్నది. క్రైస్తవ్యము పరలోకమునకు వెళ్ళుటకు గతంలో కొనకొనిని టికెట్‌గాదు లేక అగ్ని బీమాకాదు. గాని నిరంతరము అవసరమగు మారుమనస్సు విశ్వాసము, విధేయత మరియు సహనము.

3. మరణకరమైన పాపము, భౌతిక మరణమా? లేకా నిత్య మరణమును సూచిస్తుందా? యోహాను ఉపయోగించిన సందర్భము నిత్య మరణమునకు వేరుగా ఉన్నది. దేవుడు పాపము చేయుపిల్లలను ఇంటికి తీసుకొనును? ఈ సందర్భము యొక్క సూచన (1) తోటి విశ్వసుల ప్రార్థనలు మరియు (2) వ్యక్తిగత మారు మనస్సు, అనేది విశ్వాసులను స్థిరపరుస్తుంది. (విన్ క్రిటిక్స్ ఆస్క్, నార్మాన్ గీస్లర్ మరియు థామస్ హౌ - 541 పేజి దేవుడు వారికిని జీవము దయచేయును. ఇక వేదాంతపరమైన మరియు భావార్ధసంభందమైన సమస్య ఏదనగా జీవము అను పదము (జో) సాధారణంగా యోహాను రచనలలో ఇది నిత్యజీవాన్ని సూచిస్తుంది. కానీ ఈ సందర్భములో ఇది ఆరోగ్యము లేక క్షమాపణ అనుగ్రహించుట. (యాకోబు 5:13-15 లో యాకోబు ఉపయోగించిన రక్షణ వంటిది) ప్రార్థన చేయబడిన సహోదరుడు విశ్వాసి అని భావము ఇది మీదాను సొంతవిధానము.

**5-17** పాపము లన్నియూ తీవ్రమైనదే, మారుమనస్సు, క్రీస్తునందు విశ్వాసము ద్వారా అన్ని పాపములు క్షమించబడగలవు, అవిశ్వాసము అన్న పాపము తప్ప.

**ఎన్.ఎ.ఎన్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 5:18-20.**

**18.దేవుని మూలముగా పుట్టియున్నవాడెవడును పాపము చేయడని యెరుగుదుము. దేవునిమూలముగా పుట్టినవాడు తన్ను భద్రముచేసికొనును గనుక దుష్టుని యందున్నదనియు ఎరుగుదుము.। 19.మనము సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకమను గ్రహించి యున్నాడని యెరుగుదుము.। 20.మనము దేవుని కుమారుడైన యేసు క్రీస్తునందున్న వారమై సత్యవంతుని యందున్నాము. ఆయనే నిజమైన దేవుడును నిత్యజీవమునై యున్నాడు.**

**5:18 "దేవుని మూలముగా పుట్టియున్న టవాడెవాడును పాపము చేయడు"** ఇది 3:6 మరియు 9 యొక్క నలుపు మరియు తెలుపులకు సూచన అబద్ధ ప్రవక్తల జీవితవిధానము మారుమనస్సు పొందని వారి హృదయములను చూపించును.

యోహాను రెండురకాల అబ్ద బోధకుల గూర్చి చెప్పుచున్నడు, ఒకడు ఏ విధమైన పాపములోను ప్రవేశించుటను తృణీకరించువాడు (1:8-2:1) వేరొక వర్గము అసంగతమైన పాపము చేసినవారు (3:4-10 మరియు ఇక్కడ) పాపము మొదట ఒప్పుకొనబడాలి సంపూర్తిగా విడిచిపెట్టాలి. పాపము ఒక సమస్య, సమస్య,నిరంతరముండే సమస్య (5:21)

**"దేవుని మూలముగా పుట్టినవాడు తన్ను భద్రము చేసి కొనును"** ఇది ఒక పర్ఫక్ట్ పాసివ్ పార్టికల్. ఇది ఒక బాహ్యాజనకము వలన సంపూర్తి చేయబడినకార్యమును సూచించుచున్నది. (ఆత్మ, రోమా 8:11). ఇది అవతారమును సూచిస్తుం. రెండవ క్రియ ప్రజంట్ యాక్టివ్ ఇండికేటివ్ అతనితో (ఆటోన్). దీని భావము దేవుని మూలముగా జన్మించినవాడు తన్నుతాను భద్రపర్చుకొనును.ఇది ఒక విశ్వాసిని క్రీస్తు నిరంతరము భద్రపర్చును అని సూచిస్తుంది. ఈ అనువాదము పురాతన గ్రీకు మున్సియల్ ప్రతులు మరియు ఎన్.ఎ.ఎస్.బి, ఆర్.ఎస్.వి,

**ఎన్.ఎ.ఎస్.బి "దుష్టుడు వానిని ముట్టడు"**
**ఎన్.కె.జె.వి "దుష్టుడు వానిని ముట్టడు"**
**ఎన్.ఆర్.ఎస్.వి "దుష్టుడు వానిని ముట్టడు"**
**టి.ఇ.వి "దుష్టుడు వానిని హాని చేయలేడు"**
**ఎన్.జె.బి "దుష్టునికి వానిపైన అధికారము లేదు"**

ప్రతుల మరియొక సర్వనాము "తనను తాను భద్రపర్చుకొనును" (ఇఆటోన్)ను కలిగియున్నది. దీని భావము దేవుని మూలముగా పుట్టినవాడు కొంత వరకు తనను తాను భద్రపర్చుకొనవలెను."పుట్టినవాడు" అను క్రియ ఇక్కడ తప్ప మరి ఏ సందర్భములోను వాడబడలేదు. ప్రతి బింబింపచేయు ఆలోచన విశ్వాసుల విషయంలో వాడబడింది. (3:3; 5:21) ఈ విధానము ఆంగ్ల తర్జుమాలైన కె.జె.వి,ఎ.ఎస్.వి మరియు 5వ శతాబ్దానికి చెందిన పిషిట్టా (అరమిక్ తర్జుమా)ల వలన అన్వయించబడింది.

ఇది ప్రెజెంట్ మిడిల్ ఇండికేటిల్ అనగా దుష్టునికి పట్టుకొనియుండుటకు వీలు లేదు వేరే వాడుక యోహాను సువార్తలో 20:17లో కనిపిస్తుంది. క్రైస్తవులు శాదించబడుదురని బైబిల్ మరియు అనుభవము స్పష్టము చేస్తుంది ఈ వాక్యము భావమునకు సంబంధించి మూడు ముఖ్యసిద్ధాంతములు కలవు.

1. విశ్వాసులు శిక్షా విధి నుండి తప్పించబడినారు ధర్మశాస్త్రమును తృణీకరించుట ద్వారా చేసిన పాపము (నీతిమంతులుగా తీర్చబడిరి).

2. యేసు మనకొరకు ప్రార్థించును (1యోహాను 2:1; లూకా 22:23-33) మరియు (3) సాతాను మన రక్షణను మన యొద్ద నుండి తీసుకొనలేడు (రోమా 8:31-39) వ.16-17 ప్రకారము సాతాను మన యొద్ద నుండి దేవుని గూర్చిన సాక్ష్యము దొంగిలించగలిగినప్పటికినీ విశ్వాసిని త్వరగా ప్రపంచములో నుండి తీసుకొనిపోతుంది.

**5:19 "మనము దేవుని సంబంధులమని యెరుగదము"** ఇది ధైర్యముతో కూడిన నిశ్చయత, క్రీస్తు నందు విశ్వాసిని గూర్చిన ప్రపంచ ఆలోచన సమస్తమును ఈ అద్భుత సత్యములో దాగి ఉన్నది (13.వ)

**"లోకమంతయు దుష్టునికి లోబడియున్నది"** ఇది ప్రెజెంట్ మిడిల్ (డిపోనెంట్) ఇండికేటివ్. (యోహాను 12:31; 14:30; 16:11; 2కొరి 4:4; ఎఫె 2:2; 6:12) ఇది (1) ఆదాము పాపము (2) సాతాను తిరుగు బాటు మరియు (3) ప్రతివ్యక్తింగా పాపమును ఎంపిక చేసుకొనుట.

**5:20 "దేవుని కుమారుడు వచ్చియున్నాడు"** ఇది ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్. ఇది దేవుని కుమారుని అవతారమును దూషి పరుస్తుంది. మానవ శరీరముతోని దైవత్వము అనేది నాస్టిసిజమ్ అబద్ధ బోధకులకు పెద్ద సమస్య ఎందుకనగా వారు శరీరము (పదార్థము) యొక్క పాపభరిత స్వభావం పై దృష్టి పెట్టిరి.

**"మనకు వివేకదును గ్రహించి యున్నాడు"** మరియొక ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్.

దైవత్వము కొరకు క్రీస్తుకు వివేకము అను గ్రహించెను. (నాస్టిసిజమ్ వాదులు కాదు). యేసు తన జీవితం, బోధలు, కార్యములు, మరణము మరియు పునరుత్థానము వలని తండ్రిని బయలుపర్చాడు. ఆయనే నిజమైన సజీవ దేవుని వాక్యం" ఆయన ద్వారా తప్ప ఎవడునూ తండ్రి యొద్దకు రాలేదు (యోహాను 14:6; 1యోహాను 5:10-12)

**"మనము దేవుని కుమారుడైన యేసు క్రీస్తు నందున్నవారమై సత్యవంతుని యందున్నాము"**

**"సత్య వంతుని యందు"** అన్నది తండ్రి అయిన దేవుని సూచిస్తుంది (యోహాను 17:3), కాని రెండవ భాగంలో చెప్పింది "నిజదేవుడు" అనునది గుర్తించుట కష్టము.

ఈ సందర్భంలో ఇది తండ్రిని సూచించినప్పటికి, వేదాంత పరంగా కుమారుని సూచిస్తుంది. వ్యాఖరణ సందిగ్దత ఉద్దేశ్య పూర్వకమైనది. తండ్రియందు ఉన్నవాడు తప్పక మార్పుని యందు ఉండాలి.దైవత్వము మరియు సత్యం అనేవి రెండూనూ తండ్రి, కుమారుని యొక్క వేదాంతమూలము (యోహాను 3:33; 7:28; 8:26) క్రొత్తనిబంధన నజరేయుడైన యేసు యొక్క సంపూర్ణ దైవత్వమును చూపిస్తుంది. (యోహాను 1:1,18; 20:28; ఫిలీ 2:6; తీతుకు 2:13; హెబ్రీ 1:8) నాస్టిసిజమ్ బోధకుల కూడా యేసు దైవత్వమును దూషిపర్చినారు. (కనీసం దైవాత్మను ప్రస్తావించుట ద్వారా).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 5:21.**

**21.చిన్న పిల్లలారా, విగ్రహముల జోలికి పోకుండ జాగ్రత్తగా ఉండుడి.**

**5:21 ఎన్.ఎ.ఎస్.బి "విగ్రహముల నుండి మిమ్ములను మీరు కాపాడుకొనండి"**

**ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి "విగ్రహముల నుండి దూరముగా ఉండండి"**

**టి.ఇ.వి "అబద్ధ దేవుళ్ళ నుండి భద్రంగా కాచుకొనుడి"**

**ఎన్.జె.బి "అబద్ధ దేవుళ్ళ నుండి కాపాడుకొనండి"**

ఇది అదోరిస్ట యాక్టివ్ ఇండికెటివ్, ఇది ఒక ప్రాముఖ్యమైన సత్యము.శుద్ధికరణలో క్రైస్తవులు చురుకుగా ఉండుడి అని సూచించేది (3:3) అది వారు క్రీస్తులో అనుభవించుచున్నారు (ఎఫె 1:4; 1పేతు 1:5)

**"విగ్రహములు"** అన్నపదము (యోహాను రచనలలో రెండుసార్లు, ఇక్కడ మరియు ప్రకటన 9:20లో చెప్పబడిన పాతనిబంధన మాట), ఇది నాస్టిసిజమ్ అబద్ధ బోధకులు లేక వారి విధనం కావచ్చు లేక , మృత సముద్రపు చుట్టలు "విగ్రహము" అన్న భావనకు బదులు "పాపము" అని వాడుట వలన కావచ్చును. ఎందుకనగా ఇవి రెండునూ పర్యాయపదాలు.

**చర్చించుకోను ప్రశ్నలు:-**

ఇది ద్యానించుటకు నడిపే వ్యాఖ్యానము దానర్ధము బైబిలును మీ స్వంతం అర్ధముచేసు కోవడములో దానిని మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనము కలిగియున్న వెలుగులో నడవవలెను మీరు, బైబిలు, పరిశుద్ధాత్మడు అర్ధము చేసుకొవడములో ప్రాముఖ్యమైనవారు. మీరు దీనిని వాఖ్యానకర్తకు ముడి పెట్టకూడదు.

**ఈ సంభాషణ ప్రశ్నలు ఈ పుస్తకపు ఈ విభాగములో పెద్ద విషయముల ద్వారా అలోచించుటకు సహాయపడేందుకు సహకరించును.**

అవి అలోచనను పట్టించేవి ఖచితముగా కాదు.

1. విశ్వాసులు క్రీస్తునందు ఉన్నారు అని చెప్పు మూడు పరిక్షలను వ్రాయండి?
2. "నీరు" మరియు "రక్తము" 6,8వ.లోని మాటలు దేనిని సూచిస్తుంది.
3. మనము క్రైస్తవులమని తెలుసుకొనగలమా? తెలియని క్రైస్తవులు ఉన్నరా?
4. మరణమునకు నడిపించు పాపము ఏమిటి? ఒక విశ్వాసి వలన ఈ పాపము చేయుటకు వీలు కలుగుతుంది?
5. శోధన నుండి తప్పించుట మన సొంత ప్రయత్నము లేకా దేవుడు భద్ర పర్చుశక్తియా?

# యోహాను - 21

ఆధునిక అనువాదముల వాక్య విభజన

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి |
|---|---|---|---|---|
| ఏడుగురు | సముద్రపు ఒడ్డున | ముగింపు | ఏడుగురు | |
| శిష్యులకు యేసు | అల్పాహారము | | శిష్యులకు యేసు | |
| ప్రత్యక్షమగుట | 21:1-14 | 21:1-3 | ప్రత్యక్షమగుట | |
| 21:1-14 | | | 21:1-3ఎ | |
| | | 21:4-8 | 21:3బి-5ఎ | |
| | | | 21:5బి | |
| | | | 21:6 | |
| | | 21:9-14 | 21:7-10 | |
| | యేసు పేతురును | | | |
| యేసు మరియు | తిరిగి ప్రతిష్ఠించుట | | యేసు మరియు | |
| పేతురు | 21:15-19 | 21:15-19 | పేతురు | |
| 21:15-19 | | | 21:15ఎ | |
| | | | 21:15బి | |
| | | | 21:15సి-16ఎ | |
| | | | 21:16బి | |
| | | | 21:16సి-17ఎ | |
| | | | 21:16బి | |
| | ప్రియ శిష్యుడు | | 21:17సి-19 | |
| యేసు మరియు | మరియు ఆయన | | యేసు మరియు | |
| ప్రియ శిష్యుడు | పుస్తకము | 21:20-23 | ఇతర శిష్యుడు | |
| 21:20-23 | 21:20-25 | | 21:20-21 | |
| | | | 21:22 | |
| | | 21:24-25 | 21:23 | |
| 21:24 | | | 21:24 | |
| | | | ముగింపు | |
| 21:25 | | | 21:25 | |

**పఠనా చక్రము మూడు (పే.8 చూడుము)**
పేరాగ్రాఫ్ పరిదిలో అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుట.

ఇది అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైబిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు.

ఒకే పర్యాయములో అధ్యాయము మొత్తము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను ఐదు ఆధునిక తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగాలుగా విభజంచుట తెలుసుకొనుటకు ఆధారమైయున్నది. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నాది.

1. పేరాగ్రాఫ్ ఒకటి
2. పేరాగ్రాఫ్ రెండు
3. పేరాగ్రాఫ్ మూడు
4. మొదలగునవి

**1-25 వచనములకు కాలనుగుణ ఆలోచనలు**

ఎ. ఇది 20:31లో సువార్త ముగిస్తున్నట్లుగా కనబడుచున్న కారణముగా 21 వ అధ్యాయమును గూర్చి విస్తారమైన చర్చ జరిగింది.

అయినప్పటికినీ ఏ గ్రీకు ప్రతి 21 అధ్యాయమును విడిచిపెట్టలేదు.

బి. వచనము 25 తరచుగా తరువాత చేర్చబడినదిగా భావించుదురు ఎందుకనగా కొన్ని వ్రాత ప్రతులులో యోహా 7:53-8:11

24వచనము తరువాత ఉంచబడింది.సినాయిల్ అను పురాతన చేతివ్రాతలలో, శాస్త్రులు వాస్తవముగా 25 వచనమును

విడిచిపెట్టి మరియు దీనిని ఉంచుటకు వెనుకకు వెళ్ళి, అలంకారప్రాయమైన విషయములను తీసివేసినారు.

సి. యోహాను సువార్త యొక్క అంతర్భాగము కానప్పటికి, 21వ అధ్యాయము అపోస్తులుని యొక్క హస్తమునుండియే ఖచ్చితంగా

వచ్చింది. ఇది ఆదిమ సంఘము యొక్క రెండు ప్రశ్నలకు సమాధానము నిచ్చుచున్నది. 1 పేతురు తిరిగి తన పూర్వపు స్థితికి

వచ్చినాడా? 2 యోహాను దీర్ఘకాల జీవితకాలమును గూర్చిన ఖ్యాతి ఏమిటి?

**వాక్యము మరియు పదముల ద్యానము.**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 21:1-3.**

**1. అటు తరువాత యేసు తిబెరియ సముద్ర తీరమున శిష్యులకు మరల తన్ను ప్రత్యేక్షపరచుకొనెను. ఆయన తన్ను ప్రత్యేక్షపరచుకొనిన విధమేదనగా.। 2.సీమోను పేతురును, దిదుము అనబడిన తోమాయు, గలిలయాలోని కానా అను ఊరువాడగు నతనయేలును, జెబెదయి కుమాళ్లును, ఆయన శిష్యులలో మరి ఇద్దరుని కూడియుండిరి.। 3.సీమోను పేతురు-నేను చేపలు పట్టబోదునని వారితో అనగా వారు-మేమును నీతో కూడా వచ్చెదమనిరి. వారు వెళ్లి దోనె ఎక్కిరి కాని ఆ రాత్రి యేమియు పట్టలేదు.।**

**21:1 "తిబెరియ సముద్రము"** తిబెరియ గలిలయ యొక్క రోమియుల పరిపాలనా సంబంధమైన

ముఖ్యపట్టణము.ఇక్కడ నీటి సముదాయాన్ని గలిలయ సముద్రముగా సంబోదించుదురు.(6:1) లేక గెన్నెసరేతు (మత్త 14:34; మార్కు 6:35; లూకా 5:1) మరియు పా.నిలో చిన్నరెతు సరస్సుగా తెలియబడింది (సంఖ్యా 34:1; ద్వితీ 3:17; యోహా 11:2; 12:3; 13:27; 19:35 1రాజు 15:20)

**"అతడు తన్ను తాను ఈ విధంగా ప్రత్యక్షపరచుకొనెను"** ఈ క్రియ "పూర్తిగా కనుపరచుకొనుట" లేక "స్పష్టంగా" చూపించుట అను వివరణ కలిగియున్నది. (1:31; 2:11; 7:4; 9:3; 1యోహా 1:2; 2:28; 3:2; 4:9) మత్తయిలో ఈ కలయిక గలిలయలో కొండ మీద (16:32; 28:7; 10,16) గొప్ప ఆజ్ఞను ఇచ్చుటకు ఏర్పాటు చేయబడింది. యోహానులో తిబెరియ సముద్రము వద్ద ఏర్పాటు చేయబడింది. ఈ ప్రత్యక్షతలో యేసు (రెండు ప్రశ్నలు) ఆది సంఘంనకు శ్రద్ధ కలిగిన రెండు ప్రశ్నలకు జవాబిచ్చుచున్నాడు. 1.పేతురు పునర్నియామకం మరియు 2.ప్రఖ్యాతిగాంచిన యోహాను మరణించియున్నాడా? లేదా

**21:2 "జెబెదయి కుమారులు"** ఇది యాకోబు, యోహానులును సూచించుచున్నది (మత్త 4:21) యాకోబు, యోహాను పేరులు యోహాను సువార్తలో ప్రస్తావించబడలేదు.

**21:3** సీమోను పేతురు వారితో **"నేను చేపలు పట్టుటకు పోవుచున్నాను"** అని చెప్పెను, ఇది వర్తమానకాలము అనేక రకమైన సిద్ధాంతములు ఈ చేపలు పట్టుటకు సంబంధించియున్నది. 1.ఇది యేసు వారిని నియమించే సమయము వరుకు జరుగు విశ్రాంతినిచ్చే ప్రమాణమైయుంది.(మత్త 26:32; 28:7,10) 2.ఇది డబ్బు సంపాదించే ఉద్దేశ్యము ఏర్పాటు చేయబడి ఉన్నది; లేక 3. ఇది పేతురు చేపలుపట్టు వృత్తిని తిరిగి తెలియజేచుటకైయున్నది. ఈ అధ్యాయము లూకా 5 అధ్యాయమునకు సమాంతరముగా ఉన్నది.

**"ఆ రాత్రి వారు ఏమియు పట్టలేదు"** గమనించండి. ఈ మనుష్యులు రోగులను స్వస్థపరచగలవారు దయ్యములను వెళ్ళగోట్టి గలిగినవారు అయినప్పటికినీ అన్ని సమయములులో అన్ని విషయములు కొరకు ఆశ్చర్యకార్యములు చేయుశక్తి కలిగియుండలేదు. ఈ క్రియ చేపలు పట్టుట కొరకు నూతన నిబంధనలో ఎక్కడ వాడబడియుండలేదు. సాధారణంగా ఇది ఒకనిని బందించుటకు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 21:4-8.**

**4.సూర్యోదయమగు చుండగా యేసు దరిని నిలిచెను, అయితే ఆయన యేసు అని శిష్యులు గుర్తుపట్టలేదు.। 5. యేసు- పిల్లల్లారా,భోజనమునకు మీ యొద్దకు ఏమైనా ఉన్నదా? అని వారిని అడుగగా.। 6.లేదని వారాయనతో చెప్పిరి. అప్పుడాయన-దోనె కుడిప్రక్కన వల వేయుడి మీకు దొరుకునని చెప్పెను గనుక వారాలాగు వేయగా చేపలు విస్తారముగా పడినందున వల లాగలేక పోయిరి.। 7.కాబట్ట యేసు ప్రేమించిన శిష్యుడు-ఆయన ప్రభువు సుమీ అని పేతురుతో చెప్పెను. ఆయన ప్రభువని సీమోను పేతురు విని, వస్త్రహీనుడై యున్నందున పైబట్ట వేసి సముద్రములో దుమికెను.। 8.దరి యించుమించు ఇన్నూరు మూరల దూరమున్నందున తక్కిన శిష్యులు చేపలుగల వల లాగుచూ ఆ చిన్న దోనెలో వచ్చిరి.।**

**21:4 "అయితే శిష్యులు యేసుని గుర్తుపట్టలేదు"** యేసు గుర్తించుటలో అసాధ్యమునకుగాను ఇక్కడ అనేక సిద్ధాంతములు కలవు; 1.ఇది చాలా చీకటి 2.అతడు దూరముగా కూడా ఉన్నాడు 3.వారు బాగా అలసియున్నారు. 4.యేసు కొంచెం వ్యత్యాసంగా (యోహా 21:12; మత్త 28:16-17; లూకా 24:13) లేక 5.వారు ఆయనను గుర్తించుకుండునట్లు దేవుడు వారిని చేసియున్నాడు.

**21:5 "పిల్లలు"** ఇది అలంకారప్రాయంగా వాడబడింది. రెండు పదములు చిన్నపిల్లలు కొరకు సాధారణముగా నూతన నిబంధనలో వాడబడినది. పైడియోన్ అతి తక్కువగా వాడబడింది.ఇది సాధారణంగా యోహాను సువార్తలోను 1యోహాను పత్రికలోను వాడబడిన టెక్నిమోన్‌కు భిన్నమైనది. ఈ పదము కేవలము 4:49,16:21లోను

మరియు ఈ వచనంలోను కనబడును. ఈ పదములు పర్యాయ పదాలుగా 1 యోహానులో 2:13,18లో పైడియోన్ 2:1,12,28లో టెక్నియోన్‌లుగా వాడబడినవి.

**21:6** యేసు ఆయన వారిని మొదటిసారిగా లూకా 5:1-11లో, పిలిచినపుడు ఏ విధముగా ప్రవర్తించారో అదే రీతిగా ఆయన ప్రవర్తించుచున్నాడు. ఈ అధ్యాయము యొక్క గుణలక్షణముగా రెండు భిన్నమైన గ్రీకు పదములు వాడియున్నారు. వచనం 3 మరియు 6లో చిన్నబోటు 8వ వచనంలో యోహాను ఈ అధ్యాయములో అనేక సార్లు తన సాహిత్య ప్రత్యేకతను చూపించాడు.

**21:7 ఎన్.ఎ.ఎస్.బి "అతడు తన పై వస్త్రమును తీసివేసి (పనికై అతడు మునిగెను)"**
**ఎన్.కె.జె.వి "అతడు తన పై వస్త్రమును తీసివేసెను ( అతడు దానిని తీసివేసెను)"**
**ఎన్.ఆర్.ఎస్.వి "అతడు కొన్ని వస్త్రములు తీసివేసెను, గనుక దిగంబదిమాయెను"**
**టి.ఇ.వి "అతడు అతనిపై వస్త్రమును తీసివేసెను ( అతడు తన వస్త్రములను తీసివేసెను)"**
**ఎన్.జె.బి "పేతురు అతని పై వస్త్రమును తీసివేసెను (అతడు ఒంటి మీద ఏమియు కలిగియుండలేదు)"**

మొదటి శతాబ్దములో, పాలస్తీనా ప్రజలు బయట వేసుకునే పై వస్త్రమును ధరించేవారు మరియు లోపల ఒంటికి పట్టియున్నట్లు పొడుగాటి వస్త్రమును ధరించేవారు. పేతురు తన బయట వస్త్రమును అంగీని తీసివేసి, అతనిలో వస్త్రమును చుట్టునడుముకు చుట్టుకొనెను.

**"కాబట్టి యేసు ప్రేమించిన శిష్యుడు"** ఇది సువార్త రచయిత, అపోస్తులుడు అయిన యోహాను అని సూచించున్నది (13:23; 20:2,3,8; 21:20) యోహాను సువార్తలో అతని పేరు చెప్పబడలేదు.

**"ఈయన ప్రభువు"** "కూరియస్" పదము గ్రీకుపదము "వ్యక్తి""అయ్యా" "యాజమానుడు" "స్వంతగాడు" లేక "ప్రభువు"కు వాడబడింది. కొన్ని సందర్భాలలో ఇది సాధారణముగా ఒక వ్యక్తిని గుర్చి సంబోధించుటకు వాడబడిది,కాని ఇతరమైన వాటిలో ఇది వేదాంతపరమైన యేసు యొక్క దైవత్వమునకు ఋజువు. ఈ సందర్భాములో ఈ జాలరులు ఈ వ్యక్తిని సముద్రపు ఒడ్డున, పునరుత్థానుడైను మహిమపర్చబడిన ప్రభువుగా గుర్తించారు.

తర్జుమా యొక్క ప్రారంభం పా.ని వాడులకలో నుండి వచ్చింది, అక్కడ యెహోవా అను పదము ప్రభువు తర్జుమా చేయబడింది. ఇది యూదులు దైవము కొరకు ఈ నిబంధన పేరును పలుకుటకు భయపడుచున్న కారణమున సంభవించింది. గనుక వారు మరియొక హెబ్రీ పదము, అదోనాయ్, దానికి బదులుగా వాడియున్నారు అది కురియోస్ సరిపోతుంది.ప్రభువు అనే బిరుదు (ఫిలిప్పి 2:9-11) అన్ని నాములకంటే పైనున్న నామము. ఇది ఆదిమ సంఘములో బాప్తిస్మము సంబంధమైన ఒప్పుకోలులో భాగము. యేసు ప్రభువైయున్నాడు. (రోమా 10:9,13)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 21:9-14.**

**9.వారు దిగి దరికిరాగానే అక్కడ నిప్పులును వాటిమీద ఉంచబడిన చేపలును రొట్టెయు కనబడును.। 10.యేసు-మీరిప్పుడు పట్టిన చేపలలో కొన్ని తీసుకొని రండని వారితో చెప్పగా.। 11.సీమోను పేతురు దొనె ఎక్కి వలను దరికి లాగెను; అది నూట ఏబది మూడు గొప్ప చేపలతో నిండియుండెను;। 12.చేపలు అంత విస్తారముగా పడినను వల పిగలలేదు. యేసు-రండి భోజనము చేయుడని వారితో అనెను.ఆయన ప్రభువని వారికి తెలిసినందున-నీవెవడవని శిష్యులలో ఎవడును ఆయనను అడుగతెగింపలేదు.। 13.యేసు వచ్చి ఆ రొట్టెను తీసుకొని వారికి పంచిపెట్టెను. అలాగే చేపలను కూడా పంచిపెట్టెను.। 14.యేసు మృతులలో నుండి లేచిన తరువాత శిష్యులకు ప్రత్యేక్షమైనది యిది మూడవసారి.**

**21:9 "నిప్పులును వాటి మీద నుంచబడిన చేపలను, రొట్టెలను"** ఈ ఉదయకాలపు అల్పహారము యొక్క సహవాసము కొరకు మరియు వేదాంతపరమైన ఆలోచన కొరకు వేదాంపరమైన ఆలోచనలు 1. ఈ భాగము పేతురు మరియొక నిప్పుతో కూడిన సందర్భములోని అబద్దాన్ని చూపించుచున్నది (18:18). ఈ పదము ఈ స్థలములోను మరియు ఆ వచనము కనుగొనగలము మరియు 2.యోహాను సువార్త మరియు 1 యోహాను మెస్సయ్యా యొక్క, నిజమైన మానవత్వము తృణీకరించే నా స్టసిజమ్ అను తప్పడు సిద్ధాంతాన్ని ఖండించుటకు వ్రాసియున్నాడు. యేసు వారితో కలిగి భోజనం చేసియున్నాడు.

**21:10** ఈ పారాగ్రాఫ్ చేప కొరకు రెండు భిన్నమైన పదములు అక్కడ కలవు. 1.వచనం 9,10 మరియు 13లో ఆస్పారియన్ అనగా చిన్నచేప అని అర్థము 2.వచనం 6,8 లేక 11లో పదము (ఇక్తూస్), అనగా పెద్దచేప, అవి ఈ సందర్భములో ఒకదానికి ఒకటి మార్పు చేసుకొనుటకు వీలుకలుగునట్లుగా వాడబడినట్లు కనబడుచున్నది.

**21:11 "నూట ఏబై మూడు"** ఈ సందర్భములో ఈ సంఖ్యకు ప్రత్యేకత అక్కడ కనబడుటలేదు; ఇది ఒక సాధారణమైన ప్రత్యేక్షసాక్ష వివరము మాత్రమే. ఏమైనప్పటికినీ ఆదిమ సంఘము యొక్క అనవసరమైన పోలిక చేయు విధానము ఈ సంఖ్యను 1.నూరు అన్యులకు, యాబై యూదులకు మరియు మూడు త్రిత్వము అని సిరిల్ చెప్పాడు. 2.అగస్టీన్ ఈ సంఖ్యను పది ఆజ్ఞలకును మరియు ఏడు ఆత్మీయ వరములకును, అనగా 70 సంఖ్యకు సమానమైనట్టు అగస్టిన్ సూచించాడు. 1,2,3,4 ఇలా 17 వరకు కలిపిన యెడల 153 వచ్చును. ధర్మశాస్త్రము మరియు ద్వారా వచ్చిన వారు 153 మంది అని అగస్టీన్ చెప్పాడు. 3.153 రకాల చేపలు ఉన్నాయి కావున ఇది అన్ని దేశములు క్రీస్తు దగ్గరకు రావటానికి అని జెరోమ్ చెప్పాడు. రూపకాలం కారములో ఉన్నా ఈ వ్యాఖ్యాన కర్త తర్జుమానికుని యొక్క తెలివిని గూర్చి చెప్పుచున్నదిగాని అసలైన రచయిత యొక్క ప్రేరేపణ కాదు.

**"చేపలతో వల నిండియుండినప్పటికినీ, వల చినిగిపోలేదు"** ఇది సాధారణమై ప్రత్యేక్ష సాక్షము లేక ప్రస్తావించబడిన సంఘటనలను సూచించుచుండవచ్చును మరియు ఇక్కడ ఒకటి కలుపబడియుండవచ్చును.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 21:15-19.**

**15.వారు భోజనము చేసిన తరువాత యేసు సీమోను పేతురును చూచి యోహాను కుమారుడైన సీమోను వీరి కంటే నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా? అని అడుగగా అతడు-అవును ప్రభువా నేను నిన్ను ప్రేమించుచున్నానని నీవె ఎరుగదవని ఆయనతో చెప్పెను; యేసు-నా గొఱ్ఱ పిల్లలను మేపుమని అతనితో చెప్పెను.। 16.మరల ఆయన-యోహాను కుమారుడవైన సీమోను, నన్ను ప్రేమించుచున్నావా? అని రెండవసారి అతనిని అడుగగా అతడు-అవును ప్రభువా, నేను నిన్ను ప్రేమించుచున్నానని నీవే యెరుగుదవని ఆయనతో చెప్పెను; ఆయన-నా గొఱ్ఱెలను కాయుమని చెప్పెను.। 17.మూడవసారి ఆయన-యోహాను కుమారుడైన సీమోను,నన్ను ప్రేమించుచున్నావా? అని అతనిని అడిగెను-నన్ను ప్రేమించుచున్నావా అని మూడువసారి తన్ను అడిగినందున పేతురు వ్యసనపడి-ప్రభువా, నీవు సమస్తము ఎరిగినవాడవు, నిన్ను ప్రేమించుచున్నానని నీవే యెరుగుదువని ఆయనతో, చెప్పెను.। 18.యేసు-నా గొఱ్ఱెలను మేపుము, నీవే యౌవనుడవై యుండినప్పుడు నీ అంతట నీవే నడుము కట్టుకొని నీకిష్టమైన చోటికివెళ్లచుంటివి; నీవు ముసలివాడవైనప్పుడు నీ చేతులు నీవు చాచుదువు, వేరొకడు నీ నడుము కట్టి నీ కిష్టము కాని చోటికి నిన్ను మోసికొని పోవునని నీతో నిశ్చయముగా చెప్పుచున్నానని అతనితో చెప్పెను.। 19.అతడు ఎట్టి మరణము వలన దేవుని మహిమపరచునో దాని సూచించి ఆయన ఈ మాట చెప్పెను. ఇట్లు చెప్పి నన్ను వెంబడించుమని అతనితో అనెను.।**

**21:15** యోహాను కుమారుడైన సీమోను పేతురు అని యేసు అతనిని పిలుచుటలేదను విషయాన్ని గమనించండి. పేతురు ఇతడు బండమైయున్నాడు.

**"ప్రేమ...ప్రేమ...ప్రేమ"** అక్కడ ముమ్మారు పలుకుట పేతురు ప్రధానయాజకుని మందిరములో ముమ్మారు అబద్ధమాడిన దానికి సంబంధించినట్టు స్పష్టముగా కనబడుచున్నది.(18:17,25,27) ఈ భాగమంతా సమాంతరకార్యాలు మరియు భేదములు ఉన్నాయి 1.ప్రేమ (ఫిలియో) వ్యతిరేకంగా ప్రేమ (అగాపే) 2.గొర్రెపిల్లలు వ్యతిరేకంగా గొర్రెలు మరియు 3.ఎరుగుటకు గినోస్కో ముఖాముఖిగా ఎరుగుట (ఒయిడో) అక్షరార్ధమైనది ఏదైనవుందా లేక ఈ పదముల మధ్య ఉద్దేశ్యపూర్వకమైన తేడాలు ఏమైనావున్నాయా అనే చర్చ ఇక్కడ వుంది. యోహాను తరచూ పలువిధానాలు వాడాడు. ప్రత్యేకంగా ఈ అధ్యాయములో ("పిల్లలు" కొరకు రెండు పదములు "దోనె" మరియు "చేప") ఈ సందర్భములో గ్రీకు పదములైన అగాపే మరియు ఫీలియో మధ్య కొంత ప్రత్యేకతను ఉన్నది, కాని ఇది కోయినే గ్రీకులో అవి అన్నీ పర్యాయపదాలే గనుక ఈ విషయాన్ని మనము విస్మరించలేము (3:35; 5:20;11:3,5).

**"నీవు నన్ను వీరికంటే ఎక్కువగా ప్రేమించుచున్నావా"** ఈ ప్రశ్న యొక్క అంశంకు వ్యాకరణ యుక్తంగా రెండు విభిన్న అర్ధములను సూచించుచున్నట్లుగా వుంది. కొంతమంది ఇది 1. చేపలు పట్టడం వృత్తిగానూ 2.పేతురు ఇతర శిష్యులు అందరికంటే యేసుని ఎక్కువగా ప్రేమించుచున్నని ఇంతకుముందే ప్రకటించుటను (మత్త 26:33; మార్కు 14:29 మరియు యోహా 13:37) లేక 3.మొదటి వాడుగా వున్నవాడు అందరికి సేవకుడుగా వుండాలి. (లూకా 9:46-48; 22:24-27) అని సూచించుచున్నది చెప్పుచున్నారు.

**"నా గొఱ్ఱెలను మేపుము"** ఇది ఒక ప్రజంట్ యాక్టివ్ ఇండికేటివ్. ఈ మూడు ప్రకటనలు ఒకే వ్యాకరణ రూపములో వున్నాయి.(వచనం 16 మరియు 17) కాని మాటలలో కొంచెం తేడా (నా గొఱ్ఱెలను మేపుము, నా గొఱ్ఱెలను కాయుము).

**21:17 "ప్రభువా నీకు సమస్తము తెలియును"** పేతురు ఎక్కువగా మాట్లాడకపోవుడం నేర్చుకుంటున్నాడు. అతడు మంచి వేదాంతమును వ్యక్తము చేయుచున్నాడు. (2:25; 6:61,64; 13:11; 16:30)

**21:19 "ఎట్టి మరణము వలన అతడు దేవుని మహిమ పర్చునో దానిని సూచించెను"** పేతురు తలక్రిందులుగా సిలువ వేయబడుట ద్వారా మరణించెను అని.సాంప్రదాయము రూడిపర్చుచున్నది. ఎక్లిషియాస్టికల్ చరిత్రలో వాల్యుమ్ 3:1లో యూసుబయస్ చెపుతున్నాడు. పేతురు పొందు గలతియ, బితునియలో కప్పదొయ మరియు చెదరిపోయిన యూదుల ఆసియాలో భోదించియున్నాడని విశ్వసించిరి.రోమాకు వెళ్ళి తన స్వంత కోరికమేరకు తలక్రిందుగా పెట్టబడి సిలువవేయబడినాడు. 1:14లో నోటుచూడుము.

**"నన్ను వెంబడిచుము"** ఇది ప్రజెంట్ యాక్టివ్ ఇండికేటివ్. 22వచనం లాగే ఇది పేతురుని నాయకత్వనకు తిరిగి నియమించుట మరియు నూతనపరచుటకు సంబంధించియున్నది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 21:20-23.**

**20.పేతురు వెనుకకు తిరిగి, యేసు ప్రేమించిన వాడును, భోజనపంక్తిని ఆయన రొమ్మున అనుకొని-ప్రభువా, నిన్ను అప్పగించువాడెవడని అడిగిన వాడునైన శిష్యుడు తమ వెంట వచ్చుట చూచెను.। 21.పేతురు అతనిని చూచి-ప్రభువా, యితని సంగతి ఏమగునని యేసును అడిగెను.। 22.యేసు-నేను వచ్చు వరకు అతడుండుట నాకిష్టమైతే అది నీకేమి? నీవు నన్ను వెంబడించుమనెను.। 23.కాబట్టి ఆ శిష్యుడు చావడను మాట సహోదరులలో ప్రచురమాయెను. అయితే చావడని యేసు అతనితో చెప్పలేదు గాని-నేను వచ్చువరకు అతడుండుట నాకిష్టమైతే అది నీకేమని చెప్పెను.**

**21:20 "యేసుని ప్రేమించిన శిష్యుడు"** ఇది 13:25లోని ప్రస్తావనను సూచించును. ఎందుకు అతడు రహస్యమైన విధానములో నియమించాడో తెలియదు (13:23; 19:26; 20:2; 21:7,20) సమీప సిద్ధాంతములు (1) యూదుల ఆచారసంబంధమైన మొదటి శతాబ్ధపు రచనలలో రచయిత పేరును నమోదు చేయలేదు. (2) యేసుని

వెంబడించినప్పటికి యోహాను బహు యవ్వనస్థుడు లేక (3) యోహాను మాత్రమే యేసు ప్రశ్నించబడినపుడు, సిలువవేయబడినపుడు ఆయనతో వున్నాడు.

**21:22 "యేసు-నేను వచ్చు వరకు అతడుండుట నాకిష్టమైతే అదినీకేమి?"** ఇది మూడవతరగతి షరతులతో కూడిన వాక్యము. మనము గుర్తించుకోవలసినది ఏమనగా మన స్వంత వరములు పరిచర్యలతో వ్యవహరించుచున్నవారమైయున్నాము మరియు ఇతరుల కొరకు దేవుడు ఏ ప్రణాళిక కలిగియునాడో వాటితో పట్టించుకోనుట 21వ అధ్యాయము ఇంచుమించు ఈ కారణమును బట్టి చేర్చబడింది. స్పష్టంగా అక్కడ ఒక నానుడివుండి అది రెండవ రాకడ వరకు యోహాను బ్రతికే ఉంటాడని. (యోహాను పరోషియాను గూర్చి మాట్లాడాడు (14:23; 1 యోహా 3:2)

**"నన్ను వెంబడించుము"** ఇది యోహాను సువార్త యొక్క వ్యక్తిగత ఆహ్వానమును వివరించుచున్నది. (1:43; 10:27; 12:26; 21:19,22).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 21:24.**

**24. ఈ సంగతులను గూర్చి సాక్ష్యమిచ్చుచు ఇవి వ్రాసిన శిష్యుడు ఇతడే, ఇతని సాక్ష్యము సత్యమని యెరుగుదుము.**

**21:24 "ఈ సంగతులు వ్రాసెను"** ఇది 20-23 వచనములను (2) 21వ అధ్యాయము లేక (3) సువార్తనంతటినా? సూచించునా? జవాబు అస్పష్టము.

**"మనము ఎరుగుదము ఆయన సాక్ష్యము సత్యము అని"** సర్వనామము "మనము" అనేది ఏ ప్రత్యేకమైన గుంపును సూచించున్నాదో స్పష్టంగా తెలియదు. యోహాను సువార్త యొక్క సత్యము యొక్క నిశ్చయతలోనికి ఇతరులను తెచ్చుటకు అది స్పష్టమైయున్నది. ఇది బహుశా ఎఫిసె పెద్దలను సూచించిచున్నది. ఇది యోహాను జీవించిన పరిచర్య చేసిన మరణించిన ప్రాంతము. ఆదిమ సంస్కృతి నిశ్చయపరుచుచున్నది ఏమిటనగా వయస్సులో పెద్దవాడైన యోహానును ఎఫిసె పెద్దలు అతని స్వంత సువార్తను వ్రాయుటకు ప్రేరేపించారు కారణమేమనగా అపోస్తులు అందరు మరణించారు. మరియు యేసుని గూర్చి తప్పుడు సిద్ధాంతము పెరుగుచున్నవి. గనుక యోహాను వ్రాయమని అడిగారు.

**ప్రత్యేక అంశము చూడుము, 1:8 లో యేసుకు సాక్ష్యులు**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 21:25.**

**25.యేసు చేసిన కార్యములు ఇంకను అనేకములు కలవు. వాటిలో ప్రతి దానిని వివరించి వ్రాసిన యెడల అట్లు వ్రాయబడిన గ్రంథములకు భూలోకమైనను చాలదని నాకు తోచుచున్నది.**

**21:25** 25వ వచనము రెండు కారణములను బట్టి విభేదము కలిగియుంది. అందులో (1).యోహాను 7:53-8:11 అనేక వ్రాత ప్రతులలో 24వ వచనము 25 వచనము మధ్య ఇమడ్చబడినది. సినాయిటికన్ వ్రాత ప్రతులలో శాస్త్రీ అలంకారప్రాయమైన మాటను తొలగించి తరువాత 25వ వచనమును ఇరికించాడు. ఇది బ్రిటిష్ మ్యూజియమ్‌లో అల్ట్రావైలెట్ కిరణాల ద్వారా కనిపెట్టారు.ఈ వచనము ప్రత్యేకముగా మనకు తెలియజేయున్నది ఏమిటినగా సువార్త రచయితలు కొన్ని విషయాలు నిన్ను కొని వ్రాసారు. వ్యాఖ్యాన సంభందమైన ప్రశ్న ఏమంటే ఎందుకు ప్రతీ సువార్త రచయిత దీనిని వారు చేసినటే ఎందుకు వ్రాసారు వారు దానిని ఎందుకు కలపలేదు.

**చర్చించుకోను ప్రశ్నలు:-**

ఇది ద్యానించుటకు నడిపే వ్యాఖ్యానము దానర్థము బైబిలును మీ స్వంతం అర్థముచేసు కోవడములో దానిని మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనము కలిగియున్న వెలుగులో నడవవలెను మీరు, బైబిలు, పరిశుద్ధాత్మడు అర్థము చేసుకొవడములో ప్రాముఖ్యమైనవారు. మీరు దీనిని వాఖ్యానకర్తకు ముడి పెట్టకూడదు.

**ఈ సంభాషణ ప్రశ్నలు ఈ పుస్తకపు ఈ విభాగములో పెద్ద విషయముల ద్వారా అలోచించుటకు**

**సహాయపడేందుకు సహకరించును.**

అవి ఆలోచనను పట్టించేవి ఖచితముగా కాదు.

1. యోహాను 21 లూకా 5కు ఎలాగు పోలిక కలిగియున్నది.
2. ఎందుకు శిష్యులు యేసును వెంటనే గుర్తు పట్టలేకపోయిరి?
3. యేసుని ప్రేమించిన శిష్యుడు ఎవరు?
4. ఎందుకు యేసు పేతురును నన్ను ప్రేమించుచున్నావా అని ముమ్మారు అడిగారు?
5. ఆయన తిరిగి వచ్చేవరకు యోహాను బ్రతికే వుంటాడని యేసు చెప్పాడా?
6. 24వ వచనములో ఎవరిని గూర్చి సూచించబడింది?
7. 25వ వచనము అసలైనదేనా?

# మొదటి యోహాను పత్రిక

**మొదటి యోహాను పత్రిక పరిచయం :**
**పుస్తకము యొక్క ప్రత్యేకత:**

ఎ). ఈ మొదటి యోహాను పత్రిక ఒక వ్యక్తికిగాని ఏదైన ఒక సంఘమునకు గాని అధికారము నుండి ఉద్దేశ్యపూర్వకముగా వ్రాయబడినది కాదు.

1. ఈ లేఖకు పరంపర పరిచయము లేదు (ఎక్కడనుండి ఎక్కడకు)
2. ఈ లేఖకు వ్యక్తిగత శుభకాంక్షలు కాని, ముగింపు వర్తమానములు గాని లేవు.

బి). ఇక్కడ వ్యక్తిగతమైన ప్రస్థావన లేదు. ఇది ఎఫేసి పత్రిక యాకోబు పత్రికవలె ఊహించని విదముగా అనేక సంఘములకు వ్రాయబడెను. నూతన నిబంధనలో రచియిత పేరులేని పుస్తకం హెబ్రీపత్రిక, మొదటి యోహాను పత్రిక. ప్రస్తుతం విశ్వాసులు ఎదుర్కొంటున్న అబద్ద బోదనలకు అని స్పష్టమగుచున్నది.

సి). ఈ లేఖ శక్తివంతమైన వేదాంతగ్రంధము.

1. యేసుక్రీస్తు యొక్క ముఖ్యత్వము.
   ఎ. సంపూర్ణ మానవుడు , సంపూర్ణ దేవుడు
   బి. యేసుక్రీస్తునందు విశ్వాసముంచుట ద్వారానే రక్షణ కలుగును కాని ఆచారములను ఆచరించుట వలన వాటి గుప్తమైన అనుభవము వలన కలుగదు.

2. క్రైస్తవ జీవిత విధానము యొక్క ప్రాద్యానత (నిజమైన క్రైస్తవ్యానికి మూడుమెట్లు)
   ఎ. సహోదర ప్రేమ.
   బి. విధేయత
   సి. పతనమైన మానవుల ఆచారాలను తిరస్కరించుట

3. నజరేయుడైన యేసు నందు విశ్వాసముంచుట వలన కలుగు నిత్యరక్షణ నిశ్చయత
4. అబద్దబోధకులను ఎలా గుర్తించవలెను.

డి. నూతన నిబందన రచయితలలో (కొయినేగ్రీకు) యోహాను రచనలు చిక్కులులేకుండా ఉంటాయి. (ముఖ్యంగా 1 యోహాను) తన రచనల ద్వారా యేసు క్రీస్తును గూర్చిన నిత్యమైన సత్యములను సంపూర్ణముగా బయలుపర్చెను. (యోహాను1:5- దేవుడు వెలుగై యున్నాడు; 4:8,16 దేవుడు ప్రేమయై యున్నాడు; 4:24; దేవుడు ఆత్మయై యున్నాడు.

ఇ. యోహాను పత్రిక యోహాను సువార్తకు అనుబందమై యుండవచ్చును. మొదటి శతాబ్దంలో నాస్టిసిజమ్ తప్పుడు బోదకులు ఈ రెండు పుస్తకాలకు ఆధారమైయుండవచ్చును. యోహాను సువార్త సువార్తీకరణను గూర్చిన దాహం కలిగి ఉన్నది. అయితే 1యోహాను విశ్వాసులకు వ్రాయబడింది.

ఎఫ్. యోహాను తెలుపు, నలుపు(క్రైస్తత్వము)పదములలో వ్రాయుచున్నాడు. ఇది మృత సముద్రపు చుట్టల మరియు నాస్టిసిజమ్ అబద్దపు బోధకుల లక్షణము. మొదటి యోహాను స్వరూపమైన దైవత్వము శబ్ద అక్షణములు (వెలుగు×చీకటి)మరియు శైలి (వ్యతిరేఖ భావము, అనుకూల భావముతో కలిసి యుండుట) లో ఉన్నది. ఇది యోహాను సువార్తకు భిన్నమైనది. హెచ్చు, తగ్గులను ప్రదర్శించుచున్నది. (హెచ్చు × తగ్గు).

జి. యోహాను పత్రిక విషయాను క్రమణి చాలా కష్టమైనది. ఎందుకనగా దీనిలోని అంశములు పదే పదే ప్రస్తావించబడినవి. ఎందుకునగా ఈ పుస్తకము రకరకాల పద్దతులతో, సత్యములతో నేయబడిన విచిత్ర వస్త్రమువలెనున్నది.

**రచియిత:**

ఎ. యోహాను రచనల సముదాయము, యోహాను సువార్త 1,2,3యోహాను పత్రికలు మరియు ప్రకటన గ్రంధము యొక్క రచయితలతో 1యోహాను యొక్క రచయిత ఎవరన్నది కొంచెం వివాదాత్మకం.

బి. దీనిని గూర్చి రెండు ప్రాధమిక ఉద్దేశ్యములున్నవి.

1. సాంప్రదాయకం.

ఎ. ఆది సంఘపితరులు ఈ విషయంలో ఏకాభిప్రాయం కలిగి ఉన్నారు. దీని ప్రకారం 1యోహాను రచయిత యేసుక్రీస్తుకు ప్రియమైన అపోస్తలుడు , యోహాను

బి. ఆదిమ సంఘము యొక్క ఆధారముల సారాంశము.

1. రోము వాడైన క్లెమెంటు (క్రీ.శ. 90) 1వ యోహాను గూర్చి ప్రస్తావించడు.

2. స్ముర్ణవాడైన పోలీకార్ప్, పిలిప్పియన్ 7 (క్రీ.శ 110-140) లో దీనిని ఉదాహారించాడు.

3. జస్టిన్ మార్టిన్ యొక్క డైలాగ్ 123:9 (క్రీ.శ150-160)లో దీనిని ఉదాహారించాడు.

4. 1యోహాను గురించి ఈ క్రింది రచనలలో చెప్పబడింది.

ఎ. అంతియొకయవాడైన ఇగ్నేషియస్ (ఇతని రచనల కాలము అనిశ్చయము కానీ క్రీ.శ. 100 కు పూర్వము)

5. లియూన్స్‌వాడైన ఐరేనియస్ 1యోహాను పత్రిక రచన యోహానుకు ఆపాదించాడు. అబద్ధ బోధనలను గురించి 50 పుస్తకములు వ్రాసిన, ఆదిమ కాలమందలి తర్కవాది, తెర్తూలియన్ తరచుగా 1యోహాను గురించి ప్రాస్తావించాడు.

6. 1యోహాను పత్రిక రచయిత యోహాను సువార్తికుడు అని చెప్పిన ఇతర రచనలు క్లెమెంటు, ఆరిజన్ మరియు డైయోనీసియస్ యొక్క రచనలైన అలెగ్జాండ్రియా మురటోరియన్ ప్రేగ్మెంటు క్రీ.శ. 180-200) మరియు యొసూబియస్ (మూడవ శతాబ్దం).

7. జెరోమ్ (4వ శతాబ్దం రెండవ అర్ధభాగము) యోహాను రచయిత అని స్థిరముగా చెప్పాడు కానీ అతని కాలములో అనేకమంది దీనిని త్రోసిపుచ్చెనని అంగీకరించాడు.

8. యొప్పుతియ వాడైన తియొడరు, (క్రీ.శ. 392-428) వరకు అంతియొకయ బిషప్పు) యోహాను రచయితయైన యెడల అతనిని గూర్చి మనకు ఏమి తెలియును?

సి. ఒక వేళ యోహాను రచయితయైన యెడల అతనిని గూర్చి మనకు ఏమి తెలియును?

1. ఇతడు జెబెదయ మరియు సలోమిల కుమారుడు.

2. ఇతడు తన సహోదరుడైన యాకోబుతో కూడ జాలరి. (బహుశ అనేక సొంత దోనెలు ఉండియుండవచ్చును)

3. ఇతని తల్లి యేసు తల్లియైన మరియ సహోదరి అని కొంత మంది విశ్వాసము (యోహాను 19:25; మార్కు 15:20)

4. ఇతనికి (ఎ) దాసదాసీలు (మార్కు1:20) బి. అనేక దోనెలు సి. యెరూషలేములో ఒక ఇల్లు (మత్తయి 20:20) ఉ

ండినందున ఇతడు ధనవంతుడుగా కనబడుచున్నాడు.
5. యోహాను యెరూషలేములోని ప్రధానయాజకుని ఇంటికి తరుచుగా వెళ్ళు ఒరవడి కలదు. ఇది ఇతడు ఆ ప్రాంతములో తెలియబడిన వ్యక్తి అని తెలియజేయుచున్నది.(యోహాను 18:15-16)
డి. అపోస్తలులందరూ మరణించిన తరువాత కూడా యోహాను జీవించి యున్నాడనియు యెరూషలేములో మరియ చనిపోయిన తరువాత ఆయన చిన్న ఆసియా ప్రాంతానికి వెళ్ళి ఆ ప్రాంతములో పెద్ద పట్టణమైన ఎఫేసి పట్టణములో స్థిరపడెనని ఆది సంఘము యొక్క సాంప్రదాయము. ఈ పట్టణమునుండి అతడు కొనిపోబడి పత్మాసు ద్వీపములో (సముద్రము సమీపముననే యుండిన) బందింపబడి తరువాత విడిపింపబడి ఎఫెసీ పట్టణానికి తిరిగి వెళ్లాడు. (పోలీకార్ప్, పప్పియాస్ మరియు ఐరేనియస్ ప్రస్తావించిరని యొసూబియస్ దృష్టాంతపర్చాడు.
2. ఆధునిక పాండిత్యము.
ఎ. ఆధునిక పండితులలో అనేకమంది యోహాను రచనలన్నింటిలో పోలికలను గుర్తించారు. ప్రాముఖ్యంగా వాక్యభాగాలలో, శబ్ద సముదాయములు మరియు వ్యాకరణ రూపములు. దీనికి మంచి ఉదాహరణ ఈ రచనల లక్షణములు తెలియజేయు బలమైన భేదములు: జీవము×మరణము, సత్యము×అసత్యము. ఆ దినములలోని రచనలలో ఈ విధానమును చూడగలము;మృత సముద్రపుచుట్టలు, నాస్టిసిజమ్ గురించిన ఆరంభ రచనలలో చూడగలము.

**వ్రాయబడిన కాలము:**

వ్రాయబడిన కాలము స్పష్టముగా గ్రంధకర్తృత్వముతో ముడిపడి ఉన్నది.
ఎ. ఇకవేళ యోహాను పత్రికలను వ్రాసియుండిన యెడల, ముఖ్యముగా 1వ యోహాను పత్రిక, మనము మొదటి శతాబ్దపు చివరికాలాన్ని గురించి మాట్లాడు చున్నాము. ఇది నాస్టిసిమ్ అబద్దపు వేదాంతము / తత్వశాస్త్ర విదానాలు అభివృద్ధి చేసుకొనే కాలాన్నే మనకు ఇచ్చును, మరియు దీనికి వాడబడిన పదకేళి ఆ కాలానికి పంపబడుతుంది. (1యోహాను చిన్నపిల్లలు) ఇది వృద్ధుడైన ఒకడు యవ్వన గుంపుతో మాట్లాడు చుండినట్లు కనబడుచున్నవి. యేసు చనిపోయిన తరువాత యోహాను 68 ఏండ్లు బ్రతికియుండినట్లు జెరోమ్ చెప్పుచున్నాడు. ఇది సాంప్రదాయానికి సరిపడుతుంది.
బి. ఎ.టి. రాబర్ట్సన్ 1వయోహాను క్రీ.శ.85-95 ల మధ్యను, వ్రాయబడియుండగా యోహాను రచనలకు ఒక తేదీ ఆదునికి పాండిత్యానికి సమీపంగా యోహాను సువార్త క్రీ.శ. 95 సం॥లో వ్రాయబడెనని తలంచుచున్నాడు.
సి. ఐ.హవార్డ్ రచించిన ద న్యూ టెస్టమెంట్ కామెంటరీ ఆన్ 1జాన్ క్రీ.శ. 60-100 కు మధ్య ఇవ్వబడిన ఒక తేదీని నిర్ణయించుటకు వీలు కలుగుతుందని సూచించాడు.

**ఎవరికి వ్రాయబడింది:**

ఎ. ఎఫేసీ పట్టణాన్ని ప్రదాన నగరంతో కూడా రోమా సామ్రాజ్యములోని చిన్న ఆసియా (ప్రశ్చిమ టర్కీదేశము) ప్రాంతంములోని క్రైస్తవుల వ్రాయబడినదని సాంప్రదాయము చెప్పుచున్నది.
బి. చిన్న ఆసియాలో అబద్ధబోదలను ఎదుర్కొనుచున్న (కొలస్సీయులు, ఎఫెస్సీయులు) ప్రాముఖ్యముగా 1. క్రీస్తులోని మానవ లక్షణాలను తిరస్కరించి దైవలక్షణాలను మాత్రమే అంగీకరించిన డొసిటిక్ న్నాస్టిక్స్
2. వేదాంతాన్ని నైతిక విలువలను వేరుచేసిన యాంటియోనియన్ గ్నాస్టిక్స్, క్రైస్తవులకు వ్రాయబడినవి.
సి. ఇది పార్తియన్‌లకు (బబులోను దేశస్తులకు) వ్రాయబడినదని (4వ శత్దాబ్దం) అగస్టీన్ చెప్పాడు. ఇతడు కస్సియోడ్రస్ (16వశతాబ్దం)ను వెంబడించాడు. బహుశ సంగిద్దము 1పే 5:13 మరియు 2యోహాను వ. 1 లోను వాడబడిన ఎన్నికైన స్త్రీ మరియు బబులోనుకు చెందిన ఆను వాక్య భాగాలవలనై యుండవచ్చును.
డి. క్రీ.శ. 180-200 మధ్యలో రామాలో తయారు జేయబడిన క్రొత్తనిబంధన కేనన్ యైన మురటోరియన్ ఫ్రేగ్మెంట్ చెప్పునదేమనగా ఈ పత్రిక శిష్యులను, (చిన్న ఆసియాలోని ) బిషప్పులను అతడు ప్రోత్సహించిన తరువాత

వ్రాయబడెనని చెప్పుచున్నది.

**చిన్నమతావలంభవము** (అబద్ధపు బోదను అనుసరించుట)

ఎ. ఈ పత్రికయే తప్పుడు బోదలకు వ్యతిరేఖముగా స్పందించుట యనునది స్పష్టము. (మనము ఆలాగు చెప్పుకొనచు.. 16 మరియు ఆలాగు చెప్పినాడు.... 2:9; 4:20 (దయాట్రైబ్) (దూషణము)

బి. 1యోహానులో అంతరంగిక ఆదారముల ద్వారా అబద్దపు బోదకుల అభిప్రాయలకు కొన్ని ప్రాదమిక కారణాలకు మనము నేర్పు కొనవలెను.

1. యేసుక్రీస్తు యొక్క మానవావతారమును తిరస్కరించుట.
2. రక్షణ కార్యములో యేసు క్రీస్తు కేంద్రమను విషయాన్ని తిరస్కరించుట
3. మాదిరికరమైన క్రైస్తవ జీవిత విధానము లేకపోవుట
4. జ్ఞానమునకు సరియైన ప్రాముఖ్యత ఇవ్వకపోవుట (తరుచుగా ఇది రహస్య జ్ఞానము)
5. ప్రత్యేక గుర్తింపు కొరకైన ఆలోచన.

సి. మొదటి శతాబ్దపు పరిస్థితులు, పద్ధతుల అమరిక.

మొదటి శతాబ్దము కాలమునాటి రోమా ప్రపంచము పశ్చిమ మరియు తూర్పు ప్రాంతపు మతాల మధ్య ఎలక్టిసిజమ్ కాలము. రోము మరియు గ్రీకుదేవతాగణము బలహీనమైనవిగా ఎంచబడినవి. దేవునితో వ్యక్తిగత సంభదమును రహస్య జ్ఞానమును గూర్చి నొక్కి చెప్పుటను బట్టి మిస్టరీ రిలిజియన్స్ (మర్మ మతములు) జన సమ్మతిగల మతములైనవి. ఐహికపు గ్రీకు తత్వము ప్రజాభీష్టాన్ని పొందింది. మరియు ఇతర ప్రపంచదృక్పదములలో చోటు సంపాదించింది. ఈ విధమైన మతదోరణి కలిగిన ప్రపంచములోనికి క్రైస్తవ విశ్వాసము యొక్క ప్రత్యేకత ప్రవేశించింది. (దేవుని చేరుటకు యేసు ఒక్కడే మార్గము , యోహాను 14:16) ఈ బిన్న మతము యొక్క పూర్వచరిత్ర ఏమైనప్పటినీ, క్రైస్తవ్యము యొక్క అలోచనలు బయటకు చూపునకు యుక్తముగాను మంచిగాను గ్రీకు-రోమా ప్రపంచంలో అంగీకరించునట్లు చేయుటకు ఒక ప్రయత్నం.

డి. గ్నాస్టిన్ మతములో ఏ తెగకు చెందిన వారికి యోహాను వ్రాయుచున్నాడో తెలుసుకొనుటకు ఉన్న అవకాశములు.

1. ఆరంభకామునాటి నాస్టిసిజమ్.

ఎ. మొదటి శతాబ్దము నాటి ఆరంభ నాస్టిసిజమ్ యొక్క బోధనలు ఆత్మ మరియు శరీరము మధ్య గల ద్వైవత్వమును గురించిన సత్య పరిశోదన. ఆత్మ (దేవుడు)మంచివాడుగా పరిగణింపబడెను. శరీరము స్వాభావికముగా పాపభరితమైనది. ఈ సందిగ్దము ప్లాటోనిజమ్ యొక్క మానసికమైన × భౌతికమైన, పరలోకసంభందమైన × భూలోకసంబంధమైన, అగోచరమైన × కనబడుచున్న అను సిద్ధాంతాలను పోలినదిగా ఉన్నది. మరియు దేవదూతల మండలములగుండా (అయోన్స్) ఉన్నతమైన దేవుని చేరుటకు (రక్షణ పొందుటకు) రహస్యజ్ఞానము (పాస్‌వర్డ్ లేక రహస్య గుర్తులు) యొక్క ముఖ్యత్వాన్ని బహుగా నొక్కి చెప్తుంది.

బి. ఇక్కడ ఆరంభ నాస్టిసిజమ్ సంభందించిన రెండు రూపములుకలవు. మొదటి యోహాను ఇది పూర్వచరిత్రలా కనపడుచున్నవి.

1. డొసిటిక్ నాస్టిసిజమ్. ఇది యేసుక్రీస్తు యొక్క మానవత్వాన్ని త్రోసిపుచ్చుచున్నది. ఎందుకనగా శరీరము(పదార్దము) పాపభరితమైనది.

2. కెరింథియన్ నాస్టిసిజమ్. ఉన్నతుడైన మంచివాడైన దేవునికి, పాపభరితమైన మానవాళికి మధ్యలో ఉన్న అనేక దేవదూతల (అయోన్స్)తో యేసుని గుర్తిస్తారు. ఆత్మయైన క్రీస్తు మానవుడైన యేసు లోనికి బాప్తిస్మ సమయంలో ప్రవేశిస్తాడు, సిలువ మరణమునకు ముందు బయటకు వెడలిపోతాడు.

3. ఈ రెండు తెగలలో ఒకటి ఎసిటిసిజమ్ (శరీరమేదైనా కోరుకొనిన యెడల, అదిపాపభరితమైనది)రెండవది

యాంటిననోమియనిజమ్ (శరీరం ఏదైనా కోరితే అది సరఫరచెయ్యి) అవలంబిస్తుంది. మొదటి శతాబ్దములో అభివృద్ధిచెందిన నాస్టిసిజమ్‌ను గురించిన రచానాపరమైన ఆదారములైన రెండవ శతాబ్దపు రెండవ అర్ధభాగము వరకు వ్రాతపూర్వకమైన ఆదారం ఉనికి లేదు. నాస్టిసిజమ్ గురించిన ఇతర సమాచారము కొరకు ఈ క్రింది రచనలు చదువుము.

ఎ.ద గ్నాస్టిస్ రిలిజియన్, హేన్స్ జోనాస్, ప్రచురణ భేకన్ ప్రెస్.

బి.ద గ్నాస్టిక్ గాస్పెల్స్, ఇలాయిన్ పెగెల్స్, ప్రచురణ రేండమ్ హౌస్,

సి. ద నాగ్ హమ్మది గ్నాస్టిక్ టెక్స్ట్ అండ్ ద బైబిల్, ఆండ్రూహెల్మ్‌బోల్డ్,

2. ఇగ్నేషియస్ లయోల మరియొక సాధ్యమైన ఆదారాన్ని తన రచన “టు ద స్మూర్నేనియన్స్”లో ప్రస్తావించుచున్నాడు. వారు యేసుక్రీస్తు అవతార అనుభవాన్ని త్రోసిపుచ్చిరి, యాంటినోమియన్ జీవిత విదానములు జీవించిరి. అని 3. భిన్న మతాభిప్రాయానికి మరియొక ఆదారము అంతియొక వాడైన మియాండర్ ఇతడు ఐరేనియస్ రచనయైన ఎగ్నెస్ట్‌హెరిసీస్ నుండి మనకు తెలియును. ఇతడు సమరయుడైన సీమోను అనుచరుడు మరియు రహస్య జ్ఞానమునకు ఉత్తరవాది.

ఇ. ప్రస్తుతము కాలమందలి భిన్నాభిప్రాయము.

1. ప్రజలు క్రైస్తవ సత్యాన్ని ఇతర మతాచారాలతో ముడివేసినప్పుడు భిన్నాభిప్రాయాలకు సంభందించిన ఆలోచన (ఆత్మ) మనకు కనబడుచున్నది.

2. సరియైన విశ్వాము వ్యక్తిగత సంభందమును గురించిన సిద్దాంతమును ప్రజలు నొక్క చెప్పినప్పుడు బిన్నమతతాభిప్రాయమునకు సంభందించిన ఆత్మ ప్రత్యక్షమగును.

3. ప్రజలు క్రైస్తవ్యాన్ని జ్ఞాన సంభందమైన సిద్దాంతములతో ముడి వేసినప్పుడు భిన్నమతాభిప్రాయాన్ని గురించిన ఆత్మ ప్రత్యక్షమగును.

**వ్రాయబడిన ఉద్దేశ్యము:**

ఎ. ఇది విశ్వాసుల మీద అభ్యాస సిద్దయైన దృష్టిని కలిగియ్యుంది.

1. వారికి సంతోషమిచ్చుటకు (1:4)

2. దైవసంభంధమైన జీవితము జీవించునట్లు వారిని ప్రోత్సాహపర్చుటకు (1:7; 2:1)

3. ఒకరిపట్ల ఒకరు ప్రేమకలిగియుండునట్లును(జ్ఞాపకము చేయుట) లోకమును ప్రేమించుకుండనట్లు ఆజ్ఞాపించుటకును. (4:7-21; 2:15-17)

4. క్రీస్తు నందలి రక్షణ గూర్చిన నిశ్చయత ఇచ్చుటకు (5:13)

బి. విశ్వాసుల మీద సిద్దాంతమపరమైన ఉద్దేశ్యము కలిగి ఉన్నది.

1. యేసు క్రీస్తు యొక్క దైవత్వము మరియు మావత్వమును వేరుచేయువారిని ఖండించుటకు

2. భక్తి గలిగిన జీవితము లేకుండా ఆత్మీయతను జ్ఞానముతో ముడి వేయుటను ఖడించుటకు

3. మానవుడు ఒంటరిగా ఉండుట వలన రక్షింపబడగలడు అను పొరపాటును ఖడించుటకు.

**పఠినా చక్రము ఒకటి చూడుము.**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము నీ యొక్క సొంత బైబిలు వ్యాఖ్యానమునకు నీవే భాధ్యుడవు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగో నడువవలెను. నీవు, బైబిలు, పరిశుద్దాత్మ నీ తర్జుమాలో ప్రాముఖ్యము. ఇతరులు నిన్ను విమర్శించుటకు అవకాశము ఇవ్వకూడదు.

బైబిలు అంతయు ఒకే ప్రయత్నములో చదువుము. బైబిలు అంతటికి కేంద్రమైన అంశమును నీ సొంతమాటలలో వ్రాయుము.

1. పుస్తకమంతటిలో కనబడు అంశము

2. సాహిత్య రూపము (భాషాశైలి)

పఠనా చక్రము రెండు చూడుము

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము నీ యొక్క సొంత బైబిలు వ్యాఖానమునకు నీవే భాద్యుడవు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగియున్న వెలుగులో నడువవలెను. నీవు, నీ బైబిలు, పరిశుద్ధాత్మ నీ వ్యాఖ్యానములో ప్రాముఖ్యము. నిన్ను విమర్శించునట్లు ఇతరులకు అవకాశము ఇవ్వకూడదు. పుస్తకము అంతయు ఒకే ప్రయత్నములో చదువుము. పస్తకము యొక్క ముఖ్య అంశమును నీ సొంతమాటలలో వ్రాయుము.

1. మొదటి భాగము యొక్క అంశము
2. రెండవ భాగము యొక్క అంశము
3. మూడవ భాగము యొక్క అంశము
4. నాల్గవ భాగము యొక్క అంశము
5. మొదలగునవి.

## మొదటి యోహాను 1
## ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు

| యు.బి.యస్ | ఎన్.కె.జె.వి | ఎన్.ఆర్.ఎస్.వి. | టి.ఇ.వి. | జె.బి. |
|---|---|---|---|---|
| జీవవాక్యము | వినినది, చూసినది తాకినది | ఉపోద్ఘాతము | జీవవాక్యము | అవతారమెత్తిన వాక్యము తండ్రితో, కుమారునితో సంభందము |
| కలిగియుండుట | | | | |
| 1:1-4 | 1:1-4 | 1:1-4 | 1:1-4 | 1:1-4 |
| దేవుడు వెలుగైయున్నాడు | ఆయనతో సహవాసము చేయుటకు | పాపము యెడల సరైన వైఖిరి | దేవుడు వెలుగైయున్నాడు | వెలుగులో నడచుట |
| | | | | 1:5-2:28 |
| 1:5-10 | 1:5-22 | 1:5-10 | 1:5-7 | 1:5-7 |
| | | | | మొదటి షరతు: పాపముతో వేరగుట |
| | | | 1:8-10 | 1:8-2:2 |

పఠనా చక్రము మూడు చూడుము.

పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుట

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము నీ సొంత తర్జుమాకు నీవే భాద్యుడవు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రముఖులు. నిన్ను విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయు ఇకే ప్రయత్నములో చదువుము. అంశములను గుర్తించుము. నీ యొక్క అంశవిభాగాలను ఐదు ఆధునిక తర్జుమాదారుల తర్జుమాలతో పోల్చుము. పేరా గ్రాఫ్ గా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమైయున్న అసలు రచయిత ఉద్దేశ్యమును కనుగొనుటకు విభిజింపబడినవి. ప్రతీ పేరాగ్రాఫ్ విభాగము ఒకే అంశమును కలిగి ఉన్నవి.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

**వేదాంతపరమైన పూర్వచరిత్ర.**

ఎ. ఆదికాండము 1:1కి సంభందమున్న ఈ వాక్య భాగము (భౌతిక సృష్టి) యోహాను సువార్త ఉపోద్ఘాతానికి (1:1-18 భౌతిక సృష్టికి పూర్వము)సంభందించినది.

బి. ఇక్కడ ముఖ్యముగా నొక్కిచెప్పబడిన విషయాలు

1. యేసుక్రీస్తు యొక్క సంపూర్ణ మానవత్వము

ఎ. మానవ ఆలోచనకు సంభందించిన అసమాన క్రియలు. చూపు వినికిడి, తాకుట (వ 1-3). యేసుక్రీస్తు నిజమైన మానవుడు మరియు భౌతిక శరీరము కలిగి ఉన్నవాడు

బి. యేసు యొక్క పూర్తిపేర్లు

1. జీవ వాక్యము (వ. 1)

2. ఆయనకుమారుడైన యేసు క్రీస్తు (వ. 3)

2. నజరేయుడైన యేసు దైవత్వము

ఎ. పూర్వ ఉనికి ముందుగానే ఉండుట (వ. 1-2)

బి. అవతారము (వ. 2)

అబద్ధభోదకులు ప్రపంచం విషయంలో కలిగి ఉన్న ఆలోచనలకు వ్యతిరేఖంగా ఈ సత్యములు చెప్పబడినవి.

**వాక్య పరిచ్ఛేదనము**

ఎ. వచనములు 1-4.

1. వ. 1-3 (ఎ) వరకు గ్రీకులో ఒకే వచనముగా ఉన్నది.

2. ముఖ్య క్రియా పదము "ప్రకటించుట" 3వ వచనములో ఉన్నది.

3. వ. 1 లో నాలుగు ఉప వాక్య భాగములున్నవి. ప్రాముఖ్యత నిమిత్తము ఇది కొంచెము ముందకు తీసుకు రాబడినవి.

ఎ. ఆది నుండి ఏది యుండెనో

బి. మేము ఏది వింటిమో

సి. మేము దేనిని మా కన్నులతో చూచితిమో

డి. దేనిని మాచేతులు తాకి చూచెనో

4. వ. 2. అవతారము స్పష్టముగా అర్దమగుటకు పెట్టబడినదిగా కనబడుచ్నుది. నిజానికి ఇది వ్యాకరణ రూపమును చూచిన యెడల చాలా వ్యత్యాసంగా కన్పించును.

5. వ. 3 మరియ 4 అపోస్తలుని యొక్క ప్రకటనను వివరించుచున్నవి. సహవాసము మరియు సంతోషము. అపోస్తలు చూచి సాక్ష్యమిచ్చిన కార్యాలు ఆది సంఘము **కేననైజేషన్‌కు ప్రాముఖ్యము.**

6. వ. 1 లోని క్రియ (ముందుగానే ఉనికిని కలిగియుండుట)

ఎ. అసంపూర్ణక్రియ (ముందుగానే ఉనికిని కలిగియుండుట)

బి. సంపూర్ణ క్రియ, సంపూర్ణక్రియ (నిలిచియుండు సత్యము)

సి. అవోరిస్ట్, అదోరిస్ట్ (ప్రత్యేక ఉదాహరణలు)

బి.వ. 1:5-2:2

1. వ 1:5-2: చాలా సందిగ్దత కలిగి ఉన్నది. అయితే వ. 5 మినహా మిగిలిన వాక్యభాగమంతయు తండ్రిని సూచించుచున్నదని నేను తలంచుచున్నాను. (ఎఫె 1:3-14 కు సమానము)

2. "అయితే" అను పదములన్నియు మూడవ తరగతికి చెందిన షరతులతో కూడియున్నవి. ఇది శక్తివంతమైన కార్యమును గూర్చి మాటలాడుచున్నది.

3. ఇక్కడ ఒక ప్రత్యేకమైన వేదాంతపరమైన వ్యత్యాసము కలదు.

ఎ. "పాపము" నకు గుర్తుగా వర్తమాన కాలము ×ఆవోరిస్ట్ క్రియా కాలములు

బి. పాపము× పాపములు లకు ఏకవచనము × బహువచనము

అబద్దపు బోధకులు

ఎ. అబద్ధ బోధకుల తప్పుడు వాదనలు వ. 1:6,8,10; 2:4,6,9, లలో చూడగలము

బి. వ. 5-10 దేవునిని ఎరుగుట (వేదాంతము ) నుండి దేవునిని వెంబడించుట (నీతి) టకు సంభందించినది. ఇది గ్నాస్టిక్ సిద్ధాంతము అయుక్తంగా జ్ఞానమును నొక్కి చెప్పుటను సూచించుచున్నది.. దేవునిని ఎరిగిన వారు ఆ గుణలక్షణములను తమ జీవిత విధానములో వెలిపర్చురు.

సి. వ. 1:8-2:2 లు 3:6-9లలో సరితూచవలెను. ఇవి ఒక నాణెము యొక్క రెండు ప్రక్కలు. అవి బహుశా రెండు తప్పులను ఖండించవచ్చును.

1. వేదాంతపరమైన పొరపాటు (పాపము లేదని చెప్పుట)
2. నీతి సంభందమైన పొరపాటు (పాపమనునది ఒక సమస్యేకాదు)

డి. 1యోహాను 2:1-2 పాపమును చిన్న విషయంగా పరిగణించుట (యాంటినోమియనిజమ్) మరియు మాటి మాటికి ప్రస్తావించబడు న్యాయతీర్పు సాంస్కృతిక న్యాయ చట్టము మరియు మతసంభందమైన వైరాగ్యమును గురించిన సమస్యలపై చేయబడిన సమసమానమైన ప్రయత్నము.

ఎన్. ఎ. ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 1:1-3

1. జీవవాక్యమనునది ఆదినుండి ఏది యుండెనో, మేమేది వింటిమో, కన్నులారా ఏదిచూచితిమో, ఏది నిదానించి కనుగొంటిమో మా చేతులు దేనిని తాకి చూచెనో, అది మీకు తెలియజేయుచున్నాము. 2. ఆ జీవము ప్రత్యక్షమాయెను; తండ్రి యొద్ద ఉండి మాకు ఏది ప్రత్యక్షమైన ఆ నిత్యజీవమును మేము చూచి, ఆ జీవమును గూర్చి సాక్ష్యమిచ్చుచు, దానిని మీకు తెలియపర్చుచున్నాము. 3. మాతో కూడ మీకును సహవాసము కలుగునుట్లు మేము చూచిన దానిని వినినదానిని మీకును తెలియ జేయుచున్నాము. మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తు తో కూడను ఉన్నది. 4. మన సంతోషము పరిపూర్ణమగుటకై మేమీ సంగతులను వ్రాయుచున్నాము.

1:1 **"ఏమిటి"** ఈ గ్రంథము నపుంసకలింగము సర్వనాముతో ఆరంభమగుచున్నది. ఇది దేవుని వర్తమానము యొక్క ద్వంద ఆలోచనలను గూర్చి మాట్లాడు చున్నది. (1) యేసుని గూర్చిన సువార్త మరియు (2) యేసు యొక్క వ్యక్తిత్వము ( 1:8,10; 2:20-24) సువార్త అనునది, వర్తమానము, వ్యక్తిత్వము మరియు జీవిత విధానము.

**"ఉన్నది"** ఇది ఒక ఇంపెర్‌ఫెర్‌ఫెక్ట్ ఇండికేటివ్. ఇది యేసుయొక్క పూర్వ ఉనికిని తెలియ జేయుచున్నది. (అనగా యోహాను రచనలలో మాటిమాటికి వచ్చు అంశము వ.2, యోహాను 1:1,15; 3:13; 8:57,58; 17:5) యేసు దైవత్వమును సూచించుటకు ఇది ఒక మార్గము. యేసు తండ్రిని ప్రత్యక్షపర్చుచున్నాడు. ఎందుకనగా ఆరంభమునుండి ఆయన తండ్రితో ఉన్నాడు.

"ఆరంభమునుండి" ఇది ఆది 1 కిని, యోహాను 1కిని ఉదాహారణ. అయితే ఇక్కడ ఇది అపోస్తలులు వ్యక్తిగతంగా యేసును ఎదుర్కొనుటను సూచించుచున్నది (ప్రత్యేకాంశము ఆర్కి, యోహాను 1:1లో చూడుము). యేసు రాక ఒక ప్రణాళిక బి. కాదు. సువార్తయనునది నిరంతర దేవుని విమోచనా ప్రణాళిక (ఆది 3:15); అ.కా 2:23; 3:18; 4:28; 13:29) ఈ సందర్భములో ఈ వాక్యభాగము అపోస్తలులు వ్యక్తిగతంగా యేసుని ఎదుర్కొటను సూచించుచున్నది.

ఆరంభము (ఆర్కి) అను తలంపు యేసు మాటి మాటికి ప్రస్తావించాడు. సాదారణంగా నీటిలోని అనేక సంభవాలు ప్రాదమికంగా రెండు వర్గాలుగా విభజించబడినవి.

1. సృష్టి ఆరంభము మొదలుకొని

ఎ. యోహాను 1:1,2(ఆరంభములో యేసు)

బి. 1 యోహాను 1:1 (ఆరంభమునుండి యేసు)

సి. యోహాను 8:44; 1యోహాను 3:8(ఆరంభమునుండి సాతాను నరహంతకుడును, అబద్ధికుడై యున్నాడు.

డి. ప్రక. 3:14; 21:6,12 (యేసు ఆదియు అంతమునై యున్నాడు)

2. యేసు అవతారమెత్తిన, మరియు పరిచర్య ఆచారంభమునుండి

ఎ. యోహాను 8:25; 16:4; 1యోహాను 2:7(2 పర్యాయములు); 3:11; 2యోహాను5:6( యేసు-బోధనలు)

బి. యోహాను 15:27 (యేసుతో)

సి. 1యోహాను 1:13,14 (రెండు పర్యాయములు) (యేసు నందలి వారి విశ్వాసమునుండి)

డి. యోహాను 6:64 (వారుయేసుని తిరస్కరించిన దాని నుండి)

**ప్రత్యేకాంశము:** యోహాను సువార్త మొదటి అద్యాయము 1యోహాను పత్రిక మొదటి అద్యాయముల మధ్య పోలికలు

| యోహాను సువార్త | 1యోహాను పత్రిక |
|---|---|
| 1. ఆదియందు (1:1,2) | 1. ఆరంభమునుండి (1:1) |
| 2. వాక్యము (లోగోస్) 1:1 | 2.వాక్యము (లోగోస్) 1:1 |
| 3. జీవము (1:4) | 3. జీవము (1:1,2) |
| 4. యేసులో వెలుగు (1:4) | 4. దేవుని వెలుగు (1:5) |
| 5. వెలుగు ప్రత్యక్షమయ్యెను (1:4) | 5. వెలుగు ప్రత్యక్షమయ్యెను (1:4) |
| 6. చీకటి 1:5 | 6. చీకటి (1:5) |
| 7. వెలుగును గూర్చి సాక్ష్యము (1:6-8) | 7. వెలుగును గూర్చి సాక్ష్యము (1:3,5) |
| 8. మానవులు దేవుని వద్దకు తేబడిరి (1:7;12-13) | 8. మానవులు దేవుని వద్దకు తేబడిరి (1:3) |
| 9. మహిమ పరచెను (1:4) | 9. మహిమ పరచెను (1:1-3) |

**"మేము"** ఇది సార్వత్రిక ఉద్దేశ్యాన్ని సూచించుచున్నది. అయినప్పటికినీ ఇది అపోస్తలుల వ్యక్తిగత సాక్ష్యము. ఈ విధమైన సార్వత్రిక సాక్ష్యము 1యోహాను పత్రిక యొక్క లక్షణము. ఇది 50 పర్యాయములు వాడబడింది.

కొంతమంది ఈ మేము అను సర్వనామము యోహాను సాంప్రదాయంగా చూచుచున్నారు. ఇది యోహాను యొక్క ప్రత్యేక వేదాంతాన్ని బలపర్చే భోదకులను కాపలాదారులను సూచించుచున్నది.

**మేమేది చూచితిమో.... ఏది వింటిమో.** ఇక్కడ రెండు పెర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్స్ ఉన్నవి. ఇవి మర్మముగా ఉన్న ఫలితాన్ని నొక్కి చెప్పుచున్నవి. యోహాను 1:3లోని ఆలోచనలకు సంభందించిన ప్రత్యయములను పదేపదేవాడుట ద్వారా యేసుక్రీస్తు యొక్క మానవ లక్షణాలను గూర్చి చెప్పుచున్నాడు. దీనిద్వారా అతడు నజరేయుడైన యేసు ఉపన్యాసములకు, జీవితమునకు ప్రత్యక్ష సాక్షినని ప్రకటించుచున్నాడు.

**కనుగొంటిమో.... మరియు తాకితిమో..**ఇవి రెండునూ ఆరోయిస్ట్ ఇండికేటివ్స్. ఇవి ప్రత్యేకమైన సంఘటనలను నొక్కి చెప్పుచున్నవి. కనుగొనుట అనగా, దగ్గరగా వెళ్ళి పరిశీలించుట(యోహాను 1:14) తాకుట అనగా దగ్గరగా పరీక్షించుట, అనుభవం ద్వారా (యోహాను 20:20),27; లూకా 24:39) లూకా సువార్త లో ఇది పునరుద్దానము తరువాత జరిగిన కార్యముగా ప్రస్తావించబడినది.

**"జీవ వాక్యము"** యోహాను సువార్త యొక్క ముందు మాటలో వలె లోగోస్ అను పదము గ్రీకు అబద్ధభోదకుల ఆలోచనలను గుర్తించుటకు ఇక్కడ వాడబడింది. ఈ పదము ఇక్కడ సువార్త సారము మరియు సువార్త యొక్క వ్యక్తిత్వమును సూచించుచున్నది.

1:2 ఈ వచనము జీవము యొక్క స్పష్టత కొరకు ఉంచబడింది.

**జీవము** (వ. 2 రెండు పర్యాయములు) "జో" అనుమాట యోహాను రచనలలో ఆత్మీయ జీవితానికి, పునరుత్థాన జీవమునకు, నూతన జీవమునకు, దేవుని జీవమునకు పొందికగా వాడబడింది.(1:4,3, 15,36 ( రెండు పర్యాయములు) ; 14:36; 5:24 ( రెండు పర్యాయములు); 26 (2 పర్యాయములు) 2:19; 3:5,8,10; 4:9, ఆరోయిస్ట్ కాలము అబద్ధబోదకులు తిరస్కరించిన క్రీస్తు అవతారమును నొక్కి చెప్పుచున్నవి. (యోహాను 1:14)

**సాక్ష్యమిచ్చెను:** ఇది యోహాను యొక్క వ్యక్తిగత అనుభవము. ఈ పదము తరుచుగా న్యాయస్థానములో సాక్ష్యము నిమిత్తము వాడుదురు. "యేసును గూర్చిన సాక్ష్యము" యోహాను 1:8లో ప్రత్యేక సాక్ష్యము చూడుము.

**ప్రకటన:** ఇది యోహాను రచనలలోను, ప్రసంగాలలోను వ్యక్తపర్చబడిన అదికారముగల అతని సాక్ష్యమును సూచించుచున్నది. ఇది వ.1–3లోని ప్రదాన క్రియాపదము. ఇది రెండు పర్యాయములు ప్రస్తావించబడింది (వ. 2 మరియు వ. 3)

తండ్రితో మరియు కుమారునితో: వ. 1లోవలె ఇది యేసు పూర్వఉనికిని సూచించుచున్నది. వాక్యభాగము అమరిక వ. 1:1లో వలె ఉన్నది. దైవము మానవునివలె అవతార మెత్తినది (1:14). యేసును ఎరుగుట దేవుని ఎరుగుటయే (యోహాను 14:8–11)

**మేము ఏమి చూచియుంటిమో.... ఏది వింటిమో దానినే మీకు ప్రకటించుచున్నాము.** ఇది ఒక విశ్వాస సంభందమైన భాగము. ఇది వ.1 లోని ఆలోచనను, స్పష్టత కొరకు వ. 2 ఉంచిన తరువాత మరలా ఆరంబించబడింది. ఇది వ. 1లో ఉన్న క్రియాపదముల బావాన్ని మరలా చెప్పుచున్నది.

**మీకును ప్రకటించు చున్నాము:** ఇది వ. 1–4లో ఉండి ప్రదాన క్రియా పదము. ఇది ప్రజంట్ యాక్టీవ్ ఇండివేటివ్. దేవుని తెలుసుకొనుటకు ఆయన పిల్లలతో సహవాసము అవసరమైయున్నది.

**మాతో కూడ మీకును సహవాసము కలుగునట్లు:** ఇది ప్రజంట్ యాక్టివ్ సబ్జక్టీవ్‌తో కూడ ఉద్దేశ్య పూర్వకమైన వాక్య భాగము. దేవుని ఎరుగుటకు ఆయన పిల్లలతో సహవాసము అవసరమై యున్నది. ఇది వర్టికల్ (పైన, క్రింద) సహవాసము (సృష్టికర్తకు మానవులకు మధ్య) కలిగి యుండుట ద్వారా కలుగు హారిజోంటల్, (సమాంతర) సహవాసము, (మానవుల మధ్య) ను సూచించుచున్నది. ఇది క్రైస్తవ సమాజము యొక్క ఆనందము, అవసరతను కూడా సూచించుచున్నది. ఇది క్రైస్తవ సమాజము యొక్క ఆనందము, అవసరతను కూడా సూచించుచున్నది. ఇక్కడ ఉపయోగించిన క్రియాకాలము క్రైస్తవ సమాజము యొక్క అనుభవము యొక్క ఆరంభము మరియు కొనసాగింపును నొక్కి చెప్పుచ్నుది.

**ప్రత్యేకాంశము. కొయ్‌నోనియ** (సహవాసము)

1. ఒక వ్యక్తితో సన్నిహిత సంభందము
   ఎ. కుమారునితో (1యోహాను 1:6; 1కొరింథి 1:9)
   బి. ఆత్మతో (2కొరింథి 13:13; ఫిలి 2:1)
   సి. తండ్రితో, కుమారునితో (1యోహాను 1:3)
   డి. ఇతర నిబందన సంభందమైన సహోదరి / సహోదరులతో (1 యోహాను 1:37; అ॥కా. 2:42; గల 2:9; ఫిలో. 17)
2. తెగలతోను ఇతరములతోను సన్నిహిత సంభందము
   ఎ. సువార్త తో సహవాసము (ఫిలి 1:15; పిలో 6)
   బి. యేసు క్రీస్తు రక్తముతో (1కొరింథి 10:6)
   సి. చీకటి కాదు (2కొరింథి 6:14)
   డి. శ్రమపడువారితో (ఫిలి3:10; 4:14; 1పే 4:13)
3. బహుమానములు లేక సహాయము ఔదార్యమతో చేసినది / ఇచ్చినది. (రోమా 12:13; 15:26; 2కొరింథి 8:4; 9:13; 9:13; ఫిలి 4:15; హెబ్రీ 13:16)
4. క్రీస్తు తో కూడను, ఇతర సహోదరి సహోదరులతోను సంభందమును కలిగించు క్రీస్తునందలి దేవుని బహుమానము.

**ప్రత్యేకాంశము:** క్రైస్తవులు ఒక సంఘము / సమాజమై యున్నారు.

   ఎ. పౌలు బహువచనముల ఉదాహరణలు

1. శరీరము (1కొరి 12:12-20)
2. వ్యవసాయము (1కొరి 3:9)
3. కట్టడము (1పే 2:4-5)

బి. పరిశుద్ధులు అన్నపదము ఎప్పుడూ బహువచనముగానే వాడబడింది. ( ఫిలి 4:21 లో మినహా) కానీ ఆ సందర్భములో కూడ సంఘముగా వాబడింది.
సి. విశ్వాసుందరూ యాజకులతో సమానము అన్ని మార్టిన్ లూదర్ యొక్క సంస్కరణల మాటలు బైబిలు పరమైనవి కాదు. ఇది విశ్వాసులందరూ యాజకులే (నిర్గ 19:6; 1పే 2:5,9; ప్రక 1:6)
డి. ఒకరికొకరు సహకరించుకొనుట వలన దేవుని ప్రజలు బలమైనవారు కాగలరా (ఎఫె 4:11-12)

**తండ్రితో … కుమారునితో:** ఈ వాక్య భాగములు విభక్త్యార్థము (ప్రిపోజిషన్)లోను మరియు డెఫినిట్ ఆర్టికల్ లోను వ్యాకరణమూలముగా సమాంతరము. ఈ వాక్యపరిశ్చేదము యేసు యొక్కసమర్థత మరియు దైవత్వమును ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాము: రచయిత ఇక్కడ తన ఉద్దేశ్యములలో ఒకదానిని వ్రాయుచున్నాడు. (2:1)
అందువలన మా సంతోషము సంపూర్ణమగునట్లు: ఇది ఒక పెరిప్రాస్టిక్ పర్‌ఫెక్ట్ పాసివ్ సబ్జక్టీవ్ (యోమాను 15:11; 16:20,22,24;17:13; 2యోహాను 12; 3యోహాను .4.) తండ్రితోను, కుమారునితోను మరియు పరిశుద్ధాత్మతోను సహవాసము కలిగియుండుట విశ్వాసుల ఆనందము సంపూర్ణమౌతుంది. అబద్ధ బోదకుల అడ్డంకుల వెలుగులో ఇది చాలా ముఖమైన మూలము. ఈ గ్రంధము వ్రాయుటలోని యోహ్యాను ఉద్దేశ్యములు (1) దేవునితోను దేవుని పిల్లలతోను సహవాసము (2) ఆనందము మరియు (3) నిశ్చయత, వ్యతిరేఖ ఉద్దేశ్యములు. విశ్వాసులను అబద్ధబోదకుల తప్పుడు సిద్ధాంతాలకు వ్యతిరేఖముగా బలపర్చుట.
ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 1:5-2:2
5 మేమాయన వలన విని మీకు ప్రకటించు వర్తమానమేదనగా - దేవుడు వెలుగైయున్నాడు. ఆయనయందు చీకటి ఎంత
మాత్రమును లేదు. 6 ఆయనతో కూడ సహవాసము గలవారమని చెప్పుకొని చీకటిలో నడచిన యెడల
మనమబద్ధమాడుచు సత్యమును జరిగింపకుందుము. 7. అయితే ఆయన వెలుగులో ఉన్నప్రకారము మనమును
వెలుగులో నడచిన యెడల, మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము. అప్పుడు ఆయన కుమారుడైన
యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును. 8 మనము పాపములేని వారమని
చెప్పుకొనినయెడల మనలను మనమే మోసపుచ్చుకొందుము. మరియు మనలో సత్యముండదు. 9 మన పాపములను
మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మనపాపమును క్షమించి సమస్త
దుర్నీతినుండి మనలను పరిత్రులనుగా చేయును. 10 మనము పాపము లేదని చెప్పుకొనిన యెడల, ఆయనను
అబద్ధికునిగా చేయువారగుదుము; మరియు ఆయన వాక్యము మనలో ఉండదు.
2. 1 నా చిన్న పిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఎవడైనను
పాపము చేసినయెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రియొద్ద మనకున్నాడు. 2. ఆయనే
మనపాపములకు శాంతికరమై యున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు. సర్వలోకమునకు శాంతికరమై యున్నాడు.

1:5 మేము వినిన సమాచారము: ఇక్కడ మేము అను సర్వనామము యోహానును, ప్రత్యక్ష సాక్ష్యము వినిన ఇతరులును మరియు యేసుక్రీస్తు యొక్క భూలోక పరిచర్యలో ఆయనను వెంబడించిన వారిని సూచించుచున్నది. యోహాను 2:1లో చిన్న ఆసియాలో ఉన్న సంఘములను సూచించుచూ (బహుశా) తన మాటను వినుచున్న వారితో ముఖాముఖిగా మాట్లాడుచున్నాడు.

ఈ క్రియా పదము “వినెను” పెర్‌ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్. తరచుగా వాడబడిన, 1:1-4 లోని శరీర సంభందమైన

ఆలోచనకు సంభందించిన ఈ పరమును ప్రకాశింపజేస్తుంది. ఒక విధంగా ఇది అపోస్తలుడైన యోహాను యేసుక్రీస్తు యొక్క ప్రసంగ సమావేశాలలో అతడు హాజరైనాడు అని సూచించుచున్నది. యోహాను యేసు ప్రత్యక్షతలను వ్రాయుచున్నాడు, అతని వ్యక్తిగతమైనవి కాదు. యేసు యొక్క ప్రత్యేకమైన పరము "నేను" యోహాను యేసు బహిరంగముగా చేసిన ప్రసంగాలు జ్ఞాపకాలగుటకు కూడా అవకాశమున్నది.

ఆయన నుండి: ఈ 1:5; 2:2 భాగమంతటిలో వాడబడిన సర్వనామములలో ఇది మాత్రమే యేసుకొరకు వాడబడినది. వేదాంతపరంగా చెప్పాలంటే ఇది యూదు ఉపయోగముల నిమిత్తము వాడబడింది (1) తండ్రిని ప్రత్యక్షపర్చుటకు (1:5) (2) వెంబడించుటకు శిష్యులకు ఒక మాదిరిని ఇచ్చుటకు (1:7) మరియు (3) పాపభరితమైన మానవాళికి బదులుగా మరణించుటకు. (1:7; 2:2)

దేవుడు వెలుగైయున్నాడు: ఇక్కడ ఆర్టికల్‌లేదు. ఇది దేవుని యొక్క ప్రత్యక్షపర్చబడు మరియు నైతిక స్వరూపము యొక్క లక్షణాలను నొక్కి చెప్పుచున్నది. (కీర్త. 27:1; యెష 60:20 ; మీకా 7:8; 1తిమో6:16; యాకోబు 1:17) గ్నాస్టిక్ అబద్ధబోధకులు ఈ వెలుగు జ్ఞానమును సూచించుచున్నదని రూఢిపర్చారు, కాని ఈ వెలుగు నీతి సంభందమైన పరిశుద్ధతను సూచించుచున్నదని చెప్పుచున్నాడు. వెలుగు మరియు చీకటి సాదారణ పదములు. (నైతిక సంభంధమైన దైవత్వమునకును బహుశా గ్నాస్టిసిజమ్ ద్వైత్వము ఆత్మ × శరీరమునకు సంభందించినది. దైవత్వమును గురించిన యోహాను యొక్క తేలికైన అయినప్పటికి లోతైన వేదాంతపరమైన స్థిరమైన మాటలలో ఒకటి. ఇతరమైనవి (1) దేవుడు ప్రేమయై యున్నాడు (4:8,16) మరియు (2) దేవుడు ఆత్మయై యున్నాడు (యోహాను 4:24). యేసువలె దేవుని కుటుంబము ఆయన గుణలక్షణములను ప్రతిబింబించాలి (మత్తయి 5:4). మార్పు చెందిన, మార్పు చెందుచూ ఉన్న ప్రేమ, క్షమాగుణము మరియు పరిశుద్దత కలిగిన జీవితము నిజమైన మారుమనస్సుకు బుజువు.

ఆయనందు చీకటి ఎంతమాత్రమును లేదు: ఇది నొక్కి చెప్పుటకు డబుల్ నెగెటివ్. జంట వ్యతిరేఖ. ఇది మారజాలని దేవుని పరిశుద్ధ లక్షణము (1తిమో 6:6; యాకోబు 1:17; కీర్త 102:27; మలాకి 3:6).

1:6 మనము చెప్పిన యెడల వాదనను సూచించుచున్నది. (1:8,10;2:4,6,9)ఈ వచనములే అబద్దబోదకుల మాటలు గుర్తించటానికి మార్గములు. ఇవి ఆరంభకాలమునాటి గ్నాస్టిక్ సిద్ధాంతములుగా కన్పిస్తాయి.

ఊహించదగిన ఆక్షేపణము యొక్క సాహిత్య పారిభాషికం దూషణము (డయాట్రైబ్). ప్రశ్న జవాబు రూపములో సత్యమును తెలియజేయుట. ఇది మలాకిలోను (1:2,6,7,12; 2:14,17:3:7,14) మరియు రోమాపత్రికలో (2:3,17,-21-23; 3:1,3,7-8,9,31;4:1;6:1;7:7)మేము ఆయనతో సహావసము కలిగియున్నాము. సహవాసము జ్ఞానము మీద ఆదారపడి యున్నదని అబద్ధబోదకులు చెప్పియున్నారు. ఇది గ్రీకు తత్వమునుండి ప్లేటో ఉద్దేశ్యము. ఏది ఏమైనప్పటికినీ క్రైస్తవులు క్రీస్తును పోలి నడువవలెనని రూడిపర్చుచున్నాడు (వ.7: లేవి 19:2; 20:7; మత్తయి 5:48) ప్రత్యేకాంశము 1:3లో. ఇంకనూ చీకటిలో నడుచున్నాము:నడుచుట అనునది ప్రజంట్ యాక్టివ్ ఇండికేటివ్. ఇది నీతిమంతమైన జీవిత విధానానికి బైబిలు ఉదాహారణ. (ఎఫె 4:1,17; 5:2,15) దేవుడు చీకటి లేని వెలుగు. ఆయన పిల్లలు ఆయన వలెనే ఉండాలి. (మత్తయి 5:48). మనము అబద్ధమాడు సత్యమును జరిగింపకయుందుము: ఇవి రెండునూ వర్తమాన కారలమును చూపు క్రియలు. యోహాను వివిద రకముల మతసాంప్రదాయములు గల ప్రజలను అబద్ధకులుగా పిలుచుచున్నాడు. (1:10; 2:4, 20; 4:20; యెష 29:13)జీవిత విదానము నిజముగా హృదయ అంతరంగాన్ని బహిర్గతం చేస్తుంది. (మత్తయి 7) ప్రత్యేకాంశము చూడుము. యోహాను 6:55 లో యోహాను రచనలలో సత్యము.

1:7. మనము వెలుగులో నడచిన యెడల: కొనసాగుచున్న కార్యమును నొక్కి చెప్పు మరియొక వర్తమాన కాలమును తెలుపుక్రియ. "నడుచుట" అనునది క్రైస్తవ జీవన విదానానికి క్రొత్త నిబంధన ఉదాహారణ.

ఎంత విస్తారముగా "నడుచుట" మరియు 17:3 లోని ప్రత్యేకాంశము చూడుము.

ఆయన వెలుగులో నండిన ప్రకారము: విశ్వాసులు దేవుని వలె ఆలోచించాలి, దేవునివలె జీవించాలి (మత్త 5:48) మనము ఆయన గుణలక్షణాలను నశించుచున్న ప్రపంచానికి ప్రతిబింబించునట్లు చేయాలి. రక్షణ అనగా ఆది 3లో పతనంలో మానవుడు కోల్పోయిన దేవుని స్వరూపాన్ని తిరిగి తీసుకొని వచ్చుట.
మనము అన్యోన్న సహవాసము కలిగిన వారమై యుందుము: అన్యోన్య సహవాసము అను పదము కోయనోనియా అనుగ్రీకు పదము. దీని భావము ఇద్దరు వ్యక్తులు సమిష్ఠి అనుభవము. (1:3లోని ప్రత్యేకాంశము చూడుము) విశ్వాసులు క్రీస్తు జీవితాన్ని పంచుకొనుటపైననే క్రైస్తవ్యము ఆదారపడియున్నది. మనము మారుమనసుతో ఆయన జీవితమును మనలో అంగీకరించిన యెడల, మనము ప్రేమ సంభందమైన పరిచర్యను అంగీకరించాలి. (1యోహాను 3:16). దేవుని ఎరుగుట సంక్షేపమైన సత్యము కాదు కాని కొనసాగుచుండు సహవాసము మరియు దైవ సంభందమైన జీవిత విదానము. ఏది ఏమైనప్పటికినీ క్రైస్తవ్యమనగా మనము మరణించినప్పుడు మనము పొందు పరలోక భాగ్యముకాదు గానీ, క్రీస్తును పోలిన ఇప్పటి జీవన విధనము. గ్నాస్టిక్ తప్పుడు భోదలు ప్రలకు వేరుగా, ఒంటరిగా జీవించుటయను తాత్పర్యము కలిగి ఉండిడివారు. ఏదిఏమైనప్పటికినీ ఎప్పుడు ఒకడు దేవునితో సరియైన విదంగా సంభందం కలిగియున్నాడో అప్పుడు సహక్రైస్తవులతో సరియైన సంభందమును కలిగి ఉంటాడు. ఇతర క్రైస్తవుల యెడల ప్రేమలేని స్థితి దేవునితో సంభందములేని స్థితికి స్పష్టమైన గుర్తు.
యేసు రక్తము: ఇది యేసుక్రీస్తు ముఖ్యర్పణ రక్తమును సూచించుచున్నది (యెష52:13–53; 12 2కొరింథి 5:21) ఇది 2:2 లోని మన పాపముల నిమిత్తమైన ప్రాయశ్చిత్త బలికి సమానము. ఇది బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క "లోకపాపములను మోసుకొని పోవుచున్న దేవుని గొఱ్ఱెపిల్ల" దాహేము. (యోహాను 1:29). పాపులమైన మనకొరకైన నిరపరాది మరణము.

ఆరంభకాలమునాటి గ్నాస్టిక్ సిద్ధాంతకులు క్రీస్తుయొక్క నిజమైన మానవత్వాన్ని త్రోసిపుచ్చిరి. యోహాను రక్తమును గూర్చి ప్రస్తావించుట మరియొక పర్యాయము యేసు యొక్క నిజమైన మానవత్వమును జ్ఞాపకము చేయుచున్నది.
ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును: ఇది ఒక ప్రజంట్ యాక్టివ్ ఇండికేటివ్. పాపము అనుపదము ఏకవచనము. దీనికి ఆర్టికల్ లేదు. ఇది ప్రతి విధమైన పాపము అను భావము యిచ్చుచున్నది. గమనించండి! ఇది ఒక పర్యాయము పవిత్రపర్చబడుటను సూచించుటలేదు (రక్షణ వ. 7)కానీ కొనసాగుచుండు పవిత్రీకరణము క్రైస్తవ జీవితము వ. 9) ఇవి రెండునూ క్రైస్తవ జీవిత అనుభవాలు. (యోహాను 13:10)
1:8 మనము పాపము లేనివారమని చెప్పుకొనిన యెడల: ఇది మరియొక మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. పతనమైన లోకములో పపమనునది ఆత్మీయ వాస్తవమే. యోహాను సువార్త ఈ విషయాన్ని తరచుగా చెప్పుచున్నది. (9:41; 15:22,24;19:11) ఈ వచనము వ్యక్తిగతంగా ఇష్టపూర్వకంగా సత్యమును త్రోసిపుచ్చుటను సూచించుచున్నది. గాని అజ్ఞానము వలన కాదు.
మనలో సత్యముండదు: పరిశుద్దుడైన దేవుని చేత అంగీకరించబడుట తిరస్కారము వలన కాదు గాని మనపాపమును గుర్తించు మరియు క్రీస్తు ద్వారా మనకు అనుగ్రహించబడిన కృను అంగీకరించుట. సత్యము మనగా యేసు క్రీస్తును గురించిన సమాచారములే యేసు వ్యక్తిత్వము. (యోహాను 14:6). యోహాను 6:55 మరియు 17:3 లో ఉన్న ప్రత్యేకాంశములను చూడుము.
1:8,9 ఇవి రెండునూ మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యములు, దీని భావము బలమైన కార్యము.
ఒప్పుకొనుట: ఇది "చెప్పుట" "అదే చెప్పుట" అను భావము వచ్చు రెండు గ్రీకు పదముల మిశ్రమపదము. విశ్వాసులు దేవుని యొక్క పరిశుద్దతను తొలగిపోతిమని దేవుని ఎదుట ఒప్పుకొనుచునే ఉండవలెను. (రోమా 3:23)ఇది ప్రజంట్ టెన్స్. ఇది కొనసాగుచుండిన కార్యమును సూచించును.

1. పాపములను క్షమించుట (వ. 9)

2, పాపములను మనుష్యుల యెదుట ఒప్పుకొనుట (మత్తయి 10:32; యాకోబు 5:16).

3. పాపములను ఒప్పుకొని విడిచిపెట్టుట. (మత్త 3:16; మార్కు 1:5; అ.కా. 19:18; యాకోబు 5:16)

**"ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాము"** రచయిత ఇక్కడ తన ఉద్దేశ్యములలో ఒక దానిని వ్రాయుచున్నాడు (2:1).

**"అందువలన మా సంతోషము సంపూర్ణమగునట్లు"** ఇది ఒక పెరిఫ్రాస్టిక్ పర్ఫెక్ట్ పాసివ్ సబ్జెంక్టీవ్ (యోహాను 15:11; 16:20,22,24; 17:13; 2 యోహాను 12; 3 యోహాను 4)

తండ్రిలోను కుమారుని తోను మరియు పరిశుద్ధాత్మతోను సహవాసము కలిగియుండట విశ్వాసుల ఆనందము సంపూర్ణమౌతుంది. అబద్ధ భోదకుల అడ్డంకుల విలుగులో ఇది చాలా ముఖ్యమైన మూలము. ఈ గ్రంథము వ్రాయుటలోని యోహాను ఉద్దేశ్యములు (1) దేవునితోను దేవుని పిల్లలతోను సహవాసము (2) ఆనందము మరియు (3) నిశ్చయత. వ్యతిరేఖ ఉద్దేశ్యములు. విశ్వాసులను అబద్ధ భోదకుల తప్పుడు సిద్ధాంతాలకు వ్యతిరేఖముగా బలపర్చుట.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 1:5-2:2.**

**5.మేమాయన వలన విని మీకు ప్రకటించు వర్తమానమేదనగా-దేవుడు వెలుగైయున్నాడు. ఆయనయందు చీకటి ఎంతమాత్రమును లేదు .। 6.ఆయనతో కూడ సహవాసము గలవారమని చెప్పుకొని చీకటిలోనడిచిన యెడలన మనమబద్ధమాడుచు సత్యమును జరిగింపకుందుము.। 7.అయితే ఆయన వెలుగులో ఉన్న ప్రకారము మనమును వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడచిన యెడల, మనము అన్యోన్య సహవాసము గలవారమైయుందుము. అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును.। 8.మనము పాపములేనివారమని చెప్పుకొనినయెడల మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యమంతుడుదు.। 9. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.। 10.మనము పాపము లేదని చెప్పుకొనిన యెడల, ఆయనను అబద్ధకునిగా చేయువారగుదుము; మరియు ఆయన వాక్యము మనలో ఉండదు.**

**1.నా చిన్న పిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఎవడైనను పాపము చేసిన యెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రి యొద్ద మనకున్నాడు.। 2.ఆయనే మన పాపములకు శాంతికరమైయున్నాడు. మన పాపములను మాత్రమే కాదు. సర్వలోకమునకు శాంతికరమైయున్నాడు.**

**1:5 మేము వినిన సమాచారము** ఇక్కడ మేము అను సర్వనామము యోహానును. ప్రత్యేక్ష సాక్ష్యము వినిన ఇతరులును మరియు యేసుక్రీస్తు యొక్క భూలోక పరిచర్యలో ఆయనను వెంబడించిన వారిని సూచించుచున్నది.యోహాను 2:1లో చిన్న ఆసియాలో ఉన్న సంఘములను సూచించుచూ (బహుశా) తన మాటను వినుచున్న వారితో ముఖాముఖిగా మాట్లాడుచున్నాడు.

ఈ క్రియా పదము "వినెను" పెర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్. తరచుగా వాడబడిన, 1:1-4లోని శరీరసంబందమైన ఆలోచనకు సంబందించిన ఈ పదమును ప్రకాశింపజేస్తుంది. ఒక విధంగా ఇది అపోస్తులుడైన యోహాను యేసుక్రీస్తు యొక్క ప్రసంశ సమావేశాలలో అతడు హజరైనాడు అని సూచించుచున్నది. యోహాను యేసు ప్రత్యక్షత వ్రాయుచున్నాడు.అతని వ్యక్తిగతమైనవి కాదు. యేసు యొక్క ప్రత్యేకమైన పదము "నేను" యోహాను యేసు

బహిరంగముగా చేసిన ప్రసంగాంలు జ్ఞాపకాలగుటకు కూడా అవకాశమున్నది.

**ఆయన నుండి** ఈ 1:5-2:2 భాగమంతటిలో వాడబడిన సర్వనామములలో ఇది మాత్రమే యేసు కొరకు వాడబడినది. వేదాంతపరంగా చెప్పాలంటే ఇది మూడు ఉపయోగముల నిమిత్తము వాడబడింది. (1) తండ్రి ప్రత్యక్షపర్చుటకు (1:5) (2) వెంబడించుటకు శిష్యులకు ఒక మాదిరిని ఇచ్చుటకు (1:7) మరియు (3) పాపభరితమైన మానవాళికి బదులుగా మరణించుటకు. (1:7-2:2).

**దేవుడు వెలుగైయున్నాడు** ఇక్కడ ఆర్టికల్లేదు. ఇది దేవుని యొక్క ప్రత్యేక్షపర్చబడు మరియు నైతిక. స్వరూపము యొక్క లక్షణాలను నొక్కి చెప్పుచున్నది. (కీర్త 27:1; యెష 60:20; మీకా 7:8; 1తిమో 6:16; యాకొబు 1:17) గ్నాస్టిక్ అబద్ధ భోదకులు ఈ వెలుగు జ్ఞానమును సూచించుచున్నదని రూఢిపర్చారు, కాని ఈ వెలుగు నీతి సంబంధమైన పరిశుద్ధాత్మను సూచించుచున్నదని చెప్పుచున్నాడు. వెలుగు మరియు చీకటి సాధారణ పదములు (నైతిక సంబంధమైన దైవత్వము కూడ ఈ పదములను వాడుట మృత సముద్రపు చుట్టలలోను, ఆరంభకాలమునాటి గ్నాస్టిసిజమ్లోను చూడగలము). ఇది మంచికి చెడుకు మధ్య ఉన్న దైవత్వమునకును బహుశా గ్నాస్టిసిజమ్ దైవత్వము ఆత్మ శరీరమునకు సంబంధించినది. దైవత్వమును గురించిన యోహాను యొక్క

**ఆయనందు చీకటి ఎంత మాత్రమును లేదు.** ఇది నొక్కిచెప్పుటకు డబుల్ నెగెటివ్ జంట వ్యతిరేఖ. ఇది మారజాలని దేవుని పరిశుద్ధ లక్షణము (1 తిమో 6:6; యాకోబు 1:17; కీర్త 102:27; మలా 3:6).

**1:6 మనము చెప్పిన యెడల** ఇది అనేక మొదటి తరగతి షరతులతో ఒకటి, ఇది అబద్ధ భోదకులను గురించి వాదనను సూచించుచున్నది (1:8,10; 2:4,6,9) ఈ కదనములే అబద్ధ భోదకుల మాటలు గుర్తించటానికి మార్గములు. ఇవి ఆరంభ కాలము నాటి గ్నాస్టిక్ సిద్ధాంతములుగా కన్పిస్తాయి.ఊహించదగిన ఆక్షేపణము యొక్క సాహిత్య పారిభాషికం దూషణము (డయట్రెబ్). ప్రశ్న జవాబు రూపములో సత్యమును తెలియజేయుట. ఇది మలాకిలోను (1:2,6,712; 2:14,17; 3:7,14) మరియు రోమా పత్రికలో (2:3,17,21-23; 3:1,3,7,8,9,31; 4:1; 6:1; 7:7) మేము ఆయనతో సహవాసము కలిగియున్నాము. సహవాసము జ్ఞానము మీద ఆధారపడియున్నది అబద్ధభోదకులు చెప్పియున్నారు.ఇది గ్రీకు తత్వమునుండి ప్లేటో ఉద్దేశ్యము. ఏది ఏమైనప్పటికిని క్రైస్తవులు క్రీస్తును పోలి నడువవలెనని రూఢిపర్చుచున్నాడు (వ.7; లేవి 19:2; 20:7; మత్త 5:48). ప్రత్యేకాంశము 1:3లో

**ఇంకనూ చీకటిలో నడుచున్నాము.** నడుచుట అనునది ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్. ఇది నీతిమంతమైన జీవిత విధానానికి బైబిలు ఉదాహరణ (ఎఫే 4:1,7; 5:2,15). దేవుడు చీకటి లేని వెలుగు. ఆయన పిల్లలు ఆయన వలెనే ఉండాలి. (మత్తయి 5:48)

**మనము అబద్ధమాడు సత్యమును జరిగింపకయుందుము** ఇవి రెండునూ వర్తమానకాలమును చూపు క్రియలు యోహాను వివిధ రకముల మత సాంప్రదాయములు గల ప్రజలను అబద్ధికులుగా పిలుచుచున్నాడు. (1:10; 2:4,20; 4:20; యెష 29:13). జీవిత ప్రత్యేకాంశము చూడుము. యోహాను 6:55లో యోహాను రచనలలో సత్యము.

**1:7 మనము వెలుగులో నడచిన యెడల** కొనసాడుచున్న కార్యమును నొక్కి చెప్పు మరియొక వర్తమాన కాలమును తెలుపుక్రియ. ''నడుచుట'' అనునది క్రైస్తవ జీవన విధానానికి కొత్తనిబంధన ఉదాహరణ. ఎంత విస్తారముగా ''నడుచుట'' మరియు వర్తమానకాలక్రియా పదములు క్రైస్తవజీవన విధానానికి సంబందించియున్నవో గమనించండి. సత్యము అనునది మన జీవము వంటిది, కేవలము మనము తెలుసుకొనదగినది మాత్రమే కాదు. సత్యము యోహాను పత్రికలో మూల అంశము. యోహాను 6:55 మరియు 17:3లోని ప్రత్యేకాంశము చూడుము.

**ఆయన వెలుగులో నుండిన ప్రకారము** విశ్వాసులు దేవుని వలె ఆలోచించాలి, దేవుని వలె జీవించాలి (మత్త 5:48) మనము ఆయన గుణలక్షణాలను నశించుచున్న ప్రపంచానికి ప్రతిబింబించునట్లు చేయాలి. రక్షణ అనగా

ఆది 3లో పతనంలో మానవుడు కోల్పోయిన దేవుని స్వరూపాన్ని తిరిగి తీసుకొని వచ్చుట.

**మనము అన్యోన్య సహవాసము కలిగిన వారమైయుందుము** అన్యోన్న సహవాసము అను పదము కోయినోనియా అను గ్రీకు. దీని భావము ఇద్దరు వ్యక్తుల సమిష్ఠి అనుభావము. (1:3లోని ప్రత్యేకాంశము చూడుము). విశ్వాసులు క్రీస్తు జీవితాన్ని పంచుకొనుటపైననే క్రైస్తవ్యము ఆధారపడియున్నది. మనము మారుమనసుతో ఆయన జీవితమును మనలో అంగీకరించిన యెడల, మనము ప్రేమ సంబందమైన పరిచర్యను అంగీకరించాలి.(1 యోహాను 3:16). దేవుని ఎరుగుట సంక్షేపమైన సత్యము కాదు కాని కొనసాగుచుండు సహవాసము మరియు దైవసంబందమైన జీవిత విధానము. ఏది ఏమైనప్పటికిని క్రైస్తవ్యమనగా మనము మరణించినప్పుడు మనము పొందు పరలోక భాగ్యము కాదు గానీ, ఇప్పటి క్రీస్తును పోలిన జీవన విధానము. గ్నాస్టిక్ తప్పుడు భోదలు ప్రజలకు వేరుగా, ఒంటరిగా జపెంచుటమను తాత్పర్యము కలిగి ఉండెడి వారు. ఏది ఏమైనప్పటికిని ఎప్పుడు ఒకడు దేవునితో సరియైన విధంగా సంభందం కలిగియున్నాడో అప్పుడు సహక్రైస్తవులతో సరియైన సంభందమును కలిగి ఉంటాడు. ఇతర క్రైస్తవుల యెడల ప్రేమలేని స్థితి దేవునితో సంభందము లేని స్థితికి స్పష్టమైన గుర్తు.

**యేసురక్తము** ఇది యేసుక్రీస్తు బల్యర్పణ రక్తమును సూచించుచున్నది (యెష 5, 2:13,53;12 2కొరి 5:21) ఇది 2:2లోని మన పాపముల నిమిత్తమైన ప్రాయశ్చిత్త బలికి సమానము. ఇది బాప్తిస్మమిచ్చు "యోహాను యొక్క"లోపాపములను మోసుకొనిపోవుచున్న దేవుని గొఱ్ఱెపిల్ల" దాహము (యోహాను 1:29). పాపులమైన మన కొఱకైన నిరపరాది మరణము.

ఆరంభకాలమునాటి గ్నాస్టిక్ సిద్ధాంతికులు క్రీస్తు యొక్క నిజమైన మానవత్వాన్ని త్రోసిపుచ్చిరి. యోహాను రక్తమును గూర్చి ప్రస్తావించుట మరియొక పర్యాయము యేసు యొక్క నిజమైన మానవత్వమును జ్ఞాపకము చేయుచున్నది.

**ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును** ఇది ఒక ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్. పాపము అనుపదము ఏకవచనము దీనికి ఆర్టికల్ లేదు. ఇది ప్రతి విధమైన పాపము అను భావము యిచ్చుచున్నది గమనించండి! ఇది ఒక పర్యాయము పవిత్ర పర్చబడుటను సూచించుటలేదు (రక్షణ వ.7) కానీ కొనసాగుచుండు పవిత్రీకరణము (క్రైస్తవ జీవితము వ.9) ఇది రెండునూ క్రైస్తవ జీవిత అనుభవాలు (యోహాను 13:10).

**1:8 మనము పాపము లేని వారమని చెప్పుకొనిన యెడల** ఇది మరియొక మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. పతనమైన లోకములో పాపమనునది ఆత్మీయ వాస్తవము. యోహాను సువార్త ఈ విషయాన్ని తరచుగా చెప్పుచున్నది. (9:41; 15:22,24; 19:11) ఈ వచనము వ్యక్తిగత నైతిక భాధ్యతను విస్మరించు ప్రాచీన మరియు ఆధునిక పండితులను త్రోసిపుచ్చుచున్నది.

**మనలను మనమే మోసపుచ్చుకొనుచున్నాము** ఈ గ్రీకు వాక్య భాగము వ్యక్తిగతంగా ఇష్టపూర్వకంగా సత్యమును త్రోసిపుచ్చుటను సూచించుచున్నది, గాని అజ్ఞానము వలన కాదు.

**మనలో సత్యముండదు** పరిశుద్దుడైన దేవుని చేత అంగీకరించబడుట తిరస్కారము వలన కాదు గాని మన పాపమును గుర్తించుట మరియు క్రీస్తు ద్వారా మనకు అనుగ్రహించబడిన కృపను అంగీకరించుట సత్యమనగా యేసుక్రీస్తును గురించిన సమాచారములే యేసు వ్యక్తిత్వము (యోహాను 14:6) యోహాను 6:55 మరియు 17:3లో

**పఠనా చక్రము మూడు (పే.7 చూడుము)**

పేరాగ్రాఫ్ పరిదిలో అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుట.

ఇది అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైబిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు.

ఒకే పర్యాయములో అధ్యాయము మొత్తము చదువుము. విషయములను గుర్తించుము. నీవు

గుర్తించిన విషయాలను ఐదు ఆధునిక తర్జుమాలతో సరిపోల్చుము. పేరా్రగాఫ్ విభాగాలుగా విభజంచుట తెలుసుకొనుటకు ఆధారమైయున్నది. ప్రతి పేరా్రగాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నాది.

1. పేరా్రగాఫ్ ఒకటి
2. పేరా్రగాఫ రెండు
3. పేరా్రగాఫ్ మూడు
4. మొదలగునవి

**2:3-3:3నకు సందోర్భిచిత తలంపులు**

ఎ. అంశములు పదేపదే వచ్చుట వలన క్రమపట్టి చేయటము కష్టతరము. ఏది ఏమైనప్పటికిని చాలా మంది వ్యాఖ్యానకర్తలు ఇది 1వ ఆధ్యాయపు అంశమును అంశము 2వ అధ్యాయము కొనసాగిస్తుందని నమ్ముచున్నారు. ఇవి దేవునితో సహవాసము యొక్క గుణములు. ఇవి మరియు ప్రతికూట లక్షణాలను తెలియజేస్తున్నారు.

బి. 1వ అధ్యాయమునకు మరియు 2వ అధ్యాయమునకు అమరిక సంబంధ పోలికలు ఉన్నవి. యోహాను గ్నాస్టిసిద్ధాంతికుల తప్పుడు
భోదనలకు వ్యతిరేఖముగా ఈ వర్తమానమును చెప్పుచున్నాడు.

| **1వ అధ్యాయం** | **2వ అధ్యాయం** |
|---|---|
| **1.**మనము చెప్పుకొనిన యెడల (6,7వ) | 1. ఒకడు చెప్పుకొనిన యెడల (వ.4,5) |
| 2.మనము చెప్పుకొనిన యెడల (8-7వ) | 2. ఒకడు చెప్పుకొనిన యెడల (వ.6) |
| **3.**మనము చెప్పుకొనిన యెడల (10వ) | 3. ఒకడు చెప్పుకొనుచు (8-11) |

సి. ఈ సందర్భము నిజవిశ్వాసి బయల్పరచు పరీక్షల బుజువుల యొక్క వివరణ యిచ్చుచున్నది.

1. పాపమును ఒప్పకొనుటకు ఇష్టత ఆరంబించుట, కొనసాగించుట (1:5, 2:22)
2. విధేయతతో కూడిన జీవిత విధానం (2:3-6)
3. ప్రేమ కల్గిన జీవిత విధానము (2:7-11)
4. దుష్టుని పైన విజయం (2:12-14)
5. లోకమును వదిలి పెట్టుట
6. పట్టుదల (2:19)
7. సరియైన సిద్ధాంతము (2:20-24)

డి. ప్రత్యేక వేదాంత అంశములు (2:18-19)

1. "చివరిగడియ" 18వ
   - ఎ. ఈ వాక్యభాగము "చివరి దినములు" అన్నది యేసుక్రీస్తు బెత్లేహములోని ఆయన పుట్టుక నుండి ఆయన రెండవ రాకడ కాలము వరకు సూచిస్తుంది.రాజ్యము వచ్చినది కాని ఇంకా సంపూర్ణము కాలేదు.
   - బి. పాతనిబంధనలోని ప్రజలు రెండు యుగములను నమ్ముచున్నారు. ప్రస్తుతపు దుష్ట యుగము మరియు రానెయున్న నీతి యుగము, పాతనిబంధన మెస్సియా యొక్క రెండు పూర్తిగా బహిరంగ పర్చలేదు రక్షకుడిగా, రెండవసారి రాజ్యమును సంపూర్ణముగా కట్టువాడు.
   - సి. "గడియ" (కైరోస్) అన్న ఉపమానరీతిగా పదము వాడబడిన ఒక ప్రత్యేక కాలమును సూచించుట లేదు (యోహాను 4:21,23; 5:25,28; 16:2)
2. "క్రీస్తు విరోధి" (18వ)
   - ఎ. "క్రీస్తు విరోధి" అన్న పదము యోహాను మాత్రమే ఉపయోగించుచున్నాడు (2:18,22; 4:3; 2యోహాను 7).

2:18లో బహువచనమును మరియు ఏకవచనమును గమనించండి. (2యోహాను 7)

1. ఇతర గ్రంథకర్తలు కూడా ఈ చివరి కాలపు వ్యక్తిని ఉదహరించారు. (1)దానియేలు నాల్గవ మృగము (7:7-8, 23-26, 9:24-27; (2)యేసు కట్టడములు పడగొట్టబడుట మార్కు 13, మత్తయి 24, (3) యోహాను ప్రక. 13 మరియు (4) పౌలు పాపమైన మానవుడు (థెస్స 2).
2. యోహాను కూడా చివరికాలపు వ్యక్తికిని మరియు పునరావృత్తము అయిన ఆత్మ లేక లోకము లోమున్న వ్యక్తికి మధ్య వ్యత్యాసమును తెలియజేస్తున్నాడు. (2:18; 4:3; 2యోహాను 7; మార్కు 13:6,22; మత్తయి 24:5,24).
3. యాంటి అన్న గ్రీకు విభక్తి (1) వ్యతిరేకం లేక (2) బదులుగా అని అర్ధము నిస్తుంది. ఇది వ.18లోని బహువచనము, ఏకవచనము వలె ప్రాముఖ్యమైనది.

ఎ. అంతియెకస్ ఎపిఫనెస్ (దాని 8:11:36-45లోని చిన్న కొమ్ము)

బి. నీరో మరియు డోమిషియన్ (యేసుకు దైవత్వాన్ని ఆపాదించారు కానీ మెస్సయ్యగా గుర్తించలేదు)

సి. నాస్తిక కమ్యూనిసమ్

డి. మానవాతవాదము

ఎ. ఇది క్రీస్తుకు విరోదులు కాక, తామ్ క్రీస్తు అని చెప్పకొనిన వారికి సరిపోయింది. అబద్ధ బోధకుడైన మార్కు13:6,22 మరియు మత్తయి 24:5,24.

బి. ఆధునిక మతనాయకులు

సి. క్రీస్తు విరోధి (దాని 7:8; 9:23-26,24-27; 2థెస్స 2:3; ప్రకటన 13).

4. ప్రతియుగములోను క్రైస్తవులు అబద్ధ భోదకులను మరియు తామే క్రీస్తులమని చెప్పకొనువారి ఎదుర్కోనుచున్నారు.ఏది ఏమైనప్పటికిని, ఒకదినాన, చివరిదినాన అవతారమెత్తిన ఒకడు ఈ రెండునూ చేయును.

**"నీలో నిలిచియుందురు" (19,24,27,28)**

ఎ. ఆధునిక ఇవాంజిలికల్స్ క్రీస్తు కొరకైన వ్యక్తిగత తీర్మానమును నొక్కి చెబుతున్నారు. ఇది సత్యము కాని బైబిల్ గ్రంథము నిర్ణయములపైన కాదు గాని శిష్యరికము నొక్కి చెబుతుంది.(మత్తయి 28:19-20)

బి. విశ్వాసుల యొక్క భద్రత అనేది సహసము సిద్ధాంతములో ముడివేయబడాలి.ప్రత్యేక అంశము యోహాను 8:31లో చూడుము. ఎంపిక కాదు గాని, రెండునూ కూడా. "నిలిచియుండుట" అనేది బైబిల్ పరమైన హెచ్చరిక!

సి. నిలిచియుండుట మీద ఇతర వాక్యభాగములు మత్తయి 10:22; 13:1-9,18-23; మార్కు 13:13; యోహాను 8:31; 15:1 గీ 27: 1కొరి 15:2; గలతీ 6:1; ప్రకటన 2:2,7,11,26; 3:5,12,21; 21:7 ప్రత్యేక అంశం : "నిలిచియుండుట" 2:10లో చూడుము. పదము మరియు వాక్య భాగ అధ్యాయనము.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 2:3-6.**

**3. మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనిన యెడల, దీని వలననే ఆయనను ఎరిగియున్నమని తెలిసి కొందుము.। 4.ఆయనను ఎరిగియున్నానని చెప్పకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు; వానిలో సత్యములేదు.। 5ఆయన వాక్యము ఎవడు గైకొనునొ వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను;। 6.ఆయనయందు నిలిచియున్న వాడనని చెప్పకొనువాడు ఆయన ఏలాగు నడుచు కొనెనో అలాగే తానును నడుచుకొన బద్ధుడైయున్నాడు. మన మాయన యందున్నామని దీనివలన తెలిసికొనుచున్నాము.**

**2:3 దీని వలననే ఆయనను ఎరిగియున్నామని తెలుసుకొందుము** అక్షరార్ధముగా దీని భావము మనము ఆయనను తెలుసుకొనియున్నామని మనకు తెలియును. ఇది పర్ఫెక్ట్ యాక్టీవ్ ఇండికేటివ్ కూడ ప్రెజెంట్ యాక్టీవ్ ఇండికేటివ్. ఇది ఆపదలో మునిగిపోయిన ఈ సంఘములలోని క్రైస్తవులు గ్నాస్టిక్ అబద్ధభోదకుల వెలుగులో రక్షణను గురించిన నిశ్చయతను పొందగలరని నొక్కిచెపుతుంది. ఎరిగియుండుట అనుపదము హెబ్రీ వాడుకలోని వ్యక్తిగత సంభంధబాంధవ్యాన్నీ, (ఆది 4:1; యిర్మి 1:5) మరియు గ్రీకు వాడుకలోని ఒక వ్యక్తిని గురించిన, లేక ఒక విషయాన్ని గురించిన సత్యములు. సువార్త అనగా వ్యక్తి మరియు సత్యముల సముదాయము. ఈ వాక్యభాగములో నొక్కి చెప్పబడిన విషయాలు (1) మనము దేవునిని తెలుసుకొనగలము (2) ఆయన మన జీవితాలను ఏమి కావలెనని కోరుకోనుచున్నాడో మనము తెలుసుకొనగలము మరియు (3) మన మెరుగుదమని తెలుసుకొనగలము (5:13) మన భాందవ్యమును గురించిన నిశ్చయతలలో ఒకటి మన క్రియలు, మన ఆలోచనలు, (మత్తయి 7, యాకోబు, 1పే). 1యోహానులో పదే పదే ప్రస్తావించబడిన అంశము ఇది (2:3,5; 3:24; 4:13; 5:2,13). యోహాను రచనలు తరచుగా "ఎరిగియుంట"ను గురించి రెండు పదములు వాడుచున్నారు. (గినోస్కో మరియు ఒయిడా) మరియు పర్యాయపదాలుగా వాడబడినవి. (1యోహానులో 27 పర్యాయములు). కోయినే గ్రీకులో వీటి అర్ధముల మధ్య భేదము లేకపోయియుండవచ్చును. ఇక్కడ తీసుకొనిన ఉద్దేశ్యము సాహిత్య సంభందమైన గొప్పతనము కొఱకు. ఒక ఆశక్తి కరమైన విషయమేమంటే అతి బలమైన పదము "ఎపినోస్క్" యోహాను విశ్వాసులను బలపర్చుటకును, అబద్ధభోదకులను ఖండించుటకును వ్రాయుచున్నాడు. క్రొత్త నిబంధనలోని ఏ రచయిత ఉపయోగించనంతగా యోహాను తన సువార్తలోను 1 యోహాను పత్రికలోను "ఎరిగియుండుట" అను పదమును వాడియున్నాడు. 1యోహాను పత్రిక, సువార్తను గూర్చిన జ్ఞానము, కొనసాగించుచున్న జీవిత విధానము, విధేయతల మీద ఆధారపడిన నిశ్చయతను గురించిన గ్రంథము.

**యెడల** ఇది ఒక మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. దీని భావము బలమైన కార్యము.

**మనమాయన ఆజ్ఞలను గైకొనిన యెడల** షరతుల మూలమును గమనించండి. (ప్రెజెంట్ యాక్టీవ్ ఇండికేటివ్). క్రొత్తనిబంధన షరతులు లేని దేవుడు బహుమానముగా ఇచ్చిన ఆజ్ఞ అయితే మానవులు మాత్రము మారుమనస్సుతో కూడిన విశ్వాసము మరియు విధేయతతో కూడిన స్పందన అను షరతులు పాటించాలి. (2:3-5; 3:22,24; 5:2,3; యోహాను 8:51,52; 14:15,21,23; 15:10; ప్రక 2:26; 3:8,10; 2:17; 14:12). నిజమైన మారుమనసుకు ఒక ఉదాహరణ వెలుగునకు విధేయత చూపుట (యేసు మరియు సువార్త, లూకా 6:46). పాతనిబంధన గ్రంథములో సహితము బలి యిచ్చుటకంటే మాట వినుట శ్రేష్టము (1 సమూ 15:22; యిర్మి 7:22,23) విధేయత రక్షణను తీసుకొనిరాదు, భద్రపర్చదు కానీ రక్షణకు ఇది ఆధారము. ఇది మూలము కాదు, ఫలము.

**ఎవడు చెప్పుకొనునో** ఇది యోహాను దూషణమునకు సంభందించిన పదములు వాడు విధానానికి పాఠ్యభాగ నిర్మాణకుడు.

**ఆయనను ఎరిగియున్నానని చెప్పుకొనుచు** అబద్ధభోదకులు చెప్పు అనేక మాటలలో ఇది ఒకటి (1:6,8,10; 2:4,6,9) ఇది మలాకి, రోమా మరియు యాకోబులో చెప్పబడిన దూషణము (ఎవడు చెప్పునో)నుకు సమానము. అబద్ధ భోదకులు దేవుని ఎరిగియున్నామని చెప్పుదురుగానీ రక్షణను నైతిక విలువలతో కూడిన జీవిత విధానానికి దూరము చేయుదురు. వారు శ్రేష్టమైన జ్ఞానమును గూర్చి చెప్పుదుగానీ వారి జీవిత విధానము మాత్రము వారి హృదయ తలంపులను బయటపెడుతుంది.

**మరియు ఆయన ఆజ్ఞలను గైకొనడు** ఇది ప్రెజెంట్ యాక్టీవ్ పార్టిసిపుల్. ఇది అలవాటు జరిగించు జీవన క్రియలను గూర్చి చెప్పుచున్నది.మన జీవితాలు మన ఆత్మీయ స్థితిని బయటపెడుతుంది. (మత్తయి 7) వ.4 సత్యమును వ్యతిరేఖంగా వ్యక్తపరుస్తుంది, కానీ వ.5 అనుకూలంగా వ్యక్తిముచేస్తుంది.

**వాడు అబద్ధికుడు** స్వచిత్తముతో చేయు మోసం కంటే అసహ్యామైన కార్యము లేదు. విధేయత నిజమైన మారమనస్సుకు ఋజువు. వారి ఫలముల వలన మీరు వారిని తెలిసికొందురు.

యోహాను అనేక ఇతర మతముల ప్రజలను (ఉపన్యాసకులు, భోదకులు) అబద్ధికులని పిలుచుచున్నాడు (1:6,10; 2:4,20; 4:20).

**ఆయన వాక్యము ఎవరు గైకొనునో** ఇది ప్రెజెంట్ యాక్టీవ్ సబ్జంక్టీవ్. ఇది అలవాటు ప్రకారమైన జీవనక్రియలను గూర్చి మాట్లాడును. ఏహేండ్ ఆన్ ద లెటర్స్ ఆఫ్ జాన్ రచయితలు (హస్, జాంగే, మరియు స్వెల్లేగ్రీబెల్) ఈ వాక్యము యొక్క గ్రీకు వ్యాకరణ నిర్మాణమును గూర్చి ఒక మాట చెప్పుచున్నారు. 3:17,22; 4:15; 5:15; 3యోహాను 5లో సంభంధ భాందంవ్యాన్ని తెలియజేయ (రిలేటివ్ ప్రోనౌన్) సర్వనామము >an=or >e an మరియు ఆ తరువాత వచ్చు క్రియా పధము సబ్జంక్టీవ్‌లో సంభవించును. సాధారణంగా ఇది సాధారణంగా సంభవించు పరిస్థితులను వ్యక్తపర్చుచున్నది. (పే.40). నిబంధన సంభందమైన విశ్వాసమునకు విధేయత ప్రాముఖ్యమైన ఆకారము. ఇదే 1 యోహాను మరియు యాకోబు పత్రికల ముఖ్యసందేశము. ఒకడు తన పాపముతో కూడిన జీవిత విధానము ద్వారా దేవుని జీవముగల, వ్రాయబడిన వాక్యమును తిరస్కరించుచూ దేవుని యెరిగియున్నానని చెప్పజాలడు.

**వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను** ఇది ప్రెజెంట్ పాసివ్ ఇండికేటివ్. ఇది సంపూర్ణముగా చేయబడిన కార్యమును గురించి చెప్పుచున్నది. (4:12,17,18). వ్యాకరణ రీతిగా ఇక్కడ షష్టివిభక్తి (1) మన కొరకైన దేవుని ప్రేమ (2) దేవుని కొరకైన మన ప్రేమ లేక (3) సాధారణ రీతిలో మన హృదయములోని దేవుని ప్రేమను గూర్చి మాట్లాడుచున్నదా అనునది అనిశ్చయము. సంపూర్ణము అనుపదము (telos 4:12,17,18)నకు భావము పరిపక్వత, పరిపూర్ణత లేక అప్పగింపబడిన పని కొరకు పూర్ణముగా సిద్ధమగుట (ఎఫె 4:12) పాపము లేని వానిగా ఉండుటయని కాదు. (1:8,10).

**దీని వలన మన మాయన యందున్నామని తెలుసుకొనుచున్నాము** దేవునితో సంభందమును గూర్చిన నమ్మకము కలిగియుండుటకు విశ్వాసులకవసరమైన సామర్ధ్యమును గూర్చి మరియొక పర్యాయము నొక్కి చెప్పబడింది. ఆయన యందుండుటను గురించిన తలంపును గూర్చిన అంశము యోహాను రచనలలో పదే పదే చెప్పబడిన అంశము (యోహాను)

**2:6 నిలిచియుండుట** 2:10లోని ప్రత్యేకాంశము చూడుము. క్రొత్తనిబంధన గ్రంథము కూడా తండ్రి మన యందు నిలిచియున్నాడనియు (1యోహాను 5:20) మరియు తండ్రి, కుమారుడు మన యందు నిలిచియున్నారనియు చెప్పుచున్నది. (యోహాను 14:23; 17:21).

**ఆయన ఏలాగునడుచుకొనెనో ఆలాగే తానును నడుచుకొన బద్ధుడైయున్నాడు** ఇది విశ్వాస సంబంధమైన జీవిత విధానము వలె నిజమైన విశ్వాసమును గూర్చి మరియొక పర్యాయము నొక్కి చెప్పుట. విశ్వాసమనునది కేవలము ఒక తీర్మాణము కాదు గానీ క్రీస్తును పోలిజీవించునట్లు సాధారణంగా అనుదినము ఇవ్వబడుకొనసాగుచున్న యేసుక్రీస్తు తోడి వ్యక్తిగత సంభందము. నిత్యజీవముదమనించదగిన లక్షణములు కలిగియున్నవి. ఇది 1:7కు సమానమైనది. క్రైస్తవ్యము యొక్క గురి కేవలము మనము మరణించినప్పుడు కలుగు పరలోకభాగ్యము కాదు కానీ ఇప్పటి క్రీస్తును పోలిన జీవితము. మనము సేవించుటకు రక్షింపబడితిమి. ఆయన ఇతరుల కొరకు తన ప్రాణము పెట్టినట్లు మనము మన ప్రాణము పెట్టబద్ధులమైయున్నాము, మనలను మనము సేవకులుగా పరిగణింపవలసియున్నాము. (1యోహాను 3:16).

ఇక్కడ వాడబడిన సర్వనామముల తండ్రియైన దేవునిని సూచించుచున్నావా? లేక కుమారుడైన దేవుని సూచించుచున్నవా అనునది సందిగ్దము. వ.6 యొక్క సందర్భము కుమారుడు ఆవశ్యకము అని చెప్పుచున్నది. ఏది

ఏమైనప్పటికినీ దేవుని యొక్క విమోచనాత్మకమైన మరియు పవిత్రీకరణ కార్యముల మధ్య యోహానుకు అస్థిరత కలదు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగం 2:7-11.**

**7. ప్రియులారా, మొదట నుండి మీకున్న పూర్వపు ఆజ్ఞనేగాని క్రొత్త ఆజ్ఞను నేను మీకు వ్రాయుటలేదు. ఈ పూర్వపు ఆజ్ఞ మీరు వినిన వాక్యమే. । 8.మరియు క్రొత్త ఆజ్ఞ మీకు వ్రాయుచున్నాను. చీకటి గతించుచున్నది, సత్యమైన వెలుగు ఇప్పుడు ప్రకాశించుచున్నది. గనుక అది ఆయన యందును మీ యందును సత్యమై.। 9.వెలుగులో ఉన్నానని చెప్పుకొనుచు తన సహదరుని ద్వేషించువాడు ఇప్పటి వరకు చీకటిలో యున్నాడు.। 10. తన సహొదరుని ప్రేమించువాడు వెలుగులో ఉన్నవాడు; అతనియందు అభ్యంతర కారణమేదియు లేదు.। 11.తన సహొదరుని ద్వేషించువాడు చీకటిలో ఉండి, చీకటిలో నడుచుచున్నాడు; చీకటి అతని కన్నులకు గ్రుడ్డితనము కలుగజేసెను గనుక తానెక్కడికి పోవుచున్నాడో అతనికి తెలియదు.**

**ప్రియులారా** యోహాను తన యొక్క చదువరులను ప్రేమతో సంభోదించేవాడు (2:1). ఈ పదము సాధారణంగా తండ్రి కుమారుడైన యేసు బాప్తిస్మము వద్ద (మత్త 3:17) మరియు రూపాంతరము వద్ద ఉపయోగించియున్నాడు. (మత్త 17:5). ఇది 3:2,31; 4:1,7,11; మరియు 3 యోహాను 1,2,5,11 లో ఇది మరలా వాడబడింది. ద టెక్సస్ రిసెప్టస్‌లో సహొదరులు అని వాడబడింది. అయితే యోహాను దీనిని 3:13లో ఉపయోగించియున్నాడు. ప్రియులారా అను పదాన్ని 4 ప్రాచీన అన్షియల్ గ్రీకు ప్రతులు ( మరియు ) సమర్థిస్తున్నాయి.

**మీకున్న పూర్వపు ఆజ్ఞనేగాని, క్రొత్త ఆజ్ఞను మీకు వ్రాయుటలేదు.** ఇది యోహాను రచనల యొక్క లక్షణము (యోహాను 13:34; 15:12,17). కాలము విషయాలో అది క్రొత్త ఆజ్ఞ కాదుగానీ ధర్మము విషయంలో క్రొత్త ఆజ్ఞ విశ్వాసులు యేసు వారిని ప్రేమించిన రీతినే ఇతరులను ప్రేమించవలెను (యోహాను 13:34)

**పూర్వపు ఆజ్ఞ** వ 2:3 ఈ పదము బహువచనము కానీ ఇక్కడ ఇది ఏకవచనము. ప్రేమ ఇతర ఆజ్ఞలన్నిటిని నెరవేర్చునను బావమిచ్చుచున్నది. (గల 5:22; 1కొరి 13:13) ప్రేమ సువార్త నియమము.

**మొదటి నుండి మీకున్నది** ఇది ఇంపెర్‌ఫెక్ట్ యాక్టీవ్ ఇండికేటివ్. వినువారు మొట్టమొదటి పర్యాయము సువార్తను ఎదుర్కోనుటను సూచించుచున్నది. (వ.24; 1:1; 3:11; 2యోహాను 5-6).

**వినిన** ద టెక్సస్ రిసెప్టస్ "మొదటి నుండి" అను వాక్య భాగాన్ని చేర్చుచున్నది. (వచన ఆరంభ భాగములో చేర్చబడింది).

**చీకటి గతించుచున్నది** ఇది ఒక ప్రెజంట్ యాక్టీవ్ ఇండికేటివ్. (ఇది ఎ.టి.రాబర్ట్ సన్ ఉద్దేశ్యం ప్రకారము. వర్డ్ పిక్చర్స్ ఇన్ ద న్యూ టెస్టమెంట్, పే.212). ఎవరు క్రీస్తులో దేవుని ఎరుగుదురో వారికి వెలుగు ప్రకాశించును, ప్రకాశించుచునే యుండును. (రియలైజ్డ్ ఎస్కటాలజి).

**2:8 ఏది ఆయనయందు సత్యమైయున్నదో** ఈ సర్వనామము యొక్క లింగము 7.వ వచనం లోని స్త్రీలింగము నుండి మారుతుంది. ఈ స్త్రీలింగము సువార్త మంతటిని గూర్చి చెప్పు ఆజ్ఞకు సరిపడు నపుంసకలింగము.

**సత్యమైన వెలుగు ఇప్పుడు ప్రకాశించుచున్నది.**యేసు లోకమునకు వెలుగైయున్నాడు. ఇది సత్యమునకు, ప్రత్యేక్షత మరియు నీతి విషయమైన పరిశుద్ధతకు బైబిలు పరమైన ఉదాహారణ. (యోహాను 1:4-5,9; 1:5 మరియు 1:7లోని సూచన చూడుము).

**2:10 తన సహొదరుని ప్రేమించువాడు వెలుగులో ఉన్నవాడు** వర్తమాన కాలములో ఉన్న మాటలు సందర్భము పై ప్రభావము చూపుచున్నది. ప్రేమ విశ్వాసుల రక్షణకును, సత్యము వెలుగును గూర్చిన జ్ఞానముతో వ్యక్తిగత సంభందమునకు ఆధారమైయున్నది. ఇది క్రొత్త ఆజ్ఞ అయినప్పటికి పాత ఆజ్ఞమైయున్నది. (3:11,24; 4:7,11,21)

**2:7 "ప్రియులారా"** యోహాను తన చదువరులను ప్రేమతో పిలుచుచున్నాడు ఈ పదము యేసుని గురించి తండ్రి ఆయన బాప్తిస్మము దగ్గర మరియు రూపాంతరము దగ్గర ఉపయోగించిన్నాడు (ఇది 3:2,21; 4:1,7,11; మరియు 3యోహాను 1:1,2,5,11)

**"పూర్వపు ఆజ్ఞననే కాని క్రొత్త ఆజ్ఞను మీకు వ్రాయుట లేదు"** ఇది యోహాను రచనల యొక్క ప్రత్యేకత (యోహాను 13:34; 15:12,17) ఈ ఆజ్ఞ సమయం విషయంలో క్రొత్తది కాదు కాని శ్రేష్టత విషయలో క్రొత్తది, యేసు వారిని ప్రేమించిన ప్రకారము విశ్వాసులు కూడ ఒక్కని ఒక్కరు ప్రేమించాలి.

**"పూర్వపు ఆజ్ఞ"** 2:3 వచనములో ఆజ్ఞయనది బహువచనం కాని ఇక్కడ ఏకవచనం. ప్రేమ అని విషయములను నెరవేర్చునని ఇది సూచిస్తుంది (గలతీ 5:22; 1కొరి 13:13) ప్రేమ సువార్త ఆజ్ఞ.

**"ఈ పూర్వపు ఆజ్ఞ మీరు వినిన వాక్యమే"** ఇది చదువరుల మొదట వినిన సువార్త వర్తమానము (24.వ 3:11; 2యోహాను 5:6వ) 2:8 "అది ఆయన యందు సత్యమే" ఈ సర్వనామము 7వచనంలో స్త్రీ లింగముగా ఉంది తరువాత ఆజ్ఞగా తట్టస్థ వింగముగా కనిపిస్తుంది ఇటువంటి సర్వనామ మార్పు ఎఫెసీ 2:8,9లో కనిపిస్తుంది.

**"చీకటి గతింతిచుచున్నది"** క్రీస్తులో దేవుని తెలుసుకున్నవారికి వారి హృదయములలోని మనస్సులోని నూతన యుగము ఉదంయిచెను.

**"సత్యమైన వెలుగు ఇప్పుడు కూడ ప్రకాశించుచున్నది"** యేసులోక మునకు వెలుగైయున్నాడు (యోహాను 1:4-5,9) ఇది సత్యము కొరకైన ఉపమానము 1:7లో నోటు చూడండి.

**2:9 "తన సహోదరుని ద్వేశించేవాడు"** ఇది స్థిరమైన వైకరిని చూపిస్తుంది. ద్వేషము చీకటికి గుర్తు (మత్తయి 5:21-26)

**2:10 "తన సహోదరుని ప్రేమించువాడు వెలుగులోయున్నవాడు"** ప్రేమ విశ్వాసి యొక్క రక్షణ మరియు దేవునితో సంబంధము, జ్ఞానము, సత్యము, వెలుగునకు రుజువు. ఇది పాత ఆజ్ఞయైనపట్టికి క్రొత్తదే.

**ప్రత్యేక అంశము: యోహాను రచనలలో "నిలిచియుండుట"**

యోహాను సువార్త తండ్రితోను, కుమారునితోను మరియు పరిశుద్ధాత్మతో గల సంబంధమును వివరిస్తుంది. ఇది సమానత్వము మరియు విధేయత పైగల పరస్పర సనిహిత్యము. సువార్త యంతటి ద్వారా, యేసు తండ్రి చెప్పుచున్నది వినుచున్నటుగా, తండ్రి చేస్తున్నది చూస్తున్నటుగా కనిపిస్తున్నది. యేసు తనంతట తాను ఏమియు చేయలేదు. కాని తండ్రి చిత్తమును చేసియుండెను. సన్నిహిత సంబంధము మరియు సేవకత్వము యేసునకు మరియు విశ్వాసులకు మధ్య ఉండవలసిన సంబంధమునకు మాదిరిని ఏర్పరచినది. సన్నిహిత సహవాసమనగా ఒక వ్యక్తిని లోపలికి పూర్తిగా తీసుకొనుట కాదు (పశ్చిమ ప్రాంతపు ఆచారమైన మర్మ సిద్ధాంతము వలె) కానీ నైతిక విలువలతో కూడిన స్వచ్ఛత కలిగియుండుట. సహవాసము అనగా (1) జ్ఞానము (సువార్త దీక్షని మాటగా గుర్తించటం) (2) సంబంధం (యేసు దేవుని నుండి పంపబడిన మెస్సయగా నమ్మటం); మరియు (3) క్రీస్తువలె ఉండటం (దైవిక ప్రవర్తనలో యేసు లక్షణములను చూపించుట).

యేసు సంపూర్ణ మానవుడు, నిజమైన ఇశ్రాయేలీయుడు, మానవులకు ఒక్క ప్రమాణము ఆయన ఆదాము ఏది బయల్పరచ వలసియుండునో (మానవునిగా మాట్లాడవలెననిన) దానిని బయలుపర్చాడు.యేసు దేవుని స్వరూపము. పతనమైన మానవులలో దేవుని పోలికను (1) దేవుని చూపించుట ద్వారా; (2) వారి తరపున మరిణించుట ద్వారా; (3) మానవులు వెంబడించుటకు ఒక్క మాదిరి చూపించుట ద్వారా తీసుకునవచ్చును, నిలిచియుండుట అను పదము క్రీస్తు పోలికకు గురిని (రోమా 8:29) మరియు పతనమైన మనుష్యుని తిరిగి స్థిరపరచటమును ప్రతిబింబించుచున్నది.దేవుడు మరియు తన యొక్క ఉన్నతమైన సృష్టి, మానవాళి, తిరిగి ఏకమగుటయే అపోస్తలుడైన పౌలు "క్రీస్తులో" అనుమాట యొక్క మరియు యోహాను నా యందు నిలిచియుండుడి" అనుమాట యొక్క ఉద్దేశ్యము. యోహాను ఉపయోగించిన పదములను గమనించండి.

1. తండ్రి మరియు కుమారునికి మధ్య నిలిచియుండుట
   ఎ. తండ్రి కుమారుని యందు (యోహాను 10:38; 14:10,11,20; 17:21,23)
2. దైవత్వమునకు మరియు విశ్వాసికి మధ్య నిలిచియుండుట
   ఎ. విశ్వాసి యందు (యోహాను 14:20,23; 1యోహాను 3:24; 4:12,13,15)
   బి. తండ్రియందు విశ్వాసి (యోహాను 14:20,23; 17:21; యోహాను 2:24,27; 4:13,16)
   సి. విశ్వాసి యందు కుమారుడు (యోహాను 6:56; 14:20,23; 15:4,5,7; 17:21,23)
   డి. కుమారుని యందు విశ్వాసి (యోహాను 6:56; 14:20,23; 15:4,5,7 1యోహాను 2:6,24,27,28)
3. నిలిచియుండు ఇతరములు
   ఎ. దేవుని వాక్యము
      1. వ్యతిరేఖంగా (యోహాను 5:38; 8:37; 1యోహాను 1:10; 3యోహాను :9)
      2. అనుకూలముగా యోహాను 8:31; 15:2; 1యోహాను 2:14,24; 2యోహాను .9)
   బి. దేవుని ప్రేమ (యోహాను 15:9-10; 17:26; 1యోహాను 3:17; 4:16)
   సి. దేవుని ఆత్మ
      1. కుమారుని మీద (యోహాను 1:32)
      2. విశ్వాసియందు (యోహాను 14:17)
   డి. విధేయత నిలిచియుండుటయే (యోహాను 15:10; 1యోహాను 3:24)
   ఇ. ప్రేమ వెలుగులో నిలిచియుండుట (1 యోహాను 2:10)
   ఎఫ్. దేవుని చిత్తము చేయుట నిల్చియుండుటయే (1యోహా 2:17)
   జి. అభిషేకము నిల్చియుండును (1యోహాను 2:10)
   హెచ్. సత్యము నిలిచియుండును (2యోహాను.2)
   ఐ. కుమారుడు నిలిచియుండును (యోహాను 8:35; 12:34)
4. నిల్చియుండు ఇతరములు (వ్యతిరేకంగా)
   ఎ. దేవుని ఉగ్రత నిలిచియుండును (యోహాను 3:36)
   బి. అందకారములో నిల్చియుండుట (యోహాను 12:46)
   సి. కాల్చబడినది నిల్చియుండును (యోహాను 15:6)
   డి. పాపము చేయుచూ ఉండుట (1యోహాను 3:6) (నిలిచియుండుట కాదు)
   ఇ. ప్రేమించక పోవటం (1యోహాను 3:14)
   ఎఫ్. హంతకులకు లేదు (వారికి నిత్యజీవము లేదు) (1యోహాను 3:15)
   జి. మరణములో (1యోహాను 3:14)

**ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి " అతనియందు అభ్యంతర కారణమేదియు లేదు"**
**ఎన్.ఆర్.ఎస్.వి "అతనియందు అభ్యంతర కారణమేదియు లేదు"**
**టి.ఇ.వి "ఇతరులు పాపము చేయుటకు కారణమగునది మన యందు లేదు"**
**ఎన్.జె.బి "అతని పడిపోవుటకు కారణమగునది అతని యందేమియులేదు"**

ఈ వచనములకు రెండు విధాల అనువాదము కలదు. (1) ప్రేమలో నడుచు విశ్వాసి వ్యక్తిగతంగా తొలగిపోడు (11.వ) మరియు (2) ప్రేమలో నడుచు విశ్వాసి ఇతరులు పడిపోవటానికి కారణము అవ్వడు (మత్తయి 18:6; రోమా

14:13; 1కొరి 8:13) రెండునూ సత్యమైనవే. సువార్త విశ్వాసులకు మరియు ఇతరులకు ప్రయోజనకరముగా ఉంటుంది.

**2:11** "తన సహోదరుని ద్వేషించువాడు చీకటిలో ఉండి, చీకటిలో నడుచుచున్నాడు. ఇక్కడ ప్రజెంట్ యాక్టివ్ పార్టిసిపుల్ (అసహించుకొను) వెంబడి ప్రజంట్ యాక్టివ్ ఇండికేటివ్ (నడుచుట) ఉన్నది. ద్వేషము, అవిశ్వాసమునకు గుర్తు (3:15; 4:20) వెలుగు మరియు చీకటి, ప్రేమ మరియు ద్వేషము ఒకే వ్యక్తిలో ఉనికికి కలిగియుండలేవు.ఇది యోహాను యొక్క నలుపు, తెలుపును గూర్చిన మాటల సందిగ్దత. అతడు ఉద్దేశ్యాన్ని వ్యక్తపర్చుచున్నాడు. ఏది ఏమైనప్పటికినీ విశ్వాసులు పూర్వాలోచనల వలనను, ప్రేమ కలిగియుండక పోవుట వలనను మరియు అశ్రద్ధ వలనను తరచుగా కష్టములను గురియనుచున్నారు. సువార్త తక్షణ మార్పును, కొనసాగుచుండు మార్పును తెచ్చును.

**"చీకటి అతని కన్నులకు గ్రుడ్డితనము కలుగజేసెను"** ఇది విశ్వాసులు పాపములో నిల్చియుండటము గాని (2పేతురు 1:5-9), లేక సాతాను యొక్క కార్యములు కావచ్చును (2కొరి 4:4) మానవులకు ముగ్గురు శత్రువులు కలవు (1)పతనమైన ప్రపంచ దోరణి (2) వ్యక్తిగత సాతాను శోధన (3) పతనమైన మన స్వంత ఆదాము స్వభావము (ఎఫెసి 2:2-3,16).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగం 2:12-14.**

**12. చిన్న పిల్లలారా, ఆయన నామముబట్టి మీ పాపములు క్షమింపబడినవి గనుక మీకు వ్రాయుచున్నాను. 13.తండ్రులారా, మీరు ఆదినుండి యున్న వానిని ఎరిగి యున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను. యౌవనస్థులారా, మీరు దుష్టుని జయించియున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను. 14.చిన్నపిల్లలారా, మీరు తండ్రిని ఎరిగియున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను. తండ్రులారా, మీరు ఆదినుండి యున్న వానిని ఎరిగియున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను. యౌవనస్థులారా, మీరు బలవంతులు, దేవునివాక్యము మీ యందు నిలుచుచున్నది; మీరు దుష్టుని జయించియున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను.**

**2:12-14** ఈ వచనములలోని క్రియా రూపములన్నియు (నేను వ్రాయుచున్నాను) మినహా సంపూర్ణకాలములో ఉన్నవి.దీని భావము ఒక కార్యము పూర్వము జరిగి దాని ఫలితము ఇప్పుకొనసాగుచూ ఉన్నది. దీనికి పూర్వము సందర్బము అబద్ద భోదకులను సూచిస్తుండగా ఇది విశ్వాసులను సూచించుచున్నది. ఇక్కడి విశ్వాసులకు మూడు పేర్లు ఇవ్వబడినవి.(1)చిన్న పిల్లలు (2)తండ్రులు (3)యౌవనస్థులు. నిశ్చయత కొఱకైన జీవిత విధాన ఆధారములు ఈ సందర్భమునకు సరియైన రీతిలో సరిపడవు. మనము ఈ మూడు తెగలను మనము ఎదుర్కోనుటలేదు గానీ సాహిత్య భాగము సమస్త క్రైస్తవులు స్థిరమైన స్థితిని ఎదుర్కోనుచున్నది.విశ్వాసులు ఎరిగిన నాలుగు విషయాలు వ్రాయబడినవి. (1) వారి పాపములు క్షమింపబడినవి (2) క్రీస్తు సహాయముతో వారు సాతానును జయించిరి (3) వారు క్రీస్తుతోను (వ13-14) తండ్రితోను (వ.14) సహవాసము కలిగియున్నారో (4) దేవుని వాక్యములో బలవంతులుగా ఉన్నారు. (వ.15)

**2:12 "ఆయన నామమును బట్టి మీ పాపములు క్షమింప బడియున్నవి"** క్షమాపణ కొరకు మానవుల ఏకైక నిరీక్షణ యేసుని పరిచర్య హెబ్రీ భావనలో పేరు అనేది గుణమును మరియు వ్యక్తిత్వమును తెలియజేస్తుంది. (3:23 3యోహాను 7; రోమా 10:9-13; ఫిలీ 2:6-11)

**2:13 "మీరు ఆది నుండి యున్న వానిని ఎరిగి యున్నారు"** 1యోహానులోని సర్వనామములు సందిగ్ధమైనవి మరియు ఇది సందర్బములో ఇది యేసుని సూచిస్తుంది. ఇది యేసు యొక్క పూర్వ ఉనికిని సూచిస్తుంది గనుక ఆయన దైవత్వమును సూచిస్తుంది. (యోహాను 1:1,15; 3:13; 8:48-49; 17:5,24; 3కొరి 8:9; ఫిలీ 2; కొలొస్సి 1:17)

**"మీరు జయించియున్నారు"** ఇది 1యోహానులో పునరావృతమైన వాగ్ధానము మరియు హెచ్చరిక (2:14; 4:4; 5:4-5,15-19) ఇది ఒక కార్య ఆరంభమును గూర్చి చెప్పు సంపూర్ణ కర్మిణి ఆదేశమును వ్యక్తిపర్చుచున్నాది. ఇక్కడ

యోహాను మరలా నలుపు తెలుపు పదములను వాడుచున్నాడు. ఈ ఎరిగియున్నా భవిష్యత్తుకు సంభదించిన విజయము యోహాను సువార్తలో జ్ఞాపకము చేయు అంశము. విశ్వాసులు జయము పొందినవారు, అయినప్పటికి దేవుని రాజ్యము సంపూర్తిగా రాలేదు గనుక వారు ఇంకనూ పాపము తోనూ, శోధనతోనూ, మరియు హింసతోనూ శ్రమనొందుచున్నారు.

**"దుష్టుని"** ఇది సాతాను సూచిస్తుంది ఇది, 14వ.లో కూడా ప్రస్తావించబడింది. 13,14వ.లు సమాంతరములు మీరు తండ్రిని ఎరిగియున్నారు గనుక బైబిలు సంభందముగా "ఎరుగుట" అనగా హెబ్రీ సాంప్రదాయముగా వ్యక్తిగతంగా తెలిసియుండుటమని భావము. (ఆది 4:1; యిర్మీ 1:5) మరియు గ్రీకు తలంపులో సత్యమును గూరించిన విషయాలు. సువార్త ఆహ్వానించుటకు ఒక వ్యక్తి (యేసు) అంగీకరించుటకు ఒక వర్తమానము (సిద్ధాంతము) మరియు జీవించునట్లు ఒక జీవితమైయున్నది.

2:14 "మీరు బలమంతులు" వారి బలము దేవుని యందు నిలిచియుండుటలో ఉంది.ఇది ఎఫెసి 6:10-18లోని పౌలు హెచ్చరికకు సమానంగా ఉంది. ఈ నిలిచియుండు వాక్యము సువార్త. ఇది వ్యక్తిగతము మరియు అంశము. దేవుడు ఆరంభించాడు, వ్యక్తిగతంగా తీర్మానము శిష్యుత్వము నమ్మకము విశ్వాసము తీసుకొనిను.

**"దేవుని వాక్యము మీయందు నిలుచుచున్నది"** ఇది దేవుని వాక్యము అన్న అంశము వ్యక్తికరిస్తుంది (24.వ) ఇది యోహాను 15నకు సాదృశ్యము ఇది యోహాను 5:38 మరియు 8:37లో వ్యతిరేఖ భావనతో చెప్పబడింది.

**"మీరు దుష్టుని జయించి యున్నారు"** నిజమైన పరిశుద్ధుల సహవాసమును అభివర్ధిస్తుందిట మరల

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగవం 2:15-17.**

**15.ఈ లోకమునైనను లోకములో ఉన్న వాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించిన యెడల తండ్రి, ప్రేమ వానిలో నుండదు.। 16.లోకములో ఉన్న దంతము, అనగా శరీరాశయు నేత్రాశయు జీవపుడంబమును తండ్రివలన పుట్టినవి కావు; అవి లోకనంబంధమైనవే.। 17.లోకమును దాని అశయు గతించిపోవుచున్నవి గాని, దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును.**

17,19,24,27,28; 5:18; మరియు 3యోహాను 9లో కనిపిస్తుంది. విశ్వాసులను గూర్చిన భద్రతాసిద్ధాంతము,

**2:15 "ప్రేమింపకుడి"** లోకమును ప్రేమించుట అనేది గ్నాస్టిక్ అబద్ధ భోదకుల వర్గములలో ఒకనికి చెందినది.

**"లోకము"** ఈ పదము క్రొత్తనిబంధనలో రెండు భావనలలో వాడబడింది (1)భౌతిక విశ్వము సృష్టించబడిన విశ్వము (యోహాను 3:16; 16:33; 1యోహాను 14) మరియు (2)దేవునికి వేరుగా కట్టబడిన, పనిచేయుచున్నా మానవ వ్వవస్థ (1యోహాను 2:15-17; 3:1,13; 4:45; 5:4-5,19) ఇది ప్రారంభపు భౌతిక సృష్ఠిని సూచిస్తుంది (ఆది 1-2) మరియు రెండవ పతనమైన సృష్ఠిని (ఆది 3) సూచిస్తుంది.

**లోకములో ఉన్న వాటినైనను** ఇది వస్తు సంబంధమైన వాటిని సూచించుచున్నది (వ.16) లేక లోకము వలన కలుగునవి. అధికారము, గౌరవము పలుకుబడి,పేరు ప్రఖ్యాతులు. (రోమా 12:2; యాకోబు 1:27) పతనమైన మానవ విధానాలు దేవునికి వేరుగా మానవ అవసరములన్నియు తీర్చును. మానవులు దేవునికి వేరుగా వ్యక్తిగతంగా జీవించునట్లు మానవ జీవితాన్ని నిర్మించును. మనలను స్వతంత్రులను జీవించుటకు అనుమతించునపుడు మనము అభిమానించు వ్యవస్థలన్నియు మనము ఆరాధించు విగ్రహములైపోతాయి. ఉదాహరణలు ఇవ్వబడినవి (1) మానవ ప్రభుత్వ వ్యవస్థలు (2) మానవ విద్యా విధానాలు (3) మానవ ఆర్థిక విధానాలు (4) వైద్య విధానాలు, మొదలగునవి.

అగస్టీన్ ఎంతో చక్కగా చెప్పినట్లు, మానవుడు తన జీవితంలో ఒక ఖాళీ గరిని కలిగియున్నాడు. మనము దానిని లోకసంబంధమైన వాటితో నింపవలెనని ప్రయత్నించుచున్నాము కానీ సమాధానము, దాని నింపుదల ఆయనలోనే కలదు. స్వాతంత్ర్యము ఏదోను తోట యొక్క శాపము.

**యెడల** ఇది ఒక మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. దీని భావము బలమైన కార్యము మనము దేనిని ప్రేమించుచున్నామనునది మనము ఎవరి వారమను దానికి ఆధారము. దేవుని వారమా! సాతాను వారమా?

**2:16 శరీరాశలు** ఇది పతనమైన మానవుల స్వార్థపూరిత ప్రవర్తను సూచించుచున్నది. (గల 5:16-21; ఎఫే 2:3; 1పే 2:11).

**నేత్రాశ** యూదులు నేత్రములను శరీరమునకు కిటికీలుగా పరిగణించుదు పాపమనునది జీవితములో ఆలోచనలతో ఆరంభమై కార్యసాథకము కొఱకు బయటకు వెడలిపోవును. ఒకని క్రియలు జీవిత విధానాభివృద్ధికి చేరును.

**జీవపు డంభము** ఇది దేవునికి వేరైన మానవ డంభమును సూచించును (అనగా మానవుడు తనకు కలిగిన వాటిపై ఆధారపడుట). యోహాను గ్రంథము వ్యాఖ్యానకర్తలలో ప్రసిద్ధికెక్కిన ఒక కేథలిక్.

ఏది ఏమైనప్పటికినీ "అలజోనీమ" (యాకోబు 4:16) అనుపదము జీవపు డంభము కంటే చురుకైన భావము కలిగియున్నది. ఇది అహంకారము హెచ్చించుకొనుట, మరియు కావలసినంత కలిగి ఉండాలనే ఆలోచన (పే.408).

జీవితము అనుపదము "బైయోస్" భూలోకసంభంధమైన, శరీరసంభంధమైన, తాత్యాలికమైన ఈ భూగోళము మీది జీవితమును సూచించుచున్నది (మానవుడు, మొక్కలతోను, జంతువులతో పాటు కలిగి ఉన్నది) ఈ లక్షణాలు గ్నాస్టిక్ మతస్తుల రెండు తెగలను మరియు తిరిగి జన్మించిన అనుభవము లేని పతనమైన మానవాళికి సంభందించినవి.

**తండ్రివలన పుట్టినవి కావు. అవి లోకసంభంధమైనవే** క్రైస్తవులు లోకమును ప్రేమించకూడదనుటకు రెండు కారణములు కలవు (1).ఆ ప్రేమ దేవునివలన కలిగినది కాదు (వ.16) (2).లోకము గతించిపోవును (వ.17)

**2:17 లోకము గతించిపోవును** ఇది ఒక ప్రెజెంట్ యాక్టివ్ మిడిల్ ఇండికేటివ్ (2:8). ఇది యూదుల రెండు యుగములకు సంభందించినది. క్రొత్త కట్టబడిన యుగము రాబోతుంది; పాపభరితమైన, తిరుగుబాటుతో కూడి పాతయుగము గతించిపోవును (రోమా 8:18-25).

**ప్రత్యేకాంశము :** ఈ యుగము మరియు రాబోవు యుగము.

పాతనిబంధ ప్రవక్తలు భవిష్యత్తును ప్రస్తుత కాలాన్ని పొడిగించుటగా తలంచారు.వారికి భవిష్యత్తు అనగా భౌగోళిక ఇశ్రాయేలు రాజ్యాన్ని తిరిగి స్వాదీనపర్చుకొనుట. ఏది ఏమైనప్పటికినీ ఒక నూతన దినమును వారు చూచిరి (యెష 65:17; 66:22). అబ్రహాము సంతతివారు ఇష్టపూర్వకముగా యెహోవాను తిరస్కరించుట ద్వారా (చెరకు అనంతరం కూడా) చీకటి కాలములోని అప్రమాణిక గ్రంథాలలో ఒక క్రొత్త ఉద్దేశ్యాన్ని వృద్ధిచేస్తారు (ఎనోకు 4వ ఎజ్రా, 2వ బారూక్) ఈ రచనలు రెండు యుగాల మధ్యలో భేదాన్ని ప్రారంభించింది. ప్రస్తుత పాపభరితమైన యుగము సాతాను వలన అధికారము చేయబడిరి మరియు రాబోవు నీతి యుగము ఆత్మ ద్వారా అధికారము చేయబడి మెస్సయ్య ద్వారా ఆరంభించబడింది. (సాధారణంగా ఈ వేదాంతము (భవిష్యత్ కార్యములను గూర్చిన) విషయంలో స్పష్టమైన అభివృద్ధి ఉన్నది వేదాంత పండితులు దీనిని వృద్ధిపొందుచుచున్న ప్రత్యేక్షత అని పిలిచిరి. క్రొత్తనిబంధన దీనిని రెండు యుగములకు ఋజువు అని చెప్పిరి. తాత్కాలిక దైవత్వము.

| యేసు | పౌలు | హెబ్రీ పత్రిక |
|---|---|---|
| మత్త 12:32 | రోమా 12:2 | 1:2 |
| మత్త 13:22,29 | 1కొరి 1:20, 2:6,8; 3:18 | 6:8 |
| మార్కు 10:30 | 2కొరి 4:4 | 11:3 |
| లూకా 16:8 | గల 1:4 | |
| లూకా 18:30 | ఎఫే 1:21; 2:1,7; 6:12 | |
| లూకా 20:34-35 | 1 తిమో 6:17 | |
| | 2 తిమో 4:10 | |
| | తీతు 2:12 | |

క్రొత్తనిబంధన వేదాంతములో ఈ రెండు యుగములు ఒకదానిలో ఒకటి యిమిడి ఉన్నవి, ఎందుకనగా ఇవి రెండునూ ఊహించని, అశ్రద్ధ చేయబడిన మెస్సయ్య యొక్క రెండు రాకడలను గురించి ముందుగా చెప్పబడుట యేసు యొక్క అవతారము నూతన యుగ ఆరంభమును గురించిన పాతనిబంధన ప్రవచనము నెరవేర్చబడినది. అయినప్పటికినీ పాతనిబంధన యేసు న్యాయధిపతిగాను, జయించువాని గాను కూడ చూచింది, అయినప్పటికినీ ఆయన మొదటి సారిగా శ్రమా సేవకునిగాను (యెష 53) విధేయత, సాత్వికము కలవాడుగాను (జెకర్యా 9:9) గలవాడుగా వచ్చుట జరిగింది. పాతనిబంధన ప్రవచించిన రీతిగా ఆయన అధికారముతో తిరిగి వచ్చును (ప్రక 19). ఈ విధంగా రెండు పర్యాయములు నెరవేర్పు ఆయన రాజ్యము వచ్చేయుండుట (ఆరంభము), కానీ భవిష్యత్తులో వచ్చుట (సంపూర్ణముగా వచ్చియుండలేదు) జరిగింది. ఇది క్రొత్త నిబంధన గ్రంథములో కనబడుచున్న వచ్చేయున్నది, వచ్చుచున్నది అను ఒత్తిడి.

**దేవుని చిత్తము జరిగించువాడు నిరంతరము నిలుచును** ఇది బైయోస్ (వ.16)నకును దేవుని జీవమునకు మధ్యనున్న తాత్యాలిక భౌదము. నిత్యజీవము (అక్షరార్థముగా యుగములోనికి నిలిచియుండుట) అనునది గతించినకాలములో చేసిన పాపపు ఒప్పుకోలులో కాక ప్రేమపూర్వకమైన జీవిత విధానముతో ముడిపడి ఉండుటను గమనించండి (మత్త 25:31-46; యాకోబు 2:14-26).

**4:34లోని “దేవుని చిత్తము” ప్రత్యేకాంశము చూడుము.**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగం 2:18-25.**

**18.చిన్నపిల్లలారా, యిది కడవరి గడియ. క్రీస్తు విరోధి వచ్చునని వింటిరి గదా ఇప్పుడును అనేకలైన క్రీస్తు విరోధులు బయలుదేరియున్నారు; ఇది కడవరి గడియ అని దీనిచేత తెలిసికొనుచున్నాము.। 19.వారు మనలోనుండి బయలువెళ్లిరి గాని వారు మన సంబంధులు కారు; వారు మన సంబంధులైతే మనతో కూడ నిలిచియుందురు; అయితే వారందరు మన సంబంధులు కారని ప్రత్యక్షరచబడునట్లు వారు బయలువెళ్లిరి.। 20.అయితే మీరు పరిశుద్ధనివలన అభిషేకము పొందినవారు గనుక సమస్తమును ఎరుగుదురు.। 21.మీరు సత్యమెరుగనివారైనందున నేను వ్రాయలేదు గాని, మీరు దానిని ఎరిగియున్నందునను, ఏ అబద్ధమును సత్యసంబంధమైనది కాదని యెరిగి యున్నందునను మీకు వ్రాయుచున్నాను.। 22.యేసుక్రీస్తు కాడని చెప్పువాడు తప్ప ఎవడబద్ధికుడు? తండ్రిని కుమారుని ఒక్పకొనని వీడే క్రీస్తువిరోధి.। 23.కుమారుని ఒప్పుకొని ప్రతివాడును తండ్రిని అంగీకరించువాడు కాడు; కుమారుని ఒప్పుకొనువాడు తండ్రిని అంగీకరించువాడు.। 24.అయితే మీరు మొదటనుండి దేనిని వింటిరో అది మీలో నిలిచినయెడల, మీరుకూడ కుమారునియందును తండ్రియందును నిలుతురు.। 25.నిత్యజీవము అనుగ్రహింతుననుదియే ఆయన తానే మనకు చేసిన వాగ్దానము.**

**2:18 చిన్నపిల్లలారా, 2:1లోని సూచన చూడుము.**

**యిదికడవరి ఘడియ** అక్షరార్థముగా యిది చివరి ఘడియ దీనిని ఆర్టికల్ లేదు. కడవరి దినములు అనువాక్యభాములవలె యేసుక్రీస్తు రెండువ రాకడును సూచించుటకు క్రొత్తనిబంధనలో వాడబడిన వాక్య భాగాలలో ఇది ఒకటి (యోహాను 6:39-40,44) యోహాను సువార్తలో ఇది చాలా ముఖ్యమైన తలంపు. ఎందుకనగా మన కాలములో అనేక మంది వ్యాఖ్యాన కర్తలు సి.హెచ్.డాడ్ యొక్క నెరవేర్పును గూర్చిన ఏస్కటాలజీ, (భవిష్యత్ సంఘటనలను గురించిన సిద్ధాంతము) వలన ప్రభావితులైరి. (ఈ యుగ ముఖ్యాంశము) యోహాను దేవుని రాజ్యము యేసునందు వచ్చే యున్నదని ప్రత్యేకంగా బలముగా చెప్పటయనునది సత్యము. యూదుల రెండు యుగములైన దేవుడు రాజ్యము వచ్చేయున్నది. వచ్చుచున్నది అను సందిగ్దమునకు క్రొత్తనిబంధన ఒత్తిడులలో ఇది మరియొకటి. ఇది ఇప్పుడు ఒకదానిలో ఒకటి యిమిడియున్నవి.

**క్రీస్తు విరోధి....క్రీస్తు విరోదులు** ఈ వివరణాత్మకమైన వాక్యభాగము ఏకవచనము మరియు బహువచనముగా వాడబడినది. అయితే ఏ ఒక్క దానికిని ఆర్టికల్ వాడబడలేదు. క్రొత్తనిబంధన గ్రంథములో యోహాను మాత్రమే ఈ

పదమును వాడుచున్నాడు (2:18,22; 4:3; 2యోహాను 7) 2:3; 3:3నకు ఇవ్వబడిన కాలనుగుణ ఆలోచనలకు ఇవ్వబడిన సూచనలో పూర్తివివరణను చూడుము.

**వచ్చుచూ ఉండెను** ఇది ప్రెజెంట్ మిడిల్ (డిపోనెంట్) ఇండికేటివ్. కొయినే గ్రీకులో కొన్ని పదములు వాడుకలో లేవు మరియు వాటి స్థానములో ఇతర పదములు వాడుకలోనికి వచ్చినవి డిపోనెంట్ క్రియలు రూపములో మిడిల్ (మధ్యస్థ) లేక పాసివ్ వాయిస్ (కర్మణి) కానీ భావము విషయానికొస్తే యాక్టివ్ వాయిస్ (కర్తృర్థక). ఇక్కడ వర్తమానకాలము భవిష్యత్ సంఘటన యొక్క సంభవము యొక్క నిశ్చయతను తెల్పుటకు వాడబడింది. క్రీస్తు విరోధి (ఏకవచనము) వచ్చుచున్నాడు మరియు వారిని పోలిన అనేక మంది అబద్ధభోదకులు లేక అబద్ధపు మెస్సయ్యలు వచ్చేయున్నారు (క్రీస్తు విరోధులు).

యేసుక్రీస్తు తిరిగి వచ్చుకాలము సాతానుకు తెలియక పోవుట వేదాంతపరంగా సాధ్యమే, అవకాశము దొరికితే ఏ క్షణంలోనైనా భూలోక నాయకత్వాన్ని చెపట్టుటకు సాతాను తనను తాను సిద్ధపరచుకొనియున్నాడు.

**బయలుదేరియున్నారు** ఇది ఒక పర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్ క్రీస్తు విరోధి ఆత్మ పతనమైన ఈ ప్రపంచములోనికి (అనగా అబద్ధ భోదకులు) వచ్చియున్నారు. కార్యాన్ని జరిగించుచున్నారు అయినప్పటికినీ భవిష్యత్ ప్రత్యేక్షత ఉన్నది. కొంతమంది వ్యాఖ్యాన కర్తలు దీనిని యోహాను ప్రపంచ రాజ్యాధికారంగా గుర్తించారు. అనేక విధములుగా ఇది రెండింటినీ సూచించుచున్నది. చివరి ఘడియ యేసు మానవావతారమెత్తుటతో ఆరంభమైనది, సంపూర్ణ ప్రత్యేక్షత (పూర్తిగా కట్టబడుట) చివరి ఘడియలో కలుగుతుంది. (క్రీస్తు రెండవ రాకడ).

**2:19 వారు మనలో నుండి బయలు వెళ్ళిరిగానీ వారు మన సంభందులు కారు.** సంఘములోని అబద్ధ భోదకుల భోదనలకును, వారి కార్యములకును ఇది సరియైన ఉదాహరణ (మత్త 7:21-23; 13:1-9; 18-23) వారిలో సత్యము, ప్రేమ, ఓర్పు లేకపోవుటయనునది వారు అబద్ధభోదకులు అనుటకు ఒక ఉదాహరణ భిన్న మతావలంభనము అనునది మన లోపలి నుండియే వచ్చును.

యోహాను సువార్త రచయిత క్రియా కాలమును ఉపయోగించుటలో బహుశ్రద్ధ వహించాడు. వ.19 ఈ విషయాన్ని తెలియజేస్తుంది.

1. అబద్ధభోదకులు వెడలిపోయిరి (ఆరోయిస్ట్)
2. నిజముగా వారు ఒక భాగము కాదు (మనలో భాగస్తులు కారు) (ఇంపెర్ఫెక్ట్-అసంపూర్ణ క్రియ).
3. వారు మనలో భాగస్తులైయుండిన యెడల మనలను విడిచివెళ్ళియుండేవారు కారు.

(ఇది. ఫ్లూపెర్ఫెక్ట్తో కూడ రెండవ తరగతి షరతులతో కూడిన వాక్యము)

వారు కృప నుండి వెడలిపోరు వారు జీవితాలను మార్చు పరిశుద్ధాత్మ అభిషేకమును గూర్చిన అనుభవమును పొందలేదు. వారెన్నడునూ మారుమనస్సు పొందలేదు, సువార్తయందు విశ్వాసముంచలేరు, క్రీస్తును వ్యక్తిగతంగా చేర్చుకొనలేదు. వారు దొంగ గొఱ్ఱెల కాపరులు, దొంగ గొఱ్ఱెలు 17:12లోని ప్రత్యేకాంశము చూడుము.

**అయితే** ఇది రెండవ తరగతి షరతులతో కూడిన వాక్యము, ఇది వాస్తవమునకు వ్యతిరేఖము అని పిలువబడుతుంది. ఇది ఈ విధంగా తర్జుమా చేయబడవచ్చును. వారు మనకు సంభందించిన వారు కారు, గనుక వారు మనకు సంభందించిన వారైన యెడల మనలో నిలిచియుండేవారు, కాదు గనుక మనలో నిలిచియుండలేదు.

**వారు మనలో నిలిచియుండియుందురు** ఇది ఫ్లూపెర్పెక్ట్ ఇండికేటివ్. ఇది కాలంలో సంపూర్తి చేయబడిన కార్యాన్ని గూర్చి మాట్లాడుచున్నది. ఇది పరిశుద్ధుల సహవాసమును గూర్చిన సిద్ధాంతానికి సంభందించిన అనేక వచనములలో ఒకటి (వ.24,27,28). నిజమైన నిలిచియుండును, ఫలించును (మత్త 13:1-23). యోహాను 8:31లోని ప్రత్యేకాంశము చూడుము.

**2:20 పరిశుద్ధుని నుండి అభిషేకముపొందినవారు** ఇక్కడ ''మీరు'' అను బహువచనము గ్రీకు ప్రతులలో

వాడబడుట క్రైస్తవ సహవాసమును విడిచిపెట్టిన వారిలో భేదమును సూచించుచున్నది. గ్నాస్టిక్ సిద్ధాంతికులు పశ్చిమ దేశాల మిస్టరీ మతాల వలన ప్రభావితులై జ్ఞానమును, దేవుని గుర్తింపును తీసుకొనివచ్చు ప్రత్యేకమైన అభిషేకమును గూర్చి భోదించుచున్నారు. యోహాను దేవత నుండి అభిషేకము పొందిన గ్నాస్టిక్ విశ్వాసులను గూర్చి కాదు, క్రైస్తవ విశ్వాసులను గూర్చి ఇక్కడ మాట్లాడుచున్నాడు.

**ప్రత్యేక అంశము: పరిశుద్ధుడు**

పరిశుద్ధుడు అనునది ఈ క్రింది వారిని సూచించుచున్నది

1. తండ్రియైన దేవుడు ఇశ్రాయేలీయుల పరిశుద్ధ దేవుడు అను దానికి పాతనిబంధన గ్రంథములో అనేక ఉదాహరణలు కలవు.
2. కుమారుడైన దేవుడు (మార్కు 1:21; లూకా 4:34; యోహాను 6:69; అ.కా 3:14)
3. ఆత్మయైన దేవుడు (ఆయన బిరుదు, పరిశుద్ధాత్మ యోహాను 1:33; 14:26; 20:22)

అ.కా 10:38వ వచనం అభిషేక కార్యక్రమములో త్రిత్వములోని ముగ్గురు వ్యక్తులు పాల్గొనినట్లు చెప్పుచున్నది. యేసు అభిషేకింపబడెను (లూకా 4:18; అ.కా 4:17; 10:38) ఇక్కడ విశ్వాసులందరూ అని చూపించుటకు ఈ తలంపు విశాల దృక్పదములో వాడబడినవి. (1యోహాను 2:27). అభిషేకించబడిన యేసు అభిషేకించబడిన వారి వాడాయెను. బహుశా ఇది క్రీస్తు విరోధి, క్రీస్తు విరోధలకు సమానమైనదై (పోలినదై)యుండవచ్చును. (1యోహాను 2:18) పాతనిబంధన గ్రంథములోని సూచనప్రాయమైన భౌతిక అభిషేకము (నిర్గ 29:7; 30:25; 37:29) ప్రత్యేక కార్యము కొఱకు పిలువబడిన, సిద్ధపర్చబడిన వారకి సంభందించినయున్నది. (అనగా, ప్రవక్తలు, యాజకులు, రాజులు) క్రీస్తు అనుపదము హెబ్రీ పదములైన అభిషేకించబడిన, లేక మెస్సయ్య అనుపదములకు భాషాంతరము. అభిషేకించబడుట 11:2 లోని "అభిషేకింపబడుట" ప్రత్యేకాంశము చూడుము.

**ఎన్.ఎ.ఎస్.బి "మీరు ఎరుగుదురు"**

**ఎన్.కె.జె.వి "మీరు సమస్తమును ఎరుగుదురు"**

**ఎన్.ఆర్.ఎస్.వి "మీరు సమస్త జ్ఞానమును కలిగియున్నారు"**

**టి.ఇ.వి "మీరందురు సత్యమను ఎరిగియున్నారు"**

**ఎన్.జె.బి "మీరందరును జ్ఞానమును పొందియున్నారు"**

గ్నాస్టిక్ అబద్ధ భోదకులు రహస్య జ్ఞానమును గూర్చి పొగరు పట్టిన సూచనలు చేయుచున్న సందర్భములో ఈ మాటలు చాలా ప్రాముఖ్యమైనవి. విశ్వాసులు క్రైస్తవ్యమును గూర్చిన ప్రాథమిక జ్ఞానమును కలిగియున్నారు (వ.27 మరియు యోహాను 18:7-14 మరియు యిర్మియా 31:34) మరియు వారు మత సంభందమైన వ్యర్థమైన జ్ఞానముగానీ ఇతర విషయాలకు సంభందించిన జ్ఞానముగానీ వారు కలిగియుండలేదు (3:2) యోహానుకు సత్యమనునది సువార్త ఆత్మకు సూచనగా ఉన్న అభిషేకము వలె ఒక అంశము వంటిదో లేక వ్యక్తిగతమైనదో కాదు.

గ్రీకు ప్రతులలో ఈ వాక్యభాగము విషయంలో భేదమున్నది. ఎన్.కె.జె.వి, ఎ.సి. మరియు కె పంటా నపుంసక ఏకవచనము ప్రత్యేక కర్మ (డైరక్ట్ ఆబ్జక్ట్) ఉపయోగించియుండగా ఎన్.ఎ.ఎస్.బి ప్రతులు బి, మరియు పి ప్రతులు పంటేస్ "మీ అందరు" అను కర్త మీద దృష్టి పెట్టే స్త్రీలింగ బహువచనము మీద దృష్టిపెట్టుయున్నది. అబద్ధ భోదకుల ప్రయోజనము లేని భోదనల వెలుగులో చివరిగా ఉపయోగించినది సరియైనదిగా ఉన్నది. అభిషేకము, జ్ఞానమునువి, ఎన్నిక చేయబడిన, ప్రత్యేకమైన, జ్ఞాన వివేకములు కలిగిన లేక ఆత్మీయ జీవితము జీవించుచున్న కొంతమందికి కాక విశ్వాసులందరికినీ ఇవ్వబడినది.

**2:21** యోహాను యొక్క చదువరులకు విడుదలను గూర్చిన నిశ్చయత ఉన్నదనియు సత్యమును వారెరుగుదురని తెలియజేయు వచనాలలో ఇది ఒకటి. ఈ వచనములో నిశ్చయత అనునది జ్ఞానమును గూర్చియు సువార్తను

గూర్చియు ఆ కలిసి కలుగజేయు ఆత్మ యొక్క అభిషేకము పై ఆధారపడియున్నది.

**2:22 ఎవడు అబద్ధికుడు** ఈ వాక్య భాగము నిశ్చితమైన ఆర్టికల్ (డెఫినిట్ ఆర్టికల్)ను కలిగియున్నది. గనుక యోహాను(1) ప్రత్యేకంగా ఒక అబద్ధ భోదకుని గురించి (బహుశా, కెరింథన్) (2) ఒక భయంకరమైన అబద్ధం లేక సువార్తను తృణీకరించుట (5:10)ను సూచించుచున్నాడు. అబద్ధికుడు అను పదము క్రీస్తు విరోధికి పర్యాయ పదము. క్రీస్తు విరోధి యొక్క ఆత్మ అన్ని యుగములలోను ఉన్నది. దీని ప్రాథమిక భావము యేసుక్రీస్తు అను విషయాన్ని తృణీకరించుట లేక క్రీస్తు స్థానమును మరియొకరికి ఆపాదించుట.

**2:22-23 కుమారుని ఒప్పుకొనని వాడు** దేవుని చూడవలెనని గ్నాస్టిక్ సిద్ధాంతికులు బహిరంగంగా చెప్పేవారు గానీ, చూచుటకు ఇష్టపడేవారు, ప్రాముఖ్యతను లేనివానిగా చిత్రించేవారు (4:1-6; 5:11-12; యోహాను 5:23).

రెండవ శతాబ్దకాలము నాటి గ్నాస్టిక్ సిద్దాంతికుల రచనలు, క్రొత్తనిబంధన గ్రంథములోని వివిధ వ్యాఖ్యనములు మరియు ఆదిమ సంఘపితరుల ఆలోచనల ఆధారంగా ఈ క్రింది విశ్వాస ప్రమాణాలు వెలువడినవి.

1. గ్నాస్టిక్ సిద్ధాంతికులు క్రైస్తవ్యాన్ని గ్రీకు తత్వశాస్త్రముతోను (పేటో) మరియు పశ్చిమ దేశాలకు సంభందించిన మిస్టరీ రిలీజియన్స్ (కల్పనా మతాలు)కు ముడి వేయ ప్రయత్నించిరి.
2. యేసు దేవుడు, మానవుడు కాదని వారు భోదించారు ఎందుకనగా ఆత్మ మంచిది, శరీరము (పదార్థము) పాపభరితమైనది. గనుక యేసు శరీరావతారమెత్తుటయనునది సాధ్యము కాదు.
3. రక్షణను గూర్చివారు విషయాలు భోదించారు.

ఎ. మానవులు శరీరంతో ఉండగా చేసిన క్రియలకు అతీతంగా ఆత్మ రక్షణ పొందుటకు అవసరమైన ప్రత్యేక జ్ఞానము (అయాన్స్)

**కుమారుడు** దేవుడుతో సహవాసము క్రీస్తు నందలి విశ్వాసము ద్వారా మాత్రమే సాధ్యము (5:10-12,13) ఇక్కడ క్రీస్తు కాదు ప్రాముఖ్యము. క్రీస్తు మార్గము మాత్రమే (5:23; 14:6; లూకా 10:16)

**2:24 అయితే మీరు** ఇది యోహాను చదువరులకును, అబద్ధ భోదకులకును, యేసుని విడిచిపెట్టిన వారి అను చరులకును మధ్య వ్యత్యాసాన్ని చూపుచున్నది (వ.27).

**మీరు మొదట నుండి వినినది మీలో నిలిచియుండనియ్యుడి** ఇది పర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్ ఇది "మీరు" అను పదముకు ప్రాముఖ్యతను ఇచ్చు వ్యాకరణ నిర్మాణముతో కూడియున్నది. "సువార్త"ను అంతరంగములో నిలిచియుండు ఆత్మగా గుర్తించబడింది మరియు వివరించబడింది. అబద్ధ భోదకులపై (అబద్దికులు) విజయం పొందుటకు క్రైస్తవులకు ఇవ్వబడిన రెండు కారణములలో మొదటిది.రెండవది ఆత్మీయ అభిషేకమును గూర్చి ప్రస్తావించబడిన వ.20 మరియు 27లలో కనుగొనగలము. మరియు సువార్తయనునది వ్యక్తిము, వర్తమానమునైయున్నది అను విషయము మొదట నుండియు అను వాక్యభాగముతో ముడివేయబడియున్నది. (వ.13,14,24) (రెండు పర్యాయము). దేవుడు వాక్యము "విషయము"ను "వ్యక్తియై"యున్నది, మరియు "వ్రాయబడిన", "జీవము" గలిగిన వాక్యమైయున్నది. (1:8,10; 2:20,24).

ప్రత్యేకాంశము 2:10లో నిలిచియుండుట చూడుము.

**యెడల** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. దీని భావము శక్తివంతమైన కార్యము. ఇది నిలిచియుండుటను గూర్చి హెచ్చరించుటలోను, బుద్ధిచెప్పుటలోను కొనసాగించుచుండును. వారు ఆయనలో నిలిచియుండకపోవుట వారు ఆయనలో భాగస్తులు కారు అని చెప్పుచున్నది. (2:18-19) నిలిచియుండుటతో కూడిన జీవిత విధానము జీవితమునకు నిశ్చయతను తీసుకొని వస్తుంది (యోహను 15) నిలిచియుండుట అనునది వినిన అంగీకరించిన వర్తమానమును, తండ్రితోను, కుమారుడితోను సహవాసమైయున్నది. (యోహాను 14:23). ఇది ఎన్నుకొనిన జీవిత విధానములో అనుకూలముగాను, వ్యతిరేఖముగాను (ప్రేమ, లోకమునుత్యజించుట) బయల్పర్చబడును.

**2:25 నిత్యజీవము. అదియే ఆయన మనకు వాగ్దానము చేసినది** వ.25లోని సర్వనామములు కూడా సందిగ్దముతో కూడినవి. అవి తండ్రియైన దేవునికి సూచించవచ్చును, లేక కుమారుడైన దేవుని సూచించవచ్చును. బహుశా ఈ విధమైన సర్వనామములు వాడుట ఉద్దేశ్య పూర్వకమై యుండవచ్చును. (1) ఈ మాటలు చూడటానికి యోహాను 3:15-16 మరియు 6:40 వలెనే ఉండును. విశ్వాసి యొక్క నిరీక్షణ దేవుని గుణలక్షణముల మీదను, ఆయన వాగ్దానముల మీదను ఆధారపడియున్నవి. (యెష 45:33,35; 55:11). త్రియేక దేవునితో గల సన్నిహిత సంభందము నిరీక్షణను యిచ్చును. ఔను! ఇది నిత్యజీవమును గూర్చిన దేవుని వాగ్ధానము (5:13)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగం 2:26-27.**

**26.మిమ్మును మోసపరచు వారిని బట్టి యీ సంగతులు మీకు వ్రాసియున్నాను.। 27.అయితే ఆయన వలన మీరు పొందిన అభిషేకము మీలో నిలుచుచున్నది గనుక ఎవడును మీకు భోదింపనక్కరలేదు; ఆయన ఇచ్చిన అభిషేకము సత్యమే గాని అబద్దము కాదు; అది అన్నిటిని గూర్చి మీకు బోధించిన ప్రకారముగాను, ఆయన మీకు బోధించిన ప్రకారముగాను, ఆయనలో మీరు నిలుచుచున్నారు.**

నిత్యజీవము గమనించదగిన లక్షణములు కలిగి ఉన్నది.

**2:26 మిమ్మును మోసపర్చువారిని బట్టి** ఇది ఒక ప్రెజెంట్ యాక్టివ్ పార్టికిల్ మోసగించువారు ప్రతి యుగములోను ఉన్నారు. (మత్త 7:15; 24:11,24; 2యోహాను 7) వీరు తరచుగా నమ్మకమైన మతవాదులుగా పరిగణింపబడదు.

**2:27 అభిషేకము** ఇది అభిషేకము యొక్క విధానముగానీ (ఆత్మ) దానిలో వాడబడు మూలములు (సువార్త సత్యము)ను గూర్చిగాక దాని ఫలితమును నొక్కి చెప్పచున్నది. అభిషేకించబడుటయనునది దేవుని యొక్క పనిని సంపూర్తి చేయుటకైన ప్రత్యేక పిలుపునకును, సిద్ధబాటునకునైన పాతనిబంధన తలంపు శబ్ధలక్షణముల ఉత్పత్తి ప్రకారము ఈ పదము మెస్సయ్య అను పదమునకు సమానమైనదై యున్నది.

అబద్ద బోధకులు దేవుని నుండి ప్రత్యేక ప్రత్యక్షతను ఎదురుచూచున్నారు. అభిషేకించబడిన యేసును విశ్వసించిన నాడే విశ్వాసులందరునూ నిజమైన అభిషేకమును పొందియున్నారనియు, పరిశుద్ధాత్మతో నింపబడియున్నారనియు, దేవుని వాక్యములో నిలిచియున్నారనియు యోహాను చెప్పచున్నాడు.

**మీరు పొందిన** ఇది ఒక ఆరోయిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్. ఇది ఇంతకుమునుపు జరిగిన, సంపూర్తి చేయబడిన కార్యమును సూచించుచున్నది. "అభిషేకించబడుట"మనునది వ.24లోని "మీరు వినియున్నారు" అను దానికి సమానము సువార్త (1) విశ్వాసము వలన వ్యక్తిగతముగాను, (యోహాను 1:12; 3:16) మరియు (2) సత్యముల సమూదాయము గాను (2యోహాను 9-10; 1కొరి 15:1-4; యూదా 3) అంగీకరించాలి. ఈ రెండు క్రియలు పరిశుద్ధాత్మ ద్వారా మధ్యవర్తిత్వము చేయబడును.

**మీకు ఎవడును బోధింపనవసరము లేదు** వ.27, వ.20కు సమానమైనది (ఇది నూతన ఒడంబడిక యిర్మి 31:34) యోహాను పదే పదే పునరావృతమయ్యే అంశమునలను ఉపయోగించుచున్నాడు (వ.20,24,27). పరిశుద్ధాత్మ దేవుడు, గ్నాస్టిక్ అబద్ధ బోధకులు కాదు, మన కడపటి, అగత్యమైన బోధకుడు (యోహాను 14:26) ఏది ఏమైనప్పటికినీ, దీని భావము ఆది సంఘములో గానీ, ప్రస్తుత సంఘములో గానీ భోదకులు అవసరము లేదని కాదు (ఎఫే 4:11; అ.కా. 13:1; 2కొరి 12:28). దీని భావమేదనగా రక్షణకు మూలకారణమైన సాధారణ విషయాలు పరిశుద్ధాత్మ దేవుని నుండియు,బైబిలు నుండి మాత్రమే కలుగునుగానీ, మనము వీరేమని ఊహించుకొనినప్పటికినీ ప్రత్యేకమైన, తలాంతులు కలిగిన మానవ భోదకులు కాదు-మార్గదర్శకులు కాదు.

**ఆయన ఇచ్చిన అభిషేకము సత్యమేగానీ అబద్ధము కాదు, అది అన్నింటిని గూర్చి మీకు బోధించును** ఇది ఆత్మీయ సత్యమను సూచించుచున్నది. ప్రతి క్రైస్తవుడు, క్రైస్తవురాలు తన మనస్సును నడిపించు పరిశుద్ధాత్మను

కలిగియుండెను. సత్యము విషయంలోను, నైతిక విలువలలోను పరిశుద్ధాత్మ యొక్క మర్యాద పూర్వకమైన నడిపింపు విషయంలో ఆలోచన పూర్వకముగా ఉండాలి.

**మీకు బోధించిన ప్రకారము మీరాయన యందు నిలిచియుండుడి** ఇది ఒక ప్రెజెంట్ యాక్టివ్ ఇంపెరటివ్. యోహాను తన పత్రికలో నిలిచియుండుట అను అంశమును తన చదువరులకు నిశ్చయతను గూర్చిన మూలము అనే దృక్పదంతో విస్తారంగా ఉపయోగించుచున్నాడు (యోహాను 15) బైబిలు సంభందమైన విశ్వాసము దేవుడు దేనితో ఆరంభించి, కార్య నిర్వహణా విధానమును రూపొందించాడో ఆ నిబంధన యందుంచి దానికి తగిన విధంగా స్పందించి, స్పందిస్తూ (నిలిచియుండుట) ఉండాలి. నిలిచియుండుట దేవుని ప్రమేయమును గూర్చిన తలంపు, మరియు మానవ ప్రమేయాన్ని గురించిన తలంపును యిమిడియున్నావి.

**2:10లోని "నిలిచియుండుట" ప్రత్యేకాంశము చూడుము.**

**చర్చించుకోను ప్రశ్నలు:-**

ఇది ద్యానించుటకు నడిపే వ్యాఖ్యానము దానర్ధము బైబిలును మీ స్వంతం అర్ధముచేసు కోవడములో దానిని మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనము కలిగియున్న వెలుగులో నడవవలెను మీరు, బైబిలు, పరిశుద్ధాత్మడు అర్ధము చేసుకొవడములో ప్రాముఖ్యమైనవారు. మీరు దీనిని వాఖ్యానకర్తకు ముడి పెట్టకూడదు.

ఈ సంభాషణ ప్రశ్నలు ఈ పుస్తకపు ఈ విభాగములో పెద్ద విషయముల ద్వారా అలోచించుటకు సహాయపడేందుకు సహకరించును.

అవి అలోచనను పట్టించేవి ఖచితముగా కాదు.

1. అబద్ద బోధకుల విశ్వాస ప్రమాణాలను వివరించుము.
2. మనము నిజముగా విమోచింపబడితిమి అను విషయాన్ని మనము దేని ద్వారా తెలుసుకొనగలమో వివరించుము.
3. అలవాటు ప్రకారముగా చేయు పాపమునకును, ప్రత్యేకంగా జరిగించు పాపకార్యలకును గల సంభందమును వివరించును.
4. పరిశుద్ధుల పట్టుదల, విశ్వాసులకు గల భద్రతకు గల సంభందమును వివరింపుము.
5. మానవుని యొక్క ముగ్గురు విరోదులు ఎవరు? వ్రాయము.

# I యోహాను - 2:28-3:24

ఆధునిక అనువాదముల వాక్య విభజన

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి |
|---|---|---|---|---|
| దేవుని పిల్లలు | దేవుని పిల్లలు | మంచి ప్రవర్తనలో వ్యక్తమగు పుత్ర సంభందము | దేవుని పిల్లలు | దేవుని పిల్లలుగా జీవించుటకు |
| 2:28-3:3 | 2:28-3:3 | | | |
| | | | | 2:29-4:6 |
| | | | | 2:29-32 |
| | | 3:1-10 | 3:1-3 | మొదటి షరతు పాపముతో తెగతెంపులు |
| | పాపము మరియు దేవుని కుమారుడు | | | 3:3-10 |
| 3:4-10 | 3:4-9 | | 3:4-6 | |
| | | | 3:7-8 | |
| | | | 3:9-10 | |
| ఒకనినొకడు ప్రేమించుడి | ప్రేమను గూర్చిన ఆజ్ఞ | ఒకనినొకడు ప్రేమించుడి | ఒకనినొకడు ప్రేమించుడి | రెండవ షరతు: ఆజ్ఞలను పాటించుట |
| 3:11-18 | 3:10-15 | 3:11-18 | 3:11-12 | |
| | | | 3:13-18 | 3:11-24 |
| దేవుని యెదుట ధైర్యము కలిగియుండుట | ప్రేమ జరిగించు కార్యములు | క్రైస్తవ నిశ్చయత | దేవుని యెదుట ధైర్యము కలిగియుండుట | |
| 3:19-24 | 3:16-23 | 3:19-24 | 3:19-24 | |
| | సత్యమైన ఆత్మ మరియు స్వరూప భ్రమపరచు ఆత్మ | | | |
| | 3:24-4:6 | | | |

**పఠనా చక్రము మూడు (పే.3 చూడుము)**

పేరాగ్రాఫ్ పరిదిలో అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుట.

ఇది అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైబిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు.

ఒకే పర్యాయములో అధ్యాయము మొత్తము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను ఐదు ఆధునిక తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగాలుగా విభజంచుట తెలుసుకొనుటకు ఆధారమైయున్నది. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నాది.

1. పేరాగ్రాఫ్ ఒకటి
2. పేరాగ్రాఫ్ రెండు
3. పేరాగ్రాఫ్ మూడు
4. మొదలగునవి

**పదము మరియు వాక్యభాగ ధ్యానము**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 2:28-3:3.**

**28.కాబట్టి చిన్నపిల్లలారా, ఆయన ప్రత్యక్షమగునప్పుడు ఆయన రాకడయందు మనము ఆయన యెదుట సిగ్గుపడక ధైర్యము కలిగియుండునట్లు మీరాయనయందు నిలిచియుండుడి.। 29.ఆయన నీతిమంతుడని మీరెరిగియున్న యెడల నీతిని యెరిగి జరిగించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టియున్నాడని యెరుగుదురు. 3:3.ఆయనయందు ఈ నిరీక్షణ పెట్టుకొనిన ప్రతి వాడును ఆయన పవిత్రుడై యున్నట్టుగా తన్ను పవిత్రునిగా చేసికొనును.**

**2:28** 28వ వచనంతో నూతన వాక్యభాగము ప్రారంభము చేయాలా లేక 3:1తో చేయాలా అని వ్యాఖ్యాన కర్తల మధ్య వాదము ఉన్నది.ఎందుచేతనంటే 27 మరియు 28 వచనములోని పునరావృతము వాక్యభాగము వలన ఈ విభజన ఎక్కడ జరగాలి.

**"ఆయన యందు నిలిచియుండుడి"** ఇది ప్రెజెంట్ యాక్టివ్ ఇంపెరటివ్. ఇది మూడవ ఇంపెరటివ్ క్రైస్తవులలో సహవాసమును ప్రోత్సాహపరుచుటకు ఈ మాట చెప్పబడింది (19,24).

**ప్రత్యేక అంశము యోహాను 8:31లో చూడుము**

**"ఆయన ప్రత్యక్షమగు నప్పుడు"** ఇది వ.29 వలెను, 3:2లోని యేసు తిరిగి వచ్చు సమయంలో వలె మూడువ తరగతి షరతులతో కూడిన వాక్యము ఇది జరిగినప్పుడు దేవుడు నిజ విశ్వాసులు నిలిచియుండుట కనుగొనును.

**"ధైర్యము కలిగియుండునట్లు"** ధైర్యము కొరకైన గ్రీకు పదము (పరోశియా) ఇది స్వేచ్ఛగా మాట్లాడుట అను అర్థానిస్తుంది. యేసుక్రీస్తు యొక్క సువార్తనందు ఉన్న నమ్మకమును విశ్వాసి జ్ఞానము మీద ఆధారపడిన జీవిత విధానము వలన విశ్వాసికి నిశ్చయత కలుగుతుంది.ఇది క్రొత్తనిబంధనలో వేర్వేరు రీతుల్లో వాడబడింది.

1. ధైర్యము, మనో నిబ్బరము, నిశ్చయత
   ఎ. మనుష్యులు (అపో 2:29; 4:31,31; 2కొరి 3:12; ఎఫెసి 6:19)
   బి. దేవుడు (1యోహాను 2:28; 3:21; 4:12; 5:14; హెబ్రీ 3:6; 4:16; 10:19)
2. బహిరంగముగా మరియు స్పష్టముగా లేక సందిగ్దముగా కాకుండా మాట్లాడటము (మార్కు 8:32, యోహాను 7:13; 10:24; 11:14;
   16:25; అపో 28:31)
3. బహిరంగముగా మాట్లాడుట (యోహాను 7:26; 11:54; 18:20)
4. కష్టపరిస్థితుల్లో కూడాను ధైర్యముగా మాట్లాడుటను ఇది సూచిస్తుంది. (అపో 18:26; 19:8; ఎఫెసి 6:20; 1థెస్స 2:2) ఈ సందర్భంలో

ఇది అంత్యకాలపు ధైర్యమును సూచిస్తుంది. విశ్వాసులు రెండవ రాకడ గూర్చి భయపడవలసిన అవసరం లేదు. వారు ధైర్యముతోను
ఆనందముతోను ఎదుర్కొంటారు. ఎందుకంటే వారు క్రీస్తులో నిలిచియున్నారు.

**ఎన్.ఎ.ఎస్.బి "ఆయన ఎదుట సిగ్గుపడక"**

**ఎన్.కె.జె.వి "ఆయన ఎదుట సిగ్గుపడక"**

**ఎన్.ఆర్.ఎస్.వి "ఆయన ఎదుట సిగ్గుపడక"**

**టి.ఇ.వి "ఆయన ఎదుట సిగ్గుపడక"**
**ఎన్.జె.బి "ఆయన ఎదుట సిగ్గుపడక"**

ఇది ఒక ఆరోయిస్ట్ పాసివ్ (డిపోనెంట్) సబ్జంక్టీవ్ దీని భావము దీనిని (1) విశ్వాసిమే సిగ్గుపడుట **2:29 యెడల** ఇది ఒక మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. దీని భావము శక్తివంతమైన కార్యము. ఇక్కడ ఇది విశ్వాసులు పొందుకొను జ్ఞానమును సూచించుచున్నది. దీనిని అబద్ధ బోధకుల పోగొట్టుకొనిరి.

**మీరెరుగుదురు.** ఇది కొనసాగుచుండిన జ్ఞానమును సూచించు ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్ లేక విశ్వాసులకు అవసరమైన జ్ఞానమును సూచించు ప్రెజెంట్ యాక్టివ్ ఇంపెరటివ్.

**ఆయన** వ.28, 2:1 మరియు 3:7 వచనములలోని "ఆయన" అను పదము యేసుని సూచించుచున్నవి. ఏది ఏమైనప్పటికిని చివరి "సర్వనామము" "ఆయన మూలముగా పుట్టుట" తండ్రియైన దేవుని సూచించుచున్నది. ఎందుకనగా "దేవుని మూలముగా పుట్టినవాడు" అను వాక్యభాగము చాలా ఎక్కువగా వాడబడినది (3:9; 4:7; 5:1,4,18; యోహాను 1:13).

నీతిమంతుడు..నీతి ఇది ఆశించిన కుటుంబ గుణలక్షణము.

**పుట్టిన** ఇది ఒక పర్ఫెక్ట్ పాసివ్ ఇండికేటివ్. దీని భావము దేవుని యొక్క, ఒక వెలుపలి ప్రతినిధి ద్వారా నిర్ధిష్టమైన, స్థిరమైన స్థితిలో ఉండిన దానిని తీసుకొని వచ్చుటయని భావము (యోహాను 3:3) క్రైస్తవ్యాన్ని వివరించుటకు వాడబడిన కుటుంబపరమైన ఉదాహరణను గమనించండి. (క్రైస్తవ్యమనునది ఒక కుటుంబము). 3:1లోని సూచన చూడుము.

**3:1 ప్రేమ ఎట్టిదో చూడుడి** ఈ సందర్భములోను మరియు 1యోహాను పత్రిక యంతటిలోను "ప్రేమ"కు వాడబడిన పదములు "అగాపే" లేక "అగాపో" (నామవాచకము 2:5,15; 3:1,16,17; 4:7,8,9,10,12,16,17,18; 5:3). ఈ పదము సాంప్రదాయకరమైన గ్రీకు భాషలో వాడుదురు కానీ అరుదుగా వాడుదురు. ఇది లోతైన, నిలిచియుండు ప్రేమను సూచించుచున్నది. ఇది దేవుడు స్వార్థరహితంగా చూపించు ప్రేమ అని చెప్పుటకు అవకాశము లేదు, ఎందుకనగా యోహాను సువార్తలో ఇది "ఫిలిమో"కు పర్యాయపదంగా వాడబడింది. (5:20; 11:3,36; 12:25; 15:19; 16:27; 20:2; 21:15,16,17) ఏది ఏమైనప్పటికినీ ఇది విశ్వాసులు విశ్వాసులను ప్రేమించుటను గూర్చి చెప్పుటకే నిత్యము వాడబడుట చాలా ఆశక్తికరమైన విషయము. విశ్వాసము మరియు యేసునితో మనకు గల సహవాసము దేవునితో, మానవులతోను మనకు గల సహవాసము మార్చును.

**తండ్రి మనకును గ్రహించిన** ఇది ఒక పర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్. ఈ క్రియాకాలము క్రీస్తులో దేవుని బహుమానమైన రక్షణకు సంభందించిన విషయంలో వాడుట విశ్వాసుల భద్రతను గురించిన సిద్ధాంతమునకు ఒక బైబిలు ఆధారము (యోహాను 6:35-40; 10:1; ఎఫే 2:5,8; 3:14; 5:1) ప్రత్యేకాంశము చూడుము. క్రైస్తవ నిశ్చయత యోహాను 6:37.

**ప్రత్యేకాంశము** ఒక వ్యక్తి యొక్క రక్షణకు క్రొత్తనిబంధన గ్రంథములోని ఆధారములు. ఇది యేసు నందలి క్రొత్తనిబంధన మీద ఆధారపడియున్నది (యిర్మీ 31:31-34; యెహే 36:22-38).

1. తండ్రి యొక్క గుణలక్షణము (యోహాను 3:16), కుమారుని పని (2కొరి 5:21) మరియు పరిశుద్ధాత్మ యొక్క పని (రోమా
8:14-16). మానవుల గొప్ప పనులు కాదు, విధేయతను జీవితము కాదు, ఒక మత విశ్వాసము కాదు.
2. ఇది ఒక బహుమానము (రోమా 3:24; 6:23; ఎఫే 2:5,8-9).
3. ఇది ఒక నూతన జీవితము, ప్రపంచమును గురించిన నూతన ఉద్దేశ్యము. (యాకోబు మరియు 1 యోహాను).
4. ఇది ఒక జ్ఞానము (సువార్త), సహవాసము (యేసుతో, యేసులో విశ్వాసము), మరియు నూతన జీవిత విధానము (ఆత్మ చేత

నడిపించబడిన, క్రీస్తును పోలిన జీవితము). ఈ మూడును, వ్యక్తిగతంగా ఏ ఒక్కటియు కాదు.

5. "నిజమైన రక్షణకు పరిక్షలు" కొరకు 2:3-3:3లోని కాలనుగుణ ఆలోచనలు చూడుము.

**మనము పిలువబడునట్లు** ఇది ఒక ఆరోయిస్ట్ పాసివ్ సబ్జంక్టివ్. దేవుని వలన ఇవ్వబడిన గౌరవప్రదమైన (దేవుని పిల్లలు) బిరుదు అను ఆలోచనతో ఇది వాడబడింది.

**దేవుని పిల్లలు** ఇది 2:29-3:10లోని భాగము యొక్క దృష్టి. ఇది మన రక్షణ కార్యములో దేవుని ప్రయత్నాన్ని (ఎన్.ఎ.ఎస్.బి,టి.ఇ.వి,ఎన్.జె.బి) లేక (2) విశ్వాసి సిగ్గు పర్చబడుట (ఎన్.ఆర్.ఎస్.వి) విశ్వాసులు క్రీస్తు రాకడలో భద్రపర్చబడాలి, ఆనందం కలిగియుండాలి, కానీ స్వార్థపూరితంగాను, లోకసంభందమైన మార్గాలలో జీవించినవారు ఆయనకు ఎదుర్కోనినప్పుడు ఆశ్చర్యపడుదురు మరియు కలవరపడుదురు. ఇక్కడ విశ్వాసుల న్యాయతీర్పు ఉంటుంది. (2కొరి 5:10).

**ఆయన రాకడలో** ఇది రెండవ రాకడకు సూచన. పరోసియా అను పదము యోహాను రచనలన్నింటిలో ఇక్కడ

**లోకము మనలను ఎరుగదు** లోకము అను పదము 2:15-17లో ఉపయోగించబడిన అదే వేదాంతపరమైన రీతిలో వాడబడింది. లోకము అనునది దేవునికి వేరుగా మానవ నిర్మితమై మానవ పరిపాలనలో ఉన్న మానవ సమాజము. (యోహాను 15:18-19; 17:14-15)లోకము వలన శ్రమ పెట్టుబడుట, మరియు తిరస్కరింపబడుట అనునవి క్రీస్తులోని మన స్థితికి మరియొక ఆధారము (మత్త 5:10-16).

**లోకము ఆయనను ఎరుగలేదు గనుక** ఇది తండ్రియైన దేవునికి ఉదాహరణముగా ఉన్నది. ఎందుకనగా యోహాను సువార్తలో యేసు ఆయనకు ఎరుగదు అను పదే పదే చెప్పుచున్నాడు. (యోహాను 8:19,55; 15:18,21; 16:3) 1యోహానులోని సర్వనామము సందిగ్దమైనవి. ఈ సందర్భములో దీనికి వ్యాకరణ మూలము తండ్రి, కానీ వ.2లోని వేదాంతపరమైన ఉదాహరణ కుమారుడు. ఏది ఏమైనప్పటికినీ, యోహాను సువార్తలో యేసుని చూచుట దేవుని చూచుటయే అనునది ఉద్దేశ్య పూర్వకమైన సందిగ్దమైన పదము (యోహాను 12:45; 14:9).

**మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యేక్షపరచబడలేదు** ఇది కడవరి సంఘటనలను వివరించలేని యోహాను అసమర్దను గూర్చి (అ.కా 1:7) లేక పునరుద్ధాన శరీరము యొక్క నిజమైన లక్షణమును వివరించుచున్నది. (1కొరి 15:35-19). 2:27వ. అన్నింటిని గూర్చిన విస్తారమైన జ్ఞానమును గూర్చి కాదు అను విషయమును కూడా తెలియజేయుచున్నది. యేసు మానవావతారమెత్తిన సమయంతో ఈ సంఘటనను గూర్చిన యేసు జ్ఞానము పరిమితము. (మత్త 24:36; మార్కు 13:22).

**ఎప్పుడు ఆయన ప్రత్యక్షమగునో** "ఎప్పుడు" అను పదము మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యమును పరిచయం చేస్తుంది. ఇక్కడ ఇది రెండవ రాకడను గురించి ప్రశ్నించుటకు వాడబడలేదు గానీ రాకడ సమయాన్ని గురించి అనిశ్చయతను వ్యక్తపర్చుచున్నది.

**ఆయనను పోలియుందుము** ఇది క్రీస్తును పోలిన జీవితము ఆరంభముతో కూడియున్నది.(2కొరి 3:18; ఎఫె 4:13; ఫిలీ 3:21; మరియు కొలో 3:4). ఇది తరచుగా మహిమ పరచబడుటగా పిలువబడింది. (రోమా 8:28-30).ఇది మన రక్షణ యొక్క గమ్యము. ఈ భవిష్యత్ కాల రూపాంతరము దేవుని స్వరూపములో సృష్టింపబడిన మానవాళిలో దేవుని స్వరూపమును తిరిగి తీసుకొని వచ్చుటయైయున్నది. (ఆది 1:26; 5:1,3; 9:6) దేవునితో సన్నిహిత సంభందము మరలా సాధ్యమగుచున్నది.

**ఆయనయున్నట్టుగానే ఆయనను చూతుము** యోబు దేవుని చూడవలెనని ప్రయాసపడినాడు. (యోబు 19:25-27) యేసు హృదయశుద్ధి గలవారు దేవుని చూచెదరని చెప్పాడు. (మత్త 5:8). ఆయన సంపూర్ణముగా చూచుటయనగా ఆయన స్వరూపములోనికి పూర్తిగా మార్చబడుట.(1కొరి 13:12). ఇది రెండవ రాకడలో విశ్వాసి మహిమపర్చబడుటను సూచించుచున్నది నీతిమంతునిగా తీర్చబడుటయనగా పాపము విషయములో

చెల్లించవలసిన జరిమానా చెల్లించుట నుండి విడుదలయైయున్న యెడల, పవిత్రీకరణమనగా పాపము యొక్క అధికారము నుండి విడుదలయైన, యెడల మహిమ పరచబడుటయనగా పాపము యొక్క ప్రసన్నత నుండి విడుదలయైయున్నది.

**3:3 ప్రతి వాడును** గ్రీకు పదము "పస్" 2:29 నుండి 3:10 వరకు ఏడు పర్యాయములు కనబడును. ఎవరును తప్పకుండా ప్రతి వాడును. యోహాను సత్యమును, గట్టియైన వంగని, నలుపు లేక తెలుపు గుణములలో చూపుచున్నాడు. ఒకటి దేవుని కుమారుడు లేక సాతాను కుమారుడు (2:29; 3:3,4,6(రెండు పర్యాయములు)9,10).

**ఈ నిరీక్షణ** తరచుగా పౌలు వాడే ఈ పదము పునరుత్థాన దినమును సూచించుచున్నది. (అ.కా 23:6; 24:15; 26:6-7; రోమా 8:20-25; 1థెస్స 2:19; తీతు 2:13; 1పే.1:3,21). ఇది సంఘటనను ఖచ్చితంగా వ్యక్తపర్చుచున్నది కానీ సమయమునకు సంభందించిన సందిగ్ధతతో వ్యక్తపర్చుచున్నది.

ఇతర క్రొత్తనిబంధన రచయితలు ప్రస్తావించినంత ఎక్కువగా రెండవ రాకడను గురించిన నిరీక్షణను గూర్చి యోహాను మాట్లాడుట లేదు. ఇతడు ఇప్పుడు క్రీస్తునందు నిలిచియుండుట వలన కలుగు ప్రయోజనము, మీదను, భాద్యతల మీదను దృష్టిపట్టుచున్నాడు. ఏది ఏమైనప్పటికినీ, ఇది కడవరి దినాన జరుగు న్యాయతీర్పును,(2:18) మరియు కడవరి దినాన విశ్వాసి మహిమపర్చబడుటను అతడు ఎదురుచూచుట లేదని చెప్పుట లేదు (3:13).

**3:4-10 వచనాలకు కాలాను గుణ ఆలోచనలు**

ఎ. ఈ వాక్యభాగము క్రైస్తవ సంపూర్ణమునకును (కొన్ని సందర్భాలలో సంపూర్ణ పవిత్రీకరణ అని పిలువబడింది) కొనసాగుచూ ఉన్న పాపభరితమైన క్రైస్తవ జీవితానికి మధ్య భేదము.

బి. మన యొక్క వేదాంతపరమైన పక్షపాత వైఖరి యొక్క ప్రభావము ఈ వాక్యభాగము యొక్క వ్యాఖ్యానముపై పడనివ్వకూడదు.మనము వ్యక్తిగతంగా ఈ పాఠ్యభాగము యొక్క వ్యాఖ్యానము అధ్యాయనము చేయుట పూర్తియగు వరకు, వేరొక వాక్యభాగము యొక్క వ్యాఖాభావము యొక్క ప్రభావము దీని మీద పడునివ్వకూడదు. మరియు యోహాను 3వ అధ్యాయములోను, 1యోహాను పత్రిక యంతటిలోను ఏమి చెప్పుచున్నాడను విషయంలో మనము అనిశ్చితిని కలిగియున్నాము.

సి. ఈ వాక్యభాగము విశ్వాసులందరునూ ఆతురతపడు గురిని, పాపము నుండి సంపూర్ణ విడుదలను గూర్చి చెప్పుచున్నది. రోమా 6వ అధ్యాయములో కూడా ఇదే విషయం చెప్పబడింది. క్రీస్తు శక్తి వలన పాపరహిత జీవితము జీవించుటకు మనకు బలము కలిగియున్నాము.

డి. ఏది ఏమైనప్పటికినీ ఈ వాక్యభాగము 1 యోహాను పత్రిక అంతటిలోని అతిపెద్ద సందర్భమునకు సరిపడవలెను.

1. ఈ వాక్యభాగము 1:8-2:2 (క్రైస్తవులు ఇంకను పాపము చేయుచున్నారు)తో సంభందము లేకుండా వ్యాఖ్యానించుట అవివేకము.

2. ఈ వాక్యభాగమును 1యోహాను యొక్క సంపూర్ణ ఉద్దేశ్యమును ఎదురించుటకు ఆ విధానములో వ్యాఖానించిన యెడల అబద్ధ బోధకుల బోధనలకు వ్యతిరేఖముగా రక్షణ నిశ్చయతను బోధించుట కూడా అవివేకమౌతుంది.

3. ఈ వాక్యభాగము పాపరహిత తత్వమును గూర్చిన లేక పాపము యొక్క ప్రాముఖ్యతను గూర్చిన అబద్ధ బోధకుల భోదనలకు సంబందించినదిగా వాఖ్యానించబడాలి. సాధారణంగా 1:8-2:2 అబద్ధ బోధకులలో ఒక గుంపును గూర్చిన మాట్లాడుచుండగా

3:1-10 రెండవ గుంపును గూర్చి మాట్లాడుచున్నది, క్రొత్తనిబంధన పత్రికలను వ్యాఖ్యానించుట టెలిఫోన్ సంభాషణ సదము మాత్రమే వినుటతో సమానము. అను విషయాన్ని గుర్తుంచుకొనుడి.

ఇ. ఈ రెండు పాఠ్యభాగాల మధ్యలో విశాలమైన సంభందమున్నది. క్రైస్తవ జీవితములో పాపమునుది.

క్రొత్తనిబంధనలో పదే పదే ప్రస్తావించబడిన సమస్య (రోమా 7). ఇది ''ముందుగా నిర్ణయింపబడుట'' మరియు ''స్వచిత్తము'' లేక ''కాపుదల'', మరియు ''పట్టుదల''ల వలె భాష సంభందమైన భేదములను ఉత్పన్నం చేస్తుంది. ఈ భాషా భేదము వేదాంతపరమైన సమతూకమును ఏర్పాటు చేస్తుంది మరియు తప్పుడు సిద్ధాంతాలను ఎదురించుచున్నది. అబద్ధ భోదకులు పాపము విషయంలో రెండు పోరపాటులను చూపుచున్నారు.

ఎఫ్. ఈ వేదాంతపరమైన సంభాషణ అంతము ఈ క్రింది వాటి మధ్య ఉన్న వ్యత్యాసమును పోరపాటుగా అర్ధము చేసుకొనుట పై ఆదారపడి యున్నది.

**పదము మరియు వాక్యధ్యానము**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 3:4-10.**

**4.పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము.। 5.పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని మీకు తెలియును; ఆయనయందు పాపమేమియు లేదు.। 6. ఆయనయందు నిలిచియుండువాడెవడును పాపము చేయడు; పాపము చేయువాడెవడును ఆయనను చూడను లేదు ఎరుగనులేదు.। 7.చిన్నపిల్లలారా, యెవనిని మిమ్మును మోసపరచనీయకుడి. ఆయన నీతిమంతుడైయున్నట్టు నీతిని జరిగించు ప్రతివాడును నీతిమంతుడు.। 8.అపవాదో మొదట నుండి పాపము చేయుచున్నాడు గనుక పాపము చేయువాడు అపవాది సంబంధి; అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను.। 9.దేవుడు మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుక వాడు పాపముచేయడు; వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయజాలడు.। 10.దీనిని బట్టి దేవుని పిల్లలెవరో అపవాది పిల్లలెవరో తేటపడును. నీతిని జరిగించని ప్రతివాడను,తన సహోదరుని ప్రేమింపని ప్రతివాడును దేవుని సంబంధులు కారు.**

**3:4 ఎన్.ఎ.ఎస్.బి ''పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును''**
**ఎన్.కె.జె.వి ''పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును''**
**ఎన్.ఆర్.ఎస్.వి ''పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞవిషయంలో అపరాధియగును''**
**టి.ఇ.వి ''పాపము చేయు ప్రతివాడును దేవుని ఆజ్ఞను మీరి అపరాధియగును''**
**ఎన్.జె.బి ''పాపము చేయు ప్రతివాడును దుష్టుడుగా ప్రవర్తించును''**

**''ప్రతివాడు''** అను సర్వనామము వ.6లోను మరియు ఇక్కడ వాక్యారంభలలో ఉంచబడింది. ఈ సందర్భము మానవాళి అంతటికి సంభందించినది.

ఇది ఒక ప్రెజెంట్ యాక్టివ్ పార్టిసిపుల్ మరియు ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్. ఇక్కడ 2:1-2లో ఉన్న ఆరోయిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్కు వ్యతిరేఖంగా అలవాటుగా చేయు, కొనసాగుచూనుండు, జీవిత విధానమును సూచించు వర్తమానక్రియా కాలముల ఉపయోగుంచుట ప్రాముఖ్యమైన విషయము. ఏది ఏమైనప్పటికినీ ఈ వాక్యభాగము యొక్క వేదాంతపరమైన సమస్య (1:7-10ని 3:6-9తో సరిపోల్చుము)ను అయా కాలముల ద్వారా పరిష్కరింపబడదు. ఇది గ్నాస్టిక్ రెండు తెగల యొక్క చారిత్రక అమరిక మరియు ఈ పుస్తకము యొక్క సందర్భమంతయు కలిసి మాత్రమే ఆ సమస్యను పరిష్కరించగలదు.

ఈ వాక్యభాగము యొక్క మరియొక విశిష్టత ఏమనగా ఆజ్ఞను అతిక్రమించుట. ఇది నిజానికి ఆజ్ఞ అతిక్రమించుటను గూర్చి మాటలాడుట లేదు (మోషే దర్మశాస్త్రము లేక సామాజిక విలువలు) తిరుగుబాటు లక్షణమును గూర్చి మాట్లాడుచున్నది. ఇదే పదము 2థెస్స 2:3,7లలో క్రీస్తు విరోధికి వాడబడినది. బహుశా పాపమునకు ఇది సరియైన భావము కావచ్చును (యోహాను 9:41; రోమా 14:23; యాకోబు 4:17; 1యోహాను 5:17) క్రీస్తును పోలిన జీవితానికి వ్యతిరేఖము (వ.5).కేవలము నియమనిబంధనలను మీరుట మాత్రమే కాదు.

**3:5 ఆయన ప్రత్యక్షమాయెను** ఇది ఒక ఆరోయిస్ట్ పాసివ్ ఇండికేటివ్. ఇది యేసు మానవావతారమును గూర్చి మాట్లాడుచున్నది (వ.8; 2తిమో 1:10) ఇదే క్రియా పదము “ఫనిరో” రెండు పర్యాయములు (వ.2) ఆయన “రాకడ”కు ఉపయోగించబడింది ఆయన మొట్ట మొదటగా రక్షకునిగా వచ్చియున్నాడు.(మార్కు 10:45; యోహాను 3:16; 2కొరి 5:21), కానీ ఆయన రాజ్యస్థాపకుడుగా తిరిగి వస్తాడు. నాకు బహు ప్రియమైన మా ఉపాధ్యాయుడు బిల్ హెన్‌డ్రిక్స్, తన వ్యాఖ్యానమైన “ద లెటర్స్ ఆఫ్ జాన్”లో ఇలా చెప్పాడు.

క్రీస్తు రాక యొక్క ఉద్దేశ్యము గూర్చి మనసులో కదలాడు రెండు మాటలు ఈ వచనములోను, 8వ వచనాలోను చూడగలము. అతడు పాపమునలను తీసివేయుటకు పంపబడెను (3:5) మరియు సాతాను యొక్క క్రియలను నాశనము చేయుటకు ప్రత్యక్షపర్చబడెను (3:8) లూకా సువార్తలో యేసు రాకడలోని ఉద్దేశ్యమును వ్రాసియున్నాడు. అదేమనగా నశించిపోయిన వారికి వెదకి, రక్షించుట ఆయన వచ్చెను. (లూకా 19:10). తన గొఱ్ఱెలు సమద్ధిమైన జీవమును పొందునట్లు యేసు వచ్చెనని యోహాను చెప్పుచున్నాడు. (యోహాను 10:10)

**పాపములను తీసివేయుటకై** ఇది ఒక ఆరోయిస్ట్ సబ్జంక్టీవ్. మానవాళి స్పందించి, మారుమనస్సు పొంది, విశ్వాసముంచుట జరగాలి. ఈ మాటల పూర్వచరిత్ర రెండంటికి సంభందించి యుండవచ్చును. (1) ప్రాయశ్చిత్తము చేయుదినము (లేవి 16). ఇక్కడ రెండు బలిమేకలలో ఒకటి సూచన ప్రాయంగా ఇశ్రాయేలీయుల నివాస స్థలము నుండి వారి పాపమును కొనిపోవును. (యోహాను 1:29లో బాప్తిస్మ మిచ్చు యోహాను దీనిని ఉపయోగించియున్నాడు) లేక (2) యేసు శిలువ మీద చేసిన కార్యానికి ఉదాహరణ (యెష 53:11-12; యోహాను 1:29; హెబ్రీ 9:28; 1పే. 2:24).

**మరియు ఆయనయందు పాపమేమియు లేదు** ఇది ఒక ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్ యేసుక్రీస్తు ప్రతినిదిగా, బదులుగా ప్రాయశ్చిత్త బలిగా మరణించుటకు ఆధారము తన పాపములేని జీవితము (యోహాను 8:46; 2కొరి 5:21; హెబ్రీ 4:15; 7:26; 1పే 1:19; 2:22).

గమనించండి. పాపము అనుపదము వ.5లోని ఆరంభ భాగములో బహువచనముగాను రెండవ భాగములో ఏకవచనముగాను వాడబడింది. మొదటిది పాపకార్యలను, రెండవది ఆయన యొక్క నీతి లక్షణాలను తెలియజేయుచున్నది. దీని గురి ఏమిటనగా విశ్వాసులు యేసు యొక్క స్థాన సంభందమైన పవిత్రీకరణలోను మరియు కొనసాగుచున్న పవిత్రీకరణలోను భాగస్వాములు కావలెను. పాపము క్రీస్తుకును, ఆయనను వెంబడించు వారికినీ అన్యమైనది.

**3:6 ఆయనయందు నిలిచియుండువాడు పాపము చేయడు** 3:4 వలె ఇది మరియొక ప్రెజెంట్ యాక్టివ్ పార్టిసిపుల్ మరియు ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్. ఈ వాక్యభాగము 1:8-2:2 తోను 5:16 విభేదించవలెను.పే 214 లోని కాలానుగుణ ఆలోచనలు చూడుము.

**ప్రత్యేకాంశము : పవిత్రీ కరణము**

**పాపులు విశ్వాసముతో మార్పు పొందిన మనస్సుతో యేసువైపుకు తిరిగితే తక్షణమే నీతిమంతులుగా తీర్చబడెదరు మరియు పవిత్రీకరించుబడుదరు అని క్రొత్తనిబంధన గ్రంథము చెప్పుచున్నారు. ఇది క్రీస్తులో వారి నూతన స్థితి. ఆయన పరిశుద్ధత వారికి ఆరోపించబడుతుంది. (రోమా 4) వారు పరిశు ద్ధులన్నియు, నీతిమంతులనియు నిర్ణయింపబడుదురు.**

**అయితే క్రొత్తనిబంధన గ్రంథము విశ్వాసులను పరిశుద్ధులుగా, నీతిమంతులుగానూ ఉండవలెనని కోరుచున్నది. ఇది క్రీస్తు చేసి ముగించిన పనిలో విశ్వాసుల వేదాంతపరమైన స్థితియు, క్రీస్తును పోలిన ప్రవర్తన కలిగి అనుదినము జీవించవలెనను ఆహ్వానమునుయైయున్నది. రక్షణ ఉచిత బహుమతియైయుండగా అనుదిన పవిత్రీ కరణతో కూడిన జీవిత విధానము దానికి వెల చెల్లించుటయైయున్నది.**

| **స్పందించుట ఆరంభించుట** | **క్రీస్తును పోలిన జీవితములో కొనసాగుట** |
|---|---|
| అ.కా. 20:23; 26:18 | రోమా 6:19 |
| రోమా 15:16 | 2కొరి 7:1 |
| 1కొరి 1:2-3; 6:11 | 1థెస్స 3:13; 4:3-4,7; 5:23 |
| 2థెస్స 2:3 | 1తిమో 2:15 |
| హెబ్రీ 2:11,10:10,14; 13:2 | 2తిమో 2:21 |
| 1 పే 1:1 | హెబ్రీ 12:14 |
| | 1పే. 1:15-16 |

**పాపము చేయువాడెవడును ఆయనను చూడను లేదు, ఎరుగను లేదు.** ఈ వచనము ఒక ప్రెజెంట్ యాక్టివ్ పార్టిసిపుల్ కలిగిఉండి దానిని రెండు పర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్స్ వెంబడించినవి. సిగ్గులేకుండా బహిరంగంగా పాపము చేయుచూ ఉండుట ఒక వ్యక్తి యొక్క యేసుని ఎరుగని స్థితిని యేసు ద్వారా తెలియబడని స్థితి బయల్పరచును. పాపము చేయుచూ ఉండు క్రైస్తవులు (1) క్రీస్తు యొక్క పనికి ఘాతము కలిగించుదురు (2) క్రీస్తుని పోలియుండుటకు విఘాతము కల్గించుదురు మరియు (3) తన వ్యక్తిగత ఆత్మీయ పుట్టుకను వెలిపర్చును (యోహాను 8:44).

**3:7 యెవనిని మిమ్మును మోసపరచనియ్యకుడి** ఇది నెగిటివ్ పార్టికల్‌తో కూడ ఒక ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్. ఇది సాధారణంగా కొనసాగుచున్నా పనిని ఆపుమని భావమిచ్చును.అబద్ధ భోదకుల ప్రమేయము (2:26) 1యోహానుకు ఆలాగుననే ముఖ్యముగా 1:7-10 మరియు 3:4-10 వాక్యభాగాలకు వేదాంతపరమైన వివేచన నిమిత్తము చారిత్రాత్మక అమరికను తయారుచేస్తుంది.

**నీతిని జరిగించు ప్రతివాడును నీతిమంతుడు** ఈ వచనమును ఈ సందర్భమునుండి వేరు చేయలేము మరియు ఇది ప్రాతినిత్యము వహించుటకు లేక సిద్ధాంతపరమైన స్థితిని తెలియజేయుటకు వాడబడింది. (నీతి పనిచేయుట) మానవులు వ్యక్తిగతమైన గొప్పతనమును బట్టి పరిశుద్ధమైన దేవుని సమీపించలేరు. స్వప్రయత్నము ద్వారా మానవుల రక్షింపబడలేరు.

ఏది ఏమైనప్పటికినీ యేసుక్రీస్తు చేసి ముగించిన పనిలో దేవుని ఉచిత రక్షణకు మానవులు స్పందించాలి మన ప్రయత్నము మనలను దేవుని వద్దకు తీసుకొనిపో జాలవు. మనము ఆయనను ఎదుర్కోన్నామని అవి మనకు చూపును. అవి మన ఆత్మీయ స్థితిని మనము మన నీతి కార్యముల వలన రక్షింపబడలేదు, నీతి కార్యములు చేయుట కొరకు రక్షింపబడితిమి. క్రీస్తులోని దేవుని ఉచిత బహుమానము యొక్క గురి క్రీస్తును పోలిన అనుచరులే. (ఎఫే 2:8-9,10). ప్రతి విశ్వాసిపట్ల దేవుని కడపటి చిత్తము కేవలము అతడు మరణించినపుడు కలుగు పరలోకభాగ్యము కాదు (సాంకేతికంగా నీతిమంతుడుగా తీర్చబడుట కాదు)గానీ ఇప్పటి క్రీస్తుని పోలిన జీవితము (విహకంగా నీతిమంతునిగా తీర్చబడుట) యైయున్నది (మత్త 5:48; రోమా 8:28-29; గల 4:19) నీతిమంతునిగా తీర్చబడుటను గురించి పదముల అధ్యాయనమునకు 2:29లో ఉన్న ప్రత్యేకాంశము చూడుము.

**పాపము చేయువాడు అపవాది సంభంధి** ఇది ఒక ప్రెజెంట్ యాక్టివ్ పార్టిసిపుల్. దేవుని పిల్లలు వారు జీవించు జీవితమును దేవుని పిల్లలని తెలియబడుదురు. ఆలాగుననే సాతాను పిల్లలు (3:10; ఎఫే 2:1-3)

**అపవాది మొదట నుండి పాపము చేయుచు ఉన్నాడు** ఇది ఒక ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్. అపవాది ఆది నుండి పాపము చేయుచునే యున్నాడు (యోహాను 8:44) ఇది సృష్ఠిని సూచించుచున్నదా? లేక దూతల తిరుగుబాటును సూచించుచున్నదా!

సాతాను దేవుని మీద ఎప్పుడు తిరుగుబాటు చేసింది అను విషయం తీర్మానించుట వేదాంతపరంగా అసాధ్యమైన కార్యము యోబు 1-2; జెకర్యా 3; మరియు 1రా॥ 22:19-23 వచనములు సాతాను దేవుని సేవకుడనియు దూతల సలహ దారులతో ఒకటనియు చెప్పుచున్నవి. సాతాను యొక్క తిరుగు చోటును వివరించుటకు, గర్భమును, అహంకారమును. తూర్పు దేశపు రాజుల దురాశను (బబులోను యెష 14:13-14; లేక తారు; యెషే 28:12-16) ఉపయోగించియున్నాడు. ఏది ఏమైనప్పటికినీ సాతాను వెలుగు దూతవలె పడెనని యేసు చెప్పుచున్నాడు (లూకా 10:18)కానీ అది ఎప్పుడు జరిగినదీ వివరంగా చెప్పబడలేదు. పాపము యొక్క పుట్టుక దాని వృద్ధి కూడా ఎప్పుడు అనునది అనిశ్చయము దానికి కారణము దానిని గురించిన ప్రత్యక్షత లేక పోవుట. ఒక క్రమమును వాచ్చించు, వేర్పాటు వాదాన్ని కల్పించు, సందిగ్దమును కలుగజేయు, ఉపమానముగా ఉన్న మూడభక్తిని కలిగించు వాక్యభాగముల విషయంలో జాగ్రత్త కలిగియుండుము. పాతనిబంధన గ్రంథము సాతాను ఉనికి, దాని వృద్ధి (సేవకుని నుండి దుర్మార్గతతో నిండిన విరోధి)ని గురించిన ఒక మంచి వ్యాసము కొరకు ఎ.బి.డేవిడ్‌సన్ రచించిన ఓల్డ్ టెస్టిమెంట్ తియాలజి, ప్రచురణ టి ఆండ్ క్లాత్, పే. 300-306 చూడుము. ప్రత్యేకాంశము యోహాను 12:31లోని వ్యక్తిగత అపరాదము చూడుము.

**ప్రత్యక్షమాయెను** ఇది ఒక గ్రీకు పదము "ఫనిరో" దీని భావము కనబడునట్లు వెలుగులోనికి తీసుకొనివచ్చుటయని భావము. వ.5 మరియు 8 సమాంతరమైనవి మరియు ఈ రెంటింటిలోను అకర్మక క్రియ వాడబడింది. ఇది క్రీస్తు మానవావతారములో సంపూర్ణముగా ప్రత్యక్షమయ్యెనని తెలియజేయుచున్నది (1:2). అబద్ధ భోదకుల సమస్య సువార్త వారికి తేటగా తెలియకపోవుట కాదు, గానీ వారికి వారి వ్యక్తిగత సిద్ధాంతములు తాత్విక ఆలోచనలు ఉన్నవి.

**అపవాది క్రియలను లయపర్చుటకు** యేసు తగిన కాలములో, శరీరములో ప్రత్యేక్షమగుట నాశనము చేయుటకు, అనగా విప్పుటకు, విడిపించుటకు, నాశనము చేయుటకు (లువో ఆరోయిస్ట్ యాక్టివ్ సబ్జంక్టీవ్). యేసు ఆకార్యమును కల్వరిలో నెరవేర్చాడు, ఆయన ముగించిన కార్యము పట్ల ఆయన యిచ్చు ఉచిత బహుమానము పట్ల ఆయన యందలి విశ్వాసము ద్వారా స్పందించాలి. (యోహాను 1:12) వచ్చేయున్నది, వచ్చుచున్నది అను క్రొత్తనిబంధన సమస్య పాపమును నాశనము చేయుటతో సంభందము కలిగియున్నది. సాతాను ఓడింపబడింది, అయినప్పటికినీ దేవుని రాజ్యము సంపూర్ణముగా కట్టబడు వరకు వాడు తన క్రియలు కొనసాగిస్తూనే ఉంటాడు.

**దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో** ఇది ఒక పర్‌ఫెక్ట్ పాసివ్ ఇండికేటివ్. (వ.9 2:29 మరియు 5:18 సమాంతరము చూడుము) వెలుపటి ప్రతినిధి (దేవుడు) ద్వారా ఉత్పన్నమైన నిశ్చయమైన స్థితిని గూర్చి

**ఆయన బీజము నిలుచును గనుక** ఇది ఒక ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్. "ఆయన బీజము" అను గ్రీకు వాక్యభాగమునకు సరియైన భావమేమటి అనుదానికి వివిధ రకముల సిద్ధాంతములు కలవు.

1. అగస్టీన్, మరియు బాధరు ఇది దేవుని వాక్యమును సూచించుచున్నదని చెప్పిరి. (లూకా 8:11; యోహాను 5:38; యాకోబు 1:18; 1పే 1:23).
2. కాల్విన్ ఇది పరిశుద్ధాత్మను సూచించుచున్నదని చెప్పెను (యోహాను 3:5,6,8; 1యోహాను 3:24; 4:4,13).
3. ఇతరులు ఇది దైవ లక్షణాలను, లేక నూతన స్వభావమును సూచించుచున్నదని చెప్పిరి. (2పే 1:4; ఎఫే 4:24)
4. బహుశా ఇది క్రీస్తుని అబ్రహాము కుమారునిగా సూచించుచుండవచ్చును (గల 3:16).
5. కొందరు ఇది "దేవునిమూలముగా పుట్టినవాడు" అను వాక్యభాగానికి పర్యాయపదమని చెప్పిరి. (లూకా 1:55; యోహాను 8:33,37)
6. ఇది గ్నాస్టిక్ సిద్ధాంతికులు మానవులందరిలో కనబడు దేవుని వెలుతురుకు వాడినట్లు కనబడుచున్నది.

ఈ సిద్ధాంతములన్నింటిలో బహుశా 4వది సందర్భానికి సరిపోవునదిగా ఉన్నది.

3:10 ఇది వ4-9ల సారాంశము. ఇది రెండు ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్స్ మరియు రెండు ప్రెజెంట్ యాక్టివ్

పార్టిసిపుల్స్ కలిగి యున్నది. ఇది కొనసాగుచున్న కార్యమును సూచించుచున్నది. వేదాంతపరంగా ఇది కొండ మీద యేసు చేసిన ప్రసంగానికి సమాంతరమైనది (మత్త 7:16-20). ఒడు ఏవిధంగా జీవించునది అతని హృదయము బయలుపర్చుచున్నది, అతని ఆత్మీయ స్థితిని తెలియజేయుచున్నది.

**దేవుని పిల్లలు... అపవాడి పిల్లలు** ఆనాటి ప్రజలు తెగల భాషల యందు యోహాను కలిగి పరిజ్ఞానమును ఇది తెలియజేయుచున్నది. హెబ్రీ భాష క్రియా విషేణము పదములు లేని ప్రాచీన భాషయైయుండి వ్యక్తులను వ్యక్తిగతంగా వివరించుటకు "యొక్క కుమారుడైన" అని ఉపయోగించబడింది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 3:11-12.**

**11. మనమొకని నొకడు ప్రేమింపవలెననునది మొదటి నుండి మీరు వినిన వర్తమానమేగదా.। 12.మనము కయీను వంటి వారమై యుండరాదు. వాడు దుష్టుని సంబంధియై తన సహోదరుని చంపెను; వాడతనిని ఏందుకు చంపెను? తన క్రియలు చెడ్డవియు తన సహోదరుని క్రియలు నీతి గలలియునై యుండెను గనుకనే గదా?**

**వర్తమానము** ఈ గ్రీకు పదము (అగ్గిలీయ, సాధారణంగా ఏంజిలియా అని తర్జుమా చేయబడింది) కేవలము 1యోహాను 1:5 మరియు 3:11లో మాత్రమే ఉపయోగించబడింది. మొదటిగా వాడినది సిద్ధాంతపరంగాను, రెండవ పర్యాయము ఉపయోగించినది నీతి సంభందముగాను. ఇది యోహాను క్రైస్తవ్యంలోని రెండు తలంపులను సమాన కొలతలో ఉంచుటకైయున్నది.

**మొదటనుండి మీరు వినినది.** ఇది ఒక సాహిత్య ఉపాయము. ఇది యేసు జీవముగల దేవుని వాక్యము (యోహాను 1:1) అనుదానికిని, దేవుని వాక్యమును బయలుపర్చువాడు (1:1; 2:7,13,14,24; 2యోహాను 5:6) అను దానికిని సంభందించినదై యున్నది.

**3:12 కయీను** కయీను జీవితమును గురించిన సమాచారము ఆది 4లో వ్రాయుబడియున్నది. కయీను కుమారులు, హేబేలు కుమారులు ఎక్కడ విభేదించిరో ఆ వచనము 4:4 (హెబ్రీ 11:4). కయీను క్రియలు మానవ పతనాన్ని బయలుపర్చినవి (ఆది 4:7; 6:5,11-12,3). యూదా మరియు క్రైస్తవ సాంప్రదాయములో కయీను దుర్మార్గుడైన తిరుగుబాటు దారుడు (హెబ్రీ 11:4).

**దుష్టుని సంభంది** ఈ వ్యాకరణ నిర్మాణము పురుషలింగము, ఏకవచనము (దుష్టుడు, వ.10) లేక నపుంసక లింగము, ఏకవచనము (దుష్టుని సంభంది). ఇదే విధమైన వ్యాఖరణ సందిగ్ధము మత్త 5:37; 6:13; 13:19,38; యోహాను17:15; 2థెస్స 3:3; 1యోహాను 2:13,14; 3:12; మరియు 5:18-19లో చూడగలము. అనేక విషయాలలో పరిస్థితి సాతాను అని స్పష్టముగా తెలియజేయుచున్నది (మత్త 5:37; 13:38; యోహాను 17:15).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 3:13-22.**

**13.సహోదరులారా, లోకము మిమ్మును ద్వేషించిన యెడల ఆశ్చర్యపడకుడి.। 14.మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక మరణములోనుండి జీవములోనికి దాటియున్నామని యెరుగుదుము. ప్రేమ లేనివాడు మరణమందు నిలిచియున్నాడు.। 15.తన సహోదరుని ద్వేషించువాడు నరహంతకుడు; ఏ నరహంతకునియందును నిత్యజీవముండదని మీరెరుగుదురు.। 16.ఆయన మన నిమిత్తము తన ప్రాణముపెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. మనము కూడ సహోదరులనిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమైయున్నాము.। 17.ఈ లోకపు జీవనోపాధిగలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతనియెడల ఎంతమాత్రము కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును?। 18.చిన్నపిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము.। 19.ఇందు వలన మనముసత్యబంధులమని యెరుగుదుము.। 20.దేవుడు మన హృదయముకంటె అధికుడై, సమస్తమును ఎరిగియున్నాడు గనుక మన**

**3:13 ఆశ్చర్యపడకుడి** ఇది నెగిటివ్ పార్టికల్‌తో కూడ ప్రెజెంట్ యాక్టివ్ ఇంపెరటివ్. తరచుగా ఇది కొనసాగుచున్న పనిని ఆపుట అనుభావము నిచ్చుచున్నాది. (1పే.4:12-16). ఇది న్యాయమైన, నిష్పక్షపాతమైన లోకముకాదు. లోకము ఈ విధంగా ఉండవలెనని కాదు దేవుడు కోరుకొనినది.

**యెడల** ఇది మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము. ఇది రచయిత దృష్టికి సత్యమని నమ్మబడినది, లేక రచనా పరమైన సౌలభ్యము కోసము ఉపయోగించబడింది.

**లోకమును మిమ్మును ద్వేషించును** అది యేసుని ద్వేషించినది, ఆయన అనుచరులను ద్వేషించును. ఇది క్రొత్తనిబంధన గ్రంథములోని సాధారణ అంశము (యోహాను 15:18; 17:14; మత్త 5:10-11; 2తిమో 3:12) మరియు ఒక క్రైస్తవుడనుటకు ఆధారమునైయున్నది.

**3:14 మనమెరుగుదుము** ఇది ఒక పర్‌ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్. (ఒయిడా సంపూర్ణ క్రియాపదము కాని భావము వర్తమానకాలము). ఇది మరియొక సాధారణ అంశము. దేవుని పిల్లల యొక్క నమ్మకము (1) మనసు మార్పుకును మరియు (2) క్రియల మార్పుకును సంభందించినది. ఇవి గ్రీకు హెబ్రీ భాషలలోని ''మారుమనస్సు''కు సంభందించినవి.

**మనము మరణములోనుండి జీవములోనికి దాటియున్నాము.** ఇది మరియొక పర్‌ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్. (యోహాను 13:34-35; 15:12,17; 2యోహాను 5: 1కొరి 13; గల 5:22). ఎందుకనగా ఇది దేవుని స్వభావము (గుణలక్షణము) (4:7-21). ప్రేమ అనునది దేవునితో మానవుని సహవాసమునకు ఆధారముకాదు, కానీ దాని ఫలితము ప్రేమ రక్షణకు ఆధారము కాదు, కానీ దానికి మరియొక ఋజువు.

**ప్రేమలేనివాడు మరణమందు నిలిచియున్నాడు** ఇది ఒక ప్రెజెంట్ పార్టిసిపుల్, ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్‌తో కూడ ''కర్త''గా వాడబడింది. విశ్వాసులు ప్రేమ యందు నిలిచియుండినట్లు అవిశ్వాసులు ద్వేషమునందు నిలిచియుందురు. ద్వేషము, ప్రేమవలె, ఒక ఆత్మీయ స్థితికి ఆధారమైయున్నది.

**3:15 ప్రతివాడును** యోహాను ఈ పదము (పస్)ను 8పర్యాయములు ఉపయోగించియున్నాడు. దీని ప్రాముఖ్యత ఏదనగా ఏ ఒక్కరును తప్పకుండా ప్రతివాడును అని యోహాను చెప్పుట. రెండు తరగతుల ప్రజలు మాత్రమే ఉన్నారు, ఒకటి ప్రేమించేవారు, రెండవది ద్వేషించేవారు. యోహాను జీవితమును నలుపు, తెలుపు తరగతులుగా మాత్రమే చూచుచున్నాడు, అంటింపులు ఏమియు లేవు.

**తన సహోదరుని ద్వేషించు ప్రతివాడును నరహంతకుడు** ఇది ఒక ప్రెజెంట్ యాక్టివ్ పార్టిసిపుల్. (అనగా కొనసాగుచున్న, స్థిరపడిన ద్వేషము). పాపము మొదట జీవితాలోచనలలో సంభవిస్తుంది. కొండమీద ప్రసంగములో యేసు ద్వేషించువానికి, నరహంతుకునితోను లోకాశ వ్యభిచారముతోను పోల్చి భోదించాడు (మత్త 5:21-22).

**ఏ నరహంతకుని యందు నిత్యజీవముండదు.** ఇది నరహత్య చేసిన వాడు క్రైస్తవుడు కాడని చెప్పుట కాదు, పాపము క్షమింప తగినదే, కాని జీవిత విధానము యొక్క క్రియలు హృదయ అంతరంగమును బయల్పరచును. అలవాటుగా ఇతరులను ద్వేషించువాడు క్రైస్తవుడు కానేరడని ఇది చెప్పుచున్నది. ప్రేమ, ద్వేషము పరస్పరము ప్రత్యేకమైనవి. ద్వేషము జీవమును తీసివేయును ప్రేమ జీవము నిచ్చును.

**3:16 మనము తెలుసుకొనుచున్నాము** ఇది ఒక పర్‌ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్. 15వ.వచనంలో వాడబడిన గ్రీకుపదము ఒయిడా, ఇక్కడ వాడబడిన గ్రీకు పదము గినోస్కొ, యోహాను రచనలలో ఇవి పర్యాయ పదాలుగా వాడబడినవి.

**ప్రేమ దీని ద్వారా** యేసు ప్రేమ ఏవిధంగా ఉంటుందో ఒక ఉదాహరణ చూపించాడు విశ్వాసుల ఆయన చూపిన మాదిరిని అనుసరించవలెను (2కొరి 5:14-15).

**ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను** ఇది ఒక ఆరోయిస్ట్ కాలము. యేసు మాటలను ఉపయోగించుచూ కల్వరిని సూచించుచున్నది. (యోహాను 10:11,15,17,18; 15:13).

**బద్ధులమైయున్నాము** విశ్వాసులు యేసు ఉంచిన మాదిరిని అనుసరించవలసిన వారమైయున్నాము. (2:6; 4:11).
**మరియు అతని యెడల హృదయ మందు కనికరము చూపక** ఇది ఒక ఆరోయిస్ట్ యాక్టివ్ సబ్జంక్టీవ్. హృదయము అను మాటకు హెబ్రీ పదము "బావెల్". ఇది మనోభావమునకు హెబ్రీ బాషీయము. మన క్రియలు మన తండ్రిని బయలుపర్చును.
**3:18 మాటతోను, నాలుకతోను ప్రేమించక** క్రియలు మాటల కంటే బలమైనవిగా ఉంటాయి (మత్త 7:24; యాకోబు 1:22-25; 2:14-26).

**క్రియతోను, సత్యముతోను ప్రేమింతుము** సత్యము అను పదము ఆశ్చర్యమును కలిగిస్తుంది ప్రవర్తనకు వలె క్రియకు పర్యాయపదాన్ని వెదుకుదురు. 1:5 మరియు 3:11 లోని వర్తమానము అను పదము ఉపయోగించినట్లు. ఈ పదము యొక్క భావము నిజమైన, సత్యమైన అనుభావము నిస్తుంది. ఈ వర్తమానము ఉపయోగము సిద్ధాంతము,జీవితవిధానము, ఆలాగుననే సత్యమును, నొక్కి చెపుతుంది. క్రియలు , మన భావాలు స్వచ్ఛందంగా ప్రేమను పంచు (దేవుని ప్రేమ) ఉద్దేశ్యములతో చైతన్య పర్చబడాలిగానీ, సహయము చేయువానినిగానీ. పొందువానిని గానీ అహన్నిపెంచేవిగా ఉండకూడదు.

**3:19 యిందువలన మనము యెరుగుదుము** ఇది ఇంతకు మునుపు ప్రస్తావించబడిన ప్రేమ కార్యములను సూచించుచున్నది. ఇది ఫ్యూచర్ మిడిల్ ఇండికేటివ్ (డిపోనెంట్). ఇది నిజమైన మారుమనస్సుకు మరియొక ఉ దాహరణ.

**మనము సత్య సంభందులమని ఎరుగుదుము** విశ్వాసుల ప్రేమ కలిగిన జీవితం రెండు విషయాలను తెలియజేస్తుంది. (1)వారు సత్యము పక్షమున ఉన్నారనియు, మరియు (2)వారి ఆలోచనలు స్వచ్ఛమైనవి యోహాను 6:55లోని ప్రత్యేకాంశము చూడుము.
**3:19-20** గ్రీకు బైబిలోని ఈ రెండు వచనము ఏ విధంగా తర్జుమా చేయాలి అను విషయంలో సందిగ్ధము కలదు. ఒక అనువాద అవకాశము దేవుని న్యాయ తీర్పును నొక్కి చెప్పుచున్నాది, రెండవది దేవుని దయాగుణమును నొక్కి చెప్పుచున్నది. ఈ సందర్భమును బట్టి రెండవది సరియైనదిగా ఉన్నది.
**3:20-21** ఈ రెండు వచనములను మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము.

**3:20 ఎన్.ఎ.ఎస్.బి "ఏ ఏ విషయాలు మన హృదయము మన మీద దోషారోపణ చేయునో"**
**ఎన్.కె.జె.వి "మన హృదయము మన మీద దోషారోపణ చేసిన యెడల"**
**ఎన్.ఆర్.ఎస్.వి "మన హృదయము ఎప్పుడు మన మీద దోషారోపణ చేయునో"**
**టి.ఇ.వి "మన మనస్సాక్షి మన మీద దోషారోపణ చేసిన యెడల"**
**ఎన్.జె.బి "మన సొంత మనోభావాలు మన మీద దోషారోపణ చేసినప్పటికినీ"**

విశ్వాసులందరునూ వారి జీవితాల పట్ల దేవుని చిత్తమును యెరిగియుండియు దానికి తగినట్లు జీవించుట లేదను వేదన వారి అంతరంగములో అనుభవించుచున్నారు. మనస్సాక్షికి సంభందించిన వేదనలు దేవుని ఆత్మనుండియైయుండవచ్చునని (మారు మనస్సు కలిగించుటకు) లేక సాతాను నుండియై (వ్యక్తిగత నాశనానికి లేక

సాక్ష్యమును పోగొట్టుకొనుటకు కారణమగును) యుండవచ్చును. ఇది ఉపయోగకరమైన అపరాధియు, ఉపయోగకరము కాని అపరాధముకావచ్చును. దేవుని గ్రంథము చదువుట ద్వారా విశ్వాసులు వ్యత్యాసమును గ్రహించవచ్చును (లేక ఆయనను గూర్చిన ప్రసంగములు వినుట ద్వారా). ప్రేమ సంభందమైన ప్రమాణాలను కలిగి జీవించుచున్నప్పటికినీ పాపముతో పోరాడు విశ్వాసులను యోహాను ఓదార్చుటకు ప్రయత్నించుచున్నాడు. (దేవుని చిత్తప్రకారము చేయుట, చేయకపోవుట) యోహాను 12:40లోని ''హృదయము'' ప్రత్యేకాంశము చూడుము.

**ప్రత్యేకాంశము : ప్రార్థన, అపరిమితమైనది, అయినప్పటికినీ పరిమితమైనది.**

ఎ. సమదృక్పద సువార్తలు

1. విశ్వాసులు ప్రార్థనలో పట్టుదల కలిగియుండుటకు ప్రోత్సాహపర్చబడిరి మరియు దేవుడు మంచి యీవులను యిచ్చును (మత్త) లేక ఆయన ఆత్మనిచ్చును (లూకా) మత్త 7:7-11; లూకా 11:5-13)

2. సంఘము యొక్క క్రమశిక్షణ విషయంలో విశ్వాసులు (ఇద్దరు) ప్రార్థనలో ఏకీభవించవలెనని ప్రోత్సాహపరచబడిరి (మత్త18:19)

3. యూదుల న్యాయతీర్పు విషయంలో ఏవిధమైన అనుమానం లేకుండా విశ్వాసులుగా యుండవలెనని అడుగుటకు (మత్త 21:22; మార్కు 11:23-24).

4. రెండు ఉపమానములు (వ.1-8 అన్యాయస్తుడైన న్యాయాదిపతి మరియు వ.9-14, పరిసయుడు మరియు సుంకరి) విషయంలో విశ్వాసులు తగిన విధంగా స్పందించునట్లు ప్రోత్సాహపర్చబడిరి.

బి. యోహాను రచనలు

1. యేసు స్వస్థపర్చిన పుట్టుగ్రుడ్డివాని విషయంలో పరిసయ్యుల గ్రుడ్డితనము బయలుపర్చబడింది. యేసు ప్రార్థనలు (అందరి ప్రార్థనల వలె) జవాబు ఇవ్వబడినవి ఎందుకనగా యేసు దేవుని చిత్తప్రకారము జీవించియుండెనని ఆయన ఎరుగును (యోహాను 9:31)

2. యోహాను వ్రాసిన మేడగది సంభాషణ (యోహాను 13-17)

ఎ. 14:12-14 విశ్వాసుల ప్రార్థన స్వభావము ఈ క్రింది విధంగా వివరించబడింది.

1. విశ్వాసుల నుండి వచ్చుచున్నది.

2. యేసు నామములో అడుగుదురు

3. దేవుడు మహిమపర్చబడుటను కోరుదురు

4. ఆజ్ఞలను పాటించుదురు.

బి. 15:7-10 విశ్వాసుల ప్రార్థన స్వభావము ఈ క్రింది విధంగా వివరించబడింది.

1. యేసులో నిలిచియుండిరి.

2. దేవుని వాక్యము వారి యందు నిలిచియుండెను

3. తండ్రి మహిమ పర్చబడవలెనని కోరుకొనిరి

4. విస్తారమైన ఫలములు ఫలించిరి.

5. ఆజ్ఞలను పాటించిరి.

సి. 15:15-17 విశ్వాసుల ప్రార్థన స్వభావము ఈ క్రింది విధంగా వివరించబడింది.

1. వారి ఎన్నిక.

2. వారు ఫలములు ఫలించు విధానము

3. యేసు నామములో అడుగుట

4. ఒకనినొకడు ప్రేమించవలెనను ఆజ్ఞను పాటించుట.

డి. 16:23-24 విశ్వాసుల ప్రార్థన స్వభావము ఈ క్రింది వాటి ద్వారా వివరించబడింది.

1. యేసు నామములో చేసిరి.

2. వారి సంతోషము సంపూర్ణము కావలెనని కోరుకొనిరి.

బి. 5:14-16 విశ్వాసుల ప్రార్థన స్వభావము ఈ క్రింది విధంగా వివరించబడింది.

1. దేవుని యందు విశ్వాసముంచిరి.

2. ఆయన చిత్తమును జరిగించిరి

3. విశ్వాసులు ఒకరి కోరకు ఒకరు ప్రార్థించిరి.

4. యాకోబు పత్రిక1. 1:5-7 వివిధ రకములు శోధనలు ఎదుర్కోనుచున్న విశ్వాసులు సంసయము లేకుండా జ్ఞానమును అడుగుటకు పిలువబడిరి.

2. 4:2-3 విశ్వాసులు సిద్ధమనస్సుతో అడగవలెను

3. 5:13-18 వ్యాదుల చేత భాదపడుచున్న వారు బలపర్చబడిరి.

ఎ. పెద్దలను ప్రార్థన చేయమని అడుగుటకు

బి. విశ్వాసముతో అడుగువారు రక్షణ పొందుదురు

సి. వారి పాపములు క్షమింపబడునట్లు అడుగుటకు

డి. ఒకని పాపములు ఒకరి యొద్ద ఒప్పుకొనుటకు, ఒకరి కొరకు ఒకరు ప్రార్థించుటకు (1యోహాను 5:16కు సమానమైనది).

ప్రభావభరితమైన ప్రార్థనకు మూలము క్రీస్తును పోలిన జీవితము. యేసు నామములో ప్రార్థించుటయనగా ఇదే భావము. దేవుడు చేయగల ఒక ఒక్క చెడ్డపని ఏదనగా స్వార్ధపూరితమైన ప్రార్థనలకు జవాబిచ్చుట. ఒక విధంగా చెప్పాలంటే దేవుడు అన్ని ప్రార్థనలకు జవాబిస్తాడు. ప్రార్థన యొక్క గొప్ప ఉద్దేశ్యమేమనగా విశ్వాసి దేవునితో సమయమును గడుపుట, దేవుని యందు నమ్మకముంచుట.

**మరియు మనమాయన అజ్ఞలను గైకొనుచూ, ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయుచున్నాము గనుక** ఈ సందర్భములో ప్రార్థనకు జవాబు పొందుటకు రెండు విషయాలు ఆవశ్యకము అను విషయాన్ని గమనించండి.

1. విధేయత

2. దేవుని దృష్టికి ఇష్టమైన కార్యములు చేయుట (యోహాను 8:29) 1యోహాను పత్రిక ప్రభావము కలిగిన క్రైస్తవ జీవితము మరియు  పరిచర్యలో ఎలా ఉండాలి అనునది తెలియజేయుచున్నది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 3:23-24.**

**23. ఆయన ఆజ్ఞ యేదనగా-ఆయన కుమారుడైన యేసుక్రీస్తు నామమును నమ్ముకొని, ఆయన మనకు అజ్ఞనిచ్చిన ప్రకారముగా ఒకనినొకడు ప్రేమింప వలెననునదియే.। 24. ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయన యందు నిలిచియుండును, ఆయన వానియందు నిలిచియుండును; ఆయన మనయందు నిలిచియున్నాడని ఆయన మనకనుగ్రహించిన ఆత్మమూలముగా తెలిసికొనుచున్నాము.**

**3:23 ఇది ఆయన ఆజ్ఞ... మనమునమ్ముకొనిన...మరియు ప్రేమ** ఆజ్ఞ అనునది రెండు ఆలోచనలు కలిగిన ఏకవచనము. మొదటి ఆలోచన వ్యక్తిగతమైన విశ్వాసము; క్రియా పదము "నమ్మిక" ఆరోయిస్ట్ యాక్టివ్ సబ్జంక్టీవ్ (యోహాను 6:29,40). రెండవ ఆలోచన నీలి; క్రియా పదము "ప్రేమ" ప్రెజెంట్ యాక్టివ్ సబ్జంక్టీవ్ (3:11; 4:7). సువార్త విశ్వసించుటకు వర్తమానమును, చేర్చుకొనుటకు వ్యక్తిమైయుండి జీవించుటకు జీవితవిధానమై యున్నది.

**ఆయన కుమారుడైన యేసుక్రీస్తు నామమును నమ్ముకొని** బైబిలు పరమైన విశ్వాసమును అర్థము చేసుకొనుటకు విశ్వాసము అను తలంపు చాలా ప్రాముఖ్యమైనది. పాతనిబంధన పదము "అమన్"కు విశ్వాసము, నమ్మకత్వము, ఆధారపడుట అని భావము. క్రొత్త నిబంధనలో గ్రీకు పదము పిష్థియిమొ మూడు ఆంగ్లపదముల

ద్వారా తర్జుమా చేయబడింది. బిలీవ్, పెయిత్, ట్రస్ట్. ఈ పదము క్రైస్తవులు దేవుని మీద ఉంచినంతటి బలమైన నమ్మకత్వముగా పరిగణింపబడదు. అది ఆయన యొక్క స్వభావము ప్రత్యేక్షత మరియు వాగ్దానములు, పతనమైన మానవుల నమ్మకత్వము, విశ్వాసము కాదు. విమోంచింపబడిన మానవుల నమ్మకత్వము, విశ్వాసము. ఇది కదిలింపబడని పునాదిని నిర్మించుచున్నది. నామమునందు విశ్వాసముంచుట, నామమునందు ప్రార్థించుట అనునది చిన్న ఆసియా ప్రాంతపు వాడుకను ప్రతిబింబించును. ఇక్కడ నామము అనగా వ్యక్తి.

1. యేసు మత్తయిలో 1:21,23,25; 2:22; 10:22; 12:21; 18:5,20; 19:29; 24:5,9; యోహాను 1:12; 2:23; 3:18; 14:26; 15:21; 17:6; 20:31
2. తండ్రి మత్తయిలో 6:9; 21:9; 23:29; యోహాను 5:43; 10:25; 12:13; 17:12
3. త్రిత్వము మత్త 28:19. ఈ వచనము మీద ఒక చిన్న సాంకేతికపరమైన సూచన ఎ.టి. రాబర్ట్సన్ తన యొక్క వర్డ్ పిక్చర్స్ ఇన్ ద న్యూ టెస్ట్మెంట్, పే.228లో క్రియాపదము బిలీవ్ (నమ్మకము)కు సంభందించిన ఒక గ్రీకు ప్రతి సమస్య ప్రస్తావించాడు. గ్రీకు అన్షియన్ ప్రతులు బి,కే మరియు ఎల్ ఆరోయిస్ట్ యాక్టీవ్ సబ్జంక్టీవ్‌ను కలిగియుండగా ఎ మరియు సి ప్రెజెంట్ యాక్టీవ్ సబ్జంక్టీవ్‌ను కలిగి ఉన్నది. ఈ రెండునూ యోహాను సందర్భానికి సరిపడుచున్నవి.

**3:24...గైకొనువాడు నిలిచియుండును** ఇవి రెండునూ వర్తమానకాలములో ఉన్నవి. విధేయత నిలిచియుండుతో ఏకమైయున్నది. ప్రేమ మనము దేవుని యందున్నానుటకు, ఆయన మనయందున్నాడకును బుజువైయున్నది.(4:12,15-16; యోహాను 14:23; 15:10). 2:10లో “నిలిచియుండుటను గూర్చి ప్రత్యేకాంశము చూడుము.

**ఆయన మనకనుగ్రహించిన ఆత్మమూలముగా** నిజమైన విశ్వాసులను గుర్తించుటకు యేసు కొన్ని ఆధారములను ఉపయోగించుచున్నాడు. (రోమా 4:13; 8:14-16) రెండునూ పరిశుద్ధాత్మకు సంభందించినవి. (1) యేసును ఒప్పుకొనుట (రోమా 10:9-13; 1కొరి 12:3) మరియు (2) క్రీస్తును పోలిజీవించుట (యోహాను 15; గల 5:22; యాకోబు 2:14-26).

**చర్చించుకొను ప్రశ్నలు:-**

ఇది ద్యానించుటకు నడిపే వ్యాఖ్యానము దానర్థము బైబిలును మీ స్వంతం అర్ధముచేసు కోవడములో దానిని మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనము కలిగియున్న వెలుగులో నడవవలెను మీరు, బైబిలు, పరిశుద్ధాత్మడు అర్ధము చేసుకొవడములో ప్రాముఖ్యమైనవారు. మీరు దీనిని వాఖ్యానకర్తకు ముడి పెట్టకూడదు.

ఈ సంభాషణ ప్రశ్నలు ఈ పుస్తకపు ఈ విభాగములో పెద్ద విషయముల ద్వారా అలోచించుటకు సహాయపడేందుకు సహకరించును. అవి అలోచనను పట్టించేవి ఖచితముగా కాదు.

1. 11-24 వచనాలను నడిపించు అంశమేది (యోహాను 2:7-11)
2. వ.16-17ల మధ్య ఉన్న సంభందమేమి? అవసరతలో ఉన్న సహొూదరునికి సహయము చేయుటతో పోల్చుటకు మన జీవితాలను మనము ఎలా పెట్టుచున్నాము.
3. వ.19-20 దేవుని న్యాయతీర్పు యొక్క ఖచ్చితత్వాన్ని నొక్కి చెప్పుచున్నదా? లేక మన యొక్క భయాలను పోగొట్టు దేవుని ఉన్నతమైన దయను గూర్చి నొక్కి చెప్తుందా?
4. ప్రార్థనను గురించిన వ.22లోని యోహాను మాటలను మన అనుదిన అనుభవముతో ఎలా పోల్చుదుము.
5. యోహాను జీవిత విధానమును గూర్చి ఎక్కువగా నొక్కి చెప్పుచున్నాడు.
6. నూతనము జన్మించుటలో దాగి వేదాంతపరమైన సత్యమేమి?

# I యోహాను - 4

ఆధునిక అనువాదముల వాక్య విభజన

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి |
|---|---|---|---|---|
| దేవుని ఆత్మ మరియు క్రీస్తు విరోధి ఆత్మ<br>5:1-5<br><br>4:1-6 | సత్యపు ఆత్మ మరియు భ్రమపరచు<br>3:24-4:6 | సత్యమును తెలుసుకొను వివేచన మరియు తప్పిదము<br>4:1-6 | నిజమైన ఆత్మ మరియు అసత్యపు ఆత్మ<br>4:1-3<br>4:4-6 | మూడవ షరతు: క్రీస్తు విరోధికి మరియు లోకమునకు వేరుగా కాపాడుకొనుట<br>4:1-6 |
| దేవుడు ప్రేమైయున్నాడు<br>4:7-12 | ప్రేమ వలన దేవుని తెలుసుకొనుట<br>4:7-11 | ప్రేమ యొక్క ధన్యత<br>4:7-12 | దేవుడు ప్రేమమమై యున్నాడు<br>4:7-10<br>4:11-12 | విశ్వాసమునకు మరియు ప్రేమకు మూలం<br>4:7-5:13<br>ప్రేమకు మూలం<br>4:7-5:4 |
| | ప్రేమ ద్వారా దేవుని చూచుచుండుట<br>4:12-16 | | | |
| 4:13-16ఎ<br>4:16బి-21 | ప్రేమ యొక్క ముగింపు<br>4:17-19 | 4:13-16ఎ<br>4:16బి-21 | 4:13-16ఎ<br>4:16బి-18 | |
| | విశ్వాసము వలన విధేయత<br>4:20-5:5 | | | |

**పఠనా చక్రము మూడు (పే.3 చూడుము)**

పేరాగ్రాఫ్ పరిదిలో అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుట.

ఇది అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైబిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు.

ఒకే పర్యాయములో అధ్యాయము మొత్తము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను ఐదు ఆధునిక తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగాలుగా విభజంచుట తెలుసుకొనుటకు ఆధారమైయున్నది. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నాది.

1. పేరాగ్రాఫ్ ఒకటి
2. పేరాగ్రాఫ్ రెండు
3. పేరాగ్రాఫ్ మూడు
4. మొదలగునవి

**4:1-21 కు కాలానుగుణ ఆలోచనలు**

ఎ. యోహాను 4వ అధ్యాయము మేము దేవుని కొఱకు మాట్లాడుచున్నాము అని చెప్పువారిని ఏవిధంగా అంచనా వేయవలెనో, ఏవిధంగా పరీక్షించవలెనో తెలుపు ప్రత్యేకమైన విభాగము. ఈ వాక్యభాగము (1) క్రీస్తు విరోధులుగా పిలువబడిన అభద్ద బోధకులకు (2:18-25) (2) మోసగించుటకు ప్రయత్నించు వారికి (2:26; 3:7) మరియు (3) ఆత్మీమ సత్యములను గురించిన ప్రత్యేక జ్ఞానమును గురించి చెప్పువారికి సంభందించినదై యుండవచ్చును. (3:24) ఆది క్రైస్తవుల ప్రవచనాలను సంపూర్ణంగా గ్రహించుటకు అనేకమంది దేవుని కొరకు మాట్లాడుచున్నామను చెప్పుదురను విషయాన్ని గుర్తించాలి. (1కొరి 12:10; 14:29; 1థెస్స5:20-21; 1యోహాను 4:1-6). ఆ కాలములో క్రొత్తనిబంధన గ్రంథము పూర్తిగా వారికి అందుబాటులో లేదు. ఆత్మీయ గ్రహింపు అనుదానిలో సిద్ధాంతము మరియు సామాజిక పరిక్ష కలదు.

బి. ప్రస్తావించబడిన పదములు పదే పదే ప్రస్తావించబడినందు 1యోహాను పత్రిక యొక్క విషయ సూచిక తయారు చేయుట చాలా కష్టము. 4వ అధ్యాయములో ఇది నిజముగా సత్యమే. ఈ అధ్యాయము ముందుగానే భోదింపబడిన సత్యములను మరలా నొక్కి చెప్పుచున్నది. ముఖ్యముగా విశ్వాసులు ఒకరినొకరు ప్రేమింపవలెనని.

సి. యోహాను అబద్ధ భోదకులను ఖండించుటకును, నిజమైన విశ్వాసులను ప్రోత్సాహపర్చుటకును వ్రాయుచున్నాడు. అనేక పరిక్షలు ఉపయోగించుట మూలంగా ఇది చేయుచున్నాడు.

1. సిద్ధాంతపరమైన పరీక్ష (యేసు నందు విశ్వాసము 1యోహాను 2:18-25; 4:1-6,14-16; 5:1,5,10).
2. జీవిత విధానమును గురించిన పరీక్ష (విధేయత 1యోహాను 2:3-7; 3:1-10,22-24).
3. సామాజిక జీవిత విధానమును గురించిన పరీక్ష (ప్రేమ 1యోహాను 2:7-11; 3:11-18; 4:7-12,16-21; 5:1-2).

వివిధ వేదభాగములు వివిధ రకములైన అబద్ధ ప్రవక్తలకు సంభందించినవి 1యోహాను అబద్ధ భోదకుల భిన్న మతమును గూర్చి చెప్పుచున్నది. క్రొత్తనిబంధన గ్రంథము యొక్క ఇతర అసత్యములను గురించి చెప్పుచున్నది.(యోహాను 1:13; రోమా 10:9-13; 1కొరి 12:3). ఏ భాగము ఏ తప్పిదమును గురించి చెప్పుచున్నాదో కనుగోనుటకు ప్రతి సందర్భమును గూర్చియు విడివిడిగా చదువవలెను. వివిధ ఆధారముల నుండి అక్కడ తప్పిదము ఉన్నది.

1. యూదా న్యాయ శాస్త్ర నిపుణులు
2. గ్రీకు తత్వ జ్ఞానులు
3. గ్రీకు వ్యతిరేఖ వాదులు

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 4:1-6.**

**1.ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకము లోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుచుండి.। 2. యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెనని, యే ఆత్మ.। 3. ఒప్పుకొనునో అది దేవుని సంబంధమైనది; యే ఆత్మ యేసును ఒప్పుకొనదో అది దేవుని సంబంధమైనది కాదు; దీనిని బట్టియే దేవుని ఆత్మను మీరెరుగుదురు. క్రీస్తువిరోధి ఆత్మ వచ్చునని మీరు వినినసంగతి ఇదే; యిదివరకే అది లోకములో ఉన్నది.। 4.చిన్నపిల్లలారా, మీరు దేవుని సంబంధులు; మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటే గొప్పవాడు గనుక మీరు వారిని జయించియున్నారు.। 5.వారు లోకసంబంధులు గనుక లోకసంబంధులైనట్టు మాటలాడుదురు, లోకము వారి మాట వినును.। 6. మనము దేవుని సంబంధులము; దేవుని ఎరిగిన వాడు మన మాట వినును, దేవుని సంబంధి కానివాడు మన మాట వినడు. ఇందువలన మనము సత్య స్వరూపమైన ఆత్మ యేదో, భ్రమపరచు ఆత్మ యేదో తెలిసికొనుచున్నాము.**

4. ప్రత్యేక ఆత్మీయ ప్రత్యక్షత లేక అనుభవాలను గురించి వాదించే వారు.

**పదము మరియు వాక్యము ధ్యానము**

**నమ్మక :** ఇది నెగిటివ్ పార్టికల్‌తో కూడ ప్రెజెంట్ ఇంపెరటివ్. దీని భావము ఆరంభమై కొనసాగుచున్న క్రియను ఆపివేయము. క్రైస్తవుల అలవాటు బలవంతులను, శాస్త్రీయ వాదనలు, అద్భుత సంఘటనలు దేవుని నుండి కలిగినవని అంగీకరించుట.

**ప్రత్యేకాంశము :** క్రైస్తవులు ఒకరినొకరు తీర్పు తీరుకొనకూడదా?

ఈ విషయం రెండు విధములుగా పరిష్కారము చేయవచ్చును. మొదటిది శిష్యులు ఒకరినొకరు న్యాయ తీర్పు చేయకుండునట్లు గద్దింపబడిరి. (మత్త 7:1-5; లూకా 6:37,42; రోమా 2:1-11; యాకోబు 4:11-12). ఏది ఏమైనప్పటికినీ విశ్వాసులు నాయకులను పరీక్షించు విషయంలో బుద్ధి చెప్పబడిరి. (మత్త 7:6,15-16; 1కొరి 14:29; 1థెస్స 5:21; 1తిమో 3:1-13; 1యోహాను 4:1-6).

ఒక పద్ధతిలో పరీక్షించుట సహాయకరముగా ఉండవచ్చును.

1. శోధించుట యనునది స్థిరముగా చెప్పుట కొరకైనదిగా ఉండవలెను (1యోహాను 4:1-అంగీకారము కొరకైన పరీక్ష).
2. శోధించుట మంచి తనముతోను , సాత్వికముతోను జరుగవలెను (గల 6:1)
3. శోధించుట వ్యక్తిగత విషయాల మీద దృష్టి పెట్టునదై యుండకూడదు. (రోమా 14:1-23; 1కొరి 8:1-13; 10:23-33).
4. శోధింపబడుట సంఘములో లేక సమాజములో నిందింపబడుటకు అవకాశము లేని వారిని గుర్తించుటయైయుండవలెను. (1తిమో 3)

**ప్రతి ఆత్మ** ఇక్కడ ఆత్మ అనునది మనుష్యుని ఆత్మ అను ఉద్దేశ్యముతో వాడబడింది. 4:6లోని సూచన చూడుము. ఇది యేసు నుండి వినవలసిన వర్తమానమును సూచించుచున్నది. భిన్న మతవాదము సంఘములోనే ఆరంభమైనది (2:19) అబద్ధ భోదకులు వారు దేవుని విషయాలే మాట్లాడుచున్నామని చెప్పుచున్నారు. మానవుల ప్రసంగాముల మరియు కార్యముల వెనుక రెండు ఆత్మీయ ఆధారములున్నవని, (దేవుడు లేక సాతాను) యోహాను చెప్పుచున్నాడు.

**కానీ ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కాదో పరీక్షించుడి :** ఇది ఒక ప్రెజెంట్ యాక్టీవ్ ఇండికేటివ్. ఇది ఒక ఆత్మీయ వరము మరియు ప్రార్థించుట, సువార్త ప్రకటించుట, దేవునికి యిచ్చుట వలె ఇది ప్రతి విశ్వాసికి అవసరమైయున్నది.(1కొరి 12:10; 14:29). గ్రీకు పదము "డోకిమోజో"కు అంగీకారము కొరకైన పరిక్షయను భావము కలిగి ఉన్నది. అది చెడ్డది అని నిరూపణమైతే తప్పా అది మంచిదిగానే ఊహించాలి (1కొరి 13:4-7; 1థెస్స 4:20).

**ప్రత్యేకాంశము :** పరిక్ష అను మాటకు గ్రీకు పదము మరియు దాని ఇతర ఉపయోగములు

ఒక ప్రత్యేక ఉద్దేశ్యముతో ఒక వ్యక్తిని పరీక్షించుట అను భావమునిచ్చు రెండు గ్రీకు పదములు కలవు.

1. డోకిమోజో, డోకిమియోన్, డోకిమాసియా ఇది లోహ శాస్త్రజ్ఞుడు ఉపయోగించు ఒక పదము .ఇది ఒక వస్తువు యొక్క స్వచ్ఛతను (ఉదాహరణగా ఒక వ్యక్తిని) అగ్ని ద్వారా పరిక్షించుటకు ఉపయోగించబడుతుంది. అగ్ని ఒక వస్తువును కాల్చుట ద్వారా దానిలోని "మష్టు" (పరిశుద్ధము చేయుట ద్వారా) తీసివేయుట ద్వారా దాని స్వచ్ఛతను తెలియజేస్తుంది. భౌతికంగా దేవుడు ఒక వ్యక్తిని, లేక ఒక వ్యక్తి మరియొక్కని పరీక్షించుట యనునది బలమైన జాతీయము ఈ పదము అనుకూలమైన రీతిలో అంగీకారము కొరకు అను ఉద్దేశ్యముతో వాడబడింది.

క్రొత్తనిబంధనలో ఇది "పరీక్ష"కు వాడబడింది.

ఎ. యెద్దులను పరీక్షంచుట (లూకా.14:19).

బి. మన కొఱకు (1కొరి 11:28).

సి. మన విశ్వాసము (యాకోబు 1:3).

డి. ఆత్మలు (మానవ అధ్యాపకులు) (1యోహాను 4:1).

ఇ. దేవుని కొఱకు (హెబ్రీ 3:9).

దీనిని బట్టి ఈ పరీక్షల ఉద్దేశ్యము అనుకూలమైనది (రోమా 1:28; 14:22; 16:10; 2కొరి 10:18; 13:3; ఫిలి 2:27; 1పే 1:7). గనుక ఈ పదము ఒక వ్యక్తి పరీక్షించబడి తగిన వాడని నిరూపింపబడుటను సూచించుచున్నది.

ఎఫ్. తగినవాడు

జి. మంచిది

హెచ్. స్వచ్ఛమైనది

ఎ. ఇది యేసును బందించుటకు చేయు ప్రయత్నమును గూర్చి చెప్పుచున్నది.(మత్త 4:1; 16:1; 19:3; 22:18,35; మార్కు 1:13; లూకా 4:2; 10:25; హెబ్రీ 2:18).

బి. ఈ పదము (పీరాజో) మత్త 4:3; 1థెస్స 3:5లో సాతానుకు పేరుగా వాడబడింది.

సి. ఇది (మిశ్రమ పదము రూపములో ఎక్ పీరాజో) యేసు వలన వాడబడింది. దేవుని పరీక్షించుటకు కాదు. (మత్త 4:7; లూకా 4:12; మరియు 1కొరి 10:9).

డి. ఇది విశ్వాసుల శోధనలకు, బందకములకు సంభందించినదిగా వాడబడింది.

(1కొరి 7:5; 10:9,13; గల 6:1; 1థెస్స 3:5; హెబ్రీ 2:18; యాకోబు 1:2,13,14 1పే 4:12; 2పే 2:9).

**ఎందుకనగా అనేక మంది అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెడలియున్నారు.**
ఇది ఒక పర్‌ఫెక్ట్ యాక్టీవ్ ఇండికేటివ్. (యిర్మి 14:14; 33:21; 29:8; మత్త 7:15; 24:11,24; అ॥కా 20:28-30; 2పే 2:1; 1యోహాను 2:18-19,24; 3:7; 2యోహాను 3:7) దీని ఉద్దేశ్యమేమనగా వారు సంఘమును విడిచిపెట్టియున్నారు (గృహ ఆరాధనలు) అయినప్పటికినీ మేము దేవుని కొరకు మాట్లాడుచున్నామని చెప్పుదురు.

**4:2 దీనిని బట్టియే దేవుని ఆత్మను మీరు ఎరుగుదురు** ఈ వ్యాకరణ నిర్మాణము ప్రజంట్ యాక్టీవ్ ఇండికేటివ్ (ఒక ప్రకటన) లేక ప్రజంట్ యాక్టీవ్ ఇంపెరటీవ్ (ఒక ఆజ్ఞ)మైయున్నది. పరిశుద్ధాత్మ నిత్యము యేసుని ప్రతిబింబింపచేయును యోహాను 14:26; 15:26; 16:13-15). ఇదే విధంగా శోధింపబడు పౌలు రచనలలో 1కొరి 12:3లో చూడగలము.

**యే ఆత్మ ఒప్పుకొనునో** ఇది పర్‌ఫెక్ట్ యాక్టీవ్ ఇండికేటివ్. ఇది వరకే ఒప్పుకొనిన విశ్వాసమును కాక ఒప్పుకొనుచూ ఉండుటను సూచించుచున్నది. ఒప్పుకొనుటయను గ్రీకు పదము అదే మూలము నుండి వచ్చి, చెప్పుటయను భావము నిచ్చుచున్నది అనగా చెప్పిన విషయాన్నే మరలా చెప్పుటయని భావము 1యోహాను పత్రికలో ఇది పదే పదే సంభవించిన అంశము (1యోహాను 1:9; 2:33; 4:2-3; 4:15; యోహను 9:22; 2యోహాను 7) ఈ పదము వివరంగా, బహిరంగంగా నోటి మాటలతో ఒక వ్యక్తి యొక్క ఒప్పుకోలును, యేసుక్రీస్తు యొక్క సువార్తకు తనను తాను సమర్పించుకొనుటను సూచిస్తుంది. 9:22లోని ప్రత్యేకాంశము చూడుము.

పాత లాటీను ప్రతి మరియు కొంతమంది రచయితలు క్లెమెంటు, అలెగ్జాండ్రియా వాడైన ఆరిజిన్, ఐరేనియన్, మరియు తెర్తూలియన్ లియూఐ (విడిచిపెట్టుట) అను పదమును ఉపయోగించియున్నారు. దీని భావము యేసును వేరుపర్చుట, దూరపర్చుట, ఇది చూపుకు రెండవ శతాబ్దకాలమునాటి గ్నాస్టిక్ సిద్ధాంతికుల లక్షణపైన మనుష్యాత్మలోనికి మరియు ప్రత్యేకించబడినదైవాత్మ వలె కనబడుచున్నది. అయితే ఇది అబద్ధ భోదల విషయంలో ఆది సంఘము ఎదుర్కోనిన చావు, బ్రతుకుల పోరాటమును చూపు, పాఠ్యభాగము చేర్పుయైయున్నది.
(బార్త్ ఎర్మాట్ యొక్క ద ఆర్తోడోక్స్ కరప్షన్ ఆఫ్ ద స్క్రిప్చర్ చూడుము).

**యేసుక్రీస్తు శరీరదారియై వచ్చెనను విషయము** ఇది పర్‌ఫెక్ట్ యాక్టీవ్ పార్టిసిపుల్. ఇది ఈ పుస్తకము యోహాను

ఎవరిని ఎదుర్కొను చున్నాడో ఆ అబద్ధ భోదకులకు (గ్నాస్టిక్ సిద్ధాంతికులకు) అవసరమైన వేదాంతపరమైన పరీక్షమైయున్నది. ప్రాథమికంగా చెప్పదగిన విషయమేమనగా యేసు సంపూర్ణ మానవుడును (అన శరీరము, గ్నాస్టిక్ సిద్ధాంతికులు తిరస్కరించునది) మరియు సంపూర్ణ దేవుడునైయున్నాడు. (1:1-14; 2యోహాను 7, యోహాను 1:14; 1తిమో 3:16). ఇక్కడ వర్తమానకాలము యేసు యొక్క మానవ లక్షణము తాత్కాలికమైనది కాదు గానీ స్థిరమైనది. ఇది స్వల్పమైన విషయము కాదు. యేసు నిజముమైన మానవత్వము కలిగిన వాడును, దేవునితో ఉన్నవాడునూయై యున్నాడు.

**4:3 క్రీస్తు విరోధి ఆత్మ** ఈ పదము క్రీస్తును పరిత్యజించువాడుగా ఉపయోగింపబడింది, గానీ అన్యాయముగా యేసు యొక్క స్థానాన్ని ఆక్రమించుకొనుటకు ప్రయత్నించుకొనుటను తెలియజేయుటకు **4:4-6**
**మీరు...వారు...మనము..** ఈ సర్వనామములన్నియు నొక్కి చెప్పబడినవి. ఇక్కడ మూడు గుంపులు ప్రస్తావించబడినవి. నిజమైన విశ్వాసులు (యోహాను, తన చదువరులు) మరియు అబద్ధ విశ్వాసులు (గ్నాస్టిక్ భోదకులు, వారి అనుచరులు) మరియు యోహాను యొక్క సువార్త దళం. ఇదే విధమైన గుంపు (దళం) హెబ్రీ 6 మరియు 10 లో చూడగలము.

**4:4 వారిని జయించిరి** ఇది ఒక పర్ఫెక్ట్ యాక్టీవ్ ఇండికేటివ్. ఇది వేదాంతపరమైన తర్కమునకును, విజయవంతమైన క్రైస్తవ జీవితానికినీ ఉదాహరణముగా కన్పించుచున్నది. వారికినీ, మనకును ఎంతటి అద్భుతమైన ధైర్యపర్చే మాట.

యోహాను పాపముపైనను, సాతాను పైనను విజయం విషయంలో శ్రద్ధ కలిగి ఉన్నాడు. యోహాను ఈ పదము (నికావో) 1యోహాను 6పర్యాయములు (2:13,14; 4:4; 5:4,5), ప్రకటన గ్రంథములో 11పర్యాయములును, సువార్తలో ఒక పర్యాయమును (16:33) ఉపయోగించియున్నాడు. విజయానికి ఈ పదము లూకా ఒక్క పర్యాయమును (లూకా 11:22), పౌలు తన రచనలలో రెండు పర్యాయములను (రోమా 3:4; 12:21) ఉపయోగించియున్నాడు.

**మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటే గొప్పవాడు గనుక** ఇది అంతరంగ మందు నివసించు దైవత్వాన్ని గురించి నొక్కి చెప్పుట. ఇక్కడ ఇది అంతరంగ మందు నివసించు తండ్రికి ఉదాహరణగా కనబడుచున్నది. (యోహాను 14:23; 2కొరి 16:33). క్రొత్తనిబంధన గ్రంథము కూడ (1) అంతరంగ మందు నివసించు కుమారుని (మత్త 28:20; కొలొ 1:27) మరియు (2) అంతరంగ మందు నివసించు పరిశుద్ధాత్మ (రోమా 8:9; 1యోహాను 4:13)ను గురించి నొక్కి చెప్పింది పరిశుద్ధాత్మ మరియు కుమారుడు ఒకదానితో ఒకటి పోలిక కలిగిన వారుగా గుర్తించబడిరి (రోమా 8:9; 2కొరి 3:17; గల 4:6; ఫిలీప్ 1:19; 1పే 1:11) యోహాను 14:15లోని ప్రత్యేకాంశము చూడుము.

"లోకములో ఉన్నవాడు" అను వాక్యభాగము సాతానుకును అతని అనుచరులకును ఉదాహరణగా ఉన్నది. (యోహాను 12:31; 14:30; 16:11; 2కొరి 4:4; ఎఫె 2:2; 1యోహాను 5:19).

1యోహానులో లోకము అనుపదము వ్యతిరేఖ భావముతోనే వాడబడింది (అనగా దేవునికి వ్యతిరేఖముగా కట్టబడి, దేవునికి వ్యతిరేఖంగా పనిచేయుచున్నాది మానవ సమాజము).

**4:5 వారు లోక సంభందులు** ఈ పదము, లోకము దేవునికి వేరుగా దాని అవసరాలు తీర్చుకొనుటకు ప్రయ్నతించే పతనమైన మానవ సమాజానికి ఉదాహరణముగా వాడబడింది (2:15-17). ఇది పతనమైన మానవాళి యొక్క వ్యక్తిగత ఆత్మ దీనికి ఉదాహరణ కయిాను (3:12).

**4:6 దేవుని ఎరిగిన వాడు మన మాట వినును** ఇది ఒక ప్రజంట్ యాక్టీవ్ ఇంపెరటివ్. నిజ విశ్వాసులు వినుట యందు కొనసాగుదురు మరియు అపోస్తలుల సత్యమునకు స్పందించుదురు విశ్వాసులు ప్రసంగీకులను ఉ

పన్యాసకులను వారి వర్తమానమందలి విషయాలను బట్టియు, వారి మాటలు వినువారిని బట్టియు మరియు వారి మాటలకు విధేయత చూపు వారిని బట్టియు గుర్తించుదురు.

**ఇందువలన మనము సత్య స్వరూపమైన ఆత్మయేదో, భ్రమపరచు ఆత్మ యేదో తెలుసుకొనుచున్నాము** ఇది పరిశుద్ధాత్మను మరియు దుర్మాతను (సాతానును) సూచించుచుండవచ్చును (యోహాను 14:17; 15:26; 16:13; 1యోహాను 4:6; 5:7) విశ్వాసులు వర్తమానమునకు ఆధారమును కనుగొన సామర్థ్యము కలిగిన వారుగా ఉండాలి. ఈ వర్తమానముల బహుశా దేవుని నామములోను, దేవుని వార్తాహరుల ద్వారా ఇవ్వబడియుండవచ్చును. ఒకటి యేసుని, ఆయనను పోలిన జీవితమును హెచ్చించవచ్చును లేక మానవుని, ఆధారాలు లేని సిద్ధాంతాలను మరియు వ్యక్తిగత స్వాతంత్రమును ప్రదర్శించవచ్చును.

క్రొత్తనిబంధన గ్రంథములో "ఆత్మ" అనుపదము యొక్క వాడుకను గురించి రాబర్ట్ గర్డిల్ స్టోన్, తన రచనయైన "సినానిమ్స్ ఆఫ్ ద ఓల్డ్ టెస్టమెంట్" లో ఒక మంచి సంభాషణను పొందుపర్చాడు.

1. దురాత్మలు
2. మానవ ఆత్మ

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 4:7-14.**

**7.ప్రియులారా, మనము ఒకనినొకడు ప్రేమింతము; ఏలయనగా ప్రేమ దేవుని మూలముగా కలుగుచున్నది; ప్రేమించు ప్రతివాడును దేవుని మూలముగా పుట్టినవాడై దేవుని ఎరుగును.। 8.దేవుడు ప్రేమాస్వరూపి; ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు.। 9.మనము ఆయన ద్వారా జీవించునట్లు, దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను; దీనివలన దేవుడు మనయందుంచిన ప్రేమ ప్రత్యక్షపరచబడెను.। 10.మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారని పంపెను; ఇందులో ప్రేమయున్నది.। 11.ప్రియులారా, దేవుడు మనలను ఈలాగు ప్రేమింపగా మనమొకనినొకడు ప్రేమింపబద్ధులమై యున్నాము.। 12.ఏ మానవుడును దేవుని ఎప్పుడును చూచియుండలేదు; మనమొకనినొకడు ప్రేమించిన యెడల దేవుడు మనయందు నిలిచియుండును; ఆయన ప్రేమ మనయందు సంపూర్ణమగును.। 13.దీనివలన మనము ఆయనయందు నిలిచియున్నామనియు ఆయన మన యందున్నాడనియు తెలిసికొనుచున్నాము; ఏలయనగా ఆయన మనకు తన ఆత్మతో పాలు దయచేసియున్నాడు.। 14.మరియు తండ్రి తన కుమారుని లోకరక్షకుడుగా ఉండుటకు పంపియుండుట మేము చూచి, సాక్ష్యమిచ్చుచున్నాము.**

**4:7 మనము ఒకనినొకడు ప్రేమింతము** ఇది ఒక ప్రజంట్ యాక్టీవ్ సబ్జంక్టీవ్. జీవన విధానములో ప్రతి దినము ప్రేమించుట అనునది విశ్వాసులందరి సాధారణ లక్షణము. (1కొరి 13; గల 5:22). ఇది యోహాను రచనలలో తరచుగా ప్రస్తావించబడిన అంశమును, నీతి సంభందమైన పరీక్ష యొక్క సారాంశము (యోహాను 13:34; 15:12,17; 1యోహాను 2:7-11; 3:11,23; 2యోహాను 5). ఈ చేదర్థక ప్రయోగము (సబ్జంక్టీవ్ మూడ్) అనిశ్చయత్వమును తెలియచేయుచున్నది.

**ప్రేమ దేవుని మూలముగా కలుగుచున్నది** ప్రేమ దేవుని మూలముగా కలుగుచున్నది. మానవ దయ, కరుణ, మనోవికారము వలన కాదు. (వ.16) ప్రాథమికంగా ఇది మనోవికారము వలన కాదు గానీ ఉద్దేశ్యపూర్వకమైన కార్యము. (వ.10; యోహాను 3:16).

**ప్రేమించు ప్రతివాడును దేవుని మూలముగా పుట్టినవాడై దేవునిని ఎరుగును** ఈ క్రియాకాలములు పర్ఫెక్ట్

పాసీవ్ మరియు పర్ ఫెక్ట్ యాక్టీవ్ ఇండికేటివ్స్ విశ్వాసిగా మారుట అనువాటికి యోహానుకు ప్రియమైన పదములు భౌతికమైన జన్మకు సంభందించినవి.(2:29; 3:9; 5:1; 4:18; యోహాను 3:3,7,31; 19:11). యెరుగుట అనుపదము కొనసాగుచున్న, సన్నిహిత సహవాసమును తెలియజేయు హెబ్రీ భావాన్ని వ్యక్తపర్చుచున్నది. (ఆది 4:1; యిర్మి 1:5). ఇది 1యోహానులో పదేపదే వాడబడిన పదము సుమారు 77 పర్యాయములు ఉపయోగించబడింది.

**4:8 దేవుడు ప్రేమస్వరూపి ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు** జీవన విధానములో ప్రేమ కలిగి జీవించుట దేవుని యెరుగుటకైన నిజమైన పరీక్ష. యోహాను యొక్క లోతైన భావముతో కూడిన చిన్న మాటలతో ఇది ఒకటి. దేవుడు ప్రేమ అనునది దేవుడు వెలుగు అనుదానికి సరిపడుతుంది. (1:5) మరియు దేవుడు అనుదానికినీ సరిపడుతుంది. (యోహాను 4:24). ''దేవుని ప్రేమ''కు ''దేవుని ఉగ్రత''కు భేదము చూపుటకు ఒకే ఒక్క మార్గము ద్వితీ 5:9ని 5:10 మరియు 7:9తో పోల్చుటయే.

**4:9 తీని వలన దేవుడు మన యందుంచిన ప్రేమ ప్రత్యక్షపర్చబడెను** ఇది ఒక ఆరోయిస్ట్ పాసివ్ ఇండికేటివ్.(యోహాను 3:16; 2కొరి 9:15; రోమా 8:32) మన స్థానములో మరణించుటకు తన ఏకైక కుమారుని పంపుట ద్వారా దేవుడు మనలను ప్రేమించుచున్నాడను విషయాన్ని స్పష్టముగా చూపించాడు. ప్రేమ అనునది ఒక అనుభవము కాదు, ఇది ఒక కార్యము విశ్వాసులు దీనిని వారి అనుదిన జీవితంలో కలిగియుండుటకు ప్రయత్నించాలి. (1యోహాను 3:16) దేవుని ఎరుగుటయనగా ఆయన ప్రేమించునట్లు ప్రేమించుటయే.

**దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను** ఇది ఒక పర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్. క్రీస్తు యొక్క మానవావతారము మరియు దాని ఫలితము నిలుచును. దేవుని వలన కలుగు బహుమానములన్నియు క్రీస్తు ద్వారానే కలుగును.

''అద్వితీయ కుమారుడు'' అనునది ''మోనోజీనోస్'' దీని భావము ప్రత్యేకమైన, ఒకే ఒక్కటైన స్త్రీ పురుషసంపర్కము వలన జన్మించనిదియైన కన్య గర్భమున జన్మించుట దేవునికి గానీ, మరియకు గానీ సంపర్కము వలననైనది కాదు. యేసును ఉదాహరిస్తూ అనేక పర్యాయాలు యోహాను ఈ పదాన్ని ఉపయోగించాడు (యోహాను 1:14,18; 3:16,18; 1యోహాను 4:9) 3:16లోని సూచన చూడుము. యేసు దేవుని ఒకే **మనము దేవుని ప్రేమించితిమని కాదు** క్రొత్తనిబంధన గ్రంథము ప్రపంచ మతాలతో ఒక ప్రత్యేకమైనది. వ్యత్యాసముగా మతము అనునది మానవుడు దేవుని వెదుకునదిగా ఉన్నది, అయితే క్రైస్తవ్యము దేవుడు పతనమైన మానవుని వెదకునదిగా ఉన్నది.అద్భుతమైన సత్యమేదనగా మన కొఱకైన దేవుని ప్రేమ, దేవుని కొరకైన మన ప్రేమ కాదు. ఆయన మనలను మన పాపములతోను, స్వచిత్తముతోను, తిరుగుబాటు తోను, గర్వముతోను కోరుకొనెను. క్రైస్తవ్యము యొక్క మహిమగల సత్యమేదనగా దేవుడు పతనమైన మానవాళిని ప్రేమించుచున్నాడు. మరియు వారిలో మార్పును ప్రారంభించి ఆ మార్పును కొనసాగించి సంభందమును కలిగియున్నాడు.

**మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను** 2:2లో ఉన్న సమాచారాన్ని చూడుము.

**4:11 అయితే** ఇది ఒక మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము. అనగా రచయిత ఉద్దేశ్యం ప్రకారము సత్యమై యుండవచ్చును లేక రచనా సౌలభ్యము నిమిత్తము ఉపయోగించియుండవచ్చును. దేవుడు మనలను ప్రేమించియున్నాడు.(రోమా 8:31).

**దేవుడు మనలను ప్రేమించియున్నాడు** ఇది యోహాను 3:16ను అర్ధము చేసుకొనినట్లు అర్ధము చేసుకొనవలెను.

**మనము కూడ ఒకనినొకడు ప్రేమింపబద్దులమై యున్నాము** ఆయన మనలను ప్రేమించియున్నందున మనమొకనినొకడు ప్రేమింపవలెను. (2:6; 3:16; 4:1). ఆవశ్యకతను గురించి చెప్పు ఈ మాటలే భంగము కల్గించు క్రియలను మరియు అబద్ధ భోదకుల ప్రవర్తనను ప్రతిబింభచేసింది.

**4:12 ఏ మానవుడును ఎప్పుడును దేవుని చూచియుండలేదు** ఇది ఒక పర్ఫెక్ట్ మిడిల్ (డిపోనెంట్)

ఇండికేటివ్. ఈ మాట ఒక వ్యక్తిని లేక ఒక వస్తువును రెప్పవేయకుండా, అతశయంగా చూచుటను గూర్చి చెప్పుచున్నది. (నిర్గ 30:20-23; యోహాను 1:18; 5:37; 6:46; 1తిమో 6:16). గ్నాస్టిక్ భోదకులు, తూర్పు ప్రాంతపు మిస్టరీ రిలిజయన్స్ వలన ప్రభావితులై దేవుని నుండి, దేవుని కొరకైన దర్శనాలను ఎదురుచూచియుండ వచ్చును. తండ్రిని సంపూర్ణంగా బయలుపర్చుటకు యేసు వచ్చియున్నాడు. యేసును పరీక్షగా చూచుట ద్వారా తండ్రిని చూడవచ్చును.

**యెడల** ఇది ఒక మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. దీని భావము బలమైన కార్యము.

**దేవుడు మనయందు నిలిచియుండును** 2:10లోని "నిలిచియుండుట"చూడుము.

**ఆయన ప్రేమ మనయందు సంపూర్ణమగును** ఇది ఒక పెరిఫ్రేజిక్ పెర్ఫెక్ట్ పాసివ్ పార్టిసిపుల్. ప్రేమించు క్రైస్తవులు నిలిచియుండటకు, దేవునియందు సంపూర్ణము చేయబడిన ప్రేమకు ఋజువు.

**4:13 ఆయన మనకు తన ఆత్మలో పాలు దయచేసియున్నాడు** ఇది ఒక పర్ఫెక్ట్ యాక్టీవ్ ఇండికేటివ్. అంతరగమందు నిలిచియుండు ఆత్మ మరియు రూపాంతరము కలిగించు తన ప్రభావము నిశ్చయతకు ఋజువు. (రోమా 8:16) వ.13 ఆత్మకు క్రియా రూపకమగు సాక్ష్యమును, వ.14 అపోస్తలుల సాక్ష్యమునకు అకర్మక సాక్ష్యమునైయున్నది. వ.13,14 వ.లలో త్రిత్వములోని మూడు వ్యక్తిత్వములు స్పష్టముగా ప్రత్యక్షమయ్యెను. ప్రత్యేకాంశము చూడుము 14:26.

**4:14 మేము చూచి సాక్ష్యమిచ్చుచున్నాము** పర్ ఫెక్ట్ మిడిల్ (డిపోనెంట్) ఇండికేటివ్ క్రియలు ప్రజంట్ యాక్టీవ్ ఇండికేటివ్ క్రియలతో కలిసియున్నవి, 1:1-3 వలె యేసు వ్యక్తిత్వమును గూర్చి యోహాను సాక్ష్యమును గూర్చి ఇది మాట్లాడుచున్నది. ఇక్కడ చూచుట అను మాటకు వాడబడిన గ్రీకు పదమే 12లో వాడబడింది. దీని భావము అతిశయముగా రెప్పవేయకుండా పరిశీలనగా చూచుట. 1:8లోని యేసుని గూర్చి సాక్ష్యము, ప్రత్యేకాంశము చూడుము.

**తండ్రి తన కుమారుని పంపెను** ఇది ఒక పర్ఫెక్ట్ యాక్టీవ్ ఇండికేటివ్. తండ్రియైన దేవుడు కుమారుడైన దేవునిని పంపెనను సత్యము గ్నాస్టిక్ సిద్ధాంతికుల ఆత్మ శరీరము (మంచి, చెడు)లకు మధ్యనున్న ద్వైత సిద్ధాంతాన్ని ఖండించింది. యేసు నిజముగా దైవము పాపముతో నిండియున్న చెడు ప్రపంచానికి దానిని, మనలను శాపము నుండి విడిపించు నిమిత్తము పంపియున్నాడు. (రోమా 8:18-25; ఆది 3).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 4:15-21.**

**15.యేసు దేవుని కుమారుడని యెవడు ఒప్పుకొనునో, వానిలో దేవుడు నిలిచియున్నాడు, వాడు దేవునియందున్నాడు.। 16.మనయెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగినవారమై దాని నమ్ముకొనియున్నాము; దేవుడు ప్రేమస్వరూపియై యున్నాడు; ప్రేమయందు నిలిచియుండువాడు దేవునియందు నిలిచియున్నాడు, దేవుడు వానియందు నిలిచియున్నాడు.। 17.తీర్పుదినమందు మనకు ధైర్యము కలుగునట్లు దీనివలన ప్రేమ మనలో పరిపూర్ణము చేయబడి యున్నది; ఏలయనగా ఆయన ఎట్టివాడైయున్నాడో మనము కూడ ఈ లోకములో అట్టివారమైయున్నాము.। 18.ప్రేమలో భయముండదు; అంతేకాదు; పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్లగొట్టును; భయము దండనతో కూడినది; భయపడువాడు ప్రేమయందు పరిపూర్ణము చేయబడినవాడు కాడు.। 19.ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము.। 20.ఎవడైనను-నేను దేవుని ప్రేమించుచున్నానని చెప్పి, తన సహోదరుని ద్వేషించినయెడల అతడు అబద్ధికుడగును; తాను చూచిన తన సహోదరుని ప్రేమింపనివాడు తాను చూడని దేవుని ప్రేమింపవలెడు.। 21.దేవుని ప్రేమించువాడు తన సహోదరుని కూడ ప్రేమింపవలెనను ఆజ్ఞను మనమాయనవలన పొందియున్నాము.**

**4:15 యేసు దేవుని కుమారుడని యెవడు ఒప్పుకొనునో** ఇది ఒక ఆరోయిస్ట్ యాక్టివ్ సబ్జంక్టీవ్. "ఒప్పుకోలు"

వ.2 చూడుము. నిజక్రైస్తవుని యొక్క మూడు పరీక్షలలో ఒకటి యేసు యొక్క వ్యక్తిత్వము మరియు పరిచర్య యొక్క వేదాంత సత్యమును గూర్చినదే. (2:22,23; 4:1-6; 5:1,5). ఇది 1యోహానులోను, యాకోబులోను ప్రేమ, విధేయతో కూడిన జీవిత విధానానికి సరిపోల్చబడింది.
క్రైస్తవ్యము అనునది వ్యక్తిత్వము, సత్యముల సముదాయము మరియు ఒక జీవిత విధానము సి,లోని కాలానుగుణ ఆలోచనలను చూడుము.

"ఎవరైనను" (ఎవరైతే) అను సార్వత్రిక పదము ఎవరైననూ మరియు ప్రతి ఒక్కరూ ఆయన యొద్దకు రావచ్చును అనెడి గొప్ప ఆహ్వానము. మానవులందరు ఆయన స్వరూపములో సృష్టించబడిరి. (ఆది 1:26,27; 5:3; 9:6) ఆది 3:15లో మానవులందరికి దేవుడు విమోచన వాగ్ధానము చేసియున్నాడు. ఆయన అబ్రహామును పిలుచుట మానవాళినంతటిని చేరుటకైయున్నది (ఆది 12:3; నిర్గ 19:5) యేసు మరణము "పాపము" సమస్యన పరిష్కారించింది (యోహాను 3:16) నిబంధన సంభందమైన భాద్యతలైన మారుమనస్సు, విశ్వాసము, విధేయత, పరిచర్య మరియు స్థిరత్వము కలిగి దేవుని పిలుపుకు స్పందించిన యెడల ప్రతి ఒక్కరు రక్షింపబడుదురు. అందరికొఱకైన దేవుని పిలుపు వచ్చియున్నది.(యెష 55).

**వాడు అబద్ధికుడు** యోహాను అనేక మంది విశ్వాసులను అబద్ధికులని సంభోదించాడు (2:4,22; 4:20) అబద్ధ సత్యములను భోదించువారు దేవుని అబద్ధికునిగా చేయుచున్నారను విషయాన్ని కూడా యోహాను చెప్పుచున్నాడు. మానవులకు ఉన్నది.

నిలిచియుండుట యనునది నిబంధనకు ఆవశ్యకమును, అద్భుతమైన వాగ్దానమునై యున్నది. ప్రపంచాన్ని సృష్టించిన సృష్టికర్త, ఇశ్రాయేలీయుల పరిశుద్ధుడు, పతనమైన మానవాళి యందు నివసించుటను ఒకసారి ఊహించుకొనండి (యోహాను 14:23) "నిలిచియుండుట" ప్రత్యేకాంశమును చూడుము 2:10.
**4:16 మనమెరిగిన వారమై నమ్ముకొని యున్నాము.** ఈ క్రియాకాలములు రెండునూ పర్ఫెక్ట్ యాక్టీవ్ ఇండికేటివ్స్.విశ్వాసులకు దేవునితో సంభందమునకు ఆధారము ఉనికి కలిగియున్న పరిస్థితులు కాదు విశ్వాసుల కొరకైన క్రీస్తునందలి దేవుని ప్రేమను గూర్చిన నిశ్చయతను గూర్చిన నమ్మకము.

**మన యెడల దేవునికి ఉన్న** ఇది ఒక ప్రజంట్ యాక్టీవ్ ఇండికేటివ్. ఇది దేవుని నిత్యమైన ప్రేమను వ్యక్తపర్చుచున్నది.

**దేవుడు ప్రేమయై యున్నాడు** ఈ ప్రాముఖ్యమైన సత్యము మరలా చెప్పబడింది. (వ.8)
**చర్చించుకోను ప్రశ్నలు:-**

ఇది ధ్యానించుటకు నడిపే వ్యాఖ్యానము దానర్ధము బైబిలును మీ స్వంతం అర్ధముచేసు కోవడములో దానిని మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనము కలిగియున్న వెలుగులో నడవవలెను మీరు, బైబిలు, పరిశుద్ధాత్మడు అర్ధము చేసుకొవడములో ప్రాముఖ్యమైనవారు. మీరు దీనిని వాఖ్యానకర్తకు ముడి పెట్టకూడదు.

**ఈ సంభాషణ ప్రశ్నలు ఈ పుస్తకపు ఈ విభాగములో పెద్ద విషయముల ద్వారా అలోచించుటకు సహాయపడేందుకు సహకరించును.**
అవి అలోచనను పట్టించేవి ఖచితముగా కాదు.

1. నిజమైన క్రైస్తవ్యము యొక్క మూడు ముఖ్య పరీక్షలను వ్రాయుము.

2. ఎవరు నిజంగా దేవుని గురించి మాట్లాడుచున్నారను విషయం ఏవిధంగా తెలుసుకొనగలము.
3. సత్యమునకైన రెండు ఆధారములను వ్రాయుము.
4. లోక రక్షకుని ప్రాముఖ్యత ఏమిటి?
5. అబద్ధికులను బయల్పర్చు కొన్ని క్రియలను వ్రాయము.

# I యోహాను - 5

ఆధునిక అనువాదముల వాక్య విభజన

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి |
|---|---|---|---|---|
| విశ్వాసము లోకమును జయించిన విజయమే<br>5:1-5 | విశ్వాసము ద్వారా విధేయత<br>4:20-5:5 | విజయవంతమైన విశ్వాసము<br>5:1-5 | లోకము పై మన విజయము<br>5:1-5 | విశ్వాసమునకు మూలం<br>5:5-13 |
| కుమారుని గూర్చిన సాక్ష్యము<br>5:6-12 | దేవుని సాక్ష్యము యొక్క నిశ్చయత<br>5:6-13 | 5:6-12 | యేసుక్రీస్తును గూర్చిన సాక్ష్యము<br>5:6-12 | |
| నిత్యజీవమును గూర్చిన జ్ఞానము<br>5:13-15 | | ముగింపు<br>5:13 | నిత్యజీవము<br>5:13-15 | |
| 5:16-17 | ధైర్యము మరియు ప్రార్ధనలో కనికరము<br>5:14-17 | 5:14-17 | 5:16-17 | పాపుల కొరకు ప్రార్థన<br>5:14-17 |
| | సత్యమును తెలుసుకొనుట అసత్యమును తృణీకరించుట<br>5:18-21 | 5:18-20<br>5:21 | 5:18 | పత్రిక యొక్క సారాంశము<br>5:18-21 |

**పఠనా చక్రము మూడు (పే.3 చూడుము)**

పేరాగ్రాఫ్ పరిదిలో అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుట.

ఇది అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైబిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు.

ఒకే పర్యాయములో అధ్యాయము మొత్తము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను ఐదు ఆధునిక తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగాలుగా విభజంచుట తెలుసుకొనుటకు ఆధారమైయున్నది. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నాది.

1. పేరాగ్రాఫ్ ఒకటి
2. పేరాగ్రాఫ రెండు
3. పేరాగ్రాఫ్ మూడు
4. మొదలగునవి

**పదము వాక్యధ్యానము**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 5:1-4.**

**1.యేసే క్రీస్తయి యున్నాడని నమ్ము ప్రతివాడును దేవునిమూలముగా పుట్టియున్నాడు. పుట్టించిన వానిని ప్రేమించును.। 2.మనము దేవుని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చువారమైతిమా దేవుని పిల్లలను ప్రేమించుచున్నామని దానివలననే యెరుగుదుము.। 3.మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు.। 4.దేవుని మూలముగా పుట్టినవారందరును లోకమును జయించుదురు; లోకమును జయించిన విజయము మన విశ్వాసమే.**

**5:1 "ప్రతి వాడును "** (పర్యాయములు) పాస్ అన్నపదము 1 యోహానులో తరుచుగా వాడబడింది (1 యోహాను 2ం29; 3:3,4,6

(రెండు సార్లు)9,10; 4:7; 5:1 యోహాను యొక్క నలుపు లేక తెలుపు వేదాంత వర్గములనుండి ఎవరును తప్పించబడలేదు. యేసుక్రీస్తును అంగీకరించమని దేవుడిచ్చే సార్వత్రిక ఆహ్వానము (యోహాను 1:12; 3:16; 1తిమో 2:4; 2పేతు 3:9). ఇది రోమా 10:9-13లోని పౌలు యొక్క గొప్ప ఆహ్వానము.

**"నమ్ముట"** ఇది ఒక ప్రజంట్ యాక్టివ్ పార్టిసిపుల్. ఇది గ్రీకు పదమైన (నామవాచకం-పిస్టిస్; క్రియ-పిస్టియో) ఇది "విశ్వాసము" "నమ్మకము" లేక "నమ్ముట" అని అనువదించబడుతుంది. అయినప్పటికినీ 1యోహాను మరియు కాపరి ప్రతికలు (12. తిమోతి మరియు తీతుక) వేదాంత వర్తమానముల బావనతో వాడబడినవి (యూదా 3,20) సువార్తలలోనూ మరియు పౌలు రచనలలోనూ వ్యక్తిగత నమ్మకము మరియు సమర్పణ కొరకు వాడబడినది. సువార్త 1యోహాను మరియు యాకొబు స్పష్టంచేసినట్టుగా, విశ్వసించుటకు సత్యమును నమ్మకముతో ఆదారపడుటకు వ్యక్తియైయున్నది. మరియు జీవించుటకు, పరిచర్యలుకైన జీవితమైయున్నది.

**ఎన్.ఎ.ఎస్.బి " ఆయన మూలముగా పుట్టిన వానిని ప్రేమించును"**

**ఎన్.కె.జె.వి " ఆయన కనిన వానిని ప్రేమించును"**

**ఎన్.ఆర్.ఎస్.వి "తల్లిదండ్రులు బిడ్డను ప్రేమించినట్టుగా ప్రేమించును"**

**టి.ఇ.వి "తండ్రి బిడ్డను ప్రేమించినట్టు ప్రేమించును"**

**ఎన్.జె.బి "తండ్రి కుమారుని ప్రేమించినట్టు ప్రేమించును"**

ఈ వాక్యభాగము యేసుని ప్రేమించుడి అను దానిని సూచించును ఎందుకనగా (1) ఏకవచనము; (2) అరిస్ట్క్రియాకాలము; మరియు (3) తప్పుడు భోదకులు యేసుని సిద్ధాంతపరంగా వేరు చేయప్రయత్నించారు. ఇది తరచుగా పునరావృతమయ్యే క్రైస్తవులు. ఒకరి పట్ల ఒకరు కలిగియుండు అంశముతో సంభందము కలిగియుండవచ్చు.

**5:2** ఈ వచనము 3.వతో కూడ 1యోహానులోని ముఖ్యఅంశములలో ఒకదానిని పునరావృతం చేస్తుంది. ప్రేమ, దేవుని ప్రేమ అనేది నిరంతరము కొనసాగే ప్రేమను (2:7-11, 4:7-21) మరియు విధేయతను (2:3-6) వ్యక్తపర్చుచున్నది. నిజవిశ్వాసులకు ఋజువులను గమనించండి. (1) దేవుని ప్రేమించును; (2) దేవుని కుమారుని ప్రేమించును (1.వ); (3) దేవుని బిడ్డలను ప్రేమించును (2.వ); (4) విధేయత చూపును(2,3వ); మరియు (5) జయించును (4-5వ).

**5:3 "ఆయన ఆజ్ఞలనుగైకొనుటయే దేవుని ప్రేమించుట"** ప్రేమ కేవలము మానసిక భావన మాత్రమే కాదుగాని దేవుని విషయలలోను ,మానవుల విషయంలోను కార్యం క్రియ పూర్వకమైనది, అది దేవుని వైపునుండి ఆరంభించుట మరియు కొనసాగించుట. విధేయత ప్రాముఖ్యమైనది (యోహాను 14ం15,21,23; 15:10; 2యోహాను 6). ఆయన ఆజ్ఞలు భారమైనవి. యేసు ఇచ్చిన క్రొత్త ఆజ్ఞ భాద్యతలతో కూడియున్నది.(మత్త 11:29-30)లో యూదులు ధర్మశాస్త్రానికి "కాడి"ని ఉపయోగించారు. అని దేవునితో మనకు గల సంభందము నుండి వచ్చిన

వేగాని ఆ సంభందమునకు ఆదారమును రూపించలేదు. ఇది దేవుని కృపమీద ఆదారపడిఉన్నది గానీ మానవ క్రియల మీద ఆదారపడిలేదు (ఎఫే 2:8,9,10). యేసు భోదలు నిబందనలు లేని వారికిని (యాంటినోమియన్) విస్తారమైన నియనిబందనలు కలిగిన (లీగలిష్ట్) తప్పు భోదకులకు భిన్నముగా ఉన్నవి. నేను దేవుని పిల్లలకు సేవచేయుట **వ.1 లో వలె** గ్రీకులో (పాస్) ''అందరూ'' అనేది ప్రాముఖ్యతను తెలుపుటకు వాడబడింది ఇక్కడ వాడబడిన నపుంసక లింగము ఏదైనను అని తర్జుమా చేయబడింది. ఆ ద్వితీయ అననది ఏరొఫెక్స్‌పాసివ్ పార్టిసిపుల్‌తో ఉండినందున ఆ సందర్భము వ్యక్తిగత ఆలోచనకోరుతుంది. యేసుక్రీస్తు నందు విశ్వాసముంచువాడు, దేవుని వలన పుట్టినవాడై లోకమును జయించును (4:4; 2:13,14).

**''లోకమును జయించుందురు''** ఇది లోకమును భూతకాలపు కర్మార్ధక సూచకము యేసు లోకమును ఇప్పటికే జయించెను (యోహాను 16ం33) విశ్వాసులు యేసుతో కలిసియుండుటవలన, లోకమును జయించుటకు శక్తిని కలిగియున్నారు. ''లోకము'' అన్నపదము ''మానవ సమాజము దేవునికి వేరుగా వ్యవస్థీకరించబడి పనిచేస్తుంది'' స్వతంత్ర్యం అన్న భావన మానవపతనము మరియు తిరుగుబాటుమైయున్నది.

**''విజయము''**, (నికోస్) ఇది ''జయించెను'' అను క్రియాపదము యొక్క నామవాచకము 4వ,లోనూ ఈ పదము అవోరిస్ట్ యొక్క మూలము వాడబడింది 5వ.లో నికోస్ మరియొక రూపము వాడబడింది. విశ్వాసులు జయించినవారు మరియు క్రీస్తు విజయంతో లోకమును జయించుదురు ''నైక్'' అన్న పదము టెన్నిస్ ఘూస్‌ను తయారుచేయువారు ప్రాముఖ్యము వాడుచున్నారు నైక్ అనేది విజయదేవత కొరకై గ్రీకు పదము.

**''మన విశ్వాసమే''** ఈ నామవాచకము యోహాను రచనలలో ''విశ్వాసము'' (పిస్టిస్) మొదటి పర్యాయము వాడబడినది. యోహాను, ''సిద్ధాంతము'' దైనందిక క్రీస్తువంటితనమును ఆధికంగా వక్కానిస్తున్నాడు. (పిస్టియో) అన్నక్రియ యోహానుచే విరివిగా వాడబడినది. మన విశ్వాసము విజయము తీసుకొనివచ్చును, ఎందుకనగా (1)ఇది యేసుని విజయంతో ముడిపడిఉంది; (2) దేవునితో మన నూతన సంబంధముతో ముడిపడి ఉంది; మరియు (3) ఆంతరంగమున వశించు పరిశుద్ధాత్మతో ముడిపడిఉంది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 5:5-12.**

**5.యేసు దేవుని కుమారుడని నమ్మువాడు తప్పలోకమును జయించువాడు మరి ఎవడు? । 6.నీళ్ల ద్వారాను రక్తముద్వారాను వచ్చిన వాడు ఈయనే, అనగా యేసుక్రీస్తే. ఈయన నీళ్లతో మాత్రమేగాక నీళ్లతోను రక్తముతోను వచ్చెను. ఆత్మ సత్యము గనుక సాక్ష్యమిచ్చువాడు ఆత్మయే. । 7,8.సాక్ష్యమిచ్చువారు ముగ్గురు, అనగా ఆత్మయు, నీళ్లును, రక్తమును, ఈ ముగ్గురు ఏకీభవించియున్నారు. । 9.మనము మనుష్యుల సాక్ష్యము అంగీకరించుచున్నాము గదా! దేవుని సాక్ష్యము మరి బలమైనది. దేవుని సాక్ష్యము ఆయన తన కుమారుని గూర్చి యిచ్చినదే.। 10.దేవుని కుమారునియందు విశ్వాసముంచువాడు తనలోనే యీ సాక్ష్యము కలిగియున్నాడు; దేవుని నమ్మనివాడు ఆయన తన కుమారుని గూర్చి యిచ్చిన సాక్ష్యమును నమ్మలేదు గనుక అతడు దేవుని అబద్ధికునిగా చేసినవాడే.। 11.ఆ సాక్ష్యమేమనగా - దేవుడు మనకు నిత్యజీవమును దయచేసెను; ఈ జీవము ఆయన కుమారునియందున్నది.। 12.దేవుని కుమారుని అంగీకరించువాడు జీవముగలవాడు; దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవములేనివాడే.**

**5:5** ఈ వచనము మన విశ్వాసము యొక్క తెలియజేస్తుంది 4.వ. ప్రస్తావించబడినది. మన విజయము సంపూర్ణ మానవుడు మరియు సంపూర్ణ దేవుడైన మన విశ్వాసము ఒప్పుకొలు (4:1-6) విశ్వాసులు యేసుని (1) మెస్సియా (1.వ); (2) దేవుని బిడ్డ (1.వ); (3) దేవుని కుమారుడని (5,10వ); మరియు (4) జీవము (1:2; 5:20)గా గుర్తించాలి.

**5:6 ''వచ్చినవాడు ఈయనే''** ఇది అవోరిస్ట్ యాక్టివ్ పార్టిసిపుల్. ఇది క్రీస్తు అవతారమును వక్కానిస్తుంది (యేసు, మానవుడు మరియు దేవుడు) ఈ వచనము తప్పుడు భోదకులు తృణీకరించు క్రీస్తు యొక్క త్యాగపూరిత

మరణమున  కూడా వక్కానిస్తుంది.
**"నీళ్ళ ద్వారాను రక్తముద్వారాను"** నీళ్ళు యేసు యొక్క భౌతిక జన్మమును సూచిస్తుంది (యోహాను 3:1-9) మరియు "రక్తము" ఆయన భౌతిక మరణమును సూచిస్తుంది. గ్నాస్టిక్ తప్పుడు భోదకులు యేసుని మానవత్వమును తృణీకరించు సందర్భములో. ఈ వచనము వారి తప్పుడు భోదకు సరిఅయిన జవాబు. తప్పుడు భోదకులకు సంబందించిన వేరోక ఆలోచన "నీరు" యేసు బాప్తిస్మమును సూచిస్తుంది వారు "క్రీస్తు ఆత్మ" యేసుని       బాప్తిస్మ సమయమున (నీరు) యేసు పైకి వచ్చి, క్రీస్తు సిలువ మీద మరణించిన (రక్తము) సమయము విడిచిన పెట్టిందని వారు దృడపర్చుదురు.
**"సాక్ష్యమిచ్చువాడు ఆత్మయే"** పరిశుద్ధాత్మ పాత్ర సువార్తను ప్రత్యక్షపర్చుటయే, త్రిత్వములో బాగమైన ఆత్మ పాపమును ఒప్పింపచేసి క్రీస్తుయొద్దకు నడిపించి, క్రీస్తులోనికి బాప్తిస్మమును ఇచ్చి, విశ్వాసిలో క్రీస్తును రూపిస్తుంది (యోహాను 16:7-15).
**"ఆత్మ సత్యస్వరూపి"** (యోహాను 14ం17; 15:26; 16:13; 1యోహాను 4:6)
5:7 6,7 మరియు 8వ.వచనం ఆరంభము మరయు ముగింపును గూర్చి ఇంగ్లీషు అనువాదములో అయోమయం ఉంది  7వ.భాగములో "ఆకాశములో, తండ్రి, వాక్యము మరియు పరిశుద్ధాత్మ, ఈముడును ఒక్కటే అని ఉన్న అలెగ్జాండ్రినస్ (ఎ) వాటికనస్ (బి) లేక సినాటికస్ (ఎన్) లేక బైజాంటైన్ ప్రతులలో కూడా. ఇది తరుపరి మినిస్క్యుల్ ప్రతులలో కనిపిస్తుంది.(1)ms 61,16వ శతాబ్దములోని కాలమునకు చెందినది (2)ms 88,12వ శతాబ్దము కాలమునకు చెందినది, ఇది ఫుట్నోట్ వేరోకరి ద్వారా వ్రాయబడిది. (3)ms 629,14లేక15 శతాబ్దపు కాలమునాటిది (4)ms 635, ఇది 11వ శతాబ్దము నాటిది.వేరోకరి ద్వారా ఇది ఫుట్నోట్లో వ్రాయబడింది.త్రిత్వముని గూర్చినచర్చలలో ఈ వచనము సంఘ పితురుల వలన వ్రాయబడలేదు.లాటిన్ ప్రతుల కుటుంబము (సిక్స్టోక్లెమింటిన్)లో తప్ప మరి ఏ ప్రాచీన ప్రతిలోను ఇది వ్రాయబడలేదు. ప్రాచీన లాటీన్లో గానీ జెరోమ్ వలేట్లోగాని వ్రాయబడలేదు.క్రీ.శే. 385లో మరణించిన లాటీన్ హెరిటిక్ ప్రెస్కిలియన్ యొక్క ఒప్పందన మొదటిగా వ్రాయబడింది.
బైబిల్గ్రంథము "త్రిత్వము" అన్న పదమును ఉపయోగించినప్పటికి బైబిల్ గ్రంథము దైవత్వము యొక్క ముగ్గురు వ్యక్తులగురించి అనేక వాక్యభాగములు మాట్లాడుచున్నవి.

1. యేసు బాప్తిస్మములో (మత్తయి 3:16-17)
2. గొప్ప ఆజ్ఞ (మత్తయి 28:19)
3. ఆత్మను పంపుట (యోహాను 14:26)
4. పేతురు యొక్క పెంతుకొస్తు వర్తమానము (అపో.2:33-34)
5. శరీరము మరియు ఆత్మ గూర్చిన పౌలు భోద (రోమా 8:7-10)
6. ఆత్మీయ వరములను గూర్చిన పౌలు భోద (1కొరి 12:4-6)
7. పౌలు యొక్క ప్రయాణపు ప్రణాళికలు (2కొరి 1:21-22)
8. పౌలు ఆశీర్వాదము (2కొరి 13:14)
9. కాలము సంపూర్ణమైనప్పుడు అన్నదాని పైన చర్చ (గల 4:4-6)
10. పౌలు తండ్రికి చేసే ప్రార్ధన స్తుతులు (ఎఫె 1:3-14)
11. అన్యజనులు మొదట దేవునికి దూరంగా ఉండుట పై పౌలు సంభాషణ (ఎఫె 2:18)
12. దేవుని ఏకత్వమును గూర్చి పౌలు భోద (ఎఫె 4:4-6)

13. దేవుని కనికరమును గూర్చి పౌలు భోద (తీతుకు 3:4-6)
14. పేతురు యొక్క పరిచయము (1పేతు 1:2)
బైబిలు సిద్దాంతమైన ఒక దేవుడు (ఏకదేవుడు) ముగ్గురు వ్యక్తులు అను ఆలోచన ఈ వచనం తీసివేయుటను బట్టివచ్చినది కాదు. త్రిత్వమనునది నిజమైనప్పటికిని ఆ మాట బైబిలులో వాడబడలేదు. అనేక బైబిలు వాఖ్యాలు త్రిత్వములోని ముగ్గురు వ్యక్తులు ఒకటిగా కర్తవ్య నిర్వహణ చేయుచున్నారని చెప్పుచున్నవి.క్రీ.శే 5వ శతాబ్దములో ఉత్తర ఆఫ్రికాలోని సంఘపితురులచే ఇది ప్రస్తావించబడింది.ఈ వచనము 1యోహానులోని ప్రేరేపింపబడిన వచనములలోని భాగము కాదు.

**యోహాను 14:26లో త్రిత్వము పైన ప్రత్యేక అంశమును చూడండి.**

**5:8 "ఆత్మీయు నీళ్ళును రక్తమును, ఈ ముగ్గురును ఏకీభవించియున్నారు"** పాతనిబంధనలో ఏదైనా ఒక విషయమును రూఢి పర్చుటకు ఇద్దరు లేక ముగ్గురు సాక్షలు అవసరము. ఇక్కడ, యేసుని చారిత్రత్మక సంఘటన కొరకు, ఆయన సంపూర్ణ మానవత్వమునకు,దైవత్వమునకును సాక్ష్యము ఇవ్వబడింది. ఈ వచనంలో "నీరు" మరియు "రక్తము"తోబాటు "ఆత్మ" కూడా ప్రస్తావించబడింది."నీరు"మరియు"రక్తము"అన్నపదములు 6వలో ప్రస్తావించబడినవి "ఆత్మ" యేసు బాప్తిస్మమును సూచించుచున్నది ఎందుకనగా పావురము దిగివచ్చింది.ఈ మూడిటిలో ఒక్కొక్కదాని యొక్క చారిత్రాత్మక ఉదాహరణలో విభేదమున్నది యేసు యొక్క మానవ లక్షణాలన్న గురించి తప్పుడు భోదకుల తిరస్కారమునకు సంభందించినవైయుండవచ్చును.

**5:9** అయితే ఇది మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము. దీని భావము రచయిత దృష్టికి సత్యము కావచ్చును,లేక రచనా సౌలభ్యము కొరకు ఉపయోగించియుండవచ్చును. యోహాను ఏ సంఘములకు వ్రాయుచున్నాడో ఆ సంఘములు సందిగ్దములో పడియుండవచ్చును. ఎందుకనగా వారు గ్నాస్టిక్ **5:10 "తనలో యీ సాక్ష్యమును కల్గియున్నాడు"** ఈ వాక్యమును రెండు విధములుగా వ్యాఖానించవచ్చు.
1. విశ్వాసులలో అంతరంగములో యుండే కార్యసాదక ఆత్మ (రోమా 8:16) లేక
2. సువార్తసత్యము (ప్రకటన 6:10; 12:17; 19:10)

**ప్రత్యేక అంశం:** యోహాను 1:8లో యేసునకు సాక్ష్యము చూడుము.

**"అబద్దకునిగా చేసినవాడే"** ఇది పర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్. యేసుని తృణీకరించువాడు దేవుని తృణీకరించుచున్నాడు

ఎందుకనగా (12.వ) వారు దేవుని అబద్దకునిగా చేసినవారు.

**"సాక్ష్యమును నమ్మలేదు గనుక"** ఇది మరియొక పర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్ మారు మనస్సు పొందని వారి స్థిరమైన స్థితిని ఇది చూపిస్తుంది.

**5:11-12 "దేవుడు మనకు నిత్యజీవమును దయ చూసియున్నాడు"** ఇది సంపూర్ణ ముందుగానే చేయబడిన కార్యము (యోహాను 3:16) నిత్యజీవము 17ం3లో నిర్వచింపబడింది. కొన్ని సందర్భములలో ఇది యేసుని సూచిస్తుంది (1:2; 5:20)

మరికొన్నింటిలో దేవుని నుండి బహుమానము (2:25; 5:11; యోహాను 10:28) ఇది యేసునందలి విశ్వాసము ద్వారా కలుగుతుంది (5:3; యోహాను 3:16) కుమారుని యందు వ్యక్తిగత విశ్వాసము లేకుండా ఒకడు తండ్రితో సహంసమును కల్గియుండలేదు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 5:13-15.**

**13.దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను.। 14.ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయనను ఆయన మన మనవి ఆలకించుననునదియే.।**

**15.మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మన మెరిగినయెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినంని యెరుగుదుము.।**

**5:13 "మీరు తెలుసుకొనినట్లు"** ఇది ఒక పర్‌ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్. (క్రియాకాలము సంపూర్ణము కానీ వర్తమానకాలంగా తర్జుమా చేయబడింది. ఒకని రక్షణ నిశ్చయత అన్న అంశం 1యోహాను ఉద్దేశ్యమును తెలియజేస్తుంది "తెలుసుకొను" అని అనువడించబడినది. నిశ్చయత అనేది విశ్వాసుల స్వాస్థ్యము అప్పటి స్థానిక పరిస్థితులు మరియు సాంస్కృతిక సందర్భమును బట్టి అక్కడి నిజ విశ్వాసులు నిశ్చయతరు కలిగియుండలేదు. ఇది యోహాను సువార్త ముగింపువలెయుంది (20o31) 1యోహాను (5:13-20) ముగింపు సందర్భము విశ్వాసులు తెలుసుకొవలసిన 7విషయములను కల్గియుంది.

1. విశ్వాసులకు నిత్యజీవముకలదు (13.వ, ఒయిడా, పెర్‌ఫెక్ట్ యాక్టివ్ సబ్‌జంక్టివ్)
2. దేవుడు విశ్వాసుల ప్రార్ధన అలకించును (15.వ, ఒయిడా, పర్‌ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్)
3. దేవుడు విశ్వాసుల ప్రార్ధన జవాబునిచ్చును (15.వ, ఒయిడా, పర్‌ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్)
4. విశ్వాసులు దేవుని నుండి పుట్టినవారు (18.వ, ఒయిడా)
5. విశ్వాసులు దేవునికి చిందినవారు (19.వ, ఒయిడా)
6. మెస్సియా వచ్చెనని విశ్వాసులకు తెలుసు వారికి జ్ఞానము అనుగ్రహించెను. (20వ, ఒయిడా)
7. విశ్వాసులు యేసుని లేక దేవునికి ఎరుగుదురు (20.వ గినొస్కొ ప్రజంట్ యాక్టివ్ ఇండికేటివ్)

**ప్రత్యేక అంశము : నిశ్చయత**

ఎ. క్రైస్తవులు రక్షింపబడిన వారిని తెలుసుకొగలరా (5:13)? 1యోహాను మూడు పరీక్షలను లేక ఋజువులను కల్గియుంది.

1. సిద్ధాంతపరమైనది (నమ్మకం) (1,5,10; 2:18-25; 4:1-6,14-16; 5:11-12)
2. జీవిత విధానం (విధేయత) (2-3వ; 2:3-6; 3:1-10; 5-18)
3. సాంఘికసంభందమైనది (ప్రేమ) (2-3వ; 2:7-11; 3:11-18; 4:7-12,16-21)

బి. నిశ్చయత అనేది వర్గపరమైన విషయంగా మారినది.

1. జాన్ కాల్విన్ నిశ్చయతకు దేవుని ఎన్నికను ఆధారం చేసుకొన్నాడు ఈ లోకమునందు ఈ జీవితానికి మనకు నిశ్చయతలేదు.

2. జాన్ వెస్లీ నిశ్చయతకు మత అనుభవమును ఆధారం చేసుకొనెను.పాపమునకు అతీతంగా మనము జీవించగలము.

3. రోమాన్ కథోలిక్కులు మరియు క్రీస్తు సంఘపు వారు సంఘము యొక్క అధికారమును ఆధారంగా చేసుకొనిరి. ఏ వర్గమునకు

చెందినవారు అనేది ముఖ్య విషయము.

4. చాలా మంది సువార్తికులు దేవుని వాగ్ధానమును నిశ్చయతను ఆధారం చేసుకొనరు. ఇది విశ్వాసి జీవితములోని ఆత్మఫలముతో సంబంధము కల్గియుంది (గల 5:23-23)

సి. నా ఉద్ధేశ్యము ప్రకారము పతనమైన మానవుల యొక్క నిశ్చయత త్రియేక దేవుని యొక్క లక్షణముపై ఆధారపడియుంది.

1. తండ్రియైన దేవుని ప్రేమ

ఎ. యోహాను 3:16; 10:28-29

బి. రోమా 8:31-39
సి. ఎఫె 2:5,8-9
డి. ఫిలి 1:6
ఇ. 1పేతు 1:3-5
ఎఫ్. 1యోహాను 4:7-21

2. కుమారుడైన దేవుని కార్యములు
ఎ. మన పక్షముగా ఆయన మరణము
1. అపో 2:23
2. రోమా 5:6-11
3. 2కొరి 5:21
4. 1యోహాను 2:2; 4:9-10
బి. ప్రధాన యాజకునిగా ప్రార్థన (యోహాను 17:12)
సి. నిరంతర విజ్ఞాపన ప్రార్థన
1. రోమా 8:34
2. హెబ్రీ 7:25
3. 1యోహాను 2:1

3. ఆత్మయైన దేవుని పరిచర్య
ఎ. పిలుపు (యోహాను 6:44,65)
బి. ముద్ర
(1) 2కొరి 1:22; 5:5
(2) ఎఫెసి 1:13-14; 4:3
సి. నిశ్చయత
(1) రోమా 8:16-17
(2) 1యోహాను 5:7-13
డి. మానవులు దేవుని నిబంధన బహుమానమునకు స్పందించాలి (స్పందించాలి మరియు కొనసాగించాలి)
1. విశ్వాసులు పాపమునుండి తిరిగి (మారు మనస్సు) యేసు ద్వారా దేవుని వైపునకు తిరగాలి (విశ్వాసము)
ఎ. మార్కు 1:15
బి. అపో 3:16,19; 20:21
2. విశ్వాసులు క్రీస్తునందు దేవుని బహుమానమును స్వీకరించాలి
ఎ. యోహాను 1:12; 3:16
బి. రోమా 5:1 (10:9-13లోని పోలిక)
సి. ఎఫె 2:5,8-9
3. విశ్వాసులు విశ్వాసంలో నిరంతరము కొనసాగాలి
ఎ. మార్కు 13:3
4. విశ్వాసులు మూడు పరీక్షలను ఎదుర్కొంటారు
ఎ. సిద్ధాంతపరమైనది (1,5,10; 2:18-25; 4:1-6, 14-16)

బి. జీవిత విధానమునకు సంభందించినది (2-3; 2:3-6; 3:1-10)

సి. సాంఘికమైనది (2-3; 2:7-11; 3:11-18; 4:7-12,16-21)

డి. నిశ్చయత అనేది కష్టతరము, ఎందుచేతనంటే

1. తరచు విశ్వాసులు బైబిలులో వాగ్ధానము చేయని కొన్ని అనుభవాలను కోరుకొంటారు.

2. తరచు విశ్వాసులు సువార్తను సరిగా అర్ధము చేసుకొనరు.

3. తరచు విశ్వాసులు స్వచిత్తంగానే పాపములో కొనసాగుదురు (1కొరి 3ం10-15; 9:27; 1తిమో 1:9-20;

2తిమో 4:10; 2పేతు 1:8-11)

4. కొన్ని వ్యక్తిత్వపు మాదిరిలు దేవుని యొక్క షరతులు లేని ప్రేమను స్వీకరించలేరు

5. బైబిల్ గ్రంథములో తప్పుడు ఒప్పుకోలుకు ఉదాహరణలు గలవు. (మత్తయి 13:3-23; 7:21-23;

మార్కు4:14-20; 2పేతురు 2:19-20; 1యోహాను 2:18-19)

**"దేవుని కుమారుని నామమునందు విశ్వాసముంచువాడు"** ఇది ఒక ప్రజంట్ యాక్టివ్ ఇండికేటివ్ ఇది కొనసాగే విశ్వాసమును తెలియజేస్తుంది ప్రత్యేక అంశం యోహాను 2:23లో చూడండి.

**5:14 "ఆయనను బట్టి మనకు కలిగిన దైర్యము"** ఇది తరచు పునరావృతమైన అంశం (2:28; 3:21; 4:17) దేవుని చేరుకొనుటకు గల దైర్యము మరియు స్వేచ్చను ఇది తెలియజేస్తుంది (హెబ్రీ 4:16)

**అయితే :** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము. దీని భావము ఇది శక్తివంతమైనకార్యము.

**"ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను"** దేవుని బ్రతిమాలకొనుటలో విశ్వాసి యొక్క అపరిమిత సామర్ధ్యమును యోహాను వివరిస్తున్నిడు. ఎలా మరియు ఏ విధంగా ప్రార్థన, చేస్తాడు అనునది మరయొక ఆధారము తరువాత పరిక్ష ఏదనగా మన చిత్తము కొరకు అడుగటముకాదు గానీ, మన జీవితాలలో దేవుని చిత్తమును అడుగటము (3:22; మత్తయి 6:10; మార్కు 14:36) 3:22లో పూర్తినోట్ చూడండి. 2:17లో దేవుని చిత్తము కొరకు పూర్తి నోట్ చూడండి. దేవుని చిత్తము కొరకైన ప్రత్యేకాంశము కొఱకు 2:17 చూడుము. 3:22లోని ప్రత్యేక అంశం: ప్రార్థన అపరిమితమైనది అయినా పరిమితం.

**ప్రత్యేక అంశము:** విజ్ఞాపన ప్రార్థన

**ఉపోద్ఘాతము**

ఎ. యేసుని మాదిరిఉంచుట వలన ప్రార్థన ప్రాముఖ్యమైనది.

1. వ్యక్తిగత ప్రార్థన, మార్కు 1:35; లూకా 3:21; 6:21; 9:29; 22:29-46.
2. దేవాలయమునకు శుద్ధిచేయుట, మత్తయి 21:13; మార్కు 11:17; లూకా 19:46
3. మాదిరిప్రార్థన, మత్తయి 6:5-13; లూకా 11:2-4

బి. ప్రార్థన మన క్లిష్టపరిస్థితిని వ్యక్తిగతంగా మనపట్ల శ్రద్ధ చూపించే, నిత్యము ఉండే, మన పక్షమున పనిచేసే దేవుని చేతిలో

మనలనుపెట్టుట.

సి. చాలా విషయములలో దేవుడు తన పిల్లల ప్రార్థన విషయంలో పనిచేయుటకు పరిమితి కలిగి ఉంటాడు (యాకోబు 4:2)

డి. ప్రార్థన యొక్క ముఖ్యఉద్దేశ్యము దేవునితో సహవాసము మరియు త్రియేక దేవునితో సమయము గడపటము.

ఇ. ప్రార్థన యొక్క పరిది విశ్వాసులను గూర్చిన శ్రద్ధ కలిగిన ఎవరైనాకావచ్చు. మనము ఒక్కసారి ప్రార్థంచవచ్చు, ఆ

ఆలోచన

వచ్చినప్పుడు మాటి మాటికి ప్రార్థించవచ్చు.

ఎఫ్. ప్రార్థనలో చాలా విషయములు నిమగ్నమైయున్నవి.

1. త్రియేక దేవుని స్తుతించుట మరియు ఆరాధించుట
2. దేవుని సన్నిదిని బట్టి సహవాసమును బట్టి ఆయన పోషణను బట్టి కృతజ్ఞతలు చెల్లించటము.
3. గతములోని మరియు ప్రస్తుత పాపములను ఒప్పుకొనుట

జి. విజ్ఞాపణ ప్రార్థన ఒక మర్మము, ఎవరి కోసమైతే మనము ప్రార్థనమో వారిని దేవుడు మనకంటే అధికంగా ప్రేమిస్తాడు, కాని మన ప్రార్థనలు సాధారణ మార్పును లేక అవసరతను, కేవలం మనలోనే కాదుగాని వారిలో కూడా కల్గిస్తుంది.

**2. బైబిల్ పరమైనది.**

**ఎ. పాతనిబంధన**

1. విజ్ఞాపన ప్రార్థన కొరకైన కొన్ని ఉదాహరణలు
   - ఎ. అబ్రహాము సొదోమ కొరకు విజ్ఞాపన చేయటం ఆది 18:22
   - బి. ఇశ్రాయేలు వారి కొరకైన మోషే ప్రార్థన
     1. నిర్గమ 5:22-23
     2. నిర్గమ 32:31
     3. ద్వితీ 5:5
     4. ద్వితీ 9:18,25
   - సి. సమూయేలు ఇశ్రాయేలు వారి కొరకు ప్రార్థన
     1. 1 సమూ 7:5-6,8-9
     2. 1 సమూ 12:16-23
     3. 1 సమూ 15:11
   - డి. దావీదు తన బిడ్డకొరకు ప్రార్థించెను, 2 సమూ 12:16-18
   - ఇ. చెరలో ఉన్న ఇశ్రాయేలీయుల కొరకు దానియేలు చేసిన ప్రార్థన దాని 9:4-19
   - ఎఫ్. చెఱతరువాత కాలములో ఇశ్రాయేలీయుల కొఱకై ఎజ్రా ప్రార్థన ఎజ్రా 9:5-15
2. దేవుడు విజ్ఞాపన చేయు వారికొరకు చూస్తున్నాడు, యెషయా 59:16
3. తెలియబడిన, ఒప్పుకొనిన పాపము లేక పశ్చాత్తాపపడని ప్రవర్తన మన ప్రార్థనల మీద ప్రభావం చూపిస్తారు.
   - ఎ. కీర్తనలు 66:1
   - బి. సామెతలు 28:9
   - సి. యెషయా 59:1-2; 64:7

**బి. క్రొత్తనిబంధన**

1. కుమారుని మరియు ఆత్మ యొక్క విజ్ఞాపన పరిచర్య
   - ఎ. యేసు ప్రార్థన
     1. రోమా 8:34
     2. హెబ్రీ 7:25
     3. 1యోహాను 2:1
   - బి. పరిశుద్ధాత్మ రోమా 8:26-27

2. పౌలు విజ్ఞాపన పరిచర్య
   ఎ. యూదులకొరకు ప్రార్థన
      1. రోమా 9:1
      2. రోమా 10:1
   బి. సంఘములకొరకు ప్రార్థన
      1. రోమా 1:9
      2. ఎఫె 1:16
      3. ఫిలీ 1:3,4-7
   సి. పౌలు అతని కొరకు ప్రార్థంచమని సంఘములను అడిగెను.
      1. రోమా 15:30
      2. 2కొరి  1:11
      3. ఎఫె 6:19
      4. కొల 4:3
      5. 1థెస్స 5:25
      6. 2థెస్స 3:1
3. సంఘము యొక్క విజ్ఞాపన పరిచర్య
   ఎ. ఒకరికొకరు ప్రార్థించటము
      1. ఎఫె 6:18
      2. 1తిమో 2:1
      3. యాకొబు 5:16
   బి. ప్రత్యేక గుంపుల కొరకై ప్రార్థించమని కోరుట
      1. మన శత్రువులు, మత్తయి 5:44
      2. క్రైస్తవ పనివారులు, హెబ్రీ 13:18
      3. అదిపతులు 1తిమో 2:2
      4. రోగులు, యాకోబు 5:13116
      5. వెనుకకు మరలిపోయినవారు, 1యోహాను 5:16
4. ప్రార్థన జవాబునకు ఆటంకము
   ఎ. క్రీస్తుతోను మరియు ఆత్మతోను మన సంబంధము
      1. ఆయనలో నిలిచియుండుట, యోహాను 15:7
      2. ఆయన నామమునందు, నిలిచియుండుట, యోహాను 14:13,14; 15:16; 16:23-24
      3. ఆత్మయందు నిలిచియుండుట, ఎఫె 6:18, యూదా 20
      4. దేవుని చిత్త ప్రకారం, మత్తయి 6:10; 1యోహాను 3:22; 5:14-15
   బి. తలంపులు
      1. అనుమానంలో గాకుండా, మత్తయి 21:22; యాకోబు 1:6-7
      2. సాత్వికం మరియు మారుమనస్సు కలిగి, లూకా 18:9-14
      3. అడుగకపోవుటవల, యాకోబు 4:3

4. స్వార్థము, యాకోబు 4:2-3
సి. ఇతర దృక్పదములు
1. సహనం
ఎ. లూకా 18:1-8
బి. కొలస్సి 4:2
సి. యాకోబు 5:16
5. వేదాంతపరమైన ముగింపు
ఎ. ఎంత ధన్యత ! ఎంత అవకాశం ! ఏమి విధి
బి. యేసు మన మాదిరి ఆత్మ మన మార్గదర్శి తండ్రి ఆశతో కనిపెడుతున్నాడు
సి. ఇది నిన్ను మార్చును, నీ కుటుంబమును, నీ స్నేహితులను, నీ లోకమును మార్చును.

**5:15 "యెడల" ఇది మొదటి షరతులతో కూడిన వాక్యము** (కాని ఎయిన్ మరియు ఇండికేటివ్‌తో కలసి) దీని భావము రచయిత దృష్టికి ఇది సత్యము లేక రచనా సౌలభ్యము కొరకు వాడబడింది. ఇది సాధారణంగా కనిపించని వాక్యము.

1. ఎయికి బదులు ఎయిన్ అని ఉంది.
2. సబ్జెంకీటివ్‌తో కలసి ఎయిన్ అనగా "అడుగుము" అని ఉన్నది. మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యమునకు సాధారణ వ్యాకరణ నిర్మాణము.
3. 14 మరియు 16వ. లలో మూడు మూడవ తరగతి షరతులు కలవు
4. క్రైస్తవ ప్రార్థన యొక్క వేదాంతము దేవుని చిత్తముతో (14) మరియు ఆయన నామముతోను (13) ముడిపడియుంది.

**"యెరుగుదము"** ఇది మరియొక పర్‌ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్, వర్తమానకాలంగా తర్జుమా చేయబడి ఉన్నది. 14వ. తో సాదృశ్యంగా ఉంది తండ్రి పిల్లల మనవి ఆలకించుననే నిశ్చయతను చూపిస్తుంది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 5:16-17.**

**16.తన సహోదరుడు మరణకరము కాని పాపము చేయగా ఎవడైనను చూచినయెడల అతడు వేడుకొనును; అతనిబట్టి దేవుడు మరణకరముకాని పాపము చేసినవారికి జీవము దయచేయును. మరణకరమైన పాపము కలదు. అట్టిదిని గూర్చి వేడుకొనవలెనని నేను చెప్పుటలేదు.। 17.సకల దుర్నీతియు పాపము; అయితే మరణకరము కాని పాపము కలదు.**

**5:16 "చూసిన యెడల"** ఇది ఒక మూడవ తరగతి షరతలతో కూడిన వాక్యము దీని భావము శక్తివంతమైన కార్యము 16వ. మన తోటి క్రైస్తవుల కొరకు ప్రార్థించవలెనని చెప్పుచున్నది. (గల 6:1; యాకోబు 5:13-18) కొన్ని సందర్భములలో మాత్రము చేయాలి (మరణకరమైన పాపము విషయంలో కాదు) ఇది తప్పుడు భోదకులను గూర్చి మాత్రమే (2పే.2)

తన సహోదరుడు మరణకరమైన పాపము చేయగా. యోహాను ఇక్కడ అనేక రకములైన పాపములను ప్రస్తావించుచున్నాడు.(1)కొన్ని యేసు దైవత్వమునకు సంభందించినవి. (2) కొన్ని ఇతర విశ్వాసులతోని సహవాసమును గూర్చినవి (3) కొన్ని లోకస్తులతో సంభందమును గూర్చినవి. పాపము యొక్క అంతమేమనగా యేసును విశ్వాసించుట యేసు నందు నమ్మకముంచుటను తిరస్కరించుట. ఇది తుదకు మరణమునకు

నడిపించు పాపము. డబ్ల్యూటి కానర్స్ తన క్రిష్టియన్ డాక్ట్రిన్ ఇలా చెప్పాడు.
దీని భావము సిద్ధాంతాలను, కర్మకాండలను త్రోసిపుచ్చు ఆలోచన కలిగియుండు త్రోసిపుచ్చుట కాదు. నీతిసంభందమైన, ఆత్మసంభందమైన వెలుగును తిరస్కరించుట ముఖ్యముగా యేసుక్రీస్తులో నుండి ప్రకాశించిన వెలుగు. యేసుక్రీస్తులో ప్రత్యేకమైన దేవుని అంతిమ ప్రత్యేక్షత. ఎప్పుడు ఈ తిరస్కారము నిశ్చయము, మన: పూర్వకమౌతుందో అది మరణకరమైన పాపమౌతుంది (1 యోహాను 5:13-17). అప్పుడది నీతి సంభందమైన ఆత్మహత్యయగును. ఇది ఒక వ్యక్తి తనకు తానుగా తన ఆత్మీయ దృష్టిని పోగొట్టుకొనుట. ఇది ఒకని జ్ఞానము అభివృద్ధి యగుట లేక మనసు వికసించుట వలననే జరుగుతుంది. క్రీస్తు దేవుని ప్రత్యేక్షతయని ఎరిగియుండియు, ఉద్దేశ్యపూర్వకముగా, ఇష్టపూర్వకముగా, ద్వేష భావముతో క్రీస్తు దేవుని ప్రత్యేక్షతమను విషయాన్ని తిరస్కరించుట. తెలుపును నలుపు అని ఆలోచన పూర్వకముగా పిలుచుటయైయున్నది.

**ప్రత్యేక అంశం :** మరణకరమైన పాపము అనగా ఏమిటి?

ఎ. వ్యాఖ్యాన సంభంద ఆలోచనలు

1. 1 యోహాను యొక్క చరిత్రాత్మక అమరికకు సరియైన గుర్తింపును జోడించాలి.

ఎ. సంఘములలో నాస్టిసిజమ్ అబద్ద భోదకులు (2:19,26; 3:7; 1యోహా 7)

1. "కెరింతియన్" నాస్టిసిజమ్ సిద్ధాంతికులు యేసు అనే మనుష్యుడు, బాప్తిస్మములో క్రీస్తు ఆత్మను పొంది, సిలువ మీద ఆయన మరణముతో విడిచి పెట్టెనని శోధించిరి (5:6-8)

2. డొసిటిక్ గ్నాస్టిక్‌లు యేసు దైవిక ఆత్మయేగాని నిజమైన మానవుడు కాదు అని బోదించిరి.

3. రెండవ నాస్టిసిజమ్ శతాబ్దపు రచనలలో మానవ శరీరమును గూర్చిన రెండు వేర్వేరు అభి ప్రాయములను ప్రస్తావించింది.

4. రక్షణ సత్యము మనసునకు తెలియజేయబడుతుంది, గనుక మానవ శరీరము ఆత్మీయ విషయంలతో సంబంధం లేనిది. కాబట్టి, అది ఏది ఆశిస్తే అదిపొందవచ్చును. ఇవి యాంటి నోమియన్ లేక లిబర్టైన్ గ్నాస్టి సిసమ్ అని పిలుస్తారు.

బి. శరీరము పాపభరితమైనది (గ్రీకు తలంపు) గనుక శరీర కోరికలు అణచబడాలి. వీరిని ఎసిటిక్ నాస్టికులు అంటారు.

సి. అబద్ధ బోధకులు సంఘమును విడిచిపెట్టారు (2:19) కాని వారి ప్రభావము విడిచిపెట్టలేదు.

2. పత్రిక యొక్క సాహిత్య సందర్భము సరిగా గుర్తించబడాలి.

ఎ. 1యోహాను అబద్ద బోధకులులను ఖండించి నిజ విశ్వాసులను దృడపరుచుటకు వ్రాయబడింది.

బి. ఈ రెండు ఉద్దేశ్యములు నిజ విశ్వాసుల పరీక్షలలో చూడవచ్చు.

1. సిద్ధాంతపరమైనవి.

ఎ. యేసు నిజముగా మనుష్యుడు (1:1-3; 4:14)

బి. యేసు నిజముగా దేవుడు (1:2; 5:20)

సి. మానవులు పాపులు మరియు పరిశుద్ధ దేవునికి లెక్క అప్పగించి వలసిన భాధ్యతగలవారు. (1:6,10)

డి. మానవులు క్షమించబడి దేవునితో ఈ క్రింది వాటివలన సరిచేయబడినారు.

1. యేసుని మరణము (1:7; 2:1-2; 3:16; 4:9-10,14; 5:6-8)

2. యేసు నందు విశ్వాసము (1:9; 3:24; 4:15; 5:1-4,510-12,13

2. అభ్యాస సంబంధమైనవి (అనుకూలం)

ఎ. విధేయతలో కూడిన జీవన విధానం (2:3-5; 3:22,24; 5:2-3)

బి. ప్రేమతో కూడిన జీవిన విధాన (2:10; 3:10,14,18,23; 4:7,11-12,16-18,21)

సి. క్రీస్తువంటి జీవిత విధానం పాపముకానిది, (1:7; 2:6,29 3:6-9; 5:18)

డి. దుష్టత్వముపైన జయం కల జీలితం (2:13,14;4:4; 5:4)

ఇ. ఆయన మాటలు వారి యందు నివసించుట (1:10; 2:14)

ఎఫ్. వారు ఆత్మను కల్గియున్నారు (3:24; 4:4-6,13)

జి. జవాబు పొందిన ప్రార్థన (5:14-15)

3. అభ్యాస సంబంధమైనవి (ప్రతికూల)

ఎ. పాపపు జీవిత విధానం (3:8-10)

బి. ద్వేషపు జీలిత విధానం (2:9,11; 3:15; 4:20)

సి. అవిధేయత జీవిత విధానం (2:4; 3:4)

డి. లోకమును ప్రేమించుట (2:15-16)

ఇ. క్రీస్తును తృణీకరించుట (2:22-23; 4:2-3; 5:10-12)

3. సంబంధిత వాక్యముతో ప్రత్యేక విషయముల సంబంధమును గుర్తించాలి.

ఎ. 16.వ లో ''సహెూదరుడు'' అన్నపదము మరణకరము కాని పాపము చేయు వానిని మరియు మరణకరమైన పాపము

చేయు వానికి సంబంధించినదా?

బి. నిందితులు ఒకసారి సంఘమునకు చెందిన వారైయున్నవారా? (2:19)

సి. వాక్యపరమైన ప్రత్యేకత ఏమిటి.

1. ''పాపము''ను గూర్చిమరియొక సంగతి లేకపోవుట.

2. ''చూసును'' అన్న క్రియ మూడవ తరగతి షరతులలో కూడినదైయుండి ఆవోరిస్ట్ సబ్జెక్టీవ్‌తో ఉన్నది.

డి. ఒక క్రైస్తవుని ప్రార్థనలు మారుమనస్సు పొందని మరియొక పాపికి (యాకోబు 5:15-16) నిత్య జీవమును ఎలా ఇస్తాయి.

ఇ. 17.వ పాపపు రకములతో ఎలా సంబంధం కల్గియుంది.(మరణకరమైన పాపము, మరణకరము కాని పాపము)

బి. వేదాంత పరమైన సమస్యలు

1. వ్యాఖ్యానకర్త ఈ వాక్యములతో కలిపియుంచాలా?

ఎ. సువార్తలలోని ''క్షమింపబడని పాపము''

బి. హెబ్రీ 6 మరియు 10 ''బాహ్యాపాపము''

1. యోహాను సందర్భము, యేసుకాలమునాటి పరిసయ్యుల యొక్క క్షమింపబడని పాపమునకు సాదృశ్యంగా లేదు (మత్తయి) 12:22-37; మార్కు 3:2-29) అదే విధంగా హెబ్రీ 6 మరియు 10లోని విశ్వసించాని యూదులకు కూడా సంబంధం లేనిది. ఈ మూడు వర్గములు పరిసయ్యులు, విశ్వసించని యూదులు, మరియు గ్నాస్టిక్ అబద్ధ బోధకులు సువార్తను స్పష్టముగా వినియున్నారు, కాని యేసును విశ్వసించుటను తృణీకరించినారు.

2. ఆధునాతన వర్గసంబంధ ప్రశ్నలు వేదాంతపరమైన ఈ వాక్య భాగమును దృష్టించుటకు సమస్యగా ఉంటాయా? ఇవాంజిలికలిజమ్ క్రైస్తవ అనుభవము ఆదంభాన్ని ప్రశ్నలు మొతటి శతాబ్దపు క్రైస్తవులకు విభ్రాంతి కల్గించవచ్చు మత్తయి 7 మార్కు 7 లోని యేసుని మాటలు ఆది సంఘమునకు సరిపోయినవి. యేసు శిష్యుల కొరకు చూసెను

కాని నిర్ణయముల కొరకు కాదు, విశ్వాసపు జీవిత విదానం కాని భావోద్రేకలతో కూడిన అనతికాల విశ్వాసం కొరకు కాదు (మత్తయి 13:10-23; యోహాను 8:31-29). మనము బైబిలు ఆధారములను కోరుదుము మరియు తర్క సంభందమైన మన సొంత అనుమతులు మరియు వర్ణసంబంధమైన పక్షపాత సిద్ధాంతములు మనకు కావాలి. మన వేదాంతపరమైన ప్రశ్నలు, సమస్యలు, మరియు భేదములు మన అవిశ్వాసాన్ని ప్రభావితం చేస్తాయి. బైబిలుయిచ్చు సమాచారము కంటే, వివరణకంటే మరి ఎక్కువ మనం కోరుకొంటాయి. గనుక క్రమముగా తయారుచేయబడిన మన వేదాంతము లేఖనాలలోని చిన్న మరియు తర్క సంభందమైన ప్రాశ్చాత్య వివరణాత్మకమైన పెద్దపెద్ద అల్లికలను తయారు చేసుకొనుచున్నది. క్రైస్తవ్యము పరలోకమునకు వెళ్ళుటకు గతంలో కొనకొనిని టికెట్‌గాదు లేక అగ్ని బీమాకాదు. గాని నిరంతరము అవసరమగు మారుమనస్సు విశ్వాసము, విధేయత మరియు సహనము.

3. మరణకరమైన పాపము, భౌతిక మరణమా? లేకా నిత్య మరణమును సూచిస్తుందా? యోహాను ఉపయోగించిన సందర్భము నిత్య మరణమునకు వేరుగా ఉన్నది. దేవుడు పాపము చేయుపిల్లలను ఇంటికి తీసుకొనును? ఈ సందర్భము యొక్క సూచన (1) తోటి విశ్వసుల ప్రార్థనలు మరియు (2) వ్యక్తిగత మారు మనస్సు, అనేది విశ్వాసులను స్థిరపరుస్తుంది. (విన్ క్రిటిక్స్ ఆస్క్ నార్మాన్ గీస్లర్ మరియు థామస్ హౌ - 541 పేజ

దేవుడు వారికిని జీవము దయచేయును. ఇక వేదాంతపరమైన మరియు భావార్ధసంభందమైన సమస్య ఏదనగా జీవము అను పదము (జో) సాధారణంగా యోహాను రచనలలో ఇది నిత్యజీవాన్ని సూచిస్తుంది. కానీ ఈ సందర్భములో ఇది ఆరోగ్యము లేక క్షమాపణ అనుగ్రహించుట. (యాకోబు 5:13-15 లో యాకోబు ఉపయోగించిన రక్షణ వంటిది) ప్రార్థన చేయబడిన సహోదరుడు విశ్వాసి అని భావము ఇది మీదాను సొంతవిధానము.

**5-17** పాపము లస్నియా తీవ్రమైనదే, మారుమనస్సు, క్రీస్తునందు విశ్వాసము ద్వారా అన్ని పాపములు క్షమించబడగలవు, అవిశ్వాసము అన్న పాపము తప్ప.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 5:18-20.**

**18.దేవుని మూలముగా పుట్టియున్నవాడెవడును పాపము చేయడని యెరుగుదుము. దేవునిమూలముగా పుట్టినవాడు తన్ను భద్రముచేసికొనును గనుక దుష్టుని యందున్నదనియు ఎరుగుదుము.। 19.మనము సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకమను గ్రహించి యున్నాడని యెరుగుదుము.। 20.మనము దేవుని కుమారుడైన యేసు క్రీస్తునందున్న వారమై సత్యవంతుని యందున్నాము. ఆయనే నిజమైన దేవుడును నిత్యజీవమునై యున్నాడు.**

**5:18 "దేవుని మూలముగా పుట్టియున్న టవాడెవాడును పాపము చేయడు"** ఇది 3:6 మరియు 9 యొక్క నలుపు మరియు తెలుపులకు సూచన అబద్ద ప్రవక్తల జీవితవిధానము మారుమనస్సు పొందని వారి హృదయములను చూపించును.

యోహాను రెండురకాల అబ్ద బోధకుల గూర్చి చెప్పుచున్నడు, ఒకడు ఏ విధమైన పాపములోను ప్రవేశించుటను తృణీకరించువాడు (1:8-2:1) వేరొక వర్గము అసంగతమైన పాపము చేసినవారు (3:4-10 మరియు ఇక్కడ) పాపము మొదట ఒప్పుకొనబడాలి సంపూర్తిగా విడిచిపెట్టాలి. పాపము ఒక సమస్య, సమస్య,నిరంతరముండే సమస్య (5:21)

**"దేవుని మూలముగా పుట్టినవాడు తన్ను భద్రము చేసి కొనును"** ఇది ఒక పర్‌ఫెక్ట్ పాసివ్ పార్టికల్. ఇది ఒక బాహ్యజనకము వలన సంపూర్తి చేయబడినకార్యమును సూచించుచున్నది. (ఆత్మ, రోమా 8:11). ఇది అవతారమును సూచిస్తుం. రెండవ క్రియ ప్రజంట్ యాక్టివ్ ఇండికేటివ్ అతనితో (ఆటోన్). దీని భావము దేవుని మూలముగా జన్నించినవాడు తన్నుతాను భద్రపర్చుకొనును.ఇది ఒక విశ్వాసిని క్రీస్తు నిరంతరము భద్రపర్చును అని సూచిస్తుంది. ఈ అనువాదము పురాతన గ్రీకు మున్సియల్ ప్రతులు మరియు ఎన్.ఎ.ఎస్.బి, ఆర్.ఎస్.వి,

**ఎన్.ఎ.ఎస్.బి "దుష్టుడు వానిని ముట్టడు"**
**ఎన్.కె.జె.వి "దుష్టుడు వానిని ముట్టడు"**
**ఎన్.ఆర్.ఎస్.వి "దుష్టుడు వానిని ముట్టడు"**
**టి.ఇ.వి "దుష్టుడు వానిని హాని చేయలేడు"**
**ఎన్.జె.బి "దుష్టునికి వానిపైన అధికారము లేదు"**

ప్రతుల మరియొక సర్వనాము "తనను తాను భద్రపర్చుకొనును" (ఇఆటోన్)ను కలిగియున్నది. దీని భావము దేవుని మూలముగా పుట్టినవాడు కొంత వరకు తనను తాను భద్రపర్చుకొనవలెను."పుట్టినవాడు" అను క్రియ ఇక్కడ తప్ప మరి ఏ సందర్భములోను వాడబడలేదు. ప్రతి బింబింపచేయు ఆలోచన విశ్వాసుల విషయంలో వాడబడింది. (3:3; 5:21) ఈ విధానము ఆంగ్ల తర్జుమాలైన కె.జె.వి,ఎ.ఎస్.వి మరియు 5వ శతాబ్దానికి చెందిన పిషిట్టా (అరమిక్ తర్జుమా)ల వలన అన్వయించబడింది.

ఇది ప్రెజెంట్ మిడిల్ ఇండికేటిల్ అనగా దుష్టునికి పట్టుకొనియుండుటకు వీలు లేదు వేరే వాడుక యోహాను సువార్తలో 20:17లో కనిపిస్తుంది. క్రైస్తవులు శోధించబడుదురని బైబిల్ మరియు అనుభవము స్పష్టము చేస్తుంది ఈ వాక్యము భావమునకు సంబంధించి మూడు ముఖ్యసిద్ధాంతములు కలవు.

1. విశ్వాసులు శిక్షా విధి నుండి తప్పించబడినారు ధర్మశాస్త్రమును తృణీకరించుట ద్వారా చేసిన పాపము (నీతిమంతులుగా తీర్చబడిరి).

2. యేసు మనకొరకు ప్రార్థించును (1యోహాను 2:1; లూకా 22:23-33) మరియు (3) సాతాను మన రక్షణను మన యొద్ద నుండి తీసుకొనలేడు (రోమా 8:31-39) వ.16-17 ప్రకారము సాతాను మన యొద్ద నుండి దేవుని గూర్చిన సాక్ష్యము దొంగిలించగలిగినప్పటికినీ విశ్వాసిని త్వరగా ప్రపంచములో నుండి తీసుకొనిపోతుంది.

**5:19 "మనము దేవుని సంబంధులమని యెరుగదము"** ఇది ధైర్యముతో కూడిన నిశ్చయత, క్రీస్తు నందు విశ్వాసిని గూర్చిన ప్రపంచ ఆలోచన సమస్తమును ఈ అద్భుత సత్యములో దాగి ఉన్నది (13.వ)

**"లోకమంతయు దుష్టునికి లోబడియున్నది"** ఇది ప్రెజెంట్ మిడిల్ (డిపొనెంట్) ఇండికేటివ్. (యోహాను 12:31; 14:30; 16:11; 2కొరి 4:4; ఎఫె 2:2; 6:12) ఇది (1) ఆదాము పాపము (2) సాతాను తిరుగు బాటు మరియు (3) ప్రతివ్యక్తింగా పాపమును ఎంపిక చేసుకొనుట.

**5:20 "దేవుని కుమారుడు వచ్చియున్నాడు"** ఇది ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్. ఇది దేవుని కుమారుని అవతారమును దూఢి పరుస్తుంది. మానవ శరీరముతోని దైవత్వము అనేది నాస్టిసిజమ్ అబద్ధ బోధకులకు పెద్ద సమస్య ఎందుకనగా వారు శరీరము (పదార్థము) యొక్క పాపభరిత స్వభావం పై దృష్టి పెట్టిరి.

**"మనకు వివేకదును గ్రహించి యున్నాడు"** మరియొక ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్.

దైవత్వము కొరకు క్రీస్తుకు వివేకము అను గ్రహించెను. (నాస్టిసిజమ్ వాదులు కాదు). యేసు తన జీవితం, బోధలు, కార్యములు, మరణము మరియు పునరుత్థానము వలని తండ్రిని బయలుపర్చాడు. ఆయనే నిజమైన సజీవ దేవుని వాక్యం" ఆయన ద్వారా తప్ప ఎవడునూ తండ్రి యొద్దకు రాలేదు (యోహాను 14:6; 1యోహాను 5:10-12)

**"మనము దేవుని కుమారుడైన యేసు క్రీస్తు నందున్నవారమై సత్యవంతుని యందున్నాము"**

**"సత్య వంతుని యందు"** అన్నది తండ్రి అయిన దేవుని సూచిస్తుంది (యోహాను 17:3), కాని రెండవ భాగంలో చెప్పింది "నిజదేవుడు" అనునది గుర్తించుట కష్టము.

ఈ సందర్భంలో ఇది తండ్రిని సూచించినప్పటికి, వేదాంత పరంగా కుమారుని సూచిస్తుంది. వ్యాఖరణ సందిగ్దత ఉద్దేశ్య పూర్వకమైనది. తండ్రియందు ఉన్నవాడు తప్పక మార్పుని యందు ఉండాలి.దైవత్వము మరియు సత్యం అనేవి రెండూనూ తండ్రి, కుమారుని యొక్క వేదాంతమూలము (యోహాను 3:33; 7:28; 8:26) క్రొత్తనిబంధన నజరేయుడైన యేసు యొక్క సంపూర్ణ దైవత్వమును చూపిస్తుంది. (యోహాను 1:1,18; 20:28; ఫిలీ 2:6; తీతుకు

2:13; హెబ్రీ 1:8) నాస్టిసిజమ్ బోధకుల కూడా యేసు దైవత్వమును దూషిపర్చినారు. (కనీసం దైవాత్మను

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 5:21.**

**21.చిన్న పిల్లలారా, విగ్రహముల జోలికి పోకుండ జాగ్రత్తగా ఉండుడి.**ప్రస్తావించుట ద్వారా).

**5:21 ఎన్.ఎ.ఎస్.బి "విగ్రహముల నుండి మిమ్ములను మీరు కాపాడుకొనండి"**

**ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి "విగ్రహముల నుండి దూరముగా ఉండండి"**

**టి.ఇ.వి "అబద్ధ దేవుళ్ళ నుండి భద్రంగా కాచుకొనుడి"**

**ఎన్.జె.బి "అబద్ధ దేవుళ్ళ నుండి కాపాడుకొనండి"**

ఇది అదోరిస్ట యాక్టివ్ ఇండికెటివ్, ఇది ఒక ప్రాముఖ్యమైన సత్యము.శుద్ధికరణలో క్రైస్తవులు చురుకుగా ఉండుడి అని సూచించేది (3:3) అది వారు క్రీస్తులో అనుభవించుచున్నారు (ఎఫె 1:4; 1పేతు 1:5)

**"విగ్రహములు"** అన్నపదము (యోహాను రచనలలో రెండుసార్లు, ఇక్కడ మరియు ప్రకటన 9:20లో చెప్పబడిన పాతనిబంధన మాట), ఇది నాస్టిసిజమ్ అబద్ధ బోధకులు లేక వారి విధనం కావచ్చు లేక , మృత సముద్రపు చుట్టలు "విగ్రహము" అన్న భావనకు బదులు "పాపము" అని వాడుట వలన కావచ్చును. ఎందుకనగా ఇవి రెండునూ పర్యాయపదాలు.

**చర్చించుకోను ప్రశ్నలు:-**

ఇది ద్యానించుటకు నడిపే వ్యాఖ్యానము దానర్ధము బైబిలును మీ స్వంతం అర్ధముచేసు కోవడములో దానిని మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరు మనము కలిగియున్న వెలుగులో నడవవలెను మీరు, బైబిలు, పరిశుద్ధాత్మడు అర్ధము చేసుకొవడములో ప్రాముఖ్యమైనవారు. మీరు దీనిని వాఖ్యానకర్తకు ముడి పెట్టకూడదు.

**ఈ సంభాషణ ప్రశ్నలు ఈ పుస్తకపు ఈ విభాగములో పెద్ద విషయముల ద్వారా అలోచించుటకు సహాయపడేందుకు సహకరించును.**

అవి అలోచనను పట్టించేవి ఖచితముగా కాదు.

1. విశ్వాసులు క్రీస్తునందు ఉన్నారు అని చెప్పు మూడు పరిక్షలను వ్రాయండి?
2. "నీరు" మరియు "రక్తము" 6,8వ.లోని మాటలు దేనిని సూచిస్తుంది.
3. మనము క్రైస్తవులమని తెలుసుకొనగలమా? తెలియని క్రైస్తవులు ఉన్నరా?
4. మరణమునకు నడిపించు పాపము ఏమిటి? ఒక విశ్వాసి వలన ఈ పాపము చేయుటకు వీలు కలుగుతుంది?
5. శోధన నుండి తప్పించుట మన సొంత ప్రయత్నము లేకా దేవుడు భద్ర పర్చుశక్తియా?

# II యోహాను

ఆధునిక అనువాదముల వాక్య విభజన

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి |
|---|---|---|---|---|
| శుభములు 1-3 | అమ్మగారికి శుభములు 1-3 | 1-3 | ఉపోద్ఘాతాము 1-3 | |
| సత్యము మరియు ప్రేమ 4-11 | క్రీస్తు ఆజ్ఞలలో నడుచుకొనుట 4-6 | 4-6 | సత్యము మరియు ప్రేమ 4-6 | |
| | క్రీస్తు విరోధి మోసమును గూర్చి జాగ్రత్త పడుట 7-11 | 7-11 | 7-8 | |
| | | | 9-11 | |
| ముగింపు శుభములు 12-13 | వీడ్కోలు శుభములు 12-13 | 12 | చివరి మాటలు 12 | |
| | | 13 | 13 | |

**పఠనా చక్రము మూడు (పే.8 చూడుము)**

పేరాగ్రాఫ్ పరిదిలో అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుట.

ఇది అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైబిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఒకే పర్యాయములో అధ్యాయము మొత్తము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను ఐదు ఆధునిక తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగాలుగా విభజంచుట తెలుసుకొనుటకు ఆధారమైయున్నది. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నది.

1. పేరాగ్రాఫ్ ఒకటి
2. పేరాగ్రాఫ్ రెండు
3. పేరాగ్రాఫ్ మూడు
4. మొదలగునవి

**క్లుప్త పరిచయం**

ఇది అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైబిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఒకే పర్యాయములో అధ్యాయము మొత్తము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను ఐదు ఆధునిక తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగాలుగా విభజంచుట తెలుసుకొనుటకు ఆధారమైయున్నది. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నది.

1. పేరాగ్రాఫ్ ఒకటి
2. పేరాగ్రాఫ్ రెండు
3. పేరాగ్రాఫ్ మూడు
4. మొదలగునవి

**పఠనా చక్రము ఒకటి**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలు యొక్క నీ సొంత తర్జుమాకు నీవే భాధ్యుడవు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్నవెటుగులో నడువవలెను. నీవు బైబిలు పరిశుద్ధాత్మ నీ తర్జుమాలో ముఖ్యలు నిన్ను విమర్శించు అవకాశములు వేరొకరికి ఇవ్వకూడదు.

పరిశుద్ధ గ్రంథం అంతా ఒకే ప్రయత్నంలో చదువుము. నీ స్వంత మాటలో పరిశుద్ధ గ్రంథము యొక్క ముఖ్య అంశభాగము తెలియజేయుము.

1. **మొత్తం పుస్తకం యొక్క అంశము**
2. **సాహిత్యరకము**

**పఠనా చక్రము రెండు**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలు యొక్క నీ సొంత తర్జుమాకు నీవే భాధ్యుడవు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్నవెటుగులో నడువవలెను. నీవు బైబిలు పరిశుద్ధాత్మ నీ తర్జుమాలో ముఖ్యలు నిన్ను విమర్శించు అవకాశములు వేరొకరికి ఇవ్వకూడదు.

ఒకే ప్రయత్నములో అధ్యాయము అంతయు చదువుము. దానిలో వున్న ముఖ్య విషమాలను గ్రహించి, ఒక్క వాక్కములో వివరణ వ్రాయుము.

1. మొదటి భాగములోని విషయము
2. రెండవ భాగములోని విషయము
3. మూడవ భాగములోని విషయము
4. నాల్గవ భాగములోని విషయము
5. మొదలగునవి.

**పఠనా చక్రము మూడు**

అసలు గ్రంథకర్త యొక్క ఆలోచనలను పేరాగ్రాఫ్ స్థాయిలో అనుసరించుట.

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలు యొక్క నీ సొంత తర్జుమాకు నీవే భాధ్యుడవు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్నవెటుగులో నడువవలెను. నీవు బైబిలు పరిశుద్ధాత్మ నీ తర్జుమాలో ముఖ్యలు నిన్ను విమర్శించు అవకాశములు వేరొకరికి ఇవ్వకూడదు.

ఒకే ప్రయత్నంలో అధ్యాయము మొత్తము చదివి, దానిలో విషయాన్ని గుర్తించాలి. నీవు గుర్తించిన విషయాలను 5 ఆధునిక తర్జుమాలతో పోల్చిచూడుము. భాగములుచేయుట ప్రేరేపించబడలేదు, కానీ అసలు గ్రంథకర్త ఉద్దేశ్యాన్ని తెల్సుకొనుటలో ముఖ్య పాత్రవహించును. ప్రతీ భాగము కేవలం ఒకే ఒక విషయాన్ని కల్గివుండును.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్

4. నాల్గవ పేరాగ్రాఫ్
5. మొదలగువి

**పదము మరియు వాక్యము యొక్క వివరణ**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 2 యోహాను. 1:1-3.**
**1.పెద్దనైన నేను, ఏర్పరచబడినదైన అమ్మగారికిని ఆమె పిల్లలకును శుభమని చెప్పి వ్రాయునది.। 2 నేనును, నేను మాత్రమే గాక సత్యము ఎరిగిన వారందరును, మనలో నిలుచుచు మనతో ఎల్లప్పుడు ఉండు సత్యమును బట్టి మిమ్మును నిజముగా ప్రేమించుచున్నాము.। 3. సత్యప్రేమలు మనయందుండగా తండ్రియైన దేవుని యొద్దనుండియు, తండ్రియొక్క కుమారుడగు యేసు క్రీస్తు నొద్దనుండియు కృపయు కనికరమును సమాధానము మనకు తోడగును.**

**వ.1 "పెద్ద"** ఈ పేరు (ప్రెస్‌బ్యూట్‌రోస్) 2వ యోహాను, 3వ యోహాను రచించిన గ్రంథకర్తను గుర్తించుటకు తొడ్పడును. ఈ పెద్ద అను మాట గురించి బైబిలులో అనేక అర్థములు ఇవ్వబడినవి.

1. దేవదూతల సమూహములను ఏర్పరచే "దేవుని యొక్క దూతలు"కు ఉపమోగించబడింది (యెషయా24:23). ఇతే పదం మరల ప్రకటనలో ప్రత్యక్షపర్చు దూతలకు ఉపయోగించిరి.(4:4, 10ఫ 5:5,6,8,11,14; 17:11,16; 14:3; 19:4)

2. గొత్రపు నాయకులను ఈ పేరును ఉపయోగించిరి (పాతనిబంధనలతో) నిర్గమ 3:16, సంఖ్య 11:16) తరువాత కొత్తనిబంధనలో ఇదే పేరును ఒక గుంపు యొక్క నాయకులు కొరకు ఉపయోగించిరి. "యేసు" దినములలో ఆ 70మంది సభ్యులు యాజకుని స్వాదీనంలో ఉండిరి.

3. కొత్తనిబంధలో స్థానిక సంఘనాయకులకు ఈ పేరు "పెద్ద" అనేది ఉపయోగించబడింది. మూడు పర్యాయపదాలలో ఒకటి (కాపరి పరిశీలకుడు, పెద్ద) (తీతు 1:5-7 అ॥కా జ 17, 28) పేతురు యోహానులు కూడా ఈ మాటను వారు శిష్యసమూహానికి చెందిన వారని తెలియజేయుటకు వాడుకొనిరి. (1 పేతురు 5:1, 2 యోహాను 1:1 3 యోహాను 1:1)

4. సంఘములో వయస్సులో పెద్దవారికి మరియు వారు నాయకులై యుండవలసిన అవసరంలేదు. (1తిమోతి1, తీతు 2:2)

యోహాను వ్రాతలు అనేవి అధికార హెూదాలో అనేక రకాలైన మార్గాలలో ప్రదర్శించుటకు వీలుగా వుండును. 1. సువార్త కఠిన పదసముదాయము "ప్రియమైన శిష్యుడు 2.మొదటి పదం అందరికీ వాడబడింది 3. రెండు మరియు మూడవ పత్రికలు "పెద్ద" అను మాటను కల్గివున్నాయి. మరియు 4.ప్రత్యేక్షత, గుదాతిశయములను బట్టి ఈ వ్రాతను గ్రంథకర్త "యోహాను పరిచారకుడుగా" గుర్తించవచ్చును.

యోహాను పత్రికను ఎవరు వ్రాశారు అనే విషయంపై అనేక మందికి భిన్నాభిప్రాయలు కలవు. బైబిలు పండితులు వాక్యభాగం బాగా తెలిసిన జ్ఞానులు, బైబిలు బోధకులు వారందరు కూడా వారి వారి అభిప్రాయలు, వివరణ, కల్గివున్నవారు. ఈ విషయంలో బైబిలు పండితులు ఎవరి అభిప్రాయమును అంగీకరించలేదు. ఇవి అన్నియు యోహాను చేత వ్రాయబడినవని చెప్ప ఆశపడుచున్నాను అయితే ఇది పేరేపణకు సంభందించిన విషయముకాదు. అసలు గ్రంథరచయిత దేవుని ఆత్మ. ఇది నమ్మతగిన ప్రత్యక్షత. కాని ఆధునిక పండితులకు దాని రచనా విధానం లేక సంకలన విధానము తెలియదు, గ్రహించలేరు.భాష మరియు రచనా శైలికి సంభందించిన విభేదాలు కలవు.

**"ఎన్నుకోబడ్డ స్త్రీ మరియు ఆమె పిల్లలు"** ఈ విషయం గురించి అనేకమైన వాదనలు కలవు. చాలామంది వాదన ఏమిటంటే ఈ పత్రిక "ఎలెక్టా" అనబడే స్త్రీకి వ్రాయబడెను. ఎలెక్టా అను గ్రీకు పదానికి ఎన్ను కొనబడిన అని భావము. ఏమైనప్పటికి నేను జెరోమ్‌తో ఏకీభవిస్తునా. ఈ పత్రిక అనేది సంఘము కొరకు (లేదా) సంఘం ఉద్దేశించి వ్రాయబడింది. దానికి గల కారణము ఈ విధంగా చెప్పవచ్చును.

"సంఘము" అనే మాటకు గ్రీకులో "స్త్రీ"తో పోల్చబడింది 2. అనగా సంఘం అంటే క్రీస్తు యొక్క వధువు (ఎఫె

5:25-32, ప్రకటన 19:7-8; 21:2) 3. ఈ సంఘము అనేక మంది పిల్లలు అని చెప్పబడిన సభ్యులను కల్గివున్నది. 4. ఈ సంఘం సహెూదరిని కల్గివున్నది. అది వేరొక స్థానిక సంఘము 5. ఈ అధ్యాయం అంతంటిలో ఏకవచనం, బహువచనం మధ్య ఒక రకమైన ఆటనడుచును.(ఏకవచనం వ.4,5,43 బహువచనం వ. 6,8,10,12) ఈ "సంఘం" అనే పదం 1పే.5:13 లో అనేక అర్ధములిచ్చే విధంగా సంఘం కొరకు వాడడం జరిగింది.

**"ఎవరిని"** ఇది ఆశ్చర్యకరమైన విషయం బహువచన, సర్వనామము ఎందుకంటే ఇది "స్త్రీ" లేదా "పిల్లలు"కి సంబంధం వున్న పదం. ఇది యోహాను వాక్యభాగాన్ని ఒక గుర్తుగా ఒకదానితో మరియొకటి ముడివేసే విధానము.

**"నేను ప్రేమించాను"** యోహాను "ఫిలియో" పదం పర్యయపదంగా సువార్తలలోను ప్రకటనలో వాడియున్నారు."అగాపే"అయితే 1,2,3 యోహాను "అగాపే" అనుపదం మాత్రమే ఉపయోగించారు.

**"సత్యం"** ఇది తరచుగా ప్రస్తావించబడిన అంశము (1వ. రెండు పర్యాయాలు 2,3,4) ఈ బోధ అను వాక్యభాగము (వ.9లో రెండు పర్యాయాలు మరియు వ.10) సత్యమునకు పర్యాయపదము. స్పష్టముగా **"సదాకాలం మీతో వుండును"** సత్యము విశ్వసులు అందరిలో సదాకాలము నిలిచియుండును. ఈ మాట ఎంత శక్తివంతమైనదో చూశారా! సత్మము అనగా వ్యక్తి వర్తమానము. ఈ "సత్యము" ఎల్లప్పుడూ ప్రేమలో దేవుని కొర్కైన ప్రేమను మరియు మనతోటి సహెూదరి, కొర్కైన ప్రేమను నశించిపోతున్న లోకం కొర్కైన ప్రేమను ఇచ్చును.

**వ.3 "కృప కనికరం మరియు సమాధానము"** ఇది రెండు ఉద్దేశ్యములతో కూడిన సమస్కాత్మకమైన పరిచయ వాక్యము. మొదటిగా, క్రైస్తవుడ్ని ఐక్కపర్చుటలో సహకరించును. కృప అనే పదానికి గ్రీకు పదం "చెరియన్" చెరిస్‌గా మార్చబడింది. దాని భావము కృప ఈ పరిచయ వాక్కు కాపరి పత్రికలకు చాలా దగ్గరగా (లేదా) ప్రోత్సాహకరంగా వున్నది. 1తిమో 1:2, 2తిమో 1:2, ఈ రెండు పదాలు పౌలు తన పత్రికలలో గలతీయులకు, థెస్సలోకయుటకు చెప్పటం జరిగింది. రెండవదిగా ఈ సాధారణ వ్యాకరణ నిర్మాణం మంచి ఆరోగ్యం కొరకు కోరుకొను ప్రార్థన. ఏది ఏమైనప్పటికినీ 2వ. యోహాను పత్రిక సత్యము అనే ఒక ప్రకటన క్రమంగా, దేవునితో నిలబడియుండే వాగ్ధానాన్ని, దేవుని పిల్లలతో నిలిచియుండే వాగ్ధానాన్ని విశదీకరించును. వేదాంతపరంగా ఈ రెండు పదాల మధ్య ఎటువంటి సంబంధము లేదు అంతరాజతీయ నియమము ఆశ్చర్యం కలుగును. పదాలు దేవుని గుణాతిశయములు తెలియజేయును. అది క్రీస్తు ద్వారా నశించిపోతుతన్న ఈ లోకానికి రక్షణను తీసుకొచ్చెను. శాంతి అనేది దేవుని యొక్క వరం ఆయన ప్రజల కొర్కై, విశ్వాసులు తమ జీవితంలో ఈ మార్పును అనుభవించుదురు. పతనం ఏ విధంగా ఈ మానవ జాతికి వచ్చిందో, అదే పతనాన్ని దేవుడు ఆయన "రక్షణ" అనుకార్యక్రమం ద్వారా తిరిగి కట్టకలిగాడు. మొదటిగా విశ్వాసం చేత నీతిమంతులుగా తీర్చుట తరువాత పరిశుద్ధాత్మ సహవాసం. (పరిణామ శుద్ధీకరణ పద్ధతి) మానవునిలో దేవుని స్వరూపం, పోలిక వున్నాయి (ఆది 1:26-27) దీనినే దేవుడు తిరిగికట్టాడు. ఇంకొక విషయం ఏమిటంటే ఈ మూడు పదాలు అబద్ద భోదకుల వెలుగులో పోల్చిచూడవలసియున్నది."కృప" మరియు "కనికరం"ను ప్రశ్నంచుదురు. మరియు సమాధానము సమస్తమును తీసుకొచ్చినది. కాని "శాంతి" ఇది కూడా ఒక ఆశక్తికరమైన మాట అది ఏమిటంటే "శాంతి" అనే మాట "కనికరం" అనే మాటలో భాగమై (లేదా) ఇమిడియున్నది. యోహాను వ్రాసిన అన్ని పత్రికలో ఇదే ఎక్కువగా వాడుట జరిగింది. "కృప" అనేది కేవలం ఇక్కడ మాత్రమే ప్రస్తావించబడింది. యోహాను 1:14,16,17 మరియు ప్రకటన 1:4; 22:21.

**"తండ్రియైన దేవుని నుండి మరియు యేసుక్రీస్తు నుండియు"** రెండు నామవాచకాలు కూడా విభక్తులను కల్గివున్నవి. ఇవి రెండింటిని సమానంగా విభజించి సమాన అర్థం వచ్చేలా చేసినవి. యేసుక్రీస్తు యొక్క దైవత్వం నిజమని ఋజువు చేయుటకు ఇది మరియొక మార్గముగా ఉన్నది.

**"తండ్రి యొక్క కుమారుడు"** కుమారుని ప్రమేయం లేకుండా తండ్రిని కల్గివుండుట అసంభవం అని 1 యోహాను పత్రిక నొక్కిచెపుతుంది అబద్దం భోదకులు చెప్పేదేమిటంటే ఐక్కత మరియు దేవునితో కల్గి ఉన్న బంధము ప్రత్యేకమైనది. యోహాను మరల మరల చెప్పుతున్నదేమనగా తండ్రి యొద్దకు చేరుటకు యేసే ఏకైక మార్గము

(యోహాను14:6)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 2 యోహాను. 4:6.**

**4.తండ్రివలన మనము ఆజ్ఞను పొందినప్రకారము నీ పిల్లలలో కొందరు సత్యమును అనుసరించి నడుచుచుండుట కనుగొని బహుగా సంతోషించుచున్నాను.। 5.కాగా అమ్మా, క్రొత్త ఆజ్ఞ నీకు వ్రాసినట్లు కాదు గాని మొదట నుండి మనకు కలిగిన ఆజ్ఞనే వ్రాయుచు, మనము ఒకరి నొకరము ప్రేమింపవలెనని నిన్ను వేడుకొనుచున్నాను.। 6.మనమాయన ఆజ్ఞల ప్రకారము నడుచుటయే ప్రేమ; మీరు మొదటనుండి వినినప్రకారము ప్రేమలో నడుచుకొనవలెను అనునదియే ఆ ఆజ్ఞ.।**

**వ.4** ఇది ఒక ఆరోయిస్ట్ పాసివ్ (డిపొనింట్) ఇండికేటివ్. బహుశా ఆయా ప్రాంతాలకు ప్రయాణించుచున్న సంఘసభ్యుల ద్వారా ఈ సంఘమును గూర్చి యోహాను వినియుండవచ్చును.
మీ పిల్లలు సత్యములో నడుచుట కనుగొని. ఇది బహుశా (1) సంఘములో కొందరు దైవసంభందమైన, ప్రేమ కలిగిన జీవితాలు జీవించుట (యోహాను 3-4) లేక కొంతమంది వినాశనానికి నడిపించిన తప్పుడు భోదకులు సంఘములో ఉ ఒడుటను సూచించుచున్నది.
**"తండ్రి వలన మనం చేయుటకు అందుకున్న ఆజ్ఞలు"** ఇది ఒక ఆరోయిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్. ఇది ఇదివరకే ఇవ్వబడిన ఆజ్ఞలను గూర్చిచెప్పుచున్నది. (యోహాను 13:34-55; 15:12; 1యోహా 3:11; 4:7,11-12,21)
**వ.5 "ఆరంభము నుండి వినిన ప్రకారము"** ఇది ఒక ఇంపెర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్. ఇది యేసు యొక్క ప్రారంభ బోధనలు గూర్చి చెప్పుచున్నది. (1 యోహాను 2:7,24; 3:11) ఆయన ఆజ్ఞల సారాంశాము ఒకరినొకరు ప్రేమింపవలెననియు యేసుక్రీస్తు శరీరరూపిగా వచ్చెనని నమ్మవలెననియు సూచించుట. (వచనం 70).
ఇది సువార్త సారాంశము, వ్యక్తిగతము మరియు ప్రత్యేకమైన జీవిత విధానము.
**"మీరొకరినొకరు ప్రేమింపవలెనని"** ఇది పెర్ఫెక్ట్ యాక్టివ్ సబ్జెక్టీవ్,(ఈ వచనంలోని చివరి క్రియ, నడుచుట వలె) ప్రేమ లేనివాడిగా ఉండుట, ప్రత్యేకమైన వారిగా ఉండుట తప్పుడు భోదకుల లక్షణము . ఇది ఒక వ్యక్తి క్రైస్తవుడగుటకు అవసరమైన 3 పరిక్షలను ఇది పంపించును. 1 యోహాను పత్రికలో ఈ మూడు పరిక్షలు ప్రేమ, జీవిత విధానము మరియు సిద్ధాంతము.ఈ మూడు పరిక్షలు 2 యోహాను పత్రికలో తరచుగా ప్రస్తావించబడింది (1) ప్రేమ (వ.5 1 యోహా 2:7-11; 3:11-1,4; 7:12,16-21; 5:1,2) ఆయన ఆజ్ఞలు గైగొనుట. వ.6 1 యోహాను 2:3-6; 3:1-10; 5:2-3) 3.సిద్ధాంతాల సారాంశము వ.7 1 యోహాను 1:1; 2:18-25; 4:1-6; 14-16; 5:1,5,10).
**వ.6 "మరియు ఇదియే ప్రేమ"** ప్రేమ కొనసాగుతూఉండుకార్యము, కేవలము అనుభవముకాదు,(వర్తమానకాలము ఇది ఒక భావము కాదు). ప్రేమ అనేది అందరి విశ్వాసులకు గుర్తు (1 కొరి 13; గల 5:2; 1 యోహా 4:7-21)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము.7-11.**

**7. యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెనని యొప్పుకొనని వంచకులు అనేకులు లోకములో బయలుదేరి యున్నారు.। 8.అట్టి వాడే వంచకుడును క్రీస్తు విరోధియునై యున్నాడు. మేము మీ మధ్యను నెరవేర్చిన కార్యములను చెడగొట్టకొనక మీరు పూర్ణ ఫలము పొందునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి.। 9.క్రీస్తుబోధయందు నిలిచియుండక దానిని విడిచి ముందునకుసాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు; ఆ బోధయందు నిలిచియుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు.। 10.ఎవడైనను ఈ బోధను తేక మీ యొద్దకు వచ్చినయెడల వానిని మీ యింట చేర్చుకొనవద్దు; శుభమని వానితో చెప్పను వద్దు.। 11.శుభమని వానితో చెప్పువాడు వాని దుష్టక్రియలలో పాలివాడగును.**

**వ.7 "అనేక మంది వంచకులు"** ఈ వంచకులు అనే పదం గ్రీకు పదం ప్లేయిన్ అనే పదము నుంచి వంచియున్నది. ఈ పదం నుండే ఆంగ్లములో గ్రహము అను పదం వచ్చింది ప్రాచీకకాలములో లోకములో పరలోక శరీరముల యొక్క కదలికలు గుర్తించి అధ్యాయం నక్షత్రములు స్థిరపర్చబడినవి, కాని కొన్ని నక్షత్రములు గ్రహములు సరిగా తిరిగేవి కావు. ప్రాచీనులు వీని "సంచారులు అనేవారు.

ఈ తప్పుడు బోధకులు తప్పచేయువారు లేక తప్పుగా నడిపించబడినవారు కాదుగానీ సువార్త తెలియనివారు. ఈ యోహాను రచనలలో పరిసయులు మరియు తప్పుడు బోధకులు వారు పొందుకున్న ఖచ్చితమైన వెలుగుకు వ్యతిరేఖులైరి.ఇందువలననే వీరిని క్షమించరాని పాపము చేసిన వారుగాను మరణమునకు తగిన పాపము చేసినవారిగాను పరిగణించిరి. విచారకరమైన విషయమేమంటే వారితో పాటు ఇతరులు నాశనమగుటకు కారకులైరి. పాత నిబంధన గ్రంథము ఖచ్చితముగా తెలుపుతుందేమిటంటే తప్పుడు బోధకులు వచ్చి పెద్ద సమస్యలు తెస్తారు. (మత్తయి 7:15; 24:11,24; మార్కు 13:22; 1 యోహాను 2:26; 3:7; 4:11)

**"లోకములోనికి ప్రవేశించుట"** ప్రపంచము ఇక్కడ మన భౌతిక శరీరము. ఈ తప్పుడు భోదకులు క్రైస్తవ సంఘాన్ని విడిచిపెడతారు (1 యోహాను 2:19) లేక వారు సేవ పరిచర్యలో ఉంటారు. (2 యోహాను).

**"తెలియబడని వారు"** ఈ పదము హెూమోలోగియో. ఇది బహిరంగ ఒప్పుకోలు లేదా పాపక్షమాపణను సూచించుచున్నది.

**"యేసుక్రీస్తు శరీరవతారిగా వచ్చెను"** ఈ వంచకులు క్రీస్తు వ్యక్తిత్వమును గూర్చి తప్పుడు బోధలు చేస్తూనే వుంటున్నారు. ఈ వచనము తిరిగి 1 యోహాను 4:1-6లోని ఆత్మలను పరిక్షించున్నవి.ముఖ్యముగా వారు యేసు కేవలము మానవుడని తలంచారు.(యోహాను 1:14; 1తిమోతి 3:16) నాస్టిసిజమ్ రెండు వ్యతిరేఖ నియమములు (డ్యుయలిజమ్) ఆత్మ (దేవుడు) మరియు శరీరము (పదార్థము) మధ్య ఉండే భేదాన్ని సూచించుచున్నది. వారికి యేసుక్రీస్తు సంపూర్ణ దేవుడుకాదు, సంపూర్ణ మానవుడు కాదు.

ఆరంభ నాస్టిసిజమ్లో రెండు వేదాంతపరమైన ఆలోచనలు కలవు. (1) యేసులో మానవత్వాన్ని తృణీకరించుట.(డొసిటిక్) ఆయన మావవావతారిగి ప్రత్యేక్షమైనాడు, కాని ఆత్మ మరియు (2) క్రీస్తు సిలువ మరణమును తృణీకరించారు. ఈ తెగకు చెందిన వారు (కెరింతియన్స్) "క్రీస్తుఆత్మ" ఆయన బాపిస్మము పొందినప్పుడు ఆయన మీదకు వచ్చింది మరియు తిరిగి సిలువ మరణమునకు ముందు ఆయనను విడిచి వెళ్ళిపోయింది అని నమ్ముదురు.

వర్తమానకాలము "శరీరావతారిగా వచ్చుట" అనునది యోహాను కెరింతియన్స్ సిద్ధాంతాన్నితిరస్కరించు విధానము మరియు 1 యోహాను 4:1-6 డొసిటిజమ్ను వ్యతిరేఖించు విధానము.

**"వీడు వంచకుడు మరియు క్రీస్తు విరోధి"** 1 యోహాను 2:18లో క్రీస్తు విరోధి (బహువచనం) మరియు క్రీస్తు విరోధి (ఏకవచనము) మధ్య వ్యత్యాసము ఉన్నది. ఈ బహువచనము యోహాను దినముల నందు వచ్చినది మరియు వారు సంఘము విడిచిరి. (1యోహాను 2:19) కాని ఈ ఏకవచనం (కీస్తు విరోధి) భవిష్యత్తును అంటిపెట్టుకొని ఉన్నది. అయినప్పటికినీ ఈ వచనములో ఏకవచనము వాడబడినది 1యోహాను 2:18-25లోని బహువచనము వలె వాడబడినది.

**వ.8 "నిన్ను నీవే భద్రపరుచకొనుము"** ఇది ప్రజంట్ యాక్టివ్ ఇంపెరటివ్.ఇక్కడ "చూచుకో"(బ్లెపో)అలాకారరూపముగా పాపమునకు వ్యతిరేఖంగా వాడబడినది. (మత్తయి 24o4; మార్కు 13:5; లూకా 21:8-25 అపోస్తుల కార్యముల 13:40; 1కొరి 8o9; 10:12; గల 5:12; హెబ్రీ 12:25) విశ్వాసులు వారి తప్పిదములకు వారే భాద్యులు ఎందుకనగా (1) వారికి సువార్త తెలియును (2) వారు ఆత్మను కల్గియున్నారు (3)వారు క్రీస్తులో ఎడతెగని సహవాసమును కల్గియున్నారు.

**ఎన్.ఎ.ఎస్.బి "మేము సాధించిన వాటిని మీరు పోగొట్టుకొనకుడి"**
**ఎన్.కె.జె.వి "మేము వేటి కొరకు ప్రయాసపడితిమో వాటిని పోగొట్టుకొనకుము"**
**ఎన్.ఆర్.ఎస్.వి "మేము వేటి కొరకు ప్రయాసపడితిమో వాటిని మీరు పోగొట్టుకొనకుడి"**
**టి.ఇ.వి "మేము ప్రయాసపడిన వాటిని మీరు పోగొట్టుకొనకుడి"**
**ఎన్.జె.బి "మా ప్రయాసంతా వ్యర్థమగునేమో"**

ఈ వచనములో మొదటి సర్వనామము నకు సంభదించి గ్రీకు ప్రతులలో వ్యత్యాసమున్నది. ఇది "మీరు" మైయుండవలెను (ఎన్.ఎ.ఎస్.బి,ఎన్.ఆర్.ఎస్.వి,టి.ఇ.వి) లేక "మేము" (ఎన్.కె.జె.వి). అపొస్తలుల ద్వారా వారికివ్వబడిన సువార్త యొక్క "గురి" ని చేరలేదు.

**మీరు పూర్ణఫలము పొందునట్లు :** ఇది ఒక ఆరోయిస్ట్ సబ్జంక్టీవ్. ఇది వారు సువార్తను అంగీకరించిన సందర్భాన్ని జ్ఞాపకము చేయుచున్నది. ఈ సబ్జంక్టీవ్ అనిశ్చితత్వం వారి రక్షణకు సంబందించినది కాదుగానీ పరిపక్వత మరియు వారి ద్వారా జరుగవలసిన సువార్త వ్యాపకానికి సంభందిచినది.( 1కొరి 9:27; 15:10,14,18; 2కొరి 6:1 గల 2:2; ఫిలీ 2:16; 1థెస్స 2:1; 3:5).

**ఎన్.ఎ.ఎస్.బి "క్రీస్తు బోధయందు నిలువక ముందుకు సాగు ప్రతివాడును"**
**ఎన్.కె.జె.వి "క్రీస్తు సిద్ధాంతములయందు నిలువక అతిక్రమించు ప్రతివాడును"**
**ఎన్.ఆర్.ఎస్.వి "క్రీస్తు బోధలయందు నిలిచియుండని ప్రతివాడును"**
**టి.ఇ.వి "క్రీస్తు బోధలతో నిలువక వాటిని దాటిపోవు ప్రతివాడును"**
**ఎన్.జె.బి "క్రీస్తు బోధలయందు నిలిచియుండక వాటినుండి తొలగిపోవు ప్రతివాడును"**

మొదటి "ఏస్" అను పదము యొక్క వ్యతిరేఖ ఉపయోగములను గమనించండి. సువార్త యొక్క ఆహ్వానము అందరికినీ అయితే అనుకొనని విధంగా అది తప్పుడు భోదకులకు శక్తి. ఈ శక్తివంతమైన తప్పుడు భోద రెండు ప్రెజెంట్ యాక్టివ్ పార్టిసిపుల్స్‌గా గుర్తించబడింది "వెడలిపోవుట" మరియు "నిలిచియుండకపోవుట" మొదటి వెడలిపోవుట (తొలగిపోవుట) అనునది అబద్ధ భోదకులకు ఉపయోగించు వాడుక మాట (పేరు). ఇది వారు ముందుగానే సత్యమును తెలుసుకొనియుండి, తిరస్కరించుటను సూచించుచున్నది. విశ్వాసులు సత్యవాక్కములో నిలిచియుండుట ద్వారా గుర్తించబడతారు (యోహాను 8:31; 15:7; 1 యోహాను 2:14 వ్యతిరేఖ దోరణితో 5:38; 8:31; 1 యోహాను 1:10). స్థిరముగా నుండుట ప్రత్యేకాంశము చూడుము. యోహాను 8:31.

**"దేవుని అంగీకరింపనివాడు"** "క్రీస్తు యొక్క బోధనలు" మరియు 2.వ లోని సత్యము ఒకే విధంగా ఉంటాయి. తప్పుడు బోధకులకు లేక అబద్ధ బోధకులకు మరియు వారిని వెంబడించు వారికి ప్రతిఫలము లేదు. వారు ఆత్మీయకంగా కోల్పోయినవారు ఎందుకనగా ఒకడు దేవునిని కలిగియుండవలెననిన వాడు కుమారుని కలిగియుండాలి (1 యోహాను 5:10-12).

**"అయితే"** ఇది ఒక మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము, రచయిత దృష్టికి సరియైనదిగా కనబడుచున్నది లేక రచనా సౌలభ్యము నిమిత్తము ఉపయోగించియూడవచ్చును. అబద్ధభోదకులు వత్తురు.

**"వానిని మీ యింటిలోనికి చేర్చుకొనవద్దు"**. ఇది నెగిటివ్ పార్టికల్‌తో కూడా ప్రెజెంట్ యాక్టివ్ ఇంపెరటివ్. దీని భావము కొనసాగుచుండిన కార్యమును నిలిపివేయుట (సందర్భమును నిర్ధారించవలెను).

**"గృహము"** క్రైస్తవ అధితి గృహమును సూచించును. (మత్తయి 25:35; రోమా 12:13; 1 తిమోతి 3:2; తీతుకు 1:8; హెబ్రీ 13:2 ; 1 పేతురు 4:9 లేక 3 యోహాను 5-6) అయితే ప్రయాణములో ఉన్న సేవకుని గృహ కూడికలో భోదించమని ఆహ్వానించుట (రోమా 16:5; 1 కొరి 16:9; కొలస్సి 4:15; లో ఫిలేమోన్ 2).

**"శుభమని వానితో చెప్పవద్దు"** ఇది మరియొకప్రెజంట్ యాక్టీవ్ ఇంపెరటివ్, నెగిటివ్ కల్‌తో కూడ ఉన్నది. ఈ విధమైన క్రైస్తవులతో నీవు జోడుకట్టవద్దు. వీరితో సహవాసమున్నట్లు కొంచెం కనిపించిన నిన్ను అపార్ధం చేసుకొనుటకు

వీలు కలుగుతుంది. (వ.11). ఈ దినాల్లో అలా చేయుట కష్టము. అనేకులు మేము క్రైస్తవులమని చెప్పుకొనుచున్నారు. అయినప్పటికినీ వారితో క్రీస్తుని గూర్చి చెప్పుటకు హృదయ పూర్వకముగా వారితో సంభాషణ పెట్టుకొనవలెను. ఇప్పటికి కూడా క్రైస్తవనాయకులు తప్పుడు బోధల విషయంలో జాగ్రత్తగా ఉండవలెను. ఇది క్రైస్తవ వర్గములకు చెందియుండక పోవచ్చును.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము వ.12-13.**

**12.అనేక సంగతులు మీకు వ్రాయవలసియుండియు సిరాతోను కాగితముతోను వ్రాయ మనస్సు లేక మీ సంతోషము పరిపూర్ణమవునట్లు మిమ్మును కలిసికొని ముఖాముఖిగా మాటలాడ నిరీక్షించుచున్నాను.।**
**13.ఏర్పరచబడిన నీ సహోదరి పిల్లలు నీకు వందనములు చెప్పుచున్నారు.**

**వ.12 "ఇంకనూ అనేక విషయములు కలవు మీకు వ్రాయుటకు"** ఈ మాట 3 యోహాను 13-14 వచనాల ముగింపుకు సమానంగా ఉన్నది.

**"నీ సంతోషం అధికమగును"** ఇది యోహాను పత్రికలో సహజముగా కనబడే అంశము. (యోహాను 3:29; 15:11,16,24; 17:13; 1 యోహాను 1:4) ఈ సంతోషము బోధకుని సన్నిధి పై ఆధారపడియున్నది మరియు (2) అతను చెప్పిన సత్యము యొక్క జ్ఞానముపైన ఆధారపడివున్నది. యోహాను ఇలా చెప్పెను. అతని "సంతోషము" వ.4 ప్రేమ యందు, విధేయత యందు నడుచుటలో ఉన్నది.

వ.13 ఈ వచనం మొదటి వచనంలాగ అలంకార రూపకంగా చెప్పబడిన సహోదరి సంఘము మరియు వారి సభ్యులు గూర్చి తెలియజేస్తుంది.

**చర్చించుకోను ప్రశ్నలు:-**

ఇది ఒక అధ్యాయన వ్యాఖ్యాన మార్గదర్శిని. నీ సొంత బైబిలు తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతి ఒక్కరం మనం కలిగియున్న వెలుగులో నడువవలెను. మీరు మీ బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించే అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఈ చర్చించుకొను ప్రశ్నలు ఈ పుస్తకములోని ఈ విభాగములోని ముఖ్య అంశములను గూర్చి సహాయపడుటకు ఇవ్వబడిన ఆలోచనలే గాని ఇవే ఆలోచనలు కావు.

1. 1 యోహానులో వచ్చిన ప్రశ్నలు మరల 2వ యోహానులో ప్రస్తావించబడిన ఆ పరిక్షలు వ్రాయండి?
2. ఈ పత్రిక స్త్రీకా లేదా సంఘానికి వ్రాయబడి.
3. ఈ చిన్న పత్రిక ద్వారా తప్పుడు బోధలు సంఘములో ఉన్నవి అని ఎలా తెల్పుగలవు.
4. మోసగాడు మరియు అంత్యక్రీస్తు అనగా ఏమిటి? ఎవరు?
5. 10,11 వచనాలు క్రొత్త నిబంధన ప్రకారం ఆతిథ్యం, ప్రేమ మన శత్రువులు కొరకు చూపమని చెపుతున్నాయా?

# III యోహాను

ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు.

| యు.బి.ఎస్ | ఎన్.కె.జె.వి | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి | జె.బి |
|---|---|---|---|---|
| శుభములు | గాయికి శుభములు | | పరిచయము | శుభములు |
| 1 | 1-4 | 1 | 1ఎ | 1-4 |
| | | | 1బి | |
| 2-4 | | 2-4 | 2-4 | |
| సహకారము | దాతృత్వము కొరకు | | గాయి | |
| మరియు | ఆజ్ఞ | | అభినందించబడినాడు | |
| వ్యతిరేకత | 5-8 | 5-8 | 5-8 | 5-8 |
| 5-8 | దియొత్రేఫె మరియు | | దియొత్రేఫే | దియొత్రేపే చూపిన |
| | దేమేత్రియు | | మరియు | మాదిరి విషయంలో |
| | 9-12 | 9-10 | దేమేత్రియు | జాగ్రత్త |
| 9-10 | | 11-12 | 9-10 | కలిగియుండుడి. |
| 11-12 | | | 11 | 9-11 |
| | వీడ్కోలు శుభములు | | 12 | దియొత్రేయు |
| ముగింపు శు | | 15 | ముగింపు శు | వందనములు |
| భములు | | | భములు | 12 |
| | | | 15ఎ | చివరి మాట |
| | | | 15బి | |

**పఠనా చక్రము మూడు (పే.8 చూడుము)**

పేరాగ్రాఫ్ పరిధిలో అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుట.

ఇది అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైబిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు. మిమ్ము్మను విమర్శించే అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఒకే పర్యాయములో అధ్యాయము మొత్తము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను ఐదు ఆధునిక తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగాలుగా విభజంచుట తెలుసుకొనుటకు ఆధారమైయున్నది. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నాది.

1. పేరాగ్రాఫ్ ఒకటి
2. పేరాగ్రాఫ్ రెండు
3. పేరాగ్రాఫ్ మూడు
4. మొదలగునవి

**III యోహాను యొక్క కాలానుగుణ ఆలోచనలు.**

ఎ. ఇది 2 యోహాను కంటే కొద్దిగా చిన్నది. గనుక 3 యోహాను అని పిలువబడుతుంది. 2 యోహాను మరియు 3 యోహాను స్థానిక సంఘముల కొరకు సమతూకమైన ఆసియా మైనార్‌లోని ప్రాంతములకు మొదటి శతాబ్ధములో ఇవ్వబడినవి.

బి. 2 యోహాను అబద్ధ, సంచార, వర్తమానికులతో వ్యవహరిస్తుండగా 3వ యోహాను సంచార, క్రైస్తవ,
సి. 3 యోహాను ముగ్గురు ప్రాముఖ్యమైన వ్యక్తులు కలరు.

1. గాయి (స్థానిక సంఘములోని వైవికమైన వ్యక్తి)

ఎ. బైబిల్ గ్రంథంలో ముగ్గురు గాయిలు ప్రస్తావించబడినారు. మాసిథోనియా వాడైన గాయి (అపో 19:29) దెర్బే వాడైన గాయి (అపో 20:4) కొరింథి వాడైన గాయి, (రోమా 16:23; 1 కొరింథి 1:14)

బి. 3వ యోహానులోని గాయి పెర్గెము యొక్క బిషప్‌గా యోహాను చేత నియమించబడినాడని అపోస్తలుల చట్టము చెపుతుంది.

2. థియోత్రెఫె (స్థానిక సంఘములు దైవికము లేని సమస్యలను సృష్టించు ఒక వ్యక్తి)

ఎ. కొత్త నిబంధనలో ఇక్కడ మాత్రమే ఈ వ్యక్తి ప్రస్తావన కలదు. ఈ పేరుకు అర్థము "గ్రీకు దేవతల రాజు ద్వారా పోషింపబడిన జియాస్ అనువాడు దేవతల పేరు కలిగియుండి ప్రయాణికులకు భద్రత కల్పించవలసియుండి ప్రయాణికులకు హనిచేయుట ఎంత పరిహాసము.

బి. 9,10 వచనాలలో ఈయన వైఖరి చూపించబడింది.

3. ధెమెత్రియు ఈ స్థానిక సంఘమునకు యోహాను పత్రికను మోసుకొని వచ్చినవాడు

ఎ. ఈయన ప్రయాణము చేసే ఒక సువార్తికుడు మరియు ఎఫెసి నుండి యోహాను పత్రికను మోసుకుని వచ్చిన వ్యక్తి కావచ్చు.

బి. "అపోస్తలుల చట్టము" అను సాంప్రదాయము, ఈయన ఫిలడెల్ఫియ యొక్క బిషప్‌గా యోహానుచే నియమించబడినట్లుగా చెప్పుచున్నది.

సి. ఆది సంఘము ప్రయాణము చేయు వర్తమానికులు , బోధకులు మరియు సువార్తికులను ఏ విధంగా అంచనా వేసి వారికి సహాయము చేయుదుము. 2వ శతాబ్దములో వ్రాయబడిన, కేనాన్‌లో చేర్చబడని డిడాకే లేక ద టీచింగ్ ఆఫ్‌ద ట్వెల్వ్ అపోస్టల్స్ మూడు మార్గదర్శక సూత్రములు కలిగిఉన్నది.

**పఠనా చక్రము మూడు**

పేరాగ్రాఫ్ పరిదిలో అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుట. ఇది అధ్యయన వ్యాఖ్యాన మార్గదర్శిని దీని భావము బైవిలు యొక్క మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడవవలెను. మీరు, మీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యమైన వారు. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఒకే పర్యాయములో అధ్యాయము మొత్తము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను ఐదు ఆధునిక తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగాలుగా విభజంచుట తెలుసుకొనుటకు ఆధారమైయున్నది. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నాది.

1. పేరాగ్రాఫ్ ఒకటి 2. పేరాగ్రాఫ్ రెండు 3. పేరాగ్రాఫ్ మూడు

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 3 యోహాను. 1.**

**1.పెద్దనైన నేను సత్యమును ప్రేమించు ప్రియుడైన గాయునకు శుభమని చెప్పి వ్రాయునది.**

**1. "పెద్దనైన నేను"** ఈ పదము కాపరి మరియు బిషప్‌నకు పర్యాయపదము (తీతుకు 1:5,7; అపో 20:17,28) 2 యోహాను 1లో పూర్తి నోట్ చూడుము.

**"ప్రియుడైన"** ఇది యోహాను పత్రికల యొక్క లక్షణము (1 యోహాను 2:7; 3:2,21; 4:1,7,11; 3 యోహాను 1,2,5,11) ఇది సువార్తలలోను ప్రకటన గ్రంథములోను కనిపించదు.

**"గాయి"** ఈ స్థానిక సంఘమునకు కాపరి గాయి" లేక దియొత్రెఫె అను విషయంలో పెద్ద చర్చ కలదు. లభ్యమగు ఈ కొద్ది సమాచారము నుండి అధికార పూర్వక మాటను చెప్పుట కష్టతరము. 9వ వచనం సంఘము మరియు వారు అని

ప్రస్తావించబడునబట్టి థియోత్రెఫె ఒక సంఘమునకు నాయకుడిగా మరియు గాయి దానికి సమీపముగా ఉన్న వేరే సంఘానికి నాయకుడిగా చెప్పవచ్చు. అయితే ఇది కేవలము ఊహ మాత్రమే.

**"నేను సత్యమును ప్రేమించు"** సత్యమును మరియు ప్రేమ యోహాను పత్రికలలో తరచుగా ఒకే చోట కనిపిస్తుంది (2 యోహాను 1,2,3,4; 3 యోహాను 1,3,4,8,12) సత్యము అనేది (1) పరిశుద్ధాత్మ (యోహాను 14,17) (2) కుమారుడైన యేసు (యోహాను 8:32; 14:6) (3) సువార్త వర్తమానము (యోహాను 2:2; 3:23)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 3 యోహాను. 2-4.**
**2. ప్రియుడా, నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను.। 3.నీవు సత్యమును అనుసరించి నడుచుకొనుచున్నావు గనుక సహోదరులు వచ్చి నీ సత్య ప్రవర్తనను గూర్చి సాక్ష్యము చెప్పగా విని బహుగా సంతోషించితిని.। 4.నా పిల్లలు సత్యమును అనుసరించి నడుచుకొనుచున్నారని వినుటకంటే నాకు ఎక్కువైన సంతోషము లేదు.**

2వ. ప్రార్థించుచున్నాను ఇది గ్రీకు ఉత్తరము యొక్క మాదిరిని అనుసరిస్తుంది. ఇది స్వీకరించువారికి ఆరోగ్యము సమృద్ధి శుభము కలగాలని ప్రార్థన. ప్రేమించువారికి శుభములు చెప్పటకు ఇది ఒక పద్ధతి.

**"అన్ని విషయములలో వరిల్లుచూ...సౌఖ్యముగా ఉండవలెనని"** గ్రీకు రోమా ప్రపంచములో మొదటి శతాబ్దకాలములో చేయు ప్రారంభపు ప్రార్థన ఇది.ఇది ఆరోగ్యము, ఆస్థి అభివృద్ధి, ప్రసంగీకుల కొఱకైన బైబిలు ఆధారము కాదు. సందర్భములో నుండి తీసివేయబడిన వాక్యభావములు ఏదైనా సూచించవచ్చును. దాని కాలములోనే ఆ భావము ఇవ్వనిది మరి ఏ కాలములోను ఆ భావమును ఇవ్వలేదు. అసలు రచయిత ప్రేరేపింపబడిన వ్యక్తి అతని ఆలోచనలు మనము తీసుకోవాలి మన ఆలోచనలు దానిలో పెట్టకూడదు.

**"ఆత్మ"** ఈ పదము సుఖే (ప్రాణము) అనేది న్యూమాకు పర్యాయపదము. ఇది సంపూర్ణ వ్యక్తిత్వమును సూచిస్తుంది. ఇది మనిషిలోని వేరు వేరు భాగములను సూచించుటలేదు. మానవులు ఐక్యము (ఆది 2:7) మనమే ప్రాణము మనకు ప్రాణము ఉండుట కాదు.

3 సంతోషించితిని (2 యోహాను 4; ఫిలిప్పి 4:10)

**"వచ్చి సాక్ష్యము చెప్పగా"** ఈ రెండు ప్రెజెంట్ పార్టికిల్స్ (1) ఈ సంఘము యొక్క సభ్యులు తరుచుగా ఎఫెసినకు వెళ్ళి యోహానుకు సమాచారము అందించేవారు లేక (2) ప్రయాణము చేయు సేవకులు గాయి యొక్క దాతృత్వమును యోహాను తెలియజేసిరి. వృద్ధాప్యములో ఉన్న యోహాను సులభముగా ప్రయాణము చేయలేని స్థితిలో ఉండి సంఘము ఎదుగుదల గూర్చి విని సంతోషిస్తున్నాడు.

"సత్యమును అనుసరించి నడుచుకొనుచున్నావు" క్రైస్తవ్యము ఒక శాశనము కాదు. ఇది క్రీస్తు కూడ సంబంధము గల జీవితం. ఆది సంఘ మొదటిగా ఒక మార్గముగా పిలువబడింది (అపో 9:2; 19:9,23; 24:22) సత్యము ఒక జ్ఞానము మాత్రమే కాదు ఒక సహవాసము (మొదట దేవునితో తరువాత ఒకరితో ఒకరు)

**నా పిల్లలు :** ఇది యోహాను పత్రికలో సాధారణమైన పేరు (1 యోహాను 2:12,13,18,28; 4:4; 5:21;) ఇక్కడ ప్రాముఖ్యమైనది (1) యోహాను యొక్క అపోస్తలునిగా అధికారము (2) పరిచర్యలో అతడు అతని చివరి దినములు గడిపిన రోమా సామ్రాజ్యములోని చిన్న ఆసియా (ప్రస్తుతట) సంఘము పట్ల, క్రైస్తవుల పట్ల అతనికి గల అభిమానము.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 3 యోహాను. 5-8.**
**5.ప్రియుడా, వారు పరదేశులైనను సహోదరులుగా ఉన్నవారికి నీవు చేసినదెల్ల విశ్వాసికి తగినట్లుగా చేయుచున్నావు.। 6.వారు నీ ప్రేమను గూర్చి సంఘము ఎదుట సాక్ష్యమిచ్చిరి.। 7.వారు అన్యజనులవలన ఏమియు తీసికొనక ఆయన నామము నిమిత్తము బయలు దేరిరి గనుక దేవునికి తగినట్లుగా నీవు వారిని సాగనంపిన యెడల నీకు యుక్తముగా ఉండును.। 8. మనము సత్యమునకు విధేయుల మవునట్లు అట్టి వారికి ఉపకారముచేయ బద్ధులమైయున్నాము.**

**5వ "నీవు విశ్వాసికి తగినట్లు చేయుచున్నావు"** గాయి యొక్క కార్యములు థియొత్రెఫె కార్యములకు వేరుగా వున్నవి (9,10 వచనాలు)

**"నువ్వు చేసినదెల్లా"** ఇది కార్యమునెరవేర్పును సూచించుచున్నది.ఇది ప్రయాణము చేయుచున్న సువార్తికులకు ప్రతి సందర్భములో ప్రతి సమయంలో చేసిన కార్యము.

**"వారు పరదేశులైననూ"** ఈ సంఘము ప్రయాణము చేయుచున్న సువార్తికులను ఆహ్వానిస్తూ... వారికి సహాయము చేస్తుంది. వారు సంఘమునకు ఈ సంబంధించిన వారు కానప్పటికిని గాయి వారికి సహాయము చేయుచున్నాడు. కారణం వారుకూడా అలాగు చేయుచున్నారని ఎరిగినందున.

**6వ "వారు నీ ప్రేమను గురించి సంఘము ఎదుట సాక్ష్యము వచ్చిరి"** ఎఫెసి సంఘములోని సువార్తికులు వారి ఆరాధన సమయమందు ఈ సాక్ష్యమును పంచిపెట్టు ఆచారము కల్గియుండిరి.

**ప్రత్యేకాంశము : సంఘము (ఎక్లీషియా)**

ఈ గ్రీకు పదము రెండు పదముల నుండి వచ్చిన మిశ్రమ పదము "వెలుపలికి" "పిలువబడిన". గనుక దీని భావము దేవుని చేత వెలుపలికి పిలువబడిన వారు. సెప్టుజింటులో ఈ పదము ఇశ్రాయేలియుల సమాజమునకు వాడబడుటను బట్టి ఆది సంఘము ఈ పదమును లోకసంబంధమైన వాడుకలో నుండి తీసుకొనినది.(అ.కా. 19:32,39,41) (సంఖ్యా 16:3; 20:4) పాత నిబంధన గ్రంథములోని దేవుని ప్రజల వంశములో నుండి వచ్చిన వారుగా వారికి ఈ బిరుదును వాడుకొనియున్నాడు. వారు నూతన ఇశ్రాయేలీయులు (రోమా 2:28,29; గల 6:16; 1పేతు 2:5,9; ప్రక 1:6) దేవుని సార్వత్రిక పరిచర్య నెరవేర్పు (ఆది 3:15; 12:3; నిర్గ 19:5-6; మత్త 28:18-20; లూకా 24:47; అ.కా 1:8).

సువార్తలలోను, అపోస్తలుల కార్యముల గ్రంథములోను ఈ పదము వివిధ రకములుగా వాడబడినది.

1. లోకసంబంధమైన పట్టణ సమావేశము (అ.కా 19:32,39,42.)
2. క్రీస్తునందున్న మానవాళి (మత్త 16:18 మరియు ఎఫేసీ పత్రిక.)
3. స్థానిక సంఘములోని విశ్వాసులు. మత్త 18:17; అ.కా 5:11; (ఈ వచనములలో యెరూషలేమునందలి సంఘము.)
4. ఇశ్రాయేలీయులందరు అ.కా 7:38 స్తె పను ప్రసంగములో
5. ఆయాప్రాంతాలలోని దేవుని ప్రజలు అ.కా 8:3 (యూదా మరియు పాలస్తీనా).

**మీరు యోగ్యమైన దానినే చేయుదురు** ఇది బ్రతిమాలు కొను నిమిత్తము ఉపయోగించు ఒక గ్రీకు బాషీయము ఇది ఐగుప్తులోని పప్పిరిలో కనుగొనబడినది.

**వారి మార్గమున వారిని పంపుటకు** ఇది ప్రోత్సాహపర్చుటకు, ప్రార్థించుటకు, ప్రయాణములోనున్న సేవకుల అవసరములు తీర్చుటకు వాడబడు సాంకేతిక బాషీయము.

**దేవునికి అంగీకారమైన రీతిలో** తీని భావము ప్రాముఖ్యమైన, ప్రేమతో కూడిన మరియు సమృద్ధి కలిగిన రీతిలో (కొల 1:10; 1థెస్స 2:12) విశ్వాసులు సువార్త పరిచారకులను వారు ఎవరికి పరిచర్య చేయుచుండిరో దానికి తగినట్లు వారిని అభినందించాలి.

**7వ ఎన్.ఎ.ఎస్.బి "ఆయన నామము నిమిత్తము"**
**ఎన్.కె.జె.వి "ఆయన నామము నిమిత్తము"**
**ఎన్.ఆర్.ఎస్.వి "ఆయన నామము నిమిత్తము"**
**టి.ఇ.వి "క్రీస్తు పరిచర్యలో"**
**ఎన్.జె.బి "పూర్తిగా ఆయన నామము నిమిత్తము"**

ఇది క్రీస్తు యొక్క వ్యక్తిత్వము మరియు కార్యములకు ఉదాహరణ. విశ్వాసులు యేసు నామమందు విశ్వాసముంచాలి.(రోమా 10:19; 1కొరి 12:3; ఫిలిప్పి 2:3; 1 యోహాను 3:22) ఆయన నామము కొరకు పనిచేయాలి

(మత్తయి 10:22; 24:9; మార్కు 13:13; లూకా 21:12,17; యోహాను 15:21; 20:31; అపో 4:17; 5:41; 9:14; రోమా 1:5; 1పేతురు 4:14,16; ప్రక 2:3)

**ఎన్.ఎ.ఎస్.బి "వారు అన్యజనుల వలన ఏమియూ తీసుకొనక"**

**ఎన్.కె.జె.వి "వారు అన్యజనుల నుండి ఏమియూ తీసుకొనక"**

**ఎన్.ఆర్.ఎస్.వి "వారు అన్యజనుల వలన ఏ సహాయము తీసుకొనక"**

**టి.ఇ.వి "వారు అన్యజనుల వలన ఏమియూ అంగీకరించక"**

**ఎన్.జె.బి "దేని నిమిత్తమును అన్యజనుల మీద ఆధారపడక"**

అన్యజనుల యొక్క అవిశ్వాసులకు ఉదాహరణగా మొదటి శతాబ్దపు చివరి కాలములో వాడబడినది. (5:47; 1పేతురు 2:12; 4:13) విశ్వాసులు సువార్త పనికి సహాయము చేయవలెను.ఎవరు సహాయము చేయుదురో వారు తమ హృదయమును విప్పుదురు. యోహాను కాలములో ప్రయాణములో ఉన్న భోదకులకు దనమును గూర్చిము మంచి పేరును గూర్చియు భోదింపబడేవారు దేవుని ఉపన్యాసకులు, భోదకులు, సువార్తికులు సహాయము పొందాలి. అయితే ఇది వారు చెప్పు మాటలను బట్టికాక ఎవరి పరిచర్యలో వారు సమర్పణతో పాల్గొనుచుండిరో ఆ ప్రభువును బట్టి. 8వ "బద్దులమైయున్నాము" ఇది మరల చెప్పబడిన నైతిక విలువలతోకూడిన గద్దింపు. ఒపెలియో అను పదమునకు అర్ధము ఆర్థిక బాధలలో ఉండుట. కాని అక్షరార్ధముగా ఒకని భారమును మోయుటకు ఒప్పందము చేసుకొనుట. "అట్టివారికి ఉపకారము చేయ" ఆతిధ్యము ఆది సంఘములో ఒక నైతిక షరతుగా ఉండేది (మత్తయి 25:35; రోమా 12:13; 1తిమోతి 2:2; తీతుకు 1:8; హెబ్రీ 13:2; 1పేతురు 1:9) ఎందుకనగా వారి గుడారములో నైతిక స్థితిని బట్టి.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 3 యోహాను. 9-10.**

**9.నేను సంఘమునకు ఒక సంగతి వ్రాసితిని. అయితే వారిలో ప్రధానత్వము కోరుచున్న దియొత్రెఫే మమ్మును అంగీకరించుటలేదు.। 10.వాడు మమ్మును గూర్చి చెడ్డమాటలు వదరుచు, అది చాలనట్టుగా, సహోదరులను తానే చేర్చుకొనక, వారిని చేర్చుకొన మనస్సుగలవారిని కూడ అటంకపరచుచు సంఘములో నుండి వారిని వెలివేయుచున్నాడు; అందుచేత నేను వచ్చినప్పుడు వాడు చేయుచున్న క్రియలను జ్ఞాపకము చేసికొందును.।**

**వ.9 నేను సంఘమునకు ఒక సంఘతి వ్రాయుచున్నాను.**బహుశా ఇది 1 లేక 2 వ యోహాను పత్రిక కావచ్చును లేదా పోగొట్టు కొన్న ఇతర పత్రిక కావచ్చును. 2వ యోహాను పత్రిక అనుటకు ఎక్కువ అవకాశము కలదు.

**ప్రత్యేకాంశము:** సంఘము (ఎక్లీషియా) వ.6 లో చూడుము.

**దియొత్రెఫె ప్రధానత్వము కోరుచున్నవాడు:** ఇది ఒక ప్రెజెంట్ యాక్టివ్ పార్టిసిపుల్. ఇది ఒక మిశ్రమ పదము(ఫిలియో) మరియు మొదటి స్థానము సంపాదించుట కొఱకు (ప్రోటియియొ) ఇది క్రొత్త నిబంధన గ్రంధములో ఇక్కడ మాత్రమే వాడబడింది, రెండవది కొల 1:8లో యేసు ప్రధానత్వము విషయంలో వాడబడింది.ఇతడు అధికారమును ఎదిరించువాడుగా మొదటగా ప్రస్తావించబడినవాడు, సంఘ అధికారి. ఇతడు సంఘ కాపరియా లేక ప్రాముఖ్యమైన సంఘసభ్యుడా అనునది మనకు తెలియదు. ఏమైనప్పటికిని ఇది అతని ఉద్దేశ్యములను తెలియజేస్తుంది.ఈ విధమైన అహంకారముగల వ్యక్తులు ప్రతి యుగములోను సంఘములో ఉంటున్నారు. ఇతడు నాస్టిసిజమ్ అనుచరుడా అనునది వ్రాయబడలేదు కాని అయిఉండవచ్చు.

**"మమ్ము అంగీకరించుటలేదు"** థియొత్రెఫె అపోస్థులుల అధికారాన్ని తృణీకరించుటయేగాక అపోస్తలుల సిద్దాంతలను ఎదుర్కొనుచు వారిని వెంబడించు వారిపై పగతీర్చుకొనుచున్నాడు.

**అయితే:** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము.దీని భావము శక్తివంతమైన కార్యము నేను వచ్చినపుడు అతని కార్యములను జ్ఞాపకము చేసికొందును. యోహాను ఇతని ఆలోచనలను, కార్యములను వివరంగా వర్ణించాలని ఆశపడుచున్నాడు.

1. **ఎన్.ఎ.ఎస్.బి "వాడు మమ్ములను గూర్చి చెడ్డమాటలను వదరుచు"**

**ఎన్.కె.జె.వి "వాడు మమ్ములను గూర్చి చెడ్డమాటలను వదరుచు"**
**ఎన్.ఆర్.ఎస్.వి "వాడు మమ్ములను గూర్చి చెడ్డమాటలను వదరుచు"**
**టి.ఇ.వి "వాడు మమ్ములను గూర్చి చెడ్డమాటలను వదరుచు"**
**ఎన్.జె.బి "వాడు మమ్ములను గూర్చి చెడ్డమాటలను వదరుచు"**
**2. సహోదరులను తాను చేర్చుకొనక**
**3. ఇతరులను ఆటంకపరుచుచు**
**4. సంఘములోనుండి వెలివేయుచున్నాడు.**
ఇతడు తాను గొప్పవాడైయుండగోరి ఆ స్థానము ఎవరికినీ చెందకుండునట్లు ఇతరులను ఆటంకపర్చుచు, అతనితో ఏకీభవించని వారిని బయటకు వెళ్ళగొట్టుచున్నాడు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 3 యోహాను. 11-12.**

**11. ప్రియుడా, చెడు కార్యమును కాక మంచి కార్యము ననుసరించి నడుచుకొనుము. వాడు దేవుని సంబంధి, కీడుచేయువాడు దేవుని చూచినవాడుకాడు.। 12.దేమేత్రియు అందరివలనను సత్యమువలనను మంచి సాక్ష్యము పొందినవాడు, మేము కూడ అతనికి సాక్ష్యమిచ్చుచున్నాము; మా సాక్ష్యము సత్యమైనదని నీ వెరుగుదువు.**

**వ.11 వారు చేయుచున్న చెడుకార్యములు చేయక.**ఇది ఒక ప్రెజంట్ మిడిల్ (డిపోనెంట్) ఇంపెరిటివ్. ఇది సాధారణంగా కొనసాగుచున్న కార్యమును ఆపుమని చెప్పుటకు ఉపయోగించును. ఇంగ్లీషు పదము "మిమిక్" ఈ పదము నుండి (మిమియోమాయ్) వచ్చినది. మనము ఎన్నుకొను మాదిరి విషయంలో మనము జాగ్రత్త కలిగియుండాలి. మనము మాదిరిగా ఎన్నుకొనబడిన వారు సంఘములో పరిపక్వము చెందిన క్రైస్తవులెయుండాలి. (2థెస్స 3:7,9; హెబ్రీ 6:12; 13:7) దెయెత్రియొ మంచి ఉదాహరణ, దియొత్రెఫె దీనికి చెడు ఉదాహరణ.

**మేలు చేయువాడు దేవుని సంబంధి** ఒక వ్యక్తి తాను క్రైస్తవుడు అని తెలుసుకొనుటకు యోహాను పత్రికలో మూడు పరిక్షలు కలవు. ఇది విధేయత అను పరిక్షను సూచించుచున్నది.(1యోహాను 2:3-6,28-29; 3:4-10; 5:18; 2 యోహాను 6) మిగిలిన రెండు పరిక్షలకు ఉపమానములున్నవి (1) సిద్ధాంతము (వ.3-4 మరియు (2) ప్రేమ (వ.1,2-6).

**కీడు చేయువాడు దేవుని చూచిన వాడుకాడు.** అబద్దపు భోదకులు తాము దేవునికి ముఖాముఖిగా చూచితిమని చెప్పుకొందురుగానీ వారు దేవునిని కలిగి ఉండని, ప్రేమ కలిగి ఉండని జీవితమును జీవించుదురు. ఇది యాంటినోమియన్, లిబర్టైన్ నాస్టిసిజమ్ అనుచరులను జ్ఞాపకం చేయుచున్నది. వారు రక్షణ అనగా జ్ఞానసంబంధమైన సత్యమని రూడిపర్చుచూతురుగానీ వారి నిజజీవితాలలో దేవునితో సంభందాన్ని కలిగియుండరు.

**వ. దెమేత్రియొ మంచి సాక్ష్యము పొందియున్నాడు** ఇది ఒక ప్రెజెంట్ పాసివ్ ఇండికేటివ్. నిజానికి ఇది మిషనరియైన దెమేత్రియొను గురించి యోహాను నుండి గాయికి ఒక సిపారసు ఉత్తరమైయుండవచ్చును. క్రొత్త నిబంధన గ్రంథములోని ఇతర పత్రికల కొరకు అ.కా 18:27; రోమా 18:1; 1కొరి 16:3; 2కొరి 3:1; 8:16-24; కొల 4:10 చూడుము.

**సత్యము నుండి** దెమేత్రియొ గూర్చిన మంచి తనమునకు సత్మమును సాక్ష్యముగా వివరించటము జరిగింది.

**మా సాక్ష్యము సత్యమని మీరెరుగుదురు** యోహాను క్రీస్తును గూర్చి తన సాక్ష్యము నమ్మదగినదని రూడిపర్చుచున్నాడు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము 3 యోహాను. 13-14.**
**13. అనేక సంగతులు నీకు వ్రాయవలసియున్నది గాని సిరాతోను కలముతోను నీకు వ్రాయు నాకిష్టము లేదు;। 14.శీఘ్రముగా నిను చూడ నిరీక్షించుచున్నాను; అప్పుడు ముఖాముఖిగా మాటలాడుకొనెదము. నీకు సమాధానము కలుగును గాక. మన సేహ్నితులు నీకు వందనములు చెప్పుచున్నారు. నీ యొద్దనున్న స్నేహితులకు**

**పేరు, పేరు వరుసను వందనములు చెప్పుము.**

**వ.13 ఇది 2యోహాను 12కు సరిసమానమైనది.**

**వ.14 నీకు సమాధానము కలుగును గాక** ఇది హెబ్రీ జాతీయము షాలోమ్ (లూకా 10:5)కు ఉదాహరణ. దీని భావము హల్లో లేక గుడ్‌బై. ఇది ఇక మీదట నీకు సమస్యలుండవు అని చెప్పుటయే కాక దేవుడు నీతో ఉండునుగాక అని చెప్పుచున్నది. ఇది పునరుత్థానుడైన యేసు శిష్యులతో మేడగదిలో మాట్లాడిన మొట్ట మొదటి మాటలు (యోహాను 20:19,21,26)పౌలు(ఎఫే 6:23) పేతురు (1పే 5:14)లో చివరి ప్రార్థనగా దేవుని పిల్లల కొరకు ఉపయోగించియున్నారు.

**పేరు పేరు చొప్పున** ఇది వ్యక్తిగతంగా ప్రతీ వ్యక్తిని ప్రోత్సాహపర్చుటకైన జాతీయము. ఇది ఐగుప్తు పప్పిరిలో తరచుగా వాడబడింది.

**చర్చించుకొను ప్రశ్నలు:-**

ఇది ఒక అధ్యాయన వ్యాఖ్యాన మార్గదర్శిని. నీ సొంత బైబిలు తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతి ఒక్కరం మనం కలిగియున్న వెలుగులో నడువవలెను. మీరు మీ బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించే అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఈ చర్చించుకొను ప్రశ్నలు ఈ పుస్తకములోని ఈ విభాగములోని ముఖ్య అంశములను గూర్చి సహాయపడుటకు ఇవ్వబడిన ఆలోచనలే గాని ఇవే ఆలోచనలు కావు.

1. ప్రభువు భోజనమును గూర్చిన అసలు ఆచారమును యెందుకు పొందుపరచలేదు?
2. యెందుకు యేసు శిష్యులు పాదములను కడిగినాడు? మనమును ఒకరిపాదములు ఒకరు కడుగవలెనా?
3. యెందుకు యేసు యూదాను తన శిష్యుని యెన్నుకున్నాడు?
4. యేలాగు ఒకగు తాను నిజముగా క్రైస్తవుడునని తెలుసుకొనగలడు?

1.గాయిము దేమేత్రియొ ఒకరికొకరు ఎందుకు విభన్నమైన వారు అనే విషయానికి సంభందించి అనేక సిద్ధాంతములు కలవు. వాటి కొన్ని (1) వేదాంతపరమైన కారణము (2) సాంఘీక కారణము (3) సంఘ

## అనుబంధము ఒకటి

## గ్రీకు వ్యాకరణ పదాలకు క్లుప్త వివరణ

హెల్లీనీయుల గ్రీకు అనబడే, కోయినే గ్రీకు, మహా అల్లెగ్జాండర్ (క్రీ.పూ. 336-323) మధ్యధరా ప్రాంతమును జయించిన నాటి నుండి 800 యేండ్లు (క్రీ.పూ.300- క్రీ.శ. 500) వరకు ఆ ప్రాంతపు వాడుక భాషగా ఉండినది. ఇది కేవలము విశదీకరించబడిన శాస్త్రీయమైన భాషకాదు, గానీ చిన్న ఆసియా ప్రాంతముల యందును, మధ్యధరా ప్రాంతములయందును రెండవ జాతీయ భాషగా ఉపయోగించబడిన, ఎన్నో విధములుగా క్రొత్తదైన భాష.

క్రొత్త నిబంధన రచనలలో వాడబడిన గ్రీకు భాష దానిని ఉపయోగించిన రచయితలకు ప్రత్యేకమైనది, (లూకా మరియు హెబ్రీ పత్రిక రచయితలకు ఎందుకనగా వారు అరామిక భాషను ఉపయోగించిరి. గనుక వారి రచనలు అరమిక భాషీయముల ద్వారాను, నిర్మాణ రూపముల ద్వారాను ప్రభావితం చేయబడి ఉంటుంది. అయినప్పటికినీ, కోయినే గ్రీకు భాషలో వ్రాసిన సెప్టుజింటు (పాత నిబంధన గ్రీకు తర్జుమా) చదివి, ఉదాహరించిరి. సెప్టుజింటు కూడా మాతృభాష గ్రీకు భాష కాని పండితుల వలన వ్రాయబడింది.

ఇది క్రొత్త నిబంధన గ్రంథములో సరియైన వ్యాకరణ నిర్మాణము మనము ఎదురుచూడకూడదు విషయాన్ని జ్ఞాపకం చేయుచున్నది. ఇది ప్రత్యేకమైనది, అయినప్పటికినీ ఈ క్రింది వాటిలో సమమైనదిగా ఉన్నది. (1) సెప్టుజింటు (2) యూదుల రచనలైన యెబూసియస్ మరియు (3) ఐగుప్తు దేశములో కనుగొనబడిన పప్పిరి. ఈ విధమైన పరిస్థితులలో క్రొత్త నిబంధనలో విభజనాత్మకమైన వ్యాకరణన్ని ఎదురు చూడగలమా?

కోయినే గ్రీకు భాష యొక్క వ్యాకరణ లక్షణాలు, క్రొత్త నిబంధన కొయినే గ్రీకు భాష, ఒక ద్రవ పదార్థము వంటిది. అనేక విధములుగా అది వ్యాకరణాన్ని విశదపర్చు సమయము. సంధర్భము మనకు పెద్ద మార్గదర్శిని. పదములు విశాలమైన సంధర్భాన్ని కలిగి ఉన్నాయి, గనుక వ్యాకరణ నిర్మాణము (1) ఒక వ్యక్తి యొక్క వ్యాకరణ పద్ధతి మరియు (2) ఒక ప్రత్యేక సంధర్భము వెలుగులోనే గ్రహించగలము. గ్రీకు వ్యాకరణ రూపములకును, నిర్మాణములకును, ముగింపు వివరణలు యిచ్చుట సాధ్యము కాదు.

కొయినే గ్రీకు ముఖ్యముగా మాట్లాడుటకు ఉపయోగపడు భాష. తరచుగా దీని వ్యాఖ్యానమునకు మూలము మాటల యొక్క రూపము మరియు రకము. అనేక ముఖ్య వాక్యాలలో క్రియా పదము మొదట వచ్చుట ద్వారా దాని ఆధిక్యతను కనుపర్చబడుతుంది. గ్రీకు క్రియా పదము యొక్క ముఖ్యత్వాన్ని గుర్తించుటకు మూడు ముక్కల సమాచారము చాలా ఆవశ్యకము (1) కాలము, స్వరము, భావముల ప్రాథమిక ప్రాధాన్యత (2) క్రియా పదము యొక్క ప్రాథమిక భావము. (నిఘంటువు చేయుట) మరియు (3) సందర్భము యొక్క ఒరవడి. (వాక్య విన్యాస క్రమము).

ఎ. కాలము మరియు ఉద్దేశ్యము ముగిసిపోయిన కార్యము లేక ముగింపు కాని కార్యమునకు క్రియా పదముతో ఉండిన సందర్భమునకు సంబంధించినదై యుంటుంది. ఇది సాధారణంగా "సంపూర్ణమైన" మరియు "అసంపూర్ణమైన" అని పిలువబడుతుంది.

1. సంపూర్ణమైన అను కాలము కార్యము సంభవం మీద దృష్టి పెట్టును. ఏదో జరిగింది అని చెప్పెను, గానీ దానిని మించి మరేమియూ చెప్పదు. దాని ఆరంభము, కొసాగుచున్న కార్యము, దాని ముగింపు చెప్పబడదు.

2. అసంపూర్ణమైన కాలము ఒక కార్యము ఆరంభమై కొనసాగుచుండుట మీద దృష్టి పెట్టును. ఇది శాఖలుగా జరుగు కార్యము, కొనసాగుచూ ఉండు కార్యము, వృద్ధి చెందుచున్న కార్యము అను పదముల ద్వారా దీనిని వివరించవచ్చును.

బి. గ్రంథకర్త జరుగుచున్న కార్యాన్ని ఏ విధంగా చూస్తున్నాడు అను దానిని ఆధారము చేసుకొని దాని కాలాన్ని గుర్తించవచ్చును.

1. అది సంభందించినది = ఆరోయిస్ట్
2. అది సంభవించినది మరియు ప్రతిఫలము దానిలో యిమిడి యున్నది. = సంపూర్ణమైన (పర్ఫెక్ట్)
3. అది పూర్వము సంభవించింది, దానిలో ప్రతి ఫలము దాగి యున్నది, కానీ ఇప్పుడు = (ప్లూ పర్ఫెక్ట్)
4. అది సంభవించుచున్నది = వర్తమాన కాలము
5. అది ఇంతకు పూర్వము సంభవించుచున్నది = అసంపూర్ణమైన కాలము
6. భవిష్యత్తులో అది సంభవించును = భవిష్యత్తు కాలము.

ఈ కాలాలు వ్యాఖ్యానములో ఏ విధముగా ఉపయోగపడును అను విషయాలను తెలుసుకొనుటకు ఒక బలమైన ఉదాహరణ పదము "రక్షణ". ఇది అనేక విధములైన కాలాలలో, దాని గమనము మరియు ముగింపు చూపుటకు ఇది ఉపయోగించబడింది.

1. ఆవోరిస్ట్ - "రక్షించబడెను" (రోమా 8:24)

2. పర్ఫెక్ట్ (సంపూర్ణమైన) - రక్షింపబడితిరి, మరియు ప్రతిఫలము కొనసాగుచూ ఉన్నది (ఎఫ్. 2:5, 8)

3. వర్తమాన కాలము - "రక్షింపబడుచూ ఉన్నాము" (I కొరి. 1:18; 15:2)

4. భవిష్యత్ కాలము - నిశ్చయముగా రక్షింపబడుదురు (రోమా. 5:9, 10; 10:9).

సి. క్రియా కాలాలపై దృష్టిని నిలుపుటలో, వ్యాఖాన కర్తలు అసలు రచయిత తన భావాన్ని వ్యక్తపర్చుటకు ఒక నిర్ధిష్టమైన కాలాన్ని ఎన్నుకొనుట కారణాన్ని తెలుసుకొనుటకు ప్రయత్నించేవారు. ఏ విధమైన తర్కము లేని స్థితి ఆరోయిస్ట్ కాలము. ఇది సహజంగా నిర్దేశింపబడని, గుర్తులు లేని, అలసిపోని క్రియా రూపము. ఇది సంధర్భమును స్పష్టముగా తెలియజేయునట్లు వివిధ పద్ధతులలో ఉపయోగింపబడింది. ఇది కేవలం ఒక కార్యము సంభవించింది అని మాత్రమే చెప్పును. గత కాలంలో జరిగిన కార్యాన్ని సూచనాత్మక భావములో మాత్రమే దృష్టించబడుతుంది. ఏదైనా ఇతర కాలము వాడబడిన యెడల ఏదో నిర్ధిష్టమైన కార్యాన్ని నొక్కి చెప్ప బడుచున్నదని భావము. అయితే వీటి భావమేమిటి?

1. **పర్ఫెక్ట్ టెన్స్ :** ఇది జరిగిపోయిన కాలాన్ని గూర్చియు, దాని ఫలితాన్ని గూర్చియు చెప్పును. కొన్ని మార్గాలలో ఇది ఆవోరిస్ట్ మరియు వర్తమాన కాలముల కలయిక. సాధారణంగా, ఆ కార్యము వలననైన ఫలితము లేక కార్యము ముగింపుపై దృష్టి నిలుపుతుంది. ఉదా: ఎఫే. 2:5 మరియు 8, "రక్షింపబడి యున్నారు, మరియు రక్షింపబడుచూ ఉన్నారు".

2. **ప్లూ పర్ఫెక్ట్ టెన్స్:** ఇది పర్ఫెక్ట్ టెన్స్ వంటిదై యున్నది. అయితే దీనిలో ఫలితాన్ని గురించిన ప్రస్తావన ఉండదు. ఉదా: "పేతురు ద్వారమునొద్ద బయట నిలుచుండెను" (యోహాను. 18:16)

**3. ప్రజంట్ టెన్స్ (వర్తమాన కాలము):** ఇది అసంపూర్ణమైన కార్యాన్ని గురించి చెప్పును. సాధారణంగా దీని దృష్టి కొనసాగుచూ ఉండు సంఘటన మీద ఉంటుంది. ఉదా: "ఆయన యందు నిలిచి యుండు వాడెవడునూ పాపము చేయడు, దేవుని మూలముగా పుట్టినవాడు పాపము చేయజాలడు" (I యోహాను 3:6,9)

4. **ఇంపర్ఫెక్ట్ టెన్స్:** (అసంపూర్ణతను సూచించు కాలము). ఈ క్రియా కాలములో వర్తమాన కాలంతో దీనిక గల సంభందము, 'పర్ఫెక్ట్' మరియు 'ప్లూ పర్ఫెక్ట్' కాలాలకు మధ్య ఉన్న సంబంధము వంటిది. 'ఇంపర్ఫెక్ట్' ఇంతకు

ముందు ఆరంభమై ఇప్పుడు ఆగిపోయిన అసంపూర్ణమైన కార్యాన్ని, లేక పూర్వమే ఆరంభమైన కార్య ఆరంభాన్ని సూచించుచున్నది. ఉదా: "అప్పుడు యెరూషలేము వారందరునూ ఆయన యొద్దకు బయటకు వచ్చుచూ ఉండిరి; లేక యెరూషలేము అంతయూ ఆయన యొద్దకు వెళ్ళుట ఆరంభించిరి". (మ్త. 3:5)

5. **'ఫ్యూచర్ టెన్స్' (భవిష్యత్ కాలము):** ఇది భవిష్యత్ కాలములో జరుగు కార్యముపై దృష్టిని నిలుపుట సూచించుచున్నది. ఇది సంభవముపై దృష్టి నిలుపక సంభవము జరుగుటకు అవకాశమున్నదా? అను కోణములో చూచును. సంఘటన యొక్క నిశ్చయతను గూర్చి మాట్లాడును. ఉదా: "వారు ధన్యులు, వారు..." (మత్త. 5:4-9)

**II. వాయిస్ (క్రియా పదము రూపము)**

ఎ. వాయిస్ అనునది క్రియా పదము యొక్క క్రియకు దాని కర్తకు మధ్య ఉన్న సంబంధాన్ని వివరిస్తుంది.

బి. యాక్టివ్ వాయిస్ (క్రియగల క్రియా పదము రూపము) సాధారణమైనది, ఎదురు చూచునది, క్రియా పదము యొక్క కార్యము కర్త ద్వారా జరుగుచున్నదని నొక్కి చెప్పబడని రీతిలో రూఢిగా చెప్పుట.

సి. పాసివ్ వాయిస్ (కర్మణి ప్రయోగము) 'పాసివ్ వాయిస్' అనగా వెలుపలి ప్రతినిధి వలన సంభవించిన క్రియా పదము యొక్క కార్యాన్ని కర్త పొందుకొనుట. ఈ వెలుపలి ప్రతినిధి వలన నిర్వర్తించబడిన కార్యాన్ని కర్త పొందుకొనుట. ఈ వెలుపలి ప్రతినిధి వలన నిర్వర్తించబడిన కార్యాన్ని గ్రీకు క్రొత్త నిబంధనలో ఈ క్రింద ఇవ్వబడిన 'ప్రెపోజిషన్' (విభక్త్యర్థకమైన అధ్యాయము) ద్వారాను, 'కేసెన్' (విభక్తి)ల ద్వారాను సూచించబడుతుంది.

1. hupo ద్వారా స్వకీయమైన ప్రతినిధి అబ్లేటివ్ కేస్ (విభక్తి)తో కలిసి చేయుపని (మత్త. 1:22; అ.కా. 22:30).

2. dia ద్వారా స్వకీయమైన మధ్యవర్తిత్వ ప్రతినిధి, 'అబ్లేటివ్ కేస్' (విభక్తి)తో కలిసి చేయుపని (మత్త. 1:22).

3. సాధారణంగా en ద్వారా ఒక పురుష హీనమైన ప్రతినిధి 'ఇన్స్ట్రుమెంటల్ కేస్' సాధకముగా ఉండే (విభక్తి)తో కలిసి చేయు పని.

4. కొన్ని సందర్భాలతో స్వకీయమైన ప్రతినిధి గానీ, పురుషహీనమైన ప్రతినిధి గానీ 'ఇన్స్ట్రుమెంటల్ కేస్' (సాధకముగా ఉండే విభక్తి) తో కలిసి చేయు పని.

డి. 'మిడిల్ వాయిస్' (క్రియ యొక్క మధ్య రూపము). దీని భావము క్రియా పదము యొక్క పనిని కర్త చేయుట మరియు క్రియా పదము యొక్క పనిలో నేరుగా పాల్గొనుట. తరుచుగా ఇది వ్యక్తిగత శ్రద్ధ ఎక్కువ చేయు క్రియా రూపము అని సంభోదించబడింది. ఈ నిర్మాణము ఏదో ఒక మార్గములో వాక్యములోని కర్తను గురించి నొక్కి చెప్పింది. గ్రీకులో దీనికి వివిధ రకాలైన భావాలు, అనువాదములు కలవు. ఈ రూపము యొక్క కొన్ని ఉదాహరణలు ఇక్కడ ఇవ్వబడినవి.

1. 'రిఫ్లెక్సీవ్': (కర్త యొద్దకు, వెనక్కి మళ్ళుకొను) - కర్త తనపై తాను నేరుగా చేసుకొను కార్యము ఉదా: "తనకు తానే ఉరిపెట్టుకొనెను" (మత్త. 27:5).

2. 'ఇంటేన్సీవ్': కర్త తన పైనే తాను పని చేయుట. ఉదా: సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనెను. (II కొరిం. 11:14).

3. 'రెసిప్రోకల్ ': రెండు (ఇద్దరు) కర్తలు ఒకరిపై ఒకరు కర్తవ్యాన్ని నిర్వహించుట / పని చేయుట. ఉదా: "వారేకమై ఆలోచన చేసిరి".

**III. మూడ్ (లేక "మోడ్") : భావము.**

ఎ. కొయినే గ్రీకు భాషలో 4 "మూడ్"లు (భావము) ఉన్నవి. వాస్తవంతో "క్రియాపధానికి" ఉన్న సంబంధాన్ని ఇది సూచిస్తుంది, కనీసం రచయిత ఉద్దేశ్యం ప్రకారం. మూడ్స్ (భావాలు) రెండు విశాలమైన రకములుగా విభజింపబడినవి. ఈ రెండింటిలో ఒకటి వాస్తవాన్ని (రియాలిటీ), రెండవది సాధ్యా, అసాధ్యాలను (పోటెన్షియాలిటీ (సంబ్జంక్టీవ్, ఇంపెరటీవ్ మరియు ఆప్టేటివ్) సూచించును.

బి. వాస్తవాన్ని తెలియజేయు భావము (ఇండికేటివ్ మూడ్), సామాన్యమైనదై యుండి, కార్య సంభవాన్ని, (సంభవించింది, సంభవించుచున్నది) తెలియజేయును. ఇది చరిత్ర ఆధారంగా కాకపోయినను, రచయిత ఉద్దేశ్యం ప్రకారము దాని సంభవం. గ్రీకు వ్యాకరణంలోని భావాలు (మూడ్)లలో ఇది ఒక్కటే కార్యము సంభవించిన సమయాన్ని

గురించి స్పష్టంగా చెప్పుచున్నది, అయినప్పటికీ ఇక్కడ దీని తలంపు ముఖ్యమైనది కాదు.

సి. 'సబ్జంక్టీవ్' మూడ్ భవిష్యత్తులో జరుగబోవు కార్యాన్ని వ్యక్తపర్చును. ఒక కార్యము జరగలేదు, కానీ ఆ విధంగా జరుగుటకు అవకాశములున్నవి. ఇది సాధారణంగా భవిష్యత్తును గురించి తెలుపుటకు ఉపయోగించుదురు. ఇక్కడ ఈ రెండింటికీ వ్యత్యాసమేమంటే, 'సబ్జంక్టీవ్' కొంత అనుమాన్నాన్ని వ్యక్తపర్చును. ఇది సాధారణంగా ఆంగ్లములో **"could" "would" "may",** లేక **"might",** అను పదములతో సూచిస్తారు.

డి. 'ఆప్టేటివ్ మూడ్' అనునది సిద్ధాంతపరంగా సాధ్యమను కోరికను వ్యక్తపర్చును. ఇది 'సబ్జంక్టీవ్' కంటే కొంచెం ఎక్కువగా వాస్తవానికి దగ్గరగా ఉంటుంది. 'ఆప్టేటివ్' కొన్ని షరతులను బట్టి సాధ్యమను విషయాన్ని తెలియజేయును. క్రొత్త నిబంధన ఆప్టేటివ్ తక్కువగా ఉపయోగించబడింది. ఇది ఎక్కువగా పౌలు సాధారణంగా వాడే వాక్యాలలో వాడబడింది. "అట్లనరాదు" (దేవుడు ఆ విధంగా చేయడు, కె.జె.వి.) అను వాక్యము 15 పర్యాయములు వాడబడింది. (రోమా. 3:4, 6, 31; 6:1, 15; 7:7, 13; 9:14; 11:1, 11; I కొరి. 6:15; గల. 2:17; 3:21; 6:14). ఇతర ఉదాహరణలు I థెస్స. 1:38; 20:16, అ.కా. 8:20 మరియు I థెస్స 3:11లో చూడగలము.

ఇ. 'ఇంపెరటీవ్' మూడ్ సాధ్యతను సూచించు ఆజ్ఞ, అయితే ఇక్కడ మాత్రము ప్రకటించు వాని యొక్క అభిప్రాయము ప్రాముఖ్యము. ఇది ఒక వ్యక్తికి కలిగిన స్వేచ్ఛ వలన సాధ్యము అనునది సూచించును, మరియు ఇది మరియొక వ్యక్తికి కలిగిన అవకాశములతో కూడిన షరతు వలన సాధ్యము. ఈ విధమైన ఆజ్ఞలు క్రొత్త నిబంధనలోని వర్తమానకాలములోను, 'ఆరోయిస్ట్' కాలమును సూచించు వాటిలోను కనబడును.

ఎఫ్. కొన్ని వ్యాకరణాలు పార్టిసిపుల్ (అసమాపక క్రియల)ని మరియొక రకమైన (మూడ్) భావముగా చెప్పుదురు. ఇది క్రొత్త నిబంధన గ్రీకులో సర్వసాధారణం, దీనికి సాధారణంగా వెర్బల్ యాడ్జక్టీవ్ (Verbal Adjective) అని అంటారు. ఇవి దేనికి సంబంధించి యున్నవో ఆ ముఖ్య క్రియా పదము (Main Verb)తో కూడా తర్జుమా చేయబడును. ఈ అసమాన క్రియలను (పార్టిసిపుల్స్) వివిధ రకాలుగా తర్జుమా చేయుదురు. ఈ విషయంలో సాధ్యమైనన్ని ఇంగ్లీషు తర్జుమాలను పరిశీలించుట మంచిది. బేకర్ రచించిన "ద బైబిల్ ఇన్ ట్వంటీ సిక్స్ ట్రాన్స్‌లేషన్స్" అత్యధికంగా సహకారముగా ఉంటుంది.

జి. కార్యము సంభవించిన కాలాన్ని ఏదియు గుర్తించలేని విధంగా 'ఆరోయిస్ట్ యాక్టీవ్ ఇండికేటివ్' (Aorist Active Indicative) గుర్తిస్తుంది. ఏ ఇతర కాలము గానీ, 'వాయిస్' (Voice) గానీ అసలు రచయిత వ్యక్తపర్చవలెనని కోరుకొనిన ప్రత్యేకమైన, వ్యాఖ్యాన సంబంధమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది.

**IV.** గ్రీకు భాషా పరిజ్ఞానము లేని వారికి ఈ క్రింద ఇవ్వబడిన పాఠ్యపుస్తకాలు అవసరమైన సమాచారము అందించును.

A. Friberg, Bargara and thimothy, Analytical Greek New Testment, Grand Rapids : Baker, 1988.

B. Marshall, Alfred. Interlinear Greek-English New Testment, Grand Rapids; Zondervan, 1976.

C. Mounce, William D. The Analytical Lescicon to the Greek New Testment; Grand Rapids; Zandervan, 1993.

D. Summers, Ray, Essentials of New Testment Greek, Nashville; Broadman, 1950.

E. Accademically accredited Koine Greek Correspondance course available through Moody Bible - Institute in Chicago, IL.

**V. నామవాచకములు (Nouns) :**

ఎ. వాక్యములోని ఇతర భాగాలలో నామవాచకానికుండే సంబంధాన్ని బట్టి నామవాచకముల రూపము (Case) ని బట్టి ఆయా రకములుగా విభజించిరి. రూపము అనునది పరిస్థితిని బట్టి నామ వాచకములో జరుగు రూప మార్పు. ఇది వాక్యములోని ఇతర భాగములతో నామవాచకానికి గల సంబంధాన్ని బట్టి మారును. కొయినే గ్రీకు భాషలో నామవాచకముల ఆయా రూపములలోని పనులను విభక్త్యర్థకమైన అవ్యయముల (Preposition) ద్వారా సూచించబడును. నామవాచకము యొక్క స్థితి యొక్క రూపము ఆయా సంబంధాల వలన గుర్తింపబడవచ్చును. గనుక విభక్త్యర్థకమైన అవ్యయములు (Prepositions) ఈ పనులను (ఈ స్థితులను) స్పష్టముగా విభజించగల స్థాయికి వృద్ధి చెందినవి.

బి. గ్రీకు రూపములు (స్థితులు, Cases) ఈ క్రింద ఇవ్వబడిన 8 రకములుగా విభజింపబడినవి.

1. ప్రథమా విభక్తి (Nominative Case) (రూపము) పేరు పెట్టుటకును, సహజంగా ఇది వాక్యములోని లేక వాక్య భాగములోని కర్తను గురించి చెప్పుటకు ఉపయోగింపబడుతుంది. ఇది క్రియా పదముతో కూడ స్థిరముగా ఉండు నామవాచకములకును, క్రియా విశేషణములకును కూడా కలిపి "అలా జరుగవచ్చు", "అలా మారవచ్చు" అని (to be, become) వాడబడినవి.

2. Genitive Case : ఇది వర్ణనకు ఉపయోగించబడింది మరియు అది ఏ పదానికి సంబంధించినదై యున్నదో దాని యొక్క విలువ దీనికి ఇవ్వబడుతుంది. ఇది "ఏ రకము" అను ప్రశ్నలకు జవాబు చెప్పింది. సాధారణంగా ఇది ఆంగ్లములో Preposition (విభక్త్యర్థకమైన అవ్యయము యొక్క) "of" ద్వారా వ్యక్తపర్చబడుతుంది.

3. Ablative Case : 'జెనిటివ్ కేస్' వలె ఇది ఆ వాక్యములో జరుగు మార్పును తెలియజేయును, కానీ ఇది విడిపోవుటను వివరించును. ఇది సాధారణంగా సమయము, కాలము, ఆధారము మరియు స్థాయిని ప్రత్యేకమగుటను వివరించును. ఇది తరచుగా ఆంగ్లములో "from" (నుండి) అను విభక్త్యర్థక అవ్యయము ద్వారా తెలియజేయును.

4. Dative Case : వ్యక్తిగత ఆశక్తిని గురించి వివరణ యిచ్చును. ఇది వ్యతిరేఖముగా కావచ్చును లేక అనుకూలముగా ఉండవచ్చును. తరచుగా ఇది అస్పష్టమైన కర్మిణి ప్రయోగము. ఇది తరచుగా ఇంగ్లీషు Preposition "to" (కొరకు) ద్వారా తెలియజేయును.

5. Locative Case : ఇది కూడా Dative Case వలె పనిచేయును, అయితే దాని సమయంలో, కాలంలో లేక కర్మ సంబంధమైన హద్దులలో విరించును. ఇది సాధారణంగా ఆంగ్ల Prepositions is, on, at, among, during, by, upon and beside (లోపల, మీద, వద్ద, మధ్యలో, ఆ కాలంలో, పైన మరియు ప్రక్కన) అను వాటి ద్వారా తెలియచేయబడుతుంది.

6. Instrumental Case : ఇది కూడా Dative Case మరియు Locative Case లలో వలె పనిచేయును. ఇది మార్గాన్ని లేక సమాజమును తెలియజేయును. ఇది ఆంగ్ల Preposition "by" or with (ద్వారా, తో) అను పదముల ద్వారా తెలియజేయబడును.

7. Accusative Case : ఒక కార్యము యొక్క ముగింపును గురించి తెలియ జేయును. ఇది దాని మితిని గురించి తెలియజేయును. ఇది ముఖ్యముగా ఉపయోగించుకొనునది Main Object. ఇది "How far"? లేక "To What extent" (ఎంత వరకు, ఎంతకాలము) అను వాటి ద్వారా జవాబు చెప్తుంది.

8. Vocative Case: ఇది నేరుగా ఒక దానిని గురించి చెప్పుటకు ఉపయోగింపబడినది.

**VI. CONJECTIONS AND CONNECTORS**

ఎ. గ్రీకు భాష అతి సంక్లేమమైన భాష, ఎందుకనగా అది అనేక Connectors (సంధి చేయు పదములు) కలిగియున్నది. అవి ఆలోచనలను కలుపును (వాక్య భాగములు, వాక్యములు మరియు పేరేగ్రాఫ్ విభాగములు). అవి లేకపోవుట అనునది తరచుగా వివరణాత్మకంగా ప్రాముఖ్యము. నిజానికి ఈ సంధి చేయు పదములు రచయిత మనసును గ్రహించుటకు దారి చూపును. రచయిత ఏమి తెలియజేయవలెనని ఆశపడుచున్నాడో అది తీర్మానించుటకు ఇది చాలా ప్రాముఖ్యము.

బి. ఇక్కడ కొన్ని Conjunction మరియు Connections, మరియు వాటి భావము ఇవ్వబడినవి. (ఈ సమాచారము H.E. Dana మరియు Juliank. Mantey వ్రాసిన 'ఏ మాన్యువల్ గ్రామర్ ఆఫ్ ద గ్రీకు న్యూ టెస్టమెంట్' నుండి గ్రహించినది).

1. Time Connectors (సమయాన్ని తెలియజేయు పదములు) When "ఎప్పుడు"

ఎ. ఎపెయి, ఎపియిడ్ఈ, హొపాటె, హోస్, హొటె, హొటన్ (కర్త) "When" (ఎప్పుడు).

బి. హెవోస్ - While (ఎప్పుడైతే)

సి. హోటాన్, ఎపన్ (కర్త) "Whenever"

డి. హెవోస్, అక్రి, మెక్రి (కర్త) "Until" (వరకు)

1) ప్రివ్ (ఇన్ఫినిటివ్) - "before"

1) హోస్ - "Since, "When", "as"

2. Logical Connections

ఎ. ఉద్దేశ్యము:

1. హిన (కర్త), హోపోస్ (కర్త), హోస్ - "in order that", "that"

2. హోస్టే (articular accuative infenitive) - "that"

3. ప్రోస్ (articular accusative infinitive) లేక "ఎయిస్" (articular accusative infinitive) - "that"

బి. ప్రతిఫలము (ఉద్దేశ్యమునకు, ప్రతిఫలానికి వ్యాకరణములో అతి దగ్గర సంబంధమున్నది)

1. హోస్టే (infinitive, ఇది చాలా సహజం) "in order that", "thus"

2. హివ (కర్త) - "అందును బట్టి" (so that)

3. అర - "so" (కాబట్టి)

సి. కారణము లేక సాధారణము

1. గర్ (కారణము / ప్రభావము లేక దారి తీసిన పరిస్థితి / ముగింపు) "కొరకు" "ఎందుకనగా"

డి. అనుమేయమైన (ఊహించతగిన)

1. అర, పోయినన్, హోస్టే - "అందును బట్టి"

2. డైవో, (Strongest in ferential conjuction) - "on which account, "where-fore" "there-fore"

3. ఓయిన్ - "అటు తరువాత", "గనుక", అప్పుడు", "బదులుగా"

4. టాయ్‌నోయాన్ - "ఆ ప్రకారముగా"

ఇ. విరోధముగా లేక విభేదముగా

1. అల్ల (బలమైన విరోధము) - "కానీ", "తప్ప" (except)

2. డె - "కానీ" "ఏ విధముగానైనను", "అయినప్పటికినీ", on the other hand,

3. కాయ్ - "కానీ"

4. మోటోయి, ఓయున్ - "ఎలాగైనను"

5. ప్లేన్ - దానికి బదులుగా (ఎక్కువగా లూకా సువార్తలో)

6. ఓయున్ - "ఎలాగైనను"

ఎఫ్. పోల్చుట

1. హోస్, కాతోస్ (introduce comparitive clauses)

2. కాటా (in compounds, కాతో, కాతోటి, కాతోస్పర్, కాతాపర్)

3. హోసోస్ (హెబ్రీ పత్రికలో)

4. ఈ - "కంటే"

జి. కొనసాగించుటకు చేయు లేక వరస

1. డే - "మరియు" "ఇప్పుడు"

2. కాయ్ - "మరియు"

3. దేమ్ - "మరియు"

4. హిన - ఓయున్ - "అది"

5. ఓయున్ - "అప్పుడు" (యోహానులో)

హెచ్. నొక్కి చెప్పుటకు ఉపయోగించునవి.

1. అల్ల - "నిశ్చయమైన", "ఔను", "నిజానికి"

2. అర - "నిజముగా" "నిశ్చయముగా" ' 'స్పష్టముగా"

3. గర్ - "కానీ నిజంగా", "నిశ్చయముగా", "నిజముగా"

4. డె - "నిజముగా"

5. ఇయన - "కూడ"

6. కాయ్ - "కూడ", "నిజముగా", "స్పష్టముగా"

7. మెంటోయ్ - "నిజముగా"

8. ఓయున్ - "నిజముగా, "వీటన్నిటిని బట్టి"

## VII. షరతులతో కూడిన వాక్యములు

ఎ. షరతులతో కూడిన వాక్యమనగా ఒకటి లేక దానికంటే ఎక్కువ షరతులు ఉన్న వాక్యమని భావము. ఈ వ్యాకరణ నిర్మాణము వాఖ్యానమునకు సహాయపడుతుంది, ఎందుకనగా వాక్యములోని క్రియ పని చేయుటకు లేక చేయక పోవుటకు కారణాలను, షరతులను మరియు పరిస్థితులను తెలియ జేయును. 4 రకముల షరతులు ఉన్నవి. గ్రంధకర్త ఉద్దేశ్యము ప్రకారము నిజమని ఆరోపించ తగిన స్థితి నుండి లేక రచనా ప్రయోజనము నిమిత్తమైన పరిస్థితి నుండి కేవలము కోరికయగు స్థితి వరకు కొనసాగును.

బి. మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము "అయితే" (if) అను పదముతో కూడ వ్యక్తీకరించబడినప్పటికినీ గ్రంధకర్త ఉద్దేశ్యం ప్రకారం నిజమని ఆరోపించుతుంది, లేక రచనా ప్రయోజనము నిమిత్తము అని చెప్పును. అనేక సంధర్భాలలో ఇది (Since) "అందువలన" అని తర్జుమా చేయబడింది. ఏది ఏమైనప్పటికినీ మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యములన్నీ సత్యమని చెప్పుట లేదు. తరచుగా వీటిని వాదించుటకు, లేక పొరపాటును ఎత్తి చూపుటకు ఉపయోగించిరి. (మత్త. 12:27).

సి. రెండవ తరగతి షరతులతో కూడిన వాక్యము సర్వ సాధారణంగా సత్యానికి వ్యతిరేఖముగా ఉంటుంది. సత్య దూరమైన విషయాలను గురించి చెప్పును.

ఉదా: 1. ఈయన ప్రవక్తయైన యెడల తన్ను ముట్టుకొనిన ఈ స్త్రీ యెవతెయో, ఎటువంటిదో యెరిగియుడును. (లూకా 7:39).

2. "మీరు మోషేను నమ్మినట్టయిన నన్నును నమ్ముదురు. మీరతని లేఖనములు నమ్మని యెడల నా మాటలు ఏలాగు నమ్ముదురు" (యోహాను 5:49)

3. "నేనిప్పటికినీ మనుష్యులను సంతోషపెట్ట గోరుచుండిన యెడల, క్రీస్తు దాసుడను కాకయే పోవుదును" గల. 1:10.

డి. మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము సాధారణంగా భవిష్యత్తులో జరుగు కార్యములను గురించి చెప్పును. ఆ కార్యము జరుగుటకు ఉన్న అవకాశమును గురించి చెప్పును. ఇది సాధారణంగా సంభవించుటను గూర్చి చెప్పును. వాక్యములో అది లేక ఇది అను పదము మీద ప్రధాన క్రియా పదము యొక్క పని అనిశ్చయము. మొదటి యోహాను నుండి ఉదాహరణలు : 1-6-10; 2:4, 6, 9, 15, 20, 21, 24, 29, 29: 3:21, 4:20; 5:14, 16;

ఇ. నాల్గవ షరతులతో కూడిన వాక్యము జరుగునని చెప్పుటకు అవకాశము లేనిదిగా ఉంటుంది. క్రొత్త నిబంధనలో ఇది అసాధారణము. నిజానికి సంపూర్ణమైన 4వ తరగతి షరతులతో కూడిన వాక్యము లేదు. దీనిలో రెండు భాగములు వివరణకు సరి పడునట్లు లేవు. 4వ తరగతి షరతులతో కూడిన సగము వాక్యము (ప్రారంభ భాగము)నకు ఉదాహరణ I పే. 3:14. రెండవ సగము భాగము (ముగింపు భాగము)నకు ఉదాహరణ అ.కా. 8:31.

## VIII. నిషేదములు:

ఎ. Me అను పార్టికల్‌తో కూడా Present Insparitive (ఒంటరిగా మాత్రము కాదు) కూడ కొనసాగుచుండిన

కార్యము ఆపివేయబడుటను నొక్కి చెప్పును. కొన్ని ఉదాహరణలు : "భూమి మీద ధనము సమకూర్చుకొనవద్దు..." (మత్త. 6:19); "మీ ప్రాణమును గూర్చి చింత పడవద్దు" (మత్త. 6:25). "మీ అవయములను దుర్నీతి సాధనముగా పాపమునకు అప్పగింపకుడి..." (రోమా. 6:13). "దేవుని పరిశుద్ధాత్మను దుఃఖ పర్చుకుడి...." (ఎఫే. 4:30); మరియు "మధ్యముతో మత్తులై యుండకుడి..." (ఎఫే. 5:18).

బి. Me పార్టికల్‌తో కూడ అవోరిస్ట్ సబ్జంక్టీవ్ "కనీసం ప్రారంభం కాని విషయాన్ని" నొక్కి చెప్పుచున్నది. కొన్ని ఉదాహరణలు: '.... అని తలంచవద్దు" (మత్త. 5:17); "... చింతించ వద్దు" (మత్త. 6:31) "... సిగ్గు పడవద్దు" (II తిమోతి. 1:8).

సి. Subjective Mood తో Double negative అనునది చాలా బలముగా వ్యతిరేఖతను తెల్పుటకు ఉపయోగించుదురు. "కాదు, అలా ఎన్నటికి కాదు" లేక "ఏ పరిస్థితులలోను అలా జరగదు". కొన్ని ఉదాహరకణలు: "అతడెన్నటికినీ మరణము పొందడు" (యోహాను. 8:51) : "కలుగ జేయుకుండుటకై నేనిన్నటికినీ..." (I కొరి. 8:13).

**IX. ఆర్టికల్ (ARTICLE)**

కోయినే గ్రీకు భాషలో Definite Article (నిర్దిష్టోప పదము) "the" ఆంగ్లములో వలెనే పని చేయును. దీని ముఖ్యమైన పని ఏదనగా వేటగాని కుక్కవలె ఆనవాలు చూపుట. పదము, పేరు లేక వాక్యముపైకి ఒకని దృష్టిని మళ్ళించుట దీని పని. క్రొత్త నిబంధన గ్రంథము ఒక్కొక్క రచయిత ఒక్కొక్క విధంగా వాడి యున్నాడు. Definite article ఈ క్రింది విధంగా కూడా పని చేయును.

1. దృష్టాంతము కనుపరుచు సాధనము వలె విభేదించు సాధనముగా పని చేయును.

2. ఇంతకు పూర్వమే పరిచయము చేయబడిన విషయము లేక వ్యక్తికి సూచనగా చూపించుటకు పనిచేయును.

3. క్రియా పదముతో కూడియున్న వాక్యములో కర్తను గుర్తించు మార్గముగా పనిచేయును.

ఉదా: "దేవుడు ఆత్మయై యున్నాడు" యోహాను. 4:24; "దేవుడు వెలుగైయున్నాడు" I యోహాను. 1:5; "దేవుడు ప్రేమయై యున్నాడు" 4:8,16.

బి. ఆంగ్లములోని 'x' లేక 'xn' వలె కొయినే గ్రీకు భాషలో Definete Article లేదు.

Indefinite Article లేకపోవుట వలన దాని భావము.

1. ఒక విషయం యొక్క స్వభావము లేక విలువ మీద దృష్టి ఉండుట.

2. ఒక విషయము యొక్క రకముల మీద దృష్టి యుండుట

సి. Article యొక్క పని ఏమిటో తెలుసుకొనుటకు క్రొత్త నిబంధన పండితులు విశాలమైన ప్రయత్నములు చేసిరి.

**X. గ్రీకు క్రొత్త నిబంధన గ్రంధములో ప్రాధాన్యత చూపించుటకు మార్గములు:**

ఎ. క్రొత్త నిబంధన గ్రంధములో ఒక విషయాన్ని నొక్కి చెప్పుటకు ఉపయోగించిన సాంకేతిక విధానాలు. పొందికగా, పద్ధతి ప్రకారము ఉపయోగించు రచయితలు లూకా మరియు హెబ్రీ పత్రిక గ్రంధ రచయితలు.

బి. ఇంతకు ముందే నేను చెప్పినట్లుగా 'అవోరిస్ట్ యాక్టీవ్ ఇండికేటివ్' నొక్కి చెప్పుటకు "గుర్తు" గాను, స్థిరంగా ఉపయోగింపబడినదిగా ఉన్నది, కానీ ఏ ఇతర Voice గానీ కాలము గానీ, లేక Mood వ్యాఖ్యాన ప్రాముఖ్య ప్రయోజనము కొఱకు ఉన్నది. దీని భావము అవోరిస్ట్ యాక్టీవ్ ఇండికేటివ్ ప్రాముఖ్యత వ్యాకరణ సంబంధమైన ఆలోచనలలో తరచుగా వాడబడలేదు. ఉదా: రోమా. 6:10 (రెండు పర్యాయాలు)

సి. కొయినే గ్రీకు భాషలో పద క్రమము.

1. కొయినే గ్రీకు ఇంగ్లీషు వలె పద క్రమములో వేరొక భాషపై ఆధారపడునది కాక ఒక ప్రత్యేక రూపమై యున్నది. గనుక రచయిత పద క్రమమును చూపుటకు సాధారణ పద క్రమాన్ని ఉపయోగించవచ్చును.

ఎ. రచయిత, చదువుచున్న వ్యక్తికి నొక్కి చెప్పవలెననుకొనిన విషయము

బి. చదువుచున్న వ్యక్తిని ఆశ్చర్యపర్చు విషయం.

సి. రచయిత లోతుగా ఆలోచించే విషయం.

2. గ్రీకులో సాధారణ పదక్రమము సరి చేయబడని సమస్య. అయినప్పటికినీ, ఉపయోగములో ఉన్న పదక్రమము ఈ విధంగా ఉంటుంది.

ఎ. క్రియా పదములు చేర్చుటకు

1. క్రియా పదము

2. కర్త

3. పూర్తి చేయు భాగము (Complement)

బి. సకర్మకమైన క్రియ (Transitive Verb)

1. క్రియ

2. కర్త

3. కర్మ

4. Indirect Object

5. విభక్త్యర్థకమైన అవ్యయముతో కూడిన వాక్యము.

సి. నామవాచక వాక్యాలు.

1. నామవాచకము

2. Modifier

3. విభక్త్యర్థకమైన అవ్యయముతో కూడిన వాక్యము

3. పద క్రమము భాష్యము చెప్పు విషయంలో ఒక ముఖ్యమైన సంగతిగా ఉంటుంది. ఉదా:

ఎ. ''తమతో పాలివారమనుటకు సూచనగా నాకును, బర్నబాకును కుడిచేతిని ఇచ్చిరి'' (గల. 2:9). ''పాత వారమనుటకు సూచనగా కుడిచేతిని ఇచ్చిరి'' అను వాక్య భాగమును విభజించి దాని ప్రాధాన్యతను నొక్కి చెప్పిరి.

బి. ''క్రీస్తుతో కూడ'' అను భాగాన్ని ప్రారంభ భాగములో ఉంచిరి. మరణము కేంద్రమైయున్నది.

సి. ''నానా సమయములలోను, నానా విధములుగా'' (హెబ్రీ. 1:1) అను వాక్య భాగము వచనములో మొదటి భాగములో ఉంచబడింది. విభేధముగా కనిపించు ఈ రీతిలో దేవుడు తనను తాను బయలుపర్చుకొనెను, ఇది ప్రత్యక్షతకు నిదర్శనముగా లేదు.

డి. సాధారణంగా నొక్కి చెప్పబడు విధానము కొంత మేరకు ఈ క్రింది వాటి ద్వారా కనపరచబడింది.

1. క్రియ యొక్క మరియొక రూపములో ముందుగానే కనబడిన సర్వనామము మరలా మరలా ప్రస్తావించబడుట. ఉదా: ''యుగ సమాప్తి వరకు మీతో ఉందును'' (మత్తయి. 28:20)

2. అవసరమగు Conjunction లేక ఒక మాట, పదము, వాక్య భాగము, లేక వాక్యమును ఇతరములతో కలుపుటకు అవసరమైన సాధనము లేకపోవుట. దీనిని సంధి చేయక విడిచి పెట్టబడుట (కలుపబడని) అని అందురు. వీటిలో ఒక దానిని మరియొక దానితో చేర్చు సాధనము అవసరమైనది, కానీ అది లేకపోవుట దృష్టిని ఆకర్షించింది: ఉదాహరణలు :

ఎ. ధన్యతలు, మత్త. 5:3 - (పట్టిక నొక్కి చెప్పబడింది).

బి. యోహాను. 14:1 (క్రొత్త అంశము).

సి. రోమా 9:1 (క్రొత్త విభాగము).

డి. II కొరి. 12:20 (పట్టిక నొక్కి చెప్పబడింది).

3. ఇవ్వబడిన వాక్యభాగములో పదములు, వాక్య భాగములు మరలా మరలా చెప్పబడుట. ఉదాహరణలు:

"దేవుని మహిమకు కీర్తి కలుగుటకై" (ఎఫే. 1:6, 12, 14). ఈ వాక్య భాగము త్రిత్వములోని ముగ్గురు వ్యక్తుల పనిని తెలియజేయుచున్నది.

4. పదముల మధ్యలో జాతీయములు లేక పద విన్యాసములు (స్వరం) వాడుక.

ఎ. తేలికగా చెప్పే మాటలు euphemisms - మరణము అను నిసస్త్రదించు మాటలకు బదులుగా నిద్ర అను మాట వాడబడుట. యోహాను (11:11-14) లేక పాదములు అను మాటను పురుషుల అంగములకు వాడుట (రూతు. 3:7-8; I సమూ. 24:3).

బి. దేవునికి బదులుగా వాడు మాటలు Circumslocutions - దేవుని పేరుకు బదులుగా వాడబడిన పదములు, "పరలోక రాజ్యము" (మత్త. 3:21) లేక "పరలోకము నుండి ఒక స్వరము" (మత్త. 3:17)

సి. మాటల రూపాలు

1. విస్తరించి చెప్పుటకసాధ్యమైన (మత్త. 3:9; 5:29-30; 19:24)

2. శాంతముగా చెప్ప వార్ఝ్మాలాలు. (మత్త. 3:5; అ.కా. 2:36).

3. అచేతనమందు చేతనత్వారోపణము Personification (I కొరి. 15:55)

4. వక్రోక్తి (గల. 5:12)

5. పద్యభాగ పఠన భాగాలు (ఫిలి. 2:6-11)

6. పదముల మధ్య స్వర విన్యాసములు

ఎ. "సంఘము"

I) "సంఘము" (ఎఫే. 3:21)

II) "పిలుపు" (ఎఫే. 4:1,4)

III) "పిలువబడెను" (ఎఫే. 4:1,4)

బి. "స్వతంత్రులు"

I) "దాసి" (గల. 4:31)

II) "స్వాతంత్ర్యము" (గల. 5:1)

III) "స్వతంత్రులు" (గల. 5:1)

డి. సహజమైన భాష - సంస్కృతికి సంబంధించిన మరియు ప్రాముఖ్యమైన భాష.

1. "ఆహారము"నకు గుర్తుగా వాడబడినది (యోహాను. 4:31-34)

2. దేవాలయమునకు గుర్తుగా వాడబడినది (మోహాను. 2:19; మత్త. 26:61)

3. "ద్వేషము" అనునది "దయ"కు హెబ్రీ భాషలోని జాతీయము (ఆది. 29:31; ద్వితి. 21:15; లూకా 14:36; యోహాను. 12:25; రోమా.9:13).

4. అందరు × అనేకులు. యెషయా 53:6 ("all అందరు") ను 53:11 మరియు 12 ("many సమస్త జనులు") పోల్చి చూడుము. రోమా 5:18 మరియు 19లో ఇవి పర్యాయపదాలు.

5. ఒక ఏకైక పదముగా వాడుటకు బదులుగా సంపూర్ణమైన భాషా వాక్యముగా వాడుట. ఉదా: "ప్రభుమైన యేసుక్రీస్తు".

6. autos ప్రత్యేక రీతిలోవాడబడుట.

ఎ. ఇది ఆర్టికల్ (attributive position) ఆరోపించదగిన స్థితితో కూడా యుండినపుడు ఇది ఆయనవలె అని తర్జుమా చేయబడును.

బి. ఆర్టికల్ లేని స్థితిలో (Predicative position) Intensive reflective pronoun వలె స్థిరమని రూఢిపర్చునట్లు "తానే" "ఆమెయే" లేక "అదే" అని తర్జుమా చేయవచ్చును.

ఇ. మాతృభాష గ్రీకు భాష కాని బైబిలు విద్యార్థులు నొక్కి చెప్పబడిన (ప్రాముఖ్యత ఇవ్వబడిన విషయాలు) విషయాలను వివిధ మార్గాలలో గుర్తించవచ్చును.

1. అనలిటికల్ లెక్సికన్ మరియు ఇంటర్ లీనియర్ గ్రీకు / ఆంగ్లము నిఘంటువు ఉపయోగించుట ద్వారాను.

2. ఆంగ్ల తర్జుమాలు ఒక దానితో ఒకటి పోల్చి చూచుకొనుట ద్వారాను, ముఖ్యముగా తర్జుమాల సిద్ధాంతాల ద్వారాను. ఉదా: "word for word" తర్జుమాను (కె.జె.వి, ఎన్.కె.జె.వి, ఎ.ఎస్.వి, ఎన్.ఎ.ఎస్.బి, ఆర్.ఎస్.వి, ఎన్.ఆర్.ఎస్.వి) డైనమిక్ ఈక్వలెంట్"తో (విలియమ్స్, ఎన్.ఇ.వి, ఎన్.ఇ.బి, ఆర్.ఇ.బి, జె.బి, ఎన్.జె.బి, టి.ఇ.వి). ఇక్కడ ఒక మంచి సహాయకారి. బేకర్ ప్రచురించిన, ద బైబిల్ ఇన్ ట్వంటీ సిక్స్ లాంగ్వేజెస్.

3. Joseph Bryant rotherhan రచించిన, the Emphasised Bible, (Kreegel, 1994).

4. రాబర్ట్ యంగ్ రచించిన, యంగ్స్ లిటరల్ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ ద బైబిల్ (గార్డియన్ ప్రెస్, 1976).

వ్యాకరము అధ్యయనము చేయుట విసుకు పుట్టించును గానీ సక్రమమైన వ్యాఖ్యానానికి ఇది అవసరము. ఈ క్లుప్త వివరణలు, వ్యాఖ్యానాలు, ఉదాహరణలు ఈ సంపుటిలో ఇవ్వబడిన వ్యాకరణ సంబంధమైన సూచనలను ఉపయోగించునట్లు గ్రీకు భాష తెలియని వారిని చైతన్య పర్చుటకును, ధైర్యపర్చుటకును ఇవ్వబడినవి. నిజముగా ఈ వివరణలు చాలా విపులముగా విశదీకరించబడినవి. వీటిని క్రొత్త నిబంధన శబ్ద లక్షణాలను బాగుగా అర్థము చేసుకొనుటకు మెట్లుగా ఉపయోగించుకొనవలెనే గానీ మూర్ఖమైన, కఠినమైన విదానములో ఉపయోగించకూడదు. ఈ వివరణలు చదువరులు ఇతర క్రొత్త నిబంధన వ్యాఖ్యానాలు అనగా శాస్త్రీయ వ్యాఖ్యాలను అర్థము చేసుకొనునట్లు బలపర్చును.

మనము మన తర్జుమాను బైబిలు లేఖన భాగాలలో ఉన్న సమాచార భాగాల ఆధారంగా పరిశీలన చేయాలి. వీటికి వ్యాకరణము దీనికి చాలా సహాయపడుతుంది; ఇతర చరిత్ర నిర్మాణము, వాక్య సందర్భము, వాడుకలో ఉన్న పదాలు, మరియు సమాంతర పాఠ్యభాగాలు కూడా ఉపయోగపడును.

## అనుబంధము రెండు

## సాహిత్యపరమైన విమర్శ

ఈ వ్యాఖ్యానములో కనుగొనబడిన సాహిత్యపరమైన విషయాలను వివరించు రీతిలో ఈ విషయం పట్ల స్పందింపవలెను. ఈ క్రింద ఇవ్వబడిన అంశముల పట్టిక ఉపయోగించుకొనవచ్చును.

**I**. మన ఆంగ్త బైబిలులోని సాహిత్య పరమైన ఆధారములు

ఎ. పాత నిబంధన గ్రంథము

బి. క్రొత్త నిబంధన గ్రంథము

**II**. "క్రింది స్థాయి విమర్శ" (సాహిత్య విమర్శ) యొక్క సమస్యల మరియు సిద్ధాంతాల క్లుప్త వివరణ.

**III**. సహాయకరమైన పఠనకు సూచింపబడిన ఆదారములు.

1. మన ఆంగ్ల బైబిలులోని సాహిత్యపరమైన ఆధారములు

**ఎ. పాత నిబంధన గ్రంథము**:

1. మెజోరిటిక్ టెక్ట్స్(ఎమ్‌టి) - క్రీ.శ. 100వ సం॥లో యూదు భోదకుడైన అఖీభ ద్వారా హెబ్రీ హల్లులతో వాక్యము తయారు చేయబడింది. అచ్చుల గుర్తులు, ఉచ్ఛరణలు, విరణలు, విరామ చిహ్నాలు, మరియు ఉపకరణాంశాలు 6వ శతాబ్దంలో ఆరంభమై 9వ శతాబ్దంలో ముగిసెను. మెజోరేట్స్ అనబడిన ఒక కుటుంబం ద్వారా ఇది జరిగినది. వారు ఉపయోగించిన వాక్య రూపములు మిష్న, తాల్మూద్, లూర్గమ్స్, ఫిషిట్టా మరియు వల్గేట్‌వాడిన వాక్యముల రూపములు వంటివి.

2. సెప్టుజింటు (LXX) - రెండవ టోలమీ (క్రీ.పూ. 285-246) ఆర్థిక సహాయంతో అలెగ్జాండ్రియా పుస్తక శాల కోసము 70 మంది పండితుల ద్వారా 70 దినములలో సెప్టుజింటు తయారు చేయబడినదని సాంప్రదాయము చెప్పుచున్నది. వాస్తవానికి ఈ తర్జుమా అలెగ్జాండ్రియా పట్టణములో నివసించుచున్న యూదా నాయకుని కోరిక మేరకు తయారు

చేయబడినది. ఈ సాంప్రదాయము అరిస్తీయస్ అను పత్రిక ద్వారా తెలియబడింది. భోదకుడు అక్ష్వీబ (ఎమ్‌టి) ప్రతి నుండి వచ్చిన వివిధ హెబ్రీ సాహిత్య సాంప్రదాయముల పై సెప్టుజింటు తరచుగా ఆధారపడియున్నది.

3. మృత సముద్రపు చుట్టలు (DSS). ఏస్సెనీయులు అని పిలువబడిన యూదులలో నుండి విభజన పొందిన ఒక తెగ వలన రోమా పరిపాలన కాలంలో (క్రీ.పూ. 200- క్రీ.శ. 70) మృత సముద్రపు చుట్టలు వ్రాయబడినవి. మృత సముద్రపు చుట్టుప్రక్కల ఆయా ప్రాంతాలలో కనుగొనబడిన హెబ్రీ ప్రతులు, హెబ్రీ సాహిత్యానికి సంబంధించిన ప్రతులు (MT) మరియు LXX కుటుంబానికి కొద్దిపాటి వ్యత్యాసమున్నట్లు కనిపించును.

4. పాత నిబంధన గ్రంథము యొక్క తర్జుమాకు ఈ ప్రతుల పోలిక ఏ విధంగా ఉపయోగపడింది అను విషయాలకు సంబంధించిన కొన్ని నిర్దిష్టమైన ఉదాహరణలు.

ఎ. సెప్టుజింటు, మెజోరిటిక్‌ను అర్థము చేసుకొనుటకును, తర్జుమా దారులకును, పండితులకును సహాయపడుతుంది.

1. సెప్టుజింటులో యెషయా 52:14. “అలాగే అనేకులు నిన్ను చూచి విస్మయ మొందుదురు”

2. మెజోరిటిక్ ప్రతిలో యెషయా 52:14 “అలాగే నిన్ను బట్టి అనేకులు ఆశ్చర్యపడుదురు”

3. యెషయా 52:15లో సెప్టుజింటులోని సర్వనామము వాడకము స్థిరపర్చబడెను.

ఎ. సెప్టుజింటు, “అలాగే అనేక జనములు నిన్ను చూచి విస్మయ మొందుదురు”.

బి. మెజారిటిక్ ప్రతి “అలాగే అతడు అనేక జనములను చిలకరించును”

బి. డి.యస్.యస్, మెజారిటిక్ లేఖనాలను గ్రహించుటకు అనువాదకులకు పండితులకు సహాయపడింది.

1. డి.యస్.యస్ లో యెషయా 21:8 “నా యేలిన వాడా, పగటివేళ నిత్యమును కావలి బురుజు మీద నిలుచున్నాను”

సి. యెషయా 53:11 వచనాన్ని గూర్చిన సమస్యను పరిష్కరించుటకు సెప్టుజింటు మరియు డి.ఎస్.ఎస్ సహాయపడినవి.

1. సెప్టుజింటు, డి.యస్.యస్, “అతని ఆత్మకు వేదన కలిగిన తరువాత, అతడు వెలుగు చూచును, అతడు తృప్తి పొందును”

2. మెజారిటిక్ లేఖన భాగము, “అతడు తనకు కలిగిన వేదనను చూచి తృప్తి నొందును”

**బి. క్రొత్త నిబంధన గ్రంథము:**

1. 5, 300 ప్రతులు లేక గ్రీకు క్రొత్త నిబంధన ప్రతులు ఇప్పటికినీ నిలిచి యున్నవి. 85 ప్రతులు పప్పిరి బెరడు పైననూ, మరియు 268 ప్రతులు మొత్తం భాగాలు పెద్ద అచ్చు అక్షరములలో (అన్షియల్) వ్రాయబడినవి. తదుపరి, క్రీ.శ. 18వ శతాబ్ద కాలములో ప్రస్తుతమున్న అచ్చులోనికి (చిన్న అక్షరములోనికి) మార్చి వ్రాయబడినవి. చేతి వ్రాతలో వ్రాయబడిన గ్రీకు వ్రాత ప్రతులు 2,700. మనము ఆరాధనలో పఠనకు ఉపయోగించు లేఖన ప్రతులు 2,100 కూడా మనము కలిగియున్నాము.

2. పప్పీరస్ బెరడు పైన వ్రాయబడిన క్రొత్త నిబంధన వాక్య భాగాలను కలిగిన 85 గ్రీకు వ్రాత ప్రతులు వస్తు ప్రదర్శశాలలో భద్ర పరచబడినవి. వాటిలో కొన్నింటిపై క్రీ.శ. రెండవ శతాబ్దము, మిగిలిన వాటిపై క్రీ.శ. మూడవ, నాల్గవ శతాబ్దపు తేదీలు కనుగొనబడినవి. వీనిలో ఏ ఒక్క ఎమ్.ఎస్.ఎస్. కూడా పూర్తి క్రొత్త నిబంధన లేఖ భాగాలను కలిగియుండలేదు. కేవలము ఇవి ప్రాచీన కాలమునాటి గ్రీకు క్రొత్త నిబంధన గ్రంథములు గనుక వాటిలో అనేక భేదాభిప్రాయాలున్నవని తీర్మానించలేము. స్థానికులు ఉపయోగించు నిమిత్తము అత్యవసరంగా వ్రాయించబడినవి. ఈ విధంగా వ్రాయించినపుడు ప్రత్యేక శ్రద్ధ ఏమియు తీసుకొనలేదు. దీనిని బట్టి అనేక భేధాభిప్రాయాలు కలిగి యున్నవి.

3. హెబ్రీ అక్షరము -- (ఆలెఫ్) లేక (01) అను పేరుతో పిలువబడే ‘కోడెక్స్‌సైనైటికస్,’ ‘టిస్కెండర్’ అనునతని ద్వారా సీనాయ్ పర్వతముపైన ఉన్న పరిశుద్ధ కేతరిన్ సన్యాస గృహములో కనుగొనబడినది. ఇది క్రీ.శ. 4వ శతాబ్దానికి సంబంధించినది, ఇది క్రొత్త నిబంధన మరియు పాత నిబంధనలు ఉండిన సెప్టుజింటు. ఇది “అలెగ్జాండర్ లేఖనము” వంటిది.

4. “ఎ” లేక (02) గా పిలువబడు 5వ శతాబ్దపు గ్రీకు వ్రాతప్రతి, కోడెక్స్ అలెగ్జాండ్రినస్, ఐగుప్తులోని అలెగ్జాండ్రియాలో కనుగొనబడినది.

5. “బి” లేక (03) అనబడే ‘కోడెక్స్ వాటికానస్,’ రోమ్ నందలి వాటికన్ లైబ్రరీలో కనుగొనబడినది. ఇది. 4వ, లేక 5వ శతాబ్దానికి సంబంధించినది. ఇది పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన కలిగిన సెప్టుజింటు. ఇది “అలెగ్జాండ్రియా లేఖనము” వంటిది.

6. ''సి'' లేక (04) అని పిలువబడే 5వ శతాబ్దానికి సంబంధించిన కోడెక్స్ ఎఫ్రాయిమి కొంతభాగము చిదిలమైపోయింది.

7. కోడెక్స్ బేజ. దీనిని 'డి' లేక (05) అని పిలుచుదురు. ఇది క్రీ.శ 5వ శతాబ్దానికి చెందిన గ్రీకు వ్రాతప్రతి. ''ఇది వెస్టర్న్ టెక్ట్'' అని పిలువబడు లేఖన భాగాలకు ముఖ్యమైన ఆధారము. దీనికి అనేక చేర్పులు జరిగినవి, కింగ్ జేమ్స్ వర్షన్‌కు ఇది ముఖ్య ఆధారము.

8. క్రొత్త నిబంధన ఎం.ఎస్.ఎస్ మూడు, లేక నాలుగు ప్రతులు కలిపి కొన్ని నిర్ధిష్ట స్వభావాలు కలిగి ఉన్న ఒక కుటుంబముగా చేయవచ్చును.

ఎ. ఐగుప్తులోని అలెగ్జాండ్రియా లేఖనము.

(1) సువార్తలు కలిగియున్న పి$^{75}$, పి$^{66}$ (క్రీ.శ 200)

(2) పౌలు పత్రికలు కలిగిఉన్న పి$^{46}$ (క్రీ.శ. 225)

(3) పేతురు, యూదు వ్రాయబడియున్న పి$^{72}$ (225-250)

(4) క్రొత్త నిబంధన మరియు పాత నిబంధన గ్రంథములను కలిగి యున్న, 'వాటికానస్' అని పిలువడే కోడెక్స్ బి.

(5) ఆరిజన్ ఈ లేఖనమునకు మాదిరి నుండి ఉదహరించుచున్నాడు.

(6) ఈ ''లేఖనమునకు మాదిరి'' చూపించు ఇతర ఎమ్.ఎస్.ఎస్ ప్రతులు. -- సి, ఎల్, డబ్ల్యూ, 33.

28... దక్షిణాఫ్రికాలోని వెసెర్న్ టెక్ట్స్

(1) దక్షిణ ఆఫ్రికాలో సంఘపితరులైన 'తెర్తూలియన్,' ' సిప్రియన్' మరియు ప్రాచీన కాలము నాటి లాటీను తర్జుమాల నుండి తీసుకొని ఉదాహరణలు.

(2) ఐరేనియస్ ఉదాహరణలు

(3) టాటియ మరియు ప్రాచీన కాలము నాటి ఫిలియన్ అనువాదముల నుండి ఉదాహరణలు

(4) కోడెక్స్ డి ''బెజా'' ఈ లేఖన మాదిరిని అనుసరించుచున్నది.

సి. కానిస్టెంటిన్ పట్టణములోని 'ఈస్టెర్న్ బైజంటైన్.'

(1) 5,300 ఎమ్.ఎస్.ఎఫ్‌లలో 80% ప్రతులలో ఈ లేఖన మాదిరి కనిపించును.

(2) అంతియొకయ సంఘ పితరులైన కప్పజోకియులు, 'క్రిసోస్టమ్,' మరియు 'తిరోడోరెట్'లు ఉదాహరించినది.

(3) కోడిక్స్ ఎ, సువార్తలలో మాత్రమే.

(4) కోడెక్స్ ఇ, (8వ శతాబ్దపు కాలము నాటికి). క్రొత్త నిబంధన గ్రంథమంతటికి.

డి. నాల్గవ లేఖన రకము సిజేరియన్. ఇది పాలస్తీనాకు సంబంధించినది.

(1) ఇది ముఖ్యముగా మార్కు సువార్తలో చూడగలము.

(2) వీటికి కొన్ని ఆధారములు పి$^{46}$, మరియు డబ్ల్యూ.

**II** ''క్రిందిస్థాయి విమర్శ'' లేక ''సాహిత్యపరమైన'' విమర్శల వలన సమస్యలు, మరియు సిద్ధాంతాలు.

ఎ. విభేదాలు ఏ విధంగా సంబంధించినవి.

1. పరాకు, యాధృచ్ఛికముగా (ఎక్కువ సంధర్భాలలో)

ఎ. ఒకే విధముగా నున్న రెండు మాటలలో కనుచూపు, చేవ్రాత సంధర్భములో ఒకదాని నుండి అదే విధమైన రెండవ దాని మీదకు, పోవుట వలన ఒకే విధమైన ఆ రెండు మాటల మధ్యలో ఉండిన వాక్యము తరచుగా వదిలివేయబడింది.

(1) ఒకే విధమైన రెండు పదములు లేక వాక్యములలో ఒక దాని నుండి కనుచూపు దొర్లిపోవుట వలన విడిచి పెట్టబడుట (ఒకే పదము రెండు పర్యాయములు సంభవించినపుడు పొరపాటున ఒక దానిని విడిచి వేయుట)

(2) మనస్సు దొర్లిపోవుట వలన గ్రీకు లేఖన భాగములో వాక్యములు లేక వరుసలు రెండవ పర్యాయము వ్రాయుట (చూచి వ్రాసేవారు పొరపాటున వ్రాసిన దానిని మరలా వ్రాయుట)

బి. ఒకరు చెప్పుచుండగా మరియొకరు వ్రాయు సందర్భములో చెవి వినికిడి దొర్లిపోవుట ద్వారా స్పెల్లింగ్ సమస్యలు చోటు చేసుకుంటాయి. తరచుగా స్పెల్లింగ్ పొరపాట్లు సంభవించుట, గ్రీకు మాటకు సంబంధించిన ఒకే విధమైన

శబ్దాలు వచ్చుట జరుగుతుంది.

సి. ప్రాచీన గ్రీకు ప్రతులలో వచన విభాగాలు, అధ్యాయము విభాగాలు లేవు, స్వర గుర్తులు లేవు, మాటకు మాటకు మధ్య ఖాళీ కూడా లేదు. కొన్ని సంధర్భాలలో కొన్ని పదాలు నిర్మించుటకు మాటలను విడదీయుట సాధ్యమే.

2. ఉద్దేశ్యపూర్వకముగా.

ఎ. వ్రాయబడిన లేఖన భాగాల వ్యాకరణ రూపాన్ని సరిచేయుటకు చేసిన మార్పులు.

బి. ఇతర లేఖన భాగాలతో అర్థవంతముగా కలుపబడునట్లు సరిచేయుటకు చేయబడిన మార్పులు. (సమాంతర వాక్య భాగాల మధ్య సమన్వయము).

సి. విడివిడిగా ఉన్న వాక్యభాగాలు ఒక పొడవైన వాక్యముగా కలుపుటకు చేసిన మార్పులు (వ్యత్యాసముగా ఉన్న రెండింటిని ఒకటిగా కలుపుట)

డి. లేఖనాలలో వారు గ్రహించిన సమస్యలు పరిష్కరించుటకు చేసిన మార్పులు. (I కొరి. 11:27 మరియు I యెూహాను. 5:7-8).

ఇ. కొన్ని సందర్భాలలో సంధర్భాన్ని స్థిరపర్చుటకు, సరియైన అనువాదమునకు అనుకూలముగా ఉండుటకు ఒక రచయిత (శాస్త్రి) కొంత సమాచారమను అడుగు భాగములో వ్రాయుట దానిని రెండవ రచయిత (రెండవ శాస్త్రి) వాక్యము మధ్య భాగములో పెట్టుట ద్వారా కొంత సమాచారము కలుపబడింది.

బి. టెక్చువల్ క్రిటిసిజమ్ కు ఆధారమైన అభిప్రాయాలు (ఆయా సాహిత్య పరమైన విభేదాల నడుమ అసలు భావాన్ని నిర్దేశించుటకు ఇవ్వబడిన తార్కిక సూచనలు).

1. అతి వికారమైన, వ్యాకరణ విషయంలో అసహజమైన లేఖనము బహుశా మొట్టమొదటి (మూలమైన, ఆదిమ) ప్రతి.

2. అతి పొట్టిదైన ప్రతి, ఆదిమ ప్రతి.

3. ప్రాచీన ప్రతికీ ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది. ఎందుకనగా ఆదిమ ప్రతికి ఇది సమమైనదిగా ఉండుట వలనను, మిగిలిన అన్ని విషయాలలోను దానికి సమముగా ఉండుట వలనను దానికి ఆ విలువ ఇవ్వబడింది.

4. భౌగోళికంగా విభేదాలున్న ఎమ్.ఎస్.ఎస్ ఆదిమ ప్రతికి సమానమైనదిగా ఉన్నది.

5. సిద్ధాంతపరంగా బలహీనమైన ప్రతులు, చేవ్రాత ప్రతులు మార్చి వ్రాయు కాలానికి వేదాంత పరమైన సమస్యలు, ఉదా: త్రిత్వము I యోహాను. 5:7-8. మొదలగు వాటికి ప్రాధాన్యత ఇవ్వబడాలి.

6. ఇతర విపరీతార్థములకు కారణాలను వివరించగల ఉత్తమమైన ప్రతి.

7. అభ్యంతర పర్చే ఈ విపరీతార్థాలను సమతుల్య పర్చేందుకు సహాయపడే రెండు ఉదాహరణలు.

'ఎ. జె. హెరాల్డ్ గ్రీన్‌లీస్, ఇంటర్డక్షన్ టు న్యూ టెస్టిమెంట్ టెక్చువల్ క్రిటిసిజమ్'. అను తన గ్రంథములో ఈ విధంగా చెప్పాడు.

"క్రైస్తవ సిద్ధాంతమేదియు సమస్యాత్మకమైన లేఖన భాగముపై ఆధారపడలేదు. క్రొత్త నిబంధన విద్యార్థి ప్రేరేపింపబడి వ్రాయబడిన అసలు (ఆదిమ) లేఖనాలను విడిచిపెట్టి బలమైన భక్తితోను, సిద్ధాంత పరంగా బలముగాను ఉండవలెనని కోరుకొను విషయంలో జాగ్రత్త వహించాలి". (పే. 68)

'బి. డబ్ల్యూ. ఎ.క్రిస్‌వెల్, గ్రేగ్ గేలిసన్ గ్రంథమైన ద బ్రిమింగ్ హోమ్ న్యూస్'లో ఇలా చెప్పాడు. బైబిలులో ఉన్న ప్రతీమాట ప్రేరేపించబడినదని నేను నమ్ముట లేదు, "కనీసం వందల సంఖ్యలో ఉన్న తర్జుమాల ద్వారా ఆధునిక ప్రపంచంలోని ప్రజలకు అందించబడు మాటలలోని ప్రతీమాట ప్రేరేపణ వలన కలిగినదని నేను నమ్ముట లేదు". క్రిస్ ఇలా చెప్పాడు: సాహిత్యపరమైన విమర్శయందు నమ్మిక యుంచిన వ్యక్తిని. అదేవిధంగా, 16వ అధ్యాయములో రెండవ సగము అబద్ధపు భోద అని నేను నమ్ముచున్నాను, అది ప్రేరేపింపబడినది కాదు, అది కేవలము చేర్చబడింది... మీరు ఈ వ్రాత ప్రతులను ఇతర వ్రాత ప్రతులలో పోల్చిచూచిన యెడల మార్కు సువార్తలో ఈ విధమైన ముగింపు లేదు. ఎవరో దీనిని చేర్చి ఉంటారు"...

ఎస్.బి.సి.లో పొరపాటులను గుర్తించు సభకు మూల పురుషుడు కూడా యోహాను 5వ అధ్యాయము బెతేస్తా కోనేరు వద్ద యేసును గూర్చిన సమాచారములో క్రొత్తగా కల్పించి చేర్పించిన విషయాలు ఉన్నవనుటకు ఆధారమని చెప్పెను. మరియు యూదా ఇస్కరియోతు మరణాన్ని గూర్చిన ఇద్దరి సమాచారాన్ని చర్చించాడు. (మత్త. 27; అ.కా.1). "ఇది

కేవలము ఆత్మహత్యను గూర్చిన మరియొక ఆలోచన'', ఒక వేళ ఇది బైబిలు గ్రంథములో ఉన్న యెడల దానిని గురించిన వివరణ తప్పక దానిలో ఉండును'' అని క్రిస్‌వెల్ చెప్పాడు. ఇస్కరియోతు యూదా ఆత్మహత్యను గురించిన రెండు విధములైన సమాచారములు బైబిలులో ఉన్నది'', అని కూడా క్రిస్‌వెల్ అన్నాడు. ''టెక్టువల్ క్రిటిసిజమ్'' ఒక అద్భుతమైన విజ్ఞానము. ఇది ఒక నాటితో తీరే సమస్యకాదు, ఇది అధిక ప్రసంగము కూడా కాదు. ఇది శక్తివంతమైనది మరియు కేంద్రమునైయున్నది.

**III.** చేతివ్రాత ప్రతుల సమస్యలు (టెక్టువల్ క్రిటిసిజమ్ సాహిత్యపరమైన విమర్శ)

ఎ. తదుపరి పఠనానికి సూచించబడిన ఆధారములు

1. 'బిబ్లికల్ క్రిటిసిజమ్': ఆర్.హెచ్, 'హేరిసన్' రచించిన 'హిస్టారికల్,' లిటరరీ మరియు 'టెక్స్‌టువల్.'

2. ద టెక్ట్ ఆఫ ద న్యూ టెస్టమెంట్ : ఇట్స్ ట్రాన్స్‌మిషన్, కరప్షన్ మరియు రిస్టోరేషన్, రచన : బ్రూస్ ఎమ్. మెట్జర్.

3. 'ఇంటర్డక్షన్ టు న్యూ టెస్టమెంట్ టెక్స్‌టువల్ క్రిటిసిజమ్', రచన, జె.హెచ్. గ్రీన్‌లీ.

## అనుబంధము మూడు

## పదకోశము

**దత్త స్వీకారము:** ఇది యేసుకు దైవత్వమునకు గల సంబంధాన్ని గురించిన ప్రాథమిక ఆలోచనలలో ఒకటి. యేసు అన్ని విషయాలలోనూ మానవుడనియు, బాప్తిస్మము సమయంలో ప్రత్యేకమైన మార్గములో ఆయన దత్తత చేసుకొనబడెను అను విషయం ప్రాథమికంగా ఉద్దేశింపబడింది. (మత్త. 3:17; మార్కు 1:11), లేక ఆయన పునరుద్ధాన సంధర్భములో (రోమా. 1:14) యేసు మాదికరమైన జీవితాన్ని జీవించాడు, ఒక సంధర్భములో (బాప్తిస్మము, పునరుద్ధానము) ఆయన తన కుమారునిగా దత్త స్వీకారము చేసుకొనెను. (రోమా 1:4; ఫిలి. 2:9). ఇది ఆదిమ సంఘాలలోను, 8వ శాతాబ్దములోను అతి కొద్దిమంది నమ్మిన ఆలోచన దేవుడు మానవుడుగా వచ్చుటకు బదులు మానవుడు దేవుడుగా మారాడు. (అవతారము).

కుమారుడైన దేవుడు ఆది యందే ఉండిన దైవము, మాదిరి కరమైన జీవితము జీవించుటకు హెచ్చరించబడుట, బహుమానము పొందుట యనునది మాటలలో చెప్పుట చాలా కష్టతరమైన విషయము. ఒకవేళ ముందుగానే దేవుడై యుండినట్లైతే ఆయన ఎలా బహుమానము పొందును? ఆయన ముందుగానే దైవ సంబంధమైన మహిమ కలిగియుండినట్లైతే మరలా ఎలా అధికంగా గౌరవము పొందును? ఇది సంగ్రహించుట చాలా కష్టము. ఏదో విధంగా, దేవుని చిత్తాన్ని నెరవేర్చినందుకు ఒక ప్రత్యేకమైన రీతిలో తండ్రి యేసును ఘనపర్చాడు.

**అలెగ్జాండ్రియా పాఠశాల :** బైబిలు తనదైన శైలిలో వ్యాఖ్యానించు ఈ పాఠశాల క్రీ.శ. 2వ శతాబ్దములో అలెగ్జాండ్రియాలో వృద్ధి చెందింది. ఈ పాఠశాల ప్లేటో అనుచరుడైన ఫీలో యొక్క వ్యాఖ్యాన నియమాలను అనుసరించును. ఇది తరచుగా 'రూపకాలంకార నియమము' అని పిలువబడుతుంది. పునరోద్ధరణ కాలము వరకు దీనిని అధికారికమైన నియమముగా పరిగణించిరి. దీనికి తగిన సిద్ధాంత కర్తలు ఆరిజన్ మరియు 'అగస్టీన్.' మోజెస్ సిల్వా రచించిన, 'హేజ్ ద చర్చ్ మిస్‌రెడ్ ద బైబిలు' చూడుము. (అకడమిక్, 1987).

**అలెగ్జాండ్రినస్:** ఐగుప్తులోని అలెగ్జాండ్రియానందు గల, 5వ శతాబ్దానికి సంబంధించిన గ్రీకు వ్రాత ప్రతిలో పాత నిబంధన గ్రంథము, అప్రమాణిక గ్రంథాలు మరియు క్రొత్త నిబంధన గ్రంథములోని అనేక భాగాలు ఉన్నవి. మన క్రొత్త నిబంధన గ్రంథము మొత్తానికి ఇది ఒక ముఖ్య ఆధారము. (మత్తయి, యోహాను, మరియు II కొరింథి పత్రికలోని కొన్ని భాగములు మినహా). ఎప్పుడైతే ఈ వ్రాత ప్రతి, 'ఏ' అని పిలువబడినది, మరియు ''బి'' అని పిలువబడిన వ్రాత ప్రతి (వాటికానస్) ఒక దానితో ఒకటి ఏకీభవించినదో, అప్పడది అన్ని భాషలలోని లేఖనాలకు ఆధారమని పండితులు అంగీకరించిన సందర్భములనేకములున్నవి.

**రూపకాలంకారము:** ఇది ప్రాథమికంగా అలెగ్జాండ్రియా యూదా మతములో వృద్ధి చెందిన ఒక విధమైన బైబిలు వ్యాఖ్యానము. అలెగ్జాండ్రియా వాడైన ఫీలో అనునతని ద్వారా ఇది వ్యాప్తి చెందింది. ఈ సిద్ధాంతము యొక్క ఉద్దేశ్యమేమనగా బైబిలు నందలి చారిత్రాత్మక నిర్మాణాన్ని, రచనాపరమైన సంబంధాన్ని, విడిచిపెట్టి లేఖనాన్ని ఒక వ్యక్తి యొక్క సంస్కృతికి, తాత్విక నియమావళికి తగినట్లుగా మల్చుట. లేఖనములోని ప్రతీ పాఠ్యాంశములో దాగివున్న ఆత్మీయ భావాన్ని బయటకు తీయుటయే ఇది కోరుకొనును. మత్తయి సువార్త 13, యేసు, గలతీ పత్రిక 4లో పౌలు పోల్చుట ద్వారా సత్యమును ప్రజలకు అందించారు. ఇది పూర్తిగా రూపకాలంకారములో లేదు గానీ వేరొక దానితో పోల్చి చెప్పు విధానము.

అనలిటికల్ (పరిశీలన) నిఘంటువు. ఇది ఒక వ్యక్తికి క్రొత్త నిబంధనలోని ప్రతీ గ్రీకు వ్యాకరణ రూపాన్ని గుర్తించుచుటకు సహాయపడు ఒక పరిశోధనా విధానము. ఇది గ్రీకు అక్షరముల క్రమములో, గ్రీకు రూపములు,

ప్రాథమిక వివరణలను సమకూర్చుట.

లేఖన భాగాల మధ్య సమతుల్యత. ఇది, బైబిలు అంతయు దేవుని ప్రేరేపణతో వ్రాయబడింది గనుక విభేదించే నియమాలు ఏమియు ఉండవుగానీ అదే భావమునిచ్చు లేదా సమీప భావమిచ్చు మాటలు అను ఆలోచనను వివరించుటకు ఉపయోగించు ఒక వాక్యము. ఇది ముందటి వాక్యానికి సరిపడు భావమును కలిగియున్నది అను ముందటి అంగీకారమే బైబిలు వాక్య భాగాలను విరించుటకు సమాన భావము గల వాక్య భాగాలను ఎన్నుకొనుటకు ఆధారము.

**సందేహము:** ఇది అనిశ్చయతను సూచించుచున్నది. ఇది సాధారణంగా వ్రాయబడిన మాటలకు రెండు లేక దానికంటే ఎక్కువ భావములు ఉండినపుడు లేక ఒక సందర్భములో రెండు లేక ఎక్కువ విషయాలను గురించి చెప్పినపుడు ఈ సమస్య ఏర్పడును. ఉద్దేశ్యపూర్వకముగానే యోహాను ఈ విధమైన సందిగ్ధమైన పదాలను (రెండు భావాలను యిచ్చు మాట లేక వాక్యము) ఉపయోగించి యుండవచ్చును.

**మానవ గుణ లక్షణములు:** దీని భావము "మానవులు కలిగియుండు లక్షణములు కలిగియుండుట". ఈ పదము యొక్క భావము దేవునిని గూర్చిన మన మత భాషను వివరించుట. ఇది మానవులకు ఉపయోగించిన గ్రీకు పదము నుండి వచ్చినది. దీని భావము దేవుడు మానవుడైనట్టు మనము మాట్లాడుదుము. దేవునిని మానవులకు సంబంధించిన భౌతికమైన, సాంస్కృతిక, మానసిక లక్షణాలలో వివరించుట. (ఆది. 3:8; I రా. 22:19-23). ఇది కేవలము పోల్చి చెప్పుట మాత్రమే, ఏది ఏమైనప్పటికినీ దేవునిని గూర్చి చెప్పుటకు మానవ గుణ లక్షణాలు మినహా వేరే మార్గముగానీ, పదములు గానీ లేవు. గనుక, దేవుని గూర్చిన మన జ్ఞానము, సత్యమైనప్పటికినీ, అతి స్వల్పము.

**అంతియొకయ పాఠశాల:** ఇది బైబిలు వ్యాఖ్యానము చేయు ఒక పాఠశాల. ఇది సిరియాలో ఉన్న అంతియొకయలో క్రీ.శ.మూడవ శతాబ్దంలో వృద్ధి చెందింది. ఇది ఐగుప్తులోని అలెగ్జాండ్రియా యొక్క రూపకాలంకార విధానానికి వ్యతిరేఖమైనది. ప్రాథమికంగా దీని దృష్టి బైబిలు యొక్క చారిత్రాత్మక భావము మీద ఉంటుంది. ఈ సిద్ధాంతము బైబిలును సాధారణమైన, మాన సంబంధమైన సాహిత్యముగా వ్యాఖ్యానించుచున్నది. ఈ పాఠశాల క్రీస్తుకు రెండు స్వభావాలు ఉన్నవాడి (నెస్టోరియనిజమ్) లేక ఒక స్వభావము (సంపూర్ణ దేవుడు, సంపూర్ణ మానవుడు) ఉన్నదా? యను సమస్యాత్మకమైన ఆలోచనను కలిగి ఉన్నది. రోమన్ కేథోలిక్ సంఘము దీనికి తప్పుడు భోద అను పేరు పెట్టింది, ఆ పాఠశాల పర్షియా దేశానికి మార్చబడింది, తరుపరి దానికి ప్రాధాన్యత తగ్గిపోయింది. ప్రాథమికంగా దీని విమర్శనా నియమాలు తరువాత కాలంలో శాస్త్రీయమైన ప్రోటస్టెంట్ సంస్కర్తల వ్యాఖ్యాన నియమాలుగా మారినవి. (లూదర్, కాల్విన్).

**ఏంటీ థీటికల్:** హెబ్రీ పద్యభాగములోని వరుసల మధ్యలో ఉన్న సంబంధాన్ని వివరించు మూడు పదములలో ఇది ఒక పదము. ఒక దానికొకటి వ్యతిరేఖమైన భావమునిచ్చు పద్యభాగములోని రెండు వరుసలకు సబంధించినది. (సామె. 10:1; 15:1)

భవిష్యత్ సంబంధమైన సాహిత్యము (అపోకలిప్టిక్ లిటరేచర్). ఇది ఒక ప్రధానమైన, కొన్ని సందర్భాలలో ప్రత్యేకమైన యూదుల ఒక రకపు సాహిత్యము. యూదులన ఇతర ప్రపంచ శక్తులు జయించినప్పుడు, ఆక్రమించుకొనినప్పుడు, ఉపయోగించబడిన రహస్యపువ్రాత. ఇది, స్వకీయమైన, విమోచకుడైన దేవుడు ప్రపంచాన్ని సృష్టించాడని, తన ఆధీనమందు ఉంచుకొన్నాడని రూఢిపర్చుచున్నది, మరియు ఇశ్రాయేలీయుల పట్ల ప్రత్యేకరమైన ఆశక్తి ఉన్నదనియు, ప్రత్యేక భద్రత కల్పించుచున్నాడనియు రూఢి పర్చుచున్నది. దేవుని ప్రత్యేకమైన ప్రయత్నము వలన మానవులకు అంతిమ విజయం దక్కుతుందని ఈ రచనలు చెప్పుచున్నవి.

ఇది అధికముగా గుర్తులలోను, అలంకరణలలోను ఉండి రహస్య భాషలో వ్రాయబడి ఉంటుంది. ఇది తరచుగా సత్యాన్ని రంగులలోను, సంఖ్యలలోను, దర్శనాలలోను, కలలలోను, దేవదూతల మధ్యవర్తిత్వములోను, రహస్య పదముల ద్వారాను మరియు మంచికి చెడుకు మధ్యగల వాడియైన ద్వైత్వ స్థితిని వ్యక్తపర్చుచున్నది.

ఈ రకపు రచనలకు కొన్ని ఉదాహరణలు (1) పాత నిబంధన గ్రంథములో యెహేజ్కేలు (అధ్యాయాలు 36:48), (దానియేలు 7:12), జెకర్యా; మరియు (2) క్రొత్త నిబంధనలో మత్త. 24, మార్కు 13; II థెస్సలోని కయులకు 2 మరియు ప్రకటన.

అపోలజిస్ట్ (అపోలజిటిక్స్) ఉత్తరవాది. "న్యాయశాస్త్ర సంబంధమైన ఉత్తరవాదము" అను గ్రీకు పదము నుండి వచ్చిన పదము ఇది. క్రైస్తవ విశ్వాసమునకు ఆధారము, మరియు విశిష్టమైన వాదములు ఇవ్వజూచు, క్రైస్తవ వేదాంతములో, ఒక ప్రత్యేక విభాగము. ఎ ప్రియోరి. ఇది ముందుగా "తలంపు కలిగియుండుట"కు పర్యాయపదము. ముందుగానే సత్యమని నిర్ధారించబడిన, ముందుగానే అంగీకరించబడిన వివరణల నుండి, నియమాల నుండి మరియు స్థితుల నుండి కారణాన్ని కనుగొనుటతో కూడి ఉంటుంది. ఏ విధమైన పరిక్ష, పరిశీలన లేకుండగానే ఇది అంగీకరింపబడుతుంది.

**ఏరియనిజమ్:** ఇది ఏరియస్ అనునతడు ప్రతిపాదించిన సిద్ధాంతము. ఏరియస్ అనునతడు ఐగుప్తులోని అలెగ్జాండ్రియా పట్టణమందు 3, 4 శతాబ్దాలలో నివసించిన ఒక సంఘపెద్ద. ఇతడు, యేసు - ఈ లోకములో జన్మించక మునుపే ఉనికిని కలిగియున్నాడనియు, కానీ దేవుడు కాడనియు (దేవునితో సమానుడు కాడు) ప్రతిపాదించాడు. బహుశా ఇతడు సామె. 8:22-31లో నుండి ఈ ఆలోచనను గ్రహించియుండవచ్చును. అలెగ్జాండ్రియా బిషప్పు దీనిని వ్యతిరేఖించాడు. ఈ వివాదాన్ని క్రీ.శ. 318లో ఆరంభించాడు. ఇది అనేక సంవత్సరములు కొనసాగింది. తూర్పు ప్రాంతపు సంఘాలలో ఏరియస్ ప్రతిపాదించిన సిద్ధాంతము అధికారిక విశ్వాస ప్రమాణమైంది. క్రీ.శ. 325లో నైసియా సమావేశము ఏరియస్‌ను అతని సిద్ధాంతాన్ని ఖండించింది, మరియు కుమారుడు తండ్రితో సమానుడని రూఢిపర్చింది.

**అరిస్టాటిల్:** ప్రాచీన గ్రీసు పట్టణంలోని తత్వ శాస్త్రజ్ఞులలో ఇతడు ఒకడు. ప్లేటోకును, మహా అలెగ్జాండరు యొక్క ఉపాధ్యాయునికినీ ఇతడొక విద్యార్థి. ఇతని ప్రభావము, ఈనాడు కూడా ఆధునిక విధ్యలోని వివిధ శాఖలకు ప్రాముఖ్యమైనదిగా ఉన్నది. ఎందుకనగా పరిశీలించుట ద్వారా, తరగతులుగా విభజించి గ్రహించుట ద్వారా జ్ఞానమును పెంపొందించుకొనవలెనని ఉద్ఘాటించాడు. ఇది శాస్త్రీయమైన సిద్ధాంతాలలో ఒకటి.

స్వహస్తాక్షరములు: ఇది బైబిలు మూల రచనలకు (అసలు రచనలకు) ఇవ్వబడిన ఒక పేరు. ఈ మూలములైన, చేతితో వ్రాయబడిన ప్రతులు పోగొట్టుకొనబడినవి. వాటి నుండి వ్రాయబడిన వాటినుండి వ్రాయబడినవి మాత్రమే నిలిచియున్నవి. ఇది హెబ్రీ, గ్రీకు, ప్రతులలోను, ప్రాచీన గ్రంధాలలోని లేఖన భాగాల మధ్య వ్యత్యాసాలలో అనేక వ్యత్యాసాలకు ఆధారమైనవి.

**బెజాయె:** ఇది 6వ శతాబ్దానికి చెందిన గ్రీకు, లాటీను వ్రాతప్రతి. ఇది "డి" అను పేరుతో పిలువబడుచున్నది. ఇది సువార్తలు, అ॥కార్యములు మరియు కొన్ని సాధారణ పత్రికలను కలిగిఉన్నది. ఇది అనేక మంది శాస్త్రుల (రచయితలు) చేత చేర్చబడిన భాగాలతో కూడియున్నది. ఇది కింగ్ జేమ్స్ వర్షన్ వెనుక ఉన్న అతి పెద్ద గ్రీకు వ్రాతప్రతి సాంప్రదాయమైన "టెక్సస్ రెసెప్టస్" నిర్మింపబడుటకు ఆధారమైయున్నది.

**పక్షపాతము (BIAS):** ఇది ఏదైనా ఒక విషయాన్ని గానీ, ఆ విషయాన్ని గూర్చి గానీ, దానిని చూచు విధానమును గూర్చిగానీ ముందుగా కలిగియున్న ఉద్దేశ్యాన్ని వివరించుటకు ఉపయోగించు పదము. ఏదైనా విషయాన్ని గురించిగాని, దానిని దృష్టించు విధానాన్ని గురించి గానీ మనస్సు పక్షపాతంగా ఆలోచించుట అసాధ్యము. కేవలము దురభిమానము పక్షపాత వైఖరికి నడిపించును.

**బైబిలు అధికారము:** ఈ పదము ఒక ప్రత్యేకమైన రీతిలో వాడబడింది. దీని భావము అసలు గ్రంధకర్త తాను ఏ కాలపు ప్రజలకు రచించాడో, ఆ కాలపు ప్రజలకు తానేమి చెప్పియున్నాడో దానిని గ్రహించుట మరియు దానిని మన కాలపు ప్రజలకు అన్వయించుట. బైబిలు అధికారమును, సాధారణంగా బైబిలును మన ఒకే ఒక్క అధికారిక మార్గదర్శినిగా చూచుటయని వివరిస్తారు. ఏది ఏమైనప్పటికినీ, ప్రస్తుత కాలపు వెలుగులో సరియైనవి కాని వ్యాఖ్యానాల నడుమ, నేను బైబిలు తర్జుమాను గురించిన తలంపు స్థితిని కొంచెం తగ్గించి, చారిత్రాత్మక, వ్యాకరణాత్మక సిద్ధాంతాల పద్దతి అని చెప్పుదును.

**కేనాన్:** ఈ పదము దేవుని వలన ప్రేరేపింపబడి వ్రాయబడినవని నమ్మబడిన వాటిని గురించి చెప్పుటకు ఉపయోగించు పదము. ఇది క్రొత్త నిబంధన గ్రంధము మరియు పాత నిబంధన గ్రంధములను గురించి చెప్పుటకు ఉపయోగించబడినది.

**క్రీస్తును కేంద్రముగా కలిగియుండుట:** క్రీస్తు కేంద్రమై యుండుటను గురించి చెప్పుటకు ఈ పదము ఉపయోగింపబడినది. యేసు బైబిలు అంతటికీ ప్రభువు అని చెప్పుటకు ఈ పదమును నేను ఉపయోగించుదును. పాత నిబంధన గ్రంధము ఆయనను చూపించుచున్నది, మరియు ఆయనే దాని నెరవేర్పును మరియు గురియై యున్నాడు.

**వ్యాఖ్యానము:** ఇది ఒక విశేషమైన రీతిలో ఉన్న పరిశోధనా గ్రంధము. ఇది బైబిలు సంబంధమైన గ్రంధముల పూర్వ చరిత్రను ఇచ్చును. తదుపరి, బైబిలులోని ప్రతి భాగము యొక్క భావమును వివరించును. కొంత వరకు అన్వయించుకొనుట మీద దృష్టి యుంచును గానీ ఎక్కువ శాతము గ్రంధమందలి పాఠ్య భాగాలను శాస్త్రీయమైన పద్దతిలో వివరించుటకు ప్రయత్నించును. ఈ గ్రంధములు సహాయకరమైనవే కానీ ప్రాధమికంగా పాఠ్యభాగాన్ని చదివిన తరువాత గానీ ఈ వ్యాఖ్యాన గ్రంధాన్ని చదవకూడదు. వ్యాఖ్యానకర్తల వ్యాఖ్యానము ఖచ్చితమైనది కానిదిగా ఎప్పుడునూ ఉండకూడదు. వివిధ రకాల వేదాంతపరమైన తలంపులతో వ్రాయబడిన ఆయా వ్యాఖ్యానాలను ఒక దానితో ఒకటి పోల్చి చూచుట సహాయకరంగా ఉండును.

**పదకోశము:** బైబిలు అధ్యయనానికి ఇది ఒక విధమైన పరిశోధనా సాధనము. ఇది పాత నిబంధన మరియు క్రొత్త

నిబంధన గ్రంథములలోని ప్రతీ పదము యొక్క ప్రతీ స్పందనను పట్టిక రూపములో కలిగి ఉంటుంది. ఇది వివిధ రకములుగా ఉపయోగపడును. (1) ఏదైన ఒక ఆంగ్ల పదము వెనక, ఏ హెబ్రీ లేదా గ్రీకు పదము ఉన్నదను విషయాన్ని నిర్ధారించును; (2) అదే హెబ్రీ లేదా గ్రీకు పదము ఉన్న ఇతర పాఠ్యభాగాలతో సరిపోల్చుతుంది. (3) ఒకే ఆంగ్ల పదములోనికి తర్జుమా చేయబడిన వేర్వేరు హెబ్రీ మరియు గ్రీకు పదాలను చూపించును. (4) ఆయా పుస్తకాలలో, ఆయా రచయితల వలన ఒకే పదము తరుచుగా వాడబడుటను చూపించును, (5) బైబిలులో ఒక పాఠ్యభాగము ఎక్కడ ఉన్నదో చూపించును.

**డిడక్టీవ్:** ఈ పద్ధతి, తర్కము లేక కారణాన్ని వెతుకుట అనునది, కారణాలను వెదుకుట ద్వారా సాధారణ నియమ నిబంధనల నుండి ప్రత్యేకమైన అన్వయింపులకు ప్రయాణము చేయును. ఇది ప్రత్యేక విధానాలతో ఆరంభమై సాధారణ ముగింపు (సిద్ధాంతాలు) నిచ్చు సాంకేతిక పద్ధతియైన ఇండక్టీవ్ పద్ధతిలో కారణాలను వెతుకు పద్ధతికి వ్యతిరేఖమైనది.

**డైయలెక్టిక్:** ఇది విభేదించుకొనునట్లు కన్పించు లేక వ్యతిరేఖమైన తలంపులను ఒక చోట పెట్టి రెండింటిలో సరిపడు జవాబును వెతుకు పద్ధతిని డైయలెక్టిక్ అందురు. బైబిలులోని అనేక సిద్ధాంతాలు విభేదించుకొను జతలైయున్నవి. ముందుగా నిర్ణయింపబడుట - స్వచిత్తము; భద్రత - అంతము వరకు స్థిరముగా ఉండుట; విశ్వాసము - క్రియలు; నిర్ణయము - శిష్యత్వము; క్రైస్తవ స్వేచ్ఛ - క్రైస్తవ భాద్యత.

**డైయస్పోర:** ఇది వాగ్దాన దేశానికి వెలుపల నివసించు చుండిన యూదులను గూర్చి చెప్పుటకు పాలస్తీ యూదులు వాడిన గ్రీకు సాంకేతిక పదము.

**డైనమిక్ ఈక్వలెంట్:** See Page 395 - Paraphrase.

**ఎలక్టిక్:** టెక్చువల్ క్రిటిసిజమ్‌కు సంబంధించి ఉపయోగించు పదము. ఇది అసలు వ్రాత ప్రతికి సమీప భావము నిచ్చు గ్రీకు ప్రతులను ఎన్నుకొను ఉద్ధేశ్యముతో వాడబడుటను సూచించుచున్నది. ఏ కుటుంబానికి చెందిన గ్రీకు ప్రతులైనను అసలు వ్రాత ప్రతికి సమానమైనదను సిద్ధాంతాన్ని ఇది త్రోసిపుచ్చుతుంది. (వాల్టర్ క్లార్క్ రచించిన హౌ టు యూజ్ గ్రీక్ టెస్టమెంట్ స్టడీ ఎయిడ్స్, పే. 54-55).

**మృత సముద్రపు చుట్టలు:** ఇవి 1947లో మృత సముద్రపు పరిసరాలలో కనుగొనబడిన హెబ్రీ, గ్రీకు ప్రతులను సూచించుచున్నది. ఇవి మొదటి శతాబ్దములోని యూదా మతములోని ఒక మత గ్రంథాలయముగా ఉండినవి. క్రీ.శ. 60లలో రోమీయులు ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకొనుట వలనను, జెలోయుల యుద్ధా వలనను కలిగిన ఒత్తిడిని బట్టి ఈ ప్రతులను గుర్తింపబడ గలుగునట్టి మట్టి కుండలలో పెట్టి, గుహలలోను, బిలములలోను భద్రపర్చిరి.

Exegesis (భాష్యము) నిర్ధిష్టమైన పాఠ్యభాగాన్ని వ్యాఖ్యానించుటను గురించి చెప్పుటకు ఉపయోగించు ఒక సాంకేతిక పదము. దీని భావము "బయటకు నడిపించు" (పాఠ్యభాగము నుండి). ఇది పాఠ్యభాగాన్ని ధ్యానించుటలోని ఉద్దేశ్యాన్ని తెలియజేయును. ఈ విధంగా వ్యాఖ్యానించుటలోని ఉద్ధేశ్యమేమనగా, వ్రాయబడిన కాలము, సాహిత్య రూపము, శబ్ద ప్రయోగాల క్షణములు, మరియు ఆ మాటల యొక్క ప్రస్తుత భావము ఆధారంగా అసలు రచయిత మనస్సును గ్రహించుట.

జనర్ (రకము) వివిధ రకాల సాహిత్య లక్షణాలను గురించి తెలియజేయు ఒక ప్రెంచి పదము. ఒకే విధమైన సాహిత్య లక్షణాలు కలిగిన ఆయా సాహిత్య రూపముల రకములను భాగములుగా విభజించుట దీని ఉద్దేశ్యము. ఉదా: చరిత్ర కథలు, పధ్యభాగము, సామెతలు, ప్రవచన సాహిత్యం, మరియు శాసనాలు.

**నాస్టిసిజమ్:** ఇది ఒక తప్పుడు సిద్ధాంతము. ఇది క్రీ.శ. 2వ శతాబ్దములో నాస్టిసిజమ్ అను సిద్ధాంత కర్తలు వ్రాసిన సిద్ధాంతాల వలన ఆవిర్భవించింది. అయినప్పటికినీ దీని తాలుకు ఆలోచన మొదటి శతాబ్దం నుండే యున్నవి. (దానికి పూర్వము కూడా).

రెండవ శతాబ్ద కాలపు వేలంటియన్ మరియు కెరింథియన్ నాస్టిసిజానికి సంబంధించినవిగా చెప్పబడు కొన్ని సిద్ధాంతాలు (1) శరీరము, ఆత్మ నిత్యత్వము గలవి (ఓంటోలాజికల్ నాస్టిసిజమ్). శరీరము పాప భరితమైనది, ఆత్మ పరిశుద్ధమైనది. ఆత్మయైయున్న దేవుడు పాపభరితమైన శరీరాన్ని (లోకాన్ని) సృష్టించు పనిలో ప్రత్యక్షంగా పాల్గొనలేదు. (2) దేవునికిని లోకమునకు మధ్య కొన్ని శక్తులు (అయానులు, లేక దూతల రకాలు) ఉన్నవి. వీటిలో చివరిది, అతి తక్కువ శక్తిగలది పాత నిబంధన గ్రంధమందలి, ప్రపంచాన్ని సృష్టించిన యెహోవా. (3) యెహోవా వలె యేసు కూడా ఒక శక్తి, అయితే కొలతలో అన్నిటికంటే పై వాడు, సత్యానికి అతి దగ్గర ఉన్నవాడు. కొంత మంది ఆయనను అందరికంటే పైనున్న వాడుగా లెక్కించుదురు గానీ, ఆయన, దేవుని కంటే కొంచెం తక్కువ వాడు; మరియు నిశ్చయముగా మానవావతారమెత్తిన దేవుడు కాడు (యోహాను 1:14). శరీరము పాప భరితమైనది గనుక, ఆయన పాప స్వభావము

దరించుకొనజాలడు, మరియు ఆయన దేవుడై యున్నాడు. ఆయన ఒక ఆత్మ స్వరూపియైయున్నాడు. (I యోహాను.1:1-3); మరియు (4) రక్షణయనునది విశ్వాసము ద్వారా, నియమింపబడిన వారికి అనుగ్రహింపబడు ప్రత్యేక జ్ఞానము ద్వారా కలుగును. పరలోకములో ప్రవేశించుటకు జ్ఞానము అవసరమైయున్నది. యూదా ధర్మ శాస్త్రము కూడా దేవనిని, చేరుటకు జ్ఞానమవసరమని భోదించుచున్నది.

నాస్టిసిజమ్ తప్పుడు భోదకులు రెండు వ్యతిరేఖ నియమాలు కలిగిన సామాజిక విధులను ప్రతిపాదించారు. (1) కొందరి ఉద్దేశ్యం ప్రకారము రక్షణకు జీవిత విధానముతో ఏ విధమైన సంబంధము లేదు. వారి దృష్టికి రక్షణ మరియు ఆత్మీయత అనునవి ప్రత్యేక, రహస్యమైన జ్ఞానములో యిమిడి యుండి, దేవదూతలు (అయానులు) సంచరించు స్థలాలలో ఉంచబడియున్నవి లేక (2) ఇతరుల ఉద్దేశ్యం ప్రకారం రక్షణకు జీవిత విధానము చాలా ప్రాముఖ్యము నిజమైన ఆత్మీయ జీవితానికి గుర్తుగా పరిశుద్ధ జీవిత ప్రతిపాదించుదురు.

**హెర్మేనిటిక్స్ :** ఇది వ్యాఖ్యానించుటకు ఉపయోగపడు నియమ నిబంధనలను గురించి చెప్పుటకు ఉపయోగించు సాంకేతిక పదము. ఇది నిర్దిష్టమైన నియమ నిబంధనలకు, ఒక కళయునైయున్నది. హెర్మేనిటిక్స్ బైబిలు పరంగాను, దైవ సంబంధంగాను, సాధారణంగా రెండు రకాలుగా విభజింపబడింది: సాధారణ నియమాలు, ప్రత్యేక నియమాలు. ఇవి బైబిలు నందు కనబడు వివిధ సాహిత్య రకములకు సంబంధించినది. ప్రతి సాహిత్య రకము ప్రత్యేక నియమ నిబంధనలను కలిగి యున్నప్పటికినీ వ్యాఖ్యాన సంబంధమైన కొన్ని సహజ ఆలోచనలు నియమాలు కలిగియున్నవి.

**హయ్యర్ క్రిటిసిజమ్ (Higher Criticism) :** ఇది ఒక ఉన్నత స్థాయి బైబిలు వ్యాఖ్యాన విధానము. ఇది బైబిలులోని ఒక పుస్తకము యొక్క కాలమునాటి చరిత్ర మరియు ఆ పుస్తకం సాహిత్య నిర్మాణముపై ప్రభావము చూపును.

భాషీయము/జాతీయము (ఇడియం). ఈ పదము కొన్ని దేశాల సంస్కృతిలో ఒక వాక్యానికి బదులుగా వాడుతుంటాడు. ఈ వాక్యానికి, సాధారణ వాడుకలో వచ్చు భావానికి భిన్నమైన, ప్రత్యేక భావము ఉంటుంది. ఆధునిక కాలానికి సంబంధించిన కొన్ని ఉదాహరణలు : "చచ్చేంత మంచిది; లేక "నన్ను చంపెయ్యరా". బైబిలు కూడా ఈ విధమైన వాఖ్యాలను కలిగియున్నది.

**ప్రకాశించుట (Illumination) :** దేవుడు మానవాళితో మాట్లాడెను అని చెప్పుటకు ఉపయోగించు తలంపుకు ఇవ్వబడిన పేరు ఇది. ఈ తలంపు మొత్తాన్ని వ్యక్తపర్చుటకు మూడు పదములు ఉపయోగించుదురు. (1) ప్రత్యక్షీకరణము - దేవుడు మానవాళి జీవితములో కార్య నిర్వాహకుడు (2) ప్రేరేపింపబడుట ఇతర మానవుల నిమిత్తము వ్రాసి భద్రపర్చుట కొరకు, నియమింపబడిన కొంతమందికి, ఆ కార్యములను, వాటి భావాన్ని గూర్చిన గ్రహింపును కలుగజేసెను. మరియు (3) ప్రకాశించుట మానవులు ఆయన మర్మములను గ్రహించుటకు సహాయపడునట్లు తన జ్ఞానమును వారికి అనుగ్రహించెను.

**అనుమేయమైన (Inductive) :** ఇది వ్యక్తిగతమైన సమస్య నుండి లేక పరిస్థితుల నుండి సార్వత్రిక సమస్యకు లేక పరిస్థితికి కొనిపోవు తార్కిక విధానము. ఇది ఆధునిక విజ్ఞానానికి సంబంధించిన అశాస్త్రీయమైన విధానము. ఇది ప్రాధమికంగా అరిస్టాటిల్ అనుసరించిన విధానము.

**Inter Linear (వరుసల మధ్యలో వ్రాయుట) :** ఒక వాక్యము యొక్క నిర్మాణము, భావము గ్రహించుటకు బైబిలు భాషలు చదువుట తెలియని వారికి సమాయపడు ఒక రకమైన పరిశోధనా సాధనము. ఆదిమ బైబిలు భాషలలో నుండి ఆంగ్లములోనికి తర్జుమా చేసిన వాటిలో మాటకు మాట స్థాయిలో వ్రాయుట జరిగింది. ఈ సాధనము, (అనలికల్ లెక్సికన్) విడివిడిగా పరిశోధించే నిఘంటువుతో కలిసి హెబ్రీ, గ్రీకు భాషల రూపములు, ప్రాధమిక వివరణలు ఇచ్చును.

ప్రేరేపణ (Inspiration) ఇది బైబిలు రచయితలు, దేవుని నడిపింపు ద్వారా ఆయన దేవుని ప్రత్యక్షతను, ఖండితముగానూ, తేటగానూ వ్రాయబడిన లేఖనాల ద్వారా తన జనులతో మాట్లాడెను అని చెప్పుటకు ఉపయోగించు తలంపు. ఈ తలంపు మొత్తాన్ని వివరించుటకు మూడు పదములు వాడబడినవి (1) ప్రత్యక్షీకరణము - దేవుడు మానవాళి జీవితములో కార్య నిర్వాహకుడు (2) ప్రేరేపింపబడుట - ఇతర మానవుల నిమిత్తము, వ్రాసి భద్రపర్చుట కొరకు, నియమింపబడిన కొంతమందికి ఆ కార్యములను, వాటి భావాన్ని గూర్చిన గ్రహింపును కలుగజేసెను. మరియు (3) ప్రకాశించుట మానవులు ఆయన మర్మములను గ్రహించుటకు సహాయపడునట్లు తన జ్ఞానమును వారికి అనుగ్రహించెను.

**విరరణ భాష** (Language of description) : పాత నిబంధన వ్రాయబడిన జాతీయములకు సంబంధించి ఈ పదము వాడబడింది. ఇది మన ఐదు గుణాలకు సంబంధించి ప్రపంచము మనకు అగుపడు విధానాల గురించి ఇది మాట్లాడును. ఇది సాంకేతికమైన వివరణ గానీ, ఆ విధంగా ఉండవలసిన ఆవశ్యకత కలదిగానీ కాదు.

**న్యాయశాస్త్రము:** ఈ విధానాన్ని నియమ నిబంధనలను, ఆచార ఖర్మకాండాలను నొక్కి వొక్కానించు స్వభావముగలదిగా చెప్పుదురు. ఇది దేవుని వలన అంగీకరింపబడుటకు మానవులు వారి నియంత్రణ కలిగిన క్రియల మీద ఆధారపడుటకు ప్రేరేపించును. ఇది పరిశుద్ధుడైన దేవునికి, పాపియైన మానవునికి మధ్య నిబంధన సంబంధమైన బంధమునకు అవసరమైన రెండు కార్యములలో ఒకటైన బంధాన్ని తక్కువ చేసి క్రియలకు అధిక ప్రాధాన్యత నిచ్చునట్లు బలవంతం చేయును.

**Literal :** ఇది అంతిమొకయ నుండి వచ్చిన, పాఠ్యాంశముపై దృష్టియుంచి చేయు చారిత్రాత్మక వ్యాఖ్యాన విధానానికి మరియొక పేరు. దీని భావము ఇది ఉపమాన వాచకములలో ఉండియున్నప్పటికినీ, సాధారణమైన, స్పష్టమైన, మానవుల అనుదిన వాడుక భాషలో వ్యాఖ్యానించుటయని భావము.

**సాహిత్య రకము:** ఇది మానవులు తమ భావాలను ఇతరులకు వ్యక్తపర్చుటకు ఉపయోగించు వివిధ రకాలైన ప్రసార సాధనాలైన పద్యభాగము, చరిత్ర సంఘటనలను సూచించుచున్నది. వ్రాయబడిన సాహిత్య రకములన్నిటకీ వివిధ సాధారణ నియమాలు కలిగి ఉండుటతో పాటు ప్రతీ రకానికి ప్రత్యేకమైన నియమాలు కూడా ఉండును.

**సాహిత్య విభాగము:** బైబిలు గ్రంధములోని ఆయా పుస్తకాలలో ఉన్న వివిధ తలంపులను గురించి చెప్పే భాగాలను ఇది సూచించుచున్నది. ఇది కొన్ని వచనాలను, పేరాగ్రాఫ్ విభాగాలను అధ్యాయాలను కలిగి ఉంటుంది. కేంద్రమైయున్న తలంపును కలిగి ఉన్న వ్యక్తిగత విభాగము.

**Lower Criticious: "టెక్స్చువల్ క్రిటిసిజమ్" చూడుము.**

**వ్రాతప్రతి:** ఇది గ్రీకు క్రొత్త నిబంధనకు సంబంధించిన గ్రీకు ప్రతులు. సాధారణంగా వీటిని వివిధ రకాలుగా విభజించిరి. (1) వాటిని వేటి మీద వ్రాసిరో దానిని బట్టి (పప్పీరస్, చర్మము) (లేక) రచనల రూపమును బట్టి (అచ్చు అక్షరములు, లేక దీనిని ఎమ్.ఎస్ (Ms. ఏక వచనము) లేక "ఎమ్.ఎస్.ఎస్. (Mss బహువచనం)గా గుర్తించిరి.

**మెజోరిటిక్ టెస్ట్:** ఇది అచ్చులును, ఇతర రచనా పరమైన గుర్తులను కలిగియుండిన, వేదాంత పండితుల సంతానము ద్వారా తయారు చేయబడిన 9వ శతాబ్దపు కాలము నాటి పాత నిబంధన హెబ్రీ బైబిలు యొక్క వ్రాత ప్రతిని సూచించుచున్నది. మన పాత నిబంధన ఆంగ్ల ప్రతికి ఇది ఆధారమైయున్నది. మృత సముద్రములో కనుగొనబడిన వ్రాత ప్రతికి సమానమైనది, ముఖ్యముగా యెషయా గ్రంధముగా గుర్తించడమైనది. ఇది ఎమ్.టి. (MT) గా పిలవబడింది.

**ఉత్ప్రేక్షాలంకారము (Metonymy)** : ఇది ఒక వస్తువు యొక్క పేరును, దానితో కూడ ఉన్న మరియొక దానిని గురించి వివరించుటకు ఉపయోగించు ఒక వాక్యరూపము. ఉదా: "నీటి పాత్ర కాగుచున్నది" దీని అసలు భావము "పాత్రలోని నీళ్ళు కాగుచున్నవి.

**మురటోరియన్ వ్రాత ప్రతులు (Muratorian Fragments):** ఇది క్రొత్త నిబంధన గ్రంధమందలి ప్రామాణిక గ్రంధాలను (పుస్తకాలను) సూచించుచున్నది. ఇది క్రీ.శ 200 సం॥లో వ్రాయబడింది. ఇది ప్రొటెస్టెంటు సంఘములు ఉపయోగించుచున్న 27 పుస్తకముల బైబిలును పోలి ఉంటుంది. ఇది 4వ శతాబ్దానికి ముందే రోమా సామ్రాజ్యములోని ఆయా ప్రాంతాలలో ఉన్న సంఘాలన్నీ కూడి దీనిని తయారుచేసినవి అని స్పష్టంగా తెలియజేయుచున్నది.

**సాధారణ ప్రత్యక్షత:** దేవుడు తనను తాను మానవులకు ప్రత్యక్ష పర్చుకొను విధానాలలో ఇది ఒకటి. ఇది సాధారణ క్రమము (రోమా 1:19, 20) మరియు నీతి యుక్తమైన మనస్సాక్షిని (రోమా 2:14-15) కలిగి ఉంటుంది. దీనిని గూర్చి కీర్త. 19:1-6 మరియు రోమా 1-2లో ప్రస్తావించబడింది. ఇది బైబిలు ద్వారాను, నజరేయుడైన యేసుక్రీస్తు ద్వారాను తనను తాను బయలు పర్చుకున్న ప్రత్యేక ప్రత్యక్షతను విభేదిస్తుంది.

ఈ వేదాంతపరమైన విధానము "Old Earth" అను ఉద్యమం ద్వారా క్రైస్తవ శాస్త్రవేత్తల ద్వారా మరలా నొక్కి వక్కాణించబడింది. (హు రోస్, రచనలు). సత్యమంతము దేవుని సత్యము అని సూచించుటకు ఈ విధానమును వారు ఉపయోగించిరి. ప్రకృతి దేవునిని గురించిన జ్ఞానమునకు తెరచిన పుస్తకం వంటిది; ఇది ప్రత్యేక ప్రత్యక్షతకు వ్యత్యాసమైనది (బైబిలు). ప్రకృతి క్రమాన్ని గురించి పరిశోధించు స్వాతంత్రాన్ని ఇది శాస్త్రవేత్తలకు కలిగిస్తుంది. ఇది సాంకేతికమైన ప్రాశ్చాత్య ప్రపంచాన్ని గురించి చెప్పుటకు శాస్త్రవేత్తలకు ఒక మంచి అవకాశమని నా అభిప్రాయము.

**నెస్టోరియన్ సిద్ధాంతము:** నెస్టోరియస్ అనునతడు, కానిస్టెంటిన్ నోపుల్ పట్టణంలో 5వ శతాబ్ద కాలములో జీవించిన ప్రధాన బిషప్. ఇతడు సిరియా దేశంలోని అంతియొకయలో తర్ఫీదు పొందిన వాడు, ఇతడు ఏసుక్రీస్తుకు రెండు స్వభావములున్నవని, ఒకటి మానవ స్వభావము, రెండు దైవ స్వభావము. అవి సంపూర్ణముగా ఉన్నవని ప్రతిపాదించాడు. అలెగ్జాండ్రియా సిద్ధాంతమైన ఒకే ఒక్క స్వభావము కలవాడు అను సిద్ధాంతాన్ని ఉల్లంఘించింది. నెస్టోరియన్ యొక్క

ముఖ్య ఉద్దేశ్యము మరియు “దేవుని తల్లి” అను బిరుదు ఇచ్చుట. అలెగ్జాండియా వాడైన సిరిల్, అంతియొకయలోని అదే శిక్షణ వలన ప్రభావితుడై నెస్టోరియస్ సిద్ధాంతాన్ని వ్యతిరేఖించాడు. అంతియొకరు చరిత్రా ఆధారంగా వ్యాకరణ పరంగా, సాహిత్య నియమాల వెలుగులో వ్యాఖ్యానము చేయుచుండెడిది, అయితే అలెగ్జాండ్రియా, నాలుగు విధాలైన (రూపాలంకారాల ఆధారంగా వ్యాఖ్యానించుట) వ్యాఖ్యానాలకు ముఖ్య పట్టణమై యున్నది. నెస్టోరియస్ ఉద్యోగము నుండి తొలగింపబడి చెరసాలలో వేయబడెను.

అసలు రచయిత (Original Author) ఇది ఆదిలో లేఖనాలను వ్రాసిన గ్రంధకర్తలను / రచయితలను సూచించుచున్నది.

**పప్పిరి:** ఐగుప్తు దేశమునకు సంబంధించిన, వ్రాయుటకు ఉపయోగించు ఒక విధమైన మొక్కల బెరడు. ఇది నదులలో ఉండు రీడ్స్ అను మొక్కల నుండి తీయబడుతుంది. వీటి మీదనే మన ప్రాచీన గ్రీకు క్రొత్త నిబంధన ప్రతులు వ్రాయబడినవి.

**సమాంతర వాక్య భాగాలు** (Parallel Passages)**:** ఇవి బైబిలు అంతయు దేవుని వలన ఇవ్వబడినది అను తలంపును వ్యక్తపర్చేభాగాలు. మరియు, అందునుబట్టి విబేదించే పాఠ్యభాగాలను ఇవి ఐక్య భావమునకు తీసుకొని వచ్చును మరియు సరియైన రీతిలో వ్యాఖ్యానించును. అస్పష్టమైన, విభేదించే అంశాలను వ్యాఖ్యానించు సందర్భములో కూడా ఆ విధమైన ప్రయత్నం చేయు వారికి ఇది సహాయపడును. ఇవ్వబడిన పాఠ్యాంశానికి అవసరమైన స్పష్టమైన వాక్యభాగము, అదే విధంగా ఇతర అంశములకు అవసరమైన పాఠ్యభాగాలు కనుగొనుటకు కూడా ఇది సహాయపడును.

Paraphrase : ఇది బైబిలు తర్జుమాలకు సంబంధించిన ఒక సిద్ధాంతము. బైబిలు తర్జుమాలో ప్రతి పదము ఒక దానితో ఒకటి సంబంధాన్ని కలిగియున్నదను విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతీ హెబ్రీ, గ్రీకు పదాలకు ఏ భాషలో తర్జుమా చేయుచున్నవో ఆ భాషలో వాటి భావమును ప్రతి పదానికి అందించాలి. పదాలను, వాక్యాలను విడిచిపెట్టి కేవలం దాని భావాన్ని మాత్రము వ్యక్తపర్చే విధానాన్ని అవలంబింపకూడదని ఇది చెప్తుంది. ఈ రెండు సిద్ధాంతాల నడుమ అద్భుతమైన మరియొక విధానమేమనగా అసలు పాఠ్యభాగానికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి ప్రస్తుత కాలము నాటి వ్యాకరణ సంబంధమైన భాషీయము, జాతీయముల రూపములలోనికి తర్జుమా చేయబడవలెను. ఈ సంభాషణను గురించిన, స్పష్టమైన వివిధ రకముల సిద్ధాంతములను ‘ఫీ’ మరియు ‘స్టాట్స్’ రచించిన, ‘హౌ టు రీడ్ ద బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వర్త్,’ పే.35లో చూడుము.

**పేరాగ్రాఫ్ విభాగము:** ఇది గద్య భాగములో వ్యాఖ్యానానికి అనువుగా ఉండే పాఠ్యభాగము. ఇది ఒకే ఒక్క ముఖ్య ఆలోచన మరియు దానికి సంబంధించిన ఇతర వివరణ ఉంటుంది. మనము ఈ విధమైన ముఖ్యాంశాలపై దృష్టి నిలిపిన యెడల చిన్న విషయాలను గానీ, అసలు రచయిత ఉద్దేశ్యమును గానీ అశ్రద్ధ చేయుము.

పరోకియలిజం (Parochialism) : ఇది ప్రాంతీయ వేదాంత / సాంస్కృతిక పరిస్థితులలో చొచ్చుకొని పోయిన పక్షపాత ధోరణి. ఇది బైబిలులో ఆయా రకముల ప్రజల సంస్కృతి మిళితమైయున్నదను సత్యాన్ని అంగకరించదు, లేక అన్వయించుకొనదు.

**‘విభేదము’** (Paradex) **:** ఇది ఒక దానితో మరియొకటి విభేదించుకొను రెండు సత్యములను సూచించుచున్నది. రెండింటి మధ్యలో ఒక విధమైన ఒత్తిడి ఉండినప్పటికినీ రెండునూ సత్యములే. బైబిలులోని అనేక సత్యాలు విభేదించుకొను సత్యములుగానే పొందు పర్చబడినవి. బైబిలు సత్యాలు ఒంటరిగా అక్కడక్కడా ఉండు నక్షత్రములు కాదు, నక్షత్ర సమూహముల వలె ఉంచబడినవి.

**‘ప్లేటో’:** ఇతడు ప్రాచీన గ్రీసులోని తత్వవేత్తలలో ఒకరు. ఇతని తత్వము ప్రారంభ కాలము నాటి అలెగ్జాండ్రియా, ఐగుప్తులోని అనేక మంది పండితులను తదుపరి అగస్టీన్‌ను ప్రభావితం చేసింది. అతడు భూమి మీద మనకు కనిపించునదంతయు కేవలం ఊహ మరియు ఆత్మీయ మూల మూర్తి యొక్క నమూనాగా తలంచాడు. వేదాంత పండితులు తరువాత కాలములో ప్లేటో యొక్క సిద్ధాంతాలు / ప్రయోగాలు ఆత్మీయ పరిధిలో సరిపోల్చి చూచిరి.

**ప్రాధమిక ఉద్దేశ్యము:** ఇది ఒక విషయాన్ని గురించి ముందుగానే మనము అర్థము చేసుకొని విధానమును సూచించుచున్నది. సాధారణంగా మనము వాక్యభాగాన్ని చదువక మునుపే దానిని గురించి నిర్ణయాలు, న్యాయ తీర్పులు చేస్తుంటాము. దీనిని పక్షపాతము, ముందుగానే నిర్ణయాలు తీసుకొనుట, ముందుగానే తలంచుట అని అందురు.

**‘ప్రూఫ్ - టెక్స్టింగ్’:** ఒక పాఠ్యభాగములోని లేఖనాన్ని, దాని వెను వెంటనే సంభవించు సందర్భము గానీ, తరువాత వచ్చు సందర్భము గానీ దృష్టిలో ఉంచుకొనకుండా ఇతర వచనాలను ఉదహరిస్తూ వ్యాఖ్యానించు విధానాన్ని ప్రూఫ్ - టెక్స్టింగ్ అని అందురు. ఇది అసలు రచయిత యొక్క ఉద్దేశ్యము నుండి వచనాలను తీసివేసి వ్యక్తిగత ఉద్దేశ్యాన్ని

రూఢీపర్చుటకు ఇతర వచనాలను అక్కడ ఉంచుట ద్వారా బైబిలు అధికారమును చూపించుటకు ప్రయత్నించుట.

**యూదు బోధకుల ఉద్దేశ్యములో యూదామతము:** యూదుల జీవితాలలో ఈ ఘట్టము బబులోను బానిసత్వము (క్రీ.పూ. 586-538)లో ఆరంభమైంది. యూదా యాజకుల, దేవాలయాల ప్రభావం తగ్గిపోయింది, యూదుల జీవితాలలో సునగోగుల పాత్ర అధికమైనది. యూదుల మతాతీత జీవితంలో యూద సంస్కృతి, సహవాసము, ఆరాధన, బైబిలు పఠనము ప్రాముఖ్యమును సంతరించుకొనినవి. ఇది యేసు కాలములో "శాస్త్రుల మతాని" కి 'యాజకుల మతాని'కి సరిసమానమైనదిగా ఉన్నది. క్రీ.శ. 70లో యెరూషలేము పతనము కాలములో శాస్త్రుల మతాచారములు పరిసయ్యుల మతాచారములను యేలుబడి చేయుటతో పాటు యూదుల మత సంబంధమైన జీవిత విధానాన్ని నిర్దేశించింది. ఇది ఆచరణ రీతిగానూ 'తాల్మూద్'లో వివరించిన విధానంలో ధర్మశాస్త్రమును విరించుట ద్వారాను వివరించవచ్చును.

ప్రత్యక్షత ఇది మానవులతో దేవుడు మాటలాడు తలంపునకు ఇవ్వబడిన పేరు. See Page 393.

Semantic Field : ఇది ఒక పదానికి సంబంధించిన భావములన్నింటిని సూచించును. ఇది నిజానికి ఆయా సందర్భాలలో ఆయా పదములు ఉపయోగించు విధానానికి సంబంధించినది.

**సెప్టుజింటు:** ఇది గ్రీకు భాషలోనికి తర్జుమా చేయబడిన పాత నిబంధన గ్రంథమునకు పెట్టబడిన పేరు. ఇది ఐగుప్తు దేశములోని అలెగ్జాండ్రియా పట్టణములో ఉన్న పుస్తకశాల నిమిత్తము 70 దినాలలో 70 మంది యూదా పండితుల ద్వారా వ్రాయించబడినదని సాంప్రదాయము చెప్పుచున్నది. ఇది బహుశా క్రీ.శ. 250 వ్రాయబడి యుండవచ్చునని సాంప్రదాయము చెప్పుచున్నది. (నిజానికి ఇది వ్రాయుటకు సుమారు 100 సం॥ల కంటే ఎక్కువ సమయం అయ్యింది). ఈ తర్జుమా చాలా ప్రాముఖ్యమైనది. ఎందుకనగా (1) ఇది మెజోరిటిక్ ప్రతికి పోల్చిచూచుటకు ఆదిమ ప్రతిని మనకు యిచ్చుచున్నది; (2) ఇది 2వ మరియు 3వ శతాబ్దాలలోని యూదుల తర్జుమా స్థితిని మనకు తెలియజేయుచున్నది. (3) యేసు క్రీస్తును యూదులు తిరస్కరించుటకు మందు మెస్సను గురించిన వారి అభిప్రాయం మనకు తెలియ జేయుచున్నది. దీనిని "LXX" అని పిలుతురు.

**సైనాయ్‌టిక్:** ఇది క్రీ.శ. 4వ శతాబ్దానికి చెందిన గ్రీకు వ్రాతప్రతి. ఇది సీనాయి పర్వత ప్రాంతంగా చెప్పబడుచున్న "జెబెల్ మూస" అను ప్రదేశములో ఉన్న 'ప॥కేతరిన్' సన్యాస ఆశ్రమములో జర్మను దేశ పండితుడైన సండార్ఫ్ అనునతని ద్వారా కనుగొనబడినది. ఇది హెబ్రీ వర్ణమాలలోని మొదటి అక్షరమైన ఆలెఫ్ తో ఆరంభించబడిన వ్రాతప్రతి. ఇది పాత, మరియు క్రొత్త నిబంధనలోని భాగములన్నింటిని కలిగి యున్నది. ఇది ప్రాచీన అన్షియల్ ఎమ్.ఎస్.ఎస్‌లలో ఒకటి.

**స్పిరుచవలైజింగ్:** ఇది ఉపమాలంకారమునుపయోగించి సత్యాన్ని వివరించుటకు సమానము. ఇది చరిత్ర, సాహిత్య సందర్భాన్ని విడిచిపెట్టి ఇతర పద్దతుల ద్వారా పాఠ్యభాగాన్ని వివరించుటను సూచించుచున్నది. (సాధారణంగా ఏ రెండు పదాలు ఒకే భావాన్ని కలిగి ఉండవు). సాధారణంగా వాటిలో ఏ ఒకటి ఉన్నప్పటికినీ వాక్యము యొక్క భావము మాత్రము మారదు. ఇది హెబ్రీ పద్యభాగములోని మూడు సమాంతర రూపములను కూడా సూచించుచున్నది. ఇది నిజమైన యెడల పద్యము భాగములో ఒకే భావాన్ని వ్యక్తపర్చే రెండు పంక్తులను సూచించుచున్నది. (కీర్త. 103:3).

**'శబ్ద ప్రయోగ లక్షణము' (Syntax):** ఇది గ్రీకు భాషలోని వాక్యము యొక్క నిర్మాణాన్ని సూచించుచున్నది. ఇది తలంపు యొక్క భావమంతటిని వ్యక్తపర్చునట్లు ఆయా వాక్య భాగాలను ఒక వాక్యముగా అమర్చుటకు సంబంధించనదై యున్నది.

**'సింథటికల్' :** ఇది హెబ్రీ పద్యభాగమునకు సంబంధించిన మూడు పదములలో ఒకటి. ఒక దానిపై మరియొకటిగా నిర్మించబడిన హెబ్రీ పద్యములలోని పంక్తులను గురించి చెప్పుచున్నది. కొన్ని సంధర్భాలలో దీనిని "కైమాటిక్" అని కూడా సంభోదించుదురు. (కీర్త. 19:7-9)

**'సిస్టమేటిక్ తియాలజి':** ఇది బైబిలు వ్యాఖ్యానములో ఒక భాగము. ఇది బైబిలు సత్యాలను, ఒకే విధంగా ఉండునట్టును, జ్ఞానయుక్తమైన రీతిలోను ఒక దానితో ఒకటి జతచేయుటకు ప్రయత్నించును. ఇది చారిత్రాత్మకమైనది కాక, తార్కికమైనదియు, వివిధ రకాలుగా క్రైస్తవ మత వేదాంతమును చెప్పుటయై యున్నది. (దేవుడు, మనిషి, పాపము, రక్షణ మొ॥).

**'తాల్మూద్':** యూదుల ఆచార వ్యవహారాలను ఒక క్రమ పద్దతిలో అమర్చుటను తాల్మూద్ అందురు. ఈ ఆచార వ్యవహారాలు సీనాయి పర్వతము మీద మోషేకు దేవుని వలన ఇవ్వబడినవని యూదులు విశ్వసించుదురు. నిజానికి శతాబ్దాలుగా యూదా భోధకుల జ్ఞానపలుకులుగా భావించుదురు. రెండు వేర్వేరు 'తాల్మూదు' ప్రతులు కలవు. ఒకటి బబులోనుకు సంబంధించినది. రెండవది చిన్నది, సంపూర్తికానిది, పాలస్తీనాకు చెందినది.

**'టెక్చువల్ క్రిటిసిజమ్':** ఇది బైబిలు సంబంధమైన వ్రాత ప్రతులను గురించిన అధ్యాయనము. 'టెక్చువల్ క్రిటిసిజమ్'

అవసరము, ఎందుకనగా అసలు రచనలు ఉనికిలో లేవు, వ్రాత ప్రతుల నుండి వ్రాయబడిన ప్రతులు ఒకదానికొకటి వ్యత్యాసమైనవిగా వున్నవి. ఇది ప్రతుల మధ్యలో ఉన్న వ్యత్యాసాలను వివరించుటతో ఆరంభించి పాత, క్రొత్త నిబంధనల అసలు రచయితలు ఉపయోగించిన మాటల వరకు వెళుతుంది. ఇది సాధారణంగా 'లోయర్ క్రిటిసిజమ్' (క్రింది స్థాయి క్రిటిసిజమ్) అని పిలువబడుతుంది.

**టెక్టస్ రిసెప్టస్:** ఇది క్రీ.శ. 1633లోని "ఎల్జీవీర్ ప్రతి"గా వృద్ధి చెందింది. ప్రాథమికంగా ఇది తరువాతి కాలములోని గ్రీకు ప్రతులలో నుండి, 'ఎరాస్మస్' (1570-1535), 'స్టెఫినాస్' (1546-1559) మరియు 'ఎల్జీవీర్' (1624-1678)ల లాటీను ప్రతుల నుండి ఉత్పత్తి చేయబడిన గ్రీకు ప్రతి యొక్క రూపము. An introduction to the textual criticism of the New Testment, పే.27లో A.T. రాబర్ట్సన్, బైజంటైన్ లేఖనము టెక్టస్ రిసెప్టస్ అని చెప్పాడు. బైజెంటైన్ లేఖనము మూడు గ్రీకు వ్రాతప్రతి కుటుంబాలలో తక్కువ ప్రాధాన్యత కలది. (పశ్చిమ ప్రాంతపు, అలెగ్జాండ్రియ, బైజంటైన్). ఇది అనేక శతాబ్దాలుగా చేతితో వ్రాయబడిన వ్రాతల వలన వచ్చిన పొరపాటులు కలిగి ఉన్నది. ఏది ఏమైనప్పటికినీ 'టెక్టస్ రిసెప్టస్' మన కొరకు బదులుగా భద్రపర్చబడిన ప్రత్యామ్నాయ ప్రతి అని A.T. రాబర్ట్సన్ చెప్పెను. ఈ గ్రీకు వ్రాత ప్రతి సాంప్రదాయము (ప్రత్యేకంగా 1522లోని ఎరాస్మస్ మూడవ ప్రచురణ) 1611లోని 'కింగ్ జేమ్స్ వర్షన్'కు ఆధారమును రూపించుచున్నది.

**తోరా:** ఇది "ఉపన్యాసము" అను మాటకు హెబ్రీ పదము. ఇది మోషే రచనలకు అధికారిక పేరుగా మారింది. (ఆదికాండము నుండి ద్వితియోప దేశకాండము వరకు). ఇది, యూదులకు, హెబ్రీ బైబిలులో అత్యదిక ప్రాముఖ్యము గల విభాగము.

**టైపోలజీ:** ఒక ప్రత్యేక విధానములో వ్యాఖ్యానించుట. ఇది క్రొత్త నిబంధన సత్యము. పాత నిబంధన వాక్యాభాగాలలో ఆయా గుర్తులలో రూపములలో కనుగొనబడుట. అలెగ్జాండ్రియా పాఠశాలలో వ్యాఖ్యానాల నిమిత్తం ఉపయోగించు ఒక ముఖ్య మూల సూత్రము. ఈ విధమైన వ్యాఖ్యానములో పొరపాట్లు దొర్లుతున్నందు వలన క్రొత్త నిబంధన గ్రంధములలో వ్రాయబడిన ఉదాహరణలు మాత్రమే ఉపయోగించుట మంచిది.

**వాటికానస్:** ఇది క్రీ.శ. 4వ శతాబ్దానికి సంబంధించిన గ్రీకు వ్రాత ప్రతి, వాటికన్ లైబ్రరీలో కనుగొనబడినది. ప్రారంభంలో ఇది, పాత నిబంధన, అపోక్రిఫా మరియు క్రొత్త నిబంధనను కలిగి యున్నది. తరువాత కాలములో కొన్ని భాగములు కోల్పోయింది (ఆదికాండము, కీర్తనలు, హెబ్రీ పత్రిక, కాపరి పత్రికలు, ఫిలోమోనుకు వ్రాసిన పత్రిక మరియు ప్రకటన గ్రంధము). అసలు రచయితల మాటలను నిర్దేశించుటకు ఇది సహాయ పడుతుంది. దీనిని మొదటి అచ్చులోని అక్షరము "బి" గుర్తు దీనికి పెట్టిరి.

**వల్గేట్:** జెరోమ్ యొక్క లాటీను తర్జుమాను వల్గేట్ అని పిలుతురు. రోమన్ కతోలిక సంఘము యొక్క తర్జుమాకు ఆధారము అయ్యింది. ఇది క్రీ.శ 380లో జరిగింది.

**జ్ఞాన సాహిత్యము:** ఇది చిన్న ఆసియా ప్రాంతానికి (మరియు ఆధునిక ప్రపంచానికి) అతి సాధారణమైన సాహిత్య రకము. ప్రాథమికంగా ఇది పద్యభాగము, సామెతలు, వ్యాసముల ద్వారా, ఫలభరితమైన జీవనానికి అవసరమైన నియమ నిబంధనలను భోధించుటకు చేయు ఒక ప్రయత్నము. వీటిలో ఎక్కువ భాగము, సముదాయానికి గాక, వ్యక్తిగతంగా ఆచరించుటకు భోధించినవి అధికము. ఇది చరిత్రకు ఉదాహరణలు ఉపయోగించ లేదు గానీ, జీవితానుభవము మరియు పరిశీలనపై ఆధారపడియున్నది. బైబిలులో, యోబు, పరమగీతములు ద్వారా దేవుని ప్రసన్నతను అనుభవించి, దేవుని ఆరాధించాడు, అయితే మతపరమైన ప్రపంచ దృక్పధము ప్రతీ వ్యక్తినీ, ప్రతీ కాలంలోను ఒకే విధంగా ఉండదు.

ఒక సాహిత్య రకముగా ఇది సాధారణ సత్యాలను తెలియ పర్చును. ఏది ఏమైనప్పటికినీ ఈ రకపు సాహిత్యము అన్ని సంధర్భములలో ఉపయోగపడదు. ఇవి ప్రతీ వ్యక్తిగత సంధర్భాలకు సరిపడని సాధారణ వాఖ్యూలాలు.

ఈ పండితులు జీవితానికి సంబంధించిన అతి కష్టమైన ప్రశ్న అడుగుటకు పూనుకొనిరి. తరచుగా సాంప్రదాయ, మతపరమైన సిద్ధాంతాలను (యోబు, ప్రసంగి) ప్రశ్నించేవారు. జీవితంలో సంభవించు శోక భరితమైన పరిస్థితులకు సంబంధించి తేలికపాటి జవాబులకు సమతుల్యమైన, ఉద్రేకమైన, స్థితిని కల్పించారు.

**ప్రపంచ చిత్రము మరియు ప్రపంచ ఉద్దేశ్యము:** ఇవి రెండూ ఒక దానితో ఒక కలిసియుండు పదాలు. ఇవి రెండునూ సృష్టికి సంబంధించిన తాత్విక తలంపులు. "ప్రపంచ చిత్రము" అనునది "ఇది ఎలా" అనియు, "ప్రపంచ ఉద్దేశ్యము" అనునది "ఎవరు" అనియు భావము. ఈ రెండు పదములను ఎవరు సృష్టించారు అను ప్రశ్నను వేయు (ఎలా అని కాదు) ఆదికాండము 1-2 అధ్యాయాల వ్యాఖ్యానానికి సంబంధించినవి.

**యెహోవా:** ఇది పాత నిబంధనలోని నిబంధనకు సంబంధించిన పేరు. ఇది నిర్గ 3:14లో వివరించబడింది. దీని భావము "ఉన్నది; ఉన్న వాడు". యూదులు ఈ మాటను ఉచ్చరించుటకు భయపడేవారు, వ్యర్థముగా పలుక కూడదు,

గనుక దీనికి బదులుగా హెబ్రీ పదమైన "అదోనాయ్" భావము, "ప్రభువు" అని పిలిచేవారు. ఈ విధంగా, ఈ నిబంధన నామము ఆంగ్లములో తర్జుమా చేయబడింది.

## అనుబంధము నాలుగు

## సిద్ధాంతమును గురించిన వాఝ్మూలము

విశ్వాసమును గురించిన, లేక మతమును గురించిన వాఝ్మూలము విషయంలో నేను ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొనను. అయినప్పటికినీ, నన్నెరుగని వారు, మత పరమైన నా ఉద్దేశ్యాన్ని అంచనా వేయుటకు నా వాఝ్మూలము సహాయపడుతుందని తలంచుచున్నాను. వేదాంత పరమైన అనేక రకములైన పొరపాట్లు, మోసము చోటు చేసుకొనుచున్న మన దినాలలో, నా వేదాంతాన్ని గురించిన ఈ క్రింది సారాంశము ఇవ్వబడింది.

1. బైబిలు, పాత నిబంధన, మరియు క్రొత్త నిబంధన గ్రంథములు, ప్రేరేపింపబడినది, పొరపాటు లేనిది, అధికారముగలది, నిత్యత్వము గల దేవుని మాట. ఇది దేవుని వలన ప్రేరేపింపబడి, అసాధారణమైన నాయకత్వములో మానవుల చేత వ్రాయబడినది. దేవునిని గూర్చియు, ఆయన సంకల్పమును గురించిన స్పష్టమైన సత్యమునకు ఆధారము. తన సంఘము యొక్క విశ్వాసమునకును, ఆచరణకు కూడా ఆధారమై యున్నది.

2. దేవుడు ఒక్కడే, ఆయన నిత్యుడు, సృష్టికర్త, విమోచకుడు. దృశ్యమైన వాటికినీ, దృశ్యము కాని వాటికినీ, సమస్తమునకును సృష్టికర్త ఆయనే. ఆయన న్యాయాధిపతి, నీతిమంతుడైన, ప్రేమించువాడు మరియు కాయు దేవుడు. ఆయన తనను తాను మూడు వ్యక్తిత్వములలో బయల్పర్చుకొన్నాడు; తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు; వేర్వేరుగా ఉన్నారు, అయినప్పటికినీ ఒక్కడై యున్నారు.

3. దేవుడు తాను సృష్టించిన ప్రపంచాన్ని తన స్వాధీనములో ఉంచుకొని యున్నాడు. తన సృష్టిని గురించిన మార్పులేని ప్రణాళిక తనకున్నది మరియు వ్యక్తిగతంగా ప్రతీ మానవుని స్వచిత్తముపైననూ తన దృష్టి యున్నది. దేవునికి తెలియకుండా, దేవుని అనుమతి లేకుండా ఏదియు జరుగదు, అయినప్పటికినీ మానవుల విషయంలోను దేవదూతల విషయంలోను స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొను అవకాశము ఇవ్వబడింది. యేసు దేవుని ఎన్నికయైన మానవుడు, ఆయనలో మానవులందరూ ఎన్నుకొనబడుదురు. ఆయా సంఘటనలను గురించిన దేవుని భవిష్యత్ జ్ఞానము మానవులను నిర్దేశించబడిన, ముందుగా వ్రాయబడిన లేఖనముల ప్రకారము నడుచుకొనునట్లు బలవంతము చేయదు. మనలో ప్రతీ ఒక్కరం మన ఆలోచనలకును, మన క్రియలకును మనమే భాద్యులము.

4. మానవాళి, దేవుని స్వరూప మందు, పాపము లేనిదిగా సృజింపబడినప్పటికినీ దేవుని మీద తిరుగుబాటు చేసిరి. ఒక అసాధారణమైన ప్రతినిధి వలన శోధింపబడినప్పటికినీ, ఆదాము, హవ్వలు ఇష్టపూర్వకముగా పాపము చేసినందుకు వారే భాధ్యులు. వారి యొక్క తిరుగుబాటు, మానవాళిపైనను, సృష్టిపైనను ప్రభావము చూపింది. ఆదాము ద్వారా అందరికి సంక్రమించిన పాప స్థితినుండి విడిపింపబడుటకును, స్వసంకల్పము వలన వ్యక్తిగతంగా చేసిన పాపము నుండి విడుదల కొఱకు మనకు దేవుని కృప, మరియు దయ అవసరమై యున్నవి.

5. దేవుడు, పతనమైన మానవాళికి, పాపక్షమాపణయు, మరియు దేవునితో తిరిగి ఐక్య పర్చబడుటకును అవకాశము ఇచ్చియున్నాడు. యేసుక్రీస్తు, దేవుని ఒకే ఒక్క కుమారుడు, మానవావతారానికి వచ్చి, పాపము లేని జీవితము జీవించి, తన ప్రాయశ్చిత్తార్ధ మరణము ద్వారా, మానవాళి పాపము నిమిత్తమైన పరిహారము చెల్లించెను. దేవునితో ఐక్యపర్చబడుటకును, ఆయనతో సహవాసము కలిగి యుండుటకునూ యేసే మార్గము. ఆయన చేసి, ముగించిన కార్యము నందు విశ్వాసముంచుట ద్వారానే తప్ప రక్షణకు మరొక మార్గము లేదు.

6. యేసుక్రీస్తు నందు మనకు అనుగ్రహించబడిన పాప క్షమాపణ మరియు విమోచన మనలో ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా పొందుకొనవలెను. యేసుక్రీస్తులో దేవుడు మనకనుగ్రహింపబడిన దేవుని వాగ్ధానాల యందు స్వచిత్తంగా నమ్మిక యుంచుట ద్వారాను, పాపము నుండి మరలుట ద్వారాను ఈ కార్యము సంపూర్తి చేయబడుతుంది.

7. పాపము నుండి మారు మనస్సు పొందుట వలనను, క్రీస్తు నందు విశ్వాసముంచుట వలనను మనలో ప్రతి ఒక్కరు క్షమింపబడితిమి, మరియు విమోచింపబడితిమి. ఈ నూతన సహవాసమునకు ఆధారము, మన మారిన, మారుచుండిన జీవితము. మానవులను గురించిన దేవుని గురి ఏదో ఒక దినాన పరలోకము వెళ్ళుట కాదు గానీ, ఇప్పుడు క్రీస్తును పోలిన జీవితము జీవించుట.

8. పరిశుద్ధాత్ముడు "మరియొక యేసు", ఆయన తప్పిపోయిన వారిని క్రీస్తు యొద్దకు నడిపించుటకును, వారు

క్రీస్తును పోలిన జీవితములో ఎదుగుటకును సహాయము చేయుటకు ప్రస్తుతము లోకములో ఉన్నాడు. రక్షణ పొందిన సమయంలో ఆత్మ ఫలాలు ఇవ్వబడినవి. అవి మనము జీవించుచున్న జీవితము మరియు ఆయన శరీరమైన సంఘములో సభ్యులకు అప్పగింప బడిన పరిచర్య ప్రాథమికంగా యేసుక్రీస్తు క్రియలు, ఉద్దేశ్యములు అనబడు వరములు ఆత్మ ఫలములు ఫలించునట్లు నడిపించాలి. బైబిలు కాలములో కార్యములను కొనసాగించినట్లు మన దినములలో కూడా ఆ ఆత్మ పనిచేయుచున్నది.

9. తండ్రి పునరుద్ధానుడైన యేసుని సమస్తము మీదను న్యాయాధిపతిగా చేసాడు. సమస్త మానవాళికి న్యాయతీర్పు చేయుటకై తిరిగి భూలోకానికి రానైయున్నాడు. ఎవరు యేసుక్రీస్తు నందు విశ్వాసముంచిరో, ఎవరి పేరు గొఱ్ఱెపిల్ల జీవ గ్రంధమందు వ్రాయబడియున్నదో వారు, ఆయన తిరిగి వచ్చినప్పుడు మహిమ శరీరాలను ధరించుకొందురు. నిత్య నిత్యము వారాయనతో ఉందురు. అయితే, ఆయన సత్యమునకు ఎవరు స్పందించరో వారు త్రియేక దేవుని సహవాసమందలి ఆనందమునకు దూరము చేయబడుదురు. వారు సాతానుతోను, వాని దూతలతో కూడా శిక్షింపబడుదురు.